ఆంధ్ర భారతి

మచిలీపట్టణము

సంపుటము ౩ | ఏప్రియల్ 1928 | సంచిక ౧

మా పాట్లు:—

నూతన సంవత్సర ప్రారంభమున తమను గురించి తాము వ్రాసికొనుట పత్రికాధిపతుల యాచారమై యున్నది. ఆ యాచారముయొక్క యవసరానవసరములతో బని యున్నప్పటికిని లేనప్పటికిని సంవత్సరమంతయు మత, సాంఘిక, రాజకీయ విషయములలో మునిగి తేలు వీరికి తమకు దోడ్పడిన వ్యాసకర్తలను చందాదారులను ప్రోత్సాహకులను జ్ఞప్తికి దెచ్చుకొనుట కింతకంటె వేరు సావకాశము కాన్పించుటలేదు. మేము నట్టి యవకాశమును గైకొని మాకన్ని విధముల దోడ్పడిన వారెల్లరకు వందనము లర్పించుచున్నాము.

పత్రికా జీవనము ముఖ్యముగ నాంధ్రదేశములో దుర్భరము. విదేశములలో వేనకువేలు పత్రిక లున్నవి. ఒక్కొక్క పత్రికకు లక్షలు లక్షలు చందాదారు లున్నారు. కాని మన దేశమునకట్టి యదృష్టము లేదు. కారణమేమి? మన దేశములో చాలభాగము వ్యవసాయకులు. వారు పల్లెలలో నివసించుచుందురు. విద్యా సౌకర్యములు సున్న. చదువుకున్నవారు యే కొలదిమందియో యున్న యెడల నుద్యోగముల కొరకు పట్టణములకు బోవుచున్నారు. ఉద్యోగములలో నున్నవారికి సరిగా భార్యాబిడ్డల ముఖములనైనా చూచి యానందించుటకు సావకాశము చిక్కదు. ఈ పరిస్థితులలో బత్రికలు దీనదశయం దున్నవనిన వింతలేదు.

ఇది యిటుండ ముద్రణాశాసనము, మాననష్టపు దావాలు, క్షమాపణలు, స్వాతంత్ర్య విహీనత, నిత్యము మన పత్రికల నెదుర్కొనుచున్నవి. స్వేచ్ఛాజీవనము లేని దేశములో పత్రికలు సజీవములై యెట్లుండగలవు? వీటిని వారములుచేసి జీవించువిద్యార్థికి బోల్చవచ్చును. ఏరోజున యెవరింట్లో భోజనమో వారి యిష్టాయిష్టముల ననుసరించి వర్తించుచు, వారు పెట్టినది తిని సంతృప్తి చెందవలసిన స్థితి వారములు చేసి జీవించు విద్యార్థిది. ఇది కాలవైపరీత్యము, వికృతి లక్షణము, సృష్టిరహస్యము. ఈ పోరాటములో మా స్థితిని యితరులు వెల్లడింపగలుగుదురుగాని మేము వెల్లడింపలేము. అట్టి సందర్భములో మాలోగల మంచి దేశీయుల తోడ్పాటుచే లభించినదని యెంచుచు, లోపములను మాత్రము మావిగనే భావించుచున్నాము

సాహిత్యము:—

ఈ సంవత్సరములో సాహిత్య పరిణామమున నొడుదుడుకులు లేవు. పత్రికలు చూచినను కథలు తమాషాలే. వీటియొక్క యంతరార్థమును సులభముగ గ్రహించవచ్చును. పరాధీనులై యున్నవారికి విశ్రాంతి సమయముల సంతోషమునొడగూర్చి నిరుత్సాహము బోద్రోలుటకు తమాషాలు కథలు వినియోగించుచున్నవి. ఈ సంవత్సరములో భావకవులు నిద్రించియున్నారు. కొంతవరకు వాడుకభాష గ్రాంథికభాష చర్చ కొనసాగినది. ఇందులో దేనిని నిదమిద్ధమని సిద్ధాంతీకరించి యుండలేదు. అట్టిది సంభవమును కాదు. సృష్టి కొనసాగు వరకు నీరెండు సాహిత్యపథము లుండితీరునవే. ఒకదానిని పొగడి రెండవదానిని నిరసించియు ప్రయోజనములేదు ఈరహస్యమును గ్రహించి సందర్భానుసారముగ బోవుటయే యుత్తమము.

పాశ్చాత్యస్త్రీ

ప్రతి యుద్యమమునకు వ్యతిరేకోద్యమము తప్పదు. ఇది ప్రకృతి లక్షణము. కొంతకాలము వరకును పురుషుడే గృహ సామ్రాజ్యము నవిచ్ఛిన్నముగ బరిపాలించియుండెను సర్వత్ర స్త్రీయే యిపుడు పాలించుచున్నది. భారతదేశములోని పరిస్థితు లిట్లున్నపుడు పాశ్చాత్య దేశములలోని స్త్రీలసంగతి వేరుగచెప్పనక్కరలేదు. పాశ్చాత్య దేశములలో స్త్రీలు పురుషులతో సరిసమాన హక్కుల ననుభవించుచున్నారు. కొన్ని సందర్భములలో స్త్రీలకున్న హక్కులు మగవారికి గూడ లేవు. బ్రిటిష్ న్యాయస్థానములలో నొకకేసు విచారణకు వచ్చినది. ఒక వ్యాపారము చేయుచున్న పురుషుడు తనభార్యకు డబ్బుండుటవలన నామె నిర్బంధమువల్ల తన వ్యాపారమును వదలివేసెను. తరువాత పల్లెటూరికి వెళ్ళి భార్య యింట్లో భాగ్యతో కాపురము చేయుచుండెను. కొంతకాలమునకు తన భార్యయొక్క దుష్ప్రవర్తన వలన నామెను వదిలివేసెను. కాని భర్త తన వ్యాపారమును వదలుకున్నందువలన నాతనికి గలిగిన నష్టము నిప్పించువారు లేరైరి అదియే పురుషునివిషయములో సంభవించినయెడల స్త్రీలకు నష్టమిప్పించుట సర్వసామాన్యమైనది. దేశములో భార్యాబిల్లునుగురించి జరుగుచున్న తీవ్రచర్చ మనకు తెలిసియేయున్నది షుమారారేడు మాసములకు బూర్వము స్త్రీలకు హక్కులను ప్రసాదించుటతో బాటు డైవోర్సు పద్ధతికూడ నేర్పాటు చేయుట యుత్తమమని వ్రాసియుంటిమి. నేడు జన్మభూమికూడ నొకవిధముగ డైవర్సుపద్ధతిని సమ్మతించుచున్నది ఈడైవర్సుపద్ధతినిన్ని యెవరు తప్పు చేయుదురో వారిచే రెండవవారికి నష్టపరిహార మిప్పించుటయున్ను, యీ రెండునుకూడ జరిగినచో మున్ముందు దుర్జంతించుటకు సావకాశముండదు.

పంచాంగము:—

కనుపర్తి మార్కండేయశర్మగారు పంపించిన నాలుగేండ్ల పంచాంగమును కృతజ్ఞతతో నందుకొంటిమి. దీనియొక్క ప్రకటన వేరొకచో ముద్రించితిమి. దానియొక్క విలువ యీప్రకటన చదివినచో తెలియగలదు.



వత్సరాది విభవాలు.

౧

గోవర్ధనరావుగారు, సారస్వతసమాజము.

వేపపూతను మామిడి పిందెలిన్ని
కోసితెచ్చిరి చెల్లెలా, గురునకిచ్చు
విభవకాన్కగా ప్రేమతోఁ బిల్లగాండ్రు
చల్దికి స్వీనికోడఁ బచ్చడిని చేయ
మమ్మ - క్రొత్తరుచులు జిహ్వాగ్రమందు
చవుల నూరించె మావారి కవితవోలె.

కుంభములన్నిఁ గొట్టి మసకుం దలయంటగ మేనయత్త ఆ
వంకను వేచియుండె మనపైగల కూర్మిని; మండుటెండలో
నింకెడి వాహినీజలము లేగతినో వహియించి తెచ్చె; ప్రే
మాంకిత చిహ్నములిట్లమరునా? ఋణబంధము లింత గట్టివా? 2

"చదువగవచ్చు నావయి వెనక్ జనుదెమ్ము జలాభిషేకముక్
బిడప కుమారి" అన్న జననీవచనమ్ము వినంబడెంగదా
పెడచెవి బెట్టెదే పొరుగుపిల్లలు స్నానము నేసి వాజ్జెడల్
పదలుగ నంతరించి పిలువం జనుదెంచిరి లెమ్ము చెల్లెలా. 3

ఈగతిని బాలికామణు లేగిరంచు
వరుసతెల్పెడి మల్లెపువ్వమ్ములేరి
ఇవుడె మామల్లె వికసించె నన్నోపూలు
వలయు నా - కొండటంచు నబద్ధమాడి
అమ్ము కన్నెల న్గాంచినావమ్మ నీవు. 4

క్రొత్తపంచాంగమును బ్రాహ్మణోత్తముండ
చదివి వినిపింతె కర్ణరసాయనముగ
విభవ ఫలితాంశముల - ధాన్యవృద్ధియున్నె?
వస్తుధర సరసమ? ఖర్చు పాలదెంత? 5

జనన నక్షత్రము విశాఖ - చాలినంత
ధనము కలుగునా ? మీరన్నిటిని వచింత
రందు సిద్ధాంతిగారు త్వరగ, - నిదేమి
కవుల సంగతి జెప్పరా ?...... 6

ఓయి అల్లుఁడా, మామగారొసఁగినట్టి
నేలముం బంచెలఁగా రామచిలుకరీతి
కట్టుకొని కుల్కుమా - భార్యపసుచ, దుమదుమ
చేతలనుమాని భర్త నాసింపఁబోమ్ము 7

ఏడనుండెనో భర్త ? ఈ యాఁడు కన్య
కెటుల పెండ్లియౌనో ? [illegible] పదాఱు
వత్సరమ్ము లెటుల నావుఁడనంచు
తండ్రి జనక ఋణము తీర్చికొందునో [illegible] ? 8.

కన్నెల కీడు వచ్చినను గాని వివాహము సేయకూడదం
చన్న నియామకమ్మునకు నార్యజనాళి వచించు హత్తికిఁ
భిన్నమ తోఁచుఁగాని, పృథివీస్థలి బాల్యవివాహ దోషము
ల్గన్న మనమ్ము నొచ్చెడిని గాదె కుమార్తెలఁ గన్న తండ్రికిఁ. 9.

మోహములు పొంగిపోయి చిగిరించెడి; వేసవి మల్లెకాన్పులన్
బాడియు పంటలన్నలిగి వర్ధిలె; పూతలు పూసె కోర్కెలున్. 10.

౨

శ్రీకర్లపాలెం కుటుంబశాస్త్రిగారు.

జయము, జయము, జగద్రాజ్య చక్రవర్తి,
మంగళము విశ్వమోహన మహితమూర్తి,
ప్రథిత విభవ వాఙ్మవాటికా ప్రాంగణమున
నిలిచియున్నారము, కవాటములను దెరచి
ఇకను లోనికి మమ్ము తోడుకొనిపొమ్ము.

రమణమ్మ.

ఆంధ్ర శేషగిరిరావుగారు బి. ఏ. సారస్వతసమాజము.

రమణమ్మ వెలమకాంత; ధర్మారాయుని భార్య; బొబ్బిలిరాణి మల్లమ్మకు వదిన బొబ్బిలి కోటలో దారుణమగు సహమరణము జరిగి నప్పుడు రమణమ్మ నెలలు నిండిన చూలాలు

అపూర్వవ్యాధ శిఖామణి నరసారాయుడు కత్తిని పట్టి రమణమ్మదగ్గరకు వచ్చెను. శాత్రవ రక్తములో దాహము తీర్చుకొనవలసిన కటారిని నరసారాయుడు ఆత్మపక్షమందలి అబలపై ప్రయోగింపవలసి వచ్చెను. ఈ పని నెరవేర్చుటకు నరసారాయునికి మొదట బొత్తిగా ఇష్టము లేకపోయినది. అయినను ప్రభువగు రంగారావు తనచేతి పట్టా కత్తి నిచ్చి పంపినప్పుడు అతనికిది తప్పనిసరి ఆయెను. రంగారాయుని స్వర్గీయాజ్ఞ ప్రేరేపగా అతడు వెట్టిచొరవ తెచ్చుకొని ఇద్దరు ముగ్గురు స్త్రీలను చెండాడినాడు. అందుచే అతని హృదయము అట్టి దారుణ కృత్యమునకు పరిచయము పొంది కార్కశ్యము వహించినది. జంకులేని హృదయముతో, సందేహింపని మనముతో అతడు లెక్కకు రమణులను తన కత్తివేటులకు ఎగవేసినాడు

అతడు ఇప్పుడు నిండుచూలాలైయున్న రమణమ్మను సమీపించెను. శోకభారముతో గాసిన విశ్వగర్భుని చిహ్నముతో నెలయుచున్న ఆనిండు చూలాలిని చూచుటతోడనే నరసారాయుని కరవాలము అప్రయత్నముగ వెనకకు లాగుకొని పోయినది. ఎంత ప్రయత్నించినను ఆమెను చంపుటకు అతనికి చేతులు రాలేదు. కార్కశ్యము వహించిన ఆ అపూర్వ వ్యాధ శిఖామణి హృదయము కూడ అప్పటున చలించిపోయినది. వ్యాయామ సుస్నిగ్ధమైన అతని దృఢకాయము గాలిలో తీగవలె కంపింప సాగినది. తుదకు అతనికి దేహస్మృతియే తప్పి పోయినది. పట్టుతప్పి అతనిచేతి పట్టా కత్తి ఖంగుమని క్రిందపడెను. ఆఖంగుతో అతనికి తెలివికలిగినది. తిరిగి కత్తిపట్టుటకు ప్రయత్నించినాడు. కాని అతని నరములు తిరిగి తోడుకొని జిగి వహింపలేదు.

మానవతి రమణమ్మ ఇది చూచెను. నరసారాయుని బలహీనత గ్రహించి ఇట్లనెను. "నరసారాయుడా! చెప్పి శత్రువులను పొడవగల వెలమవీరుడవు. అట్టి నీవు ఈనాడు సాహసము దక్కి శౌర్యము నేలకొరగాని వానివలె నిలచి యుండెదవేమి? స్త్రీల మానము కాచుట వీరుల విధ్యుక్తధర్మము. ప్రభుని ఆజ్ఞ నెరవేర్చుట సేవకుని ప్రథమవిధి. నీవు వీరుడవు; రాజసేవకుడవు. కావున విధ్యుక్తమైన వీరధర్మమును ఎంచి, మీరరాని రాజాజ్ఞను తలచి కత్తి పట్టుము. నీపని నీవు నెరవేర్చుకొనుము." నరసారాయుడు ఈ వీరవచనములు వినెను. లజ్జచే అతని వదనము వివర్ణమయ్యెను. కాని అపూర్వ వ్యాధచే కార్కశ్యము వహించిన అతడు కూడ ఆ నిండుచూలాలిని వధింప సాహసింపలేకపోయెను. అతడేమి చేయును? చేష్టలు దక్కి కొయ్యబొమ్మవలె నిలచియుండెను.

నివ్వెరపడి నిర్జీవప్రతిమవలె నిలచియున్న నరసారాయుని చూచి, తుపాకి గుండ్ల దెబ్బలు తిని గుభేలు గుభేలుమని కూలుచున్న కోట

గోడల చప్పుడు విని, బ్రతికియున్నచో గాంగల మానభంగమును తలంచి, ఇంక జాగుచేసిన కార్యముకాదని రమణమ్మ రక్తసిక్తమై నేలపై బడియున్న సరసారాయని కటారి నందుకొని తనంతట తానే పొడుచుకొనెను. బాగుగా ముదిరిన గెలతో గాలిదెబ్బకు నేలకూలిన అరటిచెట్టువలె ఆనాడు చూలాలు నేలపైఁబడెను. ఏదేశమునకైనను తన మానసంరక్షణ ప్రియత్వముచే కీర్తిని ఆర్జింపగల ఆ మానవతీమణి మానదేవతకు ఇట్టి దారుణవిధమున బలిపోయెను

మానముకొఱకు రమణమ్మ ఎంతటి దారుణ కృత్యము నొనర్చినదో? వింధ్యపర్వతమువలె విఱుచుకొని మీఁద పడుచున్న భ్రూణహత్యా మహాపాతకమునకు ఆమె ఇసుమంతైన జంకలేదు. అగ్నిపర్వతమువలె హృదయమున ఉడుకుచున్న మాతృప్రేమకు ఆమె రవ్వంతైన చలింపలేదు.

అయితే మాతృప్రేమ తెగగోసిన గొడ్డురాలని కాని భ్రూణహత్య కొడిగట్టిన పాపకి అనిగాని అనుటకు వీలులేదు. మానసంరక్షణార్థము ఆమె ఇట్టిపని చేసినది. వీరవంతమగు బొబ్బిలిగడ్డపై జీవించుచున్న బానిసస్త్రీలుకూడ మానభంగమునకు వెఱచి తమ ప్రాణములను ఇచ్చివేయుచుండగా ఇలువెల్పసి వెలమకులమున పుట్టిన ఆరమణీమణి స్త్రీలకు ముఖ్యభూషణమగు మానమును కోల్పోయి బ్రతుకే బంగారమనుకొని చెడి జీవింపఁగలదా?

పదునాఱవ శతాబ్దమున ఉత్తర హిందూస్థానమందలి గాఢామండల సంస్థానాధీశ్వరియైన దుర్గావతి మొగలాయి చక్రవర్తి అక్బరుతో యుద్ధము చేయవలసి వచ్చెను. ఆ సమరమున తుదకు గాఢామండలము వారికి అపజయశంక పొడమెను. అప్పుడు దుర్గావతి పవిత్రమైన తన శరీరము మ్లేచ్ఛులచేత చిక్కి మైలపడకుండుటకు ఆత్మసేవకుని పిలిచి తనను ఖండింప కోరెను. అట్టిపనికి సాహసింపలేక అతడు "నావలను కాదు" అనెను. వెంటనే వీరనారి దుర్గావతి తనకు తానే పొడుచుకొని చనిపోయెను. వీరహృదయము గల అంగన అమానుషము జరుగుట భరింపలేదు. అంటనే కదా నెలలునిండిన చూలాలై యున్నందున తన్ను తెగటార్ప జంకిన సరసారాయుని కాదని తనకు తానై పొడుచుకొని రమణమ్మ మృతినొందినది.

రమణమ్మ వీరహృదయమును యథార్థరీతిని వివరించుటకుగాని ఆమె మానసంరక్షణ ప్రియత్వమును ఉచితరీతిని వర్ణించుటకు గాని వాఙ్మయమునకు తగినశక్తిలేదు. ఆంధ్రకీర్తికి కల్పాంతమువఱకు రక్షణదేవతలై వెలయగల ఆంధ్ర రమణీమణులలో వీరనారి, మానవతియైన రమణమ్మ ఎన్నదగినది.

—"ఆంధ్ర రమణీమణుల" నుండి.

వివిధ విషయాలు

స్త్రీలు — అందం.

అనీ టూలూస్ అను పాశ్చాత్య స్త్రీ యిట్లు వ్రాసి యున్నది:—

స్త్రీల జీవితం జయప్రదం కావటానికి అందం అవసరం లేదు. అందానికి విలువ వుంది. లేదనను. కాని తెలివి గుణముల పొందిక లేని అందం శూన్యం.

తమ దుస్తుల్ని తయారు చేయించడంలో, శృంగారించుకొని అందం తెచ్చిపెట్టుకోవడంలో స్త్రీలిపుడు ప్రయత్నిస్తూన్నట్లు, ఏ కాలంలోను యే స్త్రీలు ప్రయత్నం చేయలే. మితిలేని ధనం వ్యయం చేస్తూ మితం లేకుండా కాలం వృథాపుచ్చుకుంటున్నారు. ఎందుకు? లేని అందం తెచ్చిపెట్టుకోవడానికి. ఫలితం? స్త్రీలు తమ సౌభాగ్యాన్ని కోల్పోవడమే కాకుండా, పురుషుల్లో స్త్రీలంటే నిర్లక్ష్యం కలుగచేస్తున్నారు. అందంగా కనిపించాలని స్త్రీలు ప్రయత్నం చేస్తూ కొత్త పుట్టిస్తున్నారు తలకాయమీద వెండ్రుక కదిలితే వెంటనే అద్దం దువ్వెన్నా కావాలి. ఫేస్ పవుడర్ల సంగతి చెప్పనే అక్కర్లేదు ఎంతవరకూ తమను తాము అలంకరించుకుంటూ స్వార్థపరులవుచున్నారు కాని, తమ భర్తలకి గాని తమ స్నేహితురాండ్రకి గాని యిష్టపానకూర్చడం లేదు.

నిజంగా అందరూ ఆదరించే స్త్రీ యెటువంటిది? తన పైమెరుగులకు ప్రయత్నించని స్త్రీనే ప్రశంచు అంతా ఆదరిస్తుంది. కురూపులుగా వుండి ప్రేమింపచేయించుకుంటూ హాయిగా సంసారం గడిపే స్త్రీలు చాల మంది వున్నారు.

నాకొక స్నేహితురాలు వుంది. కొలదిపాటి సౌందర్యం కలదే. పైమెరుగులు పెట్టుకోటానికి ప్రయత్నించదు. నలుగురిలోకి వెళ్ళేటప్పుడు పటాటోపంగా దుస్తులు వేసుకోదు. ముఖానికి పవుడరు రాసుకోదు. తనను గురించే ఆలోచించుకోదు. కనుకనే అటువంటి స్త్రీకి యితరుల మేలును గురించి ఆలోచించటానికి సావకాశం వుంటుంది నలుగురు ఆదరిస్తారు కూడను.

ఈ నూతన అందాలతో మనుష్యుల కళ్ళు చిల్లులు పడుతున్నాయి. లోపల లోటారం వారికి గ్రాహ్యం అయిపోయింది.

ఇంతే కాకుండా యీ అందం సాధించటంలో స్త్రీలు అన్యోన్యంగా మాట్లాడుకునే శక్తిని పోగొట్టుకుంటున్నారు. ఏ పురుషుడైనా తన భార్యను తీసుకొని వెళ్ళి నలుగురులో కూర్చున్నపుడు భార్యను పలకరిస్తే "అవును" అను మూడక్షరాలు తప్ప ఆమె నోటనుంచి రెండో ముక్క రాదు. ఆ మూడక్షరాలు కూడ అతినిర్లక్ష్యంగా వుచ్చరింపబడతాయి నలుగురులో వున్నప్పుడు తన్ని నలుగురు యెట్లా చూస్తున్నారని స్త్రీ ఆలోచిస్తోంది కాని తాను మాట్లేది యెంత వెగటుగ వుండేది ఆలోచించటం లేదు.

సీతాకోక చిలుకవలె మెరిసె స్త్రీకి భర్త దొరకడం కష్టం. సామాన్య స్త్రీకి తెలివిగల స్త్రీకి భర్త దొరకడం తేలిక. పైమెరుపులు మెరిపించే స్త్రీని మోహించే వారుంటారు కాని పెండ్లిచేసుకునే వారుండరు. ఇటువంటి స్త్రీలను చాలమందిని నే నెరుగుదున్నారు. కనుకనే వివేకులగు పురుషులు సామాన్య స్త్రీలని పెండ్లాడుచున్నారు. సామాన్యస్త్రీ భర్తను సుఖపెట్టడానికి తన తెలివితేటలిని వుపయోగిస్తుంది కాని, పైచెప్పిన స్త్రీ అందాన్ని ఆరాధించటానికి మాత్రమే వినియోగిస్తుంది. అందంగల స్త్రీ యితరులను ఆకర్షించటానికి ప్రయత్నించదు, తనను చూచి తానే తృప్తిపొందుతోంది కురూపియైన స్త్రీ యితరులను ఆకర్షించటానికి తెలివితేటలిని వినియోగిస్తో తన శీలమును నడవడిని భద్రపరచుకొంటోంది.

వీథుల్లో చూడండి. తళతళా మెరిసే రకరకాల చీరలు ధరించి అందంలో ఒకరినొకరు మించాలనుకొనేవాళ్ళే. ఈ రంగు రంగులు చూస్తోంటే కొంతకాల మయ్యేసరికి కళ్ళు రంగుభేదం కనిపెట్టలేని స్థితిలోనికి వచ్చి తీరుతాయి

అందం కోరదగినదే, అందానికి పాటుబడే స్త్రీకి అందంమాత్రమే ఆధారం. వేరు ఆధారం లేదు, బ్యాంకులో ఓవరుడ్రాఫ్టువల్ల యెంత ప్రయోజనమో, యిటువంటి అందంవల్లనూ అంతే ప్రయోజనం.

ప్రారంభంలో స్త్రీ జయప్రదం కావటానికి అందం వినియోగపడుతుంది. అందం యితరులని ఆకర్షిస్తుంది, కాని శీలము లేందే నిష్ప్రయోజనం. పైమెరుగునుబట్టి స్త్రీని రాబట్టుకునే వారుంటారు కాని, అటువంటి స్త్రీని నిలుపుకొనేవారు అరుదు.

ఇంత మాత్రము చేత స్త్రీ అనాగరికురాలై మూలపడి వుండాలని నాఅభిప్రాయం కాదు. సాధ్యమయినంత వరకు స్త్రీ సౌందర్యాన్ని కలుగజేసుకోవలసిందే. యే కొలదిపాటి సౌందర్యమయినా స్త్రీకి లభిస్తే, రాత్రి పగళ్లు దాన్నే దిద్దుకొంటూంటే ప్రయోజనం లేదు. కాని తన తెలివితేటలని శీలాన్ని ప్రదర్శించి ఆకర్షణీయంగా వుండడం శ్రేయస్కరం.

భోజనంచేస్తూంటే స్త్రీలు తమ సంభాషణ అంతా తమ ముఖాల్ని గురించి, తమ ఆభరణాలిని గురించి, తమ దుస్తులిని గురించి, యితరుల అందవికారాన్ని గురించి మాత్రమే చర్చచేస్తుంటారు. వారితో మాట్లాడేవారు కూడ ఫేస్ పవుడర్లు దుస్తులు మున్నగు అలంకార శాస్త్రాల్లో పట్టభద్రులు కానిచో లాభంలేదు. ఇటువంటి స్త్రీలు, తాము తెలుసుకోలేనప్పటికి గోతపుట్టించువారుగా నున్నారు.

మద్రాసు ఆదాయవ్యయములు.

సంవత్సరము.	ఆదాయము. కోట్లలో.	ఖర్చు కోట్లలో
1920—21	15.87	1[illegible] 74
1926—27	17.39	14.72
1927—28 రివైజుడు యెస్టిమేటు	16.7628	17.4753
1928—29 బడ్జెటు యెస్టిమేటు	16.9733	17.4753
1928—29 కు నష్టం	50.20 లక్షలు.	

విధవావివాహాల సహాయక సభ.

1927 సం|| లో భారతదేశము దంతటను మొత్తము మీద 4206 వితంతు వివాహములు జరిగెను.

1, జాతివర్ణముల క్రింద — బ్రాహ్మణులు (739) క్షత్రియులు (629) అరోరాలు (357) కాయస్థులు (189) రాజపుత్రులు (364) వైశ్యులు (632) సిక్కులు (402) యితర వర్ణస్థులు (894) మొత్తము (4206)

2, రాష్ట్రముల క్రింద:— పంజాబు, వాయువ్యోత్తర సరిహద్దు రాష్ట్రములు (1731) డిల్లి (77) సింధు (3) సంయుక్త రాష్ట్రములు (1082) బెంగాలు (807) బీహారు ఒరిస్సా (82) మద్రాసు (48) మధ్యరాష్ట్రములు (107) అస్సాము (58) బొంబాయి (18) రాజపుత్రస్థానము (165) హైదరాబాదు (21) మొత్తము (4206)

ఇండియా బడ్జెటు

1928-29 మొత్తపు రాబడి 1,32 23,00,000 ఖర్చు 1,29,60 00,000 అందుచే 263 లక్షలు నిలవ యుండును.

సైన్యపు ఖర్చు.

1921—22 నుండి యిప్పటివరకు యున్న నికరపు సైనిక వ్యయము దిగువను దెలుపుచున్నాము.

1921—22	69.81 కోట్ల రూ||
1922—23	65.27 ,,
1923—24	56.23 ,,
1924—25	55 63 ,,
1925—26	56.00 ,,
1926—27	55.97 ,,
1927—28	54.92 ,,
1928—29	55.10 ,,

హిందు దేశపు ఋణము.

1923	878.00 కోట్ల రూ||
1924	914 83 ,,
1925	956.11 ,,
1926	969.40 ,,
1927	975 60 ,,
1928	991.61 ,,

బర్మాలో హత్యలు.

బర్మాలో జరుగుచున్నన్ని హత్యలు యేరాజధానియందును జరుగుటలేదు. 1925 లో 1151 యును 1926 లో 1130, 1927 లో 1168 న్ని జరిగియున్నవి. కడచిన మూడేండ్లలో 3670 హత్యలు జరిగినవి. ఈ హత్యలలో చాలభాగము "డా" అనే ఒక విధమయిన కాకువలన జరుగుచుండుటచేత దీని వాడుకకై కొన్ని నిషేధము లేర్పరుపబడినవి.

ప్రపంచ నౌకా వ్యాపారము.

దేశము	టన్నుల నౌకలు.
ఇంగ్లాండు	19,309 000
అమెరికా సంయుక్తరాష్ట్రములు	14 870,000
హిందుదేశము	172 090
చిలి	162,C00
టర్కీ	150,000
డాంజిగ్	124,'00

జేమ్సు మార్టిన్.

ఈయన మొన్న మొన్న రషియాదేశములో మరణించెను. ఈయన ఆంగ్లదేశస్థుడు. పార్లమెంటు సభ్యుడు. లివర్‌పూల్ లో లేడిఆస్టరు ఉపన్యసించుచుండగా తరచు ప్రశ్నలు వేయుచు నాటంకము కలుగచేయుచుండెనట. అప్పుడామె సహింపజాలక యాగ్రహముతో "రషియాకు పొమ్ము" అని అరచినదట. రైలు ఖర్చు వగైరాలు యిచ్చిన వెళ్ళెదనని మార్టిన్ ప్రత్యుత్తరమియ్యగా నీవిధమునైనను పీడ వదలిపోవునని అందుల కామె సమ్మతించెను అప్పటినుంచి మార్టిన్ గారు రషియాలోనే పనిపాటులు చేసికొనుచు కాలము గడుపుచుండెనట.

మంత్రుల ఖర్చులు.

1926 నవంబరు మొదలు 1928 ఫిబ్రవరివరకు మద్రాస్ లో ముగ్గురు మంత్రులును యీక్రింది విధముగ ప్రయాణపు ఖర్చులను తీసికొనిరి

పేరు	ఈప్రయాణములలో తిరిగిన మైళ్ళు	ప్రయాణపు ఖర్చు
డాక్టరు సుబ్బరాయన్	16 527	11540-15-8
రంగనాథ మొదలియార్	19,911	5,720-6-6
ఆరోగ్యస్వామి మొదలియార్	12,566	10,098.4-9

వేలూరు తాలూకా బోర్డు యెన్నికలు.

పై యెన్నికలు అచిరకాలములో జరుగనున్నవి. 17 స్థానములకు మొత్తమున 103 అభ్యర్థులు పోటీ చేయుచున్నారు

పర వనిత

ఆలపాటి కామేశ్వరరావుగారు.

సీ॥ యాజ్ఞసేనీసాధ్వి నాత్మజక్రీడఁ దాఁ
గోరు కీచకుఁడెంత గొప్పవడసె?
దంభోళి ధరియించు జంభారి గౌతము
కాంతఁ గాంక్షించి యే ఘనతఁ గాంచె?
వసుజ దారామణి నాత్మఁగోరిన క్రూరుఁ
డవ్వాలి యెంత సౌఖ్యంబుఁ జెందె?
కాంతారమున రాము కాంతామణిఁ గొని ద
శాస్యుఁ డేపాటి రాజ్యంబు నేలె?
గీ॥ నలబలారాతి జాయక్ హ్రదంతమందుఁ
గోరు నహుషుం డదెంత కాఁగొనియె యశము?
ద్రౌపదిం గోరి యేమి సైంధవుఁడు బ్రదికె?
పర వనితఁ గోర నేమి లాభము లభించు?

"ఆనందలహరి" నుండి.

ఆంధ్రభారతి.

౧

(భమిడి ఉమామహేశ్వరావధానిగారు)

రాజరాజనరేంద్రు పూజాభిషిక్తుడౌ
భట్టారకునకు నుద్భవము గాంచి
మనుమసిద్ధి నృపాలు మన్ననల్ వడసిన
తిక్కన్నవలన నుత్తేజమంది
సర్వమహీభృదాస్థాన సంచారియౌ
శ్రీనాథ కవి యశస్సీమ నడుపం
దగిన పెద్దన్న బోధలచేతం బ్రోడవై
శ్రీకృష్ణరాయల చేట్టవట్టి
మఱియు సత్కవి పూజల మాన్యవగుచు
మధ్య కొన్నాళ్లు లేకున్న మానెగాని
మఱల నాంధ్రుల యభివృద్ధి నరయుచుంటి
వాంధ్రభారతీ! వందనం బందుకొనుము.

౨

(సుసర్ల రామమూర్తిగారు.)

ఆంధ్రభాషాభివృద్ధి ము- ఖ్యాశయంబు
భారతీదేవి పాదసే- వావ్రతంబు
ఆంధ్రభారతి యనుపేరు - ననువు వఱుప
బత్రికారాజమా! వృద్ధిం - బడయుమమ్మ.
రెండెనువత్సరద్వయమునీకుము దంబదిపాతకాళికా
నిండె, సమస్తరాష్ట్రముల - నీదుయశంబు
ప్రచార వైఖరికా
నిండె, మహాకవీశ్వరుల - నేకులు వ్రాసెడి
వ్యాసరాజితో
నిండెను భావసంపదలు; - నిండక యుండునె
లోటుపాటు లే
కుండిన భాషయందున జ - యోన్నతి నీవు
వహింప భారతీ.
ఒకయెడ భావగీతికలు, - నొక్కయెడన్ కడు
సొంపు నింపులౌ
కొక జనవర్తనంబు పరి - కింపగజేసెడి చిత్ర
గాథ. లిం
కొకయెడ హృద్యపద్య సర - సోచిత కా
వ్యవినూత్న వైఖరుల్
సకలగుణంబులన్ గని ర - సజ్ఞులు మెత్తురు
నిన్ను భారతీ!

౩

(ఆండ్ర శేషగిరిరావుగారు.)

ఆర్యా,

వందనములు.

విశేష వ్యయ ప్రయాసల కోర్చి రెండు సంవత్సరములుగా మీరు ప్రచురింపుచున్న "ఆంధ్రభారతి" క్రమముతప్పక నేను చూచుచున్నాను. నవీనాంధ్ర సారస్వతమున నవతెత్తిన చిన్నకథకు మీరు ప్రాధాన్యమిచ్చి ఔచిత్యమును పాటించుచున్నారు. 'నిజమైన ప్రేమ' అనునది 'ఆంధ్రభారతి' తెలుగుదేశమునకు ప్రసాదించిన కథలలో తలమానికమనదగినది. అట్టికథలు మఱికొన్ని శేషాద్రిరమణకవులు 'ఆంధ్రభారతి' కిచ్చునట్లు చేయుట మీపని. 'కవితాచితి' మొదలైన ఉదీర్ణ రసాస్వాదములగు ఖండకావ్యములు మీపత్రికకు వచ్చిన సొమ్ములు. 'కవిత్వపు టుద్యమము' మున్నగు హాస్యరసాత్మక వ్యాసములు ప్రత్యేక ప్రశంసాపాత్రములు. ఆంధ్ర సారస్వత చరిత్రమున నిదియొక సంధియుగము, పూర్వసాం

ప్రదాయములు పూర్తిగ నడలిపోలేదు. క్రొత్త సాంప్రదాయములకు ఇంకను రూపేర్పడలేదు. అట్టిసంధియుగమున బరువులుదేసు సాకస్వతము బహుళముగా నిస్సారమై యుండుట సహజము. అగుటనే 'ఆంధ్రభారతి' యందును కొన్ని అట్టి వ్యాసములు పడినవి. ఇది కాలదోషము. ఇకముందు మీరిట్టి కాలదోషమును సాధ్యమైనంతవరకు తొలగింప ప్రయత్నించుట మంచిది.

మఱియొక మనవి. గ్రంథ విమర్శనముల విషయమున మీరు ఎక్కువశ్రద్ధ పూనవలయును. పాశ్చాత్యదేశములందు గ్రంథ విమర్శనము ప్రత్యేక మొక కళగా ఎట్లు పరిణతి చెందియున్నదో మీరెరుగనిది కాదు. సాధారణముగ మనలో ఉత్తమ సచిత్రమాసపత్రికలు కూడ విమర్శనార్థము వచ్చిన గ్రంథములను వందనములతో అందుకొను పిమ్మట మూగినోముపట్టును. ఇది మిక్కిలి గర్హ్యమైన విషయము. కూలంకషమైన విమర్శలు వెల్వడిన కాని సారస్వతమున నిగ్గుతేలదు; కవికుమారులకు ప్రోత్సాహము కల్గదు. ఉపజ్ఞగల గ్రంథ విమర్శనములు ప్రచురించుటలో తోటి తెనుగు పత్రికలకు 'ఆంధ్రభారతి' మార్గదర్శిని అగు గాక! ఇతరపత్రికలనుండి ఎన్నతగిన వ్యాసముల సంగ్రహించి ప్రచురించు పద్ధతి అవలంబించుట బాగు.

పత్రికా పఠనాభిలాష లేని ఆంధ్ర ప్రజల నిరాదరణము పాటింపక, ఉపజ్ఞలేని విలేఖకుల ఒత్తిడిని లెక్కసేయక 'ఆంధ్రభారతి' చిరకాలమువర్ధిల్లి ఆంధ్రపత్రికా భాండారమున ఉచిత స్థాన మలంకరించుగాక!

౪

(శ్రీమతి రాజేశ్వరిగారు ఆ॥ గీ॥ సా॥)

ఉ॥ "బందరువంకు చక్కనగు బాలికయున్నది రెండు వత్సరాల్
కుందనపుర్ నలాక కను గొంటకు;
మాటలనాడ రత్నముల్
చిందును; చెప్పకొమ్మిది, చెలీ!" యని
దేశికు లొక్కనాడు నా
ముందటఁ బ్రశ్న వేయ, "నదొ మోసపుఁ
జిత్ర" మటంచుఁ బల్కితిన్!

కం॥ పోడుపుకథ సూలముగ నిన్
బొడఁగంటిని తొలుత; నాంధ్రభూమినినువలెన్
నుడువఁగల పూతచరితలు
వడఁగట్టిన లేరనుమ్మ, వాక్కల్యాణీ!॥

సీ॥ ఒకవంక సంస్కృతాళి కచా సుదా స్తన్య,
మొకవంకఁ దెన్గుగు పాకపు తేట;
ఒక్కచేవ సమ్యభావ కవిత్వరసవృష్టి,
యొక్కచేవఁ బూర్వనియు క్తసృష్టి;
ఒకచాయ నత్యద్భుత కథా వినిర్మాణ,
మొకచాయ 'నవలికా' ప్రకరసిద్ధి;
ఒకచక్కి హాస్యరసోజ్జీవన విధాన
మొకచక్కి సు విమర్శకోక్తి ఫక్కి;
సకలరీతుల భాషా విశారదులకఁ
బామరులకును ధ్యేయమై పరగినావు—
ఆంధ్రభారతి! అక్షయమైన కీర్తి
శ్రీభవమందితివమ్మ, యీవిభవ మెసఁగ॥

సీ॥ పల్కుచోఁ బ్రతిపద ప్రస్థల మ్మధుర సప్ర
వంతి కోర్మికలఁ దేలింతు వీవు;
పాడుచో భావాలవనమారు తాందోళి
తాంతరంగములఁ గల్పింతువీవు;
హాసియించుచో విషాదాభీల జలద పా
ళిని హాస్యవృష్టి వర్షింతువీవు;

బోధించుచో వక్రబుద్ధి పీడితులకు
విమలపథంబుఁ జూపింతువీవు;
పలుకు పలుకున నమృతంబు వెలికిఁజిమ్ము
పాటపాటకు మెయి గగుర్పాటు వొడము;
నవ్వునవ్వున పువ్వులు నివ్వటిల్లు;
నాంధ్రభారతి! నీవాఙ్మయంబునందు ॥

కం॥ "మీపత్రిక రసకూపస
మీపత్రిక" యనుచుబుధులు మెచ్చ, నలంకృ
మ్మా! పత్త్రికావతంసమ!
శ్రీపతి కరుణామృతాభిసిక్తసుతిగా నే॥

౫

(పురిపండా అప్పలస్వామిగారు)

ఆంధ్రభారతి రెండు సంవత్సరములనుండి కన్పరచుచున్న క్రమాభివృద్ధి సంతృప్తికరముగ నున్నది. సంపాదకులగు శ్రీయుత రామారావుగారి కృషి ప్రశంసనీయము. విద్యార్థులచే వ్రాయఁబడిన మనోహరములగు కథలు, హృద్యములగు ఖండకావ్యములు, గమనింపఁదగిన విమర్శనలు మొదలగునవి కలిగి ఆంధ్రుల నలరించు ఆంధ్రభారతి మన్నింపఁదగినది; పూజింపఁదగినది. యువకులకు ఆంధ్రభారతి కలిగించిన ప్రోత్సాహ మమితము. ఆంధ్రభారతి ఆంధ్రవికాసమునకు సాయపడి, నవవిజ్ఞాన మరీచికల వలఁగడల వెదజల్లుచు నిక్లే చిరస్థాయిగ వర్ధిల్లునని ఆశించుచున్నాను.

౬

(బుఱ్ఱను వేంకటరమణయ్యగారు.)

త్వత్కీర్తిచంద్రికా ధ్యానసూక్తంబులే
విఖ్యాత పూజన - విధులుగాఁగ,
త్వచ్ఛిష్యనూత్న విద్యా కేళరూప చం
దనమదే సురభి చందనముగాఁగ
త్వత్ జ్ఞాత నిర్మల - తా వ్యక్తహృదయ కు
సుమము సద్విమల కు - సుమముగాఁగ
త్వద్భక్తి తత్పరతా వాప్త విజ్ఞాన
సంపదక్షాన్తుల - నమము గాఁగ,
గీ॥ అఖిల పూజా విధానమ్ము, నన్మదీయ
మానసికరూపముగఁ గూర్చి - మహితభక్తి
జేయు సత్కారకేళఁబు, చేకొనంగ
వేఁడుచుంటి నిన్నిదే, విమలవాణి!
తుమ్మెద ఝంకృతి గదురఁ, దూహాలతం
జనుదెంచుచుండ, వే
గమ్ము మరంద సంప్లుటిత, కైరవమాల్
గొని భృంగరాజమున్
దమ్ములపైకిఁ దోలుచును, దారతఁ
గూర్చితి, దీనినమ్మ! గై
కొమ్మిదె! ఉత్పలస్రజము - కోమలవర్ణ
విరాజతంబుగన్॥
అళికుల మెల్ల పుష్పగన
మానియెడఁజేయఁ బన్నిరతంబు లోఁ
దలఁచి సువర్ణ వర్ణమునఁ-
దద్దయు హాటకకాంతి నించుచున్
అళికుల వైరియై యలరఁ,
హాయినిగొల్పు పవిత్రగంధమై
చెలఁగెడి చంపకస్రజముఁ-
జేసితిఁ, జేకొను, మాంధ్రభారతీ! ॥
వరధనపూరితుల్ విమల, పండితవర్యులు చేయఁ
జాలు నీ
పరమపవిత్ర పూజలను, బాలుఁడ నేనటు
చేయఁగల్గుదు నే,
దిరముగ మానసమ్ము నొకటియన నుంచి
రచించితి న్నికా,

కరుణకు నూతనపోషకుడై - శ్రీ వర్ధిల్లుగాక
మా యాంధ్రభారతి!

౨

(తుర్లపాటి గోవర్ధనరావుగారు)

కొంతకాలము వేసగడించి ఆపునల ప్రారంభింపబడిన 'ఆంధ్రభారతి' మఱల భాషాభిమానులగు శ్రీయుత తల్లాప్రగడ సూర్యనారాయణరావు పంతులుగారి ఉత్సాహముచే పునరుద్ధరింపబడి రెండు వత్సరములు పూర్తిచేసికొనినది. ఆంధ్రదేశ మెఱుగును. ... నాంధ్రభారతి నవీనత్వము గాంచి, సజ్జనుల చిత్తవృత్తి నాకర్షించుచున్నది. చాలభాగము ప్రచురితమైన గద్య పద్య వ్యాసములు ఆంధ్రదేశమును గూర్చినవి. సందర్భౌచిత్యమును వెల్లడించు కల్పనాకథలనుగూడ సమ్మతుల సంపాదకులు చేయు రాజకీయ విమర్శనములు వారి సానుకూల ప్రజ్ఞా చమత్కృతిని చాటించినవి. కవికుమారుల గీతికాలాప కంఠధ్వనులు, వైదుష్యకుల సుక్షేత్రతా... అనర్ఘరత్నములను, ఆంధ్రభారతి స్వీకరించినది. మాసపత్రికలో పెద్ద పెద్ద నవలలుగాని, నాటకములుగాని ప్రచురించుట అనవసరమని తోచెడిని. అవి ప్రత్యేకించి పుస్తకముల రూపమున ప్రకటింపవచ్చును. కొన్ని పుటల నిష్ప్రయోజనమున నింపుట విద్యించుటకంటె విస్మృత కవిశేఖరుల గూర్చిగాని, చరిత్రాత్మకమగు శాసనస్థానిక చరిత్రల గూర్చిగాని వ్యాసములు ఒప్పించి ప్రచురించుట సమంజసము. కొన్ని దినాల క్రిందట "ఆంధ్ర సర్వస్వము" పూసపాటి రాజుల పూర్వోత్తరమును వెల్లడించినది. ఆమార్గమున 'ఆంధ్రభారతి' గూడ నడచిన చిరస్థాయియగు ఉపకారము భాషకు చేకూరగలదు.

ఆంధ్రవాణి కవులనోట విహరించుచున్నంత వఱకు 'ఆంధ్రభారతి' ఆంధ్రదేశమందు అపూర్వపు ప్రఖ్యాతి వర్ధిల్లుగాత!

౩

(శ్రీ ... సుబ్బశాస్త్రిగారు.)

నిండి కెంపుదీప్తుల్, నీ భుజాదండమందు
ఆంధ్రభారతి! సుకవి గాయకవచోవి
పంచికాదండమును వహియించి యుండి.
నాటినుండియు మాతెన్గు నాటివారి
పాటలను వీణమీటుచు చాలుచుంటి
వంచు కొనుమమ్మ, మా అభినందనముల

(మాయెడ ప్రేమ చూపిన ఆదరమునకు కృతజ్ఞులము. వారు సూచించిన మార్పులను గావించి ఆంధ్రభారతిని సాధ్యమైనంతవరకు ఆకర్షణీయముగ జేయ ప్రయత్నించెదము. ఈరోజులలో డబ్బు ప్రధానము. డబ్బునకుగాని వ్యాసములు వ్రాయువారు స్వల్పము. అట్లు ధనమును వెచ్చించుటకు మాకు శక్తి సామర్థ్యములు లేవు. కావున వ్యాసకర్తలుకూడ భాషాసేవకు గడంగి ఉత్తమ వ్యాసములను పంపి మాకు తోడ్పడుదురుగాక.)

సంపాదకుడు

పాపము.

1

సర్వకాల సర్వావస్థలయందునూ నేను అందంగా యుండాలని నా భార్య కోరిక. ఏవిధం చేతనైననూ నా భార్యను ఆనందింపజేయవలయునని నా కోరిక. పని వకటైనను అది రెండు హృదయాలను వికసింపజేస్తుంది గనుక నేను నవీననాగరిక శిఖామణినికాక తప్పిందికాదు. ప్రతి దినమూ పెందలకడ నిద్రలేచి ప్రాతఃకాల కృత్యములు నెరవేర్చుకొని Toilet చేసుకొని యిస్త్రీబట్టల ధరించి Spectacles పెట్టుకొని ' What My dear సోకు బాగున్నానా' యని మా ఆవిడ నడిగేవాడను. అది నవ్వినా యాలింగనంలో బంధింపబడేది మే మిద్దరం అన్యోన్య ప్రేమవాహిని ప్రయాణాగములలో ప్రవహింప నొకరి నొకరు ముద్దుపెట్టుకొనే వారం.

ఇట్లా రోజులు గడుస్తున్నాయి. పైనెంత ఖరీదుగల వస్త్రముల ధరించిననూ లోన హృదయము చవకై పోవుచుండెను. పైనెంత పరిశుభ్రమైన వస్త్రముల వేసికొనిననూ లోన హృదయము ధూళిధూసరితమై పోవుచుండెను. పైనెంత అత్తరు పన్నీరుల బూసికొనిననూ లోన హృదయము కుళ్ళి దుర్గంధమును జిమ్ముచుండెను. అప్పుడప్పుడు ఆవాసన పైకివచ్చి నా భార్యను భయపెట్టి ' యెందుకు మీ రిట్లా దిగులుగా నున్నారు' అని ప్రశ్నింపజేసేది. ఆసమయాలలో చిఱునగవుల పెదవులపై పాతేసి లోగాస్లి నివారించేవాడను

క్రమముగా నా హృదయం కుళ్ళసాగింది. దానితోపాటు నా సర్వాంగములు క్షీణింప సాగినవి. ఈ స్థితిగాంచి నా యర్ధాంగి చిక్కి నగమై పోసాగింది. ' యెందుకు మీరిట్లా దిగులుగా నున్నారు ' ఆ ప్రశ్న నా హృదయంలో మారుమ్రోగసాగింది. ఆ ప్రశ్న నా హృదయాన్ని పొడిచి పొడిచి రుధిర ప్రవాహములను జిమ్మ సాగింది. అహా! పాప మెంత చెడ్డది.

2

అది సాయంకాలము మలయమారుత తరంగము లతిమనోహరముగా తాండవమాడుచున్నవి. ఆతరంగములపై నాట్యమాడుచున్న పక్షి సంతతుల కిలకిల ధ్వానములు వీనులకు విందు గూర్చుచున్నవి. నేనూ నాభార్యా మాధవ సోపనభాగంలో కూర్చొని ప్రకృతి చిత్రములను పరిశీలించుచున్నాము.

' చూడండీ! ఆ పక్షు లెంత మనోహరంగా పాడుచున్నవో! ఆజీమూతము లెంత వడిగా ప్రయాణ మొనర్చుచున్నవో! ఆ సాంధ్యరాగ మెంత నేత్రోత్సవముగా నున్నదో' యని నా భార్య నాకు ప్రకృతి నైపుణ్యమును విశదీకరించుచున్నది. అన్నింటికి నేను ' ఆహా ', ' ఊ ' ' అరరే ' యని మూడక్షరములకు మించని సమాధాన మిస్తూ లోని దుర్గంధమును గప్పిపుచ్చుచున్నాను. హృదయంలో ఘోరమగు సంగ్రామం జరుగుచున్నది.

ఆ రహస్యమును బహిరంగ పఱచెదనా? నా భార్య నన్ను దూషించునేమో ఆమె హృదయం వాడిపోవునేమో. ఆమె జీవితామృతము ఒక్కమారు విషమైపోవునేమో. నా రహస్యము పెనుభూతమై ఆ విమల దరహాస చంద్రికలను ఆ ముగ్ధమోహన లావణ్యమూర్తిని ఆనిర్మలానంద వీచీ మృదంగధ్వానములను మ్రింగి వేయునేమో. వలదు, రహస్యమును బయలు పెట్ట

వలదు. పెట్టకుండినయెట్లు? నాహృదయం వాడి పోవుచున్నది. నా సర్వాంగములు గంటల కాహారమగుచున్నవి. నా జీవితపరిణామం వెనుదిరిగి ప్రయాణ మొనర్చుచున్నది.

ఆ పాప కార్యమెంత చెడ్డది. పోనీ చేసితిని పో! దాని విషయమయి మూహుర్ మూహుర్ ఆలోచింపనేల. ఆ కార్యము యీనూతన జీవితానందపథమున కేమి యడ్డము వచ్చినది. అబ్బ! తలచుకొనిన కొలది సంగ్రామ మతిభీకరమయి భేరీధ్వానములు బయల్వెడలుచున్నవి. అక్కటా! నా భార్య కవి వినబడునేమొ.

ఇట్లు నా హృదయంలో రణ మతిభయంకరముగా జరుగుచుండెను. పాపం! నా భార్య కది యేమి తెలియును. నా ప్రయత్నము లన్నియు ఆమెకు తెలియనీయకుండుటకే.

‘యిటుచూడండి! మీరు కవులుగదా! యీ సాంధ్యరాగమును స్త్రీతో బోలిచి యీ మేఘములను ఆమెస్వయంవరమున కరుగు ప్రభునితో బోల్చి ఒక పద్యం చెప్పండి చూస్తాం’ అన్నది నాభార్య.

‘చెప్పి, నా కవితా శక్తి నీ చిఱుపెదవులపై నిడిన ముద్దులలో లీనమైపోయింది. ఇప్పుడు నేను శక్తి విహీనుడనై యున్నాను.”

‘ఆ! యేమి పరిహాసము’

‘పరిహాసమో; యితిహాసమో; నీయిష్టం. నీ గాఢపరిష్వంగములలో నా శక్తి బంధింపబడినది. ఇక నావశము గాదది”

“యేమి చమత్కారమండి” యిష్టము లేకున్న లేదని చెప్పరాదూ! యీ చమత్కారాలెందుకు?”

“యేది నీవు చెప్పుమరి”

“చెప్పడానికి భయపడేటందుకు నేనేం పురుషుడనా! చెప్తాను చూడండి”

రాజపుత్రిక యను సాంధ్యరాగమునకు
పెండ్లి జేయంగ నపరాద్రి విభుడుచాటి
నట్టి యీస్వయంవరమున కదిగో ప్రభులు
పోవుచున్నారు చూడు జీమూతములుగ”

అని చెప్పి నవ్వింది.

“ఆ! ఆడ కవిత్వం అంటే యిట్లాగే యుండు”నని అన్నాను.

‘చాల్లెండి! నేనేం చెప్పినా మీకు నచ్చదు’ అని చిటుక్కున లోపలికి పోయింది. నేను నా విషణ్ణ హృదయంతో ఆమె ననుసరించాను.

3

‘అక్కా! బావ అవిధంగా యుండునేమొ’

“యేమోనమ్మ! నాకేం తెలియదు చెప్పమన్నను చెప్పరు”

“అసలు మగవారంతే లేవే! యెప్పుడూ యేడుస్తూ ఉంటారు. ఏమిటో తెలియనిచీకాకు. కారణంలేని మనోవ్యథ. నే నేమో మంచివాడనుకొంటిని బావను”

“కాక యేమి? నోరు మూయుము. వారి కా మనోవ్యథ కారణములేనిది గాదు. వారి హృదయం యేమిటో ఆందోళనకు లోనయింది. అది వారు బయట పెట్టకుండిరి.”

“యేమొ! మగపిల్లలు లేరని చింత యేమొ”

“మఱి భగవంతుడీయనప్పుడు మన మేమి చేయగలము. ఉన్న ఆడ పిల్లను సరిగా చూచుకొనరాదా! లేనివారికై పరితపించుటకన్న ఉన్నవారితో సంతృప్తి నొందుట మంచిదిగాదా! అంత మాత్రం వారికి తెలియకపోదా.’

ఇట్లు నా భార్య మరదలు మాట్లాడుకొనుచున్నారు.

ఇది యంతయు నేను గది వెలుపలనుండి విన్నాను.

"మరి యెందుకో ఆగిధంగా యంటూరు"

"ఏమి యనటానికి తోచటంలేదు. యిది యిద్దమని నిర్ణయించుటకు వారికే మైన నాకా తెలియజేస్తేగదా! బ్రతికినన్నాళ్ళు సంతోషంతో బ్రతకాలిగాని లేనిపోని ఆలోచనలతో జీవితశాంతిని నిర్మూల మొనర్చుకొనుటకు వారి యుద్దేశమేమొ నాకు తెలియదు."

అంతట నావిషయ ప్రసంగం చాలించి మరి కొన్ని విషయములపై మాట్లాడుకొనుచున్నారు. తరువాత నే నా లోపలికి బోయినాను. నన్ను జూచి నామరదలు చిటుక్కున లోపలికిబోయినది. నేను బోయి ఒక కుర్చీలో కూలబడ్డాను. నా భార్య నావైపుజూచి చిఱునవ్వుతో

"నే డేమైన కవిత్వం వ్రాశారా" అన్నది.

ఆ నవ్వు మొగంలో ఆ యింపైన మధురమైన వాక్కులో నా జీవిత రహస్యం లీనమైపోయింది. వెంటనే లేచి ఆమెను కౌగిలించుకొని ఆనందాబ్ధిలో పడిపోయినాను. ఈ సమయములో నా జేబులోనుండి ఒక కాగితం క్రింద పడ్డది మెఱుపు మెఱిసినట్లు ఆ దేవి నా యాలింగనము నుండి తప్పించుకొని పోయి ఆ కాగితము తీసుకొన్నది. అందే ముండెనో!

"నాకు సంతృప్తిలేదు సంతసములేదు.
సౌఖ్యతమ మగు జీవితశాంతిలేదు
అందమాకారములు లేవు హాయిలేదు
భాగ్యములు లేవు లేదు ఆరోగ్యమైన"

అని చదువుచూ

"రంభలను మించునట్టి యర్ధాంగిలేదు"

అని తాను గల్పించు "యేమండీ" యీవిధంగా నున్నవి లేవనుకుంటూ చింతపడడానికి కారణమేమి యున్నది" నేను మాటాడలేదు. కంటి నుండి రెండు వెచ్చని కన్నీటిబొట్లు జారిలినది

"నన్ను గమ్భీరతల్ హేళనమ్ము జేయు
దుర్బలత్వము నన్ను నిద్దురను బోవ
నిక్క నిరతంబు నన్ను చింతింపజేయు"

"యిదియేనా మీ విచారమునకు కారణం. ఇంకా వెలితి వలయునని యున్నదా యేమి? రాత్రి యెంతపిలిచినను పలకకుండా నిద్రబోయితిరే" యని విమర్శించి తన సహజమైన మధురకంఠస్వరముతో

"నాకు మంచిగను వలదు ప్రాణమ్ముపైన
యిచ్ఛనశియించె; జీవితామృతము నంత
ద్రావితిని నేను నాయొల ప్రాయమునను
యిపుడు ప్రాణమ్ముబోయిన నేమి కొదువ."

యీ చివర రెండు పాదములు జదివేటప్పటికి నాకు దుఃఖం అపరిమితం అయింది. చివరపాదం జదివి నా భార్య కంటతడిపెట్టింది. వెంటనే ఆమె నేత్రములను తుడిచి,

"పిచ్చిదానా! నవ్వులకు వ్రాసిన దానికై విచారింపనేల? చాలు యిదేనా నీధైర్యము" అని ఓదార్చితిని. రెండు మూడు నిట్టూర్పులు విడిచి ఆమె గది వదలిపోయినది. ఛీ. ఛీ. జీవిత మెంత అసాధ్యమయినది

4

చెప్పెదను. నారహస్యమును బయలుపరచెదను. నా హృదయాందోళనమును నిర్మూల మొనర్చుకొందును. ఆమె నన్ను మన్నింపదా? నే జేసిన తప్పేమున్నది. యేమొ; మన్నింపకుండినయెట్లు? చేయకుండిన ఆపనియే! ఆ! భయంకరము. అబ్బ! యీహృదయ మెంతటి మనోవ్యధకు లోనయినది. పాపుల కీయవలసిన సహజమగు

గదా! ఛీ! యెటులయినను చెప్పుటయే మంచిది.

ఈ విధముగా నేను తలపోసి నా గదిలోనికి వెళ్ళితిని. నా భార్య 'ఉత్తరరామాయణము' దీసి చదువుచుండెను. నేను పోయి ఆమె పాదములపై బడి "దేవీ! క్షమింపుము" అని యేడ్చితిని.

"ఆ! యేమి యీ ప్రవర్తనము. లేవండ"ని నన్ను లేవదీసి తన పమిటచెఱగుతో నాకండ్లు తుడిచి "యీవిధముగా యుంటిరేమి?" అని ప్రశ్నించినది. నా హృదయం దడదడా కొట్టుకొన సాగింది.

"యేమిటీవని. ఈ విధముగా నుండుటకు కారణమేమి?" యీ ప్రశ్న నా భార్య నన్ను నేకసారు లడిగినది. ఆ ప్రశ్నకు ప్రత్యుత్తరం నా హృదయంలో ఒక పత్రముపై వ్రాసియుంటిని అది చదువుటకు నాకు వశముగాదు. ఆ పత్రమును గోసి నా భార్య హస్తములయందుంచి చదువమనెదను. ఆ! హృదయం వ్రాలిపోదా! హృదయమునుండి పత్రమును గోసిన రుధిర ప్రవాహములు బయలుదేరవా! అవి నా దేవిని భయపెట్టవా! విధివిధానమునకు భయమేల?"

"యేమి చెప్పరా! మీ దుఃఖమునకు కారణమేమి? మా తలిదండ్రులు బాగుండిరా? మన బంధువులు సురక్షితముగా నుండిరా? యేమిటీ దుఃఖమునకు గారణము' అని నా భార్య అడిగినది.

"అందరును సుఖముగా యున్నారు."

"మఱియీ విధముగానుండుటకు కారణమేమి"

నేను మాటాడలేదు. అశ్రుజలధారా ప్రవాహములు బయలుదేరినవి. యెట్టకేలకు నాశక్తినంతయు నుపయోగించి,

'దేవీ! నేనొక ప్రశ్న వేసెదను. సమాధానమిమ్ము! వాడిపోయిన పుష్పమును గ్రహించెదవా? లేక వికసించుచున్న పుష్పమును గ్రహించెదవా?'

'యేమిటీ వెఱ్ఱి ప్రశ్న. వాడిపోయిన పుష్పమును గ్రహించు స్త్రీ యున్నదా'

'స్త్రీ యున్నదా' యని నా భార్య నందేహాము. ఈ నాడిన హృదయము నేల గ్రహించినదో! పాపము! ఆమె కేమి తెలియును. నేను దుర్మార్గుడను. వంచకుడను. నాకు యేడుపు హెచ్చినది. యిక దాచక చెప్పవలయునని,

'దేవీ! నన్ను క్షమించవా—'

'యేమిటీ వెఱ్ఱి క్షమాపణలు. నాకేమియు తెలియకున్నది.'

'ఆ! యెట్లు తెలియును'

'చెప్పరా'

'సఖీ! యిక చెప్పెదను వినుము. నాకు చిన్నవయస్సు. తుచ్ఛ సుఖాభిలాష అపరిమితం. అందుమూలమున—'

'మూలమున?'

'మూలమునన్నా!—చెప్పజాలను—ఒక స్త్రీని దొంగతనముగా వివాహమాడి—నా భార్య కంపించినది

'వివాహమాడితిని' అని పూర్తిచేసి యేడుపు ప్రారంభించితిని.

నా భార్య కన్నులెఱ్ఱనైనవి. హృదయాందోళనా నిశ్వాసంబులు భీధ్వానములై నన్ను భయపెట్టసాగినవి. సర్వాంగములు నాస్వాధీనమునుండి తప్పిపోయినవి. నా భార్య యేడుపు ప్రారంభించినది. గద్గదస్వరముతో

'ఆమె యెచ్చటనున్నది'

"పరలోకమున—"

" ఆ! మరణించినదా! యెవ్వడు"

"నిన్ను వివాహ మాడిన రెండు సంవత్సరములకు"

"నీ వామెను హృదయపూర్వకముగా ప్రేమించితివా"

ఏమి ప్రశ్న వైచినది? నా హృదయం దగ్ధమయింది."

'దేవీ! ప్రేమింపలేను, అజ్ఞానంలో ఆమెను వివాహమాడితిని. తరువాత నిన్ను ప్రేమించితిని. నీ కారహస్యం తెలియునేమో యని యామెకు వశమైతిని. క్రమముగా నాకు భయమెక్కువైనది. యే నిముషములో నీ కారహస్యమును ఆమె బయల్ బఱుచునో యని తికమకలుబడి యెట్టకేలకు—'

'యేమి చేసితిరి'

'చెప్పజాలను'

'తుదముట్టించితిరా!'

నా భార్య గ్రహించినది. ఆమె ప్రళయాకృతి దాల్చి,

'యేమి పనిచేసితిరి మీరు మానవులు గాదా! మీరక్తము విషపూరితమైనదా?'

'దేవీ! అన్నియు నీకొరకే'

'ఆహా! ప్రేమ యెంత చెడ్డది. ఈ ప్రేమ యెన్ని దుష్కార్యముల చేయించుచున్నది. ప్రేమా! నీకు భయములేదా? దయలేదా! మృదుత్వములేదా! — మఱి ఆమెకు పిల్లలెవరయినా యుండిరా?'

'ఉండిరి. ఒక కుమారుడు గలడు'

'వేగమే పోయి ఆపిల్లవానిని గ్రహించి మన విధ్యుక్తధర్మమును నెరవేర్చెదమురమ్ము. ఇక నూతన జీవితమును స్థాపించి శాంతముగా జీవయాత్రను ముగించెదము; రమ్ము.'

ఆహా! నేను ధన్యుడను. మేఘములు విచ్చిపోయి చంద్రికాంతులు నలుదెసల ప్రసరింప జేసినవి.

నల్లమబ్బులు.

కురిచెర్లపాటి కోటయ్యగారు.

౧

అభ్రవీథీ చరత్ఖేచరాళిఫాల
భాగ ఘర్మాంబు పూరంబుఁ బడసి పఱచి
విరహమును బాపు చలువ తెమ్మెర విధాన
నేల సృజియింప లేకపోయితివి నాథ?

౨

శర్వరీ సమయము నీల ప్రశాంత గగన
సీమ నర్తించి, తిమిరరాశిని గలంచు
ప్రావృషేణ్యాభ్ర విద్యుత్ప్రభటుగ నన్ను
నేల సృజియింపలేక పోయితివి నాథ?

౩

ప్రమదగానంద రాగ సంభరితముగుచు
మంజుల విలాస భావసంపదల నొప్పు
అకలుషితమైన కావ్యకన్యకను గాఁగ
నేల సృజియింప లేకపోయితివి నాథ?

౪

పూర్ణ వికసిత కుసుమ సముఖమునుఁ జేరి
అళులు త్రావ, సుమపరాగ మిళితమగుచు
నవనిజారు మరంద బిందువుగనైన
నేల సృజియింప లేక పోయితివి నాథ?

మహారాష్ట్ర స్వాతంత్ర్యము.

హరనాథవసు ప్రణీతమైన వీరపూజ యను నాటకము ననుసరించి వ్రాయబడినది.

కేతవరపు రామకృష్ణశాస్త్రిగారు.

రంగ:- సౌందర్యమే కాక వాఙ్మాధుర్యము మనము నాకర్షించుచున్నది. ఈ వనిత యెవనికి భార్యయైయుండునో వానిజన్మము సార్థకము. మొత్తముమీఁద నేను దుస్సాహసమైన కార్యముఁ జేయుచుంటిని. మృగతృష్ణలనుజూచి జలమని భ్రమించి యీవిధముగ రంగమహాలునకు వచ్చుచుఁ బోవుచుంటిని. బాదుషా యొక్క యుద్యోగీయు లెవ్వరు చూచినను నాతల తెగిపోవును. ఇంక నీరాకను గట్టిపెట్టెదను.

(సేవకునితో ఔరంగజేబు వచ్చుచుండును.)

(చూచి) అయినది నేటితో రాజ్యాశ జీవితాశ రెండు నంతరించినవి. స్వయముగఁ జక్రవర్తియే వచ్చుచున్నాఁడు.

ఔరం:- (సమీపించి) అవిధేయుఁడా! నీవీరంగమహాలులోని కేలవచ్చితివి.

రంగ:- జహాన్నా! సేవకుఁ డీప్రశ్నకు సమాధానమొసంగఁజాలడు.

ఔరం:- నాయాజ్ఞను దిరస్కరించినవానికి జీవితము లేదు.

రంగ:- శిరశ్ఛేదను విధింపుడు భరించెదను. అంతియేగాని కారణము చెప్పజాలను. నాకు వేరొక దుర్బుద్ధి లేదు. నేను హుజూరున కపకారము చేయలేదు.

ఔరం:- రంగనాథా! నీయందు నా కిదివరకు గౌరవముండెను. దానిని నీవు నిలువబెట్టుకొనజాలక పోయితివి నీవందుల కర్హుఁడవు కావని నిశ్చయించితిని ఓరీ, సేవకా! వీనిం గొనిపోయి చెరసాలలోఁ బడవేయుము.

(అందరు వెళ్ళుదురు.)

(జహనారా - సర్జా ఇద్దరు ప్రవేశింతురు.)

సర్జా:- రాజకుమారీ! చాటుననుండి నేనంతయు జూచితిని. ఈ నిర్భాగ్యురాలికి వేరొక దిక్కు లేదు. నాయాశలన్నియు వమ్మయ్యెను. రేపీపాటికి నాభర్తకు శిరశ్శిక్ష విధింతురు. తల్లీ! నాకు భర్తృభిక్ష నొసంగుము. నీబిడ్డవంటి దానను నాపతి యీవిషయమున నిరపరాధి. పితంతుదశ ననుభవింపఁజాలను.

జహా:- సర్జా! నారక్తమునొసంగియైన నీభర్తను రక్షింపఁ బ్రయత్నించెదను. కాని బాదుషా నా కనుకూలుఁడు కాడు. నేనిప్పుడు రంగమహాలునఁ జేరుటకుమాత్రమే యజమానురాలను కాని యిందలి శునకముకన్న నా జీవితము నికృష్టమైనది. బాదుషాయొక్క ఆజ్ఞ అప్పుడే నలుదిశల వ్యాపించియుండును.

సర్జా:- నాకు దిక్కు లేదా! నానాథుఁడే! నా జీవిత సర్వస్వమే! ఎట్లూరకుండ గలను. ప్రయత్నించెదను. పాటుపడి నా ప్రాణముల

నానంగి నా స్వామి నుద్ధరింతును. లేకున్న జీవితమున కిదియే తుది. రాజ కుమారీ! సెలవొసంగుము. (నిష్క్రమించును)

జహా:- ఓదయామయా! భగవంతుడా! నన్నేల రాజ కుమారికనుగా సృష్టించితివి?
(నిష్క్రమించును.)

—◆ రెండవ తరంగము ◆—

కాళీ మందిరము.

(కాళీప్రతిమ కెదురుగ రాజారాముడును సైన్యమును నిలువఁబడి యుండును)

రాజా:- జగజ్జననీ! కాళీ! నదీనద పర్వత వృక్షాది సమస్తపదార్థ సమేతమైన యీ బ్రహ్మాండమందంతటను నీ స్వరూపమే ప్రకాశించుచున్నది. నీ సర్వసమ్మోహనకరమైన మాయచే లోకమంతయు మోహితమగుచున్నది. తల్లీ! రక్షింపుము. మాయయందుఁ బ్రకాశింపుము. నాజీవితమును సార్థకముఁ జేయుము. భవదీయ పవిత్రజ్యోతియే మహారాష్ట్రుల కాధారము. జననీ! దానిని దీపింపఁ జేసి మాకు దిగ్విజయమును సమకూర్పుము. పతితపావనీ! నీపవిత్ర చరణ సన్నిధిని మాకు స్థానము నొసంగుము. అదియే మా భాగ్యము.

సైనికులు:- జే; కాళీమాతకు జే.

రాజా:- బంధులారా! సోదరులారా! మహారాష్ట్ర దేశ వీరపుత్రులారా! నేఁడు మన సుందర ఇచ్చట సమావేశమైన దేటికో యెఱుంగుదురా? మహాత్ముఁడైన ఛత్రపతి శివాజీ మహారాజు పెక్కు వత్సరములు కష్టపడి నిద్రాహారములు బరిత్యజించి మన జన్మదేశమునకు స్వాతంత్ర్యమును గల్గించెను దానిని మన ప్రభువు శంభాజి మొగలాయీలకు విక్రయించెను. వారంతటితోఁ దృప్తిఁ జెందక శివాజీ వంశమును సమూలముగ నాశనముఁ జేయనెంచి 'బలాత్కారముగ శంభాజిని వధించిరి. మహారాష్ట్ర రాజ వంశాంకురమైన సాహూ శతృహస్తములఁ జిక్కి కారాగారమం దున్నాఁడు. ఈ దుఃఖమును వీక్షింపఁ జాలక రాణియైన చండీబాయి యాత్మహత్య కొనర్చుకొనెను. రాజవంశ మిట్టి గతికి వచ్చినది ఇక దేశ మెట్లున్నదో చూచితిరా? పశుబలోపాసకులైన శత్రువుల యత్యాచారమువలన ఒక్క మన మహారాష్ట్ర దేశమే గాక భారత ఖండముయొక్క నలుదిశలును త్రాహి త్రాహి యని ఘోషిల్లు చున్నది దక్షిణ దేశమున ప్రతి గృహమునను—

సీ॥ కావు కావుమనుచుఁ ◆ గనుగందులేడ్చెడి
రోదన ధ్వని నింగి ◆ మ్రోగుచుండె
అబలల కష్టంబు ◆ లను గాంచి చింతిల్లు
వృద్ధమాతలఘోష ◆ పిక్కటిల్లె
శత్రుదౌర్జన్యము ◆ సైపఁగలేని యీ
సాధుల బాధ వి ◆ స్తారమయ్యె
బలవంతముగ మాన ◆ భంగము గలుగగ
రేడ్చు యువతులగోల ◆ లెక్కువాయెఁ
దేశమున ధర్మమనునది ◆ నాశమాయె
సత్యనిష్ఠయు చూడఁగ ◆ సమసిపోయెఁ
శత్రుబాధలు మనకు వి ◆ స్తారమాయె
మనకు మంగళకాంతియే ◆ మాసిపోయె॥

కర్ణకఠోరమైన రోదన ధ్వనులు వినఁబడు చున్నవి. దీర్ఘావమానాది భరపీడితలైన సాధ్వీ

మణులయొక్క శోకపూరములైన నిట్టూర్పు వాయువులు—కన్నులయెదుట బాధపడుచుండు జననీజనకులయొక్క దురవస్థఁ జూడలేక యావురుమని యేడ్చు బాలకులరోదన ధ్వనులు—మర్మభేదకములైన వృద్ధ జననీజనకుల యార్తరవములు—ఏకమై దిక్కులు పిక్కటిల్ల జేయుచు సకల సౌఖ్యాధీన జన సంపూర్ణమైన దక్షిణదేశము నంతయు శ్మశాన వాటికగాఁ జేసి వైచినవి. వైభవమంతయు నశించినది. మహాత్ముఁడైన శివాజీ మహారాజు నిద్రాహారాది సమస్త సుఖంబుల వర్జించి ముప్పది నలుబది సంవత్సరములు మహమ్మదీయులతో హోరాహోరిగఁ బోరాడి రక్తధారల నొలికించి మనకు సంపాదించి యిచ్చిన స్వాతంత్ర్యమంతయు నశించినది. రిపు జన దుర్భేద్యమైన విరోధులకుఁ బ్రక్క బల్లెమువలె నున్న మహారాష్ట్ర రాజ్యమునఁ దిరిగి యవనులు కల్లోలముల నొనర్ప ప్రారంభించినారు.

మిత్రులారా! మీ రీ దురవస్థను జూచి సహింపఁగలరా! బలాత్కారముగ మీ ప్రభువును వధించినందులకుఁ బ్రతీకారమును జేయరా? స్నేహితులారా! ఆలసింపకుఁడు. కరవాలములు వెలికిఁదీసి పదనుబెట్టుడు—యుద్ధరంగమునకుఁ బ్రయాణ మొనర్పుడు. వైరుల హత మొనర్చుటయో లేక రణరంగమున ప్రాణత్యాగ మొనర్చుటయో యొక దానినిఁ నిశ్చయముఁ జేసికొనుడు. మహారాష్ట్రుల యశంబును నిలువఁబెట్టుడు. మీ రాజవంశాంకురము శ్రీ శివాజీయొక్క ముద్దుల మనుమడు సాహు చెఱయందుండెను. వానిని శీఘ్రముగా వదలించి మీ రాజభక్తి నొక్కమారు ప్రకాశింపఁ జేయుఁడు.

సైనికులు:— మహారాజుగారి యాజ్ఞ బాలింతుము. రాజవంశ రక్షణమునకై ప్రాణముల నొడ్డెదము. శత్రువుల హత మార్చెదము. యుద్ధమున జీవములను బరిత్యజింతుము.

రాజు:— సోదరులారా! స్వర్గస్థుఁడై మనల నిరంతరము వీక్షించుచున్న మహాత్ముఁడైన శివాజీకి జయమును బల్కుఁడు.

సైన్యము:— జే. శ్రీ శివాజీ మహారాజునకు జే.

రాజు:— మిత్రులారా! మఱియొక సంగతి.

సీ|| అనురాగమును మీర ♦ లడుగంటఁ దెగఁగోసి
వీరులై రణభూమిఁ ♦ జేరవలయు
మనవారమను మాట ♦ మరచి ప్రేమను వీడి
జీవితాశఁ బరిత్య ♦ జింపవలయు
జయముండుటో లేక ♦ సమరస్థలిని దివి
కేగుటయో నిశ్చ ♦ యింపవలయు
కరవాలమున రిపు ♦ ఖండనం బొనరించి
ప్రభుభక్తినిం గన ♦ పఱుపవలయు
శ్రీనిశాలమును మీరుద్ధ ♦ రింపవలయు
మన మహారాష్ట్ర రాజ్యర ♦ మాళలాడు
కిపుడె స్వాతంత్ర్యము నొసంగ ♦ నేగవలయు
పూర్వ గౌరవమును నిల్పఁ ♦ బూనవలయు ||

కావున నేను యుద్ధముంగూర్చి సంసారబంధముల మోహపాశములను ద్రెంచివేయ నెంచితిని. జగదీశ్వరి మనయెడల ప్రసన్నురాలు కాలేదు. అందులకుగా నేనొక త్యాగముం జేయ నెంచితిని. విజయలక్ష్మీ స్వరూపిణియై మహిషాసుర శుంభ నిశుంభాది సకల దానవ సంహారిణియైన కాళీమాతృ సంతృప్తికై యామె నర్చించి యామె కాహారముగ నాకుమారుని త్యజించుచుంటిని. మీరందరును రఘురాముఁడు నాకుమారుఁడని తలంచుచున్నారు. నాదృష్టికి సమస్త మహారాష్ట్ర రాజ్యమున ప్రతిగృహంబునను నాబిడ్డలున్నారు. అంతమంది సంతాన

వమున కనిష్టము వాటిల్లునప్పుడొక్క శిశువును జగదీశ్వరి కర్పించినచో యామె కరుణవలన మనకు విజయలక్ష్మి లభించుటయు మిగిలియున్న నాపిల్లలందరకు క్షేమము కల్గుటయు సంభవించును. తెండు నాకొమరు నిటకుఁ దోడ్కొనిరండు.

(తానాజీ ప్రవేశించును.)

తానా:- రాజారామ్! ఇదుగో వచ్చితిని. జగదీశ్వరికి నన్ను సమర్పింపుము.

రాజా:- తానాజీ, జగదీశ్వరి యాత్మజ రక్తమును గోరుచున్నది.

తానా:- మహారాష్ట్ర దేశమందలి ప్రజలందరును నీబిడ్డలు. వారిలో నేనొక్కడను గానా! నాయనా! రాజారామ్! జగదీశ్వరి యభిప్రాయమును నీవు గ్రహింపలేవు. నేను తెల్పుచుంటిని వినుము పుణ్యనదీ పర్వతమాలా పరిపూర్ణమైన యీ భారత వసుంధరం దిలకింపుము. రక్తప్రవాహ పూరితమై ప్రాణులు లొనర్చెడి హాహాకారములతోడను శత్రువులొనర్చెడి సింహనాదములతోడను దిగంతముల భేదించుచున్న యీ రణరంగమును జూడుము. కరవాలధరులై భారతసంతాన ప్రాణానిలాప హరణమునకై వచ్చుచున్న మొగలాయీలం గాంచుము. బలిదానముఁ జేయ నుద్దేశించితివేని దక్షిణదేశమందున్న నీసంతతి నంతయు వెంటఁగొని రణరంగమున కేగుము. అప్పుడు నీపిల్లలందరును శత్రుసంహార మొనర్చుచు రణరంగమున నాత్మత్యాగ మొనర్తురు. జగదీశ్వరియొక్క సంతృప్తి కిదే మార్గము. అంతియే గాని యీ యకారణ ప్రతివ్రతతో నవసరమేమి? రాజారాం, ఇందలి పరమార్థము నుగ్రహింపుము.

(నిష్క్రమించును.)

రాజా:- తానాజీ, అంతర్యామియై యున్నాఁడు. అతని యానతి నాకు శిరోధార్యము. మహాబలవంతులైన మహారాష్ట్ర వీరపుత్రులారా! రండు. హృదయరంగములయందు సకల దైత్య రక్తసిక్త హృదయమైన సకలదానవ ప్రాణానిలాప హారిణియైన చండికాదేవిని ప్రతిష్ఠించి రణరంగమున నురికి శత్రుసంహారముఁ జేయుదము. ఆత్మబలిదానము నొసంగి మాతృభూమికి స్వాతంత్ర్యమును సంపాదించెదము. వీరులారా! వినుడు. భోగమందు ముక్తిలేదు, సుఖాపేక్షయందు ముక్తిలేదు, విలాసమున ముక్తిలేదు. ఇంక దేనియందున్నదో యెఱుంగుదురా? త్యాగమందు— ఆత్మత్యాగమందు స్వార్థపరిత్యాగమందు ముక్తి యున్నది. కావున మీజాతీయ ధర్మమునకై మీజన్మదేశమునకై యాత్మత్యాగ మొనర్పుడు. జయ్ మాతా భైరవీ!

సైని:- జయ మాతా భైరవీ!

(నిష్క్రమింతురు.)

— తృతీయ రంగము. —

రంగనాథుని చెరసాల ముందుభాగము.

గోవ:- సోదరి దయవలన నీకార్యమున కృతార్థత నందితిని. ఇచ్చటనుండు కారాగార రక్షకుఁడు నన్నుం గాంచి నిశ్చయముగ ఫాదుషా వారి సేవకుఁడననియే తలంచి తన రహస్యమును వెలిఁ గ్రక్కినాఁడు. సారాయి కొఱకు మొగము వాచియున్న యాయున్నా

డుఁడు నావలలో నిట్టె పడిపోయినాఁడు. సేనాపతి ఖాశీఖాను బహద్దూరుగారి వలన సంపాదించిన సారాయిబుడ్డి యిప్పుడక్కరకువచ్చినది ఒక్క గ్లాసుతో వాఁడు వశీభూతుఁడై తాళపుచెవితోఁగూడ కారాగృహ రక్షకత్వమును నాపై నిలిపి నిద్రింప సాగెను. ఆహా! ఏమి యీజాగ్రత్త? ఏదీ ఇంకను సోదరి రాలేదు.

(సర్జూబాయి ప్రవేశము)

గోవ:- ఎవరు వారు?

సర్జూ:- నీ సహోదరి.

గోవ:- అక్కా! ఇదిగో మొగలాయీ సైనికుని దుస్తులు. ఇదిగో కారాగృహపు తాళపుచెవి నిరభ్యంతరముగ నీనాధుని వదలించుకొనుము. మహాలక్ష్మివైన నిన్నడ్డుకొనువారెవ్వరును లేరు.

(మూటలోనుండి దుస్తులనిచ్చును.)

సర్జూ:- వీని నెట్లు సంపాదించితివి.

గోవ:- నీమహిమ. నిన్ను స్మరించుటవలన నాకొకయుక్తి పొడఁగట్టినది. నీ నాధుడైన మాబావగారిని వదల్చుటకొక గొప్ప తంత్రమును పన్నితిని. మొగలాయీ శిబిరమున జొరఁబడి యొకనిని వధించి యీదుస్తుల సంపాదించితిని. మాటాడక సత్వరమేగుము. నేను నా పనిమీఁద నేగెదను.

(నిష్క్రమించును.)

—♦ రంగము ♦—

(చెరసాల లోపలి భాగము)

రంగ:- దుర్మార్గమున సంచరించి దుష్క్రియల నొనర్చినందుల కిదియే ప్రతిఫలము. నే నొనర్చిన పాతకముల కిదియే ప్రాయశ్చిత్తము. స్వబంధుల విడనాడి స్వజాతీయ ధర్మమును బరిత్యజించి పతివ్రతయైన భార్యను బరిత్యజించి ప్రాణసమానయైన వానంతిని మహమ్మదీయుల పాలఁబెట్టి రాజ్యాధికారముఁ బడయఁ బ్రయత్నించితిని. అందులకుగా నిట్టి ఫలితము లభించినది. ఇంతకన్న మరణమే మేలు అదియును సమీపించియే యున్నది. రాత్రి తృతీయ యామము దాఁటినది. కొలది గడియలలో తెల్లవారును సూర్యోదయానంతరము మహమ్మదీయుల చేతిలో మరణము ననుభవింతును ఇతకన్న వేరు పరాభవమేది? పరాక్రమశాలినై యుండియు మహాత్ముఁడయిన శివాజీగారికి వ్యతిరేకముగఁ గత్తి కట్టినందుఁకు నా కీశిక్ష కావలసినదే. ఇంక నే నీ కళంకమును బోఁగొట్టుకొనఁ జాలను. మరణమునకై నిరీక్షించుచుండెద. నాకున్న సన్నిసమయమున రక్షించువారెవ్వరు?

(సర్జూబాయి ప్రవేశము)

సర్జూ:- రక్షించెదను. ఇదుగో యీ మొగలాయీ సైనికవేషమున కనువగు దుస్తులు. వీనిం ధరించి పాఱిపోయి ప్రాణముల దక్కించుకొనుడు.

రంగ:- సర్జూ! నీ విచ్చటి కెట్లు రాగలిగితివి? నీవు నాకెవ్వతెవు? నా యందట్టి దయ నీ కేల!

సర్జూ:- నే నొక దాసిని. ఇయ్యది నాకర్తవ్యకార్యము.

రంగ:- నన్ను నీ వేల రక్షించుచుంటివి?

సర్జూ:- మీ మహమ్మదీయ దాస్యవృత్తిని బోగొట్టి మిమ్ము స్వజాతిలో చేర్చుటకు.

రంగ:- నీవు నట్టిదానవే గదా!

సర్జా:- ఇంక మీద నేను స్వతంత్రురాలనే. నేటి రాత్రియే రంగమహాలునుండి వెడలుటకు నాకనుజ్ఞవచ్చినది

రంగ:- నీవిప్పు డెక్కడికేగెదవు?

సర్జా:- అయ్యది నాకే తెలియదు. మీరాలస్యము చేయక వెడలిపొండు మరల నెవ్వరైన వత్తురు?

రంగ:- (నిష్క్రమించుచు,) నీవు దేవాంగనవా! మనుష్యాంగనవా? (వెళ్ళును)

సర్జా:- ఇక్కడికి కార్యమైనది. స్వామిని చెఱ వదలించితిని. ఓజగత్ప్రభూ! నాయందు దయయుంచి నన్ను సద్ధర్మమార్గమునఁ గొనిపొమ్ము.

—నాల్గవ రంగము.—

జహానారా మందిరము.

(ఔరంగజేబు ఆలోచించుచు గూర్చుండియుండును)

ఔర:- ఇయ్యది నాయంతఃపురమేనా! ఈ రంగమహలు నాదేనా! ఇదంతయు నాపరిపాలనమగునా? నాశాసనమంతయుఁ దుదకిట్లు పరిణమించినదా! కాబూలు, కందహారు, గోల్కొండ, బీజపూరు, బంగాళా, బీరారు మహారాష్ట్రము మొదలగు రాష్ట్రములను జయించి వశపరచుకొంటిని. భారతదేశమంతయును నాకను సైగవలన సంచరించునట్లొనర్చితిని. అట్టి నాసామర్థ్యమంతయును రంగమహలులో వ్యర్థమైనది. నాశాసనమంతయుఁ దృణప్రాయమైనది. ఈరంగమహలు నాయాజ్ఞకు భిన్నమై పోయినది. జహానారా మూలమున నామర్యాదయంతయు నష్టపడఁగలియుచున్నది. ఈపాపాత్మురాలికి మరణమేల రాలేదు?

(జహానారా ప్రవేశము.)

జహా:- జహాపనా! నన్ను బిలిపించితిరా?

ఔరం:- ఔను. నామాటలకుఁ బ్రత్యుత్తరము నిమ్ము. జహానారా! నీవు నాకేమగుదువు?

జహా:- నేనాలంఘీరు బాదుషాహారు సోదరిని, ఢిల్లీచక్రవర్తియొక్క సేవకురాలను.

ఔరం:- గౌరవమందుగాని, పదవిలోగాని, ధనమందుగాని నీకేమైన కొదువఁగలిగించితినా?

జహా:- చక్రవర్తియొక్క దయవలన నేనీరంగమహలులో సర్వాధికారముఁ గల్గియుంటిని.

ఔరం:- కనుక నేనిచ్చిన యధికారము నీవిట్లుగ దుర్వినియోగముఁ జేయుచుంటివి.

జహా:- సేవకురాలి యపరాధ మేమి?

ఔరం:- అపరాధమా! జ్ఞాపకములేదా? రంగమహలులో జరుగుచున్న దుర్వ్యవహారమున కెవ్వరు కారకులో యెఱుంగవా? ఎవ్వరిమూలమున ఢిల్లీచక్రవర్తియొక్క జనానామందిరములు కళంకభూయిష్ఠమైనవో ఎవ్వతెమూలమునఁ బ్రపంచమున ముఖముఁ జూపుటకు నేను సిగ్గుపడుచుంటినో నీకుఁ దెలియదా?

జహా:- ఆసంగతి నాకెట్లు తెలియును? దానింగూర్చి రంగమహలులో నున్న మీభార్యల నడుగవలయును. మహాత్ములైన యక్బరు వంశమునకు భూషణములవలె జన్మించిన మీకుమార్తెల నడుగవలయును. నాకేమి తెలియును. రంగమహలునకు నేను నామమాత్రాధికారిణిని. నీ యవరోధజనము నాయాజ్ఞను మన్నించినచో నీకే దుష్కీర్తి లభింపకయే పోవును.

ఔరం:- నీయందేమియు లోపములేదా?

సింహాచలము.

శ్రీ పురిపండా అప్పలస్వామి గారు,
కవితావిభూతి.

ఆంధ్ర శిల్ప కళా మహోన్నతి
యాంధ్ర విజ్ఞానోరుదీధితి
విస్తృతమేఘపథాలఁ దాకుచు
వెలయు నిచ్చోట.

కృష్ణరాయ మహేంద్రుఁడాది నృ
పేంద్రసోముల పూతపద వి
న్యాస ధూళికణమ్ము లెన్నియొ
యలరు నిచ్చోట.

భారత ప్రతిమావళీ వి
ధ్వంసకార్యోన్మత్తుఁడగు నా
తురక రేని ద్వజప్రతాపము
తునిగె నిచ్చోట.

* * *

మలకలై గిరి శృంగముల న
ల్లలిత శీతల శీకరమ్ముల
నిరుకెలంకులఁ జిలుకునీ సెల
యేళ్ళ గన్గొను మాంధ్రుఁడా!

స్వాదు మాకంద మృదుకిసలయ
ఖాదియై శాఖాగ్రములఁ దూలి
తెలుఁగు పాటలఁ బాడు నీ కో
కిలముఁ గన్గొను మాంధ్రుఁడా!

వివిధ దేశ ప్రాంత యాత్రిక
విబుధజన సంకీర్ణమగు భా
స్వత్కళా నిలయమ్ము నీ దే
వళముఁ గన్గొను మాంధ్రుఁడా!

పుష్పిత తరుచ్ఛాయాతలమ్మున
ప్రతిశిలాశకలాంతరమ్మున
సురుచిరాంధ్రోన్నత్యముం గని
గరువమందర ఆంధ్రుఁడా!

ప్రతి విహంగము కలరుతమ్మున
ప్రతి మధుప మృదుస్వనమ్మున
సురుచిరాంధ్రౌన్నత్యగానము వినీ
గరువమందర ఆంధ్రుఁడా!

ఖండ ఖండాంతరములను వి
ఖ్యాతసుయశస్స్ఫూర్తి రాజిని
వరగు నీ సింహాచలముఁ గని
గరువమందర ఆంధ్రుఁడా!



మిత్ర ద్రోహ ఫలము.

బులుసు వేంకటరమణయ్యగారు.

ఎంతటి యనుమానాస్పద వృద్ధిగతులమున మిత్రద్రోహము, కృతఘ్నత, విశ్వాసరాహిత్యము, మానసికోద్రేకము యుండునో - అంతవరకిట్టి కథలు — గాథలు - అనుభవజనితములు - ఆవశ్యకములని యనుట నిర్వివాదాంశము. ఇది కేవలము కల్పితకథకాదు. కొలది దినముల క్రిందట జరిగిన యథార్థ చరిత్రము. దానినొక యింత సందర్భోచితముగ గల్పించి - పశ్చాత్తాపహంతకులగు మిత్రద్రోహుల కొకింత పశ్చాత్తాపమైన గలుగునేమో యనియు, — ఇంకనైన నిట్టి న్యాయకార్యములకు పాల్పడకుందురేమో యని, - అపాత్రజమైత్రిగల మిత్రులయంతరంగములందలి యాలోచనలు నొకింత దగ్గింపఁ గలుగునేమో యని - అత్తమిచ్చిన యూరట - ఆర్జనతాత్రిణ పరాయణుడగు సహృదయుని యాత్మ యింకనైనను గొంతశాంతించుననేమో యని తలంచి దీనిని బ్రకటించుచున్నాను. ఇందలి పాత్రముల నామములు కల్పితములు. ఇందలి యథార్థమును నెఱుంగ సమపక్షపాతులును, సహృదయులు నగు స్థలజ్ఞులే యర్హులు

బు. వేం. ర.

తొలుతనుండియుఁ బ్రసాదుని సంగతియే యింత. తనచదువేమో, తానేమో, ఇంటినుండి బడికిఁ బోవునప్పుడైన, బడినుండి యింటికి బోవునప్పుడైన దారిప్రక్కల కెన్నడైన దృష్టిని బ్రసరింపఁ జేసెనా? రామ! రామ! ఎన్నడైన వంకరనడతల నడచెనా? తలవంచుకొనియేగదా నడక! ఇంటిలో నెవ్వరైన నాఁడువారు - ఇతరులు - ఉన్నట్లు చూచాయగాఁ గనిపెట్టినా యెదుగుమీదనే గూర్చుండుట - లేదా యెటకేనియుఁ బోవుట - అతనికిఁగల మోమోటమి కులస్త్రీలకుఁగూడ లేదు పట్టి చూచాయకుడు. మహా శాంతస్వభావుఁడు.

కానిమ్ము. సిగ్గు బాలికల యెడ సిగ్గు — కాని కట్టుకొన్న పెండ్లాము దగ్గఱ నింతసిగ్గేమిటి? అట్లు తడబడుటయేమి? ఆరాటమేమి? కంపమేమి? దిగులు పాటేమి? ఆసంకోచమేమి? అని రాత యేమి?...

ప్రసాదరావు పడకగది త్తవారింటికివచ్చెను. పుట్టినిల్లు, అత్తవారిల్లును కూడ నాయూరనే యుండుట - గదిలో టేబిలుమీదనున్న వార్తాపత్రికను జేతఁగొని చూచుచుండెను. కాఫీవేళ యైనది. ఉదయము అందులకే యాసిగ్గు కూడను. — సరిగా వేళకు - ఎవరిప్రేరణ చేతనో కమల మెల్లమెల్లగా నడుగులిడుచు, కంపముచేఁ జేత నున్న కాఫీకప్పు, సాసరయుఁ గ్రిందఁబడునేమో యను సందేహము గలుగునట్లుగా వచ్చి టేబిలుపై దానినుంచినది. ప్రసాదరావు కమలహస్తమును బట్టుకొనవలెనని యనుకొనెను. అంతట సిగ్గరికి అట్టిసాహసవృత్తి యెట్లు పుట్టినదని యే యాశ్చర్యము.

ఆశ్చర్యమేమి? అదియేమి దోషము? పూవు వికసించినచోఁ బరిమళము పుట్టుట దాని దోషమా? పున్నమచంద్రుఁ డుదయించినచోఁ బొంగిపోవుట సముద్రుని తప్పా! పైచోటసిగ్గు. కాని యింటను సిగ్గేనా? శరత్కాలపు వెన్నెలవలె నమృతస్రావము కలుగఁజేయు నానెమ్ముఖము - హృదయేశ్వరి ముఖము - చూచి యాతఁ

జూరుకొనునా? ఊరకొనగలడా? ఆసుకుమార హస్తము గ్రహించి యొకసారి ముద్దిడుటకుఁ గూడ నాతని కధికారము లేదా?

లేకేమి? అట్టి యభిప్రాయము కలవాడు సిగ్గును విడువవలెను. మాయమ్మాటికిని విడువవలెను? అవ చేతగాని వాఁడాయూహలతో నున్న నేమిలాభము? ఎందుల కాభయము? ఎవరైన దండింతురనియా - నిందింతురనియా - నవ్వుదురనియా?

పోనీ - ఎవరో కమలను బంపించిరి - ఎందులకుఁబంపిరో కమలకును దెలియును. తెలిసినప్పుడొకసారి కొంతసిగ్గు వెనకఁబెట్టి యొక్క మందహాసమొనరించి - ఒక్క వాడిచూపుతో మగనిని దీక్ష్ణముగాఁ గొట్టి - ఓడించి - పాఱిపోవు చమత్కార మామె కేదీ? పాపమామె కేమి తెలియును? కేవలముముగ్ధ. నవనవోన్మేషణ యౌవన. వికసించిన పుష్పము పరిమళించును గాని కుట్మలమట్లు పరిమళింపఁగలదా? ఎంతయో వంతియే యానందము.

నాయకుఁ డేమియుఁ జేయలేక తెల్లఁబోయెను నాయిక తుఱ్ఱుమని పాఱిపోయెను.

ప్రసాదరావునకు సాహసము హెచ్చెను. ఈమాఱు తెగింపవలయునని పరికరము బంధించి సిద్ధముగానుండెను. సమయముకొరకు వేచియుండెను. భోజనమైనపిదప విశ్రమించి లేచునప్పటికి రెండుగంటలైనది. తోడి భావమఱదులును, దోడియల్లుండ్రును బేకాట యాడుటకుఁ బిలిచిరి. కాని ప్రసాదుని కెన్నఁడు నట్టియాట యిష్టము లేదు - రాదుకూడను.

గదిలోఁ గుర్చీలోఁ గూరుచుండి యేవేవో పుస్తకములఁ దిరుగవేయుచుండెను. మతి స్థిరముగ లేదు. చదువుపై నాసక్తియు లేదు. కొంతవర కేదియో దీర్ఘాలోచనము చేయుచుండెను. అందెంతకాలము వ్యయమయ్యెనో యెవ్వరికిని దెలియదు. ఉదయము రీతి మఱలఁ గమల కాఫీ తెచ్చుచుండెను. దూరమునుండి యామె దృష్టి పథమునఁ బడగానే ప్రసాదుని యాలోచన మాయమయ్యెను. అలఁతి కుర్చీపై సముగాఁ గూరుచుండి కమలవైపునకే చూచుచుండెను. కమల - ఎవ్వరేమి బోధించిరోగాని —— తొందరపడక కాఫీకప్పును టేబిలుపైనుంచి మును పటివలె పాఱిపోవక - మెల్లమెల్లగ వెనుకంజవైచుచుండెను. సమయము కనిపెట్టి ప్రసాదుఁడు సాహసించి యామె కరపల్లవమును గ్రహించి గమనమును నిరోధించెను. కమల తలవంచుకొని చేయి విడల్చుకొనుచుండెను. కాని యబల —— ప్రసాదుఁడామెను దన దగ్గఱగాఁ దీసికొనెను.

ప్రసా:- కమలా? అప్పుడులేని సిగ్గిప్పుడింత కలిగనేమి?

కమల నిరుత్తరయైపోయెను. కాలి బొటనవ్రేలితో నేలగీయుచు మిన్నకుండెను. ఎవరైనఁ జూచెదరేమో యను భయమున ద్వారమువైపొకసారి చూచెను. మఱల వంచినతల నెత్తలేదు.

కమలాప్రసాదు లాయూరనే జన్నతనము నుండియు నుండిరి. రెండేండ్లక్రిందటనే వీరిరువురికిని - ఒకరియందొకరి కనురాగము - కలిగినది. బడికిఁబోవు ప్రసాదుఁడును, బడినుండి వచ్చు కమలయు గర్లస్కూలు గడపయొద్దనే దారసిల్లువారు. ఐదాఱువర్యాయము లట్లు కలిసికొని యొకరివైపొకరు నిదానించి చూచుకొను చుండెడివారు - తఱువాత నవ్వుకొనెడివారు - పిదప ఒకటి రెండుపర్యాయములే - ఒకటిరెండు మా

టనే మాటలాడుకొనినారు. అవియన్నియుం గలిసి యిప్పుడొక్క సిగ్గుగా మారిపోయినవి.

ఏదో తలఁపు చప్పున దైనది. ప్రసాదుఁడా ముద్దరాలి హస్తము ముద్దిడుకొని విడిచినాఁడు. కమల పారిపోయినది.

ఇట్లు మూడురోజులు జరిగినది కమల మృదుహస్తము ప్రసాదుని యిచ్ఛవచ్చినట్లు సాగినది. హృదయమువలను నాక్క సంపాదించినది. ప్రసాదుఁ డానందభాష్పముల విడుచుచు "కమలా? నేను ధన్యుఁడను నాప్రయత్న మింతవరకును ప్రతిఫలింపలేదు" అని యామె కరమును గాఢాలింగనము చేసుకొని ముద్దిడుకొనెను ఆసుకుమారి ముద్దువ్రేల నలంకరింపఁబడిన రత్నఖచితమగు నంగుళీయకము నవ్వోడఁగాంచి "కమలా? ఇదెచ్చటనుండి?" అని యడిగెను

కమల "పండుగకు నాన్నగారు చేయించి యిచ్చినారు." అనెను ప్రసాదుఁడు 'అట్లా! నాయుంగర మిచ్చెదను - ఇది యెంతయో బాగుగ నున్నది - -' అని చెప్పుచుండగనే కమల తన యుంగరము ప్రసాదుని వ్రేలం గీలించెను. ప్రసాదుఁడు తన యుంగరము నామె వ్రేలికిఁ దొడిగి 'ఈసంవత్సరము కలకత్తాకుఁ బోయి యింతకంటెను విలువగల యుంగరము తెచ్చెదను' అని పరవశుఁడై పలికెను.

కమల 'ఒక్క యుంగరమేనా?' అని నవ్వెను.

ప్రసా - నీకేమి కావలసినను దీసికొని వచ్చెదను. - తీసికొనివచ్చుట యేమి? ఈ యిప్పటి సెలవులతో నొక వ్యాయము వచ్చి నిన్ను, మీయమ్మగారిని గలకత్తాకుఁ దీసికొనిపోయి యచటి వైభవమును జూపింతును - అప్పుడు నీకుఁ గావలసినవి కొనవచ్చును. ఈలోపునఁ గొంత డబ్బు జాగ్రత్త చేసి యుంచెదను.

కమ - (నవ్వుచు నాతురతతో) నిజమే, మమ్ములను గలకత్తాకుఁ దీసికొని వెళ్ళుట నిజమే! అట్లు చేయుదునని యొట్టు వేయుఁడు.

ప్రసాదునకు నవ్వాగలేదు. 'పిచ్చి పిల్లా! అట్లే చేసెదనులే.' అని యామె యఱచేతిలోఁ దన చేయి వైచెను. ఆదినము ననమయ మానందమయముగఁ గడచిపోయెను.

పండుగ దినము లైపోయినవి. ప్రసాదుఁ డింటిలో రెండు దినములుండి ప్రయాణ సన్నద్ధుఁడయ్యెను. తల్లిదండ్రుల కొక్క బిడ్డఁ డగుటచే విడువలేక విడువలేక విడిచిరి. బండి ప్రక్క వీథినుండి పోవుచున్నపుడు కమల వీథివైపునకు వచ్చి యొకసారి ప్రేమతోఁ జూచినది.

౨

ప్రసాదరావు తలిదండ్రుల కొక్కఁడే కొడుకు. తండ్రికి విజయనగరమున నొక చిన్న యుద్యోగము కలదు భూవసతి సామాన్యము, తండ్రి సద్వృత్తి కలిగినవాఁడగుటఁ దనకు లభించు నేఁబది జీతపు రూప్యములతోడను గాలము వెళ్ళబుచ్చుచు భూవసతిని మాత్రము కొంత వఱకు నిల్వ వేయుచుండెడివాఁడు.

తండ్రి ప్రసాదునకు స్కూలు ఫైనలు వఱకును జదువు చెప్పించెను. తెలివిగలవాఁడగుటచే బ్రసాదుఁడు దండయాత్ర కొట్టకుండ - తొలి వత్సరముననే యుత్తీర్ణుఁడయ్యెను. కాలపరిణామమును జూచి తండ్రి కుమారుని గాలేజీ తరగతిలోఁ బ్రవేశపెట్టక యుద్యోగమునఁ బ్రవేశింపఁ గోరెను. పట్టము గైకొనిన వారే యుద్యోగములు - అనుకూలమైనవి - లభింపక - వగు

మాస్టా పనిలోనో కుదురుకొనుట కన్నారఁ జూచుచున్నాఁడు. కావున ప్రసాదునకుఁగూడఁ బట్టము గైకొన్నవలన లాభము కలదని యూహ జనింపలేదు. ఇంకొక సంగతి - అట్టి సమయమునందే ప్రసాదునికిఁ బెండ్లి జరిగినది - ఉద్యోగము సంపాదించి యింత గడించుకొందమను నాసకూడ నప్పుడే కలుగుట సహజము - అందుచేఁ బ్రసాదుఁ డుద్యోగము నభిలషించి చదువు చాలించెను.

ఇప్పుడు చాల కష్టము కాని - అప్పుడు, ఇంగ్లీషు చదువుట - వ్రాయుట - మాట్లాడుట బాగుగా వచ్చెడివారిని, ఖర్గపూరు, బెంగాలు నాగపూరు రైలువే కొంతవఱ కాదరించెడిది. జీతము - మన దేశములోని జీతముకంటెఁ జాలవఱకు మేలే. అందుచే నుద్యోగ మాసించెడి ప్రతి మనుష్యునకు, బి. ఎన్. రైల్వేమీఁద, అందునను, ఖరగపురము మీఁద కన్నుండెడిది.

ప్రసాద గావునకుఁగూడ నా సూత్రమే యావసరమునకు వచ్చెను. అంతయో, యింతయో చదువుకొనినవాఁడగుటచేతను, జరుకైన వాఁడగుటచేతను బది రూకలు ఖర్చునకు దాచుకొని ఖరగపూరు ప్రయాణమయి తన తండ్రితోఁ దన యభిప్రాయము చెప్పెను. అతఁడును సంతసించెనుగాని దూరమగుటచే శంకించెను.

రైలుపైఁ బ్రయాణము చేసిన నొక రోజు కూడఁ బూర్తిగఁ బట్టదనియు, మన దేశముకంటెఁ జాలమంచి ప్రదేశమనియుఁ దండ్రి నొప్పించి ఖరగపూరు చేరెను. తొలుతఁ దమ దగ్గఱ బంధువు రామారావుగారి యింట బస చేసి, యతనితో సంగతి చెప్పమని తండ్రి సలహానిచ్చుటచేఁ బ్రసాదుఁ డచటికే పోయెను. రామారావుగారు ప్రయత్నించి నాల్గు దినములలోనే ప్రసాదున కేఁబది రూప్యములు వేతనము గల యుద్యోగ మిప్పించిరి. పదాఱు దినములు వారి యింటనే యుండి ప్రసాదుఁడు, పిదపఁ గంపెనీ వారిచ్చిన విశాలమగు గృహమున నివసించి గురు హోటలులో భోజనము చేయుచుండెడివాఁడు.

తాను మంచి మనసుకలవాఁడుకనుక నలుగురి స్నేహము నవలీలగ నతఁడు సంపాదించుకొనెను.

తానొంటరి యగుటచే బని లేని నలుగురికిఁ దల దాఁచుకొనఁ జోటిచ్చి నిమునము రీతి కాలమును, ఆనందముతో వెళ్లబుచ్చుచుండెను. డబ్బు దాఁచుకొనవలెనని యనుకొనెడివాఁడే గాని జీత మందిన వెంటనే పట్టుకోట్లకని, సిల్కు ఖండువాలకని, స్టీలు ట్రంకులకని, ఫర్నిచరుకని సొమ్మంతయు వెచ్చము చేయుచుండెడివాఁడు. కాని దుర్వ్యాపారమునకు మాత్రము ఖర్చు చేయలేదు. సొమ్ము ఖర్చయినను సామానుతో నిల్లు నిండెడిది. దయార్ద్ర హృదయుఁడగుటచే నడిగిన బిచ్చగానికి లేదనక యిచ్చుచుండెడివాఁడు. కొందఱు బీద బాలురకును, విద్యార్థులకును నెల కొక యింత అని నిబంధన మేర్పఱచుకొని ధన సాహాయ్యము చేయుచుండెడివాఁడు. కొలఁది దినములలోనే యాతని మంచి యూరంతటను వ్యాపించెను.

దిన దినమునకును మిత్రుల సంఖ్య పెరుగుచుండెను. ఆపరిచయమున నందఱు నీతనిని గాఢీక్లబ్బులకును, సినిమాలకును దీసికొని పోవుచుండిరి. కాని ఖర్చుమాత్ర మాతనిదే. 'ఈదినము మీ హోటలులో భోజనము చేయవలెనని యున్నది' అని హాస్యమున కనినట్లనుట - భోజనమునకు సిద్ధపడుట -, ఎవరైన నెక్కువగ వచ్చినచోఁ బూటకు, మనిషి

కేడనాలు చెల్లింపక తప్పదు. పదార్థముల విలువేడు పైసలైన నుండదు. ఒక పూటేనియు, రొక పదార్థమేనియు గుచించదు. గుత్తి... గుడ్డి దైనను మేతకు లోటేమున్నది?

ఇట్లు మిత్రుల విషయమై పూట కేడనాలు వ్యయపఱచుట కెంతటి ధనికునకైనను గష్టముగా నుండును. మిత్రుల సంగతి నాలోచించి ప్రసాదుడు తన గృహముననే వంట చేసికొనట ప్రారంభించెను. ఇట్టిచో మిత్రులెందఱు వచ్చినను బాధ లేదు,- భోజనమునకు - ఇండ్ల వసతి మొదలగునవి కలుగు - వచ్చుట మానుకొనిరి. కాని నిరుద్యోగుల సంఖ్య తగ్గలేదు.

ఎట్లయినను గొంత డబ్బు వెనుక వేయవలెనని ప్రసాదుని యాలోచన, కాని యొక పైసయైనను మిగులుట లేదు. సొమ్ము లేక, సెలవుల కెట్లు పోఁగలనని చింతించి ప్రయాణము మానుకొనెను. కొంత కాలము వఱకును రాఁజాలనని యింటికి ఉత్తరము వ్రాసెను. పాపము! ప్రియురాలి కోరిక నెఱవేర్పలేక పోయెను - అది తలఁచి యొక్కొకపుడు దిగులొందును - ఇట్టి విచారము మనసున నుంచుకొనఁగూడదని ధైర్యమూని యాతలఁపు మానుకొనెను. కొంత కాలమునకుఁ బ్రియురాలి తలఁపు తలఁచుకొనినను తలఁపునకు రాకుండ విధ్వస్తమై పోయెను.

3

పీస్కాలుపైనలు వఱకో - అంతకుఁ దక్కువగనో జదివి యుద్యోగము నాశించువారికి ఖరగపురము చవుక యైపోయినది. అచటికి వెళ్లిన వెంటనే యుద్యోగములు కాళ్ళక్రిందబడి దొరలునని చాలమంది తలంతురు. కాని తొల్లిటిరీతి నట నుద్యోగములు దొఱకుట కడుదుర్లభమై పోయినది. పట్టపరీక్షకుఁ బోయి తప్పినవారుకూడ నచటికిఁబోయి చిన్న గుమాస్తా పనుల కాశపడుటచేఁ గ్రిందివారి యాశలడుగంటినవి. ఈ సంగతులు తెలిసినను - దెలియకున్నను, లంచములనిచ్చి యుద్యోగము సంపాదించవచ్చునని యభిప్రాయపడి, తలిదండ్రులకుఁ దెలియకుండఁ బెట్టెనుండి దొంగిలించియో, వారితో వాదులాడి బెదరించియో, స్వతంత్రులైనచో - భూములనున్నంతవఱకమ్మియో, లేక ఋణము వాడియో, కొంత ధనమును సేకరించుకొని ఖరగపురమునకుఁ బోవుట యాచారమైయున్నది.

అచట వారి జీవితము కొంత చిత్రముగనుండును. బండిదిగియారనడుగిడు గురుసహాయనను చేయుట మొదటిది. పిదప నాల్గుదుకాణములను, నాల్గు కాఫీక్లబ్బులను జవిచూచి యిన్స్టిట్యూట్ హాలులో వాలుకుర్చీపై - విద్యుత్తాలవృంతాయుతములగు మందమారుతములను సేవించుచు నాల్గుపత్రికలును - బహుళకి ఎడ్వర్టైజుమెంట్ల (ప్రకటన) కొఱకనుకొందును. — దిరుగవైచి కాలయాపన చేయుట రెండవది. పిదప సెవ్వరిప్రోత్సాహముననో — (తాసేల నచటికివచ్చెనో, యాసంగతి కొంచెము జ్ఞప్తినున్న) స్వయముగనో ఏయాఫీసరునో యాశ్రయించుట - తన సంగతి తెల్పి బ్రతిమాలి పైయధికారుల కీయుమని కోరి కొంతధనమును (మిగిలియున్నదానిని) యిచ్చుట మూఁడవది, ఇవియే ముఖ్యములు. అవాంతర చరిత్రములు ములు-కంతమేలేదు.

సొమ్ము దీసికొనిన యుద్యోగులు న్యాయపరివర్తకులును,* బరోపకారశీలురు నైనచో నుద్యోగమిప్పించుట కాని - తిరుగ సొమ్మిచ్చి

వేయుట కాని – అదియే యెరుగు – చేయుదురు లేనియెడ నీళ్ళధారయే. తెలివిగలవారైనచో వెంటనే దేశమునకు మరలుదురు లేదా ధనము లేమిని దుర్భాగ్యహారములకు దిగుదురు – కొందరు రన్యుల నాశ్రయింతురు. ఇట్లన్ని విధములఁ జెడిన కొందఱదృష్టవశమునఁ బ్రసాదుని కంటఁ బడి లేని వారిరొట్టె నేతఁబడినట్లే.

ఇట్లు జీవితమును గడపినవారిలో నారాయణరావును, లక్ష్మయ్యయు మన ముఖ్యపాత్రములు. కొంతకాలము కష్టపడి వారు తుదకు బ్రసాదుని గలిసికొనిరి – కలిసికొనుటే కాదు—మెల్లమెల్లగ నాతని పొంతఁ జేరిరి. ఆతీపిమాటలు –ఆ జాలిగొలుపు చూపులును బ్రసాదుని మృదుల హృదయమును ద్రవీభూతముఁ జేసినవి. వారికొక దమ్మిడీయైన నవసరము లేకపోయెను అచటనే భోజనము – బస. అతఁడు బజారునకు బోవునప్పుడు వెనువెంటనే బయలుదేరి కాఫీ క్లబ్బులలో నల్పాహారములు – దుకాణములలో గిల్లీలు – సిజర్సుమార్కు సిగరెట్లు – వారికింకఁ గావలసినదేమున్నది?

కొలఁది కాల మగుసరికిఁ బ్రసాదునకుఁ వారి యెడల నమితాభిమానము కలిగెను తాను దొరతో ననేకపర్యాయములు చెప్పి యిరువురికిని జెరియొక యిరువది రూపాయలును జీతము చేయించెను. యిపుడు వారికి వీలగునట్లు సొమ్ము చేజిక్కుచుండెను. కాన సంసారభారమంతయు నొక్క ప్రసాదరావు పైని మాత్రమే కాక వీరిపైఁ గూడఁ బడెను. కాని వారి స్వేచ్ఛా దుర్వ్యయములకు మాత్రి మంతరాయము కలుగలేదు.

నారాయణరావు, లక్ష్మయ్యలు క్రూర హృదయులు; దుష్ప్రవర్తకులు. కొండఱ దార ముకట్టి దగ్గఱకు లాగికొన నూహగల దురాశాపీడితులు. ప్రసాదుని జీతము చాల నెక్కువయగుట చేత నాతఁడు తొల్లిటిరీతిఁ బట్టుచొక్కాలఁ గుట్టించుట, వివిధ వస్తువులను గొనుచుండుట మొదలిడెను ఇంటి సంగతి యాతనిస్మృతిపథమునకే లేదు

ప్రసాదుఁ డల్పవంతో పి ఇంతజనుక తన యొద్దనుండి యితరులు ధనము గ్రహించుటయే కాని తన కితరులొక చిల్లి గవ్వనైన నిచ్చుట నెఱుఁగడు. కాంక్షింపఁడు కూడను. కాని యెవ్వరేని యొకింత బహూకరించినచో నప్పొంగి పోయెడువాఁడు. ఈసంగతి నెఱిఁగి మన క్రూరద్వయము మాతనిని కొన్నిపర్యాయములు కాఫీ క్లబ్బులలోనికి రా బలవంతపఱచియు; గిల్లీని నిచ్చియు, మిక్కిలి స్నేహపాత్రులైరి. వీరిప్రవర్తన కష్టపడని సహృదయులగు ప్రసాదుని మిత్రులు కొందఱాతనిని విడువవలసి వచ్చినది.

ప్రసాదునికి నారాయణ, లక్ష్మయ్యలు తప్ప ప్రేమింపఁదగిన పదార్థమే లేకపోయెను అచిరకాలమున వారాతనిని గీలుబొమ్మవలె నాడించి, దుర్వ్యసనములకుఁగూడ లొంగించిరి. కాని వారికి వశమైపోయిన యాతనికి వి దుర్వ్యసనములట్లు తోఁచకపోయెను

ఆఱు నెలలు గడచినవి ఇంటివద్దనుండి యెన్నియుత్తరములు వచ్చినను బ్రసాదుని కందనే లేదు. అందిన యుత్తరముకు – ప్రత్యుత్తర మాతఁడు వ్రాయనే లేదు –, దసరా సమీపించెను. పండుగకుఁ దప్పక రావలయునని మామగారు త్రతము – చివఱి యుత్తరము వ్రాసిరి. దానిని మాత్రము ప్రసాదు చూచు నదృష్టము లభించినది. ఆ సుషుప్త్యవస్థలో నతనికిఁ గొంత తెలివి వచ్చినది. పండుగకుఁ నెళ్ళవల

యునని తలంచెను. తన మిత్రులతో నాసంగతిని దెలియఁజేసెను.

లక్ష్మయ్య మధుర ద్రాక్షారసమును నొక గ్లాసునఁ బోసి ప్రసాదున కందిచ్చెను. అతఁడు గడగడ త్రాగెను. వెంటనే యాతని హృదయము నిబిడతమో నిహ్నుతమైపోయెను. పిదప స్నేహితు లేమియో పలికిరి. వాని కాతఁడు సమాధానముకూడ నిచ్చెను. కాని యా మాటల భావము వానకు బోధపడలేదు. అది యాతనికే తెలియదేమో?

ఏమైననేమి? ప్రొద్దుగూఁక బ్రసాదుఁడు దేశమునకు వెళ్ళనేలేదు.

మఱియొక సంవత్సరము జరిగెను. ప్రసాదుని సంగతి యేమియు మాఱలేదు. కాని మిత్రద్వయము తొంటిరీతి వెచ్చము చేయలేదు - అసలు ఖర్చేమియు లేదు. తలిదండ్రుల మందలింపులతో వారి కొకింత బుద్ధి వచ్చినది. పదునైదు రూప్యము లింటికిఁ బంపుచు నైదింటితోఁ జిల్లర ఖర్చులు పెట్టుచుండెడివారు. అన్ని వ్యయములును ప్రసాదునిపైఁ బడినవి - దీనికిఁ దోడు దుర్వ్యయము పెచ్చు పెరిగినది. వ్యసనముల కగు వెచ్చముల కంతమే లేదు. అందుచే నాతనికిఁ జాల చిక్కుగా నుండెను. చేత నొక పైసయైనను లేకుండెను.

ఇంటినుండి యుత్తరములు వచ్చుట మానెను. మిత్రుల స్వాతంత్ర్య మధికము కాసాగినది. ఇంట నేపదార్థమున్నను - అల్పాహారములను జేసికొనుచు ఖర్చుపెట్టుచుండెడివారు. బజారు నుండి సామానులను దెచ్చుటకుఁ జిన్నకుఱ్ఱవానిని ప్రసాదుని యభిమానపాత్రుని బంపుచుండువారు. ప్రసాదుని కీయవస్థలోఁ జాలచిక్కులు గలుగుచుండెను. ఒకొక్కప్పుడు సంగతులు తలపునకు వచ్చి మిత్రులవయి విపరీతమగుఁ గోపము కలుగును. కాని యది కాటియాకుల మంట-లోలో నణఁగిపోవును. పదార్థములను వ్యయపఱచి నారాయణుఁ డొకనాఁడు "ప్రసాద్, సామానైపోయినది. నీవు క్లబ్బునకుఁ బోయినపుడు బజారునుండి కొంత సామాను తీసికొని రమ్ము. సుబ్బిగాఁడు నీవెనుక వచ్చును.' అనియెను. ప్రసాదునకుఁ జెప్పలేని యసహ్యము కలిగెను.

తనచేతఁ బైసలేదు. ఆమర్యాదస్థులు దమ్మిడీ యైనను ఖర్చుపెట్టరు కాని తొలుత నాశ్రయమిచ్చుటయే తప్పని భావించుకొనెను. కాని యింతలో' అక్కఱలేదు; నేను బజారునకుఁ బోయెద' నని లక్ష్మయ్య యనెను. 'వద్దు వద్దు. నేనొక పనిమీద నావైపు వెళ్ళెదను. నాకా వైపు వెళ్ళవలసిన పని యున్నదికూడను' అని ప్రసాదుఁ డనెను. అంతలోనే ప్రసాదుని కోపము ఒక్క లక్ష్మయ్య మాటతోనే యెగిరిపోయెను. ఇట్టి యమాయకుఁ దొంగలకైనఁ బనికి వచ్చునా? వ్యసనములపాలు కాకనే యుండవలెను. కాని యలవడిన పిదప నవి లేక యొకదినము జీవించుట కష్టము. ప్రసాదున కిదివఱకు దుర్వ్యసనము లలవాటైనవి. కాని శకము మాఱిపోయినది. చేత డబ్బు లేదు. తొల్లిటి రీతి వ్యసనములకు ధనము - వ్యయధనము - లేకపోయినది. కాన దిన దినమునకును మోతాదు తగ్గిపోయినది. ఇట్టి వ్యసనములు సమముగఁ బడిన యెడల నేబాధయు నుండదు. కాని మోతాదు తగ్గినచో రోగము సంభవించుట తప్పదు. కావుననే ప్రసాదునకు దినదినమును దేహారోగ్యము చెడి వారము దినములలోగానే రోగముంకురించి మంచము నెక్కించెను.

మొదటి రెండుదినములు గాఢముగు జ్వరము తగిలెను - కాని పథ్యమా - పానమా -? మందా? మాత్రా? సుబ్బిగాడు మాత్ర మొక పూట యాసుపత్రికిఁబోయి మందుసీసాలు కడిగిన నీళ్ళు కొన్ని తీసుకొని వచ్చి ప్రసాదుని నోటఁ బోయుచుండెను నారాయణుఁడు గాని లక్ష్మమ్మగాని మునుపటివలెఁ బ్రసాదునిఁ జేరుట మానిరి. వారింత వండుకొని తినుచు ఫలాహారములను జేసికొనుచు నుండిరిగాని యొక గరిటెడు కాఫీ నీళ్ళనైన నాతని నోటఁబోసిన పాపమునఁ బోలేదు. తుదకు మంచినీటినైన నీయలేదు. ప్రసాదుఁ డిదియంతయుఁ గనుచుండెను. కోపమున నాతని యొడలు మండిపోయెను కాని నోట మాటరాలేదు సుబ్బిగాఁడు మాత్రము సమయము కనిపెట్టి తేనీరు కాచుచు, జావ కాచుచుఁ గొంతవఱకుపచారము చేయుచుండెను.



వర్క్‌షాపులో నేడు గంటల గంట కొట్టబడెను. నారాయణరావును, లక్ష్మమ్మయుఁ బ్రసాదుని పట్టు లాల్చీలఁదొడుగుకొని పట్టు ఖండువాలు పైని జుట్టి యాతనివే పాదరక్షలను దొడుగుకొని టక టక ధ్వనులతో నాఫీసులకుఁ బోయిరి. అది జాగ్రత్తగఁ జూచుచున్న ప్రసాదుని కంటినుండి జల జల నశ్రుబిందువులు రాలెను.

సుబ్బిగాడేమియుఁ జేయలేక గోడకుఁ జేరగిలి నిలువఁబడెను. సాయంకాలమున నారాయణ రావును లక్ష్మమ్మయును దిరిగివచ్చిరి. ప్రసాదుని సంగతి యేమియుఁ గనుగొనలేదు. ప్రసాదునికి దుఃఖమాగినదికాదు. నాలుగు దినముల నుండియు మంచము పట్టిన యాతని కొకపూటయైన నొకింత యాహారము లేకపోయెను. అంతకంతకు శక్తి క్షీణించెను రోగ మధికమయ్యెను. కాలు చేతులు పట్లు పట్టి సాగుటలేదు. కొంత వఱకు హీన స్వరము తప్ప నోట లాడు శక్తి మాత్ర మతనికిఁగలదు. ఒకచిన్న కేకవేసి "నారాయణా! నారాయణా!" అని పిలిచెను.

నారా - (వచ్చి) ఏమి! ప్రసాద్! నీస్థితి యెట్లున్నది?' అని యడిగెను.

ప్రసా:- నాకిఁక జీవించు నాశ నశించుచున్నది - ఇఁక జీవింపలేను -, మాయింటికి టెలిగ్రామిచ్చి నా తలిదండ్రుల నొకపరి చూడవలెనని యున్నది.

నారా.- ఏమి ప్రసాద్! నీకే యింతటి భయము? మేముండగ నీకేమియు భయము లేదు. ఈ మొయిలులో నుత్తరము వ్రాసిన రేపు పండ్రెండు గంటల కందును. ఎల్లుండి యుదయమునకు మీ వారందఱును రాఁగలరు. టెలిగ్రామిచ్చి వారల నేల భయపెట్టవలెను?-. ఇపుడే యుత్తరము వ్రాయుదును - నీకేమి కావలయును?

ప్రసా:- మూఁడు దినములనుండి యించుకంతయైన నాహారము లేదు. కొంచెము కాఫీయైనఁ దయారు చేయఁగలవా?

నారా:- అయ్యో! ఇపుడే మేము కాఫీ త్రాగివేసితిమి పోనిమ్ము, భోజనమైన వెంటనే పెట్టి యిచ్చెదము లెమ్ము.

ప్రసాదుఁ డేమియుఁ బలుకలేదు. మధ్యాహ్నమునుండియు సుబ్బిగాఁడు కనుపించలేదు - 'ఆపిల్లవాఁడేఁడీ!' అని యప్రయత్నముగ నడిగెను.

నారా:- నీపట్టు కొమ్మ తీసుకొనిపోయి - యిదేసమయమని - యమ్ముకొనుచుండఁ జూచి

లక్ష్మిదేవి [illegible] పోయెను. నీవు మంచి పెద్ద [illegible] యుట్టి వానికే యత్తరంపు మనస్సు [illegible]

[illegible] నిజమే, కాని వాఁడు [illegible] సత్యము కాదు. వాని చేట [illegible] ప్రియుడు [illegible] పోవునేమో [illegible] దలచి [illegible].

లక్ష్మిదేవి [illegible] వీధిలోఁ [illegible] చేయుచు నిట్లనియె.

[illegible] సున్న. తగినమందిప్పించకపో [illegible] నిలిచి యుండదు [illegible] నది సంధించు [illegible] యూసు పత్రిలో బెట్టవేయుము [illegible] మాట [illegible].

లక్ష్మి:- [illegible] కాల మాత్రే [illegible]!

నారా:- తల్లి దండ్రులను జూడవలయునని యున్నదట! [illegible] రమ్మని చెప్పినాఁడు కాని యుత్తరము వ్రాసినఁ జాలునంటిని. ఈ మెయిలులో నుత్తరము వ్రాసెదనని పలికితిని

లక్ష్మి:- వాఁడు వెంటనే వచ్చినచో మనకు లాభమేమి కలుగును?

నారా:- నాకామాత్ర మాలోచనము లేదా? అంత వెఱ్ఱివాఁడనా? నేను త్తరము వ్రాయుదునా? ఏమో శుభస్తుతి కట్లు పలికితిని.

లక్ష్మి:- సరియే. మన మిరువురమును [illegible] యొక్క కార్యమును సాధించితిమి. రేపటి దినమున [illegible] వీని [illegible] పంపివేయవలెను.

రాత్రి [illegible] గడవ వలసివచ్చెను. ఆతని [illegible] వచ్చెను. నోట మాట నెడలదు [illegible] సాహాయ్యము లేదు. ఎవరు [illegible] ఎట్లు వీలగును? [illegible] తెల్లవారుజామున [illegible] పుట్టెను. ఒక్కసారి కేక [illegible] జేయుదరని [illegible] వెంటనే [illegible] శక్తి నంతను [illegible] పెద్ద బొబ్బ పెట్టెను.

హృదయ భేదకమగు నా ధ్వని విని [illegible] పొరుగుల [illegible] రచటికి వచ్చిరి. మిత్రుఁ డిద్దరును లేచి దిగ్గునఁ జూచుచుండిరి. "ఏమయ్యా! ఏమిటది? ఆతఁ డట్లు అరచెనేమి?" [illegible] అను గద్దించి యడిగి [illegible] కాని యాతఁడు స్మృతి లేక [illegible] కొనియుండెను. [illegible] తరువాత నోటి [illegible] వర్యాయములు [illegible] కలువైచెను కాని తెలివి రాలేదు.

కేకవైచుటచే వాతనికి స్మృతి తప్పెను. [illegible] యువనే మిత్రులాతని వైద్యశాలకుఁ దీసికొనిపోయిరి.

ఆసుపత్రికిఁ దీసికొనివచ్చిన కొంతకాలమునకు వైద్యుని చికిత్సలచేఁ బ్రసాదరావునకుఁ గొంచెము స్మృతి కలిగెను సమయము గనిపెట్టి పరిచారకు లాహారపదార్థముల నిచ్చుచుండుటచే బ్రసాదుఁ డాకస్మికముగ మరణించు నవసరము (బలాత్కారముగ మరణింపవలసిన యవసరము) లేకపోయినది కాని రోగము సామాన్యముగఁ గుదురునని వైద్యుఁడు తలంప లేదు

పదునొకండవ గంటలకు నారాయణుఁడు తిరిగి యాసుపత్రికిఁబోయెను. అతఁడు ప్రసాదుని దుస్తులను, అతఁడు దాచుకొనిన విలువగల పట్టు దుస్తులను ధరించి, వ్రేల నాతని యుంగరము ధరించెను.

అతనిని జూచి ప్రసాదుఁడు వలవల నేడ్చెను. తన వస్తువులకొఱకుఁ గాదు. కొలది కాలములో లోకమును విడువఁదలఁచిన యాతని కీవస్తువులతోఁ బనియేమున్నది? ఆ చుట్టుప్రక్కలనున్న యందరికిని దుఃఖ మాఁగినది కాదు. కాని నారాయణుని కఠినహృదయ మించుకంతయైన ద్రవీభూతము గాలేదు. అతఁడు చేతి రుమాలుతో మొగము తుడుచుకొని "భయము లేదులే-నీకు నేనుండ నేమిభయము?" అనిమాత్రమనెను.

ప్రసా:- ఉత్తరము- ఉత్తరము- మావారు - నా కమల - ఒకసారి - ఉత్తరము - బ్రతుకను - దయ - (అని యస్పష్టముగ పలికెను.)

నారా:- ఉదయమే ఉత్తరమిచ్చితిని. ఇంత వఱకు చేరకుండునా? రేపటి యుదయమునకు మీవారు తప్పకవత్తురు.

ప్రసా:- దుర్మార్గుఁడను - నా - నా కమల - పాపిని - నా కమల - వచ్చునా?

నారా:- అందఱును వత్తురు. అందఱిని రమ్మనియే వ్రాసితిని.

ప్రసాదుఁడు మాటలాడుట మానెను. కన్నులను మూసికొని భగవంతుని ధ్యానించుచుండెను. తన పాపమునకుఁ బ్రాయశ్చిత్తము చేసుకొనుచుండెను. అతని వినిర్మల హృదయము విశ్వ కల్యాణమూర్తిఁ గనుఁగొన తత్తరపడుచుండెను. కాని యింకను కర్మ పరిపక్వము గాలేదు. అతఁడింకను గొంత బాధచేఁ బీడింపఁ బడుచుండెను.

సాయంకాల మయ్యెను. గాఢతమస్సు లోకమంతటను వ్యాపించెను. నౌకరొకఁడు ప్రసాదుని గదియందొక చిన్న దీపము నుంచెను. ప్రసాదునకుఁ జిన్న కునుకు పట్టుచుండెను. అంతలోనె తెలివి - కలువరింతలు - సుషుప్తి - "కమలా! కమలా! దయ - దుర్మార్గ -" అని యింకొక్కపుడు గలవరించును. కమల వచ్చినదేమో యని కనులు విప్పిచూచును. కాని యది నేమున్నది? యీ లోకమంతయు మిథ్యయని యాతనికిఁ దోచుచుండెను.

సాయంకాలమున మిత్రద్వయము కలిసికొనినది. వారేమేమియో రహస్యముగ మాట్లాడుకొనిరి. వారి సంభాషణము మనకుఁ బూర్తిగ వినిపింపలేదు. కాని మాటలవలనఁ బట్టి ఉత్తరముకూడ నుత్తరమువారికి కల్లయే యైనట్లు బోధపడినది. దుర్మార్గులు - వారి పాపమునకుఁ బ్రాయశ్చిత్త మనునది కలదా?

వైద్యుడు నాడిం బరీక్షించెను. పదునిమిషములు రోగివంక తేఱిపారఁజూచెను. పెదవి విరచెను. అయ్యో! ఇఁకఁ బ్రసాదుని యాశ నిరాశయే యైపోయినది. అతని జీవనసంధ్య సమీపించుచున్నది. ఎంతయో బ్రతికిన నొకటి రెండు దినములకంటె నెక్కువకాలము జీవింపఁజాలడని వైద్యుఁడు జనాంతికముగ మిత్రులతోఁ జెప్పివేసెను. వారి ముఖకళ తగ్గుటకు మాఱొకింత హెచ్చెను.

రాత్రి మిత్రులచ్చటనే బరుండిరి. ప్రసాదుని కలువరింతలకుఁ బారమే లేకుండెను. అతని విలపించుటకు విరామము లేదు. పశ్చాత్తాపమునకు నవధి లేదు. మిత్రులిద్దఱు మాత్రము గుఱ్ఱు

పట్టి నిద్రించుచుండిరి. వారి హృదయమున విచారము లేదే ?

తెల్లవాఱినది. వైద్యశాలకు దగ్గఱనున్న వృక్షములపైని పక్షుల కలకలారావములు ప్రసాదుని కర్ణములఁ బడెను. అతనికి స్మృతి నశింపలేదు. నలువంకలఁ జూచెను. తైలశూన్యమున మినుకు మినుకుమను దీపము చటుక్కున నాఱిపోయెను. అగదియంతయును గాఢతమోవిస్తృతమైనట్లు తోఁచెను. ప్రసాదుని హృదయమునఁ గలవరము పుట్టెను నోరు కప్పు వడియెను – వెఱ్ఱిచూపులు విరివి యయ్యెను.

తొల్లిటి యవ్యాజ మిత్రులు కొందఱు ప్రసాదుని స్థితి నొకింత మెఱుగులనో విని కడసారి యాతని నొకపరి చూచుటకు వెదకికొనుచు నప్పటి కాసుపత్రికి జేరిరి. ముఖము కడుగుకొనుచు నారాయణరావు వారిని బలుకరించెను. కాని వారాతనితో నేమియుఁ బలుకక లోనికిఁ జని 'ప్రసాదా ? ప్రసాదా !' అనియఱచుచు నాతని మంచము సమీపించిరి అతఁడు వీరింగని యేమియు ననక చేతులఁ బట్టుకొని కన్నీటి ధారల విడచెను. అందఱును వల వల విలపించిరి.

మిత్రులిచ్చిన శాంతినిగొంచెము త్రాగిన పిదప నతనికి హీనస్వరమునఁ బలుక గల శక్తి – అవసానశక్తి – కలిగెను. నారాయణుఁడు లోనికి వచ్చెను. ప్రసాదుఁడు, ఆతురతతోఁ దన చెంతకు రా సైగచేసి 'వారు వచ్చుచున్నారా !' అని మెల్లగఁ బలికెను. 'లేదని నారాయణుఁడు తల త్రిప్పెను.

ప్రసాదుని కన్నులు మూసికొనెను. అతఁడు శాశ్వతమగు నీలోకమును విడిచి సుఖసామ్రాజ్యాధీశుఁడై దీర్ఘ నిద్రం బొందెను.

విచారమయమగు నాదినమున మిత్రులందఱు నాఫీసులకుఁ బోమాని మిత్రుని యథోచితావర సంస్కారములఁ గావించి, తదాత్మశాంతికై భగవంతుని సచ్చిత్స్వరూపమును ధ్యానించిరి.

కార్యాలయములందుద్యోగులు నిశ్శబ్దముగఁ దమ కార్యముల నతి శాంతముగను – మౌనముగను – విచారముగను – నెఱవేర్చిరి.

ప్రసాదు: దత్తగతుఁడైన దినముననే మిత్రులాతని తలిదండ్రులకు జరిగిన సంగతిని (ప్రసాదుని మరణమును) తంతి వార్తమూలమునఁ దెలియఁ జేసిరి. వారది చూచి గోలు గోలుమని యేడ్చి పెంపొందు వంశవృక్షబీజము విధ్వస్తమైనదనియు, గడుపునఁ గాఱిచ్చు దగుల్కొనినదనియుఁ బరిపరి విధముల విలపించుచుఁ గన్నీరు మున్నీరుగఁ బ్రవహింపఁ జేసిరి.

ఇంతలోఁ బైవీధిలోని వారికీ వార్త తెలిసి ప్రసాదుని యుత్తమగుణములు గుండె బాదుకొనుచు విలపించిరి.

ప్రసాదుని భాగ్యవధువగు కమల కర్ణముల కీవార్త విమలిప్త శూలమువలె సోకియున్న పాటున నామెను మూర్ఛాధీనం జేసెను. ఆమెకుఁ దెలివివచ్చిన పిదప గాఢమగు జ్వరము – వెఱ్ఱిమాటలు ప్రారంభమైనవి.

తుదకుఁ గొన్ని దినములకు వైద్యసహాయమున నామెకు రోగము కుదిరెను. కాని మనోరోగము మాత్రము పశమింపలేదు.

అయ్యో ! ఎట్లుపశమించును ? వికసనోన్ముఖమగు . నామె సౌభాగ్యశోభ విధ్వస్తమైపోయెను. వికసించిన యా పరిమళితమగు సమూల్య కుసుమము – ఝంఝామారుతమున నేగిపోవుచుండెను ఆశాపాశము [illegible]

దిగిపోయెను ఆమె కిఁక విచారము కాక మఱే మున్నది?

ఒరులతో మాటలాడక - ఒంటరియై - ఒక శిథిలమందిరమున నామె విచారగ్రస్తయై యే కాలము గడుపుచుండెను.

నారాయణరావు, లక్ష్మయ్యలయాశ ప్రసాదరావుతో నంతమొందినది. వారికోరిక యాతని మరణముతోఁగూడ సఫలమైనది. వారాతని వస్తువులను, ఆస్తులను స్వాధీనముచేసికొని జాగ్రత్తగాఁ దమ సొత్తువలె నాడుకొనుచున్నారు.

ప్రసాదుని తండ్రి, కొన్నిదినములు పోయిన పిదప-స్మారక చిహ్నముగనైన నుండునని-పుత్రునివస్తువులఁ బంపవలెనని వారికుత్తరము వ్రాసెను. ఒక దేవదారు పెట్టెయందుఁగొలఁదిగ (5 లేక 6) నూలుబట్టలను, రెండు మూఁడు చిత్రపటములను కొయ్యబొమ్మలను, గ్యాలండరులను, బ్రాకెట్లను బెట్టి వీరు ప్యాకు చేయించి "ఇవియేతప్ప మఱేమియును లేవు" అని బదులుత్తరము వ్రాసిరి. ఇఁక వారిస్వేచ్ఛ కంతరాయముగలదా?

అట్టికృతఘ్నులును-క్రూరరాక్షసులును-నీచులును, బహుప్రియులును నే నెఱిఁగినవరకు లేరు. వారింజూచిన దయ్యములఁజూచిన భయము నన్నావేశించుచుండును. వారాదుస్తుల ధరించి కంటఁబడిన బెబ్బులులఁజూచినరీతి భయము కలుగుచుండును వారిపుడు సంతసించిన సంతసిల్లనిండు, కాని పాపమున కెన్నఁడైనఁ బ్రతిఫలము లభింపకపోదు. అందులకే యొక మహానుభావుఁ డిట్లు సూత్రించినాడు —

"మిత్రద్రోహీ కృతఘ్నశ్చ యశ్చ విశ్వాసఘాతకః
త్రయస్తే నరకం యాన్తి యావచ్చంద్రదివాకరౌ॥"

అని.........

అప్పచెల్లెళ్ళు.

శ్రీ ము. నరసింహారావు,గారు బీ. ఏ. ఎల్. టి.

(సాహితీసమితి.)

చిన్నదాని చూపుల్లో చేపకళ్ళ తళుకు
పెద్దదాని చూపుల్లో కరుకుకత్తి మెఱుపు.

చిన్నదాని మాటల్లు వీణెల్ల మీటు
పెద్దదాని మాటల్లు కోటల్లు దాటు.

చిన్నాది పొన్నపూల చిత్రాంగి
పెద్దాది పుచ్చపూల పుష్పాంగి.

చిన్నదాని పెదవుల్లు చింతపూలు
పెద్దదాని పెదవుల్లు పగడపూలు.

చిన్నదానివి చిట్టి చిట్టి ఊకిళ్ళు
పెద్దదానివి దొరసాని పోకిళ్ళు.

చిన్నదాని మొగుడు చిట్టిరాజు
పెద్దదాని మొగుడు మహారాజు.

1

నేటికి నాలుగు సంవత్సరముల నుండి సుబోధచంద్రుడు ప్లీడరీ చేయుచున్నాడు గాని యిప్పటికిని యింకను పేరు ప్రసిద్ధికి రాలేదు. అతడు న్యాయశాస్త్ర పరీక్షయందు కృతార్థుడైనప్పుడు [illegible] మైనను [illegible] యితడు మిక్కిలి తెలివైనవాడు గాన ప్రసిద్ధిలోనికి వచ్చుటకు కాలవ్యయమేమియును జరుగదని తలచియుండిరి. కాని పాపము వారల భవిష్యత్సూచన తప్పిపోయెను. ఇట్లని సుబోధచంద్రుని ఆవశ్యకముగను [illegible] బుద్ధిహీనుడని తెలిసినవాడు గామిచే ద్రవ్యము [illegible] భావించెదరేమో. ఆభావము సరిగాదు. అతడు విశ్వవిద్యాలయమునుండి పట్టభద్రుడైనవాడు. ముఖ్యముగ సరస్వతి సర్వదా సుప్రసన్న. బుద్ధిగూడ సాధారణమైనదిగ నుండెను. పరీక్షలో కృతార్థుడగుటతోడనే యాతడు దీనాజ్‌పురమున తిరిగి యుండుటకు నిశ్చయించెను. అచ్చట పనివాల దొంగపనియును ప్లీడర్ల సంఖ్యగూడ తక్కువనియును యాతడు వినియుండెను. బయలుదేరుటకు ముందుగ తన గ్రామమునకు సమీపమున నొక ప్లీడరును గలియుటకు భవానీపురమునకు పోయెను. ఆరంభ [illegible] లైనపిదప సుబోధచంద్రుడు [illegible]

"మీతో నొకమనవి చేయదలచినాడను."

ప్లీ:— ఏమి చెప్పదలచితిరో చెప్పుడు.

"మీకొరకొక బహుమానకృతిని దెచ్చితిని. తప్పక నంగీకరింపవలయును."

"ఏమి బహుమానకృతిని దెచ్చితిరి?"

సుబోధుడు మెల్లమెల్లగ తన సంచిని విప్పి దానిలోనుండి మెరయుచున్న యొక క్రొత్త లాయరుకోటును ఒకపగిడీ (శిరోవేష్టనము) ని తీసి ఇట్లనియె.

"వీనిని మీరు దయతో నంగీకరింపవలయును."

ప్లీ:— (ఆశ్చర్యముతో) ఇవి బాగుగనే యున్నవి కాని మీరేయభిప్రాయముతో నాకిచ్చుచున్నారో చెప్పుడు.

సు:— (చిరునగవుతో) అభిప్రాయము లేకేమి. ఒక అభిప్రాయము తోడనే యిచ్చుచున్నాను.

"చెప్పుడు అదేద్దియో వినెదను"

"దీనిని మీరు తీసికొని మీరు వాడుకొనుచున్న కోటును పగిడీని నాకీయుడు." ఇప్పుడు ప్లీడరుగారికి చీకటిలో వెలుతురు లభియించినది. చిరునవ్వునవ్వి

"[illegible] సూచించితిరి" అనియెను.

"[illegible] చేయుట [illegible] దానికి [illegible] నాయొద్దకు [illegible]

ప్లీ:— [illegible] ప్రసిద్ధికొనివచ్చెదవు. నీవు [illegible] చెప్పుచున్నాను [illegible]

[illegible] పగిడీ లభ్యమయ్యెను. తనమాతన తత్త్వమును దాచియుంచి సుబోధుడొక వైద్యుని దుకాణమునుండి [illegible] తెప్పించి [illegible] తలమీద గాచికొని సుందరభాగము నొక కొంత తెలుపుగ [illegible] దునట్లు చేయవలెనని యాతని పంక్తియందు [illegible] కాని యెప్పుడో యే కాంతికాలము భాగ్యముతో [illegible] చెప్పివేసెను. [illegible] పైకెక్కి సీసాను [illegible] యంతయును [illegible]

[illegible] ఇంత తెలివి గలిగి యున్నను, దీనాజపురమునందలి వారలు బుద్ధిశాలి యని పేరుపెట్టియున్న సుబోధునికి నాలుగు సంవత్సరములైనను ఒక క్లయింటును యితడు చిక్కడయ్యెను. సుబోధచంద్రుని గృహము రాజవీధియందున్నది. అది కొద్దిదైనను రెండంతస్తులుగలది. వీధికి పెద్దద్వారము. ఆద్వారమున లోనికరిగినచో ముందట కొంచెముగనున్న యావరణము గాన్పించును. దానిలోపల నింటివసారా యెదురుగనున్నది. నెలకిరువది రూప్యముల బాడుగ—నాలుగు నెలల బాడుగ మున్నధికాలము నాటికి బాకీ ఖర్చువెచ్చములను బియ్యము పప్పు మున్నగు తినుబండారపు వస్తువులను ఇచ్చెడి వర్తకునికి నూరురూప్యములకు పైగా నీయవలసియున్నది. గృహయజమానుడు, వర్తకుడు, ఇరువురును గూడి సుబోధచంద్రుని మిక్కిలి వేధించుచున్నారు. దీనాజపురములోనికి వచ్చిన పిమ్మట సుబోధచంద్రుడు ద్రవ్యమేమియును సంపాదింపజాలక పోయినను ఇరువురు బాలికల నుత్పత్తి గావించుటయందు మాత్రము చక్కగ కృతార్థుడయ్యెను. ఒక స్నేహితుడు [illegible]. అతని పేరు జగత్ ప్రసన్నుడు. [illegible] మిక్కిలి గాఢ

మయి ది, జనత [illegible] పరిశ్రమ [illegible] వాడియే యైనను [illegible] సుబోధచంద్రునకు [illegible] వ యుకముగ లేదు. అతనికి [illegible] స్థానిక [illegible] సుండెను. తండ్రి [illegible] నొక్కడును [illegible] కరుగ లేదు.

2

చలికాలపు [illegible] సుబోధచం ద్రుడు [illegible] బదులుగ బెల్లమును గలిపి [illegible] డెను. "స్వదేశి" [illegible] కిందులో [illegible] దీనిని గూర్చి [illegible] డును. "అయ్యా, [illegible] డదు. స్వదేశపు [illegible] డెడిది వాస్తవముగ [illegible] చెంచె మెరుపు [illegible] వుకు కలిగిన పంచదారను [illegible] వలెనుండు తెల్లనిపంచదార [illegible] కులకు మనవారలయభిప్రాయము. [illegible] చాలకాలము [illegible] జావా, మారీషస్ మున్నగు దీవులనుండి [illegible] గల పంచదార చాల వచ్చుచున్నది. అట్టి పంచదార నుపయోగించుటకంటె బెల్లమునే [illegible] మైనదిగ భావించుచున్నాను

సుబోధచంద్రుడు [illegible] నప్పుడు దానిని [illegible] మీయలేదు. [illegible] విధిలేక [illegible] తీసికొని లోనికరిగెను. [illegible] ముకొరకు చాలగ [illegible] యును వ్యాజ్యము వేసి సొమ్మును [illegible] నదనియును భాగ్యవంతుల [illegible]

సుబోధచంద్రుడు [illegible] నింపికొని వెలుపలికి వచ్చెను. [illegible] చదువుచు న్నప్పుడే తండ్రి [illegible] గడివాడు కాడు [illegible] వచ్చి అందరు పీడగుల [illegible] ముకు [illegible] నూతనవకీళ్ళు మాత్రమేమి యును [illegible] సుబోధుడు [illegible] రెండురూప్యములకొక [illegible] ఎనిమిది [illegible] [illegible] దినములకు సరిపోవ సాగెను. విచారించగా నింకొక దాని మూల్యము చాల [illegible] మూడు రూప్యములకు తక్కువ వెలకు [illegible] తెలియుటచే దానిని [illegible] నెలకొక రూపాయి [illegible] ప్రసిద్ధికి రాకుండుటను బట్టి [illegible] సుబోధచంద్రుడు [illegible] జరిగెనో లేదో [illegible] అయినను యిప్పుడుపయో గింపుచు [illegible] రూపాయి [illegible] నాలుగు అణాల [illegible]

[illegible] కార్యస్థానము [illegible] న్నది. [illegible] గూర్చి [illegible] స్వరూపముగ [illegible] వచ్చి నది. [illegible] నొక్కొక్కటిగ పోవుచున్నవి. [illegible] [illegible] నేమగునో" అని సుబోధచంద్రుడు [illegible] తరచుగ యోచింపసాగెను. [illegible] పత్రికలలోని యుద్యోగ [illegible] [illegible] సేవకత్వమునకై [illegible] గాని అన్నియును [illegible] యోజనములై పోయెను. [illegible] యము దినదినము వృద్ధియగుచున్నది. [illegible] రూపముగ నొక [illegible] గిలిపోయిన [illegible] ఎచ్చటనుండియు వచ్చు టలేదు. అప్పుడప్పుడు [illegible] మెద్దిరోజు [illegible] దొరకుచున్నది [illegible] జీవనము జరుగదు. సుబోధ చంద్రుడు ఆలోచించుచు [illegible] లోనుండి గుడుగుడు [illegible] వెలుపల నొక మిత్రుని [illegible] "[illegible], [illegible] రుచికరమైనది. [illegible] దేశీపంచదార దేశీయమృతములో [illegible]" అని [illegible] క్లయింటొక్కడును లేని [illegible] [illegible] సుబోధచంద్రుడు ఆలోచనతో [illegible] [illegible] [illegible] ముతో [illegible]

అప్పుడు వెలుపలనుండి పాదములచప్పుడు వినవచ్చెను ఎవరావచ్చునది ? ఎవరైన క్లయింటుగాదుగదా ! దగ్గర నున్న అల్మారి [illegible] నుండి సుబోధుడు తొందర తొందరగ నొక [illegible] చదువసాగెను.

పాదముల చప్పుడు [illegible] నుండి [illegible] లోనికి వచ్చినట్లు [illegible]. ఒక్క [illegible] పిమ్మట జగత్ప్రసన్నుడు ప్రత్యక్షమయ్యెను. అతని చేతియందొక వార్తాపత్రిక యుండెను.

రికార్డు నొక చోటనునిచి సుబోధచద్రబాబు స్నేహితునికి స్వాగతమిచ్చి ఇట్లు పలికెను

“ ఈవేళ ప్రొద్దుగలంగ దయచేయుట కేదో కారణమున్నది ”

“ మిత్రమా ! వృథాగా కూర్చుని జేయునదేమి ? నీయొద్ద ఆశాభిరామాయణముతో గడపుదమని తలచి ఇట్లువచ్చితిని.”

“ మంచిపని జేసితివి. నేను ఒంటరిగనే కూర్చుని యున్నాను. ఈపత్రిక నిన్నటి బెంగాలీపత్రికయేనా ?”

ఇట్లుపలికి పత్రిక గైకొని “ ఆవశ్యకము ” అను భాగములోని ప్రకటనలను మిగులశ్రద్ధతో జూచుచుండెను. జగత్ప్రసన్ను డిట్లనియెను.

“ యెల్లుండి యుదయ మేడుగంటలకు ఫుల్లరుదొరగారేతెంచెదరట వింటివా ?”

“ ఏడుగంటలకా ? సంతోషమే కాని మనకడకు రారుగదా ?”

“ (నవ్వి) వచ్చెదరేమో యెవరికెరుక. కానివచ్చిన నీకు భయమేమి ?”

“ భయముకు గాదుగాని మనది స్వదేశిగృహము. వానిదిగూడ లేదు ఆయన నిజముగ వచ్చినచో మర్యాద లెట్లు జరుగును ?”

“ నీవాతనిని గౌరవింపగలిగినచో ప్రస్తుతస్థితిలో శాంతించును మంచిమార్గ మేర్పడితీరును పాపమాతడిచ్చటికి వచ్చుచున్నాడు. మాటలాడువా రెవ్వరును లేరు. మున్సిపల్ కమిటీవారు స్వాగతమీయరట డిస్ట్రిక్టుబోర్డునుండి అడ్రసునిచ్చుటకు కొందరుద్యోగ సభ్యులు తీరుమానము తేగా, నిరుద్యోగ సభ్యుల వైరుధ్యమువలన నాతీర్మానము వీగిపోయెనట ?”

సు:— (నవ్వి) మర్యాద నొసర్చినందువలన నాకేదేని యుద్యోగము లభియించినచో నేనొక వినతిపత్రమును జదివెదను

“ నీవు వినలేదా యేమి ? తూర్పు బంగళములో నొక న్యాయవాది ఫుల్లరుగారిని వర్ణింపుచు కొన్నిపద్యములను వ్రాసినంతట నాతనికి దొరతనమువారిపక్షమున న్యాయవాదిగ పనిచేయు నుద్యోగము లభియించినది. సుబోధచంద్రుని జీవితమునందిది మంచిసమయ మాసన్నమయ్యెను. నవ్వులాటగ వచ్చిన సంభాషణాంశము యోచనాంశముగ మారెను. కొంచెము సేపాగి సుబోధు డిట్లుపలికెను.

“ దొరతనమువారి పక్షమున పనిచేయువట్టి న్యాయవాది యుద్యోగము నాకు లభియించినచో నిక నాకష్టములు గట్టెక్కినవన్నమాటే సరి. మంచిది. చెప్పుము. ఇప్పుడేమి చేయవలయును ?”

కాని జగత్ప్రసన్ను డిప్పటికిని దీనిని నవ్వులాటగనే భావించి యిట్లు నుడివెను,

“ అట్లయిన నీవు ఆంగ్లేయభాషలో పద్యములను వ్రాయగలవా ?”

“ లేదు, నేటిదనుక నేను కవిత్వమునుగూర్చి పరిశ్రమ చేయలేదు ”

“ ప్రయత్నించుటయం దభ్యంతర మేమున్నది ? ఒక పద్యమువ్రాసి బంగారపు ద్రావకముతో నచ్చొత్తింపుము. ఫుల్లరుగారేతెంచెడి దినమున గాని ప్రతులనందరకును పంచిపెట్టుము ఫుల్లరుగారికి గూడ నొక ప్రతినంపుము పట్టణ పారిశుధ్యాధికారియగు ఫరీగుసింహ్వాడు ప్రభుత్వ పక్షపు న్యాయవాదియే యైనను దొరగారికి వినతిపత్రమును జరుపుట కంగీకరింపలేదట. ఆ విషయమును గూర్చి పట్టణమునం దంతటను చర్చలు జరుగుచున్నవి. అదృష్టవశమున నాస్థానమునకు లభియించిన లభియింపవచ్చును

సుబోధుడేమియును ప్రత్యుత్తర మీయక తలవంచి చేతి నిడుకొని, యెద్దియో గాఢయోచనమునందు నిమగ్నుడయ్యెను

జగత్ప్రసన్నుడు మొదటివలెనే చలోక్తిగ నిట్లు నుడివెను.

“ మంచిది కాగితమును కలమును తెమ్ము. చిన్నతనములో నేను పద్యరచన యందొకింత పరిశ్రమగావించి యుంటిని. దాని నిప్పుడు స్మరణకు దెచ్చుకొని యారంభించి చూచెదను. యెట్లయినను నిప్పుడు నీకు సాయమొనర్చెదను.

సుబోధుడేమియును ప్రత్యుత్తరము నీయక యట్లే యాలోచనామగ్నుడై యుండెను. జగత్ప్రసన్నుడు యెప్పటివలెనే నవ్వులాటగ నిట్లు నుడివెను.

“ పద్యములన్నిటిని నేనే వ్రాయవలయునేమి ? నీవేమియు శ్రమజేయకయే ప్రభుత్వపు న్యాయవాదివి గావలయునని తలచుచుంటివేమి ?”

“ అట్లుకాదు పద్యముల ఆవశ్యకతయే లేదు. నేనొక్క విషయమునుగూర్చి యోచించుచున్నాను నీవు నాకిప్పుడు యేబది రూప్యములను బదులుగ నీయగలవా?”

"కల్పిత వైమనస్యమును ప్రకటింపుచు జగత్ప్రసన్ను డిట్లు పలికెను"

"నీవెట్టిసందర్భమెరుగని మనుష్యుడవు? పద్యవచనములగూర్చి జరుగుచున్న సంభాషణమును వదలి యేబది రూప్యము లిప్పించెదవా యని యడుగుచునావు చాలు చాలు, ఇక నేను పద్యగద్యవచనములలో తోడ్పడను పొమ్ము"

సుబోధుని పెదవులపై పేరుకు మాత్రము నవ్వు గాన్పించుటలేదు గాని అతని ముఖవికాసము మాత్రము అట్టిభావమునే తెలుపుచుండెను. అప్పుడిట్లు పలికెను.

"కాదు, కాదు, మన ప్రస్తావనాంశమును గూర్చియే నేనొకయుక్తిని గనిపెట్టితిని. నవ్వులమాటలు కావు, నిజముగనే నాకు యేబదిరూప్యముల నిమ్ము"

"అది యెట్టియుక్తియో నాకుగూడ కొంచెము తెల్పుము."

"మంచియుక్తి. నామనస్సునందు నీవొక యభిప్రాయమును ప్రవేశపెట్టితివి. అదియే యోచనకాధారము. నేనీసమయమున సర్కారువారిని భ్రమింపజేసి యేదేని లాభము నార్జించెదను. చూతము ఈయుక్తి యొక్క పరియవసానమెట్లు తేలునో!

జగత్ప్రసన్నుడు కొంచెమాశ్చర్యచకితుడై ఇట్లనియెను.

"ఏమీ యేమిచేయదలచితివి? ఫుల్లరుగారికి స్వాగత మిచ్చుటయా? నీవేమైన పిచ్చివాడవు కాలేదుగదా? నీవెవరు? నీవు రాజావుకావు జమీందారుడవుకావు. ఏదేని గొప్పయధికారివిగావు. జిల్లామేజిస్ట్రేటు నిన్ను గౌరవించి స్నేహమునకు గొనిపోవునా? దర్బారులో చేరిక గాంచుటకు నీకు కార్డునిచ్చెదరా? అంతరంగ సమావేశమునకు గూడ సమయము చిక్కునా?

"అట్లు జరుగకపోయిన పోవుగాక! కాని ఫుల్లరు దొరగారిదృష్టి పరిపూర్ణముగ ప్రసరించితీరును. చాలు, ఇంతటితో నాకార్యము గట్టెక్కును. నేనీయోచనాంశమును తప్పక జరిపెదను."

జగత్ప్రసన్నుని ముఖమునుండి నవ్వులాటలతో గూడిన భావము తొలగిపోయెను, అతడిట్లుపలికెను.

"నీవేమో వెఱ్ఱిచేష్టలు చేయుచున్నావు. దేశమునందంతటగల మనుజులలో నెవ్వరును ఫుల్లరుగారికి స్వాగత మీయదలచనప్పుడు నీవొక్కడవు వందులకు సిద్ధమయ్యెదవా? నీస్వార్థమును పూరించుకొనుటకు దేశద్రోహులవలె దేశనాయకులకు వ్యతిరేకముగ పనిచేసెదవా?

"జగత్! నీవు పిల్లవాండ్రవలె మాట్లాడుచున్నావు నేను నాలుగు సంవత్సరములనుండి యిచ్చట పడియుండి కుమిలిపోవుచున్నాను. భార్యయొక్క నగల నొక్కొక్క దానినమ్మి కుటుంబపోషణ వ్యయములను జరుపుకొనుచున్నాను. దీనినిగూర్చి ఎవరయినా విచారించిరా? నేడు నీయింట తిండికేమైన నున్నదా లేదా యని దేశనాయకులని నీవు చెప్పెడివారలు నన్నెప్పుడైనా పిలిచి యడిగిరా? నేనిప్పుడు నాపిల్లలకొరకు పాలను గొనజాలని దుస్థితియందున్నాను, ఒక్క చంటిపిల్లకొరకు మాత్రము తప్పనిసరిగ నొక సేరుపాలను తీసికొనుచున్నాను దీనికే నాకీల ప్రాణము తోకకు వచ్చుచున్నది. నాభార్య బెల్లముగలిపిన గంజిని నాపిల్లలకు బోసి ప్రాణములను నిలుపుచున్నది ఇదియేమైనా నీకు తెలియునా? సకాలమున జీతమీయకుండుటవలన నాయొద్దనే సేవకుడును చాలదినములు నిలచియుండుట లేదు. దాసియును చాలించుకునినది, భావిలోని నీటిని చేది చేది తప్పేలలను తోమి తోమి నాభార్యచేతులు కట్టెలైపోయినవి కాయలుగాచినవి ఇక నిప్పుడిట్టి సందర్భము తటస్థించినప్పుడు ఈ యవకాశముతో లాభమును పొంది వృద్ధిగాంచగలిగి యున్నచో నేనట్లేల చేయగూడదు? దొరతనమువారు మన సర్వస్వమును గొనిపోవుచున్నారు నేను దొరతనమువారిని కొంచెముదువ్వి బుజ్జగించి యొక న్యాయవాది స్థానమును సంపాదించినచో నిందభ్యంతరమేమిగలదు? ఎంతవరకు ఈవిధముగ ఋణదాతల పిడికిలిలో జిక్కి యమర్యాదను భరియింతును? ఇంకెంతకాలముకనుక నీవిధముగ చిరిగిన పాదరక్షలను వస్త్రములను వుపయోగించుకొందును!"

(జగత్ప్రసన్నుడు కొంచెము నేపూరకుండి) "అట్లయిన నిప్పుడేమి చేసెదవు?"

"యింటిని చక్కగ నలంకారము గావించెదను!"

"యింతమాత్రముతో నీయుద్దేశము నెరవేరునా?"

లేదు దీనివలన నెరవేరదు. ఇది నాసంకల్పగ్రంథమునకు నుపోద్ఘాతముగ నుండగలదు. మిమ్మంటి నన్నిహితుల ద్యాటలు స్వయముగనే కాగలవు దీనివలన నాస్థితి ఫుల్లరుదొరగారి దృష్టి నాయందు ప్రసరింపగలిగినదిగ కాగలదు. చాలు నాకార్యమును సాధించుకొనెదను."

"కార్యసాధన యగునా? లేక అప్రతిష్టను పొల్పడుట మాత్రమే యగునా?"

"కార్యసిద్ధి తప్పక యైతీరును. కాని నీసాయము లేనిది కాదు"

"నన్నేమి చేయుమనెదవు"

"నేనొప్పుకొనినయెడల చెప్పెదనో అప్పుడావిషయముగ చేయుము తరువాతి కార్యక్రమ మెట్లున్నను యిప్పుడు నేనింటి నలకొండమునతోడనే నీవు రాజకీయములలో సందులలో నీకవకాశ మున్నంతవరకు నన్నుగూర్చి దూషణ వాక్యములను మిక్కిలి విరివిగ నుపయోగింపుము ఈపని తప్పక చేయవలయును"

"ఆ. ఇది కష్టమైనదిగాదు. దీని నవశ్యముగ చేసెదను."

"కాని జాగ్రత్తో సుమా. దీనిలో నీకు నాకు సంబంధము గలదని యెవరికిని తెలియనీయకుము"

"ఈసంగతిలోగూడ నీవు నిర్భయముగ నుండుము."

"చాలు నాకు కావలసినదదియే. కాని రూపాయలీదినముననే కావలయును."

"మంచిది నేనింటికరిగి నాగుమాస్తాతో పంపెదను"

ఇట్లుచెప్పి జగత్ప్రసన్నుడు లేచెను. సుబోధచంద్రుడు అతనివెంట వెలుపలికి వచ్చెను వెళ్ళునప్పుడు జగత్ప్రసన్నుడిట్లు పలికెను. "చూడుము. మంత్రాలోచనలో గూడ నొకవిధమగు యుద్రేకమున్నది. ఇప్పుడు నాకును కొంచెమీ విషయమున యుద్రేక మొదవుచున్నది ఈ నాటకము చెడ్డదిగాదు అయినను జయమగునో అపజయమగునో చెప్పుటకును, ఊహించుటకును వీలు లేకున్నది.

సు:— "పరమాత్ముని కృపవలన అసాము దొరతనము వారికి గూడ నీయుద్రేకభూత మొక్కింత సోకిన యెడల మన మంత్రాంగము తప్పక కృతార్థత నొందితీరును. ఆపిమ్మట నా యదృష్టము నాప్రయత్నము, చిరునవ్వు నవ్వుచు జగత్ప్రసన్నుడు సుబోధచంద్రునితో చేయిగలిపి సెలవుగైకొనెను

3

నేడు సోమవారము రేపు ప్రాతఃకాలమువరకు దొరగారు రాగలరు. కాని పట్టణవాసులు సంతోష ప్రకటన ప్రయత్నము లేమియును చేయుటలేదు. బంగాళా విభజనమువలన నెల్లరి హృదయములలో విచార క్రోధరూపకములగు తరంగములు చెలరేగుచున్నవి క్రొత్త దొరగారి నందరును విరోధదృష్టితో జూచుచున్నారు. మున్సిపాలిటీలోని అధికార సభ్యులు వినతిపత్రమును సమర్పించెడి తీరుమానమును వ్యతిరేకించిరి డిస్ట్రిక్టుబోర్డు సమావేశములో . దొరవారికి వినతిపత్రము నర్పించెడి తీరుమానము నంగీకరింప చేయవలయునని జిల్లామేజస్ట్రేటు గారెంతయో పట్టుబట్టి ప్రయత్నించిరి గాని యాతడా ప్రయత్నమున కృతార్థుడుగాజాలకపోయెను. తీరుమాన ప్రపక్షమునకు వోట్లు బహు కొద్దిగ వచ్చెను అందుచే నది వీగిపోయెను. సామాన్య కార్యములనిట్టిగో నుండు ముందుగ నడచెడి స్థానిక జమీందారులలో చాలమంది రోగపీడితులగుట కతన గాలిని నీటిని మార్చుటకై ఎచ్చటెచ్చటికో వెళ్ళిరి. ఇటీవలనే రాయ్ మహాన్నదీయుడను డిప్టీమ్యాజస్ట్రేటును, ఒక సబురిజిస్ట్రారును గలసి [illegible]ంచిన ప్రబల ప్రయత్నముల ఫలితముగ నొక మహాన్నదీయ సంఘము, అను పేరుతో సమాజము స్థాపింపబడియెను. ఇరువది, ఇరువదియొక్కరు [illegible] సభ్యులుగ చేర్పడిరి. ఈ సమాజసభ్యులనుండి దర్బారుగ దొరగారి సన్నిధియందు అడ్రెసు నర్పింప నిశ్చితమయ్యెను. కాని విచారదాయకమగు విషయమేమన సమాజములోని అనధికారసభ్యులయం దెవరికిని ఆంగ్లేయభాష చక్కగ రాదు. ఇక చదువునదెవడు? తంతిమూలమున నీయూరగద స్థితిని కాంతిసాగరపు నవాబు బహద్దరువారు విని తన యంతరంగ భృత్యుడగు నొక యాంగ్లభాషా పరిచయుని పంపెను.

సోమవారము ఉదయమున లేచి పట్టణవాసులొక విచిత్రదృశ్యమును గాంచిరి. సుబోధచంద్రుని గృహాలంకార కార్యములలో పదిపండెండుమంది మనుష్యులు ఏకదీక్షగ పనిచేయుచున్నారు కొబ్బరియాకులు, అరటి స్తంభములు. దేవదారు పత్రములు, క్రొత్తగా కోసిన తాటియాకులు కుప్పలుకుప్పలుగ బడియున్నవి చూచుచుండగనే సుబోధచంద్రుని గృహముయొక్క పెద్దద్వారము మీద విలంబంపుగ నొక గొప్ప కమాను సిద్ధమయ్యెను. దేవదారుపత్రములతో దాని నలంకరించిరి గేటుప్రక్కలను అరటిస్తంభములు, కొబ్బరియాకులు అమర్చబడియెను స్తంభముల ప్రక్కల జలపూరిత భాండములుంచబడియెను. గృహాంగణమంతయును పచ్చితాటియాకులతో కూర్చబడియెను అరటిస్తంభముల యొద్ద జలభాండములలో ప్రతిదానియందును అయిదేసి మామిడియాకులను బెట్టిరి గృహముయొక్క కిటికీలకు తలుపులకు నానావిధ పరిమళ పుష్పములతో గూర్చిన పెద్దపెద్దహారములు వ్రేలాడ వేయబడియెను. వెలుపలి గోడమీద రెండుచివరలదనుక పచ్చియాకులతో గుచ్ఛముగగట్టి వానిమధ్యన నానావర్ణములగు పుష్పములతో గట్టిన గుచ్ఛములనుంచిరి. పుష్పములును ఆకులును పచ్చగ నుండుటకై కుండలకుండలుగ నొకడు వానిపైకి నీళ్ళను చిలుకసాగెను.

వీని పన్నెటిని చేయించుచు చేయుచూను మనస్సుటికి ఒంటిగంట యయ్యెను. తరువాత భుజించి సుబోధచంద్రుడొక యజ్ఞిని శ్రీగారిని పోలీసువారి కార్యాలయము వైపునకు పోగెను. దారిలో నిదపలవ కలిగిన సంతోషమును తెలుపుచుండెను. మరువాడు సాయంకాలము వారియింటి ముందర .... గాల్చి .... నోపకవలయునని దారిలో ప్రార్థించియుండెను.

అర్జీ తత్క్షణమే అంగీకారమయ్యెనని వేరు వ్రాయనక్కఱలేదు.

సుబోధచంద్రుడు మరునాటికి దుస్తులను మార్చుకొని గృహాలంకారముపై శ్రద్ధగైకొనెను. ఒకడు పాటి చెక్కనుదప్పి దానిమీద యాతడు తెల్లని కాగితమును నంటించెను దానిమీద నంటించుటకు "స్వాగతము సుస్వాగత" మ్మను యిట్టి కాగితపు అక్షరములను కత్తిరించసాగెను. ఆసమయమునకు జాతీయపాఠశాలయొక్క కొందరు నవయువకులును, బాలురును వచ్చి ఆయనను కలిసికొనిరి. ఒక నవయువకుడు మిక్కిలి వినయముతో నమస్కరించెను "అయ్యా! ఇది మీరేమిచేయుచున్నారు?" అని ప్రశ్నించెను.

సుబోధుడు ఒక గౌరవసంపన్నుడగు మనుష్యునివలె నిట్లు ప్రత్యుత్తర మొసగెను.

"నల్లదొరగారు విచ్చేయుచున్నారు. అందువలన కొంచెమింటిని సవరించుచున్నారు"

"ఇంకెవ్వరును తమయిండ్ల నలంకరించుటలేదు. మీరొక్కరే యిట్లేలచేయుచున్నారు?"

"ఏమి, ఇందులో నష్టమేమి?"

"బంగాళా విభజన కారణమున దేశీయులెల్లరును విచారమును పొందుచున్నారు ఇది సంతోషమును వెలిబుచ్చుటకు యుక్తమగు సమయమా?"

"విచారములో నున్నారా? ఆవిచార మేవిధముగ నున్నది? నేనందరిని నవ్వుచు ఆడుచు తిరుగుచుండుటనే గాంచుచున్నాను"

"అట్లయిన బంగాళా విభజనమును మీరు నవ్వులాటగనే భావించుచున్నారా?"

సుబోధచంద్రుడు కొంచెమొందోళనమున మగ్నుడయ్యెను. ఏలనన మార్గశిర పూర్ణిమనాడు జరిగిన మహాజనసమావేశమునం దీతడు గద్గదస్వరముతో నిట్లు చెప్పెను. "సోదరులారా! దీనిని సామాన్యముగ భావింపకుడు. ఇది వంగమాత గర్భమునకు ప్రబలముగ దగిలిన ఖడ్గప్రహారము ఒకవిధముగ దీనిని రక్తపాతకృత్యముగ తలచుడు ఎంతవరకు నీయాఘాతమునకు దగిన చికిత్స జరుగదో అంతవరకు నేవిధమగు సౌఖ్య సంతోషములతోడను మనము సంబంధ మేమాత్రమును కలిగించుకొనగూడదు"

సుబోధచంద్రుడు మౌనముగ నుండెను. బాలురు మరి సరి ప్రార్థింప దొడగిరి అందొకడిట్లనెను

అయ్యా! మీపాదములకు మ్రొక్కెదను, దీనినంతను గట్టిపెట్టుడు.

ఇంత ప్రియపడి చేసి చేయించిన దంతయును వ్యర్థముగ మట్టిపాలై పోవునని సుబోధుడు ప్రత్యుత్తర మిచ్చెను.

అయ్యా! తమ కెంత ప్రియమయ్యెనో చెప్పుడు. మాప్రియము నిమిత్తము మాశాలకుచుచున్న దానిలో నుండి మాపాఠశాల బాలుర మందరము తలకొక చందారూపముగ ప్రోవుజేసి మీకు నష్టపూర్తిగ నిచ్చెదము. ఈ యలంకారము లన్నిటిని తీసివేయుట కనుమతి నొసగుడు" అని పిల్లలనిరి.

దీనివలన సుబోధచంద్రుని మనస్సున కొక్క సారిగ బాధ కలిగెను కాని కనిపించుకొనకుమాత్రమే, ఆతడు కొంచెము కోపమును ప్రకటించుచు నిట్లు పలికెను.

"పొండు పొండు. నన్ను మరింత నిర్బంధపరుపకుడు. ప్రీతియొక్క కార్యములో పరిఘటించుటకు మీరు బాలురు నేర్చుకొనియున్నారు. పొండు పోయి వ్రాసికొనుడు. చదువుకొనుడు"

బాలురు నిరాశావశులై వెడలిపోయిరి వీరలు మిక్కిలి శోకించారు. అందరును కలసి యొక రాత్రివేళ నేరుచి చేసినదాని నంతను భగ్నము గావించి పారిపోయెదరేమో యని యాలోచించి సుబోధచంద్రుడు అప్పుడే వస్త్రములను తొడుగుకొనెను. మరియు పోలీసు అధికారి బంగళావైపు సాగబట్టెను

అప్పటి కదిగిన పిదప నాయనగారి బంగళాలో లేదనియును జిల్లా మేజస్ట్రీటుగారి బంగళా కరిగినాడనియును విని సత్వరముగ మేజస్ట్రీటుగారి బంగళా కరిగి యచ్చటి పహరావానికేతికి తన పేరుగల కార్డు నొకదాని నిచ్చి దీనిని పోలీసుఅధికారి కందచేయుమని చెప్పి పంపెను.

అప్పుడే యాతడు లోనికి రప్పింపబడియెను మేజస్ట్రేటు పోలీసు అధికారి ఇరువురు నొకచోట గూర్చునియుండిరి. సుబోధుడిరువురికిని సలాము చేసెను. పోలీసు అధికారి ఇట్లు ప్రశ్నించెను.

"ఏమి బాబూజీ! యేమి కావలెను?

"అయ్యా! రేపు శ్రీభువుగారేతెంచెదరను సంతోషముతో నేను నాయింటిని కొంచెముగనో గొప్పగనో యలంకారమును గావించినాడను, గాని జాతీయపాఠశాలలోని బాలురు రాత్రి కేతెంచి దానినంతను భగ్నమును గావింప సమకట్టియున్నారని ఇప్పుడే వింటిని.

"నేటిరాత్రికి బాణసంచాను కాల్పుట కనుమతి నొసగ వేడుచు మాకార్యాలయమునం దర్జీ నిచ్చినది మీరేనా?

"అయ్యా! అవును."

మేజస్ట్రీటుగారితో పోలీసు అధికారి ఇట్లుపలికెను.

"నేను తమతో ముచ్చటించుచుండిన దీతనిని గూర్చియే."

సుబోధునివైపు మరలి "మంచిది ఈవిషయమున మీరు చింతింపకుడు మీయింటిముందర తెల్లవారెడిదనుక పహారా నిచ్చుచుండుటకు నేను నల్గురు కానిస్టేబిలుల నుంచెదను."

మేజస్ట్రీటు చిరునవ్వునవ్వుచు నిట్లు ప్రశ్నించెను.

"మీరు న్యాయవాదులా?"

"అయ్యా! అవును."

"మీ ప్రభుభక్తిగాంచి నేనత్యంత సంతసమును బొందితిని. మీరు రేపు దర్బారులోనికి రాగోరెదరా?"

సుబోధుడు మిక్కిలి నమ్రతతో నిట్లు చెప్పెను. "అయ్యా! అట్టియున్నది నాకెంతో గొప్ప యదృష్టకారణము కాగలదు"

"ఆల్ రైట్, నేను మీకు ఆహ్వానపత్రిక నొసగెదను. మీపేరేమి?"

సుబోధుడు పేరును చెప్పగా మేజస్ట్రీటు ఒక కార్డును దీసి దానిమీద సుబోధుని పేరును వ్రాసి యాతనికిచ్చి వేసెను.

కార్డును గైకొని సుబోధుడు సలాముచేసి మిగుల సంతోషముతో నింటిదారి బట్టెను. రెండవదినమున నిర్ణీత సమయమునకు సరిగా ఫుల్లరుదొరగారేతెంచిరి. సుబోధచంద్రుడు కచ్చేరీమాటును తొడిగికొని తన యింటిద్వారమున నిలువబడియెను. దొరగారి శకటము క్రమక్రమముగ దగ్గరికి వచ్చెను. కమీషనరు మేజస్ట్రీటు లిరువురును నాబండిలోననే గూర్చుండియుండిరి. దొరగారిని చూడగనే సుబోధచంద్రుడు వంగి సలాముగావించెను. దొరగారు చిరునవ్వుతో చేయియెత్తి యాతని సలామును బ్రతియొసగెను. అరటిస్తంభములతోను కొబ్బరియాకులతో గట్టిన పెలువంపు కమానులను, పుష్పములతోడను తీగెలతోడను గావించిన యలంకారములను చూచెను, పెద్దద్వారముమీద చెక్కపైని వ్రాయబడిన తన నామాక్షరములతోడి స్వాగతవాక్యములను చూచి చిరునవ్వు నవ్వెను. క్రమక్రమముగ శకటము దృష్టులనుండి తిరోహితమైపోయెను

* * * * *

గుర్రపుపందెముల మైదానములో పందిరివలె నుండెడి పెద్ద డేరావేయబడి యచ్చట దర్బారు యేర్పాటుగావింపబడియెను. పదకొండుగంటలకు దర్బారారంభము. తొమ్మిది గంటలవేళకు సుబోధచంద్రుడు బండిని తెప్పించుకొని దర్బారులోని కరిగెను. మితవ్యయ సిద్ధాంతము ననుసరించి మరలిపోవునప్పుడు కాలినడకనే పోవుదమను యుద్దేశముతో బండిని విడిచివేసెను.

దర్బారులో వ్రేళ్ళమీద లెక్కింపబడ దగిన కొలదిమందియే చేరగాంచి యుండిరి. రాజులు జమీన్దారులలో నుండి ఇద్దరు ముగ్గురుమాత్రమే యచటనుండిరి. తక్కిన వారందరు డిప్టి మున్సపు మొదలుగాగల సర్కారు ఉద్యోగీయులే. స్థలమును పూర్తిపరచుటకై కార్యాలయములయందలి గుమాస్తాలకు గూడ ఆహ్వానలేఖ లంపబడియెను. దీనివలన బీదగుమాస్తాలు గొప్పచిక్కులో దగుల్కొనిరి. వారల వేతనము మిక్కిలి యల్పము, యెంతయో కష్టములో నెలయొక్క ముప్పదిదినములను గడపుచుందురు. కార్యాలయమున కరుగునప్పు డుపయోగించుకొనుటకై వారికడ నొక్క జోడు వస్త్రములు మాత్రమే యుండును. అవి దర్బారు కర్హమైనవిగావు. కొందరు అచ్చటచ్చట లాంగుకోట్లను అరువుగ దెచ్చుకొని దర్బారు కరుగుటకు వలయు నేర్పాట్లు గావించుకొనిరి. అట్లు తిరిగినను సందర్భపడనివారలు తమ మామూలు చిరిగిన కోటుపగిడీలనే ధరియించివచ్చిరి. రాకపోయినచో ఉద్యోగ మూడునని భయము డిప్టి— మున్సపు, మున్షి, ముసద్దీ, శిరస్తాదారు మున్నగు దొరతనపు టుద్యోగీయులు తప్ప హిందువులు మహమ్మదీయులు మున్నగు ననధికారపౌరులు సంఖ్య మిక్కిలి తక్కువగనున్నది. నూతన మహమ్మదీయ సమాజపు సభ్యులుమాత్రము దాదాపుగ పదునైదుగురుండిరి

నిర్ణీతకాలమునకు ఫుల్లరుదొరగారు దర్బారులోని కేతెంచిరి. ఆయన శిరోజములు తెల్లగనుండెను, ముఖస్వరూపమునందు గాంభీర్యము తొలకుచుండెను. ప్రజలెల్లరు నిశ్శబ్దముగ నిలువబడిరి. మహమ్మదీయ సమా

జపు వినతిపత్రము జదువంబడియెను. దొరగారు ఆంగ్లేయ భాషతోడను, హిందుస్తానీ భాషతోడను వక్తృత్వము నొసగిరి. అనంతరము పరిచయము గావించెడివంతువచ్చెను మేజస్ట్రీటుగా రొక్కొక్కరిని పెద్దమనుష్యులను దొరగారి కెరిగింపసాగెను. అందరికిని చేతికలిపెడి సన్మానము లభియింపుచుండెను సుబోధచంద్రుడుగూడ ధైర్యమునుచిక్కబట్టుకొని మేజస్ట్రీటుయెదుటనిలువబడియెను. మేజస్ట్రీటు దొరగారికి అతనిని గూర్చ పరిచయము గావించెను. పుల్లరుగారు సుబోధచంద్రునితో చేయినిగలపి యిట్లు పలికెను

"మేము వచ్చునప్పుడు మార్గములో సలాముచేసినది నీవేనా?"

"చిత్తము ప్రభో."

"నీగృహముముంగిట మిక్కిలి చక్కనియలంకారము గావింపబడినది. మేము నీప్రభుభక్తికి ఆనందించి నిన్ను శ్లాఘించుచున్నాము. నీవు న్యాయవాదివా?"

"అవును ప్రభో."

"సాధారణముగ న్యాయవాది శబ్దధారులందరు ప్రభుత్వ ద్వేషులుగ నుందురు. మేమట్టివారలపట్ల మిగుల నయిష్టముగ నున్నాము. బాబూ సురేంద్రనాథ బెనర్జీగారి సూచనలపై యాటలాడెడి కోతులవలె యాడుట నీకిష్టముగానుండుటనుగూర్చి మేమెంతయో సంతసింపుచున్నాము."

"ప్రభో, ప్రజలయొక్క దుర్భోధనలకును, దురాలోచనలకును లోనై నేను రాజభక్తిధర్మమునుండి విముఖతను గాంచెడివాడను కాను."

"మంచిది నీవుసాయంకాలముకు దర్బారుసభలో మాతో ప్రత్యేకముగ గలసి మాట్లాడుటకు రావలయును"

ఇట్లుపలికి దొరగారు సుబోధునకనుజ్ఞనొసగిరి. పిమ్మట. శేషించినవారలందరు దొరగారి కెరుకగావింపబడిరి.

సమయమునకు సరిగ దర్బారు సమాప్తినొందెను. సుబోధచంద్రుడు వెలుపలి కరుగునప్పుడు మేజస్ట్రీటు వడివడిగ నాతనికడకేతెంచి తనజేబులోనుండి అంతరంగ సమావేశమున కర్హతనొసంగెడి కార్డు నొకదానిని చేతికిచ్చెను. దానిమీద పేరువ్రాయబడియుండలేదు. చేతికిచ్చినపిదప మేజస్ట్రీటు యిట్లుపలికెను "నీవదృష్టవంతుడవు. హిజ్ ఆనర్ గారు స్వయముగ మిమ్ము నాహ్వానించిరి. తప్పక సమయమునకు సరిగ వెళ్ళుము."

చిత్తమని నుడివి సుబోధుడచ్చటినుండి వెడలిపోయెను.

"అకస్మాత్తుగ జరుగుచున్న నీయుదంతమాశ్చర్యజనకముగ నున్నది. మొన్నటిదినమున జగత్ప్రసన్నుడు నీకు దర్బారుకార్డు దొరుకునా ప్రయివేటు సమావేశము సయితము లభియించునా? అని నవ్వులాటగ నాడియుండెను. ఇప్పుడదియే జరిగితీరినది. యిక ప్రభుస్వపక్షపు న్యాయవాద పదవిమాత్రము రాకుండునా? ఆశ్చర్యము అగుకొనుటకవకాశములుగూడ లేని విషయములింగదా యిప్పుడు జరిగినవి. యిప్పుడు నాకు మంచిదినములు వచ్చెనా యేమి? యింతకాలమునకు పిమ్మట నేటికి గ్రహచారము ప్రసన్నమాయెనుగాబోలు."

యిట్టి యోచనావారంపరలో నిమగ్నుడై సుబోధచంద్రుడు మెల్లమెల్లగ నింటితోవ పట్టెను. యింటిసమీపమునకు చేరెను. వెలుపల కొంతదూరమున నిలుచుండి తాను గావించిన యలంకారములకు దొరగారు శ్లాఘించిన మాటను స్మరణకుదెచ్చుకొని పత్రపుష్పముల యలంకారముల నాపేక్షదృష్టితో చూచుచు నానందముతో సమగ్రముగను వాని సౌందర్యమునకు కలిగిన సౌందర్యమున కానందింపుచుండ నప్పుడే తలంపని తలంపుగ నొక యాపద జరిగెను

యేయింటికడ నిలువబడియుండి తన యింటిని గిలి యలంకారములను వ్యామోహదృష్టితో సుబోధుడు చూచుచుండెనో యాయిల్లొక న్యాయవాదిది అయింటిలోని కొంటెపిల్లవాడు కొందరు కప్పుమీదనుండి పేడను బురదను కలిపిన నీటిని ఒక పాత్ర నిండ నింపి సుబోధచంద్రుని తలపై నూటిగ గురిజూచి కుమ్మరించిరి

సుబోధచంద్రుడు భయముతో దృష్టిని పైకి పారించెను అప్పుడెవ్వరో ప్రక్కనుండి "స్వాగతం సుస్వాగతం" మ్మని వికటముగ నగచిరి

పేడతో బురదతో గలసిన నీరు పగిడీమీది నుండి కాలివరకు జారి దానిని లాగునుగూడ తడిపి క్రిందికి ప్రవహించి పాదరక్షలలో నిండెను సుబోధుడు తడసిన వస్త్రములతో నతివేగముగ తన యింటిలోనికి నేగెను.

శాపము, ఇచ్చి పుచ్చుకొనిన దర్బారుయొక్కటియే మాటు. అదియొక్కటి చెడిపోయినది. ఇక నిప్పుడేమి తొడిగికొని సుబోధచంద్రుడు దొరగారి యంతరంగ సమావేశమున కరుగవలయును.

స్నానముచేసి భుజించిన యనంతరము డిప్టిమేజస్ట్రీటుగు ఆశాధరాబుగారింటికేగెను. అచట నాతనికి సంకటము తనువినుపించి యొకమాటును అరువుగ నడిగెను.

డిప్టీగారిట్లనిరి "అయ్యా! మ చిన మాట లేకున్న నాయొద్ద మాటు గొనిపోండు కాని ఇటువంటి అనుమానము మీరేల కల్పించుకొనవలయును? మేమన్ననో దాస్యశృంఖలములచే బంధింపబడియున్నాము. ఇందువలన మాకు తప్పక అన్నిటిని చేయవలసివచ్చును. కాని మీరు మీ యంతటి వెందుకొరకు అట్లుగానము గావించి దర్బారునుండి వెడలితిరి? ఇప్పుడంత రంగమూలకము గాని మీకింత యుత్సాహ మెందుకు?"

సుబోధచంద్రుని ముఖము వెలవెలబోగను ధైర్యమును దెచ్చుకొని యిట్లు బదులు చెప్పెను.

"ప్రభువుగారు స్వయముగ రమ్మనిరి పోకుండిన వారి కయిష్టముగాదా?"

"ఈమనుజునితో నిట్టిమాటలను సంభాషింపగాదు. వీటిని గొంపోయి మేజిస్ట్రేటుతో చెప్పగలిగినంతవాడు. అట్లు చెప్పుట తటస్థించినచో నాయుద్యోగము నిలుచుట దుస్తరమగును" ఇట్లు యోచించి తమ హృద్గతభావమును సంకుచితము గావుచుకుని డిప్టీగారిట్లు బలికిరి.

"అయ్యా, అదికాదు. నేనడుచుండిన పదికాదు, మీరు తప్పక వెళ్ళుడు. ప్రభువుగారు స్వయముగ మిమ్ము రమ్మని కోరినయెడల మీరు తప్పక వెళ్ళవలసినదే. ఇదిగో మాటుమాగొనిపోండు"

రైల్వేస్టేషనులోవేశము పోయినది. బొజనముగూడ కాల్పబడియెను. రాత్రి తొమ్మిదిగంటలను దాటినది. కాలువను చుట్టుకొని సుబోధచంద్రుడు జగత్ప్రసన్నుని యింటికరిగెను. అతడు నవ్వుచుండుటను గాంచి జగత్ప్రసన్నుడిట్లనియెను.

"సాబాస్ నీవు అనినంత అయితివి. దర్బారులో వకీలుపదవిని గూర్చి దొరగారితో ప్రశంసించితివా?"

"సరి సరి. బాగున్నది. అట్లు ప్రశంసింపవచ్చునా? అట్లు గావించినచో నాయందు సందేహము కలుగదా? మిక్కిలి వినయవిధేయతలతో ప్రకటించుట మహాకృత్యమునకు చిహ్నముగ భావింపబడలేదు. దానికింకను కొంత వ్యవధి పట్టును. ఇక నా కొంతపని జరుగవలసియున్నది"

"ఇంక నేమి చేసెదవు?"

"నీవద్ద టెలిగ్రాము ఫారములున్నవా?"

"ఉన్నవి."

"రెండుమూడు తీయుము."

జగత్ప్రసన్నుడు ఫారములను తీసెను. సుబోధచంద్రుడిట్లు పలికెను.

"బెంగాలీ, అమృతబజార్, వందేమాతరం పత్రికలకు తంతులనంపవలయును"

"ఎందుకు?"

"నా ప్రతిష్ఠావాచకములకొరకు"

"అట్లయినయెడల నది ఇదివరకే జరిగినది. బెంగాలీ పత్రికావిలేఖరి నీపేరును వేయించినాడు. మరియు న్యాయవాదులలో నీవొక్కడవే గృహోపకారమును గావించితివనియును దర్బారులోని కరగితివనియును వ్రాసినాడు."

"మరి పేదనీళ్ళు పోసినసంగతి?"

"ముఖ్యముగా కావలసినదే యది. యిదిగో చూడుము. తంతియందు తెల్పవలసిన మాటలకు, నేనొక చిత్తుముసాయిదా వ్రాసి తెచ్చినాను. బెంగాలీపత్రిక విలేఖరి నన్ను ప్రశ్నించినట్లు తట్టుచున్నది. అదియే మన కర్తవ్యపరము. పేద బరవిగలిసిన నీటిని ప్రసమ్మరించినవారి ప్రత్యేకప్రశంస కర్తవ్యమైనది. ఆహా! యింత వరకు కథ అనుకున్నట్లే సంతోషకరముగ సాగినది"

జగత్ప్రసన్నుడు ముసాయిదాను చక్కనువ్రాసి అప్పుడే తంతికార్యాలయమునకు పంపివేసెను. మరుదినము సుబోధచంద్రుని మందిరమునకు లేచి చూచుటకై రాగనే యితనియు పోలీసు స్టేషనులోని న్యాయముగా నిలచియుండుటను గాంచెను. వారిని చూచి సవినయముగా వందనము గావించి యిట్లనెను.

"వకీలుగారూ! నిన్నటిదినమున దర్బారునుండి యింటికి మరలి వచ్చునప్పుడు మీరు త్రోవలో పేదనీరు చల్లినాడని నేను వింటిని. యిది సత్యమేనా?"

"అవునండి నిజమే"

"ఈమాట మేజిస్ట్రేటుగారికి తెలిపినయెడల మీరు నేరస్థాపన చేయవలయునని యనుకొనుచున్నాను. సాక్ష్యమును సమకూర్చుట మున్నగు పనులలో తోడ్పడవలయునని వారు మాకాజ్ఞాపించినారు. యిది మాపోలీసువారికి సౌఖ్యము కలిగించుకొనదగిన నేరము కాదు. ఇటువంటివారు మీకీ యవమానమును గావించి గృహములో చిన్నపెద్దల నదరించి తత్క్షణమే చెరసాల కంపుచుంటిమి. అయిన నిప్పుడేమి? నేడే మీరు అభియోగమును పెట్టుడు"

"నేనెవరిని పోయుచున్నప్పుడు చూడలేదు. ఎవరిపైని యభియోగమును పెట్టుదును?"

"ఆయింటియందున్న చిన్నపెద్దల పేర్లను విచారించి వ్రాసి తెచ్చెదము. పెద్దలు న్యాయవాదులైనను ఈదుష్కృత్యమున పిల్లలకు తోడ్పడిరని వారినిగూడ చేర్చెదము."

సుబోధచంద్రుడు కొంచెము యోచించి యిట్లనెను

"దొరగారికి సలాములని చెప్పుడు. పేడనీళ్లను పోయుచున్నప్పుడు నేనెవ్వరిని చూచియుండలేదు. ఎవరి నైన గుర్తుగూడ పట్టజాలను. యిట్టిస్థితిలో అభియోగ మును నడపుట నిష్ప్రయోజనమగును."

సార్జంటులు వచ్చినమార్గములనే మరలిపోయిరి

సుబోధచంద్రుడు ధూమ్రపానమును జేయుచు యిట్లు యోచించెను.

"నాపైని పేడనీళ్లుపోసిన కుర్రవాండ్రు నాకపకార మును గావించిరనుకొనుటెట్లు? వాస్తవముగ వారలు నాకట్లు గావించినది మితములేని యుపకారము. బహుశః ఈవార్త యీపాటికి కలకత్తాపట్టణమునందెల్లెడల నెగ బ్రాకియుండవచ్చును. యిక నొక పెద్దకల్లోల మేర్పడ గలదు. దీనితో నాకోరిక నెరవేరితీరును."

సత్యముగ నిట్లేజరిగెను. మూడుదినములలోననే బంగాళములో నొకదిశనుండి రెండవదిశవరకు ఆచివరనుండి ఈచివరకు గొప్పకలవరము వ్యాపించెను. ఆంగ్లేయ పత్రికలనుండి ఈవార్తను భాషాంతరీకరించి దేశీయ పత్రికా సంపాదకులు గొప్పగొప్ప నిడుపాటి సంపాద కీయ వ్యాసములను వ్రాసిరి. వానియందుపయోగించిన తిట్లు కుప్పలుతిప్పలుగ నుండెను. ఒకడిట్లు వ్రాసెను "ఈలాటి దేశద్రోహిని తక్షణమే కులమునుండి భ్రష్టు గావింపవలయును" ఒకడిట్లు వ్రాసెను "పేడకలిపిననీరు పవిత్రమైనదిగ హైందవుల విశ్వాసము దొరగారి దర్బా రులోనికరిగి ఆయన చేతిలో చేయినిగలిపిన స్పృశ్యదోషము సుబోధచంద్రునికి పేడనీళ్లవలని శుద్ధితో విడిపోయినది" పైనచెప్పిన యుదంతమును బట్టి "యింగ్లీష్ మెన్" మున్నగు ఆంగ్లేయ పత్రికలలోగూడ సుబోధచంద్రుని పేరు ప్రకటితమయ్యెను. ఆంగ్లేయ పత్రికా సంపాదకు లిట్లు వ్రాసిరి. "పూర్వబంగాళమునందిప్పటికిని సత్ప్ర వర్తనులగు ప్రభుభక్తులు విద్యాధికవర్గమునందున్నారు కాని దేశభక్తులను పేరుతో రౌడీలు వ్యూహములను గావించి పరమ కుంతలకు వెఱచి తమ రాజభక్తిని ప్రకటించు టకు జంకుచున్నారు" సుబోధచంద్రుని నైతిక సాహస ము గూర్చియు, యాతని ధైర్యమునుగూర్చియు విపులము లగు వర్ణనలుగూడ గావింపబడెను. ఇటు దీనాజపురము లో సుబోధచంద్రుని పట్ల మిక్కిలి యవమానము గావింప బడుటయేగాక నాయన లైబ్రరీలోని కమిటీనుండి తోడనే అచ్చట తక్కిన న్యాయవాదులందరును వారిని తొల గించుటకు తీర్మానించిరి.

సుబోధచంద్రుడు లేని కాలమునందొక వకీలు జగత్ప్రసన్నునితో నిట్లనియెను.

"ఏమండీ! మీమిత్రుని ఉద్దేశమేమి? డిప్టీ కావల యుననియా? లేక మేజిస్ట్రేటు కాగోరుచున్నాడా? ఇం కేమైనగలదా?

జగత్ప్రసన్నుడు అయిష్టమును సూచించుచు నిట్లు చెప్పెను.

"అయ్యా! దయచేసి ఆవిషయమును గూర్చి నన్నేమియు నడుగకుడు. నేనా దుర్మార్గుని ముఖమును గూడ చూడగోరను.

"మీయిరువురకత్యంత మిత్రత్వము గలదుగదా!

"అయ్యా! ఈలాటి దుష్ప్రవర్తనునితో మైత్రి గల దని యంగీకరించిన దానివలన నెంతయో యమర్యాద కలుగునట్లు తోచుచున్నది.

"నీతో నేమేని సంభాషించనైన సంభాషించెనా? చివరకాతడిదియంతయు నిట్లేల గావించెను? పిచ్చ యేమైన యెత్తలేదుగదా!

జగత్ప్రసన్నుడిట్లు బలికి యూరకుండెను "నేను ఆదినమునుండియే అతనితో మాట్లాడుటను మాను కొంటిని"

ఒక వారము దినములు మరల గడచెను. తన గదిలో కూర్చుని సుబోధచంద్రుడు మిత్రుడగు జగత్ప్రసన్న బాబుతో మాటలాడుచున్నాడు. ఎదుట నేటి దినపు ఇంగ్లీష్ మెన్ పత్రిక విప్పిపెట్టబడియున్నది. దానియం దిట్లు వ్రాయబడియున్నది

"దీనాజపురములోని న్యాయవాదియగు సుబోధ చంద్రబాబుగారికి పోలీసు శాఖలో డిప్టీ సూపరింటెం డెంటు పదవి నిచ్చుటకు ఆసాం ప్రభుత్వమువారు సంక ల్పించియున్నట్లు మాకు నమ్మదగిన వార్త తెలియ వచ్చినది. మేము దొరతనము వారిని, సుబోధచంద్రబాబు గారిని మిక్కిలి యభినందించుచున్నాము.

న్యాయశాస్త్ర పరీక్షలయందుత్తీర్ణులైన నీలాటి యువ కుల సేవవలన పోలీసు శాఖ కత్యంత లాభకారియగునని మేము విశ్వసించుచున్నాము"

సుబోధుడిట్లు నుడివెను "ఆఁ ఏమిది? ఇది నన్ను మిక్కిలి యాందోళనలో బడవైచినది."

ఇంత శ్రమ జేసి, ఇన్ని తిట్లు తిని, చివరకు పోలీసు ఉద్యోగమా ? నాకు లభియించుట.

జగ:- "దొరతనమువారు బాగుగ యోచించియే ఈ యుద్యోగము నొసగదలచినారు. ఆరంభంలో రు 250 ఇన్నూట యేబది రూప్యములు వేతనము - క్రమాభివృద్ధియును నుండును. డిప్టి మేజస్ట్రేటు వేతన మిన్నూరు రూప్యములే"

సు:- "అవును. వేతనము యుక్తముగనే యున్నదని నేను యొప్పుకొనుచున్నాను కాని నేటికాలపు పరిస్థితులనుబట్టి ఈ యధికార మొకగడియకొరకైనను నామనస్సు కంగీకారముగ లేదు చూడుము. కల్పిత దేశద్రోహినై వర్తించుటవలన నీ నెల దినములకే నా ప్రాణము అరచేతిలోనికి వచ్చినది పోలీసులో నుద్యోగినైనచో నిక నిజముగు దేశద్రోహినే కావలసి వచ్చును. పో, పో, వాని నరెస్టుచేయుము ఇదిగో వెళ్ళు, వీని నరెస్టు జేసిరమ్ము, ఎక్కడెక్కడ పిల్లవాండ్రు వందేమాతరమ్మని అరచుచున్నారో వారల తలలపైని కిర్క్యు లేపకాలాఠీతో దాడి సాగిపుము చాలు - చాలు - బాబూ ! ఈవ్యాధి నాయాధీనమునం దుండగలది గాదు. దీనికంటె బారులోననే యుండి యుష్ట్రిసి యుపవాసములతో కాలమును గడుపుటయే సర్వోత్కృష్టమగునని"

జగ:-"దొరతనమువారికి నీవు డిప్టి మేజస్ట్రేటు పదవి నభిలషించుచున్నావని తెలసినచో వారు తప్పక నీకు దానినే యొసగెదరని నాయభిప్రాయము. కావున ప్రభుత్వమువారికీ విషయమై తెలియజేయుట యవసరము. పొమ్ము, ఒకసారి షిలాంగు కరిగి సెక్రిటరీగారిని కలసి రమ్ము"

సు:-"ఇప్పటివరకు ప్రభుత్వము వారికడనుండి ఉత్తర ప్రత్యుత్తరము లేమియును వచ్చియుండలేదు. ఇంగ్లీషు పెపరు పత్రికలోని వార్తను మాత్రమే చూచి ఉరుకులడుట యుక్తమా ?

జ:- "ఇంగ్లీష్ పెపర్" లోని వార్త, దొరతనము వారి యుత్తరువు, నీ రెండును నొక్కటియే

చివర కిదియే నిశ్చయమయ్యెను. ఆదినపు రాత్రి బండికే సుబోధచంద్రబాబు షిలాంగుకు వెళ్ళిపోయెను.

ముందు వారపు ఆసాం గెజట్ లో సుబోధచంద్రబాబు డిప్టి మేజస్ట్రేటు పదవిపైన నియమింపబడెనని ప్రకటింపబడియెను.

సుబోధచంద్రబాబు ఇప్పుడు ఢాకా నగరమున డిప్టి మేజస్ట్రేటుగ నున్నాడు. అదృష్టవశమున నాతని వింతదనుక స్వదేశీ సంబంధములగు యభియోగములను తీరుమానింపవలసిన యావశ్యకత దటస్థించలేదు. ఇప్పుడాతడు బెల్లమును కలిపిన లేనీటిని త్రాగుట లేదు. కాసీపురపు సర్వోత్తమమగు శర్కర నుపయోగించుకొనుచున్నాడు. ఇప్పుడాతని కడకు మరల స్వధర్మాభిమానమను జేరు నిచ్చుడి పోగాకే వచ్చుచున్నది.

పోతన ప్రశంస

శ్రీ శేషాద్రిరమణకవులు

తే|| గీ|| ఆంధ్రభారతి కంఠస్థమై వెలుంగు
దివ్యముక్తావళిని భాగవతము
భాగవతపావనపవిత్ర భావమునకు
దనివి గల్గునె యెందుఁ బోతనకవీంద్ర || 1

తే|| గీ|| అన్నివిధముల జరుగు పాటలకు నల్లుడ
కావ్యనిర్మాణ మనఁ గంత గతముగల్గు
ఘనతర దరిద్రమున కెట్లుఁ గావ్యదీక్ష
కనుమతించితివయ్య పోతనకవీంద్ర || 2

తే|| గీ|| దుస్తర దరిద్రబాధకు దాసిలొగ్గి
అవసిపోలు దురాగతి మనుపరించ
భోగవిముఖుండవై యొట్లు భాగవతము
వలరఁజేసితివయ్య పోతన కవీంద్ర || 3

తే|| గీ|| అంతులేనట్టి దండయాత్రికములఁ
గన్నివిధముల బలియైన యాంధ్రగర
మమృత రసనిక్తమైన నీయాంధ్రకవిత
చనువుఁజేగాదె నెగడెఁ బోతనకవీంద్ర || 4

తే|| గీ|| భవ్యతరమైన తావక భాగవతము
పరుల పూరణమునకుఁ బాల్పడుటకతన
దినుఁగుబాపకుఁ గర్తె నింతనగరాని
వితత దురవస్థ సమాజకంటతి వతిం బం|| ౫.

ఒక నగరనిశీథ రంగము.

వినుకొండ జోగారావుగారు.

(గోల్డుస్మిత్ యొక్క వ్యాసమున కనువాదము.)

గడియారమిప్పుడే టంగు టంగున రెండు గంటలు గొట్టెను. హరింపబడనున్న దీపపు కాంతు లవసాన సమయమందలి మానవుని యుచ్ఛ్వాసనిశ్వాస గతులంబోలి మిణుకు మిణుకుమని ప్రకాశించుచుండెను. కావలివాడు నిద్రావశుడై కాలపరిణామమును మఱచియుండెను. కృషీవలుడు సంపూర్ణ విశ్రాంతి సౌఖ్యము నందుచుండెను. ధ్యానపరవశుండును, పాపకర్ముడును, భోగాసక్తుడును, నిరాశాజీవనుడును దక్క తక్కంగల జీవలోకమంతయు నిద్రాసుఖ మనుభవించుచుండెను. మధుపాన సేవాపరుడు మఱల నొకపరి తన పాత్రమును మధురసముచే నింపుకొనుచుండెను. పాపము! అదియే వాని ప్రాణోపద్రవకరమగు విషపాత్రమని యామత్తున కించుకంతయుం దెలియదు. చోరుడు ద్రవ్యాపహరణార్థమై యానిశీథమున నా పుర ప్రదక్షిణ మాచరించుచుండెను. ఆశాహతు డాత్మహత్యాభిలాషియై పావన జీవాశ్రయమగు దేహమును నిర్మూలించుకొఱకు తన పాపపు హస్తములం బైకెత్తుచుండెను.

ప్రాచీన నవీన కావ్యరసాస్వాదనమున కాలహరణ మొనర్చు టిప్పట్టున జాలించి నే నిదే యీదారింబడి యేకాంత విహారినై పోయి నేటి నిశాతిశేష సంగ్రహణ మొనర్చెదంగాక. ఆహా! వస్త్రాలంకార వాహనాదులయందను క్షణమును మనోహర వివిధపరిణామములం జూపి కొలది గంటల పూర్వ మీ తెరువుననే నా ముందు మెదలిన డాంబిక జన సమాజ మిదే యొక మూర్ఖ శిశువు తన మాతాపితరుల బాధించి వేధించి యలసి సొలసి నిశ్చేష్టితు డగునట్లు ఆయాసము మైమఱచి నిద్రించుచున్నాఁడు!

ఔరా! ఏమి యీ యంధకారాతిశయము? సకల దిగంత వ్యాప్తమై యున్నదే! ఆరిపోవనుండు దీపపు కాంతు లెంత తేజోహీనములై యున్నవి. గడియారపు సమతాళమును కావలికుక్కల యస్పష్టపు టఱుపులును దక్క మరియే యితర శబ్దములుగాని వినవచ్చుట లేదు. అహంకార జనాడంబర మణఁగియున్నది. మానవగర్వ నిస్సారతను విస్పష్టముగ బోధించుటకిట్టి సమయ మొక గంటయే చాలును గదా!

అశాశ్వతమగు నిట్టి విజయత్వమును కాల మొకవేళ సశాశ్వత మొనర్పవచ్చును. అపుడీ పురవర మిందలి జనులమాటికి వినాశమునొంది తనకు మాఱుగ నీప్రదేశము నొక మరుదేశ మొనర్పవచ్చును!

దీనింబోలు నగరరాజము లెన్నియో యఖండ వైభవాభిరామములై నెగడి మహోన్నత విజయోత్సాహంబులంది కడుంగడు సంకుచిత దృష్టిచే తమ జీవిత శాశ్వతమును బ్రకటింప గల్గెను. పిదప జన్మించిన ప్రజానివహమందలి కొన్నిటి నామరూపములైనను దెలిసికొన గల్గిరా? లేదు. లేదు. కాలక్రమమున పాంథుఁ డొక డిట్టి భయంకర వినాశము వీక్షించి మిగుల వగచి దీర్ఘదృష్టిమూలమున నైహిక భోగ భాగ్యాస్థిరత్వమను విజ్ఞాన రహస్య రత్నము నార్జింపగలిగెను. ఆస్థలమాలోకించు నపుడాత డిట్లనుకొనియెను.

తొల్లి యీ ప్రదేశములనే కదా దుర్గ మొక్కటి నిలచియుండెను. కటకటా! నేడిది శిలపాలై కలుపు మొక్కల గాంచుచున్నదా! ఇల్లదే! శిష్టసభాభవన విరాజితమై యుండిన స్థలమద్దియే కదా! అయ్యో! నేడిది దుష్టసరీసృపావాసమై యున్నదే! ఇచ్చోటనే కదా పుణ్యస్థలములగు దేవాలయములును వినోద నిలయములగు నాట్యశాలలును నిర్మింపబడి యుండెను. అక్కటా! యిన్నియు నేకమై రూపుమాసి నేటి కీతీరున తల్లిలో గలసిపోవలసి వచ్చెనా! అయిన నిట్టి యధఃపతనమునకు హేతు వెద్ది? ఆ! స్ఫురించినది. అత్యాకామిత భోగములు వీనిసారమును బీల్చి పిప్పిజేసినవి. ప్రభువు లానంగెను పారిదోషములు వ్యర్థజీవనులగు స్వార్థపరుల జెందుచుండెను గాని సార్థకజన్ములగు దేశహితైక జీవనులను జెందుటలేదు. ఈ దేశాధీశు లనుభవించు భోగభాగ్య వైభవములు పరరాజుల హృదయ కుహరములయం దసూయనుగల్పించి వారి నీదేశముపై దాడివెడలం బ్రోత్సహించెను. మున్ముందోటుపడినను, పరరాజు లభినివేశ కవచధారులై వీరి దేశము నాక్రమింపుచుటయుండవ్వీటి నీతెలుగున విధ్వంసమొనర్చి యుందురు.

ఔరా! కాలదిగంటలపూర్వ మత్యధిక జనాళితో గిక్కిరిసి కలకలలాడుచుండిన యీ పురవీధు లిపుడెంతటి యల్ప సంఖ్యాకులతో కూడి కళావిహీనములై తోచుచున్నవి. ఇందు కాముకులును, దీనులును పగటి దుస్తులందాల్పక తమ తమ కామోద్రేక దైన్యాధిక్యములను వెలిబుచ్చు దుస్తులనే ధరించియుండిరి. వానిం గప్పిపుచ్చుటకైనను వారెవ్వ డెట్టిప్రయత్నములం జేయకున్నారు.

వీధులయందలి రాజమార్గములే శయ్యలగునట్లు ధనాఢ్యుల మందిర ముఖముల తమ తమ దీనావస్థల మఱచి నిద్రించు వీరెవ్వరై యుందురు? ఆ! తెలిసినది. పరదేశస్థులును, దేశదిమ్మరులును, యనాథ శిశువులునుగాక మఱెవ్వరై యుందురు. అక్కటా! వీరి స్థితిగతులు పరమ నికృష్టములై సంకటములు దారుణ వ్యథావివశములై నివారణాతీతములై యున్నవి. వీరి దురవస్థ కరుణారసమునకు బదులు భయానక రసావిర్భావమై యున్నది ఔరా! కొందఱు కందు ధరించుటకు జీర్ణవస్త్ర శకలములైనను లేకున్నవే! ఆహా! లోకమీ సంతతి యందుగల తనబాధ్యతను సమూలముగ ద్రెంచి పారవైచినది. క్షుద్బాధకును దిగంబరత్వమునకును వీరిని గ్రైవ మొనర్చి, జనసంఘము వీరిని ధృణీకరించినది. వస్త్రవిహీనలై వడవడ వడకుచుండిన యీ స్త్రీజన మొకప్పుడు భోగసాగరమున నోలలాడి యుండవచ్చును. తమ తమ తారుణ్య లావణ్యముల కెన్నియో పొగడ్తల నంది యుండవచ్చును. పాపశీలురగు భోగలోలురు వీరిని వ్యభిచారవృత్తికి బాల్పఱచి, వీరి జీవితములం బాడుచేసి యిపుడీరీతిని శీతబాధ నొందించుటకై తఱిమివైచిరి. ఈ యనాథ వనిత లిపుడా మోసగాండ్ర గృహముల యెదుటనే గావలయు నీతీరున పడియుండి రక్షణము కొరకు పడియుండి రక్షణముకొరకు వారిం బ్రార్థించుచుందురు. ఔరా! ఈ జారశిఖామణు లిపుడీ యబలాజనమును శిక్షింతురుగాని రక్షింతురా? కల్ల.

దైవమా! నన్నేల మానవునిగా సృజియించితివిబో, నాకీ దౌర్భాగ్యుల దుర్భర దురవస్థలేల నగపఱచితివి? అగపఱచితివిబో, నాకేల వీనిం

దొలగించు శక్తి సామర్థ్యము లొసగవైతివి? ఓ నిరాశ్రయ నిర్ధన జీవనులారా! లోకము మిమ్మెన్నటికైనను దూషించునుగాని పోషించు ననుకొంటిరా? ధనికుల విపత్తులు పరమాణు పరిమాణములైనను, కేవల మనఃకల్పితములైనను బ్రహ్మాండసదృశము లగునట్లు వాక్పటుత్వ మేర్పడ వర్ణింపబడి ప్రజాలక్ష్య సానుభూతుల నాకర్షింపగలవుగాని యథార్థములైనను యీ మీ యిక్కట్టు లట్టి యాదరణము లెన్నటికిని బడయజాలవు గదా! మీ రోదనము లరణ్య రోదనములగును. దుష్టరాజ పరిచారి కాధము లేరుగాని మిమ్ము నిర్భయముగా దండింపగలరు రాజశాసనములు తదితరప్రజలకు సానుకూలము లయ్యును మీ యెడ మాత్రము ప్రాతికూల్యత వహించును.

అహా! నా హృదయమున కింతటి మార్దవ మేల గలిగినది? తదనుగుణమగు సంపద కొఱ వడియుండ దీని ఫలితమేమి? ఉపశమనశక్తి రాహిత్యమగు నీ హృదయతరళత నన్నొకవిషాద సాగరమునంద్రోసి యాదీనాతిదీనులొందు దుస్సహావస్థకు మించిన యవస్థకుం బాల్పఱచినది గదా! శెలవు.



చీకటి--వెలుఁగు.

వేలూరి శివరామశాస్త్రిగారు.

౧

ఉ॥ చీకటికిన్ వెలుంగునకుఁ జిన్నతనంబునఁ బెండ్లియాయె నా
చీకటి పెద్దదా పిదప ; సీ, యిదియేమిటి? మూలకాకటుం
దాఁకఁగ నోఁచుకోఁ దగసి నల్లనిదానను దెల్లసామితో
నేకరణిం ద్రిపన్ విడిచి యే నొనరించెదఁ గాఁపురం బొగిన్ ॥

క॥ అని సిగ్గున మ్రగ్గుచు నా
తనినిం దన నల్లతెరను దఱలించి కనన్
మనమున నెంచెంగానీ
కనఁబడఁ డా పెండ్లికొడుకు కానం తేనిన్ ॥

ఉ॥ చీకటి చింతలం జివికి చెల్లరె ప్రాయము చెల్లె నెన్ని నా
ళ్ళీకరణిం బ్రియుం బడయ కేను వసించుట? నాదు గాథ నిన్
నా కనుదోయితోఁ గనుఁడు నాకు ఫలంబనుచున్ గుహావళుల్
చీకొని చేసె నెవ్వఱికిఁ జేయఁగరాని తపంబు నిష్ఠతోన్ ॥

౨

సీ॥ పద్మరాగ ప్రభా పటలితోడుత బుధుం
డాకాశగంగలో నవతరించె
వెన్నముద్దకు మిన్న వెలగ కాయకుఁ జిన్న
యినువీధి పైకెక్కె వేగుఁజుక్క
వేకాండమై యున్న యేడు గుర్రాల తే
రొక్కగల పైకి సనూరుఁ జగసి దూఁకె
గన్నె సంసారదేవి వారాశి యలలపై
కెంపు చీర చెఱఁగు లెత్తికొనఁగ
గీ॥ ఎంత [illegible] లకుమాఁడిపోయి మొయిచుచున్న
వెలుఁగు పొగచూపి కూరుపు వీధియందు
నిక్రమించి జగంబెల్ల నాక్రమించె
విశ్వపద్మంబు రేకులు వేయు విచ్చె.

౩

ఉ॥ చీఁకటికిం దెలుంగు జిగి చేగమెఱుంగు లోకముం బోకముగా
సోఁకినయంత వెల్లువలు సోఁకిన రేణువులట్లు నీ [illegible] ల్
సోఁకిన యుప్పు చందముగఁ జొప్పడి స్వావయవంబు లన్నియుం గా
స్వాకృతిఁ బోఁ గరంగు నవు దయ్యది యిట్లను నవ్వెలుంగుతోఁ గా
మ॥ స్వామీ ! దేవర కేను దాసినన హాస్యం బయ్యెడిం గావునన్
భూమీమండలమందు నెవ్వరికినిన్ బోధంబు గాకుండఁగా
నామేనిన్ సకలంబు కల్పుకొనదే నాసామి నీలోఁ? నో స్వామీ
యేమీ ! నీదయ యంతు పొంతు కలదే యీరేడు లోకంబులన్. ?
శా॥ నా సిగ్గంతయుఁ బాయ నీకరములన్ నన్నెత్తి నీదాంత
పాపెనంగానవో యొందో నీదు దయా నా ప్రాప్తబు భద్రంబుగా
నా సీవం బొనరించి పట్టుకొనవే యత్యుత్తరే నాయంగముల్ !
వాసింగాసెడిఁ బట్టు చెప్పెడిని దేవా సర్వలోకేశ్వరా ?
గీ॥ నీవు నీవేను మఱియును నేను నేనె
నీవు నేఁగావు, నేనను నీవు కాను
నేను నీవైన యెడలను నేను నింక
నెవరి భజియింతు మదిని నో హృదయ దేవ !

ధీరజన మనోవిరాజితము.

శేషాద్రిరమణకవులు.

తెనాలి రామకృష్ణకవి.

ఇటీవల జరిగిన పరిశోధనము వలన తెనాలి రామలింగ కవి యను నద్వైత బ్రాహ్మణుఁడు ఉద్భటారాధ్య చరిత్రము రచించి యనంతరము వైష్ణవ మత ప్రవిష్టుఁడై రామకృష్ణ నామము ధరించి ఘటికాచల మాహాత్మ్యము పాండురంగ మాహాత్మ్యము రచించెనని తెలియవచ్చినది ఇతఁడుగాక క్రీ. శ. 1700 - 1750 ప్రాంతమున గోలకొండ ప్రాంతములందు తెనాలి రామకృష్ణ కవి యను నొక విశ్వబ్రాహ్మణుఁడు గలఁడు ఇతఁడె ప్రకృత ధీరజనమనోవిరాజిత గ్రంథకర్త. ఇది విరోధి సంవత్సర పుష్య శు ౧౫॥ న వనపర్తి సంస్థానపతులు మృగీస్థలము అయ్యవార్యాచార్యులచే బహిష్కరింపఁ జేసి ముద్రించిరనియుఁ దానికిఁదాను బ్రత్యంతరము వ్రాసికొంటినని యొక విశ్వ బ్రాహ్మణుఁడు వ్రాసిన వ్రాత ప్రతి యొకటి లభించినది. ఈ లేఖకుఁడు వృథాభిమానపూరితుఁడై కవి భావము గాని ఛందోభంగము గాని గుర్తింపక పద్య భాగములలో నున్న స్వర్ణకార, గధకార, అగసాల లోనగు పదములను దీసి విశ్వబ్రాహ్మణ పదములఁ జేర్చెను. కొన్ని చోటుల పద్యములను దొలగించెను అందుచే కృతి స్వరూపము సంపూర్ణముగా గుర్తింప నవకాశములు కనుపింపవు. అయినను కవి జీవితము గ్రహించుటకును గ్రంథ రచనోద్దేశము గ్రహించుటకును గల యవకాశములు మరుగుపడలేదు. కవి తనను గూర్చి గద్యములో నిటులఁ జెప్పుకొనినాఁడు

(ఇది శ్రీమదుమామహేశ్వర చరణారవింద సేవాప్రవీణ తెనాలి వంశ పవిత్ర ఆర్య జనస్తోత్ర పాత్ర మృత్యుంజయ నామధేయపౌత్ర మల్లికార్జున తనూభవ రామలింగ నామధేయ కవి విరచితంబగు ధీరజన మనోవిరాజితంబను గ్రంథంబునందు సర్వంబును ప్రథమాశ్వాసము సంపూర్ణము.

ఈ గద్యమువలన గ్రంథ మేకాశ్వాసమని గ్రహింపవచ్చును పద్య సంఖ్య నూట డెబ్బది. శైలి మృదు మధురముగా నున్నది గాని వ్యాకరణ దోషములు భాగా లోపములు తఱచుగాఁ గలవు. పైగద్యము వలన సుప్రసిద్ధుఁడును పాండురంగ మాహాత్మ్యాది గ్రంథకర్తయు నగు రామలింగ నామాంకితుఁడగు రామలింగ కవి వేఱనియు నీకవి వేఱనియుఁ బాఠకులు గుర్తింపవచ్చును. ఉద్భటారాధ్య చరిత్రాది గ్రంథకర్త యగు రామలింగ కవి రామయ మంత్రికిఁ బుత్రుఁడు, అగ్రశాఖా బ్రాహ్మణుఁడు, కౌండిన్యస గోత్రుఁడు కావున నీ యిరువురి భిన్నత్వము విషయమున నెట్టి సంశయమున కేని నెడము లేదు.

గ్రంథారంభమున అక్కన్నకుఁ దదనుజన్ముఁడగు మాదన్న ప్రకృత కథాంశము చెప్పినటుల నీ క్రింది విధముగా గలదు

శా॥ శ్రీరమ్యాబ్జ కళావతంస పదరాజీవార్చనా[సక్తులు
శ్రీ రామాధిప కార్య సంఘటన ప్రావీణ్యాధి[కారుల్ మహా
పారావారగభీరులాశ్రితజనవ్రాతావనుల్ సంతతో
దారుల్ యక్కన మాదనాహ్వయులు [తత్త్వజ్ఞాన సంపూర్ణులై॥

క॥ అందను జన్మించు నూదన
చందన మందారకీర్తి సంశోభితుఁడై
పొందుగ నగరిజుఁ గని యిం
పొందఁగ తఱిరీతిఁ బల్కె పరగ నాళ్వారుల్॥

తే॥ గీ॥ వసుధ నగరిజ యెటువంటి వాఁడొ గాని
పూర్వవిధి దప్పరా గెట్టి పుణ్యులకును
కీడొనర్పదలంచి యొక్క డను నొక్కఁ
డొక్కఁడుదయించి వధియించునొం లనారు॥

కం॥ అక్కన్న నీవు వినుఁ డీ
డెక్కరణిని నొరులందు ప్రభవించియు నీ జన్మమునం
దొక్కని చేతను మరణము
నిక్కంబుగ గలుగునట్టి నియమంబిడె సన్॥

గ్రంథమునందలి కథాంశము సంగ్రహముగా నుదహరింతుము. ఫణీంద్రపురమున చోళ రాజేలుచుండెను అతని మంత్రి అమరుఁడు. రాజపత్ని గర్భవతియై యుండ మంత్రి విని పుట్టఁబోవువాఁడు రాజగుననియు నెటులేని వాని మట్టుపెట్టిన రాజ్యమును దాన పాలింపవచ్చునని తలంచి రాణి వద్దకు వచ్చి యిట్టుల జెప్పెను. "రాణీ నేఁడు నా కొక యోగి కనిపించి పుట్టిన కుమారుని గాంచినచో వాఁడు మరణించుననియు రెప్పలు కట్టుకొని ప్రభాతియై శిశువును గాంచకుండువేని జీవించుననియు జెప్పినాఁడు. ఇందులకీవంగీకరింపుము." రాణి మంత్రి వాక్యముల కామోదించెను అమర మంత్రి వడ్రవాండ్రను బిలిపించి గొప్ప తటాకము వేయించుచు రాణి ప్రసూతయగు నాఁకపుడె జనించిన మొద్దంబాలకుని దాసీజన సహాయమున రాణి చెంతఁజేర్చి రాజపుత్రుని రహస్య స్థలమునఁ జేర్చి పెంచుచుండెను. కనులు కట్టుకొనుటచే రాణి కీరహస్యము తెలియదయ్యెను. పిదప రాజు సుముహూర్తమునఁ గుమారునకు జాతకర్మాదికములు ముగించి యొక దినమున కొలువుదీరి విశ్వకర్మ నిర్మించిన మేరుపర్వతమును గాంచఁ దన కుత్సాహము గలదనియు దాని పటము వ్రాసికొని రండనియు స్వర్ణకారుల కాజ్ఞాపించెను. వారటులె యొనరింప రాజు సత్కరించెను. తనతో విచారింపక రాజు సత్కరించెనని రాజుపైనను తినయూనలేక కట్నము గైకొనిరని స్వర్ణకారులను సాధింప నెంచి అనువుకు తటికొఱకు వేచియుండెను. చోళ రాజు తన కుమారునకు గర్భగునకు రాజ్య మొసంగి యనంతరము స్వర్ణకారులు వ్రాసిన పటమునందలి మేరుశిరఁ జూచి యానందించి, పటమే ఇంత మనోహరముగా నుండ పర్వత మెంత మనోహరముగా నుండునో చూతమని కొందఱు స్వర్ణకారుల వెంటఁగొని బయలు వెడలెను. మధ్య శిలావృష్టి యుద్ధమయ్యెను. దానిలోఁ గాలిడినవారు శిలలగుదురు. స్వర్ణకారులు కాళిని ప్రార్థించి కాళికానుగ్రహంబున స్వర్ణగిరి జూచి కొంతకాలమునకు నిజ రాజధానికి జేరవచ్చుచుండెను కర్పటమఁ దొక దినమున కిరీటము చేయుమని స్వర్ణకారుల కాజ్ఞాపింప వారు రత్నముల జెక్కి మనోహరముగాఁ జేసి రాజసమ్ముఖమునకు దెచ్చిరి. రాజు దానిని మంత్రికిఁ జూపవలయునని అమరునకు వర్తమాన మంపెను. స్వర్ణకారుల నిపుడె వధింపవలయును మంచి యవకాశము చిక్కినదని పోవుచుండ అమరుని తల్లి అమరునితో నిటులనెను. "కుమారా! నీవు నామలింగాను శాసనమను పేర అనూరము రచించి యందు స్వర్ణకారుల దూషించితివి. అందుచే నీనోట పురుగులుబడి దుర్గంధము జనించెను. విశ్వకర్మను బొగడుటచే అదోషము నశించినది. ఇపుడు

విశ్వకర్మ వంశీయుల వంచింపవచ్చునా?" ఇటుల చెప్ప తల్లిమాటలు దిరస్కరించి అమరుడు రాజసభకుంబోయి కర్పరకా! నీవు జన్మముచే వడ్డెరవాడవు. నేను రహస్యముగా నుంచి రాజును జేసితిని. రథకారులు మదించి కిరీటముపై నిజకులచిహ్నములగు గడ్డపారలు బుట్టలు చిత్రించిరి. వానిని వధింపుమన కర్పరకుడు మండిపడి శిశు బాల వృద్ధ సహితముగా దన రాజ్యమున నున్న స్వర్ణకారులం జంపి తండ్రితో వచ్చుచున్న పదునలుగురు స్వర్ణకారులంగూడ జంప నెంచి సూదికొండచెంత వారి నెదిరించెను. మునుల శాపముచే సూదికొండపైనున్న వారికి బాణములు ఆయుధములు తగులవు కర్పటుండేయు నాయుధములలో నొకటియుం దమకుం దగులవయ్యెను. తాము వేయు బాణములచే గర్పటకుని సేన నశించెను అతండు యింటికమరునితోం బారిపోయెను. స్వర్ణకారులు, చోళరాజు గుహలో చిరకాలముండిరి. చోళరాజు కర్పటకుని మట్టుపెట్టి రాజ్య మపహరింపవలయునని తలంప స్వర్ణకారు లొక యుక్తిం బన్నిరి. లోహములతో స్వర్ణకారులు రామాయణ కథకు నగపడు విగ్రహముల నిర్మించి దానిలోం దాము దూరి నాటకము లాడుచు ఫణీంద్రపురికిం బోయి కర్పటుని ముందుంగూడ బ్రదర్శనము గావించిరి. శ్రీరాముని విగ్రహమున చోళరాజు యిమిడియుండి రావణుని జంప బోవునటుల నటించి కర్పటుని ఖండించెను. రాజ్యము చోళరాజు స్వాధీనపఱచికొని స్వర్ణకారులకు వృత్తిస్వాస్థ్యముల నొసంగి గౌరవించెను. అమరుని రాజవీధిలో సిడిస్తంభముపాతి వ్రేలదీసి చిత్రవధ గావించిరి. కనకదుర్గా స్వరూపురాలగు వీరపాపమ్మ యనుగ్రహముచే స్వర్ణకారులు ప్రాముఖ్యత్వాదులు యజ్ఞోపవీతధారణాదులు గావించికొని సుఖముగానుండిరి. అనంతరము కృష్ణదేవరాయల కాలమున గోవరాజు గామప్రధాని స్వర్ణకారులయెడల విద్వేషము వహించి వారల కరణికములను హరించి నియోగుల కొసంగెను. ఈగ్రంథములోనున్న కథాంశమింతియ. రసోచితములగు వర్ణనలతో నీకథాంశమును జమత్కారముగాం గవి పెంచి కుదించి నూటడెబ్బది పద్యములలో నిమిడ్చినాడు.

శైలి తెలియుటకుం బద్యముల నుదాహరించెదము.

ఉ॥ మిత్రుల నందరిం గయిపుడు మేము ధరాధర రాజసద్విలా
సమ్ములం జూడనీక కటనమ్మతి దోడ్కొనివచ్చినం గదా
ముమ్మరమూని కర్పటుండు భూమదోద్ధతిం మీఱులంబురో
సమ్మున ద్రుంచెగాన రభసంబున వానివధించు పెట్లొకో॥

సీ॥ ప్రాకార సౌధాగ్ర పద్మరాగ ప్రభా
పటలోరు చుంబితాంబరతలంబు
సరసపల్లవ పుష్ప సారసత్ఫల మహాదశనీజయుత
సదుద్యానవనము
చంద్రకాంతోపల స్థాపిత సోపాన సంయుక
విమల కాసారచయము
సకలవస్తు వితానసాంద్ర శృంగార మందిర
గణ నివసిత ద్విజకులంబు
తే॥ గీ॥ గంధనిష్యంద దానసంకలిత గంధ
సింధురవిహార మతి విపులేందుపుండరీక బాంధవ.....................
నిత్య సౌభాగ్యకరము ఫణీంద్రపురము॥

(ప్రకృత గ్రంథకర్త కల్పితపురుషుండనియు నేవిశ్వబ్రాహ్మణుండో స్వకులోత్కృష్టత దెలుపుకొనుటకీ పొత్తము వ్రాసినాండనియు గ్రంథ

ప్రశక్తికి తెనాలి రామలింగనికిఁ గర్తృత్వము ఆరోపింపఁబడినదనియుఁ గొందఱు చెప్పుచున్నారు. విషయము చరిత్రమున కందకున్నది. కవిత నిర్దుష్టమైనదిగాదు. లేఖకులు చాల తావుల సొంతకవిత్వము చేర్చినారు. ఈ నవపత్రికా సంస్థానాధీశ్వరు లెన్నఁడో ముద్రించిరట గాని మాకాముద్రిత ప్రతి లభింపలేదు. ముందు ముందీగ్రంథ స్వరూపమునింకను విమర్శింప నెంచితిమి]

విటవిలాపము

ఎ. లక్ష్మయ్యగారు.

ప్రమదాలోల దృగంచలాళి శితపుష్పాస్త్ర ప్రయుక్తాస్త్రన
ర్గమునాఁ దీవ్రనిపాతమై మెయినిఁ జిక్కుం జేసి స్వేచ్ఛావిహా
నముగా లోచనమేచకాంబుజ పుటాంతర్న్యస్త కామాగ్ని ని
ర్గమధూమప్రజ శక్తిఁ జేసె నకటా! కాఠిన్యతే స్త్రీ తిలకా.

స్మరవర! భూరిభోగి ధర ఫాలతలజ్వల నాక్షిదీప్తి దే
హరహిత జీవనమ్ము విరహాత్మనిపీడనఁ జేయు వాహినీ
భరము శుభాంగనావళి కుపాంగ భుజంగ సమాన వేణికా
సరళముఖాధరంబులను జంచల భ్రూతలమందు నుంచితే.

వాతెరబంటనూన మది వాంఛను మూపము కొక్కమారు నీ
వే తెరఁగో యదృశ్యత నవీన లతాంగుల దండఁబోయి రా
రాతిరియుక్ సుధాకర! కరంబు తపింపఁగఁ జేయుచుంటివా
నాతులఁ జూడఁగావలెనె నాతులకానికి మేను నిల్చునే.

అధర సుధారసాకలితమై చనుదెంచెడి ప్రేమభావ లే
కుధరనివాసుఁ గూర్చి నికఁ గోమలపుం గమలంబటంచు వే
ప్రథితగతిన్ వచించు నెదవచ్చు వినంపుఁ బసందుమాట లా
యాధరము జూడకున్న జగదండకరండము లూడ్చిపెట్టవే.

చంచల జేరె నంబరము సామ్యముఁ జెప్ప లతాంతవల్లికల్
మించి వనంబుఁజెందె నిక మొల్లయొకండు గళంబబద్ధమై
వంచె శిరంబు మెత్తగను వారిజనేత్రి శరీరతాపము
న్నెంచ నెవండు నోపును మనీశఘనాశయమే కృశించఁగన్

స్వర్గారోహణము.

యామర్తి సూర్యప్రకాశరావుగారు.

అసలు మనపూర్వీకులొక పెద్ద తప్పు చేశారన్నమాటే. అలా వాళ్లు చేయటంకాక, తమ తదనంతరం వచ్చే సంతతి వారికూడా అలాంటి తప్పును (అంటే కేవలం ద్రోహమనే చెప్పాలిసి వస్తుంది) చేసేటట్లు వీళ్ళు కలుగచేసి వాళ్ళ రోజులు గడుపుకపోయినారు. అంతటి జ్ఞానమూర్తులే అంతటి తప్పు చేసారంటే, అది ఏదో పొరపాటని చెప్పుకోవాలిసి వస్తుంది. లేదా అప్పటి పరిస్థితులు బట్టి అంతకంటె వారేమి చేయదగినది లేదని చెప్పుకుంటే ఉత్తమోత్తమము. అంతేకాని వారిమీద ఆగ్రహపడితే ప్రయోజనము నాకేమీ అవుపడలా ఏమాత్రమున్నా నేనుమటుకు ఊరుకునేవాడినా? అసలే ముక్కుమీద ఉంటుంది కోపం. అందుకనే ఆగ్రహము మానేసి, నిజమైన తత్వవిచారణలో పడ్డాను. దాని కోసం చాలా చాలా ప్రాచీనాధునిక గ్రంథాలు చదువుతున్నా. ఈపరిశ్రమ అంతా అసలు 'అమృతమంటే ఏమిటి, ఎలాంటిది, అని తెలుసుకోటానికి, స్వానుభవం మీదకూడా నా పరిశ్రమ ఆధారపడి ఉండాలిసి వచ్చింది. ప్రపంచకంలో ఆ అనుభవముకంటె మించిన విద్య లేదన్నారు. ముసలివాళ్ళని కదిలించండి - మరి మజాకా చూద్దురుగాని. మీరు లక్షగ్రంథ ప్రమాణాలు చూపించండి—ససేమిరా, వినరు. "అరవైఏండ్ల వృద్ధుడిని, నాకంటె నీకేమి తెలుసు? ఈనాటి చదువులల్లా కాఫీహోటల్సుకు, క్రికెటింగులకే" అని విసుగుకొంటారు. ఈ మధ్యలో మాడరన్ రివ్యూలో (Modern Review) కామాలు చదివాను. రుషియాలో విద్యావిధానాలు అన్నీ కూడ ఒక విద్యాలయంలో స్వానుభవంమీద ఆధారపడి నేర్పుతున్నారట. ఆవిద్యాలయాధిపతి చిన్న మేష్టరీ ఉద్యోగంచేసి పైకివచ్చాడట. విద్యాభ్యాసన విధి విధానాల విషయాలలో ఆయని ఊహలకు ప్రపంచానికి చాలా దూరం. ఉజ్జాయింపుగా ఒక నాలుగురెట్లు దూరం వుంటుంది. పసిఫిక్ మహాసముద్రపు యివతల వడ్డునుంచి అవతలకు యీ మధ్యనే ఆయనను, ఆయన ఉద్యమాన్ని ఠాకూరు మహనీయుడు కూడా అభినందించి వచ్చాడు. "ముక్కుమీద దెబ్బ తగిలితే నెత్తురు కారుతుంది" అనేసంగతి నోటితో చెప్పితే పిల్లల బుర్రకెక్కదనే సందేహంతో వాళ్ళ ముక్కులు బద్దలుచేసే చూపించుతూ వుంటాడుట. అందులో పరమానందాయి ఒకడు లేచి "అందరి ముక్కులూ అలాగే నెత్తురు దెబ్బకే కారుతుందా" అని సందేహం వచ్చి అడిగితే, అందరికూడ దెబ్బలమూలంగా సందేహం నివారించటం అలవాటు ఆయనకు. నాకూ ఆ పద్ధతి చాలాబాగానే వుందనిపించింది. ఎందుకంటే, ఈ వెధవ శబ్దం "అమృతానికి" యిరవైఅర్థాలున్నాయి; కాని కావలిసింది దొరకనే లేదు. అందుకని దాని నిజస్వరూపాన్ని యిదమిద్ధం అని నిర్ణయించటానికి మహా సాధించుతున్నాను స్వానుభవంతో. దాని ఫలితం వేరే కథలో వ్రాస్తాను, లోకోపకారార్థం.

ఈవాఙ్మయోదధిని మధించటానికి, ఒక రోజు సాయంత్రం కాఫీ, ఒక్కమూడు పెద్ద వెండి గిన్నెలు తాగి (ఆగిన్నె మామగారు

క్షీ తాగటానికి నా కోసం ప్రత్యేకంగా తయారుచేయించి యిచ్చారు.) ఒక్క పాతిక వక్కలు గుప్పెడు వక్కపొడి తాంబూలం క్రింద పాత్ర నైవేద్యము చేసుకొని, ఏవో గ్రంధాలు పట్టుకొని, వన్ను పట్టుకుంటూ మేడపైకి వెళ్ళి కిటికీదగ్గరగా కూర్చొని వున్నా ఆలోచించుకుంటూ.

బుగ్గన తాంబూలం నములుతూ మహదానందాక్రాంత చిత్తుండనై, నిమీలితనేత్రుడనైన అమృతానుభవము ఆలోచించుకుంటూ, మధ్య మధ్య పళ్లు కుట్టుకుంటూ వుండే సమయంలో "ఇదిగో చూశారూ!" అంటూ మా ఆవిడ వచ్చింది. "చూశారులే, నీతలకాయి" అని కసురుకున్నా. గిరుక్కున తిరిగి ముఖము చిట్లించుకొని పోయింది. "ఈ మాత్రం అనుభవం కానే వుందీరోజువరకూ" అనుకొని లోలోన సంతోషించుకున్నా. ఆ మాత్రం భయభక్తులు లేకపోతే యీరోజుల్లో ఆడవాండ్లు నెత్తికెక్కి పిలకట్టుకొని నాటకం ఆడించరూ? అసలు ఆడవాండ్లంటేనే భయం. అందులో భార్యఅంటే మరీ భయం. దినమూ యివిలేవు, అవి లేవు అంటూ సతాయించుతుంది. ఒక్కటే పోరు. పుస్తకం పట్టుకుంటే యెప్పుడన్నా ప్రక్కనే చేరుతుంది శక్తి అన్లై. అందుకనే వాళ్ళని చూస్తే అసహ్యము, చీదర కూడాను. అరవై రూపాయిల చీరె అడుగుతుంట ఆ డబ్బు పెట్టితే మొగాండ్లకు ఏడాదికి కావలసిన గుడ్డలు యధావిధిగా వస్తాయి. ఇలాంటి చీరెలు ఇంకా ఎన్ని కోరుంది మనబోటివాండ్ల పనేమైంది? శ్రీరామరామా! ప్రపంచకంలో వీరి నెందుకు సృష్టిచేశాడా అనిపించుతుంది. ఇంతా యెడ్చినా యెవన్నా మహత్కార్యము చేద్దామంటే ప్రతిబంధకమే. తెంచుకపారిపోదామా అంటే అప్రతిష్ఠ. కొందరికి మాత్రం వీరు చాలా ఉపయోగించుతారు. ఎప్పుడూ దావాల్లోను, కోర్టు చుట్టూ తిరిగేవారికి విపద్దశలో ఆస్తి భార్యా పేరట వ్రాసిచ్చేటైనంతమట్టు కవ్వాలుచేసి చవ్వాన ఐ. పి లు (Insolvency Petitions) పెట్టటానికి వీరేశరణ్యం. స్త్రీలు ప్రపంచములో పురుషులను తిప్పించని గడ్డి అంటూ వుంటుందా? ఒకవేళ అలాంటిది వుంటే వారి దృష్టిమాంద్యమే కారణము. పోనిలే వాళ్ళు "అబలలు" అని సహాయకారులుగా వుందామంటే వాళ్ళకు పెద్దమనిషి తరహా అంటూ ఉంటేగా అంతా కుటిలము. ఏ రాత్రో నిద్రపోతూంటే ప్రక్కలో పీకె నొక్కేస్తే? — గోవింద! వాళ్ళతో సాముకో చెల్గాటలే అందుకనే రాత్రిళ్ళు ఒంటరిగా తలుపులన్నీ బిగించుకొని పడుకుంటా. అసలు వస్తుతః జాగ్రత్తైన మనిషిని, మా అమ్మా అదీ వేరే గదిలో పడుకుంటారు. నాదర్శన ప్రాప్తి దానికి పగలు మట్టుకే.

ముఖము చిట్లించుకొని మేడదిగి వెళ్ళి తిరిగి క్రొత్త ప్రపంచకంల్లోకి వెళ్ళిపోయినా.

క్రొద్దిదూరంలో చక్కని సనాయిమేళం వినపడ్డది. మైకంలోనుంచి స్మృతికివచ్చి చూశా. ఆకాశంలోనుంచి ఒక పెద్ద విమానం వచ్చి వ్రాలింది. రెండువైపులా రెండు అలివి తప్పిన రెక్కలు కట్టివున్నాయి. విమానమంతా ఒక మంటపాకారంగా వుంది. అందు రకరకాల ఆసనాలు, అలంకారములు శోభిల్లుతున్నాయి. నిత్యమంగళ తోరణాలు, కుసుమమాల్యాలు, యింకా ఏమేమిటో కట్టి మహా మంగళప్రదముగా కనపించింది. చూచిచూచి, ఆనందమేసి పట్టలేక పెద్దగా నవ్వుకొని "ఏమేవ్, యిటురా

ఒక్కమాటు త్వరగా, భలే సంగతి ” అని పిలిచా. “ఇందాక కసురుకుంటిరే” అన్నది. అనే అనటంతోటే రోషమువచ్చి, అంత భయ భక్తులు లేకుండా, మాట్లాడి నందుకు చంపేశేద్దామనిపించింది. ఇంతలో విమానం వెళ్ళిపోతుందేమో పోట్లాడుతూవుంటే అని అనుకోను “నీకు భలే సంగతి చూపిస్తాగా ఇట్టు—ఊఁ” అన్నా.

“నిజమే, నమ్మాలిసిందే. నేను రానులే. చదువుకోండి” అన్నది పాపం. పాపం అంటే ఒకసంగతి.

ఎన్నివిధాల ప్రమాణాలు చేసినా రానంటే రానన్నది. “నీకు దణ్ణముపెట్టుతా త్వరగారా. వెళ్ళేటట్టుగా వున్నది” అంటూ అతి దీనంగా పిలిచా. సగమల్లుకొనే జడ తానూ ప్రవేశించింది. సంతోషంతో యెదురుగా పోయి చేయి పట్టుకొన్నా. ఎదురుగా పోయేటప్పటికి ముఖమటు త్రిప్పుకుంది “పిచ్చిదానా ముద్దెట్టుకోనులే. భలే సంగతి చూపిస్తారమ్మని లాక్కొనివచ్చి, కుర్చీమీద కూర్చోపెట్టి, ప్రక్కనే మీదికి వంగొని, కాలు కిటికీలో పెట్టి నిలుచొని, వేలితో ఆవిమానం చూపించాను. ఒక చిన్న చక్కని వెన్నెలలాంటి నవ్వుతో “ఏమిటది? చెప్పరూ” అన్నది “చూస్తూ కూర్చో. నే అల్లుతా యిటు తెమ్మని” జడ అల్లుతూ నిలుచున్నా.

౨

మేళాలాగినవి. విమానపు రెక్కలు ముడుచుకున్నవి. క్షణకాల మతి ప్రశాంతముగా వుంది. అందులోనుంచి ఒక దివ్య సుందర విగ్రహము చక్కని రాజఠీవితో నెమ్మదిగా దిగి దాని ద్వారబంధమందున్న సోపానములమీద నిలువబడ్డాడు. నలు దిశలూ తిలకించినాడు. చిరునవ్వు నవ్వుతున్నాడు. సేవకుడొకడు వచ్చి “ఏమిస్వామి! ఆంధ్రదేశమంతా బీదపడిందా యేమిటి? మరొక దేశం వెళ్ళుదామా?” అన్నాడు. “కాదు. కాదు, పుంభావసరస్వతీదీక్షయై నిండుకుండల్లె తొణకటంలేదు. ఆంధ్రకన్య సంపూర్ణ గర్భవతి యైనదన్నట్లుగా వుంది. బహుశా నిష్కాముకులేమో!” అన్నాడు

“అయితే ప్రాతిం చచ్చిందంటారా?” అన్నాడు.

“ఛా వెధవా! పిచ్చి అర్థాలు తీయకు” అంటూ కాంచన విపంచిక ఒకటి దీసుకొని నెమ్మదిగా, మృదువుగా, మహదానందముగా పలికించటం మొదలెట్టినాడు “అదెవరికి వినపడుతుంద” న్నాడు సేవకుడు. “అలా వినుపించుకొనగలవారే వస్తారు” అన్నాడు. “ఇంకాకటి బొజాలకే చలనం లేదుకాని, దీనికా? పోదాం రండి” అంటాడు సేవకుడు.

“నీకు తెలియదువుండు” అని మళ్ళీ వీణెను పలికించుతున్నాడు.

“అదేమిటీ- ఆయన కండ్లార్పడేం” అన్నది యిక్కడ.

“వాళ్ళు అనిమిషులు” అన్నా.

“అంటే చేపలన్నమాట” అని నవ్వుతూ, వెంటనే చాలా చక్కగా ముద్దొస్తున్నాడన్నది మెల్లగా.

నాకు వళ్ళుకంపరమెత్తిపోయింది. మాట్లాడలేకపోయాను. నాయెదుటనే మరొకడ్ని స్తుతి చేస్తుంటే! అందుకనే తురకలకు గోషాపద్ధతి పెట్టింది. లేకపోతే వీళ్ళని పట్టటానికిశక్యమేం? వీళ్ళకు వంటయిల్లు వ్రాసిందిందుకనే అనిపిం

చింది. లేకపోతే పాపంగదా, ఎక్కడికీ తీసుకొనే వెళ్లను. ఇంటిదగ్గరకు వచ్చిందే చూపించకపోవటమెందుకని చూపించటానికి పిలుస్తే, ఇంత ఆగడమా అని అనిపించింది. "అయితే యేమంటావు? నీకర్మంకొద్దీ దొరికాను" అన్నా విసుకుతో, జాలితో, నయనాలలో నీరు తొణుకుతూ.

"చాల్లెండి. ఎవరన్నా వినేను. ఛ లేఅర్థాలు తీస్తారే" అన్నది వెనక్కు తిరిగి ఒకవిధమైన చూపుతో. లోపల జలిగాను. అలా అను పడితే అలుసైపోతానని "నా నుదటకేనా అలా మాట్లాడటం" అని శాస్త్ర కఠినంగానే మాట్లాడినా. లోపల భయమే, కథ అడ్డంగా తిరుగుతుందేమోనని.

"అలా అనట కూడా తప్పేనా? ఎన్నిసార్లు మనమేదైనా బాగుంటే బాగుందనుకోటంలే? ఇంతలోనే ఉలుకుపడిపోదడి గాచుకున్నానా? ఇవన్నీ చాలవా నా" అన్నది అశ్రుపూరిత నేత్రాలతో బుగ్గనవున్న మచ్చలు చూపిస్తూ. నిజానికి గుండె లోలోపల కరిగిపోయింది నాకు. జడ వదిలేసి ఒక్కసారి గట్టిగా కౌగలించుకొని ముద్దెట్టుకుందా మనుకున్నా. కాని పెద్దగా అరుస్తుందేమో, అరిస్తే మాఅమ్మ వచ్చి "ఏమిట్రా అది. వెధవా, అసరి సంధ్యవేళట్రా" అని కూకలేస్తుందేమోనని భయంతో వూరుకున్నా. ఆనంద మణచుకొని, ఆడదానికి అలుసవుతానని పైకి కోటరితనానికి "సమయస్ఫూర్తి మాటలకు మీరాజాతే పుట్టిల్లు. ఇందులో వున్నవి తెలిసు తేటలు. చాకలి పద్దు వ్రాయమంటే అన్నీ తప్పులే. అరుగో యెంతమంది చూడటానికి వెళ్లుతున్నారో చూడూ" అన్నా. అది పూలు అల్లింతం, నేను జడలో పెట్టి అల్లటం. మా అమ్మ అల్లుతూవుంటే నాలుగైదుసార్లు చూడటంచేత నేర్చుకోటం తటస్థించింది.

* * *

వివిధ వస్త్రాలంకృతులై, కళ్యాణ కళాశోభితులై, దరహాసాంకిత విస్ఫారితవదనులై కొంతమంది, దారిద్ర్యపీడితులై చింపిరి గుడ్డలతో కేశ సంస్కారముకూడా లేకుండా కొందరు స్త్రీ పురుషులు, పురుష స్త్రీలు కొందరు యావిధంగా తదితరులెందరో వస్తున్నారు. ఇంతలో వీరి అందరికన్నా పైగా చిన్నరథంలో యిద్దరెక్కి బురుజిన ఝుంకారంతో అందరికంటె ముందర వచ్చారు.

వీరిద్దరికి కొప్పు గుజ్జుట్లు, చక్కని శుభ్రమయిన పట్టు ధరించి, బిళ్ళ వస్త్రాన్ని చంక క్రిందగా త్రిప్పి భుజాన వేసుకొని గంభీరవదనములతో రథోపవిష్టులై ఉన్నారు. కీరు కవితా విపంచికకు ఒకరు తంత్రులైతే రెండోవారు నాదంవలె వకరిలో వకరైక్యమైనారు. అన్నట్లుగా అద్వైత సిద్ధాంత చిహ్నంగా ఉంటారు. వారిద్దరూ ఏకగ్రీవంగా సర్వాభిన్నంగూడా లేకుండా విరహాగ్నితప్తులై పాడుకొంటూ కూర్చున్నారు. మధ్య మధ్య రథసారథిని సంబోధించి "తమ్ముడా, వేవేగ దోలగదమ్మా" అంటూన్నారు. ఏదో అన్వేషణార్థమో లేక ఎవరి ఏకాంత సేవకో బయలుదేరినట్లు గావుంది. మధ్య మధ్య, యే చెలికత్తె లగుపడుచున్నారో ఏమో "కనకాంగి నా నాథు గన్నావటమ్మ" అంటూ యీ మాటలిన్నావటమ్మా అంటూ నాథుని విషయమయి ముచ్చట్లాడుకుంటూ ఆయన జాడలు వారిని వారిని అడుగుతూ పోతున్నారు. కటిక్కున యీ విమానము కాంచంగానే తక్షణమే దిగి, మొక్కుతున్నారు

అక్కడున్న వైణికుడు "ఎవరండో! అక్కడ ఆగండి దయచేసి" అన్నాడు. ఈ కవిద్వయము ఆయన్ని చూచి స్త్రీ ఐనదీ పురుషుడైనదీ గుర్తించలేక వకరి ముఖా లొకరు చూచుకొని చివరకంములో జ్యేష్ఠుడు "కనకాంగి నానాథుగన్నావటమ్మా" అంటూ దీనంగా అడిగాడు. "నీకు మతీ గతీ యేమన్నా పోయిందా ఏమిటి కండ్లేమన్నా పోయినవా? ఎవరయినదీ కనబడటంలా?" అన్నాడు వైణికుడు. జ్యేష్ఠ కవి బిత్తరపోయినాడు రెండవ అతను కొంచము ధైర్యంగా "చాలులే నీవు మాకు చెప్ప రావట మేమిటి? ఆమాత్రము తెలియక కాదు. ఉత్తమ నాయికలు పరపురుషునితో సంభాషించరు ఇప్పటికైనా తెలిసిందా?" అన్నాడు. అప్పుడు జ్యేష్ఠకవి వెంటనే పురుషుడని వైణికుని సంగతి తెలుసుకొనగానే మెడలో వున్న పూలదండ తీసి కొని, పూలు తెంపి క్రింద పడవేసి దానిని సంబోధించుతూ ఆయనకు జవాబిచ్చారిద్దరూ అప్పుడు వైణికుడు "మీ నాథుడెలాంటివాడు?" అన్నాడు "మామనస్సులో వున్నాడు. కాని వర్ణించలేను. మేము చూడనటువంటిది చూడలేటువంటిది ఈ అనంత విశ్వంలో కూడా లేదు. కాని అదివరకటి మాదృష్టివిమానంవ్యాపించింది చూడలేక పోలేము వర్ణించలేము. చేతకాలేదు" అన్నారిద్దరూకలసి "నా అంతచక్కగా ఉంటాడా? నే నేమో చూడండి సరిగా" అన్నాడు వైణికుడు. "మాకోటి స్త్రీలతో, అందులో అభిసారికలతో యెకచక్కాలేమిటి? సరిగా మాట్లాడితే మాట్లాడు. లేక పోతే ఊరుకో" అన్నారు. "మీ రాజ్యంలో స్వతసిద్ధంగా గడ్డాలు మీసాలు వుండి, దరిమిలా తీసేయించుకుంటారా యేమిటి ఆడవాళ్ళంతా?' అన్నాడు వైణికుడు.

ఈ మాట వినేటప్పటికి మా ఆవిడ పక్కున చిలకల్లే నవ్వింది. నాకు వళ్ళంతా వసంతంల్లో వృక్షాలు చిగిరించినట్లు, ఒక్కసారిగా పులకరించింది. అర్థంలేని నవ్వుతో "యెందుకే నవ్వుతున్నావు?" అని అడిగాను. "ఆవైణికుడు భలే యేడిపించుతే వాళ్ళిద్దరిని! లేకపోతే ఏమిటని! నాథుడట, పురుషులకు భర్తలేమిటి? చాలా వింతగా వుంటే" అన్నది. నాకా వాళ్ళంగా స్వకులానికే ముత్తిహాడువొచ్చినదనే రోషంతో అందులో ఆడది మమ్మలిని చూచి నవ్విందనే రోషము చేతనూ, "సంతోషించాములే తెలివికి అంతా విని నవ్వకపోయినావు, ఆవెకిలి నవ్వు నవ్వేదేమిటో వకసారే" అని కాస్త గట్టిగానే మాడ్చేశా. చిన్నవుచ్చుకుంది. ,,వీను వమిటో మాట్లాడుకుటున్నారు."

"అసలు నీకీపని యెవరిచ్చారు? నీవు వచ్చి మమ్మలిని పరీక్ష చేయవచ్చా వేమిటి. ఆస్థాన కవులము. సకల విద్యాపారంగతుడైన మా రేడే వక్క వల్లెత్తుమాటగాని, వక్క విద్యా పరీక్షగాని చేయడు. నీ వడగవచ్చావే ఇవ్వాలిటికి? అసలు నీవు చదువుకున్న దేముటో చెప్పవలసుండు" అన్నారు. కవులిద్దరూ యేక గ్రీవంగా వీరివరో అనాథుల్లల్లే వున్నారు అనుకొని, "సరేలెండి దయచేసి లోపల ఆమొర్రి ముఖముల్లు వేసి కట్టిన కుర్చీలో కూర్చోండి. దాని మీదనే వున్న లలితసుకూల వస్త్రాలు ధరించి మెడలో పూలదండ వేసుకోండి." అని వైణికుడు చోటిచ్చాడు. "అయితే యింతకూ కనకాంగి, నానాథుగన్నావటే" అని పునశ్చరణ చేశారిద్దరూ. "నాథుడంటూ తిరిగి అలా

మాట్లాడుతారేమిటి ?" అవస్నీ ధరించి కూర్చోండి అంటూ వుంటే అన్నాడు వైణికుడు.

"విరహిణీ కాంతక వేల ? మే మొల్లము" అన్నారు.

"విరహిణీ కాంతలేమిటి ? లింగపరిణామ మాపాదించినదా యేమి ? వ్యాకరణంలోనే మూడు లింగాలైతే మీకోసం నాలుగోదెక్కడ తెచ్చుకుంటాం ?" అన్నాడు వైణికుడు.

"మీ అనిమిషుల కజ్ఞాన మధికమల్లే ఉందే! ఇది హృదయపరిణామమోయి నాగన్న" అని స్వల్పంలో తేలవుచ్చారు. వెంటనే వైణికుడు స్వయంగా లోపలికి తీసుకుపోయి వాని నలంకరించి, పూలతో పూజచేసి, దివ్యఫలాలు తాను కిచ్చి వెళ్లిపోయినాడు. వారిద్దరూ ఆఫలాలను కొంచెముకొరికి అక్కడ పెట్టుకొని వృద్ధశబరులల్లె శ్రీరామునాగమనార్థము కాచుకొని కూర్చున్నారు. ఆదివ్యపురుషులను చూసేటప్పటికి నాహృదయంల్లో వారియెడ భక్తి, ప్రేమ ఆనందము పుట్టి కండ్లలో నీరు గిర్రున తిరిగింది !!

* * *

మళ్లీ వైణికుడు ద్వారబంధంలో వాయించుతున్నాడు. ఈపాటికి చాలా మంది చేరుకున్నారు వయస్సులో గొప్పవాళ్లు, బుద్ధిలో గొప్పవారు దుడుకుతనంతో గలిసిన గొప్పవారు సామ్యంతోకూడిన గొప్పవారు, భిన్నగుణులతో జనాకీర్ణతమైనది ఆప్రదేశమంతా. అందులో నుంచి ఒక పచ్చటిమనిషి, బక్కపలచనిమనిషి, ఒక తమాషామనిషి, కొండపల్లిపూజల కర్ర ఒకటి చేతులోపట్టుకొని జనంలో వంగి వంగి తప్పించుకొని ముందుకివచ్చాడు. నడుము వరకూ నెత్తిమీదుగా ఎఱ్ఱటిశాలువ కప్పుకొని బౌద్ధభిక్షుకునివలెవచ్చి నిలువబడ్డాడు. అంతట వైణికుడు పూర్వ పరిచయమున్న వానివలె "ఏమండో! ఏమిటిసంగతులు ? మీ వెనకటి శాస్త్రిగులు మీరూ చాలా మారిపోయినారే". అని పలుకరించాడు. "అవునండి. మాఅమ్మగారి మొన్న ఏకాదశినాడు కాలంచేసింది, ఆపైన తిరుపతిపోయి సేవించుకొని ఆయన సాన్నిధ్యంల్లో ఈపరిణామాన్ని సిద్ధించుకున్నా. ఈకర్ర కూడా అక్కడిదే కావాలంటే ఈకర్రతీసుకోండి. ఈ విమానం మనదేనా ? ఎక్కడి?-(ఎక్కపోతూ ఎక్కడికిపోతుంది? " అన్నాడు "సరే, కొంచమాగండి. ఇప్పుడేమి చేస్తున్నారు ? ప్లీడర్లైనారటగా?" అన్నాడా వైణికుడు "ఏమైతే? అన్నాడు" "నారికసలు ప్రపంచకంల్లోనే చోటులేదు. ఇక్కడంతకంటేలేదు." అని వైణికుడుత్తర మిచ్చాడు. "లోక వ్యవహారార్థము అయినా. అంతే. నా సంగతెలా ఉందనుకున్నారూ! వట్టి శ్రీరామనుడైన యర్భకుడైనా' అని జాలికలిగేటట్టుగా మాట్లాడాడు.

"ఇక్కడ శ్రీరాలు గీరాలు ఏమీ దొరకవేమరి" అన్నాడా వైణికుడు. పోనీయులే అన్నాడు "ఇంకా చిక్కుతారేమో? "అన్నాడు వైణికుడు. "ఏమిచేయాలిమరి?" అన్నాడు కవి. "దేనికి చిక్కిపోతున్నట్లు శుభ్రంగా షడ్రసోపేతంగా యింటిదగ్గర భోజనము చేయక" అన్నాడు వైణికుడు. కవి మాట్లాడక కొంతసేపటికి "యెందుకో కారణము తెలియదు." అని అన్నాడు మెల్లగా వైణికుడు "ఎంత నిష్కాముకులండీ"అని అభిప్రాయంగా అన్నాడు.

మా ఆవిడ పక్కున నవ్వి "వట్టిపైడాబు నసేనా ?" అన్నది. ఏమిటన్నా. "నిష్కాముకుడటగా" అన్నది. సికేమర్థమైనదన్నా. నిష్కాముకులంటే ఆడవాళ్లని చూస్తే కసరుకొనే

వాళ్లన్న మాటన్నది. నీ అర్థమూ నీవూ నీతల కాయల్లె వుందన్నా. "ఆం తేమరి మీరు చెప్పేదే రైటు. యేం? కాదు? — మొన్న పురాణం చెప్పే శాస్త్రిగారు కూడ ఇట్లాగే చెప్పితేనూ — చూడండి." అని గొణుక్కొంటూ పూలందించింది ఆయన ఎంత పిచ్చి అర్థము చెప్పినా స్వకులము కాబట్టి మళ్ళీ యేమీ మాట్లాడకుండా జడ అల్లుతున్నా. అక్కడ ఆకవి తానే స్వయంగా దోవచేసుకొని (వాచయముండటం చేత) పోయి ఒకానొక ఆసనంలో కూర్చొని అందులో వింతలు చూస్తున్నాడు

◆ ◆ ◆

ఆ గుంపులో ఒకాయన సిగిరెట్టు త్రాగుతూ ఊరక యెగాదిగా అలివితప్పిన గుడ్లేసుకొని చూస్తున్నాడు. నల్లకోటు తొడుగుకొని నల్లని సాహెబ్బుల టోపీ పెట్టుకొని నిలువబడ్డాడు. ఆయన శరీరమానం అదీ చూస్తే ఏహాక హిండెన్ బర్గో అన్నట్లుగా భయంకరంగా ఉన్నాడు ఆయన కండ్లంతలావుగా ఉండటంల్లో వృథా ఆగ్రహము నైసర్గికముగా అగుపడుతుంది. కాస్త దూరదృష్టిగలవారు ఆయన్ని చూచారంటే వెంబడే దిష్టికడ్లనుకొక తప్పదన్నమాటే. అలాంటి నల్లటి భీకర స్వరూపం వైణికుని కంట బడగానే విమానమెక్కడ దగ్ధమైపోతుందో అని వెంటనే నవ్వుతూ పరిచయం కలిగినవాడల్లే పలకరించాడు. "ఏమండో! ఏమిటి సంగతులు లోకభయం గాదు!" అంటూ "అవును లేండి కాస్త వళ్లు దగ్గిర పెట్టుకొని మాట్లాడండి" అని ఆయన అన్నాడు. "ఏబ్బే, మిమ్మల్ని ఆగ్రహపరచాలని కాదు. మీరేమి చేస్తున్నారో అని మీ యోగక్షేమాలు తెలుసుకొని సంతోషించటానికే పలుకరించినాది. క్షమించండి మీ సర్వే తోట ఎలా వున్నాయి?" అన్నాడు వైణికుడు. "బొత్తిగా పండటమే లేదు" అన్నాడు. "రేపట్ని ఊపరత్నే రాత్రిలలోనా వేసేది? దారిద్ర్యమేమో?—" అన్నాడు వైణికుడు "ఏమి చేయమంటారని ఆయన అన్నాడు. వైణికుడు "శుభ్రంగా దారిద్ర్యముతో తగాదా లేమి లేకుండా కాపురం చేస్తూ, ధర్మసంస్థాపనాలంటూ తలపెట్టి కూలీలు చేయించక కాలం గడుపుకోండి పోండి" అన్నాడు. విమానంలోకి రమ్మనడేమిగా అని బిక్కమొఖం వేసుకొని, సిగరెట్టు చివరదమ్ము పీల్చి, విసరిపారేసి, కొనకొనలతో అక్కడనుంచి వెళ్ళిపోయినాడు. "బ్రతికిపోయినాము రా దేవుడా అనే భావం ముఖంలో కనుబరచి వైణికుడు నవ్వుకుంటున్నాడు.

* * *

"ఆయనెవరండీ, చంకన పిల్లా ఆయనా? అన్నది మాలతి. మీజాతికి అధిక ప్రసంగ మొక వెధవ గుణం. చూస్తూ కూర్చోరాదూ. తెలుస్తుంది. ఆతడవ అటూ యిటూ తల త్రిప్పావంటే జడ అంతా ఊడదీసి, తల అంతా రేప పోతా"నన్నా. "లేమలేండి" అని పొట్టి మల్లె కూర్చున్నది. నాకు నిజంగా ముద్దొచ్చింది. కాని ఏమిచేసేది. ఎటూ కాని వేళ. పైగా అరుస్తే? —?

చంకన పిల్ల. (ఆడపిల్ల), ఆయన, ఆవిమానం దగ్గర కారట్లాడుతున్నాడు. మనిషి అయిదడుగులం బావుంబాతికె. అంతే, క్రాపింగులో ఆధునికపు క్రాపింగు. — అంతే క్రాపింగు కాదు, గిరజాలు కాదు. అటు బెంగాలి క్రాపింగూ కాదు. ఇటు మా హైదరబాదు

మంగలి చేసే స్వదేశిదీ కాదు. 'దాని కదియె సాటియగును ధరణిలోన' ఆయన కంటి కద్దాలున్నాయి అజోడులో, వింత లోకదానిని మించింది మరొకటున్నది. అద్దాలు అరంగుళం మందాన ఉంటాయి. అక్కడికి మసక మసకేసి పోతుంటాయి కండ్లు. ఈ అంగుళపు మందంగల అద్దాలు. ముప్పాతిక అంగుళపు చట్రంలో ఇమిడ్చారు. ఇదంతా ముత్తంమీద అర్ధశేరు నవటాకు బరువైంది. ఇంత బరువు మోసి, మళ్ళీ జారిపోకుండా చేయటానికి, వ్రిక్కలు స్పెషలుగా తయారు చేశారుట. అందుకనే అవి బండి ఉడిగలలాగా ఉన్నాయి నాయకంగా. ఇంత బరువు అస్తమానం మోయటం అంటే మాటలా? అందుకని ముక్కుపోయి కన్నుతో కీచులాడుతుంది "నీవు కానేపెందుకు మోయ కూడ దీబరువు? అస్తమానం నేనేనా?" అంటూ, దానికి కండ్లు సౌమ్యంగా "నాకూ జాలేస్తూనే ఉంది. అయితే ఏంచేసేది? అద్దాలడ్డమున్నాయి కాని లేకపోతేనా—" అంటూ చెప్పింది.

"అవును పాపం. పైబడాయి కేమిలే. అద్దాలు ఊడదీసేయకూడదేం?" అంటూ గొణుగుకుంటూ ఉంటాయిట.

ఈ దృశమైనటువంటి సులోచనాలు ధరించి నాయన స్వరూపం నిర్ణయించాలంటే వర్ణము (రంగు-Colour) చెప్పేస్తే సరిపోతూంది. ఆయన కొంచం బాగానే నల్లగావుంటాడు. నలుపంటే కారునలుపని చెప్పుకోవాలసి వచ్చి రానట్లుగా వుంటాడు. దీనినిబట్టే నిర్ణయించుకో వచ్చు ఆయన స్వరూపాన్ని.

ఈ యన్ని చూస్తే అందరికీ భయమే. ఆడవాళ్ళు చూస్తే హడలిపోతారు. పిల్లలు చూస్తే కెవ్వున కేకవేస్తారు. పెద్దవాళ్ళుచూస్తే వరుపులు కట్టే నాపెంబ్బనుకుంటారు. నాకు మట్టుకు ముత్తముమీద (వెరశి) బాగానే వుండే వాళ్ళలో లెక్క. "నలు పునరుకులో నాణ్యము లేదా?" నల్లనివాడని నవ్వగనేలా? అందుచేత నాకు మహాభిమానం — ఇలాంటాయన అక్కడ తారట్లాడుతున్నాడు. వైణికుడు పలకరించాడు. "యేమండో కాంతంపతి గారు?" అంటూ "నాపేరు కాంతంపతికాదూ, లక్ష్మీపతికాదు. యేమిటా వెక్కిరింపుమాటలు" అన్నాడు. "కాదండీ, కాంతం భర్తగారుకాద టండీ" అన్నాడు వైణికుడు "యింటిదాని పేరెందుకూ? నాకేమి పేరు లేదా ఏమిటి" అన్నాడు. "అదికాదండీ మీకంటె మీకాంతం ఆపిడకథలు ప్రపంచకానికి బాగా తెలుసు. అందుచేత పిలిచా" నన్నాడు వైణికుడు. ఆపాట కొంచం చప్పపడ్డాడు. ఆయన కాంతాన్ని కాంగాపొగడుతున్నాడని. ఆయన మెత్తపడ్డాడు కదా అని "కాంతం సరీగ్గా సంసారిపక్షంగా కాపరంచేస్తుందా, లేక మొండని నిప్పాపెట్టెలు, నీళ్ళకిరసనాలు తీసుకరావటానికి బజారుకి బయలుదేరుతుందా?" అన్నాడు వైణికుడు. నవ్వాడు. దానిలో ఎన్నో అర్థాలున్నాయి. వైణికుడు "ఎక్కడారా?" అన్నాడు ఎక్కడికి పోతుందన్నాడు కవి. "స్వర్గానికి" అన్నాడు వైణికుడు "అబ్బో—స్వర్గానికే?" అంటూ కవి మెట్లెక్కుతున్నాడు. అవకాశం దొరికినప్పుడు కాదంటే మళ్ళీ దొరకదని "అవునులే-ఆగండి- మీకాంతంతో చెప్పేది?" అన్నాడు వైణికుడు. "చెప్పితే భయమా?" అంటూ మెల్లగా మెట్లు దిగుతూన్నాడు. కొంచం ఉండండి "పిల్లని ఇంట్లోదిగడ్చి వస్తా" నన్నాడు కవి.

"సరేలెండి, త్వరగారండి" అన్నాడు వైణికుడు. త్వరత్వరగా కవి నడచి "నాన్నెన్ను కాంతంకంటే స్వర్గమేమిట" నుకొని "ఏమయ్యో నేను రానులేవో—" అన్నాడు వైణికుణ్ణిపిలిచి. ఇంటికి మహావడిగా నడచిపోయాడు. తరువాత వైణికుడు ప్రత్యేకంగా వాళ్ళయింటిదగ్గ రాపి ఆయన్ని, కాంతాన్ని, పిల్లను యెక్కించుకొని పోయాడు.

* * *

పాతికేళ్ళ మనిషి, చామనచాయ మనిషి, చక్కని మనిషి, అవివాహితుడు, ప్రేయసీ ప్రేమ లేకపోవుటచేత ఖిన్నతస్వాంతుడైనవాడు కండ్లు మూసుకోంగానే కల్గిన కృష్ణపక్షంలో, పక్కన ఉండే వాళ్లను విదిలించుకుంటూ, భోరు భోరున వెక్కి వెక్కి ఏడుస్తూ, కంటక కిరీట ధారియై, విమానంపక్కగా పోతున్నాడు గొణుగుకుంటూ. "ఏమిరా ఇంతచక్కని విమానముంటే యిక్కడ, యివేగా పట్టకుండా అయోమయంగా పోతున్నా డనుకొని, వైణికుడు "ఏమండోయి - ఎవరు మీరు" అన్నాడు ఆయన "ఎవ్వరని యెంతువో నన్ను ఏను... ...." అంటూ దీనంగా, ఆగ్రహంగా, చీదరపడుతూ మొదలు పెట్టాడు. "అవును లెండి—కొంచమాపి అడిగేదానికి జవాబు చెప్పండి—ఏమిటి గొణుక్కుంటున్నారు. ఏడుస్తూ?" అన్నాడు వైణికుడు. ఆయన "నీవు నన్ను మనసారగా నేడ్వనీరు. వీళ్ళకెందుకూ" అంటూ తిరిగీ ఏడుపు మొదలు పెట్టాడు "ఒక విషాద గీతిక" అంటూ. "చాలించి లోపలికిరండి. ఇక్కడ ఎవ్వరూ అడ్డమువచ్చేవారు లేరు. ఇష్టం వచ్చినంతసేపు తీరికగా, హాయిగా, మనసారగా, కాళ్ళు బారచాపుకొని ఏడువ్వండి" అంటూ వైణికుడు, ఆయన మెళ్లో యింకో రకపు హారంలాంటిది వేసి ఒకచోట కూర్చో పెట్టాడు.

* * *

త్వమసి మమ భూషణం
త్వమసి మమ జీవనం
త్వమసి మమ భవజలధి రత్నం
భవతు భవతీహ మయి
సతత మనురోధినీ
తత్ర మమ హృదయ మతియత్నమ్
ప్రియే చారుశీలే, ప్రియేచారుశీలే—

అంటూ

"నబః భరీతి కబరీభరే స్రజో
న చరీకరీతి మృగనాభి చిత్రకమ్
విజరీహరీతి నపురేవ మత్సరో
వివరీవరీతి నచ, విప్రియం ప్రియా!

అంటూ ధ్యానం చేస్తూ ప్రక్కన వున్నాయనను అడిగితే అర్థంకాక మాట్లాడలా. వీళ్ళతో ఏమిటనుకొని తిరిగి దేవీ స్తుతిలో పడ్డాడు.

"చక్షుర్గ్రాహ్యము పైతుమానిని ముఖం నంద కృదయ శ్రోత్రయోః। పీయూషస్రుతి సౌఖ్యమస్తు మధురాం వాచం ప్రియేవ్యాహర। తావః శామ్యతుమే ప్రసాద శిశిరాం దృష్టిం శనైః పాతయ త్వక్త్వాదీర్ఘ మభూతపూర్వ మచిరాద్రోషం సఖి దోషజమ్॥

అంటూ ఒకాయన వస్తున్నాడు. బెంగాలీ క్రాపింగు. బిళ్ళగోచీ పెట్టి, పింజ తీర్చి ధోవతి, సిల్కు లాల్చి నీలమూ ఆకుపచ్చన కలసి, పూలతో శోభిల్లుతూండే శాలువ కప్పుకొని, తిలకరే ఖోదంచితంబైన వదనంతో దేవీధ్యానం చేస్తూ, శ్లోకాలు చదువుకుంటూ వచ్చాడు.

వైణికుడు "ఎవరండమ్మా మీరు? అన్నాడు క్రోధంగా చూసి మందస్మితంచేస్తూ భుజంమీద చేయివేస్తూ "ఎక్క వచ్చునా?" అన్నాడు కవి తాను పురుషుడని చెప్పకపోవటంచేతనో,మౌనం అర్ధాంగీకారమగుటచేతనో స్త్రీగానే భావించుకొని "ఏదేవి కొరకు మీకీపరితాపము?అన్నాడు.

"అనిశము మెలంగు నేమనోహరమూర్తి, స్వచ్ఛమానమక భావనా సౌధమందు, వెలసెను కవిత్వ మేదేని వీక్షణమున అట్టి హృదయేశ్వరి కొరకు" అన్నాడు కవి. వైణికుడు విభ్రాంతుడై పోయి, మీ లోకమంతా ఇలా అపభ్రంశాన పడిపోయిందే. ఇట్లాగే ఇందాక ఇద్దరు నాయికా న్వేషులై వచ్చారు. ఇప్పుడేమో హృదయేశ్వరీ అంటూ వచ్చారు. చిత్రంగానే ఉంది సమగుణాలు ఆకర్షించుకోటం" అన్నాడు. కవికి చివరమాట వినపడలేదు కాబోలు "మరేమిటనుకున్నావు ఆమెకొరకు ఎంతశ్రమ పడ్డాననుకున్నావు? వేళల్లాట సహవృత్తితోడ పవ్వళించితిని పాషాణఫలకమందు ఏది కనుగొన్న నాకిపుడు ఏద్భవచ్చు. అఖిల వస్తువుల యందసహ్యంబు పుట్టె. వేమరు జనించుచుండును విసువు నాకు నాస్పైంకూడ; కష్టసుఖమ్ములను విభాగమ్ములేక నిర్గుణమ్ముగ నద్వైతనియతినుంటి. ఇంకా..." వైణికుని కండ్లలో నీరు గ్రమ్మి" పాపం! అయితే హృదయేశ్వరిని వదలి వస్తారా?" అన్నాడు. "ఏమిచేయమంటారు? ప్రాణములు నింక భరింపజాల; శరణమగు నాకు కేవల మరణమిక—" అన్నాడు కవి దీనంగా. వైణికుని హృదయం కరిగి, ఏటుబుకట్టి, కిన్నరసాస సడివ్రివాహంలాగు నై పోయి "ఎక్కండి" అంటూ "అయితే మీ హృదయేశ్వరి నామధేయ మేమిటమ్మా" అన్నాడు. "అమ్మను కాదోయి వెఱ్ఱివాన్నా. అయ్యనే. ఆమెకు పేరు లేదు. సాక్షాత్ నిర్గుణ పరబ్రహ్మ స్వరూపిణి – శ్రీదేవి అంతే" అన్నాడు. మళ్ళీ మాట్లాడకుండా తీసుకపోయి ఉదారంగు ముఖమల్లువేసి కుట్టిన పరుపుల కుర్చీలో కూర్చోపెట్టి, మెళ్లో వాడినా వాసనపోని పొగడపూలదండ వేసి నమస్కరించి వెళ్ళిపోయినాడు. ఆయన తిరిగి శ్లోకాలు చదువుకుంటున్నాడు. ఆయన్ని చూసేటప్పటికి నమస్కారబుద్ధి పొడమె. మా ఆమెనవ్వి, మా పెళ్లిదినాలలో మేజువాణీ సమయాలు జ్ఞాపకం వచ్చిందని చెప్పింది.

3

ఇలాంటి కవులు ఎందరో వచ్చారు. అందరినీ ఎక్కించుకొని, విమానపు రెక్కలు విప్పాడు. ఇంతలో కే కొందరు జట్టుగా కలసి వచ్చి నమస్కరించి "మమ్మలినికూడా ఎక్కించుకోండి" అన్నారు. లాంగు కోట్లు ధరించి, తలపాగాలు పెట్టుకున్నారు. వారందరూ ఏకగ్రీవంగా "మేము న్యాయవాదులము. ప్రజలకు చాల మేలు చేస్తూ ఉంటాం. కాబట్టి ఇందుమూలంగా మమ్మల్నికూడా ఎక్కించుకపొమ్మని మనవి చేసుకోటమైనది" అన్నారు. అప్పుడు వైణికుడు విమానాన్ని లేపుతూ "మీకిందులో చోటు లేదు, తిరిగి మృత్యురథము వస్తుంది, అందులో చేరండంటూ" మెల్లగా హంసగ్లే లేచిపోయినాడు.

"నేనుకూడా వస్తానని చెప్పబోతుంటేమా ఆమెడ కండ్ల నీళ్ళుకార్చింది. వెళ్ళనులే అని జడపూర్తిచేశా.అప్పుడు వళ్లోమిగిలినపూలుతీసిపళ్ళెంలో పోసి, నిలిచోని, నవ్వుతూ, జడతప్పుడు కొంటూ పూలు చూసుకొన్నది–పెద్దగనవ్వి, గంతేసి కళ్ళల్లో నీళ్లుతిరుగుతూ,"పూలేవి"? అన్నది.

విరహాంజలి.

కె. అన్నమరాజశర్మగారు.

కలవలె చిత్తమోహనము ♦ గాఁ బులకించెడి లేఁతనవ్వు వె
న్నెల వదనేందు బింబమున ♦ నివ్వటిలన్ బొడకట్టెడేల నా
తలఁపున మాటిమాటికి? సు ♦ ధామధురోక్తుల నిన్నుఁగూర్చి ని
చ్చలు పఠియింతు సుందరి! వి ♦ షాదరసార్ద్రములైన గీతముల్ ॥

చెలియా! స్నేహలతా నిబద్ధ ♦ వగు నిన్ జింతించి, చింతించి, యూ
ర్పులమాలల్ ధరియించినాడ, శ్రుతులన్ ♦ శోకంబె ఘోషించెడిన్,
కలలంగూడ మనోజ్ఞమైన భవదా ♦ కారంబె కాన్పించి న
న్నలయించున్ హృదయప్రశాంతికయి స ♦ న్న్యాసంబె శ్రేయంబిఁకన్ ॥

లలితశిరీష కోమల విలాసము లం ♦ బురణించు కాంత, నా
వలపుల పూలగుత్తి, మధు ♦ పచ్ఛదనీలవికీర్ణకేశ, చం
చల నలినాయతాక్షి, విల ♦ సన్మృదుభాషిణి! రేబవళ్ళు నిన్
దలఁచుచు నెన్నినాళ్లు నిశి ♦ త వ్యథలన్ ధరియింతు ప్రాణముల్ ॥

అమ్ముల గుచ్చినట్లుగ మ ♦ నోంతరవీథి పునః పునర్విచా
రమ్మొనరించు భావనిక ♦ రమ్ముల నూన కఠోరవృత్తి ఘూ
ర్ణమ్మొనరింప నెట్టు ముది ♦ తా! సయిరింతు నె పూర్వకర్మ ద
త్తమ్ములు జీవితమ్ములను ♦ తత్త్వమునం దురి యాటలాడెదన్ ॥

మ. ఆవంజాల సదా సుధాకలిత వా ♦ ఙ్మాధుర్య వాల్లభ్యమున్
మఱవంజాలనె ప్రేయసీ! స్మరణ ర ♦ మ్యంబైన స్నేహంబు, నే
మఱతున్ ఘోర వివిక్తకాల విరహోన్మాద వ్యథాచింతలన్
మఱలన్ మంజులదృష్టులం ♦ గనిన ప్రేమజ్యోతి దీపింపఁగన్ ॥

చింతలకుఁ బుట్టి ని ♦ ల్లగు జీవితంబు
గడచుమార్గంబు దోప దే ♦ కాంతమందు
విరహ బాష్పాంజలింబూని ♦ తరుణి! నిన్ను
బ్రీతి దలపోసి కాయంబు ♦ విడుతుగాక ॥



హాస్యాలు

ఎప్పటినుంచి.

తండ్రి:- నీ వయస్సులో నే నెప్పుడు అబద్ధాలాడే వాడిని కాను.
కొడుకు: అయితే నాయనగారూ యెప్పటినుంచి మొద లెట్టారు ? (మాతృభూమి)

బంతి.

తండ్రి:- గాడిదా ! బంతితినుకుంటే మావాడిని చితక దన్నుతున్నావా చచ్చిపోతేనో ?
అల్లరిపిల్లవాడు:- మీఅబ్బాయి చావడు చచ్చినా మీకు అరడజను మంది వున్నారు. నాదగ్గర ఒక్క బంతే వుంది. (మాతృభూమి)

దొంగ జైలునుంచి తప్పించుకున్నాడు వకీలు దగ్గరకు వెళ్ళాడు.
దొంగ:- వకీలుగారూ; దండాలు నేను తప్పించు కొచ్చాను. ఇప్పుడు శలవు. మళ్ళాదర్శనం చేసు కోవటానికి వస్తాను.
వకీలు:- సరే రాత్రి పూట మాత్రం రావద్దుసుమా ! (మాతృభూమి)

బాలుడు:- తాతా; పెద్దపులి, సింహం స్వర్గానికి వెళ్ళ తాయా ?
తాత:- వెళ్ళవు.
బాలుడు:- భక్తులో ?
తాత:- వాళ్లు వెళ్ళతారే !
బాలుడు:- అయితే భక్తుణ్ణి మింగిన పెద్దపులి స్వర్గానికి వెళ్లదూ ! (మాతృభూమి)

బహిష్కారము.

పరిచారకుడు:- ఇంగ్లీషువాళ్లు మనలిని చాలా అన్యా యముచేస్తున్నారు. వాళ్ల వస్తువులేమీ తెప్పించ బోకండి.
దుకాణదారుడు: వాళ్లు కొంత వుపకారంకూడా చేస్తు న్నారు గాదండీ,
పరిచారకుడు: అయితే, కొందరు తెప్పించుకుంటూ వుండండి, (వ. వెం.)

గోయి.

అంత గొయ్యి తవ్వుతున్నారెందుకర్రా, అనవ సరంగానూ
మళ్లీ పూడ్చటానికి మట్టి చాల దేమోనని తవ్వు తున్నాము. (వ. వెం)

గైరుహాజరు.

మాస్టరు:- ఒరే రామయ్య యేడిరా ?
పిల్లవాడు:- ఇంట్లో లేడు. ఆనిరోస్తానన్నాడండీ (వ. వెం.)

అజీర్ణము.

భార్య:- నాకీ యజీర్ణము యెట్లాకలిగినట్టూ ?
భర్త:- యెప్పుడూ ఆ వేరుశనగకాయలు తింటూవుంటావు గనకనే.
భార్య; మరి యిది పోవడానికి యేమితింటూవుండ మంటారు ?
భర్త:- ఉష్ణంఉష్ణేన శీతలం అన్నాడు కనుక మరిన్ని వేరుశనగకాయలు తిను. అజీర్ణం మాయమౌతుంది. (వ. వెం.)

నా వ లు.

ఒకడు; నీవద్ద (Novel) నావలున్నదా,
ఇంకొకడు:- నావలా !
ఒకడు:- ఊఁ.
ఇంకొకడు:- నావద్ద పడవలు లేవు.

(మ. ప.)

ఖ ర న ఖ ర ము లు.

గురువు:- ఖరనఖరములన నేమి ?
బాలుడు ఖర=గాడిదవంటి
నఖరములు=గోళ్ళు
గురువు: కుంతా, అది కాదుగా. వాడియైన గోళ్ళని అర్థము,

(మ, ప.)

వ్యా స ము.

"మీరు వ్రాసిన వ్యాసం నాలుగైగుసారులు చదివానండీ"

"అట్టే బాగడకండి"

"పొగడటంలేదు. ఆరవసారికూడ చదివాను నాకర్థం కాలేదు."

లా భ ం.

భార్య:- నే నీయింట్లో వానిపని, రాత్రిపగళ్లు కష్టపడి వంట చాకిరీచేసినా కాని ఒక్కనాడైనా చేయించరు, దేమిలాభం ?

భర్త:- అంతా లాభమే. నాకంటె నీకేలాభం. నీవంట వల్ల నాకెంత అజీర్తిచేసిందో చూడు.

క ని పె ట్టు కొ ను ట.

డాక్టరు: (రోగులున్న గదిలోనికివచ్చి) చాలసేపటి నుంచి నాకొరకిచట యెవరో వున్నారట, యెవరండీ వారు ?

దర్జీ:- అయ్యా నేనండి, తాము తొడిగిన కోటుకుట్టి మూడు సంవత్సరాలైంది. దానిబాపతు కూలియిప్పించారు కారు,

క్ష మా ప ణ.

ఒక మ్యునిసిపల్ కవున్సిల్లరు మీటింగులో "యిక్కడున్నవారిలో సగము మంది ఫూల్సండీ" అన్నాడు. అప్పుడు అందరికి కోపమువచ్చి క్షమాపణ కోరవలసి దిగా నిర్బంధించారు. "అయ్యా, యిక్కడున్నవారిలో సగము మంది ఫూల్సండీ అని నేను అన్నాను, నన్ను క్షమాపణ కోరమని నిర్బంధించారు. గనుక యిక్కడున్న వారిలో సగము మంది ఫూల్సు కారని మనవిచేసికొనుచు క్షమాపణ కోరుచున్నాను" అని ముగించాడు

సం ధ్యా వ ం ద న ం.

"సంధ్యావందనానికి హిందూస్తానీకి సంబంధముందని నేను వాదిస్తాను."

"ఎట్లా ?"

"ఎవరో కిదర్ జాతే అని ప్రశ్నిస్తే వృత్తమే శిఖరే జాతే అనే జవాబు వచ్చింది. ఈముక్కలే సంధ్యావందనంలో కనిపిస్తాయి"

పొ డు గు, పొ ట్టి.

పొడుగువారికి విశాలదృష్టి సౌఖ్యం వుంటుందట. పొట్టివారికి డబ్బు చిక్కులు చాల వుంటువట

ప్రే మ.

దొరసాని:- అపుడే నన్ను పెండ్లిచేసుకుంటానంటున్నావు. నన్ను కలుసుకుని మూడు రోజులే అయినా యింత ప్రేమ యెట్లా కుదిరింది ?

దొర; మూడు రోజులనుంచేకాదు, అంతకు పూర్వం చాలరోజులనుంచి యెరుగున్నాను. నీ తండ్రి డబ్బు దాచుకునే బ్యాంకులో మూడేళ్ళనుంచి గుమాస్తాగా నున్నాను.

విలోకనము.

పెద్దిభట్ల రామచంద్రరావుగారు, బి. ఏ. బి. యల్.
[సాహితీసమితి.]

స్వచ్ఛమలయాంతరార్ద్ర ప్రశాంతవేళ
పుష్పఫల వల్లవాళి నపూర్వమైన
గానమాధురి హృదయమ్ము కరగునట్లు
పాడె కోకిల సహకార వనములోన.

రాగ తేజోమయస్ఫూర్తి రమ్యమూర్తి
నీలలలిత కంఠ సుస్వర నిలయ మపుడు
దాపువని తోప పుష్ప పత్రములు నీకు
కూర్మి చిత్రాసనంబు నే గూర్చినాను.

రాగ నచ్ఛాయ ప్రాగ్దిశారామ సీమ
వికసితుండయ్యె నీరేజవిభుడు నెమ్మి
విమల భవదీయ రాగార్ద్ర వీక్షణమున
ప్రవిమలారుణ మయ్యె హృత్పల్లవంబు.

భావగర్భిత దృక్కును తావకీన
దివ్య పదపద్మ యుగళి కేంద్రీకరించి
నిండు రెప్పవాల్చక నేను నిలిచినాను.
భాను డపరాహ్ణ కాంతిని ప్రజ్వరిల్లె.



ఇదొక కథ.

కాల మతివేగంగా దొర్లిపోతూ వుంటుంది. ఒకరికోసం ఆగదు, మరి ఒకరికోసం సాగదు. తన అనంత గర్భాన్ని విచిత్ర రహస్యాల నిముడ్చుకొని సాగిపోతూంటుంది. కాని యెడల నవలారచయితలకు చరిత్రకారులకు తావే లేదు.

సాయంకాలం అస్తమయ భానుడు విచిత్ర రంగులతో శోభిస్తున్నాడు. మలయమారుతం స్వేచ్ఛగా విసరుతూంది. ట్రిప్లికేన్ బీచ్ మీద స్త్రీపురుషులు, బాలబాలికలు, యువతీ యువకులు స్వేచ్ఛా విహారాలు సల్పుతూన్నారు. సృష్టిలో స్వేచ్ఛావిహారానికి మరియొక దృష్టాంతం లేదనిపిస్తోంది. సుందరమైన యీ సృష్టి శోభలో, నలభై సంవత్సరము లుండవచ్చును, ఒక వ్యక్తి యొంటరిగ పోవుచున్నాడు. మైలపూరు బీచిపై పుట ఏకాంత విహారం సల్పుచుండ స్త్రీల కళాశాల కెదురుగ బీచ్ మీద పదునెనిమిదేళ్ళ యువతి ఏకాంతంగా కూర్చొని యోచిస్తూన్నది. మన పురుషుడు చూచాడు. సామాన్యపు పొడవు, దృఢకాయుడు, మీసాలు గడ్డాలు కొంత ప్రాచీనం సూచిస్తున్నా, నూతన సాంప్రదాయాలు వేషభాషలు అతనికి క్రొత్తవి కావని అతని వదనం వీక్షించినవారికి తలవని తలంపుగా దోచకమానదు. ఏకాంత విహారం సల్పుచున్న యీ వ్యక్తి, ఏకాంత చింత చేయుచున్న ఆయువతి, పరిసర సృష్టి వైభవానికి నూతన భావాన్ని స్ఫురింప చేయుచున్నారు. ఒకరి నొకరు చూచుకున్నారు. అయితే వారిలో వారికి ప్రణయోదయాలు విరహతాపాలు బయల్వెడల లేదు. అతీతమైన ఊహింపరాని మార్పులు స్ఫురించాయి. రెప్పపాటు కాలంలో కలిగిన మార్పు ఉత్తర క్షణంలో మాయ మగుటచే ఏకాంత విహారాన్ని మన వ్యక్తి ఏకాంత చింత నాయువతీ, తిరిగి కొనసాగించారు. ఇంతలో చీకటు లావహించటంచేత ఎవరి స్థానాలకి వారు చేరుకున్నారు. మర్నాడు ఇంతే. ఆమర్నాడు ఇంతే. ఈ విధంగా అయిదు, ఆరు, ఏడు, యెనిమిది తొమ్మిది పది రోజులు గడిచాయి. పదిహేను రోజులు కూడా గడిచినై, అనుదినం యిరువురు ఒకరినొకరు చూచుకోందే ఉండేవారు కారు. ఏకాంతంపై వీరిరువురికి గల మమకారమే వీరిద్దరిని బంధించిందనుకోవలసి వస్తోంది. మన పురుషు డొకనాడ మాట్లాడించి ఆమె యొక్క వృత్తాంతం అంతా తెలుసుకుందా మనుకున్నాడు. సాయంసమయ విహారాలలో యథాప్రకారం ఆమెను కలుసుకున్నపుడు ఆమెతో సంభాషింప దొడంగాడు.

పు. వ్య:- అమ్మాయీ, నీ దేవూరు? ఇక్కడేమి చదువుచున్నావు? మీ తల్లిదండ్రు లెవ్వరు?

యువతి:- మాది విశాఖపట్టణం. ఇక్కడ నేను కళాశాలలో ఇంటర్మీడియటు చదువుచున్నాను. మా తండ్రి పోయెనుగాని మాతల్లి విశాఖపట్టణంలో వుంది.

పు. వ్య:- మీ తల్లికి నీ వొక్కతెవేనా?

యువతి:- మా తల్లికి నేనొక్కతనే కుమార్తెను. నాకు సోదరు లెవరు లేరు. మాయింటి పేరు బుద్ధిరాజువారు.

పు. వ్య:- నీకు వివాహమైనదా?

యువతి:- లేదు.

పు. వ్య:- నీ పేరడుగవచ్చునా?

యు:- ఓ అడుగవచ్చును. నాపేరు లలిత. మహాశయా, తమ నామధేయం తమ వృత్తాంతం అడుగవచ్చునా?

పు. వ్య:- నాపేరు నిర్మలబాబు నేను ప్రస్తుతం నాగపురంలో "సేవాసాదన్" దినపత్రికకు సంపాదకుడుగ నున్నాను. విశ్రాంతికై కొంతకాలం శెలవుతీసుకొని దేశాటనం ప్రారంభించాను. మీతండ్రి ఏమగనంటివి? ఇంత చదువుకు కావలసిన డబ్బు యేవిధంగా లభిస్తోందో అభ్యంతరం లేనియెడల తెలుపగోరుతాను. వినోదార్థం అడుగుచున్నాను గాన వేరుగ అనుకోవద్దు.

లలిత:- మాకేమీ ఆస్తిలేదు. డబ్బు ఏలా వస్తుందో నాకు తెలియదు ఆభారం అంతా మాఅమ్మదే. మాది ఒకప్పుడు గొప్పకుటుంబంగా వుండేదట. కాని యిప్పుడు మమ్మల్ని వెలివేసినట్లుగ చూస్తారు. నన్ను చూచినపుడు మాఅమ్మ చాలా దుఃఖిస్తుంది. అంతలోనే నాచదువు జయప్రదంగా సాగుతోందిగదా అని ఆలోచనకు దెచ్చుకొని సంతోషిస్తుంది. ఆమెవర్తనం చూచినవారికి ఆమె గొప్ప పరితాపంలో చిక్కుకొని వుందని తోచక మానదు. కేవలం రోగిష్టిది. నాకోసం బ్రతికివున్నదేమో అనిపిస్తుంది. జ్వరంతో బాధపడుచున్నట్లు యీరోజునే జాబు వచ్చింది. ఆమె మంచం యెక్కిందా, నాచదువు సున్నే. ఈ మహాప్రపంచంలో దిక్కుమాలిన మాయిద్దరకు తావులేకున్నది (అని దుఃఖము నాపుకొనజాలక యేడువనారంభించింది.) సృష్టిలో నిట్టి సందిగ్ధపరిస్థితుల చెవులార వినుచున్న నిర్మలబాబు హృదయం బ్రద్దలైపోయి నట్లయింది. "నాకు పోసినవాడు నీకుపోయక మానడు. నీకేమి పరవాలేదు. నాకు పెట్టి పోషించవలసినవారెవరును లేరు. నీచదువుకు వాది హామీ. నేను విశాఖపట్నం వెళ్ళునపుడు మీతల్లిని కలుసుకుంటాను, చిరునామా తెల్పినచో. ఇదిగో యీనూరు రూపాయల నోటు నీయొద్ద నుంచుకొనుము" అని నిర్మలబాబు పలికేటప్పటికి, లలితవదనం యింతైంది. అనూహ్యంగా దైవికంగా లభించిన సహాయానికి సంతోషించింది.

లలిత:- మార్కెటువీధి బుర్రావారింట్లో చిన్నభాగం అద్దెకుతీసికొని మాఅమ్మ అక్కడ వుంది.

నిర్మ:- నాచిరునామా 14 చినతంబివీధి. అవసరమైనపుడు నాకు కబురుపంపిన నాకుతోచిన సహాయం చేయగలను.

లలి:- ఆర్యా, తమ ఋణం ఎట్లుతీర్చుకొనగలను? ఈశ్వరుడు తమవంటివారిని సృష్టించి ప్రపంచాన్ని పరిపాలనం చేస్తుంటాడు.

నిర్మ:- ఎవరిఋణము ఎవరెట్లు తీర్చుకొనవలెనో భగవంతుడు నిర్ణయించాలి గాని మనమెవరం. సరే. చాల ప్రొద్దుపోయింది. ఇంటికి పోదము.

౨

ఆదివారం మూడుగంటలకు బెజవాడ ప్యాసెంజరు వాల్తేరు చేరింది. అందొకవ్యక్తి దిగి బండి నొకదానిని కట్టించుకొని పంతుల సుందరావుగారింటికి తీసికొని పోవలసినదిగ నాజ్ఞాపించాడు. బండివాడు పట్నం బండివాళ్లమాదిరి కానందున దగ్గరనున్న యింటికి దూరపుత్రోవను తీసికొనిపోయి యెక్కువ బాడిగ నిమ్మని పేచీ

పెట్టుక, సమీపవతో్రవను సుందరావ్రుగారింటికి చేర్చాడు. నిర్ణీతబాడిగను చెల్లించి, సవానరి లోనికిపోయి కుర్చీలో నాసీనుడైన వ్యక్తినుద్దేశించి "సుందరావ్రుగా రున్నారా" అని ప్రశ్నించాడు.

వ్యక్తి:- సుందరావ్రును నేనే.

అంత నావ్యక్తి ఒకజాబును జేబునుండి తీసి సుందరావ్రుకిచ్చాడు. సుందరావ్రు దానిని విప్పి ఎగా దిగా చూచాడు చాల ఆశ్చర్య పడ్డాడు. ఆనందం పట్టలేకపోయాడు. దేశాంతరం పోయిన మనిషి తిరిగి బ్రతికినట్లయింది "ఏమండీ మాచంద్రశేఖరం ఏమంటున్నాడు. కులాసాగా నున్నాడా?" అని సుందరావ్రు ప్రశ్నించాడు. వచ్చినవ్యక్తిని ఉచితాసనాసీనుణ్ణి చేసినాడు. ఉత్తరమును మరల చదువుకున్నాడు. అందిట్లుంది.

నాగపురం,
21—12—20.

ప్రియమైన సుందరం,

మిమ్మల్నందరిని వదలి యివరవై సంవత్సరాలైంది. బహుశా నేను చనిపోయి ఉంటానని మీరనుకుంటారు. దైవఘటనచేత ఎక్కడో మారుమూల కాలక్షేపం చేసుకుంటున్నాను. నిర్మలబాబు నాస్నేహితుడు. దేశాటనంకొరకు బయలుదేరాడు. విశాఖపట్నంలో అతని నాదరించి పురవిశేషాల్ని చూపించు. ఎప్పటికైన నిన్ను చూచుభాగ్య మున్నదోలేదో.

నిత్యము పరితపించు నీప్రియమిత్రుడు,
చంద్రశేఖరం.

మన వ్యక్తి నిర్మలబాబని వేరుగ చెప్పవలసిన వనిలేదు.

సుంద:- ఏమండీ, చంద్రశేఖరం ఎట్లున్నాడు.

నిర్మ:- కులాసాగానే యున్నాడు.

ప్రయాణ బడలికచే నలసియున్న నిర్మల బాబును ప్రశ్న పరంపరతో విసిగించుట మంచిది కాదని తలంచి, సుందరావ్రు భోజన పదు పాయములను గావించి విశ్రాంతిగైకొననిచ్చాడు. సాయంకాలం ఆరు గంటలైంది. సుందరం నిర్మల బాబును వెంటబెట్టుకొని బీచికి షికారు వెళ్ళాడు. ఇరువురు నొక యిసుక తిన్నెపై కూర్చుని సంభాషణ కుపక్రమించారు. తన ప్రాణ స్నేహితుని చంద్రశేఖరాన్ని తలచుకొన్నకొద్దీ సుందరంకు విచారం హెచ్చిపోయింది. ఎప్పటికైనా చంద్రశేఖరాన్ని చూచే ప్రాప్తిలేదని నిశ్చయించుకొన్న సుందరానికి నిర్మలబాబు రాక మునిగే మనిషికి గడ్డిపోచ దొరికినట్లయింది.

సుంద:- నిర్మలబాబూ, చంద్రశేఖరం జీవితాన్ని గురించి విశదీకరించటానికి మీకేమీ అభ్యంతరం లేదనుకుంటాను.

నిర్మ:- అతని జీవితం కడు విచిత్రమైంది. అనంతశోక భీకర తిమిర లోకైకపతి' వలె సంచరిస్తూ వుంటాడు. ఎందరడిగినా తనహృదయ కవాటం తెరువడు. దినములు గడుపుకొంటున్నట్లు కనిపిస్తాడు. అక్కడకు రాకపూర్వం అతనిజీవితం యెటువంటిదో మాకెవరికి తెలియకపోవడం చేత దుఃఖభాజనమైన అతని జీవితానికి మూలాలు తెలుసుకోలేక పోయినాము.

సుంద:- అతనిజీవితం సిమ్మకలంకమైంది. వేయి తపస్సులు చేసినా లభ్యం కాంది. అతనికి గలిగిన విద్రోహం యింతింతని చెప్పలేము. అన్నిటిని దిగమ్రింగుకొని కట్టుగుడ్డలతో బయలుదేరుతూ నన్ను కౌగలించుకొని

అశ్రుధార ప్రవహింపచేస్తూ స్వగ్రామానికి పోయివస్తానని చెప్పి శెలవు పుచ్చుకున్నాడు. తరువాత యెంత విచారించినా సాధనం నేటి వరకు చిక్కలేదు. నన్ను మీతో తీసికొని పోవుటకు మీకు కేమభ్యంతరం లేదనుకుంటాను.

నిర్మ;- అట్లనే పోదము.

సుంద;- మా చంద్రశేఖరం పతనానికి యెవరు కారణభూతులో వారీజన్మలోనే శిక్షననుభవిస్తున్నారు. నిజంగా యీనాడు చంద్రశేఖరమే యిక్కడుంటే వాళ్ళు పడుచున్న పాట్లుచూచి సంతృప్తి చెందేవాడు.

నిర్మ:- అతని సంగతి మీకు బాగా గోచరించినట్లు కనపడదు. పగ సాధించుకోవడం అతని లక్ష్యంకాదు. మొఖంమీద నుమిసినప్పటికి తప్పించుకొనిపోయే తత్వంలోనున్నాడు. నేనిచటకు వచ్చునప్పటికి విదేశాలకి పోవాలని సంకల్పించుకున్నాడు. ఈపాటికి బొంబాయిరేవు దాటేవుంటాడు.

సుంద;- అదికూడా మా దురదృష్టమే. ఎప్పటి కయిన యీశ్వరానుగ్రహమున్నచో జూడక పోము.

నిర్మ;- మీ స్నేహితునకు వివాహమైందా ?

సుంద;- వివాహం అయింది. అన్నిఅయినాయి. గొప్పవంశం పిల్లను వివాహం చేసుకున్నాడు. అతని కామెపై గల ప్రేమ అతీతమైంది మొదటిరోజుల్లో ఆమెకూడ అతనిని అలాగే ప్రేమించేది. మధ్య కొన్ని గ్రహాలు బయలుదేరకుండా వున్నట్లయితే, చంద్రశేఖరం యీపాటికి కిరీటంలేని రాజువలె సంచరిస్తుండేవాడు. ఆమె అతన్ని మోసం చేసింది. ద్రోహం చేసింది. అనేకవర్యాయము లామెను క్షమించాడు. లాభంలేక పోయింది. అంతట వైరాగ్యంలో ప్రవేశించాడు

నిర్మ;- ఇపుడామె బ్రతికియుందా?

సుంద;- ఆ. బ్రాహ్మవారింట్లో వుంది. పేరు అనసూయ. పేరుకకూడ నామర్దా. ఇపుడో ఆమె అనుక్కతింటోంది.

నిర్మ;- చంద్రశేఖరానికి పిల్లలా ?

సుంద:- అతనీవూరు వదిలేనరి కొక చిన్నపిల్ల. ఇపుడది చెన్నపట్టణంలో చదువుతోంది. తనవర్తనం నింద్యమైనా, అనసూయ తన కూతుర్ని మంచిమార్గంలో తీసుకు వస్తోంది. పశ్చాత్తాపంతో కుళ్ళిపోయిన మనిషి. అంతకంటె ఏమిచేస్తుంది. చంద్రశేఖరం ఒకప్పుడు నన్నుపిలిచి "సుందరం, ఏసందర్భములోనైనా మాఅమ్మాయి లలితను కనిపెట్టివుండు" అని బావురుమని యేడ్చాడు. (అని సుందరం కళ్లవెంట అశ్రువులు అప్రయత్నంగా ప్రవహించాయి.)

నిర్మ;- విచారించి చేసేదేముంది?

సుంద;- అప్పటినుంచి వాళ్ళసంగతి ఒకకంట చూస్తోవుండి, నేనిచ్చినట్లుగాక వారిచేతను వీరిచేతను యిప్పించుచుండేవాడిని. లలిత అతండ్రికి దగిన కూతురని చెప్పుకుంటారు.

నిర్మ;- తమకెంతమంది సంతానం ?

సుంద;- ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు.

నిర్మ;- కబుర్లలో చాల ప్రొద్దుపోయినట్లున్నది. ఇంటికి పోదము.

సుంద:- (గడియారముచూచి) తొమ్మిదిగంటలైంది పోదము రండు.

౩

ఒకనాడు నిర్మలబాబు విశాఖపట్టణంలో బుర్రావారిల్లుకోసం వెతకి వెతకి తెలుసుకున్నాడు. అనసూయ ఉండే భాగానికి చేరి విచారించాడు. లోపలినుండి యొకస్త్రీ బయటకు వచ్చింది. ఆమె విచారంతో క్రుంగిపోయి యెల్లతరబడి సూర్యరస్మియైనా సోకనిదానివలె కనిపిస్తోంది. ఆమెయే అనసూయ. పురుషులను చూస్తే బెదిరిపోయే స్వభావం అనసూయకు కొన్ని సంవత్సరాలనుంచి అబ్బింది. అయినప్పటికిని దైవికంగా నెల్లపుడు తనకు మేలుకలుగుచుండడంచేయీవ్యక్తిరూపంగా నేమిలాభంచేకూరనున్నదో అని ధైర్యంతెచ్చుకొని "అయ్యా. మీరెవరు" అని ప్రశ్నించింది

నిర్మ;- నేను పట్నంనుండి వచ్చాను. మీఅమ్మాయిని చూచివచ్చాను. కులాసాగా నేవున్నది.

అనసూయ తన కూతురుసంగతి వినగానే "రండి దయచేయండి" అని ఆదరించి చాప వేసింది.

అన; (ఆతురతతో)మాఅమ్మాయి ఏమైన కబురు పంపిందా?

నిర్మలబాబు యేమికబురు పంపలేదని చెప్పాడు, మదరాసులో తనకును లలితకును గల పరిస్థితులను సమగ్రంగా వివరించాడు. అనసూయను దగ్గరకుపిలచి ఆమె చెవిలో నేమియో చెప్పి "అమ్మాయిని పిలిపింపుడు. ఎల్లుండి రాత్రియే మనము పోవుదము" అని చెప్పాడు. పురుషునిచే దనకు గల్గిన పరాభవము మరు మాయని కారణంచే నిందేమి పెనుభూతం గల్గదో యని అనసూయ ప్రథమంలో సంశయించింది కాని నిర్మలబాబు చెప్పిన రహస్యము ఆమెయొక్క ధైర్యాన్ని యినుమడించింది.

౪

ముప్వురు బాటసారులు నాగపురంలో రైలు దిగి బండినెక్కి మారిస్‌వీధిలోవున్న ఆనందభవనంవద్ద దిగారు. అందొకరు నిర్మలబాబనియు, తక్కిన యిర్వురు అనసూయాలలితలని వేరుగ జెప్పనక్కరలేదు అనసూయ తొట్రుపాటుతో కంపితశరీరంతో కసాయివానివద్దకుపోవు పశువువలె నిర్మలబాబును వెంబడించింది. లలితకిది అంతా అగమ్యగోచరంగా వుంది. నిర్మలబాబిద్దరను లోనికి జేర్చి "మీరిందుండుడు. చంద్రశేఖరం కార్యాంతరంచే అలహాబాదుకు పోయియున్నాడట. మీకిచట కొరతయేమీ లేదు" అని తగు యేర్పాట్లుచేసి నిర్మలబాబు వెళ్ళిపోయినాడు.

అనసూయకిది కలయో లేక మోసమో దెలియలేదు లలితకనుమానం హెచ్చింది. "అమ్మా, నాన్న వున్నాడంటివే ఇదంతా చూస్తే యేదో కపటనాటకంలాగుంది" అన్నది

అన;- తల్లీ, గోచికంటె దరిద్రం వుండా. ఇది వరకు పడిన కష్టాలుకంటె యెక్కువవస్తవా? అంతా ఆ భగవంతునిదే భారం.

అని ఒకరినొకరోదార్చుకొంటూ దినములు గడుపుకొంటున్నారు, అది కేవలం మోనం అనుకోటానికి వీలులేకుండా వుంది. నిర్మలబాబు సమస్తోపచారాలు చేస్తున్నాడు కాని చంద్రశేఖరం జాడలేవి? సంవత్సరాలు గడువగా దినములు గడువకపోతవా యని అనసూయాలలితలు ఉపశమనం పొందుచుండేవారు.

౫

లలిత యేకాంతంగా ఆలోచిస్తోంది. నడి యౌవ్వనంలోనున్న యువతి ప్రపంచ వస్తువుల చయంపై ఆసక్తి విడచి వుండడం కష్టం. "పది దినములక్రితం నిర్మలబాబుగారకు వచ్చినవురుషు డతిసుందరుడు. క్రొత్తగా బాగ్. ఎట్-లా చదివి న్యాయవాద వృత్తియందు ప్రవేశించెనట. పేరు కిశోరబాబు. పేరే రమణీయముగా వున్నది. సౌందర్యం వస్త్ర పెట్టుతోంగ్రి విద్య వైభవానికి శోభ నొడగూర్చినది. అవివాహితుడట! ఆతనికి—— —— —— ఏమి కొంత నచ్చిదానిని. నేను దరిద్రురాలను పాపిని. నాకిట్టి తలపులు అందని దార్క్షపళ్ళ నాకి చూటవంటిది." అని యేమేమో ఆలోచించుకొంటూంది. ఆలోచనలో నొక్కసారి దిగులుపడి నిశ్చేష్టురాలైంది. నేత్రాలు అశ్రుధారను ప్రవహింపచేస్తున్నాయి. కొంతతడవకు వెక్కి వెక్కి యేడవడం ప్రారంభించింది. తన నిస్సహాయత, తన నడియౌవ్వనపు వలపులు తలచుకొన్నకొలది దుఃఖం హెచ్చిపోతోంది. అంతలో తెలివి తెచ్చుకొని కనులు తుడుచుకుంది. కాయక్లేశపడి చెమట నోడ్చిన వానిపై చల్లని గాలి వీచినట్లు మలయమారుతం వీచదొడంగింది. మదనుడు తన దండగ చెయిబాలని వేర్వేరు విధాల పరీకటిస్తున్నాడు. లలిత కనలుదెరచి చూచింది. ఎవని సౌందర్యాన్ని సౌజన్యతను తలచుకొని పరితపిస్తోందో ఆ కిశోరబాబు యెదుట సాక్షాత్కరించాడు. లలితకుగూడ ఆంగ్లవిద్యా సంపర్కంచే గొన్ని స్వాతంత్ర్యభావా లబ్బినా ఆమెయొక్క శీలం అద్వితీయమైందని నుడువక తప్పదు. కిశోరబాబునుచూస్తో అక్షి స్తంభించిపోయింది. కిశోరబాబుకూడా వాడిన ముఖంతో చిందరవందరయైనశిరోజములతో ప్రత్యక్షమైనాడు "లలితా నీకోసం వచ్చాను నా రూపంచూస్తే, చదువుకున్నదానవు గనుక నీకే అన్నీ విశదమవుతాయి" అన్నాడు కిశోరబాబు దీన వదనంతో "అస్వతంత్రురాలను, స్వాతంత్రిత యున్నంతవఱ్ఱకు మీదానసే" అంది సవినయంగా, సిగ్గుతో. కిశోరబాబు యౌవ్వన వికారముచే లలితను ముద్దిడినాడు "అయ్యో, అప్పుడే యింతస్వతంత్రమా" అంది తల వంచుకొని నవ్వుతో. ఇంతలో సమీపమున నున్న కిటికీవద్ద ధ్వని వినిపించింది. చూచునరికి నిర్మలబాబు. లలిత భయకంపితయై లోనికేగింది. సంభ్రమంలో గిశోరబాబు వెడలిపోయినాడు. ఏమి మున గనున్నదో యని లలిత భయపడ నారంభించింది కాని నిర్మలబాబు పదసం వీక్షించినవారికి తరుణ వయస్కులు నీడుజోడునను సరియైన లలితా కిశోరబాబుల ప్రణయగాథను వీక్షించి ఆనందించుటచే గల్గిన మార్పు గోచరిస్తుంది

౬

నిర్మలబాబు చేతిలో నొకజాబును పుచ్చుకొని లలితాయమనూయలను సమీపించి "చంద్రశేఖరం వద్దనుండి జాబువచ్చింది. తాను సీమకు పోతూన్నట్లును, లలితా కిశోరబాబులకు వివాహం చేయవలసిందని, అలాచేస్తే తాను సంతోషిస్తానని వ్రాసినాడు. కిశోరబాబుతో మాట్లాడి వప్పించినాను. దశమీ శుక్రవారం వివాహం. మీరేం యెదురు చెప్పవద్దు" అని తెలియపరచాడు. "మొదటినుంచి మీమీదే

నమ్మకం పెట్టుకుని వున్న మేమన్యథా యెట్లు తలచగలం" అంది అనసూయ. దైవిక సహాయంచే నిసుమంతేని ప్రయాసలేకుండా లలిత ఒక యింటిది కానున్నది గదా యని సంతసించింది. నిర్మలబాబుయొక్క చర్యలు అగమ్యగోచరంగా వున్నవి. చంద్రశేఖరాని కిటువంటి ప్రాణస్నేహితుడు లభించటం పూర్వపుణ్య సుకృతం అని అనసూయ అనుకుంది. ఎన్నటికి తనభర్తను చూచే సావకాశం కలుగటం లేదు నిలకడమీద అట్టి పుణ్యం చేకూరక పోదని తలచింది.

౭

లలితా కిశోరబాబుల వివాహంజరిగి కొన్ని మాసములు గడచిపోయినవి. ఒకనాటిరాత్రి అనసూయ కిటికీయందు కూర్చుని ఆనందభవనం ఆవరణంలో వెన్నెలలో ప్రకాశిస్తూన్న ప్రకృతి శోభను తిలకిస్తోంది. అన్ని ఆశలు తీరినవి. భర్తనుమాత్రం యింతవరకు చూడలేకపోయింది కడసారి చూచి క్షమాపణ కోరుకొని ప్రాణాలు విడవాలని నిశ్చయించుకుంది. కాని యింతవరకట్టి భాగ్యం తటస్థించలేదు. చంద్రశేఖరం వృత్తాంతాన్ని గురించి నిర్మలబాబు విస్పష్టంగా పూర్వంవలె విశదీకరించడం లేదు. "ఒకవేళ యీయనకే నేననుకొన్నట్లు—" అని అనసూయ అనుకుంటోంది. ఇంతలో ఆవరణము నొదలి కోనేరుఒడ్డున చెట్టుక్రింద మనిషి అలికిడి కనిపెట్టింది. నడిరాత్రి కోనేరుఒడ్డుకు రాగలవారెవ్వరా అనుకుంది తనవంటి దౌర్భాగ్యురాలో ఆత్మహత్య చేసుకోవడంలేదుకద యని యనుకొంది వెంటనేపోయి నిజసంగతి తెలుసుకో వలెనని నిశ్చయించుకొని బయలుదేరింది. నడిరాత్రి ఒంటరిగ పోవుటకు భయమగుచున్నప్పటికి, ప్రాణం కాపాడటం కంటె కావలసిందేమనుకొని వెడలి ఆవ్యక్తిని సమీపించింది. ఆమెకు భయం ఆశ్చర్యం సంభ్రమం కలిగాయి ఆవ్యక్తి యెవరోకాదు మన నిర్మలబాబే

"ఏమిటీ విపరీతం?" అంది

"కాలం కర్మం తీరినవారికి జీవితాశయం నెరవేరిన వానికి యింతకంటె శరణ్యంలేదు."

"నేను మిమ్ములను గుర్తించలేదని కాబోలు నేను మహాపాపిష్ఠిని. నన్ను క్షమించవలెను."

"క్షమించేది నేనుగాదు. ఆసర్వలోకైకపతియే రక్షించవలసింది."

"మీరట్లు కావించిన నాగతియేమి?"

"కాలం గడచింది. నా యాశయం నెరవేరింది. ప్రాణంపై తీపిగలవారు బ్రతుకుకై పెనగులాడుదురు గాని, నావంటివారు మాత్రం పోనపోరు."

"నాకుమాత్రం ప్రాణం తీపికా? పశ్చాత్తాపంకంటె పాపానికి ప్రాయశ్చిత్తం ఏముంది?"

"నీకును నాకునుకూడ కాలంతీరింది. నీకు ప్రాణంపై నాసలేదేని, మన మిరువురం కొంగు కొంగు కలుపుకొని యీ జలపాతం చేరుకుందాం రా"

"నేనందులకు సిద్ధం. అవసానదశయందైనా మన కలయికకు ఈశ్వరుడనుమతించినందుకు సహస్రవిధాల నా పరమేశ్వరునకు మ్రొక్కెదను"

... ...

గొప్ప పిడుగుపడిన చప్పుడైంది.

... ...

మరునాడు రెండుశవములు ఆ జలపాతంలో తేలినాయి. ఆ సూర్యాచంద్రశేఖరముల యొక్క జీవాలీప్రపంచాన్ని వీడాయి.

... ...

పోలీసువారు మాత్రం యథావిధిగా విచారణలు సలిపి, ఆత్మహత్యలని ఋజువుపరిచారు. కొలదికాలంలోనే నిర్మలబాబు తన తండ్రి యని తెలిసికొని లలిత యంత్యక్రియల యథావిధిగ జరిపించింది.

అన్వేషణ.

సూగ్రగుచ్చి కృష్ణమూర్తిగారు.

ఈ నిశీథిని బక్షినై యేకతముగ
నెన్నఁడో యెప్పుడో లభియించి యాపుడె
తిరిగిపోయిన భవదీయ దివ్యదర్శ
నమ్ము లభియించునేమొ యేనాఁటికైన
నని తలంచుచుఁ దిరుగుచుంటిని దినమ్ము.

ఎన్నొ యేండ్లు పూండ్లు గతించె నెంతకైన
పూత భవదీయ నిత్య ప్రమోదదాయి
దివ్య నామాక్షరాళిని దిన దినమ్ము
జపము సేయుచుఁ దిరిగి వేసారినాను.

నీ విరహతాపమునను జింతింపుచుండు
నీ విరహదాసి యెంతఁగా నేడ్చి యేడ్చి
యశ్రుజలములఁ గార్చిన నైన నీదు
ప్రేమమయ దర్శనమ్ము లభింపలేదు.

ఏ ప్రణయమూర్తి సంతుష్ట హృదయుఁడగుచుఁ
గరుణతో నాఁడు నాకు సాక్షాత్కరించె
నా ప్రణయమూర్తి అమనోహరుఁడెయెపుడు
పాదుకొనఁగాత నా మనః ఫలకమందు.

2 శ్లిష్టాక్షర పదబంధము

1			2	3	4	5				6
	■	7			8				■	
9		10			11					12
	■	13		14	15				■	
16			■				■	17		
	■		18		19	20			■	
	21	■	22		23			■	24	25
	26		■				■	27		
28			29	■		■	30			
■		■	31		■	32		■		■
33										

అడ్డము.

1 ఒక పటము
7 మారవు.
8 ఒక రాశి
9 ఒక చక్రవర్తి
11 భగవంతుడు
13 పవిత్ర చిహ్నము
15 గ్రామోద్యోగుల హస్తభూషణములు
16 ఒక వాయిద్యము
17 ప్రాణికోటికాధారము
19 ఒక వాహనము
22 అశక్తత
26 గుండ్రని వస్తువు
28 ఒక సంవత్సరము
30 పతిసమేతురైన.
31 వాణెము
32 ఒక గ్రామదేవత
33 కవిద్వయము

నిలువు.

1 వ్యాఖ్యాత
2 ఒక జాతివారు
3 పిరికి లక్షణము
4 ఒక కవి
5 ఒక శాస్త్రము
6 ధర్మము
10 ఒక యింటిపేరు
12 కొన్ని పరిత్యయములు
14 నాట్యశాస్త్రకర్త
15 కృతిలో మొదటి పదములు
17 కడుపునొప్పి మందు
18 ఒక చెట్టు
20 స్త్రీకి ప్రాణప్రదమైన వస్తువు.
21 ధృతరాష్ట్రుడు
23 అహంకారము
24 ఒక రైల్వేస్టేషను
25 ఫలములు
27 మెప్పు
29 ఒక క్షేత్రము
22 ఒక చేటు

4 అక్షరన్యాసము.

శ్రీ నైదక్షరముల మాటను — నన్ను ప్రోలువారు చంచలులు, నా 1+3+2+5 నా కేపర్యాయపదము 3+4+5 కూడ నా కేపర్యాయపదము నన్నూహింపుడు.

౧

11 వ సంచికలోనికి వాటికి జవాబులు.

అడ్డము.

1 పలాహారము, 5 ప్రియవచనము, 9 తిక్కన, 10 కోవల, 11 మొన, 13 రసభూపతి, 15 వల, 16 లలన 18 బుసము, 19 అరక, 20 కతకము, 22 వికటము, 23 వరాళి, 24 సుగర్మ, 25 మతకరి, 28 మాకములు, 31 లక్షలు, 32 మాలిని, 34 ముసలి, 35 మణి, 36 అసమగ్రత 38 కత, 39 వాదర, 40 హానము, 42 కిరాతకము, 43 ముకురములు.

నిలువు.

1 పలిమొలక, 2 హాతి, 3 కక్కర, 4 మునపలు, 5 ప్రకోపము, 6 వసతి, 7 చల, 8 ముకూలకము, 12 నలత 14 భూమలు, 15 వంటు, 17 నవకలు, 19 అకర్మకము, 21 మురారి, 22 విధము, 25 మలమనికి, 26 తక్షణి, 27 నీలిమ, 29 మసక, 30 లులితములు. 32 మాసరము. 33 నిగ్రహము, 36 అరక, 37 తనుకు, 39 వాత, 41 మత.

2. అక్షరన్యాసమునకు జవాబు.

"నయిమను కమిమను బహిష్కరణము."

రణరంగలోకము.

తన్నీరు కృష్ణమూర్తిగారు.

ఓ ప్రభూ! యుద్ధభటుల రక్త ప్రవాహ
మదిగో; ఖణఖణాధ్వనులతో హృదయపుటము
చిల్లువెదుచు నెత్తుటిల్ చిమ్ముచుండె,
ధూళి ధూసరి తమ్ములై నేలకొలది
వ్రాలిపోయెడి శవముల వలన సహిత
మేల చలియింపవో స్వామి; జాలివదలి
రిపుల దిక్కులంభికుంభ పాళిని త్వదీయ
నిశిత కరవాలవహ్ని కాహుతిగజేయ
నురుకుచున్నాడ వేమిటి యుగ్రమూర్తి
వగుచు; యుష్మద్విలాస నైశిఖరులవలన
ప్రళయ జీమూతపంక్తు లంబరపథమ్ము
వరుగులిడుచుండెనో స్వామి;——

* * *

నీదు కరవాలఘాటిచే నిహతరాది
భవనములమధ్య నాగాడు భటులఘోష
విన వదేమిటికో స్వామి; విగతజీవు
లన్ని లెక్కకు మిక్కుటమ్మై చెలంగ
నెవనిపాలింతువో ప్రభూ! యవనియందు.

ఆంధ్ర భారతి

సచిత్ర మాసపత్రిక

సంపుటము 3 { మే 1928 } సంచిక [illegible]

విజ్ఞాపనము:—

[illegible]ముగ నాంధ్రదేశములో పత్రికలు పెక్కు ప్రబలుచున్న [illegible] ఒక్కొక్క టీవిషయమై హృదయములో తరచుతరచి చూచి నపుడు పత్రికాధిపతుల పాటులు కేవలము కల్పితములని పొరబడుచుంటిమి. కాని నేడు మాకు ప్రకృతితో జరిగిన పోరాటమును గాంచి నపుడు మానవాతీతమైన మహాశక్తులు పత్రికాధిపతుల విషయములలో గూడ కొన్ని గలవని తేలుచున్నది. ఈమాసమున నీవ్యాఘాతముతో నయినను నాంధ్రభారతి బయలువెడలగలదని యూహింపలేదు. వేసవి వేడిమి పోజెలపై మిషీను రోలర్లు కరిగిపోవుటయు, తిరిగి వాటిని తయారు చేసుకొనుటకు కాలమున పరిస్థితులనుకూలించక పోవుటయు తటస్థించినందున ఎల్లరును మన్నింతురుగాక.

గ్రంథ విమర్శనము:—

పై కారణమునుబట్టి పుటల సంఖ్యను సంకుచితపరచినందున నుద్దేశించిన వ్యాసముల నన్నిటిని ప్రచురింపజాలకపోతిమి. అందు గ్రంథ విమర్శనమొక్కటి. దానిని రాబోవు సంచిక యందు ప్రచురించెదమని విజ్ఞాపించుచు యీ క్రింద వివరించిన గ్రంథములను కృతజ్ఞతాపూర్వకముగ గైకొంటిమని తెలియపరచుచున్నాము.

85 నిర్మలానందము
86 తులసీరామాయణము
87 నళిని
88 [illegible]సుదాసస్వామి
89 కాంతం కథలు

ఉగాదిసంచిక:—

ఆంధ్రసారస్వత ప్రపంచములో నాంధ్రపత్రిక యొక్క యుగాదిసంచిక ప్రధానస్థాన మాక్రమించుచున్నది. విభవ సంవత్సర సంచికను కృతజ్ఞతతో నందికొంటిమి. "ఆంధ్ర విద్వాన్ మహాజనులచే వ్రాయబడిన రాజకీయ సారస్వత చారిత్రక సాంఘికాది విషయిక వ్యాసములును, దేశభక్తుల చిత్రములును గలవు." ఇందు మహనీయుల చిత్రపటము లుండుటయేగాక వర్షాగమము, యమునా విహారము, బృందావనవిహారము, శివుని ప్రళయతాండవము, భీష్ముని కౌరవసేనకు అధిపతిని జేయుట అను నైదు త్రివర్ణచిత్రములు గలవు. హిందు దేశముయొక్క [illegible] సాంవత్సరిక పంచాంగమును ప్రస్తావనయందు సంపాదకులు విపులముగ వివరించిరి. వంగనాటకముల రామచంద్రరావుగారిచే రచింపబడిన పల్నాటి పౌరుషమను నాటకమును, తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి "రౌద్రము" అను పద్యములును పల్నాటిపౌరుషము నుద్దీపింపజేయుచున్నవి. అన్సారిగారి కాంగ్రెస్ అధ్యక్షోపన్యాసము. కాంగ్రెసు తీర్మానములు జేర్చబడినవి. అండ్రె శేషగిరిరావుగారి "వంగ కావ్యాంశములు" అను వ్యాసమును, వేటూరి ప్రభాకర శాస్త్రిగారి అనంతవర తామ్రశాస

శకమును వారివారి చారిత్రిక పరిశోధనానైపుణ్యములను చాటుచున్నవి. సర్వాంగ సుందరమై యున్నవారు ఈ యుగాదిసంచిక నాంధ్రులెల్ల రాదరించవలసియున్నది.

కమిషను సభ్యత్వ తగాదా

హిందూదేశపు విషయములో బ్రిటీషు రాచరికపు పక్షములన్నియు నొకేవిధముగ సంచరించుచున్నవి. బ్రిటీషు పార్లమెంటు సభ్యుడును, టాటాకంపెనీయొక్క ఏజంటునగు సక్లత్ వాలా గారి నెరుగనివారుండరు. టాటాకంపెనీయొక్క యజమానియగు కే. యన్. టాటాగారియొక్క మేనల్లుడు సక్లత్ వాలాగారు. ఇంగ్లాండులో బొగ్గుపనివాండ్రు సమ్మె జరిగినపుడు సక్లత్ వాలాగారు అతి తీవ్రవాదమును జరిపి కూలి పనివాండ్రను ప్రోత్సహించిరి. అపుడు జరిగిన ధనికులయొక్కయు, కూలిపనివాండ్రయొక్కయు పోరాటమునందు సమాధానమును కుదుర్చుటకు గట్టి ప్రయత్నమును చేసినవారిలో హార్ట్సుహారన్‌గారొకరు. ఇటువంటి సఖ్యతను నిరసించుచు హార్ట్సుహారన్‌గారి చర్యను సక్లత్ వాలాగారు తీవ్రముగ ఖండించిరి. ఈయన కమ్యూనిస్టు పక్షమునకు చెందినవాడు. ఇంగ్లాండులోని ధనికుల చర్యలను తీవ్రముగ ఖండించుటలో ఈయనకు ఈయనయే సాటి. ఇందువలన హార్ట్సుహారన్‌గారికి సక్లత్ వాలాగారి పైనను, తన్మూలమున టాటా కంపెనీవారి పైనను ద్వేషముండుటలో నాశ్చర్యములేదు. ఇట్టి ద్వేషముగల హార్ట్సుహారన్‌గారు "టాటా కంపెనీవారు ప్రపంచములోని అన్ని కంపెనీల వారికంటెను యెక్కువ హీనముగ తమ పనివాండ్రను చూచుచు వారిని వినియోగించుకొని ధనమును కొల్లగొట్టుచున్నారు" అని నుడివియున్నారు. ఈ వాక్యములనుబట్టి యీయనకు పార్శీవర్తకుల పైనను భారతదేశముపైనను ఎట్టి ద్వేషము గలదో తెలియుచున్నది. పార్లమెంటు సభ్యుడై యుండి స్థానాధిక్యతగల హార్ట్సుహారన్‌గారు తమ బాధ్యతను గుర్తెరుగక సంచరించుట అన్యాయము. నేడు భారతదేశమునకు సంస్కరణ [illegible] సైమను కమిషనులో హార్ట్సుహారన్‌గారొక సభ్యుడు. సైమను కమిషను యిపుడొక న్యాయస్థానము వహించెడి. భారతదేశము వాది. హిందూదేశ ప్రభుత్వమువారు ప్రతివాదులు. విచారణ నిష్పక్షపాతముగ జరుగవలసియున్నది. హార్ట్సుహారన్‌గారివంటి పక్షపాతబుద్ధి గల సభ్యులతో గూడిన కమిషను హిందూదేశమునకు న్యాయము కలుగజేయజాలదనియు హార్ట్సుహారన్‌గారి నా పదవినుండి తొలగించి సైమను కమిషనుయొక్క సమదృష్టిని చాటుట బ్రిటీషు మంత్రివర్గమువారియొక్క విధియనియు పెద్దయాందోళనబయలుదేరినది. ఈ యాందోళనయొక్క ఫలితము చూడవలసియున్నది.

కారు డ్రైవర్లు

సాధారణముగ కారు డ్రైవర్లు పెద్ద పెద్ద క్రాఫింగులు, వారి జుట్టు గాలిలో ఎగిరి కొన్ని కొన్ని సమయములలో కండ్లమీద పడినపుడు నడుపుట కష్టమై ప్రమాదములు సంభవించుటయు సర్వసామాన్యము. కేవలము జుట్టును బట్టి కారు డ్రైవర్ల నానవాలు పట్టవచ్చును. సిలోనులో నొక న్యాయాధికారి మోటారు ప్రమాదపు కేసును విచారించుచు తమ తమ పెంట్రుకలను కారు డ్రైవర్లు పొట్టిగ నేల కత్తిరింపించుకొనకూడదని ప్రశ్నించెను. మన డ్రైవర్లకుకూడ ఈ సలహా బాగుగ ననుకూలించు నని మాయభిప్రాయము.

చాటుపద్యములు

వడ్డాది సుబ్బారాయుడుగారు.

శ్రీమన్నన్నయ రాజమహేంద్రమున వేసెన్ బంచమామ్నాయ ప
ద్మామోదంపుం గృతి మొల్క తెల్గునను, నేఁ డయ్యో వేయేండ్లు; గో
దా మాహాత్మ్యము, భూమి సారము, యటన్ సస్యప్రకృష్టమూలాన, నె
ర్వ్యాజంబు లేకమె, ప్రిష్ఫురద్రసములై యిప్డున్ ఫలించున్ గృతుల్.

క॥ మెలఁకువగా, గేలోకను, గొలుదొలుతం దలంచు తలపుఁ, దొలితొలిపలుకున్,
తెలివారంగాక, తప్పుం, దెలిసిన లోపాసిజె ద, దీవనలొసవృస్,

క॥ లో వెలి గనులన్, వేఁపవ, దేవా! లో గన్ను గున్న తెరువంబడు; మే
లావహిల దాన నినుఁగని పావను, బై కనులఁ గందు బావ జగంబున్.

తే. గీ॥ కలమునడిపితి కడుదవ్వు కాలజలధి; దీరమదిగో సమీపించె దిగెదు దీవి
గాలి యెదురును కెరటాడీ ఘట్టమంను; గాసిపడపండ దరఁజేర్పు కర్ణధార.

ఉ॥ మేనులపేరి నావలు, సమీర గభీర జలప్రపూరితం
బౌ నవకాశపుం గడలి సంఘ్రికరంబులు క్షేపణుల్ గఁ, జా
కాకనుగఁ దన్మనోగతి, ప్రయాణము నాత్మలతోడ సల్పెదుం;
గానిఁ, యునల్పదంబులకుఁ గర్ణము ద్రిప్పినఁ, గూప్పవాటిలున్.

ఉ॥ వసరి గన్కనాస పసగించు నంటి కడాని డాలునం
బౌ గయిఁ బ్రేలుగూఁ, డెవుడొ వక్షివిధంబున లోని కీటకం
బేగిన తెక్కలేఁపవ, నేవపుహాపునఁ గానవచ్చు; నా
లాగుననే సుమీ యొడ, లిలం దను జీవుఁడు వాసిపోయినన్.

మ॥ కలలోఁ గై నిడుకొన్న కంకణము, మేల్కాంచం గనంగా రాక చిం
తిలి, తోడ్తోఁ దెలివొంది, స్వప్నమని భ్రాంతింబాయుఁ బ్రాజ్ఞుండు; తే
వల సత్యంబుగ నెంచి, యూరకడలుం బాలుండు; తద్రీతి జ్ఞా
నుల యజ్ఞానుల చర్యదోఁచు, హిత బంధు శ్రీవియోగంబునన్.

క॥ దేవుడు సర్వజ్ఞతతో, గావించెను సృష్టి చిత్రకల్పనమున ను
ద్భావనముగ; జీవులు త, ద్భావానుగుణంబుగాఁ బ్రవర్తిలు టొప్పౌ.

ఆ. వె॥ అల్పజీవులకు ననంత సంతానంబు, గొప్ప జీవులకును గొలది సంతు;
నీఁగ కానుపెంత? యేనుఁగ కాన్పెంత? యేలా సృష్టినెల్ల నిట్లె తోఁచు.

క॥ గాయముఁ జేయకె జంతుని, కాయము కాయము లక్షల జనగణములు వెజ్జుల్
దీయఁగలరె? తన్నిపుణత, మాయురె? యెటువడసె మఱి మత్కుణమక్షుల్?

ఉ॥ స్థావరతిర్యగాత్మకము సర్వ మహీవలయంబు నేలుకో,
నీవు సృజించి తూర్ధ్వశిరుసింగను మానవు జ్ఞానవంతు; దం
తావళ ముఖ్యముల్ తలనుదాల్చు తదాజ్ఞకు, దోపలివ్వారిం
గావు [illegible]; మనము [illegible]!

మ॥ పవలున్ రేయిడినీవు దేవ! పనిపల్పన్, విశ్రమింపం; గృపా
ర్ణవ! నీ యీ యుపకారకంబయిన యేర్పాటాఱడిం బోవఁగాఁ
శ్రవణాసహ్యముగా శరీర మెరియన్ సంగీతముం బాడుచున్
నావఁగుట్టుం, జెడఁగూల్చు; కీమశక సందోహంబు మాయింపవే.

ఉ॥ మానవరక్తమానుటలు మానట సేపున సంచరించుటల్
గానఁగఁదోచు రెండవ యుగంబున దండక కాననంబునం
భానుకులేశ బాణహతిమ్రగ్గిన దానవులైరి రాణ్మహేం
ద్రీనను దోమలంచు; విక రక్షకుఁడే యవతార మెత్తునో?

శా॥ ఆత్రేతాయుగ మంతరించెడు తఱిం బ్రాప్తించె ఘోరాజి, వి
శ్వత్రాసంబుగ; నందు నింద్రజితుఁడున్ సౌమిత్రియుం బోరఁగాఁ,
బత్రిల్ శాత్రవు గాత్ర ముచ్చిచనుచో, ధాత్రింగవున్ వ్రచ్చుచోఁ,
జత్రీస్వాతుల యొండవానదలపించెన్, రాముఁడా స్వాత్మలన్.

ఉ॥ కాలవుక్షేత్రమందుఁ బడి, గర్భమునందు దినక్రమంబునం
జాలు బలెం బెరుంగు మనుజుం డొనరించిన మేలుఁగీడు; నే
పోలికొ వానికిం దెలియ ముందుగ, నీశుడు దక్కనెవ్వరుం
జాలరు నూ, తమంత నవి సంభవమై గనవచ్చునంతకున్.

మ॥ పరికింపం బరమాద్భుతాజకృత రూప గ్రాహి యంత్రంబు నా
శిర; మద్దంబులు చక్షురాదులట; సృష్టిం గన్న వన్నెన్నియున్,
మఱి కానున్నవి, విన్నవాది, గుణకర్మస్ఫూర్తి బహ్వర్థముల్
పరమాణ్వాకృతి నంటి హైనగవడున్ వ్యవస్థాన ధ్యానంబునన్.

తే. గీ॥ లేనిదున్నట్టు, లున్నది లేనియట్లు, కానిదౌనట్టు, లౌనది కానియట్టు
లున్నదున్నట్టు, లింకఁ దోచు నెన్నొగతులఁ, గల నిజంబును గావంత కల్లగాదు.

క॥ తీవలను, చెట్టులందును, బూవులుఁ గాయలును, రెంట, బుట్టుచునుండున్
స్థావరముల బలె, జంగమ, జీవులకుం దట్లుగ పఱ; చిత్రము సృష్టిన్.

ఉ॥ మంచిగుణాలు గల్గిన కుమారకుల మూలమునన్ సుఖంబులన్
గాంచుట, చెడ్డవాండ్రకతనం గడుఁ గష్టము లొందుచుంట, క
న్పించు మనుష్యులందుఁ; బృధివిజములన్ విపరీతరీతిఁ బ్రా
ప్తించుట తోఁచు నిర్దెఱఁగు బిడ్డలచే నవి, గన్నవారికిన్.

ఉ॥ అన్నము వస్త్రముల్ గృహము వందము చందము పెండ్లి గిండ్లి యం
చెన్నియొ యైహికంబులకు, నింకను మీఁదటి వానికోన, మ
న్నెన్నియొ భావులం బడుదు మేమనిశంబు; శుకంబులార! మీ
వున్నమదేమొ, యన్ని శ్రమముం గనకుండనె మీకుఁ జేకుఱున్.

ఆ. వె. నల్లి పక్కఁజేరు, బల్లి దీపముఁజేరుఁ, బిల్లి చల్లయిల్లుఁ, బిట్టచెట్టుఁ;
బిల్ల తల్లిఁజేరు, బీదదాతను జేరు, దిక్కులేని వక్తి దేవుఁజేరు.

గీ॥ అవసరమున జందె మక్షమాలఁ దగుల్ప శిష్టులకును జెవులు చిలుకకొయ్య
లట్లె లేకరులకు నవి కలందానులు; సోమపులకుఁ గర్మసూచకములు.

క॥ శివుని జటాజూటంబున, దివి జావగవొచ్చె నంచు ధీమంతులు: త
ద్వివరమిది; వ్యోమకేశుడు, భవుఁ, దభ్రంబావమున శుపాశ్రయము గదా.

మ॥ జయలక్ష్మీ క్షితి భాగతుల్ ప్రియ తన శ్రాంత స్వయం గ్రాహ త
స్మయ సౌఖ్యామృత సాగరోర్మిచయ సమ్యక్ఖేల నవ్యాప్త శా
శయుఁ గావించిన కృష్ణరాయనిశిబిడాజిత్ప్రాంతి వైదుష్య ధు
ర్యయశస్సాంద్రుఁడు, పాలిత ద్రవిడ కర్ణాటాంధ్రుఁ డింద్రుం డిలన్;

క॥ దివిఁ బెనుదివె యొకఁ డాటెన, దివియులు కోటానఁగోట్లు దృష్టంబులగున్;
భువి రా రా జొకఁ డేలిన, రవుతులుఁ బడవాళ్ళు బంట్లు, రాజులనేకుల్.

(ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికనుండి)



ప్రజా ప్రభుత్వము.

ప్రొఫెసర్ ఆలిసన్‌ఫిలిప్సు.

1 పునాది

ఈ క్రింది వ్యాసములలో ప్రజాప్రభుత్వ సూత్రము లెంతవరకు పరిణతిచెందినవో నిర్ధారణచేయుట కుద్దేశింపబడినది. ప్రజాప్రభుత్వ స్వభావమును అనుష్ఠాన విధానమును పరీక్షింప నుద్దేశించితిని. ప్రభుత్వమనగా నేమి, దాని కాధారమేమి అను విషయములను పరిశీలింతము. ప్రజా ప్రభుత్వ సిద్ధాంతము లాచరణలో ననేక పర్యాయములు భిన్నములైనను ప్రపంచములో ననేక రాజకీయ సంక్షోభములను రూపుమాపుటకు గత్యంతరము లేనందున పునర్వ్యవస్థ గడించవలసివచ్చినది.

రాజకీయ సంక్షోభములను తగ్గించు శక్తి ప్రజా ప్రభుత్వమునకు లేదు. ఇట్లనుటలో ప్రజాస్వామ్యపు టాదర్శమును నే నేమాత్రము ఖండన చేయుటలేదు. కొన్ని కొన్ని విషయములలో నీయాదర్శ మనుభవ సిద్ధము కాదని మాత్రమే స్పష్టీకరించ దలచియున్నాను. ప్రజా ప్రభుత్వముయొక్క జయాపజయము లా యాపరిస్థితులపై నాధారపడియున్నవి. ఇట్లు విమర్శించుటలో నేను యొక్క శ్రేష్ఠమైన ప్రభుత్వవిధానమును సృష్టింతునని యూహించవలదు. ప్రపంచమున నేదియు దోషరహితము కాదు. అట్లనే ప్రభుత్వమును. అట్టిదానిని చక్కబెట్ట[...]చో సహృదయ విమర్శన మావశ్యకము.

ప్రభుత్వముయొక్క విలువ.

ప్రప్రథమమున ప్రభుత్వము స్థాపించుటలో గల యుద్దేశ్యమును మనస్సునందుంచుకొని దానియొక్క చారిత్రక పరిణామమును గూర్చి చదువుటలో నీసత్యము తెల్లమే కాగలదు. దేశమున శాంతిని నెలకొల్పి జన క్షేమాభివృద్ధికరములగు నేర్పాట్లు గావించుట ప్రభుత్వముయొక్క విధి. దీని నెల్లరంగీకరింతురుగాని ఆచరణయం దెట్లుండవలెననుటలో భిన్నాభిప్రాయములు వ్యాపించియున్నవి. ఈ భిన్నాభిప్రాయముల నటుండనిచ్చి సామాన్య జనులు నిరాటంకముగ శాంతి వాతావరణమున పని చేసికొను నవకాశము కల్పించునది ప్రభుత్వము గనుక దానియొక్క విలువను మనము సంపూర్ణముగ గ్రహించవలసియున్నది. దురదృష్టవంతుడగు మానవుని చరిత్రను మొదట పరిశీలించినయెడల ప్రభుత్వముయొక్క విలువ అమూల్యమని తేటపడగలదు. ప్రపంచములో ననేక ప్రభుత్వములు చిరకాలమునుండి వర్ధిల్లియున్నప్పటికిని, యవన్నియు సరియైనవని నుడువుటకు వీలులేదు. ప్రపంచమునందు జీవించుచున్న వారెంతమంది, మంచి ప్రభుత్వములు పాలించిన శతాబ్దము లెన్నికలవు. అసలు మంచి ప్రభుత్వము అనేది వున్నదా లేదా, అని చెప్పగలవారు లేనే లేరు. ఎచటనో, అంధకారమున మినుకుమినుకుమను వత్తివలె నచటచట మంచి ప్రభుత్వము లుండిన నుండుగాక. వాటిని నాశనము గావించి వాటిస్థానే నూతన ప్రభుత్వము లేర్పడియున్నవని యొప్పుకొనక తప్పదు. ఒకప్పుడు సత్వాధిక్యముగల ప్రఖ్యాతిగన్న పట్టణములు నేడు నామమాత్రావశిష్టములై కేవలము చారిత్రిక ప్రదేశములుగ పరిగణింపబడుచున్నవి. లా అండ్ ఆర్డరు అను సూత్రములు యే శక్తుల ననుసరించుచున్నవో, ఆశక్తుల కీపట్టణములు నిదర్శనములైయున్నవి. ఈ రహస్యమును గ్రహించినవారు, సమాజమును నంతవరకు ప్రాణము ఆస్తిని కాపాడ బద్ధకంకణులైయున్న యే ప్రభుత్వమును కూలదోయ ప్రయత్నించరు.

చిరస్థాపితమైయున్న ప్రభుత్వముల విలువను వర్ణించుటలో పూర్వ సాంప్రదాయ వాసన యున్నప్పటికిని నేను నూతన పద్ధతులకు వ్యతిరేకుడనుగానని మనవి చేసుకొనుచున్నాను. మానవుని కృషి పరిశోధనకు లోనైయున్నది. ప్రభుత్వముల విషయములోగూడ నంతే. ప్రజాసంఘము లెప్పుడును పశ్చాత్తాపమును ద్రొక్కుట కనుభవమును బట్టి తగిన మార్పులు చేయుచుండవచ్చును. అటులనే ప్రభుత్వ పద్ధతులుకూడ మార్పునొందుచుండును. ఇందుకు జాగరూకత వివేకము అవసరములు. లేనిచో నపాయము వాటిల్లును. ఏ రాజకీయ సూత్రమును శాశ్వతము కాదు. కేవలము పరిశోధనాపరికరమే. ప్రజా ప్రభుత్వ ఆదర్శములు (Democratic Ideals) లిబరల్ కక్ష సిద్ధాంతములు, కాంసర్వేటివ్ పక్షలక్ష్యములు, యేదియైనను సరియగు పరిస్థితులలో ననుష్ఠించిన లాభదాయకమే కాని యే యొక్కటియు శాశ్వతమైనదని భావించరాదు, వీటియొక్క మంచి చెడ్డలు కాలక్రమమువలన బోధపడగలవు.

షుమారు నూటయేబది సంవత్సరముల యనుభవముచేత నైరాశ్యమునకు తిరుగుబాటు సూత్రము (Revolutionary Ideal) యొక్క నిరర్థకతను కనిపెట్టి పదునెనిమిదవ శతాబ్దపు స్థితులకు మరలుచున్నారు. ఆశతాబ్దపు రాజకీయ తత్వజ్ఞ అనుభవముచే స్థాపింపబడిన ప్రభుత్వము

సమాదరణీయములని యభిప్రాయపడియున్నారు. అంత మాత్రమున సంస్కరణము కూడదని వారు వాదించి యుండలేదు. సంస్కరణము పదమునకు వారొసంగిన అర్థము వేరు. ఉన్న ప్రభుత్వమును విధ్వంసము చేసి దాని స్థానే వేరొకదాని నెలకొల్పుట వారి యభిప్రాయము కాదు. ఉన్నదానిని అనుభవముచే సంస్కరించుటయే వారి యభిమతము.

ఏ సూత్రమును బట్టి యేర్పడినప్పటికిని కేవలము సూత్రమునుబట్టి ఆ ప్రభుత్వము సర్వజనాంగీకారము బడయజాలదు. శాంతి క్షేమముల నెలకొల్పుట సరియగు ప్రభుత్వముయొక్క విధి. అటుల నిర్వర్తించనియెడల న్యాయసిద్ధాంతము నేలకూలును. తిరుగుబాటు సూత్రమున నేర్పడిన ప్రభుత్వముకూడ తన ముఖ్యోద్దేశ్యము నెరవేర్చుకొనక తప్పదు. లేనియెడల దానికిని పతనము తప్పదు. ఫ్రాంసు దేశమువలె ప్రాచీనాచార గౌరవముమీద నెలకొల్పబడిన ప్రభుత్వము చాలకాలము నిలువవచ్చును కాని యెన్నడో నదియును ధ్వంసము కాక మానదు.

ప్రభుత్వముయొక్క స్థిరాస్థిరములు దానియొక్క పునాదిని బట్టి యుండును. సర్ విలియం టెంపుల్ అను నాయన తన "ప్రభుత్వముయొక్క మూలము, స్వభావము" అను గ్రంథములో "పరిపాలన అంతయు ప్రజలచే పాలితుల యనుమతిమీద నాధారపడియున్నది. అనగా దానికి ప్రజాభిప్రాయమే ముఖ్యాధారము" వ్రాసియున్నాడు. ఏకఛత్రాధిపత్యము, ప్రజాస్వామ్యము, నిరంకుశత్వము, యీ మూడింటికికూడ టెంపుల్ గారి సూత్రము అన్వయించును. రాజు అన్యాయమునకు గడంగి దౌర్జన్యముగ పాలించుచో నిరంకుశుడగును. అట్టి నిరంకుశునికిగూడ పాలితులలో బలమైన పార్టీ సహాయము అవసరము. ప్రజాభిప్రాయములు పరివర్తనము నొందినపుడు యెట్టి నిరంకుశత్వము నేలకూలును. ఫ్రాంసులో 16 వ లూయీ యొక్కయు, రష్యాలో రెండవ నికొలస్ యొక్కయు అధికారము లిట్లే కూలినవి. కొంతమంది కూటముగ నేర్పడి నిరంకుశముగ పాలించు (Oligarchy) చున్నప్పటికి వారికి ప్రజల నాకర్షించు శక్తి గాని వారిని దౌర్జన్యముతో నణచిపెట్టగల శక్తిగాని యుండవలెను. పైవన్నిటిని పరిశీలించినపుడు, పందొమ్మిదవ శతాబ్దములోని రాజకీయవేత్తలు ప్రజాప్రభుత్వమే (democracy) ప్రజలకు మంచిదని నుడివిన తాత్పర్యము లేదు. ప్రజాధికముయొక్క యభిప్రాయము ననుసరించి ప్రభుత్వము ఉత్తమమైనదే.

ప్రజాప్రభుత్వ పద్ధతిని పరిశోధనా సూత్రముగ నంగీకరించి అనుష్ఠానములో నవసరమగు మార్పులు చేయుచున్నయెడల ప్రపంచమునందలి బాధలనేకములు తొలగెడివి. ప్రస్తుతమున ప్రజాప్రభుత్వ సూత్రము క్రొత్తది. ఎవరికిని అనుభవము లేదు. దానియొక్క ఫలితము సంతోషకరము కానిదై యున్నది. ప్రస్తుత ప్రజాప్రభుత్వ మేమూలనో కాక, రాజకీయ యొడుదుడుకులలో నుద్భవిల్లినది. అమెరికా స్వాతంత్ర్య ప్రకటనము ప్రజాప్రభుత్వమే మంచిదని చాటినది. ఫ్రాంసులోని తిరుగుబాటు దీనియొక్క శ్రేష్ఠతను వెల్లడించినది. ఈ పద్ధతిలో గల్గిన మార్పులను కొంచెము పరిశీలింతము. ప్రజల క్షేమాభివృద్ధులను కాపాడుటే యింతవరకు ప్రభుత్వముయొక్క ఆదర్శమైయుండిన నది మంచిదేనని తెల్పుకొనబడిన దనుటకు సందియము లేదు. "సరియగు ప్రభుత్వములు పాలితుల శుభమునకే ర్పడును" అని ఆల్గర్నన్ సిడ్నీ గారు నుడివిరి. "పాలితుల యంగీకారమును బట్టి ప్రభుత్వమునకు సరియైన అధికారము వచ్చును. అనగా ప్రభుత్వము ప్రజల యనుమతిమీద నడువవలెనని ముఖ్యాభిప్రాయము" అని అమెరికా స్వాతంత్ర్య కర్తయగు థామస్ జఫర్సను గారు నుడివిరి. ప్రెసిడెంటు విల్సను గారు దీనియర్థమును విపులపరచిరి. ప్రభుత్వము సక్రమముగ స్థాపింపబడుటకు ప్రజలయొక్క మౌనవాణి (indirect) అనుమతి చాలదు. ప్రజలయొక్క అభిప్రాయము లిఖితముగ నుండవలెను. అని విల్సన్ గారి అభిప్రాయము. ప్రజాప్రభుత్వములకు జఫర్సన్ విల్సన్ గార్ల వాక్యము లాధారము లగునెడల 1789 తదనంతరమున స్థాపింపబడిన ప్రభుత్వములుగూడ సరియైనవి కావనవచ్చును. వీరివురు ప్రతిపాదించిన సిద్ధాంతములు సరియైనవి కావు. వీరు కేవలము ఊహించి రాజకీయవేత్తయైన మిరాబో వాక్యముల సారాంశము ననువదించిరి. "అనుభవము బట్టి ప్రజా లాభము కొరకు మనము పిచ్చి పిచ్చి వేదాంత సూత్రములను తిరస్కరించి సంచరించవలెను" అని మిరాబో నుడివెను. సహజ సూత్రమును ప్రతిపాదించిన జఫర్సన్ లూసియానా నాక్రమించి అచటి ప్రజల యంగీకారము లేకనే వారిని పాలింపసాగెను. తిరుగుబాటు సూత్రమును తానె దిగమ్రింగెను. కాని కేవలము అమెరికా సంయుక్త రాష్ట్రము

ల లాభమున్నది. లూసితేనియా నాశనమయిందను "ప్రెసిడెంటు విల్సనుకూడ తన స్వయం నిర్ణయ సూత్రమును దిగమింగుకొని ఇటలీకి సౌతుటిరోలును, జెకోస్లోవకి యాకు బోహిమియాను యిచ్చునటువంటి సంధి పత్రము మీద సంతకములు చేసెను. మిరాబో గారి సిద్ధాంతము ప్రకారము అవసరమును బట్టి వీరు కూడ తమ సూత్రములు దిగమింగుకొనిరి. విల్సన్ గారి చర్యలను జూచి కొంతమంది ప్రశ్నింపగా "నాయొక్క వాక్యములు అనేకుల హృదయములలో నాశాబీజములు నాటినవి. నేనా వాక్యములు ననేవి స్వగ్రస్థ ఇన్ని రాజ్యాంగులను చక్క పెట్టుకొనుటకు యిటువంటి జాతు లవాంతరముండి యున్నారని నాకు తెలియదు" అని విల్సన్ గారు జవాబు చెప్పిరి.

ఇటువంటి దుర్దశను మనమెన్నడును కని విని యెరుగము. ఈ రాజకీయ యొడుదుడుకులలో నష్టములు పొందువారు ప్రజలు. తొట్రుపాటుతో తరిబోధనాప్రార్యకముగ తొక్కబడిన పద్ధతులవలన నష్టములను పొందునది ప్రజలు. ఇందులోనే ప్రస్తుతపు ప్రజాప్రభుత్వముయొక్క అనర్థక మిమిడియున్నది. అనుభవములేని నిరాడంబరపరులగు ప్రజలపయి నాధారపడియుండు రాచకీయవేత్త సులభముగ జ్ఞాపకముంచుకొని అవసరమైనప్పుడెల్ల వినియోగించుటకు తగిన పదజాలములను (Catch words) కలిగియున్నాడు. రాజకీయవేత్తలు నిత్య మిటువంటిపదములను పారాయణ చేయుచుందురు. యెటువంటి మాటల నుచ్చరించిన ప్రజ లాకర్షింపబడుదురో వారికి తెలియును. ఈ నాడు ప్రపంచములో నిటువంటి పదములను అసత్యములను కప్పి పుచ్చుటకే ప్రయోగించుచున్నారు గనుక యీరాజకీయ పదములు అబద్ధమును ప్రచారము చేయుటకేర్పడుచున్నవని స్పష్టముకాగలదు. "మానవకోటిని డబ్బుకొరకు త్యాగము చేయకూడదు" అను పదము నుపయోగించి అమెరికా స్టేటు సెక్రటరీయగు జన్నింగ్సు బ్రియన్ గారు ఒక్కమారు నలుగురను నోళ్ళలో పడుట సంభవించినది. ఇట్లనే స్వయంనిర్ణయసూత్రమను పదమును ప్రయోగించి విల్సన్ తన ప్రఖ్యాతిని గడించుకొనెను. ఒక గొప్ప దేశముయొక్క పాలకుడుగనుండి యిటువంటి మహాసూత్రమును ప్రతిపాదించుటచే బ్రజలెల్లరు నుత్సాహముతో వాని యొగ్గి విని ఇప్పుడాపదము ఆచరణలో పెట్టి యసాధ్యము కలదో యెరుగని వారి హృదయములలో మాత్రమే తాండవమాడుచున్నది.

ప్రభుత్వపు హక్కు.

స్వయం నిర్ణయమొక హక్కుకాదు. అది కేవలము అర్హతను సూచించును. వ్యక్తిగతముగ గాని సమిష్టిమీదగాని యీ అర్హత కేవలము పుట్టుకలో నుండుటయేగాక చిరకాలానుభవమునుబట్టి యేర్పడుచున్నది. ఈ సందర్భములో నొకప్పుడు అమెరికా సెక్రెటరీ ఆఫ్ స్టేటుగనున్న రూట్ గారు యిట్లు నుడివియున్నారు.

"ఆచరింపబడని సిద్ధాంతముకంటె దురవస్థ మరియొకటిలేదు. పాలితుల యంగీకారమును బట్టి ప్రభుత్వముండు సక్రమాధికారము లభించునను వాక్యమును జఫర్ సన్ గారు అప్పటి పరిస్థితులను బట్టిన్ని యేప్రజలను గురించి వారు మాటాడుచుండిరో వారిని బట్టిన్ని మాత్రమే యుపయోగించియుండిరి. లూసియానా విషయములో మాత్రము జఫర్ సన్ గారు తమ సూత్రమును పఠించి యుండలేదు. లూసియానా ప్రజలు స్వరాజ్యము ననుభవించుటకు కసమర్థులు అని ఆయన గేలటిన్ గారికి వ్రాసియున్నారు. లింకన్ గారు తన స్వాతంత్ర్య సిద్ధాంతమును దక్షిణ రాష్ట్రములకు పఠించి యుంచలేదు. అచటనున్న అంతఃకలహము (Civil War) ను బట్టి యీ అంగీకార సూత్రమునకు భిన్నముగా నూతన మార్గమును త్రొక్కవలసివచ్చినది. న్యాయమును మానవ సంరక్షణ అను నీ రెండు సూత్రముల ననుసరించి ఏ ప్రజలకయినా ఒక ప్రభుత్వము దుర్బలుల సంరక్షణ, హింస దుష్కృత్యముల నాపుట ప్రజల యంగీకారమున్నప్పటికిని లేనప్పటికిని యవసరము.

గొప్ప ప్రఖ్యాతులను పొందిన అమెరికా శాస్త్రజ్ఞులయొక్క అభిప్రాయములకు ఏదో కొంత విలువ యుండుటచే నింతగ నుదహరించితిమి. రూట్ యొక సందర్భములో "స్వయంనిర్ణయ హక్కునకంటె పరిపాలనాహక్కు (Right to Government) ప్రాముఖ్యస్థానము యీయవలసియున్నది" అని జఫర్ సన్ గారు నుడివియున్నారు. దీనిని బట్టి నానావాదములయొక్క బహూతుకత విశదము కాగలదు.

ఉమర్ ఖయ్యాము.

౧

జీవిత సంగ్రహము.

వడ్లమూడి వెంకటరత్నంగారు.

"సుకవితా యద్యస్తి రాజ్యేనకిం"

భారతీ కటాక్షమువలన నుమర్ ఖయామ్ చిత్రమును గాంచి యున్నారు. ఆయన కవితామార్గమును దెలిసికొని యున్నారు. అతని మధుకలశమును చవి చూచి యున్నారు. మఱి యాతని చరిత్రామృతమును గ్రోలదలంచ కుందురా?

సరస కవితా సంపదవలన నమరకీర్తిని గాంచిన కవిరాజులలో నుమరుఖయ్యా మొకఁడు. ఈయన పారసీక దేశవాసి. ఇతని జన్మ సంవత్సరము సరిగాఁ దెలియదు; కాని క్రీ. శ. 11 వ శతాబ్ది పూర్వార్థమున జన్మించెనని యెంచుచున్నారు. ఇతని జన్మస్థానము పారసీకదేశములో నుత్తరమున నున్న నీశాపుర మను నగరరాజము ఇది చరిత్ర ప్రసిద్ధమైనది.

ఇతని తొలుతటి నామము "గ్యాస్ఉద్దీన్", తండ్రి ఇబ్రహీం ఖయ్యామ్ అనగా నరబ్బీ భాషలో డేరా గుడ్డలు కుట్టువాఁడు డేరాలు చేయువాడు అని యర్థము. ఉమరు తండ్రి డేరాలు మొదలగునవి చేయుచు గాలము గడుపుచుండెడివాడట. సామాన్య వృత్తి వాచకమగు నీ "ఖయ్యాం" అను పదమును వినయభూషణుఁడగు నుమరు త్యజింపనిష్టము లేక తన నామము చివర చేర్చుకొనెను. కనుక నీతడు సమస్త ప్రపంచమునందును "ఉమర్ ఖయ్యాం" అనియు "ఉమర్ బిన్ ఖయ్యా" మనియు, ప్రఖ్యాతినొందెను. బిన్ అనగా పుత్రుడు.

ఆకాలమున నీశాపురములో నొక సుప్రసిద్ధ విద్యాలయ ముండెను. అచటి యుపాధ్యాయులలో నొక పండిత శిరోమణి గలఁడు. ఆపండిత వతంసుని యనుగ్రహమున అతని బోధనానైపుణ్యమున నా ప్రాంతమండలి జన సామాన్యమున నున్నత విద్య మిక్కిలి ప్రచారమునం దుండెను. మన యుమరును తన వినయ శౌశీల్యాదులచే నాతని యనుగ్రహమును సంపాదించి — కుశాగ్రమచే నాతని మెప్పించి తన నిరంతర కృషిచే నాతని యున్నవల [illegible].

ఇతని కిద్దఱు సహపాఠకులు గలరు. ఒకఁడు హసీరుద్దీన్ ఇతఁడు తూస్ నివాసి. ఇతఁడే ముహమ్మద్ తూసీ యనియు నిజాముల్ ముల్కు అనియు నితిహాస ప్రసిద్ధుఁడయ్యెను. రెండవవాఁడు ఇబ్నసబ్బాహ లేక హసన్ బిన్ సబ్బాహ అనునతఁడు. ఇతఁడును పారసీకమున నైతిహాసిక పురుషుఁడుగ నెన్నఁబడుచున్నాడు.

ఒకనాఁడు విద్యార్థులు మువ్వురును పాఠమును చదువుకొని, పాఠ విషయములను ముచ్చటించుకొనుచు నెల్లుచుండిరట. అప్పుడు ఇబ్నసబ్బాహ తనతోడి వారలం గాంచి, నాశీపుర విద్యాలయమున నుత్తీర్ణులయిన వారున్నత పదాధికారులగుదురని యనుచుందురు. మన మువ్వురలో నెవరికైన నట్టి పదవి లభించినచో నతఁడు తక్కినవారి నిద్దఱను కనిపెట్టియుండవలయును, అని ప్రస్తావించెనఁట. ఈ సంభాషణము కార్య రూపమునఁ బరిణమించెనని చరిత్రపాఠకులు తెలిసికొనఁ గలరు.

ఉమరు కవితా శిల్పమునందు మాత్రమే గాక గణితమునందును జ్యోతిషమునందును నసమాన శేముషీమంతుఁడు. గణిత జ్యోతిషములే యీయన కీర్తిచంద్రికలను మొట్టమొదట దిగంతములకు వ్యాపింపఁజేసినవి. ఈయన జ్యోతిషమునందెన్నియో లోపములను సవరించి నాఁడఁట. ఈయన 1092 వ సంవత్సరమున దేశయాత్రలు చేయ నిశ్చయించి నీశాపురమునుండి బయలుదేరి ఖురాసాను కాబూలు గజనీ బలఖ్ మొదలగు దేశములలో యథేచ్ఛముగా సంచారముచేసి తిరిగి పారసీకమునకు వచ్చినప్పుడతనికి రాజసభ యందసమాన సమ్మానము జరిగెను. భాగ్యవశమున నతని సహపాఠియగు ముహమ్మద్ తూసీయా కాలమున మంత్రిగా నుండెను. ఆయన తన మిత్రుఁడగు నుమరునకు దర్బారునందొక యున్నత పదము నొసంగఁ బ్రయత్నించెను కాని స్వతంత్రశీలుఁడగు నుమర్ అందుల కంగీకరింపక పోయెను. అంతట తూసీ యుమరునకు నీశాపుర రాజ ధనాగారమునుండి పదివేల వరరనులు వార్షికముగ నిప్పించుట కేర్పాటు చేసెను.

ఉమరు ప్రవృత్తి మొదటనుండియు విలక్షణమైనది. అతఁడు తీర్థయాత్రా సంతృప్తాంతఃకరణుఁడై యెప్పుడు తన జీవనమును నిశ్చింతగాఁ గడుపుచు లోకమునకుఁ దన యసమాన ప్రతిభా పరిచయము గలిగింప సాగెను. అతఁడు జ్యోతిషాచార్యుఁడయినను నతని యాలోచనల యందు దార్శనిక భావములకు లోటులేదు, కనుక నతని

యభిప్రాయములను - భావములను తెలిసికొనఁజాలక అంధవిశ్వాసులగు పెక్కురు మహమ్మదీయులు అతనిని స్వధర్మ విరోధియని తలంపసాగిరి. ఇంక నేమి నిందా వాక్యములు వ్యాపింపసాగినవి? కొందఱతని యెదుటనే దూషింప నారంభించిరి. ఈ కారణముననే కొందఱు మహమ్మదీయ విద్వాంసుల నయితము ఉమర్ విషయములో సదభిప్రాయము లేక యున్నారు.

తన పురజనులిట్లు కత్తులు కాగా వారికి ప్రత్యుత్తరము లిచ్చుటకంటెను - వారితోఁ దగవులాడుటకంటెను తానాపురమును వీడుటయే మేలని తలఁచి మక్కా-యాత్ర చేయఁదలపెట్టి తన వస్తువాహనాలను పెక్కుడి దక్కడనే విడిచి పయనము చేసెను. అచటినుండి తిరిగివచ్చునపుడతఁడు బాగ్దాద్ పట్టణమునకుఁ బోయెను. ఆపురమున నితని కీర్తి లత అల్లుకొనియుంటచే నితని రాక విని పురమంతయు నలంకరించి యెంతయో యుత్సాహ గౌరవములను ప్రకటించిరి, అతని వాగమృతధారల నాస్వాదించు తలంపున జనులు క్రిక్కిరిసి యుండిరి. కాని యుమరు మాత్రము తన యభిప్రాయము నేమియుఁ బ్రకటింపలేదు.

ఉమరు బాగ్దాదు పట్టణమునందును శాంతిపూర్వకము నివసింపఁజాలకపోయెను. అంతట తిరిగి తన జన్మస్థానమునకేగి తన శేష జీవితము నచటనే గడిపి 1123 సంవత్సరములో నీ లోకమును వీడెను.

ఉమరు కొండటి యాత్రలో బల్ఖ్‌లో సంభాషించునపుడు "నా సమాధి వసంతకాలమునందును నుత్తరవాయువు పుష్పవర్షము కురియుచోట నా గోరీయుండవలయును. నాసమాధి కలుగు నూతనానందము ప్రస్ఫుటమగుచుండవలయును" అని చెప్పియుండెనఁట. అట్టి స్థానముననే చివర కతనిగోరి కట్టబడినదఁట. కాని కాలవశమున నది శిథిలమయిపోఁగా నా మహాకవి యంతిమ చిహ్నమును చిరస్థాయిగాఁ జేయవలయునని తరువాతివారు ప్రయత్నము లొనరించియున్నారు.

ఉమరు తన జీవితకాలములో ననేక గ్రంథములను రచించెను. కాని యన్నిటికంటె నీకాలమున నతని రుబాయీలకు (ఒక విధమగు పద్యము) అధిక ప్రసిద్ధి గలదు. మౌలానా రూమ్ - సాదీ - హాఫిజ్ మొదలగు వారి పోకడలు ఈ రుబాయీలలోనే లభింపఁ గలవు. హాఫిజ్ తరువాత మధువు ప్రియురాలనుగూర్చి రసవంతముగ - భావపూరితముగ - చక్కని శైలిలో వర్ణించినవాఁడొక్క యుమరుఖయ్యాము మాత్రమే. ఈ వర్ణనాదులను జూచి కొందఱు ఉమరుఖయ్యామును భ్రమాత్మక దృష్టితోఁ జూచిరి కాని వివేకులగు రసికవరులకుఁ జెప్పనక్కర యుండదు.

—♦ కొన్ని రుబాయీలు ♦—

సాధ్యమైనంతవరకు ఎవ్వరిని బాధింపకుము. పరులకు దుఃఖదాయకమగు కార్యము చేయకుము. నీవు చిరజీవనము నభిలషించినచో పరులకు దుఃఖము గల్గింపక నీవు దుఃఖము నభిలషింపుము. ౧

ప్రేమ శూన్యమగు హృదయమునకు - ఆనందమయమగు ప్రేమకు తావులేని హృదయమునకు ధిక్కారము. ప్రేమా - భావముతో గడపిన దినముకంటె నిరర్థకమగు దినము మఱియొకటి లేదు. ౨

ఆయువు గడపుటయే ముఖ్యమైనచో బాగ్దాదులో నైన నేమి? బల్ఖ్‌లోనైనా నేమి? మంచిదైనను చెడుగైనను అంత్యదినము సమానమే. ౩

నే నొకనాఁడొక మనుష్యుఁడు మట్టిని కొట్టుచుండుటను చూచితిని అప్పుడా మట్టి యతనితో దీనమగు శబ్దముతో నిట్లనెను. "ఆఁగుము నన్నిట్లు పెట్టకుము కానిచో నీకును దుర్గతి సంభవించును" ౪

నేను ప్రపంచములో రెండు రొట్టెల నేరుకొని యున్నాను. ఈ మాయామయ ప్రపంచమునుండి విరక్తి నొందితిని. హృదయాగ్నిలో సాంద్రస్నేహము దానియందే కలదని చూచితిని. ౫

స్వర్గ నరక సుఖ దుఃఖాదులను గూర్చి ఖయ్యాం తన అభిప్రాయములను మనోహరముగ సర్వజన సమాదరణీయముగ ప్రకటించెను. మనసువును గూర్చియు - భగవంతును గూర్చియు నతని యభిప్రాయములు విశేష రూపముగ నవలోకనీయములు.

—♦ ఈశ్వరుడు ♦—

అదృశ్య వస్తువును తెలిసికొనువాఁడును, ఈశ్వర రహస్యము గ్రహించినవాఁడు నెవఁడును లేడు, ప్రతి మనుష్యుఁడును తనకుఁ దోచినట్లే చెప్పెను. కాని మర్మ మెవరికిని తెలియనే లేదు. అయినను ఈ పద్ధతి మాత్రము సంపూర్తి కాదు, ౧.

నా మార్గమున ననేక స్థలములలో నలవరచి యుంచి "దీనిలో, [illegible]

చున్నావు నీ యీ దేశమున లేని పరమాణు వొక్క-టియు లేదు. అంతయు నీ యీ దేశముననే యగుచున్నను నన్ను పాపియనుట వింత కాదా? ౨

నేను పాపిని దాసుఁడను సరే; నీ దయాలంత యెక్కడ? నా హృదయ మంధకారమయమే! నీ యుజ్జ్వల ప్రకాశమెక్కడ? నా భక్తి ప్రార్థనలకు నాకు స్వర్గ మొసఁగినచో నది వర్తకమే యగునుగదా; మఱి నీ కృపాళుత యేది? ౩

—♦ మధువు ♦—

నేను మధువు నానునప్పుడు నా విరోధులు రెండు వైపులనుండి "అది ధర్మకార్యవిరోధిగాన త్రాగవలదు" అని చెప్పుదురు. ధర్మవిరోధి యని తెలిసినది కాన యిఁక తప్పక త్రాగెదను. శత్రు రక్తపానము సర్వదాయుచితమే గదా ౧

గిన్నెఁడు మధుద్రవము హృదయ శతమునకు — ధర్మ శతమునకుఁ దుల్యమైనది. ఒక గ్రుక్కెడు ద్రవమూల్యము చీనా దేశముతో సమానము మధు ద్రవక టురసము వందల కొలఁది మధుప్రాణములతో నీడగును. కానఁ దీనితోఁ దుల్యమగునది మఱియొకటి లేదు ౨

మధువు నాను, పాడ్యమీ పూర్ణిమలొకదాని వెమ్మటి నొకటి వచ్చునట్లు నీవును నాయను వెమ్మట నెన్నియో నెలలు గడచును ౩

ఉమర్ నీశాపురమున తాఁజదువుకొన్న పాఠశాల యందే యధ్యాపకుఁడయ్యెను, ఒకమాఱు పాఠశాల బాగుచేయుటకై గాడిదలపై నిటికలు వేసికొని తోలుకొని వచ్చుచుండిరఁట. ఒక దినము నుమరు కొందఱు విద్యార్థులతో పాఠశాలలోఁ దిరుగుచు నెంత ప్రయత్నించినను లోపలకు రాని యొక గాడిదను చూచి నవ్వుచు దానియొద్దకేగి

"మనుష్య జన్మానంతరము పశు జన్మమెత్తి హీన స్థితి నొందితివి. మనుష్యుఁడవుగా నున్నప్పటికి నీగోళ్లు ఇప్పుడు గిట్టలయినవి, గడ్డము తోకయయినది." అను నర్థమిచ్చు రుబాయీ చదివెనఁట. వెంటనే యీ గాడిదలోపలికేగె నఁట, విద్యార్థులడుగఁగా నుమరు "దీనిలోనున్న జీవుఁడు మొదట నిచట యుపాధ్యాయ వృత్తిలోనుండెను, అందువలన నిది లోనికి వచ్చుటలేదు. తన సహచరుఁడొకఁడు గుర్తుపట్టినాఁడని తెలిసికొని యిప్పుడు లోనికి వచ్చినది, అని చెప్పెనఁట.

నుమరునకు పునర్జన్మమునందు నమ్మకమున్నట్టుల కనఁబడును. ఇందువలననే పెక్కురు మహమ్మదీయు లతనికి విరోధులయినారు.

నుమరు జ్ఞాపక శక్తి అతి తీక్ష్ణమయినది. ఒకమాఱు అసఫ్‌హాన్ నగరములో నొక గ్రంథము నేడు మారులు చదివెనఁట. తరువాత కొంతకాలమునకు నీశాపురమునకేగినప్పుడు ఆగ్రంథము నామూలాగ్రముగ వ్రాసివైచెనట

కూజఁడు తన స్థానమున నాద్యుఁడై మెఁగను.. డును అస్థానమును వీడినా అధిక సమ్మానార్హుఁడ వను పెంటి చెట్టు మఁదునకు కొఱగాదుగదా! ఉమర్‌ఖయ్యామ్ రుబాయీ లిట్టి క్షితి నేపొందినవి. ఆరుబాయీలకు యూరపులోనున్న సమ్మానము పారసీకములోగానీ, ఆసియాలో మఱియేదేశమునఁగానీ లేదు.

యూరపులో నారుబాయీ లనువదింపఁబడని భాషగాని యనేక ముద్రణములొందని గ్రంథముగాని లేదు. ఆంగ్లభాషలో నారుబాయీలు కొన్ని పదులసారులు ముద్రింపఁబడినవి సామాన్యముగా ప్రతివర్షమును ఏదో యొక విశేషముతో ప్రకటింపఁబడుచునే యుండును. Fitz Gerald అనువాద మధికాదరణ పాత్రము. ఈయనువాదమువలన నారుబాయీల కీర్తి పెంపొందినది

చిత్రపటములవలనపుస్తక సౌందర్య మభివృద్ధియగును. విషయానుసారముగ చిత్రములు చేర్చుట పశ్చిమదేశమున సాంప్రదాయమైనది. ఖయ్యాము రుబాయీలు యిట్లు చిత్రయుక్తములుగ ప్రచురింపఁదలంచిరి. ఫిట్ జెరల్డు అనువాద మింతుల కుపయుక్తమని భావింపబడినది. ఈచిత్ర సంస్కరణముతో నుమరుచర్చ యధికమయ్యెను. ఇట్లు ప్రతి ముద్రణము క్రమముగా నున్నతినొందిన యీయనువాద సాహాయ్యమున నుమరు కవితా వైభవము వ్యాప్తి నొందినది.

మధ్యాసవము.

ఉమర్ ఆలీషాకవిగారు.

ఉ॥ ఓ సఖి యీ శకుంతల శు
హూకల నిస్వనపూరపూరితం ।
బై నను సుప్రభాతమిది
యాసవ మిమ్మడు వీథి యిందు మ ।
ధ్వాసవమున్న దిప్పుడు ప్ర
తాదుల యాసులు కట్టిపెట్టు మిం ।
కే సమయంబునన్ మధువు
నే గొని మానుమి స్వర్గకాంక్షలన్ ॥

ఉ॥ ఆసవపానమత్త మతి
నై విహరించెదు నన్ను నీశ్వరో ।
పాసన శౌచశీలముల
బాయని దేవరిఁ జేరఁబోకు మా ।
వాసము స్వైరచారుల
నివాసము నీవు గ్రహించలేవుదు
ర్వ్యాసములన్ భిభీషిక ల
టంచును నెంచకుమా ప్రబోధముల్ ।

చం॥ మధువును ద్రావి మానినుల
మధ్య విహారము సేయువారలా ।
విధి నిషిధు లాహితాగ్నులగు
విజ్ఞులకంటె పదారు వేలరె ।
ట్లధికులు నీసురన్ గొను మ
హాత్ములె యాసురలోకమేగ కే ।
స్వర్గంబున దే సురాలయము
నారయ నోపున నొక్కడేసుయుక్ ॥

ఉం॥ చెలిరా నన్నను నాము పైటచెరగుఁ గా
వేఁబట్టి మధ్యాసవం ।
బుల సేవించుచు శౌచశీలతపముల్
బోకార్చి కృష్ణాజినా ।
వళులన్ గుక్కెడు నాసవంబునకునై
బేజారులో నమ్మితే ।
శిలపైనో యకలమన్న ఖాండమును వి
చ్ఛిన్నంబు గావింపుమా ।

గీ॥ అదిగో ప్రభాతకాల మదు
గడ్డునకున్ సురదావిలాంచు పో ।
ప్రద యిటక రండు కీర్తియను
ముంతను రాతిని పెట్టి కొట్టి నం ।
పదలను పెద్దకోర్కెలెడ
బాసియు జానువిలంబకేళ సాం ।
పాదవు మృదంగగాయని
సముత్సవ రాగరసాబ్ధి దేలగా ।

ఉ॥ ప్రీత సురాసవంబు నవ
నైభవరాజ్యముకంటె శ్రేష్ఠ మీ ।
భూతల తిక్తకామ విష
భోగము లావల నెట్టివేయు మా ।
శాతమధు ప్రపూర్ణకల
శంబు ఫరీదును లక్ష్మికంటె యిదా !
ముంత ప్రపూతికై ఖుసురు
మూర్ధ కిరీటముకంటె మించదే ।

శా॥ నేనిందుంటిని నా మనోహరియు నిం
దే యున్న దీసుప్రభా ।
తానంద ప్రతిపాదకంబయిన మ
ద్యంబిందు రాజిల్లు కాం ।
తా నన్నేటికి వీని మానుమను ద
త్యంతంబు ప్రావద్దగా ।
ధా నైత్యంబు లవేల చెప్పెదవు ను
ద్యంబిమ్ము ప్రాశ్యాంతినిన్ ॥

ఉ॥ దీపము మండుచున్నది ప్ర
దీప్త సుధాంశుడు వెల్గుచున్న వా ।
డోపినమధ్య భాండమట
నున్నది యాసవపానమత్తయై ।
యాపడకింట ప్రేయసి ప్రి
యంబున రమ్మనుచున్న దీమఱ ।
స్తాపము పోవ బోదును ప
దంపడి వద్దని చెప్పకో సఖా ॥

ఉ॥ భానుఁడు మన్ననాగురులఁ
బర్వెను హర్మ్య మనోజ్ఞపంక్తిపై ।
పూని యుషస్సుకై ఖుసురు
బోసెను మద్యముపాత్రిలన్ సురా ।
పానముగొమ్ము మేల్కొలుపు
పాడెడువా రపుడే జగంబునన్ ।
గానము చేసి చేసి వర
గన్ ప్రకటించిరి నీ రహస్యమున్ ॥

ఉ॥ ఓ చెలులార మీరు ప్రియ
మొప్పగ నేయెడనైన నొండొరుల్ ।
జూచుకొనంగ నోచుకొను
చో యపుడే చెలియైన సీధువెం ।
తే శమకాల్చిపోసి యిడె
నేనియు నామధువేళ నన్ను మీ ।
తో చెలువొప్పలేదు నయి
దోడని జ్ఞాపకమింత సేయుడీ ॥

* ఉ॥ ఆమధువే మతంబు హృద
యంబును మీ ప్రియురాల నాకు నీ ।
వా మధువిమ్ము నా కతి ప్రి
యంబగు ప్రాణపదంబు సుమ్మదే ।
యీ మనుజాళి దానిఁ ప్రియ
మెట్టిదొ నేర్తురు; నే ప్రియంబునే ।
యీ మధుపాత్రిఁ దాకెద ని
దేనుమి భేదము మాకు వారికిన్ ॥

* దీనినిఁబట్టి యాతని మధుప్రేమరసముగా చూపును పై పద్యములన్నియు అసలు ఉమర్ ఖయ్యాము రూబాయాత్ లకు సరియైన తెలుఁగు, ఇట్టివి దాదాపు 12 చందముల పద్యములు గలవు నే నివియన్నియు ది 12—5—25 సం॥ నాటికే తెలుఁగున భాషాంతరీకరించితిని, కాని అచ్చు వేయ సాగకున్నది.

చిదానందం

నరసింహదాసు రామగోపాలరావుగారు.

అది అనూహ్యము ఒక ప్రళయమ్ము నీను
వ్యోమగాంభీర్య మోయన మూతివిరుపు
అది అనూహ్యము దురవగాహనపు భావ
విలయ సంద్రాలు కడుపులో వెల్లివిరియు.

అన్ని యావేదనలవడి నదిమిపట్టి
పొరలుసంతోష మొక చిచ్చుబుడ్డివోలె
అనుభవసులనెల్ల కడుపులో నణచిపట్టి
పూర్ణిమలు పండు ఆకాశ భూమివోలె.

బ్రహ్మలోకంలో భాషాకాంగ్రెస్

కొల్లూరు ధర్మరావుగారు బి. ఎ. ఆం.సా. స.

ఈమధ్య బ్రహ్మలోకంలో జరిగిన భాషా విషయమై జరిగిన కాంగ్రెసుగురించి Spiritual Reuter పంపించిన ఫోర్కట్టా ప్రకటిస్తున్నాను.

అక్కడ literary administration లో చిన్న tie వొచ్చింది. చాలాకాలంనుంచి బ్రహ్మగారి భార్య అయిన సరస్వతే అన్ని branches మీదా అధికారం వహించడం కొందరికి గిట్టక, అక్కడ స్వరాజ్యవాదం వకటి లేవనెత్తేరు. దానికి ముఖ్య కారకులు Andhra Branch లో దరిమిలాను చేరిన వారిరు.

సాధారణంగా idea అనే పదార్థం ఒక బుఱ్ఱలోనే పుట్టినప్పటికీ, అదే ఒక పెద్ద movementకి కారణం అవుతుంది. అమెరికా దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి ఆధారభూతమైన idea మొదట ఒక కాఫీక్లబ్బులో నాలుగు గోడలమధ్యా పుట్టింది. రష్యాదేశాన్ని సంక్షు కల్లోలంలోకి దింపిన Bolshevism కూడా ఒక మనిషి బుఱ్ఱలో పుట్టిన బుద్ధే. అందుకే భావనకున్న శక్తి అనూనం అంటారు. ఈ revolt కూడా అలాగే originate అయింది.

సరస్వతీదేవి వుండే రాచనగరుకి ఆంధ్రపేట చాలా దగ్గరగా వుంది. ఆపేటలో వీరేశలింగం గారి వీధి చివరయింట్లో దరిమిలాను వొకాయన ప్రవేశించేరు. ఒకనాడు రాత్రి భోజనమయిన తర్వాత ఆయన easy chair లో కూచుని చుట్ట ముట్టించి news paper చదువుతూ, చిన్న కును కొచ్చిందికాబోలు, పేపరు గుండెలమీద జారవిడిచేరు. ఆ paper నారదులవారు edit చేస్తూన్న "సారస్వత ప్రపంచం" అనే వార పత్రిక. భూలోక వార్తలన్నీ స్వయంగా తెలుసుకుంటూన్నా, journalistic grandeur కోసం, నారదులవారన్నీ 'from our own correspondent' అని ప్రకటిస్తారు. చదువుతూన్న పేపరు వదిలి ఆలోచనలో పడేసరికి ఆయనకి brain లో ఒక collosal idea flash అయింది.

"మన భూలోకంలో భాషా స్వరాజ్యం కోసం కలవరం చేశాంకాని యీ head quarters లో దానిని గురించి కొంచెం అల్లరిపెడితే లాభిస్తుందేమో" అనిపించింది. ఆయనా, ఆయన హృదయం, సరేఅంటే సరే అనుకున్నారు. ఏం చల్లని వేళవ్వు డీవ్రూహ కలిగిందోకాని మరి ఆ రాత్రి ఆయన నిద్దరపోలేదు. మర్నాడు సరస్వతీదేవి యెదుట పెట్టడానికి పెద్ద Deputation ఒకటి వెంటనే draft చేసేరు, యీరీతిగా;—

"శ్రీ సరస్వతీదేవిగారి దివ్యసముఖానికి—"

తెలుగుపేట వాస్తవ్యులైన యీదిగువ సంతకాల్చేసినవారు రాసుకున్న అర్జీ విన్నపములు యేమనగా;—

"భాష అంటే భాషింపబడేది, అనగా మాటాడుకునేది "is equal to word" అని తమ వర్కాలరు యీలాగ Law Branch పెద్దుగా రయిన అమరుడుగారే అనేకసార్లు సెలవిచ్చేరు. అలాంటి భాషకి యేనాడో మా పూర్వులు మిమ్మల్ని అధిదేవతగా యేర్పాటుచేసుకున్నారు. దానికి ఒక సరియైన election లేకపోడాన్ని, మీపాలనకి Spartan rigidity వొచ్చేసింది. మా

పూర్వాల్లో మీదగ్గరకి ప్రవేశం కలుగజేసుకున్న వాళ్ళు చాలా కొంచెంమంది వుండేవారు. వారు మీదగ్గిర యిచ్ఛకం చెప్పి, మున్ముందు యెవరూ తమంత వారు కాకుండా వుండేటట్టు అనుగడుక్కీ వ్యాకరణం అంటూ 144 శిక్షను issue చేయించేరు. యీ వాక్యమూలంగా భూలోకంలోని మీ colonies ప్రజలకి మహా యిబ్బంది కలుగుతూంది. ఇదముఖ్యంగా ఆంధ్రదేశంలో జాస్తిగా వుంది. కాబట్టి మామనవి యేమిటంటే, తమ పాలనలో వున్న అన్ని జాతులవార్నీ represent చేస్తూ ఓ Congress యేర్పాటుచేసి, బ్రహ్మగారిని బతిమాలి ఒక గ్రామ్య శారదాదేవిని సృష్టింపజేసి మీయిద్దరిలో వొకర్ని election మూలంగా యెన్నుకొని, ఆ యెన్నుకోబడ్డవారు ఆ congress సలహా పొందుతూ పరిపాలనచేసే యేర్పాటు చేస్తున్నాము. ఇది American Republic మోస్తరుగా వుంటుంది. నిష్పాక్షికమైన వ్యవహారం కాబట్టి తమ ఆమోదం కూడా కావాలి. సంతకం దిద్దితే చాలి"

అని అసలు కథున సంతకం పెట్టేది మొదట. ఎవ్వరు తెల్లవారుతుంటా అని -మాస్తూకూ మన్నారు

ఆరోగంట కాకుండా కాఫీ పుచ్చుకుని, Deputation కాయితం పట్టుకుని తెలుగుపేట పాతవీధికెళ్ళేడాయన. వీధి మొగనే కొన్ని పాడిళ్ళున్నాయి. వాటినివాసులు కాలవాహినిలో అంతరించిపోయి యేకంటికీ కనపడకుండా ఖగోళంలో చుక్కలయిపోయి మెరుస్తున్నారని వాడుక. అశూన్య గృహాలన్నీ దాటివెళ్ళి ఆయన ఓ గుమ్మం యెక్కేడు. చేతుగోచుట్ట "చాటుగా పట్టుకొని, నన్నయభట్టుగారు న్నారా" అని తలుపుని ప్రశ్నించేరు. తలుపోరజేసుకొని ఓ తొలకరి మెఱుపులాంటి కన్నెపిల్ల ఈయనయెదుట మెరిసి, "స్నానానికివెళ్ళేరు; గడియో ఘడియో వస్తారు" అని చెప్పి యింట్లోకి మాయమైంది. సరే అని వీధరుగుమీద ఈయన చతికిలపడ్డాడు

ఇంతట్లో, Gold frame మధ్యనున్న మహేశ్వరుడు పట లాగు అఖండమైన తేజస్సుతో, పంచాక్షరి జపించుకుంటూ నన్నయభట్టు వచ్చేడు కోనేట్నించి.

"నన్నయభట్టుగారు! నమస్కారం"

(అందుకుని) "ఎవరు నాయనా! మీరెక్కడకొత్తవారా?

"చిత్తం నాపేరు తెలుగు పంతులండి. కొద్దికాలం కిందటే యీపేట వాసస్థుణ్నయేను. చిన్నకార్యావసరంమీద వొచ్చేను దయచేసి యీ కాగితం చిత్తగించండి"

(కొనచుట్టా చూసి) "సరే. నిష్పాక్షికం అంటున్నారు కాబట్టి యెవరు సంతకం పెట్టినా బాధలేదు నేనూ సంతకం పెడతాను. కాని ఇందులోని మీ అభిప్రాయాలతో మాత్రం నేను ఏకీభవించలేను సుమండీ!"

"నాకంతే చాలును కానీయండి."

నన్నయభట్టు సంతకం పుచ్చుకుని ఆయన గుమ్మం దిగేరు తిక్కనగారి తలుపు తట్టేరు కాని జవాబు రాలేదు.

"సరే, ఈయన సోమయాజికదా! రంభ యింటినుంచి వొచ్చేసరికి పొద్దెక్కుతుంది కాబోలు" నని ఈయన అనుకుంటూండగానే సోమయాజులుగారు వీధంట దయచేస్తున్నారు. కళాప్రపంచాన్ని పుష్పితలూగించే పదిహేను పర్వాల రసికతా, ఆయన నేత్రాంచలాల్లో తాండవిస్తూంది. తెలుగు పంతులుగారి కాయన

చెంతకెళ్ళడానికి బెదరయింది. ఆయన పెదవుల తాంబూలరక్తిమ చూచేసరికి "మదమాతంగ' అన్నపద్యం జ్ఞాపకంవొచ్చింది. ఎలాగో జంకుతూ Approach ఐ, నన్నయభట్టుగారి సంగతి యావత్తూ చెప్పి, ఆయన సంతకంకూడా పుచ్చుకున్నారు తర్వాత శంభుదాసుగారు వారి అడుగుళ్ళోనే నడిచేరు.

అత్రోవని తెలుగు పంతులుగారు కవిసార్వభౌముడు వీధిగుండా పడి, చేమకూరవారి సందులోంచి, అయ్యలరాజువారి యిళ్ళూ అవీ చూసుకొని, చిన్నయసూరి యింటిదగ్గర కొచ్చేరు. అప్పటికి సంతకాలు చాలాచేరినా అభిప్రాయంలో ఏకీభవించేవారెవరూ దొరకలేదు. చిన్నయ్యసూరిగారికి యీ Deputation కాగితం చూసేసరికి అంతా చదూకుని "అప్పకవి సంతకం లేదేమండీ?" అన్నారు.

తె; పం;- "ఆయన యేదో గణప్రస్తారక్రమంలో వేళ్ళు లెక్కెట్టుకుంటూ, నన్నిగొడవలో దింపకండి, నాతోవ నాది అన్నారు.

చి; సూ;-(నవుగుతూ) "అయ్యా, నన్నుకూడా యీవిషయంలో క్షమించాలి"

తె; పం;- "మీదయ" అంటూ నాలుగడుగులు వెళ్ళి తిరిగొచ్చి కొక్కొండ వారిబస యేది? " అన్నారు.

చి; సూ;- "ఆతర్వాత సుమ్మామే"

తెలుగు పంతులుగారు వెళ్ళేసరికి వెంకటరత్నం పంతులుగారు బైలునే కూర్చుని వున్నారు. బిచ్చగాణ్ణికూడా గ్రాంధిక శారదచేత వెళ్ళగొట్టించినట్టు కొక్కొండవార్ని గురించి ప్రతీతి వుంది. మన తెలుగుపంతులుగారు వెళ్ళేసరికి, వారు బంగారం, వెండి కాక యితరలోహాపు పద్యాలేవో ఆలోచిస్తున్నారు కాబోలు,— ఈయనా, చేతులో కాగితం చూసి, (చందా బాపతేదో అనుకునివుంటారు) "ఆర్యా, క్షమింపుడు. అపేక్షిత సహాయ మాచరింప నసంసిద్ధుడ" నని సెలవిచ్చేరు. వచ్చినపని explain చెయ్యడానికేనా తెలుగు పంతులుగారికి మరి నోరు లేచిందికాదు. చవ్వన మెట్టు దిగిపోయి యేదో జ్ఞాపకం వొచ్చిందికాబోలు. వెనక్కివచ్చి, "పోతరాజుగారి పేటలోలేరు. వారిబస యెక్కడో తమ రెరుగుదురా? " అని అడిగేరు.

కొ; వెం;-"ఎందులకు? "

అవకాశం చిక్కిందికదా అని Congress భోగట్టా అంతా చెప్పి,

తె; పం;- "అంచేత తమవంటి వారందరిచేతనూ సంతకాలు చేయిస్తున్నాను పోతరాజుగారి దర్శనం చెయ్యడంకూడా దీని నిమిత్తమే"

కొ; వెం;- "చాలులెండు పరమభాగవతోత్తముని చేవ్రాలుగొని బండవ్రాతలకు పారిశుద్ధ్యము ఘటింపదలంచిరా! ఏమి విపరీతము!"

తె; పం;- (సాహసించి) "ఏమీ? 'రాకపోవు' అని వ్యతిరేకక్త్వార్థం ప్రయోగం చేసి, ఆయన వ్యాకరణం తిరస్కరించేరు కారా! వారు ఒకవేళ నావాదం ఆదరిస్తారేమో?"

కొ; వెం;- "బాగు బాగు. ఇక్షురసపూరమున వలెను నెల్లెన నన్నితిరి.—వారు సరస్వతీ పాద పీఠి చెంగ నిరతము నుందురు, శేతనైన బొండు."

తెలుగు పంతులుగారికేమీ తోచలేదు. "సరే, Congress platform మీదికే వీరిని రప్పించొచ్చు" ననుకున్నారు.

Deputation మర్నాడెలాగైతేనేం regular channel లోనే వెళ్ళింది. పాణినిగారి ద్వారా హుజూరుకు చేరింది. వారు తర్జన భర్జన చేసి చేసి కొనకి అంగీకరించేరు. తెలుగు పంతులుగారు Congress ప్రయత్నాల్లో పడ్డారు. ముఖ్యంగా పిలవని యితర పేటల వారందరికీ శుభలేఖలు వెళ్ళేయి.

♦ ♦ ♦

మర్నాడు విజయదశమి. ఆయుధ పూజ రోజు. ఆవేళే Congress. తెల్లవారేసరికి రాచనగరు సింహద్వారంలోంచి ముసుక వేస్తే రాలకుండా ప్రజ లోపలికి పోతున్నారు. సరస్వతీ పూజ ఆరోజు జరిగితేకాని Congress జరగడానికి వీలు లేదన్నారు.

లేత సూర్యుడు సహస్రకరాలతో గిలిగింత పెట్టేసరికి శ్వేత పద్మం చిర్నవ్వు నవ్విందేమో అన్నట్టు, వెన్నెలలాగు సరస్వతీదేవి అందుమీద మెరిసింది. పాదాలదగ్గిర "క్షోణితలంబు నెన్నుదురు సోకగ" పోతరాజు అవనత శిరస్సుతో ఒక ప్రక్కవున్నాడు. లీలాశుకుణ్ణి ఒక నీలవర్ణపు మోహనమూర్తి చేయూత యిచ్చి తీసుకువొచ్చి రెండో ప్రక్క నిలబెట్టేడు. పద్మాసనంమీదనే కుడి ప్రక్క కాళిదాసున్ను రెండవప్రక్క షేక్స్పియరున్నూ కూచున్నారు. నన్నయభట్టున్ను తిక్కన సోమయాజిన్ని నడుములకి పట్టుధోవతులు బిగించి, పూజా విధానం నడిపించడానికి ఎదురుగానే కూర్చున్నారు. వారికి నాలుగడుగులు వెనక త్యాగరాజున్ను, హోమరున్ను చిరతాళ్లు శ్రుతిచేసుకుని మంగళాచరణం మొదలెట్టేరు. మిల్టను వారి చెంతనే కూర్చుని లయ కాపాడుతున్నాడు. తెర తెరిచి తెల్లి మిగతా జనమంతా "సరస్వతీ చరణ చామరాలు" యిచ్ఛావిలాసంగా వీచుతున్నారు. జనసమర్దం లేకుండా వెలుతురుగావున్న ఒకమూల నుంచి రవివర్మ సరస్వతీ నిజ విగ్రహంబట్టి తను రాసిన బొమ్మ సరిజూచుకుంటున్నాడు.

♦ ♦ ♦ ♦

పూజావిధానమంతా పూర్తయేసరికి, కవిలెకట్టలన్నీ పట్టించుకుని Librarian విఘ్నేశ్వరుడు వొచ్చేడు. భారత సంపుటం అంతా గురునాధుడేర్చి దేవి పాదాల్చెంత పెట్టేడు. Milton తడుముకుంటూ దారి చేసుకుని Paradise Lost ఆచెంత పెట్టాడు. ఎవళ్ళో Johnson అట "వల్లగా"దని వెనక నుంచి చాటుగా కేకవేసేడు; కాని యెవరూ వినిపించుకోలేదు. Arnold మాత్రం ఆ పక్క నించి "keep quiet" అన్నాడు. ఇంతట్లో కస్తూరి తిలకం పెట్టుకుని శృంగార పురుషుడు ముందు కొచ్చి నైషధం ఎదటపెట్టేడు. సరస్వతీదేవి యీ వచ్చిన వారి కందరికీ ఒకొక్కపుష్పం యిస్తే, అది కళ్ళకద్దుకుని ఒకొక్కరే వెనక్కెడుతున్నారు. శ్రీనాధుడు వెనక్కిపోతూవుంటే విఘ్నేశ్వరుడు గబగబ ముందుకొచ్చి, "మన Library అడుగుని పడిపోయి యేమూలవుందో ఈయన పుస్తకం ఒకటి దొరికింది" అంటూ శాలివాహన సప్తశతి యెదట పెట్టేడు. సరస్వతీదేవి అదిపుచ్చుకొని చెంత పెట్టుకుంది. తర్వాత కృష్ణదేవరాయలు పెద్దన్నతో జతపటాలు వేసుకొని ముందుకొచ్చి మనుచరిత్ర దాఖలు చేసేడు. ఆవెనుక వొచ్చి పడ్డాయి పంచముఖి రుద్రాక్షల్లాగు ప్రబంధాలు. కడపట్ని తిరపతి శాస్త్రిగారు వచ్చి వారి వుభయ భాషా గ్రంథాలున్ను దాఖలు చేసేరు.

సరస్వతీదేవి అవి పరీక్షించబోతూవుండే సరికి, Reception Committee President నారదులవారి వీణానాదం వినిపించింది. వెంటనే జనప్రవాహమంతా Congress మైదానం వేపు మళ్ళింది. సరస్వతీదేవికూడా బయలుదేరి కాంగ్రెస్పెండాలుకి వొచ్చింది.

♦ ♦ ♦ ♦

ఓహో హో హో! అక్కడ తెలుగు పంతులుగారి హడావిడి యేంచెప్పను? ప్రాచ్యుల్ని నమస్కారాలతోటీ, పాశ్చాత్యుల్ని Shake hands తోటీ receive చేసుకుంటున్నారు. పిన్న పెద్దల్నున్న వారందరకీ తమ Cause యావత్తూ explain చేస్తున్నారు. బ్రహ్మగారు బలవంతంమీద అనుగ్రహించిన గ్రామ్యశారద pulpit దగ్గరే కూచుంది. పాశ్చాత్యుల్ల కిచకిచలూ ప్రాచ్యుల ఫెళఫెళలూ యేకమై ఒకానొకవైన dissonant harmony create చేసేయి. గుడారం అంతా అతి కోలాహలంగా వుంది. సరస్వతీదేవికూడా వచ్చి గ్రామ్య శారద కెదురుగా pulpit అవతల పక్క కూచుంది.

సభ్యులందరి ఆమోదంమీద దేవగురువైన బృహస్పతి Presidential chair అలంకరించేరు. నారదులవారు Reception committee తరఫున అందరికీ స్వాగతంచెప్పి, programme కాయితం president గారిముందట పెట్టి, pulpit మీదే వోపక్కని కూచున్నారు.

President గారు లేచి నిలబడి, యథావిధిగా సభాపతిత్వానికి తమ అనర్హత తెలియచేసుకుంటూ (సంస్కృతంలోమాత్రం తమ కింకా అనర్గళం లేదని వుండదనే సభ్యుకమ్మే ప్రతివారికీ. ఉపోద్ఘాతం), అయినా ఆస్పదవి ఇచ్చినందుకు తమకృతజ్ఞత తెల్పుతూ, నెత్తిమీదికి బరువెలాగో తమ అందరి సహాయాన్నీ దింపుకుంటా" నని దాసభావం సూచిస్తూ, ఓ అరగంట ప్రాణాలు విసిగించి, అటూ ఇటూ శరీరాన్ని నాలుగు మాట్లు ఒదిగించి, కార్యక్రమం ప్రకారం తెలుగు పంతులుగార్ని subject open చెయ్యమన్ని invite చేసి, సులోచన లజోడు సర్దుకుని, చతికిలబడ్డారు.

ఈ లోపుని తెలుగుపంతులుగారు Deputation, కాగితాలు (కలహభోజుడుగారి స్వకీయ ముద్రాక్షరశాలలో ముద్రితములు) తెగపంచి పెట్టేరు. Call for చెయ్యగానే వుత్సాహం సూచిస్తూ pulpit మీదికి ఓ దుముకు దుమికి సభంతాకలయజూసి, యిట్లా మొదలెట్టారు Mr. President, ladies and Brethren, (Andhra quarter లో కలకలం) అయ్యా ఇంగ్లీషులో మొదలెట్టేనని కాబోలు మా Andhras లో hissing పుట్టింది. మొకట్నించిన్నీ ఇంగ్లీషులోనే వోనమాలు దిద్ది వాణ్ణి కాబట్టి, అపూర్వవాసన వదల్లేదు. కాక, ఇక్కడికి వొచ్చేసిన పిదప దేశభేదాలన్నీ Provincial and dialectical differences ప్రాయమే అయిపోతాయి; ఏభాషైనా ఇక్కడ అర్థం కాదన్న బాధ లేదు. కాబట్టి అట్టేవి పాటించవద్దని నా ప్రార్థన.

ఈ మహాసభ convene చెయ్యడంలో నాఅభిప్రాయ మేమిటో, Deputation చదివిన వారందరికీ తెలిసేవుంది. Grammar అనే చెఱనుండి భాషని విడిపించడమే నా end and aim. ఈ limitations లో పడిపోయి భాష నిర్జీవమైపోయింది. అనేకమందికి ఉచ్చారణశక్తి, భావపటుత్వం, ఉండీలేని లోపమైపోయింది. ఈఅనాచారం, ఆంధ్రుల్లో ఎక్కువగా వుంది. ఇవ్వాళ దివ్యసభవార ఆ chains విడగొట్టుకుని విచ్చల

విడిగా కావ్యాలు రాస్తున్నారనీ, అవి తంటాలు పడి Text book Committee కి నచ్చచెపుతున్నారనీ, ఈమధ్య నారదుల వారి పత్రికలో చూసేను. చాలా ఆనందమైంది. కాని వారికి success రావడానికి, అసలు throne దగ్గిర మార్పు కలుగజెయ్యాలి. అదే నా ప్రయత్నం.

ఏభాషలోనైనా, నిజమైన కవి అన్నవాడు Grammar కి లోబడకుండా, మాటాడే dialect లోనే రాసేడుకాని, ఏదో dead language ని పట్టుకుని దేవులాడ్లేదు. కావలిస్తే మీా హోమర్ని షేక్స్పియర్ని అడగండి. Burns దొర గారు కేవలం నా మనోస్వరూపం. ఆయన కేవలం low class people మాటాడే భాషలో రాసేడు. మా తెలుగు భారతం రాసిన కవిత్రయం వారి times లో వాడుకలో వుండే భాషలోనే రాసేరని, డంకా మీాద దెబ్బకొట్టి ఋజువు చెయ్యగల మహానుభావులు ఆంధ్రలోకంలో వున్నారని తెలిసి నాకు మహానందం అయింది. Burns ను మింగేసే country ballads బైల్దేరినాయట. పట్టింటి కబుర్లే నడివీధిలో పత్రికలు ప్రకటిస్తున్నాయట. నామతంలో ఆ ధ్రీభాషకిది Golden age కాని యింకా opposition చాలా జాస్తీగా వుందట. పూర్వీకపు పద్ధతులు వదలకుండా కూర్చుని చాలామంది యీ Rennaissance ని hate చేసి అణగదొక్కెయ్యాలని చూస్తున్నారట. ఈ వుపద్రవం తప్పించడమే నా ఆశయం.

కాబట్టి సంఘం మొలాగైతే తనని శాసించిన మోసెవుని కాదని చెప్పి మారుమనువు వెళ్ళిపోతూందో, అలాగే, యీ literary bureaucracy ని overthrow చేసి Democratic lines మీాద వొక Republic యేర్పాటు చేయవలసిందని నా ప్రార్థన."

అని conclude చేసి తెలుగు పంతులుగారు దిగిపోతూ, ఆదవ్వట్ల గొడవలో pulpit పక్కనున్న గ్రాంధికి shakehand ఇచ్చి "I wish you every success" అని ఆశీర్వదించి ఆవిడ పక్కనే చతికిల బడ్డారు.

ఆ తర్వాత, త్రికాలవేత్తయైన Quarrel-Tiffin గారిని General Literary condition గురించి సెలవివ్వమని President గారు కోరేరు.

నారదులవారి లెక్చరు.

"హరినారాయణ, హరినారాయణ,— ఆదిని దేవభాషలోనే మనుష్యులుకూడా మాటాడుకునేవారు, రాసేవారు. అది కాలధర్మం కొద్దీ కాలధర్మం పొందింది. దాని జన్యం అయిన Latin, Greek భాషలు పాశ్చాత్యులకి భాషాభిక్ష పెట్టి అంతరించేయి. రానురాను ఒక్కొక్క ఖండంలోనే అనేక భాషలు పెచ్చు పెరిగేయి. ప్రస్తుతం భూలోకంలో ప్రభుత్వంతోపాటు భాషలోకూడా యింగ్లీషువాడి ప్రాబల్యమే ఎక్కువ తూంది. సంస్కృత జన్యంఅయిన ప్రాచ్యభాషలకి కూడా యింగ్లీషు ధసరుతగిలి అవి మార్పుచెందుతున్నాయి. అట్లా మార్పుచెందుతూన్న వాట్లో ముఖ్యమైంది తెలుగు ఇంగ్లీషువారిని వారి భాషను వారి ఆచారాలనూ, బోధపర్చుకోడంలో ఆంధ్రులనేకవిధాల పొరపాటుపడుతున్నారు. ఆంగ్లేయులికి స్వదేశాభిమానం స్వభాషాభిమానం చాలా యెక్కువ. వారి నవల్లోను, నాటకాల్లోను, కథల్లోను, జాతీయత వెల్లివిరిసిపోతూ వుంటుంది. Shakspeare తాలూకు చారిత్రక నాటకాలు తీయించి చూడండి; ఇంగ్లాండు అంటే భూలోకవైకుంఠం అన్నాడు. వాళ్ళ

Ivy వాళ్ళ oak వాళ్ళ snowdrifts మొదలైనవే వాళ్ళు వర్ణిస్తూవుంటారుగాని, హిందూదేశపు ప్రకృతి శృంగారం వూసెత్తరు. ప్రతీదీ nationalise చేసుకునే పద్ధతిగా రాస్తారు. ఇప్పుడిప్పుడాంధ్రులుకూడా ఆంధ్రాభ్యుదయాన్ని కీర్తించమని తమ్ముళ్ళో చెల్లెల్లో address చేస్తూ జాతీయగేయాలాప్రిస్తున్నారు. అది ఆనందించదగిన సంగతి కాని, యింకా కథలకీ నవలా రచనలకీ మాత్రం పాశ్చాత్య సూచకమైన బంగాళాలు, క్రోటన్లు, ఏదీకానివేళ టీ తాగుడులూ, అడుగడుక్కీ కాగితపు సీమ చుట్టలు ముట్టించడాలు, యివే బుద్ధికి పొడగడుతున్నాయి కాని, ఒకరూ "నా" అనుకోదగిన జాతీయాచార వ్యవహారాలు గ్రంథాల్లో పునరుజ్జీవింప జెయ్యకుండా వున్నారు. అయినా కాదికి పైగా యింకా ఇంగ్లీషువాళ్ళలాగు పేర్లు తెగ్గొట్టుకు పెట్టుకోడం యిప్పుడు ఆంధ్రులికి కాగా వట్టి ఘన వెఱ్ఱి. అందులోనైనా, బుద్ధి ప్రయోగించరేమో అంటేసున్న. అనాదిగా వస్తూన్న గృహనామం విడిచిపెట్టి, ఒక్కపేరు మాత్రమే రాసుకోడం ఇప్పుడు ఆంధ్రలోకంలో ప్రబలంగా వున్న వ్యాధి. Shakespeare, Milton, Wordsworth, మొదలైన ఇంగ్లీషు కవులంతా పూర్తిగా పేరు రాసుకోక, పై ఒక్కొక్క ముక్కే రాసుకోడం ఆంధ్రులు చూసేరు; వాత బెట్టుకొన్నారు. కాని "Shakespeare" మొదలైనవి కుటుంబాల పేర్లే. "William" మొదలైన అసలు పేర్లు త్యజించేరు. అందరు ఇంగ్లీషు కవులూ అలాగే. "సుపుత్రః కులదీపకః"— నాయనా నువ్వు కీర్తి గడిస్తే ఫలానా వంశంలో పుట్టినవాడవి చెప్పి నీ వంశప్రతిష్ఠ నిలబెట్టాలి. అలా చేస్తూన్నవారు వంగదేశీయులొకరు. William Shakespeare లో William విడిచిపెట్టేసు కదా అని, ముందు వొచ్చేయింటిపేరు మంటగలిపి తమ పేరు మాత్రం రాసుకుంటూన్నారు ఆంధ్రులు. వంశప్రతిష్ఠ నిర్మూలం చేసే యీ దురాచారం జాతీయ ప్రతిష్ఠని రక్షిస్తుందా?

ఇంకను ఆంధ్రభాష యెలాగుందంటే,— గ్రామ్యంలో నానారకాలూ బైలుదేరుతున్నాయి. గ్రామందాటితే గ్రామ్యం మారుతుంది. గ్రామ్యానికి సిఫుంటువస్తున్న మాట యీ సృష్టిలో కుదరదు. ఆ గ్రామ్యం, భాషకే కాక కథల యితివృత్తాలికికూడా ఆవేశిస్తూంది. నలుగుర్లో నిర్మొహమాటంగా చదువుకునేందుకు వీల్లేని అసభ్యపు చెత్త బైలుదేరుతూంది. వాట్లో యేదో మహాపాపదేశం వున్నట్టు పత్రికలవాళ్లు కూడా ప్రకటిస్తున్నారు. ఈ అనాచారం కట్టిపెట్టే యేర్పాటు ప్రస్తుతం వాఙ్మయ పరిషత్తులు వాఙ్మయ సభలు చేయగల్గినా వుంది కాని, మనం యిక్కడ చేసేదేమీ లేదు.

ఇహ, కవులమాట — దుఃఖం, కళా, అంటే యేమిటో యెరగనివాళ్లు కవులై పోతున్నారు. ఓహోహో! ఆంధ్రలోకంలో యెక్కడచూసినా భావకవులు, ప్రణయ కవులు, మర్మ కవులు అంతరంగంలో లేని భావం, అనుభవంలో లేని ప్రణయం, అర్థంలేని mysticism, ఇంటికొక Shelley, Keates లు కుక్కమూరికైపోయారు. Browning కంటె నాంకేశపాకం వెలిగించేవాళ్లు లెక్కకి మీరిపోయేరు. ఈ నారికేళం మాత్రం పిశాచ హస్తగతం అయిపోతూంది.

పాపం, మన తెలుగు పంతులుగారు చూపి వదలిపెట్టిన మార్గం ఒకరూ సరిగా బోధపర్చుకోలేదు "హాస్యరసోద్దీపకంగా వుండే comedy

లో గ్రామ్యం వాయవద్దన్నా" అంటే ప్రతి వాళ్లూ serious subjects కి కూడా అదే వుప యోగిస్తున్నారు కొళ్లు దోలసుంచి కోట్లో కబుర్లు కనుక్కునే పిచ్చి enterpris ng spirit అంధుర్లదేది. ఇప్పుడు తెలుగు పంతులుగారు చెప్పిన comedy అయినా, గ్రామ్యంలో వుండడం తోటే, వొక దశనాటికి అజల్లాకే ఆ పుస్తకం యొక్క glamour తగ్గిపోతుంది నీతి దప్పిన మనిషికీ నియమం లేని భాషకీ, యెలా గౌరవం కలుగుతుందో చెప్పండీ ? "తీరికూచుని, భాషని శాసించడానికి నన్ను శాంభక్తివడ"ని అతణ్ని ఆశీర్వదిస్తూ వున్నారు. శాసించడం శాసింపబడడం అనేవి సృష్ట్యాదిగా వస్తూ వున్నవి అవి లేకపోతే society యెక్కడున్న. పందిని దబ్బుర పిల్లల్ని పెట్టమని శాసించిన సృష్టికర్త, అరిటిచెట్టుకి గెలవెయ్యగానే ఆయువు మూడించడమేమి? ప్రకృతి కాంత దీనికంటె అని యెక్కువ ఆ మో దబాయికస్తుందా ? అట్టిది నాస్తి. సృష్టికర్త లేవశాసనాన్ని పాటిం తెలవడానికి ఆ Divine spark తప్పు పనానికి నాల్యదయానికికూడా, శాసించడం శాసింపబడడం, నైసర్గికం. చిత్త మాటాడ నేర్చే రోజుల్లో ప్రతివస్తువుకీ, యేవుచ్చారణ సాదృశ్యంచేతనూకూడా సాధింపడానికి వీలులేని కొత్త నామకరణాలు చేస్తారు అప్పుడు సరిగా వుచ్చరించలేని మాటలు దిద్ది చెబుతున్నారు కారా ? "నాయనా ఆమాట అలాగు వుచ్చరిస్తేనేకాని, ఆఅర్థం నీభావంలో వుదని యెదటివాళ్ళకి తెలీదు; అంచేత సరిగా పలకాలి" అనేకదా మీ అభిప్రాయం. పరస్పరభావ ప్రకటనకి పుట్టిందిభాష. ఏనాడో భాషలేనిరోజుల్లో, భావప్రకటనకి ఆయా ప్రకృతి వస్తువుల రూపాలే లిఖించేవారట. జనులు రాను రాను, అదిsimplify చెయ్యడానికి ప్రతివస్తువుకీ ఒక విధమయిన ఉచ్చారణ పూర్వక ధ్వని యేర్పాటు చేసేరు. ఎవరూ ? అందరు మనుష్యులూ తమలో తాము అన్యోన్యంగా ఆలోచించుకునే అది కేవలం Democratic. step తర్వాత దేశభేదాలని బట్టి కాలభేదాలని బట్టీ, ఉచ్చారణలో కొంచెం మార్పులు వొస్తే, ఒక్కొక్క పరిసరంలో వున్న జనులు, మళ్ళీ ప్రతిశబ్దానికీ సాధ్యం అయినంతమట్టుకు ఏ తరూపమే ఖాయపర్చి ఇలాటి చిక్కు మరెన్నడు తటస్థించకుండా, భాష యెల్లకాలం సుబోధంగావుండేటట్టు ఆఖాయపడ్డ రూపాలే గ్రంథస్థంచేసి శాసించేరు, తెలుగు పంతులుగారుచెప్పిననరస్వతీ Bureaucracy ఇందులో యేమీ లేదు.

అందుచేత, నాయనా ! గ్రామ్యంరాస్తే శాశ్వతత్వం వుండదు. అందరికీ సుబోధం కాదు. నేను తెలిసినా కొన్నాళ్ళకి తెలీదు కాక, "వస్తుంది" అని రాయగలిగినవారు "వచ్చుచున్నది" అనిరాసి అంతమాత్రాన్న, physical గా అలసట వస్తుందా, లేక mental గా పనువు పడిపోతుందా ? అయితే, మాభూలోక వు correspondent , ఈ Congress భోగట్టా అంతా గ్రామ్యంలో ప్రకటిస్తాడని నాకు తెలుసును. ప్రజలంతా అలా రాస్తేగాని చదవరేమో అనే భయంచేత నేను అలాగే రాయమన్నాను. ఇంతకూ ఈ భోగట్టా వెంటనే ప్రజలకి తెలీడానికే గాని శాశ్వతంగా భాషకిది అవసరంలేదు. ఈవిషయం యావత్తూ బుర్రకెక్కి ప్రజలంతా గ్రామ్యం పద్ధతి విడిచిపెడతారనే ఆశయం గట్టెక్కితే చాలును, మా Corresp ndent కి (గుచ్చుకున్న ముల్లుని ముల్లుతోనే తీసినట్టు)

ఈ గ్రామ్యాం రాయడపు పాపకర్మ-విమోచనం అవుతుంది.

అయ్యా, ఇంకొక్క విషయం సూచించి ముగిస్తాను పూర్వం చేపల బుట్టల్లినట్లు ప్రబంధ యుగాంతాల్లో, తెలుగు కవిత్వం వుండేది కాని యిప్పటి జనులకి, ఆబుట్ట అల్లడానికిన్నూడా బద్ధకం అయిపోతూంది. ఎక్కడి కక్కడికి ఆ రేకులే ఓకట్టగట్టి పారేస్తున్నారు. వాటినే ఖండకావ్యాలంటున్నారు. ఆరేకులు వొక బుట్ట కింగా పాఠకులల్లుకునే దుకేనా అవకాశంలేకుండా వుంది. విరజిమ్మివున్న చెత్త తుడిచి ఓమూల పోగుచేసినట్టుంటున్నాయి భాషకు వాటి అవ శ్యకతావుపయోగం యిప్పుడు వర్ణించడాని కవకాశం చాలదు

కాబట్టి యింతతో విరమిస్తూ, సావధానంగా మీరు విన్నందుకు కానందిస్తున్నాను. హరినారాయణ అహామస్మి"

♦ ♦ ♦ ♦

తర్వాత Presidentగారు వోమాటు సకిలించి నిల్చుని యిట్లా సెలవిచ్చేరు:—

"సభ్యులారా, చెప్పవలసిన విషయ మేదో నారదులవారే సమగ్రంగా సెలవిచ్చేరు. ఇంకా విపులంగా యేమనన్నా చెప్పదల్చుకున్నవా రుంటే రావలిసిందని కోరుతున్నాను. (సభలో నిశ్శబ్దము) ఉభయ పార్టీల వాదనలు ఎలా గున్నా, న్యాయంవల్ల ఎన్నిక పద్ధతి మంచిదనే, నా అభిప్రాయం. ఇవ్వుడు Ballot box మన కవసరం లేదు. గ్రామ్యశారద తరఫున యిష్టమైన వారంతా చేతులెత్తాలని కోరుతున్నాను."

నిర్ణయంగా తెలుగు పంతులుగారు గ్రామ్యవు జెండాలాగు ఎత్తేసుచెయ్యి. ఓమూలనుంచి ఎవరో చెయ్యెత్తి, ఏమి టనుమానించేరో మళ్ళీ చప్పున దించేసేరు. "వీరేశలింగం గారే" నని గుసగుసలు మాత్రం వినిపించేయి. Burns దొర గారిని చెయ్యెత్తమని యెవరో ప్రోత్సహించేరు. కాని, ఆయన "No, no, I woul ! have expressed the same ideas better, in chaste language. I re ret, I cannot sympath'se with my own works of the past," అని అంగీకరించేరు కారు.

♦ ♦ ♦ ♦

అంతటితో కాంగ్రెసు ముగిసినది. జయ ప్రదంగా సరస్వతీదేవి తన train తో నిష్క్ర మించింది తెలుగు పంతులుగారు తప్ప. మరె వరూ గ్రామ్య సరస్వతిచెంత లేరు. "నా మాటేవిటిహా"నంది ఆవిడ. "పర్వాలేదు. బ్రహ్మ దగ్గిరకేవద. చిన్న plan ఏదేనా వేద్దాం"అన్నారు తెలుగు పంతులుగారు.

ఇద్దరూ సృష్టికర్త దగ్గరకెళ్ళేరు. వాళ్ళ cause plead చేసుకున్నారు. బ్రహ్మ కరుణించి గ్రామ్య'సరస్వతి నుదుటిమీద. యిట్లా రాసేడు ఏమని ?

"కొంతకాలం ఆంధ్రలోకంలో మాత్రం నిన్ను ఆదరిస్తారు. అక్కడే నువ్వుండాలి అచిర కాలంలోనే నీకు సమను పంపిస్తా, చక్కా వద్దూ గాని" అని.



[1] ఛత్రసాలుమహారాజు

కానూరి వెంకట సుబ్బారావుగారు,
సారస్వతసమాజము

ఛత్రసాలు మహారాజు భారత వీరులలో నొకఁడు. ఔరంగజేబు[1] మొగలు గజ కుంభస్థలమును భేదించి మహారాష్ట్ర సామ్రాజ్యస్థాపన జేసి తన దేశమునకు స్వాతంత్ర్య శ్రీని సంపాదించిన శివాజీకి[2] వలె బుందేలు ఖండమునకు స్వాతంత్ర్యశ్రీని సంపాదించిన మేటిమగఁడు. శివాజీ ఛత్రసాలులు సమకాలీకులు. భారతదేశము మొగలులబారి కోర్వలేక అల్లకల్లోలమై నాయకులకొరకెదురు చూచుచున్నతరి యుద్భవించిన వీరులు. వీరిరువురి బాల్యదశయు నొక్కరీతిగనే కష్టదశలో గడచెను. శివాజీ యేర్పరచిన బాటనే పోయి బుందేలుఖండ రాజ్యమును సాధించి ఛత్రసాలుడు స్వతంత్రరాజై చిరతరకీర్తుడాయెను.

2 బుందేలు ఖండము.

బుందేలుఖండము మధ్య హిందూస్థానములో నొక దేశము. ఇది ప్రస్తుతపు అలహాబాదు సబు డివిజనుగా యేర్పడిన హమీరుపురము. జాలౌను, జాన్సి, లలితపురము, బందా, అను బ్రిటిషు జిల్లాలు దీనికుత్తరమున యమునానదియు, పశ్చిమమున గ్వాలియరు నున్నవి. యమునానది శాఖయగు సింధునది యీ ఖండమును గ్వాలియరునుండి వేరుచేయుచున్నది. తూర్పు దక్షిణ యెల్లలు చరిత్రకారులు సరిగా నిరూపించలేదు. మాల్వాదేశమువరకు దక్షిణసరిహద్దని మొగలు రాష్ట్ర విభాగములవలన తెలియుచున్నది. ఇది ప్రస్తుతము 13 జమీనులుగ నున్నది. అందు అజ్ఘర్, పన్నా, సంతారు, చర్ఖారి, ఛత్రపురము, దాటియా, బెగవారు, అగాగడు ముఖ్యములు. ఈదేశము మిట్ట పల్లములతో నిండి యున్నది. బెందకల్, పన్నాబందారను మూడు పర్వత పంక్తులచే నీఖండము విభజింపబడుచున్నది. నదులు యమునా నదిలోనికి ప్రవహించుచున్నవి. అందు సింధు, బెట్వా, కేన్, ధైగాం, పైసిరి, టన్సు, పహుజు, ధాసన్, బెర్మా, ఉర్మల్, చంద్రవాల్ మాత్రమే. వ్యవసాయము చెరువులు, సెలయేళ్ళ ఆధారమున చేయుచుందురు.

ఈ దేశమునకు పరిపాలకులగు బుందేలుల వలన బుందేలు ఖండమని నామము కలిగినది. ఇప్పటికిని బుందేలులు తాము గహార్వారు రాజపుత్ర సంతతివారమనియు, వింధ్యాచలముననున్న వింధ్యావాసినీ దేవిభక్తుడగు పాంచాము సంతతివారమనియు, సూర్య వంశజులమనియు చెప్పుకొందురు. వారియెడ యిప్పటికిని ఆశౌర్యము, గౌరవములు కలవు. బుందేలులు బందా[?] యను పెరిమ్యునుసంతతి వారని మహమ్మదీయులు చెప్పుదురుకాని హిందీలో బుంద్ అను పదమునకు "ద్రవబిందువ"ని అర్థము కలదు. దీనికి సంబంధించి, వింధ్యావాసినీదేవి కొసంగబడిన రక్తపు చుక్కలని యనేక గాథలు కలవు.

3 పూర్వీకులు.

క్రీ॥ శ॥ 1531 లో బుందేలులు ఆగ్నేయము నుండి బుందేలుఖండమును ప్రవేశించిరి. వీరిని గురించి చరిత్రకారులంత విస్తరించి వ్రాయలేదు. 1531 లో రుద్రప్రతాపుడనునాతఁడు అర్చాను నిర్మించెను. ఆసంవత్సరమే ఆతడు చనిపోయెను. అతని పుత్రుఁడు మొగలుబారి కోర్వలేక సంసారముతో మహోవా యను గ్రామము జేరి

---

1 వ్యాసరచనకాధారములు ; 1 Aurangazeb 2 Sivaji Judinath Circar 3 Later Mugals Irvine 4 మహమ్మదీయ మహాయుగము కో వేం॥ లక్ష్మణరావు 5. Encyclopedia Britanica

కాలక్షేపము చేసికొనుచుండెను. తరువాత అక్బరు కాలములో మొగలు యువరాజగు సలీము (జహాంగీరు) ప్రోత్సాహముచే అక్బరు మంత్రియగు అబుల్ ఫజులను చరిత్రకారుని హత్యగావించి రుద్రప్రతాపుని మనుమఁడు భీరుసింగు దేవు బుందేలులకు జీవకళ వోసెను. తరువాత నాలుగు తరములవరకు చరిత్రయే లేదు. ఛత్రసాలుని తండ్రియగు చంపతురాయుని సాహసోద్రేక కార్యములవలన బుందేలుల నామము ప్రపంచమునకు వెల్లడియైనది.

చంపతురాయి బుందేలుడు మహోవాకడనున్న మూర్బరియ అను గ్రామమున జననమందెను. ఇతఁడు చాల బీద స్థితిగల వాడగుటచే దుష్కార్యములకుగాని శౌర్యమునకుగాని వెనుదీయని అడవిజాతుల వెంటనిడుకొని దేశమును దోచుకొనుట కలవాటుపడెను ఆగ్రాదాటియు రాజులీతని తమ ప్రదేశములకు రావలదని వారించిరి. చంపతరాయియు నాప్రదేశముల వదలి దంగియ దేశముదండెత్తి విజయముగాంచెను. ఇతఁడు బుందేలు రాజగు ఆర్చా రాజునకు కప్పము కట్టుచుండెడివాడు. భీరుసింగు దేవుని పుత్రుఁడగు జుజారుపక్షమున బయలుదేరి మొగలు సామ్రాజ్యము నెదిర్చెను. మొగలు చక్రవర్తియగు షాజహాను జుజారును చంపగలిగినను చంపతరాయి నణచలేక "కుంచ్" పరగణాయు, సైన్యమున గొప్పపదవియు నాతనికొసంగి సంధిచేసికొనెను. షాజహాను అగ్రసుతుఁడగు దారా, జుజారుని పుత్రుడగు పృథ్వీరాజువలన తొమ్మిదిలక్షల రూపాయలు పుచ్చుకొని చంపతరాయుని కిచ్చిన జాగీరు పృథ్వీరాజు కిచ్చి యాతని కోపమున పాలాయెను. చంపతరాయుఁడు సమయమునకు వేచియుండెను.

ఔరంగజీబు దారాలు సింహాసనమునకు పెనగులాడునపుడు చంపతరాయుఁ డౌరంగజీబు పక్షమునఁ జేరి యాతని కెంతయో సహాయ మొనర్చెను. గాని ఔరంగజేబు సింహాసన మధిష్ఠించిన కొలది కాలములోననే తనకొనర్చిన యుపకారము మఱచి కృతఘ్నుఁడై యాతని నవమానపఱచెను. జబ్బుస్థితిలో నున్నను చంపతరాయుఁ డాయవమానమునోర్వలేక నోర్వలేక యుద్ధసన్నాహములు చేయుచుండెను. ఔరంగజీబునకు తెలిసి చంపతరాయుని కృతిమోపాయమున నెట్లనో మట్టుపెట్ట నంకరించుకొనెను ఔరంగజేబు సైన్యము లాతని కనుగొనగినను, చంపతరాయుఁడు తనవలన సహాయము పొందిన యిందద్రమాను నింటికండ జేరతలచెను. దురదృష్టమునకు తగినటుల ఇంద్రమానుఁడెటకో వెడలిపోయెను. ఇంద్రమాను సైనికులమనియు మొగలుబారినుండి తప్పించి ఇంద్రమానుని రాజ్యమున చేర్తుమనియు చెప్పి దండీరులు వారిని వెంబడించిరి. చంపతరాయుని ఆరోగ్యస్థితిగాంచి యాతని భార్య కాళరాణి విచారించి యాతని తన పుట్టింటికి రమ్మని బ్రతిమాలెను. చంపతరాయుఁ డిందులకు సమ్మతించ లేదు. ఆమెయు ఆతని వెంటనంటియే తిరుగుచుండెను. దినదినమూ తని ఆరోగ్యము చెడుచుండెను, మహారణ్య మార్గములఁబట్టి పోవుచుండిరి. అంతవెనువెంట వచ్చుచుండిన సైనికులే మేము గుత్తులు చెప్పకొనిరో కాని అందఱు నొక్కుమ్మడి వారిపైఁబడిరి. అపాయస్థితివారి కృతిమోద్దేశములగాంచి యాతని భార్య కాళరాణి మొలనుండి కత్తిదూసి వారిపైబడెను. వారితో తలపడి పోరి భార్యాభర్తలిద్దఱు నొక్కచో నొక్కతరి వీరస్వర్గమందిరి. అట్టి వీరదంపతు

లకు ఛత్రసాలునివంటి వీరపుత్రుని గాక మరెట్టి కుమారుడు జననమందును ?

4

ఛత్రసాలుఁడు ఠాకురాణి చంపతరాయులకు నాల్గవ పుత్రుఁడుగ క్రీస్తుశకము 1650 వ సంవత్సరమున జన్మించెను. శివాజీవలెనే యితని బాల్యము కష్టదశతోడనే గడచెను బాల్యమున రామాయణభారతాదికథలను వినుటవలన ఛత్రసాలుని మానసము స్వదేశాభిమానముతో పరిపూర్ణమాయెను. తన తండ్రి యాపదలో నున్నతరి బాల్యవయస్కుఁడయ్యు నితఁడు శత్రులతో బోరి తన ప్రాణముల త్యజించియైన తండ్రిని రక్షింప సంసిద్ధుఁడైయుండెను. ఈ యాపదలగాంచియే తల్లిదండ్రు లీతని సోదరి యింటికి పంపివేసిరి. ఆమె యీతనితో మాట్లాడ లేదు సరికదా చూచుటకైన నిరాకరించెను. ఆతఁడు మూఁడు దినములనుండి కఠినోపవాసము. భావమరిది గైనుషా సాయంకాలమున కింటికివచ్చి యీతని కాహారములు పంపెను.

తదుపరి ఛత్రసాలుఁడు తన తలిదండ్రుల యవస్థ దెలిసికొనెను. మొగలుల దౌర్జన్యమే తన తల్లిదండ్రులును సోదరులు నకాలమృత్యువాతబడుటకు కారణమని గ్రహించెను. యవనుల విధ్వంస మొనర్చుటకును బుందేలు ఖండమునకు స్వాతంత్రత సంపాదించుటకు ఛత్రసాలుఁడు శపథమును గొనెను.

చంపతరాయ బుందేలుఁడు చనిపోవునరికి ఛత్రసాలునకు ద్వాదశ వత్సరము గడచుచుండెను. చంపతరాయి మొగలు సామ్రాజ్యముతోపాటు బుందేలుప్రముఖులనుకూడ దోచుకొని యుండుటచే యాతని పుత్రులకిపుడు నిలచుటకైన ఆశ్రయము లేకపోయినది. అతని అగ్రసోదరుఁడగు అంగదరాయుడు అప్పటికి దివోగరులో నుండెను. ఛత్రసాలుఁ డాతని యొద్దకుపోయెను తల్లి నగలతో అంగదుఁడు ఛత్రసాలునకు సహాయమొనర్చెను. సోదరులకు జీవనముగడపుట కష్టముగానుండెను. తుదకు గతిలేక ఛత్రసాలుఁడు ఔరంగజేబు కొలువున నుద్యోగమిప్పించుమని ఔరంగజేబు సైనికాధిపతియగు రాజా జయసింగు నెన్నివిధములనో ప్రార్థించెను జయసింగు మానసము కరిగి తన సైన్యమున చేర్చుకుని వారి పని ననువరించి యుద్యోగము లభివృద్ధిలోనికి తెప్పించెదనని వాగ్దానము చేసెను.

పురందరుకోట ముట్టడిలో బుందేలసోదరులిద్దరు చూపిన ధైర్య సాహసములు, ఉత్సాహము, శౌర్యాగ్ని, యుద్ధకుశలతలగాంచి జయసింగు సందశ్లాఘ్యముల రాల్చెను. ఆతని మానసము పొంగిపోయెను. ఛత్రసాలున కున్నతపదవి నొసంగి వాగ్దానమును చెల్లించుకొనెను. క్రీ॥ శ॥ 1665 డిశెంబరునుండి 1666 ఫిబ్రవరి వరకు జరిగిన బీజపూరు దండయాత్రలో వీరిరువురను జయసింగు తనవద్దనే యుంచుకొనెను తదుపరి దిలీరుఖాను దవోఘరు ముట్టడించినపుడు ఛత్రసాలుఁ డాసైన్యముతో పంపఁబడెను. ఆయుద్ధమున నాతఁడు రూపొందిన వీరరసమో యనునటుల నిలచి యుద్ధముచేసి సైనిక శరీరముల నుత్సాహ శౌర్యముల పూరించెనని వర్ణించిరి. స్థానిక కవి యిట్లు వచించుచున్నాఁడు. " శత్రు సైన్యములఁ గాంచి మొగలు సైన్యము భయమంది వెనుదిరిగినను, ఛత్రసాలుఁడు ప్రాణములపై నాశ విడచి తన సైన్యముల ప్రోత్సహించుచు, బెబ్బులియై శత్రు సైన్యముల నుక్కాడి చెల్లాచెదరఁ జేసి దిగ్విజయుఁడై నిలచెను. "

ఛత్రప్రకాశమను ప్రబంధమందలి పదవయాశ్వాసమున యిట్లభివర్ణింపబడినవి. "ఛత్రసాలుఁడా యుద్ధమున నెన్నియో కష్టముల పాలాయెను. శరీరమున చెప్పనలవికానన్ని గాయములున్నవి.' ఇర్విన్ ఛత్రసాలు డాయుద్ధమున గాయబాధచే మూర్ఛపొందెననియు రాత్రివరకాతని జూచినవారే లేరనియు వ్రాసెను. ఇన్ని శ్రమలపడి పనిచేయుచున్నను బహూకరింపబడక పోవుటచే ఛత్రసాలుని మానసము దహించుకొనిపోయెను. మొగలుల పక్షపాతబుద్ధి గాంచి వారిపై నసహ్యత గలిగెను. శివాజీవలె స్వాతంత్ర్యత సంపాదింప సాహసముచేయఁ దలఁపుగలిగెను. ఆతని మానసమున స్వాతంత్ర్యేచ్ఛ దృఢముగ నాటుకొనిపోయెను.

అది సీతాకాలము. వేటకను వంకబెట్టి ఛత్రసాలుఁడు భార్యతో క్రీ॥ శ॥ 1671 లో శివాజీని సందర్శింప సమకట్టెను. శివాజీ ఛత్రసాలులు భీమానదియొద్దున కలసికొనిరి. శివాజీనిగాంచినంతనే ఛత్రసాలుని మానసము [illegible] పోయెను. స్వాతంత్ర్య దేవత [illegible] నిలచి యుండెనే మోయని యాతనికి [illegible] మోకరించి తన స్థితిగతుల తన యుద్దేశములు తండ్రికడ నుతునిభాతి విశదముగ [illegible]. ఆతనివద్ద నే దేని యుద్యోగమును కోరెను. శివాజీ యాతని భావముల కెంతయొ యలరెను. తన శిశితోరవాల మాతనికి బహుమతిగ నొసంగుచు "ధీరోదాత్తుఁడవగు నీకు నేమియు చెప్ప నవసరము లేదు. ఛత్రసాలుడా శత్రువుల జయించి లోబఱచుకొనుము. నీ రాజ్యమును గెలిచి యేలుకొనుము. త్వరితముగా నీ దేశమును హెచ్చరించిన నీ కెందరో సహాయులు లభింపగలరు. మొగలులు నీ పైదండు వెడలిన వెంటనే వారి దృష్టి నావంక మరల్చుకొందును. నీ ధైర్యసాహసములచే నీదేశమునకు స్వతంత్రమును సంపాదించుటయే నీవిధి కృత్యము. యవన సంహారముతో బాటు స్వదేశాభిమానమును మరువకు" మని ప్రోత్సహించి పంపెను.

విఫలమనోరథుడై ఛత్రసాలుడు తన వంశీకుడగు సబుఖరననువానిని దర్శించి తన యుద్దేశమును తెలిపి మొగలు సామ్రాజ్య వినాశనమునకు బ్రయత్నమొనర్చుటలో తనకు సహాయ మొనర్పవేడెను. సబ్ ఖరను ఔరంగజేబు ప్రియకోటిలోనివాడు, విధేయభృత్యుఁడు. అతఁడు ఛత్రసాలునియుద్దేశము స్వప్నప్రాయమని వాదించుటయేగాక ఔరంగజేబునకు తాను శిఫార్సు చేయుదుననియు అతని కొల్వున చేరవలసినదనియు ఛత్రసాలని ప్రోత్సహించెను. ఆమాటలకాతనిపై ఛత్రసాలునికి మితిమీరిన కోపమును అసహ్యతయు గలిగి ఒక్క నిముసమైన నాగక మరుమాటాడక స్వగృహాభిముఖుడై వెడలిపోయెను. ఛత్రసాలునికి నానాటికి పట్టుదల స్వాతంత్ర్యాభిలాష హెచ్చుచుండెను. సైన్యము, ధనము ఐకమత్యత లేనిదే చిరకాలమునుండి నాటుకొనిన మొగలు సామ్రాజ్యమును నిగ్రహించుట కష్టమని గ్రహించెను. శివాజీ భావములే యాతని మానసమున నుద్దీప్తములగుచుండెను. ఎన్నటికైన స్వాతంత్ర్యత తన భూమికి రాగలదని నమ్మెను. కాలమునకు వేచియుండెను.

ఔరంగజేబునకు రాను రాను స్వమతాభిమానమును పరమతద్వేషము హెచ్చుమీరి హిందూదేవళముల గూల్చుటకు తగు ప్రయత్నములు చేయుచుండెను. దానితో బుందేలు

ఖండమంతయు నట్టుడికినట్లుడికి పోయెను. హిందువులు మతమునకై త్యాగమొనర్ప సంసిద్ధులైరి. మాళ్వావరగణా జనులందరును కాళి కోకల బిగించిరి. ఆయుధముల ధరించి మొగలుల గర్వపరిహారమునకై సిద్ధపడిరి. దేశమున చంపతరాయుడు లేని లోటు కాన్పించెను. నాయకుని కొరకు దేశమెదురు చూచినది ఛత్రసాలుడు తేజోపుంజముగ కాన్పించెను. అతని నాయకునిగ నెన్నుకొనిరి.

క్రీ. శ. 1670 లో మొగలుల గ్వాలియరు గవర్నరగు ఫిదాయిఖాను అర్కాదేవళమును పడగొట్టుటకు ప్రయత్నించెను. ఛత్రసాలుడాతని పూర్తిగ పరాభవించి తిరుగు మొగము పెట్టించెను. ఛత్రసాలుని సామర్థ్యము దేశమున ప్రదీప్తమాయెను. మొగలు సామంతులగు హిందూ సామంతరాజులు సైతము ఛత్రసాలుని సమయము వచ్చినప్పుడు సహాయమునకు వచ్చెదమని రహస్యముగ వార్తల నంపిరి. ఛత్రసాలుడు మొగలు మహావృక్ష విధ్వంసమునకు శాత్రవ వాయువు పెంపొందింపజేయు క్షత్రియ వతంసుల దర్శనార్థమై బయలుదేరెను. ఔరంగబాదువద్ద బాలదేవుడు వానిని కలసికొని సమయము వచ్చినపుడు సహాయకారి యగానట్లు వాగ్దానమును గొనెను.

క్రీ. శ. 1671 లో నర్మదానదిని దాటి బుందేలుఖండమునఁ బ్రవేశించెను. అప్పటి కాతని కిరువది రెండవ వత్సరము గడుచుచుండెను. అత్తరి యాతనితో సైనికులు గుఱ్ఱపు రౌతులును యిరువదియైదుగురు కాల్బలమును మాత్రమే యుండిరి. అతని సోదరుడగు రతన్‌షా ఔరంగజేబుతో పోరాడి నిలచుటసాధ్యమని వెనుకకు మరలెను.

బిక్కారి చేరునరికి బాలదేవుడు ఛత్రసాలుని కలసికొనెను. ఛత్రసాలుని పర్యటనము బుందేలు ఖండమంతయు మారుమోగిపోయెను. శౌర్యాగ్ని ప్రశమింపవలెనని సూచనమున ప్రజ్వలించెను. బాకీఖానను అప్ఘను బందిపోటు ఛత్రసాలుని పై కెను. చంపతరాయుని కాలమునాఁడాతని చెరజేసి దేశముల కొల్లగొట్టుచు మొగలుల నడిపిన అడవిజాతులెల్లరు నీతిసి చేరికొని చంపతరాయు లేనిలో అతని ఛత్రసాలుడు తీర్చుకొని ... పరాభవము తాన పొందినవాఁడాయెను. నానాటికి ఛత్రసాలుని సైన్యము వృద్ధిచెందుచుండెను. ఆతనితో చేరిన వారందరును ఛత్రసాలుని నాయకునిగ ఏకగ్రీవముగ నెన్నుకొనిరి. తనకు దొరికిన ధనములో బాలదేవునకు నలువదియైదు వంతులును తక్కినది ఛత్రసాలుడు తీసికొనుటకును అతఁడే రాజగుటకును ఒప్పుకొనిరి.

ఛత్రసాలుఁడీపిరాగోనకులగు సైనికులతో కడనవిహారమునకు బయలువెడలెను. పరిసరము లనున్న సామంతరాజులపై నాతనిదృష్టిపడెను. ఎట్టి యుద్దంకులు కల్పింపక తమ ఆధిపత్యమునకు నొప్పుకొని తమతో చేరువారల వదలి తక్కిన వారి దేశమును దోచుకొని రాజుల పారదోలియో చంపియో రాజ్యముల నాక్రమింపసాగిరి. చాలవరకు రాజులీతనితో సఖ్యత నెఱపిరి. ఛత్రసాలుఁడు ధనవంతములగు ధామునీ, సింరోజ ఖండములకు చెందిన గ్రామములపైబడి దోచుకొనుచు శివాజీవలెనే పర్వతదుర్గముల జేరుచుండెడివాడు. మహారాష్ట్ర దేశమువలెనే బుందేలుఖండము సహితము అరణ్య పర్వతమయమైయుంట వారు డాగుటకు తగు వీలు కలుగుచున్నది.

ఛత్రసాలుని రాజ్యము దినదినాభివృద్ధియగు చుండుట గాంచి ఔరంగజేబోర్వలేక పోయెను. అతఁడు పంపిన హమీద్‌ఖాను, సయ్యదుఖాను లితనిచారి కోర్వలేక పారిపోయిరి. రణముల్లా ఖాను పెద్ద సైన్యముతో వచ్చి ఛత్రిసాలుని గడకోటవద్ద యాతని దాకెను. గొప్పయుద్ధము జరిగెను. మహమ్మదీయులు పాఱిపోయిరి. ఈసంగతిని విని ఔరంగజేబు యుక్తియుతుఁడు శూరుఁడు నగు తహవారుఖానను సరదారుని పెద్ద సైన్యముతో బంపెను. అతఁడును ఛత్రిసాలుని ధాటి కాగలేక కాలికి బుద్ధిచెప్పెను. యీదు లక్షల నామగూనముతో పోయెను. ఔరంగజేబీ అపజయవార్తల విని విచారగ్రస్తుడై యేమియు తోచక తుదకు ప్రఖ్యాతివడసిన షేకు అన్వర్‌ఖానుని ఢిల్లీనుండి పంపెను. అతఁడోడుటయేగాక లక్ష యిరువది వేలరూకలు ఛత్రిసాలునకు దండుగనిచ్చి విముక్తుఁడయ్యెను దీనితో ఔరంగజేబు క్రుంగిపోయెను. సంతత విజయములచే ఛత్రిసాలుని ఉత్సాహముతో పాటు అతని సైన్యమును వృద్ధియగుచుండెను. ఔరంగజేబును మెప్పించుటకై నిండుకొలువున నిలువఁబడి ఛత్రిసాలుని గర్వమడతునని ప్రతిజ్ఞ సదరుద్దీన్ వీరాలాపములాడి యుద్ధమునకు వచ్చెను. ఛత్రిసాలుని వేడిబాణముల కాగలేక వెన్నుజూపెను. అతనితరువాత ఎత్తివచ్చిన హమీరుఖాను, అబ్దుల్‌ఖాన్, మురాదుఖానుల ప్రసక్తియే చేయ నవసరములేదు

ఛత్రిసాలుని ప్రఖ్యాతి దేశదేశము కెగబ్రాకుచుండెను. ఇంతవర కీతనితో చేతులుకలుప సందేహించిన వారందరు నితనితో చేరసాగిరి. రతన్‌సా, దుర్జనసాలులేగాక బుందేలుఖండము నాక్రమించుకొనిన హాదర్‌షాయు ఛత్రిసాలుని సైన్యములో చేరెను. ఛత్రిసాలుడు మహారాష్ట్రుల పద్ధతిని చౌతుపన్ను వసూలుచేయ మొదలిడెను. పన్నియక ఎదిర్చినవారిని దోచుకొనుచుండెను వ్యతిరేకించిన ఖాన్బారివిన్యాకలెక్టరగు కేషోరాయి బుందేలుచే చంపఁబడెను. యమునానదినుండి నర్మదానదివరకు నాతనికి విహారభూమి యాయెను.

క్రీ॥ శ॥ 1'99 లో సిరోంజి రెనాడు ఫౌజుదారగు షెరాఫ్‌ఖాను సురాజుమా వద్ద గొప్ప సైన్యముతో ఛత్రిసాలుని దాకెను. వారిరువురికిని ఘోరయుద్ధమాయెను. ఛత్రిసాలుఁడు కోటలోనికి పారిపోవలసి వచ్చెను. దీనివలన ఖానునకు 700 సైన్యము పోవుటయేగాక సైన్యము నుంచుటవలన నాతని స్వంత ద్రవ్యము సైతము వెచ్చింపబడెను. ఛత్రిసాలుని సైన్యములోని వాఁడగు చత్రముక్త బుందేలను నాతఁడు మొగలుల చేరుకొనెను. దీనివలన షెరాఫ్‌ఖాను, గ్రాగక్ పరగణా జయించుటయే గాక ఔరంగజేబువలన నీ పరగణా కధికారమును బహుమతులను పొందగలిగెను.

కానిషెరాఫ్‌ఖానునకీ సంతస మెంతకాలమో నిలచియుండలేదు. ఛత్రిసాలుడు మరుచటి సంవత్సరమే (క్రీ. శ 1700 ఏప్రిల్ 24 షెరాఫ్ ఖాను నెదుర్కొనెను. ఛత్రిసాలుఁడు గాయములచే రక్తపు ముద్దయాయెను షెరాఫ్‌ఖాను సైన్యము మూడువంతులు నశించెను. ఖానునకు తుపాకి దెబ్బ తగిలి మృత్యుముఖమున నుండ ఛత్రిసాలుఁడాతని గొనిపోయి యాతని పుత్రుఁడగు జఫారాలీకి "నీ తండ్రి మృత్యుముఖమున నున్నాఁడు సేవకులబంపి తీసికొని పొమ్మని ఉత్తరము వ్రాసెను. అతఁడు పంపిన పాలకి చాల ఆలస్యముగ నా ప్రదేశమును

చేరెను. షెరాఫ్ఖాను చనిపోయిన తర్వాత డిఫ్ఖాను క్రీ॥ శ॥ 1701 లో కాలింజరు ముట్టడించెను కాని వెంటనే వచ్చినదారినే మరల నలసినవాడాయెను.

క్రీ॥ శ॥ 1705 లో ఔరంగజేబు ఛత్రిసాలునకు మొగలు సేరేణిలో గొప్ప పదవి నిచ్చి స్నేహ పూర్వకముగు సంధిచేసికొనెను. అచట ఛత్రిసాలుఁడు పదునెనిమిది మాసములు విశ్రాంతి తీసికొనెను ఔరంగజేబు చనిపోయిన వెంటనే క్రీ॥ శ॥ 1707 లో ఛత్రిసాలుఁడు స్వాతంత్రి జీవనమే చేయఁదలఁచి బుందేలు ఖండమును చేకొనెను. ఛత్రిసాలుని స్వాతంత్రిమును పప్పుకొనుటచే ఛత్రిసాలుని పుత్రులనేక పర్యాయములు ఔరంగజేబు పుత్రుఁడగు బహదూరుషాకు సహాయ మొనరించెను. క్రీ॥ శ॥ 1719 లో మహమ్మదుషాహా సింహాసనము నధిష్టించు వఱకు ఛత్రసాలుని స్వాతంత్రతకు భంగ మొనరించినవారు లేరు. మహమ్మదుషాహా కేళీవిలాసములఁ జూపిన లక్ష్యత రాజ్యవ్యవహారముల జూపలేదు. కార్య నిర్వాహణమును తనక్రింద యధికారులకే వదలివైచెను. క్రీ శ. 1720 లో మహమ్మదుఖానను నాతఁడు సయ్యదు సోదరుల రూపుమాపి సందులకు బహుమతిగ అలహాబాదు నాతనికొసంగెను. రివిన్యూ శాఖాధికారిగ దిలీరుఖాను నియమింపఁ బడెను. పన్నులు వసూలుగాడు దిలీరుఖాను బుందేలుల ననేక విధములగు చిక్కులబెట్టి వారినితరుమతొడ నారంభించెను. ఛత్రిసాలు డీయవమానము నోర్వలేక క్రీ॥ శ॥ 1721 లో డెబ్బది రెండవ యేట సర్వ సైన్యాధిపత్యము వహించి మొగలుల నెదుర్కొనెను దిలీరుఖా నాయుద్ధమున చంపఁబడుటచే మొగలులు పారిపోవలసి వచ్చిరి. మహమ్మదుఖా నీ విషయమును తెలిసికొని గొప్ప సైన్యముతో ఛత్రిసాలుని పైకి వచ్చెను. ఘోరయుద్ధము జరిగెను. బుందేలుల కపజయమే ప్రాప్తించెను. తారావర్గ తప్పు తక్కిన బుందేలు ఖండమంతయు మహమ్మదుఖానుని వశమాయెను. ఛత్రిసాలుఁడు తన పరివారముతో "సాలుహాతు" పారిపోయెను. మొగలులు వెంటాడిరి కాని వానికిచాల యాటంకము లు కలుగుటచే నిశ్చవసి యేడురోజుల కా ప్రదేశమును చేరుకొన గలిగిరి. మరల యుద్ధము జరిగెను. ఛత్రిసాలుఁడు మరల పారిపోయెను. వర్షకాలమగుటవలన మొగలులు కొంతకాల మాగిపోవలసి వచ్చెను బుందేలులు మహారాష్ట్రుల జాతుల సహాయమును కోరిరి. ఇట్టి సమయమున అడవి జాతులు మహమ్మదుఖానుపైఁబడి దోచుకొనిరి. క్రీ. శ. 1728 డిసెంబరులో మహమ్మదుఖాను ప్రాణములపై నాస వదలి జైతపురమును ముట్టడించిరి ఆ యుద్ధమున ఛత్రిసాలుఁడు లోబడి పోవలసి వచ్చెను. మహమ్మదుఖాను ఈ ఖైదీలను ఢిల్లీ కొనిపోదలచెను కాని కొన్ని అవాంతరములచే నాలుగు నెలల వరకు నాతనికి వీలుకలుగలేదు. ఇది యిట్లుండ, బుందేలులు మహమ్మదుఖానులు సంధిచేసికొనిరనియు, ఆఫ్గనునే ఢిల్లీ సింహాసనము నధిష్టింపఁ జూచుచున్నారన్న వదంతి దేశమంతట వ్యాపించెను. చక్రవర్తి వీనులఁబడెను. బుందేలులకు మహారాష్ట్రిజాతులు వ్రాసిన లేఖలనుగాంచి వారికి మొగలులపై నెంత క్రోధము గలదో ఛత్రసాలుఁడు తెలిసికొనఁగలిగెను. మహారాష్ట్రులు తమపై గవియవచ్చుచున్నారని మహమ్మదుఖానునకు తెలియవచ్చెను. అతఁడు నమ్మలేదు. క్రీ. శ. 1729 ఫిబ్రవరిలో ఛత్రి

పాలుఁడు హోలీ ఉత్సవము చూచుటకని వంతగల్పించుకొని సపరివారముతో మహమ్మదుఖాను ముకాము చేసిన గ్రామమున కారుమైళ్ళ దూరమున నున్న గ్రామము చేరుకొనెను. ఇంతలో మహారాష్ట్రులు రెండుమైళ్ళ దూరములో నున్నారని మహమ్మదుఖానునకు తెలిసి ప్రయత్నములు చేయసాగెను. సైన్యముల పంపవలసినదని యాతఁడు వ్రాసినను పైవదంతి వలన చక్రవర్తి సైన్యములఁ బంపలేదు. మహారాష్ట్రులు బుందేలులు జాటులు వారి నన్నిదిశల ముట్టడించిరి. మహమ్మదుఖాను సైన్యమునకును వీరికిని ఘోరమగు పోరు జరిగెను. అందు మహమ్మదుఖానుని సైన్యము నాశనమైపోయెను. అధైర్యపడి మహమ్మదుఖాను కోటలోనికి పారిపోయెను. వీరాకోటను ముట్టడించి ఆహారపదార్థములను, వెలుపలి సంగతులలోనికి పోవుటకు వీలులేకుండ జేసిరి. మహమ్మదుఖాను పుత్రుఁడగు కయూముఖాను తండ్రిని విడిపించుటకు వచ్చుచున్నాఁడని తెలిసికొని మహారాష్ట్రు లాతనిత్రోవలోనే ఓడించి తరిమివేసిరి. ఆమహమ్మదుఖాను తనకు ఎచట నుండియు సహాయము రాకపోవుటచే తుదకు గతిలేక వారితో సంధి చేసికొనవలసిన వాఁడాయెను. ఛత్రసాలుఁడు విజయమును ప్రకటించి స్వతంత్ర రాజాయెను. అంతటినుండియే మహారాష్ట్రులు బుందేలు ఖండమున నడుగిడుటకు మొదలిడిరి. ఛత్రసాలుఁడు 30,76,953 రూకలను బహుమతిగ మహారాష్ట్రుల కొసంగెను.

క్రీ॥ శ॥ 1731 లో ఛత్రసాలుఁడీ లోకమును వీడినను ఆతని గాథ లిప్పటికిని బుందేలు ఖండమున వింత వింతలుగ చెప్పుకొందురు.

భారత జాతీయ స్వాతంత్ర్యమును సంపాదించిన భారత వీరులలో నొకఁడగు ఛత్రసాలుని పవిత్ర చరిత్రము స్మరించుచు భారతీయులు వీర పూజ చేయుదురుగాక.

వసంతాగమము

మాడపాటి వెంకటసుబ్బారావుగారు

సీ॥ పుష్పాసవంబును బుష్కలంబుగఁ గ్రోలు చంచరీకంబుల సద్దుతోడ
లేమావి చిగురుల లెస్సగా భుజియించు గండుఁ గోయిల గానగరిమతోడ
నిర్మల జలముల నిండుపై బ్రవహించు సెలయేళ్ళ ప్రౌఢతల చెలువతోడ
సిరుల సత్త్వాపుల విరివిగాఁ గొని తెచ్చు పవనుని పిల్లవావులతోడ

సుమనసులు చేయు స్తోత్రపాఠములతోడఁ
దనదు శుభాగమంబును జనుల కెల్ల
జాటుచున్నాఁడు నిజవికాసంబుఁ జూపి
సంస్కృత జనార్తియుఁడు శ్రీవసంతమూర్తి॥

నెపోలియన్ ప్రణయము

ఒకరు

"నేనూ ఒకప్పుడు ప్రేమించాను. ఈ ప్రణయము సంఘాభివృద్ధి కాటంకముగ నుండుటయేగాక మనిషి యొక్క సౌఖ్యమును కూలద్రోయును" అని నెపోలియన్ చక్రవర్తి యిరువది రెండవయేట వ్రాసియుండెను. అయితే అప్పటికి నెపోలియన్ చక్రవర్తికిగల అనుభవము స్వల్పము. యువకులకుండే స్వాతిశయ మీతనియందును గలదు. అతిలో నెపోలియన్ పేదవాడు, నిస్సహాయుడు ఎక్కడనో మిలిటరీ పాఠశాలలో కష్టపడిచదివి మొదటి రోజులు గడిపేవాడు. ప్రపంచ విషయములయెడ నీతనికి గల యనుభవము, పాఠశాలలో నేర్చుకొనినంత వరకు మాత్రమే యని చెప్పవగును. 1795 లో తన యిరువది యారవయేట నెపోలియన్ ఫ్రాంసు చేరి సైన్యములో చేరి కాలము గడుపుటకు ప్రారంభించెను. ఆనాడు మొదలు యిరువది సంవత్సరములు, అసమానమైన శక్తి సామర్థ్యములను రోషద్వేష పౌరుషములను ప్రదర్శించి ఫ్రాంసునంతయు నొక్కుమ్మడి గడగడ లాడించెను. ఈ యిరువది సంవత్సరములందే స్త్రీ పురుషులకు సంబంధించిన యనుభవ మీతనికి చేకూరెను.

సెంటు హెలీనాదీవిని స్మరించుకొనుచు "నా హృదయము యినుమువలె కఠినమైనది. నేనెవరిని — జోసెఫీనును కొలదిగ తప్ప — యెన్నడును ప్రేమించలేదు. కాని అప్పటికి నాకిరువదియేడేండ్లు" అని నెపోలియన్ నుడివియున్నాడు. మరియొకప్పుడు "హృదయమా! హృదయ మెటువంటిదో యెవరెట్లు తెలిసికొనగలరు. ఇది రక్తమాంసములతో గూడిన యొక వస్తువు నీవు కరుగుతున్నపుడు నీహృదయములోని రక్తముగూడ కరుగుతును" అని వాక్రుచ్చియున్నాడు. మానవులకుండు సహజమైన మీతనియం దుండుటచేతనే, నెపోలియన్ ఒక్కొక్కప్పుడు తనకు గలిగిన పౌరుషావేశములను తరువాత దినములలో స్మరణకు దెచ్చుకొనెడివాడు కాడు. తన స్వభావములోని యొట్టి లోపము నున్నట్లొప్పుకొనెడి వాడు కాడు. స్త్రీలయెడ నీతనికిగల ప్రవర్తనము ప్రాగ్దేశవాసుల ప్రవర్తనమును బోలియున్నది. స్త్రీలు పురుషులకు బానిసలుగ నుండుట కుద్దేశింపబడిరని యీతని యభిప్రాయము. స్త్రీలు భక్తిశ్రద్ధలుగలవారై యుండవలెను. పరాధీనులై యుండి గృహవిషయములందు మాత్రమే మున్నలై యుండవలెను" ఈతనికి జోసెఫీనుతో వివాహమైన దినములలో ప్రపంచమునందలి యన్నిదేశములలోను స్త్రీలు ప్రధానస్థాన మాక్రమించుకొని యుండుటవలన నీతడు నాశ్రీకారమే సంచరించవలసి వచ్చెను. జోసెఫీను సాంగత్యమున నీతనికి గలిగిన యనుభవమువలన స్త్రీలకు స్వేచ్ఛయుండరాదను యభిప్రాయము: కు దిగి ప్రాగ్దేశవాసుల సూత్రము శరణ్యముగ గైకొనెను. అందువలననే నెపోలియన్ చక్రవర్తి యొక్క రెండవభార్యను జనానాలో నుంచుట సంభవించెను. స్త్రీలకు కొలదిపాటి నిర్బంధ ముండవలెనని యీతని యభిప్రాయము. స్త్రీలకుగల యధికారముచే స్త్రీలు భర్తలను నీచముగ జూచుచున్నారని యీతని యుద్దేశ్యము. "సోదరీమణులారా, సౌందర్యము అక గుణమెఱుపులు మీ శ్రేష్ఠలక్షణములు. పరాధీనత, భర్తలయాజ్ఞ జవదాటకుండుట మీవిధాయక కృత్యములు" అని నుడివియున్నాడు.

ప్యారిస్‌లో కడుగు పెట్టునప్పటికి నెపోలియన్ యొక్క అభిప్రాయములు మారినవి. స్త్రీలు పాలకులుగ నున్న యీ ప్రపంచములో సామాన్య సైనికుడగు నెపోలియనును పాటించువారు లేరైరి.

ప్యారిస్‌లోని కలవరము తగ్గి శాంతి నెలకొనసాగినది. రాజకీయ సంబంధమగు భీభత్స ప్రదర్శనములు తగ్గినవి. తిరుగుబాటు నశించగానే, సౌందర్యవతులు మేఘపంక్తు స్సరాంధ్రి పత్నులుగల స్త్రీలు నూతన సాంఘిక జీవనమును సృష్టింపసాగిరి. స్త్రీలే సంఘమునకు ప్రభువులై యుండిరి. సౌందర్యమునందును ప్రాముఖ్యమునందును టాలియన్ యువతియొక్క భవన మద్వితీయము. ఈమె బారాస్ యొక్క స్నేహితురాలు. ఇచటనే ప్రథమపర్యాయము నెపోలియనును జోసెఫీనును కలిసికొనినది.

ఆరోజులలో టాలియన్ యను స్త్రీని ఆశ్రయించుకొని యున్నవారికే వరములు ప్రసాదింపబడుచుండు చుండుటచేత, నెపోలియను ఆమెను చూడబోయెను. అధికారులు సేవలోనున్న సైనికులకు నూతనవస్త్రముల నొసగుచు ఉత్తరవు లిచ్చుటచేత, యీ వస్త్రములను తెచ్చుకొనుటకును, తన్మూలమున పలుకుబడి గలవారితో స్నేహమును సంపాదించుకొనుటకును, నెపోలియన్ టాలియన్ స్త్రీ మందిరమునకు వచ్చెను.

జోసెఫీన అను స్త్రీ టాలియనునకు చెలికత్తె. నెపోలియను టాలియను భవనమువద్ద జోసెఫీనును గాంచి మోహించెను. జోసెఫీనుకు సంబంధించిన యింకొక గాథకలదు. జోసెఫీనుకు పూర్వపు భర్తవలన యూజెనీ అను కుమారుడు కలిగెను. యూజెనీ కప్పటికి పండ్రెండేండ్లు. యూజెనీ నెపోలియనువద్దకేగి అతని స్వాధీనములోనున్న తనతండ్రియొక్క ఖడ్గము నియ్య ప్రార్థించెను. ఆపిల్లవానియెడ మమకారముగలిగి నెపోలియను ఖడ్గము నిచ్చివేసెను. ఇందులకు కృతజ్ఞతాపూర్వక వందనము లొసగునిమిత్తము జోసెఫీను నెపోలియనువద్దకు వచ్చినపుడు ప్రేమ కుదిరెను.

అప్పటికి నెపోలియనుకు 26, జోసెఫీనుకు 32. క్రియోల్ దేశమున మార్టినీక్యూ నగరమున జన్మించి యీమె స్వేచ్ఛగ జీవితము వంతవరకు గడిపెను. సంగీతము నాట్యములనిన నీమెకు ప్రేమ మెండు. క్రియోల్ ద్వీపములో నున్న మధికముగా నున్నప్పటికిని నాట్యసంగీతములలో పాల్గొనుచు సంతోషమును పొందుచుండెడిది. 18 వ యేట అలెగ్జాండరు అను నాతని వివాహమాడి ప్యారిసున కాతనితో బోయి కాపురము చేయుచుండెను. తిరువాత అలెగ్జాండరు ఆమెను విసర్జించి లేచిపోయెను. కొంతకాలము దేశాటన చేయుచు జోసెఫీన కాలము గడిపెను.

ఫ్రాన్సులో తిరుగుబాటు జరిగినపిమ్మట, యీమెకును అలెగ్జాండరుకును రాజీకుదిరినది. అలెగ్జాండరు కాన్‌స్టిట్యుయంట్ ఎసెంబ్లీకి అధ్యక్షుడును, రైనుసైన్యమునకు సేనాధిపతియు నయ్యెను. తరువాత ఫ్రాన్సులో గొప్ప కలవరము పుట్టి యెవరిప్రాణమునకు రక్షణలేక యుండెను. పెద్దపెద్ద రాజాధిరాజులు కారాగారములందు త్రోయబడి ఉరితీయబడిరి. జోసెఫీన కారాగారమునందుంచబడెను. ఈమె 30 వ యేట విడుదలకాబడెను. ఆమె కిరువురు మగబిడ్డలు, యూజెనీ, హోర్టెన్సీ. కారాగారమునుండి విడుదలయైన పిమ్మట, తినతిండియు కట్టవస్త్రమును లేకుండెను. చెరసాలలో స్నేహితము చేసిన స్త్రీలవద్దనుండియు, యీమెయొక్క పినతల్లివద్దనుండియు నప్పుడప్పుడు సహాయము పొందుచు వచ్చెను. వీరిసహాయముతో యీమె సాంఘికజీవనమున తలయెత్తినది. ఆమె భర్తయొక్క కొన్ని యకరముల భూమిని అధికారు లీమె కిచ్చివేసిరి. కాని యివన్నియు కలిసినను ఆమెకు చాలలేక పోయినది. గొప్పవాళ్లలో కలిసి మెలిసి యుండుటకు యిందులకు గాఢము.

ఎప్పటికైనను జారిపోయినవాడు నీరుపోయక మానునా అను ఆసతో దినములు బుచ్చినది. వివేకము, సౌందర్యము మున్నగు సుగుణము లీమెకు గలవు. ఈమెకు కోరికలధికము, అందువలన ఖర్చును అధికము. ఈమె చేయవలసి వచ్చిన ఋణములు, దుకాణాఖర్చులు, పిల్లలపోషణ జ్ఞాపకమునకువచ్చి దుఃఖించుచుండెడిది. కనుక, ఆమెకు రక్షణనొసగి క్షేమము నొసగగల యొకరిని చేపట్టవలెను.

నెపోలియను వివాహమాడ నుద్దేశించెను. అతని యొక్క సాంప్రదాయముల కుటుంబాపేక్ష ఏకాంతవాసము వీటి అన్నిటిని గురించి ఆలోచించినప్పుడు తాను కూడ నొక యింటివాడగుట యవసరముగ గాన్పించెను. ఆనాటినుంచి యిద్దరు సౌందర్యవతులను వయస్సున తనకంటె మించినవారని ప్రేమింపదొడగెను.

జోసఫీన అను స్త్రీలో నూతనులనైనను ఆకర్షింపగల మహాతేజ మొకటి ప్రత్యేకముగ గలదు. ఆమె సామాన్యపుపొడవు. ఆమె స్వరూప మతిసుందరముయినది, అవయవములన్నియు దిద్ది తీర్చినట్లుండెను. ఆడంబరమును ఎరుగనే యెరుగదు. క్రియోలు దేశవాసులకు సహజరీతిగనుండు నిర్లక్ష్యము కొలదిపాటి స్వాతిశయము, ఈమెయందుండుటవలన ప్రతివారును ఆకర్షింపబడుచుండిరి. నడకయందును, నడవడులయందును సౌందర్యవతులకుండు నటనాశక్తి ఈమెయందుకూడా నుండెడిది. ఆమె వదనములో సౌందర్యముకంటె ఆకర్షణశక్తి హెచ్చు. ఉష్ణప్రదేశములో నామె జన్మించుటవలన శరీరచ్ఛాయ దంతమును బోలియుండుటయేగాక సుకుమారతనుగూడా నధికముగ గలిగియున్నది. ఆ పెద్దవగు విశాలనేత్రములు ఆనేత్రములపై నుంగరములవలె నుండు పొడవైన కనురెప్పలు ఆమెకు శోభ నొడగూర్చుచుండెను. ఆమెయొక్క దంతములు అసహ్యముగ నుండినను స్వల్పమాత్రపు చిరునవ్వుతో సంతృప్తిపడి దంతములను నిరంతరము కప్పివైచెడిది. ఆమె శిరోజములు ప్రకాశవంతములై ఉంగరములు చుట్టుకొని యుండెడివి. ఆమెకు మృదువైన కిన్నెర కంఠముగలదు. ఆమెయొక్క మాటలను విని యానందించుటకు దాసదాసీజన సహితము కుతూహలులగుచుండెడివారు. నాగరికత ప్రధానాధిక్యత సౌందర్యము ఆమెయందు మూర్తీభవించినవై ఫ్రాన్సుదేశములోని యానాటి గొప్ప భాగ్యవంతులకు నీమెను దృష్టాంతముగ జేసివైచెను.

నెపోలియను పేరుప్రఖ్యాతులు గడింప నారంభించెను. అతనిపుడు కొంత సైన్యమునకు నాయకుడు (జనరల్) కౌలనులో యింగ్లీషువారిని ఎదిరించి [illegible]

వని జోసఫీను నుడివియున్నది. తరువాత పారిసునగరములో ప్రవేశించి గొప్ప జయమును పొందెను. ఇతను యింకను జయముల పొందగలడని జోసఫీను యూహించెను. జయముల పొందనప్పటికినీ గూడ ఆమె వివాహమాడుట అవసరమయ్యెను. ఆమె తన స్థానము గమనించి నెపోలియను వివాహమాడి తీరవలెను. ఆమె తనయొక్క శక్తిసామర్థ్యములను వలపుచేష్టలను ప్రదర్శించ నెపోలియను సులభముగ లొంగిపోయెను. అతనామెను యాతని వివాహమాడ ప్రార్థించెను. నెపోలియనుయొక్క ప్రణయోద్రేకము హెచ్చినది అతడొకనాడు జోసఫీనుకు కిట్లు వ్రాసెను. "మధ్యాహ్నము నీవు బయలుదేరవలెను మూడుగంటల ప్రాంతమున కలసికొందుము. అంతవరకును నీకు నాయనేకముద్దులు కాని నీ ముద్దుల నంపవలదు. ఏలనన నీ ముద్దులను తలఁచినప్పుడు నా హృదయములోని రక్తము పొంగి పొరలుచుండును."

జోసఫీనుయందు సుగుణములున్నవి. అప్పులును గలవు. అపుడు నెపోలియన్ ఇటలీ సైన్యమునకు నాయకుడు. దీని సహాయముతో తన మనోరథమును సాధించుకొనవలెను. 8—3—1796 న నెపోలియను జోసఫీనను వివాహమాడెను. వివాహపు టొడంబడిక పత్రములో జోసఫీను తన వయస్సును నాలుగేండ్లు తగ్గించి చెప్పెను. నెపోలియను తనవయస్సున కొకసంవత్సరము పెంచెను. రెండు రోజుల యనంతరము జోసఫీనను ప్యారిస్‌లో వదలి, నెపోలియను ఇటలీకి ప్రయాణమయ్యెను.

ఇటలీనుంచి నెపోలియన్ జోసఫీనకు ఉత్తరముల నొకదాని వెంబడి నొకదానిని వ్రాయుచుండెను. ఆ లేఖలలో వ్యక్తీకరింపబడిన ప్రణయోద్రేక మపారము. జోసఫీను మాత్ర మపుడపుడు జాబులను వ్రాయుచు నిర్లక్ష్యము, అశ్రద్ధలను కనపరచుచు వచ్చెను. అందువలన నెపోలియనునకు ఉద్రేకము అసూయ హెచ్చు పెరిగెను. జోసఫీను యొక్క పటమును నెపోలియను రొమ్ముపైన కూడ నుంచుకొని యుద్ధమునకు పూర్వమును యుద్ధానంతరమును తన యుద్యోగస్థుల కాపటమును జూపుచు, ఆమెయొక్క సౌందర్యమును సుగుణములను పొగడుచుండెడివాడు. ఉత్తరములలో నెపోలియను యిట్లు వ్రాసియున్నాడు "నీవెంత నిర్లక్ష్యముగ నుంటివో, అంతటి యుద్రేకముతో నా ముద్దుల నొసగుచున్నాను" అనాటికానాడు జోసఫీను మెడ మోహమగ్నుడై, తనను వచ్చి ఇటలీలో కలిసికొమ్మని జోసఫీను కనుదినము వ్రాయుచుండెడివాడు.

ప్యారిసు నగరములో సౌఖ్యానుభవము జోసఫీను ఇటలీకి పోనీయక ఆపివేయుచుండెడిది. ఇటలీలో నెపోలియను జయములు బడసిన కొలది, ప్యారిస్‌లో జోసఫీనుయొక్క గౌరవము హెచ్చుచుండెను. ప్యారిస్‌లో నెపోలియను భార్యయగుటవలన, కిరీటములేని రాణివలె నుండెను. మొదటి దినములలో నామె యుచిత ప్రేమ గౌరవభావములతో సత్కరింపబడెడిది. నెపోలియన్ యొక్క జయములకు గౌరవముగ విందుల నేర్పాటు చేసెడివారు. అవిందులలో జోసఫీను కగ్రస్థానము నిచ్చెడివారు. జోసఫీను ప్యారిస్ నగరమును భక్తితో ప్రేమించెడిది. ప్యారిసు నగరమామెకు విడువరానిదిగ నుండెను. అంతటి సౌఖ్యమామె యెప్పుడును అనుభవించలేదు. తన భర్తయొక్క ప్రణయోద్రేకమును గాంచి విస్మయము చెందుచుండెడిది. నెపోలియనుయొక్క ప్రణయజాబులలో నొకదానిని చదివి, ప్రక్కనున్న మిత్రునితో "నా యొక్క బోనపార్టీ యెంతటి వింత పురుషుడు" అని వాక్రుచ్చెను.

ఇటలీలో తనను కలిసికొమ్మని యాతను అనుదినము వ్రాయుచుండుట యాతనియొక్క దురదృష్టము. ఇటలీ, అందలి రణరంగములామెకు దృశ్యమంతములు గావు. కాని నెపోలియనుయొక్క కోర్కె యధికమై ఇటలీకి రావలెనని నిర్బంధింపసాగెను. అతనామెకు ఆరోగ్యము బాగుగ లేదనో, ప్రయాణ బడలికను భరించలేనో వ్రాయుచు యామె కాలము గడిపెను. ఎప్పటి కప్పుడు క్రొత్త కారణముల నరయుచుండెడిది. కాని కారణములన్నియు ముగిసినపిమ్మట ఆమె ఇటలీకి పోక తప్పదాయెను. అందువలన ప్యారిసు నగరమునకు కన్నీటితో వీడ్కోలు నొసంగి ప్రయాణమయ్యెను. ఇటలీలో ప్రవేశించినప్పటి నుండి నెపోలియను ఉద్యోగస్థులతో చేరి వినోదములు కొనసాగింపసాగెను.

1796 మొదలు 1799 అక్టోబరువరకు నెపోలియను ప్రాచ్యదేశములలో నుండెను. ఆకాలములో జోసఫీను తిరిగి ప్యారిసునగరమున గడిపిన జీవితమును గడుపసాగెను. ఆమెయొక్క అవ్యక్తపు చేష్టలన్నియు కైరోలో నున్న నెపోలియనుకు తెలియుచుండెను. అవన్నియు నిజమగునేమోనను భావన బలపడెను. ప్యారిసు నగరములో నెన్నడు భార్యయని పొందజాలనేగదా! ప్రణయోద్రేకము తగ్గిపోయె, నెపోలియనుకు నామెయెడ భక్తిశ్రద్ధలు లేవు. పూర్వమువలె నెపోలియను తరుచుగ నుత్తరములు వ్రాయుట మానివేసెను. ఐగుప్తు నగరములోనుండి జోసఫీ

ఫీను నెపోలియను ప్రతికియన్నాడను విషయమునే మరచెను.

నెపోలియను ఫ్రాన్సుకు చక్రవర్తియగను అకస్మిక ముగను వచ్చెను. అతనియొక్క సోదరులు జోసఫీనును నిరంతరము ద్వేషించుచుండిరి. అందువలన ఆమెచర్య లను ఎంతో జాగరూకతతో గనిపెట్టి తగిన సాక్ష్యమును తెచ్చిరచి నెపోలియనును సముఖమున నుంచిరి. అంత నుండి జోసఫీను యొక్క కష్టపరంపరలు విజృంభించినవి. నెపోలియను ఒకదినమున నామెను గదిలోనుంచి తాళము వేసెను. అదినమంతయు నామె యేడ్చుచునేయుండెను. జోసఫీనుయొక్క బిడ్డలు కడుపుబ్బ నేడ్చుచుండ చూచి నెపోలియను తాళము తీసెను. అప్పటినుండి సమా ధానము కుదిరినది. ఆమెయొక్క ఋణములన్నియు తీర్చి వేయబడెను. గతమును గురించి నెపోలియను యెన్న డును ప్రస్తావించియుండలేదు.

అప్పటినుంచి గొప్పమార్పు కలిగినది. నెపోలియను యొక్క ప్రేమ వీడిపోయినది. ఆమెను దయార్ద్రహృద యముతోను శ్రద్ధతోను జూచుచుండెను. ప్రణయమాధు ర్యము స్వాభావికముగ మారినది. జోసఫీను మాత్రము పశ్చాత్తాపయుక్తయైనది. ఆమెయొక్క ఋణము అధికమగ్గుచు వచ్చెను. నాగరికముండెను. కనుక ముందెప్పటికంటెను ఎక్కువ జాగ్రత్తగ నుండవలసి వచ్చెను.

1804 లో నెపోలియను ఫ్రాన్సుదేశమునకు రాజును జోసఫీను రాణియునైరి.

అప్పటినుంచి జోసఫీను నూతన సాంఘిక జీవనమును [illegible]. నెపోలియను చరిత్రకారులు సాంఘికజీవ [illegible] అన్నిటిని తన యుద్ధరంగికే వదలిపెట్టెను. "నేను యుద్ధములందు మాత్రమే జయమును పొందుచున్నాను కాని జోసఫీను తనయొక్క దయార్ద్రహృదయముచే [illegible] జయమును పొందుచున్నది" అని నెపోలియను అనెను. ఈమె విద్యలవిడిగా ధనమును ఖర్చుపెట్టుచుండెడిది. నెపోలియనుకు యిది దుర్భర [illegible]. దుస్తులక్రింద వేలకువేలు ఖర్చుపెట్టెడిది. ఈమెకొకప్పుడు [illegible] (Hats) [illegible] ఆమెకు ధార్మికబుద్ధి మెం [illegible].

వారి పిల్లప్పుడు [illegible] నుండదు. ఈమెకుగల [illegible] కూడ [illegible] ప్రారంభమైనది. [illegible] మారుటవల్లను [illegible]

ముతో సాంగోళన బయలుదేరినది. భార్యాభర్తలిరువురు రాజపదవికు పూర్వ మొకప్పుడు వారికిగల పరస్పర ప్రేమాభిమానములు రాజ అనంతరము కూడ యుండిన యెడల వారి జీవితములు యెంతయో సుఖప్రదములై యుండెడివి. తన రెండవదశలో నెపోలియను చక్రవర్తి తన భార్యను స్నేహితురాలుగ పరిగణించెను కాని యనురాగమును చూపలేదు. ఒకప్పుడు తన సర్వమును జోసఫీనే యని తలంచిన నెపోలియను చక్రవర్తి నేడు [illegible] విముఖత్వమును చూపుచుండెను. ఎప్పుడు నెపోలియనుయొక్క ప్రేమాభిమానములు తగ్గుదల బట్టెనో అప్పటినుంచి జోసఫీనుకు [illegible] కలిగినవి. నెపోలియనును గూర్చిను [illegible] నెపోలియనును [illegible]. ఈమెపై నెపోలియనుకు [illegible] అప్పుడు జోసఫీను నెపోలియనుపై [illegible]. నెపోలియను [illegible] ఈమె [illegible]. [illegible] నెపోలియను యొక్క ప్రవర్తన [illegible] చుండెడిది. [illegible] రాత్రిలందు [illegible] చుండెడిది. ఈమె [illegible] నెపోలియను కూడ ఈమెను [illegible] [illegible] చుండెడి [illegible] [illegible] [illegible] జోసఫీను [illegible] చుండెడిది.

[illegible] [illegible] సర్వ [illegible] 1799 లో [illegible] జోసఫీను [illegible] [illegible] నెపోలియను [illegible] [illegible]

1804 లో [illegible] నూతన [illegible] [illegible] ఫ్రాన్సుదేశముయొక్క [illegible] దేశములో [illegible] నెపోలియనుకు సంతతి అవసరమైయున్నది. రాజకీయ కారణము [illegible] [illegible] నెపోలియను [illegible] [illegible] ప్రతి [illegible] సుఖించు [illegible] మును నెపోలియను ఆపేక్షించెను పిల్లలను కను భాగ్యము

స్త్రీలది. “ నీవెట్టి స్త్రీని ప్రేమించెదవు ?” అని ఒక స్త్రీ ప్రశ్నింపగా “ అనేక పుత్రీపుత్రులను కన్న స్త్రీని ప్రేమించెదను ” అని నెపోలియను జవాబిచ్చెను. జోసఫీనుకు మొదటివివాహమున యిరువురు సంతానము కలిగినను నెపోలియనును వివాహము చేసికొన్నపిమ్మట సంతతి కలుగలేదు. నెపోలియనుయొక్క వారసత్వమును గురించి 1802 లో జోసఫీను చింతింపనారంభించెను. దత్తత చేసికొనవలసినదని ఆమె సలహానిచ్చెను. జోసఫీను కూతురు కొడుకు నెపోలియను చార్లెను కలడు. నెపోలియనుకు లూయి అను తమ్ముడు కలడు. కాని 1807 లో నెపోలియను చార్లెను చనిపోయెను. జోసఫీను విసర్జించుట నెపోలియనుకు కష్టమయ్యెను. కథలలో చెప్పబడునంతటి కఠినాత్ముడు కాడు నెపోలియను. 1804 లో యిట్లు నుడివియున్నాడు. “ రాజ్యాంగములయొక్క క్షేమములకు రాజవివాహము అవసరము కావచ్చును. పరిస్థితులనుబట్టి స్త్రీని గొప్పవాడు సైతము యెట్లు విసర్జింపగలను. విసర్జింపవలెను మమ్మాటినిని విసర్జించవలెను. మానవునకుండే హృదయమే నాకును గలదు. సింహమునకు పెద్దపులికి జన్మించలేదు. జోసఫీనును యేమాత్రము కష్టముల పాల్జేయవలెను.”

నెపోలియను యొక్క మనస్సులో మరియొక యాలోచన యుండియుండవచ్చును. సంతానము కలుగకపోయేది పటుత్వ మాతని దేహమునందు లేకపోవచ్చును. యిట్టిసందేహ మొకప్పుడు నెపోలియనుకు గలదు. వలాన్స్కా అను స్త్రీని వివాహమాడి 1809 లో కుమారుని కన్నపిమ్మట ఆ సందేహము నివృత్తి యయ్యెను. అప్పుడుమాత్రమే మొదటి భార్యను డైవోర్సు చేయదలంచెను.

1809 డిశంబరు 15 వ తేది సాయంకాలము రాజకుటుంబము యెదుటను మంత్రివర్గ సమక్షమునను నెపోలియను జోసఫీనుల డైవోర్సు జరిగినది. ఆ రాత్రి యెల్లపుడు నెపోలియను యొక్క విలాపము వర్ణనాతీతము. జోసఫీను దురదృష్టవంతురాలు. నెపోలియను ప్రేమించనపుడు ఫ్రాన్సును వదలి హాలండులో తన కూతురు హార్టెన్సుయొద్దకుగాని ఇటలీలో తన కుమారుడు యూజనీయొద్దకుగాని పోయి యుండవలసినది. డైవోర్సు పొందిన సాయంకాలమే నెపోలియను రాజసౌధమును వీడి మూడుదినములు యేకాంతముగ గడపెను. తదనంతరము నెపోలియను యేకాంగవాస మెరుంగడు. జోసఫీనును చూచుటకు నెపోలియను తఱచుగా వచ్చుచుండెను. ఆమె కడుదైన్యముగను వ్యాధిగ్రస్తురాలుగను కన్పడెను. తనయొక్క విచారమును దెల్పుచు నామెకు నెపోలియను జాబువ్రాసెను. ఆమె దేహారోగ్యము యాతనికి ప్రాణప్రదము. ఆమెయెడ తనకుగల సుహృద్భావమును [illegible] మారవలెను. ఆమె దబ్బులేక మిక్కిలి [illegible] యుండుండెను. ఆమెతో మాట్లాడవలసినదిగ [illegible] మంత్రిని పంపించెను. ఆమంత్రి తిరిగివచ్చి తనకాశ్చర్యము కలిగిన విషాదమును తెల్పినపుడు ఆమెకు హృదయవేదన కల్గించినందులకు నెపోలియను మంత్రిని దండించెను.

నా యేకాంతరోదనము

టి. టి. కె ఆచార్యగారు,

చిచ్చిపోవుట నాకెంతో సౌఖ్యమగును,—
కాని కూడదు గుడ్డకువాచి—కనులం జాలిం
బెంచుకొని, నిల్చుటకును నీడంచు లేక,—
“ రార, నాతండ్రి ! రావయ్య ! రమ్మటంచు,
బిలిచి, గుడిపిన నీ పాల బలముచేతను,
నింతవర కీడువాడను ?

[illegible]

లందు !—

తల్లి! నాసాటి వారంద ఱట్లు
నన్నుఁ బరిహసింపఁగ, నాకుఁ జిన్నతనము
లేదు.
ఎక్కడైన నన్ — స్మృతిలేని లోక
మున నొకఁడనె నిలుచుడి, దగ్ధహృదయ
ము కరఁగి, ప్రవహించు నశ్రుల,—
పొంగి పొరలి
వచ్చుచుండెడి కన్నీటి వరద లెల్ల
హాహాకార సెలయేరు చందానఁ బాఱుచుండ,
వెక్కి, వెక్కి నే నేడ్చెద వెఱ్ఱివలెను,
దిగ్వధూటులు నన్నోఁదెసి “బిడ్డ!
ఏలరా, యిటులలగెదవు? నీ కేల?” యనుచుఁ
పైట చెఱఁగుల విసరుచు, బాష్పధార
తుడిచి దయమీర నక్కునఁ జేర్ప,—
కడకు శాంతి లేదిఁక నాకు, కరము దుఃఖి
మేను,—
శాశ్వతుఁబిఁక నాకు;
మేలు;
పోని,
పావనీ! నన్మఱచిపొమ్ము బాలుఁడంచుఁ,
జలధిఁ గలిపియు, బాయని సగుల నుంచి,
నాకుఁగా నేడ్చి, నీచేతనైన శక్తి
కూడఁ గోల్పోవరాదు
నాకొఱకు మఱచి
పొమ్ము.
“ప్రాణముఁ బాసిఁ జాలు పూర్ణ సుఖము
బడయవచ్చు” నటంచు ముక్తి బలుకు వాక్కు
సత్యమైన నెన్నటి కేని శాంతి గల్గు;—
లేనిచో, దుఃఖితను నాసి ఘానుమండ
లములఁ జాఁకి పొంగి ప్రవహ, నీదులహృదయ
మాజలంబులఁ జెప్పెదో యమగఁ గిడిచి,
నన్నుఁ జేరెదు మాతల్లి! నిజము సుమ్ము!—

సారంగం.

త. శ్రీరామమూర్తిగారు.

ఆరోజున బ్యాంకుపైన పూర్తియినది. బ్యాంకి యొక్క సుందరం లెక్కలు పూర్తిచేసి డబ్బు నిలవ సరిగ నున్నదో లేదో చూచుకొని తాళ ములు బిగించి పోవుచుండెను. నిత్య మీవిధము గనే జరుగుచున్నవి. డబ్బు లెక్కపెట్టి సంచు లలో నింపివేసి మేనేజరు చూచుచుండగ ఇనుప పెట్టెలో వేయుచుండెడివాడు. అతని తెలివి తేటలను ఓపికను గుర్తించి ఆఫీసరు లీతని యెడ సదభిప్రాయమును గలిగియుండిరి. కొలది కాలములో సుందరం మరియొక బ్రాంచికి మేనే జరుగ నెక్కు జీతముమీద పంపబడునని వదంతి కలదు. బ్యాంకులో నందరితను వాత్సల్య ముతో చూచుచుండిరి. మేనేజరు రంగనాథం, ఏజంటు స్యామ్యుయల్ దొర సుందరమును అతి విశ్వాసముతో సంచరించుచుండిరి.

సుందరంకూడ మేనేజరు పదవి నభిలషించి యుండుటచే తగిన సమయముకొరకు నిరీక్షించు చున్నాడు. బ్యాంకు సర్వీసులో చేరే ప్రతి యువకుడును కోరే దిదియే. కనుక సుందరం కోరికలో నాశ్చర్యమేమియు లేదు. పదకొండు గంటలు మొదలు అయిదుగంటల వరకు లెక్కలు వ్రాసి వ్రాసి డబ్బుమడీలదగ్గరనుంచి లెక్కపెట్టి కాలము గడుపుట చాల కష్టమనిపించినది. కనుక ఏబ్యాంకు మేనేజరు పనియైనా లభించవలెను. పట్టణము లోని పెద్దలతో గలసిమెలసి తిరుగుచుండెడి వాడు. తన స్నేహితులలో నెవరు భాగ్యవం తులు లేకపోయినా, మంచి స్నేహితులను చాల మందిని సంపాదించెను.

ఆనాటి ముఖ్యముగ నుండినను పనిభారము శుభవార్తలో మునిగిపోయింది. హెడ్ ఆఫీసు నుంచి సుందరం తెలివితేటలనుగురించి విచారణ చేసినారు. బరంపురం బ్యాంకు మేనేజరు పని ఖాళీ అయినదని, ఆపనిలో మన సుందరాన్ని నియమించ దలచినారని మేనేజరు చెప్పినాడు. సుందరం కష్టపడటాన్ని చూచినవాళ్ళకు శ్రీ మోహన్ తగినదేనని తోచకమానదు.

వ్యవహారమంతా సవ్యంగానే నడుస్తోంది. కాని ఖజానాకొట్టులో మూడవ సంచి పేరు చెపితే సుందరానికి కమితభయం. ఆసంచిలో నుండవలసినది మొత్తం పదివేల రూపాయలు, నిజ ముగా నున్నది యెనిమిదివేలు. మద్రాసులో జీవితమంటే చాల కష్టం. వచ్చేది నలభై రూపా యలు, ఖర్చు నూటయేభై. పైగా మనసుందర రానికి పెద్దవాళ్ళతో స్నేహం. టీ పార్టీలు, సినిమా పార్టీలు, నాటకం పార్టీలు వీటన్నిటికి జీతం డబ్బులు చాలేవి కావు. పాపం యేమి చేస్తాడు! మూడవ సంచిలో తీసుకు వాడుకో వలసి వచ్చింది. తొట్ట ప్రారంభమైంది. కావ లసినప్పుడు తీసుకోవడం, డబ్బు వచ్చి నంతవరకు భర్తీచేయడం తటస్థించింది. ఈవ్యాపారం నిత్యం పరిపాటైపోయింది. ఇనస్పెక్టర్లుకూడ యీలో పాన్ని కనుగొనలేకపోయినారు. సుందరం అంటే వారికంత విశ్వాసం. సంచి విప్పేవారు, పైనున్న రూపాయలు చూచేవారు, సంచి మూతవేసి సంతృప్తిచెందేవారు. రూపాయల క్రింద రాళ్ళే వున్నవో రప్పలేవున్నవో వారుమాత్రము చూచే వారుకారు. ఇంతవరకు సుందరం మద్రాసు లోనే వున్నాడు కనుక తప్పించుకొనిపోయినాడు. రేపు బరంపురం బ్యాంకు మేనేజరీ అంటే భర్తీ చేయాలసివస్తుంది. అదెట్లా? బదిలీ రేపే రావచ్చును. స్మరపడకపోతే నిజమవుతుంది.

ఈ విధంగా ఆలోచించుకుంటూ సుందరం యింటికి ప్రయాణం సాగించాడు.—మార్గమంతటా ఆలోచనలే. బదిలీ, రెండు వేలు భర్తీ చేయటం. ఇవే ఆతన్ని కలవర పెట్టివేసినవి. గోపాలవిలాస్ కాఫీ హోటలు సమీపంలో గురుసామి కనిపించాడు. గురుసామి బడా షాహుకారు. బ్యాంకులో పెద్దఖాతా వుంది. సుందరానికి చాల పరిచయస్తుడే. "సుందరం గారా, ప్రమోషను అయిందిట బాబూ, నిండా సంతోషం అయింది" అన్నాడు గురుసామి. తలవని తలంపుగా గురుసామిని రెండు వేలు బదులడుగుదామని సుందరానికి తట్టింది. కాని బ్యాంకులో పెద్ద ఖాతాదారు, యెన్నో లక్షల వ్యాపారం, యితనివద్ద బదులు తెస్తే పైయధికారులు అనుమానపడుతారు కనుక గురుసామి వద్ద బదులు పుచ్చుకోకూడదని ఉత్తరక్షణంలో అనుకున్నాడు. గురుసామి అభినందనానికి తన సంతోషం వెలిబుచ్చకపోతే బాగుండదు. సుందరం నిలకడ తెచ్చుకొని "అబ్బే, ఇంకా ఆర్డరులు రాలేదే" అన్నాడు. "ఇవ్వాళ రాకపోతే, రేపు రాదా యేమిటి" అన్నాడు గురుసామి. "మనమంతా యింతవరకు స్నేహంగా వున్నాము. బరంపురం వెళ్ళితే మీ స్నేహం యేల ప్రాప్తిస్తుంది" అన్నాడు సుందరం. ఇట్టా గోష్టి కబురులు చెప్పుకొనుచుండగా గురుసామి మేడ సమీపించింది. "పోయివస్తాను" అని సుందరం చెప్పగా "సుందరం బాబూ, మా యింటికిరాకూడదా యేమిటి అవును లెండి. బీద వాడింటికి వుద్యోగస్తులు వస్తారా యేమిటి" అన్నాడు గురుసామి పరిహాసకంగా. "ఎంత మాట! రండి ఆలాగే పోదము" అని సుందరం చెప్పగా యిరువురు లోనికేగారు. గురుసామి యింట్లో పడకకుర్చీలపై యిరువురు కూర్చుని యుండగా సుందరం ప్రారంభించాడు.

"మీ రెంత నిగర్వులండీ! బ్యాంకు వ్యవహారము రహస్యంగా సాగించవలసిందే. కాని మనలో మనకు పరవాలేదు. లెక్కలను బట్టి చూస్తే మీకే పట్టణములో చాల భాగ్యవంతులుగ నున్నారు. మీరు కాదంటారని నాకు తెలుసును. అంతమాత్రంచేత మానపోతానా యేమిటి లెండి."

"ఏదో లెండి భగవంతు డిచ్చింది ఆస్తో కూస్తోవున్నది. అందరికి వున్నమటుకు బ్యాంకులోనే వుండాలనా యేమిటి. బ్యాంకు వుద్యోగులు అంతా తమకే తెలుసు ననుకొంటారు. ప్రతిది నిజముగ వారికి తెలియునే తెలియదు."

"పట్టణములో మీకెన్ని యిండ్లున్నాయి?"

"పది పదిహేను"

"అవును. ఇంకను చీకూ చింతా! డబ్బంతా బ్యాంకులో వేసుకుంటారేమి. ఇంట్లో యినపపెట్టె అయినా అక్కరలేదు. ఇనపపెట్టె వుండాలని శాస్త్ర మేమిటి! ఆభరణాలు ఏదో కొంతరొక్కం గదిగోడ అలమారులో, సారంగం వుంది, దానిలో భద్రపరుస్తాము. రండి చూతురుకాని. రహస్యమేమి లేదు." అని గురుసామి గదిలోనికి తీసుకొని వెళ్ళి గోడ అలమారు సారంగం తీసి చూపించాడు. ఇరువురు మాట్లాడుచుండగా యెవరో వచ్చారని కబురు వచ్చినందున గురుసామి తాళమైన వేయకుండా వెళ్ళిపోయి అరగంటవరకు రాలేదు. ఈ అరగంటలో మన సుందరం పడిన పరితాపం, మాటిమాటికి సారంగంలో చెయ్యిపెట్టి చూడటం, అదృష్టవశాత్తు రెండు వేల రూపాయలు (పదిరూపాయలు నోట్లు) కన్పించటం, తీసికుందామా వద్దా అని ఆలోచ

వలో మునిగిపోయినాడు. చిట్టచివరకి నిశ్చయం చేసుకొన్నాడు. చేయి లోపలికి పోనిచ్చి ఆ మొత్తం నోట్లు తీసికొని కోటులోపల జేబులో పెట్టుకొన్నాడు. సారంగం కదిలించినట్లుగ నుండునేమో యని అటుయిటు నక్కి ఆలోచించటం ప్రారంభించాడు. అంతా ఒక క్షణంలో జరిగి పోయింది. దేహము వణకడం మొదలుపెట్టింది. "దొంగ వు—నామూన్క దొంగవు" అని యెవరో కేకవేసినట్లు మనస్సులో స్ఫురించింది. బ్యాంకు సంచిలో డబ్బు తీసికొన్నప్పుడు దొంగనని అనిపించలేదు. మరల తీనానుని సంచి లోనుండి ఋణము తీసి యిచ్చివేసి మరల తీసుకున్నాడు. కాని గురుసామికి తిరిగి యివ్వ టం లేదన్మాట! ఇది నిజముగ దొంగతనమే! అని తోచింది. జేబులోనుంచి సిగరెట్టు తీసి ముట్టించి గుప్ గుప్‌న పొగ పీల్చుట ప్రారంభించాడు. గది కిటికీకి అద్దములున్నాయి వాటిలోగుండా చూడగా బజారుగోడ కని పించింది. కిటికీకి అద్దాలు పగులగొట్టిన దొంగలు ప్రవేశించి రొక్కము అపహరించారని అనుమానించవచ్చును. కిటికీకి ఊచలు లేవు కూడాను, పూర్వోపు పాట్లగొన్న! అని పట్టింది

అప్పుడు మనస్సు కుదుటపడింది. అంత లోనే నోట్లను యథాస్థానములో వుంచాలని అనుకొన్నాడు. ఇంత చిన్న తప్పుకి యింత మర్యాదచేసే వాడిని మోసగించటం క్రూరమని పించింది తన జన్మలోనే యిటువంటి పనులు చేయలేదు. ఇంతలోనే బ్యాంకులో తన పని వెల్లడి అయితే తన గతి యేమగునని అనుకొన్నాడు. తిరిగి వెనుకకు తగ్గాడు. ఇంతలో తలుపు తెరచుకొని గురుసామిరాగా "అయ్యా, చాలసేపైంది సెలవు పుచ్చుకుంటాను" అన్నాడు సుందరం. తన ఆలస్యానికి క్షమాపణ వేడిన గురుసామి సుందరాన్ని నూరు గజములవరకు సాగ నంపాడు.

మరునాడు మూడవ సంచిలోని లోటును భర్తీచేశాడు. పెద్దబరువు తప్పిపోయినట్లు తలచి నాడు. "గురుసామి పగిలిన కిటికీ అద్దాలిని వంగిన యినుప చువ్వల్నీ చూస్తాడు, అతను చూడక పోతే పోలీసువాళ్ళయినా చూస్తారు. ఎవడో దొంగ యింట్లో ప్రవేశించి అలికిడయితే యీ ఘోరకృత్యముచేసి పారిపోయి యుంటాడని తప్పక తలుస్తారు. ఈనంగతి నూర్నాడు కాని కనిపెట్టలేరు. తనమీద అనుమానమావుండే సావకాశము లేదు. ఎప్పుడయినా తానే యీపనిచేసినట్లు గురుసామికి తెలిస్తే! తెలిస్తే యేమౌతుంది. దొంగతనము అబద్ధము కాదు. ఈ పాటి నష్టము గురుసామికి లెక్క లేదు. ఎప్పటికో అప్పటికి తాను ఆగోరానున్నగ డబ్బు పంపివేయవచ్చును. కాని యిప్పుడు తనక్షేమం ముఖ్యం. డబ్బుగలవాడు కొంత కష్టనష్టములకు తనవంటి సామాన్యుని సంసార క్షేమం యెక్కువ. పదకొండుగంటలకు భర్తీ అయింది సంచి. పన్నెండు గంటలకు వచ్చింది తంతి. బెంగుళూరుబ్యాంకు మేనేజరుగ వేసినట్లు, మరునాడే పయనమై వెంటనే ఛార్జి తీసికోవలసి నట్లును. అందరు సుందరాన్ని అభినందించారు. పై అధికారులు, తోటి వుద్యోగస్థులు ఖాతా దారులు అంతా కొనియాడారు. విందుమీద విందులు, టీపార్టీలమీద టీపార్టీలు జరిగినవి. గురుసామి డబ్బు దొంగిలించినమాటే జ్ఞాపకము లేదు, యిప్పుడు సుందరంగారికి.

మర్నాడు గురుస్వామి తెలిసికొన్న రహస్యం గుండె గుభీలుమన్నది. మొదట పోలీసువారికి తెల్పటానికి సంకోచించాడు. తన రహస్యం సారంగాన్ని ఇబ్బందులపాలు చేయరాదనుకున్నాడు. సాయంకాలానికి సవ్వమైనది. ప్యాకెట్లలో అంతా ఆశ్చర్యం పొందారు. పోలీసువాడి యిచ్చిన డబ్బు ప్యాకెట్లలో దాచుకుంటే మంచిదని అందరికి నచ్చుతుంది అన్నాడు సుందరం ఏమీ యెరగనట్లు.

ఆ మాట విన్నాక గురుస్వామి బ్యాంకి దగ్గరగా నున్న సుందరం పలకరించి "ఇంత కష్టార్జితం ఎలా జరిగింది?" అన్నాడు ముక్కుమీద వేలు వేసుకొని. తన తెలివికి తానే లోలోన మెచ్చుకొన్నాడు.

"ఎవరికి దొంగ ప్రవేశించి అక్రమం చేస్తే యీ పని చేస్తుంటాడని పోలీసువారి ఊహించారు. ఆ సారంగం సంగతి అదొక కట్టా తెలిసిందా అని నే నాశ్చర్యపడుతున్నాను." అన్నాడు గురుస్వామి.

"బహుశా మీ గది తలుపు వేసికోవడం మరచిపోయి వుంటారు. సారంగంవద్ద నున్నప్పు డెవరో చదివి వుంటారు. అప్పుడంతే. ఈ సంగతి వినినప్పుడు నాకూ ఆశ్చర్యం కలిగింది. మీకు నాకు తప్ప ఎవరికి యీ సారంగం సంగతి తెలియదు దామె"

గురుస్వామి నవ్వి "మీమీద నాకేమి అనుమానం లేదులెండి" అన్నాడు.

సుందరం కొంచెం చిన్నబుచ్చుకొని మెల్లగా ధైర్యం తెచ్చుకొని "యికనైనా మీ గట్టి డబ్బు బ్యాంకులో దాచుకోండి" అన్నాడు. గురుస్వామి తలవూపుకున్నాడు.

మర్నాడే కొత్త [illegible] లెక్కలన్నీ సరిచూసుకొని సుందరం భార్య నవ్వుచెప్పి ఇరంపురం ప్రయాణం [illegible] మళ్ళీ [illegible].

హస్తాలు పరిచి తిరిగి [illegible] అందరిని తప్పటి పొరి దగ్గిర కెళ్ళి తలుపు పూర్తిగా తీసుకొని లోపలి చూడగా అంతటా నల్ల [illegible] యున్న నోట్లు [illegible] బయటకు వచ్చాయి. జేబు లోనున్న సిగరెట్‌ను ముట్టించి సిగరెట్టు బయటకు [illegible]. నోటితో పట్టుకొని [illegible] వుంది. అప్పుడే సత్యమంతా కొత్తగా [illegible] పారంభమైంది. ఇరుకు సందులు, చిన్న దుకాణాలు, మోటుమనుష్యులు అసహ్యంగా [illegible]. ఏమైతేనేం పట్టుబట్టి పెద్ద వ్యాపారులతో అంతా సమానం కొట్టుతూంటే ఆనందిస్తూ వుంటాడు. చీ, చింతా లేదన్నట్టు. [illegible] శక్తిసామర్థ్యాలకి కొదువ లేదన్నట్టు. దేశం భాగ్యం [illegible] తన [illegible] శక్తిసామర్థ్యాల్ని వినియోగిస్తున్నాడన్నట్టు. కనక విచారించవలసినదేముంది! తాను మరణించినప్పటికి ప్రజలు తన [illegible] తాన్ని శ్లాఘిస్తారు. ఇవే సుందరంయొక్క ఆలోచనా పరంపరలు. తాను చేసిన పని మరచిపోలేదు. దాన్నెవరు [illegible] లేరు. సంచిలో రూపాయలకు బదులు పెట్టిన రాళ్ళన్ని సముద్రంలో పారవేశాడు. నోట్లుకట్టుకువచ్చిన జేబురుమాలా కాల్చివేశాడు. ఇంకేముంది? అంతా క్షేమమే. పెద్ద నిట్టూర్పు విడిచాడు. ఇంతలో స్టీమరు సమీపించింది. తన అజ్ఞప్రకారం సామానూ భార్యాపిల్లలు స్టేషనుకు వచ్చేసున్నారు. వేరుగ పోయి బదులు రెండు సెకండుక్లాసు టిక్కెట్లు కొని ప్లాటుఫారంమీదికి వెళ్ళాడు. రైలు

రావటానికి పృథవధి ప్రస్తుత్వానికి సు గతానికి నిమిషాలు యుగాలుగ కన్పట్టాయి. సంగా హైలెస బట్టివచ్చి అంది. సామాను బండిలో పెట్టిపోతూవుండగా సుందరపీఠముమీద యెవరో తట్టాగ సైగచేసి చూపెట్టగా సత్తుకో యిస్తెక్కడ కాపాడాను. అదని చేతుతో అగ్గిపుల్ల అడ్డగా. ఊహా ప్రపంచం ఒక్కక్షణంలో భస్మీపటలం అయిపోయింది!!

నాసౌద — నారొద.

శ్రీ. శ్రీనివాసరావుగారు, కవితావసతి.

ఏకాకినై యున్న యీకాలమందు
నుదయించు నెన్నియో హృదయభేదకము
లగు నూహలవియెల్ల నన్నివిధాల
బయలుచేసిన శాంతి ప్రాప్తించుననుచు
నాలోన నేనె పద్యాలను నుడివి,
'ఓ సముజ్వలరాగ భాసితానంద
సామ్రాజ్యభిషిక్తమూర్ధన్యా! మదీయ
దైవతమా! జీవధనమా!' యటంచు
గొంతెత్తి నిను బిల్చుకొందు నొక్కపుడు!
పద్యాలచే శాంతి ప్రాపింపచేని
ప్రకృతితీక్షణ ప్రభావటల మధ్యమున
శారికాకీరికా సదముల కంఠ
ఘోషా వినాద సంతోషాప్తిఁదేలి
యెక్కొక్కపరి నవ్వుచుందును నేను!
అదియు శాంతికి దూరమగునట్లు దోవ
నిదివఱకెవ్వాని కెఱుఁగంగరాని,
యెవ్వఁడుచూడని, యెవ్వఁడు చేరని
ప్రేమబావన ప్రాంత రమణీయ దేశ
సముద విలత్ద్రికాస్థలిఁ జేరి యచట
గానమేళవిత ఘంటానవ్యనాద
తాళ సంగతులతో దాండవించెదను,
అపుడు నైతము శాంతి యలవడ దేని,
గుండెరాతిగఁ జేసికొని భయంబెడలి
గాఢతమచ్ఛాలాకలిత గుర్దాంత,
కాంతార వీధీ నిరంతర భయద
గిరి గహ్వరంబుల దరిసి యచ్చోట
గడలేని కన్నీటి కాల్వలఁబరపి
భూనభోంతరముల బొంగింపఁజేసి
దీనాతి దీన శోకానంతరవల్లి
నగముల మారోక్రోశిత లెగయుంగజేయు,
శాంతి సామ్రాజ్యమున్థాపనఁ గోరి
భోరున కెరలి వాపోయెద నేను!!

['ప్రతిభ' నుండి.]

ఆంధ్రుల ఆంధ్రాభిమానము

శ్రీ త. సత్యనారాయణమూర్తిగారు.

"స్వభాషాచ స్వమాతాచ స్వర్గాదపి గరీయసీ"

అధునాతన ప్రభువుల పరిపాలనచే పాలిత ప్రజల స్వీయదేశభాషలు పాలకవర్గపు భాషతో పాటు దిన దినాభ్యుదయము నందుచున్నవనుచు విద్యార్థులు వాకొనుచున్నారు. వాకొనినట్లు దేశభాషలలో నొకటి యగు మనయాంధ్రము యొక్కయు దన్మాతృకా ప్రాయమగు సంస్కృతము యొక్కయు నభ్యుదయాదికమును గొంత వరకట పరికింతము.

ప్రాచీన కాలము నుండియు భవ్యములగు భాషలలో గీర్వాణ మొక్కటియనియు దేవతా [illegible] భాషను వ్యవహరించుటంజేసి దైవభాషయను సార్థకనామము కలిగెననియు దానం జేసి యిద్ది యతిపవిత్రమైన భాషయనియు భారతీయులు విశ్వసించియుండిరనుట విదితమగుచున్నది. దాని ప్రభువనే ఖండాంతరముల వారికన్న భారత ఖండవాసులు మున్నె మొన్నటి వరకు నాగరికతా ప్రాబల్యమునంది విజ్ఞానశేముషీధురంధరులై యున్నలై వన్నికెక్కియున్నారనుటలో విప్రతిపత్తిలేదనియే భావింపవచ్చును.

కాని దీని యవలంబనమున నితర దేశభాష లెట్లున్నవో కాని మన యాంధ్రభాష మాత్ర మాంధ్రులలో సన్నగిల్లుచు—నుండెను. ఉన్నది యనుట సాహసముకాదు.

ఆంధ్రభారత రచనా కాలమువఱకును తెనుగున సద్గ్రంథ మొక్కటియు లేదని నేటి వఱకు నొప్పుకొనవలసినదియే. ఆ లేకుండుటకు కారణములు కలవు. ఉద్గ్రంథ మొక్కడానిని రచింపవలయునన్న నట్టిది యాంధ్రగ్రంథమైనను సంస్కృత భాషాపరిచయము చాలవఱ కావశ్యకమైయుండుట నిజము. ఆ కాలమున సంస్కృత పాసనాపటిమగల పండితులు కొందఱు దేశభాషాయోషామణి చెంతనైనఁ జేరుట కసహ్యముగానుండెడిది. అట్టిచో నెట్టవట్టుట యెట్లు పొసగు? కారణ మేమన, ఆంధ్రభాష ప్రత్యేకతః పరిగణింపఁబడిన స్త్రీ శూద్రులకే నిర్మింపఁబడెనని వారి యూహ. "జన్మసఫలత నొందవలయునన్న స్త్రీ శూద్రులు దాని నాశ్రయింపనిండు. మన కన్ననో పవిత్రమగు సంస్కృత భాషయే ప్రాప్తి" అనుచు వారు విభాగము చేసియుండిరి. కావుననే గదా! వేదాధ్యయనాదులు లేవు లేవని ఘోషింపనేల! పొండు. మీకయి నేర్పడె పంచమవేదము, దాని నధ్యయనము గావించి కృతకృత్యులు కండు! అనుచు రెండవ తెగవారికి సుపథము జూపిరి.

అయితే, యీ యాశయమున్నచో నా కాలమున సంస్కృత పండితు లాంధ్రభారతము నేల రచించి ఆంధ్రమున కృతవ్యవసాయులైరి, అని యడుగ వచ్చును. కాని యింతకుమున్నె నొకానొక రొకచోట సమాధానమిచ్చియే యున్నారు. ఆంధ్రభారత రచన నాటికి బౌద్ధమతాది మతాంతరము లనేకములు పుట్టి పుట్టి భారతీయుల నాక్రమించుచుండ, తన్మతాభ్యుదయమునకు దేశభాషామూలక విషయ బోధనయే మూలమని తెలిసికొనఁగలిగి తత్క్షణమే స్వీయమతమందలి ప్రేమచే సన్నద్ధులై తామును కూడఁ బ్రజాసామాన్యమునకు హైందవ మతా

దేశముల నుండి పోషింప సమర్థుడు ప్రభువు "ఆంధ్రభారతము" రచించిరి. ఆప్రయత్నము వలననే చాలవఱకు హైందవుల వ్యక్తిత్వము స్థిరమై యుక్కఅనవచ్చెననియు జెప్పవచ్చును'

కేవల సంస్కృత పండితులలోఁ గొందఱిక త్రిలింగశబ్ద నాంధ్రమును శూద్రభాషానామము— పలుకుచున్నట్లు ప్రోత్సహముగ ముఖాముఖమిని వినుచున్నాము. ఇంతియేల! ఆంధ్రభాష వ్రాయుచు నెల్లుగని కేవల సంస్కృత పండితశిఖామణులు మాట యిట్లుండనిండు. ఆంధ్రభాషా యోషను చేరదీసి లాలించి గుర్తించిన యాంధ్రకవుల లోని వ్యాడకు నన్నకవియే ఆంధ్రభాష శూద్రభాషయని సూచించియున్నాఁడు. ఇతఁడు తన గ్రంథమున మాతృకా నిర్ణయమని వ్రాయుచు —అకారాదులగు నచ్చులును టవర్గదనుక నున్న హల్లులును విప్రమాతృకలనియు, రేఫవకారములతోఁ గూడ తవర్గ పవర్గలు రాజమాతృకలనియు, యవర్ణల వర్ణములతోఁగూడ శేష సహాలు వైశ్యమాతృకలనియు, నిర్ణయించి దంత్యచజలు, అకార శకారములు నాలుగు శూద్రమాతృకలని ముగించె. సంస్కృతము ఆకార శకారములేగాక దంత్యచజలుగూడ లేవు ఆంధ్రమునందివి విశేషవర్ణములు. చూచితిరా! సోదరులారా! ఇవి శూద్రమాతృకలట. సంస్కృత వర్ణములతో సావధింపునంతవరకు విప్ర క్షత్రియ వైశ్యమాతృకలను దగిలించి, యాంధ్ర ప్రకృతికి విభిన్నమగుపట్ల శూద్రమాతృకలఁ జోడించెను. వినినను భారతమునే వినవలయును నానుడికిఁ బాత్రమగు నాంధ్ర భారతమును పఠించి నన్నయ సోమయాజుల మృదుమధురములగు నుడువుల చవులకసి తాను నొక గొప్ప యాంధ్రకవియు లాక్షణికుఁడై యున్న అప్పకవియే యాంధ్రభాష పట్ల నైచ్యభావమి నిచ్చుచుండ, ఆంధ్రోక్తుల చెప్పుదురని చెవుల సంస్కృత పండితులమాటకు కైముత్యన్యాయమే సాధనము.

ఇది యిట్లుండఁగ మనవారు అక్షరాదులందు చాతుర్వర్ణ్యము కల్పించుట కడు విచిత్రముగా నున్నది. అక్షరములందే కాదు. అనేకవిషయములందు కల్పనలు స్థాపితములయినవి.

ఛందస్సులో, యగణ తగణములు బ్రాహ్మణ కులంబునను రగణ జగణములు క్షత్రియ కులంబునను, భగణ నగణములు తృతీయకులము నందును, మగణము శూద్రకులమునను, సగణము చండాలకులమునను బుట్టినవఁట. మఱియొక విశేషము

మగణమునకు లేడియు, యగణమునకుఁ గోఁకియు, రగణమునకు గేదెయు, సగణమునకు దున్నయు, తగణమునకు మేఁకయు, జగణమునకు గోవుయును సగణమునకు సర్పమును యోనులఁట.

ప్రపంచమందలి భారతీయులలోని వర్ణవిభాగమును వాద్యము ప్రకృతి సిద్ధముగాక అవాంతర కల్పితమనుటను నీకల్పనలు సూచించుచున్నవి.

ఏవను చెట్టుపుట్ట రాయి రప్ప దైవముగా గొలుచు మనవారికీ యసత్కల్పనలు కల్పనము గాఁదోఁచును.

ఇట్టి కల్పనలచే స్వీయజనని తుల్యమగు దేశభాషకు నైచ్యసంధానము గావించి యెంతయు ద్రోహులగుచున్నారు. అటు కేవలసంస్కృతమును బఠించిన మహనీయులు కొందఱు ఇటు నాంగ్లేయ సారస్వతమాధురిని జూరగొన్న నిపుణులు కొందఱు దేవభాషలవంక ననాద

రము తూపురుడు [illegible] బుట్టు
నది దుర్గతిగాక సద్గతియా!

[illegible] భాష [illegible] [illegible] పరిచితములగు [illegible] నైపుణ్యము గలిగి [illegible] జీవయాత్రకు భాషా [illegible], స్వానుభవం వలి తనకుగల లోకజ్ఞానము [illegible] నా భాషనే [illegible] "అమ్మా! నాన్నా!" అని [illegible] మాటలం నేర్పిన జనని యంతియాదరముగా నుపలాలించుచు దేశభాష [illegible] చేయుచు, సద్భావము గల్గిన సంస్కారమే నాగరికత [illegible] వారధిక వ్యాఖ్యానములకు సంస్కృత భాషను చదువవలెను, ఆంగ్లేయము నభ్యసించి యాదరింపవలెను. ప్రపంచములోని భాషలన్ని పఠింపవలెను కాని దేశభాషను మాత్రము [illegible] భావ్యముకాదనియే నావిన్నపము. కన్నతల్లికి ఘనమగు [illegible] పెంపుడుతల్లి [illegible] కర్హించుట [illegible].

" వ్యవస్థాన వేదభాషాభి మతాన్యంత్రోరస
ప్రబుద్ధియః లోకే జహు మన్యంతే వైశ్య
శకావ్యాసిచాన్యదపహాయ"

అని ప్రథమాచార్యులు సెలవిచ్చిరి. వైశ్యకాంతరములగు ద్రావిడాది భాషలందుగావ్యము లుత్పన్నమగుటయు, వానిని సహృదయులు కొందఱు సంభావించుటయుఁ గాంచినవాడయ్యు మహాకవియగు ప్రథమాచార్యులును నాంధ్రభాషయందుఁ గృతోద్యోగియై అర్వాచీనులకు మార్గదర్శి గావించి యున్నాఁడు ద్రావిడ భాష [illegible] నిదగు [illegible]. తద్దేశీయులకు [illegible] ప్రేముడి, భక్తి శ్రద్ధలు [illegible]. [illegible] భాష [illegible] నాపా

దించిన వాడగన్నయభట్టు. ఆభాషయందే హైందవప్రాచీన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వేదములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భాగ్యము కూడ [illegible]! ఏ మతము [illegible] నెద్దిగలది గ్రంథము [illegible] ఆదరణీయమై యున్నది. క్రైస్తవులు బైబిలు [illegible] [illegible], తద్గ్రంథ [illegible] తెల్లను [illegible] [illegible] [illegible] వలయు [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] ప్రతిపాదితమైయున్నది. మహమ్మదీయులకు ఖురాను కూడ మన వేదమును బోలినదియే కదా! [illegible] [illegible] దాని [illegible] [illegible] గుటలో దాని [illegible] సంగ్రహించుటలో [illegible] సాంప్రదాయము కల [illegible] నేర్పైన పద్ధతులదా! ఈ ఆక్షేపములన్నియు భారతీయులందఱిలో విశేషించి యాంధ్రులకే దాపరింపవలయునా! ఆంధ్రావనిని బుట్టిన యాంధ్రులకే తమ భాష మ్లేచ్ఛభాషయను భ్రమ యుదయించెనా! మ్లేచ్ఛభాష యననేమి! మ్లేచ్ఛుల భాషయా! మ్లేచ్ఛులగు భాషయా! [illegible] యభా చూచినను దద్భాషావలంబకు [illegible] మ్లేచ్ఛత్వమాపాదింపఁ బడునేమొ! హాఁ! [illegible]! మనుజ సంభాషణోపయోగియగు వర్ణపరికరము తోఁగూడియుండు భాషయందా మ్లేచ్ఛత్వము!

ఆహా! కల్పనాపటిమయొక్క మహాదార్ఢ్యము. [illegible] మ్లేచ్ఛ భాషయందు గ్రంథ నిర్మాణ

మేమి! అపచారము కాదా! ఇది అంతయు నాశే పించి శబ్దశాస్త్రము రచించుచేసి! యనునసం దేహము కొందఱకుఁ గలిగెను. ఆసందేహము లకు "బాలబాలపతియను" నిఘం నైనయం రణి సమాధానము చెప్పవలసివచ్చె అది ఇంటి నిచే నెయ్యది సమాధానముగా సంప్రాప్త కదో చూచితిరా! సంస్కృతవ్యాకరణము వర్జింపవలయును. ఆంధ్రభాషకు వేదాంగత్వ మారోపింపవలయును. వ్యాకరణమే వేదాంగము వేదాంగములలో నొక్కటి. ఇప్పుడు గదా! యీభాషయందు వ్యాకరణశాస్త్ర ముత్పన్న మగుటకు మార్గముగాను భాషకు నుశబ్దాపశబ్ద నిర్ణాయకమగు వ్యాకరణము లభింపవలయునన్న పట్టి దీర్ఘయత్నము లావశ్యకమేమో తెలియకున్నది.

పండితుఁడు గిజగిజలాడి ప్రయత్నించుచు వ్రాసి వ్రాసి తుదకుఁ గవిశిరోభూషణముగ "ఆంధ్రభాషయు" నొకమనుజ భాషయనియు, నందు గ్రంథము లుత్పన్నములగుటచే పిన్నది యనియు, దాన నపచారములు నపరాధములు నాపాదింపబడినవనియు చెప్పఁగ గ్గినాఁడు పోదరులారా! చూచితిరా! మన వారియభిని వేశములు. ఆధు నికులలోఁ గొందఱు తమజీవితములకు సర్వదా హరా ణభాషయే యావశ్యకమనియు, నది తమ్ముఁ బర మపావనులుగాఁ జేసి తరింపఁ జేయు ననియు, భ్రమించునట్లు, ప్రాచీనులలోను సాధుసికుల లోన పౌరాణికులు కొందఱు తమ జీవితము సఫలత నొందవలయునన్న సంస్కృతవాణి నొక్కదానినే యవలంబింపవలసినదనియు, నాంధ్రాది భాషలు (ముఖ్యముగా ఆంధ్రము) త్యాజ్యములనియు, వెఱ్ఱి వెఱ్ఱి యూహలతో వెఱ్ఱి సద్భావములను జేసియున్నారనుట సాహ సము కాదు.

ఇది యిట్లుండ మఱొకచిత్రము, ఆంధ్రదేశ మున బుట్టి పెరిగి, జ్ఞానమును సంపాదించియు వైష్ణవాది ప్రసిద్ధమతములలోఁ గొందఱు దాని ... చేరిన సంస్కృతమునకు సహాయము చేయుచుండి ... ఆంధ్రాదులతోఁ ... సామ్రాజ్యమును సత్కరించి ... యున్నారు. అదియే శ్రేయస్కరము ... కాదా" అని ... వాదించుచుందురు.

... కేవల సాంస్కృతికులును నాంగ్లేయ భాషావలంబకులును, మఱి ప్రవర్త కులును పేరుకొన్నవారును, నాంధ్రము మాట లాడు ... భాషాయోషకు ప్రాపికసేమి కలదు! ఈ దేశవాసులగు బ్రాహ్మణ క్షత్రియాదు ల ... ఆంధ్రభాషాభావన నిట పుట్టి పెరిగి జ్ఞానము నేర్పరచిన మహాశయులు ... చేయుట నైచ్యమా! లేక దుష్కృత్యమా!

ఇంకొక మఱొక్క విషయము విన్నవించు కొనుచున్నాను.

... కాలమున ... కావ్యములవల నను ... ప్రాచారాదుల ... వలయునంతటి ఎరుపుష్టి ఆంధ్రమునకు చేకూరు చున్నదని వెద్దలు కొందఱాడుదురు. ఆంధ్రభాషా భ్యుదయము శుక్లపక్షపుఁజాంటి చందురుని దశపట్టుచున్నదని వారు భావింతురు. దశ పట్టినను నాంధ్ర పండితులకు మాత్ర మాదరా భ్యుదయములు పైకివచ్చుటలేదు. "ఓసి! లేనఁగు పండితుఁడా!" అను నిరసన నిర్మాణ

బాగ నర్సుటలేదు. ఆంగ్లభాషా జ్ఞానముగలుగ చేసినవారితోఁబాటు నన్నివత్సరములిట్టుండును గష్టించి యాంధ్రభాష నభ్యసించినను, నభ్యసించుటలోను గష్టించుటలోను నా యిరువురకుఁ బాల్యము కలదుగాని యితర విషయముల బాల్యము శూన్యమనుట బాగును.

మొన్న మనకు లభించిన [illegible] "ఆంధ్రుల [illegible]" [illegible] తమైన పరీక్షకు దేశభాషాభ్యుదయమే ముఖ్య ప్రయోజనమని మనవారు మొత్తపెట్టుచున్నారు. పరభాషలాంధ్రభాషలో నభ్యసింపఁబడునని పరమ ప్రీతితోఁ జెప్పుచున్నారు. శాస్త్ర గ్రంథములన్నిటికిని దేశభాషామూలకాధ్యయనమే జరుగునని సంబరపడుచున్నారు. అనుటయు, దలపటయు, సులభసాధ్యములగుటయేగాని యానోములుమాత్రము ఫలించునట్లు కన్పట్టదు. ఇంతయేల పరపదాలయమున నభ్యులెల్లరు నమావేశమైనపుడు దేశభాషకుఁ బ్రాపేమని యిచ్చుచున్నారా! ఇచ్చెదరా! ఇప్పుడు డానంధపదమా! దేశ నైచ్యమా!

ఈ విధముగ [illegible] లలో నాంధ్రభాషకు న్యూనత సంపాదింపఁబడుచున్నది. అట్టి న్యూనత కల్పించి యాంధ్రమున కాదరాభ్యుదయములు కల్పించుట బుద్ధిమంతులగు విద్యాధికులకు పూర్ణముగు నావశ్యకతమై యున్నది



ధన్యోస్మి

నిడుమోలు కనకసుందరంగారు. (బి. ఎ. ఆనర్సు)

౧

ధన్యమయ్యె, నేకాంత కాంతార సీమ
వృద్ధకాపింఛ భాగ్యనాసీధియందు
అంధకారంబులో లయమైన నీదు
నీల మంగళాకారంబు లీల నెఱిఁగి,
[illegible]చుమను నిత్య దివ్య సంగీతమందు
కలిసి మొలసెడి నీ వేణుగానవృష్టి
చూఱలంగొని, యుత్సాహశూన్యమైన
స్వాదురసహీనమైన నా స్వాంతమలమి.

౨

శూన్యమయ్యె, బ్రహ్మాండ సామ్రాజ్యమందు
ముదిత భాస్వచ్ఛటానిలయోడు పంక్తి
నవతరించిన నీ మందహాస రుచులు,
దిక్తటాశ్రిత [illegible] ప్రకాశ
రాత్రులందెల్లకును నీదు రాజతేని,
సుమలత సుగంధ సంయుత సుప్రభాత
[illegible] నీ [illegible] సుస్వాగతమ్ము,
నెఱిఁగి తంత్రులు తెగిన నా హృద్విపంచి.

3

సార్థకంబయ్యె, యమునా విశాలపులిన
తలమున న్భవదీయ పాదద్వయీ ప్ర
పూత సంస్పర్శనమున నపూర్వగుణయు
తంబులగు రేణుజాల మాదలధరించి,
అహితుఁడౌ నహిరాజు శిఖాగ్రమలమి
దన్ని నీవు లోకానంద దాయకముగ
కాలుగడిగిన కాళింది గాంగ జలము
కడుపునిండుగ గ్రోలి, కాన్పాయమునఘు,

సంధ్యాచిత్రము

వఝ్ఝుల శేషశేషగిరికవి.
(ఆంధ్రగీర్వాణసాహిత్యవిశారదులు)

"సంధ్యా సమయంబు నభ్యవివర్తనముల వర్ణనము——"

శాంతభానుమయూఖ తేజః ప్రదీప్తి
విమలకాసార నీలనీరములయందుఁ
బ్రతిఫలించి విచిత్ర వర్ణములతోడ
నతిశయించె మనోజ్ఞ సాయాహ్నమందు.

చారుసరోజ గంధ విలసత్పవనాహత నారికేళవృ
క్షీరుహశాఖికా చలిత వృద్ధదళాంత నితాంత ధామముల్
సారసమిత్ర విస్ఫురిత శాంతమనోహర భానుదీప్తి వి
స్తారముతో దళ దళ చెనంగె సువర్ణ కణ వ్యాప్తి నొప్పుగన్.

రమణీయ ప్రకృతి ప్రపంచక విహార క్రీడలన్ బాహ్యలో
కము నెల్లన్ హృదయంబు నమ్మఱచి సౌఖ్యంబొందు నప్పట్టునన్
ద్రుమ పర్ణాంతర సంగతద్యుమణి దీప్తుల్ మీఱె మద్వీక్షణా
ప్రమదాశ్రూదక బిందు యోగమున భాస్వత్సప్త వర్ణంబులన్.

స్వైర విహార భావ పరివర్తి సమీర కిశోరమూర్తికా
సార నతిమంజులక చాలిత మోహనశాఖి కౌఁగిటన్
చేరఁగఁదీసి ముద్దిడుచుఁ జెప్పిన ప్రేమరహస్య వాక్సుధా
పూరముతోడ నా హృదయమున్ బ్రమదంబున నింపి వైచితిన్

పతులం బాసి ఖగాంగనల్, ప్రణయ భావస్నిగ్ధ చిత్తంబులన్
బతులంగూడి సుఖించువారఁ గని, యోర్వన్ లేక చింతాభరా
న్వితచిత్తంబుల సంచరింపుచు సరోనీరంబులందున్ నిజ
ప్రతిబింబంబులఁ గాంచి భర్తలనుచున్ భ్రాంతిల్లుచుం గుందెడిన్.

ఆరణ్యంబు విహారకాలమున నద్యోంభోవగాహ క్రియా
చారిణుండగు భర్తకై వెదకుచున్ వారిన్ స్వబింబీకృతా

కాంగంబుంగని నాడుఁడేకొనుచూచి వేగన్నుని ప్రేమంబు హొం
గారఁగ నా నినిఁగూ౯ తేటం విహగన్తోమ స్వలోకించితిఁ.

వరసంపు నవ్వు, మోమిఁ గడసారి వహించుచు వేయురేఖలఁ
విరిసిన పద్మినీమణి యావిస్ఫుటభావ భరంబెఱింగి యు
ప్పిరిగొను ప్రేమ నయ్యినుఁడు వేయి కరంబులనెల్ల సాచి యా
త్తరిఁ గడసారికౌఁగిట ముదంబునఁ జేర్చెఁ బ్రసన్నమూర్తియై.

స్వామి కరాభిరామ సుఖ భావివియోగ విషాద భావరే
ఖామయ మందహాసకళికా పులకాంకితమై యెనంగు నె
మ్మోమువర వాంచుచుఁ మధుర పూత సుధారస బాష్పబిందువుల్
తామరకన్నెప్రేమ పరతఁ దిగజార్చె దళాంతసీమలఁ.

శాంత రసైకమూర్తిఁ వికసన్నళినీ సుమనోను వతిఁ సా
యంతనవేళ నస్తమయమంద నిజప్రియదావియోగ నం
క్రాంత విషాద రేఖయనఁగా నపరాశ నెసంగెఁ బూర్వ ది
క్ప్రాంత మనోహరాంబర విభాప్రతిబింబిత సాంధ్యరాగముల్.

ఎలఁదేఁటి కంఠరాంచలమునందుఁ గడసారి ఝంకారనాదంబు వదలిపోవ,
ఖగవతీ జిహ్వాగ్రమునందుఁ గడసారి మృదులగానంబు జీర్ణించిపోవ,
నును మబ్బులేఁదున్క కొనయందుఁ గడసారి మెరుగు బంగరురంగు కరఁగిపోవ
నళినీమణీ దళాంతమునందుఁ గడసారి చిరునవ్వు చెలువమ్ము చిందిపోవ,

సాంధ్యరాగంబు మెల్లన జారిపోవ,
వనిలచాలన మొక్క మూరాగిపోవ,
నవుడు కావించె ప్రకృతి మోహైకభావ
మావరిస్ఫూర్తి లోక దివ్య కల్యాణసేవ.

" మాధురి "



ఆంధ్ర భారతి

మచిలీపట్టణము

సంపుటము 3 | జూన్ 1928 | సంచిక 3

ఆంధ్రరత్నము.

ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి అకాల మరణమువలన నాంధ్రదేశమునకు తీరని కొరత గలిగినది. ఆంధ్ర నాయకులలో జన వశీకరణ శక్తిగలిగినది ఒక్క ఆంధ్రరత్నమే యనిన నతిశయోక్తిగాదు. పదిమంది యనుచరుల నిర్వ్యాజ ప్రేమాభిమానముల చూరగొనిన నాయకుడొక్క యాంధ్రరత్నమే. ఇంగ్లాండులో వీరు ఎం. ఎ. పరీక్షయందు త్తీర్ణులై, స్వదేశమునకు దిరిగివచ్చి ప్రభుత్వము వారి ట్రైనింగు కళాశాలలో (రాజమహేంద్రవరము) ఎల్. టి. తరగతికి కొంతకాలము ప్రొఫెసరుగనుండిరి. ఆదినములలో వీరు చూపుచుండిన స్వాతంత్ర్యశీలము, పైయధికారుల యభిప్రాయమునకు వ్యతిరేకముగ బందరుపురమున జరిగిన ఆంధ్రవిద్యార్థి సభకధ్యక్షులుగ నుండి వీరొనరించిన యుపన్యాసము నేటికిని మా కర్ణపుటముల మోయుచునే యున్నది. ఆంధ్ర విద్యార్థి సభకధ్యక్షత వహించుటకు వీరేతెంచి నప్పుడు విద్యార్థులుగనున్న మేము వీరికి స్వాగత మొసంగుటకు రైలు స్టేషనుకుబోయి రైలులోదిగిన పాశ్చాత్య సంస్కారము బూర్తిగ నావహించి యున్న మీసగడ్డముతోనున్న జి. కె. దుగ్గిరాలగారిని జూచి యాకారము ఒకంత దేశభక్తి పూరితులమగు మాకు కొంత నిరుత్సాహము కలిగినను, వీరియుపన్యాసము వినినప్పుడు, భిన్నమార్గముల నడచు రెండు నాగరికతల వీరెట్లు సమన్వయము చేయగలుగుదురు, యిటువంటి దేశభక్తుడు ప్రభుత్వ సేవనుండుటకు దేయని యనుకొంటిమి. అచిరకాలములోనె ప్రభుత్వసేవను తన్నివేసి కొంతకాలము ఆంధ్రజాతీయకళాశాలయందుండి తనపరి రాజకీయ రణరంగమున దూకిరి, ఆంధ్రదేశము నంతను నావేశముతో నింపివేసి, చీరాల పౌరులకు నాయకులై యభ్యున్నతింగని కాంగ్రెస్ నాయకులలో నొకరై కొంత కాలము అఖిల భారత కాంగ్రెసు సంఘమునకు కార్యదర్శిగానుండి కావించిన సేవ నిరుపమానము. లోపములులేనివారు లేరు. నాటి నెంచుటకు నిది తరుణముగాదు. ఆంధ్రరత్నము లేని కొరత ఆంధ్రదేశమునందు స్పష్టముగ గన్పట్టగలదు. "ఏది తత్సామర్థ్యము లేనివాడో" "ఏ అలంకారికుడు కావలసినవాడో" "ఏ కవియో వీభక్తుడో కావలసినవాడో" ఆంధ్ర రత్నముయొక్క నామము ఆంధ్రదేశ చరిత్ర

యందు సువర్ణాక్షరములతో లిఖింపబడుననుటకు సందియము లేదు.

౨
(కాళీపతి)

ఉగ్గిరాలాన్వయాంభోధి ♦ తుహినకరుడు
ఆంధ్ర రత్నగోపాలకృ ♦ ష్ణాభిధాను
డాంధ్ర యువకాగ్ర సోదరు ♦ డస్తమించె
తెలుగు యోధుల జవమును ♦ బలము తఱిగె.
ఆంధ్ర శూరుల నిల ♦ యమైన గుంటూరు,
నీవు నిద్గనుటను ♦ క్షేత్రమయ్యె,
ఆంధ్రభోజుని నిల ♦ యమైన రాజ్మంద్రి,
రము నీసుబోధచే ♦ రాణకెక్కె,
ఆంధ్రవాణి నిల ♦ యములగు చీరాల,
పేరాల నీసేవ ♦ పేరుగాంచె,
ఆంధ్ర కర్షకకోటి ♦ కాదర్శమగు రామ,
నగరు నీవుంటచే ♦ ఖ్యాతిని జెందె,
ఆంధ్ర యువకులు రామసైన్యమున జేరి
నీకు ననుచరులౌట బునీతులైరి,
ఆంధ్రభూమిని నీవిడ ♦ యయ్యె నేమి ?
అఱిగితివి స్వర్గమున కద్దె ♦ ఆంధ్రరత్న !

దేశీయ మహాసభ.

భారత జాతీయులకు కాంగ్రెసు లేక దేశీయ మహాసభ గొప్ప నిలయము. ఈ కాంగ్రెసు ప్రతియేటొక స్థలమున సమావేశమై స్వాతంత్ర్య సాధన మార్గముల నరయుట యాచారము. స్వాతంత్ర్య సమరమునకు త్యాగశీలురు ప్రధానము. అట్టి త్యాగశీలురను నాయకులుగ నెంచుకొని భారతదేశ విముక్తికి తోడ్పడుట దేశీయుల విధి. ఇట్టి నాయకులే యేటేట కాంగ్రెసు కధ్యక్షత వహించుట కర్హులు. కలకత్తాలో డిశంబరు మాసమున కాంగ్రెసు జరుగనున్నది. 1929 లో కాంగ్రెసు ఆదేశములను మరింత యాచరణమునందుంచి, ఆరోజున కారోజు తడసిన నులక మంచమువలె బిగబిగియుచున్న అధికారివర్గముతో బోరాడుటకు త్యాగశీలుడును అనుభవవేత్తయు నగు మహనీయు డధ్యక్ష్యము వహింపవలసియున్నది. ఇంతియే కాక, యిక ముందు స్వాతంత్ర్య సమరము శాసనసభల వెలుపలనే జరుగవలసియున్నది.

ఇందుకు గుజరాతు నాయకులలో గాంధి మహాత్ముని తరువాత గాంధి మహాత్మునివంటి వారుగ బూజింపబడుచున్న వల్లభాయి పటేలుగారెంతయు నర్హులని మాయభిప్రాయము. కనుక దేశీయులెల్లరు వీరిని రాబోవు కలకత్తా దేశీయ మహాసభాధ్యక్షులుగ నెన్నుకొందురు గాక.

మరణములు.

ఈ మాసముయొక్క దురదృష్టమేమో కాని మహనీయులు కొందర కాలమృత్యువాతబడ వలసివచ్చినది. ఆంధ్రరత్నము తరువాత పండిత గోపబంధుదాసుగారి మరణము దేశమునకు మరింత యనర్థదాయకము. ఈయన ఒరియా దేశపు జాతీయనాయకుడు. దేశముకొరకు కారాగృహమునకు కేగి పలుకష్టములుపడిన మహనీయుడు. వీరి మరణమువలన ఒక ఓఢ్రదేశమునకే గాక అఖిల భారతదేశమునకు సంతాపకరము.

ఇంగ్లాండులో సిల్వియాపాంకర్స్టు అను నామె మరణించినది. స్త్రీల హక్కులకొరకు యీమె నిరంతరము కృషిసల్పి ఆరు మాసములు కారాగృహవాసము సహితము ననుభవించి స్త్రీలకు హక్కులను సంపాదించినది. ఈ హక్కుల ననుభవించుట కీమె కాయుర్దాయము లేకున్నను, ఆంగ్లదేశ చరిత్రలో నీమె

నామము సువర్ణాక్షరములతో లిఖింపబడి తీరును.

వీరుల స్మరణ.

జాతీయౌన్నత్య మాయాకాలములందు దవతరించు మహావీరుల ననుసరించియుండును. వీరికి యూనివర్సిటీ డిగ్రీలతో గాని, పెద్ద భాగ్యరాశులతో గాని నిమిత్తము లేదు. మహావీరులు సంకల్పసిద్ధికొరకై పాటుపడి సాధింప యత్నింతురు. ఉత్సాహ నిరుత్సాహముల వలన నొకింతయు చలన మొందరు. ప్రజలు హర్షించినను గర్హించినను పరకు చేయరు. విరోధులు ప్రయోగించు నీచవాక్యములు వీరు ప్రతిపాదించిన మహాదాదేశములను భస్మీపటలము చేయజాలవు, అటు "కొండమూషిక" శివాజియు, యిటు "కోయ" రామరాజును దేశస్వాతంత్ర్య నిర్మాతల తరగతికి జేరుదురనుట నిర్వివాదాంశము. వీరి సంకల్పములు వీరి జీవితములలో నెరవేరకున్నను, మున్ముందు వారికి సోపానమైనగి తీరును. అట్టి మహావీరుల నపుడపుడు స్మరించుకొని, వారి ప్రయత్నముల కొనసాగించుట మన యెల్లరి విధియై యున్నది. ఈమధ్యనే శ్రీ శివాజీ చక్రవర్తి యొక్కయు, అల్లూరి శ్రీరామరాజు యొక్కయు ఉత్సవములు జరిపి భారతదేశము ముఖ్యముగ నాంధ్రదేశము ధన్యత జెందినది.

బార్డోలీ సత్యాగ్రహము.

బ్రిటిష్ ప్రభుత్వములో నానాటికి పన్నుల భారము లధికమగుచున్నది. అపుడపుడు దేసీలి యను ఉద్యోగులో బయలుదేరి, స్థానిక పరిస్థితుల నెరుగకున్నను, హిందూదేశము మహదైశ్వర్యముతో దులదూగుచున్నదని వాదించుచు పన్నులను పెంచుచుండిరి. షుమారు రెండేండ్ల క్రితము తంజావూరు జిల్లాలో సెటిల్‌మెంటు ఆఫీసరు పన్నులను నూటికి 25 వంతున పెంపుదలచేయ శిఫారసు చేయుటయు, రైతులలో సలజడి కలిగి ఆందోళన చేయగా రాజీపద్ధతిని 100కి $18\frac{3}{4}$ వంతున హెచ్చించుటకు మాత్రమే ప్రభుత్వమువా రంగీకరించుటయు జరిగినది. కృష్ణాగోదావరి సెటిల్‌మెంటులో నిట్టి హెచ్చుదలయే కానున్నది. అటు గుజరాతు రాష్ట్రమునందలి బార్డోలీ మండలమునకు నీగతియే పట్టినది. అచటి రైతులు హెచ్చించిన హెచ్చు పన్నును చెల్లించుటకు నిరాకరించిరి. ఏటేట కట్టుచున్న పన్నును మామూలుగ చెల్లింతుమనిరి. ప్రభుత్వమువా రందుల కనుమతించలేదు. అంతటితో సత్యాగ్రహము బయలుదేరినది. ఘూర్జరదేశీయుల త్యాగ సౌశీల్యమును మశించినది. వల్లభాయిపటేలు నాయకత్వము వహించి సత్యాగ్రహముయొక్క పటిమను వెల్లడించిరి. గాంధిమహాత్ముడు మున్నగు నాయకు లాయుద్యమును నాశీర్వదించిరి. దేశీయు లెల్లరు తమయొక్క యభిమానాదరంబను జూప మొదలిడిరి. అంతటితో ప్రభుత్వమువారు రాజీకి దిగ మొదలిడిరి. ప్రస్తుతము హెచ్చుపన్నును చెల్లింప నక్కరలేదనియు, నిష్పాక్షిక విచారణను కొనసాగించి తరువాత నిర్ణయ ప్రకారము వర్తించవచ్చుననియు మున్నగు షరతుల కిరుపక్షములవా రనుమతించినట్లు తెలియవచ్చుచున్నది.

ఊహాగేహము

చట్టి రామారావుగారు.

నావయాత్ర.

కాలధ్వాంత ముఖాం బపార విల సద్గాంభీర్య కేంద్రంబు, నా
ఖీల ప్రాభవ రాజితంబును మహాపీడా స్వరూపంబు గ
ల్లోలానీక సమాన చంచల వృథా రూఢాంతరంగంబు నా
లీలా నిర్మిత లోకజాలమున నేలీట్లు జన్మింతునో!

యెన్నడీభువిపైని నే నిట్లుఁబడితి ?
వేష మీగతి నెందుల వేసియుంటి ?
నన్ను వ్యక్తీకరించిన నాథుఁడెవఁడో ?
సుంత యెఱుఁగను, దలఁపఁ బల్ వింత నాకు ?

మరణమో, నిద్రయొ, తమస్సొ యెఱుగ నింత,
భాగ్య దౌర్భాగ్య మనెడు సభంగములకుఁ
జిక్కి దుంగనుబోలుచుఁ జేష్టలుడిగి,
కొట్టుకొని పోవుచుంటి నే నిటు నటుల.

కన్నులు విప్పనంతయు నఖండగభీర విశాలసాగరం
బెన్నఁదరంగ భీకరమహీనబలాఢ్యము, మాయకాకరం
బన్న నిజంబు, కష్టనిలయంబు, నపాయకరంబు, నబ్ధి నా
పన్నుఁడనై మునుంగుచు, 'గుభాలు'నఁ దేలుచు బోవుచుండుచోన్;

ఆకాశమున్నాక, యూర్ధ్వాటముం జేయు వీచికల్ పైపైని పెల్లువడగఁ
గల్లోలముజ్జేసి, యుల్లంబుఁ బల్జించు ఘోరానిలంబుచేఁ గొట్టబడగ
వెనుదన్ని తఱుముచు భీతినుత్పాదించు వారి చరంబుల బారిబడగ
స్వప్రాణరక్షకై పడదోయువారల క్రూరయత్నంబుచేఁ గుందివాడ,
నాశనౌకతతిఁ గొల్చి వినాశమవఁగ
జేయు జూచు ప్రారబ్ధ మజేయమగుచు,
నొవ్వఁ జేసిన నూర్మితో నొప్పిదాల్చి
గుటకవైచుచు నే నిట్లు కొట్టుకొనగ,

అకటా, పెన్నిధిఁగన్న పేదవలెఁ బేరాశల్ విజృంభింప నే
నొక యూతన్ వడిఁబట్టి యీదితిని, ఘోరోద్ధూతవారాసి వీ
చికలన్ గ్రిమ్మనుదాని నాకలాదవన్ కే యిచ్చిముంచంగ, వే
డుకయో, కోపము కాంచనేర నదిచేతుంగాట్టుగా ప్రాణికిన్

తొంగుటకు సర్వసుఖదమై కనుల మెఱసి,
చీకటుల్ గొల్పి మాయామహాజీవితంబు;
శాంతగ మనముఁ గల్గి మౌనంబు జేసి,
యాయువును దీయు నావప్రవాహంబు పగిది.

ప్రాణము లకుఁ జావుకు సాగరంబునందుఁ
గొట్టుకొనఁ, నావయొకటి కన్పట్టె నెదుట,
గెడలతో నావికుల్ నన్నుఁ బడవఁ జేర్చ
నాకలుదయించె, నేనుఁ బ్రయాణమైతి.

జోగుచు నిద్ర మేల్కొనఁగ జూచెడివారలు, మత్తుచేతఁ దా
మూగి, యచేతనంబులన నొప్పి వసించెడివారు, నిద్ర పల్
వేగమునొ ప్రమాదముల మేల్కొని, కన్గొడు వారునై ప్రయా
ణాగత జీవపుంజముల హా! యొనరించెను నావ యాత్రికున్.

నిదుర నొప్పెడువారి జీఱుచును బల్మిటారు సంభాషణన్
ముదమొందించెడివారు, "నూ" యనుచు నేమూలందునో గుఱ్ఱుతో
నిదురన్గూర్కెడివారు, శాంతమతులై స్నేహస్వభావంబుచే
బదిమందిన్ వెనఁ జేరకుండగనె ప్రేమన్ జూచు సద్వారలున్.

స్వచింతాక్రాంతమౌ బుద్ధి గల్గియు స్వాశయంబును జెప్పనివారు,
మైమఱ్వ నిద్రించువారి సొత్తులు లాగి కపట వేషముతోడఁ గ్రాలువారు
నీతులు బోధించు నీతిమంతుల నిని భావ్యతో యము గాంచి వరగువారు,
తినుబండముల్ బొట్టఁ దృప్తిగా నింపుచు నాసీనులై చాలయలకువారు.

లోనలేని చేవను మాటలోనఁ జూపి
వెఱ్ఱులయ్యును గడు విఱ్ఱవీగువారు,
పాలతి వర్గము దొంగచూపులను జూచి,
సారెకును దిద్దుకొనియెడు వారునైరి.

సన్యాసొక్కరుఁ డాత్మతత్త్వ విజయున్ జర్చించుచుండన్ మహో
పన్యాసద్యుతి దేశభక్తుఁ డొకఁడున్ వాదించి, తానెంతయో
ధన్యాత్ముండ నటంచుఁ దేటపరఁచెన్, దద్వేగమా రోదయున్
అన్యాక్రాంత మనస్కులై రితరులే యావత్తు రాకుండటన్

వైద్యుఁ డొక్కఁడు దేహతత్త్వంబుగూర్చి
మాటలాడంగ, నొక న్యాయవాది చూపె
ధర్మశాస్త్రము నందలి తనదు బుద్ధి,

నాత్మ ధీదీప్తి కాంతులు వ్యాప్తి జేయఁ
దగిన రంగము కాదె ! భూతలము చూడ !

"నస్యము లేదటంచు" నొక నాగరికుం డెద మూర్ఛి మత్తుఁడై
హాస్యము గొల్పె, యావనుఁడు హాయిగఁ బాడెను రాగమాల సా
దృశ్యము లేని దీర్ఘలయఁ దెల్లము జేసి నుప్రికోషముల్,
హాస్యరసాబ్ధిఁ దేలి జనులందరు చేయుచునుండిరి యాత్రికుల్

క్రమ్మెన్ మేఘములాకసంబు, బెను చీకట్లెల్ల సంధిల్లెను
గ్రమ్మె గాలులు వీచె, వీచుటయు మిన్నంగ నాచెను న్నావఁ గ్రొ
ణమ్ముల్ బొందిని వీడె నందరకుఁ నానా భయంబుండె యీతన్
మమ్ముం గాచుతటంచు జల్కూరి జనుల్ ప్రాణాలపైఁ దీపిచేన్

పొట్టనే నింపఁగఁ బూను సవ్వారలు కలవలవడి లేవ గడఁగి రాగా,
నాస్తికులై జీవనంబుఁ బుచ్చెడివారు దైవచింతనఁ జేయుచలఁచివారు
ప్రాణహింసా దీక్షఁ బాటించులగు వారు ప్రాణాలకై యేడ్చి వాపివారు,
కాలంబు నూరక గడిపిన వారలు పూర్తిగాఁ జింతచేఁ జొక్కినారు,
అకట ! సౌఖ్యదినము నత్యంబు నిఁత
చూడకుండక కాలంబు జాఱిబొప్పె,
కష్టకాలంబునందునఁ గనులు విప్ప
స్పష్టమైనదంబు, నాశన సమయమిదియు.

నావికుల్ ధైర్యమును జెప్ప నమ్మలేక
ప్రాణములపైని యాశలు వదలిపోయె,
మమ్ము; నో దైవమా, నీదె భారమనుచు
నార్తులై యెలుగు నోళ్ళ నిగాళ్ళెత్తిరి.

ఆకసమునను మేఘము లంతయును క్రమ్మెను, ఘోరమయ్యెఁ బె
జీకటి, మన్నుమిన్నొకటి స్పష్టముగాఁ బడె వర్షధార, మా
నౌకయు మెల్లఁగా మునుఁగ నాశనమౌ ననుచు యాననల్మిక్కుటా,
మా కథలంబుఁ జీకటియే మ్రింగుచునుండిరి, నిఁక నోపములన్.

ముగిసె నీగతి పయనము, మోసమయ్యె,
నెచటికేగిరి యాత్రికులందఱిట్లు ?
వారి నిజదేశమేదియో, పను లవేమొ ?
కాంచ సర్వము ఘోరాంధకారమయము.

యతిచంద్రుడు *

దశిక సూర్యప్రకాశరావుగారు.

ఉదయము గడచిపోయినది. మధ్యాహ్నము సమీపించుచున్నది. ఆసుందరి వీధి తలుపు చాటున నిలుచుండి, యెంతసేపటినుండి కనిపెట్టుకొనియున్నదో తెలియదు. ఎవరికొరకు చూచుచున్నదో తెలియదు. ఇంట నెవరును లేరు. ఆమెదృష్టి నాలుగు దిక్కులను దిరుగుచున్నది. ఆమెకాత్రిత తిరుగుచున్నట్లు తోచెడిని. ఆమె విశాల నేత్రములు మూత బడుటలేదు. ఆమె సుందరమైన శరీరము కంపించుచున్నది

ఆబాటచివర నొకపురుషుడు గాన్పించినాడు. అతనిని జూచిన దీయువతి. ఆమెముఖ మొక్కసారి వికసించినది. ఆమెనేత్రములు చెమ్మగిల్లినవి. ఒక్క నిట్టూర్పు విడిచినది. పైటకొంగు సర్దుకొని తలుపుచాటుననే నిలిచియున్నది

ఆపురుషుడు మోహనాకారుడు. అతనికన్నులతి విశాలములైనవి. అవి సగముమాత్రమే తెరచియున్నవి. ఆదృష్టి అంతర్ముఖమై యున్నది గాని బాహ్యవస్తువులను సరిగా చూచుచుండుట లేదు. అతని మొగమునుండి అఖండతేజస్సు వెడలుచున్నది. అతఁడొక యతిచంద్రుఁడు

అక్కడక్క నొకయింటికిపోయి కబళమడిగి తెచ్చుకొనుచుండెను. సమీపించెను. సుందరి ఆయనను జూచి "అయ్యా! నిలువుఁడు. నిలువుఁడ" ని ఒక్క కేక వేసి చిప్పన లోనికిపోయి అమర్చియుంచిన పళ్ళెము చేత బుచ్చుకొని వీధిలోనికి వచ్చెను. యతిచంద్రుడు కలకలలాడుచుండెను. నవ్వుచుండెను. సుహా ప్రకాశమానమై అతని హృదయగోళమున వెలుగొందుచున్న ఆత్మజ్యోతియొక్క కాంతులు అతని ముఖమున నాట్యము చేయుచున్నవి ఆకన్నులత్యంత మోహనరూపము ధరించినవి.

సుందరి తాను తెచ్చిన చిత్రాన్నములను, పక్వాన్నములను యతిచంద్రునకొసంగి, "స్వామీ! తమనేత్రములు మోహనానందకరములై భ్రమింపజేయుచున్నవి." అని తొట్రుపాటుతో ననికొయ్యబారి నిలుచుండెను. యతిచంద్రుడు నాలుగుకాండ్ల దూరముపోయి ఆసుందరి యొసగిన పక్వాన్నములను నసరి యావల బారవైచి తన నివాసమునకు పోయెను.

మఱునాడావేళకే సుందరి చిత్రాన్నమును భక్ష్యములను తయారుచేసి యెదురు చూచుచు నిలువబడియుండెను. ఆయతిచంద్రుడు వచ్చెను. తయారుచేసిన వంటకముల తెచ్చి యువతి "యిదిగో! గైకొనుడనెను."

యతిచంద్రుడు చేతనొక కర్రి నానుకొనియుండెను. తలవాల్చియుండెను. చిన్నగుడ్డకొంగు మూటనువిప్పి, "అమ్మా! మోహనానందకరములై మిమ్ము భ్రమింపజేసిన నేత్రములివిగో" యని పెకికొనివచ్చి తన కన్నులనామె యెదుట పాఱవైచి ఆమె పదార్థముల గైకొనక లేచిపోయెను.

---

* ఇది శ్రీ స్వామి రామతీర్థుల యుపన్యాసములలోని కథ.

విజయవిహారము

శ్రీ. శ్రీనివాసరావుగారు, కవితాసమితి

ఉత్తరుడు.

మహాత్మ్మ! త్వదీయ మహోన్నతి పవి
త్రావ మింతని పొగడ నెవ్వాని తరము!
ఆ భయంకర గాండీవ జ్యానినాద
బధిరితాశాంత దుందుభి సాధ్వనంబు
వించుకయు మానసమున నూహింపలేక
అర్భకుడ నెన్ని దుర్భాషలాడి నీదు
నవ్య నవనీత హృదయమత్యంత నవయజేసి
సిరసన మొనర్చితి నటుగాను నీవు క్రోధ
మూర్తివై నన్ను జిన్న చూపులఁ గనక
ఎట్టిగి చేసిన యపరాధ మిద్దికాని
కారణంబున దయజూచి కావుమయ్య?

* * *

కౌరవాన్వయ మెదురుగఁ గదిసినంత
దీనాంగ దలఁచి గాండీవధారి
వగుచు నెదుట పరిత్యక్త శౌనప్పుడైన
హీనతమ భీరుగుణమెల్ల పోనడంచి
సారథిగనుండనో నీకు సంతసమున!

* * *

దిగ్దిగంతములందుఁ బ్రతిధ్వనించు
ఘన ఘనా ఘనఘోష సంకాశమైన
శబ్ద మదికాదె శ్రోత్రముల శ్రవణపుట వి
నిర్దళన శక్తివంతమై నెగడు దేవ
దత్తపూరణజనిత నాదంబు! వినిన
నెడద దడిదడి దడదడ యడకపోదగు
నా భయంకర నినదంబు నాలకింప,
గౌరవదళంబుల గలకలము బుట్టె!

యుగ్రఫణులు సిద్ధమగుచుండె యుద్ధమునకు
సైనికజనంబులదె మహోత్సాహశక్తి
గడవగాంచుమయ్య మోగింప గడఁగినారు!
పార్థ! నాకింక మంచిదిఁక భయములేదు
తెలిసె నిను బట్ట నీవున్న తెరగులెల్ల!

* * *

భళిభళి! నీదు గాంభీర్య పాటవంబు!
విను మహాశయ నాయక వృష్ణిధారి!
ఔర! యుద్వీప్తి స్వేచ్ఛా విహారమరయ
భయము ముఖమెల్ల నా భావాభావనంబుఁ గాంత
నెలఁతి విపరీతాసికా కాంతి
తాల్చుచెలమి యుగాంత సంతసమునంత
నెంత భావము లిట్లు తాపర్చుదేనా!

◆ ◆ ◆

అరయభయంకర శస్త్రాస్త్రయుతవగుచు
సూర్యచిరోదగగ్రవదన తేజమవగుచు
వర శిరోమండన కిరీట ఘనదవగుచు
హస్త యుగ్మంబుతో బాణాసనముల వీర
వరనికాయము కలగుండు పడ నొనర్చి
పూర్ణమగు జయలక్ష్మినిఁ బొందుమయ్య!
అదె పలాయన మార్గంబు ననుసరించి
పారుచుండిరి కౌరవ వీరవరులు
అదిమె వారెల్ల సమ్మోహనాస్త్రబద్ధ
గాత్రులై కరచరణముల్గదప లేక
మూర్ఛఁగాని భూస్థలింబడి పోయినారు!
లడపొనర్చగనేల సత్వరితగతిని
సోదరి మనఃఖతము దీర్పఁబోదు గాక!



† అధిక్షేపసమాధానము.

బులుసు వేంకటరమణయ్యగారు.

క॥ ధరణీసురకులపూజిత!
దురితాచరణ ప్రసిద్ధ ◆ దుష్టనిహంతా
నిరుపమ బాహుబలోన్నత!
పరమహితాచరణ సత్కృ ◆ పారసభరణా!

గీ॥ పొగడఁదగు విప్రకులమునఁ ◆ బుట్టినావు, సాంగముగ నాల్గువేదముల్ ◆ చదివినావు
క్షత్రియాస్త్రంబు నేర్చి కొంత ◆ కర్ణునకును ప్రత్యుపకృతి నీవె ప్రస్తుతించ ◆ భూసురార్య!

ఉ॥ ధేనువునున్ హరించి భవ ◆ దీయపితన్ మునులం గలంచునా
హీనుని ద్రుంచినావు; తగు ◆ నెల్లి తదాత్మజులెల్ల నీపితం
బూని వధింప రౌద్రివయి ◆ భూరమణప్రజమున్ హరించితీ
వౌ; నటుగాక నీపితకు ◆ నయ్య! ఋణంబును దీర్చుటెట్టులౌ?

క॥ ఎద్దియు నెఱుఁగని రాజులఁ ◆ దద్దయువధియించు నీవ ◆ ధర్మాఁడవనఁగన్
సుద్దియె? నృపులం జంపిన ◆ యద్దుర్మతులును దలంప ◆ ననఘులె? రామా!

చం॥ దినములు చేరువౌటనొ, మ ◆ దిం జెడుతృష్ణ ప్రవేశమౌటనో
యనఘుఁడె కార్తవీర్యుఁడు ధ ◆ రామరనర్త్యములన్ హరించు మా
త్రిన ధరణీశపుత్రకుల ◆ ధర్మతఁ ద్రోసియు శంకలేని వ
ర్తనముఁ దండ్రిఁ జంపుటయు ◆ ధర్మమె యయ్యెనె, యెంచభార్గవా!

శా॥ తండ్రిం జంపినవారు రాజులను వా ◆ ర్తన్ విన్న రాముండు వేఁ
గాఁడ్రించుం బయివడ్డ బెబ్బులివలెన్ ◆ గర్వాంధులం ద్రుంపఁగాఁ
దీండ్రింప న్నఘమేమి? దుష్టజనమున్ ◆ దీవ్రప్రకోపాధ్యుఁడై
గుండ్రాలం బొడిసేయు వాలున వెసన్ ◆ ఘూర్ణిల్లఁడే చంపఁగన్।

గీ॥ కాన రాజన్య సంహారకరుఁడవగుట ◆ దోషమున్నదె? నీపితం గూర్మదమునఁ
జంపువారి సంఘంబులఁ జంపుదనఁగఁ ◆ బెద్దతప్పని నిరసించు పెద్దయున్నె?

గీ॥ తండ్రిఁ జంపిరి రాజులు ◆ తప్పదింక, వారలను శిక్షచేయక ◆ వదలరాదు,
"క్షత్త్రరక్తంబునను" వాదు ◆ జనకునకును, దర్పణము లిచ్చు విధికవ ◆ ధములు చేసెఁ

గీ॥ పరశురాముని దూఁకెరి ◆ ప్రాజ్ఞతముఁడు, తండ్రియాజ్ఞకయి పెద్ద (వ ◆ తంబుపూని
ప్రతిన నెఱవేర్చకుండుట ◆ పాడిరాగునె, కాన క్షత్రియులోకముఁ గ ◆ లంచితట్టి,

† (1927 డిశంబరు భారతిలోని "అధిక్షేపము-౧" నకు జవాబు........

కం॥ చేసినఁ జేయకయున్నను, దోసముగల పట్లఁ బెద్ద ♦ లోర్పుల నలరన్
బాసలు సేయుట చూడమె? బాసల నెఱవేర్పు గాను ♦ పాపముగలదే?

ఉ॥ హీనులఁ జంపు రామ! అని ♦ యిర్వదియొక్కటఁ దల్లి జీకటన్
బూని వధించినాఁడవనఁ ♦ బోలదె నీపితఁ జంపువారలన్
హీనులు కారె? తల్లి వచి ♦ యించిన ధర్మము గాదె? దానినిన్
మాని చరింపవచ్చునన ♦ మాన్యులు మెత్తురటయ్య! భార్గవా!

గీ॥ క్షత్రధర్మము పూనిన ♦ కతనఁ బాప, పుణ్యఫలములు మనుపంగఁ ♦ బోలునె భువి?
క్షత్రియపదంబునకు ♦ నర్థ సమితి యేమి? దానిఁ బూసిన నీయెడఁ, దప్పదేమి?

గీ॥ అందరను గూర్చి క్షత్రి ♦ యార్యులందు, నుండరనుమాట నిక్కము ♦ మండగముల
మునుల కోపమెఱింగియు మానులఁ జంపు ♦ రాజులే సర్వనాశ కారణములఁగ,

కం॥ భృగుశాపంబున నీవిటు, జగతుగ గీటడఁచు న్యాయమా ♦ పాలక నీతిన్
తగఁ బూనినావు; దీనికిఁ, దగ పేటికి? నిన్ను దిట్టఁ ♦ దలపడనేలా?

కం॥ జననీ సహంతయనుచున్, నిను బల్కఁగ నేమి చెప్పుము? ♦ నిజమారసినన్
జనకాజ్ఞఁ గూర్చకతమున, ఘనుఁ డని పల్కఁ నను దప్పు ♦ కలుగునె, రామా?

మ॥ వగలంబూనుట యొందు తప్పు ♦ దివి పద్భంధుండు ఆ రాజు సుం
దరులం గూడఁగఁ గాంచఁ దప్పు ♦ మదిలో సంజెష్టకుం జోటిడన్
గరముం దప్పు, నృపాలుఁ గూడు ♦ టదియుం గాదే మహాదోష; మి
ట్లరయన్ రేణుక చేయు తప్పులకు నీ ♦ వట్లామె మన్నింతువే?

ఆ॥ పావనలకు నెప్డు ♦ పాపబుద్ధియే, కలుగదెన్నిగతులఁ ♦ దలచి చూడ,
నావహింత్రైన ♦ నఘ బుద్ధిపుట్టిన, దోషమనఁగ నేమి ♦ దోషమయ్య?

కం॥ పరమ పతివ్రతలనుచుం, ధరఁ బొగడొందిన పవిత్ర ♦ ధర్మవ్రతలే
కరణీసిగాని యొకించుక, దురిత బుద్ధిం దలంపఁ ♦ దొడఁగిరె రామా?

కం॥ శాపథమునఁ జరియించిన, సేవగిదిని జననిఁ బుత్రుఁ ♦ డెంచనౌ జగతిన్
ఓపిక గొలదిఁ దలంపుము, నీపట్టునఁ దప్పు కలదె ♦ నిజమారసినన్?

సీ॥ దోసమే కాని దానిని ♦ దోసమనుచు, నెంచి జనకుఁడు జనని వధించుమనెనె?
మాతృవధనల్పి పితృనాజ్ఞ ♦ మాళిఁ దాల్చి, నాడవనుచును వచియింప ♦ నష్టమేమి?

సీ॥ తొలివయస్కులందును, దొలుదొల్తగా "మాతృ ♦ దేవోభవ" యటండ్రు దెలిసికూడ,
దల్లి దండ్రి గురులను దైవములనెనుపట్ల ♦ పాదిఁదల్లిని జెప్ప దరసికూడ
గర్భమున మోసి కష్టంబులకు నోర్చు ♦ దయామయిం జంపుట దలఁచికూడ
భ్రాతృవర్యులు పితృ వాక్యంబు నిరసించు ♦ పేటికో యయ్యది మెలఁగికూడ

గీ॥ భార్గవునిబోలు సత్పుత్రుఁ ♦ బన్నమాని, తల్లి కుత్తుకఁ గత్తిఁ ♦ దఱుగుటకును
కారణము చాలినంతయిన ♦ గలుగకున్న, తప్పు తప్పని నిందింపఁ ♦ దగున నిన్ను?

గీ॥ జనకునాజ్ఞతి నెఱవేర్చ ♦ తనరుకతనఁ బొంగి యేతండ్రి వరము లొ ♦ సంగు దనఁగ
గోరి జననిని బ్రతికించు ♦ కొనుటకాక, అన్నదమ్ముల రక్షించి ♦ యలరలేదె?

క॥ కలుషమ్మగు జనని బదపడి, లలిబ్రతికించినను దప్పు ♦ లాఁతిజనంబుల్
పాటించుట యెదనెంచుచు నేఁ, గలుష మె ట్లావట్లు చేయుఁ ♦ గడగితిగాదే?

గీ॥ దండకమె గలవాఁడవో ♦ సత్ప్రవర్తనుఁడవో, పగినెఱిఁగిన వాఁడవో ♦ వంచకుఁడవొ
చెప్పఁజాలవె నీచేయు ♦ చేతలెల్ల, కారణము లేక నిందింపఁ ♦ గడఁగనగున?

గీ॥ కన్నవారిపై భక్తిని ♦ గలిగివట్టి, యుద్ధతమ్మగు ధర్మంబు ♦ నెఱిఁగివట్టి
గామకుఁడగుటను వరములఁ ♦ గోరుకొనెను దల్లి, బ్రతికింప, రక్షింప ♦ దనవారును

క॥ కోపంబున మునిపుంగవుఁ "డో పుత్రికులార తల్లి ♦ నొగి జంపుఁ"డనగా
బాపనికి మంచిమాటలఁ, దాపము శమియించు టెట్ల? ♦ తలచితె రామా?

గీ॥ తండ్రి మాటలు వినని సో ♦ దరులెరిపున్న, వారలగతి యేమి ♦ నౌచునున్న?
దుష్టమతియయిన పత్నికా ♦ శిక్షమాని, చావనుండఁగ విడుచునే ♦ శాపమునను?

క॥ అటులేనాయున జనవఁడి, పటుతరశాప ప్రభావ ♦ పరిహాతులగు యా
కెటు లింక ముక్తి కలుగుట, పటుతరబుద్ధి ప్రభావ! ♦ భార్గవ రామా?

ఆ॥ చేతగానియట్టి ♦ చెనటికి నైనను, మొద్దుకైన బిడ్డ ♦ మూర్ఖునకును,
గురుని బరిభవింప ♦ గోపంబు గలుగుట, తప్పనంగ నెవ్వఁ ♦ డొప్పుకొనును?

ఉ॥ బాహుబలంబు కద్దనుచు ♦ బ్రిజ్ఞలు కొట్టుచు నక్రమంబుగ
న్నాహవమాచరించు జను ♦ లందఱు నంతమునందు జైత్రప
న్నాహము చూపుటల్ భువిని ♦ నాయమె! కొందఱు నోడిపోవరే!
ఆహవసీమ నిర్భరకు ♦ నగ్గలమా జయముబ్బ నేర్పునే?

సీ॥ పుట్టినాఁడవు జగత్ఖ్యాత రేణుక ♦ గర్భమందుఁ గులంబు గణుతిఁ బొరఁ
గట్టినాడవు జగజ్జెట్టివై లోకోప ♦ కారం బొనర్పఁ గంకణము చేతఁ

పట్టినయపుడు శతుఁ ద్రుంచిక్షత్రియులను ♦ తుతుకింబులతోఁ జేతి ఘోరంపరశువు
గొట్టినాఁడవు ప్రజాకోటి కండకమెన్నై ♦ పరశు రాట్ఖ్యానన మిరువదొంట॥

గీ॥ విడిచినాఁడవు జమదగ్ని ♦ వేడ్కఁజెంద, దర్పణంబులు నృపుల ♦ రక్తంబుతోడ
బరఁగినాడవు స్వప్రతిజ్ఞ ♦ బాగుచేసి, నిరుపమానగుణోద్ధామ! ♦ పరశురామ!

గీ॥ ఆర్తజన రక్షకుండయి ♦ యలుకతోన, శరణుఁజొచ్చినవారి ♦ గరుణఁజూచి
రక్షణమొనర్చు శీలమ్ము ♦ [illegible]?

గీ॥ తొలుతఁ బ్రేమించి సెంచక ♦ తోడితేర, సాళ్వుఁడిష్టుఁడటంచును ♦ బాటుకంట
కలదు భీష్ముని యెడఁ దప్పు ♦ కాంత యెడను, తప్పు మునియెడనన ♦ నొప్పితలయ్యొ?

క॥ శరణన్నవారి గావఁగ దురితాత్ములైనఁ ♦ బెద్ద దోసమదున్నఁగా
బరమ దయానిధులెన్నఁడుఁ గణింపక ♦ పీడరెండుఁ గాంచక బ్రతుకన్,

గీ॥ రాజులకు విద్యనేర్పనని ♦ నామపలికిన, తప్పుచేసిన కష్టంబు ♦ తెగులురీతి
తెలిసినను గర్ణుఁడట్టులఁ ♦ దెగువబూన, భార్గవుఁడు తిట్టబోయెఁగఁ ♦ బాపమున్న?

ఉ॥ కండలు రక్తముంగలిసి ♦ కాలువలై ధరఁ బారునట్టులా
ఖండలుఁదూరువుం దొలిచి ♦ గాయముపెట్టగ నోర్వనేమి? ఆ,
మండలనాథుపట్టి యెుణు ♦ మాత్రము పొచ్చెము పీడకున్న నా
చండనియంత కర్ణునవి ♦ చార్యగతింబడఁ దిట్టకుండ నే?

సీ॥ కాయకష్టంబుల గడనచేసినయూర్వి ♦ కశ్యపునకు నీయఁ గలదె తప్పు?
కావులేక సిరులఁ దానింద్రి శైలంబు ♦ నెక్కంగఁగలదె మఱొక్క తప్పు?
ప్రతిన తీరిన వెన్కఁ బనిలేనిగొడ్డలిఁ ♦ గడలిలోఁ బడవేయఁ గలదె తప్పు?
లోకబంధము వీడి నాకసాధకమైన ♦ తపముబూనిన ననందగునె తప్పు?

గీ॥ సత్య శౌచ దయాధర్మ ♦ శమదమాది, గుణములను దాల్చి ముకుమాసి ♦ కొనుచునుండు
భూమరునకును గలుఁ ♦ గదే రోషమిలను, గర్వమనుకొనుటకు నది ♦ కారణంబె!

క॥ పరులయెడ దోసమెంచెడి
పరణింగనువారొ ఆర్య జాతిని దిట్టం
గరమెంచువారో విన్నం
బరువంబులు పల్కనేమి భంగము రామా!

మా నందం.

వరహాల శెట్టి వేంకటరత్నముగారు.

A study on child psychology.

వాళ్ళతోకూడా షికారు రావడానికి బయలుదేరింది నందం. షికారుపేరు చెపితేనే నందానికి ఎంత సంతోషమూ, ఎంత ఉబలాటమూ! సాయంకాలము యెప్పుడౌతుందా అని వేచివేచి వుప్పొంగిపోతూవున్న హృదయాన్ని పరుగులెత్తించుకుంటూ తానుకూడా ఆ పరుగుల్ని అనుసరించి పరుగెత్తుతూ ఒక్క నిముషంలో ముస్తాబై పోయింది. షికారు వేళయిందని చెప్పేటప్పటికి నందం జోళ్ళ లేసులు ముడివేసుకుంటూవుంటే వచ్చింది. కూర్చుంటా అందరిపిల్లలాగు అంటే కూర్చోలేదు. గదిలో వున్న చిత్రపటాలు కుర్చీలు, మంచాలు యింకా యేమేమిటో—యివన్నీ ప్రతిరోజూ చూస్తూవున్నవే అయితేమాత్రమేం వాటివంక మెరుస్తూవున్న కళ్ళను మేధస్సులోకి పంపేసి తన్ను తానే మరచిపోయింది చూస్తూను. మా నందానికి ఒకే వస్తువును అందరూ మామూలుగానే చూస్తూవున్నప్పటికీ క్రొత్త కళ క్రొత్త అందమూ ఏదో తెలియని జీవమూ కనిపిస్తుంటుంది వాటిల్లో.

మెట్టు దిగింది. మళ్ళా కళ్ళల్లో మామూలుప్రకాశము తాండవమాడింది. నా హృదయానికి మాత్రమే తెలిసే ఆకళ్ళల్లో వెలుతురు గంతులువేసింది.

లేసులు ముడివేసుకుంటూనే ఆ మెరుస్తూవున్న కళ్ళకేసి చూస్తూవున్నా......ఏమయిందో మనస్సు.

“నాన్నా యివన్నీ ఎక్కణ్ణుంచి వచ్చాయి?” అన్నది నందం సహజంగానే వున్న సన్నని కంఠముతోటి.

“ఏమిటమ్మా” అన్నాను

“ఈ బొమ్మలు, కుర్చీలు, జోళ్ళు కాంపుకాట్లూ, యివన్నీ యెక్కడుంటాయి నాన్నా!”

“బజారులో అమ్ముతారమ్మా. డబ్బిచ్చి యిటువంటి వస్తువులన్నీ బజారులో కొనుక్కుంటారు”

“అవునులే నాన్నా”— ఒక్క నిముషమాగి

“అదికాదు నాన్నా. బజారులో దొరుకుతయి సరేలే— మనం పుట్టకముందుయివన్నీ యెక్కడున్నాయి?”

ఆప్రశ్న అడిగేటప్పుడు కళ్ళల్లో నవ్వు. కంఠములో నవ్వు. అబ్బా, ఎంత గభీరత... హృదయం పులకరించిపోయింది. నవ్వాను.

“ఎవరు పుట్టకముందమ్మా?” అన్నా.

“నువ్వూ, నేనూ పుట్టకముందు నాన్నా. యివన్నీ యెక్కడున్నాయి.”

మళ్ళా అదేప్రశ్న దాన్నే పెంచిఅడిగింది. ఇవన్నీ' అనడములో 'న్నీ' అనే అక్షరంమీద ఎంతో ఒత్తిడి పెట్టింది

యేమిచెప్పను జవాబు.

పైకి నవ్వుతూనే ఆలోచనలో పడింది నామనస్సు. మనము పుట్టకముందు మనమున్నామా......లేము...... మనము లేనప్పుడూ......యేముంటుంది......యేమో... ...అబ్బా అంతా శూన్యం.. మనకి మనమే లేనప్పుడు మనకేమీ లేకున్నమాటే కాదూ......నాలో నేనేలోతుగా మునిగిపోయా. అంతకన్నా యెక్కువేమీ దొరకలా. అంతకన్నా యెక్కువ తరుచుదామూ అంటే అంతాశూన్యం, మహాశూన్యంగా స్ఫురించిన ఆశూన్యంలోకి చూపులు ప్రసరించుదామంటే శక్తియేదీ!

వచ్చాను మళ్ళా యీలోకములోకి. అబ్బా నందం ఒక్క చిన్న ప్రశ్నతో భావాన్ని యెన్ని పల్టీలు కొట్టించింది!

ఆ కొలకుల్లో యెంతలోతూ, యెంత అనంతత్వమూ. లోకాన్నంతా స్వప్నతుల్యం చేసిపారేసింది ఒక్క నిమిషంలో అనుకున్నా. ఏమిచెప్పను జవాబు.

“యివన్నీ మనము పుట్టకముందు వున్నవమ్మా కాని మనకుమాత్రం తెలవట్టే.”

మా చిన్ని నందానికే మాట బోధపడిందా! ఏమో— మరిమాటాడలేదు తనలో తానుఐక్యమైపోయినందం.

కాలువా కట్టకొని యిద్దరమూ బయలుదేరాము షికారుకి.

ఒకరిచేయి వకరముట్టుకొని మెల్లగా నడుస్తున్నాము. మళ్ళా ఆలోచనలో పడ్డది మనస్సు. నందానికి అయిదు సంవత్సరాలు వెళ్ళి రెండు నెల్లన్నా కాలేదు. ఇంత గభీరమా ఆ లేత హృదయము— అనుకున్నా

సంతానము తలిదండ్రుల ప్రతిబింబము కాకపోతే చుట్టూవున్న సంఘము ఆచారాలు, సృష్టి నియమాలు కొంత పనిచేస్తవి, వారిజీవనపథంలో అద్దంలో అచ్చంగా మన ప్రతిరూపే కనుపించడములా కాకపోతే చుట్టూవున్న వెలుతురు, వాతావరణ ఆకృతిబింబానికి అందమూ యివ్వడమో, అందము దొంగిలించడమో జరుగుతుండడమో అంతే లేదా.

చిన్నప్పటి నా ఆలోచనలు [illegible] అన్నీ రాకపోయినా, కొన్నయినా [illegible]—

అప్పుడు పది సంవత్సరాల వయస్సులో తీగెలకూ, చెట్లకూ వున్న పూలు కోయడమంటే మనస్సుకు చాలా బాధ కలిగేది నాకు. పువ్వులు మొక్కల ఆకుల్లోను, తీగెల మధ్యా వుండగా చూసి యెంతను ఆనందించకూడదూ! కోసి మనచేతుల్లో పువ్వులు పెట్టుకున్నప్పటికన్నా ఆ గుబురుగా వున్న ఆకులమధ్య వుంటే యెంత మనోహరంగా, యెంత ఆకర్షకంగా వుంటవి అవి. కనక కోయకూడదు. వాటిని అక్కడుండే ఆనందించాలి. అవి వాటి తల్లి వడిలో వుండగానే వాడిపోవడము చూస్తే యెంత ముచ్చటగా వుంటుంది! ఒకవేళ కోస్తే మాత్రం మన మూసుకుంటామూ! వాటిని నలిపి తేసేగాని మన కొంటెతనానికి తృప్తి వుండదు. కొయ్యడమెందుకూ, గుళ్ళో వాటిని దేవుళ్ళో అదిమివేసి పాడు చేయడమెందుకూ! అవి అక్కడే వుండిపోవాలి. ఈ వెఱ్ఱివాళ్ళంతా వాటికి వాటితల్లికి యెడబాటు కలిగిస్తారెందుకూ!

మా యింట్లో పురాణాలు చదువుతూ వుండేవారు, అదేమిటోకాని అంతా కిక్కురుమనకుండా చెవులు నిక్కబొడుచుకొని యెంతో ఆత్రముతో వింటూ వుంటే వాళ్ళందరూ నాకు వెఱ్ఱివాళ్ళలాగ కనిపించేవారు. అంటే నేను బొత్తిగా విని సంతోషించలేదని కాదు. కథలో యెన్నో అసందర్భాలు కనిపించేవి. ప్రహ్లాదుడు అంతా దైవాన్ని, విష్ణుని చూసి గొప్ప భక్తుడయ్యాడంటారు. అంత గొప్ప భక్తయే హిరణ్యకశిపుడు దేముణ్ణి చూడలేకపోయాడు కామాసు పాపము! అంతా దేముడుతప్ప యింకేమీ లేదనుకునేవాడు తన బడి పిల్లలకి విష్ణుని కొలవమని చెప్పేవాడెందుకూ! ఆ పిల్లలుకూడా విష్ణుకేనమూ! గురువు విష్ణుదేవుడుకాదు అని చెపితే అతనిలో ఆ చెప్పేది విష్ణువని యెందుకనుకోలేకపోయాడు. ఆమాత్రము బుద్ధి లేకపోయింనా. లేకపోతే విష్ణే గురువుగా వుండి తానుదైవముకానట్టు చెప్పుకుంటాడా అనుకున్నాడా?

రాముడిమీద భక్తిచేత ఆంజనేయులు సంజీవి తీసుకురాగలిగాడుకాని రాముడికంత శక్తివుండికూడా తన దయవల్ల యితరులకి అద్భుతమైన శక్తి ప్రసాదించకలిగి వుండికూడా పిచ్చివాళ్ళలాగు యేడుస్తాడెందుకూ లక్ష్మణుడు మూర్ఛపోతే. దేముడుకూడా — రాముడూ దేముడూ ఒకటేగా — పశువుల్లాగు కొన్ని విషయాల్లో పిచ్చిగా ప్రవర్తించే రాతి హృదయాల మనుష్యుల్ని [illegible] వుంటాడా యేమిటి! అందుచేతనే నాకు [illegible]

దేవుణ్ణి ప్రత్యక్షంగా అహల్య పాతివ్రత్యము భంగం చేసిన [illegible] చేస్తూవుంటే దేవుడు మాట్లాడకుండా వూరుకుంటాడే? యిటువంటి వాటన్నిటికి తన దేవతలకి కాపలాగా వుండేది. అయితే యివన్నీ దేముడి కిష్టమన్నమాటేకదూ!

అందుచేతనే నాకు యెవరన్నా చెడ్డపనులు చేస్తున్నా మాట్లాడకుండా వూరుకుంటాడు. దేముడి కిష్టమైనప్పుడు యింక అవి చెడ్డపనులెట్లా అవుతయి. అంతా మంచపనులే. ఈ ప్రపంచములో చెడ్డ లేనే లేదు.

నా చిన్నప్పటి ఆ భావనల్ని హృదయంలో నిలుపుకోలేకపోయిన్నా, ఇప్పుడటువంటి ఆలోచనలకు అవకాశము మునుపటంత లేకపోయినప్పటికీ వాటికి క్రొత్త రూపు, క్రొత్త కంఠము, క్రొత్త నడక వచ్చింది. హృదయానికి కన్పించనికదూ, ఆ కళ్ళముందా ఆలోచనలు మొగ్గపుల్లాగు మొలిసినవి. కళ్ళకు మనోజ్ఞాలు గమ్మినయి హృదయానికి నాలుకకూడా వుంటుందికదూ! ఆ మెరుపులు తియ్యగా రుచించినవి.

మధ్య మధ్య మా నందం యేదో అడుగుతూ నేవుంది. జవాబు చెపుతూనే వున్నా.

గోదావరి గట్టుకి రెండువైపులా పొలాలు కోతలు పున్నవి. మార్గశిరము ప్రవేశించడము కోతలు కోస్తూనారు. పొలాల్లో వాళ్ళు గొంతెత్తి పాట పాడుతూంటే యెంత మధురంగా వినిపిస్తుంది! ఆ పాటలు మా యిరువురి హృదయాల్లోకూడా ప్రతిధ్వని చెంది చాలా సేపు అక్కడక్కడా కొంచెం వినిపిస్తున్నారు. వీటన్నిటికీ సహజంగానే అందమూ, ఆకర్షణ శక్తి, మాధుర్యం, మనోహరత్వము వున్నవి. కాని ఆ పచ్చని పొలాల గట్లమీద మరింత పచ్చని కందిమొక్కలు, పసుపుపచ్చని పువ్వులూ వాటిల్లో ప్రకాశించి శోభ చేసినవి. పడమట సూర్యుడు అస్తమిస్తున్నాడు. అప్పుడక్కడున్నది యెర్రరంగు కాదు. పక్కని బంగారు రంగు. నల్లని చిన్ని చిన్ని మబ్బులూ సూర్యుడికి దగ్గరగా వున్నవి. ఇదంతా నాకంటే మా నందాన్నే యెక్కువ ఆకర్షించింది.

మా నందం ఆ ప్రకృతి సౌందర్యం చూస్తూ వాటినిగురించి అమాయక ప్రశ్నలు వేస్తుంటే ఆమె కళ్ళు అంతదూరము వెళ్ళి పొలాల్ని, సూర్యుణ్ణి, మబ్బుల్ని బంగారు రంగుని చూస్తున్నవా, లేకపోతే అవే ఆకళ్ళదగ్గిరికి వొచ్చి ఆకళ్ళ వెలుతురులో ప్రతిబింబించి యిటువంటి ప్రశ్నలు ప్రతిధ్వనిస్తున్నవా అనిపించింది.

ఆ ఓస్మీకళ్ళ రేఖలనవ్వు చూస్తూవుంటే హృదయము తెరిక్క పోయింది. సూర్యుడు ముందుగా మనోహరమైన కుంకుమపుగంగు కిరణాలు పంపి సూచిస్తాడు కదూ తన రాకని. వానదేవుడు కూడా అంతే. ఇంద్రధనుస్సుతోటి మెరుపులతోటి తన ప్రగాఢ స్వప్నములో సుపసుపలులాగ రొయిరక చేస్తాడు.

మానసదం కళ్ళ మెరుపులూ కనుపాపల్లో వింత రంగులూ, పాలుగారే చిన్న బుగ్గలమీది బంగారు కాంతి ... చూస్తూనే ... నవ్వుకున్నా.

2

మనుష్యులు నడయాడుతూవుండే రోడ్డు తప్పించుకొని కనుచూపుమేరవరకు వున్న ... వదవలేక విడవలేక కష్టముతో నందం నేను తూర్పు వేపు వెళ్ళే కాలిబాట అనుసరించాము దట్టంగావున్న బ్రహ్మజెముడు ... వెళ్లింది ... పెద్ద పెద్ద బండరాళ్ళు ... వుంది! కాకు అంతా లేతా ముదురూ కాని పచ్చగడ్డి అందంగా ... పెరుగుతూవున్న వేసవిలోటి ... గొర్రెలప్పుడే నీసరాగడానికి వచ్చినవి. బైలుకు మూడువైపులా గుబురుగా వున్న దక్కన కంచలు ఆ కంచల్లో అక్కడక్కడా ముసలి చింతచెట్లు, వేపచెట్లు వున్నవి. ఒకప్రక్క రోడ్డు ఎత్తుగా వుంది రోడ్డుకు రెండుప్రక్కలా నిద్ర మామిడిచెట్లు ... చెట్లు.

ఇద్దరమూ వెళ్ళి, మైదానము మధ్య నిలుచున్నాము. మానందానికి పడమటివైపు వున్న, రోడ్డు మీదుగా కనిపిస్తూవున్న అస్తమానం అవుతూవున్న సూర్యుణ్ణి చూపించి, దానిప్రక్కనే వున్న చిన్ని మబ్బులవేపూ చెట్లవేపూ నందం దృష్టి ప్రసరింపజేస్తూ "చూశావమ్మా ఆసూర్యుడూ, మబ్బులూ, చెట్లూ యెంత అందంగా వున్నాయో" అన్నా.

నందం మాటాడలేదు నిశ్శబ్దంగా నిలుచునే కళ్ళు పెద్దవి చేసుకొని నేను చూపించినవాటికన్నా యెక్కువ చూసింది కొంచెంసేపు తనలో తానే ఏమిటో చెప్పుకుంటూ ఇల్లా అడిగింది

"సూర్యుడు పొద్దున్న అక్కడున్నాడు! యిప్పుడిక్కడికొచ్చాడెందుకు నాన్నా"

"సాయంకాలమై పోయింది కదూ, వాళ్ళయింటికి వెళ్ళిపోతున్నాడమ్మా" అన్నా

కొంచెంసేపు తదేకదృష్టిగా సూర్యుణ్ణి చూసి

"అబ్బా. సూర్యుడు కళ్లల్లో పొడుస్తున్నాడు నాన్నా అతను మంచోడు కాదు" అంది.

"మంచివాడు కాక ఏమమ్మా. సూర్యుడంత మంచివాడు ఈ ప్రపంచములో లేనేలేడు. అతను లేకపోతే మనము బ్రతకలేము తల్లీ, సూర్యుడు లేకపోతే మనుష్యులే కాదు పిల్లులు, కుక్కలు, గొర్రెలు, చెట్లు పక్షులు ఏవీ బ్రతుకలేవు" అన్నా

ఇవన్నీ నందం వింది ఆ చివరమాటలామె లేతహృదయములో అతికినట్లైపోయే వుంటయి, కాని అప్పుడు మాత్రం మది గ్రహించలేదు.

"మంచివాడేనా! అయితే సూర్యుడల్లెక్కడ నాన్నా" అంది

"ఎక్కడో దూరంగా వుంటుంది మనకి కనిపించదా యిల్లు ఆకాశంలో"

నేనింకా చెప్పేది పూర్తిగా చేయనేలేదు. ఆమెలోని కవయిత్రి పలుకులు ఆమెను తెలియకుండానే వెలువడినవి! అప్పుడు సంగీతము ధ్వనించినది "పల్లరుబ్బుల్లోకి వెళ్ళి మాయమయి పోతాడు కదూ!" అంది.

"అవునమ్మా"

గొర్రెలగురించిన "పచ్చగడ్డినా తినేది; యింకేమీ తినవూ" అని మాటాడుకుంటూ యింకా తూర్పుగా వెళ్లాము. సెలయేరులాగా కలకల స్వనముతో మృదురాగముతో "లోకంతో నాకేటిపని" అన్నట్టు తానుపాములాగు వెళ్ళుతూవుంది. వోడి కెళ్ళి యిద్దరమూ వోడిగట్టుమీద కూర్చున్నాము.

కూర్చునీ కూర్చోవడముతోటే ఇంటిదగ్గిరగు చిక్కని నీళ్లలో మసకగా కనిపించినవి మా ప్రతిబింబాలు. వెంటనే ప్రశ్న.

"నీడెందుకొస్తుంది నాన్నా"

అవి సూర్యునివల్ల వచ్చిన నీడలు కావని తెలుసు. ఏమి జవాబు చెప్పను. అద్దములో ప్రతిబింబము ఎందుకు కనిపిస్తుందంటే సైంటిస్టు యేమిచెపుతాడో నాకు తెలియదు దీపానికెందుకు వెలుతురొస్తుందంటే దవంత ఆలోచించా.

"అల్లాగే కనిపిస్తుందమ్మా మననీడ అద్దంలోను, నీళ్లలోను మెరుగు పెట్టిన యిత్తడి పాత్రలలోను,

వెండి సామానులోన మా రూపుకి సరిగా మా రూపు కనిపిస్తది" అన్నా.

అంతే అంతకన్నా ఏమిచెప్పగలను! నేను చెప్పింది సరియైన జవాబు కాదని నాకు తెలుసు. కాని యెట్లాగో తరిపించాను దాన్ని.

నేను చెప్పినదానికేమీ మాటాడలేదు. తక్షణం యింకో ప్రశ్న.

"గంధమారి చెల్లి యేమయింది నాన్నా"

"నువ్వు చెప్పు చూద్దాం"

"అమ్మ పాప చచ్చిపోయిందని చెప్పింది. అప్పుడెందుకో నాకళ్ళంట నీళ్ళొచ్చినయి నాన్నా"

వెంటనే మెరిసే కళ్ళల్లో కంటతడి తాండవమాడుతుండే చిరునవ్వు మాయమయ్యింది. పలచని మబ్బుతెర ఆవరించింది. మా చిట్టినందం విచారంగా తలవంచి గుటక మింగింది.

వెంటనే వాతావరణం మారిపోయింది.

"పైదేవమ్మ చచ్చిపోతే యేమవుతుంది నాన్నా అందరూ యేడుస్తారుకదూ"

చచ్చిపోతే యేమవుతుంది అనే ప్రశ్నకు యేమిచెప్పవలె అని ఆలోచించుకుంటూవుంటే వెంటనే వచ్చిన మాటలుబట్టి నందం ప్రపంచములో చచ్చిపోతే అందరూ యేడవవలసిందేగామాను అనుకున్నా, నాలో నేనే నవ్వుకుంటూ. కాని నందం నన్నంతటితో వదిలిపెట్టిందా!

"చచ్చిపోవడమంటే యేమిటి నాన్నా"

చచ్చిపోతే యేమవుతుందో చెప్పలేనుకాని— నేనేమిటి, యిదివరకీప్రశ్నకెవరైనా జవాబు చెప్పగలిగారా?— యికముందు చెప్పగలగని ఆశేమైనావుందా?— అనుకుంటూ రెండోప్రశ్నకి జవాబు చెప్పలేకేమీ యెవరుపడితే వాళ్ళే చెపుతారు— యివన్నీ యెందుకు, యిటువంటి తరంగాలు యింత చిన్ని నిశ్చలంగావున్న కొలనులో యెల్లా బయలుదేరతవి?— కళ్ళు మిరుమిట్లుగొలిపే కలువపువ్వులు రావడములేదూ!

చచ్చిపోవడమంటే వుఛ్వాసనిశ్వాసాలు చూపించి అవి ఆగిపోతవని యింకేమేమో చెప్పాను. మృతశరీరం భూస్థాపనము చేయడము చెప్పక తప్పిందికాదు. కాని దాని ఫలితమేమయిందీ— ఒకటి రెండు కన్నీటిబొట్లు అనూహ్యమైన ఆవేదన కలిగిందికామాను నందానికి. విచారం వేరైనా తెలియని విచారం నీడకిందకికూడా యెన్నడూ రాకుండా గాలిలో, చెట్లమీద స్వేచ్ఛాగానము ఆలపిస్తూ జీవనాశ్వాసాలు చిటికెలమీద తప్పి వేగా కాలమునగడిచే నామరూపక ప్రతిఫలనాల ప్రస్తుతందంమీద విషాదచ్ఛాయ లెందుకు ప్రసరింపజేశానా అనుకున్నా.

కొంతసేపటికి తేరుకుంది. దెబ్బవల్ల కలిగిన గీరనుంచి నందం. మరి నాలుగునిమిషాలకి మామూలు మాదిరిగానే నందం జాజిలు చిరునవ్వు వెన్నెల్లు కురిసినవి.

లేచి నిలబడింది. మిగిలివున్న మబ్బు తెరలనుకూడా దులిపివేసి కాస్తసేపు అటూయిటూ వెళ్ళిఆడుకుని మళ్ళా వచ్చి వళ్ళో కూర్చుంది. అప్పటికి సూర్యుడు పూర్తిగా అస్తమించాడు; పశ్చిమదిక్కున యెరుపు పండిన ఆకాశమంతా శాంతిమంతంగా యెంతో మనోహరంగావుంది. అటువైపు చూపుతూ నందం లేతహృదయానికి ఆసౌందర్యమూ, ఆనందములో నిగ్గూ అంకితముచేశాను. అప్పుడామె పువ్వాగిపోయింది.

ఆకాశంకేసి చూసింది ఆటలాడుకుంటూవున్న చూపులతో. కాకులు రెక్కలాడించుకుంటూ యెగిరిపోతున్నయి. వాటిని చూసింది.

"కాకు లెక్కడికెళుతున్నయి నాన్నా"

"వాటి గూళ్ళలోకి; నీకు కోకిలకథలో కాకులు గూళ్ళు కట్టుకుంటయి అని చెప్పలేదటమ్మా!"

"అవును. అవున్నాన్నా"

వెంటనే.

"అవునుగాని చెట్లూ ఆకాశమూ యేమీ లేనప్పుడు కాకులెల్లా వస్తయినాన్నా" అంది మళ్ళా.

ఆప్రశ్న నాకు బోధపడిందికాదు; బోధపడకపోవడమేమిటి ఆలోచించా. ప్రపంచమూ యేమీ లేనట్టు లేనట్టు భావించా అంతా మహాశూన్యం; అప్పుడు కాకులుంటవా............

"యేమిటమ్మా, కాకులెల్లా పుట్టినయి అని అడుగుతున్నావా?" పొరపడుతున్నానని నాకు తెలుసు,

"అవున్నాన్నా"

"కాకులు గుడ్లుపెడతవి అగుడ్లు కాకులు పొదిగితే వాటిల్లోనుంచి కాకిపిల్లలు వస్తయి."

కాస్తసేపు ఆకాశంకేసి మాత్రమే చూస్తూ.

"ఆకాశం యెల్లాపుట్టిందీ?" అంది.

"దేముడు పుట్టించాడమ్మా" అన్నా.

"దేముడెల్లా పుట్టించాడు."

"ఆకాశం పుట్టాలి అన్నాడు; అనేటప్పటికి చటుక్కున పుట్టేసింది"

"ఆకాశమూ కొండలు, మనుష్యులు, సముద్రము,

చెప్పు చెప్పు ... ... దేవుళ్ళా పుట్టాడా ? ”

నాకూ నేను మునిగిపోయాను. దీనికి జవాబు ఎవరు చెప్ప గలరూ ?

హృదయము చలించి; ఉప్పొంగిలో యుండి; చూపుల్లో బయటికొచ్చేసింది.

ఆశ్చర్యమూ; విస్మయం.

“ ఎవరు నేర్పారమ్మా నీకీ చిత్రి మాటలు ”

“ నాకే వొచ్చు నాన్నా ”

“ ఎట్లాగమ్మా ”

“ ఎట్లా పుట్టాడు నాన్నా దేముడు యేమీ లేనప్పుడు” అంది మళ్ళా

“ ఎప్పుడూ వున్నాడమ్మా దేవుడు. ఆకాశం వున్నప్పుడూ లేనప్పుడూ కూడా వుంటాడు దేవుడు”

“ అప్పుడే నానా. అసలు దేముడే లేనప్పుడు ”

“ దేముడు లేకపోవడమనేది వుండదు. అతనికి పుట్టడమూ వుండదు, ఎప్పుడూ, యెల్లప్పుడూ వుంటాడు. ”

మరి మాటాడలేదు మా నందం యేమనుకుందో

అంత ఆతురతతో అడిగిందల్లా గుణాలన కూలిపోయింది. నేను చెప్పింది ఆమెకు బోధపడలేదు కామాను. కళ్ళు పెద్దగి చేసి శూన్యదృష్టితో నావేపు చూస్తూ చూపులు లోన ప్రవేశపెట్టింది. అప్పుడు కనుపాపలు కిన్నవేపు వెళ్ళాయి ఏమిటో ఆలోచించింది; యెంతో సేపు నావంక చూస్తూనే మెరుస్తూ వున్న కళ్ళతోటే ఆలోచించింది ఎందుకో చిట్టి తల్లి కీ క్రమంగా తాను అను కున్నా నా హృదయ పంక్తుల్లో కెరటాలు మధ్య పడుతూ వున్న వెన్నెల చూస్తూ, ఏమాలోచించిందో !

నందానికి చిరాకు తోచింది. కాస్త సేపు విసుగు దలతో యిటూ అటూ చూచి నవ్వింది

నవ్వుతో మళ్ళా అమాయకత్వం కళ్ళల్లో స్ఫురించింది. మామూలు వెలుతురు చిరునవ్వూ కూడా కనిపించినవి

దక్షిణంగా యెగిరిపోతూ వున్న పక్షులుచూచి

“ అవేం పిట్టలు నాన్నా ”

ఆపిట్టల్ని గుర్తుపట్టలేకపోయాను, నేనే కాదు నందం కూడాను.

“ ఏం పిట్టలో తెలియడములేదమ్మా ! నీటి కాకుల్లా గున్నాయి ”

“ గంధంవారి చెలికి పిట్టలారుతున్నయ్యా ” అంది అదోవిధమైన జాలి స్ఫురింపజేసే కంఠంతో.

ఆ సమయంలో వంగిన అప్పుడే మింగి పోయిందా, యిప్పుడేగా నాన్ని గతి చిన్న ప్రశ్నలడిగింది !

మరెందుకు పిట్టలాగడమూ !

కొంచెం సేపైన తర్వాత నిలుచుని

“ ఏమి తోచడములేదు నాన్నా యింటికెళ్ళిపోదాము గా ” అంది

“ అప్పుడే యింటికేమిటమ్మా. చూడు ఆ చెట్లూ, ఆకాశమూ, మబ్బులూ యెంత అందంగా వున్నయ్యో అన్నా. చూసింది నన్నూ ఆకాశాన్నేని

“ కొండమీదేముంటుంది నాన్నా ! ” అంది

“ కొండంటే యేమిటమ్మ ”

“ ఆకాశం ”

“ ఆకాశంమీద యేముంటుందీ, యేమీ వుండదు అదంతా పట్టిగాలి రంగు రంగుల మబ్బులుండడంచేత అల్లా కనిపిస్తుంది ఏమిటో కన్నట్టు.”

“ అక్కడికి కెళ్ళి చూస్తే — ”

“ ఎల్లా వెళ్తావమ్మా అంతపైకి ”

“ నిచ్చెనేసుకొని ”

“నిచ్చెన వేసుకుంటే అంతపైకి వెళ్ళొద్దూ ! కొంచెం దూరం మాత్రమే వెళ్ళ కలుగుతావు కాని ”

“ కొండంత నిచ్చెనేసుకుని యెక్కితే అప్పుడో ” అంది నొక్కిన కంఠంతో

“ ఏముంటుంది ? ఆకాశంలో యేమీ వుండదమ్మ వట్టిగాలే ! మబ్బులుంటే అల్లా కనిపిస్తూ వుంది ”

“ దేముడున్నాడంటారుగా కొండమీద ”

“ ఎవరు చెప్పారమ్మా నీకీసంగతి ? ”

“ అందరూ అంటారు. చాలా మంది చెప్పారు నాన్నా ”

నేనేమీ మాట్లాడలేదు దేముణ్ణి గురించి యేమి చెప్పితే యేమి పుట్టి మునుగుతుందో అని భయము వేసినది.

“ మరి దేముడు కొండెల్లా యెక్కుతాడు నాన్నా ! ”

“ దేముడు కొండెక్క నక్కర్లేదమ్మా ! యెప్పుడూ అక్కడే వుంటాడు ”

“ కొండ లేనప్పుడో ”

“ కొండ వున్నప్పుడూ లేనప్పుడూ కూడా దేముడుంటాడు ”

“ దేముడెల్లా కనపడతాడు నాన్నా ”

“ భక్తిగా వుంటే కనిపిస్తాడమ్మా ”

వెంటనే నందం కళ్ళు మూసివేసింది. రెండు చిన్ని లేత హస్తాలు జోడించింది, ఎవరు చెప్పారల్లా చేయమని!

కనురెప్పల్లోనుంచి తేజస్సు పైకి వచ్చింది. అప్పుడు నందం మనస్సు హృదయమూ, చిత్తమూ ఏమయినదో కొంట్లా తెలుస్తుంది!

ఆమె మొగమంతా భక్తి ప్రకాశమో కాంతి ప్రకాశమో యేదో రెండిట్లో తెలీదు లేత గంధం కాంతితో వెలిగింది. యెదురొమ్ముమీద చిన్న హృదయానికి దగ్గిరగా వున్న జోడించిన లేతహస్తాలు, ప్రక్కనే వున్న ఆర్ద్రహృదయంనుంచి జీవకళలు జిమ్ముతూ వున్నాయి. అప్పటి నందం వున్నతీరు ముచ్చటగా వుందనుకోదు తనకే తెలియని పవిత్రతతో కూడిన భావవాహనంగా వుందనుకొన్నాను.

కొంచెంసేపు అల్లాగేవుండి,

"యిప్పుడు కనిపిస్తాడా నాన్నా, దేముడు" అంది ఆశ వున్న స్వరంతో.

"యీమాత్రందానికి కనిపించడమ్మా! చాలా భక్తిగా వుండాలి"

"అల్లాగా నాన్నా."

గంభీరంగా నావంక, నా మాటలకి పొదుచుకొని చూసింది.

"కనపడితే యెల్లావుంటాడో" అంది ఆశాదీప్తిలా వున్న కళ్ళు పెద్దవి చేసి.

"యింతవరకు ఎవరూ చూడలేదమ్మా దేముణ్ణి, అందుచేత యెవరికీ తెలీదు దేముడెల్లా వుంటాడో"

"ఊఁ"

చీకటి ఆవరించుకుంటూ వస్తూంది. పిట్టలూ మనుష్యుల శబ్దాలు మాయమై పోయినయి. నక్షత్రాలు దగ్గిరగా వున్న బ్రహ్మజెముడు పొదల్లోంచి యెవరినో పిలుస్తూన్నట్లు వినిపించినయి.

"లేవు అమ్మా, నువ్వు, నేను, కలసింతలా వద్దాము నాన్నా, ఇంటికి."

"అమ్మ కనుగమ్మ వస్తుందేమో"

"అమ్మకోసం అమ్మన్ని, యెందుకు రాదూ."

మెల్లగా లేచాము. రోడ్డెక్కాము.

మళ్ళా నాలో నేనే మునిగిపోయాను.

అమ్మ! నిశ్చాంతంగా! యెందుకు రాకూడదూ! తప్పేమిటి? సంఘము వద్దుకోద్దూ! సంఘ మెరుగు వస్తువాలకి కట్టుబొట్టు పోవడానికి? సంఘంలో కాకే మస్తిగింజలు తింటూ కూర్చుంటే సంఘం యినపకాళ్ళ కింద పడితే...... జీవచ్ఛవాలమై పోవలసిందే...... యివన్నీ మానవులు సృష్టించుకున్నవి. "అమ్మ ఎందుకు రాకూడదూ!"

ఇటువంటి తరంగాలు వున్న సముద్రం పొంగింది. ఆతరంగాల మెరుపులే యీ కోరిక. ఆ మెరుపు కాంతిని తృణీకారంగా చూడదనే! యింకేమన్నా వుందా చీకట్లో మునిగిపోవా! లెక్క చేయకపోతే - సంద్రానికి లొంగిపోయి.

కాని — మెరుపులు మెరుస్తున్నయి. ? ధాంధకారం కారుచాయాంధకారం దట్టంగా అవరించివుంది మళ్ళా ఆ కారు పుల్లి కారుమబ్బులు మింగివేస్తున్నాయి మబ్బుల్లోంచే వస్తున్నాయి మెరుపులు. కళ్లు మిరుమిట్లు గొలుపుతూ కాని — తమ చీకటిమరుగున దాచివేసుకుంటున్నాయి క్రూరంగా, హృదయం తెలియనిచ్చక్కడ చేత. ఆ మబ్బుతునకలు.........

జీవనస్రవంతి సంశయం, పిరికితనం అనే అడ్డుదలలవల్ల సూర్యకాంతిలేక త్వరలోనే వాడిపోతూంది.

ఏవో యిటీ అటీ కబుర్లు చెప్పుకుంటూ చీకట్లో దారి చేసుకుంటూ మెల్లగా చేరాము యింటికి.

"కడుపు మండుతూవుంది నాన్నా. అన్నంతినోస్తా"

"ఊఁ"

3

దొడ్లో పూలమొక్కలనడుమ పడకకుర్చీ వేసుకుని దాంట్లో కూలబడ్డా. నందం యింతవరకూ గుచ్చిచూపించిన హృదయసౌందర్యం గడచిపోయిన తియ్యని కలలాగ తోచింది. వెలితి కాగా కనబడ్డది.

కుర్చీలో పడుకునే టప్పటికి నాటుంతటునే చిక్కని చీకట్లోకి కళ్ళు పరుగెత్తినయి. పాడ్యమి చీకటిగుర్తులా కొక్కటే పెద్దనక్షత్రం, అక్కడక్కడా చిన్ని చిన్ని చుక్కలు, నిద్రమరుపునుంచి తనకు తెలియకుండానే మేలుకుంటూన్న పసిబిడ్డల్లో సన్నంగా వినబడే ప్రేమ గుసగుసల్లాగు కనబడుతూ వున్నయి. అల్లాగే చీకట్లోకి చుక్కల్లోకి చూస్తూ కూర్చున్నా.

నందం రెండేళ్ళకింద వాళ్ళమ్మ నడిగిన ప్రశ్న జ్ఞాపకం వచ్చింది. దొడ్లో ఆవు "అంబా" అని అరుస్తూంది. నందం అడిగింది అమ్మని.

"ఆవెందుకరుస్తుంది"

"దూడకోసం. దూడంటే ఆవు కొడుకన్నమాట"

" అయితే యెందుకు గివకం "

"ఏమున్నాపుడు మా దొంక్కడికో వెళ్లిమళ్లా రాలేదని"

"(చచ్చిపోయిన) లీలకోసం నాళ్ళమ్మ యేడవదే?"

" మొన్న యేడ్చిందిగా "

మొన్న గూడ్క్తు కందం సన్నగిల్లింది. యింకొకటి కూడా జ్ఞాపకమొచ్చింది.

"సీతారాముడు గుళ్లో దేముణ్ణి నువ్వెప్పుడన్నా చూశావా నాన్నా ?"

" చూడలేదమ్మా !"

" కేనాకూడా నాన్నా. మొంచక్కగా చిన్నగోళ్ళ. బుల్లిబుల్లి నగలూ వున్నయి నాన్నా"

" ఊఁ "

" కొండమీద దేముడుకూడా అల్లాగే వుంటాడేమిటి నాన్నా "

ఏమిచెప్పను ! అసలేమీ చెప్పకపోతే వదిలిపెట్టదు.

"యింతకన్నా చాలా బాగుంటాడా దేముడు. చాలా అందంగా వుంటాడు "

" ఆరాతిదేముడులాగానే వుంటాడా " అంది.

" ఆలావుండదమ్మా ! యిది రాళ్ళనిచెక్కి గుళ్లో పెడతారు. అప్పుడు వాళ్ళూవీళ్ళూ వెళ్ళి దణ్ణం పెడతారు. అసలు దేముడు చాలా అందంగాను సూర్యుడులాగా మెరిసిపోతూ వుంటాడు."

నందరికరించి ఆలోచిస్తూ చుక్కలుచూస్తూ మసక వెలుతురిని మింగేసి మెచ్చటగా మెరుస్తున్న చీకటి చూస్తూ వుండగానే యెవరో వీళ్ళపిల్లలు వాళ్లపిల్లలూ అడిగినమాటలు వాటంతటవే జ్ఞాపకమొచ్చినయి.

హైదరాబాదులో మిత్రుడింటిలో అందరం కూర్చున్నాము. బాగా చలివేయడముచేత తలుపులన్నీ వేసేసి కబుర్లు చెప్పుకుంటున్నాము. బయట అంధకారం బాగానే అధికారం చేస్తూవుంది.

పాప అడిగాడు తల్లిని.

" అమ్మా పెన్సిలియ్యవూ "

అంత చలిలో, రాత్రిపూట పాపకి పెన్సిలెందుకో!

తల్లి పెన్సిలిచ్చింది మామూలిదే.

" యిదికాదమ్మా ! పెద్దపెన్సిలు రైలుపట్టాలంత పెన్సిలు కావాలి, అప్పుడుకూడ లామనం రైలుపట్టాలు"

నాలుగేళ్ళ పాప ఆలోచన చలిభయం లేకుండా రైలుపట్టాలు క్షణంలో చూసివచ్చిందా పెన్సిలుకోసం ! లేకపోతే అంతపెద్ద రైలుపట్టాలు అచిన్నిహృదయంలో అణిగివుండి పటకుక్కన పైకివచ్చినయ్యో!— అందరం నవ్వుకున్నాము

ఇంకొకప్పుడు చాలాకాలంకిత్రం కటక్ గూడ్సో బ్రాంచి పెంకుటింట్లు కాపురమున్నాను, దూరంగా మేకపిల్లలు గంతులేస్తున్నయి. పక్కయింటి అబ్బాయి యేడేళ్లవాడు తగ్గతో బాధపడుతూ వచ్చి,

" మాకు మేకపిల్ల లెక్కడయి ?" అన్నాడు.

"మా మేకకి పుట్టినయి. "

" ఎల్లాపుట్టినయి ? దగ్గిరె వచ్చాయా దగ్గిరే వున్నాయి కాదూ " అన్నాడు వాటిని.

మద్రాసులో నొకయింటిలో కాలేజీలో చదువుకున్న భర్త. అతనిభార్య కాపురం చేస్తున్నారు. రోజూ పక్కయింటివారి అబ్బాయి యేడేళ్ళుంటయి, వచ్చి కాలేజీ స్టూడెంటుకి భార్యనుచూపిస్తూ అడిగాడు.

" ఆమె మీ కేమవుతుంది. "

" నువ్వుచెప్పు చూద్దాము. "

" మీఅమ్మకాదూ. "

" మా అమ్మఅని యెందుకనుకున్నావు ?"

" మాఅమ్మ మాకు అన్నం వండిపెడుతుందిగా, మీకూకూడా ఆమె అన్నం వండిపెడుతుందిగా, అందుచేత. "

నవ్వినవ్వి కడుపులుబ్బినయి.

యింకోసారి వొక అక్క పదేళ్లుంటయి, తమ్ముడికి యేడేళ్లు; యిద్దరూ ఒక లక్కపిడతలో నీళ్లు, కొంచెం గడ్డితీసుకొచ్చి కట్టేసివున్న దూడదగ్గిర కొంచందూరంలో పెట్టి,

" తినూ. నీళ్లుతాగూ " అంటున్నారిద్దరూను.

దగ్గిరకెళ్లి అబ్బాయినడిగాను.

" యిదేమిదూడ బాబూ ఆడదా మొగదా ?"

" ఆవుకిపుట్టిందిగా కనుక ఆడదే " అక్క చెప్పింది " కాదు. మొగదూ "దని

" యిది ఆడదూడని నీకెల్లా తెలిసింది బాబూ "

" ఆవులాగానే వుందిగా రంగూ అంతా అందుచేత ఆడది "

అక్క అన్నది " కాదు, మొగదూడ "

అప్పుడా అబ్బాయికేమి చెప్పాలి. ఏమిచెప్పినా అంటాయే వాళ్ళ తలిదండ్రులతోటి.

యిటువంటివన్నీ తెలుస్తవనే కాదు. వాళ్ళు చెప్పనూ బయటికి రానీయరు. ఆపిల్లల యిజమానుల

[illegible] ల్లు [illegible] శెల్లా అవులయా! [illegible] కూసులు కాని,

ఇవన్నీ వొకటితర్వాత వొకటి జ్ఞాపకమొచ్చాయి.

చీకట్లో [illegible]

[illegible]

బలిఅయిపోతవి అవి.

అంతేకాదు బంతిపువ్వులాంటి శరీరాన్ని, గులాబీ పువ్వులాంటి మొగాన్ని, మల్లెపువ్వులాంటి హృదయాన్ని మెల్లగా యెవరికీ తెలవకుండా లోపం తన యిష్ట పనులతో అణిచివేస్తుంది. నలిపివేస్తుంది, తుంపివేస్తుంది. చివరికి మిగిలేది వాటినీడలు మాత్రమే పెద్దగాళ్లల్లో.

యిందుకు పాపఫలితం అది అనుభవిస్తూందా లోకం! ఆс, తప్పకుండా అనుభవించితీరాలి. అందుకోసే జీవంలేని కుళ్లిపోయిన జీవితం గడుపుతూంది లోకం [illegible] ముసుగులు [illegible] యిప్పటి సుగ్గల్లే కానికాహారమైపోయింది.

ఈ చిన్ని లేత హృదయాల్లో కొంతకాలానికి మెత్త [illegible]

యివింత [illegible] పువ్వు [illegible] చిదివాను. నలించిపోయిందది [illegible]

[illegible] రాకళ్లు వొకానొకప్పుడు. అది యిప్పుడు జ్ఞాపకమొచ్చింది

మెత్తని, తియ్యని గులాబి పువ్వుని గీటురాయిమీద గీచి చూచకటితేయేమి తెలుస్తుంది. బాయిలాంటి బంగారానికే గీటురాయి, అది యిక్కడెందుకు పనికి వస్తుంది!........................

ఒక ప్రభాతము.

అవంత్స వేంకట రంగారావుగారు బి.ఏ.

" ఝుళ్ళు ఝుళ్ళుగా పైనుండు మార్గమందు
ప్రత్తి పండివపుట్టె ప్రభాతవేళ
చాలతియ్యని మేఘాల పాలుద్రావి
బలిసి పొడవైన వరిచేల పయనమైతి!
" విసరుచున్నట్టి పవమాన వీచికలకు
వరుల శిరముల నటు నటు వాంచుచుండ
పచ్చల కడలి కెరటాల పైని తేలి
యాడి సుఖయించి నట్లయ్యె నాత్మలోన!
పడల జవరాలి చెక్కిలి జాజువార
తూర్పు దిక్కున నుదయించి తొగలరేడు
పసిడి కిరణాలతో పచ్చ బాట నిటు
కల్పనము చేసి రమ్యమై కానిపించె!

మేడలన్నియు బంగారు మేడలయ్యె
ఆకులన్నియు పుత్తడి యాకులయ్యె
జలముపై తేలి పసిడి రేకులు చలింప
తరలిపోయితి ప్రకృతి సౌందర్యమరసి.

" భావకవితాతరంగిణి "

"[illegible]! అదేమిటోయి! ఎప్పుడూ గంభీరంగా [illegible] ఉంటావేమి? [illegible] కూడను మా అన్నగారు [illegible] వీధి [illegible]"

[illegible] యుద్ధమునకు [illegible] సంబంధించిన [illegible] కొనుగు పక్కనున్న కిటికీ తెరిచెను

"[illegible] ఏమో బాబూ పకీరులా అయిపోయినావు. ఎందుకీ పట్నములో సంపాటు. నాకంటే తల నమ్ముకున్నావా గనుక తప్పనిసరి స్వేచ్ఛగా తిరుగలేక నా యేమి?" అనెను.

"వదినా నేనంత బలహీనముగా వున్నానా? సరిగానే నిద్రపట్టినదే!"

"ఆఁ ఒకరాత్రివేళ నేను బయటకువచ్చి తొంగి చూడగా నీవేదో ఆలోచించుచూ కూర్చుండలేదూ? నావద్దనా అబద్ధములు చెప్తావు- వుదయమునకే"

సుందరము నిరుత్తరుడయ్యెను

"ఈ దోమలబాధ, యెండవేడిమి అనుభవించుచు, మజ్జిగ పాలు లేని పట్నములో యెంత కున్నావో చెప్పు. ముంజికాయలు, కమ్మటి పెరుగు, పచ్చడిబద్దలు అనుభవింపలేక నాయేమి? పుట్టి ఊరు ఒకసారి చూచినట్లగును. పదిమంది స్నేహితులూను కన్పించుదురు శ్రమయూపోవును. వెళ్ళిరావయ్యా" అని వదిన యెంతో ఆదరముతోపలికెను

"వదినా! మన యూరొక్కటి పోవలెననియే వున్నది కాని, నాకు నాన్న అమ్మ పోవడంతోనే ఆయూరు గలపెట్టినంతనే మొక్కవ [illegible] లేకపోయిన నాకు [illegible]?

"[illegible] పెద్దవారు పోయినారు [illegible]" [illegible] పలికినది

"[illegible] వేళాకోళము [illegible]!"

"అయినా పుట్టిన ఊరుపై అభిమానము లేదమ్మా యిప్పటి వాళ్ళకు అందుకోనా ఇంగ్లీషు చదువులు వచ్చిన తరువాత బొత్తిగానే పోయినది."

"పుట్టిన పెరిగిన దేశం బెట్టిదనుసరికైన జూచి నిచ్చగుటను నేపట్టునగాలూరక" నిజదేశమున కెనగుదురని యొక కవి కుమారుడు పలికినాడు జన్మభూమిపై నభిమానముండని వారుందురమ్మా? నీవు చెప్పినట్లెవరోగాని అందరూ అట్లాగునే యుందురా? చూడుము నేనీ సెలవులలో నేమి చేసితి ననుకొన్నావు. నా దేశభక్తి వెల్లడించుచు మాతృగీతములను వ్రాసినాను నాని సన్నిటిని పుస్తకరూపముగ ప్రకటించుదమ యుద్దేశముతో నున్నాను, డిగ్రీ రావడముతోనే. చదివి వినిపించనా?" అని మంచముదిగి డ్రాయరును సమీపింపబోవుచుండగా "సరేలే చదువుదువుగాని! ముఖము కడుగుకొని, ఇంతలో కాఫీని తీసుకొని వచ్చెదను." అని యామె లోనికిబోయెను.

సుందరుడు ముఖమును కడిగికొని కాలకృత్యములను నిర్వర్తించుకొని కాఫీకొరకు [illegible] కొనుచుండగా వదిన కాఫీ దెచ్చి [illegible]

నుంచెను. ఆతఁడు ప్రక్కనున్న కుర్చీనలంకరించి కాఫీని గ్రోలుచుండగా అక్కయ్యా! అని పిలుపు వినవచ్చెను.

“ఎవరు? చెల్లీ? ఎవరును లేరులే” అనెను వదిన.

ఇంతలో నొక సుందరి చేత నొక పుస్తకమును దాల్చి యేతెంచి త్వరగా గుమ్మమును దాటి గదిలో ప్రవేశింపబోయి, అంతలో మగవాఁడొకఁ డుండుటచే తలుపుచేరువనే నిలువబడిపోయెను. సుందరుఁ డటుదిరిగి చూచెను. ఎదుట సర్వాంగసుందరియగు నాయువిద పొడకట్టెను. ఆమెకు మహా పదునారు వత్సరములకన్న నెక్కువ యుండవు. శరీరము చామనచాయ గలది. యౌవన ప్రాదుర్భావమామె సర్వాంగకములను రేకెత్తుచుండెను. ఆమె కుంతలములు కాటుకవలె నల్లనివై, నిశీర్ణములై, ఉంగరములుగా, కృష్ణవేణీతరంగ మాలికలవలె చిరుగాలికి చిందుచు నూగులాడుచున్నవి. ముఖముపై బడు కురులను చక్కఁజేసికొను నామె చేతులలో లేఁబ్రాయము మెరసిపోవుచుండెను. ఆమె ధరించిన పాలవలె తెల్లనగు ఉప్పాడ సన్నచీర శరీర సౌందర్యమును ద్విగుణీకృతముగా నొనర్చుచుండెను. మెరకలై తీర్చినట్లున్న యామె కనుబొమలు, పలుచనై నిగనిగ మెఱయు చెక్కిళ్ళును, కెంపులవలె చెలువొందు పెదవులును నామె ముఖ సౌష్ఠవమునకు తగినట్లున్నవనుటకు సందియము లేదు.

ఎట్టయెదుట పొడకట్టిన యా లేమను జూచి యచ్చెరువొంది యట్లే చతికిలంబడి సుందరము కొంతదనుక మాటలాడ లేకపోయెను. మెల్లగ నప్రయత్నముగ నుబికివచ్చుచున్న నవ్వునాపు [illegible]లే గాబోలు నాతని పెదవు లదర సాగెను. కాఫీని త్రాగుటకు ప్రయత్నము చేసెను. కాని తన నేత్రములు నామె వైపు నుండి మరల్చుకొనలేకపోయెను.

ఇంతలో వదిన “చెల్లీ! తలదువ్వుకొంటివా యేమి!” అనెను.

అవును అని యామె ప్రత్యుత్తరమిచ్చెను. కోమలములై కెంపులవలె దనరొందు పెదవులను గదిపి వినయముట్టిపడ సమాధానమిచ్చునప్పుడామె పలువరుస ధవళమణులవలెను బ్రకాశింప సాగెను.

సుందరున కంత నేదో జ్ఞప్తికివచ్చిన దాని చందమున ద్రాయుమనాడి పాత్రయు, నటునిటు నద్దుచు నేదో కనబడకపోవుటచే నటునిటు జూచుచుండ,

“సుందరం! ఏమిటా వెదకేది?” అనెను వదిన.

“ఇందాక నీతో చెప్పినానే చదువుదామని అది”

“మాతృగీతములా?”

“అవును.”

“ఏదో పుస్తకమొకటి వ్రాసినది తీసి మా చెల్లెలికి చదువుట కిచ్చితిని. చెల్లీ తెచ్చినావా?”

“పోనీలే ఇంకొకమారాయెను” అనెను సుందరుఁడు.

“అక్కయ్యా! ఇదుగో ఇదేనా యేమిటి” అని అందిచ్చెను.

“ఇదుగోనోయి తల్లడిల్లుచున్నావు” అని చులకన చూపులతో మందహాసమున నందిచ్చెను.

“ఇంతకే వచ్చాను. వేళకు లేకపోతే యేమనుకొందువో” అనుచు వెడలిపోయెను.

"వదినా చదువనా!" అని సుందరుడు పత్రములను దిరుగవైచుచు ననెను.

"వద్దు—అయినా చదువు" అనెను

సుందరుడు చదువ మొదలిడెను.

కొంతవరకు విని అబ్బాయీ చాలా బాగానే యున్నవి. సాయంత్రము మఱొకమారు సావకాశముగా వినెదను. ఇంట్లో పనియున్నది అనుచు నామె లేచెను.

సుందరుడును దుస్తులను ధరించి స్నేహితులను జూడ బోయెను.

౨

సుందరుడు సహజముగ కవి. మాతృదేశమన్నను మాతృభాషయన్నను, నవీన నాగరికుల వలెగాక, యెక్కుడభిమానము గలవాడు. తఱచు పత్రికలలో సాంఘిక దురాచారములను గూర్చియు, దేశములోని యార్థిక పరిస్థితులను గూర్చియు విపులముగ నెట్టి మూఢునికైనను తెలియునట్లుగ వ్యాసములను వ్రాయుచుండు వాడు. పేరుపొందిన రాజకీయ వేత్తలును, సంఘ సంస్కర్తలును తదితర పండితులును పరిశీలనతో గూడిన సుందరుని వ్యాసములను జదివి యాతని యుత్కృష్టత మేధావి కచ్చెరువు పడెడవారు. అనల్పకాలములో నీ కాలమున వయోవృద్ధులును, సాంఘిక శ్రేయోభిలాషులును, పండితులును నగు వీరేశలింగముగారు నితని వ్యాసములను జదివి యొకనాడీతని గలసికొని యాదరభావముతో ప్రసంగించి తమ సానుభూతిని వెలిబుచ్చిరి.

అప్పటినుండియు, తఱచు వీరేశలింగముగారితోను తదితర రాజకీయవేత్తలతోను సుందరుడు చర్చలలో బాల్గొనుచుండెడివాడు.

నాడు శ్రీ రాజా రామమోహనరాయల వర్ధంత్యుత్సవము. పురమందిరమున నొక బహిరంగసభ కేర్పాటులు జరుగుచుండెను. దేశము కొఱకయి, సంఘముకొఱకై, తన జీవితమంతయు ధారవోసి మహావీరుడైన రాజా రామ మోహనరాయల స్మారక దినమగుటచే, నాతని పావనచారిత్రమునువిన నుత్సాహులై యాబాలగోపాలమును సాయంత్రమగునరికి సభకు రాసాగిరి. సభ కిట కిటలాడుచుండెను.

అధ్యక్షుని వేదిక కొకవైపున న్యాయవాదులును, పేరుగాంచిన గొప్ప గొప్పవారును, ఉన్నతోద్యోగులును, పండితులు మున్నగువారును నుచితాసనముల గూరుచుండిరి

మఱియొకవైపున స్త్రీలందరును నలంకరించిరి. వేదిక కెదురుగ విద్యార్థులును, పురములోని తదితరులును గూరుచుండిరి. అయిదున్నర కాగానే సభాధిపతియగు వీరేశలింగముగారు వేదికపై నాసనము నలంకరించి కార్యక్రమమును జరుపసాగిరి. కార్య ప్రణాళికలోని యుపన్యాసకులందఱునైన తరువాత సభ్యులు లితరు లెవరైన మాటలాడ వచ్చునని. వెంటనే సభా మధ్యమునుండి సుందరము బయలుదేరి అత్యధిక వినయముతో వేదిక నెక్కి నలుదిక్కుల జూచెను. ఆతని సహజ సౌందర్యమును, కారుణ్య పూరితం బాటు లోచనములు, భామ ముడిపాటు గలిగి తీవ్రాలోచనలతో నుండినట్లు సూచించు నగసి ఫాలభాగమును, గాంచి యుందరు నచ్చెరు వడసాగిరి. సుందరమంత, తన సహజ మాధుర్య కంఠస్వరము నెత్తి, తాను రచించిన గీతములను శ్రావ్యముగ, విను వారి వీనుల విందుగ, మనముల నాకర్షించునట్లుగ నక్కడక్కడ జదువుచు చక్కని యుపన్యాసమిచ్చెను.

విన్నవజ్ఞానస్వన సంతోషకరమగు సభాసదులలో, రామమోహనరాయల యందలి భక్తి ప్రాశస్త్యములతో నరగంట వఱకు గంభీరమైన యుపన్యాస మొనర్చుటం గాంచి సభికు లత్యాశ్చర్య నిమగ్నులైరి. తరువాత సుందరుడు నుపన్యాస వేదిక నందిగెను.

అప్పుడే యాతని యుపన్యాసము నొక్కొంతలో దర యున విని తన వైపే యుత్సాహపూరిత భావములతో దిలకించు నొక బాలికం గాంచెను. ఆ బాలికా తన్మయాలోచనమునుండి సుందరుడు తన నేత్రములను మరల్పం జాలకపోయెను. వేదికనుండి దిగినది మొదలామె నైపునకే జూచుచు, నాపె తన వైపునకుదిరిగినపుడు శిరమును వంచుచు, లేనపుడామెం గాంచుచు, సభ జరుగునంతటి సేపును గాలము బుచ్చెను. ఇదంతయు వీర లిద్దరికే దెలియును.

అధ్యక్షులు తమ యంత్యోపన్యాస మొసగు నప్పుడు సుందరుని, ఆతని యుపన్యాసమును నెక్కుడుగ పొగడి అట్టి యువకుని యుత్సాహమును గూర్చియు పాండిత్యమును గూర్చియు, తమకుగల సంతోషమును వెల్లడించిరి.

అంత్యోపన్యాసమైన తరువాత, సభలోని వారలందఱును లేచి, దేశభక్తుడును సౌందర్యారాధ్యుడును అవతారమూర్తియు నగు రామమోహనరాయల యాత్మశాంతికై భగవంతుని బ్రార్థించిరి. అప్పుడును సుందరుడా బాలిక తన నైపునకే సువలక్షించుచున్నట్లు గ్రహించెను. అప్పటి తన చేతల కాతడు లజ్జ నొందెను. కాని యాపె సౌందర్యమును జూడక యుండ నుండ లేకపోయెను.

ప్రార్థనానంతరమున వందనము వెలువడు [illegible] తోడ ద్వారమునొద్ద నిలు నియమించి పోవుచుండెను [illegible] తిరుగ నా బాలిక తన వైపే ప్రేమపూరిత దృక్కులం బరపి గుఱ్ఱపు బండినెక్కెను. సుందరుడీమూ రామె వీక్షణములను మఱువం జాలకపోయెను. బండిలో వెంకటరావుగారు కలరు. ఈయన సంఘసంస్కారము నందొక గొప్పభిమానము గలవారని [illegible]. ఆమె యుక్తవయ [illegible] గ్రహించి సౌందర్యమును, బాల్య చాపల్యమును వెలిబుచ్చు నామె చేతల మనమున నాత్మార్పణము చేసికొనుచు గృహాభిముఖుండాయెను.

సుందరుడు వెంటనే యామె చారిత్రము నరయుదమని యనుకొనెను ప్రాణస్నేహితులకు గూడ నాటిసంగతిని తెలిపెను. కాని యట్టి యాలోచనముల వలన పరీక్షల కాటంకము గలుగునని యనుకొని విరమించెను.

పరీక్షల తొందర గడచినవి. తదితర వ్యాసంగములులేని సుందరుని మనమును నిదివఱకే యాకర్షించిన విషయము నిప్పుడు బయలుకొట్టుచుండెను. ఇప్పుడు ఆతని మనసును నానాడాకర్షించిన సౌందర్యవతి విషయమును గూర్చి యాలోచనలేని సమయమే లేకపోయినది. తదీయ చరిత్రావగాహనా కాంక్షయు నెక్కుడాయెను!

"అందుచేతనే ఆc......ఒక రాత్రివేళ నేను బయటకు వచ్చి తొంగి చూడగా నిసవేవో ఆలోచించుచూ కూర్చుండలేదూ! నాదగ్గరనా అబద్ధాలు చెప్పుతావు; ఉదయమునసే—"

అని వదినగారనుచుండగానే పాపమాతడు నిరుత్తరుడు కావలసి వచ్చెను

౩

సాయంత్రము భోజనము గావించిన సుందరుండును వదినెయును వార్తా పత్రికలలోని విషయములను చర్చించిరి. తరువాత వదినె యును మతిపై సుందరుడు మాతృ గీతములలోని యొకొక్క పద్యమునే జదువుచు వాని యందలి భావములును, విశేషాంశములును విడదీసి చెప్పసాగెను. అచ్చటచ్చట వాత్సల్య భావాను కరణములును, అందలి మెఱుగులును, అయ్యవి తానను భవించుటకు గల కారణములును నెక్కుడుత్సాహముతో జెప్పుచుండెను. సహజముగ తెలుగు సంపర్కము గల వదినెయు వానిని విని మెచ్చుకొనుచు సంతసించి యిట్లడిగెను.

"సుందరం బాగున్నవి. నీవింత బాగుగా కవిత్వము చెప్పెదవని యనుకొనలేదు. ఇంకను ప్రచురింపలేదేమి?"

"వదినా! ప్రచురించుటకు పోవుటకు గల కారణము వేరేయున్నది. నేను బి. యల్. ప్యాసగు వఱకును ప్రచురింప దలచుకొనలేదు. ఇంకను కొంత వ్రాయవలసియున్నది. అవును గాని ఈ పుస్తకము మా అమ్మాయి కెప్పుడిచ్చితివి?"

"అబ్బే! నిన్ననోయి పట్టుకొని వెళ్ళినది. చదువుటకేదైన పుస్తక మడిగినది. వనితా మందిర లోనుండుటచే అప్పుడు వ్రాయుచున్నదాని చూచి నిత్యము కనుపింప వ్రాత ప్రతియైన కూడదా యని యొసంగితిని. పాప మామెయైన చదువు కొన్నదేలే."

"పోనీలెమ్ము. ఆమె యెవరు వదినా? నేను కొన్నాళ్ళక్రిందట చూచినట్లు జ్ఞాపకమున్నది." అనుచు తనలోని యావేగమును వెలిగానీక పలికెను.

"అవునన్నట్టే తెలియవచ్చినది." అనెను వదినె ముఖమున నిప్పుడు వింతయగు చిన్నినవ్వు మెరసి మాయమాయెను.

"ఆమెకూడ నన్నెఱుగునా!" అని యాశ్చర్యపడి "వదినా ఆమెను జూచినగనే నాకెందులకో అతివిచారమును, నమితమైన వాత్సల్యమును బొడమును సుమా? ఆమె యెంత సౌందర్యము కలదిగదా. ఇప్పుడప్పుడామె విశాల లోచనములు విషాదావృతములగు చున్నట్లు గన వచ్చుచున్నవి సుమా?"

"అవును పాప మామె చరిత్ర మట్టిదే. అదెంతో పెద్దకథ. అదియంతయు నిప్పుడెందులకులే. నీమనస్సునుగూడ కలతపెట్టినదాన నగుదును."

"పోనీ చెప్పరాదటమ్మా. అట్టి కష్టములే యున్న చేతనైన సాయము జేసి విపత్సముద్రము నుండి యామె నావలికి జేర్చ వీలగునేమో!" అని యాతృతమున నామె వృత్తాంతమును దెలుప వేడెను.

౪

పిఠాపురములో రామారావుగారని యొకరుండెడివారు. వారు మన శాఖవారే. సుమారయిదారు వందల రాబడి కలవారు. మొదటి భార్య పాపము నవమానములు మోసి కనిన కూతురుయొక్క శైశవక్రీడల నైనను, నును జెక్కులపై దొలుకాడు లేనవ్వుల నైనను గాంచి మురియక మునుపే యీ లోకమును వాసినది. అప్పటికా పసికందు—లీల జనించి తొమ్మిది దినములైనది.

కలవారగుటచే రామారావుగారు అల్ప కాలములోనే ద్వితీయ వివాహము చేసికొనిర

రెండవ భార్యకు లీల యన్నను, ఆమె చేష్ట లన్నను గిట్టదు. కాన లీలను ఆయన తామ్మగారి యొడిలో నుంచి పెంచనిచ్చెగించెను. అందుచే రామారావుగారికి కన్న కూతురన్న నెక్కుడు వాత్సల్యము లేదనరాదు. అయిన నేమి చేయగలడు. లీలకు అయిదారేండ్లు వచ్చుటతోనే తామ్మ కవసానదశ సమీపించినది. ఆమె తండ్రిని రావించి "నాయనా లీల నొకయింటిదానినిగాఁ జేసిన సంతోషించి మఱీ చచ్చిపోతాను." అని కంటనీరు పెట్టుకొనినది. ఆ కారణమున నాతఁడు మేనరికమును నిశ్చయించెను. వరునికి పదివత్సరములు. బుద్ధిమంతుడు. తనయునకు తగ బుద్ధియును చదువును గలదు. అనతికాలమునే నాలుగున్నరయేడుల—పదియేండ్లు పిల్లల వివాహమననేమో యర్థము కాకమునుపే—వివాహము జరిగిపోయినది. తామ్మ సంతోషించి పెండ్లియైన యేడాదిలోగానే స్వర్గమున కేగినది.

అప్పటినుండియు లీల తండ్రి యింటనే పెరుగ జొచ్చినది. సవతి తల్లి మొదట యిరుగుపొరుగు వారలకు వెఱచి లీలను అంతగా కష్టపెట్టెడిది కాదట. కాని రాను రాను నిర్భయముగా కొంత కాలమునకు లీలను దాసీదానికంటెను చులకనగా జూచుట ప్రారంభించినది. ఆమెకు కూనవహృదయ మున్నదాయని చుట్టుపక్కల వారనుకొనెడివారట. ఇంట నెంతమంది పరిచారికలున్నను నీమెకే పని చెప్పెడిదట. ఒక్కొక్కప్పుడివన్నియు తండ్రి తలంచి మాలీల యెప్పుడైన దాని యత్తవారింటికి బోవునా? దీని నుదుట సుఖపడు దినములు లిఖింపబడినవా? యని యాశ్చర్యపడు చుండెడివారట. తల్లి లేని గుట్టకే లీలకు న్యాయముగ నమస్తోపచారము లను గావించెడివారట! ఎన్ని చివాట్లు పెట్టినను భార్య లీల విషయమున వినెడిదిగాదట. ప్రాణము విసిగి యొక్కొకనాఁడు భార్యను కొట్టుచుండెడివాడుకూడను. ఎన్ని చేసినను వయసు వచ్చిన యామెకు సవతి కూతురుపై మఱింత మత్సరము పెచ్చుపెఱుగ సాగినది.

ఇట్టి కష్టములలో లీల శైశవమును గడపినది లీలకు పదేండ్లురాగానే భర్త విషజ్వరముచే మృతినొందెను. పాపము శైశవావస్థలో నున్న లీలకు భర్తపోవుటవలన నష్టమేమో, వైధవ్యమననేమో తెలియుటకదా! నలుగురు నేడువ నామెయు నేడ్చినది. దారుణాఘాతము వలె నీవార్తను విన్నప్పటినుండియు రామారావుగారు తమ కూతురు విషయమై యాలోచించుచు, విచారమున మునిగిపోయిరి. స్వాగిష యములనైనను లెక్కసేయక, తన ద్వితీయ వివాహముంగూర్చియు కూతురునకు గలిగిన యీ జన్మదుఃఖము గూర్చియు దలపోసికొనుచు నున్మత్తుడై, రాత్రింబవళ్ళు విషాదసాగరములో మునిగి తేలిపోవుచుండిరి.

ఈ విధముగ నొక యేడాది గడచినది, ముఖ్యస్నేహితుల సలహాపయిని లీల భవిష్యత్తునుగూర్చి యాలోచింపసాగిరి. ఎట్టకేల కామె మామగారికి కబురుచేయగా మామయును లీల యొక్క భవిష్యజ్జీవితముపై బాధ్యతలేదనియు నంతగా వీరు పోషింపలేకపోయిన మాయింటికి బంపిన వంటచేయుచు నుండుననియు నిర్మొగమాటముగ కబురు పంపిరి. కావలసిన దావా చేసుకొనవచ్చుననియు ఖండితముగ బలికిరి.

ఈ వార్తను విన్నతోడనే—నేమియు ననుంగని తన కూతు నింత చులకనపరచిరన్నతోడనే—ఆయన కెంతయో కోపమువచ్చినది. తేక

కొంతవరి పూనకు విశేషతముల సంగతియు నిట్టిగనో యని యెంచిన నాయనగా రేమి చేయజాలరైరి. తన్నులాతుము రచ్చకీడుకు నిచ్చ గింపలేకపోయెను. కూతురు మరణస్థంగాంచి మఱల తండ్రి దుఃఖములో మునిగిపోయెను

మనోవేదనము చిక్కుల కతిశయము కాజొచ్చి నది. పాపము మంచము పట్టెను. బ్రతుకు పై నాసలేని దినములు గడుచుచుండెను. అప్పుడాయ నకు కూతురి జన్మాంతము నెల్లు కాలము గడుపునాయన విచారమునకు మితియేమియు లేదు. వేంకటరావుగా రాయనకు ప్రాణ హితుడు. ఆయనకు కబురంపి తన ముద్దుల బిడ్డ నాయనచేత నుంచి యస్ఫుట వాక్యము లతో తన విషాదవృత్తాంతము నాయన కెరిం గించెను. లీల భవిష్యత్తునకు వేంకటరావుగారు పూచీవహించిరి. అనంతర మాయన నిశ్చింత తో తన యాస్తిలో రెండువందలువచ్చు మాన్య మును లీలకు జెందునట్లుగా మరణ శాసనమున వ్రాయించి మృతినొందెను.

రామారావుగారు గతించి ఇప్పటికాఱు వత్స రములైనది. అప్పటినుండియు లీలకు వేంకట రావుగారు కన్నతండ్రియాయెను. ఆయన ధన వంతులు ఉద్యోగరీత్యా నీపట్టణమున నివసిం చుచున్నారు. బ్రహ్మ సమాభిమానులు. వారము పది దినములక్రిందట మనవీథికి కాపు రము వచ్చిరి. అప్పటినుండియు లీలకును నాకును పరిచయము గలదు" అని యూరకుండెను.

ఇంతటినుండియు నతికరుణకమైన చరిత్ర మును వినుచుండిన సుందరుని నేత్రములనుండి రెండశ్రుబిందువులు రాలినవి. అయ్యవి వదినె చూడకపోలేదు. కొంతసేపటికి సుందరుడు "తరువాతి చరిత్రమో?" అనెను.

వదినె:- అయ్యో దేవుని దయయుండు. ఆమె మార్దవవ్యవహారమును జూచుకొనియే. సుగు ణవతి. యౌవనము పొడసూపిన నాటినుండియు నింటనే యుంచుచు వచ్చినది. చనవుగా మా యింట మెలగుచుండును.

సుం:- పోనీ సుందరరావుగా రామెను తిరిగి మొదలకు వివాహము చేయకూడదు.

వ:- ఏమో ఆమెకిష్టమున్నదో లేదో!

సుం:- తగిన వరుడు దొరికిన వెంకటరావుగా రామెకు వివాహ మొనర్చుటయే మంచిది. పాపమామె భర్తయున్న నేమో యెఱుంగదు గదా! కాపురము చేయలేదు నవయౌవన వతియై, సుకుమార సౌందర్య సౌరభమును వెదజల్లు లీలను, వన్యకుసుమమువలె శుష్కిం పనిచ్చుట తగునా వదినా!

"ఏమోనాయనా! ఇంతకును శోకమునకే క రింపవలెను గదా! శోకమునకు భయపడక తానెట్టి వివాహమాడునో యుండవలెనుగదా! ఎన్ని చిక్కులో..."

ఇంతలో "అక్కా! అక్కా!" అనుచు నవ్య మధుర కంఠస్వరముతో లీల యరచెనంతటనే వదిన వెడలిపోవలసి వచ్చినది.

వదిన యన్నట్లు లీల చరిత్రమును వినినతరు వాత, సుందరుని మనస్సు కలతనొందసాగెను. అప్పటినుండియు నాతడు యోచనామగ్నుడై నట్లు జూపట్టెను.

౫

వదినా! వదినా! టెలిగ్రాము వచ్చినది. పరీక్షలో జయము పొందితినని.

వ:- చూచితివా! నేను చెప్పలేదా! తప్ప కుండ ప్యాసవుదువని; నీది వట్టి అదుర్దాగాని

చాలా సంతోషము. మీ అన్నగారికి కబురు పంపితివా?

ఆ:- ఇంట్లోని కుఱ్ఱవాడు వెళ్ళినాడు. నేను నీతో చెప్పి సైకిలు వేసుకొని స్నేహితులతోను అన్నయ్యతోను స్వయముగ జెప్పివత్తమని అనుకొనుచున్నాను.

వ:- మీ. ఇంక బి. యె గారు కాబోలును. ఇప్పుడే మాట్లాడుటలేదు. ఆకేమురుపు కట్నాలు కానుకలు అందుకొని పెండ్లికొడుకు వయిరిగా అనలేను.

బాగుందమ్మా -ఎక్కడికి నీ వేళాకోళములు.

“అదికాదోయి. ఎన్నో సంబంధాలు వచ్చినవి. బోలెడు కట్నాలకూ లోటులేదు ఎన్ని సార్లు చెప్పినా బి. యె. ప్యాసయి తేనేగాని తలపెట్టవద్దంటివి. ప్యాసయితివికదా. ఇప్పుడైనా ఖండితముగా నీయభిప్రాయమేమిటో వెలిబుచ్చరాదు? అన్నగారేదో సరిచేయుదురు. నీయిష్టము వచ్చిన కట్నమూ యెను.”

“వదినా కట్నాలమాట మాత్రము తలపెట్టకుమూ; నానంగతి యెఱిగియుండికూడ.—”

“నీకబుర్లు కెక్కడికి లెద్దూ. సమయము వస్తే మీ అన్నగారికి తీసిపోతావా యేమి?”

“అన్నగారికివలె తమ్ముడుండవలెనని యెక్కడనైన వున్నదా?”

“లేదులేకాని.—”

వదినా! కట్నాలకొఱకు యే పిల్లనో పెండ్లియాడినవరికా? నిజమయిన ప్రేమ యుండనక్కరలేదా? పెండ్లి యనగానేమి? అన్యోన్యానురాగములేక ధనము కోరి చేసికొను పెండ్లి పెండ్లియనిపించుకొనునా? అట్టిన్నటికివి కాదు నేను నిశ్చయముగా చెప్పుచున్నాను విను కట్నము లెంతమాత్రమును నాకక్కరలేదు. [illegible] చదువు...... అయినా యిప్పుడంత తొందర యేల? బి. యల్. పరీక్ష యేమౌనను ప్యాసవకుండా”

“బాగానే యున్నది నీమెట్టవేదాంతము, తరువాత జూచుకొనవచ్చును. ముందుగా వీథిలోనికిబోయి రమ్ము.” అని యాతనిని బంపి వదినె లోనికేగెను.

౬

వదినె పేరు సుశీల సుందరరావు అన్నగారు వేంకటరత్నము వెంకటరావుగారు సమీపగృహమునకు వచ్చినప్పటినుండియు, లీల వీరి యింటికి తఱచు వచ్చుచుండెడిది. సుశీలకును లీలకును అతి త్వరలోనే నత్యంత మైత్రి యేర్పడినది. ఒకనిమిషమైన మాలస్యమైన సుశీల లీలకై కబురు పంపును. ఆమె యేకారణముననైన రావీలులేకపోయిన తాను స్వయముగ బోయి యామెను జూచి వచ్చు నాచారముగలది. వెంకటరావుగారి భార్య, లీలయొక్క చరిత్రము నంతయును నామూలాగ్రముగ సుశీలకు జెప్పెను. నాటినుండియు ననాథయు, నసదయు నగు లీలను నెక్కుడు ప్రేమతో జూచుచుండును ఒక్కొక్కప్పుడామె లీల భావికాలమునుగూర్చి విచారపడుచుండును

క్రొత్తవీథికి వచ్చినతరువాత వెంకటరావుగారి యింటికన్న సుశీలయింటనే లీల యెక్కుడు పరిచయముగ దిరుగుచుండెడిది. ఇంటనా యెవ్వరూ నుండరు; సుందరము తనగదినిదాటి యివతలికి తఱచు రాడు. కాన లీల సుశీలకు పనులయందు చేదోడు వాదోడుగ నుండును. తాను చదివిన కథలను, నేర్చుకొనిన పాటలను

జేప్పమీఁద హృదయముఁగమునకు మమత వహించుచు, పాడుచు కాలముబుచ్చెడిది. సుశీల చక్కఁగ జడలను వేయుట, పూల నలంకరించుట మొదల గున నెన్నియో నెఱుంగును. అందుచే దినమున కొకమాదిరిగా తుమ్మెద రెక్కలవలె నునీల ములై, దీర్ఘములై యున్న లీల శిరోజములను దువ్వి నవీన నాగరకుల పద్ధతిని జడను వేసి దొడ్డి లోని రోజుగులాబి పూవునో మందారమునో యలంకరింపఁజేసి యామె సౌందర్యమున కచ్చె రువు పడెడిది. లీల, రకరకములగు కుట్టుపను లనుగూడ నేర్చినది. మేజోడులు, బనియనులు జేబురుమాళ్ళు నల్లు పద్ధతులను సుశీల, లీల యొద్ద నేర్చుకొనుచుండెడిది.

ఇటుల కొంతకాల మగునప్పటికి యాయిం టిలోని వారికిని లీలకును భేదమే లేకుండ బోయి నది. ఉదయముననే కాఫీ తయారుచేయుటలో గూడ, సుశీల వేఱుపనిమీఁద నున్న, నామెయే స్టవు వెలిగించి తయారుచేసెడిది. అంతవఱకే లీలయొక్క పని. తక్కినది సుఱదికి, భర్తకు నొసంగుట సుశీలదై యుండెను.

అప్పుడప్పుడు సుందర మేదైన నొకవేళల చదువునపుడు లీల లజ్జావనత వదనయై సుశీల ప్రక్కనే కూర్చుండి వినుచుండెడిది.

మొదట దయగాజూచెడు సుశీల నానాటికి లీలపై నొక ప్రగాఢమైన యనిర్వాచ్యమైన సోదరీ ప్రేమము రేకెత్తినది. ఆమె యొక్కొ క్కొకనాడు లీలకు జడవేయుచు నామె సౌం దర్యమున కచ్చెరువంది, యట్టి యామెకు మఱల వివాహమైన నెంతబాగుండునో యని మనసు పడెడిది. మఱియొకప్పుడు నంఘమె ప్పుకొనదుగాని యామెయే తన తోడికోడలైన తన కంతకన్న వాంఛనీయమైన దేదియు లేదని యనుకొనుచుండెడిది కాని యింతలోనె తెలి వొందిన తనకోరిక యాకాశ కుసుమ సదృశమని సిగ్గుపడెడిది.

౭

నాఁడు పూర్ణిమ.

నిర్మలమైన నీలిమాకాశములో సుధాకరుఁ డత్యంత కళాకలితుఁడై తేలిపోవుచుండెను. ఉద్యానవనములో నున్న సమస్తపుష్ప నికుంజ ములును నా వెన్నెలలో మిలమిల మెఱసిపోవు చున్నవి. ధవళములైన మల్లె, సన్నజాజి మొద లగు కుసుమములు సౌరభములను వెదజల్లుచు నా వెన్నెల కొక నూతనసౌందర్య మాపాదించు చున్నవి. ఎచ్చటజూచినను నానందమే

ఆయానంద జ్యోత్స్నామయ ప్రాంగణాంత రమున సుందరుని హృదయతంత్రి మాత్రము విషాదగీతలను మోగించుచున్నది. ప్రకృతి శోభాయమానమునకును మానవ హృదయము నకును నవినాభావము లేదు. ఒకదానిమీద నొకటి యాధారపడి యుండవు. మానవ హృ దయమును ప్రకృతి నాశ్రయించి యుండవలెనే గాని ప్రకృతి నాశ్రయించి మానవహృదయ ముండదు. హృదయ మానందాబ్ధిని నోలలాడు నపుడే ప్రకృతిలోని సౌందర్య మద్దాని నినుమ డింపఁజేయును. లేనిచో నేమియు జేయలేదు. కానిచో నా వెన్నెలరేయిని సుధామయ చం ద్రికా తరంగములలో సుందరుని హృదయతం త్రులు విషాదగీతికలనే యేల యాలపించును?

సుందరుఁ డుద్యానవనములో నాపరాళ్ళచే కల్పితమగు వేదికపై నుపవసించెను. అతని యూహాప్రపంచమున ననేక విషాదమయా లోచనములు తరంగిత మగుచున్నవి.

"లీలను వివాహ మాడకున్నచో నామెగతి యేమగును. దినదినమును నపూర్వ శోభావిరాజితయై వికాసించు లీల తన భావిసుఖమును గూర్చి యెట్టి కలలైనను గనుచుండదా!... అట్టి కలలను జెరపకుండుటెట్లు? కలలు చెదరినచో నేమగును? తెలిసికొనినచో నామె వాడినవత్తియై కృశించిపోవును. అట్లామె కృశించిపోవుట నా మనస్సు సహింపగలదా? ఆమెకు సుఖమును చేకూర్చుటకై నా జీవితమును ధారపోయుట కూడదా? ఆపాటి త్యాగమునైనను జేయవలదా? తప్పక జేసెదను. చేయగలను.

"అయిన నొనర్చిన నష్టమేమి? కులమా? ఆమె మాతృమూర్తిని బోలినది కాదా? అవును. ఇంక నడ్డేమి? ద్వితీయ వివాహమనియా? ఏమి? బిడ్డలను కనలేదు కదా? మగడన్న నేమో యెఱుంగని బాల! తన కొకప్పుడు పెండ్లియైనదన్న నేమో యెఱుంగునో యెఱుంగదో కదా? అయిన నను మానమేమి? ఒకవేళ పెండ్లియాడిన కులమునుండి బహిష్కరింపబడుదుననియా? ఆలోచింప స్వసంఘము నుండి విడువబడుటకన్న ననదయగు నొక బాలి నుద్ధరించుటయే మేలు.

"వదినతో నిదివఱకే కొంత కదిపితిని గదా! ఆమెయంతటి మొండిపట్టుకలది కాదు. కోమలమగు హృదయముకలదే. సకారణముగ నేనేమిజెప్పిన నామె యంగీకరించును. నాయభిప్రాయమున కామె వ్యతిరేకము జెప్పదు. కన్నను లీలయున్నను, నెక్కుడాదరాభిమానములు గల వదినె మా యిద్దరభావి సౌఖ్యమునకు నవరోధము గల్గించునా? అట్లెన్నటికిని గానేరదు.

"లీలనన్నను నను వివాహ మాడుటకంగీకరింపకపోదు. ఏమైనను నామె నేను చేయుచున్న సేవలను నామనస్సునుండి మరవలేవు." లీలయొక్క విషాద చాంత్రముగ్రహించిన సుందరుని యిట్లనేక విధముల భావ తరంగము లెగసి దేలిపోవుచుండెను. తత్క్షణమే పోయి వదినతో తన యభిప్రాయములను దెలుపవలయునని యనుకొనుచుండగా "సుందరం, అంతా నిద్రపోవుచున్నారు. నిద్రయే మఱచితివా యేమి?" అని వదినెగారి పిలుపు వినవచ్చెను.

సుందరుడంత వదినను పిలిచి తన మనోనిశ్చయమును వెలిబుచ్చ దలచెను. తోడనే యుపాయముగ "వదినా" యనెను. మఱల నేమో భయమందినవానివలె లేచి వెడలి తన గదిం జొచ్చెను.

నాటిరాత్రి యిట్టితని భావములు, కానాక మందలి యలలవలె నొకటి వెనుక నొకటి యుద్భవించి యందే యణగిపోసాగినవి.

౮

తెల్లని పరిశుభ్ర వసనములను దాల్చి, నిలువుటద్దములో శోభించుచు నవరించుకొని, మెడలోని పట్టెని తీసికొని ఖిలాన దండమును చేతబూని వీధిలోనికి స్నేహితులతో కాలము బుచ్చ సుందరుడు బయలుదేర సిద్ధపడి వాకిలిలోనికి వచ్చెను. కాని యంతలో నేమియూహించెనో వంటగది దగ్గరకుబోయెను. అచ్చట వదినలేదు. ఒంటరిగ లీల కూరలను దరుగుచు నుండెను. సుందరమును జూడనే లేదు. చూచినచో లేచి నిలువకపోదు. సుందరుడామెతో నెట్లు మాట్లాడ

గలేడు. కదిపిన సంభాషణ లోనికి దింపవచ్చునన్న నామె లజ్జతో ప్రత్యుత్తర మీయక పోయిన నెక్కుడు చిన్నతనముగ నుండును. ఏమైననేమి అప్రయత్నముగ "లీలా వదిన యేది?" అను ప్రశ్నము అతని నోటినుండి బయలు వెడలెను.

గోదావరి కేగినది మంచినీరు తెచ్చుటకు అని వంచిన శిరము నెత్తకయే జవాబిచ్చెను.

సుందరుని యుత్సాహము తగ్గినది. ఇంక మూరు ప్రశ్నకు తావేది.

ఎట్లామెతో బ్రసంగించును. వెంటనే బయలుదేర దలంచెను. కాని యేమి తట్టినదో "నీవు వంటచేయగలవు గాబోలును!" అనెను.

ఈ ప్రశ్న సందర్భ రహితమని యాతండు తెలిసికొనకపోలేదు.

"వదిన నేర్పినది. కాని వండనీయదు." అనెను లీల.

సుందరుడు, మాటలాడునపుడామె కోమలమగు చెక్కిళ్లు గుంటలుపడి యామె వదన సౌందర్య మినుమడించుట గాంచుచు నానందమయుడై పోవుచుండెను.

నాకింకను దెలియును. కుట్టుపని బాగుగ చేతనగును. జేబురుమాళ్లు రిబ్బనులు, బంతులు, పైట, కాలరులు అల్లెదను. అన్నట్టు బల్లమీద రుమాలు పెట్టితిని తీసికొంటివా?" అనుచు బయలుదేరి వడి వడిగ సుందరుని గదిలోనికి చనినది. అతడు కూడ గుమ్మములోనికి బోవు వరకే ఆమె రుమాళ్లును దెచ్చి "ఇది నా పుట్టిన నాడు నీకొసంగ బోవు కానుక. ఇట్టిదియే వదినకు కూడ నొసంగితిని.

సుందరుని మోమున చిరునగవంకురించినది. ముగ్ధభావమున దూగాడు లీలా ముఖసరోజముగూడ నవ్వు వెన్నెలతో నిండిపోయినది.

లీల రుమాలును తన కోమల హస్తమెత్తి యీయ సుందరుడును కంపిత హస్తముల నందుకొని యారుమాలు కరమును గలిసికొనినది. ఇరువురును నజ్ఞాతమగు నొకవిధమైన సౌఖ్యాంబుధిని దేలుచున్నట్లు గ్రహించిరి.

ప్రేమమయమై, మోహజనకములై యపూర్వ శోభామయములై విరాజిల్లు నామె నేత్రములను తన ప్రణయ వీక్షణముల నైక్యపరచుచు, సుందరుడు నిలువబడెను. అయ్యది యొక్క క్షణమాత్రమే. వదినె పాదముల సవ్వడి వినవచ్చుటచే లీల గది గడలి చనెను.

లీల తాననుకొనినంత లజ్జావతి గాదని సుందరము గ్రహించెను. ఇంతియేకాక కొంతవఱకు లీల నన్ను ప్రేమించుచున్నదనియు దెలిసికొనెను. తనతో నంత చనవుగా, నవ్వు మొగముతో నంతప్రసన్నవదనముతో మాట్లాడుటకు చింతనొందెను.

౯

జాలయి ఒకటవ తేదీ.

సుందరము తనభావి ప్రణాళికను నిశ్చయము చేసికొనెను. మదరాసులో లా కళాశాలలో నధ్యాపన మొనర్చి స్వేచ్ఛగ నెచ్చటనైన న్యాయవాదిగ కాలము గడుప నిశ్చయించెను.

మొట్టమొదట నాతడు చిన్నప్పటినుండియు కలసి మెలసి తిరిగిన యువకులగు మిత్రులందరి దగ్గరను సెలవు తీసికొనెను. పిళ్లెలింగముగారి

యొద్దకేగి వారి యాశీర్వాదములను గూడ బడసెను. వదినగూడ చీరలగలవి లేబిత్తోగూడ వచ్చి నమస్కరించుచు బహుసిగ్గు పడుచుండెను. గాని పాపపు సిగ్గు నోరదిమసది.

నేడు ఉదయమునుండియు మొదలుకొని సుందరుడు నిశ్చయించి, తనగదిలో వస్తువులన్నియు సర్దుకొనవలసిన వన్నియును సావధానముగ సర్దుకొనసాగెను.

"సుందరం అన్నము తినుచున్నది భోజనము సరిగా అన్నయు నప్పుడొకటినా చెంబూ, అద్దము, గుమ్మెడన్నం అన్నీ వేసికొంటివా! అన్నట్లు సిన్నటి ఊరు మొదలుపెట్టేయో!" అనుచు వదిన గదిలోనికి వచ్చెను

ఆ "అంతా సిద్ధమయినది" అనెను సుందరుడు.

సుందరుడు భోజనమునకు లేచెను. వడ్డన చేయుచు ఇంకా బండి రాలేదు రాలేదు. తొమ్మిది చిన్నర కావచ్చినది. మరొకసారి బండి రావని కేక వేయండి" అని వదిన భర్తను తొందర పెట్టసాగినది.

"సుందరం! దసరాకి వచ్చేటప్పటికి ఏదో ఒక సంబంధమును స్థిరపరచెదను. వెళ్ళేది చెన్నపట్టణము ఇక్కడవలె వెఱ్ఱి వెఱ్ఱి వేషములు మానివేయి. అందరివలె నిదానము లేక, స్వతంత్రించి సంభాషారమును మాత్రము చెడగొట్టక, బ్రహ్మసమాజమని ఏదో సమాజమని తిరుగుటమాని శ్రద్ధగా చదువుకో ఎప్పుడు లెక్క కిబ్బంది వచ్చినా ఉత్తరము వ్రాస్తూ ఉండు. చిన్నతనపు చేష్టలు మాని యేదో ఒక వుత్తరం వివాహ విషయంలో వ్రాసేయి. ఇంకా పెళ్ళి లేకపోవడం బాగుండేదు. ఇక్కడకే మంచి మంచి సంబంధాలు వచ్చి తిరిగిపోయినవి. నీయి [illegible] నాలోచించి [illegible] సీమంచి కోసమే గదా మొదట వేచియున్నాను" అని యన్నగారు చెప్పినారు.

సుందరుడు వారిరువురి యొద్ద భోజనము చేయుచుండెను.

భోజనానంతరము బండి రాగా సామానులు అన్నగారు దానిలో వేయించెను.

"సుందరం బయలుదేరవోయి" అని వదిన యనగానే సుందరుడు పెద్దవారికి మొక్కి మెల్లగ మెల్లగ దిగుచు బండి నెక్కెను.

సుందరుడంత వెనుదిరిగి చూడ కిటికీలో నుండి తొంగి చూచుచున్న లీల గనవచ్చినది. అంత నాతని హృదయము ద్వేగమయ్యెను. ఆమె నేత్రము లశ్రుపూరితములై నీహారబిందువులతో గూడిన పద్మ పత్రముల వలె తోచుచుండెను. బండి త్వరగా కదలి పోవుచుండెను. కాని యామె నేత్రములలో నాడు ప్రసరించిన స్మృతి [illegible] వియోగ భావ జనితాశ్రు నేత్రములు - నాతని మనసునుండి వెడల లేకపోయినవి.

౧౦

మొదటినుండియు నెక్కువ చనవిచ్చియుండుటచే నిమొదట నా హృదయమును దాచలేకుంటిని. అది నీకును తెలిసిన విషయమే. కాన ఆనందమును నా చేత భారతము [illegible] వ్రాసిన యీ యుత్తరమునకు జవాబు నాపై కినియవనియును, యెప్పటి యాదరాభిప్రాయముల గలిగి యుందువనియు నమ్ముచున్నాను. ఇదివరలో సంతటి దీర్ఘమగు నుత్తరమును వ్రాయలేదు. నా హృదయమున నుప్పొంగు యోచనా తరంగములు యుద్రేకము నాపుట కశక్తుడ నగుటచే క్షమింపుదుము.

వదినా!

మనదేశమును విడచి క్రొత్తదేశమునకు వచ్చితిని. అత్యుత్సాహోత్సాహములను, సుఖాపేక్షలను నగర పట్టణమున నెన్నెన్నో వింతలకొలువు, విశాలములై సుందరసౌధ పంక్తులతో విరాజిల్లు వీధులతోను, వివిధదేశ మానవ సమ్మేళనము తోను వెలయు నీపట్టణమున నెవ్వడైనను ఉత్సాహము [illegible] వక్క; కారణము చింత్యము.

వచ్చి రెండునెలలైనది. కాలేజీకి పోవుచుం టిని గృహోన్ముఖుడ నగుచుంటిని. కాని యుపాధ్యాయు లేమి బోధించుచున్నారో, నేనేమి నేర్చుకొనుచుంటినో యాభగవంతునికే యెఱుక.

వదినా! సాయంత్రమగునప్పటికి సముద్రపు టొడ్డునకు జేరుదును. సముద్రమునుండి వీచు చల్లని పవనములచే హృదయతాపమును హరింప జేయుచు స్వాగతమిచ్చును. ఎందఱో దంపతులో యువతీయువకులో జేరి సుఖాలాపములతో ప్రొద్దుబుచ్చి యానందహృదయులై నేత్రోత్సవకరములుగ బారులుదీర్చి విద్యుద్దీపములు వెలుంగబడిన కొలదికాలముననే గృహోన్ముఖులగుదురు. నేనో ఒంటరిగనున్న నాకు విశ్రాంతిలేదు. నేను గోరుకొను సుఖము నాకు లేదు. అయ్యది లభించు వాంఛలైనను గాన నచ్చుటలేదు.

నా కోరు విశ్రాంతియును సౌఖ్యములును, నా భావిసౌఖ్యమును ఇంతయేల సమస్తమును నీచేతులలో నున్నవి. అయ్యది నేనెఱుంగుదును. నా మనోవాంఛిత మీడేర్చు సమర్థత నీలో కలదని నాకు తెలియును.

మొన్న వ్రాసిన యుత్తరములో మాయింటి [illegible] రవాయుటలేదనినావు. దానికి నేనేమి [illegible] తెలియుచున్నది.

లీల ద్వితీయ వివాహమున కంగీకరించు నని యన్న వివాహమాడునట్లు తెలిపినదనియు వచించినందుల కెంతయు సంతోషించెదను.

పోనీ అన్నగా రనుమతింపకున్న నేమి? [illegible] నీవనుమతించితివి గదా! నాకదియే చాలును.

లీలను వివాహమాడిన సంఘమునుండి వెలివేయుదురేమో యని వ్రాసితివి. నిజమే. ఇప్పటి కెందఱట్లు పెండ్లియాడుటలేదు. కులబహిష్కారమునైనను భరింపగలనుగాని యాజన్మాంతమును నాకు తోడునీడయై, ప్రణయభాగినియై యర్ధాంగియై యుండతగిన సుదతిని విడచి తన స్వాను పరిగ్రహింప నిచ్చపడకున్నది. మొదట లీలకు నాహృదయమున స్థానమిచ్చితిని అవె గాదని యింకొకతెకు నాహృదయమున తావెట్లుయిచ్చును? ఇది శాస్త్రము లంగీకరించునా? నేను లీలను ప్రేమించితిని. లీల నన్ను ప్రేమించినది. మాయిద్దరి ప్రేమబీజమును పెకలింప బడదు. అన్యోన్య ప్రేమముగల వివాహము కన్న ఘనమైనదెద్ది? ఇతరుల నివ్విధముగ నెందఱట్లు పెండ్లియాడుటలేదు! వారలందఱకున్న గౌరవము నాకున్నది. లోకముతోపాటే నేనును.

దసరా సెలవులకు రాదలంపులేదు. మీయాజ్ఞ నుల్లంఘించి నందులకు క్షమింపుము.

నా యాలోచనములు నిర్హేతుకములనియు, అనర్హములనియు నెవరైన ననిన నొప్పుకొనజాలను, స్వభావవిరుద్ధమైనవని మాత్రము ఒప్పుకొనను గా

హృదయమున లజ్జలేక భయమున్నది యౌనటే కేల, యున్నాదునిపోల్కి యింతటి దీర్ఘమగు లేఖను వ్రాసినందులకు క్షమింపుము.

ఇట్లు,
నీ ప్రియమైన మఱది,
సుందరము

[illegible] పుత్రోత్సాహము. అతని శ్రీమతియగు నే ముఖ్యముగ నభిలషించెడిది. ఆ త్తరమును జదివినప్పటి నుండియును ఏవిధముననైనను లీలా సుందరుల వివాహముఁ జేయింప నుత్సాహపడెను. కాఁడు విశేషించి తన మనోరథముగూడ నెఱవేరును గాన మామె యేమిచేయఁగలదు! రహస్యముగ భర్త యింట లేనప్పుడు వేంకటరావు గారికి కబురుచేసి యావత్సంగతులను నివేదించెను. ఆయన మిగుల సంతోషించి వెంటనే తగు ప్రయత్నముల జేయుచుందునని మాట యిచ్చిరి.

◆ ◆ ◆ ◆

యథావిధిగ నొక శుభముహూర్తమున కుదరాసులోని బ్రహ్మమందిరమున లీలా సుందరులకు వివాహము జరిగిపోయినది సుందరుని సుందరవదనమున లీలా సంతోషతరంగ మావరించినది.

వదినెయు సంతసించి తన యాశీర్వాదములను దెలుపు కమ్మను వ్రాసినది. అందు అన్నగారుకూడ లీలా సుందరుల ప్రేమోద్వాహమున కంగీకారమును సూచించినట్లు దెలుపబడినది. ఇంక సుందరునికిఁ గావలసినదేమున్నది ?

ఆంధ్రదేశమందలి గౌరవనీయులగు ప్రముఖులు సుందరునికి వివాహ సమయమున తమ తమ యాశీర్వాదములను సంతోషముతో సానుభూతిని దెల్పు పత్రికలను వ్రాసిరి.

ముఖ్యులగు వీరేశలింగము పంతులుగారు ఇట్లు వ్రాసిరి.

సుందరా!

ఉచితజ్ఞుఁడవై జనసమూహము బలుకగు సుగుణ [illegible] మాడినందుల కెంతయు సంతోషించుచున్న. ధైర్యము, పట్టుదల గలిగి బంధుజనవెంతటి యనాదరము జూపినను వెనుదీయక సంఘము నెదిరించితివి. వివాహమునకు ప్రాణాంతము [illegible] చింతించు [illegible]. నీవంటి యువకులు మన యాంధ్రదేశమున పెక్కురుద్భవింతురు గాక! జీవదయాపరుడగు పరమేశ్వరుఁడు నిన్నును నీభార్యను నాశీర్వదించుగాక! మీకనేక శుభములు గలుగుచుండుగాక!

౧౨

క్రిస్టమసు పండుగులకు చెన్నపట్టణములో ననేక వినోదములు జరుగును. ఆ సెలవులకు గాంచుట కనేకులు వచ్చి తమ తమ నివాసముల నేర్పాటు ముందుగనే చేసికొనుచుండిరి. కాని లీలా సుందరుల కింతకన్న నెక్కుడానంద మొనగూర్పునది వదినెను జూచుటయైయున్నది. సెలవులకు తప్పక రమ్మనుమని సుశీలయు నుత్తరమును వ్రాసినది. సెలవు లిచ్చిన మొదటి దినమున తాము కొనవలసిన వింతవస్తువుల నన్నిటిని గొనిరి. మఱునాడు బయలుదేరి రాజమందిరమును జేరిరి. గృహమున కేగుటకు వారలకు కొంచెము సిగ్గుగనేయుండెను. అన్నగారి మాట పాటింపనందులకు తనకు వెనుకటి మర్యాదయుండదో యేమోయని సుందరుఁడు

శాంత వాతావరణమునందు తాని పుస్తకమునందో బడి యున్నకటోకవుగా గంభీర [illegible] చదురను పశ్చిమప్రశ్నములపైచి తోచికి కేసినామోము.
సాయంకాలమున సుందరము లీలా సుశీలలు, సుశీల వెంకటరామారావు గారితోజేరి సుఖ ప్రసంగములతో కాలము బుచ్చుచుండిరి.
అంతట సుందరము తన ట్రంకును దెచ్చి తాను దెచ్చిన వింత వస్తువులను నొక్కొక్కటే చూపుచు వదిన కందిచ్చుచుండెను.
లీలయు తన పెట్టెనుదీసి యొక చక్కని కాలికో బైండు జేయబడి గిల్టక్షరములతో ప్రకాశించు ముద్దుల మూటగట్టు పొత్తమును పైకితీసెను
అంతను సుశీల "చెల్లీ నీచేతులోనిదేమే?" అనెను.
లీల "ఇదే చిన్నపుస్తకము——"
సుందరుడంత లీల హస్తమందలి పుస్తకమును గ్రహించి "వదినా నీయొద్ద నప్పుడప్పుడు వినుచుండెడి మాతృగీతములన్నిటిని యచ్చు వేయించితిని. వనితామణియు పూర్తిగామి ప్రస్తుత మీయొక్క పుస్తకమును దీసికొనివచ్చితిని. అంగీకరింతువను నాశతో నీకే——బాగు గోరిన నీకే——యీచిన్ని పొత్తమంకిత మొసగ్చితిని." అనుచు పుటను దిరుగవైచి "చిన్న నాటినుండియు, వాత్సల్యప్రేమతో పెంచి విద్యాబుద్ధులు చెప్పించి, నాకిహపరములయందు నొక్కటే సుఖమొసగిన నదినెగారికి హృదయపూర్వకముగ, కృతజ్ఞతాసూచకముగ నా యొక్క ప్రియమైన మాతృగీతముల నంకిత మొసర్చుచున్నాను."
అని చదివి సుశీల పాదములకు ప్రణమిల్లెను.
భక్తి భావములతో వినయముట్టిపడ సుందరుడు చదువుచుండగా వదినె యానందమునకు మేరలేదు. అంతటి యమితోత్సాహమను మనస్సుననెట్లు ప్రసంగింపవలయునో తోచినదేగాదు. ఎట్టకేలకు "సుందరం! నీవంత యుత్సాహపడునపుడు నీకోర్కెకు వ్యతిరేకము దెలుపుదునా! నా హృదయమును నీకిదివరకే యెఱుగుదువు."
ఆమె వాక్యములు మాతృప్రేమ ప్రేమామృత హృదయమునుండి వెడలివచ్చినవి.
"సుందరం నీవట్టి పరిశ్రమతో నొనరించినందులకు మేమేగాక యాంధ్రలోకమంతయు సంతోషించునుసుమా!" అనిరి వెంకటరావుగారు.
అనంతరము సుందరము మాతృగీతముల నానాదెక్కడయుత్సాహముతో జదివెను.

మేలుకొలుపు

శివ వరిభాకరులు

గీ॥ ప్రబల పాశ్చాత్య మోహ వి ♦ భ్రమమునందుఁ
గలతనిద్రను బడిపోవఁ ♦ గతమదేల?
భారతీయు న కయ్యది ♦ పౌరుషంబె?
జ్ఞానభానుని తేజః ప్ర ♦ సారగరిమఁ
గాంచి పగులెల్లరును మేలు ♦ కాంచియుండ
నింకనైనను మేల్కొన ♦ వేల చెపుమ!

అదిగో! యాలించుచుంటివా ♦ యాకసమున
దివ్యవాక్కులు వినవచ్చు ♦ తెలిసిగల్గి
వాని చెవియొగ్గి వినుము న ♦ త్వము లభించు
"దశరథాత్మజు రూప సం ♦ దర్శనమునఁ
బరమ పావనమైన యా ♦ భారతాంబ
కృష్ణభగవాను మధుర సం ♦ గీతరవము
గోరి, యారంగ నాఁడొప్ప ♦ గూర్చి జనని
వ్యాసమౌనీంద్రు దివ్య కా ♦ వ్యామృతంబు
దనివి దీరంగ గ్రోలిన ♦ ధన్యమాత
విమల దేశాభిమాన ధై ♦ ర్యములఁ జూపి
యున్న పృథ్వీరాయ దుల ♦ గన్నతల్లి
తన సుపుత్రుల దివ్య శ ♦ క్తిని దలంచి
మురిసినది కాని యిప్పుడు ♦ కొంతకలిగె
జ్ఞాన మడుగంటె వర్ణసం ♦ కరము మీఱె
బాహువిక్రమ మడగె సం ♦ పదలు తొలఁగె,
ధర్మము నశించె, దుష్ప్రవ ♦ ర్తనము ప్రబలె
అతుల దాస్యంబు సంప్రా ♦ ప్త మయ్యె తుదకు
నామె భారముతీర్పు బా ♦ ధ్యత త్వదీయ
హస్తమున జిక్కుకొనియుండె ♦ నార్యపుత్ర!
లెమ్ము కర్తవ్యమును జూడు ♦ లెమ్మటంచుఁ"
బక్షితతి మేలుకొల్పులు ♦ బాడుచుండె
నదిగో! భారతమాత ప్ర ♦ ఖ్యాతి దిశలఁ
జాటుచున్నాఁడు కాబోలు ♦ సాగరుండు
తీరములనుండి "హూంకార" ను ♦ పేరుపెట్టి
యెదియొ సద్బోధనము చేయ ♦ నెంచి నిన్ను
పిలుచుచున్నట్టులుండె ప ♦ విత్రనదులు
జయపతాకలఁ గొంచు ను ♦ త్సాహులగుచు
నాయకులుగూడ వచ్చుచు ♦ న్నార లదిగో!
కాలయాపన మొనరింపఁ ♦ గా నిఁకేల?
లెమ్ము! నీలోకనుమింక వే ♦ గమ్మరమ్ము
భారతీయుఁడ ♦ కార్య నిర్వహణమునకు



తపఃఫలము.

(కుమార సంభవమునుండి)

శ్రీమతి రాజేశ్వరి,

ఆంధ్ర గీర్వాణ సాహిత్య సమ్మేళనము

శివుఁడు (వటువేషమున)

కులభవముగ సమిత్కుశములు చొప్పడుఁగద?
స్నానకర్మకుఁ దగినవే జలములుకద?
శక్తి కనుగుణమ్ముగాఁ దపము సల్పుదువుగ,
ఆద్య ధర్మసాధనము దేహంబు కాద?

చిరవిముక్త లాక్షారాగ సురుచిర భవ
దధర నిభమగు నీ చివురాకు, తరుణి!
తావక జలాభిషేచనోత్పన్నలతిక
నున్న చివురాకు, వర్ధిల్లుచున్నది కద?

చపల దృష్టుల భవదక్షి సామ్యమభిన
యించునవివోలె ప్రణయంబునెంచి నీదు
హస్తములలోని దర్భల నపహరించు
వేళ్లఁగని నీ యెడంద క్షోభిల్లదు కద?

యువతి! నీ తండ్రి, సప్తర్షు లొసఁగు విరులఁ
జల్లఁగా సప్త దివినుండి జాఱు గాంగ
జలములేనియు, నీ పూత చరితములటు
పావితునొనర్ప లేవు సాన్వయునిగాఁగ.

హైమవతీ! నన్నుఁగడు సత్కరించినావు
కనుకఁ బరువఁగ నన్నెంచఁ జనదు; మనదు
చెలిమి కతమున నిన్నుఁ బ్రశ్నింతు నొండు
నీతపంబు గుఱించి; మన్నింతు వొక్కొ?

జననమా, యాది ధాతృవంశంబునందు;
తనువ, త్రైలోక్య దివ్య సౌందర్య రాశి;
సంపదా, సిద్ధమె; వయసా జవ్వనంబు;
ఇంతకన్నఁ దపఃఫలం బేమి చెపుమ?

ప్రియు లొసర్చిన దుస్సహాప్రియము వలన
ధీర లీరీతిఁ గాఁచువారు గాక;
ఆత్మనూహింప నీకుండు నట్టి యప్రి
యము కనంబడుట యసంభవముగఁ దోఁచు.

సగల విడనాడి యీ యౌవనమునఁ దాల్పఁ
బాడియౌనె వార్ధకశోభి వల్కలముల?
సాంధ్య విస్ఫుట చంద్ర నక్షత్రములకుఁ
గాక యరుణున కొప్పారఁ గలదె రజని?

దేవతా భూములు భవత్పితృ స్థలములు
గాన శ్రమ నిష్ఫలంబు స్వర్గమున కేని;
వరుని కోఱకేని యింకఁ దపంబు వలదు;
వెదకఁబడుఁగాని రత్నంబు వెదకు నొక్కొ?

మగువ! నీవేడి నిట్టూర్పు పొగలచేత
వరుని కోఱకె తపంబని స్పష్టమయ్యెఁ;
గాని ప్రార్థయితవ్యుండె కానబడఁడు;
అట్టిచో దుర్లభుఁడౌనె ప్రార్థితుండు?

కొమ్మ! చిరముగఁ గర్ణోత్పలమ్ము లేని
నీదు చెక్కిట జడలుగా వ్రేలుచున్న
వరికొన పసిండి వన్నియ కురులఁగాంచు
వాఁడుఁ కఠినుం డెవండు, నీవలపుకాఁడు.

మధురదృష్టులఁ, గుటిల పక్ష్మములఁ గలుగు
నీదు నయనమ్ములకుఁ దన నెమ్మొగమ్ముఁ
జూపని భవత్ప్రియుండదయో సుందరాంగి!
నైజ సౌభాగ్యమదమున నష్టపోవు.

గౌరి! యెంతకాలంబిట్లు కష్టపడెదు?
అన్నదీయమ పూర్వజన్మోపార్జితమగు
తపములోని ఫలము నీకు దొరకినంత
వరుని బిడియము వీడి వేడుకోవె.

పార్వతి సఖి

శివభక్తోత్తమ! నా చెలి యీ వధూటి
యెడదలోని భావము తెలియంగ సిగ్గు
నభినయించుచున్నది నయనాంచలములఁ;
గుతుకమగు నేని వినుము నా పలుకు తొలగ.

బాలచంద్రావతంసుని వలచి నాటి
నుండి హృదయంబున వలపు నుండి పోవ
శీతలతుషార సంఘాత శిలలయందు
నేని సుఖమొందకున్నది యీ లతాంగి.

ఈమె శివకథ పాడినయెడ, పదాష్ప
గళముచుండి ఆ త్రిలోకాధిపు కథలు విని
కంటఁదడి పెట్టుచుండునా కారణమును
గానసఖులు కిన్నరరాజు కన్యకలట!

లేనిదుర లేక వేకువ యైన యంత
క్షణము కనుమూసి ఈ యమ సెలకంత యుచేటి
లేఁగుచున్నాఁడవనుచు నేమేమొ పలికి
మేలుకొను నంతలోననే యీ లతాంగి.

తాన చిత్రించి కరమునఁ దాల్చినట్టి
హరుని చిత్రంబుఁ గాంచి "నీవఖిలయామి
వయ్యు భవదనురక్త నన్నకట! యెఱుఁగ
వైతివే" యనుచునీమె వాగ్గ్రములఁ బలుకు.

బాలచంద్రావతంసునిఁ బడయు కొఱకు
నేయుపాయాంతరము లేమి నీలకాంగి

జనక సముపార్జితమౌ తపోవనము నిట్లు
లాక్రమించినది తపమ్ము నాచరింప

తపమునకు పట్టుపట్టి, చలి తాన పొంది
నట్టి తరువుల్లె, సఫలంబు లయ్యెఁగాని
యీశ్వరుని గూర్చిచిన యీమె యుగ్రతపమ్ము
మొంకరోన్ముఖ మేనియు నగుటలేదు.

ప్రాణముకేని యొంటిపు వరిసాలమ్ము
నిందుబోడట్లు యొవ్వఁడనుగ్రహించు మకొక డ
పార్థితుండయ్యు దుర్లభుండైన నాతఁ
డీశుఁ డిఖ్యాతాంగి సేవించు నేక్తు మేము.

శివుఁడు (వటురూపమున)

ఏమి యీరీతిగా వచియింపుచున్న
దేల పింగళ నాళీకలోచనయిపుడు?
సత్యమా, యపహాసమా, సంగ నాకుఁ
దెలుపఁగాదె యో పార్వతీ లతాంగి!

పార్వతి (తపోవేషమున)

(సంజనితమైన గాఢలజ్జాభరమ్ము
కొంత సడలించి చిత్త విభ్రాంతితోడ)
ఈమె నీతో వచించిన దెల్ల నిజము,
ఆ మహాదేవు వలచితినో మహాత్మ!

శివుఁడు (వటురూపమున)

పార్వతీ వియాపాక్షునా వలచినావు?
అతఁడు సంతతా మంగళాభ్యాసరతుఁడు;
అహివలయ యుక్తశుంభు హస్తావలంబ
మొప్పునె వివాహ సూత్ర సంయుక్త కరమున్?

ఇదె స్వయముగ యోచింపుమా వధూటి!
రాజ హంసాంకితంబై పరగు వధూదు
కౌశేయమును, రక్త బిందువుల్ గురియుచుండు గ
జాజినమ్ము, నన్యోన్య యోగార్హములొక్కొ?

అంగనా! సులభమ్ము హారా లింగనంబు
[illegible] చందన [illegible] లంకారమైన నీదు
స్తనయుగమ్మున భస్మ రజమ్ము నెట్లు,
నంటకన్నన యుక్తమే మైనఁ గలదె?

శూలి సంగతిఁ గోరుట శోచనీయము
[illegible] వధూటి!
కాంతిమతియైన యా చంద్రకళకు నాఁడు,
లోకనేత్రకౌముదివైన నీకు నేఁడు.

కన్య లక్షణములచేతఁ బూతవైన
గౌరి! నీ వేడ? నాయమంగళకరుండు
శంకరుండేడ? బాగుగా నిక్కమైన
మదిని దలపోసి నీ కోర్కె మానుకొనుము.

పార్వతి (తపో వేషమున)

హరుని పరమార్థ రూపంబు నరయలేక
నుడువుచున్నాఁడ వీవిట్లు మందమతివి గాన;
భూరి సౌమ్యుఁడందు భీకరాకారుఁడయ్యు,
శ్రీనిధానుం డతండు దరిద్రుఁడయ్యు.

ఆపదలఁ బాయుటకొ సంపదాప్తికొఱకొ
జనుఁడు మంగళ వస్తువుల్ సంగ్రహించు;
ఇంత నాశోపహత చిత్తవృత్తులైన
శుభములేల శూలికిఁ గామ శూన్యుఁడగుట?

ఆ జగన్మూర్తి తనువు గజాజినమ్ము
[illegible] జమ్ము నేనిఁ గట్టు
నగల నేని ఫణులనేని తగుఁ; గపాల
మేని శశిరేఖ నేని వహించునోయి.

[illegible] నతిమితాని
[illegible] తరంగ [illegible] యుండ
లగ్న [illegible] శృంగార లీలానియుక్తి;
నింక నాకు నీతో వాదమేటికోయి!

సఖియా! యితఁడేమొ మాటాడఁ జనెడు భంగి
పెదవిఁ గదలించు; వలదు వలదని చెప్పుము!
అకట! నేనేల యీ స్థలమందు నిలువ?
నవ్వలికి నీ క్షణంబున నరుగుదాన.

శివుఁడు (నిజ రూపమున)

(స్తనయుగ పరిస్రస్త వస్త్రమై చనుచునున్న
జవ్వని కరంబుఁ బట్టి, దేవప్పుతోడ)
ఓ యువనతాంగి! నీ తపశ్శ్రీ యిదెల్లఁ
బండినది నేఁడు నీకు దాసుండనైతి.

ఆశాభంగము.

తెన్నేరు కృష్ణమూర్తిగారు.

నిన్ను గన కోర్కెతోడ నెన్నెన్నొ మూళ్లు
గాచుకొనియుంటి నీదు మార్గమున కెదురు
యీవు మాత్రము నాకు గాన్పింపకుండ
తళుకు తళుకున మెఱసి చిత్రింబుగాను
కనుల మిఱుమిట్లుగొలిపి తన్నుకొనిపోతె
కంటి రెప్పలు కన్మోడు కాలమందు
పారిపోతివి; నా గ్రహచారమేమొ?
మఱలి వత్తువటంచు నమ్మకము తోడ
ఆశలఁ బెంచ; నిష్ఫలమై చెలంగె
యీవు నాకొక్కసారి చిక్కితివ యేని
నాల్గుమాటల మొగమున నడిగివైతు.

ఆదాయపుపన్ను

ఒకనాడొక పెద్దమనిషి గుంటూరుకు వెళ్లి అక్కడ ఒక భోగపుమేళ నాయకురాలిని [illegible]

ప్ర:— వివాహం అయినరోజుకు యేమితీసుకుంటారు?

మే.నా:— నాలుగువందలు.

ప్ర:— మంచిమేళమేనా?

మే.నా:— అందుకు సందేహము లేదు. [illegible]

ప్ర:— నేను తీసుకువెళ్ళుటకు రాలేదు. నేను Income tax officer ను మీరు ఆదాయపుపన్ను కట్టుటానికోసం యీ ప్రశ్నలు అడిగాను.

ప్రపంచబిడ్డ.

జిడ్డు కృష్ణమూర్తిగారు ప్రపంచగురువు World teacher గను రుక్మిణీ అరండేలుగారు ప్రపంచమాతగను World mother కనిపెట్టిన బెసెంటమ్మగారు ప్రపంచశిశువును కూడ కనిపెట్టినదని డూపుల్ పత్రిక వ్రాయుచున్నది.

రవి అస్తమించుట.

[illegible]:— బ్రిటిష్ సామ్రాజ్యములో రవి అస్తమించదు ఎందువలన?

[illegible]:— బ్రిటిష్ సామ్రాజ్యము అంతా తూర్పున వుంది. సూర్యుడు అస్తమించేది పడమట.

కొట్టుట

తండ్రి తన కొడుకును కొట్టుచుండెను. స్నేహితుడొకడువచ్చి యేలకొట్టుచుంటివని ప్రశ్నించెను.

తండ్రి:— మాకుర్రవాడు పరీక్ష తప్పినాడని రేపు ప్రకటిస్తారు. రేపు నేను ఊళ్లో వుండను గనుక యీరోజునే కొట్టుచున్నాను.

అవివేకి.

[illegible]:— (కోపంతో) ఎటువంటి అవివేకైనా యిట్టే గ్రహిస్తాడు.

[illegible]:— గనుకనే కాబోలు మిమ్ము గ్రహించాడు.

కథ

అన్న:— ఒకే ఒక ఒకకథ చెప్తాను విను అనగా అనగా [illegible] కుంకా [illegible] ఒకనాడు [illegible] వచ్చి పట్టుకుపోయింది. రేపు ఆ సంగతి అంతే.

కుర్ర:— నేనొకకథ చెప్తాను విను అనగా అనగా ఒక పిల్లి వుండేది. అప్పుడే మొరగటం ప్రారంభించింది—

ఉద్యోగం.

ఉద్యోగార్థి:— [illegible]

ధరఖాస్తుదారు:— పనిలేకపోతే ఏమిలెండి, నాకు జీతం చాలినంతయిస్తే చాలు.

అజ్ఞానం.

"నేను [illegible] పెళ్ళి [illegible]?"

"చిత్తం"

"అయితే ఏమన్నావు."

"[illegible] బాలు."

క్లబ్బు

క్లబ్బు మెంబరు:— [illegible]

కార్యదర్శి:— మా ఆవిడ.

ఆరోగ్యం.

"బుగ్గలు ఎర్రగా వుంటే దేహారోగ్యం బాగావున్నట్టు కాదా?"

"అవును."

"మొన్న ఒకరిని చూచాను. ఒక బుగ్గ యెర్రగా వుంది మరిఒక బుగ్గ రంగుతగ్గింది"

కాలిజోడు.

తండ్రి:— చిన్న అబ్బాయిని ఎందుకుకొట్టావు.

కుమా:— కుక్క తోకకి చెప్పులజోడు కట్టాడు.

తండ్రి:— పోనీలే కుక్క మనది కాదుగా.

కుమా:— కాకపోతే యేం, జోడుమనది.

పెండ్లి.

భార్య:— అప్పుడు మీరు నన్ను పెళ్ళి చేసుకోకపోయి వుంటే ఏం చేసేవారండీ?

భర్త:— నాకు జ్ఞాపకం వున్నంతవరకూ తెలివిగానే మాట్లాడాను.

కోడళ్లు.

"ఇప్పటి కోడళ్ళు యిదివరకటి మల్లే లేరు సుమా."

"కొట్లాడుకునేవారు ఇదివరకు, చిన్నపిల్లలాగా."

మొత్తానికి సరిపోయినది.

శత్రు:— ఇవ్వాళ మొట్టమొదటి సారిగా పండితుడిని చూస్తున్నాను. దీనివల్ల నేను నేర్చుకోవలసిందేమిటి.

ప్రేక్షకుడు:— మనుష్యులైనా హీనంగా చూడకూడదు. మీరు పండుల్ని పళ్ళని అట్లా చూడరాదు.

పొగడ్త.

"అభిమానం ఉంటే పొగడుతాడయ్యా?"

"నీవు భాగ్యవంతుడవన్నాడా?"

"లేదు. నీవు భాగ్యవంతుడవన్నాడు."

వాగ్దానము.

భార్య:— మీ వాగ్దానం మీరు భంగపుచ్చారు.

భర్త:— (అజాగ్రత్తతో) అయితే మళ్లీ యింకో వాగ్దానం చేస్తాను.

గొడుగు.

"నేనిచ్చిన గొడుగు తిరిగి నాకిచ్చివేయలేదు."

"వారం రోజులక్రితం ఇచ్చావు. అప్పట్నించి వర్షములు కురుస్తున్నాయి."

చనిపోవుట.

ఒక రాజకీయవేత్త:— ప్రపంచంలో ఒక్క పొగడ్తను సంపాదించుటకేమి చేయును.

ఒకరు:— చనిపోండి.

మోసం.

"నీవు మోసం చేశావు."

"లేదు. డైమను ఆట నావద్ద ఆట ప్రారంభం కావటానికి ముందే వుంది."

చవుక.

డ్రైవరు:— కారులు చవుక అయ్యేటట్లున్నవా?

ప్రయాణికుడు:— అదేమోకాని యీ కారు మాత్రం చవుకే.

నంకెళ్ళు.

ఒక చేతులకు:— నీవు చేయిపెట్టిన చేతులలో పిడుగులు?

రెండవ ఖైదీ:— సంకెళ్ళు.

అత్తగారు.

పోలీసు:— అక్కడ తెలియకుండా దొంగని మీ అత్తగారు కనుక్కున్నారు.

కోడలు:— ఆమె ఏమి చెప్పింది?

పోలీసు:— ఏమీ చెప్పలేదు.

కోడలు:— అయితే అతనే మా అత్తగారు.

స్కూలు మాష్టరు.

"మీ అన్న బి. ఏ. బి. ఎల్. ఎల్. టి. ఆయన యిప్పుడు బాగుందా?"

"ఆ. స్కూలు మాష్టరుగ ప్రవేశించాడు."

మరుపు.

"మరుపు రోగానికి మందిస్తారేమోనని డాక్టరువద్దకు వెళ్ళాను."

"ఏమన్నాడు?"

"ముందు డబ్బిమ్మన్నాడు."

నిద్ర.

"ఏం సుఖం వేళ్ళాడేశావు."

"ఎనిమిది గంటలు స్వప్నం లేదు."

"కారణం?"

"నిద్రపోయాను."

శిక్ష.

"నీ కొడుకు నీ చుట్టలలో ఒకటి కాలుస్తుంటే చూచి ఏమి శిక్షవిధించావు."

"ఇంకొకటి కాల్చమని యిచ్చాను."

బహుమతి.

"మా ఆవిడ పుట్టిన రోజు రేపు. ఏదైనా బహుమతి యియ్యాలనుకుంటాను."

"ఈ బొమ్మ యియ్యి."

"ఏమిటది?"

"రాబోయే తుఫాను."

కోపం.

కొంతమందికి కోపం వస్తే వాళ్ళంతా చెమట్లు పోస్తాయి.

కొంతమందికి ముఖం కందగడ్డలా ఔతుంది.

మరికొంతమందికి వొళ్ళు వేడెక్కి కళ్ళు చింతనిప్పులు లాగు యెఱ్ఱగా వౌతాయి.

కొంతమంది ముఖాల్లో యేమి మార్పుండదు గాని వొళ్ళు మాత్రం గజ గజ లాడుతుంది.

ఇంకొక రకంవాళ్లకి కోపం వస్తే పైకేమి కనపడదు కాపలి లోపల స్వయంపాకం.

అనేక రకాలు అనేక తరహాలు.

... ...

అవయవాలనుబట్టి వీడు కోపిష్టి, వీడు దుర్మార్గుడు వీడు పాపి అని చెప్పవచ్చని పెద్దవాళ్ళు చెపుతారు. ముక్కు పొడుగుగా వుండి చివర కొంచెం వుండి వుండ నట్లుగా వొంపువుంటే ఒకమోస్తరైన కోపంగలవాళ్ళలో లెక్క వెయ్యవచ్చు అని అన్నారు.

చివర వంపుముక్కూ, లోతుకళ్ళూ వున్నవారు దుర్మార్గుడనీ క్రూరుడనీ నిర్ణయించారు.

కోపంరాగానే - భగభగ మండిపోతూ బడబడ వాగే వాళ్ళకోపం యెలాగైతే వస్తుందో అలాగే పోతుందని అన్నారు. అంతేగాక వీళ్ళగుండెలు చాలా జాలిగుండె లనికూడా చెప్పబడివుంది.

ఎవరికోపం యెలావున్నా కోపాన్నంతా కడుపులో పెట్టుకుని పైకి చిరునవ్వులు నవ్వుతూ బూటకంగా యేమీ చెయ్యలేనివాడినిమాత్రం యెప్పుడూనమ్మకూడదు. వాడు సమయంలోకి వచ్చి యేమీ చెయ్యలేకపోవడమే కాక వొక్క మాటన్నా అనలేడు. ఈతరహా మనిషి యింక కోపాన్ని గుండెలో పెట్టుకొని చెయ్యగలది ఒక్కటే. ఇక్కడ మాట అక్కడ, అక్కడ మాట యిక్కడా చెప్పడముతోనే సరిపోతుంది.

... ...

ఈరకంవారు చెప్పేదానివల్ల కలిగే నష్టం యేమి వుండదుగాని అనవసరమైన అనుమానాలకు మాత్రం కారణమౌతుంది. (సమదర్శిని)

తెలివి.

ప్రపంచంలో తెలివిగలవాళ్ళు తెలివిలేనివాళ్ళుకూడా వున్నారు. తెలివిగలవాళ్ళను తెలివిగలవాళ్లు మెచ్చుకుంటారు. కాని తెలివిలేనివాళ్ళని తెలివిలేనివాళ్లు మెచ్చుకోరు. అందుచేత తెలివిలేనివాళ్లలో ఆడంబరజీవితాన్ని కోరేవాళ్లు వుండనేవుండరని చెప్పవచ్చును.

... ...

కాని తెలివిలేనివారి తెలివితక్కువలోనే అమాయకత్వమూ అనందమూ వున్నాయని నొప్పుకోవాలి. అటువంటివాడు కోరని యేదిచ్చినా బుజ్జగించడానికి నవ్వడానికి చాలా బాగా వుంటుంది. (సమదర్శిని)

గాడిదె.

ఒకడు దారిని ప్రక్కనికూచోని అదే యేడుస్తున్నాడట. దారి పోతున్నవారిలో ఒకడు దగ్గరకువెళ్ళి యెందుకు యేడుస్తున్నావని అడిగాడు.

"నాగాడిద పోయింది" అని అతను అన్నాడు.

"ఐతే"

"నేనేగాని ఆగాడిదమీద యెక్కివుంటే నేనుకూడా పోయేవాణ్ణేకదా అని తలచుకుంటే నాకు దుఃఖంవస్తుంది" అని యేడుస్తున్నవాడు యేడుస్తూ బదులు చెప్పాడు.

ఈ యేడుస్తున్నవాడి మాటలువిని నవ్వనివాళ్ళు వుండరని నా నమ్మకం. (సమదర్శిని)

తప్పు.

"ఏమి గల్లంతులేకుండా పురుషుడు చేయగల్గే పని యేమైన కలదా?"

"ఆ. తప్పు."

తలకాయ నొప్పి.

ఉపా:— నిన్న నీవెందుకు పాఠశాలకు రాలేదు?

విద్యా:— తలకాయ నొప్పిగ నుండుటవలన.

ఉపా:— తలకాయ నొప్పి యెందుకు వచ్చినది?

విద్యా:— రోజు స్కూలుకు వచ్చుటవలన.

స్వర్గము.

"ఎటువంటి పిల్లలు స్వర్గానికి పోతారు?"

"చచ్చిన పిల్లలు"

భయము.

స్కాట్లండు దేశస్థుడొకడు యుద్ధసమయములో అమెరికాఖండలి న్యూయార్కు నగరమునందుండగా నొక స్నేహితుడు,

"స్కాట్లండుకు నీ భార్యబిడ్డలను చూచుటకెందుకు పోవు" అని ప్రశ్నించెను.

"నీటిలో సబ్‌మెరీనులతో యుద్ధముజరిగే రోజులలో ప్రాణంఅంటే తీపికాదా యెలా వెడతాను? కనుక నా భార్యబిడ్డలనే యిక్కడకే రమ్మనమన్నాను" అని జవాబిచ్చెను.

రిఫారము.

ఒకవ్యక్తి:— మనకు కావలసినది రిఫారం. భూమి రిఫారం, యింటి రిఫారం, ఎడ్యుకేషనల్ రిఫారం.

కవి:— క్లోరోఫారంకూడాను.

జనన మరణములు.

ఒక పెద్దమనిషి బ్రతికి వుండగానే చనిపోయినట్లు ప్రకటింపబడుటచేత సంపాదకునివద్దకు వెళ్ళి "మీరు వ్రాసినదాని నుపసంహరించుకోవాలి" అని అడిగెను, "ఉపసంహరించుకోవడం మా ఆచారం కాదు. కాని న్యాయం జరగటం ఆవశ్యకం గనుక రేపు పత్రికలో మీరు జన్మించినట్లు ప్రకటిస్తాం."

సామెత.

ఒకడు:- జ్ఞానులు సామెతలను సృష్టిస్తారు. వెధవలు వాటిని వుపయోగిస్తూ వుంటారు.

రెండవ:- ఈ సామెత వుదహరించేవా డెటువంటివాడు.

ఒక కథ (నత్తివాడు)

ఒక యోడలో నౌక నత్తిసేవకు డుండెను. ఒక నాడు ఓడ సముద్రముమీద పోవుచుండగా నీ నత్తిసేవకుడు యజమానివద్దకు వెళ్ళి "అ-అ-అ-అ-అ-అ-అ-"

యజ:- ఛీ వెధవా ఆనత్తి తగ్గాక వచ్చి మాట్లాడు.

అరగంటపిమ్మట మరలవచ్చి "అ...అయ్యా, మీ... తో... లో...ప్రయా...ణి...కుడు...సముద్రం...లో... పడి...పో...యా...డు..." అనెను.

ప్రేమసూచకం.

ఇంజనీరుగారు:- (పెద్ద గుమాస్తాతో) యీ మామిడి పండ్లెక్కడివోయి చాల బాగున్నట్టుగా వున్నాయి.

పె. గు:- చిత్తం. మాఅన్న పంపాడండి. ఈకాలంలో మంచివిదొరికేవి యివేనండి. చాల బాగుంటాయి.

ఇంజ:- ఆబుట్టలో నేమిటి?

పె. గు:- చిత్తం. కనకపండ్లండి తమరు తింటే చాల మెచ్చుకుంటారండి.

ఇంజ:- అయితే నాకెవరైనా బహుమతులు పంపించటం నాకిష్టములేదని నీకు తెలుసునుగద!

పె. గు; చిత్తం ఇవి బహుమతులు కావండి. కేవలం ప్రేమసూచకమైనవండి.

ఇంజ:- నేనెంత Strict గా వుంటానో మీకందరికి తెలుసు. మీరంతా ప్రేమసూచకంగా పంపించారు గనుక వుంచుకుంటున్నాను. కాని అమ్మగారినికూడా అడగండి యేమిచెబుతుందో. నాకిటువంటివి గిట్టవు.

స్త్రీలే మరణకారకులు.

ఒక పత్రికలో నిట్లుప్రచురింపబడ్డది. "ఒక రౌతుమారుడు గుర్రపు పందెములలో గుర్రమునెక్కగా ఒక స్త్రీ సంతోషముకొలది అరచి చప్పట్లు కొట్టేటప్పటికి గుర్రము బెదరి యెగిరి రౌతుమారుణ్ణి పడవేయడంవల్ల మరణము సంభవించింది"

ఊహ.

"ఆడవాళ్ళకి యేమి ఊహలేదమ్మా"

"యేం?"

"ఏదైన ఒకవస్తువుని తెచ్చేసరికి భర్త యెందుకు చూరచూరలాడుతాడో ఆడవాళ్ళెవరు వూహించలేకున్నారు"

వైద్యం.

"ఏమోయి యివ్వాళ చాల సంతోషంగా వున్నావు."

"దంతవైద్యునివద్దకు వెళ్లివచ్చాను."

"అందువలన బాధేగాని సౌఖ్యంలేదే!"

"అవును. వెళితే ఆయన యింట్లోలేడు."

చికిత్స.

డాక్టరు:- యీమందు పట్టుకువెళ్లు. కుదరకపోతే మళ్ళీ రా. కుదిర్చే మందిస్తాను.

రోగి:- ఆకుదిర్చే మందేదో యిపుడే యిప్పించండి బాబు కష్టమెందు కేడిపిస్తారు.

టపాల ఆఫీసు.

"టపాల ఆఫీసువలన పొత్తిగా ప్రయోజనంలేదు"

"ఎందుచేత?"

"నాలుగువందలమందికి బిల్లులు పంపించి వెంటనే డబ్బు పంపించమంటే యెవరు బిల్లులు ముట్టలేదని చెప్పేవారే!"

గుర్రపు జీను.

గుఱ్ఱపువాడు:- అయ్యాగారు, జీను తప్పువేశారండి గుర్రముమీద.

యజమాని:- ఛీ వెధవ, నేనేవైపు వెళుతానో చెప్పకముందే తప్పువేశానంటావు.

మానవష్టం.

ఒకరు:- (దెబ్బలుతిన్న కుంటివానితో) నీకు మానవష్టం క్రింద అయిదువేలు యిప్పించారుగాదా. నీకిప్పుడెలా వుంది?

కుంటివాడు:- యెలా వుండంటావేమిటి? సంతోషంలో చంక క్రిందకర్రలు జారిపోతేను.

సీతాస్వయంవరము.

మాడపాటి వెంకటసుబ్బారావుగారు.

ఉర్వీదేవు లపూర్వ మోదమున నిర్వ్యక్తంబుగాఁ జేయు నా
శీర్వాదంబు సుమంగళీజన మణీ శృంగార మాంగళ్య గాం
ధర్వధ్వానము తూర్యఘోషము జయోత్సాహప్రసన్న సౌఖ్యమ్ముతోఁ
సర్వాశాగతిఁ బర్వె జారిత ధనుర్నాద ప్రతిధ్వానమై.

మ॥ జనకక్ష్మాపతి కన్య నచ్చలన యాజ్ఞాపింపఁ, ఋత్విగ్గణా
జన మంతఃపురి కేఁగి భూమిజను విజ్ఞాపించి తోడ్తేరఁగా,
ఘన సంఘాతమునుండి వెల్వడు తటిత్కాంతిన్ విడంబింపుచున్
ఘన సౌధాగ్రమునుండి తా వెడలె శృంగారంబు తోరంబుగన్.

మ॥ శరజజ్ఞానన వెన్కనుండఁ గనుఁగు లజ్జాకాంతు రాళీ మణీ
కరకంజాతము లూఁతగాఁగొని తనూ గంధవ్రజాజాలమున్
పరివేష్టింప సభాస్థలాభినవలీలాభూషయై రాఘవే
శ్వరు కంఠంబున వైచె రాగ సుమనఃప్రాగర్భమున్ హారమున్.

ఉ॥ కౌతుక వామనేత్రి యుదిరించి వినోదవిలోకనాగత
క్ష్మాతల నేతలన్ వలచి సమ్మతి వారి వరించె; నంత ల
జ్జాతగుణీలలామయు వెనన్ వరియించె మహా సభా జన
వ్రాత గత స్వయంవర పరాజిత రాజకుమారవారమున్.

ఉ॥ అంతకు మున్ను రాముఁడు దనంతవరించిన కీర్తి కాంత త
న్నింతయు లెక్కసేయక కతఁడెవ్వతెనో వరియించెనంచు దు
ర్దాంత మనోవ్యథన్ దిశలఁ దల్లడమందె వియోగపాండువై
పొంతల జూచుచున్ సవతిపోరు సహింతురె యెందు సుందరుల్.



అర్ధరూపాయ దొంగ.

కొణకంచి చక్రధరరావుగారు.

లక్ష్మడు రామేశ్వరరావు ఇంజనీయరుగారి కడ నున్న సేవకుడు. పదిరూపాయలు జీతము- ముసలితండ్రి తన భార్య ఒక కూతురు. ఇరువురు కొడుకులు స్వగ్రామములో నున్నారు. వీరందరి రక్షణభారము లక్ష్మని భుజముల మీదనే యాధారపడి యున్నది. లక్ష్మనకు వ్యర్థవ్యయముల నేమియును గానిపని లేదు. మిగిలెడి జీతము సందొక దమ్మిడినేని యుంచుకొనక ప్రతినెలలో నింటికంపుచున్నను దాని వలన వారల జీవితము చక్కగ జరుగుటలేదు. ఇంకేవిధముననైన వీలుజేసి కొంచెము డబ్బు పంపుమను రోదన పారావారపు టుత్తరము లెప్పుడును ఇంటికడనుండి తప్పక వచ్చుచుండెడివి. తనపై నాధారపడియున్న వారల నెట్లు బ్రతికించెదనో యను విచారమే, యను నిమిషమును లక్ష్మని హృదయమును వేధించుచుండెను. అతడెన్నిమారులో తన జీవితము నభివృద్ధి గావింపుడని యజమానుని వేడుకొనెను గాని ఫలిత మనుకూలముగ పరిణమించలేదు. “ నేనింతకంటె నెక్కుడుగ నీకీయజాలను నీకిష్టమైన నుండుము లేకున్న వెళ్ళిపొమ్ము. ఎవరైన నీకెక్కుడు జీతము నిచ్చుటకు సిద్ధముగనున్నచో వెళ్ళి యచ్చటి యుద్యోగమును చేసికొనుము. నేను నిన్ను నాకడనే యుండుమని నిర్బంధింపను.”

ఇదియే యింజనీరుగా రెప్పుడును నొసగెడి ప్రత్యుత్తరము. లక్ష్మడు అనాగరికుడైనను నిష్కపటి, వానికి మన యాధునిక వాయువులు సోకియుండలేదు. అందువలన నొక్కొకప్పుడు “ యుద్యోగమును వదలి రెండవస్థలమున కరుగుట యుక్తముగాదు. ఇచ్చట దాదాపుగ పండ్రెండువత్సరములనుండి పనిచేయుచున్నాను. యజమానునికి నాయందు పరిపూర్ణమగు నమ్మకము గలదు. ఒకవేళ నేనేదేని నూతనపు టుద్యోగమును వెదకికొనినను అచ్చటికి క్రొత్తవాడనే యగుదును. అదియునుగాక నెవరేని నాకొక యుద్యోగము నిచ్చినను దాని మూలమున నాకేమైన ఏబదులు వందలు వచ్చునా? మిక్కిలి యిచ్చినచో నొకటియో రెండో రూప్యములు అధికముగ జీతము లభియించును. ఇంతమాత్రమునకై పనిని వదలి వెళ్ళుట సముచితము కాదని యోచించుకొనుచుండును. ఈ యోచనల పరిణామముగ వాడెప్పటి యట్లే యస్వాతంత్ర్య శృంఖలములచే బిగియింపబడి యుండెను.

వాని యజమానుని బంగళాకు పొరుగున నుండెడు బంగళాయందు షేకు వలీమొద్దీన్ అను పేరుగల జిల్లా మేజస్ట్రీటుగారు నివసించుచుండిరి. ఆతనికడ నుండెడి త్రైవాతీ బంట్రోతుపేరు రంజాన్ ఆలీ, ఈ యుభయులకును మిక్కిలి గాఢమగు మైత్రి గలదు. ఘంటలకొలది నొకరికడ నొకరు కూర్చుండి మాటలాడుకొనుచు ధూమ్రపానము జేయుచుందురు. మేజస్ట్రీటుగారి దర్శనమునకు వచ్చెడి వారలు విశేషముగ పండ్లను తెచ్చి యిచ్చుచుందురు. రంజానలీ అప్పుడప్పుడు లక్ష్మనకు పండ్లనిచ్చి సంతోషపెట్టుచుండును. ఇంజనీయరుగారికి మిఠాయి యన్న ప్రాణము. లక్ష్మడు రంజానలీకి మిఠాయి తెచ్చిపెట్టుచుండును. ఈలాటి నిర్వ్యాజ ప్రేమయందున్న మాధుర్యము రుచి చూపా

యులలోను నాణెములలోను రాజనగళ్లలోను నుండజాలదు. ఇద్దరును బీదవాండ్రు, ఇద్దరును సుహృదయులు. ఒక్కొకప్పుడు తమ కష్ట నిష్ఠురములనొకరితో నొకరు చెప్పుకొనుచుం డిరి. ఒక్కొకప్పుడు పోట్లాడుకొనుటయును గలదు గాని వారి హృదయములు నిష్కాలుష్యము లగుటవలన పొద్దున పోట్లాడినచో సాయంతనమునకు మరల నొక్కటి యగుచుం డిరి. వారి పోట్లాటయును నీటిబుగ్గ పొంగి వచ్చునట్లు. అది యెటువుట్టి యటు నశియించు చుండును.

౨

ఒకదినమున రంజానలీ లక్ష్మయ్య విచార మనస్కుడై యుండుటను గాంచి ఇట్లు అడిగెను.

"మిత్రమా! నేడేదో వ్యాకులచిత్తునివలె గన్పట్టుచున్నావు?" వాస్తవముగ నాడినమున లక్ష్మయ్య మిక్కిలి విషాదముతో నుండెను గాని తన విచారమును గప్పిపెట్టుటకై ఇట్లు ప్రత్యుత్తర మొసగెను.

"లేదు విచారమేమియును లేదు."

రం:- నీవు చెప్పినది నరికాదు. నీవు నాకడ దాచుచున్నావు.

ల:- నేను నీకడ నేటిదనుక నే విషయమును దాచియుండలేదు.

రం:- నిజమేకాని నేడు దాచుచున్నావు. నీస్వరూపమే నీవిచారమును స్పష్టముగ తెల్పుచున్నది.

లక్ష్మయ్యని హృదయము మేల్పురమునేయుండెను. గాని పెదవులతో కొంచెము చిరునవ్వు నభినయించి ఇట్లు నుడివెను.

"నీసందేహ మెట్లు నివారణ యగును?"

రం:- మంచిది. గంగాభవానితోడని యొట్టు పెట్టికొనుము.

లక్ష్మయ్య నేమియు పలుకక నేలవంక జూడసాగెను.

రం:- ఏమిమిత్రమా! ఇకనైన చెప్పుము నన్ను వంచన సేయకుము.

ల:- (పెద్ద నిట్టూర్పు విడచి) ఆ విషయము చెప్పవలెనా?

రం:- నేనేమియును చేయజాలకపోయినను నీహృదయములోని బరువైనను కొంతశాంతించును. లక్ష్మయ్య తలవంచుకొని చెప్పుదునా? వద్దా? యని యోచింపసాగెను.

రంజానలీకడ తన రహస్యమును దాచజాలనని యాతనికి తెలియును. ప్రేమయనుదాని సమ్ముఖమున హితము అంగీకారములకు తావులేదు. రంజానలీకిని లక్ష్మయ్యకును రక్తసంబంధ బాంధవ్యమేమియును లేదు. ఒకమతమును గాదు. ఒక కులమును గాదు కాని మానవధర్మ మను బలీయమగు సంబంధము మాత్రము తప్పక నుండెను. లక్ష్మయ్యనికి తనస్థితి చెప్పక తప్పినది గాదు. ఆతడు గద్గదస్వరముతో నిట్లు నుడివెను

"ఇంటికడనుండి యుత్తరము వచ్చినది. నాపిల్లలు రోగగ్రస్తులై పడియున్నారట. చేత నొకకాసైన లేదట."

"అట్లయిన నీయజమానుని నొక కొంత ముందు జీతము నడిగికొనకపోయితివా? అడిగి నచో తప్పకనిచ్చును."

"అనుగుటయైనది ఈయరు."

"ఏమన్నారు?"

"ఇదియొక కల్పితకథను గావించి తెచ్చితివా? ఒక్కదమ్మిడిని గూడ నీయను అని చెప్పినాడు. నేనెంతటి దురదృష్టుడను? నాపిల్ల

అచ్చట మంచమున బడియుండి యేడ్చుచున్నారు. నేనిచ్చట నాయ భాగ్యదశ కేడ్చుచున్నాను.”

రంజానలీ (యొక్క నిట్టూర్పు విడచి) ఇట్లనెను.

“ఓ పరమాత్మా బీదలను రక్షింపుము.”

ల:- నాకు రెక్కలున్నచో నిప్పు డాకసమున కెగిరి నాపిల్లలకడ దుముకవలెనని యున్నది.

రం:- దేవుడు నిన్ను రక్షింపవలెను.

ల:- నాహృదయము చేయిపెట్టి కలచినట్లుగ నున్నది.

రం:- మిత్రమా! ఓర్పు వహింపుము. ఈనాటి యాపదలయందు పరమేశ్వరుని మరువకుము అతడు గొప్ప సహాయకుడు

ల:- (ఏడ్చుచు) నాపిల్లలగతి యేమగుచున్నదో తెలియకున్నది.

రం:- (ఓదార్చుచు) ఇప్పు డెన్నిరూప్యములతో నీయవసరము నెరవేరును.

లక్ష్మని ముఖమున కొంచెము వికాసము కలిగెను. వాని శోకవిధమగు యాశ యుదయమయ్యెను. తోడనే యిట్లు చెప్పెను.

“దైవముతోడు. ఇప్పుడు నాకైదురూపాయలు దొరికినచో నవి నైదు నవరసులవలె యుపకరించును.”

రంజానలీ లేచి నిలువబడెను. అప్పుడాతని హృదయము విచారవశ మగుటచే నోటితో నేమియును పలుకజాలకపోయెను. అతడు చేతి గుర్తుతో నుండుమని తెల్పి తాను తనకొట్టులోని కరిగి కొంచెముసేపటికి వెలుపలికేతెంచి లక్ష్మని చేతిలో నైదురూపాయలను పెట్టెను.

లక్ష్మని నోటినుంచి మాట వెలువడజాలకయ్యెను. అతడు కృతజ్ఞతను తెల్పుటకు శబ్దజాలము లభియింపజాలని యనిర్వాచ్యసంతోషవార్ధిలో లీనుడైయుండెను.

కొంచెమాగి తనచేతులను పైకెత్తి ఆకసము వంక చూచి తల వంచుకొనియెను.

పిమ్మట తనలో నిట్లనుకొనెను. “నాయజమానునియొద్ద నీశ్వరుడొసగిన భాగ్యము సమృద్ధిగ నున్నది. ముందు జీతముక్రింద కొన్ని రూపాయలనిచ్చిన నేనేమైన పారిపోయెదనా? ఇంతకాలమునుండి నేనాతనికడ సేవ గావించుచున్నను నాకీపాటి స్వాతంత్ర్యము లేకపోయెను. రంజానలీ బీదవాడు. అతనికడ నెక్కుడుగనుండినచో నిరువది యిరువదియైదు రూప్యములుండును. కాని నాకీ కష్టసమయమున దాతడు నాకు సాయమయ్యెను. అతడు మానవమాత్రుడుగాడు. దేవతాస్వరూపుడు. అతని యుపకారమునకు నేనేమి ప్రత్యుపకార మొనర్పగలను. భగవంతుడే యాతనికి మేలు చేయవలయును.

3

ఈయుదంతమునకు పిమ్మట కొన్ని నెలలు జరిగెను. లక్ష్మనిపిల్ల లారోగ్యమును పొందిరి. మరియు రంజానలీ బాకీనిగూడ తీర్చివేసెను. ఇక నర్ధరూపాయ మాత్రము మీయవలసి యున్నది. రంజానలీ తన బాకీనిగురించి యొకసారియైనను యడుగలేదు. కాని లక్ష్మడు తనపైనొక గొప్ప బరువున్నట్లుగ భావించుచుండెను. ఎప్పుడు రంజానలీని చూచినను అతడడుగకున్నను అడిగినట్లే బాకీని స్మరణకు తెచ్చుకొనుచుండెను. అందువలననే తన కడుపును మాడ్చుకొని యెట్లో మెల్లమెల్లగ రంజానలీకి నాలుగు రూప్యముల యొనిమిదణాలను చెల్లించెను.

మామూలుగా సాయంకాలవేళ యింటిలోని పనులను తీర్చుకొని లక్ష్మమ్మ రంజానలీతో [illegible] కరిగెను. కాని అచ్చట రంజానలీ లేనందున మరలివచ్చి యింజనీయరుగారి స్నానపు గదిలో తూర్పుగా ధూమప్రసరము గావించుచుండెను. స్నానపుగది యింజనీయరుగారి కార్యాలయపుగది ప్రక్కనే యున్నది. [illegible] టుల [illegible] యింజనీయరుగారింటికి వచ్చెడివేళ కాదు. అది వారి కార్యస్థానములో పనియందు దత్తచిత్తులై యుండు కాలము. మామూలుకు వ్యతిరేకముగ నిప్పుడాగదియం దెవరో మాటలాడుచున్నట్టుల వినిన పిమ్మట లక్ష్మమ్మకు కొంచెము సందేహము కలిగెను. ద్వారముకడ చెవినుంచి యాలకించగా స్వయముగ యింజనీయరుగారే మాటలాడుచున్నట్టుల స్వరమును బట్టి తెలిసికొని మనస్సులోనే గావించుకొనియెను. కాని వారి మాటలను వినుటకు మాత్రము చెవి యొగ్గియుండెను. ఆ సమయమునందెవరో మనుష్యుడేతెంచి యింజనీయరుగారికి లంచ మిచ్చుచుండెను

ఇం:- ఏమి. యెంత యిచ్చుచున్నావు ?

మను:- అయ్యా. అయిదువందల రూపాయలు

ఇం:- ఇంత స్వల్పమును నే నేమాత్ర మంగీకరింపజాలను. ఈ విధముగ దీసికొన్నచో నా మరియాద కెంతయేని భంగము వాటిల్లును.

మను:- నన్ను మీ భృత్యులలో నొకనిగభావింపుడు. దీనిని కేవలము ఆకు వక్కలకు మాత్రమే మీ కర్పించుకొనుచున్నాను. నేను దయదలచి యొక దరిద్రుని కార్యము నుచితముగ సానుకూలపరచితినని తాము భావింపవలయును. నేను జీవించి యున్నంతవరకు తమ [illegible] కృతజ్ఞుడనై యుండెదను. నా యాయుష్కాలపర్యంతము తమ ప్రాణధనముల వృద్ధి గావించుటకై పరమేశ్వరుని ప్రార్థించుచుండెదను

ఇం:- (మెల్లగ) మంచిది. ఇతరులెవ్వరైన నీకంటె [illegible] ప్రత్యేకముగ మీకొరకు మాత్రమిప్పు డీస్వల్పమును గ్రహించియుండవలసివచ్చినది.

లక్ష్మమ్మ యొక్కువ నమ్మకముగల మనుష్యుడు పాపభీతిగలవాడు. నా దెప్పుడైన తన యజమానుని ద్రవ్యమునుండి యొక దమ్మిడీయైనను హరియించి యుండలేదు. పూర్వోక్త సంభాషణమును వినినపిమ్మట వానికి కపరిమితాశ్చర్యము గలిగెను. ఇంతవరకును యింజనీయరు గారి గదియందెవరో దొంగలు ప్రవేశించిరేమో యని యనుమానించెను గాని యిప్పు డెవడో యొక యాపదగ్రస్తుడగు మనుజుని స్వయముగ నింజనీయరుగారే రెండుచేతులతో దోచుకొనుచున్నారని తెలిసికొని తనలో తానిట్లనుకొనెను.

“ద్రవ్యమార్జించుట కిది యెంతటి సులభమగు పని ? నా యజమానుడు దీనికొరకు నెండలో పరుగులిడలేదు. లేక తన మానసిక శక్తిని వినియోగింపలేదు. ఒక మనుష్యుడు స్వయముగ తనంతటతానుగ నింటికి నడచి వచ్చి అయిదువందల రూప్యముల నర్పించిపోయినాడు. నాకన్ననో సూర్యోదయాత్పూర్వము నుండి రాత్రికి మేను వ్రాల్పునంతవరకు నరములను యెముకలను విరచుకొని యీవిధముగ నెల దినములు కష్టపడి పని చేసినపిదప నానాటి

కెన్నడో నది రూప్యములు చేతిలోనికి వచ్చుచున్నవి. "

ఆ పదము మహానముద్రము యొక్క యీ భయంకర ప్రవాహములో వాని సంవత్సరముల కొలదిగ నుండిన స్వామిభక్తి నమ్మకము లనునవి యూడిదవలె ప్రవహించి పోయెను. కొంతసేపటిదనుక వాడీయోచనా పరంపర యందే మునిగియుండి యూపిమ్మట రంజానలీ కడ కరిగెను.

అప్పుడు రంజానుడు వసారాలోని కుర్చీమీద కూర్చుండి పొగద్రాగుచు లక్ష్మన్నను చూడగానే నిట్లు నుడివెను.

"మిత్రమా! నేడిచ్చట మాయమైయుంటివి?"

"చాలు. ఇకనేమియు నడుగకుము."

"ఏమి అంతటిసంగతి యేమివచ్చినది?"

"ప్రపంచములో నేదియో కొన్ని యద్భుతములగు సంగతులు జరుగుచునే యుండును"

"... ... తెల్పెదవా? లేక నిట్లే యూరకుండెదవా?"

"మిత్రమా! నోటిని విప్పుటకు నాకు భయమగుచున్నది."

"ఇక్కడ వినువారెవరున్నారు? లేక నీకు నామీదకూడ నమ్మిక లేదా?"

"నమ్మకము లేకేమి? నేను నిన్ను నమ్మనిచో నిక నమ్ముదెవ్వరిని"

"అట్లయిన దాచెద వెందుకు?"

లక్ష్మన్న నాలుగు దిశలనుచూచి వినువారలితరులెవ్వరును లేరని సంతృప్తిగావించుకొనిన పిదప మెల్లగనిట్లు నుడివెను.

"రంజానుభాయీ! ఎవరితోడను చెప్పవు గదా!"

"దేవునితోడు! నే నెవ్వరితోడను చెప్పను. అట్లు నానోటిని దాటినట్లు తెలిసినచో నా నాలుకను కోసివేయుము—"

లక్ష్మన్న భయపడుచు భయపడుచు రంజానలీతో తన యజమానుని లంచపు వృత్తాంతము నంతయు చెప్పెను.

రంజానలీ పెద్దపెట్టున నవ్వి "ఇదియేనా? దీనికేనా నీ విం తగ నాగి దాచి చెప్పలేక చెప్పితివి"

ల;- (భయముతో) ఏమిది, ఇది సామాన్య విషయమేనా?

రం; సామాన్యముగాక మరియేమి? తెల్లవారి లేచినది మొదలు నిత్యకృత్యములుగ ప్రతిదినము జరిగెడి సంగతులే యివి.

ల;- మిత్రమా! నా ప్రాణమున కిది యెంతో గొప్ప విషయముగ నున్నది.

రం; నీవేమెరుగుదువు. నీకు బుద్ధియే లేదు. ఒకవేళయున్నను దానికి జ్ఞానములేదు. ఓరి తమ్ముడా! ప్రపంచపు పని యంతయును నీ విషయములతోడనే నడచుచున్నది. నీవు మాసాహెబుగారి నెట్టివాడని యనుకొనుచున్నావు?

ల;- ఏమో భగవంతుడెరుగు. నే నెవ్వరి హృదయమును చొచ్చి చూడలేను కాని కలెక్టరుగారు స్వరూప స్వభావములనుబట్టి మంచివానివలెనే కనుపించుచున్నారు.

రం;- మీ యజమానునికి గురువు.

ల;- ఏమి? నాతోడేనా? ఒట్టునుమా. నీవు అబద్ధమాడుటలేదు గదా.

రం;- ఓ దేవుడా! నా కబద్ధమాడుట కేమి ప్రాణముమీదికి వచ్చినది. ఈ వేళకూడ నొక పిట్ట మా వేటగాని వలలో జిక్కినది.

రాత్రియగుసరికోడనే వేయి ద్రవ్యములు వచ్చి దుముకి తీరును. మాట ముచ్చట లిదివరకేయైనవి.

లక్ష్మ:- మనము బీదవాండ్రము. ఒకవేళ మనము మన నీతిని నశియింపజేసికొంటిమి యనిన యెడల నది కొంతవరకు ఒప్పికొనదగినదిగ నుండునేమో, గాని యింతింతలేసి గొప్ప గొప్ప జీతములను బొందుచున్నవారలు కూడ నీవిధముగనే డబ్బు నార్జించుచున్నారా?

రంగ:- మరి యేమనుకున్నావు? కేవలము జీతములపైననే గడపుకొనిన పక్షమున వీరి గుర్రపు బండ్లు, నవుకర్లు, సువారములు, విందులు, వస్త్రాలంకారములకు పోగా మిగిలి ఈ మేడలను, మిద్దెలను, ఈ భూములను తోటలను సంపాదించుకొనుట కవకాశముండునా? ఈ మహాపాతకమునకు ప్రత్యామ్నాయముగ సర్వశక్తిగల భగవంతుని సమ్ముఖమున నేమేని లభియింపనిమ్ము. కాని యిప్పుడీ ప్రపంచమున మాత్రము సమస్త రాజోపచారములను కొల్లగొట్టుచున్నారు.

౪

లక్ష్మడు తన యజమానుని బంగళాకు మరలి వచ్చి యిట్లు యోచింపసాగెను. "ఇంతదనుక నే నెంతయో తెలివిహీనముగ వర్తించితిని. నా చేతులలోనుండి యింజనీయరుగారికి వందల కొలది ద్రవ్యములు ప్రయుమయ్యెను. కాని యెప్పుడును నా ధర్మమును విడనాడలేదు. ఒక్కొక ప్రయుకాలమునందొక్కొక యణా చొప్పున కాజేసినచో నిప్పటికెంతయో డబ్బు పోగైయుండెడిది. నేటి దినమున యుక్తవయస్కుడనైయున్నాను. సంపాదించుకొనుచున్నాను. ఇంక నిట్లే కొన్ని సంవత్సరములు గడచినపిదప ముసలివాడ నగుదును. అప్పుడు నాకెవరు తెచ్చిపెట్టెదరు? అప్రయోజకులును అకతాయిలును నగు కొడుకులనా నమ్ముట? వృద్ధావస్థవచ్చి పనిచేయజాలని విషమ దినములు వచ్చుటతోడనే బాబుగారు నన్నొక తన్నుదన్ని నెళ్ళగొట్టెదరు. అప్పుడు బ్రతికినన్నాళ్ళు తల బట్టుకొని యేడువవలసియుండును. ధర్మవర్తన నీతివర్తన యను దానిని బట్టుకొని ప్రాకులాడుటవలన చివరకు శూన్యహస్తములతో శెట్టి శేషించుటయే పరిణామమగును. దీనివలన గలిగెడి లాభ మిసుమంతయైనను లేదు. పాపమనునది పేరుకు చెడ్డదియేగాని, ఎవరు దీని ననుసరించెదరో వారి నది యొక మనుష్యునిగ జేయుచున్నది. ఇక నీతిప్రవర్త నీతివర్తన యను నవి మావంటి బీదవాండ్రకొరకే శేషించియున్నవేమి? ఈ శ్రీమంతులకు కూడ వీనినిగూర్చి కొంచెమేనియు లక్ష్యముండ నక్కరలేదా? గౌరవార్హులగు వీరలే వానిని లక్ష్యమునం దుంచనప్పుడు మావంటి వారలు మాత్రము వాని నేల గౌరవింపవలయును? నేను నేటిదనుక ధర్మప్రవర్తకుడనై ధర్మదేవతను మిక్కిలిగ పూజించితిని యికచాలును.

ఇంతలో ఇంజనీయరుగారు వారి గదిలోపలినుంచి పిలచి అయిదురూపాయల నిచ్చి "లక్ష్మా ఇక్కడనున్నట్లుగా బజారుకరిగి ఈ మైదురూపాయలకు మిఠాయిని తెమ్ము" అని యాజ్ఞాపించెను.

లక్ష్మనికి అవకాశము లభియించినది. పాపమనునది మనుజునియొద్దకు స్వయముగ

నేతెంచును. ఎవరికిని వానిని వెనుకవలసిన యావశ్యకము కలుగదు. లక్ష్ముడు నాలుగు న్నర రూపాయల మిఠాయిని కొనెను. అర్ధరూపాయిని మిగులచ్చుకుని రంజానలీ కిచ్చివేసెను. మరియు రుణభారము తన తలపైనుండి తొలగి పోయెనని యానాడు వాడెంతయో సంతసమొందెను. కాని యిక పాపభార మెట్లు తొలగునో వాడు తెలిసికొనలేదు.

ఇంజనీయరుగారు మిఠాయిని చూచెను. లక్ష్ముడిదియే ప్రథమముగ యజమానుని ద్రవ్యమును హరించియుండుటవలన వానిముఖ వికాస మొకింత మార్పునొంది యుండెను. తీవ్రబుద్ధిగల యింజనీయరుగారు వాని ముఖమును, మిఠాయినిచూచి తత్క్షణమే, ప్రథమ దినముననే ఇంకెద్దియో మోసము జరిగినట్లుగ తన యూహచే గనిపెట్టి ఇట్లు ప్రశ్నించెను.

"లక్ష్మా! ఈ మిఠాయి ఎంతటిది"

లక్ష్ముని ముఖము మరింత వెలవెల బారెను. వాడు భయపడుచు నిట్లు ప్రత్యుత్తరమొసగెను

"అయ్యా! అయిదురూపాయలది."

ఇంజనీయరుగారు నమ్మలేదు. లక్ష్ముని వెలవెల బోవుచున్న ముఖవర్ణము భయమును వెలిగ్రక్కుచున్న వాని నేత్రములు వాని కార్యమును పాడుచేసెను. క్రొత్తగ పాపకార్యమొనరించిన వాని నాలుక యబద్ధ మాడగలదుగాని నేత్రములు మాత్ర మబద్ధమును చెప్పలేవు. లక్ష్ముడు తాను నిర్దోషినని యే చెప్పుచుండెనుగాని వానికన్నులు యజమానుని యెదుట తన దోషమును స్పష్టముగ నొప్పికొనియెను. ఇంజనీయరు గారు కోపముతో బిగ్గరగ నిట్లడిగిరి.

"నీవు అబద్ధమాడుచున్నావు. ఈ మిఠాయి అయిదురూపాయల దెప్పుడును కాదు. నిజము చెప్పుము."

అబద్ధమాడువాడు బహు త్వరితముగ నేడువ సాగును. అట్లే లక్ష్ముడుకూడ నేడ్చుచు తన నిర్దోషిత్వమును ప్రకటింపసాగెను. ఇంజనీయరు భార్యపైని మాత్రము వీని యేడుపు కొంత ఫలితమును గలిగించుటచే నామె భర్తతో నిట్లనుడివెను. "ఏమో పోనిత్తురూ. వాని నొకే విధముగ నట్లు భయపెట్టుచున్నారేమి? ఇంత కాలమునుండి వాడు మనలను కనిపెట్టుకుని యున్నాడు గాని పావము ఎన్నడును నొకపైసనైన దొంగిలించి యెరుగడు.

లక్ష్మునికి కొంచెము అండ లభించుటచే మరింత బిగ్గరగ నేడువసాగెను. మరియు నా యేడుపులో "అయ్యగారూ! నేనేపాప మెరుగను. నేనొక దమ్మిడికూడ ఎప్పుడును హరించియెరుగను. అది యథార్థముగ నైదురూపాయల మిఠాయియే" యని చెప్పుచుండెను.

ఇంజనీయరుగారు లక్ష్ముని చెంపమీద నొక బలముగు దెబ్బకొట్టి యిట్లు పలికెను.

"సరే. మంచిది. ఏదుకాణముకోనుండి తెచ్చితివో చెప్పుము."

"పెద్దవీథికి మొగదలగ నున్న మార్వాడి దుకాణములో తెచ్చితిని."

"ఇదిగో చూడుము అబద్ధమాడకుము. నిజము చెప్పుము. నీవు యదార్థము నొప్పుకొనినయెడల నేను దయతో క్షమియించెదను."

"(ఏడుపుతో) అయ్యా! నేనేపాప మెరుగనప్పుడు ఎటుల నొప్పుకొందును?"

"అట్లయిన నడువుము. నేనును వచ్చు చున్నాను. అనుకాణముయొద్ద కలిగిన విమ్మట సత్యము అసత్యము అంతయు నచ్చటనే బయలు పడును."

లక్ష్మన్నడు తన యజమానుని వెంబడించెను. అప్పుడు వాని కాళ్లు వణకుచుండెను. కాని కాళ్లకంటె వాని మనస్సు ఇంకను నెక్కుడుగ వణకుచుండెను. జరిగిపోయిన సమయము మరల లోపలయునని వాడెంతగనో కోరుచుండెను. కాని మార్పు నొందజాలని ప్రకృతి కట్టు మెట్టుల మారగలదు? మార్గములో నొకసారి వాడు మరల నిట్లు బలికెను.

"అయ్యా! నేనేదైన దొంగపని చేసినట్లైన మీ బెత్తముతో నా వీపుమీద నది విరుగునట్లు గొట్టుడు."

ఇంజనీయరుగారు జొత్తుగ వినిపించుకొనలేదు. అబద్ధికుడు మాటలను చాలగ జెప్పును. కాని అమాటలలో జీవముండదు. మిఠాయి వాని దుకాణము సన్నిహిత మగుచున్న కొలది లక్ష్మన్ని హృదయము కూలబడి పోవుచుండెను. వానికిప్పుడు సలుసుఖముల నేమార్గమును కనుపించలేదు. నడచుచు నడచుచు మార్గమునం దాగిపోయెను. ఇంజనీయరుగారు తిరిష్టించి యిట్లు పలికెను "నడువవేమిరా! అదిగో అకనపడునదే దుకాణము."

ల:- (తలవంచుకొని) అయ్యా! నేనిచ్చటికి వచ్చి యేమిచేయుదును.

ఇం:- అట్లయిన నీవు దొంగతనము నొప్పుకొను చున్నావా?

ల:- (చేతులు జోడించి) మీరు తల్లిదండ్రులు మీరప్పు క్షమించుడు. ఇకముందిట్టి లోపము జరిగినయెడల నాచర్మము నొలిపించుడు.

ఇం:- మిఠాయి ఎంతటిది?

ల:- అయ్యా! నాలుగణిన్నరది.

ఇం:- తక్కిన అర్ధరూపాయి నేమిచేసితివి?

ల:- అర్ధరూపాయను రంజానలీ కిచ్చితిని. అతని కడ నైదురూపాయలను బదులు తీసికొంటిని నాలుగున్నర యిచ్చునాను. శేషించినదానిని కొడిచ్చివేసినాను.

ఇంజనీయరుగారి కనులలోనుండి నెత్తురు చిమ్మి వచ్చెను. అతడు వెనుకకు తిరిగి లక్ష్మన్ని ఇంటికి తీసికొనిపోయి వెళ్లినతోడనే విపరీతముగ గొట్టసాగెను, అతడు కొట్టినంతటి బలముగ నేబదముగల చాకలివాడు కూడ నెంతటి ముసికిబట్టనైనను బండపైని మోదజాలడు. లక్ష్మన్నదెట్టి దెబ్బల నెన్నడును తినియుండలేదు. కసాయివాడు మేకను నరుకునప్పుడది యరచునటులుగ నేడ్చుచుండెను. వాని రోదనధ్వనికి పాషాణములు సైతము ద్రవీభూతము లగునట్లుండెను గాని ఇంజనీయరుగారికి లేశమైనయును దయ కలుగ లేదు చివర కాయుచేతనమగు పేమబెత్తము నకే కొంత దయ కలిగినది గాబోలు విరిగి ముక్కలై యక్కడకు దూరముండ బోయెను. ఇంజనీయరుగారంతట యూగిపోయిరి గాని వారి హృదయోద్వేగ మింకను యూగలేదు. అతడు తన పురాతన సేవకుడగు లక్ష్మన్ని పోలీసువారి కప్పగించెను. మరియు లంచపు అయిదురూపాయలనోటు నొకదానిని దలలోని అయిదురూపాయలనోటు నొకదానిని పోలీసువానికిచ్చి యిట్లుపలికెను.

"ఈ స్వామిద్రోహి నేరము గావించినట్లు ఒప్పుడల చేయించుడు. తన్నులతో పోయెడి దయ్యము సన్నుతులతో పోజాలదు."

పోలీసువాడు నోటును జేబులో పెట్టుకొనెను. మరియు ఇన్స్పెక్టరుగారికి సలాముచేసి యిట్లు చెప్పెను.

"అయ్యా! అట్లే చేయగలము, మీరు ధైర్యముతో నుండుడు."

లక్ష్మన్నని తీసికొని పోలీసువాడు వెళ్ళిపోయెను. ఇన్స్పెక్టరుగారు తన చేతులను కడిగికొని మిక్కిలి తృప్తితో సెల్లు నుండి వెడలెను.

"ఇప్పుడైనా వానికి బుద్ధి వచ్చినచో నిర్దోషత్వము కలుగును, ఈలాంటి దుష్టవర్తనుల వల్లనే కొంత దేశమునకు అపకీర్తి కలుగుచున్నది."

రెండవనాడుదయమున మేజస్ట్రేటు షేకునలీ మొహిద్దీన్‌గారి యెదుట హాజరుపరచిరి. లక్ష్మన్న తాను నిలిచినయెడల "నిది యంతయు రెప్పటి వ్యవహారము, నేనాతనికడ సేవకత్వమున కిక యుండదనని చెప్పుటచేత నన్ను వంచించుటకీయుక్తి పన్నబడినది" అని చెప్పగలిగియే యుండెను. కాని ఆతడొకసారి పాపముచేసి దాని ఫలితము ననుభవించెను. ఇప్పుడు రెండవ పాపమునకు ధైర్యము కలుగదయ్యెను. వాడు తన విముక్తి కొరకై యుపాయమును వెదకలేదు. వాడు మిక్కిలి నిస్పృహ భావముతో తన నేరము నొప్పుకొని మేజస్ట్రేటు యెదుట చేతులు జోడించి యిట్లు చెప్పెను.

"ప్రభో — ఇది నా ప్రథమ దోషము. ఈసారి మన్నించినయెడల యిక మఱెప్పుడట్టి పని సేయను."

షేకునలీమొహిద్దీన్‌గారు బహు న్యాయమును ప్రేమించెడివాడు. ఆతడు దయయను శబ్దముగల పాఠము నే పాఠశాలలోను చదివియుండలేదు. బీదవాడగు లక్ష్మన్నని క్షమియించి విడచినచో ఆతని ఘనతకును గౌరవమునకును భంగము వాటిల్లును. స్వచ్ఛమగు యాతని కీర్తికి కళంకమంటును. పాపము వానిని క్షమించి విడచి పట్టణములో నిక నాతడు తలయెత్తుకొని యెట్లు తిరుగగలడు? మిత్రుల ముఖముల నెట్లు చూడగలడు? న్యాయపీఠమునైన కూర్చుండి ఆతడు న్యాయము నెట్లు చేయగలడు? తత్క్షణమే లక్ష్మన్నకు ఆరు నెలల కఠినశిక్షను విధించెను.

తీర్పు వ్రాసిన పిమ్మట ముఖమున కారుచున్న చెమటను జేబులో నుండి రుమాలు తీసి తుడుచుకొనెను. ఆతని వెనుక నిలువబడియున్న రంజానలీ యాన్యాయమునకు తన మనస్సులో తా నవ్వుకొనెను. ఇంకొకరికి తెలియదేమోగాని మేజస్ట్రేటుగారు చెమటను తుడిచికొనిన చేతిరుమాలు గుడ్డ నిన్నటి దినమున నాతడు వేయి రూప్యముల నోట్లను కట్టగట్టుకొని తెచ్చి యర్పించినదియే యని వానికి బాగుగ తెలియును.

ఆ రాత్రి కాలమున రంజానలీ తన పక్కపైని పడి పొర్లుచున్నాడు. ఏవిధముగనైనను నిద్దుర రాకున్నది. వాని హృదయము లక్ష్మన్ననుగూర్చి మిక్కిలి దుఃఖమగ్నమైయున్నది. వాడు ఉలికిపడి లేచి తన మంచముపైని కూర్చుండి దీర్ఘముగ నిట్టూర్చి యిట్లనుకొనెను.

"ఆహా — ఏమి యీ పక్షపాతధర్మము — నిన్నటి దినమున ఒక వెయ్యి రూపాయలను ఒక అయిదువందల రూప్యములను దొంగిలించిన చోరులు తమ మెత్తని శయ్యలపైని సుఖనిద్ర ననుభవించుచున్నారు కాని అర్ధరూపాయి దొంగ మాత్రము చీకటి కొట్టయగు చెరసాలలో బంధింపబడియున్నాడు.

వి విధ వి ష య ము లు

తురుష్క స్త్రీ స్వాతంత్ర్యము.

"గృహలక్ష్మి" యిట్లు వ్రాయుచున్నది.

జీవితసంగ్రామమున స్థిరచిత్తమున నిలుచుండి బ్రదుక వలయుననిన పురాతన బంధనములను భస్మీపటల మొనర్ప వలయును. బలహీనుని చుట్టియుండు బంధనములు బలమును గలిగింపవు. వానిని మరింత బలహీనునిగ నొనర్చును ఈ సిద్ధాంతానుసారము వర్తించి తురుష్క దేశము నుద్ధరించిన మహాపురుషుని పవిత్ర నామధేయము కెమాల్ పాషా. ఏషియాఖండమున నీతనితో బోల్పదగిన రాజనీతిజ్ఞుడు మరియొకడు కానరాడు. ఈతడు యుక్తవయస్సు వచ్చినవారలు స్వేచ్ఛగ యిష్టమువచ్చినధర్మము నవలంబింపవచ్చును. అని యుత్తరు విచ్చియున్నాడను విషయమెంతయు గొనియాడదగియున్నది. మహమ్మదీయ రాజ్యములయందు మత విషయములయందు స్వాతంత్ర్యమునకిదియే ప్రారంభమని నుడువవలయును. టర్కీయం దొసంగబడిన మత స్వాతంత్ర్యమును చూచి హిందుదేశ మహమ్మదీయులు హర్షించెదరా? భారత జాతీయైక్యతయే భారత స్వరాజ్యమునకు ముఖ్యసోపానమని గ్రహించెదరా? ధర్మమను పేరున జాతినంతయు చిత్రవిచిత్రములుగ బంధించినటులనే నారీలోకమునుగూడ పంజరమునందుంచి పాలించవలయునని బ్రయత్నించుచున్నాము. ఏజాతియైనను అభివృద్ధి నొందుచున్నదనిన ఆజాతియందలి స్త్రీపురుషుల త్యాగమే ముఖ్యకారణమని నేడెల్లరంగీకరించినవిషయమే గదా? మహాయోధుడగు కెమాలుపాషా హుకుమువలన టర్కీదేశమందలి పరదా (తెర) యొక్క త్రుటిలోన తొలగిపోయినది. కెమాలుపాషా యిట్లు నుడివియుండెను. "పరదాచాటున జరుగని పాపమునది భూమండలమందు కానరాదు, శీలము సౌందర్యలక్షణము అను నెపమున పరదా జాతియొక్క సమస్త పాపములకును కారణమగుచున్నది. పరదావలన స్త్రీల యారోగ్యము చెడిపోవుచున్నది. గులాబిపువ్వువర్ణమున వలరారు తురుష్క రమణీమణుల సౌందర్య లావణ్యములు క్రమక్రమముగ లోపించి వికారరూపమును దాల్చుచున్నవి. అనటోలియా ప్రదేశమందలి పురుషులు స్వీయపరివారమందలి స్త్రీలనుదప్ప మరియొక స్త్రీముఖమును చూచియెరుంగరు. యూరపుఖండమందలి తురుష్కస్థాన మొకింత [illegible] వలన పురుషులు స్త్రీల పరివారమందలి స్త్రీలతోనేగాక మిగిలిన నారీలోకముతో గూడ నొకింత పరిచయము గలిగియున్నారు. పాశ్చాత్య దేశములయందు స్త్రీపురుషులు కలసిమెలసి తిరుగుచుందురు. దీనినిబట్టి చూచిన అనటోలియాప్రదేశ మామానవుల చరిత్ర గర్హింపతగినదిగదా?" టర్కీదేశమందనేకమంది బద్మాషులు పరదాచాటున స్త్రీవస్త్రములను ధరించి దాగుకొని యుండుటవలన కెమాల్ పాషా నిర్దాక్షిణ్యముగ శాసించెను.

"ఏ స్త్రీయైనను బద్మాషుల దాచినయెడల ప్రథమమున అర్ధదండన విధింపబడును. తిరిగి యదేకార్య మొనర్చినయెడల కారాగృహశిక్ష విధింపబడును. తిరిగి యదేకార్య మొనర్చినయెడల మరణదండనము విధింపబడును." జాతీయోన్నతియే లక్ష్యమైనయెడల అభివృద్ధికి భంగకరమగు వానినెల్లను కఠినచట్టముల ద్వారమునే నిషేధింపవలయును కాని స్వతంత్రదేశములవారి యాచరణకును పరాధీన దేశములయందలి వారి యాచరణకును మిక్కిలి భేదముగలదు, పరాధీనదేశములయందు చట్టములద్వారా సంఘ సంస్కరణమును సాగించుటవలన జాతికి ముప్పువాటిల్లును. అందువలన నిర్భయముగ జాతీయ మోక్షమునకు బ్రయత్నించువారి యాచరణయే జాతికి నూతనప్రాణము నొసంగగలదు

ఆంధ్ర స్త్రీలు.

రవికలు — పైటలు.

జయంతిపత్రిక ప్రభవ హేమంతర్తు సంచికయందు శాత వాహనులు ఆంధ్రులేయనియు, శాతవాహనులకును ఆంధ్రదేశమునకును సంబంధము కలదనియు నిరూపించుచు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు వ్రాయుచు, నిదర్శనముగా ఆంధ్రస్త్రీల రవికల, పైటల యుత్పత్తినిగూర్చి యిట్లు వ్రాసియున్నారు:—

సంస్కృత దేశభాషాకృతులలో నెక్కుంట నాంధ్రస్త్రీల కుచ సౌభాగ్య మసాధారణమైనదిగా వర్ణితమయ్యెను అవర్ణన మన్వర్థమైనదని యమరావతీస్తూప శిల్పములు ప్రతిపాదించుచున్నవి. అస్తూప నిర్మాణకాలమున నాంధ్రస్త్రీలకు కుచాచ్ఛాదనము లేకుండుటనుగూడ నమరావత్యాదిస్తూప రూపములు నిరూపించుచున్నవి. రవికలు లేని యాంధ్రస్త్రీలు ప్రతిష్ఠానమున నేగివసించిన న

పెగూషకుచలకు ఘూర్జరమహారాష్ట్ర స్త్రీలసంగతిచే గ్రొత్త నాగరకత బలిసి రవికలను పైటలను నుంచుకొనసాగిరి. పైటపదము ప్రతిష్ఠాన పదభవమే. ప్రతిష్ఠానమునుండి యులవడినది గాన కుచాచ్ఛాదనమునకు నా నగరముపేరే దద్జ్ఞాపకముగా పేరయ్యెను. రవికలకుఁగూడ పైఠిణీ అనికలనియే పేరు. పైఠిణీ పదముకూడ ప్రతిష్ఠాన పదభవమే. సంస్కృతమున "కంచుక" మను పదమున్నను అది స్త్రీపురుషసామాన్యమయిన "అంగరకా"కు పేరుగా నున్నది. సాతవాహన సప్తశతిలో గల ఘూర్జరాంగనలు వేసుకొను చోలీమును (ముఖమునకుగూడ నుండును) కుగ్గయముగాగలదు. ఆంధ్ర, ద్రవిడ, కర్ణాట, మళయాళ స్త్రీలానాడు అవికలులేనివారే! ప్రతిష్ఠాన సంగతిచే నాంధ్ర కర్ణాటాంగనలు పైటలను అవికలను దాల్చిరిగాని యది లేని ద్రవిడ మళయాళ స్త్రీలు నేటికిని వానిని దాల్పని వారుగా నేయున్నారు. పురుషుల వలె స్త్రీలును (నేడును మళయాళమునన్నట్లు) కొన్ని సమయములందు వుత్తరీయమును దాల్చుటే కాని, అవికలందాల్చుట యాకాలమున దక్షిణ భారతదేశమున లేదు. ప్రతిష్ఠా సంబంధము సాతవాహనుల తర్వాత నాంధ్రదేశమునకు లేదు. సాతవాహనుల తర్వాత ప్రతిష్ఠాననగరము పాడుపడి పల్లెటూరయినది. పైఠినీ రవికలను పైటలను ప్రతిష్ఠానము రాజధానిగా నొప్పుచున్నప్పుడే వెలయుట సంగతము.

(సుజాత)

ఆంధ్ర దేశము.

ఒక హిందీపత్రిక యిట్లు వ్రాయుచున్నది.

నవ్రీతవిజ్ఞానములకు ఆంధ్రదేశము నిలయము. గోదావరీ కృష్ణానదుల మధ్యనున్న ప్రదేశము ఆంధ్రదేశమన బడును. ఈదేశములో శ్రీశైల, కాళహస్తి ద్రాక్షారామములనబడు శివలింగత్రయము గలదు. ఈ త్రిలింగములమధ్య నుండుటవలననే దీనికి త్రిలింగదేశమనియు తెలంగాణమనియు పేర్లు వచ్చినవి. శ్రీరామచంద్రుని యొక్క భక్తాగ్రేసరుడగు శ్రీఆంజనేయ స్వామివారి కిదియే జన్మస్థానము. అఖిల హిందూదేశము నవిచ్ఛిన్నముగ నాలుగు శతాబ్దములపాటు పాలించిన శాతవాహనుల ప్రధాననగరము యిందేయున్నది. ఈదేశ చరిత్రయందు అనేక శతాబ్దములలో పరిపాలనా చాతుర్యత ప్రకర్షింపబడునట్లు తెలియవచ్చుచున్నది. ఒకప్పుడు ఆంధ్రదేశముయొక్క నౌకావాణిజ్యము, అత్యున్నతదశ నుండియున్నది. నన్నయభట్టారకుడు, తిక్కనసోమయాజి, ఎఱ్ఱాప్రగడ, అను కవిత్రయము మహాభారతమును తెనిగించిరి. సుప్రసిద్ధ కవీశ్వరుడగు బమ్మెర పోతన. అద్వితీయుడగు శ్రీనాథుడు ఆంధ్రభాషకు వన్నె తెచ్చిరి. త్యాగరాజు. జయదేవుడు, విద్యాపతి మున్నగు మహానీయులు యీదేశమును పవిత్రమొనర్చిరి. పరిశోధకుల కీదేశము యునికిపట్టు. ఎచ్చట చూచినను నిరాడంబర జీవనమే వ్యక్తమగును.

కష్టములు.

కష్టములన్నియు నొకేసారి వచ్చినను, విడివిడిగరావు విడివిడిగ వచ్చేయెడల మానవుడు ప్రపంచజ్ఞానమును కూడ బోగొట్టుకుని సంచరించుట తటస్థించును. ఒకదానికొకటి చికిత్సగనుండును. తలకాయ నొప్పిబాధను అమృతాంజనము మంట పరిషించఁగ చేయునట్లు ఒక కష్టము రెండవదానిని మరపింపచేయును

జర్మని దేశము — ధైర్యము

ఒక జర్మనిదేశస్థుని భార్యకు కాలివేళ్లు అపరేషను చేయబడెను. ఒక స్నేహితు డామె భర్తవద్దకు వచ్చి "పాపము ప్రాణప్రమాదము యేమి లేదుకదా" యనెను. అని ఆమె భర్తతోననెను. "ఓస్. ఇంతమాత్రమునకేనా. ఇటువంటి స్వల్పవిషయములకు మేము క్లోరోఫారం వుపయోగించనే వుపయోగించము. ఇంకను పెద్ద విషయము అలాగూడ జర్మనీవారు క్లోరోఫారమును వుపయోగించరు. "అజ్ఞాదట, పైనచెప్పిన స్త్రీ భాగ్యవంతులపిల్ల అయినప్పటికిని జర్మనీవారికుండు సహజధైర్య మామెకును కలదు.

త్రాగుడు.

మోటారు డ్రైవర్ల విషయములో "త్రాగుడు" అనే పదానికి డాక్టర్లు, మేజస్ట్రీట్లు వేర్వేరు అర్థాలను తీయుచున్నారు ఈమధ్య లండనునగరములో నొకకేసురాగా "కాలినడకను బోయేవారు త్రాగినప్పటికిని త్రాగనట్లుగ భావించవచ్చునుగాని మోటారుడ్రైవర్లు త్రాగనట్లు భావింపరాదని" డాక్టరుగారొకరు నుడివియున్నారు న్యాయవాది అట్టివాదనతో నేకీభవించలేదు. త్రాగుడుమీద డ్రైవరు బొత్తిగా స్వాధీనతప్పక మోటారును నడుపగలిగినప్పటికిని త్రాగుడు త్రాగుడే; నక త్రాగిన డ్రైవరును శిక్షించవలెనని న్యాయవాది వాదించెను. అంతను మేజస్ట్రీటులు లార్డుఛీఫ్ జస్టిస్ యీవాదన నంగీకరించిరి.

జననములు.

		మరణములు	జననములు
వంగదేశము	1000 కి	24.7	27.4
మధ్యరాష్ట్రములు	,	34.3	46
పంజాబు	..	36.5	41.6
బీహారు ఒరిస్సా	,,	25.7	37.3
బొంబాయి	,,	28.5	37
అస్సాం	,,	23	30.8
మద్రాసు	,	25.6	38.1
సంయుక్తరాష్ట్రములు	.	26.1	34.2
పశ్చిమోత్తరప్రాంతములు	,	21.7	30.2
బర్మా	,,	20.9	27.6

కండ్లు.

దేహమునకెంత పరిచర్య చేయవలెనో కండ్లకుకూడ అంతపరిచర్య చేయవలెను. కళ్ళు అందముగ కనుపడుటకు తగినంత నిద్ర కావలెను. మధ్యాహ్నము వేళ కొలది కాలమును, సినిమాలకు, నాటకములకు వెళ్ళుముందును కొంతసేపు నిద్రపోయినచో కండ్లకు శ్రమతగ్గి పూర్వపు శక్తిని సంపాదించుకొనును. కండ్లకెంత విశ్రాంతినిచ్చిన నంత మంచిది. కనుబొమ్మ లసహ్యముగ నున్నచో కత్తెతో దిద్దుకొనవలెను. ఇది జపానులో ఆచారము. కళ్ళయొక్క రంగుకూడ అవగాహన చేసుకొని ఆరంగున కనుకూలముగ నలంకరించుకొనవలెను.

వ్యక్తిత్వము (Personality)

కొందరికి అత్యద్భుతమైన భావములు స్ఫురించినను వాటిని వెలిబుచ్చుటకు వారికి శక్తియుండదు. ఎవరితోనైనను మొదట మనము పరిచయము కలిగినపుడు హృదయము విప్పి మాటాడక నిర్లక్ష్యము చేయుదుము. కాని కాలము గడచినకొలది వారితో స్నేహము చేసినకొలది వారియొక్క సద్గుణములన్నియు బోధపడగలవు. దీనికి కారణమేమి? ఎల్లరము భావముగనుంచుట (Reserved) వలననే ఆవిధముగనే యెవరును తమ వ్యక్తిత్వమును దాచుకొనరాదు.

ఆత్మహత్యలు.

ఐరోపా మహాసంగ్రామానంతరమునుండి ఐరోపా ఖండములో ప్రతిసంవత్సరము 50 000 మంది ప్రాణము విడిచి ఆత్మహత్య చేసుకొనుచున్నారు. ఓడిపోయిన దేశములలో నాత్మహత్య అధికము. ప్రతి లక్ష జనాభాకు హంగరీలో 26 మందికిని, జెకోస్లోవకియా 25, జర్మనీ 23, ఆస్ట్రియా 22 ఫ్రాన్సు 17, బ్రిటను 10, ఇటలీ 8, హాలండు 6 స్పెయిను 4 మందికిని ఆత్మహత్యలు జరుగుచున్నవి.

ఇంగ్లాండు స్త్రీలు — విద్య.

1870 లో లండను మెట్రిక్యులేషను పరీక్షకు హాజరైన స్త్రీలసంఖ్య మొత్తము 37, 1925 లో నాసంఖ్య 20,000.

అందము.

అమెరికాలో నొకస్త్రీ తన అందము చెడినదని తలచి తనముక్కును కోయించి అందమును చక్కబెట్టుకొనెనట.

ఏదిమంచివయస్సు?

(కూచి నరసింహముగారు.)

మీరడిగిన విషయమై భగవంతుడు నాకు బోధించిన యభిప్రాయమును సంగ్రహముగ వ్రాయుచున్నాను. శైశవావస్థయును, ద్వితీయ శైశవావస్థయు ననదగు అతివార్ధకావస్థయును కేవల పరాధీనములగునవి. అవలి సుఖదుఃఖములు పోషకుల యోగ్యతాయోగ్యతలను బట్టియుండును.

సుశిక్షతో గూడిన బాల్య యౌవనములు సుఖకరములు భావిఫలదాయకములు. యమనియమాత్మకమైనచో నడివయసు బహుసత్ఫలదాయియగు ప్రధాన వయస్సు. బాల్య యౌవనములలో నాటిన పైరప్పుడు పంటకు వచ్చును. స్వహితపరాఙ్ముఖత్వపూర్వకమైన పరోపకారవ్యాపార ప్రక్రియలకు పుష్కలమైన దేహబల బుద్ధిబలములుండును. వానికిదోడుగా శాంతమునం దవ్యాజమైన దైవభక్తియే యున్నచో పరుసవేదిచే ఇనుపలోహములు బంగారములగునట్లు ఆభక్తిచే జీవయాత్రలో బహుకష్టములు సుఖములుగానే పరిణమించును. సుఖీభవ.

శ్రీరామరాజ ప్రశంస.

భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు.

కీర్తిశేషులగు అల్లూరి శ్రీరామరాజుగారిని నేను యెరుగను. వారు నాకన్న 16 సం॥ లు చిన్నవారగుటచే వారిని చూచుట యెచ్చటను సంభవపడి యుండలేదు. కాని వారి జీవిత చరిత్ర భారతజాతీయతా పరిణామమునందు నొక యధ్యాయమై యుండుటచే, వారి 32 వ జన్మదిన సందర్భమున పెద్దలును పిన్నలును వారినిగూర్చి స్మరించుట సహజము. ఆయన చర్యలనుగూర్చి నాకంటె ఇతరులు యెక్కువ వివరములుగను, ప్రకాశవంతముగను ముచ్చటింపగలరు. నన్ను యీ మూడు సంవత్సరములనుండి బాధించుచున్న ఆయన మరణ విధానమును గూర్చియే యించుక వ్రాసెదను.

శ్రీ రామరాజుగారు దోపిడి చేయలేదు. పితూరీ నడిపింపలేదు. స్వార్థముకొరకు ఘోర కృత్యములు సలుపలేదు. తన దేశవిముక్తికొరకు బ్రిటిషువారిపై యుద్ధము చేసెను. ఆ నాడు నానాఫడ్నవీసు, రాణీ లక్ష్మీబాయి మున్నగువారు భారత స్వాతంత్ర్య యుద్ధముకొరకు యెట్టుల పోరాడిరో అట్టులనే, 3 సం॥ ల కాలము, బ్రిటిషు ప్రభుత్వోద్యోగులకు పూర్వ సూచనలు గావించి, బహిరంగ యుద్ధములకై స్థల కాల నిర్ణయములతో నాహ్వానముల సల్పుచు, యుద్ధమును జరిపెను. ఇట్టితరి రైలు స్టేషనుకు 2 మైళ్ళు లోపుగ నున్న అన్నవరం పోలీసు స్టేషనుకు ముందుగ తెలిపి ఆయన స్వయముగ రాగ, స్టేషను నిర్జనమై యుండుట చూచి, పోలీసుల పుస్తకమునందు తన రాక సంతకములు గావించి వెడలిపోయెను. ఇట్టి రాజును బ్రిటిషువారు సంహరించుటకు సైనిక బలమును యుద్ధశాసనమును అమలులో నుంచుట అవసరమేయని యెంచి సివిల్ శాసనములతోను పోలీసు సిబ్బందులతోను పరాజితుని జేయుటకు నిగ్రహ ప్రయత్నములను సాగించిరి. చివరకు రాజు పట్టుబడెను.

రాజు పట్టుబడెనని నమ్మెదము. రాజు చంపబడెనని అంగీకరింతము. రాజు పట్టుబడు సమయమునకు విశాఖపట్నం జిల్లాలో అమలులోనున్నది సివిల్ శాసనమా? యుద్ధశాసనమా? యుద్ధశాసనమగుచో అప్పటి కలక్టరు టి. జి. రూథర్‌ఫర్డుగారికి గాని దళాధిపతి మేజరు గూడాలుకు గాని ఆయన హత్యనుగూర్చి యెట్టి బాధ్యతయునుండజాలదు. కాని ప్రబలియున్నది సివిల్ శాసనము. రాజు పట్టుబడిన పిమ్మట పారిపోవ యత్నించుచుండెననియు, అందుచేత తుపాకితో కాల్చి చంపితిమనియు విశాఖపట్నంలోని యధికారులు మద్రాసు గవర్నమెంటువారికి మే 16 వ తేదీని తెలిపిరి. అయితే హత్య జరిగిన దెప్పుడు? మే 7 వ తేదీన, దహన మెప్పుడు? మే 8 వ తేదీన కాబట్టి 11 రోజుల యవకాశ మేల జరిగియుండవలెను? ఈ లోపుగనే ప్రజలలో నాందోళన గలుగకుండ 9, 10 తేదీలయందు ఒక సబ్ యినస్పెక్టరు, యినస్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసుకు, ఫలాని వారు ఫలాని విధమున పట్టుబడి మృతి చెందెనని ఒక తంతివార్త నిచ్చినట్లు పత్రికాముఖమున తెలుపబడెను. కైజరువంటి శత్రువు పట్టుబడినప్పుడు, అతనిని హాకోప్రవట్లు యెన్ను

బంధించిరి? అతను మృతిజెందిన వార్తను రు 60 లు జీతముగల యుద్యోగి ప్రైవేటు లంతి మూలమున యేల ప్రకటింపవలసి వచ్చెను? ఇది నరే — రాజును టుపాకితో కొట్టి చంపిరిగదా. అతను శవమునుగూర్చి విచారణ (inquest) జరుపబడెనా? సివిల్ లా ప్రకారము ఇట్టి విచారణ అనివార్యముగదా! పోస్టుమార్టమ్ పరీక్ష జరుపబడెనా? సివిల్ లా ప్రకారం యిట్టి పరీక్ష అనివార్యముకాదా? పారిపోవు వానిని టుపాకితో కొట్టినచో, గాయములు కాలిమీద తగులవలసి యుండెనుగదా? ప్రాణమెట్లు పోయెను? ఎన్ని గాయములు తగులువరకు ఈ యోధుడు మేజరు గుడాల్ యొక్క పాశములనుండి తప్పించుకొని పారిపోవుచుండెను? తప్పించుకొని పారిపోవు వాని ఒకటి రెండు గుండ్లతో అశక్తునిగ జేయలేని వశమా రాజుతో యుద్ధము సలుపుచున్నది? ఇది అంతఅయిన పిమ్మట తగు సమాధానములు దొరకకుండుటకా గుడాల్ మున్నగు అధికారులు శెలవుమీద వెళ్ళిపోయిరి?

పోనీ మన నాయకులేమైన నిట్టి విపరీతచర్యలనుగూర్చి శాసన సభలలో జర్చించిరా? ఇంత వరకు ఒక్క ప్రశ్నఅయినను శాసన సభలలో వేయకపోవుట ఆశ్చర్యకరముగనున్నది. రాజు సహజ మరణము నొందెనని వీరి తలంపా? లేక సర్ ఆర్థర్ నాప్‌గారి పరిపాలన లోటు లేదని వీరి యూహయా? రాజే విచారింపబడి, లోతు పాతులను అతని ముఖతః అతను వెల్లడి చేసినచో బ్రిటిషు ప్రభుత్వమువారి పటుత్వము వెల్లడి అయ్యెడిది.

౨

మద్దూరి అన్నపూర్ణయ్యగారు.

అల్లూరి శ్రీరామరాజు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం తాలూకా మోగల్లు గ్రామమున హేవిళంబినామ సంవత్సర ఆషాఢ శుద్ధ చవితి భానువారం (౪-౭-౧౮౯౭) నాడు జన్మించెను. అతని తండ్రి వెంకటరాజుగారు క్షత్రియులలో సద్వంశమునకు చెందినవారు. ఆయన స్థితి సామాన్యము, ఫోటోగ్రఫీ వృత్తిలోనుండి కాలక్షేపము చేయుచుండెను. శ్రీరామరాజు చిన్న వయస్సునందే తండ్రి పరమపదము చేరెను. తల్లి చాల గుణవంతురాలు. శ్రీరామరాజు నామె మిక్కిలి ప్రేమించుచుండెను. అతని పినతండ్రియగు శ్రీరామకృష్ణరాజుగారు కన్నకొమరుని వలె శ్రీరామరాజును ప్రేమించుచు విద్యాభ్యాసము చేయించిరి.

విద్యాభ్యాసము.

కాని మన రాజునకు విద్య సాగినంత లేదు సామ్రాజ్యముల నేలుటగాని కూల్చుట గాని సాగించిన వారెంతమందికి విద్యయుంటె నది? బ్రిటిషు సామ్రాజ్య స్థాపనాచార్యుడగు క్లైవుయొక్క విద్యాబుద్ధులెట్టివి? రాజు చిన్నప్పుడెచ్చట చదివెనో గాని రాజమహేంద్రవరం వీరేశలింగం హైస్కూలులో రెండవఫారమును చదివినట్లు తెలియుచున్నది. రెండవ ఫారమును ముగించి కాకినాడ పిఠాపురం రాజావారి కాలేజీలో మూడవ ఫారములో చేరెను. ఈ కాలమున అతడు స్కూలు పాఠముల నేమియు చదువక కాలమును వృథా సేయుచుండెను జార్జిసార్వభౌముని పట్టాభిషేక దినమున డిశం

బహుశః ఆ పదేడవ తేదీని కళాశాలాంత విద్యార్థుల [illegible] కమును ప్రకటించినది. అప్పుడు నేను మూడవ ఫారముకు చదువుచుండెడి వాడను. పిఠాపురమున ఆనాటకములో పాత్రలను ధరించిరి. రాజా శ్రీ [illegible] పురుష పాత్రములను కూడ అత్యుత్తమముగ నిర్వహించెను. అతని రూపము, అతని గానాభి నయము సభాసదుల నానందపరవశులుగ జేసి నవి. ఆదివ్యసుందర ప్రతిమ స్ఫటికమువలె [illegible] గట్టిగాన్ని [illegible] కీర్తి [illegible] ఉత్సాహము దక్షిణ [illegible] నుండెడిది. కొన్ని పద్య ముల నర్మ మనోహరముగా పాడుచుండెడివాడు. నాటకానంతర మీతనిలో యొక గొప్పమార్పు గోచరించెను. పూర్తిగా పాఠములపై శ్రద్ధ జనించెను. ఏకాంతవాసమునందు ప్రీతి యుద్భ వించెను. నాయందుగల సోదరవాత్సల్యముచే నన్నొక్కని మాత్రము తోడ్కొని సముద్ర తీరమునకు గాని, శివాలయమునకు గాని నిత్యము తీసుకొని వెళ్లెడివాడు. ఒకప్పుడు శుభ్రముగా ప్రకాశించుచున్న తెల్లటి వస్త్రములధరించి యెంతో నీటుగోటులతో నుండెడివాడు. నాటకానంత రము జుట్టుకు చమురు రాయక మాసిన బట్టలు కట్టి వ్యర్థముగ దిరుగుచుండెను. పాఠములపై శ్రద్ధ చూపుచున్నాడులకు నే నప్పుడప్పుడు మందలింప "ఇది విద్యయా? మన దేశవిద్య యే నిజమగువిద్య. నేను సన్యాసి నయ్యెదను. లోకోద్ధరణ కుపకరించు విద్యయే విద్య" యని చెప్పెడివాడు. నాకవి "పిచ్చియూహలు"గా మాత్రమే గోచరించినవి అతనివి గొప్పవావే పిచ్చి యూహలని ౧౯౨౦ సం॥ వరకు గాని నాకు తెలియలేదు. మూడవఫారమున నాతనితో కృతార్థుడయ్యెను. నాల్గవఫారమును పిఠాపురపట్ట ణమున ఎ. వి. యన్. కాలేజీలో చదివెను. అట పరీక్షలో తప్పిపోయి పిమ్మట నర్సపురములో [illegible] ఇచ్చుట నాటకము గుర్రపుస్వారీ చేయుట లోను, జ్యోతిషము నేర్చుటయందును శ్రద్ధల జూపుచుండెనట. ఆరవ ఫారమును తునిలో చదివెనని తెలియుచున్నది. ఇతనితో ఆయన విద్యాభ్యాసము పూర్తియైనదని చెప్పవచ్చును.

సన్యాసి యగుట.

పిమ్మట ఎప్పుడీతడు సన్యాసియైనది సరిగా తెలియదు. కాని ౧౯౧౧ సం॥ మే నెలలోనో జూను నెలలోనో, నేను పిఠాపురమునుండి కాకి నాడ వెళ్ళుటకు రైలుస్టేషనున కేగితిని. నన్నె వ్వరో పిలిచినట్లాయెను. వెనుక తిరిగిచూడ యొక బాలసన్యాసి చిరునవ్వుతో "నిన్నే పిలుచుచుంటిని రమ్ము అప్పుడే మరచితివా" యని అతి వినయముగ బలికెను. నాకేమి ఆనవాలు తెలియలేదు. "మరచితివా నేను శ్రీరామ రాజును" అని అతను చెప్పెను. అతని పేరు నాకు జ్ఞాపకమే. ఆశ్చర్యముతో "ఏమిటి యీ వేషము" అని నేనడుగ "చిన్నప్పుడు నీతో చెప్పలేదా" అని తక్షణమే బదులు చెప్పెను. నాతో కాకినాడ వచ్చి కొన్ని దినములుండు మని వేడితిని కాని అతడంగీకరింపలేదు. తనతో కొన్ని దినము లుండ పిమ్మట కోరితిని. అందుల కును అంగీకరింపడయ్యె "నీ ఉనికి యెక్కడ" నని యడిగితిని. సన్యాసికి ఉనికి యేమి?" అని జవాబు చెప్పెను. "మనము తిరిగి యెప్పుడు కలుసుకొనుట కవకాశ మెట్లు" యని ప్రశ్నిం చితిని "అది యీశ్వరేచ్ఛ నెరుగక. కాని మున్ముందు తప్పక నీవు నన్నుగూర్చి వినుదువు సుమా" యని మాత్రము అనెను. అంతలో రైలువచ్చినది. నేను కాకినాడకు జనితిని పిమ్మట

వాతని ముఖారవిందమును గాంచు భాగ్యము నాకు కలుగలేదు

ఏజన్సీ కేగుట

అతడు ౧౯౧౮ సం॥ న మొదటిసారి ఏజన్సీ వెళ్ళి కొంతకాలము నల్లబరిపర్వతముమీద గాఢముగ తపస్సు చేసియుండెను. పిమ్మట కొంత కాలము పాపికొండలలో తపస్సుచేసెను కంద మూలఫలాదులే అతని కాహారము. అతని పవిత్రతను మెచ్చి కొండజనులు భక్తితో ఆయనకు పండ్లు పాలు ఇచ్చి పూజించెడివారు. ౧౯౨౧ సం॥ జూలై నెలలో శబోలు. అతడు బస్తరు రాజ్యముగుండా నాసికా త్రియంబకం యాత్ర వెళ్ళి తిరిగి వచ్చెను.

సహాయ నిరాకరణోద్యమము.

౧౯౨౧ సం॥ లో సహాయ నిరాకరణోద్యమము కార్చిచ్చువలె దేశమంతట వ్యాపించెను. ఆయనకు దానితో విశేషముగా సంబంధమున్నట్లు తోచదు, కాని ఆకాలములో యాతడు కల్లు సారాలను త్రాగవద్దని కోయలలో గట్టి ప్రబోధముచేసినాడు. కోర్టులదిరిగి డబ్బు పాడు చేసుకోవద్దని బోధించాడు. అంతాడ, రంపాల, పెదవలస మున్నగు కొన్ని గ్రామములలో పంచాయితీ కోర్టులుకూడ స్థాపించాడు. ఈయన మాటంటే కోయలు అతిభక్తితో పాటించే వారు. కృష్ణాదేవిపేట శ్రీరాముని దేవాలయంలో తపస్సు చేసుకుంటూ దేశభక్తినికూడ బోధించేవాడు. మొత్తముమీద ప్రజలను బాగా ఆకర్షించాడు.

పోలీసుల బాధ.

ప్రజలపై రాజుకు పలుకుబడి హెచ్చిపోవు చుండుట పోలీసులకు కంటకముగ నుండుట సహజము. సి. ఐ. డీలు అతనివెంట నంటిరి అతడు సహాయ నిరాకరణ వాదియని గగ్గోలు పెట్టిరి. ఏజన్సీ అంతా అంటిస్తాడని వారికి భయంవేసినది. ౧౯౨౨ సం॥ జనవరిలో రాజే దో "పితూరీ" లేవదీశాడని పుకారు పుట్టినది. జిల్లా సూపరింటెండెంటు సైవీరుదొరగారు వచ్చి విచారణచేసి యేమీ లేదని తీర్పువ్రాసి రాజునుమాత్రము పరిశీపట్నం ఓసికొని వెళ్ళిపోయెను. అచ్చట యాతని నాలుగువారములు కాబోలు ప్రవాసములో నుంచిరి. పోలీసులబాధనుండి తప్పింపుమని అప్పుడు పోలవరం డివిజను కలెక్టరైన ఫజుల్లా సాహేబుగారికి అర్జీపెట్టగా ఆయన రాజుకు ముప్పది యకరాల భూమియిప్పించి పైడిపుట్టి గ్రామములో ఉండవలెనని ఆజ్ఞాపించి అతడు వ్యవసాయము చేసికొనుటకు అన్నీ సప్లయిచేయుమని దుచ్చర్తి ముఠాదారుని కాజ్ఞ యిచ్చెను. రామరాజుయొక్క పవిత్రతను మెచ్చియే ఆయన యిట్లుచేసెను. కాని భారతస్వరాజ్యయోధుడైన రాజు హాలికుడగుటెట్లు ?

అప్పటి ఏజన్సీ పరిస్థితులు.

అప్పుడు గూడెం తాలూకాలో పరిస్థితులు క్లిష్టముగానుండెను. బాస్టియన్ అనే తహశీలుదారు కంట్రాక్టరుగా నుండి రోడ్లువేయించి దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్నట్లు గవర్నమెంటు అరణాల కూలి శాంక్షనుచేసినా రెండణాలే యిచ్చేవాడు. కూలీలేమైనా గందరగోళము చేస్తే చావగొట్టించేవాడు. అతనిదగ్గర పనిచేసే సంతానంపిళ్లై కూలీలమర్మస్థానములలో మిరపకాయగుండకూడ చల్లి బాధపెట్టేవాడట. దానికితోడు గవర్నమెంటు అడవిని రిజర్వు చేయడం మొదలుపెట్టారు, అడవిలో వంటచెరకుకొరకు ఒక్కచెట్టయిన కొట్టుకొనుటకు కోయలకు, స్వాతంత్ర్యము లేకపోయెను. తమ పశువు

లచ్చుట మేయుటకు వీలు లేకపోయెను. ఇదివరలో కోయలకున్న స్వాతంత్ర్యము విధా. ఇది కూడ యిప్పుడు హరించబడెను. కాన వీజన్సీ అంతా అట్టుడికినట్లున్నది.

స్వరాజ్యమే అతని లక్ష్యము.

ఈ పరిస్థితులలో శ్రీరామరాజు తన స్వాతంత్ర్యయుద్ధమును లేవదీశాడు. అతని ఆదర్శమేమి? గూడెమునకు తాను రాజగుట కాతడు పితూరీని లేవదీసెనని గవర్నమెంటువారిచే నియమింపబడిన హాస్సెలుదొరగారు రిపోర్టు వ్రాసిరి. భూములు రిజర్వేషను, బ్యాస్టియను దుండగములు పితూరీకి కారణములని వ్రాసిరి. కాని యిది నమ్మదగిన విషయములుగావు ఏదైన ఉద్యమమును భగ్నముచేయుటకు ఉద్యమ నాయకునిపై స్వార్థపరత్వము నారోపించుటకంటె నీచమగుపద్ధతియింకొకటిలేదు. కేవలము బాస్టియను దుండగములు భూముల రిజర్వేషను మాత్రమే కారణములైనయెడల గవర్నమెంటు రెండునిమిషములలో "పితూరీ"ని అణచివేసియుందురు. వెంటనే బ్యాస్టియనును ట్రాన్స్ఫరు చేసి భూముల రిజర్వేషను కొంతకాల మాపియుండినచో "పితూరీ" దానంతట నదియే నాగిపోయెడిది. కాని అది "పితూరీ" కాదు. అది స్వాతంత్ర్య యుద్ధము బాస్టియను దుండగములు భూముల రిజర్వేషనువలన ప్రభుత్వముపై కోయదొరలలో జనించిన ద్వేషమును శ్రీరామరాజు ఊతగాగొని స్వరాజ్యము లభించినగాని శాశ్వతసౌఖ్యము చేకూరదని అతడు నిష్కర్షగా బోధించియుండవలెను. పంజాబు హత్యలు ఖిలాఫతు అన్యాయములవలన ప్రజలలో బ్రిటిషు ప్రభుత్వ విధానముపై జనించిన ద్వేషమును ఆధారము చేసికొని గాంధి స్వరాజ్యసిద్ధికై సహాయనిరాకరణోద్యమమును ప్రారంభించినట్లే బ్యాస్టియను దుండగములు భూముల రిజర్వేషనవల్ల కల్గిన ప్రభుత్వ ద్వేషమును శ్రీరామరాజు స్వరాజ్యసిద్ధికి యుపయోగింప జూచెను. శ్రీరామరాజు తనలక్ష్యము స్వరాజ్యమని అన్నవరంలో శ్రీ చెరుకూరి నరసింహమూర్తిగారితో స్పష్టపరచెను. స్వరాజ్యమే తన పరమావధియైనట్లు తనకు కుడిభుజములైన గాంసోదరులతో స్పష్టముగా చెప్పినట్లు ఒక పితూరీదారుడు కోర్టులో చెప్పెను. సి. ఐ. డి. సబిన్స్పెక్టరు గుండాల శ్రీనివాసరావుగారుకూడ కోర్టులో స్వరాజ్యముకొరకే యుద్ధము చేస్తున్నానని రాజు తనతో చెప్పినట్లు తెలిపినాడు. కాన మనమీనాటికిని ఆయనయుద్దేశం స్వరాజ్యస్థాపనమే యని రూఢియగుచున్నది.

స్వాతంత్ర్య యుద్ధము.

అతడు రెండేండ్లు ఘోరంగా ప్రభుత్వంతో పోరాడాడు — ఈ యుద్ధమునుగూర్చి స్వతంత్రముగ వ్రాయడానికి సావకాశము లేదు — గవర్నమెంటువారు ప్రకటించిన విషయములే ఆధారములు. సావర్కారు "భారత స్వాతంత్ర్య యుద్ధము" (Indian War of Independence) వ్రాసేవరకు "సిపాయిల కలహములు" అనే పేరుతో గవర్నమెంటువారు వ్రాసినదే నిజమను కొన్నాము ఏ ఆంధ్ర సావర్కారో బయలుదేరి గవర్నమెంటువారు ప్రకటించిన విషయములు కాక కొత్తచరిత్ర యేదైన వ్రాసేవరకు యిదియే మన కాధారము — మొదట ౧౯౨౨

ఆగష్టు ఆఖరువారములో చింతపల్లి, కృష్ణాదేవిపేట, రాజవొమ్మంగి స్టేషనులను కొట్టుటతో ప్రారంభమైన యుద్ధము ౧౯౨౪ మే ౭వ తేదీని రాజును చంపినామని గవర్నమెంటు ప్రకటించేవరకు ఘోరముగా జరిగినది— రాజుగారు అన్నవరములో కలిపిస్తేనప్పుడు ఆరు సార్లు రెండు పక్షములకు యుద్ధము జరిగినది. మొదటి ఐదు యుద్ధములలోను రాజుగారే జయించిరి. ఆరవసారి ఎదురుపోతూ వుండగా మలబారు ప్రభుత్వసైనికులు వచ్చి యుద్ధంచేసి వీరి నోడించినారు.

రా జు గా రు చ చ్చి రా !

౧౯౨౪ సం॥ మే ౭ తేదీని రాజుగారికిని గవర్నమెంటుకున్ను సంఘర్షణము జరిగినట్లున్ను ఆము రాజుగారు పట్టుబడినట్లున్ను, ఖైదీగా పట్టుబడిన పిమ్మట పారిపోయినట్లున్ను, పారిపోతుండగా కాల్చి చంపినట్లున్ను, [illegible] ఉద్యోగులు శవమును చూచి ఆనవాలుపట్టిన తరువాత దహనంచేసినట్లున్ను, గవర్నమెంటువారు తెల్పిరి. దానిపైవేసిన ప్రశ్నలకు సమాధాన మివ్వరు. ఎవరు పారిపోవ ప్రయత్నించెను? ఎవరు కాల్చిరి? పారిపోతూంటే కాలిపై నేల కాల్చలేదు? పంచాయతీ యెవరుచేసిరి? తీర్పు ఏమి? వైద్యపరీక్ష యెవరు చేసిరి? వారే యభిప్రాయమిచ్చిరి? ఈ ప్రశ్నలకింతవరకు సమాధానము లేదు.

3

జా త క చ క్రం.

చాంద్రమాన స్వస్తిశ్రీ హేవిళంబి నామ సం॥ ఆషాఢ శు ద [illegible] సూర్యోదయాది [illegible] గంటలకు జననము [illegible] లగ్నము [illegible] జననకాల కేతుమహాదశా శేషము సం ౦-మా ౧౨-౧౭ రోజులు ఇంగ్లీషు తేదీ 4-7-1897.

		శు	రబు
	రాశిచక్రము		కే
రా			గు/కు చం
	శ ల		

(శ్రీ భమిడిపాటి సత్యనారాయణగారు తమ కెవ్వరో యిది రాజుచక్రమని యిచ్చిరని వారి గ్రంథములో ప్రకటించిరి.)



గ్రంథవిమర్శన.

85. నిర్మలానందం (నాటకము)

గ్రంథకర్త:— బలుసు వెంకట రమణయ్యగారు, రామతీర్థం, సెట్టివర్తగ్రాము, విశాఖపట్టణం జిల్లా, వెల రు 0-8-0.

ఇది ఒక సంపూర్ణ [illegible] లేవు, నాటకరంగాన్ని ప్రదర్శించి సభికుల మెప్పించటానికి చింతామణిలోనున్న శృంగారంగాని, [illegible] ఖాయిలోనున్న [illegible] ప్రదేశాలగాని యిందులో లేవు. పాపం కవి [illegible] సంస్కృత కళాశాలలో సంస్కృతం చదువుకొంటూన్న వారగుటచేత కాబోలు మాతృభాషాపాత్యం అబ్బలే. అయితేనేం మంచివులో వున్న భావాల్ని కర్మయోగి సన్యాసయోగి తారతమ్యాల్ని, అణచుకోలేక యీగ్రంథం వ్రాశారు. దేశసేవ చేయటానికి యీశ్వరసేవ చేయటానికి ఆ ఆశ్రమాలు అక్కర్లేదు. మనోనైర్మల్యం కావాలని గ్రంథకర్త అభిప్రాయం. అందులో [illegible] అయితే పుస్తకాన్ని [illegible] అదే [illegible].

86. తులసీ రామాయణము.

(అయోధ్యాకాండము)

గ్రంథకర్త:— భాగవతుల నృసింహశర్మగారు, ప్రాప్తి ప్రకటిత వేగుజుక్క గ్రంథమాల, [illegible] బరంపురం, గంజాంజిల్లా. వెల రు 1-0-0.

మొదటిభాగము నిదివరకే విమర్శించుభాగ్యము మాకు లభించినది. [illegible] గ్రంథమంతయు నిర్వచనము. రామాయణము నెరుగనివారుండరు. ఒక పద్యము నిట నుదాహరించెదము,

గీ|| అగ్రగామియై శ్రీరాము ♦ డరుగుచుండ
వెనుక సౌమిత్రి వినతుడై ♦ యనుగమించె
మాయ, పరమాత్మ జీవాత్మ ♦ మధ్యమునను
బలుకుకైవడి సీత గ ♦ న్పట్టెనపుడు

రెండు భాగములలో షుమారు 3000పద్యములుగలవు. వెలువ రు 2-8-0.

87. నళిని.

గ్రంథకర్తలు:— వెంకట కాళిదాసకవులు, విజయనగరం.

తప్పు యిగురుచ్చుకపోయే మండువేసగిలో పూనుపోక పోయటితనాన్ని వుపాశిస్తూ కాలంప్రచ్చే నవోన్మేకవాడు [illegible] యీ పుస్తకం [illegible] చూచి [illegible] అస్వాదం. [illegible] గ్రంథమాల ప్రకాశకులు [illegible] కవులు [illegible] కాళిదాసకవులు ఆర్టే పుస్తకం [illegible] పరిశుద్ధ్యలూమాస్తే [illegible] రఘురామాయణం [illegible] భాసకేయుల [illegible] అలోచనా [illegible] హృదయాన్ని పాలయ [illegible] చేసింది [illegible] మూర్ఖులు [illegible] కస్తపాటు [illegible] [illegible] ప్రకృతిసిద్ధమై అనివార్యమైన [illegible] చల్లని [illegible] తెచ్చి [illegible] ప్రకృతిస్వాంతం [illegible] అనిర్వాచ్యమైన విర [illegible] నివేదించు [illegible] రాక [illegible] నిర్మల [illegible] కేలకు [illegible] చేసుకుంటూ సుఖ స్వప్నమయమైనట [illegible] మునిగిపోయాను. మరి [illegible] పగలు నిద్ర [illegible].

[illegible] ఏమిటా అని [illegible] శైలి భాషా భావం [illegible] పోషించినలీల [illegible] ఆలోచించాను. [illegible] లేకుండా హృదయసంచలనం కలుగజేయలేకపోయినా యీపుస్తక పఠనం పంటకాలంవలో ఒకు దుడుకులులేని డింగీప్రయాణంలా కనపడింది. భావం మనోజ్ఞంగాను వారి లౌకిక జ్ఞానాన్ని రసార్ద్ర హృదయాన్ని ప్రకృతి రహస్యాన్ని [illegible] సూక్ష్మబుద్ధిని తెలియజేస్తోంది.

తళుకులనెడి చెక్కుటద్దములలోన
ప్రణయ భావస్వరూప విభ్రమము తెల్ల
నీడదేర పరులకు గన్పింపకుండ
సాగనుగా తల్లియు డె [illegible] అగరుచుక్క.

ఆమె కవిత్ర మానసవిహంగం కాంక్షాగానభావలోక పరికల్పిత మార్గములందు రివ్వున నేగుట నవ్వులోన నవ్వు నాట్యంబుగా విరిసిన దృష్టిలోన దృష్టి ఇంపునింప నిముస మట్టు వారు నిలిచినారు. మాధురీగీతికా ప్రసన్న హృదయమై సంత్రిపోలె చెలించిపోయెను. పులకించి ప్రేమసంగీతము లాలపింప కరగిన రసపూర్ణ సుధాస్రవంతివలె చెలికత్తెలు గుచ్చిగుచ్చి అడిగె ప్రశ్నలు ఆ మాటలు బంగారమయ్యె మాకు ఇవన్ని ఒక్కమాటగా మన్ను ఆవరించి మేమెట్లా బ్రతుకుదాం అని అడిగాయి యజమాని ఆజ్ఞను నిరసించలేనిసింహంలా పూంఅ తిశామునసం. కథాభాగం యేమిటా అని ప్రశ్న. నలిని ఒంటరిగా చీకట్లో ప్రకృతి సౌందర్యాన్ని కన్నారా చూస్తూ నీరద ఘన భీకరాకృతుల భ్రామెను చీకటియందు నిల్చుట దగ్గుత్తికతో యేస్పుట ప్రకృతియొక్క సానుభూతి ప్రభ రాగమనం భ్రమరా, భ్రమరా, భ్రమరా భయంబుచే అవశతందియుంటి కనుమా యెటు గుడియు కొట్టుచుండెనో ఆసే పలుకులు నీయందు గూర్చినంతి సర్వజన మానసాల్లోని దయారసాన్ని పురలి పుష్పాంగేట్లు జేయు గల్గటం ప్రేమగుని మందలింపు ఇంతమట్టుకు ప్రథమాశ్వాసం అయింది. రెండవ దాంట్లో భ్రమరునిరాక సానుభవ సౌఖ్యస్ఫూర్తికై సంభ్రమాకులితంబై ప్రేమమార వచ్చినవి కన్గొమ్మింక మోదమ్ము నన్ హృదయమందు హృదయము ఏకభావము నొంద నాయ కలియుట అక్కడతో కథలో రెండవభాగం అయిపోయింది. మూడవ భాగంలో ప్రాతఃకాల వర్ణనం చెలికత్తెల పోటుమాటలు నాయికానాయకుల సంగమం వివాహం అయింది. తరువాత సాయంసమయాన్న యమునాతీరాన ఒక్కతే వేణుకసంగతుల్ హృదయలీనగాన మాధురిన్ పాడినట్లుగా ఒక మానసాభిభూతిలో పుండటం అంతలోనే భ్రమరుని సందర్శనము భావోద్రేకోత్సాంతయై శైవలినీ జలంబుల ప్రియాదావసచే తూలటం భ్రమరునిచూడా అవిచ్ఛిన్న అనుసరించట. ఇదిమాకే పరికి కరుణరసపూర్ణాంతం చెయ్యాలని చేసినట్లుగా తోచింది. ఇదులలో పల యిప్పటికిని తదీయ మధురగానమాలించియున్న మీకంబోకంను శ్రావ్యమోహన మధురస్వరంబునందు గాద్గదికతో పాడు దుఃఖంపుగీతి యీ పద్యం తననంతటతాను నిముష నిముషానికి నానుస్వానాలో ధ్వనించడం మొదలుపెట్టింది.

ఇందులోని పాత్రలు నలిని భ్రమరులు కాదు సారూప్యాలు. కవిత్రాత్రి ఒంటరిగా వీరు పుడమిని శైలి పొందగనంటా పంగొత్తుతుంది. అన్నీ బాగా నేవున్నవి.

(— వాను)

88 కాంతం కథలు.

గ్రంథకర్త:— మునిమాణిక్యంనరసింహారావుగారు భీమవరం.

సాహిత్యసమితి ఆంధ్రసాహిత్య పురోభివృద్ధికి చాలా తోడ్పడిందని దేశం అంతా నమ్ముతూంది. కవిత్వంలో నూతనమార్గాల్ని అవలంభించిందని గేయాలని భావసౌకర్యంకోసం సృష్టించారని నవలానవల కథానికలకు మల్లే గ్రాంథికమా గ్రామ్యమా అని దేశం అంతా ఆలోచించేవాళ్లలో తెగించి ధైర్యంచేసి వ్యవహారికాన్ని చిగిర్చిన పువ్వులతోగా తయారుచేసి లోకానికి చూపించారు, ఇదంతా కాదనడమెట్లా ?

కథలు రాయడంలో దీక్షితులుగారు అందరికి అన్నగారు. కథన సాహిత్యంలో తావుందని గ్రహించి భావమూ ఒక అనుభవమైతే దాన్ని రసోచితమైన కావ్యాన్ని చేసేందుకు పూనుకున్న పాట్లన్నీ పడి చేతగాని వాళ్లు కొందరు వర్ణాడంబరంలో పూసిన ఒకభీకరాకృతిని తయారుచేయడం చూచి అనుభవం మొందవలెనంటే అంతే కథావస్తువుగా గ్రహించి చిన్నతనాన మనము గుసగుసలు ఒళ్లోకూర్చుని వినేకథల్లా తయారుచేయడం మొదలెట్టారు. అనుభవాన్ని వారు మరవరు. చదువరులని మరవలేదు.

నరసింహారావుగారి కాంతంకథలుకూడా యీపద్ధతిలోనే. చదువుతూన్నంతసేపు మహానందంగా సమ్మర్లో స్పెన్సర్ డ్రింక్‌లా వుంటాయి. వీరికథల్లో Suttle Humour చాలా వుంటుంది. వీరి సంభాషణలు చాలా హృద్యంగా వుంటాయి. అందులో నాయిక మాట్లాడే ప్రతిమాటా చురుకైన సలస్త్రీ చెప్పే జవాబులాగా కనబడుతుంది. స్త్రీహృదయం ఎంతగానో వీరే బాగా గ్రహించారు. అది వారిసొమ్ము. చాలా అదృష్టవంతులు. కథ నడకలో యేమాత్రం అడ్డువుండదు. చాలా సాఫీగా వుంది వీరికాలం కథలువ్రాయడంలో. అన్నిటికన్నా ఘాటైనయైన కాంతం భర్తకు తనవేదన్ని తెలియచేయడానికి ఇల్లిన పుణ్యగడ భర్త నిర్విణ్ణుడై పోవడం మరు ద్రామన్నా మనపురావు

చివరకు తోచిందేమంటే నరసింహారావుగారుకూడా మంచి కథకులని నాకు తోచిదేమంటే ఇంగ్లీషులో కతాల్చిన స్వరూపాన్ని యిప్పటికి తాల్చలేదని. పెద్ద అన్నగారిగా భాషా సాంప్రదాయాన్ననుసరించి మనకథను కూడా సంస్కరించి దివ్యస్వరూపాన్నిచ్చి మన సాహిత్య సరస్వతికి కానుకనిత్తురుగాక.

(— దాసు)



మచిలీపట్టణము

సంపుటము ౩ | జూలై 1928 | సంచిక ౮

మానవనైజము.

యుగ యుగములలో మానవనైజ మొక్క రీతిగనే యుండును. దేశ కాల పాత్రములు మారినను, అనుకరణము తప్పని సరిగ కన్పించును. వ్యక్తి జాతిజీవితములలో నిదే వ్యక్తమగుచున్నది. కనుకనే చారిత్రక పరిణామమందొకేవిధమగు నొడుదుడుకులను గాంచుచున్నాము. 1919 లో సంభవించిన పంజాబు దురంతములు, హిందుదేశమునకు బ్రసాదింపబడిన సంస్కరణములు, నాటి పరిస్థితులు నేడు తిరిగి మరియొక రూపమును దాల్చుచున్నవి. సైమను కమీషనువారు మనకేవో సంస్కరణముల బ్రసాదింపనున్నారు. మరియొక ప్రక్క బార్డోలి సమస్య విషమ దశకు వచ్చుచున్నది. సీమలో వింటర్టన్ ప్రభువు, బొంబాయిలో గవర్నరు విల్సన్‌గారు బార్డోలి రయితులపై కత్తుల దూయుచున్నారు. బార్డోలి రయితులు ఆనందోత్సాహములతో మొక్కవోవని పట్టుదలతో నాత్మ త్యాగమునకు సంసిద్ధులగుచున్నారు. వారి నాయకుడు వల్లభాయిపటేలు గవర్నరుగారి బెదరింపులను తృణీకరించి వైచినాడు. రేపో మాపో వల్లభాయిపటేలుకు కారాగార వాసమును తప్పదు, అంతట గాంధి మహాత్ముడు సమరరంగమునకు దుముకకను తప్పదు. గాంధి మహాత్ముని సత్యవ్రతముయొక్క పటిమను వెల్లడించుటకు తరుణమాసన్నమైనది.

ఈ లోపున సైమనుకమీషనువారు సంస్కరణములను తయారుచేయుదురు. వీరి ప్రయత్నము కొండను త్రవ్వి యెలుకను బట్టినట్లుండును. ఒక వంక నిరంకుశము సాగించుచు, మరియొక వంక సంస్కరణముల బ్రసాదించుచు నుండవలసిన పరిస్థితులు నేడు కానవచ్చుచున్నపుడు 1919 పరిస్థితులు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. వీరధీరులు జైలుకు బోవుట, సంస్కరణల ప్రసాదము, తిరిగి రాజకీయ ఖైదీలవిడుదల వీటినన్నిటిని మరియొకమారు హిందుదేశ చరిత్రయందు జూడక తప్పదు.

కాంగ్రెసు అధ్యక్షత.

గాంధిమహాత్ముని ఉద్యమమును చేతి యింద కను నామోదించుచున్నదా? సంపరాధులగు బార్డోలి రయితులకు చేకమంతియును యిచ్చుటగ నున్నదా? లేక వసపాటలు లేని బార్డోలి రయితులు ప్రభుత్వముపై [illegible] పాత కొట్ల పన్నిరద్దు శిస్తులను చెల్లించుట కంగీకరించుచున్న వారిపై ప్రభుత్వము యుద్ధమునకు దిగవలెను? నేడు బార్డోలి పరిస్థితులు [illegible] యావద్భారత దేశమును గలుగ జేయుచున్నా? స్వరాజ్యవాదుల శాసన సభల వల్లాట్టోపములు, లోపలికి బోవుట వెలుపలికి వచ్చుటలు, సీమ ప్రయాణములు, స్వాతంత్ర్య తీర్మానములు, శాసనోల్లంఘన బూటకపు తీర్మానములు నేడెంతవర కుపకరించుచున్నవి? ఏం పరిస్థితులు సఫలము కానపుడు గాంధి మహాత్ముడు తిరిగి నాయకత్వము వహించ వలసిన యవసరము సృష్టించబడలేదా? ఈ ప్రశ్నల నాలోచించినపుడు కాంగ్రెసు అధ్యక్షత కర్హులెవరు? పేరుప్రతిష్ఠల నొందిన స్వరాజ్య నాయకుడగు పండిత మోతీలాల్ నెహ్రూగారా? లేక కిరీటము లేకుండగా రాజవలెనుండి అఖిల బ్రిటిష్ సామ్రాజ్యము నెదుర్కొనుచున్న వల్లభాయి పటేలుగారా? పటేలుగారిక చాల పనులున్నవి, బార్డోలి భారము వారిపై బడియున్నది, అందుచే పండిత మోతీలాల్ గారే అర్హులని గాంధిగారనుచున్నారు. నేనర్హుడను గాను, వల్లభాయిగారు తగినవారని నెహ్రూగారనుచున్నారు. ఈ సంభాషణ [illegible] వలె మీరు దయచేయండి అంటే మీరు దయ చేయండి అన్నట్లున్నది. గాంధిగారు చెప్పినది సత్యమేయగుట నిశ్చయము. నెహ్రూగారు చెప్పి నది ఆత్మవినయము (Modesty). నెహ్రూగారు గొప్పవారు కాదని యెవరనజాలరు. 1919 లో భారతదేశమును ఘోరాంధకారమున నడిపిన యోధానుయోధుడు. 1919 లో అమృతసర కాంగ్రెసు కధ్యక్షునిగ నెన్నుకొని భారతదేశము ధన్యత జెందినది. ప్రతివారికిని కాలమాన పరిస్థితులున్నవి. నేడు మనకు కావల సినది వల్లభాయివంటి శూరాగ్రేసరులు, నెహ్రూవంటి రాజకీయ తంత్రజ్ఞులు కాగ జేసిన ప్రయోగము కాంగ్రెసు అధ్యక్షత కొరకు వదలుకొన్న, నేడు తానర్హు[illegible] వల్లభాయిగారే తగినవారనియు చెప్పుట ఆత్మ వినయము కాక మరేమగును?

ఇటు చూడుము.

ఆత్మ ప్రశంస [illegible] జూడిన, దాస్య [illegible] మహాత్ము సమ్మతి బద్ధులగు బార్డోలి రయి తులను, వారి నాయకుడగు వల్లభాయిగారిని అటుచూడుము. దాస్యకారకులును, నాయక శిరోమణులగు నీ దక్షిణ ఇండియా రైల్వే వారిని చూడుము. రైళ్ళు తలక్రిందులగు చున్నవి. గొల్లలేని గొర్రెల మందలవలె త్రుం [illegible] అపాయములు చాల మంది [illegible] కాని ప్రభుత్వవిధాన ములో నెక్కడ విచారణ [illegible] తిలకింపుము. [illegible] రైల్వే [illegible] వారికిని, అటు అహింసావాదులగు బార్డోలి రయితులను ఒకే విధముగ ప్రభుత్వము బెదరించుచున్నది. విడుగు నకును బిడ్డ [illegible] నొక్కే [illegible].

దాసబోధ.

(వేదాంతశాస్త్రము)

ఈగ్రంథ మాంధ్రభాష కనువాద్యముగా [illegible] కాగము, మహా [illegible] గ్రంథమును శ్రీ [illegible] సమర్థ రామదాసు [illegible] మహారాష్ట్రము [illegible] కీగ్రంథము వరియము తెలుగు. ఈసమర్థ రామదాసు మహానుభావుడైన శ్రేష్ఠుడై ఆజన్మ బ్రహ్మచర్యములో తన [illegible] జీవితము గడిపి శ్రీరామచంద్రుని సాక్షాత్కారము బడసిన ధన్యుడు. పండ్రెండు సంవత్సరములు ఘోర తపము గావించి శ్రీరామానుగ్రహము సంపాదించి పిదప పండ్రెండు సంవత్సరములు [illegible] పర్యటనము చేసెను. [illegible] మహా పండితులతో మతవివాదము గావించి రామదాసీయమను నూతన మతము స్థాపించిన సమర్థరామదాసు జీవితము పరమపవిత్రమైనది. తన వేదాంతానుభవము [illegible] మహోన్నతి దాసబోధలో మనోహరముగా నియమబద్ధముగా శాస్త్రానుకూలముగ [illegible] లతో బోధించియున్నాడు. భగవద్గీత, బ్రహ్మసూత్రములు, ఉపనిషత్తులు, శ్రీ భాగవతము లోనగు వేదాంత గ్రంథములయందలి సారాంశమంతయు నీ దాసబోధలో నిండియున్నది. ఈగ్రంథము హిందీ, బంగాళీ, గుజరాతు మున్నగు భాషలలో తర్జుమాచేయబడి, [illegible] మార్లు ముద్రింపబడినది. మహారాష్ట్రులు దాసబోధను వేదముగను గౌరవించునట్లు గౌరవించుచున్నారు.

[illegible] సమర్థ రామదాసు తపస్సిద్ధినొంది మహారాష్ట్ర దేశమునందు అడుగిడునప్పుడు ప్రజలు భోగలాలసులై యుండిరి. [illegible] [illegible] ఆధ్యాత్మికత్వమున స్థానమే లేకుండెను. [illegible], స్వత్వము కోల్పోయి నిర్జీవ [illegible] నుండిరి. అట్టియెడ ఆంజనేయుని యవతారమగు సమర్థరామదాసు నిత్యసాధ- [illegible] సమర్థనము, రాజ్యస్థాపనము అను [illegible] ధ్యేయమునందుంచుకొని శ్రీరామమందిరములు [illegible] మఠములు నెలకొల్పి భక్తసమూహమును వృద్ధిగావించి తన విజ్ఞానానుభవము గ్రంథస్థముగావించెను. శ్రీ శివాజీ చక్రవర్తి సమర్థులవారి పాదములు సేవించి శ్రీరామ మంత్రోపదేశముకొంది తదాజ్ఞానువర్తియై వర్తించి దేశము నంత తొలుత రక్షించి, పిదప ధర్మమును స్థాపించెను. శివాజీ రామదాసునకు గురుభక్తి సూచకముగా తన సామ్రాజ్యమును ధారపోసెను. కాని రామదాసు గ్రహించక తా నవలంబించినది ప్రజల నుద్ధరించుటకే యని తెలిపి ఆత్మస్వాతంత్ర్యము [illegible] స్వాతంత్ర్యము, రాజకీయ స్వాతంత్ర్యమును పౌరులకు బోధింపుమని యాజ్ఞాపించెను. శివాజీ రామదాసువారి సిద్ధాంతముల ననుసరించి గొప్ప సామ్రాజ్యము నెలకొల్పి భరతఖండ పవిత్రత నిలువబెట్టెను. శివాజీ ప్రభుత్వ [illegible] [illegible] [illegible] [illegible] రాజ్యము [illegible] [illegible] [illegible] రాజ్యము విడిచినచో ధర్మము నశించును. [illegible] గావించిన [illegible] నీగ్రంథమే [illegible] వలు [illegible] [illegible] సమర్థుడు దాసబోధ ప్రసాదించెను. ఇందుచే నీగ్రంథమేస [illegible] ధర్మము [illegible] తెలిసికొన వచ్చును. [illegible] సమర్థుని [illegible] [illegible]

కును రాజకీయానుభవములకును లక్ష్యగ్రంథము. ఇందు మానవజీవితమునం దైహికము యెంత వర కవసరమో పరమార్థమునుగడించు మార్గము లేవో విపులముగాఁ జర్చింపఁబడినవి. జనసామాన్యము తరించుటకై ఆత్మ స్వాతంత్ర్యము, రాజకీయ స్వాతంత్ర్యము, మతస్వాతంత్ర్యము గడించు విధము లేవియో పరమాత్ముని సందర్శించి కైవల్యముఁ జేరుటకు సులభమార్గము లేవియో మఱియు మర్మములు లేని యుపమానములతోఁ నిందుఁ జెప్పఁబడినవి. గురుకుల వాసముఁ జేసి యావజ్జీవితము శ్రమ జేసినను గ్రహింపరాని వేదాంతరహస్యము లీగ్రంథము నొక్కమారు పఠించిన సుబోధమగును. తక్కిన వేదాంత గ్రంథములవలెఁగాక యీ దాసబోధవలన దెలియున దేమన, "సంసారమునందుండి గృహస్థధర్మముల నాచరించుచు యీశ్వరసాన్నిధ్యము కేవల భక్తియోగమునవలంభించిన జేరవచ్చును సన్యసింపబనిలేదు. యోగాదులతో బనిలేదు" అనియే. మోక్షము నపేక్షించు ప్రతిమానవుఁ డీగ్రంథమును జదివి తీరవలయును. సర్వమతములవారి కీగ్రంథమునందలి బోధ సరిపడును. మహారాష్ట్రులలో విజ్ఞానము, రాజకీయ తృష్ణ, మత స్వాతంత్ర్యము లోనగు సుగుణము లుండుటకు దాసబోధయే ప్రధాన కారణము. ఏపాటి యనుభవముగాని పరిచయముగాని వేదాంతము నందు లేని ప్రతి మానవుఁడు యీగ్రంథమూలమున సమస్త వేదాంత రహస్యములు గ్రహింపవచ్చును. నీతితప్పక మెలంగుట; తనదేశమును దాను ప్రేమించుట; తానుతరించు మార్గమెఱుంగుట; ఇవి దాసబోధపఠించినంతన గలుగు మహాఫలములు. భగవద్గీతయొక్క భావము కర్మయోగమును తొలుత సాధించిన దీరామదాసే. అందుచే భగవాన్ తిలకు మహాశయుఁడు దాసబోధను శిరసావహించి తన గీతారహస్యములో నసాధారణముగాఁ బలుతావులఁ దీసికొని సమర్థునిపైఁ దనకుఁగల భక్తిని వెల్లడించెను.

సమర్థరామదాసు జీవితచరిత్రమంతయు గ్రంథాదినిఁ జేర్పబడినది. అందు సమర్థుని జననము, బాల్యజీవితము, తపస్సు, శివాజితో పరిచయము సమకాలిక పండితులతోఁ జేసుగొనుట, రామదాసు స్థాపించిన మఠకేంద్రములు, ఆయన కవితా విమర్శమును గూర్చిన చర్చ గలదు. తరువాత గ్రంథవిమర్శమునందు రామదాసునకుగల విజ్ఞానము, ఆయన దేశమునకు గావించిన సేవ, ఆ కాలము నందలి పరిస్థితులు, సమర్థుని యవతారావశ్యకత, శివాజితోఁ గలిసి యొనరించిన యమోఘ కార్యములు, హేగల్ అను పాశ్చాత్య వైజ్ఞానికునకు సమర్థునకు తారతమ్యము చర్చింపబడినవి. సమర్థుని రూపపటము, శివాజి రూపపటము మహారాష్ట్రయుగమునకు సంబంధించిన యనేక చరిత్రాంశము లిందుఁ గూర్చబడినవి.

దాసబోధ ప్రత్యేకించి వేదాంతశాస్త్రమని పలువురి విశ్వాసము. ఇది యానాటి రాజకీయ గ్రంథమని జాతీయవాదుల తలంపు. సాంఘిక గ్రంథమని సంస్కర్తల భావము. కేవల కవితా గ్రంథమని కవుల తలపు. ఏ భావముతో నారయువారి కాయావిషయములలోఁ ప్రమాణములు లభించును. ముఖ్యముగా నిందు జర్చింపబడినది వేదాంతము. జీవుని యుత్పత్తిమొదలు పరిణామమువరకుఁగల వివిధావస్థలు, జ్ఞానము గడించువిధము, నీతిజీవనములవడు తెఱఁగు, పరమాత్ముని సందర్శించురీతి, భజనవిధము యిందు స్పష్టముగా జెప్పబడినవి

సర్వకాల సర్వావస్థలయందును మానవ

జీవితమున కీగ్రంథము సరిపడును. తరింపదలచిన ప్రతి మానవున కీగ్రంథము ప్రధానసాధనము. రాజకీయ వాదులకు, సంస్కర్తలకు, వేదాంత విద్వాంసులకు, పండితులకు, పామరులకు సరిగ సమన్వయించు వేదాంత గ్రంథరాజమీ దాసబోధ యొక్కటియే. ఆంధ్రుల యభిమానోత్సాహములం జూరగొనుటకై యచిరకాలమున నీ గ్రంథరాజము మనోహరముగా శాశ్వతీయ గ్రంథమాలా పక్షమున ముద్రింపబడనున్నది.

ఆంధ్రీకృతమగు నీదాసబోధ హిందీ యనువాదమునకు సరియగు తెనుగు ఆంధ్రీకరణ కర్తలు శ్రీకృష్ణజీవితము, రామమోహను చరిత్రము, మయూరాసనము మున్నగు గ్రంథముల రచించిన కోణకంచి చక్రధరరావు పంతులు గారు వీరి మనోహరమగు శైలి చవులూరుచుండును. సర్వ విధముల నీగ్రంథము స్వతంత్ర రచనవలె వచనరచనతో సుబోధముగానున్నది.

మూలగ్రంథము డెమ్మి ¼ లో రమారమి 100 పుటలుండును. సమర్థుని జీవితము గ్రంథ విమర్శనము 100 పుట లుండును. చక్కని యాకృతిలో నీకృతి ముద్రించుటకు రు 1000 లం కావలసియున్నవి. ఆంధ్ర మహాశయులు గ్రంథ ముద్రణమునకుం దోడ్పడినచో సర్వసిద్ధముగా నున్న యీగ్రంథరాజ మనతికాలములో బయలు వెడలగలదు. ముందు వెల యొసగువారికి గ్రంథము పోస్టేజితో రు 4 లు, ఇతరులకు పోస్టేజి కాక రు 5 లు

గ్రంథ ముద్రణమునకుం దోడ్పడువారి నామములు గ్రంథమున బ్రకటించి కృతజ్ఞతం దెలుపుకొందుము. ఆంధ్రమహాశయు లీగ్రంథరాజము ప్రచురణమునకు దోడ్పడి సర్వాంగసుందరమగు నాంధ్రభాషలో దాసబోధ ప్రకటింపబడుటకు దేశీయుల జీవితములం బవిత్ర మొనరించుటకుం బ్రార్థితులు. గ్రంథప్రశస్తి తెలియుటకు విషయసూచిక నుదహరించుచున్నాము.

వర్షాకాలపు మేఘము.

"రసాస్వాదనుడు"

విధి విరామము లేక ప్రావృట్పయోధ
రంబ! వర్షింతు వేల జలంబునటుల?
అమల సంతోష జనిత బాష్పాలో యేమొ
నిలుపుకోలేని వేడికన్నీరో యేమొ?
పలుకు నొకటైన పలుక వస్పష్టమైన
ధ్వనుల గల్పింతు వందు భావం బదేమొ!
నిఖిల లోకంబు నీదు కన్నీటిలోన
తడిసెనో లేదో కనుగొన తడవతడవ
తొంగి చూచుచునుండె విద్యుల్లతాంగి
యేల కార్చెదవిట్లు కన్నీటి ఝరుల

మనకు గలదోయి కొంత సంబంధ మిపుడు
నాకు నీవలె బాధ లున్నయవి గాని
నేను నీవలె సతము చింతిలుదు గాని
కన్ను తడి కాదు నేనెప్పు కాలమందు
అన్ని కష్టంబులను హృదయాంతరాళ
మందు బంధించి పెదవులపైన నొక్క
చిఱునగవు తాండవింపంగ జేసి జీవ
యాత్ర సల్పుచునుంటి! నీవట్లుగాక
కార్చెదేటికి కన్నీటి కాల్వలిట్లు?

వివిధ విషయములు

గ్రీర్సన్ గారు.

సర్ జార్జి గ్రీర్సన్ అను నాయనకు 179 భాషలు వచ్చును. వీటన్నిటిని యీయన వ్యాకరణయుక్తముగ బఠించెనట. ఈయన 1873 లో ఐ. సి. యస్. ప్యాసయి వంగరాష్ట్రమున నుద్యోగమునందు ప్రవేశించెను. ఇవిగాక, 554 భాషలతో మాట్లాడుట మాత్రము వచ్చునట

పోలండు ఆచారము.

పోలండుదేశములో క్రాకో అను పట్టణము కలదు. అక్కడనొక వివాహము జరిగినది. వివాహ సమయములో వచ్చిన అతిథుల నందరిని పెండ్లికూతురు ముద్దుపెట్టుకొనుట ఆచారము. ఆ వివాహమునకు 7001 అతిథులు వచ్చిరట. పెండ్లికూతు రింతమందిని నుత్సాహముగ ముద్దుపెట్టుకొనగలిగెనట

చిరుతపులుల వేట

సాధారణముగా నిటువంటి క్రూరమృగములను కాల్చిచంపుదురు. కాని వాటిని బ్రతికియుండగనే పట్టుకొను ఉపాయ మొకటి కలదు. చిరుతపులి అడవిలో తిరుగుచున్నప్పుడు, చెట్లపైనున్న యాకులను కాళ్ళతో నిటునటు త్రోసివేయును. కనుక కోయవాండ్రు ఒకవిధమైన జిగురుపదార్థమును యీ ఆకులకు పట్టించుదురు. చిరుతపులి యామార్గమున పోవునపుడు యీ ఆకులు పాదములకంటుకొనును. ఆ జిగురు వదలించుకొనుటకై పాదములను తన ముఖముమీద రాచుకొని ముక్కును కళ్ళను జిగురుతో నింపివేయగా కళ్లు మూసికొనిపోయి దృష్టిని సంపూర్ణముగ కోల్పోయినవగుచున్నవి. అటువంటి సందర్భములలో చిరుతపులులను బ్రతికియుండగనే పట్టుకొనుచున్నారు.

వినోదములు.

మహారాజుల భవనములలో వినోదములకై [illegible] గన్పట్టును. [illegible] మహారాజాగారి భవనమునందు అనేక వింతవిషయములు కన్పట్టుచున్నవట. అచట నొక కొంగవిగ్రహమున్నది. సిగరెట్ కావలెనని వచ్చినప్పుడు కొంగతోకను నొక్కినయెడల దాని నోటినుండి సిగరెట్లు పడెడివట. ఈ సిగరెట్లను తనవద్దకు గొనివచ్చుటకు ఒక చిన్న రైలుబండి ఏర్పాటుగలదట. రైలుబండి నడకను కాలి బొటనవ్రేలితో మార్చుచుండెడివాడట.

విశ్వాసము.

ఆఫ్రికాదేశములో వేటాడుచుండగా నొక ఐరోపియను దేశస్థునకు ఒక ఏనుగు కన్పడెను. ఆ ఏనుగు కాలులో ముల్లుగ్రుచ్చుకొనుటవలన అపరిమితముగ బాధపడుచుండెను. ఐరోపియను దేశస్థుడు మిక్కిలి జాలిగొని ముల్లును తీసివేసి ఏనుగును వదలిపెట్టెను. తరువాత కొన్ని సంవత్సరములకు నాతడు లండను నగరములో నొక సర్కసునకు పోవుట తటస్థించెను. అచటనున్న యేనుగు నొకదానిని జూచినపుడు చిరపరిచయముగలదానివలె గన్పట్టెను. ఆ ఏనుగుకూడ నాతనిని గుర్తించి ఆతనివద్దకువచ్చి తన వీపుమీద నెక్కించుకొని మూడు రూపాయల తరగతినుండి పదిరూపాయల తరగతిలో నున్నత స్థానమున గూర్చుండబెట్టెనట.

మోటారు బస్సులు.

కలకత్తానగరములో వీటివలన 1926 సంవత్సరమునందు 67 మంది చనిపోవుటయు, 1066 మందికి గాయములు తగులుటయు సంభవించినది. ఆ సంవత్సరము రిజిష్టరైన బస్సులసంఖ్య 956. 1927 లో రిజిష్టరైనవాటి సంఖ్య 12[illegible]0. 1927 సంవత్సరమందు వీటివలన 103 గురు చనిపోయిరి. 1206 మందికి గాయములు తగిలినవి.

కీ. శే. మధిర సుబ్బన్నదీక్షితకవిగారు.

వీరు కావ్యనాటకాలంకారములు చదివి కౌముదియందు కొంతవరకు పఠించి యనేక గ్రంథములను రచించియుండిరి. కాశీమజిలీ కథలు అను 11 సంపుటముల గ్రంథమును రచించి లోకవిఖ్యాతిని గడించియుండిరి. గడచిన నెల 11 వ తేదీని వీరు మరణించిరని తెల్పుటకు చింతించుచున్నాము.

ఏది మంచివయస్సు?

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

మానవుని జీవితములో పది మొదలు ఇరువదియైదు సంవత్సరములవరకు ఫలప్రదము, సంతోషకరమునై యున్నది. బాల్యము ఆనందదాయకమైనను జ్ఞానముతో

కూడుకొని యుండకపోవుటచే దానిని బరికించుటకు గూడదు కాని 10 మొదలు 16 వరకు అవివాహితముగా నున్నచో కాలమునంతయు జ్ఞానసంపాదనకొరకును, జీవితాధారమును సమకూర్చుకొనుటకును వినియోగము చేయుచు సంస్కారమును కూర్చుకొని, స్వోపార్జితముగాని ఎక్కువ విచారము సాధారణముగా అగత్యము లేదు.

దేవులపల్లి అప్పలనరసింహముగారు.

నిత్యకల్లోలమగు లోకమున మనుష్యజీవితమునందు మంచి వయస్సేదియని నిర్ణయించుట నిశ్చయింతరము? వ్యక్తిగతముగా నీతిగా బోధకులును, జ్ఞానము, శక్తి కలిగియుండు బాల్యము మధ్యమము కన్న పాపరహిత్యము చేతను దేవత్వసమమని నీతిశాస్త్రము చెప్పుచున్నది. స్వర్గ మెట్టి వారలతో నిండియుండునని క్రీస్తు చెప్పెను. యౌవనము శక్త్యుత్సాహములతో నిండుగా కూడియుండును గాని జ్ఞానశూన్యముగా నుండుటచేత తప్పుచే తలను లోనగు చున్నదనుట సర్వవిదితము. వార్ధక్యము జ్ఞానము కలిగియున్నను లోకానుభవమునకు శక్తిని కలిగియుండదు తనకు పనికిరాదు. యోచింపగా యౌవనమే ప్రశస్తమైన కాలమని తోచును. కొంచెము విద్య, కులమర్యాద, జీవనోపాధి యున్నచో యౌవనముననే మనుజుడు సుఖింపవచ్చును. ఇతరులను సుఖపెట్టవచ్చును, జ్ఞానము సంపాదింపవచ్చును. గొప్ప ఆశయములను నెలవడజేసుకొని వాని ననుసరింప యత్నింపవచ్చునని నా యభిప్రాయము.

రాయసము వెంకటశివుడుగారు.

ఒకవిధముగా జూచినయెడల మానవజీవితములో నన్ని యాశ్రమములును, ఫలప్రదములును సంతోషకరములునై యుండవలసినదే. కాలాధినాథుడగు భగవంతుడు నిష్పక్షపాతబుద్ధిగలవాడు, లాభసౌఖ్యము లెల్లెడలను వెదజల్లియే యున్నాడు. బాధలను గుర్తెరుంగకయు, అసుఖములను గర్వముగ ననుభవింపకయును మనమే యంధకారములో దేవులాడుచున్నాము. ఏమైనను లోకానుభవము హెచ్చినకొలదిని జీవితము ఎక్కువ ఫలప్రదముగను, సంతోషకరముగను నాగలదు. ఇది ముఖ్యముగ సజ్జనుని యెడల నిజము. ఒక యాయభిప్రాయమే నిజమని చెప్పువాడను గాను.

పాలపర్తి నరసింహముగారు.

మంచివయస్సేదియో నేను నిశ్చయించి చెప్పనేరను. సుఖాసుఖముల వివేచన చేయగల బుద్ధికలిగినప్పటి నుండియు మన వయసు మంచిదనియే నా అభిప్రాయము. వయస్సును ఆరుభాగములుగా విభజింతము. 5 సంవత్సరములలోపల శైశవము; 5—14 వరకు బాల్యము; 14—18 కౌమారము; 18—30 యౌవనము; 30—55 మధ్యమము; 55 పైకాలము వార్ధక్యము. నేనిపుడు మధ్యవయఃకాలములో నున్నాను. కౌమారము దాటి యౌవనములో ప్రవేశించిననాటినుండియు మనము జీవితముయొక్క గౌరవమును గుర్తింప మొదలిడుదుము. మధ్యవయస్సులో అడుగుపెట్టినప్పటినుండియే మనము జీవితాదర్శములను అనుష్ఠానములో పెట్టి వాని ఫలాఫలములను అనుభవింప నారంభింతుము. పర్వతశిఖరమువలె జీవితాదర్శమును మానసమునుండి గుర్తింపనోడంగినప్పటినుండియు నాకొకవిధమైన సంతోషము కలుగుచునేయుండెను. నా యాదర్శములను జీవితములో ప్రవేశపెట్టుటకెప్పుడు స్వతంత్రత లభించునాయని నేను త్వరపడుచునే యుంటిని. ఇది యౌవనములోనే పొందిన సౌఖ్యము. తరువాత శక్తికొలది ఆదర్శముల ననుష్ఠింపుచు తప్పొప్పులవలన కలుగు కష్టసుఖముల ననుభవించుచున్నాను. ఈ కాలము గూడ నాకు సంతోషకరముగనే జీవింపదగినదిగనే యున్నది. ఇప్పుడు నాకు 42 సంవత్సరములు. ఇప్పటివరకు తిరిగి నన్ను నా జీవితమును జీవింపుచున్న సంతోషముతో జీవింపగలను. ఈశ్వర విశ్వాసముతో మనము జీవింపనేర్చుకొన్నచో మన జీవితములోని వయఃకాలములన్నియు ఆనందప్రదములనియే నేనెంచుచున్నాను.

తల్లావఝుల శివశంకరశాస్త్రిలుగారు.

మానవుడు ఏదో లక్ష్యము మనస్సులో పెట్టుకొని వస్తుతత్త్వము సమగ్రముగా గ్రహించక ఈ ప్రపంచములో ఉండి ఫలము లభ్యము అనే ఆశతో సాధనచేసే సమయము జీవితములో సుఖప్రదము. అప్పుడే కవిత్వముగాని శిల్పముగాని సంగీతముగాని, శాస్త్రముగాని, జగత్కల్యాణ ప్రయత్నముగాని ఆవిర్భవిస్తుంది. దీనికి వయస్సుతో పనిలేదు.

పార్నంది జగన్నాథస్వామిగారు.

మంచికాలము నడివయస్సు అనగా 30—45 వరకు అని నా అభిప్రాయము.

చింతా దీక్షితులుగారు.

దుఃఖముతో మిళితముగాని సంతోషము ఇంతవరకూ నా అనుభవములేదు. జీవితములో సుఖమూ, దుఃఖమూ,

వెలఁగా నీడావలె వుండదను నా అనుభవము. కాబట్టి జీవితములో యేఅవస్థా పూర్తిగా సుఖకరమని గాని చెప్ప వీలులేదు నా అనుభవమునుబట్టి ఏకాలము ఫలప్రదమో వ్రాయజాలను. భగవంతునిమీద యెప్పుడూ మనస్సు లగ్నమైవుండే భాగ్యము ఎవరికి లభిస్తుందో వారిజీవితము ఫలప్రదమనవచ్చును. నాకంటికి భాగ్యము చేకూరలేదు. ధనార్జనము, బిరుదులు తాత్కాలికమైనకీర్తి యిటువంటి దానినిబట్టి జీవితము ఫలప్రదమని అనుకోరాదని నా అభిప్రాయము. (భారతి)

పొగాకు దుర్గుణములు.

1. చుట్టలు మొదలగునవి రొక్కొక్క స్థలములలో దొరకనపుడు చపలచిత్తు లగుచుందురు.

2. ప్రత్యేకముగా ధనమును దహింపఁజేయుదురభ్యాస మనవచ్చును.

3. ధూమపానము చేయువారి పెదవులయందలి సహజారుణకాంతులు సమసిపోయి నల్లఁబారును.

4. హస్తములు చెడువాసనగొట్టును. కాల్చి యార్చిన మాలిన్యములు వస్త్రములలో దాఁచిన నవి దుర్గంధ వాసనావాసితములగును. అట్టి మహనీయులు పెద్దలసమీపింపఁ గొంకుచుందురు.

5. కాల్చిన వెంటనే నోటివాసన పోవుటకని మఱి యొక దురభ్యాసము తెచ్చికొందురు, అది తాంబూలములేక "మిఠాకిల్లీలు" వాసనద్రవ్యములు నములుట. వీనివలన జీర్ణరోగము ప్రవేశించును.

6. చుట్టకాల్చిన తత్క్షణమే కొన్ని నిముసముల వరకు గుండె దడదడమని కొట్టుకొని రక్తప్రసరణము త్వరితము చేయును. పిదప మందగించును. దానింబట్టి హృదయము బలరహితమగును. అట్టివారు పనిపాటు లశక్తులగుదురు.

7. లోనికి ధూమ మాఘ్రాణించుటవలనఁ బరిశుద్ధ వాయువునకు బదులీ దుర్వాయువు చేరును. అది కండరములకు బోవును. అందుచేత నవి యెదుగక గిడసబారి వెలవెల బోవును.

8. శ్వాసాశయములోని గాలి గోలములలో నీచెడు గాలి చేరుటవలన వాని యావరణపు గోడలపైఁ గాల క్రమముగా పెరిగి చర్మము గొరిగి రంధ్రములు చేయును. అనంతరము శ్వాసాశయ రోగముల కాలవాలమగును,

9. పొగాకుపసను మ్రింగినచో జీర్ణకోశములోఁ జేరి యొక్కొక్కసారి జఠరరస మూరకుండునట్లు చేయును. అరవము చెడును. పిమ్మట మనము భుజించినచో మరి జీర్ణద్రవము తయారుకాజాలదు అజీర్ణము పుట్టును.

10. హృద్రోగమువలెనే మనోరోగములు కూడ నంకురించును.

11. ఆలోచనాశక్తి యడుగంటును.

12. చంచలస్వభావు లగుదురు.

13. కప్పు మున్నగు చర్మవ్యాధులు కలుగును.

14. చుట్టలు కాల్చుటవలన నెన్నియో జనుపనార యంత్రములు బట్టలయంత్రములు విధ్వంసము లైనవి. బొగ్గుగనులుగూడ బాడయినవి. అందువలన లక్షలకొలది ప్రాణములు నష్టమయినవి.

15. ప్రతిమానవుడును దన యార్జనలో కొంత యీ వ్యసనమునకు వెచ్చించుచున్నాడు ఆధనమును గుటుంబ సంరక్షణాది కార్యముల కుపకరించును.

16. స్వతంత్రాలోచన పోవును. పొగాకునకు దాసు లగువా రన్యులకు బానిసలగుచున్నారు, మనోధైర్యము మందగించును.

17. నిద్రాహీనము పుట్టును.

18. జిహ్వకు రుచి గ్రహణశక్తి నశించును.

19. ముఖకాంతి పోయి నల్లబారును.

20. మూర్ఛాదిరోగము లంకురించి యాజన్మాంతము పీడించి పిప్పిచేయును.

21. కాల్చునపుడగ్నికణములు పడి విలువగల వలువలు తగులబడును. ఒకొక్కప్పుడు ప్రాణాపాయము గూడ ప్రాప్తించును.

22. పొగాకు విషము దేహమంతట వ్యాపించును. వారికి జనించు సంతతి కావిషము సంక్రమించి యాయుఃక్షీణము చేయుట, బలహీన మొనరించుట చేయును అందువలన భావిసంతత్యభివృద్ధికిఁ గంటకులమయి దేశ నాశనమునకు మూల బీజములను మనలో నుంచుకొను చున్నాము.

23. ఈయలవాటుగలవారి బిడ్డలకా లమృత్యువు వాతఁబడుచుందురు. అందులకు మనమే మూలమని తలంపక యజ్ఞానముచే దుఃఖింతుము.

24. నపుంసకత్వము కలిగి పురుషత్వము కోలుపోదురు. (భారతి)

పద్మిని.

శ్రీ॥ తులశమ్మగారు.

శ్రీకరంబై యొప్పి చిక్కగా కళిక
తేజంబు వెడలెను దిక్కులకైన కోటి
నాదంబు వెడలె హృద్యమ్ము లీనంబునుండి
వేదనినాదమై విశదమై యింపుల
భరతపక్షులుపల్కె ప్రొద్దుటిపూమీద
కలకలారావ సంకలితమ్ములగుచు
కుక్కుటమ్ములు కూసె కొక్కొరోకోయనుచు
తూరుపు కొండపై జేరె రాగంబు
రాగంబులో తేటి రంజిలం బాడంగ
తేటలో బొడసూప బింబమువిమూట
వల వల వేగె నుత్పలములు జోంగె
అంత పద్మిని మోహములరి జేవేగ
గాఢ కౌతుకమునం గన్నులు వెలిచి
పతిరాకం దలపించు భంగి తాంగాంచి
నాథుని రాక కానందంబు మించి
చెలి యలంకారంబు చేకొననెంచి
రింగులు వారగా ముంగుకుల్ దువ్వి
పుష్పాడి కుంకుమ బొట్టుగా బెట్టి
తనయింటిలో దిని తలివార నోంజగి
నిద్రజెందెడు తేటి నెలతను జేరి
నీకెంత నిద్దురే నీల సుగాత్రి
నిదుర కంటికిరాదు నిలుకడ లేదు
ముమ్మూర్తులకు దాన మొదలైనవాని
మూడుగుణంబుల మూలమౌ వాని
పరమపావనము నాబహు పుణ్యఫలము
నాక శాంధకుని నా పలివాని
నాపాలిదేవుని నాకు కాణాచి
నా యభీష్టంబుల నాయేకగతిని
బాలభానుని నీవు బ్రతిమాలి యింటికి
తేటిబోటికి తోడి తేవమ్మ వేగ.

చూచెదేలని సంగారాది చందమున
ముద్దరాలవు గావు మూర్ఖవు గావు
నాపతి నెఱుగవా నాతిరో నీవు
పలికిరో నేనొక్క కలగంటినమ్మ
కలలోన దేహంబు కంపించెనమ్మ
కంప బులో తెల్వి గంటినో యమ్మ
కలచిన చింతను నిక్కము నమ్మ మమ్మ
చెలువరో కలువకు చలువ లొసంగు
నవ్యాంగనకు సుధాసార మొసంగు
చలువల నెలవైన సార్వభౌముండు
రాజు లేనట్టి నారాణివాసంబు
చెరబట్టెనని గంటి జెప్పెడిదేమి
కన్నది మొదలేమి గానున్న యదిగొ
కూరుకు రా దేమి చేరువగలదో
కలగన్నయంతనే కలగె నామనసు
కలనాటి వెతదెల్పం గాంతుని గొంజుట
జని తోడి తేవమ్మ చయ్యన విభుని
సకి కిహపర సుఖసాధనం బతడె
అలసికంటిని నాదు నాప్తు లెవ్వారు

పతినె దైవంబుగా భావించు సతికి
పతిసేవకంటెను భాగ్యంబు గలదె
పతిలేని ప్రాణముల్ ధరియించుకంటె
ప్రాణంబు విడుచుట పరమ సౌఖ్యంబు
పతిని ప్రేమింపక బ్రతుకుటకంటె
జచ్చుటే యుత్తమసాధనం బతివ
పతితోడ బల్కని పల్కులకంటె
మౌనిగా నుండుటే మోదంబు సుమ్ము
అతని సేవయె నాకు ఆధారమనుచు
నీవెఱుంగుదు గాన నిలతరో పోయి
తేటిబోటిరో తోడి తేవమ్మ ప్రియుని.

ఆనందవనములో నమృత వల్లికను
ప్రేమ నీరము బోసి బిడ్డగా బెంచి
రాగంబు దళుకొత్త రక్తిమ పొడమ
చివురు లొక్కొక వింత చిత్రంబుజూప
పూవులో పిందెలు మురువు నింపంగ
పరవిరి పరిమళం బభినవంబుగను
క్రొందేనె వానలు గురియుచునుండ
మూసిన తలుపులు మూసినట్లుండ
వేసిన గడియలు వేసినట్లుండ
మందానిలుడు దొంగమాదిరి వచ్చి
సామి లేనట్టి యీనందు గన్పెట్టి
నాయింటిధనమెల్ల నాచుకపోయి
మధువాని నిద్రకు మరిగెతి నీవు
దొంగలు మనకెట్లు దొరకుదురమ్మ
వానిఁ బట్టుట కెవరివశ మగునమ్మ
ఫలతిరో యతనినే బ్రతుకనీవమ్మ

తరుణి నాయునుకింక తగులక పోదు
మాటలేటికి నీవు మనలకపోయి
తేటిబోటిరో తోడి తేవమ్మ ప్రియుని

అతివరో నేనెంత యాత్రితనముగ
అంత నెమ్మదిగ మాటాడవదేమె
ఆ కోపియింట నే నడుగిడ జాల
ననెను మోమోట నీకావంత లేక
అతని జాడ లెఱుంగ నలవిగాదందు
యిది యేమి చోద్యమే యింతిరో నీవు
నామాట దాటని నయశాలి వీవు
మనసు కలిసినట్టి మానిని వీవు
గమనవేగము గల కాంతవు నీవు
స్వచ్ఛందముగ నేగు వరణి నేరుతువు
నాయింట మెలగుచు నాయింట దినుచు
నాయమే యిటులన నాతిరో నీవు
మేలెఱిగిన యట్టి మెలఁతుక వీవు
భావంబు గమనించు పడఁతివి నీవు
అంతరంగము గాంచు నతివవు నీవు
త్వరితంబుగా జని తడఁబాటుగొనక
తేఁటి నాశిభునిటు తేవమ్మ వేగ

తూరుపుగాజన దోతెంచు మేడ
ఆ మేడ రతనాల నమరు సజ్జాన
జిలుగు బంగరు పాన్పు జేరి నిద్రింప
ఛాయా మనోనాథు జల్లనిగీతి
ప్రాగంగనామణి పాడుచునుండ

అచ్చట గందువే యతివ నావిభుని
ఆలోన వేవేగనరిగి యిష్టైన
నాకష్టసుఖములు నాకల్మిలేమి
దెల్పి వేవేగ నాదేవుని సిటకు
తేటిబోటిరో తోడితేవమ్మ నీవు

మందార మంజరిమాటునుండి
మావిమోకల చాలు మధ్యమునుండి
పున్నాగ తరువుల పొంతలనుండి
సంపంగి బాటల సందులనుండి
పుష్పాడి తివ్వల నొప్పుగా దాటి
తేన వాకల దేలు మానంపునాక
నెక్కి యవ్వలికేగు మింతిరో నీవు
ఆదారిలో నెవ్వరడ్డమైరేని
నీదారిc బొమ్మందు నిలువ బోకమ్మ
పుట్టినింటికివచ్చె మున్ను కలకంఠి
మెత్తని చిగుగును మెసవి హాయిగను
కొమ్మలలో డాగి గొంతెత్తి పాడు
వడుచు లందరు దాని పాటాలకించి
కూయునc గోయని గూయుచు నుందు్రి
ఆలింతు నా పాటయందువా నీవు
నీపాటకంటెను నీటులేవచట
నీకంటె నట్యాది నెరజాణగాదు
నీమూర్తికిని జాల నేరదామూర్తి
నీపాట విన్నంత నేపాటలైన
నా పాటివే నున్మి యతివరో వినుము
మూనాల ముచ్చట మూనాల మురువు
గమను కూతలతోడి కాలంబు గడిపి

యీవేళ యిటనుండి యేగును రేపు
కలకాలముండెడు గరితవు నీవు
అనిమిషులట్టుల నమృతంబు గ్రోలి
హాయిగా జరియించు సబలవు నీవు
కలిగిన సొత్తెల్ల గడుసార మెసవి
యెండేగునో యది యిక గానరాదు
దాని నేస్తముగూడ దగదమ్మ నీవు
నామాట మన్నించు నామదిc గాంచు
నాప్రాణపదమైన నాథునికొఱకు
త్వరితంబుగా నేగి ధవుని నాకడకు
తేటిబోటిరో తోడి తేవమ్మ ప్రియుని

ఇంకొక్కమాట నీ విది వినవమ్మ
ఛాయతో మాటాడు సమయంబునందు
ఛాయచేరువగల సమయంబునందు
తెలుపకే తెలుపకే తేటి నామాట
ఛాయను నెడబాయు సమయంబునందు
ఛాయ దూరంబైన సమయంబునందు
ఛాయ లోగిట లేని సమయంబునందు
తెలుపవే తెలుపవే తేటి యీ మాట
జాడలేదని నన్ను సాధింపcబోకు
పావకాళిముగ నాసామిని వెదకి
పైడి కొండలమీద పవళించినాడో
పడమటి లోయలో నడcగియున్నాడో
ముందె మందేహులు ముట్టినారేమొ
నాగవానంబులో నాగియున్నాడో
ఆతడుండెడు జాడలన్నియు వరసి
యెవ్వరు వినకుండ నీమాట దెల్పి
తేటిబోటిరో తోడి తేవమ్మ ప్రియుని.

ఒక చిన్న కథ.

ఒక దేశంలో ఒక రాజున్నాడు. అతనివద్దకు ఒక బీద వాడు వచ్చాడు. ఆబీదవాడు తన కూతుర్ని వివాహం మాడటానికి తనపేదరికంచే భయపడుచున్నాడని రాజు నుకున్నాడు. అనుకుని ఆ పేదవానితో "నాకూతురుతో పాటు ప్రస్తుతం సగం రాజ్యము వస్తుంది. నాతదనంతరం మిగతా రాజ్యం వస్తుంది" అని ఆపేదవాని మెడలో పూలహారం వేశాడు. ఆపేదవాడు హారమును మెడలో నుండి తీసివేసి "ఏమిటీ పిచ్చి" నేను పెండ్లి చేసుకోను' అని గట్టిగా అరచి వెళ్ళిపోయాడు.

కాని రాజుగారి కూతురుమాత్రం "యీపేదవానిని ఎటులయినా సాధించి పెళ్ళి అయినా చేసుకోవాలి, లేకపోతే ప్రాణాలైనా విడవాలి అని" అతనిని తీసుకు రావటానికి వెంబడించింది. రాజుగారు, అనుచరులు వీరిద్దరిని వెంబడించారు. ఆపేదవాడు కొన్ని మైళ్ళు నడిచి, కొన్ని మైళ్ళు పరుగెత్తి ఒక అడవిలో ప్రవేశించాడు. ఆ అడవి యితనికి చిరపరిచయమైనట్లుగా కనిపించింది. అడవిలోని మార్గాలన్నీ యితనికి విశదమైనవి స్ఫురించింది. ఇట్లుండగా సాయంకాలమై చీకట్లు వ్యాపించ మొదలైనాయి, రేచీకట్లో ఒక దూకు దూకి పేదవాడు మాయమై పోయినాడు. రాకొమారిత వెతికి వెతికి వేసారి నిరాశ చెందుకుని అడవిలోనుండి బయటికి పోయేమార్గం తెలిసికోలేని దుస్థితిలో ఒకచెట్టుక్రింద చతికిలబడింది ఇంతలో రాజును అనుచరులును సమీపించి "విచారింపకు. అడవిలోనుండి బయటకు పోయే దారి మాకు తెలుసు. అయితే యిప్పుడు గాఢాంధకారం అంతటా క్రమ్ముకుంది యిప్పుడు దారి తెలుసుకోలేము. ఇటుగో యిక్కడొక పెద్ద చెట్టుంది. దాని క్రింద యీరాత్రి విశ్రమిద్దాము. ఉదయం కాగానే లేచి పోవచ్చును" అని అన్నారు

ఆచెట్టుమీద ఒకపక్షి కుటుంబం గూడు కట్టుకుని కాపురం చేస్తూంది. ఒక మగపక్షి, ఒక ఆడపక్షి మూడు చిన్న పక్షులూ ఉన్నవి మగపక్షి క్రింద వున్నవారిని చూచి భార్యతో యిట్లు చెప్పింది. "చలి అతి తీవ్రంగా ఉంది. ఇక్కడ మన క్రింద అతిథులు వున్నారు. చలి కాచుకోడానికి వారికేమీ లేదు" అంతట మగపక్షి యెగిరి వెళ్ళి ఎక్కడినుంచో ఎండినపుల్లలను ముక్కుతో కరచు కొని అతిథులముందు పడవేసింది. వారు వాటి సహాయంతో మంట చేసుకున్నారు. పాపము మగపక్షికి మాత్రం తృప్తి కలుగలేదు. భార్యతో మళ్ళీ యిట్లా చెప్పింది.

"ఇప్పుడేంచేద్దాం. అతిథులకు తింటానికేమీ లేదు. వారు ఆకలితో వున్నారు, మనం సంసారులము. అతిథుల్ని మర్యాద చేసే లక్షణం గృహస్థుది. కనుక నా శక్తికొలది సహాయం చేయాలి నాశరీరాన్ని వారికిచ్చివేస్తాను" అని అనుకుంటూనే మంటలో పడుతూండగా అతిథులు చూచి రక్షించటానికి ప్రయత్నించారు గాని లాభం లేకపోయింది.

తన భర్త మంటలో పడిపోవటం చూచి ఆడపక్షి తనలో తానిట్లనుకుంది.

"చెట్టుక్రింద ముగ్గురతిథులున్నారు. వారికి తినుటకు ఒక పక్షే ఉంది. అది చాలదు. నా భర్త ప్రారంభించిన కార్యాన్ని అసంపూర్తిగా విడవటం నాధర్మం కాదు. కనుక నాశరీరాన్ని కూడా వారి కర్పించుకుంటాను" అని అనుకుంటూ ఆడపక్షికూడా మంటలో పడింది, మూడు చిన్న పక్షులును తమ తలితండ్రిలు చేసిన పనిని చూచి వారి పనిని అసంపూర్తిగా వదలటం బిడ్డల లక్షణము కాదని అనుకుని అవికూడా మంటలో పడ్డవి.

క్రిందనున్నవారు ఆశ్చర్యముతో చూడసాగారు. వారు తిండిలేకనే రాత్రి గడిపివేసి యిటువంటి ఉదారస్వభావం గలిగిన పక్షుల మాంసము తినడంకంటె తిండి లేక చనిపోవడమే ఉత్తమమనుకొని ఉదయమునలేచి యింటికి వెళ్ళారు.

మంత్రివర్యున కీవృత్తాంతమును వినిపించగా నాత డీక్రిందివిధముగ జవాబిచ్చాడు,

"ఓ రాజా, ఎవరి స్థానములో వారు గొప్పని నీవు దృష్టాంతపూర్వకముగా చూచావు. ప్రపంచంలో జీవించాలంటే ఆపక్షుల మాదిరిగా జీవించవలె. ఏక్షణమున కాక్షణము ఆత్మార్పణం చేసుకోటానికి సంసిద్ధంగా ఉండాలి. ప్రపంచాన్ని నీవు విసర్జించాల్నంటే, నీఅంత మైన కూతుర్ని రాజ్యాన్ని ఒక్కసారిగా తృణీకరించి వైచిన ఆ పేదవానిని అనుసరించు. నీవు గృహస్థుగా ఉండాల్నంటే యితరుల క్షేమంకోసం నీప్రాణాన్ని అర్పించుకో, కనుక అందరు తమ తమ స్థానాల్లో గొప్పవారే ఒకరికి విధికృత్యమైతే మరొకరికి విధికృత్యంగాదు."

శాంతనవుఁడు — శాంతము.

శ్రీ మాధవరావుగారు.

పాండవ విద్విషత్ప్రబల
వాహిని శాథ్యుఁడు నైశరాగ్రకో
దండ సముజ్ఝితాంబకవి
దారిత శత్రునికాయ కాయుఁడై
ఖండనముం బొనర్చు ప్రతి
భానిధిఁ బర్జయుఁ భీష్మగ్రీష్మ మా
ర్తాండునిఁ దుర్నిరీక్ష్యు సమ
రస్థలిఁ దాకగ నోడి రెల్లరున్.

గాండివ దివ్యసజ్జ సద
ఖండ శరాసనయుక్త దీర్ఘదో
ర్దండుఁడు, దేవదత్తభయ
దస్వన సంక్షుభితారి వీరుఁడా
ఖండల పుత్త్రుఁడేఁ గలగి
ఖండిత విక్రముఁడయ్యె దక్క రా
ణ్మండలి తాక నేర్చునా కా
భండన దండిత శత్రు మండలున్.

పాండుతనూజు దుస్సర వి
పద్దశనుం దలపోసి భీష్మ దో
ర్దండ శరాస నోజ్ఝితశ
రవ్రజ పద్ధతియుం దలంచి భీ
తుండయి శౌరి భీష్మ నని
ద్రుంపగ నెమ్మది నెంచె విద్విష
న్మండల మస్త్రఖండన వి
భాసిత విక్రమమైన చక్రమున్.

సన్నిహితమైన చక్రం
బు న్నంతసుతుండుఁ గేలఁబూని మహావీ
రున్నిర్ఝరిణీ సుతు భీ
ష్మున్నిర్దహియింపఁ గ్రోధపూరితమతియై.

అరదముడిగ్గి పగ్గముల
నర్జునుపై బడవైచి చక్రముం
గరమున దాల్చి రోష్టము వ్రి
కంపన మందఁగ భీతపేశలాం
బరమదిగూల నచ్యుతుఁ డ
పార క్రుధోన్మథితుండుబోలి ని
ర్ఝరవర పుత్రుపైఁ గవిసె
సంకులమై కురుసేన పారఁగన్.

తనుద్రుంపన్ వెసవచ్చు శౌరిఁ గని యా
త్మన్ సంతసంబంది చ
య్యన గాంగేయుఁడు స్యందనం బుడిగి స్తో
త్రశ్రీకుచుల్ హోమునం
గనువట్టన్ వినయం బెసంగ గరయు
గ్మంబున్ వెసన్ మోడ్చి శాం
తనయాలాపము లాడుచున్ వినతుఁడై
నందాత్మజున్ వేడెదన్.

ధన్యుం జేయగరావె! యాదవ! జగ
త్కళ్యాణ నిర్వాణ మూ
ర్ధన్యస్తుం బొనరించి ధన్యుఁడ నొన
ర్పన్ రావె! భీతిల్ల నీ
కన్యాయంబుగ జక్రముంగొనిన యం
తన్ రమ్ము మన్మస్తకం
బన్యాలోచన వీడి చక్రమునఁ ద్రుం
పన్ రాగదే మాధవా!

రాగదె మాధవా! యదువ
రా! భవదీయ సుదర్శనాయుధో
పాగత మోక్షపీఠము ని
తాంత సుఖప్రదమూర్తి యాగదే!
లోగొనవే వెసన్ సుజన
లోక నమస్కృత దివ్యమూర్తి! రా
వే గమనీయ మోక్షపద
విన్ దయసేయగ రావె! మాధవా!



జైమినీసూత్రముల విమర్శన

కరిగి వెంకటరమణయ్యగారు.

కలియుగమందు నాలుగువేల సంవత్సరములైన పిమ్మట జ్యోతిషశాస్త్రము శిథిలమై పోయినది. ఇప్పటికి కలియుగం ప్రారంభమై 5029 సంవత్సరములైనది. జైమిని వ్యాసులవారి శిష్యుడు. పరాశరమహాఋషివల్ల మత్స్యగంధి లేక యోజనగంధికి జననమయినవారు వ్యాసులవారు వీరు 18 పురాణములను కొన్ని వేదాంత గ్రంథములను రచించినారు. ద్వాపరయుగములో వ్యాసులవారు జననమైనట్లు భారతమందు కనబడుతుంది. నేటివరకు వ్యాసులవారు, వారణాసిలో మణికర్ణ ఘట్టములో పగలు 12 గంటలకు స్నానము చేసి కాశీ విశ్వేశ్వరుని దర్శించుచున్నారని వాడుకయున్నది. వ్యాసులవారు వుంటే వుండవచ్చును గాని జైమిని యున్నట్లు కనబడదు. అందువల్ల జైమిని ద్వాపరయుగములోనివాడయి యుండవచ్చును, ద్వాపరయుగమునకున్న కలియుగమునకున్న మార్పులు చాలా యున్నవి. ద్వాపరయుగములోయున్న స్థితినిబట్టి పరాశరమహాఋషి జ్యోతిషశాస్త్రమును వ్రాసినారు. వ్యాస శిష్యులయిన జైమినివారికి కొంతమార్పు కలిగినందున అప్పటి కాలమునుబట్టి వారు సూత్రములను చెప్పియున్నారు, ఇప్పుడు కలియుగము అవుటచే ద్వాపరయుగములో జైమినిచే చెప్పబడిన సూత్రములు అనుభవమునకు సరిపడునా లేక కలియుగములో క్రీస్తు ముందు రమారమి 50 సంవత్సరములు క్రిందటివారగు వరాహమిహిరులవారు మహాకవి కాళిదాసు, సత్యకీర్తి, శ్రుతసేనుడు, బాదరాయణుడు మణిత్థుడు, కుమారసింహుడు, మొదలగు కాలతంత్ర శాస్త్రజ్ఞాన కవులు విక్రమార్కుని సభయందు వున్నట్లు కనబడుతుంది. యిందుకు

శ్లో॥ శంక్వాది పండితవరాః, కవయస్త్వనేకే
జ్యోతిర్విద సమభవం శ్చవరాహ పూర్వాః
శ్రీవిక్రమార్క నృపసంసది మాన్యబుద్ధి
స్తైరప్యహం నృపసఖాఃకిల కాళిదాసః ॥

"సత్యో వరాహమిహిరో శ్రుతసేననామా
శ్రీబాదరాయణ మణిత్థ కుమారసింహాః
శ్రీవిక్రమార్క నృపసంస దిసంతిచైతే
శ్రీకాలతంత్ర కవయస్త్వపరే సదాద్యాః॥

అని బృహజ్జాతక గ్రంథమందు చెప్పబడియున్నందున వీరివల్ల చెప్పబడిన శాస్త్రప్రకారం ఫలములు సరిపడునా అని విమర్శించుటవల్ల చాలా మంచిదని నాకు తోచి జైమినిచే చెప్పబడిన సూత్రములను విమర్శించుచూయున్నాను జైమిని సూత్రములలో మొదటిసూత్రము విమర్శించవలసినదికాదు. ఎందుచేతననగా మొదటిసూత్రములో పూర్వజన్మమందు ఆర్జించుకున్న కర్మమువల్ల కలుగు శుభాశుభ ఫలములను చెప్పుతూయున్నాను అని చెప్పబడియున్నది.

జైమిని సూత్రములు.

సూ॥ అభిపశ్యంతిఋక్షాణి॥ 2.

సూ॥ పార్శ్వభేచ॥ 3.

సూ॥ తన్నిష్ఠాశ్చతద్వత్ ॥ 4.

అని చెప్పబడినవి. ఈ సూత్రములవల్ల గ్రహముల యొక్క, రాసులయొక్క చూపులు లేక దృష్టులు చెప్పినారు. అదృష్టులు యేలాగనగా,

12 రాసులు తమకు యెదురుగానున్న రాసులను చూచును. ప్రక్కనుకూడా చూచును, అందులోనున్న గ్రహములుకూడా అవిధముగానే చూచును అని వ్రాసినారుగాని యిందువల్ల యేరాశికి యేరాశి యెదురుగానున్నదో తెలియదు. జైమిని సూత్రములకు నీలకంఠం గారిచే రచించబడిన వ్యాఖ్యానమందు చరరాసులను స్థిరరాసులున్ను, స్థిరరాసులను చరరాసులున్ను, ద్విస్వభావరాసులను ద్విస్వభావరాసులున్ను చూచునని అందులోయున్న గ్రహములుకూడా అవిధముగానే చూచునని చెప్పబడినది. అపసవ్యచక్రములో చరరాసులను చరరాసులు, స్థిరరాసులను స్థిరరాసులు, ద్విస్వభావ రాసులను ద్విస్వభావరాసులు చూచునుగాని జైమిని చెప్పినట్లు చూడబడవు.

అపసవ్య చక్రము.

3/2	1	12/11
4	రాశి	10
5/6	7	8/9

గాని సవ్యచక్రముపై ఈసూత్రములయొక్క దృష్టులు తప్పవచ్చును.

సవ్యచక్రము.

12	1	2	3
11	రాశి		4
10			5
9	8	7	6

ఈ చక్రమువల్ల మేషము వృశ్చికమును, వృషభము తులను, మిథునము కన్యను చూచును. ఈవిధముగా 2 వ సూత్రము అన్వయించవచ్చును. 3 వ సూత్రమువల్ల ప్రక్కచూపులు యెట్లా అని సూచినయెడల సవ్యచక్రము వల్లనే చూడవచ్చును. అనగా మేషములోనున్న గ్రహము వృశ్చికమును, సింహమును, కుంభమును చూచును. ఈవిధముగా గ్రహములు చూచును అని జైమిని ఒక్కరే చెప్పినారా?

ద్వాపరయుగమునాటి పరాశర మహాఋషియొక్క గ్రంథములో

శ్లో॥ పశ్యంతి సప్తమాసర్వే, శనిజీవకుజాః పునః।
విశేషశ్చ త్రిదశత్రికోణ చతురశ్రిగాః॥

అనియున్నది అనగా అన్ని గ్రహములు తామున్న స్థానములనుంచి 7 వ యింటిని చూచుతారనిన్ని 4-8 యిండ్లను కుజుడున్ను, 5-9 యిండ్లను గురుడును, 3-10 యిండ్లను శనిన్ని విశేష దృష్టిచే చూతురని చెప్పబడినది. ద్వాపరయుగంనాటి పరాశరులవారు వ్రాసిన గ్రంథములో ఈచూపులు అంగీకరించినట్టు కనబడదు. కలియుగములోని గ్రంథకర్తలయిన వరాహమిహిరులుచే చెప్పబడిన బృహజ్జాతక గ్రంథములో 35 పేజిలో

శ్లో॥ త్రిదశ, త్రికోణ. చతురశ్రి, సప్తమా
న్యవలోకయంతి……………

అని చెప్పినారు.

అనగా శని 3-10 యిండ్లను పాదదృష్టితోను, గురుడు 5-9 యిండ్లను అర్ధదృష్టితోను, కుజుడు 4-8 యిండ్లను ముప్పాతిక దృష్టితోను, అన్నిగ్రహములు యేడవదృష్టితోను చూచునని వ్రాసినారు.

లఘుజాతక గ్రంథములో

శ్లో॥ దశమ తృతీయౌ నవమంపంచ
మౌ చతురష్టమాన్, కళత్రంచ
పశ్యంతి పాదవృద్ధ్యాఫలా ని
చైవం ప్రయచ్ఛంతి॥

సారావళి గ్రంథములో

శ్లో॥ సత్యం, పశ్యంతి, సదాగ్రహా
శ్చరణవృద్ధితసర్వే, త్రిదశ
త్రికోణ, చతురశ్ర, సప్తగతాః
ఫలం క్రమేణైవం॥

యవనేశ్వరుడు చెప్పిన గ్రంథములో

శ్లో॥ ద్యూపశ్చిమా షష్టమద ద్వితీయం, సంస్థావరాశేః
పరిహృత్యరాశిన్, శేషాః గ్రహాఃపశ్యతి, సర్వ
కాల మష్టేషు దేహం విహితదృశిష్టా నామిత్రిభే
దృష్టిఫలం సమగ్రం స్వ పాదహీనం చతురశ్రి
యోశ్చ, త్రికోణ యోరర్ధదృష్టిఫలార్ధ మాహుర్ద్ధ
శ్చిక్యసంజ్ఞే దశమేశపాదం॥

మాధవాచార్యులువారిచే చెప్పబడినది.

శ్లో॥ పూర్ణం పశ్యతి రవిజా స్తృతీయా,
దశమే, త్రికోణ మపిజీవః,
చతురశ్రం, భూమిసుతః
సితార్కబుధ హిమకరాః కళత్రంచ ॥

గార్గిచే చెప్పబడినది.

శ్లో॥ సౌరి స్తృతీయ దశమౌ,
గురు స్త్రికోణం, కుజస్తు
చతురశ్రం, పశ్యంతి సమగ్ర
మితరేచరణ వృద్ధ్యాథ సప్తమంసర్వే॥

సర్వార్థ చింతామణిలో

మా॥ పశ్యత్యసౌ భానుసుత స్తృతీయం,
మీనంచపూర్ణం చతురశ్రమారః
జీవస్త్రికోణం మదనంచసర్వే
పశ్యంతి దృష్ట్యా చరణాభివృద్ధ్యా ॥

జాతక పారిజాతకములో

మా॥ పాదేక్షణం భవతి సోదర మానరాశ్యోరర్ధం
త్రికోణయుగళే ఖిలఖేచరాణాం,
పాదోన దృష్టినిచయ శ్చతురస్రయుగ్మే
సంపూర్ణ దృక్ బలమనంగ గృహేవదంతి॥

అనగా అన్ని గ్రహములు 3-10 ఇండ్లను పాదదృష్టితోను, 5-9 యిండ్లను అర్ధదృష్టితోను. 4-8 యిండ్లను త్రిపాద దృష్టితోను, 7 వ యింటిని పూర్ణ దృష్టితోను చూచునని.

జైమిని చెప్పిన గ్రహ, రాశి, దృష్టులకున్ను వరాహమిహిర, లఘుజాతక, సారావళి, యవన, మాధవాచార్య గార్గి పరాశర, సర్వార్థచింతామణి, జాతక పారిజాతక మొదలగు గ్రంథములలో చెప్పబడిన దృష్టులకున్ను సరిపడవు. జైమిని చెప్పినవిధమున మరి యేగ్రంథమునందు, అయినా యీదృష్టులు చెప్పబడియున్నవా? అనినయడల శ్రీశంకరాచార్యులవారి శిష్యులైన శ్రీ పద్మపాదాచార్యుల వారికి శిష్యులైన పద్మనాభదైవజ్ఞ విరచితమయిన బృహజ్జీమినీ సూత్రములో నుంచి లఘుజ్జీమినీసూత్రమను గ్రంథము 1881 సంవత్సరంలో రచింపబడినది, ఆగ్రంథములో 3 పుటలో

8 శ్లో॥ పశ్యత్యాయంచగోరాశి రచగో నవమంతథా
సప్తమం ద్విస్వభావస్తు దృష్టిరారూఢగస్యచ॥

అనగా చరరాసులను స్థిరరాసులున్ను, స్థిరరాసులను చరరాసులున్ను, ద్విస్వభావరాసులను ద్విస్వభావరాసులున్ను అందుల గ్రహములున్ను చూచుకొనును అని.

9 శ్లో॥ చరోభయాదిపాదాద్యాః విలోమేనస్థిరోభయాన్
స్థిరార్చరోశ్చపాదార్ధ పాదోనాఖిలదర్శినః ॥

అనగా చర, స్థిర, ద్విస్వభావరాసులు క్రమముగా తామువుండు రాశినుండి 7-9-11 వ చర, స్థిర, ద్విస్వభావరాసులను చూచునప్పుడు తానువున్న రాసిలో 1-2-3-4 పాదములను అర, ముప్పాతిక, పూర్ణ దృష్టులచే చూచును స్థిరరాసి పాదములుమాత్రము పూర్ణము, ముప్పాతిక, అర్ధ, పాదదృష్టులచే చూడబడునని వుదాహరణ.

ముందు తక్కినసంగతులు వ్రాయబడును.

విద్యార్థిప్రబోధము

శ్రీ శేషాద్రిరమణకవులు.

మ॥ మహనీయంబగు నాంధ్రదేశమున జన్మంబొందినా వీవు, న
త్సహవాసంబున గ్రంథ సంతతులతో సాగించుచున్నావు, నీ
నహనోత్సేకము మాతృసేవకయి వెచ్చంబెట్టఁ గాంక్షించి యు
న్నహ సంవర్ధిత కీర్తిగై కొనుము విద్యార్థీ శుభాభ్యర్థివై ॥ 1.

సీ॥ తండ్రి నత్యవ్రతార్థము బలి యయ్యె లో
హితుడు నత్యైక సంగతుండు తొల్లి
తన వక్ష విజయసాధనకయి తెగటారె
అభిమన్యు సుతుండు బాల్యంబు నందు

నిజయోగ్యమై తన భవమును జాలించి
ఖండింపఁబడె శిరంబు తొల్లి
కలసినో వైరుల గెలిచి దేశాన కీర్తిఁ
బ్రజ లకందించిన కాలమున గ్రహించు
తే॥ గీ॥ దన్ని విధముల నాటికే యాత్మశక్తి
నిర్వహణమందు ముందు మెలఁగు నిల్చినాడు
నాఁటి త్యాగ మహాకథానకము లరయ
ఆనుమతింపఁగఁదయ్య విద్యావతార ॥ 2,
ఉ॥ జేసెడ పొట్టకై పరులఁజేరి తపించెడి విద్య సద్యయా
స్వీకరణమైన విద్యయైన నీకును జాతిఁ జేరు దెచ్చు వి
జ్ఞానము సుమ్ము; దైహిక విచారము లాపి సమగ్ర బోధన
శ్రీ నలయించి మాతృపద సేవ యొనర్పుమి సోదరాగ్రణీ ॥ 3.
సీ॥ తీసి తీయఁబట్టఁ జిక్కిన యుద్యోగపర్వాన జిద్దిన భావములను
కర్మయోగార్థ సంగతముగా గీతలఁదెల్పఁగించి నిలిపిన తిలకు సుధులు
ఐహికాన క్రీడని కోట తెనుగులో వేమన బాడిన విశ్వగీతి
ఇంద్రియ నిగ్రహమొహా మెడపఁగా బుద్ధుండు ప్రేమమై తెలుపు బోధామృతంబు,
తే॥ గీ॥ చిరపరాధీన సేవాతిశీర్ణమైన
యాత్మజాతికి బోధింప సదనుగాన
హృదయములఁ బట్టి దృష్టిపొంది కార్య
లాలసుఁడవగుమయ్య బాలక వతంస ॥ 4.
చం॥ కదనమునందు వైరి సకకాంతులఁ జెండియు రక్తధారచేఁ
బదనొనరించి రీ తెనుఁగుభాగము నంతియుఁ బూర్వవీరు లం
దుదయము నొందితీవు సమయోచిత ధర్మవివేచన క్రియా
స్పదమగు నార్షధర్మ పరిపాలన సేయఁగదోయి బాలకా ॥ 5.
చం॥ నడలని యాస్వతంత్రమును సంకెళులూడ్చెదొ; మాతృపాదముల్
తడిపెదొ కేఁడి నెత్తుటను, దైవ ముఖంబునుజూచి నేరు పే
ర్చెడ నిజ దేశసేవ సఖుపం దయణంబిడి లేచి రమ్మ నీ
కడపడి యాంధ్రమాతకు సనాతన కీర్తి ఘటించుతఁజా సఖా ॥ 6.
ఉ॥ పల్లెల నీడఁజాలక పరీవంచము జూడక యొంద తెందటో
బల్లిదు లున్నవారకట, భావ మనోహర నవ్యగీతముల్
మెల్లఁగఁబాడి యుందఱును మేల్కొలుపందగు వేళ బుద్ధి భో
గోల్లసనంబు మాని చను మోయి కుమారక! మాతృసేవకుఁడా ॥ 7

కథాపరిణామము.

(కొల్లూరు క్షేత్రశాస్త్రి గారు బి. యే., ఆం.గీ.సా.వ.)

ఆంధ్రభాషకు సంభవించిన యీ నూతన యుగమునకు భావకవితయు, చిన్నకథయు, ముఖ్యలక్షణములనుట విదితము. వన్నె గూర్చినను, భ్రష్టత నొసఁగినను, భాష కిప్పుడివియే ముఖ్యాధారములు. "భావకవిత్వ"మను పదము వాడుకలోని కెట్లు పోకినను వర్ణ్యజన బోధకమగు నొక గూఢార్థమున నది వెలయుచున్నది. కాని ఆపేరున "చలామణీ" అగుచున్న సరకు చాల విపరీతముగనున్నది అయినను, వాని దోషములు భాషలో నొక శాఖకే పరిమితములు కాని, సుబోధము కానంతమాత్రమున సంఘమున కెట్టి యాపదయుఁ దేఁ జాలకున్నవి.

చిన్నకథలు పూర్తిగ్రొత్తవి కావు. పత్రికలకు జందాదారులై పోషించుచున్న ప్రభువులు పత్రిక వచ్చుటతోడనే పాతకాలమునుండి వచ్చిన పెద్దమ్మాయి చేతికో క్రొత్త కాపురమునకు వచ్చిన భార్యచేతికో యిచ్చుటే కాని తాము పరిశీలింపకున్నారు. వారు ముందు చదివినచో నీ దిగువఁ జెప్పఁబడిన పత్రికల సంచికలను నిశ్శంకామనస్కులై యింటిలోని వారికి జూపలేరని నా నమ్మకము.

సుజాత; 1 సం॥ 3, 4, 8, 10, 11, 12 సంచికలు

సుభాషి; 1 సం॥ 2 వ సంచిక.

ఆంధ్రభారతి 2 సం॥ 6 వ సంచిక.

సమదర్శిని; 1928–29 ఉగాది సంచిక.

అందులకుఁ గారణమేమో క్రమముగ జెప్పెదను. ముందు, తెలుగుభాషలో చిన్నకథ యెట్లభివృద్ధి నొందెనో పరిశీలింతము. "నవలా" గ్రంథ మాలిక లందలి యనుబంధ కావ్యములు చిన్నకథలే. నవలయందుండు విశాల పాత్రపోషణమునకు నిందులో జాగా చాలదు. ఏదే నొక చారిత్రక విషయముగాని, లేదా కల్పిత సాంఘిక వస్తువుగాని తీసికొని యాత్మ్య సంప్రదాయోద్బోధకమగు నొక యితివృత్తమును వచించుట. ఈ కథాకథనము పూర్వగాథలను నేటి మాటలలో చెప్పుట "కల్పలత" కాలమునుండి నడచినది. ఇంగ్లీషువారి పత్రికలలో నెన్నింటిలో "Old Tales retold" అను శీర్షిక క్రింద, చాలకాలముక్రిందటి "Bruce and the Spider" ఇత్యాది కథలను పింతలకు బొమ్మలతో బ్రచురించెదరు. పూర్వకథ లందలి సూక్ష్మమగు నీతిబోధ విషయములు ఇంగ్లీషు వారి మన గొప్పదు.

కాని రాను సంఘసంస్కరణాభిలాష హెచ్చు కాఁగినపిదప, మన భాషలో కల్పిత కథలు బయలుదేరినవి. స్త్రీ విద్యావలని లాభములు తెల్పు నొక కథ, స్త్రీకి కించిత్ స్వాతంత్ర్యము నొసగుటచే గల యుపయుక్తి దెల్పు నొక కథ, యిట్లు బయలుదేరసాగినవి. రా. బ. కందుకూరి వీరేశలింగముగారి వితంతు వివాహ సంస్కరణము వచ్చిన పిమ్మట మన చిన్నకథ కొక నూతన రూపము వచ్చినది. స్త్రీ పునర్వివాహము శాస్త్రసమ్మతము కాదని వాదించి వీరేశలింగము పంతులుగారు కొంత గ్రంథము పెంచిరి. వారి తరువాత కొందరు సంస్కరణాభిలాషులు, సంస్కరణమును మరల శాస్త్రముతో ముడిబెట్టినచో సొగసుండదని తలంచి కథారూపమున నీతిసంస్కరణేచ్ఛ ప్రజలలో నభివృద్ధినొందింప నెంచి యట్టి కథలను వ్రాయ

దొడగిరి. ఇట్టి కథలను వ్రాసి యింకను వ్రాయుచున్న వారిలో శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారొకరు. తొలుత నీ కథలలో వితంతువునకు పవిత్ర ప్రణయము కల్పించి, తరువాత నేదో బలవత్కారణమునకు పునర్వివాహ మొనర్చుటకు ఘటింపఁజేసి, వీలుకాదో సాహసించి చివరకు పరలోకమున పవిత్ర పునరుద్వాహమును సృష్టించుచుండిరి. అనగా అప్పటికి బహిరంగముగా యిహలోకమున స్త్రీ పునర్వివాహము జరిగినట్లూహించుటకైన కథకులకు సాహసము లేకపోయె నన్నమాట. క్రమముగా సంఘభయము తీరినది. మంచికో చెడుగునకో వచ్చిన యీ యపూర్వ సంస్కరణమును చాల మంది యెదిరింప మానినారు. అందుచే బాహాటముగ వితంతూద్వాహ కథ లారంభమైనవి. కీ. శే. గురుజాడ అప్పారావు కవిశేఖరునివంటి సంస్కరణాభిలాషి తన "కన్యాశుల్కము"నందు కన్యాశుల్కమునే దూషించెను కాని, బుచ్చమ్మ పునర్వివాహ మహోత్సవమును నాటకరంగమున జరుప వెరచెను. అట్టిచో నీతరువాత వచ్చిన కథకులు కొందరు, రెండు పేజీలున్నర కథలో యేలాగో తంటాలుపడి యొక వితంతువునకు ద్వితీయ మంగళ సూత్రధారణమును సృష్టించుచున్నారు,

చిన్న కథకు సాంఘికేతివృత్తమే ప్రధానమనుట విశదము. సాంఘిక భావ గమనమును మంచి మార్గమునకుగాని చెడు మార్గమునకు గాని త్రిప్పుటకు చిన్నకథవంటి మనోంకుశము వేరొండు లేదు. చిన్న కథ తన యాశయము నెరవేర్చుటకు వ్యావహారిక భాషలో నుండుట వాంఛనీయమే. ఇట్టి సాంఘిక ప్రాముఖ్యము గల చిన్న కథను ఇటీవల కొందరు కథకులు యుక్తాయుక్త వివేచన రహితులై వ్రాయఁ జొచ్చిరి. ఆ బాలగోపాలముఁ జదువఁదగిన యాఖ్యాయికను కడుజాగరూకతతో వ్రాయవలెనను మాట వారు మరచిరనవచ్చు. బుచ్చమ్మవంటి యమాయిక వితంతువును గిరీశంవంటి fashionable upstart ఒకఁడు తన మాట చేర్పున నామె గంభీర ప్రణయతంత్రములమీటి తన ప్రోక్లా వ్యాపారమున నామెను తన వలలోనికి లాగి, యామెతో "ఉద్ధాయించి" Social Reform ఆచరించెననుటలో, గ్రిము కవి బ్రహ్మ వితంతూద్వాహమును నవ్వులాటలకు దింపెనే కాని, మరి యొండు కాదు. ఇటీవల బయల్వెడలిన వితంతు వివాహపు కథలలో మాత్రము up-to-date fop అయిన వానికిని అంతకంటె fashionable circles లో తిరుగుచున్న యొక యాంగ్లేయ విద్యార్థినీ వితంతువునకును కేవల విషయవాంఛా ప్రవర్ధితమగు కామాతిరేకము గూర్చి, యుభయులను పరస్పర సంఘామోదము మధ్యమున వివాహముచేసి, ఒకరి కొకరు బుద్ధబోధవంటి ప్రేమ పవిత్రతను నిరూపించుకొన్నట్లు చెప్పఁబడుచున్నది. ప్రేమ యందు పవిత్రత నారోపించుట, కథకుని యాశయమే కాని, యందులకు తగిన పాత్రల నేర్పరుపక-పోవుట హాస్యాస్పదము. కథానాయిక యగు వితంతువు కథానాయకుని కళ్ళద్దములు, తరంగరంగము కాంపింగు, "ప్రణయవల్లవాటు" మొదలగునవి చూచి మోహించినట్లే ప్రదర్శితమగుచున్నది గాని, యాంతరంగికమగు నిర్వ్యాజ ప్రేమానుభూతి నొందినట్లు పొడసూపకున్నది. పై వేషమునుచూచి మోహించుటలో యుచితమగు ప్రేమరసముండునని యెట్లూహింపఁగలము? ఇట్టి కథలచే సంఘమునకు

బహిత్రి సంస్కరణ బుద్ధి యుద్భవించునో లేక వ్యభిచార పథములందుఁగల విషయోద్రేక భావములు కలుగునో పాఠకు లూహింతురు గాక.

సంఘ ప్రళయకారకమగు నిట్టి వాఙ్మయములోనే, బొగ్గులలో వజ్రమువలె "కాంతం కథలు" బయల్వెడలినవి. మన సాంఘిక చరిత్రములోనే తత్కావ్యమునకు బ్రాముఖ్య మీయక తీరదు. పవిత్ర దాంపత్య ప్రేమానుభూతి నశింప సిద్ధమైన నేఁడు, చక్కని మాటలతో సరసములగు భావములతో, నొక యిల్లాలిని సృష్టించి, యామెకు గడుసుఁదనముతో పాటు నిర్మల భర్తృ ప్రేమఁగల్పించి విద్యతో బాటు వినయము జతపర్చి, భూషణాభిలాషతో బాటు సంసారము కూడికఁ జేయుబుద్ధి కుదిర్చి, యేతత్కావ్యకర్తలగు శ్రీ ము. నరశింహారావుగారు సంఘమునకు సంజీవిని ప్రసాదించిరి. స్త్రీకి స్వాతంత్ర్య మిచ్చుట మంచిదను భావముగల "కాంతం మగడు," కాంతం పురుషవేషమునందుండి యామె సోదరి శాంతం రూపము దాల్చి, యిర్వురు నొక గదిలోనుంటఁ జూచి యనుమాన పిశాచా విష్టుఁడయ్యెను. అప్పట కాంతమే స్త్రీకి పరపురుష సాన్నిధ్యము భర్తృ హానిహేతువని తెలియఁపర్చెను. ఇట్టి కథల నింకను వ్రాసినచో సంఘము కావ్యకర్తలగారికి ఋణగ్రస్తమగునని నానమ్మకము

ఇఁక పైనిచెప్పిన పత్రికల సంచికలేల గర్హ్యములో పరిశీలింతము ఆసంచిక లాంధ్రలోకమున సిద్ధ ప్రసంగసుకటుల భగవంతుని ప్రార్థించు మనః అట్టుగల శ్రీ గుడిపాటి వెంకటచలంగారి కథల నేయుద్దేశ్యమున పురుషులు గాని స్త్రీలుగాని, యసూయారహితులై చదువఁజాలరు. ఆంధ్ర ప్రకృతిలో, కాదు మానవ ప్రకృతిలో, సత్తి విపరీత సంఘటనము లుండునని యూహించుట మహాపాతకము, కేవల మసత్యము

ఇప్పుడు వారి కథలన్నియు విమర్శించుటకు దావు చాలదు. సంఘమునందు వారికిఁ గల యభిప్రాయము నెఱుఁగఁగోరువారు, వారి శశిరేఖ, సావిత్రి, చిత్రాంగి, మొదలగునవి చదువఁదగును స్త్రీపురుషజీవితములో "Free Love" ప్రణయ స్వేచ్ఛయే వారి ముఖ్యాశయము. అనగా పూర్వకాలపు స్వయంవరమని భ్రమపడకుడు స్వయంవరమునఁగైకొన్న మగనినైనను, ఏ Free Love Theory ప్రకారం సాజన్మాంతము కట్టుకొని యుండనక్కరలేదు. గడియకొక స్వయంవరమైనను తప్పులేదు. ఇంటలకు మానసిక సృష్టిజాలమే వారి యాదర్శము. శశిరేఖలో వారి కథానాయికయగు శశిరేఖకు, విజాతిస్త్రీయయినను గోర సంతతి పురుషమగలను నిరాటంకముగాఁ గూర్చినారు. "శశిరేఖ విమర్శనము" అని సుజాత 1 సం॥ 12 వ సంచికలో నొక ప్రతివిమర్శనము వ్రాసిన శ్రీ తే. వే. రామమూర్తిగారు, "గ్రంథకర్తగారు యితర కావ్యములఁజదివి మాటాడు" దని పాఠక లోకమునకు సురూప దేశమొసర్చిరి. అందుచే నీవ్యాసము వారికి ప్రత్యుత్తరముగా భావింతురని నమ్మెదను.

ఒక కథానాయికను బాటవెలఁది నొనర్చి వేరొకతెను యమధర్మరాజునకుఁ బనుపుకత్తెగా జేసిన విరకిసులు, తక్కుఁగల చిన్న కథలలో మాత్రమేను వెనుఁదీయుదురా? ప్రతికథయందు, సభర్తృకయుఁ బతివ్రతయునగు నొక సత్కుల సంజాత, చిరకాలమునుండి భర్తృపదారవిందము

లనే నమ్ముతోంది, సాధారణ సాంసారిక జీవనమున బిడ్డలంబాపలంగనుచు నిష్కల్మష హృదయముతో నన్న యొక కులస్త్రీ, యేవీధిఁబోవువానినో, పొరుగింటివానినో యుకస్మాత్తుగ జూచి, వాని నోటిపిసిగకొట్టునకో, కత్తెర తలకట్టునకో, వాని నవ్యాజముగ మోహించి, బిడ్డలనైన వీడి, మన్ను మిన్ను నెఱుగని కామమున వానితో వ్యభిచరించి సంఘమును తిరస్కరించుట, ఇదియే యితివృత్తము.

వీరి Free Love Theory ని విశదపర్చుటకు వీరి "బోధన (సుభాషి 1 నం॥ 2 సంచిక)" నుండి యొకభాగము నిటనుదహరింతును: –

"స్త్రీపురుషవాంఛ సహజం, మృగాల్లో పుణ్యపాపాలున్నాయా? మనుష్యుల్లో (భార్యగా వుండకపోవడం) పాపమని యెవరన్నారు? దేవుడొచ్చి చెప్పాడా? పుస్తకాల్లో రాశారు ఎవరు? సంఘక్షేమం కోసమని కొందరు మహానుభావులివి యేర్పరచి పాపాలని పేరుపెట్టి మూర్ఖుల్ని దడిపించారు. ప్రతివారూ లేచిపోయి సంఘగోల అయిపోతుందేమోనని, యిట్లాంటి నిబంధనలేర్పరచి, నరకమనే భయంతో మనుష్యుల స్వభావసిద్ధమయిన వాంఛల్ని కట్టివేయ్యాలని ప్రయత్నించారు ... ఆచిత్రిగుప్తుడు ప్రతిజతకీ పెళ్ళి జరిగిందో లేదో సాక్ష్యాలు విచారించుకుంటో తిరుగుతాడా? దేవుడున్నాడు. కాని యీనీతులన్నీ యేర్పరిచింది దేవుడుకాడు! క్షుద్రులమయిన మనచిన్న కార్యాల నీతి అవినీతులు కనిపెట్టడంకన్న ఈశ్వరుడికి చాలా పనులున్నాయి ...... నీతనగా మనస్సులో ప్రేమించినవాడికి సర్వమూ అర్పించడమే ...... ఎవరిని ప్రేమించావో వారినితప్ప యితర్లని తాకడం మహాపాపం ...

పై వాక్యములవలన వీరి స్వేచ్ఛాప్రణయపు మతము తెలియుచున్నది. ఇతర సృష్టి జాలము కన్న మానవుని కదనముగా reason (యుక్తాయుక్త విచక్షణ జ్ఞానము) భగవంతు డిచ్చియున్నాడు. పాలలో విషము కలిపి పిల్లికి బెట్టినచో అ జ్ఞానా న మొందక త్రాగి చచ్చును. విలక్షణమగు reason వలన మార్గము పట్టుటచే మానవుడు విషము కలిపినాడు. ఆ reason లేని అ మా యి క పు పిల్లి అది త్రాగినది. ఆ పాలనే మానవుని కిచ్చినచో, నిచ్చినవారితోఁ దనకుఁగల లౌకిక సంబంధ హేతువుల నిమర్శించుకొని పరిశీలించిన పిదప గాని ముట్టుకొనడు. "మృగాల్లో పుణ్యపాపాలున్నాయా?" ఎందుకుండును? మానవునికన్న విలక్షణమగు బుద్ధి వానిలో లేనందువనే, వానికి పాపపుణ్యములు లేవు. బుద్ధిపూర్వకమగు కార్యములకే పుణ్యపాపములు కలవు. ప్రమాదవశంబున మన కాలిక్రింద పడి యొక క్షుద్రజీవి చచ్చును. అందుచే మనకు పాపమా? మన బుద్ధిపూర్వకముగఁ గాక, యొక నాణెము మన జేబునుండి జారి యొక యనాథునకు దొరకును. అందుచే మనకు పుణ్యమా? రెండును లేవు. చచ్చిన క్షుద్రజీవిని పాదమెత్తి "అయ్యో పాప" మని యంటివేని, అదియే పుణ్యము. "పైసజారిపోయి నదే" యని విచారించితివా. అది యొరునకు దొరకుట నీ వపేక్షింపలేదన్నమాట. అదియే నీకు పాపము. పాపపుణ్యములు మన చింతనలోనున్నవి. మానవుఁడు మొలత్రాడు కట్టిన నాటినుండి పాప పుణ్యములు వాని వెంటనే యున్నవి. ప్రకృతి సిద్ధమగు భుక్తిమానిన నాడే పాప పుణ్యము లెదురైనవి. ఇప్పుడు శ్రీ

వెంకటచలంగారు చెప్పిన Free Love ఆచరణలో పెట్టుటకు మానవులు మృగప్రాయులు కావలె నన్నమాట. బుద్ధివికసనము Everest శిఖరము నంటుచున్న యీ 20 వ శతాబ్దమున, రుచులలో సూడిదంబు, వేషమున వన్నెచిన్నెలు మాటలో జిలుగుచిత్రికవని, నడకలో నాజూకు, కూర్చుంటలో కోమలత, అడుగడుగున నధిగమింపరాని నాగరికత పెచ్చుపెరుగుచున్న యీ కాలమున బ్రీలయు స్వేచ్ఛకోరినచో నది స్వేచ్ఛయగునో లేక ప్రళయకారకమగునో యూహింపుడు.

"మనుష్యుల స్వభావ సిద్ధమైన వాంఛ" లని కథకులు సెలవిచ్చినారు. స్త్రీ తత్త్వమెఱుంగుటలో విలక్షణ చాతురిఁగలవారని కొందరిచేఁ బొగడ్తఁ గాంచుచున్న వీరు సామాన్య మానవప్రకృతి యెంతవరకు బరిశీలించిరో కనుడు. మనుష్యుల వాంఛలు స్వభావ సిద్ధమట. ఎంతవరకు స్వభావ సిద్ధము? ఆకలిఁ గొనుట స్వభావ సిద్ధమే. పశుపక్ష్యాదులతోఁబాటు మనుజుని కది కలదు. ఆకలి తీర్చుకొనుటకు, పశుపక్ష్యాదుల కాయాప్రకృతి సిద్ధాహారములే చాలును. మానవునకు మాత్రము పక్వాన్నముఁగాని పనికిరాదు. అందులో అత్తెసరు మెతుకులు అజీర్తికరము, వేపుడుకూరయైనను, చల్లారినచో సంకటము కలిగించును. బంగాళాదుంప లేనినాఁడు కాఫీయైన త్రాగియుండునుగాని మెతుకుముట్టడు. భూవతనమైన నాఁటనుండి బూరెలు గారెలు వండుకొని తినవలెనను కోర్కె మానవునకు స్వభావసిద్ధమే కాబోలు? ఆరణ్యములోని లేడి పిల్లలఁ గసినప్పుడు పురిటాలితఁగ పెవరైనఁ గొనిపోయిగా? నుఱిదుగా, కొంత కుట్టి పురిటాలికి కషాయ సిద్ధమొనర్చిరా? పశువుపై దుప్పటిలేనిచో పంతులుగారిభార్య కానాడునూకేండ్లనుండిపోవునే. ఇంత సుఖము ప్రతిదానిలో మరగిన మానవునకు వాంఛలు ప్రకృతి సిద్ధములా?

సహజమగు స్త్రీ పురుష వాంఛ పశుపక్ష్యాదులందువలెనే, మానవులందును గలదు. మానవేతర సృష్టిజాలమువందిట్టి వాంఛకు season ఉన్నది. సృష్టికి ఆదియొకటి యుండెనేని సృష్ట్యాదిని మానవులందుకూడ season ఉండెనేమో? అప్పుడు వివాహధర్మము లేకపోయి యుండును కాని, ఈ పాపిష్టి Reason భగవంతుఁడేనాఁడు ప్రసాదించెనో, యానాఁడే మానవుడు ప్రకృతి కుటుంబమునుండి ప్రత్యేకత నొందినాఁడు. చేటలోఁ బడినది మొదలు కాటిలోఁ గలియు వరకును మానవునకు కృత్రిమ జీవితమే కాని మరియొండుకలదా? సిద్ధ మకరధ్వజములు, రహస్యపు మాత్రలు, వశీకరణ తంత్రములు, బైరాగిచిటికెలు, ఇవన్నియు ప్రకృతి సిద్ధముగా మానవునకున్నవే కాబోలు? నపుంసకునకైన కామోద్రేకము కలిగింపఁజాలు force of imagination పశుపక్ష్యాదుల కున్నదా? నిరంతర చింతనముచే నభివృద్ధినొందు విషయాభిలాష గల మనుజునకు వాంఛలు ప్రకృతి సిద్ధము లెట్లగును? దురూహలచే వక్రత నొందుటచేతనే మనుష్యజాతికి season లేదు. ఇట్టి కృత్రిమ విషయవాంఛచే నొకవ్యక్తి మరొకవ్యక్తిని కోరుట, స్వభావసిద్ధమగు ప్రేమయా? వాంఛాసిద్ధితోనే యెడమొగము పెడమొగమై పోవునప్పుడు నిష్కల్మషప్రేమ యెక్కడ? మనస్సెక్కడ? Bestial sexual congress లో నీతి యున్నది. వాంఛాపరితృప్తియే మృగజాతికి ప్రి

ధానము. నరజాతిలో నట్లుకాదు. నరుని వాంఛకు physical satiety కాలదు.

కృత్రిమమగు మహాప్రపంచమున నాగరికతమగు నరుని తుచ్ఛహృదయము స్వానుభవసిద్ధమగు సుఖముకంటె వేయిరెట్లెక్కువ కోరుచుండును. ప్రకృతి సిద్ధమగు వాంఛ తీరినను, అది తీరదు. తీరని వాంఛ యెట్లు మానవకల్పితమో అట్లే దాని నరికట్టుటయు మానవకల్పితమే.

కాబట్టి నీతుల నేర్పరచినవది సంఘమే. సంఘేతరుఁడై జీవింపలేని నరుఁడు, సంఘపు కట్టుబాట్లలో నుండక తీరదు. దేవుఁడనెడు నొక సర్వాధికార స్వరూపమును మనమంగీకరించినచో, సంఘమే దైవస్వరూపము గ్రహింపక తీరదు. సర్వాధికారియగు ప్రభుత్వము Control of public morals ఎందులకుండదు? దేవునకు మన పాపపుణ్యాలు విమర్శించుటకంటె ఘనతర కార్యములున్నట్లు కథకులు చెప్పిరికదా. వారవి యెచ్చటనయిన నిరూపించిరా? Divine Government లో మాత్రము Magisterial Section లేదందురా? కృత్రిమ జీవియగు మానవుని పరిపాలనా తంత్రములో Penal Code ఎట్లున్నదో కృత్రిమ జీవులగు మానవుల నరికట్టుటకు భగవంతుని పరిపాలనా తంత్రమున మాత్రము శిక్షాస్మృతి లేకుండునా?

కనుక, కథకులు సెలవిచ్చిన Free love Theory ప్రకృతి సిద్ధముగ నున్నదని యెట్లు సాధింతురో తెలియకున్నది. విషయ వాంఛాతత్పరతకు పవిత్ర ప్రేమకుఁ దావెట్లుండునో పాఠకులు గ్రహింతురుగాక.

వీలువెంబడిని, వీని కావ్యములను ప్రత్యేకముగ ముచ్చటింతము.



మహాసాహసి.

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు.

గీ॥ గిరిగుహా గర్భమందు సాగరము క్రింద
భయదమైన మహాజల ప్రళయమునను
వ్యోమమున దుర్గమారణ్య సీమమునను
బావకుని మధ్యమందు బ్రేమ త్రోవ జేయు.

గీ॥ అబలవలె దుర్బలంబుగా; దద్దిమలియుఁ
బిఱికిగొడ్డనుగా; దది వేయిమంది
కాచుచున్నను రక్షకుల్ కాదటంచుఁ
ద్రోసికొని పోవుచుండును ద్రోవఁ జేసి

గీ॥ వెలుపటికి దాని రానీక బెట్టిదముగఁ
జెఱను బంధింతురి కొందరు; చెప్పుచుందురి
కొందఱయ్యది పాపము గ్రుడ్డిదనుచు;
నేఁడు ప్రాకారముల మధ్య నెనఁగుఁగాక
గ్రుడ్డిదగుఁగాక జనులు వాకొన్న రీతిఁ
దోఁచినట్లుఁగఁగాఁ బ్రేమ త్రోవ జేయు

గీ॥ * ప్రాగ్దిశకుఁ బాఱు కావేరిఁ బడమటికిని
బడమటికిఁ బాఱు నర్మదఁ బ్రాగ్దిశకును
ద్రిప్పఁగావచ్చు మనకు యత్నింపఁగాని
తిరిగి ప్రేమ ప్రవాహంబుఁ ద్రిప్పటఱిది.

* ఆంగ్లమునందలి The great adventurer అనుదానికి యనువాదము. ఇది మదీయము.

విచిత్రయాత్రలు.

శ్రీ తత్త్వానందస్వామి.

1

పూర్వమొకకాలమున ఆంధ్రసామ్రాజ్యమునకు ధాన్యకటకమను నగరము రాజధానియై పేరెన్నిక గాంచినది. ఆపురిని హనుమంతుడను నొకపేద కట్టెల నమ్ముకొని జీవించువాడు. అతడొకదినమున కట్టెలనమ్ముకొని యింటికి మరలుచు శ్రీమంతులు వసించు వీధిని బోవుచుండెను. అకస్మికముగ పెనుగాలి లేచుటచేత నతడొక ధనికుని గుమ్మమునొద్ద నొదిగి నిలుచుండెను. ఆయింటి లోపల మేళతాళములు సంగీతము వినవచ్చుచుండెను. ఘుమఘుమ సువాసనలు వెలువడుచుండెను. చల్లని పిల్లగాలులు సుగంధమును సంభావనగ గొనిపోవుచు హనుమంతుని దేహమును సోకెను. అతడాయింటిని పలుమారు చూచియుండెనుగాని దాని యజమానునిగూర్చి యాతడెన్నడును విచారించియెరుగడు. అంత నతడు ద్వారపాలకుని సమీపించి "సామీ! యీయిల్లెవరిదండి?" అనెను. ఈప్రశ్నమును వినిన ద్వారపాలుడత్యాశ్చర్యముతో "ఓరీ! నీవెవ్వడవు? ఏయూరివాడవు? మాయజమానునే ఎరుంగవా? ఆయన మహాసుప్రసిద్ధ పురుషులలో మొదటివాడు సిద్ధభటుడనువాడు" అని పలికెను.

"అయ్య నదృష్టమేమండి! ఒకోం జాతకం! నేను దివారా కష్టపడితే గంజికి నూకలు దొరకడం కష్టం ఆయన గొప్ప పూజ్జేస్కున్నాడు" అనుచు హనుమంతుడు విస్మయముతో బరవశుడై పలికెను.

నాలుగు నిముషములు గడచి హనుమంతుడు వెడలిపోజూచుచుండ నొకసేవకు డాయింటిలోనుండి వచ్చి "ఓయీ! మాయజమానులు నిన్నుజూచి మాటాడగోరుచున్నారు. నావెంట రమ్మ"ని తెలిపి వానిని దీసికొని పోయెను.

అనేక ద్వారములనుగడచి చిత్రవిచిత్రములను జూచుచు గిరగిరదిరుగు మెట్లవరుసల నెక్కి మేడలపై మేడలదాటి యొక విశాలమందిరమునకు హనుమంతుడు జేరెను. అందొక శ్రీమంతుడు స్నేహితులతోగూడి విందారగించుచుండెను. అతడు వెంటనే హనుమంతుని జేరబిలిచి యొక పీఠమున గూర్చుండజేసి యందరితోబాటు విందారగింప బెట్టెను. విందు ముగిసినపిమ్మట ధనికుని స్నేహితులు వారివారి పనులమీద వెడలిరి. అంత నతడు హనుమంతునితో "అబ్బీ! నా పేరునుగూర్చి విచారించినప్పుడు నీవు పలికిన పలుకులను నున్నవున్నటుల తెల్పుము" అనెను.

హనుమంతుడు శిరమువాల్చి చేతులుజోడించి యొడలు కంపింప క్షమింపుడని వేడెను. అప్పుడా శ్రీమంతుడు మందహాసము చేసి "నీకుగలుగు నపాయములేదు. శంక వీడి స్వేచ్ఛగ వచింపుము" అనుచు భయముడిపి యధిక ప్రీతిని బలికెను

హనుమంతుడు జరిగిన వృత్తాంతమును దెలుప సిద్ధభటుడు "మిత్రమా, నీవు నాచరిత్ర నెరుంగవు. నాపడిపాట్లను నే గడచిన గండములను నేనొనర్చిన విదేశయానములను నీవు వినగోరితివేని దెలిపెదను. ఆపిమ్మట నేనిప్పు డీభోగముల ననుభవించుటకు దగినవాడనో కానో నీవే విచారించుకొనగలవు."

2

సిద్ధభటుని ప్రథమయాత్ర.

నాజనకుడు చాల ధనికుడు. నేను యౌవనవంతుడను గాకపూర్వమే నాతండ్రి కాలధర్మమునొందెను. నాకు బదునేను వత్సరములు వచ్చినతోడనే యమితధనరాసులు నాచేతబడినవి.

చిన్నతనమున నాకు సత్సహవాసము లభించినది. మంచి గురువులయొద్ద ధర్మశాస్త్రముల జదివితిని. ఎల్లప్పుడును బరోపకారము చేయుచుండవలయుననియు, వినయము, సత్యము దాక్షిణ్యముగలిగి జీవింపవలయుననియు ప్రభ్వనురక్తి, దేశాభిమానము, దైవభక్తి జూపుచు వర్తింపవలయుననియు నేర్చుకొంటిని. ప్రతికార్యమునకును నాసహాధ్యాయులలోనికెల్ల నేనె సిద్ధముగ నడుముకట్టుకొని నిలుచుచుంటచేత నాగురువు నాకీ ముద్దుపేరిడినాడు. ఆపేరే యిప్పటికిని వాడుకలోనున్నది. అకస్మికముగ హస్తగతమైన ధనమును పాలించు లోకజ్ఞానములేక స్నేహితుల పలుకులకెల్ల చెవియొగ్గి కొలదికాలములోనే మితభాగ్యుడనైతిని. యౌవనము ప్రాపించు కాలమున నూరక యింట గుడిచి కూర్చుండ సహింపలేక యుద్రేకము వెంపున దేశాటనము చేయగడంగితిని.

కొలదిగ సొమ్మును జేకూర్చుకొని పరదేశవాణిజ్యమును నడుపు గొందరు వర్తకులతో గలిసితిని. వారితోడ కొత్తపట్టణమను రేవునుజేరి సముద్రయానము నారంభించి పోవుచుంటిని. ప్రప్రథమమున నొకటిరెండు దినములు వికారముచే నేమియు దినలేకపోతిని, నిద్రరాదయ్యె. అకారణభయము పీడించెను, క్రమక్రమ

ముగ దోడివారి యుపచారములచేతను, బ్రోత్సాహ వాక్కులచేతను స్వస్థతగాంచితిని. ఆపిమ్మట సముద్రము మీఁది ప్రయాణము సుఖకరముగను నానందదాయకము గను నుండెను.

చాలదీవులదరిగా బ్రయాణము సాగినది. ఆయా స్థలములందు సరకులమ్ముచు గ్రొత్తవానిని గొనుచు బోవు చుంటిమి. ఒక్కనాటి సాయంసమయమున వాయువు స్తంభించినది. తెఱచాపలు కదలక నిలిచిపోయెను. ఓడలు నడుచుట మానెను. చాపున నొక చిన్న దీవి గాన్పించినది. చెట్టుచేమలు మొదలగున వేమియు లేవు, నీటిమట్టమున కొకింత పైగా నున్నది. నడుమ నొకింత యుబికియున్నను నూర్పిడి నేలవలె చదునుచేయబడియున్నది మాయోడలోని కొందరు వినోదమునకై యా దీవిపైకి బోయిరి. నేనును వారిని వెంబడించితిని. మేమందర మును కాళులుదీర్చి కూర్చుండి ఫలహారములు చేయసాగి తిమి. హఠాత్తుగ మేమున్నద్వీపము చలింప నారంభించి నది. మమ్ములను విదలించుటకు మొదలిడినది అధిక భయ భ్రాంతులమై మేమందరము దిగ్గనలేచితిమి. ఓడలోని వారు వేగము తిరిగిరండని మమ్ములను బిలుచుచుండిరి. మేమున్న ద్వీపముయొక్క భీకరకంపనమువలన మేము కాలూని నడువలేక పడిపోవుచుంటిమి. మేము ద్వీప మని భ్రమపడినదొక పెద్ద తిమింగిలము. అది వేవేగ గదలిపోయినది.

కొందరుమాత్రము చురుకుగ నడచి పడవలో బడిరి. మరికొందరు సముద్రములో బడి యీదులాడుచుండిరి. నేనుమాత్రము మాతిమింగిలముతో జాలదూరము పోతిని. తుదకది మునిగినది. నేను నీటిలో గొట్టుకొనుచుండ నదృష్టవశమున నొకకొయ్య చేజిక్కినది. దాని నాధారము చేసికొని సముద్రములో దేలుచుంటిని. అంతయు జీకటి. నాకేమియు దోచుటలేదు. భయము ప్రాణము తీయుచుండెను. కేకలు వేసిన జవాబువచ్చుటలేదు, ఎటు పోవుటకును సాహసింపక దైవముమీద భారమువైచి యూరేయి నటులగడిపితిని తుదకు తెల్లవారినది. మా యోడకై వెదుక నదెక్కడను బొడగట్టలేదు ఎటుపోవుటకును గురియేలేకుండ నీటిలో గొట్టుకొనసాగితిని. అలసటగలుగుచున్నది. ఆకలి హెచ్చుచున్నది, దప్పియైన దీర్చుకొను నుపాయము గాన్పింపలేదు.

అపరమాత్ముని కటాక్షమువలన మధ్యాహ్నమగునప్పటికి నీటివాలున నొక దీవి దరిజేరితిని. ఒడ్డు నిట్రగను మెత్తగనునున్నది. పైకిబోవు వీలు గాన్పింపలేదు. ఒడ్డు వెంట గొంతవడి బోగా నొక వృక్షపువేళ్ళు నీటిలోనికి వ్యాపించియుండుట గాంచితిని. ఆతావున నొడ్డు నీటి యొరవడిచే విరిగిపడినది. నేనా వేళ్ళను బట్టుకొని ప్రాకులాడుచు నేలకెగబ్రాకితిని. సూర్యుడు నడినెత్తిని మండుచుండెను. ఆకలి సహింపరానిదిగ నున్నది. దాహమూ మిక్కుటముగ నున్నది. దాపున ఫలములేవియు లభింపు జాడ లేదు. భగవంతునిగూర్చి ప్రార్థింపుచు నాచెట్టునీడను పడియుంటిని.

ఎండవేడిమి కొంత తగ్గినది. సూర్యుడు పశ్చిమదిశ కొరగినాడు. జీవితాశ వదలుకొని యిటునటు జూచు చుంటిని కొంచెముదూరమున కోతులు గాన్పించినవి. అవి వేనితో దినుచు నేలపై టెంకలు వేయుచున్నవి. నేనచటి కతికష్టముతో వెళ్ళితిని అవి తినునవి దుంపలు. నేను నాదుంపలను చవిజూచితిని. అవి తియ్యగ చిలగడదుంపలవలె నున్నవి మరికొన్నిటిని ద్రవ్వి దీసి భక్షించితిని. ఆకలి దీరినది. కొంచెము సత్తువగలిగినది ఇటునటు దిరుగ సాగితిని. దూరమున కల్లు పెరుగుచుండుట గాంచితిని. తత్క్షణమే యాదిక్కుకై నడచితిని. నిర్మలమగు మధురోదకముగల నీటిబుగ్గ గాన్పించినది. తనివిదీర నీరు ద్రావితిని.

ఒక్కక్షణము సంపూర్ణతృప్తిని గాంచితిని. దృష్టి నిగుడించిచూడ దూర్పుదిశగా గొంతదూరమున నొక గుఱ్ఱము గాన్పించినది. చీకటిపడులోపల సురక్షితముగ నెలవు జేరవలయుగదా యని యా గుఱ్ఱమున్నతావునకు బోతిని. అదియొక కొయ్యకు గట్టబడియున్నది. దానిపై నెక్కిపోయిన జనావాసము జేరవచ్చునను నాస జనించినది. కట్టుకొయ్యనుండి గుఱ్ఱమును విప్పబోవు సమయమున భూగర్భమునుండి యొక వింతధ్వని వినవచ్చెను ఉత్తరక్షణముననే యొకపురుషుడు వెడలివచ్చి నీవెవ్వండవని ప్రశ్నించెను.

నా చరిత్రయంతయు నతనికి విశదముచేసితిని. అతడు నాపై జాలినొంది నన్నొక గుహలోనికి దోడ్కొనిపోయెను అందు జాలమంది జనులుగలరు. నేను వారినిజూచియు వారు నన్నుజూచియు వింతనొందనయ్యెను. వారు నా కాహారపానీయములిచ్చి యాదరించిరి. నిర్జనమగు నాద్వీపమున గుహలో వసింపుచున్న కారణము నడుగ నెల్లరుని

నేను వారి నడిగితిని. తామొక రాజు సేవకులమనియు వసంతకాలమున వాని యశ్వముల నాలంకలందు మేపుచు వర్షకాలము రాగనే వెడలి పోవుచుందుమనియు నొకటి రెండు దినములలో మఱలనుంటిమనియు నాపిదప నేనే నచ్చటికి వచ్చియుండిన దిక్కులేక చచ్చియుందుననియు వారు దెలిపిరి.

నే నచ్చోజేరిన మూడవదినమున వారందరును దమ తమ పాలనమునున్న గుఱ్ఱముల గుమిగూర్చి రాజధానికై పయనము సాగించిరి. నన్నును వారితో దోడ్కొనిపోయిరి. దారిపొడవునను వేడుకగ ముచ్చటలు జెప్పుకొనుచు సుఖముగ బయనముసేసి నారవనాటి యుదయమున రాజధానిం జేరితిమి. అనుకూలసమయము జూచి నన్ను రాజున కెరుకపరచిరి. రాజును నావృత్తాంతము నంతయు విచారించి కరుణాళుడై నన్నొక విడిదియందునిచి నాకు గావలయు సమస్తమును సమకూర్చి యిచ్చునటుల సేవకుల నియమించెను.

ఒకనాటి యుదయమున నేను సముద్రతీరమున బ్రచారము చేయుచుంటిని. ఒక పెద్దయోడ దరిజేరినది. దాని నిండ ననేకములగు వర్తకపు సంభారములతో నిండిన సంచులుగలవు. వాని పైవిలాసముల గాంచి వానిలో గొన్ని నావని గ్రహించితిని. అది నేను తిమింగలముపై నెక్కుచో విడిచినయోడయే. నేనా యోడ నాయకుని గుర్తించితిని. అతడు నేను నీటమునిగి మరణించియుంటి ననుదృఢవిశ్వాసముతో నున్నవాడుగాన నన్నంతగా బరికించి గుర్తించడయ్యె. నాసంచులను జూపి యవెవ్వరివని నాయకుని బ్రశ్నించితిని.

“ అవి బాగ్దాదు పట్టణమునందలి యొక వర్తకునివి. అతడు మాతో బయనముచేయుచు దీవియనుకొని యొక తిమింగిలముపై నెక్కి దానిచే నీటముంచబడెను. అతని పేరు సిద్ధభటుడు. అతడటుల మరణించియుంటచేత నతనికిగాని యతని సమ్మతిపొందినవారికిగాని వాని వారసుల కందజేయవలసినవారమై యున్నారము ” అని యోడనాయకు డుత్తరమిచ్చెను.

“ ఆనాడటుల మరణించినయటుల నీవు తలచు సిద్ధభటుడను నేనే! ఈసంచులు నావే! ” అంటిని.

ఓడనాయకుడు చకితుడై నామాటలనమ్మలేకపోయెను. నేనును నావృత్తాంతమంతయు సవిస్తరముగ వినిపించితిని. కొంతవరకు నమ్మకముగల్గినది. నగరములోనికి దీసుకొనిపోయి యితరులచే నావృత్తాంతమును వినిపించితిని. అంతట యోడ యజమాని యానందభరితుడై “ దైవకృపవలన నీవు సజీవుడవై యుంటివి. నీసంచులను నీవు దీసికొనుము. నాభారము తీరినది ” అని పలికెను.


నాసంచులలో నొకదానిని విప్పి యందుండి మేలిరకపు వస్త్రము నొకదానిని దీసి రాజునకు కానుకగా నర్పించితిని. ఆవస్త్రసంపద చిత్రంపు పనితనమునకతడు సంతసించి నాకు బహుమతుల నొసంగెను. రాజు సెలవు గైకొని తిరిగి యా యోడపైన నెక్కి తక్కిన వర్తకులతో నెప్పటియట్ల చేరితిని. పెక్కుతావుల వర్తకముచేయుచు మిగులధనము నార్జించి కొంతకాలమునకు స్వస్థానము చేరితిని. నేను తిరిగి వచ్చినందులకు నాకుటుంబము నాకెంతయు సంతసించిరి. మేమందరమును మిగుల భోగముల ననుభవించుచు కాలముగడుప నారంభించితిమి.

రేపటిదినమున నా రెండవయాత్రంగూర్చి తెలిపెదను రమ్ము.

ఇటుల సిద్ధభటుడు హనుమంతునితో నిండదినాడు ముచ్చటించి యధిక స్నేహానురాగముచూపుచు వానికి గొంత ధనమొసగి పంపెను.

(వీరు యీ కథను పూర్వాశ్రమమందు రచించిరి.)

(సశేషము)



సుకవ్యభినందనము.

సోమంచి వాసుదేవరావుగారు. (ఆం. గీ. సా. వ.)

సీ॥ హృద్యసౌరభ పూరితవ్యోధుని సమా
గతమంద మలయమారుతములకంటెఁ
గమనీయ నవ పల్లికావల్లికావేల్లి
తారామ రామణీయకములకంటెఁ
దళ వట్టనీ సేకిత స్ఫురద్దివ్యమం
దార నూతన మరందంబులకంటెఁ
జేతనాచేతన ప్రీతి సంపాదనాం
చిత నవ్య కిన్నరీ రుతులకంటెఁ

గీ॥ బ్రకట సౌఖ్య ప్రదముగాఁగ వికచపుష్ప
సరస సౌరభ్యమునకంటె సౌఖ్యమిచ్చు
లలిత భవదీయ కవితా విలాస గరిమ
సుకవి ! పంచేంద్రియాతీత సుఖదమగుట. 1

గీ॥ సృష్టివైచిత్రిము నెఱుంగఁజేయునట్టి
నవరసంబైన ప్రకృతి సౌందర్య గరిమ
ఘనవచో కృతిఁ గనిపించి కనులఁ గనినఁ
గలుగు సౌఖ్యంబుకంటె సౌఖ్యంబుఁ గూర్చు. 2

గీ॥ లలిత భవదీయ కవితా విలాస గరిమ
సుకవి ! పంచేంద్రియాతీత సుఖదమగుట
వాఙ్మ సామ్రాజ్య సింహాసనాధిరోహ
కుండగుచు నీవు నద్వితీయుఁడవగుదు. 3

గీ॥ అక్షరము బ్రహ్మమగుటను నీవక్షరస్యఁ
డవుట బ్రహ్మ స్వరూపంబులైన సృష్టి
సచ్చిదానందములు వెదచల్లుచుంట
నిన్ను వినుతింపఁదగమగు నే కవీంద్ర ! 4

గీ॥ కర్పూరపుఁ బల్కులకు నవకంబు మెత్తఁ
దనముఁ గలిగిన యేసిఁ జల్లని వెలంది
వెన్నెలలకును సొంపులు వెలసె నేని
నుపములగు నీదు పలుకులకో కవీంద్ర !

సీ॥ వెలదిఁ వెన్నెలల నొప్పెడి చల్లఁదనమును
లలితంపు విరిఁగల వలపు పొలుపు,
కోకిల్కారు నొరఁగు మెఱుంగునఁ గల డాలు
నమృతాసఁ బొలుచు తియ్యందనంబు
గగన కల్లోలినీ కల్లోల వేగంబు
కాంతావిలోక నాకర్షణంబు
నుపమాన రహితసదోంకార శబ్దంబు
నవ నవ ప్రకృతి సౌందర్య గరిమ,

గీ॥ కలిగి కవ్యానుభావ్యమై కలసి శోభ
దమల సాహిత్యనిగాగత చైతన్య [?]
నీమహా కవితాధార నేను దోఁగి
యనితరానంద పారవశ్యంబుఁ గందు.

గీ॥ కాలచిత్రి లేఖకుఁడు కాలిఁ బ్రకృతి
మార్పు నొందించి యును గను నేర్పు మీఱ
వన్నె పెట్టెడు చందానఁ బ్రథిత కవిత
నాధికిరియొసంగ నీవ్ర వ్యాప్యముగఁ హార్దు. [?]

సీ॥ రమణీయ పుష్ప సౌరభ సంకలిత మంద
మలయమారుత పోత విలసనములు
నవ్యరక్తి మధుర గానామృతోద్గారి పి
హంగకూజిత పాళి సంగతములు
బాలభానుమయూఖ భాసురజాంబూన
దోదకాసారకాసార జ్వాలములు [?]
తరవర్ణనీయ ప్రకృతి కామినీ రుచా [?]
లోకనాకలిత సౌఖ్యాకరములు

గీ॥ వికచ రాజీవ మందిర భ్రమర జనిత
లలిత మధుకర కోలాహలస్వనంబు
లైన ప్రత్యూష వేళల నూన సౌఖ్య
దుగ్ధ నిధి వీచికల నిస్సుఁదోఁచు సుకవి।

గజదొంగ

బులుసు వెంకటరమణయ్యగారు.

అది శీతకాలము తెల్లవారినది. చలిబాధచే గదిలోఁ బండుకొన్న నేను కన్నులు నలుముకొనుచు వచ్చి వీధి యరుగుపయిఁ గూర్చుంటిని. పాఁచి పనులను జేయుటకు వచ్చిన దాసీ జన మొకరితో నొకరు "రాత్రి మనయూరిలోఁ దొంగలు పడినారఁట!" అని చెప్పుకొనుచుండిరి. చాల సంవత్సరములనుండి మాయూరికిఁ జోరభయము లేదు కాన నేనొకింత యావేగమున దొంగలెచటికి వచ్చిరనియు, నెప్పుడువచ్చిరనియు మాదాసీదానిని బ్రశ్నించితిని. అది తావినిన కథ నిట్లు చెప్పసాగినది

నిన్నరాత్రి పదునొకండు పండ్రెండు గంటల సమయమున నరసింహాచార్యులుగారు తమ గదిలోఁబరుండి నిద్రించుచుండిరి. ఆనిద్రలోనే యాతని కొకసారి తెలివివచ్చెను. గదిలోని దీపము గటమువలె వెలుగుచుండెను. పడక మంచమున కెదురుగ నున్న కిటికీ తలుపులు తెఱువఁబడియే యుండెను దానినీడ గదికి వెలుపలఁగల గచ్చునేలపైఁ గొంచెమగుపడఁ గనుపించుచునేయుండెను. అంతలో నాతఁడు మఱలఁ గన్నులు మూసెను.

అతనికి మఱలఁ గునుకుపట్టి యైదు నిముసములైనదో, లేదో, ఏదో యలికిడియయ్యెను. అంతలో నాతనికిఁ దెలివి వచ్చెను. నాలుగు వైపులను జూచెను. ఏమియును విశేషములేదు.

ఆయన కిటికీవైపు దృష్టిని ప్రసరింపఁజేసెను. గది కావల నేదో చప్పుడయ్యెను. ఆచార్యులు గారి కనుమానము హెచ్చయ్యెను. ఏమియు శబ్దము చేయక యతఁడట్లే పరుండి కిటికీ నాల్గు దెసలను దృష్టిని సారించి నిదానించి చూచెను. ఇపుడొకవింత నాతఁడు కనిపెట్టెను. గది వెలుపలఁ బడుచుండిన కిటికీనీడలో నిపుడొక వింత మార్పుగలిగెను. ఆనీడ మునుపటివలె గదికి దూరముగ నేలమట్టముగ నుండక చాలవఱకు మీఁదికి లేచియుండెను. ఏదియైన పెద్ద పదార్థమడ్డినచో, నీడమీఁదికి లేచిపోవుట స్వభావము. నరసింహాచార్యులు దాని, నెఱిఁగి యాయడ్డిన పదార్థమేమోయని కడు జాగరూకతతోఁ జూచెను తోడనే చీకటికంటె నల్లనగు నొక మానవాకృతి కిటికీ కెదురుగ నిలఁబడినది యాతని కంటఁబడెను. కిటికీ కన్నవు యాన వాలుగల దీపపుకాంతి యాయాకృతి మొగముపై బడి దానిపోలిక చెప్పకయే చెప్పసాగెను. అది యొక పురుషుని యాకృతియని స్పష్టమయ్యెను.

ఆయాకృతిని గాంచినచో నెంతటివానికయినను భయము జనింపక మానదు. అట్టియెడ వానింజూచి యాచార్యులు కంపమొందెననుట కనుమానములేదు. అతని శరీరము ముచ్చెమటలు వోసెను. మేను కంపించెను. అవయవముల పట్టు తప్పిపోయెను. గొంతెత్తి యఱచుటకు నోరు తన స్వాధీనమున లేకపోయెను. ఎట్టకేలకతఁడు సాహసించి గొంతెత్తి "దొంగ! దొంగ" అని తనశక్తికొలఁది యఱచెను: ఆవెంటనే నికృత స్వరూపి మాయమయ్యెను. పెద్ద పదార్థము గోడమీఁదినుండి పడిన ధ్వనియు వినవచ్చెను. ఆచార్యులు తలుపు తీసుకొనివచ్చి మఱలఁ గేకలు వైచెను. ఇరుగు పొరుగుల వారందఱు వచ్చి వెదకిరి. కాని యాగజదొంగ వారికి దొరకలేదు.

౨

గ్రామమున జోరభయము పొడచూపినదని యందరును దిగులుపడుచుండిరి, అందు గృహ

యజమానులూరలేనివారును, నిస్సహాయులును మరియు దిగులుపడుచుండిరి. ఆ మరునాటి రాత్రి చోరభయమువలన వారలకు నిద్దుర లేకపోయినది. ఏ యలికిడియైనను దొంగయేమో యను భయ మందఱకిని గలుగుచుండెను.

ఆ రాత్రి గడచిపోయినది. ఈ కడచిన రాత్రికూడ దొంగలు వచ్చిరను వార్త యూరంతటను వ్యాపించెను. దొంగ లారాత్రి దిగువ వీధికిఁగూడ వచ్చిరని నాకు దెలిసినది. వివరముగఁ బరిశీలింపఁగా నీ క్రింది విషయము తేటతెల్లమైనది.

ఆ రాత్రి కవశాద్రిశాస్త్రిగారి యింటికి దొంగలు వచ్చిరి. పాపము! శాస్త్రిగా రూరలేరు. ఏదో పనిపై విజయనగరమునకు వెళ్ళియుండిరి. ఆయన కుటుంబము మాత్రమే యింటగలదు. దొంగ భయ మొకవంకను, నిస్సహాయత యొక యెడను బీడింప నాయన భార్య పెందలకడనే రాత్రి భోజనములు ముగించి పరుండెను. కాని దొంగలవలని భయము మాత్ర మామెను వీడలేదు. ఆ తలఁపుతోడనే యామెకుఁ గొంచెము కలత నిద్దుర పట్టెను. కాని యంతలోనే మరల భయము కలుగుచుండెను ఇట్లు రాత్రి పండ్రెండు గంటలు దాటిపోయెను.

ఒకవరి కలత నిద్దురలో నామెకు దెలివి వచ్చెను. పెరటి ద్వారముకడ నేదో గునపముతో గోడ త్రవ్వు చప్పుడగుచుండెను. ఆమె భయ మధికమయ్యెను. కాని కొంతవరకు సిదానించి వినెను. ధ్వని అంత కంతకు మెండుకాగా నామె దొంగలం దిట్టుచు గొంచెము కంఠ ధ్వని పెద్దగాజేసి యరచెను. అపుడొకయింత సవ్వడితగ్గెను. కాని కంఠధ్వని తగ్గినవెంటనే గోడ త్రవ్విన ధ్వని యారంభమాయెను. పాప మామె యేమి చేయుగలదు? ఇంటినుండియే యిరుగుపొరుగులవారిం బిలచెను. కాని యాపిలుపు యింటిలో, గదిలోఁ బండుకొని గాఢనిద్రలో మునింగియున్నవారు విని యామెకు సాయపడుటెట్లు? పోనీ, వీధి తలుపు తెరచుకొని యిరుగుపొరుగుల వారి తలుపులు బ్రద్దలగొట్టియైనను వారలను లేపి తీసికొని వత్తమన్న—ఆవీధి తలుపును దీయుటకైనను సాహసమేది? వీధి గుమ్మములో నెందరు దొంగలు కావలియుండిరో యెవ్వరికిఁ దెలియును?

పాప మామె రాత్రి యంతయు నిద్రలేకయే చప్పుడగునప్పుడెల్ల కేకలు వేయుచు నాపద నుండి తప్పిపోయెను. మరి దొంగలును, ఆమె తెలిసి యుండుటచే దమ పాచిక పారదని యెంచిరో, మఱే కారణమువలననో తెల్లవారు వరకు వేచిరో, అంతకు మునుపుగనో వెడలిపోయిరి.

ఈ సంగతి వినిన పిదప నేనును దక్కినవారివలెనే శాస్త్రిగారి యింటికిబోయి రాత్రి జరిగిన సంగతికి విచారించి దొంగ లెచ్చట నెంతవరకు గన్నము వేసిరో చూడసాగితిని. ఆ యిల్లు మట్టిగోడలది. తలుపునకు గ్రిందు భాగమున నొక గడియ గలదు. దానిని వెలుపలనుండి తీయుటకు వీలగునంత—అనఁగా విశాలముగ నొక చేయి దూర్చి లోగడియ తీయుటకు వీలగునంత కన్నము ద్వారముకడ జేయబడెను. "ఈ మాత్రపు కన్నము చేయుట కంత కాలము పట్టునా?" అని నే ననుకొంటిని. గడియ యెచటనున్నదో యాలోచించి కన్నము వేయుటకంతటి కాలము పట్టునని కొందఱును, మట్టి

గోడలు చాల దృఢములైనవి కాన వానిం ద్రవ్వుట యసాధ్యమగుట నందుచే నంత కాలము పట్టునని మతికొందరును సమర్థించిరి. రాత్రి సహాయము చేయలేక పోయినందులకు మే మెంతయు విచారించుచు మా విచారము నా మెకు దెలుపుచు బోయితిమి.

ఉదయము మెనిమిది గంటలకు శాస్త్రిగారూరి నుండి మరలివచ్చిరి.

౩

ఈ దినమున నైనను చేజిక్కక పారిపోవు నా గజదొంగను బట్టుకొని తీరవలెనని యుత్సాహముతో బ్రక్కనే బరుండి నిద్రలేకయే రాత్రి గడుప నెంచితిని. కాని యెవ్వడు వచ్చినదో గాని పాడునిద్ర నావ్రతభంగము చేసినది. నేను లేచునప్పటికి బాగుగా దెల్లవారెను. ఆ కడచిన రాత్రికూడ కనకాద్రిశాస్త్రిగారి యింటనే దొంగలు పడిరని మా యమ్మగారు చెప్పిరి. నా పాడునిద్రకు వగచి జరిగిన సంగతిని గనుగొనగా నీక్రింది వివరము తెలిసినది.

శాస్త్రిగారూరినుండి మరలి రాగానే భార్య జరిగిన సంగతి నంతటిని జెప్పెను. ఆయనయు దొంగలవలన నేమియు నపాయము కలుగ నందులకు మిగుల సంతసించి కన్నము త్రవ్విన చోటు మరల మంటితో బూడ్పించి రాత్రి జాగరూకతతో నుండవలయునని హెచ్చరించుకొనెను. ఆ రాత్రి మామూలుగా నందరును భోజనముచేసిన పిదప బరుండిరి. భర్త గృహమునసే యుండుటచేతను, రాత్రి (కడచిన రాత్రి) నిద్దుర లేకపోవుటచేతను శాస్త్రిగారి భార్య నిర్విచారముగ బండుకొనెను. కాని శాస్త్రిగారు కడచిన రాత్రి సంగతి దలంచుకొనుచు మేలుకొనియే యుండెను. ఒక వేళ బరుండ దలచినను, ఆయనకు నిద్ర పట్టనే లేదు.

రాత్రి పండ్రెండు గంటలు కావచ్చెను. కడచిన రాత్రివలెనే పెరటి గుమ్మముకడ గోడ త్రవ్వుచున్న చప్పుడు వినవచ్చెను. అట్లు త్రవ్వువారు దొంగలేయనియు, గడచిన రాత్రి ఫలమేమియు లభింపకపోవుటచే నిపుడు మరల వచ్చినారనియు శాస్త్రిగారికి దెలిసిపోయెను. వెంటనే యాయన పెద్దకేకలు వేయుచు దొంగలను దిట్టసాగెను. అతడు కేకలు వేయుచున్నంతసేపును జప్పుడేమియు గాలేదు. ఇంతలో నాయన భార్యయు, బిల్లలను మేల్కాంచిరి. కొంతవడికి మరల జప్పుడు వినవచ్చెను. పెరటి తలుపుతీయుటకు శాస్త్రిగారికి సాహసము లేకపోయెను. వీధి తలుపుతీసి యితరులను బిలుచుటకును దొలుత సందేహించెనే గాని సాహసించి తలుపుతీసికొని వీధిలోనికేగి పొరుగున నున్న నరసింహంగారిని దీసికొనివచ్చిరి. వారింట ప్రవేశించిన పిదప మరల మునుపటి రీతినే చప్పుడయ్యెను. కొంతవరకు వారిరువురు నింటిలోనే కూర్చుండి యట్లునివారించుచున్నను సాహసమాచరించు నా గజదొంగ యెవ్వరో కనుగొనవలెనని యుత్సాహము మిక్కుటము కాగా బెరటిదారిని బెరటి గుమ్మమును జేర బయలుదేరిరి. అట్లు బయలుదేరి మరియొకరిద్దరిని సాయము తీసికొని యొక హరికేను లాంతరును, చేదుడ్డు కర్రలను దీసికొని పెరటి ద్వారముకడ కేగిరి. కాని యచట వారికే దొంగయును గన్పింపలేదు. ఏ యాయుధము నచట లేదు. కాని తొల్లిటి రీతినే కొంచెము గోడ త్రవ్వబడియుండెను. తమ యలికిడిని గాంచి దొంగలు భయపడి పారిపోయిరని

వారందఱికిని మిక్కిలి యనుమానము కలిగెను. వారందరును దొంగలకు బది తిట్లు ప్రసాదించి "దిన దినమును మా యింటికే రావలయునా?" అని యనుకొనుచు పెరటియందు గల చెట్లు, తుప్పలు వెతకిరి. కాని వారి కెందును దొంగలజాడ కానరాలేదు.

వారచట కొంత సేపటివరకుండి మరల గృహములోనికి బోయిరి. పిదప మరల యథారీతిగనే చప్పుడు ప్రారంభమైనది. దొంగలు మరల వచ్చిరని వారందఱును నిశ్చయించిరి. కనురెప్పపాటు కాలములో మాయమై మరల ప్రత్యక్షమగుచున్న నా గజదొంగలను బట్టుటకు మానవ మాత్రునకు శక్తి చాలదని సిద్ధాంతీకరించి వారి బట్టుటకు మఱి ప్రయత్నింపక యాపదనుండి రక్షించుటకు శ్రీరామచంద్రుని బలుసారులు వేడుచు నిద్దురలేకయే యారాత్రినిగూడ వేగించిరి.

౪

గజదొంగచేయు నల్ల కల్లోలము గ్రామమంతను గగ్గోలు పెట్టెను. దొంగలెట్టి ఘోరకృత్యములు చేయుదురోయని మేమందరము మిక్కిలి దిగులు పడుచుంటిమి. శాస్త్రిగారి యింట రెండు దినములు కన్నము త్రవ్వి వారల నిబ్బంది పెట్టిన దొంగలు మఱునటిరాత్రి శాస్త్రిగారి యింటికిని, మాయింటికిని నడుమగల మఱియొకరి యింటికిఁ గన్నము త్రవ్విరి. ఇంటిలో బండుకొన్న సరసమ్మగారికి గోడ త్రవ్వుచున్న చప్పుడు "బాగుగ వినవచ్చినదఁట! వెంటనే యామె మాయింటికి వచ్చి మాయమ్మగారిని లేపి సంగతి తెలియజేసెను. ఆమె నన్ను లేపెను. నేనును సంగతి యేమోయని సరసమ్మగారి యింటికి వెళ్ళితిని.

వారున్నదికూడఁ గనకాద్రి శాస్త్రిగారి యింటివలెనే మట్టి గోడలచేతనే గట్టఁబడియున్నది. ఆ యింటికి వీధివయిపునను పెరటివయిపునను కూడఁ బ్రత్యేకముగ రెండేసి ద్వారములు కలవు. అందెడమ వైపున నున్న పెరటి ద్వారము చెంతనున్న గోడ కొంతవఱకుఁ ద్రవ్వఁబడియుండెను. నేను బాగుగఁ బరిశీలించి చూచితిని. కనకాద్రి శాస్త్రిగారి యింటికిఁ ద్రవ్వఁబడినట్లు దీనికి లోగడియ యున్న వైపున సారంగము త్రవ్వఁబడి యుండలేదు. లాభము లేని చోటనే చేయిదూరుపాటి కన్నము చేసినను, లోగడియ యాస్థలమున లేకుంటచేఁ గన్నము చేయుట నిష్ఫలము గనుక కొంతవఱకు గన్నము త్రవ్వఁబడియుండెను. నాకొక కొంతయనుమానము తట్టెను. భయమేమియును లేదు మీరింటిలోనికిఁబోయి పరుండుడు. నేనిచటి సంగతిని గనిపెట్టెదను" అని నేను పల్కి సరసమ్మగారిని లోనికిఁ బంపివేసి యటనే నవ్వడిలేక కూరుచుంటిని.

కొంత సేపట్లు కూర్చుంటిని. నా యాలోచనములు పలురీతులఁ బరుగులిడుచుండెను. ఎట్లాలోచించిన నిది దొంగచేసిన కన్నమైనట్లు నాకుఁ దోఁచలేదు. వారే చేసినచో లోగడియ యెట నున్నదో వయినుండియే గుర్తించుటకు మిక్కిలి వీలుకలిగియున్నను, తప్పటడారింబడి మఱియొకచో నేలఁగన్నము చేయును? కొంతవఱకట్లు కూర్చుండ నొక పందికొక్కు (ఎలుకలలోఁ బెద్దజాతి) యచటకు వచ్చి నన్నుజూచి మఱలఁ బరుగిడిపోయెను. ఆకన్నమీ పందికొక్కు చేసియుండునని నే నిశ్చయించితిని. అది తాచేయు పని పూర్తిచేసి యుండుటకు వచ్చుచుండెనని నా నిశ్చయము.

పిదపఁ గనుఁగొనఁగా నామట్టింగండ్లలో నొక పెద్దరకపుఁ బందికొక్కు నివసించి యిట్టిపనులు చేయుచుండునని నిశ్చయముగు సంగతి తెలిసినది కాఁగాఁ జేసిన సారాంశము.

1. తొలుత నరసింహాచార్యులు గారింటికి దొంగ వచ్చుట నిజమే. కడుపు కక్కుర్తికై యెవఁడేని యట్లు చేసి యుండవచ్చును.

2. మన యనమానమునకనువగు రీతి మఱి మెదియున్నను, అనుమానమునకు దార్ఢ్యము కలుగుట స్వభావము.

3. ఆయనుమానముచేతనే శాస్త్రిగారు మొదలగువారికిఁగూడ దొంగయని యనుమానమే కలిగినది.

కాఁగా మన గజదొంగ పందికొక్కునియే తేలినది.

మఱియొకమాట ఆనాఁటిరాత్రి మఱి యెచ్చటను దొంగ యలికిడి కలుగలేదు. పరిశ్రమ సఫలము కాకపోయినను పరమ సంతుష్టి నిబొంది యుండవచ్చునేమో!

లక్ష్మణ విషాదము.

చెఱుకూరి సూర్యనారాయణమూర్తిగారు.

ఘోర రణమ్మునేని మది గొంకను జంకనుగాని లేక క
న్నీరు తదేకధారగ జనించి స్రవించుచునుండ నేడు యీ
తీరున నుంటి వేమియని తేకువ భూసుత పల్కు దాసికిన్
మారుగ లక్ష్మణుండు తన మానసవీథి దలంచె నీగతిన్.
అకటా యేమని తెల్పువాఁడను సుభంబా రాజ్యలాభంబ కో
రిక లేమంచును గోరుకొందు శరణార్థిన్ గావుమంచందు నా
సుకుమారిన్ భువనైకమాతను వనక్షోణీస్థలిన్ వీడి చా
వక జీవచ్ఛవమై చరించుట కడున్ భారంబెగా ధాత్రికిన్.
వాటముగా పవిత్రము నివాటికలన్ విహరింప నాత్మను
బ్బాటలెగాని నన్మునికులోద్భవ పుణ్యవతీ జనంబుతో
నాటల పాటలం దనుబలాటమెగాని ఘటింపబోవు ఘో
రాటవి కష్టముల్ తెలియరావుగ పాపము వెర్రితల్లికిన్.
చెప్పినచో ధరాత్మజకు చేటునఁగూర్చిన వాఁడ నౌదు నే
జెప్పకయున్న నద్దియె విశేషమటంచు మఱెంతయుద్ద నీ
ముప్పును యెట్లు తెల్పుదును ముందున నుయ్యియు వెనక గొయ్యి యే
చొప్పున బోదమన్న మనసొప్పదు తప్పదు చెప్పగావలెన్.
మదిని సహింపలేవు పెరమానవు డార్తిని గుండజూచి నీ
వ దయతగ్గీను జేయు కలనె వదలంచి యొసంగనేని ఏ

హృదయ విదారణంబు పలుకెట్టులు నోట వచింపనేర్తువో
హృదయము నెంత పాప మొనరించితివో గత జన్మమందునన్.

అదయత్వమ్ము తిరస్కృతమ్ములను తీరాంతి ప్రచేళమ్మె యా
స్పదమై ఆద్రియు నంతులేని సదసత్సంయోచనా వీచికల్
చెదరంగొట్టగ మున్గి తేలుచు కడుం చింతాన్విత స్వాంతులై
హృదయుంబా! యెటు తేలిపోయెదవో నీ వేతీరముం జేరెదో.


మోదమొ ఖేదమో భువిని బొందుట నైజము మానవాళికిన్
మోదమయైన సౌఖ్యదము మున్పుగదా భరియింపభేద మా
పైదలి రా కుమారి కడువం దరవానె ప్రయోగ వేదనా
పాదిత భేద మద్దియు నపార మభేద్యము దుర్భరమ్ముగా.

ఉల్లము తల్లడంబడుచు నుండెను మేనువశంక జొచ్చె నం
ధిల్లను నోట మాట తను వెల్లను చెమ్మట గ్రమ్మె దృక్పథం
బెల్లను చిమ్మచీకటి వహించె స్రవించెను బాష్ప వారిచే
చెల్లున యాపె మోము గన సిగ్గరి యొద్దియు దోపకుండెగా.

అక్కట నేడు దంతుర నిరంతర శోకద వాగ్నివహ్న్యయో
చక్కని చుక్క సౌఖ్యవనిజ ధ్యాన నద్దరి గోల్పోయెనో ఓ
మ్రొక్కడి దైవమా యది గరుంగదె గుండె శిలాప్రకారమే
దిక్కరియుండగా దెవని దీనత పొక్కుచు పెక్కు చిక్కులన్.

నలలితారామ సీమల జరించెడు సాధ్వి
అమిత ఘోరాటవి నడలగలదె
మృదుల శయ్యాస్థలి నిదురించుచు మానిని
కరకు రానేల పై నొరుగగలదె
శ్రావ్య పికస్వనోత్సాహియౌ సతి వ్యాఘ్ర
రోగ్ర ధ్వనికి చెవియొగ్గ గలదె
ఎలదేటి కూటమ్ము లెగురజమ్మెడు తన్వి
దుష్ట సత్వమ్ముల దోల గలదె.

ఎట్లు లీవని గాలంబు నెట్టగలవో | గతభవమ్మునందలి చెడు కర్మఫలము
ధాత నుదుటను లిఖించిన వ్రాతఫలము | గడవనెవ్వరి తరమౌను పుడమిలోన.



గ్రంథవిమర్శన.

89. రామదాసస్వామి (జీవితము)

గ్రంథకర్త:- శ్రీయుత కిరణ్‌చంద్రముఖర్జీగారు. అనువాదకులు నిడమర్తి రామమూర్తిగారు, పిఠాపురము. వెల రు 0-8-0 క్రౌను అష్టపో 107 పేజీలు.

చక్కని తెలుగులో వ్రాయబడిన వచనకావ్యము శ్రీయుత కిరణ్ చంద్రముఖర్జీగారు వంగభాషలో వ్రాసిన గ్రంథమున కనువాదము. శివాజీ గురువగు రామదాసు జీవితమును ఆంధ్రభారతిలో నిదివర కొకసారి ప్రచురించియున్నాము. రామదాసుయొక్క ఉపదేశముచే శివాజీ యెట్లు దేశభక్తిపూరితుడై మహారాష్ట్ర సామ్రాజ్యము నెలకొల్పెనదియు నీగ్రంథమును జదివినచో తెలియగలదు. రామదాసువంటి మహాత్ముల పవిత్ర జీవితములవలననే శివాజీవంటి సామ్రాజ్య నిర్మాతలు బయల్వెడలుదురని వెల్లడిపరచుట తమ యాశయమని ముఖర్జీగారు గ్రంథాదిని ఆంగ్లమున వ్రాసిన ఉపోద్ఘాతమునందు వివరించిరి. ఈ గ్రంథ విక్రయమువలన వచ్చు సొమ్ము ధర్మకార్యములకు వినియోగింపబడును.

90. రసవాహిని (ఖండకావ్యము)

గ్రంథకర్త:- తుర్లపాటి గోవర్ధనరావుగారు, గవర్నరుపేట, బెజవాడ.

ఇందలి పద్యములలో గొన్ని మా యాంధ్రభారతియం దిదివరకు ప్రచురమైనవే. గోవర్ధనరావుగారి కవిత్వముయొక్క మృదుమధురత సర్వసామాన్యముగా నందరికి విదితమే. రసవాహిని చదివినపుడు పింగళి లక్ష్మీకాంతం కాటూరి వెంకటేశ్వరరావుగార్ల సంక్రాంతి జ్ఞాపకమునకు వచ్చును. విరివిగా ఆంధ్రభాషలో ఖండకావ్యములు బయలుదేరే యీరోజులలో తామువ్రాసిన పద్యములు చెల్లాచెదరవకుండ నొక గ్రంథమారూపమున గ్రోడీకరించుట యిప్పటికవుల యాచారమైయున్నది. అదియును మేలే. గోవర్ధనరావుగారు తమ ఖండకావ్యముల నన్నిటిని సంపుటీకరించి భాషోద్ధారకులగు (దేశోద్ధారకులే గాక) నాగేశ్వరరావు పంతులుగారికి కృతి సమర్పించుట యుక్తియుక్తముగనున్నది. ఇట్టి కావ్యములొసగిన గోవర్ధనరావుగారిని ప్రశంసించుచు. భాషా ప్రపంచములో నాచంద్రార్కముగ నిలిచియుండునట్టి గ్రంథములను రచించుటకు గోవర్ధనరావుగారు తమ శ్రద్ధాభక్తులను వినియోగింతురుగాక యని కోరుచున్నాము.

91 రంగడి రత్నమాల.

గ్రంథకర్త:- [illegible] రంగారావుగారు, శ్రీరంగ రంగాశ్రమము, కొత్తపేట గుంటూరు.

రామభక్తుని పరవశత్వమున బయల్వెడలిన నీచిన్ని గ్రంథము ప్రశంసనీయముగ నున్నది. ఇందు చక్కని 108 పద్యములు గలవు.

92. దయాంభోనిధి.

గ్రంథకర్త:- చట్టి రామారావుగారు, సీతానగరం, తూర్పుగోదావరిజిల్లా, డెమ్మీ అష్టపో 37 పేజీలు, వెల రు 0-4-0

"రంగడి రత్నమాల" వలెనే నీగ్రంథమున నీశ్వర లీల పద్యరూపమున వర్ణింపబడినది. మచ్చునకొక పద్యమిట నుదహరించుచున్నారము.

మ॥ ఫలకంబందున జిత్రలేఖకుడు చేదన్ బొమ్మలన్ వ్రాసి తా
బలుసొంపుల్గ నిడి వ్రాయునట్టి విశ్వంబెల్ల నిర్మించి యం
దులభూతంబుల బెంచి చంపుచును ముందున్ వాని గల్పింతువే
పలువేరౌ జగమందు సృష్టికద దేవా, శ్రీ దయాంభోనిధీ.

ఈక్రింది గ్రంథములను కృతజ్ఞతతో నందికొంటిమి. వాటినిగురించి విమర్శనలు రాబోవు సంచికలో ప్రకటింపబడును.

93. కాంతాపహరణము.
94. శ్రీ భక్తిసార్.
95. శృంగార భిల్హణచరిత్రము.
96. శృంగార సావిత్రి.

చిత్రకథ

మాడపాటి వెంకటసుబ్బారావుగారు.

కమలాపుర మను పట్టణమున బంధుకుఁడను నొక బ్రాహ్మణుఁడు కలఁడు. అతఁడు మిగుల ధనికుఁడై యుండి విధివశంబునఁ గొంత కాలంబునకు దరిద్రుఁడయ్యె. దారిద్ర్యము సంప్రాప్తమగు వఱ కాతని పుత్రులు పిన్నవయసులో నుండిరి. అన్న వస్త్రములు లేక యల్లాడుచున్న భార్యా పుత్రులను జూచి యొక నాఁడతఁడు తన మనంబున నిట్లని చింతింపఁ దొడంగె. "ప్రపంచములో దారిద్ర్య జీవనముకన్న మర్భరమైనది వేరొకటి కాన్పింపదు. కడుపు నన్నమును, గట్ట గుడ్డయును దొరకఁ బాత్రయు లేక హాగ్యహా మిష్ఠ దరణ్యమునకంటె నెక్కుడు దుఃఖకరముగా నున్నయది. నా యీ దారిద్ర్యమును జూడ నొక పెద్దపులివలె జూపట్టుచున్నది. పులి యొక్క గాండ్రు గాండ్రు ధ్వనులవలెనే యన్నమునకై యేడ్చు నీ బాలకుల రోదన ధ్వనులు నా కడుపు పగులఁ జేయుచున్నవి. పులి వారలవలె నాకు బలుచోట్లనున్న ఋణములఁ దలచికొనిన నామనంబు పరవశమగుచున్నది. ఇట్టి దీనత్వ మనుభవించుటకంటె నే పులినోట నోఁబడి చచ్చిపోయినను మేలగును. అయ్యో! పసితనములో నున్న యీ బాలకుల బోషించుట కేది దిక్కు? నా కేయుపాయమును దోచకున్నయది. ఎట్లయిన నీదారిద్ర్యశార్దూలమును బోఁ దోలుటకై యత్నించి చూచెదను. కానిమ్ము! చిత్రవర్ణనగరంబున మదీయానుజుఁడు విపులుఁడు మిగుల ధనవంతుఁడై యున్నవాఁడు కదా! అతని కడకు బోయి నాస్థితినంతయు దెలిపిన సుగుణగారిష్ఠుఁడగు నతఁడు నా దైన్యమెఱింగి నాకేమైన సహాయము జేయకుండునా? అది తెచ్చుకొని దానిచే బిల్లల బోషించుకొనుచుండెదను. కొంత తడ వూరకుండి మరల నిట్లు దలపోయఁ జొచ్చెను.

"ఈ ప్రపంచము నందలి మనుష్యకోటి నంతయు నాలుగు పాళ్ళుగ పరించి చూచిన భిక్షుకులను సోమరులును గలపి యొక పాలును, విద్యచేతను సేవకావృత్తిచేతను జీవించువారొక పాలును—వర్తకులును, చోరులును చెరి యొక పాలును - వ్యవసాయకులొక పాలుగను న్నారు. కర్షకులే మానవకోటికంతకును నాధారమై యున్నారు. తక్కిన యందరును గర్షకుల ద్రవ్యముననే పోషించుచున్నందున వారల ధన మవ్యాజవ్యయము క్షయము నొందుచుండును. ఎవరివలన నపహరింపబడినను నీద్రవ్యము కాని పత్రమభివృద్ధి నొందుచుండునే కాని నశియింపదు. కావున నా సోదరుఁ డొసంగిన ధనమునే కృషికంకనే యుయ్యెదను." అని తలపోయుచు నాతఁడు సోదరుఁడున్న కడకేగెను.

విపులుఁ డన్నగారి నానావస్థపట్ట లేక సందేహించి నడకను వాని గుర్తించి సాభ్రమంబున నెదురేగి కౌఁగలించుకొని వాని సేమంబరసి ప్రేమతో నింటికి దోడ్కొనవచ్చి యతిగౌరవమున నాదరించెను. బంధుకుఁడట గొన్ని దినములుండి యొకనాఁడు తమ్మునితో దన దైన్యము దెలుపనక గా నాఁటి రాత్రింబు గహాన్వ ప్రకారము నన్నగ మామిడిచెట్టు క్రిందకు గొనిపోయి యొక మణి నాతని చేతికిచ్చి "అగ్రజా! నీవు పోవు మార్గమున దొంగల భయము మెండు. అందుచే ధనము గొని

పోవుటయును గష్టమే. కావున వేనవేలు వరహాలు వెలగల యీ మణిని నీవు మ్రింగిన నీప్రయత్నము సఫలమగును. జీర్ణమలినాంబరధారి బంధుకుఁడగును ననుప మానందంబున మణిని మింగి శయనింప నేగెను.

దొంగతన మొనరించుటకు సమయమును గనిపెట్టుచు నాచెట్టుపైఁ బొంచియున్న యొక చోరుఁడు వారనుకొనిన మాటల నాలించి "ఔరా! నా యదృష్టము! పాపభీతి లేక కులగౌరవము మఱచి, నీతిమార్గమును బోనాడి వివేకమును జెఱచికొని, యెన్నియో దుష్కార్యము లొనరించుచు నన్నాళ్ళనుండియో దొంగతనము వలన ధనమార్జించి తినుచుంటిఁ గాని కడుపునాత్రము నిండదయ్యె. రేపు బ్రాహ్మణుని జంపి మణి నపహరించిన సంప్రాప్తమనోరథుండనయ్యెద" అని తలంచుచు బంధుకుని ప్రయాణ సమయమును నిరీక్షించుచుండెను.

ఆ బ్రాహ్మణుడు మరునా డరుణోదయము ననేలేచి చినిగిన వస్త్రములను గట్టుకొని తనమ్మని వీడ్కొని బయలుదేరి పోవుచుండ సాధువేషంబున మాటలాడుచు దొంగయు వాని వెంబడించి మాటలబధ్ధోరణిని త్రోవ తప్పించి యొక నిర్జన ప్రదేశంబునకు గైకొని పోవుచుండెను. ఆహా! బ్రాహ్మణుని యదృష్ట, అదృష్టహీనుని బాగుచేయుటయును సదృష్టవంతుని జెరచుటయు నొకని తరమా! విధి చేయిదంబు లనిలంఘ్యంబులు గదా!

ఇట్లిరువురు పెదత్రోవంబట్టి యొక కారణ్యమధ్యమున కేగుసంతట దొంగల గుంపొకటి యెదురువచ్చి ధనమునకై వారిం బట్టుపట్టు పెట్టిరి. అంత వారిరువురును తమవద్ద నేమియు లేదనియు దమ్ములను విడిచిపెట్టుడనియు ననేక విధముల వారిని ప్రార్థించిరి కాని క్రూరకర్ములగు నాదోపిడి కాండ్రంతటితో వారిని విడువ నొల్లక "వీరి వేషభావములుజూడ గపటులుగాఁ గాన్పించుచున్నవి. వీరి గుట్టుమట్టును గనిపెట్టుటకు మన కుపాయమేలేదా? వీరి కడుపులు బ్రద్దలు చేయుదము. అందేమైన సందడకపోదు." అని కొందరను, "ముందుగా నిందొకనిని బట్టి చీల్చి వానిపొట్టయందేమైన నున్నయెడల రెండవవాని నట్లొనరింతము. లేకున్న నాతని విడిచి పుత్తమ" ని యించుక దయార్ద్రస్వభావులగు మఱికొందఱును నితరులుగాని తుదకుఁ గడపటివారి యభిప్రాయము ననుసరించి యొనరింప నిశ్చయించుకొనిరి.

వివేకియయ్యు విధివశంబున దుర్వృత్తి కలవడిన యాచోరుఁడప్పుడు "ఔరా! విధిప్రీతి కూల్యము! తానొకటిఁ దలఁచిన దైవమొకటిఁ దలంచు ననుమాట నాయెడ నిప్పుడు యదార్థమగుచున్నది. నిరపరాధియైన యీ బ్రాహ్మణుని హింసింప దలంచిన పాపఫల మూరకపోవునా? దానికిఁ దగిన శాస్తి యగుచున్నది. నాకెట్లును మరణము నిశ్చయము. కాని యీ బ్రాహ్మణుని గాపాడగలిగితినేని, వీనిని జంప దలచితినని యేనాతని గర్భమందు మణియునట నాకును మరణము తప్పదు, నేనే ముందు వధింపబడితి నేని నాకడుపునందేమియు లేకుంటచే నీబ్రాహ్మణుని విడిచిపుత్తురు, కావున నట్లొనరించి బ్రాహ్మణుని ప్రాణములు గాపాడెదగాక లేకున్న నిష్కారణముగ బ్రాహ్మణహత్య చేయనుంకించిన నా పాపమునకు విముక్తియేలేదు." అని యోచించుకొని యా కౌశికలిమారకఁ జేరి "అయ్యలారా! ఈతడు బ్రాహ్మణుఁడు. నిర్ణిమిత్తముగ నీబ్రాహ్మణుఁడు వధింపఁబడుచుండఁ

జూచుచు బ్రతికియుండజాలను. అట్టి ఘోర కృత్యము నా కనులబడకుండ ముందుగ నన్నే పురిగొనుడు" అని వారిని వేడికొనెను.

వారును వల్లెయని యట్లొనరించి యాతని గర్భమం దేదియును లేనందున నిరాశులై బ్రాహ్మణుని విడిచిపుచ్చిరి. అతఁడు మెల్లగా నిల్లు చేరి మణిమాలమున భార్యాపుత్రాదులం బోషించుకొనుచు సుఖముగాఁ గాలముగడిపెను. చోరుఁడు ప్రాణంబులఁ దీయనెంచిన శత్రు వయ్యును సుమతి యగుటచే బ్రాహ్మణుడు ప్రాణములతో నిలువగలిగెను. వివేకియగు నాతఁ డొకప్పుడు ప్రమాదపడినను దరువాతఁ బశ్చాత్తప్తుడై తా దలంచిన పాపకర్మమును బరిహరించు త్రోవను జనక మానడు

నిర్వేదము

వారణాసి సూర్యనారాయణ శాస్త్రిగారు.

ఉ॥ తిండికిఁ జాలకున్నను మదిన్ బొడసూపెడు సర్వసంచయా
ఖండితవాంఛ! నిత్యహిత కర్మములన్న మనః ప్రవృత్తికిన్
గండమౌ! తీరదించుక సుఖంబులఁగోర్కి త్రివర్గశూన్యమై
యుండెడి పాడుజన్మమున నుంచెద వెంతకాల మీశ్వరా!

శా॥ ఆనందంబులకెల్ల మూలమనియే నాసించి యీభూమికన్
బూనన్ లజ్జలకుంటి నెయ్యదది యున్మూలించినా వింక వ
ద్దీనాట్యం బొనరింపకే నుడువవే యేకాంత దివ్యద్భవ
ద్ధ్యానార్హ ప్రతిసీర లేపు మచటన్ దగ్గింతు నీనిహ్నముల్.

మ॥ దురితధ్వాంతము చిత్తకూపమునఁ బ్రాదుర్భూతమై చుట్టునన్
బరివేష్టించెడు హాహాకారములు పేర్వన్ జొచ్చె! దుర్వార భీ
కర ఘూర్ణద్విలయాబ్ధి ఘోషములు శుష్కశ్రోత్రనిర్భేదన
త్వరఁ దీండ్రించెడి నేఁదితిక్షువహాయిపన్ జేర్తునెట్లీశ్వరా!

ఉ॥ నన్యపనేచ్ఛ యుత్కటత నంభరితంబగునైన నెల్లెడన్
దైన్యమె కాని దృక్పథము దార్కొన దన్యమదేమొ లోక సా
మాన్యముగా మహాత్మ యొకమాటికిఁ గెవ్వున నేడ్చి యంతటన్
శూన్యహృదంతరాళమునఁ జూతు భవన్మహిమంబు కూడదే?

ఉ॥ కూకటి వేళ్ళతో హృదయ కూటమొగిం బెకలించుచున్న యీ
శోక నిశాంతశంకువు విసోఢము దుర్భర పీడ యుగ్రతన్
బైకొని గర్భమున్ దరిగి వైచెడిఁ బ్రోవులలోఁ గుఠారమై
యో కరుణాలవాల! తడవొప్పునె ముమ్మరమైన యివ్వగన్॥

ఆమె, ఈమె.

శ్రీమతి సూర్యప్రకాశరావుగారు.

"సీత! ఇవ్వాళ సినిమాకుపోదాం రా. తొందరగా తయారుకా" అన్నాడు రాముడు.

"ఎప్పుడు?" అన్నది సీత.

"ఆనిక్కి 9-30 లకు"

"అత్తగారో"

"నీకు అత్తపిచ్చపట్టిందే. దర్జాగా మోటారులో వెళ్ళి వచ్చేదానికి ముసలివాండ్ల కెందుకూ సినిమాలు?"

"చాలులే, ఎవరైనా నవ్విపోతారు. పెద్దది లేకుండానా?"

"ఎందుకు నవ్వటం" అంటూ రామారావు చదువుతూన్న న్యూసుపేపరు బల్లమీద పెట్టి వాదనకు సిద్ధమవుతున్నాడు.

"చిన్న పెద్ద లేకుండా అలా తిరిగితే లోకం ఏమనుకుంటుంది" అంటూ సీత తమలపాకులు చీల్చియిచ్చింది.

"ఏం తప్పు చేశామని భయముండాలి?" అన్నాడు.

భార్య మాట్లాడలేదు. ఇంతలో బఱ్ఱెదూడ అరిచింది. అది ఎండాకాలం. గ్రీష్మం కొట్టుతుంది.

"పాపం దూడ అరుస్తుంది. నీళ్ళుపెట్టి వస్తా" అంటూ లేస్తున్నది.

"దీనికర్మం ఇంతే. నేనెంత సంపాయించుతేనేం. గొడ్డుకానుకోని పేడతీయాలిసిన బ్రదుకే. ఎందుకూ పనికిరాదు. అత్త, ముసిలిది చేస్తూంటే దీనికెందుకు? వళ్ళు మాయకుండా కూర్చోరాదు?" అని అనుకుంటున్నాడు.

"పాపం దూడకు నోరెండిపోయింది" అంటూ సీతవచ్చింది.

"మీ అత్తయ్యేమిచేస్తుంది?" అన్నాడు.

"చాలు లేద్దురూ, పెద్ద పాపం, ఇంకా ఈ పనులుకూడా చేయాలి?"

"పెద్దవాళ్ళకి సుకుమారమేమిటి?" అంటూ ముఖం చిట్లించుకున్నాడు

"ఇంతలోకే కమలిపోసులే" అన్నది తమలపాకులు నములుతూ. తలంటిపోసుకొని, తల ఆరపోసుకొంటూ కొంతసేపు ఇద్దరూ చూచుకున్నారు. ఆ పచ్చటి ముఖాన ఎర్రని కుంకుమ బొట్టు, ఆరపోసుకుంటూన్న దీర్ఘకుంతలాలు, ఆ ఎర్రని పెదవులు, ఆనీలాలంటి కండ్లుచూస్తే రాముడు కరిగిపోతాడు. దగ్గరలేని సమయంలో అయిష్టపడుతాడు. కొంచెంపుండి

"సీతా, ఇంగ్లీషు చదువుకోరాదు? చక్కగ నాతో కూడ నావల్సు చదువుదుగాని. ఇద్దరం ఇంగ్లీషులో మాట్లాడుకోవచ్చునుగా" అన్నాడు.

"ఏం ఉద్యోగం చేయాలి అని. ఆడవాళ్ళకు ఇంగ్లీషు ఎందుకు! ఇలా ఉండనిద్దురూ" అన్నది.

రాముడు ముఖం చిట్లించుకొని, "ఇంగ్లీషు నేర్చుకుంటే పెద్దపెద్దవాళ్ళు వచ్చి నీకు షేక్‌హాండు ఇస్తారు, ఇద్దరు క్లబ్బుకువెళ్లి టెన్నీసు ఆడుకోవచ్చును" అన్నాడు.

"ఇలాంటి మాటలనకండి నన్నుకూడా బయటికెందుకు లాగుతారు. గుట్టుగా బ్రతకనిద్దురూ" అన్నది సీత.

౨

సీత పల్లెటూరి మనిషి. చక్కని సౌందర్యం సత్కులీనురాలు తల్లిదండ్రులు మంచి స్థితిపరులు. రామారావు 500 రూపాయల ఉద్యోగం చేస్తున్నాడు. మనిషి అంతా ఆధునికంగా ఉంటాడు. నడత, మాటలు, ఊహాలు,

దుస్తులు – సర్వం ఆధునికంగా ఉంటుంది. ఉత్తరోత్తరా ఔన్నత్యం పొందాలంటే సంఘంలో మార్పులు జరగాలనీ భార్యను బయటకు తీసుకవస్తేకాని ప్రాపకం దొరకదని నమ్మేవాండ్లలో ఒకడు. కాని ఇన్నిగుణములు చేరినవి – వారిదాంపత్యమింక ఉత్తర దక్షిణాలకు ఉరిపోసినట్లున్నది.

"కమల ! Get ready"

"just five minutes" అన్నది.

రామునకు క్రొత్తభార్య కమల పేరు. ఆధునికుల దుస్తులు ఆధునికం నడతకూడాను. రామారావు సాయంత్రపు సూటు వేసుకోని బయట కైంచూస్తున్నాడు. ఇంతలో పార్సీవేషంలో నాటకంలో బొమ్మలె బూడ్సులు వేసుకోని కమల నవ్వుకుంటూ వచ్చింది. ఇద్దరూ చిరునవ్వు నవ్వుకున్నారు. "Get ready" అన్నాడు. "Yes dear" అన్నది. ఇద్దరు కారులో ఒకరి ప్రక్క ఒకరు కూర్చున్నారు రాముడు నడుపుతున్నాడు.

♦ ♦ ♦ ♦

క్లబ్బులో రాముడు టెన్నీసు ఆడుతున్నాడు. కమల కుర్చీలో కూర్చున్నది. వచ్చేపోయే దొరలంతా వంగి సలాములు చేస్తున్నారు. రాముడు పొంగిపోతున్నాడు. నలుగురితో నవ్వుతూ మాట్లాడుతున్నది. Cobalt అనేదొర ఆడుకోటానికి ఆహ్వానం చేశాడు. రెండో Court లో ఆడుతున్నది. అకస్మాత్తుగా బంతి కొమ్మున తగిలింది. ఆట ఆగింది. దొర సేవ చేసి క్షమాపణాలు కోరుకొంటూన్నాడు. రాముడు వచ్చి దొరకు "Thanks" అని చెప్ప మోటారులో వెళ్ళిపోయినారు. సినీమా చూచి Refreshment room లో భోజనమారగించి గృహాన్ముఖులైనారు.

3

"Kamala" అని పిలిచాడు రాముడు.

"Yes" అన్నది

"Wha. are you doing ?" అన్నారు.

"Just engaged with Mr. Cobalt" అంటూ వేసుకొన్న గదితలుపు గడితీసింది.

"Thank you Mr. Cobalt" అన్నాడు. వెంటనే "Pardon me" అంటూ వెళ్ళిపోతున్నాడు.

"Mr. Cobalt has come to apologise. How kind he is ! dear" అన్నది కమల.

"Is he? అంటూ వెళ్ళిపోయినారు.

కమల దొరగారితో గదితలుపేసుకున్నది.

♦ ♦ ♦ ♦

"Kamala"

"Yes'

"Will you follow me to the club"

"Sorry. Mr. Cobalt wants me this evening"

"That's alright" అటూ వెళ్లాడు.

"కమల"

"yes"

"ఇవ్వాలిటినుంచి ఇల్లు కదలకూడదు"

"ఏమి"

"నా కనుమానంగా ఉన్నది"

"దేని విషయము ?"

"నీ నడతనుగురించి, మన దేశస్థులకు సాంప్రదాయము లేదు"

"ఆలా చదువుకోని ఆడవాళ్ళకు"

"వారి ఆధిక్యత ?"

"వారు అతీతులు, జ్ఞానులు"

"ఎందుకో ? పురుషులతో రాచుకోని తిరగటానికా ? Mr. Cobalt నిన్న dance లో ముద్దు పెట్టుకోలా ?"

"అందులో తప్పేముంది ?"

"Norman పక్కలో పడుకుంది ఎందుకు ?"

"ఊరకనే కూర్చున్నానేమో, నీకెలా తెలుసు ?"

"నిజమేనా ? "

"ముమ్మాటికీ ముచ్చట్లాడుతున్నాం"

"అయితే ఉపనేమిటి చేస్తున్నారు" అని రాముకు photo snapshot తీసి చూపించాడు

"అందులో దోషమేముంది ?"

"ఏముంది — ఏమీ ఉండదు ! నేను వది లేస్తేమటుకు తప్పేమి ఉంది ? — ఉండదు" అన్నాడు.

"తప్పని యెవరన్నారు ? నీ విప్పటికి నాల్గో వాడివి, భర్తలోయి మూడేండ్లు." అన్నది.

* * *

ఇద్దరి భార్యలకు చెరి ఒక యిల్లు ఏర్పరచినాడు. ఒకరోజు సీత యింటికి వెళ్ళినాడు. వాకిట్లో చక్కగా ముగ్గులు దీర్చి వున్నవి. లోపలికి వెళ్ళాడు. పూలతోరణాలున్నాయి. ఇంకా లోపలికి వెళ్ళాడు దేవుడు దేవతార్చన వున్నాయి. "సీతా" అని పిలిచాడు. సీత రెండు చెంబులతో నీళ్ళు కాళ్ళుకడుక్కోను తెచ్చింది. కాళ్ళు కడిగింది. నీళ్ళు నెత్తినచల్లుకుంది. తడిగుడ్డ తెచ్చి యిచ్చి స్నానానికి లేవమన్నది. స్నానానంతరము మద్రసాన్నము పెట్టింది చక్కని మీగడ పెరుగు పోసింది. లేచేటప్పటికప్పుడే హాలులో తివాచి పరచి తెండిపళ్ళెములో తములపాకులు చీల్చి, వక్కపొడితో సహా పెట్టింది. వేసుకొన్నాడు. వంటికి గంధం పూసి, కాళ్లు పిసుకుతూ, విసురుతూన్నది.

"సీతా" అన్నాడు గద్గద కంఠముతో

" సీత మాట్లాడలేదు. "ఇలా తలదువ్వకోకుండా వున్నావేం" అన్నాడు.

"మీరు దగ్గరలేకపోవటంకంటే వేరే కారణము కావాలి ? నిద్రపోదురూ" అని విసురుతున్నది. నిద్రపట్టిన తరువాత పోయి భోజనముచేసి అలంకరించుకొని వచ్చింది. రాముడు దొంగనిద్ర మానేసి అమాంతము లేచి రెండు చేతులూ పట్టుకొని "గడ్డితిన్నా" నన్నాడు. ఒకరి నొకరు కౌగలించుకున్నారు.

తొలకరి

చెరుకూరి సూర్యనారాయణమూర్తిగారు.

చిరుమబ్బు తెరచాటు జేరి విశ్రాంతికై ఖరకరు డనలమ్ము చెరగి చెరగి
శీత లౌషధములు సేవించి పవనుండు గాఢా తపజ్వాల గ్రాగి గ్రాగి
మిణుమిట్లు గొల్పెడు మెరవుల కెరయుయ్యె వీచివలె మరిచి వెలిగి వెలిగి
జలదమ్ము వర్షింప జలక మాడుచునుండె భూదేవి చీరెండ పొక్కి పొక్కి
చాతకమ్ముల చిత్తాల ప్రీతి పొడమె కర్షకుల కుమ్మ హృదయాల హర్షమొదవె
పుడమి జనముల మేనులు పులకరించి తొలకరించిననే జీవికులుక కుండ.

పహాస్యాలు

దురదృష్టం.

భార్య:— శుక్రవారం పెళ్ళిచేసుకోవడం దురదృష్టమే

భర్త:— అవును. ఒక శుక్రవారం ప్రత్యేకమేమిటి. ఏరోజైన పెళ్ళిచేసుకున్నా అంతే.

బడిలో పాఠం.

పంతులు:- ఇంగ్లీషువారు దేశంలోకివచ్చి ఏమి నేర్పారు?

విద్యార్థి:- నాగరికత.

పంతులు:- నాగరికత అంటే యేమిటి?

విద్యార్థి:- చేతులతో తినటం మానుకోవడం.

మంచి స్నేహం.

"వాడు వూళ్ళో గొప్పవాళ్ళనందర్ని ఎరుగున్నాడు"

"అయితే వాళ్ళ స్నేహం గొప్పెందుకు చేయడు"

"వారితని ఎరుగున్నారు గనక."

ఆయుర్దాయము.

మనిషియొక్క ఆయుర్దాయము 120 యేండ్లకు పెరుగుతుందని శాస్త్రజ్ఞులొకరు ప్రకటించెను. గ్రామఫోనులు, కుట్టుమిషనులు, సైకిళ్ళు, మోటార్లు నాయిదాప్రకారం కిస్తీ పద్ధతిని అమ్మినవారు సంతోషిస్తూ అభివందనాలు పంపించారట.

కంట్రాక్టు.

"మీరుయుద్ధ వ్యాపారం చేస్తున్నారా?"

"కంట్రాక్టు తీసుకున్నాను."

"యేం కంట్రాక్టు?"

"అప్పులు."

సరియైన అభిప్రాయము.

అత్తగారు:— అల్లుడంటె యిలావుంటాడని నేననుకోలేదు.

అల్లుడు:- అత్తగారు యిలా వుంటుందని మాత్రము నేననుకున్నానా!

కర్మము.

యాచకుడు:— అయ్యా నాది పెద్దసంసారం. పైగా మాఅన్నగారి సంసారం భరించాలి. నేనేమి కర్మం చెయ్యలేను.

యాచకుడా:— తనకేమి సాహాయ్యం లేదని మీఅన్నగారు చెప్పారే?

సాహుకారు:— అయితే అన్నగారికే యివ్వనివాడు నీకెలా ధర్మంయిస్తాను.

రంగు.

ఒకరియింట్లో క్రొత్తదాసి ప్రవేశించింది. యజమానురాలివద్దకు పోయి "అమ్మగారు, బుల్లి అబ్బాయిగారు నావద్దకే రావటం లేదండి. యేడ్చి యేడ్చి కాయలు కాశాయి"

యజ:— అవును. ఇదివరకు దాసీది నల్లగా వుండేది. దాని కలవాటైనాడు నీ వెల్లగా వున్నావు గనుక భయపడ్డాడు. పోనీ ఆగూట్లోవున్న కాటుక అద్దుకో నీవద్దకు వస్తాడేమో.

ప్రకటన.

"ఈమధ్య సుబ్బారావు తనకి భార్యా కావాలని ప్రకటించాడు"

"యేమైంది."

"పది జవాబులు వచ్చాయి తన స్నేహితుల వద్దనుంచే. పడలేకుండా వున్న తమ తమ భార్యాలను తీసుకోమని"

ప్రమాదము తప్పుట.

"అయితే రైలు ప్రమాదం తప్పించుకుంది నీవొక్కడవే అన్నమాట. ఎట్లా తప్పిందో చెప్పు"

"ఎట్లాగేమిటి. రైలు అసలు నా కందకపోవడం వల్లే."

ప్రమోషను.

"అయ్యా, పదేళ్ళనుంచి గుమాస్తాపని చేస్తున్నాను, ప్రమోషను ఇప్పించాలి"

"ముందు ఆవుద్ధరకతో చెప్పు వాడినిపంపించేస్తాను"

స్వదేశీ.

భార్య:— యింత ఆలస్యం యేమిటి?

భర్త:— రాత్రి తొమ్మిదే కాదు అయింది. ఇవ్వాళ కొత్తందబ్బులు వచ్చినకోపం. సుబ్బును చూడకుండా

యెలావస్తావు? అయితే అంతా స్వదేశీకే.

భార్య:— స్వదేశీ యేమిటి?

భర్త:— మజ్బూరోచీర పిల్లలకి ఆడుకోటానికి వస్తువులు కొన్నాను అయితే అన్నీ జర్మనీ ఫ్రాన్సిచి వచ్చినవే కొన్నాను. బ్రిటిష్ వస్తువులు కొనలేదు కద

గొంబిరి లాగానే మార్గం

ఎవరినైనా తొంబించాలంటే యీక్రింది పద్ధతులు పనికివస్తాయి.

(1) ఎవరిని తొంబరచుకోవా లనుకుంటారో వారికి బాగా మేతవేయండి. మాంసాహార తక్కువతోటాడి దొంగిలు బెల్లం వేసికట్టు.

(2) ముగవాడైతే ఆడదాని ఉసురుపెట్టాలి

(3) కోషంగా కన్న సమయంలో మించిపోయి దాగి, కోపం చల్లారినతరువాత రా

(4) అన్నదానికల్లా తలవూపి పొగడుతూ వుండి నీపని నీవు చేసుకో.

సూ ర్యు డు.

చిన్నపిల్ల:— (కంఠంలో పొడుస్తున్న సూర్యుణ్ణి చూచి) పో పో. నాకేసి చూడకు

తండ్రి:— నిన్ను యేంచేయునులే. ఇవతలగా కూర్చో.

చిన్నపిల్ల:— నేను కదలను. ముందుగావచ్చింది నేను.

మా ధ వ కో శ ం.

" నిన్న వచ్చినవాడవు మళ్ళీ యెందుకు మళ్ళీవచ్చావు నేడు. "

" యివ్వాళ మళ్ళీ మీరే మాధవకోశం విన్యాసానికి వస్తారనుకోలేదు. "

వీ ణ ప ని ము ల్లు.

ఒకరు:— ఇక్కడ పనిముట్లు దొరుకుతవా?

దుకాణవారు:— చిత్తం. ఏమికావాలి.

ఒకరు:— ఒక కత్తెరయియ్యి. ఇంటిదగ్గర వీణవాయించి మా ఆవిడ పాడుతూంటే కదలేకుండా వున్నాను. తీగెలు కత్తిరించి పారవేస్తాను.

సు ఖ ం.

భర్త:— నేను చచ్చాక తెలుస్తుంది, తరువాత మట్టి యెత్తుకోవాలి

భార్య:— మట్టియెత్తుకునేవాళ్ళు వాకన్న సుఖమే

వి ధే యు ల.

భార్య:— చూడండి. దాలిపొయ్యిలో పాలు పొంగుతాయేమో చూస్తూ వుండండి, అన్నం కొంత కలియబెట్టి క్రిందకి దించండి. పల్లకేచి యేమున్నా సీసాలో పోలుపెట్టండి. చాకలిది వస్తే పనంతా యిచ్చి చేసి వుంటే మా అమ్మగారింటికి వెళ్ళివస్తాను.

భర్త:— (రెండుచేతులు జోడించి) అలాగే.

ప టి మ లు.

బిడ్డ:— నాన్నా, ఆపటములు గోడకు తగిలించేవెందుకు?

నాన్న:— నీవు చూస్తావని

బిడ్డ:— చూచానులే. ఇక తీసివెయ్యి.

వై ద్య ము.

వైద్యుడు:— చూచావా, నామందువల్ల నీకు యెంతలాభం కలిగిందో.

రోగి:— నాకంటె మీకే యెక్కువ లాభం.

అ ద్దె.

యజమాని:— ప్రతినెల నిక్కచ్చిగా 1 వ తేదీని అద్దె వసూలుచేయుట నా ఆచారం

అద్దెకున్నవాడు:— అవును ఇస్తే 1 వ తేదీని యియ్యడం. లేకపోతే అసలే యివ్వకపోవడం నాఆచారం.

దో ష ము

జడ్జి:— నీవు దోషివా కావా?

ముద్దాయి:— ఏమోబాబు నాకేం తెలుసు. అది కనుక్కోటానికే నేను యిక్కడికి వచ్చింది.

ఉ ప న్యా స ము.

ఉపన్యాసకుడు:— సభ్యులారా, మనిషికి అభివృద్ధి సహజం. అభివృద్ధిపొందనిది చాల వున్నవి. ఉదాహరణకు గాడిదను తీసుకోండి. అభివృద్ధిలేకుండా అంత కష్టపడే జంతువు మరొకటిలేదు. ప్రస్తుతం మీరు చూచే గాడిదకంటె పూర్వం ఏది అటువంటిది లేదు.

చీ ట్ల పే క.

తండ్రి:— పెద్దవాళ్ళలా, పైఅధికారిలా సేవమువచ్చింది.

పిల్లలు:— నూతన ప్రాతిపదికపై చదువుతాం నాన్నా.

బ హు మ తి.

మాస్టరు:— బహుమతి యెవరికియ్యాలో తెలియకుండా వుంది.

విద్యార్థి:— పోనీ లాటరీ వేయకపోయారా.

మాస్టరు:— వేశాను. గెలిచినవాడు యిక్కడికి రాలేదు.

స ం గీ త ం.

" నీవు యిప్పుడు సంగీతం పాడటం లేదు. మునపటిలాగ! "

"అవును. ఇంటిపరీక్షాయన పదిరూపాయలిచ్చాడు."
"ఏ వరుసమీద ?"
"సంగీతం పాడకుండా వుండే వరుసమీద."

రశీదు.

పరిచారకుడు:— నీవు రాత్రి బాకీ తీర్చివేసినట్లు కల వచ్చిందయ్యా.
బాకీదారు:— అలాతే రశీదు యియ్యి.

సంతోషం.

గుమాస్తా:— పది రూపాయలు ప్రమోషను యిప్పించాలి
యజమాని:— ముప్పయి రూపాయలు చాలటంలేదా యేమిటి ?
గుమాస్తా:— సరిగా చాలుతున్నవి. సంతోషంగా గడపటానికి యింకా పదిరూపాయలు కావాలి.
యజమాని:— రెండురోజులు తిండి మానివేయ్యి మూడవరోజున నీవు ఎంత సంతోషంగా వుంటావో చూడు.

సంకెళ్ళు.

వార్డరు:— పారిపోతే పోయావు, చేతుల సంకెళ్ళు కూడ పట్టుకు పోయావేం అఖైదీ !
మాతు:— ఇకనుంచి పారిపోయేవాళ్లని సంకెళ్ళు యిచ్చేసి మరీ పారిపోవలసినదిగ చాటించు.

సెక్యూరిటీ.

లండనులో నొక పురుషుని తన భార్యను ముద్దు పెట్టుకున్నందుకు సెక్యూరిటీ తీసికొనిరట !
"ఆమె నాభార్యకాక మరెవ్వరో అనుకున్నాను" అని ఆపురుషుడు వాక్రుచ్చినా లాభం లేకపోయిందట.

పరీక్ష పేపర్లు.

లాహోరులో విద్యార్థులు పరీక్ష పేపర్లు తృప్తికరముగ లేదని పేపర్లిచ్చినవారిపై వ్యతిరేకాందోళన చేసిరట వారిని సమాధాన పరచుటకు, పరీక్ష పేపర్ల బోర్డులో వారికి కూడ ప్రాతినిధ్య మిచ్చుట కంగీకరించిరట !

దొంగతనము.

5 గడియారములను దొంగిలించినందులకు 5 గురు పోల్జరులను అరెస్టు చేసిరి. తమకు భోజనవేళలు తెలియనందున గడియారములు కావలసివచ్చెననియు, దురుద్దేశమేమియు లేదనియు వారు వాదించిరి.

అందరికంటె పైన.

కుర్రవాడు:— ఇవ్వాళ క్లాసులో అందరికంటె పైగా ఉన్నాను,
తండ్రి:— అవును బాబు రోజూ అల్లాగే వుండాలి.
కుర్రవాడు:— కాదు నాన్నా మాస్టరుగారు బల్లమీద నుంచోబెట్టారు.

నటన.

ఉపాధ్యాయుడు:— ఒకే బస్సులో వెళుతూన్నప్పుడు ఒక స్త్రీ యెక్కిందనుకో ఎక్కడా ఖాళీ లేకపోతే ఏంచెయ్యాలి.
విద్యార్థి:— నిద్ర పోతూన్నట్టుగా నటించాలి

పెండ్లిశిక్ష.

వకీలు:— ఈవిధంగా లవ్ లెటర్సు వ్రాసినవారికి శిక్ష ఉండాలి
జడ్జి:— అవును శిక్ష లేకేం ఇదివరకే వుంది అదే పెండ్లి చేసుకోటం.

పోటీ.

"మంగలివాళ్ళు పోటీపడి రేట్లు తగ్గించారట. యిప్పుడు అందరికి హాయిగా వుంది"
"ఉంటే ఉందిలే, చెవ్వు ముక్కు పట్టుకు పోగకుండా చూచుకోవాలి"

ఎడంవైపు.

మద్రాసు నగరంలో ఒక డాక్టరుగారు కారు మీద వెళుతూ వుండగా పోలీసువాడు కుడివైపున వెళ్ళుతున్నందుకు అభ్యంతర పెట్టి నిన్నకూడా ఇల్లాగె వెళ్ళారు అనిదబాయించాడు
"నిన్న నీవు యిక్కడ లేవే" అని డాక్టరుగారు తప్పించాడు
"సరే యివాళ్టికి వెళ్ళిపొండి ఇకనుంచి నేనున్నా సరే లేకపోయినా సరే యెడమవయిపునే వెడుతూ వుండండి అని జవాబిచ్చాడు

ఖర్చు.

యజమాని:— నీజీతం అంతా నీవు ఖర్చు పెట్టకోకూడదు.
సేవకుడు:— నేనంతా ఖర్చుపెట్టను సగం మాత్రమే నేను ఖర్చు పెడతాను మిగతా సగం మాఆవిడకు యిస్తాను. ఆసగం యింటికింద అవిడే ఖర్చుపెడుతుంది

స్పెల్లింగు తప్పులు.

ఉపాధ్యాయుడు:— నీ ఇంగ్లీషు దస్తూరి బొత్తిగా యేమి బాగుండలేదు. త్వరగా వ్రాయడం నేర్చుకోవాలి.

విద్యార్థి:— బాగా వ్రాయడం నేర్చుకుంటే స్పెల్లింగు తప్పులు తెలుసుకుంటారండి

మంగలి.

డాక్టరు రోగితో నీవు చాలా చిక్కిపోయినావు. బుర్రకు అసలే శ్రమ కల్పించకూడదు.

రోగి;— శ్రమ కల్పించకపోతే నాకు తిండేలేదు, నేను మంగలిని.

దేనిలోకి వస్తుంది ?

యజమానురాలు:— నే నెప్పుడూ అనే దేమిటి, నిజం చెప్పమని, చెప్పినపని చెయ్యమని.

సేవకురాలు;— ఎవరన్నా వస్తే యింట్లో వుండికూడా లేరని చెప్పమన్నారు. ఇది పై రెండింటిలో దేని లోకి వస్తుంది ?

దెబ్బ.

ఒకడు;— (కోపంతో) మీకిట్టినాడు నామీద రాయి విసిరాడు

తల్లి;— నీకు దెబ్బ తగిలిందా ?

ఒకడు:— లేదు

తల్లి:— అయితే మావాడు కొట్టలేదు. వాడు కొట్టాడంటే తగిలితీరవలసిందే.

హోమా.

యల్లయ్య:— పుల్లయ్య పది రూపాయిలు బదులు అడుగుతున్నాడు యివ్వచ్చునా.

మల్లయ్య:— తగిన హామీ పెట్టుకుని.

యల్లయ్య:— యేమి హామీ.

మల్లయ్య:— ఒక గొలుసు, తాళము, రెండు చేతులకు సంకెళ్ళు.

దగా.

కలెక్టరు:— నీవు దగాకోరు. మీ అత్తగారు పోయిందని మొన్న సెలవు పుచ్చుకున్నావు. నిన్న మీటింగులో ఆమెను చూచాను.

గుమాస్తా;— మా అత్తగారు చనిపోయిందని నేను చెప్పలేదండి అవిడను దహనం చేస్తూంటే చూస్తే బాగా వుంటుందని మనవి చేసుకున్నాను.

జుట్టు కత్తిరింపు.

" నాజుట్టు కత్తిరించివేస్తే ముసలివాడుగా కనుపించను అనుకుంటాను. "

" అవును నిజమే కాని ముసలిదిలాగ కనుపిస్తావు "

దొంగతనం.

ఒకదొంగ ఒకయింట్లో ప్రవేశించాడు. తన యెలక్ట్రిక్ దీపంతో చూడగా ఇనపపెట్టె ప్రక్క వీకిరింది అక్షరాలు కనుపించాయి.

ఈ పెట్టెలో సేఫుంది. పెట్టెమీద నున్న బొత్తాము నొక్కితే పెట్టె తెరుచుకుంటుంది.

" ఎట్లయినప్పటికి ఫరవాలేదు. ఈ బొత్తాము నొక్కి చూస్తాను " అని దొంగ అనుకుని బొత్తాము నొక్కాడు బొత్తాము నొక్కేసరికి గదంతా యెలక్ట్రిక్ దీపాలు వెలిగాయి గంట మోగింది. సమీపంలో వున్న పోలీసు వారొచ్చారు. దొంగకు సంకెళ్లు తగిల్చారు. " నాదే తెలివితక్కువ ప్రపంచంలో అన్నిటినీ యిలాగే నమ్ముతూంటాను. అందుకనే నాకిది ప్రాప్తించింది. అని దొంగ అనుకుంటూ వెళ్ళాడు.

బుద్ధిగల స్త్రీ

" ఆడవాళ్ళకు బొత్తిగా బుద్ధిలేదండి. అందరిలోకి ఒక్కతెమాత్రం బుద్ధికలదిగా కనుపించింది. "

" అయితే ఆమె నెందుకు పెండ్లి చేసుకోలేదు. "

" పెండ్లి చేసుకోమని అడిగాను కాని నన్ను చేసుకోనంది. "

ఉపాధ్యాయుడు.

ఉపాధ్యాయుడు;— ఒకే రోజల్లా మాట్లాడేవాడ్ని యేమంటారు.

విద్యార్థి:— ఉపాధ్యాయుడు.

సెలవు చీటి.

తండ్రి కొడుకుతో ఇవాళ్ళ బళ్ళోకి వెళ్ళొద్దు ఇద్దరు అక్కయ్యలు వచ్చారుగా మేష్టరుగారి పేర నేను చీటి వ్రాస్తానులే.

కొడుకు: నాన్నా, నాన్నా, ఒకరే వచ్చినారని వ్రాయి, మరోక వారంలో రెండవ వారు వచ్చారని వ్రాయవచ్చు

సామాన్యముగా సభలు సమావేశమగునప్పుడు, అధ్యక్షులగు వారు సర్వవిధముల సమర్థులయ్యును నేదో యొకవిధముగా తమయందసామర్థ్యము నారోపించుకొని సభాసదులకు దమ యభివందనముల దెలిపి కార్యక్రమమునకు గడంగుచుండుట పరిపాటియై యున్నది. కాని, యింతమంది విబుధులగు కవివతంసులచే సాదరముగ సగౌరవముగ నెన్నుకొనంబడిన నాకు, పూర్వాధ్యక్షుల సంప్రదాయము ననుసరించవలసిన యావశ్యకత యగపడుటలేదు. మీరందరు నుద్గ్రంథులవంటి పండితులు ... వంటి కార్యసాధననిపుణులు నిట్టిమీరు, ఇట్టి కార్యనిర్వాహణమునకు నన్ను ముఖ్యునిగా గ్రహించినప్పుడు, ఆచారముకొఱకు నాయసామర్థ్యమును వెల్లడించుకొనుట మీయభిప్రాయమును వాటిల్ల జేయుట యగునేమోయని భయపడుచున్నాను. కావున నాకీ మహాయశస్సు దలపెట్టిన మీకు నాహృదయపూర్వకాభివందనముల దెలుపుచు నీసత్కార్యనిర్వాహణంబున కెల్లవిధముల దోడ్పడి యీసభ జయప్రదముగ గొనసాగునట్లు మీరెల్లరు నాతో సహకరించి ప్రయత్నింపవలయునని ప్రార్థించుచున్నాను.

సకలాంధ్రకవి సమ్మేళనము, ఆంధ్రదేశమున కపూర్వమయినది. ఇది మహారాజశ్రీ మా బుర్రా శేషగిరిరావుపంతులు బావగారి బుఱ్ఱలోనుండి బయలుదేఱిన భావచిత్రమని చెప్పవచ్చుట కెట్టి సందేహము లేదు. వీరికి సద్వర్తనిమండల పోషకులగు శ్రీ శ్రీ శ్రీ విజయనగరము మహారాజా సర్కారువారి సంపూర్ణ ప్రోత్సాహము లభించుటచే నది యిప్పుడు భారతీ తీర్థాది సంస్థలవలెనే కార్యరూపమున బ్రదర్శింపబడుచున్నది. నాలుగైదువందల సంవత్సరములనుండి యీసభను నెవ్వరు నిట్టి మహాకార్యమునకు గడంగినట్లగపడదు. భాషాపోషకులగు మహారాజులకు భాషాభిమానులగు మంత్రుల యాలోచనము సమకూరినప్పుడే యిట్టి సత్కార్యములు సంపన్నములగుచుండును. తొల్లి మన యాంధ్రదేశమున రాజరాజనరేంద్రుడు, వేమభూపాలుడు, సర్వజ్ఞసింగభూపాలుడు, శ్రీకృష్ణదేవమహారాయలు మొదలుగాంగల మహారాజుల పరిపాలన సమయముల యందిట్టి మహాభాగ్యము లభించినది. తుదకు తంజాపుర నాయకుడగు రఘునాథభూపాలుని వఱకు నిట్టివి పండిత సమావేశములగుచుండెను. కాలక్రమమున మన దేశమునకు బరాధీనత్వమును, మన రాజులకు పరాఙ్ముఖత్వమును సంభవించుటచే మన కవులకు బరస్పర సమ్మేళనము లేకుండబోయినది. ఇది మిక్కిలి శోచనీయమని వేఱుగ విన్నవింప నక్కఱలేదు. ఆకొఱత యీ ప్రథమ సమ్మేళనమువలన దీఱినదని చెప్పవచ్చును.

కవి యన సామాన్య మానవుడు కాడు. పరిణామ వినాశములు లేని సౌందర్య సృష్టిని గావించు పురుషోత్తముడు. అతని ప్రభావము ప్రశంసనీయమైనది; అతని ప్రచారము నిరంకుశమైనది; అతని ప్రబోధము పరమహితమైనది; అతని ప్రభుత్వము ప్రణయమయమైనది; అతని ప్రబంధము శాశ్వతమైనది. కావుననే కవి యఖిలలోకమునకు నాదర్శస్వరూపుడగుచున్నాడు. అతడు కిరీటములేని ప్రభువు; నిర్బంధము చూపని ధర్మశాసకుడు; భయప్రదర్శనము గావింపని మతాధికారి. ఇంతయేల?

* సకలాంధ్రకవి సమ్మేళనాధ్యక్షోపన్యాసము.

నానావిధముల లోకము నుద్ధరింపఁ బ్రయత్నించు మహాపురుషులలోఁ బ్రధానుఁడుగా నెన్నదగిన వాఁడు కవి యొక్కఁడే.

కవియే లోక సంగ్రహార్థము తన జీవిత సర్వస్వమును వినియోగించు మహర్షి. అతి మధురంబులును, అఖిల లోక సంజీవనంబులు నగు నవరసంబులు నాతని కమండలు గర్భమునందు నిండియుండును. ధర్మార్థ కామ మోక్షములు నాలుగును మూర్తీభవించి యాతని చుట్టును బరివేష్టించియుండును. అతని రూపము దివ్య తేజోమయమైనది. అతని వాక్ప్రసారము, అరుణ కిరణ ప్రసారమువలెఁ విశ్వవ్యాప్తమై వెలయుచుండును. అతని యాశ్రమమున శత్రు మిత్రత్వాది ద్వంద్వభావంబు అవిరుద్ధంబులై యైక్యభావంబు నొందియుండును. అతని కుటీరము సర్వలోకాశ్రయమైనది. అతని యాశ్రమ తరులతాదులు నిత్య నూతనములైనవి. వాని పత్రములు మృదులములై, అక్షరవర్ణ పరిశోభితములై యలరారుచుండును. వాని పుష్పములు సౌందర్య వికసితములై సరస భావపరిమళముచే సకలజీవామోదకరములై యుండును. అయ్యాశ్రమారామమునందు ఫలించిన ఫలము లన్నియు నమృతమయములై యఖిల సంసేవ్యములయి యుండును.

ఈ జగత్తునందు సర్వజ్ఞుఁడైన కవికిఁ దెలియని మర్మములు లేవు. అతఁ డనుసరింపని వర్ణాశ్రమ ధర్మములు లేవు. అకవిరాజు ప్రయోగింపని యస్త్రశస్త్రములు లేవు. అతఁ డుపయోగింపని యుపాయములు లేవు. అతఁడు సాధింపని యాయుధనములు లేవు. అతఁడు పరిపాలింపని రాజ్యములు లేవు. అతనికి లోబడని జీవులు లేరు. అతఁడు చేయని దానములు లేవు. అతఁ డనుభవింపని భోగములు లేవు.

నిత్యవ్యవసాయి యగు నాతనికి లభింపని పదార్థములు లేవు. అతని యంగడి సర్వవస్తు సంపన్నమైనది. అతని పొలము సమస్తఫల భరితమైనది. అతని భాండారము నిత్యలక్ష్మీ నివాసమైనది. అతని వ్యాపారము లోకమోహనకరమైనది.

సర్వసముఁడగు నాతని జీవనము సార్థకమైనది; అతని హృదయము భక్తిభావపూరితమైనది; అతని ప్రేమ మహ్యాజమైనది; అతని సంసేవనము శుభశీలమైనది. అతని యవతారము ధన్యమైనది!

కవి తాను బాహ్య ప్రపంచమున జన్మించియు, భావనా ప్రపంచమును సృష్టించుకొని యందు యథేచ్ఛగ విహరించుచుండును. ఆ ప్రపంచమే యాతని రాజ్యము. అక్కవిరాజునకు 'కవిత' యను దివ్యశక్తి గలదు. ఆ శక్తిచే నతఁడు తన భావనా ప్రపంచమునకు బాహ్య ప్రపంచముతో సారూప్యమును గల్పించి సర్వేశ్వర సామర్థ్యమును గాంచుచున్నాఁడు. బాహ్య ప్రపంచమున బ్రతివ్యక్తికిని వాని వాని యాంతరంగిక వృత్తులను బట్టి యొక్కొక్క భావనా ప్రపంచ మేర్పడి యుండును. ఇట్టి భావనా ప్రపంచ సమూహమునం దంతటను పరమ ధర్మ సంస్థాపన మొనర్చుటయే భావసౌందర్య ప్రతిపాదకుఁడగు కవీంద్రుని కవితాశక్తికి బ్రధానగుణమైయున్నది. కావుననే కవిచంద్రుఁడు ప్రభువునకును, జగత్ప్రభువునకును ప్రతినిధియై యుభయుల యుద్దేశములను దానొక్కఁడే చల్లగా నిర్వహింపఁగలుగుచున్నాఁడు. బాహ్యముగా నుపకరించు ప్రభు శాసనముకంటెను, అంతరంగికముగా స్ఫురించు

నీశ్వర శాసనముకంటెను, బాహ్యాంతర ప్రవృత్తులను సంస్కరించు కవి శాసనమే హితకరమైనది. కావుననే కవి విశ్వకల్యాణ సంధాయకుడై వెలయుచున్నాడు.

తొల్లి మహర్షియగు వాల్మీకిమహాకవి, శ్రీమద్రామాయణమును రచియించి, కుశలవ కుమారులచే శ్రీరామచంద్రుని సన్నిధానమున గానముచేయించి, యాసార్వభౌముని లోకాపవాద శంకతోపాటు సకల ప్రజల సంశయమును నివారించి సీతాదేవి పవిత్ర జీవితమును విశదీకరించి సూర్యవంశమును సముద్ధరించి, లోకమున ధర్మసంస్థాపనమును గావించియున్నాడు. వ్యాసభగవానుడనం బరగు కృష్ణద్వైపాయన మహాకవి, బాహ్యాభావనా ప్రకృతి సమ్మేళనము గావించి, పంచమ వేదస్వరూపమైన పవిత్ర భారతకల్పకమును సృష్టించి, శ్రీకృష్ణ కోకిలముచే గీతాగానమును జేయించి యఖిలలోకము సమ్మృతమయముగ నొనరించియున్నాడు.

కవిబ్రహ్మయగు తిక్కనసోమయాజి కవిశక్తికి వశీభూతుడైన గణపతిదేవ చక్రవర్తిచే మనుమసిద్ధిభూపాలుని రాజ్యము పునః ప్రతిష్ఠిత మయ్యెను. సహజపాండిత్యుడగు బమ్మెర పోతనామాత్యుడు భగవత్కథాసారమగు భాగవత మహాగ్రంథమును రచియించి మానవ హృదయక్షేత్రములు రసమయము లగునట్లొనర్చి యందు శాశ్వత భక్తిబీజముల వెదచల్లి అప్పటికి, నిప్పటికి, నెప్పటికిని మొలకలెత్తించుచునే యున్నాడని గ్రహించినప్పు డేయాంధ్రుని హృదయము పులకలెత్తకుండును? ఇట్లే కవిరాజశిఖామణి యగు నన్నిచోడుడు, పండిత మల్లికార్జునుడు, జాను తెలుగుకవితకు పాదువెట్టిన పాల్కురికి సోమనాథుడు కవిసార్వభౌముడగు శ్రీనాథుడు మున్నగు మహాకవులు శైవమతస్థాపనమునకును, మడికి సింగన, వెన్నెలకంటి సూరన, శ్రీకృష్ణదేవమహారాయలు, తెనాలి రామకృష్ణుడు మొదలగు కవిసత్తములు వైష్ణవమత వ్యాపనమునకును మార్గదర్శకులై లోకోపకారమునకు కారకులైనారు. ఇంతేకాక ద్వైతాద్వైత విశిష్టాద్వైతములను నెలకొల్పిన మధ్వ, శంకర, రామానుజాచార్యులు కవితాశక్తిచేతనే తమ తమ మతములను ప్రతిష్ఠాపించి లోకమున ధర్మోద్ధరణము గావింపగలిగిరి. ఈరీతినే కవులనం దగిన మహాపురుషులందరు లోకాదర్శస్వరూపులై నేదో విధముగ దమ విద్యుక్తధర్మములను నిర్వహించి విశ్వహితమును గావించిన వారలై యున్నారు.

పరమేశ్వర స్వరూపమై శాశ్వతమైన భావమును నిరంతరము నారాధించువారు గావుననే కవులు శాశ్వత కీర్తిమూర్తు లగుచున్నారు. వారి భావచిత్రములు వినిర్మల సౌందర్యకళలతో విశ్వహృదయఫలకములయందు విశదమూర్తులై యహర్నిశము విరాజిల్లుచుండును.

ఆనాడు సార్వభౌమ పట్టాభిషేక సౌభాగ్యమును సంపూర్ణముగ త్యజించివైచి, తమ్ము త్యజింపజాలని సీతా లక్ష్మణులతో కలిసి, వల్కలాజినధారియై, వనవాసమునకు బోవుచున్న శ్రీరామచంద్రుని ప్రతిమూర్తియందును పితృవాక్య పరిపాలనధర్మము నిరంతరము ప్రతిఫలించుచునే యున్నది. ప్రతిధ్వనించుచునే యున్నది; ప్రబోధించుచునే యున్నది!

కురుసార్వభౌముడగు ధృతరాష్ట్ర మహీపాలుని పేరోలగంబున ధర్మవేదులగు భీష్మద్రోణ కృపాచార్యాదులు జీవచ్ఛవడి చూచు

చుండ, ఏకవస్త్రయు, రజస్వలయు నగు యాజ్ఞసేనిని, రాజసూయావభృథస్నానమునఁ బవిత్రమైయున్న వేణి నాకర్షించి, యీడ్చి తెచ్చి దుష్టకర్ముఁడగు దుశ్శాసనుఁడు నిశ్శంకముగా పలువ లొల్పుచుండ చేసియుం జేతగాని వారివలె నున్న జగదేకపరాక్రములును, మహావీరులును, క్షత్రియులసింహములును, దిగ్విజయ పట్టభద్రులును నగు పాండుకుమారుల పరిభవభారభరంబులగు నవనతశిరంబులు, సమస్వరంబులతో ప్రకంపించి, ప్రకంపించి, యిప్పటికిని సమయధర్మము నుద్ఘోషించుచునే యున్నవి!

సర్వసామ్రాజ్యమును సంయమీంద్రునకు సమర్పణముచేసి, సతీసుతుల నమ్ముకొని తుట్టతుదకు కాటికాపరియగు చండాలునకు క్రీతదాసుఁడై, భృత్యకృత్య నిర్వహణముఁ బొందెను, చచ్చి పడియున్న ప్రియకుమారునైనఁ దలపెట్టక, పుత్రశోకాతురయై, యక్రమశిక్షకు బాల్పడియున్న ప్రాణప్రియయగు చంద్రమతీదేవిని తెగనఱుకుటకై పైకెత్తిన హరిశ్చంద్ర సార్వభౌముని చతురంభోధి పరీత భూవలయ భూరిభారధౌరేయంబగు దక్షిణహస్తమున మెఱయుచున్న భీషణకరవాలమున ప్రతిద్యోతించుచున్న "సత్యం వద" అను సనాతనధర్మ ప్రతిపాదకంబులగు వేదాక్షరములు నేటికిని తళతళ లాడుచునే యున్నవి!

ఎన్నఁడును నెఱుంగని మిన్నులు వడ్డచోటికి బోయి, తెన్ను గానక, తిరుగుచు, సన్నని పోకనును బోదియ చాటుననుండి తన్ను గాంచి సరించి వచ్చిన విద్యుల్లతా విగ్రహయగు వరూథిని, కామ విహ్వలయై కౌఁగిలింప, "హా! శ్రీహరీ!" అంచు నచ్యుచ్చరలేఁగను దోర్చి వుచ్చి, యోరమోమిడి కళవళపాటుతోఁ దనను లెత్తి గార్హస్థాగ్నిని బ్రార్థించుచున్న ప్రవరాఖ్యుని పవిత్రతేజోమూర్తి యందంతయును ప్రతిబింబించుచు గృహస్థాశ్రమోచితమగు నేకపత్నీవ్రత ధర్మము నాఁటికిని నేఁటికిని ప్రజ్వలిల్లుచునే యున్నది.

లోకమునందు కవితాశక్తిచే జక్కబడని ఘనకార్యము లెవ్వియును లేవు. ఆశక్తి యంతర్యామినియై లోకమునం దంతటను వ్యాపించి యున్నది. కాముకానాయకుల పరస్పరానురాగ సూచకములగు ప్రణయ మధురోక్తులయందును, వినువారి యుల్లంబుల వాత్సల్యరసంబున నోలలాడించు బాలుని యవ్యక్త మృదులాలాపంబులయందును, వరస్వర విజయావేశపరవశులై యొండొరుల హృదయంబు లుచ్చి పోనాడుకొను యోధాగ్రేసరుల గభీరవీరాలాపంబులయందును, చతురోపాయంబులచే సంధివిగ్రహములం గల్పించి సామ్రాజ్య సముద్ధరణముఁ గావించు మంత్రివరేణ్యుల మంత్రాలోచనములయందును, సభాసదులను స్వాంతంబులు నిర్వికారంబులుగా నొనర్చి, నిత్యానంద రససిమగ్నంబులుగా జేయు గాయక శిఖామణుల గానామృత తరంగ వినోదములయందును, వేయేల? సహృదయుల నాకస్మికముగ నాకర్షించు భావపరిపూరితంబగు ప్రతి మధుర వచనంబునందును కవితాశక్తి కళలు దేఱుచునే యుండును. ఈవిధముగా లోకరక్షణము నొనర్చుచు సాంఘిక, రాజకీయ, నైతిక, మతధర్మముల సంస్థాపింపఁజాలిన మహనీయ కవితాశక్తి సంపూర్ణముగఁ గవులకు కరతలామలకమై యున్నది. కావుననే కవి లోకహితోపదేశమునకు గురుస్వరూపుఁడగుచున్నాఁడు.

కవితాశక్తి ప్రభావముచేతనే కవి కామరూపియై జగద్ధిత కార్యములను సాధించుచుండును; అతఁడు రామబాణ స్వరూపుఁడై పాప రూప రాక్షస వినాశము గావించును; కృష్ణదేవ స్వరూపుఁడై ధర్మరాజ్య సంస్థాపనము చేయుచుండును; ప్రభాకర స్వరూపుఁడై యజ్ఞాన తమోహరణము నొనర్చుచుండును; సుధాకర స్వరూపుఁడై కువలయామోదము నొడగూర్చుచుండును; సమయ జలద స్వరూపుఁడై సర్వ జన హృదయ క్షేత్రములను చల్లపఱచుచుండును; జగత్ప్రాణ స్వరూపుఁడై తాపత్రయ నివారణ మొనర్చుచుండును.

అంతర్ముఖుఁడైన కవినాథుఁ డఖిలజీవ ప్రకృతి మర్మములను గ్రహించి తత్తదుచితములైన సవరణలను గావించుచుండును. అనిర్వాచ్యములైన విషయములను వాక్కులచే విశదపరచుటయందును, అగోచరములగు పదార్థములకు రూపముల నేర్పరచి ప్రదర్శించుటయందును నాతఁడు కడు సమర్థుఁడు. అవాఙ్మానసగోచరుఁడైన పరమేశ్వరునిఁ గవీంద్రుఁడు మనకన్నుల యెదుట సాక్షాత్కరింపఁజేసి యాతనిచే మాటాడింపగలడు. విశ్వాసమును పుట్టించుటయందును, ఉత్సాహమును వర్ధిల్లజేయుటయందును, ఉద్రేకమును గల్పించుటయందును, ఐకమత్యమును స్థాపించుటయందును గవికిఁగల సామర్థ్యము మఱియొకనికిలేదు. ఇట్టి లోకోపకారధురీణులగు కవులు తఱచుగా సమ్మేళన మగుచుండుటయు, పరస్పరాభిప్రాయములను వ్యక్తీకరించుకొని యేకీభావములో దేశభాషోద్ధరణ కార్యమునకుఁ గడంగుటయు దేశమునకును, సంఘమునకును మహాభాగ్య కారకము లని చెప్పుటకు సందియములేదు.

ఇంత కాలమునకు మరల మనదేశమున నిట్టి కవిసమ్మేళనము గలిగినది. ఇది యాంధ్రదేశ పురోభివృద్ధికి శుభసూచకము. ఇప్పటికవులలో పలువిషయములయందు భిన్నాభిప్రాయములు భిన్నమార్గములును గానంబడుచున్నవి. ఈ వేఱుపాట్లు దేశకాలపాత్రముల ననుసరించి వచ్చినవని చెప్పనొప్పును. ప్రభు ప్రజాసంబంధమును బట్టి మన కవుల కవిత్వమునందును పాశ్చాత్య కళలు విశేషముగఁ బొడకట్టుచున్నవి. సహజ సౌందర్యమును వర్ధిల్లఁజేయు నేనూతనాలంకారము లయినను ప్రియమైనవియే. కాని, ఇప్పటి కవితా కాంతరూపము చాలవఱకు మాఱి యున్నదని చెప్పక తప్పదు. భాషా సాంప్రదాయమునందును, భావ ప్రదర్శనమునందును అలంకార రచనయందును, కళావిన్యాసమునందును పురాతనాధునాతనసంబంధ సాంకర్యము గన్పట్టుచున్నది. ఇట్టి సంచలనసమయమున కవులందఱును భిన్నాభిప్రాయములను విడిచి ఏకముఖముగా కవితా పద్ధతులను చక్కఁబఱచుకొనవలసియున్నది. సకలమానవాంతరంగములను క్షణకాలమునఁ దన కవితాశక్తిచే సంస్కరించు సామర్థ్యముగల కవులకుఁ దమ కవిత్వపద్ధతులను చక్కఁబఱచుకొనుట యొక లెక్కలోనిది కాదు.

ఇప్పుడు మనలో, కవులై కవిత్వము చెప్పువారి సంఖ్యకంటె కవిత్వము చెప్పి కవులనిపించుకొనఁ బ్రయత్నించువారి సంఖ్య హెచ్చుగాఁ గానవచ్చుచున్నది. వారి యాశయమేమో మంచిది కాదనఁజాలము. కాని, యాత్మాశయమునకుఁ దగిన యధికారముగూడ వారు సంపాదించుకొనవలసి యున్నది. అట్టి యర్హతను వారు సంపాదించుకొన్నప్పుడే వారి కవితా

నతి సహజసౌందర్య విరాజితమై లోకామోదమును గూర్పఁగలదు. కావున కవులు గాఁగోరువారు సాంప్రదాయ విజ్ఞానమును, లోకానుభవమును గలిగి యుండవలయును.

మఱియును మన యాంధ్రకవితానతికి పాశ్చాత్యకవితా సౌందర్యమును జేకూర్పవలయునని యుత్సాహముతో బ్రయత్నించు కవులు కొంద ఱున్నారు. వారిలో జాలమంది తమ యుద్దేశమును సంపూర్ణముగ నిర్వహింపఁజాలక పోవుటవుచే, మన యాంధ్రభాషాయోషకు ద్విరూప సాంకర్యమువలన విరూపము సంఘటిల్లుచున్నది. అప్పు డామె పూర్తిగ దొరసానియుఁ గాక తెలుగుసానియుఁగాక గడసాని యయిపోవుచున్నది. కావున నట్టివారు మన కవితానతికి నాంధ్రవ్యక్తిత్వము చెడకుండ బోషింపవలసి యున్నది.

పాఠకులకు భావ మెంత తెలియకుండ నున్న గవిత్వమంత యుత్తమమైనదను విశ్వాసముతో, ఆవిధముగాఁ గవితను జెప్పు కవులు కొందఱున్నారు. ఇట్టివారి కవితమూలముననే యాంధ్రదేశమున భావకవిత్వమను మాట యొకటి బయలుదేఱి మనోజ్ఞ భావగుంఫితములును, మధుర రస భరితములు, మృదుల పదార్థసంకలితములును నగు నభినవ సరస కవితలను నముతము ఆజాతిలోని కీడ్చించుచున్నది నిజముగా గవితకు భావమే ప్రధానమైనది అది యెంత మృదులముగా నుండునో యంత గంభీరముగా నుంచుటయుఁ గవీంద్రునకు స్వభావమే. అట్టి గాంభీర్యము కవితా సృష్టిలోనే కాక సృష్టి యందును గలదు పనసతొన అతిస్నిగ్ధమైనది; అతిమృదులమైనది; అతిమధురరసభరితమైనది. అంతటి సున్నితమైన యాపదార్థమును సృష్టికర్తయగు బ్రహ్మ కంటకమయమైన గట్టి కవచముతోఁ గూడిన పట్టుకుచ్చువంటి మెత్తనిపీచు నందు పొదిగి దానిని సంరక్షించి యున్నాఁడు. అట్లుంచియు, ఆమృదుమధుర పదార్థ మాఫలమునందున్నదని గ్రహించుటకై దానికి బరిమళమును గల్పించియున్నాడు. అట్లే కవియును గభీరములయిన సూక్ష్మభావములను, గ్రహించుటకై కొన్ని సంజ్ఞలను సూచించుచుండును. భావగాంభీర్యము కావ్యగుణమే కాని దోషము కాదు. ఇట్టి కవిత్వమునే భావకవిత్వమని మెచ్చుకొనవలయును గాని యెంత తలచించుకొనినను, ఎవ్వరికిని బోధపడకుండ నున్న కవిత్వమునకు భావకవిత్వమని పేరు పెట్టి తిట్టుట కేవలము పొరపాటని తలంచెదను. అట్టి దాని నభావకవిత్వమనియే చెప్పవలయును. అట్టికవిత లోకమున కేవిధమున నుపకరింపదు గావున నట్టి యావేశము గలవారు తమ యుద్దేశములను సవరించుకొనుట యుక్తము. అప్పుడు వారి పరిశ్రమము సార్థకము గాఁగలదు.

అనుకరణము ప్రధానముగాఁ గల కవులు కొందఱున్నారు. అట్టివారి కవిత్వమువలన విశేషోపయోగము లేదు కాని, వారు క్రమముగా నుపజ్ఞ నలవరించుకొను భావముతోఁ బరిశ్రమచేసి తమ కవితకు వన్నె దెచ్చుకొనవలసియుండును.

సమిష్టిపై నాలోచించి చూడఁగా నిప్పటి మన యాంధ్ర కవులలో రెండు తెగ లేర్పడి యున్నవి. అందొక తెగవారు భావమును, భాషయుఁ బ్రధానములుగాఁ జూచుచున్నారు. రెండవ తెగవారు భావమే ముఖ్యమైనదిగాఁ జూచుచున్నారు. మొదటి తెగవారు గ్రాంథిక భాషను, రెండవవారు వ్యావహారిక భాషను

తమ కవితా రచనలను నుపయోగించుచున్నారు. ఈ యిరువురకును భాషావిషయమున మాత్రమే భిన్నాభిప్రాయ మున్నది. దీని యేకీభావమునకు నిట్టి యాంధ్ర కవి సమ్మేళనము లెన్ని కావలసి యుండునో, యెంత కాలము పట్టునో చెప్ప జాలము. కాని యీ భిన్న భావముల కైకమత్యము చేకూరువరకును ఆంధ్ర కవిత్వమునకు సంపూర్ణ సౌందర్యము సమకూరజాలదని మాత్రము చెప్పగలము.

ఏది యెట్లున్నను మన యాంధ్ర దేశము నలుదిక్కులను పిల్లలు మొదలుకొని పెద్దలవరకునుగల స్త్రీ పురుషులలో భాషాభిమానమును కవితావాంఛయు నంకురించి కొనసాగుచున్నది. ఆంధ్రగ్రామము లందు కవులును, కవయిత్రులును వసంత శకుంతములవలె భిన్న భిన్నగతులతో, భిన్న భిన్న స్వరములతో, భిన్న భిన్న భావములతో, ఆత్మానందకరముగ, అవ్యక్త మధుర [illegible] గవితా గానముల నాలాపించు చున [illegible] కల కలారావమంతయు సాంద్ర లో [illegible] కల్యాణమును సూచించుచున్నది. ఈ [illegible]ంధ్ర కవి సమ్మేళ[illegible] మా[illegible]నమునకు ప్రకృతి సమ్మేళనమై, దేశమునం దంతటను సమ్మృత రసవాహినుల బరగించి దివ్యభావ రత్నాకర సమ్మేళనము గావించునట్లు పరమేశ్వరుడనుగ్రహించుగాక.

ఆంధ్ర సారస్వతాభివృద్ధికి నత్యంతోపకార కారక మగు నిక్కవి సమ్మేళనమును గావించుట యందుప్రధానులైన మహారాజశ్రీ డాక్టరు బుఱ్ఱా శేషగిరిరావు పంతులు ఎం ఏ. గారికిని, యేతత్కార్య భారమంతయు వహించి యెల్ల విధములం బాటుపడుచున్న కార్యదర్శియగు మహారాజశ్రీ పురిపండా అప్పలస్వామిగారికిని, దేశ భాషాభిమానముచే నిసభకు విచ్చేసియున్న కవిపండిత సోదరులకును, సభాసదులకును మఱియు, నీనూతన సమ్మేళన శాఖకు మూలస్కంధమైన 'ఆంధ్రభారతీతీర్థ' సంస్థకు పోషకులై దేశభాషను సర్వవిధముల సముద్ధరించుచున్న శ్రీ శ్రీ శ్రీ విజయనగరము మహారాజా సర్కారువారికిని నా హృదయపూర్వకాభివందనముల నర్పించుచున్నాను. సత్క్రియాఫలప్రాయమగు సర్వేశ్వరుండీ సభను నిర్విఘ్నముగా నిర్వహింపంబడునట్లనుగ్రహించుగాక!

'సిద్ధపటము కోట.

నారు నాగనార్యకవిగారు.

పూర్వ కళావిశేషములు
బూర్వవినిర్మితచిత్రసౌధముల్
బూర్వ చరిత్ర శోధనలు
బూర్వ కవీంద్రుల చాటువాక్యముల్
బూర్వ నిపాతవస్తువులఁ
బూర్వ నృపాలుర శాసనంబులున్
బూర్వ నిగూఢశిల్పము ల
పూరిమములో గద! యేగికీ వజా!

సీ॥ జీవన ప్రదమగు ♦ చెఱువు ద్రవ్వించి కీ
ర్తినిగన్న "మొల్లభూ ♦ తిలకు" గోట
కవితయందును రణ ♦ కౌశలమందు న
నుచిత దీక్ష . డనంతుఁ ♦ డున్న కోట !
శాశ్వత్ స్థలి జయు న ♦ ద్గ్రంథయశోవల్లు
లెగఁబ్రాకఁ ..దయి ♦ మొనఁగు కోట
అభియాతి శాత్రవ్యు ♦ లగు మట్ల రాజుల
గజము ధ్వాన్నివి తాండ ♦ వించు కోట.

గీ॥ శాలివాహన వసునేత్ర ♦ శర హిమాంశు
సమలఁ దమ కీర్తి చంద్రికల్ ♦ జల్లుకోట !
కట కటా ! నేఁడు కాల్వెట్టు ♦ గతియు లేక
పాడు జిల్లేళ్ళు పల్లేళ్ళు ♦ బలిసిపోవియె ! .

సీ॥ ఈ రాతికట్టడం ♦ బేరీతి నిర్మించి
రో, యని యాశ్చర్య ♦ మొదవుచుండు
నీ శిల్పకల్పనం ♦ బే కల్పకుల నాఁటి
దో, యనుచు సంబంధ ♦ టూహాపోహము
నీ ఘన స్తంభంబు ♦ లే ఘన యంత్ర సా
హాయ్యంబున నిల్పిరో ♦ బ్రజ్ఞదోఁచు,
నీ దీర్ఘ వప్రము ♦ లేదీర్ఘయత్నానఁ
జేసిరో స్మృహాను హెూ ♦ చ్ఛింపజేయు,

గీ॥ జూచువారల కెల్లెడ ♦ శోభఁ దఱిగి
పూర్వ హైందవ రాజన్య ♦ భూతిరేఖ
యిట్టిదని చూపఁ గోట ♦ పొల్పునఁగు జీ
ర్ణ తాళ దళ గత కావ్య కాంత ♦ యనుఁ బోలె ॥

సీ॥ ఆంధ్రకేసరుల శౌర్యాతి ♦ రేకం బిట్టి
దని నిరూపించు చి ♦ హ్నములు గలిగి
యాంధ్ర రత్నమ్ముల వి ♦ ద్యా ప్రౌఢి యిట్టిదం
చాను జూపఁజాలు ♦ శాసనము గలిగి

యాంధ్ర దేశోద్ధరణై ♦ కాత్ములౌ వీర
　　యోధ మూర్తులు సహా ♦ యుధులు గలిగి
యాంధ్ర కళానిధి యా ♦ న్నృత్యమ్ము జాటు
　　ప్రాచీన కళలు గో ♦ ట్లకును గలిగి.

గీ॥ నేఁటికిం గనువారి కా ♦ నాఁటి కోట
కొంత విఱిగిన జెడినను ♦ గూలఁబడిన
ననువు తఱిగినఁ బసి ♦ డి సొమ్ముట్లు గానఁ
బడును హృదయ విదార మే ♦ ర్పడును దాన॥

సీ॥ ఏ మూలఁ జూచిన ♦ హిందూమతాచార
　　సిద్ధాంత రూపక ♦ చిత్రములును
నే చాయఁ జూచిన ♦ వాచంయమీ యోగ
　　సిద్ధ రూఢాకృతి ♦ చిత్రములును
నే చక్కిఁ జూచినఁ ♦ బ్రాచీన భారత
　　స్థిర రణ నైపుణీ ♦ చిత్రములు
నేదెసఁ జూచిన ♦ నాదృతీ మల్లవై
　　చిత్ర్యకథల్ జాటు ♦ చిత్రములును॥

గీ॥ బూర్వ రాజన్య వైభవ ♦ ము గుఱుతులుఁ
గలిగి యొక కొన్ని వితథ మై ♦ కాన బడిన
సిద్ధవట మాంధ్రుఁ డొకట ♦ గాంచినను బూని
కంట నీర్వెట్ట కుండునే ♦ గటికయేని॥

సీ॥ పౌరాణ సిద్ధంబు ♦ లై, రాణకెక్కిన
　　క్షేత్రరాజములు ♦ విస్తృతము గలవు
రాజపుత్ర కుఱుమ ♦ రణరంగ సమయ వి
　　దళితాయుధమ్ములం ♦ దందు గలవు
యవన రాణ్ణిర్మాణ ♦ మై రమణీయమౌ
　　ప్రార్థనాగారము ♦ లచట గలవు
జల యంత్రములు ధరా ♦ స్థలి నమర్చిన నహో
　　తుక స్థాపనములు నేఁ ♦ టికిని గలవు॥

గీ॥ అచ్చ టచ్చట విధ్వస్త ♦ మైన బ్రతిమ
లచ్చ టచ్చట విభ్రష్ట ♦ మైన శాస
నమ్ము లొక కొన్ని కలవు, ప్రా ♦ ఙ్నాగరికత
డంబుగన నొప్పు సిద్ధవ ♦ టంబునందు॥

సీ॥ వికలితతనులైన ♦ విగ్రహంబుల సౌరు
నెట్లుచేసిన దొంటి ♦ యట్లవచ్చు
శకలితంబులునైన ♦ స్తంభంబుల బెడంగు
నతికి కూర్చుటకెట్టు ♦ లనువుపడును
త్రుళ్ళింతపాటుగా ♦ దూకిన బురుజులు
నుట్టంబుగా నెత్తి ♦ కట్టవశమె!
చిత్రకళా శత ♦ పత్రంబులం గల్గు
మొఱవలు దిద్ద నే ♦ ర్పరులు గలరె?

గీ॥ మఱియు నానావిధ విచిత్ర ♦ మాన్యకళల
నుద్ధరింపఁగ నెవఁడోపు ♦ నందుగాఁత
ఆంధ్ర చిరకీర్తికిన్ మూద ♦ లగుచు నిదిమె
పటు కళలతోట, మా ♦ సిద్ధవటము కోట॥

సీ॥ శుద్ధాంత కాంతలు ♦ సొచ్చియుండినచోట్లు
బుడమ దోనలకుఁ గా ♦ పురములాయె
రాచసింగంపుఁ గు ♦ ఱ్ఱల విహారస్థలుల్
ములు గ్రచ్చలమునకుఁ గా ♦ పురములాయె
సకలరత్న స్వ కో ♦ శాగార భాగముల్
మొఱకు గూబలకుఁ గా ♦ పురములాయె
సుభటకోటి వసించు ♦ చో వెల్గుబురుజులు
ముండ్లతుట్టెలకుఁ గా ♦ పురములాయె.

గీ॥ అమల సిద్ధేశ్వరాలయ ♦ ప్రాంగణమ్ము
యమ్మెతల కెప్పుడుం గాపు ♦ రమ్ములాయె
బూవులమ్మిన యచ్చోటఁ ♦ బుడకలమ్మఁ
జేసె, హా! సిద్ధవటమున ♦ సృష్టికర్త!॥

సీ॥ గగ్గులకాదాయె • గా, మట్లరాజుల
    పూర్వ మహోన్నత • భుజబలంబు
బచ్చెను పాడాయెఁ • బరిపాలితా శేష
    ధరఁగల రాజ గో • త్రములు నేఁడు
నుగ్గునూచంబాయె • నూల్కొనివార్ బ్రతి
    ష్ఠించిన గోపురా • ద్యంచితములు
నివురు నుసవురాయె, • నెంత పెద్దదిటాబు
    లనఁబొల్చు చెఱువు గం • డ్లును బడిపడి.

గీ॥ గ్రంథమొక్కటిమాత్రి తా • ర్కాణమాయె
మట్లరాఁజులచిన్నె లా • మాత్రిఁ జూపఁ
గలిగి గాలించి చూచిన • గలవె పేఱ
సిద్ధవటవప్రి పరిసర • సీమలందు ॥

గాలి మేడ.

మల్లాది చంద్రశేఖరరావుగారు.

పతిమతగ్గని నీదు సౌభాగ్య గరిమ
  దివిజకాంతల మించు నీదేహకాంతి
  సేవకాళిని జూచు నీచిత్తవృత్తి
  ఆర్తులం బ్రోచు నీదు దయారసంబు
  శత్రుజాలంబు గెల్చు నీ శాంతగుణము
  తరుణి! మరచెదనన్న, నాతరముగాదు.

• • •

తరిని నీవున్న నాకేమి కొరతయనుచు
  మనకు నన్యోన్య రాగమ్ము మలసెననుచు
  చిలుక గోరు వంకల రీతి జీవయాత్ర
  నలువగల మంచు ధైర్యమ్ము గలిగియుంటి
  గాని, విధివ్రాత మోసంబుగలుగు నంచు
  స్వప్నమందైన నూహింప జాలనైతి.


చిత్తపులరంగ బానలు వేసితీవు
  మానినీమణి! యవి యెల్లమరచినావా!

• • •

భాగ్య భోగ్యమ్ములన్నింటి బడయుచుండి
  వసుధ నీతోడి జన్మసాఫల్య మొంద
  వద్దులేదంచు, నా హృదయంపురాణి
  వంచు నేపొద్దు, లేమ! లెక్కించు చుంటి.

• • •

కాంత! నిన్నుగాంచిన యట్టి క్షణమదేమొ
  నాటినుండియు వీడక నేటివరకు
  పొరలి వచ్చెడి యూహల నెరవుతోడ
  గట్టు చుంటిని చిత్రింపు గాలిమేడ.



మచిలీపట్టణము

సంపుటము ౩ | సెప్టెంబరు, 1928. | సంచిక ౬

సయిమన్ కమీషను:—

సయిమన్ కమిషన్ కొలది రోజులలో మన దేశమునకు రానున్నది. ఇప్పటికి రాష్ట్రము లన్నియు ఉపసంఘముల నెన్నుకొనినవి. కౌన్సిల్ ఆఫ్ స్టేటువారు కూడ తమసంఘ సభ్యుల నెన్నుకొనిరి. కాని లెజిస్లేటివు యెసెంబ్లీలో మాత్రము ప్రభుత్వముయొక్క ఆటలు సాగనందున, విధిలేక సైమన్ ఉపసంఘ సభ్యులను వైస్రాయిగారే నియోజించిరి. కనుక నూతన సంస్కరణల విధానమునందొక రంగము గడచినది. ఇక సాక్ష్యములు, విచారణలు, క్రాస్ పరీక్షలుమున్నగు తంతు జరుగనున్నది. సైమన్ గారు పండిత మోతీలాల్ నెహ్రూగారి పత్రిమను కొనియాడిరి. నెహ్రూవిధానమును కొనియాడిరి. ఎందుకీ సర్టిఫికెట్టు? నెహ్రూసంఘము వారు కోరినది పూర్వము మితవాదుల కోరిన విధానమేకదా! అట్టి విధానమునైనను బ్రిటిష్ పార్లమెంటువారు అంగీకరించి సైమన్సంఘము క్రింద మున్ముందు కానున్న ఖర్చు నేల తగ్గించరాదు? ఇందుకు కారణము లేకపోలేదు. సైమన్ సంఘమువారు మనకిచ్చు మహాప్రసాదమును లేమి, అది వారికి తెలియును, మనకును తెలియును. కాని ప్రపంచమును మోసగించుటకు పటాటోపముచేసి హిందూదేశముయెడ మహాదాక్షిణ్యముతో సంచరించుచున్నామని ప్రకటించుకొనుటకు, యీతంతుతప్పదు. వారేమియు ప్రసాదించకపోయినను, మనము వట్టి వాక్శూరులమని వారికి తెలియకపోనులేదు. ఇటువంటి సందర్భములో మనకు గత్యంతరమేమి?

అవమానము:—

ప్రభుత్వమువారి యాచర్యను గాంచినను, మనల నవమానపరచుట, వారి స్వార్థము, మన నష్టము యివి తప్ప యేమియు కానరాదు. మాటలలోనైన మనమీద దయ చూపరు. అసెంబ్లీ ప్రెసిడెంటుగనున్న విఠలభాయి పటేలుగారిపై కొన్ని పత్రికలు దూషణకు గడంగినపుడు, ప్రభుత్వమువారు వహించిన మూకీభావమును గాంచుడు. అదియే సీమలో పార్లమెంటు స్పీకర్పైన జరిగినచో, ప్రభుత్వమిట్లు మూకీభావము వహింతురా? ప్రభుత్వసభ్యుడు, క్రెరార్గారు క్షమాపణ కోరినమాట వాస్త

వమే. [illegible]
వణ. పార్లమెంటు సంస్థలందుండుటకల తమ
యభిమానమును [illegible] గర్వించు
చుందురు. ఆగర్వమునకు నేడు కలిగిన కళంక
మును తుడిచి వైచినగాని సంతుష్టులుకారు.
కనుకనే ఇర్విన్ ప్రభువు, [illegible]
వట్లు చేసెను. ఇర్విన్ ప్రభువు [illegible]
యుండే [illegible]
యినారు. [illegible] నుండేవ
చ్చును. [illegible] వదవిని
తృణప్రాయముగ జేసి వెంటనే అస్సెంబ్లీ [illegible]
లెజిస్లేటివ్ శాఖను విడదీయుటకు ప్రభుత్వ
సభ్యులు తయారుచేసిన నివేదిక యిర్విన్
ప్రభువు గారికి తెలియకుండా సీమకు పోయిన
దనెదరా? [illegible]
వ్యక్తిగతముగా [illegible] వాడ
యినను, [illegible]
ప్రతిభతో [illegible]
యిర్విన్ ప్రభువారి కీలుబొమ్మ. [illegible]యటువంటి
కీలుబొమ్మలవలన మనకు ప్రయోజనము లేదు.
ఇక గత్యంతరమేమి?

పాతపాట:-

గత్యంతరమేమున్నది? [illegible] సహాయము,
గాంధీ [illegible] ము,
ఖద్దరు, రాట్నము, ఇవన్ని [illegible] చెప్పితే వినే
వారు కూడ లేరు. అందువలన కొంతకాలము
[illegible] సంసార
[illegible] సముల
కొరకు [illegible] వారు, ధనసంపాదనలోకి
దుమికినవారు [illegible]యించగా, మిగిలినది
గాంధీగారొక్కరు. బుడుతలు చాలమంది
యున్నారు. వారు యేమూలనో యేయంధకార
ములోనో దారి తెన్ను లేక తిరుగుకొనుచు
నుండవలసినదే.

కుక్కలను చంపుట:—

కాలము గడచినకొలది విజ్ఞానము పెరుగు
చున్నది. సైన్సు విరివిగ వ్యాపించుచున్నది.
డాక్టర్లు పెరుగుచున్నారు, రోగములు హెచ్చు
చున్నవి. [illegible] ఖర్చు పెరుగుచున్నది,
మురుగు కాల్వలు హెచ్చుచున్నవి. ఈమహా
ప్రవాహములో నరకట్టుటలో పోరున్నవారిది రా
జ్యమన్న సామెత సార్థకమగుచున్నది. వంగిన
వానిపై మరి వంచుట, క్రిందపడిన వానిమీదనే
విరుచుకొని త్రొక్కుట, చేసుకున్న భార్యలపై అధి
కారము చెలాయించుట ప్రకృతి లక్షణము.
ఈరోజులలో చేసుకున్న భార్యలైనా మొగుల
తిరిగి స్వాతంత్ర్యమును సంపాదించుకొనుచు
న్నారు. కాని నోరులేని నిస్సహాయులగు
కుక్కలసంగతి యొక్కటియే ఆలోచించుడు.
పెంపుడుకుక్కలు కానిచో వాటిని చంపివేయ
వలెను. వీటిని చంపుటకు చాల వ్యయమగు
చున్నది. ఈవ్యయమును భరించుటెట్లు? కుక్క
లను పెంచువారివద్దనుండి పన్ను వసూలుచేసి
వీటిని చంపుటకు ఖర్చుపెట్టవలెను.

ఇవి బ్రతికివున్న యెడల జాడ్యములు ప్రబలు
నట. అట్లయినచో కుష్టుమున్నగు అంటును
వ్యాధులచే బాధపడువారి నేమిచేయవలెను?
వీరు నోరుగలవారు, కుక్కలు నోరులేనివి. ఇవి
కలకత్తా కార్పొరేషను పరిస్థితులు.

గ్రంథ విమర్శన:—

ఈక్రింది గ్రంథములకు వందనపూర్వకముగ వందికొంటిమి. వాటిని గురించిన విమర్శనలు రాబోవు సంచికలో ప్రచురించబడును.

1. బాష్పాంజలి, శ్రీపీఠికారస్వామి...
2. యువకులు — దేశము.
   సోదరి సమితి — కాకినాడ
3. మిస్ మేయోగ్రంథఖండనము
   — జి. ఎస్. శాస్త్రి అండర్
4. శ్రీ [illegible], కొండలి సత్యనారాయణ రావుగారు
5. శ్రీకృష్ణ చరిత్రము, కొండలి సత్యనారాయణ రావుగారు.
6. శ్రీ శంకరాచార్య [illegible], అనువాదకుడు బ. వెం. శేషగిరిరావుగారు.
7. [illegible] సత్యనారాయణగారు.
8. అఖిలభారత [illegible] మహాసభావేదికము.
9. స్త్రీహితైషిణి — దసరా సంచిక
10. కాళీఘట్ట [illegible]

ఆంధ్ర దేశ వర్ణనము.

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.

[ఉదయనంబి విలాసమని ప్రాచీనాంధ్ర ప్రబంధమొకటి గలదు. అందు ఆంధ్రదేశవర్ణనము హృద్యముగా నున్నది. ఆగ్రంథము పూర్వ మెప్పుడో ఒకమారు ముద్రితమయినది. అదిప్పుడు ప్రతులు లభ్యము దొరకవు. అందలి యాంధ్రదేశ వర్ణనలోని ప్రధానభాగము లిక్కడ కూర్చియుంటిని. ఇట్టి వర్ణనలు మఱికొన్ని గ్రంథములలోఁ గూడఁ గలవు. క్రమశః వానినిగూడ సేకరింతును.]

కంచి.

సీ॥ జంబీరఫలములు శాకినీశాకంబు పనసపూచినచాయ పసపుఁబచ్చ
కలమాన్నమును మీఁగడలతోడి పెరుగును మిసమిసపడు నెయ్యి తులసిఘుమారు
పలుచని యంబళ్ళు పచ్చళులొక్కచోటు పండుటాకులు క్రొత్త భాగములును
రసగంధములు కప్పురపుఁబల్కులల్లంబు పునుఁగుఁదావులు మల్లెపూలచెండ్లు
పట్టుబొందులు పలికెడుపక్షులు చంద్రశాలి తలగడ్డలును వారకాముని వి
లాస సంగీతసాహిత్య లక్షణంబులాదిగాఁ గంచి సౌఖ్యంబు లనుభవించి.

కాళహస్తి.

ఉ॥ చెంపలనొప్పు కొప్పులును జేరలమీఱు విశాల నేత్రముల్
కంపనమొందు కొనలును గబ్బిచనుంగవ లబ్బబింబముల్
లంపటపెట్టు మోములు సలక్షణమైన తను దేహవల్లులున్
సంపదలీను చూపుగల చానలఁ జూచి కాళహస్తిలోఁ గా.

(సశేషము.)

చెన్నపట్నంటోపీ.

చంద్రిభట్ల వెంకటరామశాస్త్రిగారు.

చెన్నపట్నంలో ఒక పంతులుగా రున్నారు. అసలాయనిది బందరుదగ్గిరేదో పల్లెటూరు. ఆయన కింటిదగ్గిర కాలక్షేపానికి సరిపడ్డ ఆస్తి వున్నా వుద్యోగం చెయ్యడం గొప్పనుకునే మహానుభావులుచాలామందీ కాలంలో వున్నారు, గనుక యీయనకూడా ఆలాగే కొంపా గోడీ వదిలిపెట్టి మెడ్రాసులో ప్రవేశించాడు. వెళ్లేను గాని వెళ్ళడంతోటే ఉద్యోగం ఇక్కడదొరుకుతుంది? చదివింది ధర్డుఫారమాయెను! అదేనా రొండుమూడు దండయాత్రలతోగాని పూర్తి అయిందిగాదు. కాని యింగ్లీషుముక్కలు మాత్రం నాలుగు మాట్లాడ్డం, రాయడం అలవాటయింది. దానిమీద మెల్లిగా యెవరినో పట్టి యేదో కంపెనీలో వుద్యోగం సంపాదించేడు. నలభై రూపాయిలులాగుంది జీతం యేర్పాటయింది. ఎందుకొచ్చినజీతం? యెంత యిరుగ్గా కాలక్షేపం చేద్దామన్నా అధమాధమం నెలకి పదిరూపాయలైనా యిస్తేనేగాని మెడ్రాసులో బస కుదరదు. ఆమీద ట్రాము ఖర్చు కోలెడవుతుంది. అదిగాక పంతులుగారికి సిగరెట్ల ఖర్చు తప్పదు. ఇంకా దాసీదాని జీతమోటుంది. ఇవంతాపోగా మిగిలింది యింట్లో ఖర్చుకి సరిపోదు. కాని తనభర్త యేదో వుద్యోగస్తుడని ఆయన భార్య సంతోషించడానికిమాత్రం యీ వుద్యోగం పనికొస్తుంది. రెండు చొక్కాలు తొడుక్కుని నెత్తిమీద పాగా పెట్టుకోడానికభ్యంతరంలేదు. ఆ కంపెనీలోవున్న బంట్రోతులుమట్టుకైనా పంతులుగారూ అని పిలుస్తారుగదా అంతే చాలనుకున్నాడు. ఇలా మెల్లిగా కాలక్షేపం చేస్తున్నాడు.

ఒకరోజున పంతులుగారు మామూలుగా పది గంటలకి భోంచేసి ఆఫీసుకు తొందరగా వెళ్ళాలని గబగబా వీధులోకొచ్చాడు. ట్రాము సిద్ధంగావుంది. ఎక్కుతున్నాడు. ఇంతట్లోకి ఇంట్లోంచి భార్య వచ్చి

భా;- "చూడండీ, నెయ్యిమాట జ్ఞాపకం చెయ్యమన్నారు. మరిచిపోకండీ. మంచిదుంటే యేకంగా వీసెడూ పట్రండి. వీలైతే వంకాయలుకూడా రేమైనా తెస్తారుగాదూ!"

ఆవిడీమాటలు చెవుతోందిగాని వోమూల ట్రాము నడుస్తూంటే యీమాట లాయనికి తిన్నగా వినబడతాయా? ఆయనమాత్రం ఆవిడవేపు చూసి లోపలికెళ్ళమని చెయ్యూపేడు. సరే వినబడిందిగదా అనుకుని ఆవిడగారు లోపలికెళ్ళిపోయింది. పంతులుగారు ఆఫీసుకి దయచేశారు. మధ్యాహ్నం మూడుగంట లయింతరవాత ఒకమనిషి బైసికిలుమీద పంతులుగారింటికొచ్చి అమ్మా, అమ్మా అని తలుపుకొట్టేడు.

ఆవిడ;- (లోపలినించే) ఎవరువారు?

మనిషి;- "అమ్మా నేను కంపినీలో బంట్రోతునండి. సుబ్బారావు పంతులుగారు పంపించేరండి."

ఆమాట విని ఆవిడ తలుపుతీసింది. తియ్యడంతోటే బుజంమీదున్న మూట దింపి విప్పబోతున్నాడు, ఇంతట్లోకి—

ఆవిడ;- "నువ్వీ కంపెనీలో కొత్తగా ప్రవేశించినట్టున్నావే!"

మనిషి;- "మరేనండి. అసలు మాది యికాగ పట్టందగ్గిర. ఏదో కడుపుగడవక యీదేశాని కెళ్ళి పొచ్చి నౌకరీకి నెలుక్కుంటావుంటే బుగతగారే నౌకరీ సెప్పించారు. ఇక్కడికెళ్ళి పొచ్చి అయిదారురోజు లవిందండి."

అంటూ మూటిప్పి వంకాయ లక్కడ పోసి

యీకాయలు బుగతగారు మనింటికొ దప్పగించి నెయ్యి కొలిపించడాని కేదేనా మంచి తగరం గిన్నె అడిగి తెమ్మన్నారు. బాగా యీసిడుపట్టే గిన్ని నుబ్బరంగా తోమేసి యిప్పించమన్నారండి.

ఆవిడ;- ఈ వంకాయ లెంతకొన్నారు?

మనిషి;- ఏదో బేరమాడేరు. ఓరన్నా ఆరన్నా అని యేదో బావని మాటాడుకున్నారండి కొత్తనేత యీ దచ్చనాది మాట లింకా పట్టుపడ లేదు.

ఆవిడ;- సరే నీకీ సైకిలెక్కడిది?

మనిషి:- కుంపిణీవోరే నలవలై చేశారు. బుగత గారునన్ను మళ్ళీ దవ్వని పారిమ్మన్నారండి.

అనేటప్పటి కావిడ మామూలుగా వాకు కునే గిన్నెలుగాక పెద్ద గిన్నెక టేకూాలనించో తీసి చచ్చిచెడి శుభ్రంగా తోమి బంట్రోతుచేతి కిచ్చింది. వా డదిపట్టుకని సైకిలుమీద వెళ్ళి పోయాడు.

మామూలుగా సాయంత్రానికి పంతులు గారు యింటికొచ్చారు. కొంతసేవయింతరవాత

భా:- నెయ్యి నరిపోయిందిగదా తీసుకొచ్చారు గాదేమి?

వం;- ఏమిటో ఆఫీసునించి వచ్చేటప్పటికి పొద్దు పోయింది. రేపు తెప్పించాలి. ఈ వేళ కేం జేశావు మరి?

భా:- ఈ వేళమట్టుకు అయ్యరుగారింటో బదులు తెచ్చానులెండి.

ఇలా అన్నాక ఆయన మెల్లిగా భోజనానికి లేచి పీటమీద కూర్చున్నాడు. ఆవిడ వంకాయ కూరొడ్డించింది.

వం;- ఈ వంకాయ లెక్కడివీ?

భా;- ఇందాకా బంట్రోతుచేత పంపించారుగా.

వం:- యే బంట్రోతుచేత?

భా;- అదుగో విశాఖపట్టనించొచ్చాడనీ కొత్తగానూ వాడు పట్టుకొచ్చాడు.

వం:- విశాఖపట్నంవాడెవడే?

భా;- ఇందాకా మీరు నేతిగ్గిన్నె తెమ్మని పంపించేరుగా, వాడే తెచ్చాడు.

వం;- గిన్నెమిటి? నేనెవర్నీ పంపందే!

భా;- అమ్మో! వాడొచ్చి మీ పేరుకూడా చెప్పేను పెద్ద గిన్నిమ్మన్నారంటే అదిత్తోమి కూడా యిచ్చేను. ఏమిటిది మాయగావుందే!

వం:- మాయ కేముంది? ఎవడోవచ్చి టోపీ వేశాడు.

భా;- ఏమో మరి. మీరు ట్రాంమెక్కుతూంటే నెయ్యి తెమ్మని కేకేశాను. సరేఅని చెయ్యి తిప్పేరు. మధ్యాహ్నం వాడొస్తే మీరే పంపేరనుకున్నాను. నాకేం దెలుసు?

వం;- నేను ట్రాముమీద వెడుతూంటే నువ్వేదో చెప్పడంమొదలెట్టేవు. నాకువినబడుతుందా? ఆమాట యెవడో దారంటపోతూ విన్నాడు గాబోలు! సరే. సరే. జ్ఞాపకమొచ్చింది. ఎవడో నేను ట్రాము దిగడంతోటే సైకిలు మీద దిగి మీపే రేవరని అడిగేడు. ఎందు కడిగేడో అని సరీగాచెప్పేను. వాడేవచ్చి దగాచేసివుంటాడు.

భా;- సరే. ఇవానేమి! ఇక్కడికొచ్చినవాడూ సైకిలుమీదే వచ్చేడు.

వం;- బాగుందిలే ఏవో యిన్ని చచ్చువంకాయలు తెచ్చిచ్చాడు. 5, 6 రూపాయల గిన్ని పట్టుకుపోయాడు. చెన్నపట్నం టోపీలు యిలాగేవుంటాయి. వీధులోకి అడాళ్ళు వచ్చి యింట్లోసంగతులేమీ చెప్పకూడదు. బాగా అయింది ప్రాయశ్చిత్తం. ఇహనైనా జాగ్రత్తగా వుండు.

తమాషాలు.

అమ్మ కోపం.

పిల్లవాడు:— ఈ సిగరెట్టె ఆనిప్పుపుల్లతో ముట్టించండి బాబూ ?

పెద్దమనిషి:— నేనా ముట్టించేది !

పిల్లవాడు:— నిప్పుపుల్లలు ముట్టుకోవద్దని మాఅమ్మ కొట్టింది.

వ్యాపారం తెలివి.

ఒకరు:— ఈ వూళ్లో ఒక్కరికి వ్యాపారం తెలివి లేట ఉన్నట్టు కన్పడదు.

రెండవవాడు:— అవును అటువంటి వాళ్ళంతా జెయిలులోనే వున్నారు.

ఉపన్యాసం.

"మీరిచ్చిన ఉపన్యాసం చాలబాగుంది ఇంతసేపు మాట్లాడారు."

"అవును. అందుకనే అందరు మధ్యమధ్య గడియారాలు తరచుగా చూస్తూ వచ్చారు."

నమ్మకం.

"పోనుంటోయి, సాయంకాలం డబ్బియ్యకపోతే పూతకోసేదిలేదు. నిన్నకూడా అట్లానే త్రిప్పారు"

"నిన్న వేళాకోళాని కన్నారనుకున్నాను. మీరు కోపటి రొల్లయ్యను సాయంత్రం డబ్బుయిస్తానని యెంత నమ్మకంగా చెప్పారో నేను అంతే నమ్మకంగా చెప్తాను."

తెలుసుకోడం.

దొర:— (స్నేహితునితో) ఆమె నన్ను ప్రేమించినదో లేదో యెట్లా తెలుసుకోవడం ?

స్నేహి:— ఆమెను పెండ్లిచేసుకుంటే సరి.

పాతగుడ్డలే.

"పడవమునిగితే యేమిచేస్తావయ్యా ?"

"పరవాలేదులేవయ్యా. నేను కట్టుకున్నవి పాతగుడ్డలే."

అణకువ.

వెంకట్రావు:— సుబ్బారావూ, నీవు రంగారావు అంత అణకువగా వుండవేం ?

సుబ్బారావు:— రంగారావు వున్న వీధిలో వున్న విద్యార్థులంతా పెద్దవాళ్ళు అవటంచేత,

బాగుండదం.

"ఇపుడు పెసరట్టు బాగుండదండి ?"

"ఎందుచేతనో ?"

"ఏమిలేదు బాబు, పిండి అయిపోయింది."

మేనేజరు.

"ఈ కాఫీ బొత్తిగా బాగుండలేదు. మీమేనేజరును పిలవయ్యా."

"అతనుమాత్రం యెట్లా బాగుకాడండీ ?"

వ్రాయటం లేదు.

"ఆయన పేరు ప్రఖ్యాతులుగల కవిఅండీ!"

"ఒక సంవత్సరంనుంచి పత్రికలకు ఆయన యేమీ వ్రాయటంలేదే!"

"అందుకనే."

లోపం.

విద్యార్థి:— పరీక్ష మార్కులు వేయడంలో యేదో లోప ముండాలి. నాకు సున్నా రావటానికి వీలు లేదు.

ఉపా:— [illegible] నేను అంగీకరిస్తున్నా. ఇంత కంటె తక్కువమార్కులు ఇవ్వటానికి వీలులేక పోయింది.

బూరా.

పిల్లవాడు:— నాన్నా! నాన్నా! ఆబూరా కొని పెట్టవూ?

తండ్రి.— ఎందుకురా! కొనిపెడితే యెప్పుడూ వూదుతూ గల్లంతు చేస్తావు.

పిల్లవాడు:— పోనీలే నీవు నిద్రపోయినపుడే వూదుతాలే.

టీపార్టీ.

"పిలవందే "టీపార్టీ"కి పోవడం చాలా కష్టమయినపనే. యిక్కడికి రావటానికి ఎంతయుక్తి పన్నావనుకున్నావు."

"అవును నేనూ అంతే."

"నీవేం చేసావేంమరి."

"టీపార్టీ ఏర్పాటు చేసిందే నేను."

లాభం.

"క్రిందటి సంవత్సరము వర్తకములో ఎంతలాభము వచ్చిందనుకున్నావు."

"నూటికి ఏభై"

"ఎందులో నూటికి ఏభై."

"నీవు చెప్పేదాంట్లో"

ముసలితనం.

వైద్యుడు:— నీ ఎడంకాల్లో నెప్పి ముసలితనంవల్ల వచ్చింది.

రోగి:— అయితే నాకుడికాల్లో లేదేం, ఎడంకాలు నొప్పి.

పట్నం.

భార్య:— గుడ్డలు తెచ్చుకోవడానికి నాలుగురోజులలో పట్నం వెళ్ళుతా.

భర్త:— వాటిని యెక్కడ వదిలిపెట్టి వచ్చావేమిటి!

పెద్దమనిషి.

ఒక పెద్దమనిషి చనిపోయెను. అతని శవము దహనము కావింపబడిన పిమ్మట మరియొక పెద్దమనిషి యేడ్చుచు వచ్చుచుండగా మార్గమందొకరు "పాపము పోయినవారు మీకు దగ్గరబంధువులు కాబోలు"నని సానుభూతి తెలుపసాగెను.

"ఏమిటి? బంధువా నాకా — నాకా 1000 రూపాయలు బాకీ వున్నాడయ్యా చనిపోయిన పెద్దమనిషి."

పోస్టుమార్టెం.

ఇద్దరు వైద్యులు రోగిని పరీక్షించి యువతలకు వచ్చి "నీవు అనుకొనే రోగము కాదిది. నేను చెప్పినదే రైటు" అని ఒకడనెను.

రెండు:— నేను చెప్పినదే నిజం. నీవు పో, చచ్చిపోయిన తరువాత శవాన్నికోసి చూపిస్తానుగా, అప్పుడే తెలుస్తుంది యెవరిమాట నిజమో.

బ్యారిష్టరు.

అపుడే సీమనుంచి దిగివచ్చిన బ్యారిష్టరు ఒక రయితు పక్షం జ్యూరీ యెదుట వాదించటం ప్రారంభించెను.

రయిలు ప్రమాదమువల్ల రయితుయొక్క 24 పందులు చనిపోయినందున రైల్వే కంపెనీపై రయితు క్రిమినల్ కేసు తేగా. ఆ కేసులో మన బ్యారిష్టరుగారిట్లు వాదించటం ప్రారంభించాడు.

“ మహాశయులారా, 24 పందులు చనిపోయినవి— ఇరవైనాలుగు అంటే మీ సంఖ్యకు రెట్టింపు అన్నమాట ”

ప్రమాణము

కోర్టుగుమాస్తా:- (సాక్షితో) దేవునిమీద ప్రమాణం చేసి అంతా నిజం చెపుతాను అబద్ధం చెప్పను అను.

సాక్షి:- అనను.

న్యాయాధికారి:- యీ కేసు విషయములో నీ కేమి తెలుసును ?

సా:- ఇంత ప్రమాణం చేయించాక, నే నేమి చెప్పలేను.

మరణశాసనము.

రయితు చనిపోయే ముందు విల్లులో తన భార్యకు 5000 రూపాయలు వ్రాయించెను.

ప్లీడరు:- నీ భార్య చిన్నది. మళ్లీ పెళ్లి చేసుకుంటుందేమో ఆలోచించి యేర్పాటు చేస్తావా ?

రయితు:- మళ్ళీ పెళ్లి చేసుకుంటే 10000 రూపాయలు

ప్లీడరు:- అది రెట్టింపు, సాధారణంగా యిటువంటి సందర్భములో సగానికి తగ్గిస్తారు.

రయితు:- పెళ్ళిచేసుకోబోయే పెద్దమనిషికి నష్టపరిహారంగా యివ్వదలచుకున్నాను.

కొడుకులు.

“ అయ్యా మీ కెంత సంతానం ”

“ నలుగురు ”

“ ఏమిచేస్తున్నారు నలుగురు ”

“ ఒకరు ప్లీడరు, ఒకరు వైద్యుడు, ఒకరు వర్తకం ”

“ నాలుగవవారో ”

“ దివాలాల సంగతిలో తండికుడులెండి, ఇల్లు ఆస్తి చూస్తో వుంటాడు ”

రక్షకుడు.

ఒక ఆరేండ్ల పిల్ల కారుక్రింద పడపోతూండగా పక్కనున్న పెద్దమనిషి యివతలికి లాగి రక్షించెను. యీ లాగటంలో చేతినున్న వస్తు పేటో జారి క్రిందపడిపోయింది. ఏవరును చూడలేదు. రక్షకుడు పిల్లను యింటివద్ద దిగవిడచి వెళ్ళిపోయెను. మరునాడు ఆ మార్గముననే పోవుచుండగా పిల్ల చూపించినందున తండ్రి ఆ పెద్దమనిషిని పిలచెను.

“ అయ్యా, నిన్న కనపడకుండా వెళ్ళిపోయినారేమి ? ”

“ అవును, పోనీ అయిపోయిన సంగతి యిప్పుడెందుకులెండి ? ”

“ అది కాదు లెండి. మా అమ్మాయి మురుగు పడిపోయింది అది యేమైంది ? ” అనెను.



విజయం.

యనమండ్ర సాంబశివశాస్త్రిగారు, బి. ఎ.

ఒకదాని పొంతను మఱియొకటి వచ్చుచున్న రెండు మేఘముల మధ్య వెలుంగుచుండు నక్షత్రము మాడ్కి, దేవాలయపు ధ్వజస్తంభ శిఖరము రెండుకొండ తిప్పల మధ్యమందు దీర్ఘ దృష్టికి మిణుకు మిణుకుగా కనబడుచున్నది. గంగాయమునాసంగమక్షేత్రమందలి జలచ్ఛాయ దాల్చినవి నలుదిక్కులు. భూప్రదేశమంతయు ఆకాశ మహాభూతమహిమను గమనింపలేక మూర్ఛపోయినది. "పాద ద్వంద్వము నేలమోపి పవనున్ బంధించి పంచేంద్రియోన్మాదంబు బరిమార్చి బుద్ధిలతకున్ మాఱాకుహత్తించి నిష్ఖేద బ్రహ్మ పదావలంబనగతిన్ క్రీడించు యోగీంద్రు మర్యాదన్" శైలములు తమఅగ్ర భాగములతో ఆరాధించుచున్నవి. తమను భరించుచున్న భూదేవి మూర్ఛను తొలగించుటకు కాబోలు భక్తిసామ్రాజ్యములో మునుగుటచే, తమ ప్రక్కల ప్రవహించు సెలయేర్లు ప్రణవమును నిరంతరము వుచ్చరించుచున్నవి. కోకిలలు తమ మృదు మధురగానమును సమస్త ప్రపంచ వ్యాపకంబగు ప్రణయముతో లయ చేసుకొనినవి.

నాటకరంగస్థానము. యిట్లుకొన్ని నిముసము లుండ, తారకలు ఖగోళ రహస్యముల బయలు పరచుటకు ఒకదాని వెంబడి మరియొకటి వచ్చుచున్నవి. అప్పటికి నీ గాఢాంధకారములో తేలాడుచున్నది. భూవలయ మంతయునూ. బాటసారి యొకడు మార్గమున వచ్చుచున్నాడు. ప్రక్కనున్న పచ్చని పటము ధరించిన పొలములలో నొక చిన్నధ్వని వినవచ్చెను అది దొంగల రహస్యములకే పరిపాటైను. తాటిచెట్టుమీది ఎండు ఆకుల ధ్వనియే బ్రహ్మరాక్షస పిశాచ ప్రవేశధ్వనిగా కర్ణములకు భీతిగొల్పుచుండెను. ఒక మూలనుండి ఈశ్వరాలయములోని గంటానాదము వేయినోళ్ల కీర్తనముల నుడువుచున్నది. ఆ వేద శ్రుతులు మలయమారుతమును ఆరోహించి కర్ణరంధ్రములకు పెనుబండువు చేయుచున్నవి. ఆగీతముల సారము బాటసారికి ధైర్యమునిడి వెలుంగును దృశ్యముగా చేయుచున్నది. ఇటు ధైర్యము అటుఅధైర్యము మధ్య యుయ్యాల యూగుచు, హఠాత్తుగా తామరపుష్పమును సూర్యకిరణముల చందమున ఆబాటసారి కొక శకటము గన్పడెను. ఆబండి దేవాలయమునుండి వచ్చుచున్నది కాబోలు. దాని వెంటనే నడచి వెళ్ళ నారంభించెను. బండిలోని వారీ బ్రాహ్మణుని గాంచి తమ చెంతకు రమ్మనిరి. అదియే స్వర్గమని రయంబున పోయి బండి నెక్కెను.

"ఏమండయ్యా, మీది యేగ్రామము" అని గృహస్థాశ్రమ సన్మాన భారము మీదవైచుకొని బండిలోని పురుషు డాబ్రాహ్మణుని ప్రశ్నించెను.

"అయ్యా, మాది కార్యమపూడి. బ్రాహ్మణుడను. నా నామము విజయగోపాలం, వసతులు యేమియులేవు మనోవసతి తప్ప. యాచనార్థమై సంచారము వెడలినాను." అని నిష్కళంకమైన హృదయముతో ప్రత్యుత్తరమిచ్చి మీదేగ్రామమని యడిగెను.

"మాది యీప్రదేశమునకు మైలుదూరము లోనున్న అనంతశయనము"

"మీరు భూస్థితిపరులుగ నున్నారే"

"ఎంతలెండి, అంతా దేవుడిదయే"

"ఎక్కడినుంచి వచ్చుచున్నారు?"

"ఆ కొండమీఁది గుడిలో పూజచేసి వస్తున్నాను."

బ్రాహ్మణుడు వారు చెప్పుమాటలనుంచి ఆశకటములోని రెండవవాఁడు వారి కుమార్తె యనియు ఆమె కేదియో దీర్ఘవ్యాధిచే బాధ పడుచున్నదనియు గ్రహించి తానుకూడా సాధ్య మయినంతవరకు సహాయముచేయు, నిష్కారణ మైన ప్రేమతో నూదించిరి.

ఒక పువ్వుందలి తేనె త్రావి యున్మాదమై వసంతమున, ఝుంఝుమ్మని గానము చేయుచున్న తేనెటీగ మాదిరి ఆనందపరవశుడాయెను. అతడు ఆనందము తన అస్థిరములైన కోశముల నుండి వెలువడి బ్రహ్మాండములో యేక మాయెను, కాలువలు నదులలోను నదులు సముద్రములో కలిసి, సంగమపుణ్యమును అను భవించుచున్నవి. ఆనందవార్ధి పొంగి పోయి పొద్దున చింతాక్రాంతుడై కూర్చొనియున్న యామనుజుని ముంచి దేహమును పులకింప జేసెను. ఆకసము ఆనందమును ఆపలేక పక్కున నవ్వ నోటిలోని కొన్ని నక్షత్ర ముత్యములు భూభాగమున వ్రాలెను. భూజములు వాటికి స్వాగతమొసంగుటకు సంసిద్ధులై తమ శాఖ శాఖాంతరముల అటు నిటు వూపుచున్నవి. తన కుమార్తెకు సహాయము చేయు వాగ్దాన మిచ్చిన పుణ్యాత్మున కెందరో పిల్లలు అని అనుగ తలాలు బ్రహ్మచారిగ నెంచెను. ఆముఖార విందము చూడగనే ఆ వక ధనుకు నిరంతర లక్ష్యముగానుండెను యామమతి ఆగ సుశీలక. ఆ బ్రాహ్మణునికొడుకు, సుశీలయున్నూ గురు శిష్యులుగా ప్రవర్తించుచుండిరి తన వ్యాధిని తగు వైద్యమువల్ల కుదుర్చుచున్నాడు, వేదాంత రహస్యముల బోధించి ఆమదానినకు సీదు అంటువట్లు దుఃఖితుల నామె చేయూతకు బోర నిచ్చెదువాడు కాదా విజయగోపాల మహా శయుఁడు. ఆమె జ్ఞానమను సెడి నావకు ధ్రువ నక్షత్రము వారి ప్రేమ.

* * *
* *

అయ్యవారక్కడ పీఠము వేసియుండ.

⊙ ⊙ ⊙
○ ⊙

ఆ వూరిలో సిరి సంపత్తులుగలవారు శంకర జయంతి సేయ నూహించి ఆవరగల్లాయుండలి పండితుల రప్పించిరి. ఆ యాత్రి జనుల సభలను మన విజయగోపాలంగారు కూడా అలంకరించిరి. పండితులందరు కూర్చొనియుండ "శివుడు గొప్ప, నారాయణుడు గొప్ప" యను సాధా రణమైన ప్రశ్న తర్కమునకు వచ్చినది. అక్కడి మహాపండితుడగు చంద్రశేఖర శాస్త్రిగారు గీతాం శమును గురించి యేమిటో, యేమిటో క్రోడీ కరించుచున్నారు. విజయగోపాలంగారు నారాయణ మంత్రమునకు "రా" జీవా క్షరము, శివ మంత్రమునకు "మ" జీవా క్షరము యీ రెండును కలసి బ్రహ్మాండ మైన "రామ" మంత్రమాయెను" అని సం దేహ విముక్తి చేయ జయ జయ శబ్దధ్వానము లతో నిండె. సభవారందరును విజయగోపాలుని బహూకరింప నిశ్చయించిరి. యీతనికి జరిగిన సన్మానమంతయు చంద్రశేఖరశాస్త్రిగారికి కాలి లో ముల్లు మనస్సులో చీడగా పరిణమించెను. అసూయాపరవశుడాయెను సమయమునకు దొంగమాదిరి కాచుకొని యున్నాడు.

కొన్ని దినములు ప్రేరేపణ లేకయే గడచి పోయినవి. ఒకనాడు విజయగోపాలంగారు

ప్రాకారదేవాలయపు బయట మంటపముమీద కూర్చొని "నేను స్వాములవారిని అవుతానట యెప్పుడు అవుతానో" అని రాబోవు దివ్య పదమును ఆనందించుచు, తన జాతక వృత్తిని యాలోచించుచుండెను. పున్నమనాటి చంద్రుడు సముద్రపు అలలలో నృత్యము సలుపుచుండెను. ఆ కిరణములు భూవలయమునకు పైనుంచి సుభోగల దెచ్చుచున్నవి. ఆ కిరణములు నీటిమీద ఫలించుటచే సముద్రమంతయు వెండి రేకులు పరచినట్లున్నది. ద్వారమున కెదురుగా నున్న రావిచెట్టుమీద ప్రసరించుటచే మరియొక నూతన నక్షత్రమండలము చంద్రునిచే నిర్మింపబడినది. ఎదురుగానున్న త్రోవ నడచిపోవుచున్న యిద్దరు బ్రాహ్మణుల ప్రవేశము.

"అయితే మీరు చెప్పేదంతా బాగానే యున్నదిగాని యిదేమిటండీ, ఆ పండితుడు విజయగోపాలంగారు వారింట్లో అన్నిరోజు లున్నాడు. ఏమీ సంగతి? వారేమో వారి అమ్మాయికి రోగం కుదరుస్తున్నాడట యిదంతా విచిత్రంగా వున్నదండీ"

"విచిత్రం ఏమిలేదే, ఆయన చాలా గొప్ప వాడు. ఆమాట నిజమే"

"ఏమండోయి యింకోమాట, ఆయనమీద పెద్ద అపవాదు లోకంలో పడ్డది"

"వాటి కేమి వచ్చెలే"

"వారి అమ్మాయికినీ, ఆశాస్త్రులగారికిన్నీ ... ... అందులో ఆయనగారు బ్రహ్మచారిట ఆ సంగతి ఏమిటండీ"

"నేను యీ సంగతి నమ్మను, అయితేయేం గానీ మీ కెవరు చెప్పినారా సంగతి?"

"మన చంద్రశేఖరశాస్త్రిగారే"

"కానీయండీ. దైవయాజ్ఞ, దైవచిత్తము, మనమేమి చేద్దాం" దాటిపోయిరి.

ఇదంతయు విజయగోపాలంగారు పాము చెవులతో వింటున్నారు. వారి వారి మనస్సు పరి పరి విధముల పోవుచున్నది. దీని కంతటికి కారణము యేమయి యుండవచ్చునని ఆలోచించి వెనుకకు తిరిగి చూచినాడు. "అనాడు చంద్రశేఖరశాస్త్రిగారి కుమార్తెయున్ను, మరియొక యువకుడు యేమిటో దొడ్డివాకిట మాట్లాడు సంగతి గమనించాను. ఆయువతి తనమీద అపవాదు తప్పించుకొనుటకు యిట్లు నాపయి తోసియుండవచ్చును. తన తండ్రికి విధముగనే సూచించినది కాబోలు. అందులో చంద్రశేఖర శాస్త్రికి ఆనాటి సభనుంచియు నాయందు అసూయ గాను తన కూతురు మాటలు విని, నమ్మి తన కసిదీర్చుకొనుటకు యీరీతిని చేసియుండవచ్చును." అను తలంపులన్నియు ఆకసమండలి మెరుపు తీగె చందమున అగపడినవి. లోకాపనిందకు లోబడినను తన అంతరాత్మయేమియు నిష్కళంకము లోనికి జారనియ్యటలేదు. అది వేయి దివాకరుల ప్రభ దాల్చి వెలుగుచున్నది. దినమండలి తానుచేసిన కార్యములకు దివాకరుని సాక్షిగను, నిశియందుచేసిన కృత్యములకు తారకల మధ్యమండలి చంద్రుని సాక్షిగ ప్రేరేపించుకొని అపవాదుయందలి సమాచారము నిజముకాదని ప్రమాణము చేసుకొనెను. "సత్యమే జయతి" అను వాక్యము మీద భారము వేసి, ఆవూరినుంచి వెడలిపోవలెనని నిశ్చయించెను.

○ ○ ○ ○

○ ○

కంకణము కట్టుకొని మరునటిరోజు సూర్యభగవానుడు నూతన ఉద్రేకముతో ఉద్భవించెను. మరల వచ్చెదననీ చెప్పలేదు రానని చెప్పలేదు. సూర్యకిరణముమీద నడచిపోయినాడట. వేరే వరగణాడు. ఒక విధమైన అగ్నిహోత్రము మనస్సునందు కలిగినది. అది చల్లారుట లేదు. దక్షిణదిక్కున తపస్సు చేయుచున్నాడు. శాంతి సుంతైనా కానరాలేదు. క్షణంలోకి సన్యసించవలెనను తలంపు నిశ్చయమయినది. వారికాపదవికి తరుగులేదు. వారిజ్ఞానము బ్రహ్మజ్ఞానము. వారిఆనందమే బ్రహ్మానందము. వారి నీతియే సునీతి అనిష్కారణమైన నిందయే తనసన్యాస యోగమునకు మొదటి కారణముగా భావించి ఆదెసనుంచి జనించిన మంచియునే ఆనందాంభోనిధిలో డోలాడుచుండెను.

*   *   *

*   *

సన్యసించిరి తుదకు గోపాలస్వామిగా మారిపోయిరి.

o   o   o   o

o   o   o

ఆ అమ్మాయి రోగము తన తపస్సు సత్తాచేత నివృత్తి చేయుచున్నాడు. రాహువిముక్తియగు చంద్రుని బోలుచున్నది. ఆమె లక్ష్యము ధ్యానము గోపాలునిమీదనే. లోకనింద తృణీకరించింది. గోపాలుని పాదనఖాగ్రమందలి పాదరేణువులే ప్రపంచముకంటె యెక్కువగా నమకట్టుచున్నది. అజ్ఞానమున, ప్రణయమనెడి కవ్వముచే మథించగా జ్ఞానమనే నిప్పు జ్వలించినది. దాని మూర్తీభవంతమే గోపాలుడు. ఆగోపాలుని మూర్తీభవంతమే మళీల,

*   *   *

*   *

భిక్షాటనచేయుచు కాలయాపన చేయుచుండిరి గోపాలస్వామివారు. ఒకానొక దివసమున సాయంకాలము చంద్రశేఖరశాస్త్రిగారి గ్రామమునకు రెండుమైళ్ళ దూరములోనున్న త్రోవన పోవుచుండెను. గగనభాగమెల్లను కరిమబ్బులచే అలంకరింపబడినది వాయుదేవుడు మిక్కిలి రయమున ఒక భూజమునుంచి మరియొక దానిమీదికి పరుగిడుచున్నాడు. తన వేగమునకు తాళలేని వాటిని క్రిందపడవైచి విడిచి పోవుచున్నాడు. తొలకరి వానలు. అర్జునిబోలు వసుధాకడయినను భూలోకమున లేదు. పిడుగులు భయము లేకుండ పడుచున్నవి "అర్జున భర్జానా" అని ఘోషపెట్టినను చెట్లమీదనో, కొండలమీదనో పడి అర్జుని మీది కపి ఆడువానివలె తిర్గుకొను స్వభావముతోనె చరించుచున్నవి. ఆ దేవాలయము సామీప్యమునకు వచ్చెను. అప్పటినుండి జరిగిన వృత్తాంతమంతయు నాటకరూపమున గోచరమైనది. అక్కడొక కోనేరు, దానిని చుట్టుకొని చెట్లుగలవు ఆమార్గమున అపుడొక శిశువును ఎత్తుకొని పోవుచున్న స్త్రీయున్నూ, మరియొక బాటసారియున్నూ ప్రయాణము చేయుచుండిరి. ప్రాణముల తీపిచే వారిని సంరక్షింపబూనికొని, పవనాహతి కోర్వలేక చెట్టుక్రింద కూర్చుండిరి.

హఠాత్తుగా ఒక దివ్యమైన పిడుగు బాటసారి ముందుపడెను. ప్రాణములు బాసిపోయినవి వెంటనే. ఆస్త్రీమీద కొంచెము తేజస్సు ప్రసరించినది. ప్రాణముల బాయ సమకట్టుకొనినవి. ఆ పసిపాపడు—యెట్ట

కేలకొ దైవచివిత్రము కాబోలు—జీవనహిత మైన నిద్రపోవుచునే యున్నాడు. గోపాలుడు ప్రక్కనవే నిల్చబడెను. అబ్రాహ్మణ శ్రీ గోపాలస్వామివారిని గుర్తించి కన్నీరు విడిచెను.

"ఎవరామనిషి" అని కడు ఆదుర్దాతో ప్రశ్నించెను.

"మనవూరేనండి చంద్రశేఖర శాస్త్రి కుమార్తె. పిల్లవానికి జబ్బుగానుంటే యీామని పిని ప్రక్కవూరికి మందుకు పంపగా పోయి తీసుకొనివచ్చుచున్నాడు ఆపిల్లవాడు చ... .. అని గుడ్లుతేలవేసెను.

అవసాన కాలము వచ్చినది. తారక మంత్రము చెవిలో నూది స్వర్గారోహణ చేయించెను ఆమెను.

* * * *

* * *

ఇంట్లో చంద్రశేఖర శాస్త్రిగారికి ప్రాణములు తావులు దప్పెను. ఆ తొలకరి వానల పిడుగులచేతను పంపిన కూలివాని కావదవచ్చునేమో యను భయము వొడమినది. ఇప్పటి కయినను దేవుడు జ్ఞాపకము రాకపోడు. కాని అదంతయు గడచిన కార్యమునకు వగచుటయే. వారికూతురు మీనాక్షి. మీనాక్షి కనులనుండి కన్నీరు చెక్కిళ్ళమీాద తన పాపమును హరించు జీవనది మాదిరి పారుచున్నది. క్రిందపడు ప్రతి బొట్టుసందునూ గోపాలమూర్తి ప్రత్యక్షమవుచున్నాడు. తనతప్పు తనకు అద్దములో చూచినట్లు కనుపడుచున్నది.

అప్పటికినీ, యిప్పటికినీ "దేవుడు కృపాకరుడు పై జల్లెడువాడు" అను నామముతోనే కాలముగడుపుచున్నాడు "అలుగుటయే ఎరుంగని మహా మహిమాత్ముడు" "యిదిగో మందు అని చెప్పి యీాబాలుని లలాటమందుంచి గిరుక్కున తిరిగి అదృశ్యమాయెను. బ్రహ్మరాత మారినట్లున్నది వారందరుని భ్రాంతులై "యిదేమో దేవుని మహిమ" అనిభావించి ఆఔషధమును ప్రయోగింప హనుమంతుడు తెచ్చిన సంజీవి లక్ష్మణుని బ్రతికించినట్లు ఆబాలుడు ప్రాణముల కొలుకొనెను. ఇదంతయు స్వప్నస్థితిలో జరిగినట్లున్నది వారికి.

○ ○ ○ ○

○ ○ ○

సూర్యభగవానుడు తన కడపటి కాంతిచే భూమిపై మెరిసి తివాచి పరచెను. పుణ్యాలా తివాచిమీాద కూర్చొని యొసంగిన అర్ఘ్యప్రదానముల గొనుటకు కాబోలు క్రిందికిపోవుచు తొంగి తొంగి, అటునిటు చూచుచున్నాడు. ఆయర్ఘ్యప్రదానములగు బ్రహ్మాస్త్రములతో శత్రుద్వయముమీాద జయభేరి వేసి అత్యానందముతో గ్రుంకెను. చీకట్లు వాటంతట అవియే ప్రకృతిలో నిర్మింపబడిన యొక నూత్రము ననుసరించి నడచుకొనునట్లు క్రమ్ముకొనుచుండెను.

స్వాములవారాగా శిశువును గొని తెచ్చి స్త్రీల కిచ్చి బ్రాహ్మణశిశువేయని స్పష్టీకరించి అదృశ్యమాయెను.

* * * *

* * *

ఆరాత్రియే చంద్రశేఖరశాస్త్రిగారింట్లో మీనాక్షికినీ యీాతనికినీ గోపాలుడు ప్రత్యక్షమాయెను.

○ ○ ○ ○

○ ○ ○

గోపాలస్వామివారు కాశీకి వెళ్ళి తన ఆశ్రితమును సంప్రీతముగా చేసుకొని మరల తన పీఠమున కరుదెంచెను.

* * * *
* *

సుశీలకిచ్చిన బాలుడు దినదినప్రవర్ధమానమై దేవసంభూతుడై ప్రకాశించుచున్నాడు. చంద్రశేఖరశాస్త్రి సకలశాస్త్రముల నెరిగించెను. గృహస్థాశ్రమములో కుటుంబీకుడయి ముద్దు కొమరుల చిరునవ్వుల ఆనందించుచుండె.

* * * * *
* * * *
* * *

వెడలిపోవుచున్నారు గోపాలస్వామివారు. పరమపదము ననుభవింప సుశీలకిచ్చిన బాలుని పిలిపించి తన పీఠాధిపతిగ చేసి కైవల్యమును పొందెను. భక్తి జ్ఞాన వైరాగ్యములు ఆనకట్టలు లేకయే ప్రవహించుచుండె అనాది నుండియు.

ఆనందవర్షము.

ఆలపాటి కామేశ్వరరావుగారు.

"ఏటికేఁ బ్రియుండు నన్ గూడి యాతుషార
భానురామందచంద్రికా పారకలిత
శర్వరీ సమయాన హర్షంబెలర్ప
నమితసౌఖ్యంబు నందకనరిగె నహహా!"
యంచు మత్స్వాంతమునఁ జింతించి నిముస
మేని నిర్విద్దఁగాలేని దానవగుట!
వీథికారాజిగేహాల వెదకికొనుచు
నాదు సుకృతవశంబున నంటి నిన్ను
యామహిత సుందరోద్యాన సీమలోన
విమల చంద్రశిలా రమ్య వేదిపైని.
ధవదనూన వినూత్నాభరణవితతి
తళతళ త్తళ కేతటిత్సముదయమున
త్వల్లలిత మోహన స్వరూపమ్మునిడి
చాను నీలాంబువాహంబు బారగతిని
నిరుపమానంద వర్షముఁ గురియఁజేసె

—రాధ.

"ఆనందలహరి" నుండి.



ద్రౌపది ప్రత్యుక్తి.

ఎల్. వేంకటశేషశర్మగారు.

ఖండన భూమి నిల్చి నిజ ♦ బాహుబలోద్ధతి శత్రుమండలిన్
దండన సేయుటొండె, యటు ♦ దప్పిన జచ్చుటయొండె; రెంటికిన్
రండతనంబు జూపి పరి ♦ రాజులునవ్వ వనాంతరంబులం
దుండఁగవచ్చె; క్షత్త్రియకు ♦ లోచిత ధర్మము మొక్కవోవఁగన్.

బాహుబలాఢ్య విక్రమునిఁ ♦ బార్థునిఁ బంపిన సంగరంబునన్
సాహసవృత్తిఁజూపి కురు ♦ సందను లెల్లరు తల్లడిల్ల, ను
త్సాహము మీర వెంటబడి ♦ దారుణకౌరవకృశానుహేతిఁ బూ
ర్ణాహుతిజేసి రాఁడె సుర ♦ లందరు దీవనలిచ్చుచుండఁగన్.

రాచగుణంబు వో విడిచి ♦ రాజ్యము వైరుల కప్పగించియున్
నీచత బొంది నిందలను ♦ నెత్తిని దాల్చి విషాదమొందుచున్
నీచులు ధార్తరాష్ట్రులని ♦ నీమది నించుక యాగ్రహంబునన్
బీచమడంచ నెంచవో గ ♦ భీరతబూనిన నేమిలాభమో ?

దాయలు నవ్వుచుండ, నిజ ♦ దారయు మాతయు రోదనంబులన్
జేయుచునుండ సోదరులు ♦ జింతల వంతల గుందుచుండ భూ
నాయక ! శాంతమంచు, రిపు ♦ నాశము కిల్బిషమంచు, బల్కుచున్
గాయల దుంపలన్ దినుచు ♦ కానన సీమల నుంట నాయమే ?

జ్ఞాతులఁ జంపరాదనుచు ♦ జ్ఞానవిహీనుల కెన్ని భంగులన్
నీతులు జెప్పి పుచ్చినను ♦ నిష్ఫలమాయెను బూదిలోపలన్
నేతిని వేల్చినట్టులవి ♦ నీతుల కేటి వివేకశీలమో
భూతదయార్ద్రచిత్త ! తల ♦ పోయవొ కౌరవదుష్టవర్తనల్.

మణిమయ సౌధ హ ♦ ర్మ్యంబుల నుండక కానలనుంట నీ ♦ కతనఁ గాదె,
విమల దుకూలముల్ ♦ విడనాడి యిట్టి వల్కలములఁగొంట నీ ♦ వలనగాదె,
షడ్రసోపేతమౌ ♦ శాల్యన్నములమాని కసరులఁ దినుట నీ ♦ కతనఁగాదె,
హితుల సుతుల పురో ♦ హితుల విడిచి యిడుములను గుడుచుట నీ ♦ వలనగాదె,
ప్రాజ్య సామ్రాజ్య భోగముల్ ♦ వదలి యిట్టి
కట్టడియొనర్చ నిరతంబు ♦ గాసిపడుట
క్షమను గ్లైనను నేఁడైన ♦ క్షాత్రశక్తి
ఖడ్గమూనుము కౌంతేయ ! ♦ కదనమునకు.



ఆంధ్రభూమి.

గడచిన వేసవిలో రాజమహేంద్రవరము ప్రియతమమైనదైనను నిచటి తీవ్ర సూర్యాతపము భరింపలేక బెంగుళూరు మెట్టలకేని పోవలసివచ్చినది. మకాము వై. యం. సి. బిల్డింగులలో, కులభేద మదివరకే స్వల్పవిషయమున నంతరింపజేసి యుంటచే అచట సాధారణ సౌఖ్యములు చక్కగానే కుదిరినవి. అందులో నొకటేబిలు చుట్టును మలబారీయులు, బెంగాలీ మహమ్మదీయసోదరులు, క్రిస్టియనులు కొచ్చిన్ సిలోనువారు అందరముకూర్చుండి భోజనము చేయునప్పుడు శ్రీ రాజా రామమోహన కేశవచంద్రబాబు దయవలన, వారినుండి విమలప్రభతో వెల్వడిన దివ్యతేజస్సున నేత్రములు తెరచిన నేను మహానందమనుభవించుచుండెడివాడను. ఏనాడు ఉపనిషత్ప్రభ బ్రాహ్మసమాజము, ఆర్యసమాజము, రామకృష్ణ వివేకానందమతము భారతీయులలో బాగుగా ప్రసరించునో ఆనాడు మనము ధన్యులమగుదుము కదా అనుకొనుచుంటిని. అప్పుడు పరమేశ్వరుడొక్కరుడు; మానవులొక్క కుటుంబమునకు చెందినవారు మొదలైన విశాలభావములు వేదోపనిషత్కాలముల బాగుగా దేశమంతట వ్యాపించియుండెను, కాని యిప్పటి అభావమున మాత్రము ఆభావములు స్వప్నవృత్తాంతములై పోయినవి. కానిచో

ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్,

ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే ఆనందేన జాతాని జీవంతి.

(ఆనందము బ్రహ్మముగా తెలిసికొనవలె, ఆనందము నుండియే ఈ ప్రాణులు పుట్టుచున్నవి. ఆనందముచేతనే పుట్టినప్రాణులు బ్రతుకుచున్నారు.)

ఈ యుపనిషద్వాక్యము నేడు సంపూర్ణముగా సార్థకమై యుండును కదా! అట్టి పరమానందస్థితి మానవకోటి అనుభవింపవలెనంటే నాకిప్పటి కిదియొక్కటే మార్గముగా కనిపించుచున్నది. అది:

సువిశాలమిదం విశ్వం పవిత్రం బ్రహ్మమందిరమ్
చేతస్సు నిర్మలం తీర్థం సత్యం శాస్త్రమనశ్వరమ్
విశ్వాసో ధర్మమూలం హి ప్రీతిః పరమసాధనమ్
స్వార్థనాశస్తు వైరాగ్యం బ్రాహ్మైరేవం ప్రకీర్త్యతే
(బ్రాహ్మమతసారము)

(సువిశాలమైన ఈ విశ్వము పవిత్రమైన బ్రహ్మమందిరము. నిర్మలమైన చిత్తమె పుణ్యక్షేత్రము. సత్యమె నాశము పొందని శాస్త్రము. విశ్వాసమె మతమునకు మూలము; ప్రేమయే శ్రేష్ఠమైన సాధన. స్వార్థనాశమె వైరాగ్యము.)

ఈ మహోత్కృష్టమైన భావమును చిరమననము చేయుటవల్లను, ఆచరణయందు దుంశాటవలనను పైన తైత్తిరీయోపనిషత్తు ఆనందవల్లిలో చెప్పిన పరమానందావస్థకీలోకము రాగలదని నా ప్రస్తుతపు టాత్మవిశ్వాసము.

ఇంతకు చెప్పవచ్చిన దేమిటంటే, వివిధమతములకు వివిధదేశములకు చెందిన ఆ సోదరబృందముతో సహపంక్తిభోజన మాచరించుచున్నప్పుడు నా ఆత్మ, నా హృదయముకూడా ఆనందపరవశమై తన్మయుడనగుచుంటిని.

ఇక ప్రస్తుతవృత్తాంతము: ఆరీతిగా ఆరగించుచుండగా నాప్రక్కనున్న బెంగాలీయువకుడు మహాపురుషులగూర్చి సంభాషణ ప్రారంభము చేసినాడు. నే నందుకున్నాను. బెంగాలి మిత్రుడు, నేను ఏమేమో లోకోత్తరులగురించి మాటాడినాము, భోజనానంతరముకూడా అదే సంభాషణ మేడమీద. ఆ మాటలలో మిత్రుడు బెంగాలీ మహాపురుషులు గురించి ఏమేమో కారణయుక్తముగాను, మధురముగాను, ఆనందయుతముగాను చెప్పినాడు. అతడు మహమ్మదీయుడైనప్పటికీ వివేకానంద రామకృష్ణ పరమహంస, రాజారామమోహనరాయి, కేశవచంద్ర, దేవేంద్రనాథ, రవీంద్రనాథ, ప్రఫుల్లచంద్రరాయి శరత్‌చంద్ర చటర్జీ, జగదీశ చంద్రబోసు రామానందచటర్జీ, ప్రతాపచంద్ర మజుందారు, సి. ఆర్. దాసు, అశుతోషముఖర్జీ స్వర్ణకుమారీదేవి, సరోజనీదేవి మొదలైనవారిగూర్చి మిక్కిలి యింపుగా "నేను బెంగాలు పుత్రుడననే గర్వముతో చెప్పుచున్నాను" అని ముచ్చటించినాడు. అందుకు నేను సంతోషించినను లోలోన దిగులు పడుచునేయుంటిని. నేను ఆంధ్ర మహాపురుషులగూర్చి చెప్పవలెనని తలంచి మనమహాపురుషుల నామధేయములగూర్చి వెదుక మొదలిడితిని, ఒక్క వీరేశలింగము పంతులుగారి పేరుమాత్రము తడవకనే తోచినది వెనువెంటనే ఓంకారస్వాములవారి లోకవిఖ్యాతి స్మృతికి దోచినది. కాని ఒక్క సంగతి. వారిపేర్లు భారతదేశమున నెంతవరకు వ్యాపించినవి! అది నేనిచ్చట ముచ్చటించవలసిన విషయముకాదు. ఎటులైనను ఈశ్వరచంద్ర విద్యాసాగరుని పేరు ప్రఖ్యాతులు దేశమున ప్రసరించినంత తత్తుల్యుడైన వీరేశలింగము పంతులుగారి కీర్తి విస్తృతము కాలేదు, రామకృష్ణ, వివేకానంద, తుదకు

సాధనాగ మహాశయులకుగల సుప్రసిద్ధి అంతకూడా ఓంకార స్వాములవారి విఖ్యాతి మనదేశమున వ్యాపించ లేదు. ఓంకారస్వాములవారి మహత్వము మన రాజధానిలోనే తెలియనివారెందరో కలరు. వారు పిఠాపురమునకు పన్నెండుమైళ్ళ దూరములో తోటపల్లి పర్వతశ్రేణిసమీపమున శాంత్యాశ్రమము స్థాపించినసంగతి ఆయాశ్రమమునకు అమెరికా మొదలయిన దేశములలో శాఖలున్నటులను ఆంధ్రదేశ మధ్యస్థమైన యీ పవిత్రాశ్రమమును దర్శించుటకు అమెరికా, డెన్మార్కు, హాలెండు, ఇంగ్లండు మొదలైన దేశవాసు లనేకులు వచ్చియున్న సంగతి మన మాతృభూమి అయిన ఆంధ్రభూమిలో పుట్టి పెరిగి ఆంధ్రభాష మాతృభాషగాగల ఓంకారస్వాములవారికి అమెరికా మొదలైన విదేశములలో వందకుమించిన శిష్యులు కలరను విషయము తెలియనివారు తెలుగుసీమలోనేకాదు మా రాజమహేంద్రవరమునకూడ నున్నారని గ్రహించినప్పుడు నా కెక్కడలేని విచారము కలిగినది. నేను నా భార్యయు ఓంకారస్వాములవారి శిష్యకోటిలోని అమెరికా నివాసినియైన సరస్వతీ సోదరి Mrs Mariya Jona తో నుత్తరప్రత్యుత్తరములు జరుపుచుంటచే అమెరికనులు స్వాములవారిని యేసుక్రీస్తువలె భక్తితో పూజింతురని తెలిసికొని యెంతయో పరమానంద మనుభవించితిమి.

అయినప్పటికి వీరిరువురి పేర్లు ఆ బెంగాలీసోదరునికి చెప్పిచూచితిని. ఆయన మధురమైన చిరునగవుతో నేను వీరిపేర్లు ఎప్పుడు వినియుండలేదని చెప్పెను. అయినను యీ యిరువురు ఆంధ్రులనుగూర్చి ఆయనతో విపులముగా ముచ్చటించితిని.

ఇంతయు చెప్పుట దేమిటంటే బెంగాలీ మహాపురుషుల గూర్చి తుదకు డిటెక్టివు నవలాప్రణేత అయిన పాంచకడీదేవు గురించికూడా మన ఆంధ్రు లనేకు లెరుంగుదురు. ఆంధ్రులేకాదు భారతీయులెల్లరు బెంగాలీ మహాపురుషుల గూర్చి పూర్తి వివరము లెరుగుదురు. ఒక్క భారతదేశమే యేల రామమోహన, కేశవచంద్ర, రామకృష్ణ, వివేకానంద, దేవేంద్రనాథ, రవీంద్రనాథ, జగదీశచంద్రబోసు, శరత్‌చంద్ర చటర్జీ మొదలైనవారి ప్రఖ్యాతి లోకమంతట (యిది యెంతమాత్రము అతిశయోక్తికాదు.) వ్యాపించినది. సరోజనీదేవిని ప్రపంచమంతట నెరుంగుదురు. రవీంద్రుని సోదరియగు స్వర్ణకుమారీదేవి (మిసెస్ ఘోషాల్) గారి గ్రంథములు ఆంగ్లభాషలోనికేగాక ఫ్రెంచి, లాటిన్, ఇటాలియన్, రష్యన్, స్వీడిష్ భాషలలోనికి తర్జుమా చేయబడినవి. శరత్ చంద్ర చటర్జీ "శ్రీకాంత" అనే గ్రంథము బెంగాలీ నుండి ఇంగ్లీషులోనికి అందుండి యిటాలియన్ భాషలోనికి భాషాంతరీకరింపబడగా ఇంగ్లీషువాని (Nobel prize winner) ఫ్రెంచి దేశీయుడైన సుప్రసిద్ధ గ్రంథకారుడు Romain Rolland చదివి మిక్కిలి సంతసించియున్నాడు. రవీంద్రుని గ్రంథములు భూగోళమున కొనచివరనున్న స్వీడను దేశములో వేనవేలమంది అత్యమితో ఆనందోత్ఫుల్ల హృదయములతో చదువుచున్నారని మనము విందుము. రామానందచటర్జీ మోడరన్‌రివ్యూ, వెల్‌ఫేరు పత్రికలు ప్రపంచమంతట పంపబడి చదువబడుచున్నవి. రామానందుని League of Nations వారు ఆహ్వానించినారు. పదియవ వార్షికోత్సవ సమయమున సోవియట్ రష్యావారుకూడా ఆహ్వానించినారు ఆయనను అంటే రామానందుని పేరు అంతదూరము వ్యాపించినదన్నమాట.

ఏదీ అట్టివారు మన ఆంధ్రభూమిలో? వ్రేలిడిచూపుట కొక్క తెలుగు పుస్తకమున్నదా! బెంగాలీలోనికిగాని ఇంగ్లీషులోనికిగాని భాషాంతరీకరింపబడినది. ఈదురవస్థ మన దురదృష్టముకాదా! మనము-ఆంధ్రులము నిర్భాగ్యులమా, దౌర్భాగ్యులమా? ఏమో, యేమనుటకును తోచుట లేదు. ప్రపంచ విఖ్యాతి వలదు భారతదేశమంతట పేరు గడించిన ఆంధ్రుడేడీ! ఈవాక్యము వ్రాయుచున్నప్పుడు నేను ప్రొఫెసరు రాధాకృష్ణుని, ప్రొఫెసరు సి. వి. రామను గారిని మరచిపోలేదు, ఏమైనను ఆంధ్రులము అన్ని విషయములలోను అగాధపాతాళమున నున్నామని ఒప్పుకొనక తప్పదు. ఇందుకు హేతువేమో నావంటి వాని భావశక్తికి అందనిది. ఈవిషయమున కొందరు ధీమంతులు పరిశోధన ప్రత్యేకముగ చేయవలసియున్నది. జ్ఞాపకము చేయుటయే ప్రస్తుతము నాపని.

ఇక పాశ్చాత్యులసంగతి. కీట్సు గుర్రపువాని కొడుకు అనియు, అట్టి సౌందర్యపిపాసువైన కవిచంద్రునకు ఏలనో గభీరభావముల నుదయింపజేయు పర్వతశ్రేణి అంటే అంత యిష్టముండెడిది కాదనియు అతడు భోజనములో మిరియాలపొడుము అంతగా ఉపయోగించెడివాడు కాదనియు కూడా అనేకు లెరుంగుదురు. బైరను కుంటివాడనియు కాముకుడనియు మన మెరుంగుదుము. ఠేకరే తాను Vanity Fair వ్రాసినగది చూచినప్పుడెల్ల గౌరవ పురస్సరముగ టోపి తలపైనుండి తీసేవాడని చాలమందికి తెలియును. ఎ. జి. గార్డినరు కొరకములు విడిపుష్పము లగుట, రేగుపండ్లు యెంతగా తినుట యెంతో ఆనందముతో వీక్షించువన్న సంగతికూడా మనకు తెలియనిది

అమల బుద్ధిమంతులు ఆంధ్రులలో లేకపోలేదు. ఈ పవిత్రాశ్రమము మన దేశమాతకొక అమూల్యాలంకారమని నమ్మెదను.

దేశిరాజు పెదబాపయ్యగారివంటి మహాపురుషుడు ఇరువదేడు వత్సరములు మాత్రమే జీవించి ఆంధ్రులెల్లరకు, మానవకోటికంతకు ఆదర్శప్రాయమైన పరమ పవిత్ర జీవనము గడిపి వెళ్లిపోయినారు. ఎటులైన నేమి పెదబాపయ్యగారు మరణించిన ఇరువదేండ్లకు కామరాజు హనుమంతరావుగారు ఎంతమాత్రము పక్ష దూరముగాని ఆమహాపురుషుని జీవన స్మృతి వ్రాసినారు. అట్టి మహాపురుషుని అనుపమాన పావన జీవన చరిత్రము ఇంగ్లీషులోనికి భాషాంతరీకరించి విశాల ప్రపంచమునకు సమర్పించు ఆంగ్లవిద్యాధికుడేడి ?

మోచర్ల రామచంద్రరావు, న్యాపతి సుబ్బారావు, కూర్మా వెంకటరెడ్డి, పానగల్లు రాజావంటి రాజకీయ పరిజ్ఞాన వేత్తలు మనలో నున్నారు

ఉన్నారింకను కీ॥ శే॥ (దగ్గిరాల గోపాలకృష్ణయ్య) సాంబమూర్తి లక్ష్మీనారాయణ వెంకటప్పయ్య ప్రకాశము పంతులువంటి త్యాగశీలురు, మాతృదేశారాధకులు.

దామెర్ల రామారావు, వరదా వెంకటరత్నమువంటి చిత్రకారులు, కోడి రామమూర్తివంటి ప్రబలవంతులు కూడా ఉన్నవారే జస్టిసు వేపా రామేశము పంతులు, జె. వెంకటనారాయణ నాయుడువంటి ఉత్తమోద్యోగీయులు మనలో నున్నారు.

గంగిరెడ్ల కృష్ణమూర్తివంటి గొప్ప యింజనీయరు మనలో నున్నారు. కృష్ణమూర్తిగారు బందరు జాతీయ కళాశాలా విద్యార్థి, ఇంగ్లీషుభాష యందెంతమాత్రము ప్రవేశము లేనివారు. అయినను వీరు జర్మనీ, స్విట్జర్లాండు, ఫ్రాన్సు, బెల్జియము స్వీడను, నార్వే, ఇంగ్లండు మొదలైన విదేశములు ఇంగ్లీషు రాకనే తిరిగి ఇంజనీయరింగులో ప్రతిభ సంపాదించి వచ్చినారు. కానీ వీరి నాదరించి గౌరవించు ఆంధ్రమహాశయులేరి?

ప్రొఫెసరు రంగనాయకులు, మాగంటి బాపినీడు, మొక్కపాటి నరసింహశాస్త్రి మొదలై ప్రతిభాశాలురు విదేశములలో చాలా నాళ్ళుండి ఆయావిద్యలందు ప్రవీణత నంది వచ్చియున్నారు. వీరిశక్తి ప్రావీణ్యము గ్రహించి పూలలో బెట్టి పూజించు ఆంధ్రపురుషులేరి? ఇంకను వేదము వెంకటరాయశాస్త్రి వోరి సుబ్రహ్మణ్యశాస్త్రివంటి పండితోత్తములు మనలోనున్నారు. ముట్నూరి కృష్ణారావు పట్టాభి సీతారామయ్య, మామూరి రమణరావు వంటి ప్రసిద్ధులైన Journa lists ఈ ఆంధ్రభూతలము నేలుచున్నారు.

మామిడిపూడి వెంకటరంగయ్యవంటి శాస్త్రవేత్తలనేకులున్నారు.

ఉన్నారు శ్రీ పిఠాపురమహారాజావారు, మల్లాది సత్యలింగము నాయకరు, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులువంటి పెనుదాతలు.

భారతదేశమంతట విదేశములందుకూడా సుప్రసిద్ధి పడసిన రాధాకృష్ణను, సి. వి. రామను లున్నారు. బెంగాలీయులచేకూడా గౌరవింపబడుచున్న బసవరాజు రామచంద్రరావుగారు మన ఆంధ్రుడే.


నాకు తెలిసిన తమట్టుకు ఆంధ్ర మహాపురుషుల నిచట తెలిపియున్నాను (మహాపురుషులుగా నాయభిప్రాయము వాల్మీకి వసిష్ఠులు మనువువంటి వారని కాదు ప్రత్యేక విషయము ప్రతిభాశాలురై యున్నవారు నాదృష్టి యందు మహాపురుషులే అంటే Great men అని నా భావము) నీరెవరున్ గనివారు అనంత ప్రకాశమునొందని సత్కారమును గనకుండియున్నవారు అనేకులింకను యుండుదురీ మన పవిత్రాంధ్రభూమిలో.

బెంగాలును పాశ్చాత్య దేశములను ఆదర్శముగా గొని వారివలె మనముకూడా పున్నతి నందుటకు, సుప్రసిద్ధి బడయుటకు మిక్కిలి అవసరము. మనలోని లోపములు పుత్కృష్టావస్థ దటుటకు మార్గములు గేనిగా చెప్పదలంచినవి కావు. ఆవిషయములగూర్చి కొందరు ధీమంతులు ప్రత్యేకముగ పనిబూని పాటుపడవలె. ఆంధ్రుల విస్తృతి

కుమారాంతరాళము పడిపోయిన యీసంగతి జ్ఞాపకము చేయుటయే నా ప్రస్తుతపు పని

బెంగుళూరులో ఆ బెంగాలీ సోదరునకు ప్రపంచ విఖ్యాతులైన ఆ భద్ర మహాపురుషుల పేర్లొక్కనవలెనని నొక్కరును నాకు తోచకపోయినప్పుడు నా హృదయ మనుభవించిన బాధ నేనే యెరుంగుదును. ఈవిషయము విదేశముల సంచరించునప్పు డనేకాంధ్రుల అనుభవమునకు రాగలదు.

ఈలోపము నెట్లు తీర్చుదనో!.........



క్షమాపణస్తోత్రము

సునర్ల రామమూర్తిగారు.

పరగును నీపతి భర్త విష ♦ పాయి, కపాలి, భుజంగహారుఁడా
భరణుఁడు, భస్మలేపన వి ♦ భాసి, శ్మశాన నివాసి, భూతశే
ఖరములకీశుఁడయ్యును, జ ♦ గత్పతియై విభుఁడన్ వహించె నీ
కరము కరమ్ముగన్ గలువ ♦ గల్గిన భాగ్యముచేత నంబికా.

అడుగను మోక్షకాంక్ష, విభ ♦ వాతిశయంబును, జ్ఞానవృద్ధి నే
నడుగను, సౌఖ్యమే యడుగ ♦ నైనను, వాదను నీప్సితంబు నీ
యడుగులె "దేవి, శాంకరి, మ ♦ హేశ్వరి" యంచు జపించుచుండగా
గడుపవలెన్ భవంబతి సు ♦ ఖంబుగ నీ దయచేత శాంకరీ.

నలువగ లేదు నీకు నుప ♦ చార పరంపర లెన్నడేని ని
ర్మల హృదయాంతరాళమున ♦ బ్రహ్మవిచార పథంబునైన కీర్తనల్
దలఁచి యెరుంగ, పాపము నొ ♦ నర్చి యనాథుఁడనైతి, భక్తవ
త్సలవగు నీకు నిప్పు డుచి ♦ తక్రియనన్ దయఁజూడ శాంకరీ.

కరుణారాశివి, మంగళప్రదవు, దు ♦ ర్గా నీదు భక్తుండ నీ
చరణాంబుజము విపత్పరంపర నము ♦ ద్రించు మగ్నుండనై
దరిఁ జేర్పన్ నిను నెంతు నాదగు శఠ ♦ త్వంబెల్ల నైరింపుమా
ధరపైఁ జూడ క్షుధార్తసార్తుఁడు స్వ ♦ మాతన్ గూర్చి ధ్యానించఁడే.

దేవి; నాపయి నీకు నూ ♦ ద్రుచ్ఛికముగ
నరుదయాభావమంటె యా ♦ శ్చర్యముగాదు
సుతుఁడనాఁతపాతకా ♦ వృతుఁడెయైన
మాతృదేవత ప్రేమతో మనుచుగాదె.

ధరణిలో నన్నుబోలు పా ♦ తకుఁడు లేఁడు
త్వాదృశాంచిత విపుల పా ♦ పఘ్న లేదు
యీవిధంబెల్ల దేవి నీ ♦ వెరిఁగి తుదకు
యోగ్యమెట్టులో యట్లు చే ♦ యుదువుగాక.

" ఆంధ్రీకృతము. "

3

రెండవ యాత్ర.

చల్లగ చిరకాల మింటికడ గాలముగడుపుట వెగటుగ దోచినది. చాల వర్తకపువరకులను గూర్చుకొని మరల సముద్రముపై బయనము సాగించితిని అనేకదీవులలో వర్తకము బాగుగ నడిచినది. ఒకదినమున నొకదీవిపై దిగి రెండు పెద్దవృక్షముల నీడను గూర్చుండి భోజనము చేయుచుంటిని. ఇంక కొందఱు నాతోడవచ్చిన వారు పువ్వులను పండ్లను రకరకములవాని ప్రోవుసేయుచుండిరి. ఎండ తీక్ష్ణముగ నుంటచేత నేనొకింత నిదురింపసాగితిని నేనెంతసేపు నిద్రించితినో తెలుపలేను; కాని మేల్కాంచి చూచు నప్పటికి నాసహచరులు గాని, నా యోడగాని కనుపించలేదు

అత్యాశ్చర్యముతో నొక పెద్దచెట్టునెక్కి నలుదిశల బరికించితిని ఎంతదూరము చూచినను సముద్రపునీరు నాకాశముమాత్రమే గాన్పించినవి. దక్షిణదిశగా నేకో తెల్లగా గాన్పించినది. అక్కడికి నడువనెంచి నాయొద్ద మిగిలియున్న యాహారమును మూటగట్టుకొని కదలితిని దానిని సమీపించి చూడగా నందొక పెద్దగిన్నె బోలియున్నది. అంత పెద్దగిన్నెను నేనెన్నడును జూచియుండలేదు. దాని చుట్టును దిరిగితిని. నున్నగనుంటచే దానిపై నెక్కలేకపోతిని. దానిని గదిలించుటకు నాకు శక్తి లేదయ్యె

సాయంసమయము హఠాత్తుగ చీకట్లు గ్రమ్మినవి. పైకిజూడగా నొక పెద్దమబ్బు వచ్చినట్లు తోచెను. ఆమేఘము నావైపునకు వడిగ వచ్చుచున్నట్లు గాన్పించినది. అదొక పక్షి రాజమని తోచినది. గొప్ప భరద్వాజపక్షులుండునని వింటిని. ఇదట్టివానిలో నొకటి. నేను గాంచిన పెద్దగిన్నె దానిగ్రుడ్డు. ఆగ్రుడ్డుపై గూర్చుండి దానిని పొదుగుటకే యాపక్షి వచ్చుచుండెను. ఆసంగతిని వెంటనే గ్రహించి నేనా గ్రుడ్డుదగ్గరకి బోయి దాని నంటుకొని కూర్చుంటిని. ఆపక్షి గ్రుడ్డుపైవ్రాలి కూర్చున్నది. దాని కాలొకటి నాసమీపముగా నుంచినది. ఆకాలు పెద్ద నేరేడమ్రానంత యున్నది. మరునాటి యుదయమున పక్షి యెగిరిపోయినప్పుడు నన్నొక జనపదము జేర్చగలదను నాశతో నాతలగుడ్డను దీసి నన్ను దానికాలి కంటగట్టుకొంటిని.

నేననుకొనినట్లే యైనది. సూర్యోదయము కాగానే పక్షి యెగిరిపోవుచు నన్నును దీసికొనిపోయినది. అదెంత యెత్తెగిరినదో నాకుదెలియదు; నాకు నేల గాన్పింపలేదు. దాని వేగమునకు దాళజాలక నాయవయవము లవశతనందుచుండెను. తుదకు నాకు స్మృతితప్పినది నాకు దెలివివచ్చునప్పటికొక కొండలోయలో దిగి యాపక్షి కాళ్లు నిటునటు దొర్లించుచున్నది. తత్క్షణము నాకట్టు విప్పికొంటిని. తత్క్షణము నదే యది పెద్ద కొండచిలువ నొకదానిని ముక్కున గఱచుకొని యెగిరిపోయినది.

నేనిప్పుడొక యగాధమగు లోయలో నుంటిని. చుట్టును నెత్తగు కొండలు. వెలుపలికి బోవు మార్గములేదు. ఆపెద్ద శిలలనెక్కనుపాయములేదు. వెఱ్ఱిపట్టినవానివలె నిటునటు దిరుగసాగితిని. అందందు పెద్దపెద్ద తళతళలాడు రాళ్లు గాన్పించినవి. అవి నవరత్నములని గ్రహించితి

తిని. అంత పెద్దవానిని నేనెన్నడును గాంచి యుండలేదు; ఉండుననియు వినియుండలేదు. అయినను నివ్వాడవి నాకేమి యుపయోగము ?

ఇట్లుండ కొండచిలువలు గాన్పించినవి. నన్నవలీలగ మ్రింగజాలినంత పెద్దతలలును శరీరములును గలవి. ఇక నాభయమునకు మితిలేదు. కాని యాచిలువల వైరియగు భరద్వాజపక్షి వచ్చునేమో యని యవి దివమంతయు గదలక మెదలక పడియుండును. రాత్రులందుగాని యవి తమ కలుగులవిడిచి బైటికిరావు. భయము చేతను, నాకలిచేతను, నలనటచేతను నేను నిద్రకు వశుడనై తిని సుఖనిద్ర లభింపదు. త్రుళ్ళిపడి లేచుచుందును. ఇంతిలో నొకధ్వని గలిగినది. పెద్ద మాంసపుఖండ మొకటి నాచావు నబడినది. అది నానెత్తినబడిన జచ్చియుందును. నేనొక పెనుశిలక్రింద దూరి దాగితిని. క్రిమక్రమముగ జాల మాంసపుముక్కలా లోయలో వడినవి.

నాకొక చిత్రకథ జ్ఞాపకమునకు వచ్చినది. నవరత్నములతో నిండిన యగాధపులోయ లుండుననియు, నౌకాయాత్రికులును, వర్తకులును యుక్తిచే పక్షులను మాలిమిచేసికొని వానివలన నారత్నముల బడయుదురనియు చదివియుంటిని. ఇప్పుడు పడిన మాంసపుముక్కలు లోయలోని రాళ్లకంటుకొనినవి. గరుడపక్షు లనేకములువచ్చి వానిని నెగదన్నుకొని పోవుచున్నవి. అప్పుడా మాంసపుముక్కలలో జిక్కుకొని రత్నములును దీసికొని పోబడుచున్నవి.

నాకొక యుపాయము స్ఫురించినది. చాల మేలైన రత్నముల నొక పెద్దమూటగగట్టితిని. ఆమూట నొక మాంసపుఖండమునకు బిగియించి నేనా మూటను గట్టిగ బట్టుకొని యుంటిని. కొంతవడికొక పక్షిరాజమా మాంసమును దన్నుకొని యాకసమున కెగసినది. మొదట నాకు సంతోషము కల్గినది. వెంటనే భీతిచేత నస్పృహాదప్పినది. ఆపక్షి యాకసమునకుబోవు చుండ కొండలు గుట్టలు నసుసులవలె గాన్పించినవి. తుదకు నేలయే గాన్పింపలేదు.

ఎటులనో నేనొక పర్వతాగ్రమున నా రతనాలమూట పక్కపడియుంటిని. వర్తకు లనేకులు పక్షులను బెదరగొట్టి రత్నముల నేరుకొనుచుండిరి. లోయలోనుండి మాంస ఖండముల నెత్తుకొని వచ్చిన పక్షులు తుదకు పర్వతాగ్రములందు దిగి యాహారమును దినబోవ నీవర్తకులు వానిని బెదరగొట్టి యవి దెచ్చిన మాంసపు ముక్కలకంటి వచ్చిన రత్నముల దీసికొనుచుందురు. మఱల నామాంస ఖండములను లోయలో వేయుచుండిరి. ఇప్పుడు జరుగు పని యిది కే

ఇట్లుండ నొక వర్తకుడు నన్ను సమీపించి తన రత్నములను నేను దొంగిలింపుచుంటినని నాతో తగవులాడ నుంకించెను నేను నెమ్మదిగ నిట్లంటిని "మిత్రమా ! నాయాశకు మించి నన్ని రత్నములను నీ కీయగా నాకును గావలసి నన్నింటిని దెచ్చితిని. తొందరపడకుము. నేను మేలి రకపు రత్నముల నేర్చి తెచ్చితిని. తక్కిన వర్తకుల కిట్టి యవకాశము లేదు. వారికి జిక్కిన వానిని దీసికొనవలసియుందురు. నీవు నాతో దగవులాడకుంటివా యదృష్టవంతుడవు" ఇట్లనుచు నేను దెచ్చిన రత్నములలో నొకటి రెంటిని జూపితిని. అతని యాశ్చర్యమునకు మితిలేదయ్యె. అటువంటివి యుండునని యతను కలలోనైన దలంచి యెరుగడు. ఇక నతడు నామిత్రుడయ్యెనని చెప్ప నవసరముండదు.

ఈ వర్తకవస్తువులేగాక నేను దెచ్చినవానిలో గొన్నింటిని దక్షిణవారికి బంచియిచ్చి, నాకై గొన్నింటి నుంచుకొంటిని. అందరును మిత్రులైరి. ఇంతియగాక నన్ను గూర్చి కృతజ్ఞులైరి. అందరమును గలిసి ప్రయాణము సాగించితిమి. నా చరిత్ర నంతను సావకాశముగ వినిపింప వారత్యాశ్చర్యమగ్నులైరి. కొన్నాళ్లకు నేను తిరిగి యింటికిజేరి హెచ్చగు భాగ్యభోగ్యములతో సుఖముగ నుంటిని. పేదసాదలకు విరివిగ దానధర్మములు చేయుచు, దేశీయ వర్తకమును బెంపొందింపుచు, దేశీయ విద్యల బ్రోత్సహింపుచు ప్రజల చేతను, రాజువలనను మన్నల గాంచితిని. ఇవి యథార్థపు మాటలు. గర్వోక్తులుగావు. రేపటి దినమున మరొక యాత్రను గూర్చి దెలిపెదను

౪

మూడవ యాత్ర.

ఆ మరుదినము హనుమంతుడు యథాప్రకారము సిద్ధభటుని దర్శించి యీ క్రింది కథనాకర్ణింపజేసెను.

దానధర్మములు మొదలగువానిచే ధనము కొంత తగ్గ నారంభించినది. ఒకచో గూర్చుండి యుంట నాస్వభావమునకు విరుద్ధమై పోయినది. దేశాటనము మీదనే మనస్సు పరివర్తింప సాగెను. ఆపదలు వచ్చునేమో యను భావము భీతిని గొలుపుటకు మారుగ నుత్సాహమును బెంచుచుండెను. ఏ కష్ట నంభవించినను నుపాయ సిద్ధి గలిగి మెలగుట ప్రీతికరముగ దోచెను. కావున గొత్త వర్తకుల గొన్ని దీసికొని మరొక యానము సాగించితిని.

నేనును దోడి వర్తకులును జాల దూరము ప్రయాణము చేసితిమి. వ్యాపారము చక్కగా సాగివచ్చుచున్నది. హిందూ మహాసముద్రమున నడ్డముగా నూతన ప్రదేశములకై సాహసమున నోడను ద్రిప్పించితిమి. ఎక్కడికి బోగలమో యెరింగిన వారముకాము. తీరము దూరమున విడిచిన నాలుగు దినములకు హఠాత్తుగ నొక తుపాను నంభవించినది. ఎన్నివిధములటుల తుపాను వశమైయుంటిమో తెలియదు. చాల దినములవరకు సూర్యచంద్ర నక్షత్ర దర్శనము మాకు గాలేదు. చిట్టచివరకొక క్రొత్త దీవిం చేరితిమి. తుపానొకింత యుడగించినది. మేము సమీపించిన దీవియు, నా దాపునగల దీవులును దీర్ఘ కేశులగు రాక్షసులతో నిండియుండెననియు, వారు భీకర వృత్తులచే మమ్ము బాధింపగలరనియు మా యోడ నాయకుడు దెల్పినాడు. మా యందలజడి సాగినది. ప్రతివానికిని వెంటనే పారిపోవలయునను కోర్కె జనించినది.

ఇట్లనుకొనుచుండగనే తండోపతండములుగ రాక్షసి మూకలు దాపరించిరి. రెండడుగుల పొడవున నుండిరి. ఎఱ్ఱని వెంట్రుకలు దీర్ఘముగ తలలనుండి వ్రేలుచున్నవి. ఒడలును పొడవగు రోమముతో నిండియుండెను. నిడుపగు గోరలతో భయంకరాకారము గల్గియుండిరి. వారి నెదిరించి పోరుట యనర్థదాయకమనియు, పోరున వారిలో నొక్కని కపాయము వాటిల్లిన ననంఖ్యాకులగు నారాక్షసి మూకలు మమ్మును, మా నావను నాశము చేయుదురనియు, వారేమి యొనర్చినను సహించి యుపాయాంతరమున బ్రాణములు గాచికొనుట మంచిదనియు మా నాయకుడు దెలిపెను. ఆత్మరక్షణ పేరనుగూడ

నేమియు జేయకుంటకు మేమందఱమును నిశ్చయించుకొంటిమి. అంతకన్న చేయునదియు గాన్పింపలేదు. ఆరాక్షసులు రివ్వురివ్వున నీదులాడుచువచ్చి మాయోడను ముట్టడించిరి. వారేమిచేసినను మేమొక పలుకునైనను బలుకక మిన్నకుంటిమి.

వారు మాయోడను దరికీడ్చిరి. మమ్ముల నందఱ జుట్టుముట్టి తీసికొని పోసాగిరి. కొన్ని చిన్నపల్లెలు, పట్టణములు దాటితిమి. తుదకొక మహానగరులోనికి బ్రవేశపెట్టబడితిమి. చుట్టును నెత్తగు గోడలు, పెద్దపెద్ద గనులు, దృఢములగు కవాటములు మేము చొచ్చినదొక కోటయైయుండునని దెలిపెను. ఒక విశాలప్రదేశము చుట్టును గదులు చాల గాన్పించినవి. అందొకదానియందు గొప్ప యగ్నికుండము మండుచున్నది. దానిదాపున నరుల యెముకలు గుట్టలు పడియున్నవి. మేమా దృశ్యమునుగాంచి వడంకసాగితిమి. దైవముమీద భారమువైచి వాని స్తుతింప మొదలిడితిని.

రాక్షసనాయకుడు వెడలివచ్చినాడు. అతడు మహాకాయుడు. తాడిప్రమాణము గలడు. ఏకాక్షి. ఎఱ్ఱగ మెరయు నొక్క కన్నుమాత్రమే వాని ముఖమధ్యమున గలదు. వాని కోరలు తళతళలాడుచు బెదవులుదాటి చాల వెలుపలికి వచ్చియున్నవి. ఆతడొకసారి యావులింపగా వానినోరొక గుహవలె గాన్పించెను. వానిచెవులు గజకర్ణములవలె భుజములపై బడుచున్నవి. వానిగోళ్ళు భల్లూకపుగోళ్లబోలియున్నవి. వానిజూచి నాతోడివారెల్లరు మూర్ఛితులైరి. నేను వారి చాటునుండి యొకింత ధైర్యముతో నేమిజరుగునో చూచుచుంటిని.

ఆరాక్షసరాజు నన్నే ముందుగ సమీపించినాడు. కంఠముపట్టుకొని లేవనెత్తి తనతోడపై నిలిపి యిటునటు దొర్లించినాడు. నేను ప్రాణములు బిగబట్టుకొని కిక్కురుమనకుండ నుంటిని. వానిపరీక్షకు నేను తాళియుండలేదు. అది నా యదృష్టము. నన్నావల విసిరివేసినాడు. తరువాత మిగిలినవారిని పరిశోధింప నారంభించినాడు. ఓడనాయకుడు స్థూలకాయుడు. కండ కొవ్వుగలవాడు. మొట్టమొదట వాని నగ్నికుండమున నుడికించి యా రాక్షసరాజు దిగమ్రింగినాడు. ఆపై నొక్కొక్కనినే నానవాళ్ళలో నల్వురదప్ప యందఱ నట్లే యారగించెను. నావలెనే యానల్వురును విడువబడిరి. తుదకు మఱల నాపై గన్నిడి చంపరించి వెడలిపోయెను మేమందఱిలో బక్కవారము. గొఱ్ఱెలను మేకలను విడిచినటుల మమ్మా నగరప్రాకారములోపల విచ్చలవిడి వదలివేసిరి.

ఆనగరులో నా రాక్షసరాజుతప్ప నొండెవడును నుండడు. ఆనగరు చాల సుందరమైనదే గాని మేము లోపలికిబో సాహసింపలేదు. ఆతడు దివమెల్ల నిదురించి, సాయంకాలము నిదురలేచి, యనుచరులు దెచ్చు జంతువులను నరులను నగ్నిగుండమున బేల్చితినును. అంతట మరల నిదురించును. ఇట్లు చాలదినములు గడచినవి. మేముతప్ప వేరేనరులచ్చోటికి దీసికొని రాబడలేదు. ఆద్వీపతీరమునకు నరులు రారని యోడనాయకుడు చెప్పినమాట వాస్తవము.

ఆ ప్రాకారములోపల కొన్నిచెట్లును నొక కొలనును గలవు. ఆకలికోర్వలేక కొన్నియాకులనుదిని యానిర్మలోదకమును ద్రావి జీవింప

నేస్తుకొంటిమి. మేమెన్నటికిని బలిసి క్రొవ్వు పట్టుసితిరా లేదు. అది మాయదృష్టమేగదా! మాగతి విచారించువారును, మాదిక్కుచూచువారును లేరైరి. అచ్చటివారి యుపేక్షనే మారక్షణమైనది. కోటవెలుపలనుగూడ పగలు మూడుజాములు గడచినప్పటినుండియు మరునాడరుణోదయమువఱకే చలిచవ్వుడు గాన్పించును గాని తదితర కాలమునందంతయు శాంతముగనుండును. దీనినిబట్టి రాక్షసులెల్లరును నుదయము మొదలు మూడుజాములు గడచువఱకు నిదురింతురని మేమూహించితిమి. రాక్షసరాజు సాయంసమయమున మేల్కాంచి రేయిని పెండలకడనే నిదురించును. వీడు కుంభకర్ణునిబోలువాడు. మేము చెరనుండి తప్పించుకొని పోవునుపాయముల నాలోచింపసాగితిమి. పగలు సాయంతనమువఱకును మేమేమి యొనర్చినను గాంచువారులేరు. రాక్షసరాజు నగరులో నిదురింపుచుండును. ఆతడుతప్ప నెవరును ప్రాకారములోనికి రారు.

బారెడుబారెడు పొడుగు కఱ్ఱలను బోగివ్రు చేసి మూడుమోపులను గట్టి యొకచో దాచితిమి. ఆచ్చటి కొలనులోని కొకతూమునుండి నీరువచ్చుచుండును. మేమాతూముగుండ పారిపోవనుపాయము నన్నితిమి. మేమైదుగురము నీతనేర్చినవారమే. ఒకనాటి యుదయమున మేము కఱ్ఱలమోపుల దీసికొని కొలను తూముగుండ బయట బడనెంచితిమి. ఈలోపుగ రాక్షసరాజవధకును గూడ నిశ్చయించితిమి. ఆనాటియుదయమున రెండు గొడ్డండ్ల దీసికొని మెల్లన నడుగులలో నడుగుల నిడుకొనుచు బోయి యుగపురము తటాలున వానికంఠము నఱకితిమి. తక్కిన మువ్వురును నెఱ్ఱగ గాల్చిన యినుపకడ్డీలను వానికంటిలో దూర్చిరి. కంఠము తెగుటచేత నారాక్షసభూపుడును లేక లేయలేక పోయెను. వాని శరీరమునుండి యస్పష్టమగు ధ్వనియేదో వెలువడినది. దానివలన మాకంతగా నపాయము రాలేదు; కాని పెద్దదగు వాని మొండెము గిలగిల కొట్టుకొనుటలో మమ్ము దడవి పట్టుకొనబోవునట్టుల గాన్పింప మేమదటి పడి పర్విడితిమి.

మాయేర్పాటు ననుసరించి తూములోదూరి కఱ్ఱమోపులతో వెలువడితిమి. రొజుకొనుచు వడివడి బర్విడుచు, కఱ్ఱమోపులను మోయలేక కిందనిడి యీదుకొను నెట్టకేలకు సముద్రతీరము జేరితిమి. రెండు జాములైనది. ఎంతదూరము చూచినను నొక్కయోడయైన గాన్పించుట లేదు. ఏదిక్కునకు బోవలయునో తోచదు. ఎటుబోయినను నేయపాయము నూడునో తుట్టతుదకు దైవమే శరణ్యముగదా! ఇట్లనుకొని మేము తెచ్చిన కఱ్ఱలతో నొకతెప్ప తయారు చేసి యైదుగురము దానిపై నెక్కితిమి. నీటివాలు, గాలివాలు నున్నవైపునకు వేవేగమె పోతిమి. పశ్చిమమునకు సూర్యుడొరగినకాలదిని త్వరితముగా దెప్పను నడిపితిమి. చిన్న కొయ్యముక్కలు, మాకు తెడ్లు, చుక్కానులేవు. మా తెప్ప గిరగిర దిరుగుచుండెను. ఎటులనో సాయంకాలమగునప్పటికి చాలదూరము గడిచితిమి. ఇట్లు పోయిపోయి రాత్రివేళకొకదీవి చేరితిమి. ఏమైన గానిమ్మని మా తెప్ప నొడ్డునకేర్చి యాలనటనే నిద్రకు బడితిమి.

అర్ధరాత్రివేళ బుసబుసధ్వని వినవచ్చి త్రుళ్ళిపడి లేచి యిరుందోరుల హెచ్చరించుకొంటిమి. బాగుగ వెన్నెల కాయుచున్నది. పామేదియో వచ్చుచుండెనని యూహించితిమి. మేమనుకొనినటులనే యొక చిలువ మాకెదురై వచ్చుచుండెను. దాని శరీరము పెద్ద తాటిమ్రానువలె నున్నది. ఆలోచన కవకాశము లేదు. నేనును మరి యిద్దరమును మేము తెడ్డుగ నుపయోగించిన కఱ్ఱల దీసికొని దానితో పోరాటమునకు దిగితిమి. కామేము చేయునది యెంతవివేకమైనదో మాకు దెలియదు. అస్వాభావికపు ధైర్యమువచ్చినది. ఆపామును దనను గొట్టవచ్చిన మువ్వురను దప్పించుకొని తక్కిన యిద్దరిమీద బడబోవుచుండెను. అనేకరీతుల నది మమ్ము నిటు నటు త్రిప్పినది. ఆ యిరువురును నధికభీతితో బర్వులిడసాగిరి. కాని కాళ్ళు దడబడి యొక్కొకరుగా దానినోట జిక్కిరి. దెబ్బ యొకటైనను దగులకుండ నాపాము మెలగుచుండెను. ఆ యిరువురను దిగమ్రింగి పర్వుపర్వున వెడలిపోవుటకు నమకట్టినది. కొంతదూరము తరిమి తుదకు దిరిగి వచ్చితిమి.

పాము నోటబడిన మిత్రులకై వగచి మిగిలినవారు రక్షణోపాయమునుగూర్చి యోచింప గడంగితిమి. అక్కడనుండుట క్షేమముగాదు దాపున నొక వృక్షముగలదు. దానిపై నెక్కి యారాత్రి గడుప నిశ్చయించితిమి. మేమటుల జెట్టు నెక్కుచుండగా నొకపాము మొదటిదో, మరొకటియో దాపరించినది మాచేత బడితెలు లేవు. క్రిందికిదుమికి బడితల దీసికొండమనిన వీలుచిక్కదు. వెంటనే దానినోట బడుదుము. కావున వేవేగమే యెగబ్రాకుచుంటిమి. ఇంతలో నది మా మువ్వురిలో వెనుకవానిని నెగిరి పట్టుకొని మ్రింగినది. తక్కిన యిద్దరమును దప్పించుకొంటిమి కాని యాపాము చెట్టు మొదటనే యుషఃకాలము వఱకును గాచి యుండి తుదకు వెడలిపోయినది.

తూర్పు తెల్లవారినను మేము దిగుటకు సాహసింపలేదు. సూర్యోదయమై జాము ప్రొద్దెక్కిన పిమ్మట చెట్టును బరికించి యాపాము లేదని నిశ్చయించి మిగిలిన యిద్దరమును దిగివచ్చితిమి. దూరమున సముద్రములో నేదియో కదలుచున్నట్లు గాన్పించినది. అదొక యోడయై యుండునని నిశ్చయించితిమి. మేమున్న తావునకు సమీపమున ఫలవిశేషములనేకము జూపట్టినవి. వేవేగమె మేము మోయగలన్ని పండ్లను మూటలుగట్టి తెప్పను నీటిలోనికి దిగిచి మేమందెక్కితిమి మాకునోడ గాన్పించిన దిశకై పోవుచుంటిమి

జామున్నర ప్రొద్దెక్కి యుండవచ్చును. మేమోడపైనివారిని జూడగల్గితిమి. కేకలు వేసిన ఫలము గాన్పింపలేదు. మా తలగుడ్డలు విప్పి జెండాలవలె నాడింపుచు వారిని బిలువ బ్రయత్నించితిమి. వారిదృష్టి నాకర్షింపజాలితిమి. ఓడ నావను మా సమీపమునకు నొకను నడిపెను. కొలదిసేపటిలో మేమనేకుల మధ్య ధైర్యముగా గూర్చుండగల్గితిమి. అనేకు లనేక ప్రశ్నముల నడుగసాగిరి. మా పడిన పాట్లను దెలిసి వారెంతయు జాలిపొంది మమ్మును సోదరులవలె జూడసాగిరి. మా కాహారపానీయముల నిచ్చిరి. చిరిగిన గుడ్డలను దీసివేయించి మంచిబట్టల నొసగిరి. ఆయోడమీది వారంద

కును వర్తకులు. మేమును వర్తకమున సమర్థుల మని దెలిసికొని వారికి దోడ్పడినయెడల మాకును గొంత లాభము పంచియిచ్చుట కొప్పుకొనిరి. వారందరి లెక్కలను వ్రాసియుంచు నుద్యోగి యొకడుగలడు. నన్నతనికి దోడుగ నిచ్చిరి.

ఆతడు నాకు గొన్ని లెక్కలను వ్రాయ నొప్పగించుచు సిద్ధభటుడను వర్తకుని పేరనున్న లెక్కలను గొన్ని జూపెను. అతడెవరని ప్రశ్నించితిని. ఓడ యజమాని నడుగుమని యాయుద్యోగి చెప్పెను. నేనంతట నాయకుని సమీపించి సిద్ధభటుడెవండని విచారించితిని "ఈసిద్ధభటుడనువాడు ధాన్యకటక నగరవాసి ఒక గొప్ప వర్తకుడు మహా యోగ్యుడు. ఆతడు మాతో వాణిజ్యమునకై వెడలివచ్చినాడు. ఒక ద్వీపతీరమున మరికొందరితో గూడి యొడ్డునకు బోయి యుండెను. వారితో మరలి రాలేదు. పొరబడి మేమును వానికై మొదట విచారణ సలుపక పయనమును సాగించితిమి. కొంత దూరము పోయినపిదప వానివృత్తాంతము విచారణకు వచ్చినది. మేము తిరిగి యా తావునకు బోవునప్పటికి రాత్రి చాల పొద్దుపోయినది. మరునాడంతయు వానికై వెదకితిమి. వానిజాడ గానరాలేదు. ఆతడు మరణించియుండును. మాచేత నైనంతవరకు న్యాయముగా వాని సరకుల నమ్మి లెక్కల వ్రాసి యుంచితిమి. మేము తిరిగి యాప్రాంతమునకు గొలది దినములలో బోదుము. అప్పుడు విచారణ సలిపి వాని యాస్తిని వానివారసుల కందజేయ నుంటిమి." అని నాయకుడు దెలిపెను.

"మీరతడు చచ్చియుండునని తలచెదరా!" అంటిని.

"అవును" అని యాతడు పలికెను.

"అయ్యా! నన్ను బాగుగ బరికించి చూడుము నేనె సిద్ధభటుడను నేనాదీవిపై యాలవటచే నిమురింప నానవహాచరులు మఱచి నన్నువిడిచిరి" అని నా కడపటివృత్తాంతమంతయు దెల్పితిని మఱియు నాతోగూడ వచ్చియుండిన వర్తకులను గుర్తించి తప్పుడు జరిగిన విశేషముల గొన్నిటి బుజువుగ జెప్పితిని. అంతట వారందఱును నన్నుగుర్తించి, నేను బ్రతికియుంట కపరిమితానందమును బొందిరి. నానరకుల నమ్మిన ధనమునంతయు నావశము చేసిరి. నేనును గడు గృతజ్ఞుడనై విశేషలాభమును వారికి బంచియిచ్చి తక్కిన లాభమును నాతోడనున్న వర్తకునకు నిడితిని. నానరుకుల మొదటి పెట్టుబడి సొమ్మును నేనుంచుకొంటిని అందఱును నన్ను జాల మెచ్చుకొని ప్రేమాతిశయమునం జూచిరి.

కొంతకాలమునకు నేనింటికి దిరిగిపోతిని. పోయినట్లు నిర్ణయించుకొనగా దొరికిన ధనమును దానధర్మములకు వ్యయము చేసి యున్న ధనముతోడ తృప్తుడనై సుఖముగ దినములు గడుపసాగితిని.



మధ్వాచార్యుల జీవిత చరిత్రము.

శ్రీ చెరుకువాడ వేంకటనృసింహముగారు

మొదటి ప్రకరణము.

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండగు శ్రీమన్నారాయణుండు, నిజభక్తజన సంరక్షణార్థము భరతఖండమున దత్తత్కాలముల శ్రీరామకృష్ణ వేదవ్యాసాద్యనేక రూపములచే నవతరించి మహోపకారము లొనర్చి యుండుట భారతీయులకు విదితవిషయమే కదా! అనాది కాలమునుండియు భరతవర్షము, ప్రతివిషయము నందును బేరుబొందియున్నదని చెప్పుట యతిశయోక్తి కాదు. భూమిపై స్వర్గము జూడవలెననిన హిందూదేశము దర్శింపవలయు ననియు, సర్వశాస్త్రజ్ఞానము సంపాదింపవలయు ననిన గీర్వాణభాషాబ్ధి నోలలాడవలయుననియు సంస్కృతభాషా విశారదుండగు పండితమోక్షమూలారుఁడు (Professor Maxmuller) తన గ్రంథములయందుఁ జెప్పియున్నాడు.

అనేకఖండములు పుడమిపై నుండ నొక్క భరతఖండమునందు మాత్రము పలుమారు దేవుఁడేల యావిర్భవింపవలసి వచ్చెనో యను విషయమున సంశయమునకు బనిలేదు. ఈఖండమునకు నార్యావర్తమని యన్వర్థనామము మరియున్నది. ఇందుండు తెగవా రార్యులని పిలువబడియెదరు. అనాది కాలముక్రిందట నీభారతీయులు సకలవిద్యలను నేర్చి భౌతిక మహాత్మ్యములనెఱింగి, తత్తచ్ఛక్తివిశేషములచే సాధ్యములగు పనుల నన్నిట నాచరించి యంతటితో తృప్తినొందక వివిధ మంత్రోపాసనలవలన నాయా దేవతల యనుగ్రహమునకుఁ బాత్రులై యుపకరణములతో నిమిత్తములేక క్రియాసిద్ధులు గలిగి యతిమానుష కృత్యము లొనర్చినటుల దెలియవచ్చుచున్నది. ఐహికసుఖము లనిత్యము లనియు, వాటికై పడరానిపాటులం బడుట వ్యర్థమనియు, జనన మరణ సంసారరూపముఁ దొలఁగి నిరతిశయానంద పదప్రాప్తికి, భగవంతుని సేవించుటయే పరమపురుషార్థమనియు నార్యులు హృదయమున నెంచి తత్సాధనభూతములగు సత్య జ్ఞాన భక్తి వైరాగ్యములను గట్టిగ నాశ్రయించియుండిరి. ఆర్యులలో గొందఱు కేవలము సంసారము త్యజించి, భగవత్సాక్షాత్కారమునకై వనగతులై దీర్ఘనిష్ఠచే జిరకాలము తపము చరింపుచుండిరి. భక్తజనార్తిహరుండగు శ్రీమన్నారాయణుం డట్టి పావనచర్యులఁ బ్రోచుటకు వివిధావతారములచే నీభరతఖండమున నావిర్భవింపవలసి వచ్చెనను సమాధానమును నూహింపఁదగును.

సర్వజగత్కర్త యొక్కఁడు. అతఁడు సర్వోత్తముఁడు. సముద్రుఁడు. దయాపయోధి. ప్రార్థనానుగుణ్యముగా నందఱికిని వారివారి యోగ్యతానుకూలముగ ఫలమిచ్చుచుండును. భగవత్తత్త్వము దెలియక ప్రాచీన లితరఖండములలోఁగూడ దత్తదపాటుఁ జెందియుండుతఱి దేవుఁడు దూతలనంపి వారిచే భక్తులకుఁ దత్త్వోపదేశములు గావించియుండుటయు నప్పరాత్ములచే నిర్మితములగు గ్రంథములు భారతీయులకు వేదములవలె నాయా మతావలంబులకుఁ బ్రామాణ్యములై యొప్పుచుండుట మన మెఱింగియే యున్నాము. సకలదేశములకును శిరోభూషణమన నెన్నికెక్కిన భరతఖండమునఁ గాలబలమున నిటీవల నఖిల జగదేకకారణుండగు భగ

వంతుఁడు లేనే లేడని కొందఱు, వేదశాస్త్రోదిత సత్కర్మానుష్ఠాన మనావశ్యకమని కొందఱు, విద్యా ప్రాగల్భ్యముచే వేదశాస్త్రప్రతిపాదనములకు విపరీతార్థములు గల్పించి దుర్బోధనలు జేయు మఱికొందఱును నలుదెసల బయలువెడలి, సన్నికర్ష విశేషమున సాధుజనుల మనంబుల నయితము సంశయము లావిర్భవించెను. అట్టి సాధుజనుల నుద్ధరించుటకు విష్ణుపదవర్తియగు శ్రీవాయుదేవుఁడు భరతఖండమున నవతరించుటకుఁ గారణమాయెనని నమ్ముటకు సంశయ మేమియును లేదు.

పశ్చిమకనుమలకుఁ బశ్చిమమున సముద్రము నంటి బొంబాయి మొదలు కన్యాకుమార్యగ్రము వరకు వ్యాపించియుండు పురాతన, కొంకణ, కన్నడ, కేరళ రాజ్యములలో శ్రీ మధ్వరాయ లవతరించిరి. ఈ రాజ్యములకు దూర్పు సహ్యాద్రి పంక్తియు, బశ్చిమమున యావన మహాసముద్రమును కలవు. ఈ సీమంగూర్చి యొక గాథ కలదు. శ్రీ మహావిష్ణువు పరశురాముఁడయి యవతరించి క్షత్రియకులమునెల్ల నిరువదియొక్కమారు నిర్మూలము గావించి పిదప శాంతిఁబొంది తపమాచరింప నిచ్చచే దగిన విజనప్రదేశమునకై మానవుల నెవ్వారి నుపసర్పించక, సముద్రుఁ గూర్చి ప్రార్థించెననియుఁ, బరశురాముని హస్తబలముచేఁ దన కాయుధమగు పరశు (గండ్రగొడ్డలి) నెత్తి విసరిన నయ్యది యెంత దూరము పోయి పడునో యా ప్రదేశమంతయు దాన మిచ్చెదనని సముద్రుఁ డానతీయ నంత లీలామాత్రమున క్షిప్తంబయిన యప్పరశు కన్నడా మలబారు కొచ్చిన్ ట్రావెన్కూరు దేశములచే నావృతములగు ప్రదేశములనంటి చనెననియు, నద్దాన దీనికిఁ బరశురామ క్షేత్రమని వ్యవహారము సిద్ధించెననియుఁ బౌరాణికులు వ్రాసియున్నారు.

పశ్చిమతీర సౌభాగ్యము చూడఁ గన్నుల పండువమై యొప్పుచుండును. ఏతద్దేశీయుల యాచార వ్యవహారాదు లసాధారణములు. కొందరికి వివాహ మపరిచితవిధి. కొడుకులకుఁ గూతుండ్రకు దాయభాగార్హత యజ్ఞాత విషయము. ఆ దేశములందుఁ దగిన కట్టుబాటుల నేర్పరచుట కార్యులకేల యవకాశము చిక్కకుండెనో తెలియరాదు. హూణరాజ్యాధికారమున నిప్పుడిప్పుడు కొన్ని కట్టుబాట్లేర్పరుప బడినవని తెలియుచున్నది.

క్రీ॥ శ॥ 750 సంవత్సరమున మహమ్మదీయుల దండయాత్రలలో నార్యావర్తము బాధింప నృపపుంగవులు కొందరు దైవవశమున దురుష్కులకు నోడి, స్మృతి విభ్రమమునొంది, యచట నిలువఁజాలక నిజప్రాణ సంరక్షణకై దక్షిణమునకు బారి వచ్చిరని చరిత్రకారులు వ్రాయుచున్నారు. కాదంబరాజులలో మయూరవర్మయను నాతఁ డహిక్షేత్రమునుండి బారివచ్చుతరి బ్రాహ్మణులను బలాత్కారముగఁ గొని తెచ్చి దక్షిణమున నిలిపెను. ఔత్తర దేశీయ స్వాస్థ్యతలవలన బ్రాహ్మణైకనిష్ఠమగు వివేకము తేజస్సు కొంత యుత్తరమునుంచి బయలువెడలి దక్షిణమున నప్పుడు పొడసూపెనని యూహింప బడుచున్నది. ఏమిచిత్రమో గాని మత సంస్కర్తలు మువ్వురును దక్షిణముననే యావిర్భవించిరి.

కొచ్చిన్ షోరనూరు ధూమశకటమార్గము నంటి విశ్రమస్థానమై బరగు నాళ్వే గ్రామమునకుఁ దూర్పు కాలడియను గ్రామము శ్రీశంకరాచార్యుల జన్మస్థానము. వీరి పుట్టుక క్రీ॥ శ॥

798 సంవత్సరమని పాశ్చాత్యుల సిద్ధాంతము. శ్రీ శంకరవిజయమును నాంగ్లేయభాషను వ్యాస రూపకముగా వ్రాసిన శ్రీ పండిత కృష్ణస్వామి అయ్యరువారు పాశ్చాత్యుల సిద్ధాంతము సరి యని నుడివిరి. దివ్యజ్ఞాన సమాజాధ్యక్షత వహించిన మాత శ్రీ అనీబెసెంటు దొరసాని గారు ద్వారకాశంకర మతములోని గ్రంథములు బరోడా సంస్థానములోని ప్రాచీన గ్రంథములు బరిశీలించి, క్రీస్తుశకమునకు బూర్వము 476 సం వత్సరమున శ్రీ శంకరాచార్యుల జననమని నిర్ధారణజేసి వ్రాసియున్నారు. ఇయ్యది యెంత వరకు సత్యమో యూహింపజాలము. కామ కోటి పీఠాధిష్ఠిత శంకరాచార్య పరంపరలను సూచించు పట్టివలన శ్రీ శంకరులు శా॥ 742 కు సరియగు క్రీ॥ శ॥ 820 సంవత్సరమున నవ తారముజాలించి మేరుగుహామార్గమునఁ గైలాస ప్రవిష్టులైరని వ్రాయబడియున్నది. 786 సంవ త్సరమున నాశ్రమ ప్రవిష్టులైరని యోచింపఁ దగును. దీనివలన శ్రీ కృష్ణస్వామి అయ్యరు వారు నుడివిన వత్సరము సరియగునది కాదని తోచుచున్నది. మొత్తమున శ్రీ శంకరులు యెనిమిదవ శతాబ్దమునఁ బుట్టినటులఁ జెప్ప వగును. శ్రీ శంకరుల వెనుక చంగల్పట్టుజిల్లాలో శ్రీ పేరుంబుధూరు గ్రామమున విశిష్టాద్వైత మతోద్ధారకులగు శ్రీ రామానుజు లవతరించిరి. వీరు సాక్షాచ్ఛేషుని యవతారమని తన్మతావ లంబకులు చెప్పుదురు. ఈ విషయమున సంశ యమునకుఁ జోటులేదు.

స్వమతమునం దత్యంత పట్టుదల కలవారు తమతమ గురువులే యవతార పురుషులని చెప్పి కొనుచు నితరమత వ్యాపకులను హేయముగా బరిగణింతురు. ఇది కేవలము వెఱ్ఱితనము. మతోద్ధారకులందరను సమానులేయని యెంచ వలయును.

ఇద్దరు మతసంస్కర్తలు చేసిన తత్త్వోపదేశ ములు సర్వత్రా వ్యాప్తములయియుండ శ్రీమధ్వ చార్యులేల యవతరించవలసి వచ్చెనో యను విషయము సంపూర్ణముగా యోచింపవలసినదే.

శ్రీ శంకరుల పూర్వ జన్మ వృత్తాంతమును గూర్చి మణిమంజరీకారులొక రీవిధమున వ్రాసి యున్నారు. అందలి సత్యాసత్యము లస్మదాదుల కగోచరములు. యదార్థమున శ్రీ శంకరులు జన్మించిరని యొప్పికొనఁబడినది. శంకరశ్శంకర స్సాక్షాత్తని శాంకర మతావలంబకుల నమ్మకము. ఇదియు విశ్వాసనీయమని నా యభిప్రాయము.

కలి ధర్మములు హెచ్చినకొలది మన భరత ఖండమున నాస్తికమత మంకురించి తీగెతీగెలుగా బ్రాకి దేశాంతరములయందు సైతము మొలక లెత్తెను. అట్టిసమయములందు దేవుఁడొకడు కలడని జనుల హృదయములకు నమ్మకము బుట్టించుటకై యక్కడక్కడ దేవుని యాజ్ఞచే మహనీయు లవతరించుటకు గారణ మయ్యెనని నిశ్చయముగాఁ దోచుచున్నది.

నిఖిల జగదేకకర్తయగు దేవుఁడు లేడను పలుకొక్కటదక్క మిగిలిన దయాసత్య శౌచాది సమస్త మానవధర్మములు నాస్తికులచే నయిత ముపదేశింపఁబడును. ఆమహా వ్యాధిపీడితునకు దదాత్మక ద్రవ్యముచేఁ జికిత్స జేయదగునని వైద్యశాస్త్ర పారీణుల యాశయము. అద్దాన బౌద్ధమత సిద్ధాంతములనే సాధనములుగాఁ గైకొని నాస్తికమత ఖండనార్థము శ్రీమన్నా రాయణుని యాజ్ఞచే రుద్రదేవుఁడు శ్రీశంకర రూపమునఁ బ్రాదుర్భవించెననుటకు సందియ మేమి?

నిఖిల జగత్కర్తయగు బ్రహ్మయే జీవభావము బొందెననియు, సముపదేశమున భ్రాంతి వోయి జీవుఁడే మరల బ్రహ్మయై వెలుఁగు ననియు, దృశ్యమంతయు నశ్వరమనియు, యుక్త్యంతరములచే బౌద్ధన్యాయములు నిఖిలలోక కర్తయగు భగవంతుఁ డొకఁడు గలఁడను యాస్తికబుద్ధి నంకురింపఁజేయు సమర్థుఁడయిన శ్రీశంకరుని యుద్యమ మత్యంత స్తవనీయము గాదని వాదించుట కెవ్వరు సాహసింపఁ గలరు? రుద్రాంశముచే నావిర్భవింపకున్నచో శ్రీశంకరులు స్వమతస్థాపనకై కేవల తమోగుణము నధిష్ఠించి సంహారక్రియలు జేయుటకెట్లు సమర్థుండగును? శ్రీ శాంకర మతప్రభావమున బౌద్ధమతము మనదేశమున క్రమక్రమముగా క్షీణదశ నొందెను.

జీవేశ్వరుల కభేదము ప్రతిపాదించు సిద్ధాంతము నిరీశ్వర వాదమును మూలచ్ఛేదము జేయఁజాలిన సాధనము కాదయ్యె. ఏకాలమున నెంతవఱకు సంస్కరణ మవసరమైయుండునో యా విషయము సంస్కర్తలకే విదితమైయుండును. శ్రీరామానుజు లవతరించి శాంకరమతమునకు గొంతమార్పు గలుగఁజేసి, జీవేశ్వరులకు భేదము సిద్ధాంతీకరించిరి. సంస్కర్తల మార్పులను యుపదేశములను జనులు క్రమక్రమముగా నవలంబించెదరు. కావున నాయాకాలములకు నాయాజనుల కనుకూలములగు నుపదేశములను మాత్రము శ్రీశంకర రామానుజులు వ్యక్తీకరించి నాస్తికుల నెటులయిన సన్మార్గమునకుఁ ద్రిప్పఁజాలిరి. భేదజ్ఞానము, తారతమ్యము, జడభేదములు నిర్వ్యాజకభక్తి, భూతదయయు వేదశాస్త్రానుగుణ్యముగా శ్రీమధ్వాచార్యు లవతరించి యుపదేశించునని శ్రీశంకరుల కేమి శ్రీరామానుజుల కేమి తప్పక తెలిసియుండెనని నిశ్చయముగ జెప్పనగు. సకలవిషయక సార్వకాలిక జ్ఞానసంపన్నులగు సమ్మహనీయులకు శ్రీమధ్వాచార్యుల యవతారవిషయము గోచరించి యుండకలేదని యెవ్వా రనఁబోవుదురు?

శ్రీ మధ్వాచార్యులు క్రీ॥శ 13వ శతాబ్దమున బరశురామ క్షేత్రాంతర్భూత దక్షిణకనడాజిల్లా యందావిర్భవించిరి. వారి పర్యటనలు, మహాత్మ్యవిశేషములు గండ్లతోఁజూచి శిష్యులు కొందఱు గ్రంథముల రచించినటుల దెలియుచున్నది. శ్రీమధ్వాచార్యుల శిష్యులలోఁ ద్రివిక్రమపండితాచార్యుఁడు ప్రధానుఁడని యూహింపనగును. ఇతనికి నారాయణ పండితాచార్యుఁడను నొక పుత్రుఁడు కలఁడు. తండ్రితోఁగూడ శ్రీమధ్వాచార్యుని సన్నిధానమున సర్వదా వాసము జేయుచు నారాయణ పండితాచార్యులు మధ్వవిజయమును రచించెనాయను విషయము సంశయమని కొందఱు చెప్పెదరు. నవీనులచే వ్రాయఁబడు జీవచారిత్రములబోలి మధ్వవిజయము వ్రాయఁబడి యుండినను, గ్రంథమం దక్కడక్కడ కవికల్పన లుండినను శ్రీమధ్వముని మాహాత్మ్యము దెలియఁగోరినవారల కేమి మాధ్వుల కేమి నారాయణ పండితాచార్యునిచే రచియింపఁబడిన శ్రీమధ్వ విజయము సప్రమాణమయి భాసిల్లుచున్నది. మధ్వవిజయమునిసఁ బ్రతిమాధ్వుఁడును శిఖరమున ధరించి తీరవలయును. ఉత్తరాది మఠములో నేమి తచ్ఛాఖలగు నితరమఠములలో నేమి దేవపూజానంతరము తీర్థప్రసాద వినియోగ సమయమున పండితులు విద్యార్థులు నిలువఁబడి మధ్వవిజయమును బ్రతిదినమును బారాయణ సేయుదురు. మధ్వవిజయము కావ్యపద్ధతి రచింపఁబడుటచే

గావున ప్రత్యామ్నాయము సంస్కృత భాషఁ జదువ మొదలుపెట్టి ప్రతి మాధ్వబాలుఁడు దానిం జదువును.


మహాత్ముల పేరు చెప్పినమాత్రమున నమిత ప్రేమాస్పదమగు వస్తువు వచ్చినటుల సజ్జనుల మనముల సంతోషము పుట్టుచుండ నమ్మహాత్ముల జన్మకర్మ వృత్తాంతములు కరతలామలకముగా విశదీకరించు గ్రంథములఁ జదువ నెంత యుత్సాహ మతిశయిల్లుచుండునో వేరు చెప్పగా నేల? మహాత్ముల చరిత్రలను వ్రాయఁ బూనినచోఁ గొన్ని యాక్షేపణలకుఁ జోటుండును. పరదోషైక పరిగణన కౌతూహలముచేఁ బూర్వాపరముల నాలోచింపక కేవల స్వాధిక్య ప్రదర్శనార్థము కొందఱాక్షేపణలను జేయుచుందురు. అట్టి యాక్షేపకులతోఁ గయ్యమునకుఁ గాలు దువ్వకుండుట శ్రేయోదాయకమగు పద్ధతియని తలంపవలయును.

శ్రీ మధ్వరాయులం గూర్చి పాశ్చాత్యులకు మొన్న మొన్నటిదాక నంత బాగుగాఁ దెలిసినట్లు దోచదు. జర్మనీ దేశమున సంస్కృత భాష యనేకులచే నభ్యసింపఁబడుచున్నది. వారిలో భాష్యవేత్తలు పయిలమున్నారఁట. పేరువడసిన పండితుఁడొకఁడు మధ్వశాస్త్రము జక్కఁగ నభ్యసించి మెచ్చుకొనుచు దుదకు శ్రీమధ్వరాయులే విద్యారణ్యులని భ్రమజెందెను. “ఆఫ్రెక్ట్”ను మరియొక పండితుఁడు శ్రీయానందగిరికృత గ్రంథములు శ్రీ విద్యారణ్య (పూర్వాశ్రమమునమాధవాచారి) కృతగ్రంథములు గూడ శ్రీమన్మధ్వముని కృతగ్రంథములేయని నమ్ముచున్నాఁడు. శ్రీమధ్వరాయులకు నానందతీర్థులనియు, మధ్వాచారి యనియు నామాంతరములు గలవు. ఆనందగిరి యానందతీర్థ మధ్వ మాధవయను నామములు వ్యక్త్యంతర సంబోధకములని నిర్దేశించిచెప్పఁగల యుపదేష్టాభావమున దత్తన్నామ ఘటిత సమానాక్షరోచ్చారణ భేదమును గుర్తింపఁజాలక యాతఁడట్లు వచించెనని తోచుచున్నది.

దక్షిణకన్నడజిల్లా సారసంగ్రహములోఁ గూడ శ్రీమధ్వరాయులను గూర్చి కొంతవ్యాసము వ్రాయఁబడి యున్నది. శ్రీ మధ్వరాయుల జన్మస్థానము కల్యాణపురమనియు, శృంగగిరి సన్యాసి సహాయముచే విజయనగర (బళ్లారి జిల్లా) రాజ్యమును మధ్వరాయులు దర్శించి యుండెననియు, నిర్దేశింపఁబడినది. మధ్వమాధవ శబ్దముల యుచ్చారణ భేదగ్రహణ సామర్థ్యాభావమున నిట్టి తప్పుల కవకాశములు గలిగెనని యూహింపవచ్చును. శ్రీ మధ్వరాయులంగూర్చి భారతీయులచే నాంగ్లేయభాషను వ్రాయఁబడిన కొన్ని వ్యాసము లీమధ్య వెలువడెను. వాటిఁ జక్కఁగాఁ బరిశీలించి మధ్వవిజయము, మధ్వశాస్త్రమును నామూలాగ్రముగాఁ జదివి పండిత శ్రీ పద్మనాభాచార్యులవారు శ్రీమధ్వరాయుల జీవితచారిత్రమును హూణకర్ణాటక భాషల రచించి మాధ్వబృందమునకు మహోపకారము జేసియున్నారు. పద్మనాభాచార్యులవారు హూణకర్ణాటక భాషలయందు సంపూర్ణ ప్రజ్ఞఁగాంచి, యున్నతన్యాయసభయందు ప్రాడ్వివాకపదవి జేరి మెప్పువడయుచున్నారు. స్వాభిమాన పరిత్యాగమునకై తమ గ్రంథమం దక్కడక్కడ దప్పులుండవచ్చునని వారు వ్రాసికొనియున్నారు. కాని లోపములంతగాఁ గానఁబడవు. మధ్వజీవితచరితమును సన్యాయముగా దెలియుటకుఁ బద్మనాభాచార్యకృత గ్రంథమును దప్పక జదివితీరవలయును. ఆచార్యులవారితో

సమానపాండిత్యముగల కృష్ణస్వామి అయ్యరు వారంతకమున్న మహాభాష్యమునకు వ్యాఖ్యానమును వ్రాసి ప్రకటించియున్నారు. అయ్యరు వారి రచనా చమత్కార మత్యంత శ్లాఘనీయ మనుటకు సందియము లేదు. ఇందక్కడక్కడ గొన్ని లోపములు గోచరించుచున్నవి గాని వాటి నంతగా పాటింపఁ బనిలేదు. అయ్యరు వారు కేవల మద్వైతులు. ప్రస్తుత గురువు నందు భక్తిభావము గలవారు, మాధ్వేతరులు వీరి వ్యాసము జదువుకొని మధ్వాచార్యుఁడు మహా మాయికుఁడని తలపక మానరు.

ఏమిచిత్రమో శంకరులు స్వమతాభిమానము చే సత్యమతములలోని గొప్పతనమును గొంతవఱకు వర్ణించుచుండఁగా, లేకపోయినను లోపముండని మతమును బుద్ధిపూర్వకముగఁ గాంచిన వారెవ్వరు? మతమాలిన్యములో నెయ్యది యుక్త్యనుష్ఠానములను మతమని ప్రత్యక్షవిషయమునఁ గాంచఁగల మహనీయుఁడు దన్మతవాదుల కగోచరుఁడు. మణిమంజరి వృత్తాంతము కల్పితమనియు, శ్రీమధ్వాచార్యుల ద్వితీయబదరీ యాత్ర యసత్యమనియుఁ గృష్ణస్వామి అయ్యరు వ్రాసియున్నారు. ఇందుకుఁ బ్రమాణములచేత సిద్ధాంతము సాధింపఁబడి యుండలేదు. శ్రీ శంకరుల పూర్వాశ్రమవృత్తాంతము నిట్టి యారోపకుఁ డీసడో మధ్వాచార్యులు మహనీయుఁడని చెప్పికొనవచ్చునని నుడివెదరు. ఇది మిక్కిలి గొప్ప విచారకరము. తత్తన్మతములయందు నాయా మతాభిమానులకుఁ గట్టిపట్టుదల లేకుండిన యెడల మతము లభివృద్ధిగాంచునా? కావున నయ్యరువారి వ్రాతలను నిందింపఁ బనిలేదు. అద్వైతమతమునకు శ్రీమధ్వాచార్యులు లొనర్చిన మహోపకారమునకుఁ దన్మతానుయాయులు లెట్లు సహింపగలరు?



నా కేలా?

రాఘవరావుగారు.

స్ఫురమా ప్రణయాన నేనిదు
వ్యంజకశ్రీ గాంచనొల్లని
కనులలో కార్ముకలు రేఖల
కళలు నాకేలా? 1.

అడుగువడగున ప్రణయ ముద్రిత
మా పదీయ నివాసదీప్తిని
శోణమౌ వా తెరనిటారపు
సుధలు నాకేలా? 2

చిత్రరవ స్వాపటాస్త్రై
చెదరు నాస్మృతి బదిలపరచని
నిబిడమౌ నులి వెచ్చకౌగిలి
నిగ్గు నాకేలా? 3.

వలపు హెచ్చుట కాంతుని
బాయు సన్నపు మాటలాడని
వీణ తీగెల నిగ్గు సల్లాన
తేనె నాకేలా? 4.

భావముల మణిపూర్ణమంబీ
ప్రకృతి కైనేత లొప్పించని
వ్రాతకాఁడ కాలేఖ్యమౌ నీ
పదము నాకేలా? 5.

(ఊర్మిళ)



జైమినిసూత్రములవిమర్శన.

శ్రీ కే. కటరమణయ్యగారు.

ఇదివరకు ఆంధ్రభారతిలో 1928 సం॥ రం॥ జూలై నెలలో మూడవ సంపుటం జాల్గవ సంచికలో 2 3 4 సూత్రములను విమర్శించగా జైమిని సూత్రముల అనుభవములోను తక్కిన గ్రంథములలోను అంగీకరించినట్లు లేదు.

జైమిని సూత్రములు

5 సూ॥ దార భాగ్యశూలస్థార్గళానిధ్యాతుః॥

అనగా యేస్థానమునకు గాని యే గ్రహమునకు గాని, దార, భాగ్య, శూల, స్థానములయందు వున్న గ్రహములు అర్గళసంజ్ఞగలవారని దార, భాగ్య, శూల అనగా యే స్థానములో కనిపెట్టుటకు యీ సూత్రమువల్ల కలుగదు గాని నీలకంఠంగారిచే వ్రాయబడిన వ్యాఖ్యానమందు అక్షర సంజ్ఞను కనిపెట్టుటకు అక్షరములనల్లనే కనిపెట్ట వలెనని చెప్పుతూ,

(1) కాదినవ
(2) టాదినవ
(3) పాదిపంచ
(4) యాద్యష్ట

ఈ అక్షర వరసను స్థానములు యేర్పాటు చేయవలెనని అన్నారు.

అనగా

1	2	3	4	5	6	7	8	9
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ
ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ
ప	ఫ	బ	భ	మ				
య	ర	ల	వ	శ	స	ష	హ	

(1) దార=అనగా ద అక్షరమునకు 8 అంకె వచ్చినది. ర, అనే అక్షరమునకు 2 అంకె వచ్చినది. అనగా 28 వచ్చినది. 12 చే భాగించగా 4 మిగిలినది గాన దార అనగా 4 వ యిల్లు అనిన్ని భాగ్య అనగా 2 వ యిల్లు అనిన్ని శూల అనగా 11 వ యిల్లు అనిన్ని వ్రాసినారు. ఇందును గురించి పరాశరమహాఋషిగాని వరాహమిహిర, మహాకవి కాళిదాసు, యవన, మానసాచార్య, సత్యాచార్య బాదరాయణ, కుమార సింహ్యా గార్గి మొదలగు వారిచే రచింపబడిన గ్రంథములలోను జాతక పారిజాత సర్వార్థ చింతామణి, జాతక, సారావళి, లఘుజాతక, నారద సంహిత మొదలగు గ్రంథములలో యెచ్చటను యీ సంజ్ఞ గురించి వ్రాయబడి యున్నట్లు కనుపించుటలేదు. గ్రీకు మొదలగు దేశములలో జనించిన శ్రేష్ఠమైన జ్యోతిష శాస్త్రములోని రహస్యములను సంపాదించిన వరాహమిహిరులవారున్ను, వ్యాసభగవానుల వారున్ను, గురుసాంప్రదాయకములో జైమినికి గురువైనట్టి అయిన పరాశరమహాఋషిన్ని వ్రాసిన గ్రంథములలో అర్గళ గురించి (వ్యాఖ్యాతలు) చెప్పినట్లు అర్గళస్థానములకు ప్రాముఖ్యత యివ్వలేదు.

6 సూ॥ కామస్థాతు భూయసా పాపానామ్ ॥

అనగా నైసర్గిక పాపగ్రహములకు 3, 6 యిండ్లయందున్న గ్రహములవల్ల పాపార్గళ అని.

లగ్నమునకు 3 6 యిండ్లయందు పాపగ్రహములు గాని, శుభగ్రహములుగాని వున్నయెడల దోషములేదని గ్రహించవలెనని వస్తున్నది. కొన్ని జాతకములకు శుభగ్రహమునకు మూడవయింటియందు పాపగ్రహము వున్నయెడల పాపార్గళ అని చెప్పదమేనా?

కర్కాటకలగ్న జాతకమునకు ద్వితీయమందు చంద్రుడున్ను 4 వ యింటియందు గురుడున్ను యున్నారు. చంద్రునికి మూడవ యింట గురుడు వుండుటచే పాపార్గళ అని చెప్పదగునా? ఇది గజిబిజిగా యున్నట్లు కనబడుచున్నందుకేమనగా,

శ్లో॥ సర్వే త్రికోణ నేతారో
గ్రహాః శుభ ఫలప్రదాః ।
పతయ స్త్రిషడాయానాం
యది పాప ఫలప్రదా ॥

అని జాతక చంద్రిక 3 వ పేజీలో యున్నది.

అనగా లగ్నమునకు కోణములు అగు 5, 9 యిండ్లయందువున్న గ్రహములుగాని, ఆ యిండ్ల అధిపతులు గాని మంచి ఫలములనే యిత్తురని 3 - 6 — 11 యిండ్ల యొక్క అధిపతులుగాని ఆ యిండ్లలో వున్నవారుగాని చెడ్డఫలములు యిత్తురని చెప్పబడి యున్నందున, జైమిని సూత్రములో చెప్పిన చొప్పున నైసర్గిక పాపగ్రహములకు 3 – 6 యిండ్లయందువున్న గ్రహములవల్ల పాపార్గళ అనుటకంటె పరాశరమహాఋషిచే చెప్పబడిన ప్రకారం లగ్నమును 3 — 6 — 11 యిండ్లను త్రిషడాయములని పేర్లు గాన అచ్చట వున్న గ్రహములవల్లగాని ఆయిండ్ల

అధిపతులవల్లగాని చెడ్డఫలములని చెప్పుట అనుభవమునకు సరిపడును.

7 సూ॥ రిఃఫ నీచకామస్థావిరోధినః ॥

అనగా 3—10—12 యిండ్లలోయున్న గ్రహములు అర్గళకు విరోధ గ్రహములని యున్నది.

జైమిని చెప్పిన 6 వ సూత్రములో 3 వ యింట గ్రహమున్నయెడల పాపార్గళ అంటూ యీసూత్రములో "కామ" అనగా 3 వ యిల్లు అని మూడవ యింటిలో గ్రహమున్నయెడల విరోధమని వ్రాయుట సంభవించినది. అందువల్ల 3 వ యింటియందు వున్న గ్రహమువల్ల పాపార్గళ అని అనుటా? అర్గళవిర్ధమని అనుటా? గాన యిది బాగుగాయున్నట్టు కనబడదు, 2 వ యింట గ్రహమున్నప్పుడు 12 వ యింట గ్రహమున్నప్పుడు అర్గళ లేదని 4 వ యింట గ్రహమున్నప్పుడు 7 వ యింట గ్రహమున్నప్పుడు అర్గళలేదని 11 వ యింట గ్రహమున్నప్పుడు 3 వ యింట గ్రహమున్నప్పుడుఅర్గళలేదని:-

జైమిని సూత్రముయొక్క అర్థము.

ఇందును గురించి కొంచెము పరీక్షించినయెడల అర్గళ సంగతి తెల్లమగును.

2 వ యిల్లు అనగా ధనార్గళ అని

4 వ యిల్లు అనగా వాహనార్గళ అని

11 వ యిల్లు అనగా లాభార్గళ అని

ముందుగా ధనార్గళను గురించి విమర్శింతము.

ఉదాహరణ:-

వృషసంవత్సరకార్తిక శు 3 బుధవారం జేష్ట3వపాదం

రాశి

ర
బు

జైమిని సూత్రములలో చెప్పిన చొప్పున ధనార్గళ చూచినయెడల లగ్నమునకు రెండవ యింట యే గ్రహమున్ను లేదు.

అర్గళ విర్ధముపట్టినదా అన్నయెడల లగ్నమునకు 12 వ యింట కుజుడు యున్నాడు.

అందువల్ల యీ జాతకమునకు ధనార్గళ లేనట్టు వూహించవలసినదేను. గాని అనుభవమునకు విరుద్ధముగా యున్నది. యెందుచేత ననగా,

శ్లో॥ ధనస్థానాధిపోయస్య ధనాత్కేంద్రత్రికోణగః।
లాభేశో వా ధనాఢ్యశ్చ భోగ భాగ్య సమన్వితః ॥

అనగా ద్వితీయాధిపతి 1—4—5—7-9-10-11 యీ స్థానములయందు వున్నయెడల, ధనవంతుడు, భోగవంతుడు అవును అని జాతకాభరణ దర్పణమందు 18 పేజీలో యున్నది. ఇది అనుభవమునకు సరిపోతూ యున్నది. జైమిని సూత్రములలో చెప్పిన ప్రకారం ధనార్గళ పట్టలేదనిన్ని ధనార్గళకు విరుద్ధ అర్గళపట్టినదనిన్ని అందువల్లన నిర్ధనజాతకమని చెప్పవచ్చునా? అట్లా చెప్పుటకు వీలులేదు. యెందుచేతననగా ధనాధిపతినిబట్టి, ధన స్థానమందు వున్న గ్రహములనుబట్టి, ధనకారకునిబట్టి, ధనాధిపతితో కూడిన లేక వున్న గ్రహములనుబట్టి ధనమును గురించి యోచించినయెడల అనుభవమునకు సరిగా యుండును.

ఇంక వాహనార్గళను గురించి విమర్శింతము. పైని వ్రాసిన జాతకములో మరల వాహనస్థానము అనగా 4 వ యిల్లు చూడండి 4 వ యింటియందు వున్నవారు, రవి, బుధులు; రవి బుధులకు ద్వితీయమందు చంద్ర రాహువులు, 12 వ యింట శుక్రుడు. 4 వ యింటికి 7 వ యిల్లు కేవలము అచ్చట శనియున్నాడు. అందువల్ల వాహనార్గళకు, విరోధ అర్గళ కలిగినది. అందువల్ల ఈజాతకమునకు వాహన యోగము లేనట్టు వూహించుటకంటె, 4 వ యింటియొక్క గ్రహమువల్ల, ద్వాదశయింటిలోవున్న గ్రహములవల్ల వాహనకారకునివల్ల, 4 వ యింటికారితో చేరిన గ్రహములవల్ల వాహనయోగం యోచించుట మంచిది.

శ్లో॥ సౌఖ్యాధిపే శోభన ఖేచరాణాం భాగ్యాధిపే వాపి యుతేధవా స్యాత్ । పేనాబహుత్వం
సమ కేంద్రకోణే బహుత్వ దేశాధికనార్థయానం ॥

అనగా చతుర్థాధిపతి శుభగ్రహములతో చేరినను నవమాధిపతితో కలిసినను జాతకునికి నానావాహనయోగము. అనేక దేశములలో ధనలాభమున్ను వాహన సంచారమున్ను కలుగునని. జాతకానుభవదర్పణం 48 పేజీ పైని వ్రాసిన కర్కాటక జాతకమునకు 4 వ యింటి వాడు శుక్రుడు. భాగ్యాధిపతి అయిన గురునియొక్క 5 వ దృష్టివల్ల చూడబడుతూయున్నాడు. అందువల్ల అనగా వాహన భాగ్యాధిపతులకు సంబంధము కలిగినందున వాహన యోగము కలిగినది.

ఇంక లాభార్గళను గురించి విమర్శింతము.

11 వ యింటికి ద్విద్వాదశాంశములలో పాప గ్రహములు వున్నవి లగ్నమునుంచి 3 వ యింటిలో శుక్రుడు వున్నాడు. అందువల్ల విరుద్ధార్గళ పట్టినదని చెప్పిన యెడల అనుభవ విరుద్ధము యేమనగా.

శ్లో॥ గురుణాం సంయుతే లాభే బహు
లాభం వినిర్దిశేత్ ।

అనుభవదర్పణం 178 పేజీ,

గీ॥ ఆయము తేజమానందంచితధర్మం ।
బాయతకీర్తి సమగ్రగుణంబుల్ ।
శ్రీయును మానవుడెందును నిత్యం ।
బాయమునందమరార్చితు డుండన్ ॥

దైవజ్ఞ యశోవిభూషణము 89 పేజీ.

11 వ యింటియందు గురుడువుండుటవల్ల విశేషలాభములు కలుగునని జైమిని సూత్రమువల్ల లాభార్గళ కనబడదుగాని తక్కిన గ్రంధములవల్ల లాభములు వున్నట్టు యున్నవి.

ఈ సంగతులవల్ల జైమినియొక్క 5—6—7 సూత్రములకున్నూ తక్కిన గ్రంధములకున్నూ సంబంధము కనబడదు.

తక్కిన సంగతులు ముందు వ్రాయబడును.

కుంతితో—కర్ణుడు.

శ్రీ మాధవశర్మగారు.

మున్ను నన్మెచ్చి దూర్వాస మునియొనంగె
గరము మోదితుండై యమోఘమగు వరము
నేనుఁ దద్వర మాహాత్మ్య మెఱుఁగగోరి
తరణి నర్చించి నిన్గంటి దనయ! కర్ణ!. 1.

రాధా గర్భఫలంబ వెట్లగుదు కర్ణా! నేను భాస్వంతు నా
రాధింపం దరణి ప్రసాదమునఁ గర్ణప్రోద్ధితుండై తి పు
త్రా! ధర్మాహితమౌను దౌహృదము కన్యాత్వంబునందంచు గం
గాధారన్ నిను వైచిపోతి బృథువక్షశ్శ్రీక దేజోనిధిన్. 2.

అరయంజాలవొ? త్వత్సహోదరులు కర్ణా! పాండవుల్ వారి నీ
కరణిన్వీడి ద్విషచ్చమూపతుల వీకన్ జేర నీ కౌన? నీ
కురరమోదాన్వితుఁ గనుదోయి విచ్చి కను పుత్రా! లోకు లీరీతిఁ బం
ధుర బంధుత్వనిబద్ధులై నతత మన్యోన్యంబు మన్నింపరో! 3.

చతురంభోనిధివేష్టితాఖిల మహీ చక్రంబు పాలింపఁ బాం
డుతనూజాగ్రణివై జనించి యతి మూఢున్ దుష్టుఁ దుర్యోధనున్
దత దాస్యార్గళ నిశాంతుపజ్జ బ్రతుకన్ గాంక్షించి యే నోర్తునే ?
సుత ! నిన్ సూతుఁడు పెంచినంత నగుదే సూతుండ వీవక్కటా ! 4.

అంటంగూడని ఘోరశాత్రవ నికాయంబొంట దీనాస్యవై
కంట న్నీరొలుకంగ నీకరణి నిన్ గాంక్షించు నీమాతయున్
దంటల్ నిర్వ్యసనయమ్మునన్ గొలుచు భ్రాతల్ నేమలేరొంట యీ
రెంటన్ నీకొడగూర్పు వర్గమున పెక్కున్ జేకుమీ పుత్రకా ! 5

అనుచున్ దన పూర్వ కథన్
వినిపించెను కుంతిఁ జూచి వీరుఁడు గర్ణుం
డను నమితోద్రేకంబున
ఘన దుర్మద వంతమనము గడలుకొనంగన్. 6.

మానము మండిపోవునని పాపమటంచుఁ దలంపఁబోక గం
గానదిలోన నన్ను విడఁగా చెడుగా ! తెగినట్టి నీకు నే
గాను కుమారుడన్ మనకుఁ గల్గిన బంధ మడప్డె త్రెళ్ళెనో
మానిని ! నీదు కూరిమి కుమారకు లేవురెసుమ్ము పొమ్మికన్. 7.

మాననష్టము నెంచి కుమారునదయ
హృదయవై నది ద్రోయంగ నిచ్చగించి
నట్టి పాపంపు దయ్యమ పట్టినీదు
మోము వీక్షింప నఘమగుఁ బొమ్ము ! తెలివ ! 8.

ధనురాచార్యునిఁ గుంభసంభవు నమందజ్యారవక్షుబ్ధ వీ
ర నికాయున్ గురు పాండుపుత్రకుల శూరశ్రేణి జేయంగ గో
రి నియోగించిన యప్డుఁ గర్ణు నొకమారేనిన్ మదిం జేర్చితే ?
ఘన పాపౌఘకళంకినీ ! సుతుఁడ నీకౌదెట్లు లేనిట్టిచో ! 9.

కనవా ? భవత్సుతుల్ కురునికర్షణమందు బలాబల ప్రద
ర్శన మొనరించుచో నతివ శమ్మున నే నట దాపురించి " పా
ర్థుని నమరస్థలమ్మున నెదుర్తును ద్రోణ ! " యటన్న " సూత పు
త్రునకిట దావులే " దనిమె ద్రోణుఁడు నాహృది దీర్ణమై చనెన్. 10.

ద్రోణువల్కులు వినియు నన్ ద్రోసిపుచ్చి
మానమే ప్రాణముగ నెంచి మగువ నేను
క్షత్రియుఁడనని గురునకుం జనుల కపుడు
తెలుపకుంటివి ప్రేమ యింతేగదమ్మ! 11.

విల్లును చేతఁబూని యురవిందముఖిం ద్రుపదాత్మజాత నా
యుల్లమునందు నిల్పి శరముం గొని యంత్రము నేయఁబోవగా
"వల్లదె సూతుఁ" డన్న ద్రుపదాత్మజమాటలకోర్చి శౌరి నా
యుల్లము మండిపోయె చనునో హరి యిట్టులొనర్ప మానినీ! 12.

వెన్నునకు ప్రేమ నాపై
నున్న న్నే క్షత్రియాన్వయుండ ననుటఁ దా
ము న్నచ్చట వివరింపదె?
యిన్నిటికిన్ మీకు మాకు నెచటి ప్రేముడుల్?— 13.

కొడుకులు రాజ్యమేల మదిఁ గుల్కితిగాని మనంబునందు "క
ర్ణుఁడు రథచోదకుండయి విరోధుల గ్రూరుల నాశ్రయించి యుం
డెడు నకటా" యటంచు నెపుడేని నన్ మదినెంచినావె? ఎ
క్కడి యాడియాన యింత దయగల్గునె పుత్రవిఘాతశీలకున్. 14.

ప్రాజ్య రాజ్యస్మయమునఁ బుత్రకులు వీగు
తఱిని సూతుఁడనై గరితా! భవత్కు
మారకులు రాజ్యముం గోలుపడి దురమ్ము
నల్ప తఱి వచ్చినంతనే క్షత్రియుండ
నైతినే? చాలు పొమ్ము! సిగ్గైనలేదో! 15.

సూతుఁడనైననేమి నృపసూనుఁడనైన మరేమి యయ్యె సూ
ర్యాతపతుల్యమత్పటు నిరంకుశ తీవ్రప్రతాప మెందు నో
రా! తరుగొన సూతకొమరా! యని నన్నొరులాడినంతనే?
కేతకిదళముం బొరులు గేలి హసించినఁ దావిఁ దక్కునే? 16.

కుటిల భ్రూయుగ బంధనత్వరితమే ఘూర్ణిల్లగా జేయు నా
క్కట లోకత్రితయంబు, నిష్ఠురకరాగ్ని క్రూరబాణానలో

త్కట మౌర్వీరవమే చమూపతుల వీఁకన్ క్షోభిల్లంజేయు న
త్పటి శౌర్యాగ్ని యమోఘమట్టి నను గాంధారేయు లాశింపరే! 17.

పోరున పార్థుగెల్వఁ గల పోటుమగం డితఁడంచు చేర్చినన్
చేరగదీసి యంగపతిఁ జేసె సుయోధనుఁడట్టిపట్ల నా
కోరిక రిత్తపుచ్చి యతిక్రూరమనస్కత మోసగించి నీ
వారల నిన్ను జేర నెటువచ్చెద నెల్లరు నిందసేయఁగన్. 18.

స్పష్టంబౌ విను పార్థదోర్ధృత ధనుస్సంశ్లిష్టనారాచ సం
దష్టాంగాంగుఁడనై మృతింగనుటొ, మద్బాణాసనోర్జితో
ద్దిష్ట క్రూరశిలీముఖ ప్రకర మందీభూతుఁడై క్రీడి తా
నష్టుండౌటయొ స్పష్టమౌఁ దురమునన్ మార్కొంటయే గల్గుచో! 19.

కర్ణునాత్మజగా మదిఁ గాంక్ష జేయ
క్రీడిపైఁగల యాసను వీడుమబల!
పార్థునే పుత్త్రిగాఁగోరు పక్షమందు
గర్ణుపైఁ నాసవీడు నిక్కముగఁ దల్లి! 20.

అనిలో నర్జునుగెల్చి కౌరవజనుల్ హర్షించి యుప్పొంగ న
స్మద ముద్రేకమునంద ఫల్గుణునిచే "మాంరక్ష హే సూర్యనం
దన! కర్ణా!" యనిపింపగావలయునన్ దాక్షీణ్యమా కాంక్ష మ
న్మనమందున్నను శాపదగ్ధుడనుగానన్ నాకసాధ్యంబెయౌ! 21.

బ్రాహ్మణామోఘ శాపవాక్పటిమవలన
సమయమున శస్త్రమొకటియు జ్ఞప్తిరాదు
పార్థునేక్రియ నే జయింపంగ గలనొ
గురుతర క్రూరద్విజ శాపకోటిదాటి ?- 22.

ఆహవమందు నన్ విజయమౌనొ పరాజయమౌనొ నిర్ణయం
బాహాలవల్లఁగాదు రణముంబొనరింపక యె నిరాశచే
నోహటిలంగరాదు విజయుల్ సమరస్థలిఁదాక శక్తియున్
సాహసమొప్ప బోరి నరుజంపెద లేక నశింతు పార్థుచే. 23.

ఫల్గుణ బాణవహ్ని శలభక్రియ మ్రగ్గవగాక వీడఁగా
గల్గుదునే మదీయజనక ప్రతిమాను సుయోధనున్ ? విడన్
గల్గుదునే నిరంతర సుఖప్రద మోక్షపదమ్ము ? కల్గినన్
గల్గునుగాక సర్వభువన స్తవనీయ రమానమాప్తి యున్. 24.

ఖండిత శత్రుమండలు లఖండపరాక్రమ విక్రమక్రముల్
చండకఠోర కాండరవ సంచలితాహిత వీరధైర్యు లా
పాండవులన్న గిట్ట విలవంబును నామదిలేదుగాని యా
ఖండలపుత్త్రు మత్ప్రభుముఖంబున ద్రింపఁగ నిచ్చగించెదన్. 25.

ఒకనేఁడున్ మిముఁ జేరవచ్చినను లోకుల్ భీమభీభత్సు సా
యక దావాగ్నికి భీతిజెంది యిటు సేయంబూనెగా కర్ణుఁడం
చౌకరీతిన్ నను నిందసేయరె ? యపాటోర్వంగ లేనింతకే
టికి నిర్వ్యాజకళంక ధూమలత తల్లీ ! మత్ప్రతాపాగ్నికిన్. 26.

ఇదిగో ! కర్ణుఁడు సూతపుత్త్రుఁడుగా డిద్ధోరు తేజంబు భా
ను దయన్ గుంతికిఁ గల్గెనంచు బ్రకటింతో పెత్తితల్లీ ! జనం
బదిరా కుంతి యదెంతజేసెనని లోనన్ నిన్ను నిందింపదే ?
హృదయంబప్పుడు భగ్నమైచనదా నీ పెట్లోర్తు వానిందలన్. 27.

ఖండనముం బొనర్పక వివాదము తీరదు సిద్ధమందులో
పాండవులే జయింత్రు కురువంశము నాశనమౌను రాజ్యమా
ఖండలవైభవంబున సుఖంబుగనేలుఁ బరేతరాట్పుమా
రుండతి దీర్ఘకాలము స్థిరుఁడయి నిర్మలకీర్తిసాంద్రుఁడై 28.

సప్తాంభోనిధి మేఖలాఖిల మహీసామ్రాజ్య మత్యంత సౌ
ఖ్యాప్తి ధర్మసుతుండుగా కౌరులకశక్యంబౌనె పాలింప ? ని
క్షిప్తోద్ధోరు పవిత్రతేజఁడత దక్షిణప్రతాపంబునన్
సుప్తింబొందక నేలనేలు భువనక్షోభంబు చల్లారఁగన్. 29.



శిశువుల సమావేశము.

(స్వీకరణ విభాగము)

సాంవత్సరిక సమావేశము.

జస్టిస్ మిాహన్ ;— సోదర సోదరీమణులారా, మిమ్ములనందరను మరియొకసంవత్సరము కలుసుకొని తలిదండ్రులు లేని శిశువుల ఆశ్రమమునకు సదుపాయము లాలోచించు సావకాశము చిక్కినందులకు సంతసించుచున్నాను. గతమును ఆలోచించుటకు పూర్వము మనము ముందు నెరవేర్చవలసిన కర్తవ్యమునుగురించి మన అంతరాత్మలలో చర్చించుకొనినచో జాల గలదని మీకెల్లరకు తెలియగలదు. గతసంవత్సరపుసభ మూడు గంటలు జరిగినను మనము ఒక్క అడుగైనా ముందు వేయజాలకపోయితిమి. మరియొక విషయము మాత్రము సంతోషమును కలగజేయుచున్నది. ఆసభలో పావుగంటకు తక్కువగాను 5000 మాటలకు తక్కువగాను మాట్లాడిన సభ్యుడులేడు. కొన్ని కొన్ని సమయములలో అందరు నొకే. న్యాయమున బ్యాండుమేళము మాదిరి మాట్లాడుటకూడ సంభవించినది. ఈ సంవత్సరము సభకు యింతకంటె సద్గతి కలుగుగాక. కార్యక్రమమునకు బోవుదము.

రావు బహదూర్ కోటయ్య నాయుడు (కార్యదర్శి) :— గత సంవత్సర సభయొక్క నివేదిక మీ సముఖమున నుంచుచున్నాను.

అధ్య ;— ఆ నివేదికమును చదివినట్లుగానే యెంచవచ్చునా. వ్యతిరేకాభిప్రాయములు కలవా?

"అంతా, అంతా" అనుధ్వనులు.

అధ్య :— అంటే అంతా వ్యతిరేకులని యభిప్రాయము.

(సభ్యులు) "లేదు" అనుధ్వనులు

అధ్య ;— అయితే సరే. ముసలివారును, విధవల బరువులలో క్రుంగుచున్నవారును, సంఘములో ప్రధాన స్థానము సంపాదించినవారును అగుమీరు యీ ఆశ్రమమునకు పలకలు కొనుటకు గా వలసిన ద్రవ్యమేమో యనుకొంటిని. కాని సభ్యులు ప్రతిపాదించినంత అవసరముగా సందకందళిత హృదయులగుదురని తలచితిని. మొదటి వాక్యము "శిశువులకు కావలసిన పలకలు బలపములు." ఈ సంవత్సరము బడ్జెటులోని పాంకము క్రింద రు 0-4-5 లు. హా పైసలేమి? రూపాయికి యెన్ని పైసలు? అణాలెన్ని? షిల్లింగులెన్ని. ఈదేశమునకు వచ్చిన పిమ్మట ఒక పైస అయినను చెల్లుచుండునో చూచి యెరుగను.

ఒకరు ;— మ్యూజియములో నున్నది. చూడవచ్చును.

అధ్య ;— మ్యూజియములోనా! శివాజీ కాలమునకు ముందునాటి నాణెములనే మ్యూజియములో చూడలేదు. సరేలెండి మన కార్యక్రమమునకు బోవుదము.

కార్యదర్శి :— అధ్యక్షులవారు సూచించిన మొత్తము రు 0-4-5 లను మంజూరుచేయించమని కోరుచున్నాను గత సంవత్సరము కూడ నీ మొత్తము మంజూరు చేయబడినదని మనవి చేసుకొనుచున్నాను.

రావు సాహెబు శెట్టిగారు ;— అధ్యక్షులా, సోదరులారా, నామిత్రుడును విద్వాంసుడును సోదరుడు నగు కార్యదర్శి ప్రతిపాదించిన తీర్మానమును నేను హృదయపూర్వకముగ బలపరచుచున్నాను. నామిత్రుడు పేరు ప్రసిద్ధులుగల కుటుంబమునకు చెందినవారని మీకు తెలిసియే

యున్నది. ఆయనతండ్రి ఒక పెద్దమనిషి అని మీరెరిగియే యున్నారు. కనుక యీతీర్మానమును సంతసపూర్వకముగ బలపరచుచున్నాను.

దివాన్ బహదూర్ సూర్యరావు:— ఆర్యులారా, నామిత్రులందరికంటెకూడ నెక్కువ గౌరవాదరములతో నే నీతీర్మానమును బలపరచుచున్నాను. కాని - ఆశ్రమ వాసుల క్షేమమును గోరి, కమిటీ మెంబర్లగు నామిత్రులయొక్కయు కుర్చీనాక్రమించిన అధ్యక్షులయొక్కయు క్షేమమును గోరి, మనగవర్నరు దంపతుల క్షేమమునుగోరి యోచించినచో నాయంతరాత్మకు వ్యతిరేకముగ కూడ నీతీర్మానమును విరోధించవలసి వచ్చినందులకు చింతించుచున్నాను. కొన్ని వాక్యములను మీరొసుట వినయ విధేయతలతో సమర్పించుకొనుచున్నాను. మీరు సావధానముగ యోచించినచో సర్వము మీకే తెలియగలదు. ఈతీర్మానము మనలను యూపాయలు ఖర్చుపెట్టుమని కోరుటలేదు. 0-4-5 మాత్రమే కోరుచున్నది. ఇట్లు విరోధించుటలో, అధ్యక్షా, నేను అధికారులకు వ్యతిరేకముగ మాట్లాడుచున్నానని కాదు. నా 40 సంవత్సరముల సర్వీసులో అట్టిపని యెన్నడు చేయలేదు, యిక ముందెన్నడు చేయను.

దివాన్ బహదూర్ వరాహపతి:— నాకీసావకాశ మిచ్చినందులకు అధ్యక్షులకును మీకును నా వందనములు నేను కొన్ని లెక్కలను వివరించుచున్నాను. మనలను 0.4-5 మంజూరు చేయుమనిరి గతసంవత్సరములలో. ఖర్చు ఈక్రిందివిధముగనున్నది.

సం॥	ఖర్చు.		
1921	0	2	3
1922	0	2	7
1923	0	3	4
1924	0	2	6
1925	0	2	11
1926	0	4	0
1927	0	4	2
1928	0	4	5

ఎంతయో వ్యయప్రయాసలనోర్చి యీవివరములను సంపాదించగలిగితిని.

వీటివలన మనకు బోధపడునదేమి?

(1) 1924 లో పలకలకు బలపములకు వేరు వేరుగా బడ్జెటు తయారు చేయబడినది. అధ్యక్షా, యిటువంటి మార్పులేల చేయవలసివచ్చినదని నేనడుగుచున్నాను. 1924 లో కోరిన 0-2-6 లు 1923 లో కోరిన 0-3-4 కంటె తక్కువని నేనంగీకరించెదను. అపుడు ఖర్చు తగ్గినదని పొరబడి అనుకొంటిమి. ఇప్పుడు అనువత్సరమును ఆసంవత్సరము ఖర్చు పెరుగుచున్నది. నాలుగవ సంవత్సర మధ్యేనః ఖర్చు రెండురెట్లయినది. అధ్యక్షా, యీరేటుప్రకారము చూస్తే, 20 సంవత్సరములయే సరికి మన మెక్కడనుందుము?

ఒకరు;— స్మశానములో.

అధ్యక్షు;— ఎవరు? యీప్రకారముగా ఉపన్యాసములు ఆటంకపరచుచున్నది? ఇంత తీవ్ర చర్చ జరుగుచుండగా నిట్లాటంకపరచుట గర్హ్యము.

"వినుడు, వినుడు" అను ధ్వనులు.

అధ్య:— ఇదే పిల్లలు రూలు మీటింగు అనుకున్నారా యేమిటి? దివాన్ బహదూరు గారూ, మీపని మీరు చేయుడి.

ది. బ;— అధ్యక్షా, మీయొక్క అపూర్వాదరణతో, మీయొక్క దయాపూర్వకమైన అను

జ్ఞతో, నేనుతిరిగి ప్రారంభించుచున్నాను మాటా డవలెనని, నిస్సహాయులగు అనాథుల నిమిత్తము మనయిచట సమావేశమై పవిత్రమైన ధర్మమును నెరవేర్చుచున్నాము. మనముచేయు కార్యములకు యీశ్వరునియెదుట ఉత్తరవాదులము కావలసి యున్నది. ఈపెరుగుతూన్న ఖర్చనెడి సముద్రపు అలను అరికట్టకపోయినట్లయితే, పెరుగుతూన్న ఖర్చనెడి మంటలపై నీరు జల్లి ఆర్పకపోయిన ట్లయితే, యీ మహా పెనుభూతమును నాశనము చేయకపోయినట్లయితే, యీ ఆశ్రమవాసులనేగాక, మిమ్ములను నన్ను యెల్లరను కూడ తుదకు మ్రింగివేయు స్థితి సంభవించును. ఇంత వఱకును, అధ్యక్షా, ఆశ్రమ సభ్యుల సంఖ్య పెరుగలేదు. ఖర్చు యెందుకు పెరుగవలసి వచ్చినది? సరియయిన సమాధాన మియ్యనియెడల, అధ్యక్షుని అనుజ్ఞతో, ఎక్కడనో ఎట్లనో దుబారావ్యయము జరుగుచున్నదని యూహింప తప్పదు. దానిని టపమిపుడు కనిపెట్టవలసియున్నది. ఇందు నిమిత్తము ప్రయత్నింపవలసినదని అధ్యక్షులను గవర్నరు దంపతులను కోరుచున్నాను.

రా. సా. శెట్టిగారు;— అధ్యక్షా, కార్యదర్శిగారి తీర్మానమును నేను బలపరచియున్నాను దివాన్ బహదూరుగారి మంచి సలహాను విని యున్నాను. ఇపుడేమి చెప్పుటకును తోచుట లేదు. లా కోర్టులో మాదిరి అంకెలను వివరించినారు. అత్యద్భుతము. ఏమిచేయుటకును తోచుటలేదు.

అధ్య;— ఏమి చేయుటకు తోచకపోతే, కూర్చోండి.

శెట్టిగారు;— అధ్యక్షా, తమ ఉత్తరవును శిరసా వహించుచున్నాను.

ది. బ. వెంకటపతినాయుడు:— నామిత్రులు సూర్యారావుగారు భగీరథ ప్రయత్నములు చేసి గొప్ప లోపములను కనిపెట్టియున్నారు. అందుకు మనము కృతజ్ఞులము. కాని దివాన్ బహదూర్ గారి వాదన కుక్కతోక పుచ్చుకొని గోదావరి యీదినట్లుగ — నీచ సామ్యము నుపయోగించినందులకు క్షమింతురు గాక — నున్నది. ఇట్లనుటలో మాయిద్దరికి వైమనస్యములున్నవని భావింపవలదు. యాచకో యాచకశ్శత్రుః అని ఒక దివాన్ బహదూరుగారిపై అసూయ అని ప్రజలనుకొందురు. నామిత్రునిపై నాకేమి అసూయ లేదని నొక్కి వక్కాణించుచున్నాను. తనను గురించి తానంతగా చెప్పుకొన్నందులకు నామిత్రునిచాల అభినందించుచున్నాను. అల్ప విషయాన్ని కొండంత లుచేసి నామిత్రుడు పొరపడినాడు. నేను చెప్పినది నిజము కావచ్చును, తప్పు కావచ్చును. కాని, అధ్యక్షా, అది నావినయవినమిత అభిప్రాయము.

రా. సా. చంద్రశేఖరం;— ఇరువురు దివాన్ బహదూరులు నడిపిన వాంకేములను విన్నాము. మనల నిటువంటి పెనుభూతము మ్రింగ నున్నపుడు, మనల తప్పించవలసిన బాధ్యత అధ్యక్షులది. ఇపుడు సంధిగ్ధ స్థితిలో నున్నాము. ఇటువంటి అవసాన దశనుండి నిగ్రహాలును, ఆజాను బాహులను, అజానవ్య——————ను అగు అధ్యక్షులు మనలను తప్పింతురు గాక.

ది. బ. సూర్యరావు;—ఘనమైన అయ్యా, తమయనుజ్ఞకు బద్ధుడను. నా స్థితిని స్ఫుటపరచుటకు కొంత జవాబు చెప్పవలసియున్నది. నా యాశయ్య కొరకుగాని, నన్ను నేను ప్రచురించుకొనుటకుగాని యీ తీర్మానమునకు వ్యతిరేక

ముగా మాట్లాడి యుండలేదు. ఆశ్రమమునకు నా యోపిక కొలది సేవచేయనెంచి, యిటు వంటి దుర్న్యాయము సరికట్ట దలచితిని. ఇది ముమ్మాటికి దుర్న్యాయము. ఇటువంటి పెద్ద మొత్తమును వ్యయపరచుట అసమంజసము, అక్రమము, అన్యాయము. ఇందు కెవరు బాధ్యులు? ఇప్పటికి నావిషయము అధ్యక్షులకు వదలివేయుచు విరమించుచున్నాను.

అందఱు;—అవును-అవును.

అధ్యక్షులు;—మంచిదే. ఈ యేర్పాటుతో నేటి మీటింగు సమాప్తి చేయవచ్చును. ఇప్పటికే చాల ఆలస్యమైనది. Good night.

చిలుకా!

కందుకూరి రామభద్రరావుగారు.

పసిడికెనవచ్చు నీరెండ మిసిమిలోన
నాకుపచ్చని మైచాయ యందమొలుకఁ
బలుకఁదొడగిన మాతాళిన వంపుఁదగిలి
చిలుక! నిన్ను బంజరమునఁ జేర్పదఁలనె?—
చేర్చినంతనె నీలోని చేవతిరిగె;
పొంగిపొరలిన యానందపోషితములు,
కిలకిలధ్వను లెచటికో తొలఁగిపోయె;
బంధముక్తవుగా మ్మనువదయుగము
మక్కు కమ్మలఁ గొట్టుట మఱిగినావు;
కల్లమాటల రెంటిని యల్లినేర్పఁ
బలుకుచుంటివి యానందపరవశమున
పంజరంబునఁ జిరకాల బంధనంబు
మార్చివైచెనె నీదృష్టి? మాంద్యమబ్బె!
విశ్వమంత పంజరమని పెట్టఁబడెదు!—
తోడిచిలుకలు స్వేచ్ఛను బాడుచుండ,
జామికొమ్మల నయ్యాట సలుపుచుండ,
పలుకబారిన ఫలములఁ గులుకుచుండ,
సిచ్చవిచ్చిన తేఱ్పున నెగురుచుండ,
నేల బంధనమునుండి యెగిరిపోవు?
స్వేచ్ఛ కాగలమార్గము స్వీకరింపుము;
బయటపడి దైవమిచ్చిన ప్రకృతిజనిత
నిరతయాహ్లాదమునుగొమ్ము; పయిలునిన్ను
"స్వామిద్రోహివి" నానింద సల్పనిమ్ము;
బంధిఖానకు సైతురె పండితైన?—
"ఇతరచిలుకల యుత్సాహమేది నాకు?
గగనమున నంతదూరమే నెగురఁగలనె?
భయము లేకుండ నట్టులఁ బలుకు టెటుల?
పండితే పక్వఫలములఁ బడయనేర్తు
నే?" యనెడి సందియముల వేల?—మాను
నీవు నొక్కప్పుడట్టుల నెగడినావు
వంశమున మేటివిఖ్యాతిఁ బడసినావు
మఱచియుంటివి దాస్యాన మణగియుంట
మేలుకొను మిప్పుడైనను మేలుగనెను.

కరి నారాయణాచార్యులు గారు.

సుధన్వుఁడు.

ఏకాంకనాటకము.

పాత్రలు.

సుధన్వుఁడు (కథానాయకుఁడు)
హంసధ్వజుఁడు (రాజు, సుధన్వునితండ్రి)
మంత్రి
శంఖుఁడు } పురోహితులు
లిఖితుఁడు }
ద్రుతగామి (చారుడు)
దమనుడు } భటులు.
ప్రలాపుడు }

స్త్రీలు

ప్రభావతి (సుధన్వుని భార్య)
కుముద (సుధన్వుని సోదరి)
సుధన్వుని తల్లి

(ప్రవేశము - ద్రుతగామి)

ద్రుత:-(తనలో) ఆహా! యెంత కోలాహలముగానున్నది? అనిర్వచనీయముగానున్నదే. ఓ యెంతయాడంబరము, యెంత పరివారము, యెందఱు మహావీరులు, యెంత చతురంగ బలము, లెక్కకు మిక్కిలిగా నున్నదే, కానిమ్ము, ఈ సంగతి యంతయు, నేను వేగముగా పోయి మా మహారాజావారితో సవిస్తరముగా విన్నవించి వారి దయాపాత్రుఁడనై అందరి సేవకుల కంటె నధికుండనై యుండి, వారి వల్ల బహుమానము కూడ గ్రహించెదను, కావున నిక కాలసింపక వేగముగా పోయెదను.

(నిష్క్రమించును)

—♦ 1 వ రంగము ♦—

(ప్రవేశము: హంసధ్వజుఁడు, మంత్రియు)

హంస — (ఆశ్చర్యమున) అమాత్యవర! ఏమి యీ కలకలా రావము? మన కనతి దూరమునసే వినబడుచున్న యది?

చం॥ ఘనతర దిఙ్మదద్విరద
కర్ణవిపాటన కార్యదక్షమై
ఘనలయ కాలరుద్రకర
కల్పితభేరి నినాద వైఖరిన్
విన సహియింపలేనిదగు
సస్వనమెంతయు మాటిమాటికిన్
వనజ భవాండ భాండమున
వ్యాప్తిని జెందుచునుండె వింతగన్॥

(ప్రవేశము ద్రుతగామి)

ద్రుత;— దేవా! వందనములు. ధర్మజుఁ డశ్వమేధము గావింప నెంచి, సవనాశ్వమును దేశ పరిభ్రమణార్థము విడిచిపెట్టెను, తత్సవనతురంగమును గాపాడుటకు దాని వెనుక నర్జునాది మహావీరు లనుసరించి వచ్చుచుండగా నాయశ్వ మిప్పుడు మన పట్టణమునకు జేరవచ్చినది.

హంస;— సరే ద్రుతగామీ! సవనాశ్వము మన పట్టణమునకుఁ జేరవచ్చినదా! అయిన దాని వెనుక నెవ రెవరు వచ్చుచున్నారో? యెంత పరివారముతో వచ్చుచున్నారో? యెంత చతురంగ బలముకలదో? నీవు విశదముగా చూచితివా?

ద్రుత;— చూడ కేమి మహాప్రభో! మొట్టమొదట నేను సవనవాజిని దిలకించితిని. దాని ఫాలమున నెదియో సువర్ణమయాక్షరస మంచితమైన పట్టికయొకటి కలదు, ఆపట్టికనుచూచి చదువగాను నందు

ఉ॥ దుర్జయ రాజమండల వి
ధ్వంసనమూర్తి యుధిష్ఠిర క్రతూ
త్సర్జితమైన యీహయవ
తంసము ద్రిమ్మరసంగ రక్షగా
నర్జునుఁ డేగుదెంచె నిట
లాక్షుని గెల్చినజోదు విక్రమో
పార్జితలీలఁ బట్టుడు ర
యంబున శూరులు ధాత్రిఁగల్గినన్॥

అని వ్రాసియున్నది. తరువాత భీముడు, వృష కేతుడు మొదలైన వారిని జూచితిని. ఇంక నెవరెవరో మహావీరులు విశేష చతురంగబల సమేతులై యసంఖ్యేయులుగా నున్నారు కాని వారినందరిని నాకు తెలియదు. (స్మృతి నభినయించి) ఓహో మరచితిని. ఆశ్రితావనుం డగు శ్రీకృష్ణమూర్తిగూడ విజయము చేసెను.

హంస:— (స్వగతము) ఆహా! భక్తత్రాణ పరాయణుండగు శ్రీకృష్ణమూర్తిగూడ విజయము చేసెనట సెబాస్. యేమి నా భాగ్యము ? (ప్రకాశముగా. ఆతురముగా) ద్రుతగామీ! శ్రీకృష్ణమూర్తికూడ వేంచేసెనా? నీవాయనను సందర్శించితివా?

ద్రుత:— చిత్తము. వారిని సందర్శించి ధన్యుడనైతిని. మహాప్రభో! ఈ సంగతులన్నియు దేవరకు నివేదించుటకెంతయు గుతూహలాయత్తచిత్తుడనై వచ్చి నివేదించితిని. ఇక నాకనుజ్ఞ నీయ వేడెద.

హంస:— సరే నీవిక పొమ్ము.

ద్రుత:— చిత్తము. (నిష్క్రమించును)

హంస:— మంత్రివరా! వింటివా ? యీ వార్త ? యిప్పుడు మన మహానగరమున కలకలారావంబదియే.

మంత్రి:— యీ కోలాహలధ్వనిం గూడ వినుచుంటిమి. దీనిం బట్టి చూడగా ధనంజయుండు శ్రీకృష్ణ సహాయుండై మహాటోపముగానే యరుదెంచుచున్నాడని తోచుచున్నయది.

హంస:— అవును. ఆటులనే తోచుచున్నది కావున మనముకూడ వారి యాటోపమును మించునట్లుగా మన యశేష చతురంగ బలములతోను, యుద్ధసన్నద్ధులమై వెళ్ళి, తత్సవన ఘోటకమును బంధించవలెను. కాని సవనాశ్వమును బంధింపక యుపేక్షించుట మాత్రము క్షత్రియ ధర్మము కానేరదు, మరియు, నా యర్జునుండేమో దుర్జయ రాజ మండల విధ్వంసకమూర్తియట, కావున నాతని పరాక్రమమును గూడ నొక్కసారి తిలకింపవలయు.

మంత్రి:— చిత్తము. కాని, యాశ్రితజనరక్షకుండును, నర్జునపక్షపాతియు నగు శ్రీకృష్ణుండు వారికి సహాయము కలడే.

హం:— ఉండనిమ్ము. భక్తజన కిల్బిష మోచనుండును, పద్మలోచనుండును, కృపావరిష్ఠుండును నైన శ్రీకృష్ణుని దివ్యపాదారవిందముల సందర్శించి, ధన్యుండనై కృతార్థుండనయ్యెద. నిదియే నా ముఖ్యాభిప్రాయము.

మంత్రి:— చిత్తము, ఆటులయిన మన చతురంగ బలమంతయును, యుద్ధమునకాయత్తపరచెదను

హం:— సరియే. యీ సంగతి యందరకు విదితమగునట్లు వెంటనే రణభేరిని మ్రోయింపజేయుము. మరియు, మత్పురోహితులగు శంఖలిఖితులతో నిట్లు విన్నవింపుము.

తే॥ గీ॥ రణమునకు రాక యింటన ♦ వెనుకంజిక్కి
మనలిరేని మదీయ వ ♦ మూరులైన
సంశయింపక వారిని ♦ సత్వరమున
వేడితైలవుపాత్రలో ♦ వేయుమనుము॥

మంత్రి:— చిత్తము. దేవర యాజ్ఞానుసారము గావించెద.

(ఇరువురు నిష్క్రమింతురు)

2 వ రంగము - సుధన్వుని మాతృగృహము.

(ప్రవేశము సుధన్వుడు)

సుధ:— (స్వగతము)

శ్రీశ! దానవజనావన! చిత్ప్రకాశ!
ఖగతురంగ! మునీంద్ర హృత్కంజభృంగ!
శ్రితజన స్తవపాత్ర! రాజీవనేత్ర!
వరద! మాం పాహిమాం రక్ష వారిజాక్ష!

మా తండ్రిగారు ధర్మజాని సవనాశ్వమును బంధించి, యర్జునాదులతో సంగరము సేయుదురట. దానికై మేమందరమును, సమస్త చతురంగ బలములతోను, వెళ్ళవలెనట. కావున నేను కూడ త్వరితముగా మా తల్లిగారివద్ద ననుజ్ఞగైకొని, యుద్ధసన్నద్ధుడనై వెళ్ళెదనుగాక. అదుగో మాతల్లిగారిటే వచ్చుచున్నారు.

(ప్రవేశము - సుధన్వుని తల్లి)

సుధ:— అమ్మా వందనములు.

తల్లి:— నాయనా! దీర్ఘాయుష్మాన్భవ!

సుధ:— అమ్మా! నాయనగారు ధర్మజాని సవనాశ్వమును బంధించి దానితో వచ్చిన యర్జునాదులతో యుద్ధము సేతురట. కావున నేనుకూడ సమరమునకుం జనెదను.

తల్లి:— నాయనా! శిరీష కుసుమకోమలమగు నీశరీరము మిక్కిలి సౌకుమార్యయుక్తమై మృదులమైనది కదా? నీవట్టి ఘోరసంగర రంగంబున పరి వీరుల తీవ్ర బాణాఘాతములకు నోర్వగలవా? నాయనా!

సుధ:— అమ్మా! సర్వదా సాహితమును, శ్రేయస్సును, గోరెడు మీ యాశీర్వాదబలమును, భక్తరక్షణ పరాయణుండగు భగవంతుని యనుగ్రహమును కలిగి యుండ నాకింక ప్రమాదమేమమ్మా?

తల్లి:— నాయనా! కానిమ్ము. యుద్ధము తటస్థించి నప్పుడు సిద్ధపడుట క్షత్రియ ధర్మము కనుక నేను మారుమాటాడఁజాలకున్నాను. నీకు భగవంతుడు సర్వదా విజయము చేకూర్చుగాక.

సుధ:— అమ్మా! అక్కయ్యగారెక్కడనున్నారు? ఆమెవద్దకూడ ననుజ్ఞగైకొని పోయెద.

తల్లి:— (ప్రక్కకు తిరిగి) అదిగో అక్కయ్య మాటలోనే వచ్చుచున్నది కువలా! యిటురమ్మా.

(ప్రవేశము - కువల)

కువ:— ఏమమ్మా! తొందరగా పిలుచుచున్నావు.

సుధ:— అక్కయ్యా! నమస్కారము.

కువ:— అనుజా! దీర్ఘాయుష్మాన్భవ!

సుధ:— అక్కయ్యా! నాయనగారు ధనంజయాదులతో సమరమొనరించుటకు సమస్త చతురంగ బల సమన్వితులై వెళ్ళిరి. తత్సంగ్రామమునకు నేను కూడ సిద్ధుఁడనయి వెళ్ళవలెను, కనుక ననుజ్ఞ నీయవేడెద.

కువ:— మంచిది యనుజా! వెళ్ళుము నీకు సర్వదా శుభమగుగాక.

తల్లి:— నాయనా! వెళ్ళుము నీకు సర్వదా విజయమగుగాక.

(అందరు నిష్క్రమింతురు)

—౩ వ రంగము. ప్రభావతి మందిరము.—

(ప్రవేశము - సుధన్వుఁడు, ప్రభావతియు)

ప్రభా:— నాథా! యేమంత తొందరపడుచున్నారు?

సుధ:— ప్రేయసీ! తొందరకాదా మరి? నీవు వినలేదు కాబోలు రణభేరీ నినాదము.

ప్రభా:— నాథా! యెందుకొరకా నినాదము?

సుధ:— సఖీ! యెందులకనెదవా? వినుము మా నాయనగారు ధర్మజుని పవనతురంగము బట్టి తత్తురంగము వెనుక వచ్చిన ధనంజయాదులతో పని సేయుటకు విశేష చతురంగ బల సమేతులై వెళ్ళిరి.

ప్రభా:— వెళ్ళిన?

సుధ:— కావున నేనుకూడ త్వరితముగా సంగ్రామసన్నద్ధుఁడనయి వెళ్ళవలెను.

ప్రభా:— (భయముతో) నాథా! యుద్ధమునకు వెళ్ళెదరా?

చం॥ సలలితకోమల ప్రసవ
సన్నిభమై యలరారు మీదు మే
నలఘు కఠోరదారుణ మ
హాహవ రంగమునందు వైరిరా
జుల నిశితోగ్రబాణములు
సోకిన నోర్వఁగఁజాలునా? కటా
సలలితమైన నామనము
సందియమొందెడిఁ బ్రాణనాయకా॥

సుధ:— ప్రేయసీ! యెందులకంత భీతిఁజెందెదవు? క్షత్రియకుమారులింటివద్దనున్నప్పుడెంత సౌకుమార్యముగానున్నను, రణరంగమున కేగినపుడు మాత్రము మిగుల కాఠిన్యము వహింపక తప్పదు.

ప్రభా:— అయిన నాథా! రణమునకు నిశ్చయముగ వెళ్ళవలెనా?

సుధ:— సఖీ! క్షత్రియకుమారులకు యుద్ధము సంభవించినప్పుడు వెనుకంజవేసి వెళ్ళకుండుటకన్న వేరవమానము కలదా? అదియునుంగాక చండశాసనులగు తండ్రిగారు రణమునకు రానివారలను పట్టి తప్తతైల కటాహంబునఁ బడవేయుమని శంఖలిఖితుల కాజ్ఞాపించిరట. కావున నేవిధముగాఁ జూచినను, రణమున కేగుటయే యవశ్యకర్తవ్యముగానున్నది.

ప్రభా:— (సంకోచముతో) సరియే మీకిచ్చవచ్చిన రీతిఁ జేయుదురు, కాని ప్రాణేశ్వరా! నావిన్నపము మాత్రముపేక్ష సేయక మన్నించెదరా? లేక నన్ననంగునిబారి కప్పగించెదరా?

సుధ:— హృదయేశ్వరీ! ప్రస్తుతము తొందరగా యుద్ధమునకు వెళ్ళవలసియున్నది. కావున

తే॥గీ॥ సమర రంగంబునకు నేగి ♦ జలజనయన!
వైరిరాజుల నెల్లను ♦ వధయొనర్చి
విజయలక్ష్మిఁ గైకొని ♦ వేగవచ్చి
పిదప నీ కోర్కెఁ దీర్తు నె ♦ మ్మదిని నమ్ము॥

ప్రభా:— హృదయేశ్వరా! యేమట్లు నడువు చున్నారు?

చం॥ తలపగ నేటిదాక ఋతు
ధర్మముఁ దాటరుగాన మీకు నే
దెలియగ విన్నవించితి మ
దీయ మనోరథ కల్పవల్లికన్
ఫలితము చేసిపొందు కద
నంబున..................

సుధ:—............కిట్టి వృథాప్రసంగముల్
కలవె? మహాగ్రహాననుఁడు
కాడె నృపాలకుఁ డాగ్రహించినన్॥

రమణీ! రణభేరి నినాదము వినీ వినకమున్నే పట్టణమందలి సైన్యనాయకులందఱు కరితురగస్యందన వీరభటులతోడం గూడి కదనంబునకు జనిరి. అట్టిచో నేను వెనుకఁ జిక్కిపోయితినేని చండశాసనుఁడైన తండ్రిగారూర కుందురా? కావున వారి యాజ్ఞానుసారముగా రణంబేని యాలసింపక త్వరితముగా కదనంబునకు పోయి వచ్చెద.

ప్రభా:- హృదయేశ్వరా?

శా॥ ఏలా మాటికి సంగర క్షితికి నే
నేగన్వలెందూర్ణ మం
చీలీలన్నను బాధ పెట్టెదరు మీ
రింతే దయాస్వీడి? స
ల్లీలం జిత్తజ సంగరంబున వెసం
దేలించి వెన్వెంటనే
యాలస్యం బొనరింప కేగుడని క
ద్యల్లీలఁ బ్రాణప్రియా॥

సుధ:- ప్రేయసీ! ప్రస్తుతము నే నాలసించిన యెడల తండ్రిగారాగ్రహించి వెంటనే పురోహితులగు శంఖలిఖితులకు నొప్పగింతురు, వా రెంతమాత్రమును సంశయింపక నిర్దయాత్మకులై నన్ను తప్తతైలకటాహంబున బడవేయక మానరు

ప్రభా:— నాథా! సమస్త ధర్మంబుల నెరింగిన మీరట్లు నడిచిన నే నేమి చెప్పగలను? ఋతుకాల గమనము మాత్రము మీ కవశ్య కర్తవ్యము కాదా?

సుధ:- ప్రేయసీ! ఋతుధర్మము పాలించుటకూడ నవశ్య కర్తవ్యమే కాని

తే॥గీ॥ రమణి! తావక ఋతువాన ♦ రములు పెక్కు
గలవు కాని విరోధి నె ♦ క్కటి జయించి
నిలువ మఱిలేదు దివసంబు ♦ నేడు తక్కు
నమర మొనరించి వచ్చి నీ ♦ చనవు దీర్తు॥

ప్రభా:- హృదయేశ్వరా! యేమట్లు నడువుచున్నారు? నేటితోఁ బడియారు దివసంబులు నిండెకదా! ఇక ముందు ఋతు దివసంబులు మరి లేవు, గాన మీరిట్టి యెడ తడయుట భావ్యము కాదు.

సుధ:- (స్వగతము) అక్కటా! యెట్టి విషమావస్థ సంభవించినది నాకు ముందు నతఁ బోయిన గోయియు, వెనుక కు బోయిన నూయియు నై యున్నది, ఇప్పు డీ రెండు కార్యములును, అవశ్యాచరణీయములుగానే యున్నవి. యేమి చేయుటకు పాలుపోకుండ నున్నది

ప్రభా:- నాథా! యేమి సందేహించుచున్నారు?

సుధ:- సందేహ మేమియు లేదు. కాని, తండ్రిగారాగ్రహింతురేమో యని యాలోచించుచున్నాను. మరియొక మాట, ఋతు ధర్మము పాలించుట యుక్తమైనను, దివాసంగమ ముచితము కానేరదు కదా?

ప్రభా:- (మందహాసముతో) ప్రాణేశ్వరా! యేల వచోచాతుర్యముల నేర్చిరి? యిది పగలా? అటులనిన నెవ్వరైనను నమ్ముదురా?

మ॥ అకటా యేమనుదాన మిమ్ములను న-
థా వేగుజామే కదా
వికటంబౌ యిటువంటి ప్రశ్నములచే
వేధించుటల్ న్యాయమా?
యకలంకంబగు నెయ్యమూని సుగుణ
య్యుం జేర్చి నన్నింక పు
ష్పకలం బాహావలీలలందుఁ దనియిం
పం జేయుడీ హృద్వరా!॥

(అని కౌఁగలించుకొనును, తెరపడును.)

—◆ 4 వ రంగము చంపకాపుర వీధి ◆—

(ప్రవేశము – దమనుఁడు, ప్రలాపుఁడు)

ప్రలా;- దమనా ! యేమి యీ సుధన్వుని కింత వేగము లేకపోవుట ? యింత కండకావరమా ? రవ్వంతైన జ్ఞానముకలదా ? సకల ప్రజాపాలకుఁడగు రాజాజ్ఞను యొకింతేని లెక్కగొనక తృణీకరించుటయా ? కదన రంగంబునకు వచ్చుట కింత జాలము సేయుటయా ? యేమి సాహసము ?

దమ:- ప్రలాపా ! మన మిట్టి తొందరపడి ప్రభువు వెనుక ప్రభువంతివానిని, రాజకుమారుని తూలనాడుట భావ్యము కాదు. ఆయన యే కారణము చేత జాల మొనర్చిరో ? యేమో ?

ప్రలా;- ఏ కారణము చేతనయినను కానిమ్ము. తానెంత రాజాజ్ఞను మీఱి జాలము చేయుట దోషము ? కాదా కావున మన మించుకంతయు సంశయింపక సుధన్వుని బట్టి శంఖ లిఖితుల కప్పగించి రాజాజ్ఞను నిర్వర్తింపవలెను.

దమ:- (యెదుటఁజూచి) మన కీ వృథా వాదములేల? అదిగో సుధన్వుడే వచ్చుచున్నాడు

(ప్రవేశము సుధన్వుడు)

సుధ:- (స్వగతము) శ్రీశ ! నారాయణ ! జనార్దన ! విశ్వేశా ! (అను పద్యము చదివి) అహో యిప్పటికే చాల విలంబమాయెను! దా యిటుపైనైన వేగముగా రణమునకుఁ బోవలెను. (యెదుట జూచి) ఎందులకో భటులిచట వచ్చుచున్నారు.

దమ, ప్రలా;- బాబూ సుధన్వప్రభూ ! నమస్కారములు

సుధ:- ఏమి భటులారా! కదనమునుండి యెందుల కిటు వచ్చుచున్నారు?

ప్రలా;- ఎందులకా ? యుద్ధమునకు రాక జాలమొనర్చినందులకు మీకొఱకే.

దమ:- రణమునకు వచ్చుట కింత యాలసించి రెందులకు ప్రభూ ! నాయనగారు మీరాలసించినందులకు మిగుల గినిసి మిమ్ములను శంఖ లిఖితులకు నొప్పగింపుమని మమ్ము నియోగించిరి. మాకేమి చేయుటకును తోచకున్నది.

సుధ;— భటులారా ! మీరు విచారింపఁ బనిలేదు రాజాజ్ఞ యెటులైన నటులనే కానిండు. రండు శంఖ లిఖితుల సన్నిధికిం బోవుదము

దమ, ప్రలా;- చిత్తము. (అందరు నిష్క్రమింతురు)

5 వ రంగము — శిక్షాస్థానము.

(ప్రవేశము - శంఖుఁడు, లిఖితుఁడు)

శంఖు:— అనుజా ! మనకు మహారాజుగారు నియోగించిన ప్రకారము కార్యనిర్వహణమునకై సంసిద్ధులమై యున్నారము. కాని యొక యపరాధియు నింతవరకు రాలేదు. మనమేమి చేయగలము,

లిఖి;— (పరికించి చూచి) అదిగో రాజకుమారుఁడును, ఇరువురుభటులును వచ్చుచున్నారు ఎందులకో కాని.

(ప్రవేశము - సుధన్వుడు, దమనుడు, ప్రలాపుడు)

శంఖు:— రాజకుమారా ! యెందులకిట్లు భటసమేతులై వచ్చిరి ?

సుధ;— ఆర్యా ! తండ్రిగారి యాదేశప్రకారము నిర్వహించుటకై వచ్చితిని.

శం;— (భయముతో) రాజకుమారా ! మేమేమి యపరాధమును గావించలేదే. రాజాజ్ఞానిర్వహణమునకు సిద్ధులముగానే యున్నారము. కాని ఇంతవరకు నొక యపరాధియు రాలేదు, మేమేమి చేయఁగలము ? ఇట్టి యెడ మమ్ము శిక్షించుటకు తండ్రిగారేల మిమ్ము నియోగించిరో తెలియదు.

సుధ;— ఆర్యా ! దండ్యుఁడను నేను కాని మీరు కారు. మీరు రవంతేని భయపడ నవసరము లేదు

లిఖి;— ఏమీ; రాజకుమారుఁ డపరాధి యగునా ?

సుధ;— చిత్తము నేనే యపరాధిని. రాజద్రోహ మొనర్చితిని. కావున తండ్రిగారి యాదేశప్రకారము నన్ను శిక్షించుటకు ప్రార్థించుచున్నాడను.

లిఖి;— భటులారా ! యీ రాజకుమారుఁ డేమి యపరాధ మొనర్చెను ?

ప్రలా:— ఆర్యవరా !

సీ॥ శ్రీకృష్ణపాదనా ◆ జీవ పర్యుపాసనే,
    యొక భార్యఁగాంచుచు ◆ నలరినాడు
అరిరాజరక్త పా ◆ నాసక్తిననుమాని,
    కాంతాధరాసక్తిఁ ◆ గ్రోలినాడు

కదనంబునకుఁ బోక ♦ కందర్ప కదనంబు,
  గావించుటకుఁ గాంతఁ ♦ గలసినాఁడు
రాజాజ్ఞ దాటని మీరాజ ♦ రతిరాజు నాజ్ఞకుఁ
  దలఁదాల్చి పత్నినిఁ ♦ దనిపినాఁడు ॥

తే॥ గీ॥ కాన మీరీ సుధన్వుని ♦ గరుణమాని
  తడయకను పట్టి యతితర ♦ తప్తతైల
  పాత్రిలో వేయుఁడనుచును ♦ పార్థివేంద్రు
  డానతిచ్చెను గాంచుఁడీ ♦ యమలమతులు॥

శంఖు:— (విచారమున) ఆహా! రాజకుమారున కెట్టి యిక్కట్టు పటమూరెను. ఈయన శిక్షనేమి చేయుటకును తోచకున్నది.

లిఖి:— అగ్రజా! నిజమే. నాకును విచారముగానే యున్నది కాని, రాజాజ్ఞ యనుల్లంఘనీయమని యాలో చించుచుంటిని.

శం:— అవును. సత్యవాక్పరిపాలనాదక్షుండును, చండ శాసనుఁడును నగు భూకాంతుఁడు తన యాదేశమును నిర్వహింపనియెడల మనల నూరకుండునా?

లిఖి:— ఊరకుండునని తోచదు. (ప్రక్కకు తిరిగి) ఏమి రాజకుమారా! తండ్రిగారు కఠినముగా నాజ్ఞాపించిరి. కాని నీకు శిక్ష విధించుటకు మాకు నోరాడకున్నది. ఇట్టియెడ కర్తవ్యాంశం బెద్దియో నీవే నిర్ణయింపుము

సుధ:— గురువర్యులారా! మీరెంతమాత్రము విచారపడకుడు. నేను తండ్రిగారి యాదేశానుసారముగాఁ దప్తతైలకటాహ ప్రవేశమునకు సంసిద్ధుఁడనైయున్నాను (అని దుస్తులను విప్పివేయును)

శం:— (విచారించుచు) అయ్యో! నిర్దయాత్ములమై యెట్టి కఠినకార్యముఁ గావింపవలసివచ్చినది? (అని తులసీమాలలను సుధన్వుని కంఠమున వేయును)

సుధ:— (తైలకటాహమును సమీపించి) శ్రీశ! దాసజనావన! చిత్ప్రకాశ! (అను పద్యమును జదువుచు తైలకటాహములోఁ బ్రవేశించును)

లిఖి:— (ఆశ్చర్యమున) ఏమి యాశ్చర్యము? ఈ తప్తతైలకటాహము చెంత నిలువబడినమాత్రమున మనమే యిట్లు తపించిపోవుచుండ నీ రాజకుమారుఁ డిందుఁ బ్రవేశింప నీతని శరీర లావణ్యముగాని, ముఖకాంతిగాని యొకింతయుఁ దగ్గకున్నది.

శం:— నిజము.

కం॥ కీలి శిఖాముఖ దారుణ
  తైలకటాహంబు కరఁగ ♦ దప్పమియున భూ
  పాలసుతుఁ వదన మొప్పెన్
  గాళిందీహ్రదములోని ♦ కమలముభంగిన్॥

లిఖి:— అగ్రజా! నీవింకను జూడ నిందేదియో మోసము న్నట్లు స్పష్టపడుచున్నది. ఈతఁ డింద్రజాలకుని వలె కనుపట్టుచున్నాఁడు కనుక నీతైలమును బరిశీలించిగాని యథార్థము తేటపడనేరదు.

శంఖు: అనుజా! సచ్చరిత్రుఁడగు నీరాజపుత్రు నిట్లవమానించుట భావ్యము కాదు. అయిన నీకనుమానమున్న యొకఁ జూచెదము (అని నారికేళమును నూనెలోఁ బడవేయ నది వ్రక్కలై చెంతనున్నవారిమీదికి దుమ్లును.)

శంఖు లిఖి:— (పశ్చాత్తాపమున) ఆహా! ఈయన బ్రహ్లాదునివలె గన్పట్టుచున్నాఁడు. తప్తతైలకటాహమున గూడ నీతని కిసుమంతయుఁ బ్రమాదము కలుగకేయుండలేక పోయెను. మహాభక్తుని నిర్దయాత్ములమై, నిందించి శిక్షించినందువలనఁ గలుగు పాపమును బోగొట్టుకొనుటకు మనముగూడ నీతనితోఁ బాటు తీవ్రతప్తతైలకటాహమునఁ బ్రవేశించుటయే ముఖ్య కర్తవ్యము. (అని యిరువురుసందుఁ బ్రవేశింపగా ముప్పిరిపై గి పుష్పవర్షము కురియును) (తెరలో నాకాశవాణి యిట్లు పలుకును) ఓ సుధన్వా! నీవు ప్రహ్లాదునంతవాఁడవు నీస్వరూపం బెరుంగక యవమానంబు చేసిన వీరలకు నీపాదారవిందములు సోకినట్టి యాతైలములో మునుంగుటయే గంగాస్నానముఁ జేసినదిఁ బ్రాయశ్చిత్తమైనది ఇకబయలు వెడలుఁడు (తెరపడును)

6 వ రంగము — యుద్ధభూమి.

(ప్రవేశము హంసధ్వజుఁడును, శంఖలిఖితులును)

హంస:— (ఆశ్చర్యమున) ఏమి? తప్తతైలకటాహముఁబడినను, నాకింతయు ముప్పు వాటిల్లకుండెనా? యెంత యద్భుతము? ఇది యంతయును భక్తరక్షణపరాయణుండగు భగవంతుని విలాసమే కాని వేఱొండు కాదు.

శంఖు:— చిత్రము మహాప్రభో ఇదియంతయు భగవద్విలాసమే కాకున్న తమ పుత్రుని సంపర్కమువలన తప్తతైలకటాహమునఁబడిన మేమిరువురము గూడ నిష్ప్రమాదముగ నెట్లు తీర్ణులము కాఁగలుగుదుము?

(ప్రవేశము సుధన్వుడు)

సుధ;— శ్రీశ ! దానవజానక ! చిత్ప్రకాశ ! (అను పద్యమును చదువుచు) తండ్రి నమస్కారము.

హంస:— కుమారా ! చిరాయురస్తు (అని కౌగిలించుకొని)

ఉ॥ ధూపిత తైలపాత్రమునఁ
ద్రోయఁగఁబంచిన నిన్ను నార్త ర
క్షాపరుఁడైన శౌరి దయఁ
గాచె ధరిత్రి మదీయ శాసనం
బేపున నిర్వహించితి వ
హింపుము వేడుకతోడ నింక నే
నావతి పట్టమీవు మద
నప్రతిమాన సురూప ! పుత్రకా !

సుగ;— (సమ్ముఁడై) మహాప్రసాదము, రాజాజ్ఞను శిరసావహించుచున్నాడను (నమస్కరించును)

శంఖ లిఖి;— కుమారా ; సర్వదా విజయమగుగాక

హంస:— కుమారా ! నీకింకేమి కావలయును?

సుధ;— భవదీయ కృపాతిశయంబున నన్నియు సమకూరినవి అయిన నిట్లగుగాక.

తే॥గీ॥ అతులసంగ్రామరంగము ♦ నందు జయము
ధన్య ధర్మమునందు స ♦ ద్భావనయము
శౌరి పదాంబుజ యుగళ సే ♦ వాతిశయము
కుసుజ :ములందు వినయముఁ ♦ గుదురుగాక !



తన్మయత.

మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రిగారు.

దారుణాశా ప్రకంపితా ధరమునుండి
వేడినిట్టూర్పు గాడ్పులు వెడలుచుండ
చటుల దుఃఖ వినిద్రాతిశయమువలన
కనుగొనలనుండి బాష్పముల్ గార్చుకొనుచు
సాంద్రజీమూత తిమిర సంఛాదితోగ్ర
యామినీ గర్భకుహరాంతరాళమందు
అన్యులెఱుంగరాని యేకాంతసీమ
నొంటిగ గూర్చుండి కోర్కెలుబ్బూతలూవ
ఎండిబీటలువడ్డ నాహృదయము
బరు తెఱుంగనిగతి భద్రపఱచికొనిన
ప్రణయపావన దివ్య పురాణవీణ
వెలికిదీసి నవీన మనోజ్ఞ ఘణితి
యామినీ కామినీ గమనానురవము
తోడ సరిచూచికొనుచు తంత్రుల లగించి
ప్రణయ, దుఃఖా ప్తగీతికల్ బాడుకొనుచు
అవిరళానందమున తన్మయతవహింతు
" ప్రేమగానమునుండి "



బావేరు జాతకము.

కానూరు వీరభద్రేశ్వరరావుగారు బి.యే., యల్. టి.

పూర్వకాలమందు బ్రహ్మదత్తుఁడు కాశీ రాజ్యమేలుచుండఁగా, బోధిసత్త్వుఁడు మయూర గర్భమునందుఁ బుట్టెను. అతఁడు సర్వసౌభాగ్యలక్షణ సమన్వితుఁడై కన్నులపండువుగ గన్పట్టుచు, అరణ్యమునందు స్వేచ్ఛమై విహారము సల్పెడివాఁడు.

అప్పుడు కొందఱువర్తకు లోడనెక్కి బావేరు *1 రాజ్యమునకు వెళ్లిరి. వారు తమవెంట నొక వాయసశ్రేష్ఠమును, దిక్కులు తెలియుటకును, *2 భూమిని కనుఁగొనుటకును, గొంపోయిరి. ఆకాలమునందు, బావేరు రాజ్యమునఁ బక్షు లపురూపముగ నుంటచే, బావేరుపౌరులా విచిత్రఖగమును జూడ నెంచి, అగ్రభాగమున నాసీనమై యున్న కాకినిజూచి "ఆశ్చర్యమాశ్చర్యము! దానిఱెక్క లెంతయందముగనున్నవి! ఆహా, దానిచంచువు గళసీమ నంటుచున్నదే. కండ్లుజూతమన్న గుండ్రని మణులవలె మెఱయుచున్నవి.' అని ప్రశంసించి, వణిజులతో నిట్లనిరి.

"అయ్యలారా! మాకీపక్షి అత్యవసరము గాన నొసంగుఁడు, మీదేశములోఁ గావలసినన్ని దొఱకుఁగదా!"

"సరే, మీరెంతవెల యిచ్చెదరు?"

"ఒక్క కహాపణము *3 చాలునా?"

"ఒక్క కహాపణమా! ఎక్కడి కెక్కడి వెల! ఈ పక్షి సంగతి మీకేమి తెలియును?"

వర్తకులిట్లు మెల్లగ ధరను పెంచిరి.

"పోనీలెండి, నూరు కహాపణము లిత్తుము. ఒప్పుకొందురా, లేదా?"

"సరే. మీస్నేహము మాకు కావలెగాని ధనముమాట కేమిలెండి. ఈ కాకి మాకెంతో ఉపయోగముగనుండె."

ఇట్లనుచు వందనాణెములఁగొని వర్తకులా కాకి నిచ్చివేసిరి.

---

*1 "బావేరు" అను పదము "బాబిలను" అను పదమును బోలియుండుటచేత, బావేరనగా పారశీకదేశపు రాజధానియగు బాబిలోను పట్టణమని చరిత్రకారుల అభిప్రాయము. "పశ్చిమదేశ వర్తకులీ బాబిలను నగరమునకుఁ దొలుత మయూరములనుగూడ గొంపోయి యుండిరని ఈకథ తెలుపుచున్నది. ఇంతియగాక యిందు వర్ణింపఁబడిన వర్తకపరిస్థితులు క్రీస్తుశకమునకుఁ బూర్వ మేడాఱు శతాబ్దములకుఁ బూర్వ మనేక సంవత్సరములనుండి వర్ధిల్లుచుండినట్లు తెలియుచున్నది. పశ్చిమదేశపు వర్తకులు భరుకచ్ఛ, శూర్పారక రేవులనుండి విశాలములు, సున్నతములునగు నోడలలో సముద్రముమీఁద బహుదూరము నిర్భయముగ సాహసముతో వాణిజ్యార్థమై ప్రయాణము సల్పుచుండిరి" ప్రాచీనాంధ్ర నౌకాజీవన చారిత్రము 24, 25 పుటలు.

*2 "దీఘనికాయ" మను బౌద్ధధర్మగ్రంథమునందు (౧—౨౨౨) సముద్రముమీఁద దూరప్రయాణములను గూర్చి వ్రాయుచు నావికులు సముద్రముమీఁద బహుదూర మరిగి మార్గము గానలేక యుండినపుడు తమతోఁ గొంపోయిన పెంపుడుపక్షులను వదలుదురనియు, అవి నానాముఖముల నెగిరిపోయి సమీపమున భూప్రదేశము గానఁబడెనేని తిరిగి రాకయుండుననియు, నొకవేళ నవి తిరిగివచ్చినచో భూమి గనఁబడలేదని నావికులు భావించుకొనుట కలదనియు" ఉదాహరించిరి — పూర్వోక్త ప్రమాణము.

*3 ఆకాలపు బంగారు నాణెము.

బావేరు పౌరులా కాకిని సువర్ణపంజరములో నుంచి మత్స్యమాంస ఫలాదుల నొసంగి పెంచు చుండిరి. వివిధములైన సేవలతో, దశవిధ దుశ్శీలముల కెక్కుడైన కాకికి యశోలాభము లొనగూడెను. చెట్టులేని చోట ఆముదపు మ్రాను మహావృక్షము గదా!

ఇంకొకమారు వర్తకులు మయూరరాజ మును బావేరు రాజ్యమునకు గొనివచ్చిరి. ఆనెమలి చిటికెలు వేయగనే యాడుచు; చప్పట్లు చరచగనే ఆడును. ఆ పక్షి మహారాజునుగా మనోహర మయూరమును జూడ వచ్చినప్పుడది, అగ్రభాగమున నాసీనమై రెక్కలను విదల్చి, మృదుమధురగానము జేసి, నేత్రపర్వముగ నృత్యము సలిపెను. వారదిజూచి సంతోషాయత్తచిత్తులై, "అయ్యలారా! మాకొక మనవి. బహుతర రామణీయకమును, సుశిక్షితమును అయిన ఈ మయూరరాజమును మాకొసగుడు" అని యడిగిరి.


"వెనుక, మేమొక కాకమను పుంగవుని దెచ్చితిమి, దానిని మీరు గ్రహించితిరి. ఇప్పుడు మేమీ మయూరరాజమును గొనిరా, అది కావలెనని మీరు కోరుచుంటిరి. అబ్బా! మీ రాజ్యమున కింక పెంపుడు పక్షిని తీసికొని రాకూడదన్నమాట"

"అదేమిటండీ! మీ దేశములో పక్షులు లెక్కలేనన్ని దొరకును. ఇచ్చటనో, పక్షిగణము శూన్యముగదా! కాన దీనిని మాకిప్పించిన నిక మిమ్ముల శ్రమపెట్టము."

బావేరుపౌరు లెంతయు విలువైన మయూరమును గొందమను తలంపుతో, స్వర్ణపణముల ధరనొసంగిరి. తుదకు బావేరు మహారాజు వేయి కార్షాపణము లమూల్యము నొసంగి నెమలిని గొనిరి. వారంతవానిని సవరత్నఖచితమైన పంజరములో నుంచి, మత్స్యమాంస ఫలాదులతో తేనె, మధులాజ శర్కరములతో పెంచిరి. మయూర మప్పటినుండి రాజాగార సేవితమై, స్తుతిపాత్రమై యుండుటచే, కాకము లాభసత్కారములకు దూరమై, కుమిలిపోయెను.

కావుననే, ఇప్పుడు దాని మొగము మెవ్వరును జూచుట లేదు! తుదకు ఆహారముగూడ కరువయ్యె. అది పరాజయస్వర మెత్తి కావు కావుమని యరచుచు పేడ కుప్పపైకి వ్రాలెను.

బహుచిత్ర వర్ణశోభిత శిఖలను, మృదు మధుర సుభాషితములను గల మయూర రాజము కానరానంతవరకు బావేరు జనులా కాకమునకు మాంసఫలాదులనిచ్చి పూజించిరి. మధుర ఆలాపములం జొక్కు మయూర మెప్పుడు బావేరు ప్రవేశించెనో, అప్పుడే కాకము యొక్క లాభసత్కారములు నశించెను. సర్వజ్ఞుడగు పురుషుడు, ప్రభాకర విభాసితుడు, అయిన బుద్ధ దేవుడవతరించునంత వరకే ప్రజలు అసంఖ్యాకులయిన శ్రమణ బ్రాహ్మణులను గొలిచిరి. భగవానుడైన బుద్ధుని సహజామృత ధారలు గ్రోలిన వెనుక, అధర్మ పరాయణుల కటూక్తులు కర్ణకఠోరములయ్యె.



వివిధ విషయములు

విచిత్రపు ఆచారము.

ఉత్తర హిందుస్థానములో ఒకానొకప్పుడు భార్యా భర్తలిద్దరును ప్రయాణము చేయుచుండిరి. ఒక స్టేషన్‌లో భార్య దిగి మంచినీరు త్రాగుటకు కుళాయివద్దకు వెళ్లెను. ఇంతలో రైలు కదిలెను. భర్త రైలులో వెళ్లిపోయె [illegible] టిక్కెట్టు భర్తయొద్దనే యున్నది. ఆమె చదువు కొనలేదు. [illegible] తన భర్త [illegible] కే యుద్యోగమో చెప్ప లేకపోయెను. [illegible] చెప్పుట భార్యలకు శాస్త్ర నిషిద్ధము [illegible]. ఆమె [illegible] భర్తపేరు చెప్పలేక పోయెను [illegible] తెగిపోవుటచే భర్త వద్దనుండి [illegible] రాలేదు. స్టేషనులోని యుద్యోగులు అనేక సంది పురుషుల పేర్లు చెప్పసాగిరి. వాటిలో నే యొకదానికి తాను ఊ అనినచో ఆవిధముగా భర్త పేరు కనుగొని తెలియపరచవచ్చునని యుద్యోగులు తలంచిరి కాని యెన్ని పేర్లు చెప్పినను ఆమె కాదనుచువచ్చెను. ఇట్లు రెండుగంటలు గడచినపిమ్మట నొక పేరురాగా ఆమె ఊ అనెను. పాశ్చాత్యులయందు మన వారుకూడ భర్తల పేర్లు చెప్పరాదను ఆచారమున్నచో యిటువంటి చిక్కులు రావు, ఏమో !

ఉమర్ ఖయ్యామ్.

• ఈయన గొప్ప [illegible] కవి. ఈయన పద్యములు అనేక భాషల లోనికి తర్జుమా చేయబడినవి. ఈయన పద్యములు 42 భాషలలో 150 కూర్పులుగా ప్రచురించబడినవి.

రైలు ప్రమాదములు.

భారతదేశములో రైలు ప్రమాదమువలన సాలుకు 1500 మంది చనిపోవుచున్నారు.

బర్మా వలస.

గత సంవత్సరములో బర్మాకు వలస పోయినవారి సంఖ్య 3,86,992. బర్మానుండి వలస వచ్చినవారిసంఖ్య 3,11,895.

ప్రయాణము.

ఒక అమెరికా దేశస్థుడు గత షష్టి సంవత్సరములలో 3,37,000 మైళ్ళు ప్రయాణము చేసెను. అనగా ఇంగ్లండుకు మనదేశమునుండి ముప్పది పర్యాయములు వెళ్ళి వచ్చినంత దూరము. ఈ ప్రయాణములో ప్రపంచము నంతను మూడుపర్యాయములు చుట్టివచ్చెను.

అనర్కాలి—ప్రేమత్యాగము.

పర్షియాదేశములో "మిర్జాయిజాక్" అను ప్రఖ్యాతిగల వర్తకుడొకడుండెను. అతనికి నదీరా అను పిమార్తె కలదు. ఒకానొకప్పుడు జోత్యిష్కుడొకడు నదీరాను బ్రతికియుండగనే పాతిపెట్టెదరనియు అంతకాలమున సంసారమునకొక గొప్ప విపత్తు రాగలదనియు నుడివెను. ఈ వర్తకుడు హిందూదేశమునకు వచ్చి వ్యాపారము చేసి ధనము గడించవలెనను యుద్దేశ్యముతో కుటుంబముతో బయలుదేరెను.

మార్గమధ్యమందు బందిపోటుదొంగలు వీరనెదిర్చి వీరి ధనమును, నదీరాను దొంగిలించుకొనిపోయిరి. ఆప్రాంతమందున్న మొంగలు సైనికులు నదీరాను దొంగలబారినుండి కాపాడి అక్బరుయొక్క దర్బారునకు తీసికొని వచ్చిరి. ఆనాటినుండి ఆమె దర్బారునందు నాట్యకత్తెగా నుండుచు వచ్చినది. అక్బరు ఆమెకు అనర్కాలి అను నామకరణము చేసెను. ఇట్లుండగా అక్బరుకుమారుడగు సలీము ఆమెను ప్రేమించెను. వీరి ప్రణయము రహస్యముగా నధికమైనది. నాట్యకత్తెయై యానిసగ నుండిన అనర్కాలిని సలీమువంటి మొంగల్ యువరాజు బహిరంగముగా ప్రేమించరాదదు అందువలన వీరి ప్రణయమతిరహస్యముగ పెరిగినది. కాని, సలీమును ప్రేమించి అతని ప్రేమను గొనజాలకపోయిన "షిరాజీ" అను కన్య అక్బరు చక్రవర్తికి యీ సమాచారమును తెలియపర్చెను. అనర్కాలి అంతట చెరయందుంచబడెను ఇనుప కవాటములు ప్రేమను బంధించవు. సలీము తన సింహాసనమునుకూడ త్యజించి అనర్కాలిని చెఱనుండి యొక రాత్రి తప్పించి నదిలో పడవమీద ప్రయాణము చేయసాగెను. షిరాజీ యీ వృత్తాంతమును కనిపెట్టి చక్రవర్తికి తెలియజేయగా చక్రవర్తి సైనికులను వెంబడింపించెను. సైనికులు అనర్కాలిని మరలపట్టుకొని చెరయందుంచిరి.

న్యాయాధికారి షిరాజీచే ప్రేరేపింపబడినవాడై అనర్కాలిని బ్రతికియుండగనే పాతిపెట్టవలసినదని తీర్పు చెప్పెను. చక్రవర్తికిగాని, సలీమునకుగాని యీ అక్రమ తీర్పునుగురించి అమలుజరిగిన పిమ్మటగాని తెలియలేదు.

ఈ సమాచారమును మొదట సలీమునకు సంతసముతో తెలియజేసినది షిరాజియే.

అందుచే సలీముయొక్క ఆగ్రహమునకు పాత్రురాలై తనకు రానున్న ముప్పును ముందుగనే కనిపెట్టి షిరాజి ఆత్మహత్య చేసికొనెను. సలీము వీరుడైనచో తన ప్రియురాలిని రక్షింప నుద్దేశ్యముతో పయనమై వచ్చెను. కాని యింతలో అనార్కాలి నిలచి సజీవమైయుండగా చుట్టును రాతికట్టడమును పూర్తిగా చేసిరి. సలీము విచారగ్రస్తుడై మంచము నెక్కి ఆనాటినుండి వరకు కోలుకొనలేక పోయెను. ఈ రాతికట్టడ మిప్పటికిని లాహోరులో నున్నది.

మోటారు డ్రైవర్లు.

ప్యారిస్‌లో నున్న 10000 మోటారు డ్రైవర్లలో 2000 మంది మాత్రమే ఫ్రెంచివారు. తక్కిన వారందరు ఫ్రెంచి భాష సరిగా మాట్లాడుటకురాని యితర దేశస్థులు.

వంగదేశ విద్యార్థులు.

వంగదేశ విద్యార్థులను గురించి ప్రభుత్వమువారు ప్రకటించిన వాంశములనుబట్టి విద్యార్థులలో నూటికి 25 వంతున అతిసన్నగ నుందురు. నూటికి 45 మంది వంగినడచుదురు. నూటికి 34 మందికి చూపు సరిగలేదు. వీరిలో సగముమందికి చూపు సరిగ లేదని తెలియనే తెలియదు. తెలిసినవారిలో సగముమందికి కళ్లజోడు లుండవు. నూటికి 20 వంతున తప్పుడు నులోచనముల నుపయోగించుచున్నారు. విద్యార్థులలో నూటికి 34మందికి కళ్లవ్యాధి గలదు. బాగుగ విచారించినచో మన విద్యార్థులలో కూడ నింతే యుండునేమో.

అందము.

శరీరానికి అందము కలిగేటట్లు చేయవలెనంటే స్త్రీ పురుషులీ క్రింది విషయములను ముఖ్యముగా గమనింపవలెను.

1. అన్నం తినగానే కూర్చోరాదు. పడుకోరాదు. అరగంటవరకు నిలచివుండవలెను లేదా నడువవలెను.

2. గోళ్లను కొరికివేయరాదు.

3. ప్రయాణము చేయుచున్నప్పుడు రైళ్లలో గాని మోటారులో గాని చదువరాదు. వెలుగు కొలదిగా నున్న స్థలంలో చదువరాదు. చదివినచో కళ్లకు జబ్బు కలిగి కళ్ళ అందము తగ్గిపోవును.

4. స్నానానంతరము చేతులు ఒళ్ళు బాగా ఆరబెట్టు కొనవలెను.

5. మెడవంచి యుంచరాదు.

6. ఎప్పుడును చిరునవ్వుతో నున్నట్లుండవలెను.

సౌరియా రాణి.

అఫ్ఘన్ దేశపురాణియగు సౌరియాబాయిగారొక పత్రికా విలేఖరితో యిట్లు ముచ్చటించెను.

"మహమ్మదు ప్రవక్త జన్మించుటకు పూర్వము ప్రపంచము నందలి మతము లన్నిటియొక్క సిద్ధాంతములను పరిశీలించిన యెడల, స్త్రీలకు మనో వాక్కులందు స్వాతంత్ర్యము లేదని తెలియగలదు మహమ్మదుప్రవక్త గారొసంగినంత స్వాతంత్ర్యముకూడ లేదు, విజ్ఞానమును స్వాతంత్ర్య లక్షణములకాదర్శ భూతముగ నెంచబడుచున్న పాశ్చాత్య స్త్రీలు సైతము అనుభవించని హక్కులను యిస్లాం మత ప్రారంభ దినములలో అరేబియా స్త్రీలు అనుభవించిరి. ఇస్లాం మత సిద్ధాంతముల ప్రకారము వీరు మనోవాక్కాయ కర్మలందు స్వాతంత్ర్యము ననుభవించుటయేగాక, నిరోధక హక్కులను కూడ కలిగియుండిరి ఈ స్వాతంత్ర్యము నాగరికతాస్థానమగు ఐరోపా ఖండములో ననేక దేశములలో లేనేలేదు...............నిత్యము అనుష్ఠానములో నున్న ఆచార సాంప్రదాయములు కాల ప్రవాహమున మత సిద్ధాంత రూపములను దాల్చినవి. ఒక్క యిస్లాం మతమునందే కాదు మనముగాంచునట్టి, ప్రపంచము నందలి అన్ని మతములందింతే,.........ఖురాన్‌లో పర్దా విషయమై నిబంధన లేమియు లేవు. ఈవిషయమై అందేమి వ్రాయబడియున్నను, అది అంతయు స్త్రీపురుషులకు సమానముగ వర్తించునుగాని ఒక్క స్త్రీలకే వర్తించదు. జీవిత విషయము లన్నిటియందును పురుషులతోబాటు స్త్రీలును సమానభారమును వహించుచుండిరి యుద్ధరంగములలో స్త్రీలు పాల్గొనెడివారు. గాయములు తగిలినవారికి చికిత్స చేయుచుండెడువారు. నిజముగా పర్దాపద్ధతి అమలులో నున్న యెడల నివి జరిగియుండెడివికావు."

విషయసూచిక.





మచిలీపట్టణము

సంపుటము ౩ } అక్టోబరు, 1928 { సంచిక ౭

వివిధ విషయములు.

"యుగంధరుడు"

పూర్వులైన కృష్ణరాయ శ్రీనాథాదులును నిన్న మొన్నటి చిన్నయసూరి శంకరాచార్య కొలతబద్దతో కొలుస్తున్నాడు వెంకటరాయ శాస్త్రి.

* * *

రాజ్యాలు దేశాలైతే కత్తులు కఠార్లుగాని కవిత్వం రాజ్యమైతే నోరే ఆయుధం- అని దాంతో యేలుతున్నాడు శ్రీనాథకవిరాజు.

* * *

ధారాశుద్ధి వుంటే మహా కవిత్వ మంటాడు చెళ్ళపిళ్ళ వర్షీయాంసుడు.

* * *

రాజు కొలువుంది, రాధాకృష్ణ వుంది, యే బూతులు వ్రాస్తేనేం అంటాడు పానుగంటివారి కృతకసాక్షి.

* * *

రాజుగారిచ్చిన శాలువ గ్రామ్యాలగొడుగులో తడిసిపోతుందని పరిషత్తు గొడుగులో దూరడమే కవితాసిద్ధి అని త్రిపురానదొర.

* * *

తయారుచేసేది శవాన్నిఅయినా పదు కట్లూ వ్యాకరణ శుద్ధంగా కట్టమంటాడు జయంతి రామయ్య.

♦ ♦ ♦

తనకే తెలిసీ తెలియని భారతీయ స్వరూపం కవిత్వమంటాడు ఉమాకాన్త విద్యాశేఖరులు.

♦ ♦ ♦

ప్రబంధయుగంవారు గతానుగతికులైపోయినారని తిడుతూనే ఆంగ్లేయుల నవలంభించి గతానుగతికులు కావడం కవితా స్వాతంత్ర్యం కాదా అంటాడు కట్టమంచి రెడ్డి.

♦ ♦ ♦

శృతుల్లో వున్న పేర్లవంటి పేర్లూ, సిడచ రాయివంటి వచనశైలీ కవితాశక్తి అంటాడు వేలూరి విద్వాంసుడు.

♦ ♦ ♦

కుక్కలమీద రాసినా పద్యం నిర్దుష్టంగావుంటే చాలంటాడు వేటూరి ప్రభాకరుడు.

♦ ♦ ♦

వంగదేశం చల్లగావుంటే ఆంధ్రదేశమంతా యేకచ్ఛత్రాధిపత్యంగా యేలుతామంటాడు వేంకట పార్వతీశ్వరకవులు.

అంగట్లో వంగవేసి అడుసులో కాలు వేస్తాడు అనంతపంతులు.

♦ ♦ ♦

వ్యావహారికభాష అంటేనే నిజబడుతుంది గాని మిగిలినవన్నీ అంటే పుట్టెడు చెముడు గిడుగు పంతులుగారికి.

♦ ♦ ♦

కాలు కుదిరింతకువాలె గద్యయోగం కవిత్వమంటున్నాడు రాయప్రోలు కవి.

♦ ♦ ♦

ఇప్పటి నా సిగరెట్టువాసన, మునపటి నా కవిత్వానికి యేదీ అని అబ్బూరి రామకృష్ణుడు.

♦ ♦ ♦

బసవరాజువారింట పుట్టాను. భావకవిత్వం అంటే తెలియదా "చిలకలు కొరికిన పళ్ళులే" అని గాలిదుమారం అప్పారావు.

♦ ♦ ♦

పద్యంలో మెరుపూ, సంగీతానువాదమూ కవిత్వమంటే, అని రామిరెడ్డి.

♦ ♦ ♦

అవ్యక్తంలో అవ్యక్తంగా అవ్యక్తరూప ప్రతిపాదన కవిత్వమని శాసిస్తాడు కవికొండలు.

♦ ♦ ♦

వింతైన ప్రయోగాలు, నిఘంటులో లేని మాటలూ, పోసి కవిత్వముటూ, యిలా యింకొన్ని రాయమనూ అంటారు విశ్వనాథవారు.

♦ ♦ ♦

సభాపతి రాయివేసి తన కవిత్వం మొగ్గ తూచుకొంటాడు ఇష్టమైనవాడిచే కవిత్వమంటాడు తెల్లి నర్సుల

♦ ♦ ♦

ఏడుపే కవిత్వం అన్న పరమసిద్ధాంతం పిఠాపురంలో తప్ప తక్కినదేశమంతా చాటుతున్నాడు కృష్ణశాస్త్రి.

వెలుగుచీకట్లో బొట్టు నారాయణా అంటాడు నరసింహశాస్త్రి నోరి.

♦ ♦ ♦

నేను వ్రాస్తే యింకోడికర్థంగానా అనే ధీమ భారతుల మార్కండేయులకు.

♦ ♦ ♦

వ్రాయిసినా కవిత్వమ్నాస్తి అని నాయని వారి అబ్బాయి.

♦ ♦ ♦

కథలు, పొడుంపట్లు, కాక కవిత్వమేముందీ అని దీక్షితులుగారు.

♦ ♦ ♦

మా యింటికి చల్లగావుంటే మాన్యాలు తేలుతానంటాడు పంటూరి నాయుడుబావ.

♦ ♦ ♦

కవితావిషయంలో తనదీ, యితరులదీ అనే భేదములేని అద్వైతసిద్ధి గాంచినవాడు వేమల శతావధాని.

♦ ♦ ♦

అపభ్రంశపు పద్యాలైనా సరే ఆదరగొట్టి Sincerity క్రిందికి తేలుస్తానని గుడిపాటి వెంకటచలం.

♦ ♦ ♦

కాంతం కాటుక కాయకూడా కవితా సామగ్రిలో లెక్క మునిమాణిక్యానికి.

కడుపుకి అమృదం యెందుకు. శిరాబుడ్లు పొట్టుకోయ్. ఇప్పటినుంచే కవిత్వం చెబుతామని పసిబాలకవులు.

తెలుగు మ్లేచ్ఛభాష, సంస్కృతమే కవిత్వమంటే అని యీకాలపు 18 శతాబ్దపువారు.

మా బాలవ్యాకరణమరో యని గ్రాంథిక వాదులు,

మా అలంకారాలరో అని ముదునళ్ళు.

మా యింగ్లీషు చంకీ డెర్విస్సులురోయ్ అని అభినవ చటోపాధ్యాయులు, అభినవటాగూరులు అభినవ బెర్నార్డుషాలు

మా ద్రావిడసంప్రదాయతులురో అని రెడ్లు.

◆ ◆ ◆

నే నివ్వేవీ కానురో అని మొత్తుకుంటూన్నా ఆంధ్రి కవితాకన్య.

(కృష్ణాపత్రిక)

ఒక గ్రంథము

ఇంగ్లాండు దేశములో "టాంకాబిక్" అను నవల ప్రచురింపబడినది. ప్రచురించిన మొదటి పది దినములలో మొదటి కూర్పు పది వేల ప్రతులు అమ్మబడినవి. తర్వాత ఈ నవలను ముద్రించుటకు ఎనిమిది ముద్రాలయములు అహర్నిశము పనిచేసినవి. ఒక సంవత్సరములో మూడు లక్షల ప్రతులు అమ్మబడినవి. ఈ నవలలోని కథ ప్రస్తుతం సినిమాలలో చూపబడుచున్నది. ఈ ఫిల్ముకు తయారుచేయుటకు పంధొమ్మిది మాసములు పట్టినది. రెండువేల నాల్గువందలమంది నటులు యిందు పాల్గొనిరి. మూడువేల అయిదువందల ముప్పదియొక్క రంగములు ప్రదర్శింపబడినవి. కథకు సంబంధించిన ప్రయాణము యిరువది యారువేల మైళ్ళు పట్టినది. ఇప్పుడీ ఫిల్ము మన దేశమునకూడా ప్రదర్శింపబడుచున్నది.

చేపలు.

జాన్జిబార్‌లో కొన్ని విధములైన చేపలను పట్టుకొనిరి. వాటితోకలపై "భగవంతు డొక్కనినే పూజించవలెను." అను అక్షరపదములు కానవచ్చుచునట.

కోటీశ్వరులు.

బ్రిటనులో 5683 మంది కోటీశ్వరులున్నారు. వీరికి నా...సంవత్సరా...యము 74 కోట్ల రూపాయలు

కోహినూరు.

కోహినూరు వజ్రమునుగురించి యెరుగని వారలేయుండరు. ఆ వజ్రము నేడు మేరీ రాణి కిరీటములోనున్నది. ఆ వజ్రము నా మొదలు ఇంగ్లాండుకు తెచ్చిన ఆంగ్లేయుని హిందూదేశమునకు ...గతి ...ముగల్వారు ఫకీరు చేసి వేసెను. తరువాత ఆ వజ్రము వలనై అనేక పోరాటములు జరిగినవి. స్త్రీలవద్ద నున్నచో భయములేదని నూ, స్త్రీలను చంపుటకెవ్వరైన వెరతురని ఈ వజ్రము మొదట నా వజ్రమును విక్టోరియా రాణికి ప్రశస్తముగా బహుమానముగా ఇచ్చిరి. ఆ వజ్రము ఆంగ్లదేశపు రాజులు కిరీటము లోనుంచుచు వచ్చుచున్నట్లు తెలియుచున్నది.

స్త్రీ స్వాతంత్ర్యము.

జకోస్లావియా అనే దేశము స్త్రీల స్వాతంత్ర్యము కలిగియున్న వాటిలో అగ్రస్థానము వహించుచున్నది. ఉద్యోగములు స్త్రీలు నిరాటంకముగ ...వచ్చును. ఇష్టపడినప్పుడు గాని, ఇతరమైన కారణములచేతగాని తెలపునిమ్మని వెళ్ళిపోవుట తమను బడిలో పెట్టుకొని వెళ్ళవచ్చును. జీతములలో స్త్రీ పురుషులకు వ్యత్యాసము లేదు. వివాహితులకు మాత్రము ప్రత్యేక అల్లవెన్సు కలదు. స్వేచ్ఛగ నిరాటకముగ డైవోర్సు పొందవచ్చును. యీ నాలుగు కారణములమీద భర్తగాని భార్యనుగాని వదిలివేయవచ్చునని నిర్ణయించబడినది, మరియు అప్రమత్తముగ, మానసికదుర్బలత, క్రూరత్వము, అవమానిం

చుట, మనోవ్యాధి మున్నగునవి వీటిలో కొన్ని కారణములై యున్నవి.

వివాహములు.

ఇంగ్లాండులో బాలికలు సాధారణముగ 23, 24 సంవత్సరముల వయస్సులోను యువకులు 25, 26 సంవత్సరముల వయస్సునందును వివాహము చేసుకొనుచున్నారు. గత సంవత్సరపు రిజిస్ట్రారుగారి లెక్కలనుబట్టి 23, 24 సంవత్సరముల వయస్సుగల బాలికలు 30555 వివాహములు చేసుకొనిరి. 21 వ సంవత్సరములో బాలికలు వివాహము చేసుకొనుట కలదు. అతిబాల్య వివాహములు స్వల్పముగ గలవు. 16 సం॥ బాలికను 16 సం॥ బాలుడు వివాహముకూడ జరిగినది. 15 వ యేట వివాహము చేసుకొనిన 34 బాలికలలో 7 గురు 13 యేండ్ల బాలురను ఒకామె 48 యేండ్ల బాలుని వివాహము చేసుకొనెను. స్కాట్లాండులో 1927 న జరిగిన వివాహములలో నూటికి 12 క్రమముగ జరుగలేదట. అనగా దేశాచార ప్రకారము వివాహము నిశ్చయమైన పిమ్మట పత్రికలలో గాని టాంటాం మూలమునగాని ప్రచురింపబడలేదట. గత సంవత్సరము పెండ్లి చేసికొన్న పెండ్లికూతుళ్ళలో అందరికంటె చిన్నదానియొక్క వయస్సు 14. ఇటువంటివాళ్ళు మొత్తముమీద ఇద్దరున్నారు. 15 యేండ్లవాళ్ళు 8 మందియున్ను 16 సం॥ వాళ్ళు 66 న్ను కలరు. అందరికంటె పెద్దదాని యొక్క వయస్సు 84.

వినోద ఆచారములు


ఒక దేశములో నూతనముగ వివాహమాడిన దంపతులు తమ శరీరములనుండి నెత్తురుతీసి పిండితో కలిపి ఆపిండితో రొట్టెను కాల్చి దంపతులిద్దరు తినురట. అప్పుడుగాని వివాహము పూర్తియైనట్లెంచబడదు. మరియొక దేశములో దంపతులు ప్రత్యేకముగ నిర్మింపబడిన చెట్టుకొమ్మ నుండి ఒకేపర్యాయము దూకవలెనట.

ఒక ఖైదీ.

జర్మని దేశములో నొక ఖైదీ కోటీశ్వరుడయ్యెను. అతని పేరు మైకేయిల్ సూహాల్జుమాన్. కొన్ని సంవత్సరముల క్రిందట వ్యాపారదగా క్రింద శిక్షనుపొందెను. గత సంవత్సరము విడుదల పొందేటప్పటికి నిరాహారుడై యుండెను. అతనికి ఉన్న ఆస్తిఅంతా ఒక టైపురైటింగ్ మెషీను మాత్రమే. దానిని తాకట్టుపెట్టి డబ్బు తెచ్చుకొని ఆడబ్బుతో ప్యారిస్ నగరమునకు వెళ్ళెను. ఇతడు అతిమేధావియట. తన తెలివితేటలన్నిటి నుపయోగించుకొని కోటీశ్వరుడయ్యెను.

గొప్పవంతెన.

గ్రేటుబ్రిటనులో టైను నదిమీద ఒక వంతెన కట్టియున్నారు. గ్రేటుబ్రిటను అంతటిలోను యిటువంటి పెద్దవంతెన లేదట. 531 అడుగు పొడుగు, అయిన ఖర్చు ఒకకోటి ముప్పది అయిదువేల రూపాయలు.



ఆంధ్ర దేశ వర్ణనము.

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.

శ్రీ శై ల ము .

చ॥ పొడవగు దేహముల్ లతలఁబోలెడు బాహువు లబ్జనేత్రముల్
గడగడలాడు కౌనులును గబ్బి చనుంగవలొప్పు కొప్పులున్
నిడుదగు నవ్వు మోములు ననిందితమై చెలువొందు నంగముల్
కడువడిఁ గల్గు కాంతలను గాంచిరి శ్రీగిరిచెంత భూములన్

ఉ॥ ఫుల్లసితాంబుజాక్షులను భూరికుచ స్ఫుటభవ్య వక్షులన్
బల్లవ పాణులన్ గుటిల బంధుర వేణుల బుష్పఁబోణులన్
హల్లకమిత్రసన్నిభల సంబరమధ్యల జారు మాగ్ధ్యలన్
భల్లపురంధ్రులన్ గనిరి పెంపును సొంపును నింపుమీఱఁగాన్.

ఉ॥ లింగము లాత్మమాధ్యముల లెన్నటింపఁగఁగంచుకంబులోఁ
బొంగెడు గబ్బిగుబ్బలును బూర్ణశశాంకునిఁబోలు మోములు
త్తుంగకటీతటంబులును దోయజ గంధములొప్పుచున్న యా
జంగమ కాంతలంగనిరి సంభ్రమ మొప్పఁగ శ్రీగిరిస్థలిన్

సీ॥ తప్తకాంచన వినిర్మిత స్ఫుటాంచిత రత్న దీపితోన్నతి భవ్య గోపురములు
శాతకుంభ స్తంభ సకల భేద వినోదమణి చిత్రపుత్రికా మంటపములు
ధర్మ నిర్మిత దిశాపతి విరాజిత పరివార దేవాలయములు
తపనీయ నగ నగ ద్గళిత కాంతి విచిత్ర మధ్య ప్రకృష్ట సన్మందిరములు
సహస్రభృంగీశ చండీశ నంది కేశ కలిత పార్శ్వదానేక గౌరవమును
గలిగి సద్భోగ మోక్ష ప్రాకారమగుచు మహిమఁ జెలువొందు మల్లేశ మందిరంబు.

కొం డ వీ డు

ఉ॥ కమ్మని కందివప్పు తరగమ్ముల నీళ్ళను జొన్నవంటకం
బిమ్మగు దోసకాయపులుసెప్పుడు సంబళు లాజ్యధారయున్
గమ్మల వచ్చడమ్ము లొడికంబగు నిడ్డెన లట్లు నూనె సా
రమ్మగు సారెసత్తులును గంగగు కుండిన భూమి బొందుచున్.

బె జ వా డ .

సీ॥ ఈయింద్రకీలాద్రి నింద్రజుఁడభవుతోఁ బోరి పాశుపతంబు బొనగనందె
ఈపుణ్యగిరియందు నీశుండు భూమిసురున కద్ధి సాయుజ్య మొసయనిచ్చె

నీవట్టణంబున నెలమి మాధవవర్మ ఘనముగా గురియించెఁ గనకవర్ష
మీా క్షేత్రమున శమీావృక్షంబునను వహ్నిఁ బటుచేలచే గట్టెఁ బండితయ్య
భవ్య కృష్ణానదీతట ప్రాప్తభోగ దక్షవనోన్నతలక్ష్మీ ప్రధానమనగ
చెలగె మల్లేశలింగ సంస్థితినిగూఢ పుణ్యనిలయంబు బెజవాడ పురవరంబు.

సీ॥ క్రొత్తబియ్యము కాయగూర లొబ్బట్లు సైంధవపుబూరెలు పంచదార యామ
వడలు నల్లంబు మీాగడలు తియ్యని పెర్గు కమ్మని చిరువాలు గసగసాలు
చిరుసెనగలపప్పు తరచుపిండ్యంబులు కంబళ్ళు దుప్పట్లు కంచుకములు
హింగు జీరకములు నెనసిన మిరియంబు మనసుగొల్పెడు నెయ్యి మాటమాటను
లనువరణశీల మొప్ప గంధాక్షతములు నందమింపొందుశిఖలు నొయ్యారి నడలు
గలుగు కాంతలు పురుషులుగలిగి సిరులఁ జెలగు నయ్యాంధ్రదేశంబు చెలువుగాంచి.

ఏ క శి లా పు ర ము (ఓరుగల్లు)

సీ॥ మీార వెడలుపైన ముప్పత్తైవలిపముల్ కట్టంగనేర్తురు కాసెలమర
సీమంతవీధిభాసిల్ల నున్నగ దువ్వి మెలపనేర్తురు శిఖల్ మెడలమీాద
జక్కవకవమీారు చనుదోయి రవికలో నడచంగనేర్తు రొయ్యారివగల
బింబాధరస్ఫూర్తి పెంపొందఁ దాంబూలములు సేయనేర్తురు చెలువుమీార
ననుచు గంధేభయానల నబ్జగంధ గంధిలాంగుల వికచసత్కంజముఖులఁ
బరమనాచికి నంబిలిస్ఫురణఁజూపె లాలితంబైన యేకశిలాపురమున.

ధ ర్మ పు రి.

ఉ॥ ధర్మ విచిత్రపుత్రికలొ పంచశిలీముఖు మత్తదంతులో
యర్మిలి పువ్వుదీవలొ యొయారి తెరంగు మెరుంగుదీగలో
కూర్మినిమించు రాచిలుక గుంపులొ యంచును ప్రేమదీరగా
ధర్మపురంబులోని వనితాజనవర్గముఁ జూచిరింపుగన్.

జ గ న్నా థ క్షే త్ర ము.

ఉ॥ పొక్కిలిక్రింది కట్లు పరిపూర్ణములైన కుచద్వయంబులున్
జక్కని కప్పుకొప్పులును జేరలమీారు విశాలనేత్రముల్
చక్కని పద్మహస్తములు చారుతరంబగు బాహుమూలముల్
మక్కువగుల్గు కాంతలను మానిని చూచు కళింగధారుణిన్.

సీ॥ జున్నుండలును చేసె సన్నవంటకములు లాజలు ఖండ బెల్లాలు కొండ
కంది పప్పును జేదుగలసిన పచ్చళ్ళు నీళ్ళుసోకని పాలు నిమ్మపళ్ళు
వేపవిత్తులనూనె విరిదండలల్లంబు పసుపుపూతలు లుంగపల్లటాలు
నూనెరాచిన నీళ్ళు నుదుటిపై శిగలును నకుముక్కు కమ్మలు గడుసుకురులు
పొగచుచునుబెట్టు కూరలు భుక్తముష్ట ముఖిలఫలములు మధురభక్ష్యములు పచ్చ
నైన ఘృతమును నొల్లనినూనె కుడుపులును కళింగావనీస్థలి ననుభవించి.

దాక్షారామము.

ఉ॥ కమ్మని గోఘృతంబు గరకంఠున కర్పితమైన యన్నముల్
తిమ్మనముల్ రసావళులు తేనెతోలల్ బహు శాకపాకముల్
పమ్మిన పిండివంటలును భక్షరుచిందగ గేరుపప్పు సా
రమ్మగు పెర్గుతోఁ గుడిచి ప్రస్తుతి సేతురు దక్షవాటికన్.

కోనసీమ.

సీ॥ కదళీఫలంబులు గంగానదీ స్నానమును పచ్చిపోకలు పనసతొనలు
మామిడిపండ్లు కమ్మని గోఘృతంబును నొంగాయ టెంకాయ లోలుపుబప్పు
బహువిధ భక్ష్యముల్ పరమాన్నమును పైళ్ళు కంద పెండలములు కాయగూర
లమృతోపమానంబులైన రసావళ్ళు శాల్యోదనము పెర్గు సకలరుచులు
గలుగు నూర్గాయలును పానకములు నప్పడములు వడలు వడియముల్ క్రమముదీర
ననుభవించిరి వేద శాస్త్రార్థవాదములకు నలరుచుఁ గోన భూస్థలమునందు.

పలివెల.

ఉ॥ పంకజపత్రనేత్రి విను పల్వెలలోపల వేశవాటిలో
రంకని మెవ్వఁడేబలుకు రంగుగ వానినిబట్టి మీద ని
శ్శంకను సోదూతలును చంద్రకుఠార కఠోర శూల బా
ణాంక విశాలతోమర మహత్తరహేతుల ద్రుంతు రెంతయున్.

చ॥ కుసుమ సుగంధముల్ సొగసుగుల్కెడు చూపులు తియ్యమోవులన్
కసరని ప్రౌఢ వాక్యములు గంధకరీంద్ర సమాన యానముల్
కొనరి పణంపు కౌనులును గుత్తపు గుబ్బలు ముద్దు మోములున్
పొనగగగల్గు కామినులె పొందుగఁ బల్వెల పట్టణంబునన్.



గ్రంథ విమర్శన.

103. 40 వ అఖిలభారత సాంఘిక మహాసభ వృత్తాంతము.

గత డిశెంబరుమాసములో మద్రాస్ నగరమున శ్రీ. నటరాజన్‌గారి అధ్యక్షతక్రింద సమావేశమైన అఖిల భారత సాంఘిక మహాసభా వృత్తాంత మీగ్రంథము నందు కానవగును. ఆహ్వాన సంఘాధ్యక్షులగు ముద్దు లక్ష్మిరెడ్డిగారి యొక్కయు అధ్యక్షులయొక్కయు భావ గర్భితములగు యుపన్యాసములే గాక సభయందామోదింప బడిన తీర్మానములుకూడ నిందు పొందుపరపబడినవి. స్త్రీలహక్కులు. స్త్రీవిద్యా సదుపాయములు, పునర్వివాహములు మున్నగు సమస్యలయొక్క యుత్కృష్టత స్పష్ట పడగలదు.

104. ఆతంకనిగ్రహ ఫార్మసీవారి చిత్రపటముల పుస్తకము.

శ్రీయుత వైద్యశాస్త్రి మణిశంకర్ గోవిందజీగారిచే 1881 సంవత్సరములో స్థాపింపబడిన ఆతంకనిగ్రహ ఫార్మసీవారుపంపిన చిత్రపటముల గ్రంధమును కృతజ్ఞతా పూర్వకముగ గైకొనుచున్నారము. ఔషధాలయము, దానియొక్క వివిధప్రాంతములందలి శాఖలు, ప్రొప్రయిటర్లు, ఔషధముల తయారుచేయు యంత్రసామగ్రి మున్నగు పటము లిందు చేర్పబడినవి

105. శ్రీకృష్ణచరిత్రము.

గ్రంథకర్త:— కొడాలి సత్యనారాయణరావుగారు, ప్రచురణకర్తలు:— కాసంశెట్టి శేషగిరిరావు బ్రదర్సు, ఏలూరు, వెల రు 0—10—0.

106. అహల్య.

గ్రంథకర్త:— కొడాలి సత్యనారాయణరావుగారు, ప్రచురణకర్తలు:— కాసంశెట్టి శేషగిరిరావు బ్రదర్సు, ఏలూరు, వెల రు 0—4—0.

107. శ్రీరామచరిత్రము.

గ్రంథకర్త:— కొడాలి సత్యనారాయణరావుగారు, ప్రకాశకులు:— కాసంశెట్టి శేషగిరిరావు అండ్ బ్రదర్సు ఏలూరు, వెల రు 0-8-0.

ఈ పై మూడుగ్రంధములను చిన్న తరగతులకు పఠనీయగ్రంధములుగ చేర్పదగును.

108 సత్యాసత్య పురుషత్వము.

అనువాదకుడు:— జ వెంకటేశ్వరరావుగారు, శ్రీ వెంకటేశ్వర గ్రంథమాల, గార్లసైజాం

వెల రు 0—8—0

వివేకానందస్వామివారి "విరియల్ అండ్ అప్పె రెంటు మాన్" అను సుప్రసిద్ధోపన్యాసమునకు నను వాదము సులభశైలిలో చక్కగ ముద్రింపబడినది.

109 కాళీఘట్ట రహస్యములు.

వేగుచుక్క గ్రంధమాల బరంపురం,

వెల యితరులకు రు 1—8—0 చందాదారులకు రు 1—0—0

పై గ్రంథమును కృతజ్ఞతతో నందికొంటిమి. గ్రంధ మాలలోని తదితరగ్రంధములవలె నీనిదియునొప్పుచున్నది.

100 బాష్పాంజలి.

ఓంకారస్వాములు, శ్రీశాంతి ఆశ్రమము, తోట పల్లి హిల్సు తూర్పుగోదావరిజిల్లా వెల రు 0—4—0

101 యువకులు—దేశము

ప్రకాశకులు శ్రీసోదర సమితి, కాకినాడ

ఈచిన్ని కరపత్రము సాధువాస్వానీ పండితుని వ్యాసమున కాంధ్రీకరణము, భారతదేశమోక్షము యువకుల పైననే యున్నదను పాంశ మెల్లరెరిగినదే. అట్టియువకులతో నుత్సాహావేశముల నెంపెందించుటకు గ్రంధ రచనా పూర్వకంబుగను యువక సంఘముల స్థాపన రూపకముగను శ్రీవాస్వానీ పండితుడు కృషి సల్పుచున్నాడు, వాస్వానీ మహాశయుని వ్యాసము యువకులెల్లరు చదువతగినది

మిస్ మేయో గ్రంథఖండనము.

మద్రాస్ జి. ఎసు శాస్త్రివారు ప్రచురించినగ్రంథము

మిసుమేయూ వ్రాసిన గ్రంథసారాంశము, దానిని ఖండించుచుప్రచురించబడిన సి ఎస్ రంగయ్యారు సి.ఎస్. ఆండ్రూసుగార విమర్శన లిందుగలవు. మిసుమియోను యొకనివారుండరు అమెరికాలోని తనదేశస్థుల లోపముల నన్నిటిని మరుగుపరచి పరలోపములను ప్రత్యేకముగ వెతకుట కీమె బయలుదేరిన పాంశమును యెల్లరెరుగుదురు. ఈమె విమర్శనమును అవిమర్శనయొక్క ఖండనమును తెలుగు భాషలో ప్రచురించిన శాస్త్రి అండుకొవారికెంతయు కృతజ్ఞులము.

ఆంధ్ర కర్ణాటకములు.

నరోత్తమాచారిగారు, యువకవిమండలి.

శాతవాహనుల యాంధ్ర మహాసామ్రాజ్య విజృంభణ కాలమున దక్షిణాపథమునఁగల దేశములలో కర్ణాటక దేశమనునదియే లేదని చరిత్రజ్ఞులకు సుప్రతీతము. పాండ్య చేర చోళ రాజ్యములుమాత్రమే విజృంభితములై యుండె నేమో? వారును శాతవాహన మహారాజులకు సామంతులై యుండియుందురు. శాతవాహనరాష్ట్రమని పూర్వమాంధ్రకర్ణాటకములు రెండును నామమునొందియున్నవి. శివస్కంధవర్మ కాలమునాటికే యాంధ్ర కర్ణాటకముల యెల్లయని పిలువనగు బళ్లారి మండలమున శాసనము ప్రసిద్ధమైయుండెను.

కర్ణాటకులని నేడు వేర నామము గలిగినవారెల్లరు తొల్దొల్త నాంధ్రులే. మహారాష్ట్రులేరకముగ నాంధ్ర మహావంశజులో కన్నడీయులునట్లేయని చెప్పవగును. కాని మహారాష్ట్రాంధ్రములకన్న నాంధ్ర కర్ణాటకములకు చాల దగ్గిర చుట్టరికముగలదు.

శాతకర్ణి, దీపకర్ణి, యిత్యాదిగాఁగల నామముల తుది నున్న కర్ణి శబ్దముచే శాతవాహన రాష్ట్రమగు నాయా ప్రదేశములకు .కర్ణి+నాడు కర్నాడు నయి కన్నడమను పేరుగా కాలక్రమేణ మారినది. దీని సంస్కృతీకరించి కర్ణాటకమని పూర్వ కర్ణాటకవులు ప్రయోగించినారు. ఈశబ్దమే తరువాత తరువాత నాంధ్ర కర్ణాటకములు రెంటికి ప్రయోజితమైనదని ద్రావిడభాషా తత్త్వవేత్తలగు బిషప్ కాల్డువెల్లుగారు చెప్పినారు.

తొల్త నేకజాతిగానున్న వీరిలో తత్తద్దేశీయరుచుల గొంత విభేదముగలిగి క్రీస్తు శకము ప్రథమాబ్దములలో మార్పుగలిగినది. కాని వేషభాషాదులలో నేటికిని వీరు తెలుగువారుగనే కన్పట్టుదురు. వారిపేర్లు మన పేరులు నేకదేశము నొందుచుండును. ఈభేదము పరిణామము నొందెడు కాలముననే శాతవాహనుల రాజ్యభాషయగు ప్రాకృతమునుండి యాంధ్ర కన్నడముల ననేక తత్సమ తద్భవశబ్దములు ప్రవేశించినవి. క్రీస్తుశక మైదాపు శతాబ్దములనాటి కీభాషలు సంపూర్ణముగ విడిపోయినవని చెప్పవచ్చును. అయినను కర్ణాటకమునందలి జైన శైవ వాఙ్మయమున ముఖ్యమైన దంతయు మన యాంధ్రులు సృష్టించినదే! అన్నదమ్ములవలెనున్న యాంధ్ర కర్ణాటకవుల కిద్దరకు కర్ణాట మహాసామ్రాజ్యమున సమాన గౌరవ ప్రతిపత్తులు చూపబడినవి.

ఆర్యుల నాగరికత తొల్దొల్త దక్షిణాపథమునకు గొని వచ్చినవా రాంధ్రులు. వీరి పిమ్మటనే తక్కిన దాక్షిణాత్యజాతు లభివృద్ధిపొందినవి. కన్నడవాఙ్మయమాంధ్ర వాఙ్మయముకన్న నాలువందలేండ్లు ప్రాచీనమని విమర్శక శిఖామణి లేకుమళ్ళ రాజగోపాలరావుగా రంతవారు వ్రాయుట భ్రమ ప్రమాదజనితము. వారి వాఙ్మయములో నేటి కతి ప్రాచీనమైన గ్రంథము నృపతుంగుని కవి రాజమార్గము ఇది ౯ వ శతాబ్దము మధ్యభాగమున రచింపఁబడినది. దీనిలో కొందరు పూర్వకవులు దాహృతులయినను రాజగోపాలరావుగారు చెప్పినట్లు పూర్వులు గారు. వారు శమంతభద్రుడు క్రీస్త్వబ్ద తృతీయశకము నందో యెప్పుడో యున్నట్లు వారు ౧౯౦౦ యాంధ్రపంచికలో వ్రాసిరి. శమంతభద్రుడు కన్నడమున వ్రాసెనా యని తొల్త సందేహము. ఒకవేళ వ్రాసినను యితడు జైన పండితులకు ప్రమాణగ్రంథమైన "ఉమాస్వాతి తత్త్వార్థాధిగమ సూత్ర" మను సంస్కృత గ్రంథమునకు వ్యాఖ్య వ్రాసెను. ఈయుమాస్వాతి ౪ వ శతాబ్దమునకు పూర్వము పోఁజాలడు. క్రీ॥శ॥ ౭౦౦ లో నున్న యాంధ్ర తత్త్వజ్ఞ శిఖామణి కుమారిలభట్టకని సుదాహరించిన హేతువుచే నితడు మధ్యకాలమువాడగును. పూజ్యపాదుడను నొకఁడు శమంతభద్రునికి నకలంకునికి మధ్యకాలమున నుండెను. కుమారిలభట్టుచే నకలంకుడు పరాజితుడయ్యెను గాన ౮ వ శతాబ్దారంభమున నుండినవాడగును. జైన పండిత త్రయమగు శమంతభద్రుడు, పూజ్యపాదుడు, నకలంకుడు నింతకంటె వెనుకకు పోజాలరనియు తెల్లము. వీరందరు సంస్కృత గ్రంథకర్తలుతప్ప కన్నడమున వ్రాసినట్లు ప్రమాణములులేవు.

ఆంధ్ర చ్ఛందస్సునకుఁ గన్నడము ద్వితీయ ప్రకృతి యట! ఆధారమేమి? నాగవర్మ కన్నడమున మొదటి ఛందఃప్రణీత. అతడు నన్నయకు పూర్వుడగుటచేత యిది యంతయు నసంభావ్యము. కన్నడమును తెలుగునుగూడ నొక్క సమయముననే వాఙ్మయోచిత భాషలుగా సంస్కృతము లయ్యెనని నా యుద్దేశ్యము. కాణ్వ, శాస్త్ర, సత్య, పుష్పదంతాధోక్షజ వ్యాకృతు లాంధ్రమున లుప్తములైనవి. నన్నయ్యకు పూర్వులైన మహాకవులనెందరినో పరులగా లాగివేసి నేటి విమర్శకులు గడబిడ చేయుచున్నారు. నన్నెచోడుడు, జైనుడగు రేచన, వేములవాడ భీమన, ఆదిపురాణమనుపేర ప్రబంధరత్నావళిలో

సుప్రాపృతమగు కావ్యకర్త వీరందరు నన్నయ్యకుపూర్వులని నా యుద్దేశ్యము. అవి ముమ్ముందు పరిశోధింపఁదగ్గదును. నాగవర్మ తొల్త వేగినాటి యాంధ్ర బ్రాహ్మణుడు. జైనమతాభిమానం దధికమగలిగి పూర్వ చాళుక్యులు బ్రాహ్మణ మతాభిమానులగుటచే కన్నడదేశమున కేగి ఛందశ్శాస్త్రము లేనిలోపము భాషకు తీర్చినాడు. వారి సాంప్రదాయములు మన సాంప్రదాయములు నొక్కటియే. కన్నడమునకన్న తెలుగు స్వతంత్రత. వ్యక్తిత్వము గొంత కల్గియున్నది. కన్నడములోని వాక్యరచన కొంత సంస్కృత సంప్రదాయానసారి. అందలి ద్వితీయావిభక్తి కేవలము సంస్కృతి మనిపించు, "పద్మనం పద్మనం, సోమనం భీమనం" యిత్యాదులు.

ఇంతమాత్రమున నేను కర్నాటకమును స్వతంత్ర భాషగా చెప్పుటలేదు. కాని కన్నడభాష యాంధ్రుల చేతనే తీరుతీయములుగా దిద్దబడినదని బలవత్ప్రమాణములు చూపింపవచ్చును.

నన్నెచోడుని కుమారసంభవమున మనకు ప్రస్తుతమైన విషయమొంతు విపులమైనది. ఆతడు మార్గదేశి విభాగముచేసి కవిత్వము తొల్త నీదేశము మార్గకవితగాయుండ దేశికవిత నవగా నాంధ్ర కర్ణాటకవితను బుట్టించి నాంధ్రవిషయమున సత్యాశ్రయ చాళుక్యాధిపతి చాళుక్యులు తెలుగును నిలిపిరని వ్రాయుచున్నాడు - ఈసత్యాశ్రయుడను పాఠ మపపాఠమని కేటూరివారు ఎగరగొట్టుట యువి వృశ్యకారిత్వము. చాళుక్యరాజు రాజనరేంద్రునకుచో కన్నడకవిత నాటడు పుట్టింపలేదనుట తెల్లము. కన్నడకవితయు దేశికవితలో నంతర్భూతమే! తెలుగు కవితను బుట్టించినది డితడుకాదని నన్నయ భారతము, నాగార్జున భట్టు బిరుదులు, సోమలదేవి శాసనప్రణీతయగు భీమనభట్టు వేయి ముఖముల ఘోషించుచున్నాగ

ఈసత్యాశ్రయుడు పూర్వ చాళుక్య వంశమునకు మొదటివాడగు కుబ్జ విష్ణువర్ధనుని యన్న, ఈతడు వేంగీ కర్నాటకముల రెంటినీ నాతపవారణముగా బరిపాలించెను. నాడే యీభాషలు రెండును కావ్యోచితభాషలుగా సంస్కృతములైనవనియు, వాఙ్మయమప్పుడే ప్రారంభమై నన్నయనాటికి పక్వమై ఫలించెనని మాయుద్దేశ్యము. నన్నయ్య భారతము శతాబ్దములకొలది సానపెట్టిన కవితామాతృకా యొక్క దివ్యతాండవము! సహృదయులే సాక్షులు, ప్రమాణ మంతఃకరణ ప్రవృత్తియని కవిరాజ రాజు ఢంకా కొట్టుచున్నాడు

అయిన నిచ్చట నొక పూర్వపక్షము. అప్పుడే వాఙ్మయోత్పత్తి ప్రారంభమగునెడ వాఙ్మయమేది? — అది నేటికి కాలగర్భమున లుప్తమైనంతమాత్రన మీ సిద్ధాంతమునకు బాధకములేదు హిందూదేశమున వెల్లువగట్టిన మత ప్రవాహములో నది కొట్టుకు పోయినదనియే మా సమాధానము

కన్నడమున నృపతుంగుని నాటికి గుణకాంక విజయాదిత్యుని శాసనములు తెలుగుననున్నవి. శాసనములగూడ నాంధ్రపద్యములు వ్రాయుట పద్యరచన కెంతో వ్యాప్తి యుండుటయే. కన్నడమునగూడ నెంతయో జైన వాఙ్మయము నశించిపోయినది. బౌద్ధ వాఙ్మయపు వాసనలేనే లేదు ఇది ప్రధ్వంసాభావముకాక యేమగును?

కన్నడము నుండి తెలుగువారక్కరలను తెచ్చుకొనిరని వ్రాయుట మొదలగు విరుల్ల హేత్వాభాసములు. ఈ రెండు భాషలు సమానముగా దోహదము చేయబడినవి. ఆంధ్రమే తొల్త సంస్కరింపబడినది. పిమ్మట కన్నడ మాంధ్రభాషా వాఙ్మయముచే నెంతయో ప్రోత్సాహింపబడి సంస్కారము పొందినది తెలుగువారి వ్యక్తిత్వము చాటించు యతి, సంగీత ముఖ్యాంగు కావ్యగమనము, అది స్వయంప్రభవమే! ఈగంగా నిర్ఝరిణియే కర్నాటకవుల పాతి వచ్చుట బీదలను సాగుచేసినది.

కాత్యాయిని.

కొమరవోలు నాగభూషణరావుగారు.

(అంకితం, వెంకన్నకు.)

I

పెదవడ్లపూడి అనే గ్రామంలో ఏబది సంవత్సరాల కిందట మాచిరాజు సదాశివయ్య అనే సంపన్న గృహస్థుడు నివసిస్తూవుండేవాడు. ఆయన ధర్మవర్తనుడు, ఉదారస్వభావుడు, పండితుడు కావడంవల్ల గ్రామంలో వారంతా ఆయన్ని మహాగౌరవంతో చూసేవారు. ఆయనకొక సమయము తన ముఖ్యమొక్కని బంధువు ఎవ్వడో చెన్నపట్టణంలో చనిపోయినాడనీ, అతని చరాస్తి మూలకమైన పదిహేను వందల రూపాయలకు సదాశివయ్య వారసుడనీ, ఒక న్యాయవాదివద్దనుంచి ఉత్తరవచ్చింది. ఆజాబును చూచుకొని చెన్నపట్నం ప్రయాణానికి సంసిద్ధపడ్డాడు. అప్పటికి ఆయనకు ఏబది సంవత్సరాల ప్రాయం. ఆయన ధనవంతుడైనప్పటికి అనవసరంగా డబ్బు వెచ్చించక మితంగా వాడుకొంటూండేవాడు. ఆయన గృహిణి మహాలక్ష్మమ్మకూడా అన్నివిధాల భర్తతో సరితూగుతుండేది. అట్లాంటి బంగారంవంటి సంసారానికీ పార్వతీపరమేశ్వరుల్లాంటి దంపతులకు వారి వృద్ధాప్యదశలో ప్రేమకుస్థానమైన సంతానము మాత్రం లేకపోయింది. మహాలక్ష్మమ్మ ఇరుగుపొరుగు పిల్లల నెత్తుకొంటూ వారికి తలదువ్వి-నీళ్ళుపోసి-అన్నము పెట్టి తినిపిస్తూ తనకు పిల్లలమీద వున్న మమకారాన్ని కొంతవరకు తీర్చుకొంటుండేది. బీదపిల్లల నెవళ్ళనైనా పెంచుకొందామని ప్రయత్నించారు. కాని దానికెన్నో విఘ్నాలు గలిగినవి. అందుచేత కొన్నాళ్లకు వారా ప్రయత్నాన్ని పూర్తిగా వదులుకొన్నారు. వారిద్దరన్యోన్య సహవాసాన్నే సుఖమనుభవించేవారు. వారి ప్రేమసూత్రం రజ్జువై పోయింది. ఒకరి నొకరు నిమిషమైన ఎడబాయకుండ వుండేవారు. అలాంటి సందర్భంలో మదరాసునుంచి వచ్చిన వృత్తాంతంవల్ల వారికి వియోగము తటస్థించవలసి వచ్చింది. మహాలక్ష్మమ్మ భర్తవెంట ప్రయాణమైంది. ఆమె ననేకవిధాల బుజ్జగించి, వారము రోజుల్లో వస్తానని వాగ్దానంచేసి తాను చెన్నపట్టణానికి బయలుదేరాడు.

సదాశివయ్య చెన్నపట్టణం చూడడం అదే మొదటి పర్యాయము. ఆయన రైలు దిగి సరాసరి న్యాయవాది యింటికి వెళ్ళాడు. వచ్చిన పనిని నెరవేర్చుకొనడానికి అయిదు రోజులు పట్టింది. న్యాయవాది ఆపనిని త్వరలోనే ముగించాడు. సదాశివయ్య ఆయన్ననేకవిధాల సంతోషపెట్టి తన మూట ముల్లె సర్దుకొని రాత్రి మెయిలుకు పెదవడ్లపూడి పోవడానికి ప్రయాణసన్నాహము కావించాడు. ఆ సాయంకాలం ఏమీ తోచకుండా వుండడమువల్ల ఒక్కడూ సముద్రపు ఒడ్డుకు షికారు పోయినాడు. సాగరుడు తన పొడుగైన తరంగబాహువులతో చూసేవాళ్ళందరి ఆలింగనము కోరుతున్నట్లున్నాడు. అతడా సాగరవీచికానులయ సమీరాలవల్ల హాయిగా పరవశుడై అట్లాగే ఆ ఒడ్డున పడి నడవసాగించాడు. అట్లా పోతుండగా

ఆయన దృష్టి బాటకో వక్కగా నిలుచుని చిన్ని గుండెలు పగిలేటట్టుగా యేడుస్తూ వున్న మూడేండ్ల కుఱ్ఱవానిమీద పడ్డది. కనుచీకటి పట్టుతున్నది. షికారుకువచ్చిన పెద్దమనుష్యు లందరు ఒక్కరొక్కరే వెళ్ళిపోతున్నారు. అటువంటి సమయంలో ఆబాలు డొక్కడూ నించొని యేడ్వడం చూడగానే శివయ్య గుండె నీరయి కళ్ళమ్మట నీరుకారాయి. కుర్రవాని మొగము ముద్దులు మూటకట్టుతున్నది. కోమలమైన సౌకుమార్యాన్ని వెదజల్లుతున్న ది వెంట్రుక లందంగా కత్తిరింపబడి ఆ ముఖాని కింకొక క్రొత్త అందాన్ని కూరుస్తున్నాయి. తెల్లని పట్టుచొక్కా అదేమాదిరి చెడ్డీ (Knickers) కాళ్ళకు మేజోళ్ళు బూడ్సులు కలిగి నాగరికుల కుర్రవానిలాగ వున్నాడు. శివయ్య వాడి దగ్గిరకువెళ్ళి యెత్తుకొని ముద్దు పెట్టుకొన్నాడు. ఆయన ఓదార్పు చూసి ఆపిల్లడు యింకా యెక్కువరోదన మారంభించాడు. "ఎందుకేడుస్తావమ్మా! చెప్పు. నీకేం భయం లేదులే! నీకు బజారులో మిఠాయి కొనిపెట్తానమ్మా! చెప్పు యెందుకు యేడుస్తున్నావో!" అని యెన్నోసార్లు అడిగాడు సదాశివయ్య. ఆబాలుడు యేడ్పుతప్ప యింకేమీ మాట్లాడ లేదు. ఆత డెవడో భాగ్యవంతుని కుమారుడనీ, యేమరి బంట్రోతువల్ల యిలా అశ్రద్ధగా విడిచిపెట్టబడ్డాడనీ, నిశ్చయించు కొన్నాడు.

ఆదృశ్యాన్ని చూడడానికి యిద్దరు ముగ్గురు మూగారు కాని యెవరూ ఆ బాలుణ్ణిగురించి సరియైన సంగతి చెప్పలేకపోయారు. దైవికంగా అటు పోతూన్న ఒక పెద్ద మనుష్యు [illegible] శాంతంగా కనుక్కొని "అయ్యా, ఈ కుర్రవాణ్ణి మీఊరుతీసుకొని వెళ్ళి మీ దగ్గఱ ఉంచుకోండి, ఇంతకన్న ప్రస్తుతం గత్యంతర మేమీ కనబడడంలేదు. తరువాత నిమ్మళ్ళం మీద వార్తాపత్రికల మూలాన తలిదండ్రుల విషయమై భోగట్టా చేసి వారికి వప్పగించవచ్చును." అని శివయ్యకు సలహా చెప్పాడు. ఆయన కీ మాటలు సంతోషాన్ని కలిగించాయి. "అయ్యా! నాదొక చిన్న మనవి వుంది. నా పై విలాసాన్ని మీకిస్తాను. ఎవరేనా యీకుర్రాడి కోసం వెతుకుతున్నట్టు తెలిస్తే వారికి నా విలాసాన్నిచ్చి బిడ్డను నాదగ్గిర క్షేమంగా వున్నాడని చెప్పండి" అని శివయ్య అన్నాడు. "సరే! అలాగే" అని ఆపెద్దమనుష్యు డొప్పుకొని సదాశివయ్య విలాసంతో వెళ్ళిపోయినాడు. శివయ్య బాలుణ్ణితీసికెళ్ళి బజారులో ఆటవస్తువులు, తినుబండారాలు కొనిపెట్టి అనేక విధాల ఓదార్చాడు. ఆయన ఆదరణమువలన ఆచిన్ని హృదయం శాంతపడ్డది.

రాత్రి తొమ్మిది గంటలయింది. శివయ్య ఓ 'రిక్షాను' కుదుర్చుకొని తన సామానుతో యెక్కి కుర్రాణ్ణి తొడమీద కూచోపెట్టుకొని వడ్లపూడికి ప్రయాణమైనాడు. తీగ దీపాల కాంతిలో బజారులోని అంగళ్ళన్ని మెఱసి పోతున్నాయి. వాటిని చూస్తూ కుర్రాడు యేడ్పుమానివేశాడు. కాని యింకా ఆచిన్ని గుండెలు కొట్టుకొంటూనే వున్నాయి. అలా కొంతసేపున్న తరువాత ఆయన ఒడిలో నిద్రపోయినాడు. శివయ్యకు తానుచేసిన పని విషయము సావధానంగా ఆలోచించుకొనడానికి అవకాశం అప్పుడు దొరికింది. ఆయన చేసింది ధర్మరహితమనిపించలేదు. తల్లిదండ్రుల చేతుల్లో మహాముద్దుగా పెరిగిన కుర్రవాణ్ణి తాను చూసిన

దేశానికి తీసుకు పోతున్నాడు. ఆ పెద్ద మనిషి చేసిన వాగ్దత్తం జ్ఞాపకం వచ్చింది. మనస్సును అన్నివిధాల సమాధానపర్చుకొని తన విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చాననుకొన్నాడు. పరమేశ్వరుని అనుగ్రహానికి పాత్రుడనైనాననుకొన్నాడు. ఆచిన్న వాణ్ణి చూడంగానే తన భార్య యెంత సంతోషపడుతుందో - యెంత గారాబంతో పెంచుతుందో అని తలచుకొంటూ ఆనందంలో మునిగిపోయినాడు. నిద్రిస్తున్న వాడివంక చూశాడు. వాడి అందం వర్ణనాతీతంగా వుంది. ముఖం ముద్దులు మూటకట్టోంది. ఆ పెండ్రుకలు పట్టుకుచ్చుల్లె నల్లగా వుంగరాలు తిరిగి మొహంమీద పడుతున్నాయి. కొశాల వినీల విస్ఫురన్నయనాలు నిమీలితములై వున్నాయి. నువ్వుపూవల్లె నాసిక, దొండపండ్లులాగ పెదిమలు, చిన్ని నోరు, ముత్యాల పలువరుస, సర్వాంగ సౌందర్యవంతుడై వెలిగి పోతున్నాడు. అట్టె చూస్తుండగనే శివయ్య కళ్ళమ్మట నీళ్ళుకమ్మాయి. అటువంటి వాణ్ణి ఆయన చూడనేలేదు. రెండు మూడు వేడి కన్నీటి చుక్కలు ఆసుకుమార వదనబింబాన పడ్డవి. వీడి తలిదండ్రులు వీణ్ణి పోగొట్టుకున్నందుకు యెంత యేడుస్తారో! వీడికోసం యెన్ని దేవుళ్ళకు మొక్కుకొంటారో అనుకొంటూ కన్నీటి ధారలవాడ లింకా మానక అట్లాగే వుండి కోమలములై శీతలములై వున్న బాలుడి కపోలాలుముద్దాడ ముందుకు వంగుతూ శివయ్య "నాతండ్రీ! దైవవశాన నీతలిదండ్రులు నిన్ను కనుక్కోలేకపోతే కన్నవాడికన్న మిన్నగ పెంచుకొంటానోయి నిన్ను!" అంటూ బాలుణ్ణి దీర్ఘాయుష్మంతుణ్ణిగా జేయమని భగవంతుణ్ణి ప్రార్థించాడు. గట్టిగా వాణ్ణి కౌగలించుకొన్నాడు.

పదకొండు గంటలకి మెయిలు చెన్నపట్నం నుంచి బెజవాడకు బయలుదేరింది. శివయ్య 'యింటర్మీడియేటు' తరగతిలో కూర్చున్నాడు. ఆరాత్రంతా ఆచిఱుతడు కలత నిద్దరతో పలుమారు లేస్తూ యేడుస్తూ వచ్చాడు. శివయ్య పలువిధాల బుజ్జగించి శక్తికొలది యేడుపుమాన్పించాడు. ఉదయాన్నే అయిదు గంటలకు పెదవడ్లపూడిలో రైలు దిగాడు. మహాలక్ష్మమ్మ కుర్రాణ్ణి చూడంగానే ఆశ్చర్యంలో లీనమైపోయింది. తక్షణం వాణ్ణి యెత్తుకొని వాడి ముఖమును ముద్దులతో కప్పివేసింది. బాలుని సంగతంతా చెప్పేటప్పటికి వెన్నలాంటి ఆమె హృదయం కరగగా వాడి తలిదండ్రుల స్థితిని తలచుకొని అంగలార్చింది. ప్రగాఢమైన ప్రేమతో కౌగలించుకొన్నది. ఆపిల్లవాడికి తెచ్చిన సరంజామాతో యిల్లు నిండిపోయింది. అతి గారాబంగా ఆ బాలుడు శుక్లపక్ష చంద్రునిలాగా పెరిగాడు. వాని ముద్దు మాటలతో ముద్దు పనులతో ఆవృద్ధ దంపతులకు స్వర్గలోక సౌఖ్యం చేకూర్చాడు.

దినములు, వారాలు, పక్షాలు గడిచి మాసములైనాయి. మద్రాసునుంచి ఒకవుత్తరమైనా రాలేదు. కాలము గడచినకొలది వాళ్ళకు వాడియందు ప్రేమవృద్ధిపొంది యెప్పుడు వాణ్ణి వదలవలసి వస్తుందో అని భయపడుతుండేవారు. సీతారామారావు అని వానికి నామకరణము చేశారు. ఆరునెలలు గడిచేటప్పటికి రామారావుకు వారు తననిజమైన తల్లిదండ్రులు కారని తెలిసి యుండినప్పటికి వారిని తన చిన్ని మనసారా ప్రేమించేవాడు. వాళ్ళకు వీణ్ణొక్కరి

కీయవలసి వస్తుందన్న భయంకూడా తీరిపోయింది.

అలా కాలం హాయిగా గడిచి పోయింది వ్రాయవలసినసంగతులేమి లేకపోబట్టి ఇరవైసంవత్సరాల మీదినుంచి ఒక్క పొడుగాటి కప్పగంతు వేస్తున్నాను. సదాశివయ్యకు డెబ్బది సంవత్సరాలు నిండినయి. సీతారామారావు ఇరవై మూడు సంవత్సరాల ప్రాయంతో నవమన్మథాకారుడై ఒప్పుతున్నాడు. అతనివల్ల ఆవృద్ధ దంపతులు సంపూర్ణ సౌఖ్యాన్ని అనుభవిస్తున్నారు. వారిని తన ప్రాణానికన్న యెక్కువగా ప్రేమిస్తూ దేవతల్లాగ పూజిస్తున్నాడు. అందుచేత వారిని వదలలేక తన నిజమయిన తల్లి తండ్రులను కనుక్కుందామని యేమాత్రం తలపెట్టనన్నా లేదు. అతడు వారికి చేసే ప్రతి ఉపచారమూ వారు తనకు చేసిన మేలు విషయమై కృతజ్ఞత చూపించడానికే. అతని బాల్యములో వారు అల్లారుముద్దుగా కింద కాలు పెట్టనీయకుండా పెంచడము, చిన్నతనమందే ఉన్నతవిద్య చెప్పించడము, వారు తననింతవరకు కేలాతీసుకొనివచ్చినదీ ఒక్కొక్క పర్యాయము తలచుకొని వారి ఋణము తీర్చుకోలేననుకొనే వాడు.

లక్కరాజు ముకుందయ్యగారు బెజవాడలో న్యాయవాదవృత్తి అవలంబిస్తూ, అక్కడ చనిపోయినందున ఆయనభార్య ఏకపుత్రికతో స్వగ్రామంలో నివాసానికి వచ్చి శివయ్యగారింటి పక్కనే కాపురమున్నారు. ఆపుత్రిక పేరు కాత్యాయిని. ఆమె మేలు పసిడిని మించే తనుద్యుతితో సర్వాంగ సౌష్ఠవ సౌందర్యముతో, కృపాపూరిత కోమలహృదయంతో సాక్షాత్కరించిన లక్ష్మివలె వుండేది. సీతారామారావామెను కాంక్షంగా ప్రేమించాడు. తిరిగి అల్లాగే ప్రేమింపబడ్డాడు. ఒకశుభముహూర్తాన మహావైభవంగా వారిరువురికి వివాహము జరిగింది. రతీమన్మథుల్లాగ వారిద్దరు తలంబ్రాలు పోసుకొంటుంటే కళ్ళు తీరేటట్టుగా చూశారావృద్ధదంపతులు. కొడుకు కోడలుకోసం ప్రత్యేక భవనాన్ని శివయ్య కట్టించాడు. అందులో ఆయువ దంపుజంట హాయిగా కాలక్షేపము చేశారు. తన కూతురును భర్తకప్పగించి కాత్యాయినితల్లి నిర్విచారంగా యాత్రలు సేవించడానికి బయలుదేరింది. ఆదంపతుల ప్రేమ లేఖిని కతీతం. సీతారాముల దివ్య ప్రణయమే యిక్కడమూర్తీభవించింది. ఒక సంవత్సరము గడిచేటప్పటికి చక్కదనాల మగశిశువును కాత్యాయిని తన భర్తకు భక్తిపూర్వకంగా సమర్పించింది. కాని ఆసంతోష సమయంలో సదాశివయ్య స్వర్గస్థుడైనందున రామారావు హృదయానికి తీరని వ్యథసంభవించింది. కాత్యాయినికూడా యెంతో దుఃఖించింది. నాలుగు ప్రాణాలుపోయి ఒక ప్రాణంతో వున్న మహాలక్ష్మమ్మను ఓదార్చడానికేగాను వారు ధైర్యం వహించవలసి వచ్చింది. అకస్మాత్తుగా సంభవించిన శివయ్యగారి మరణంవల్ల ఆమె గుండెబద్దలై మంచము పట్టింది కొడుకు కోడలు ఎంత శ్రద్ధ వహించి ఉపచారాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. ఒక వారంరోజుల్లో ఆమెకూడా మరణించింది.

రామారావుదుఃఖానికి మేరయేలేదు. అతనికాహారమే రుచించలేదు. తనముద్దు బిడ్డడూ ముద్దుభార్య తనకు ఉత్సాహం కలిగించకపోతే అతడుకూడా మంచం పట్టేవాడే. కొంత కాలానికి ఆదుఃఖమంతా మఱచి ఏదయినా వర్తక వ్యాపారం పెట్టుదామనుకున్నాడు. శివయ్యగారి

న్యాయార్జితమైన పదునెనిమిది వేలరూపాయల ఆస్తికి తాను సర్వాధికారుడయినాడు ఆయన వ్రాసిన మరణ శాసనమూ, తత్సంబంధమైన దస్తావేజులు- అన్నీ సరిగానే ఉన్నాయి. ఒకవిషయంలో తాను చెన్నపట్టణం వెళ్ళవలసిన అవసరం కనుపడ్డది. దాన్నిబట్టి తనకాపురం యెత్తి అక్కడ పెట్ట నిశ్చయించుకొన్నాడు. కాత్యాయిని కూడ దీనికి సంతోషంతో ఒప్పుకొన్నది. అప్రకారముగానే మదరాసులో మంచి పొరుగు చూసుకొని శుభ్రమయిన యింటిలో ప్రవేశించారు రామారావుకు సాలుకు ఎనిమిదివందల రూపాయల ఆదాయము వస్తుంది. అతను దానితో సంతోషంగా మితంగా కాలక్షేపణ చేయడానికి సావకాశమున్నది. తానాపట్టణములోనే శివయ్యగారికి దొరకడము జ్ఞాపకమువచ్చి తనతల్లిదండ్రులెవరో కనుక్కుందామనే సహజేచ్ఛ అతనికి కలిగింది అతడు భోగట్టాచేయగా సదాశివయ్యగారి విలాసాన్ని తీసుకొన్న పెద్ద మనుష్యుడు చాకలిపేటలో ఒక వైద్యుడనీ అతడు చనిపోయి పందొమ్మిది సంవత్సరాలైనదని తెలుసుకొన్నాడు. అంతకుతప్ప యింకేమి తెలియలేదు. అతని జన్మరహస్యముయొక్క తెఱను తీసివేయలేక పోయినాడు. అందుచేత తాను సఫలీకృత ప్రయత్నుడు కాలేదని ఆశాభంగం కలిగింది. కాని అది చాలకాలము నిలువలేదు. కొన్నాళ్ళకు ఆప్రయత్నమే సాంతంగా వదిలేశాడు.

రామారావు సహజంగా చురుకైనవాడు. సోమరితనంగా యింట్లోకూర్చుని తినడం అతనికెంతమాత్రము యిష్టము లేకపోయింది. అతడు వివాహమాడి ఆఱుయేండ్లు గడచినవి. ఇద్దరుబిడ్డల తండ్రిఅయినాడు. “నేనేదైనా వ్యవహారములో ప్రవేశించి రోజుకు కొంచెము పనీ, తగినలాభమూ యెందుకు చూచుకోకూడదూ?” అని ఆలోచించాడు. తన ఆలోచనను భార్యతో చెప్పాడు దాని కామె మనః పూర్వకంగా ఆమోదించింది దీనివిషయమై వారిద్దరు ఒకరోజున ఆలోచిస్తూండగా వార్తాపత్రిక వచ్చింది. దానిని విప్పి చూస్తూండగా ఒకచోట ఒకప్రకటన ఈ క్రిందివిధంగా కనపడ్డది.

లాభకరమైన పెట్టుబడి.

ఎవరైనా పెద్దమనుష్యులు గొప్ప పరిశ్రమికారయంత్ర విషయములో కొన్నివేల రూపాయలు పెట్టుబడి పెట్టుటకు కొన్నిగంటలు పని చేయుటకు కోరువారు యీక్రిందివారికి వ్రాయ ప్రార్థితులు.

కే, వి. శేషాద్రి అయ్యరు,
ఎం, ఏ., బి, యల్.,
హైకోర్టు వకీలు. 45 అక్బరుసావీధి
ట్రిప్లికేన్ - మదరాసు.

సీతారామారావాప్రకటనను బిగ్గరగా చదివాడు. కాత్యాయిని దానికి సమ్మతించి దానివిషయమై యింకా సంగతులు తెలిసికొనవలసినదిగా భర్తను కోరింది. అప్రకారంగానే మఱునాడు రామారావు తనదుస్తులను ధరించి ఆవిలాసముగల తావుకు పోయినాడు. శేషాద్రి అయ్యరు మేడ పెద్దదిగాను మహా అందంగాను ఉన్నది. వాకిటిలో వరాండాలో గుమాస్తాలంతా యెడతెఱిపిలేకుండా పనిచేస్తున్నారు తన రాకవిషయమై కబురుపంపి, లోపలికివెళ్ళి రామారావు అరవైఏండ్ల పెద్దమనిషిముందర నిలబడ్డాడు. ఆయన తెల్లని దుస్తులనుధరించి తన పనిని చూచుకొంటున్నాడు. రామారావు

కాతనియందు మంచి అభిప్రాయం కలిగింది మర్యాదగా నమస్కారంచేసి తాను వచ్చినపనిని తెలియజేశాడు. అయ్యరీ రీతిగా చెప్పాడు

" నాదగ్గరకో కక్షిదారుడు వచ్చాడు. అతడు ఒక నూతన పరిశ్రమను స్థాపించడానికి అనుమతిపత్రాన్ని పొంది ఆపనికి పూనుకొన్నాడు. ఆ ఉద్యమానికి అయిదారు వేల రూపాయల మూలధనం కావలసి వుంటుంది. డబ్బు పెట్టుబడి పెట్టినవారు అతనితో సమానమైన హక్కుగల భాగస్థులవుతారు. వీరికి రోజుకు రెండుమూడు గంటలు వర్తకవిషయమై అధికారం చేయవలసి ఉంటుంది. అతడు సరుకు పరిశ్రమలో మార్గదర్శిగా పనిచేస్తాడు అవిగో! వాటికి సంబంధించిన కాగితాలు! మీరు యింటికి తీసుకొనివెళ్లి చూడండి" అంటూ ఒక కట్టను చేతి కిచ్చాడు. రామారావు యింటికెళ్ళి వాటిని జాగ్రతగా పరిశీలించాడు. Prospectus లో రెట్టింపులాభం వచ్చేటట్టు కనపడ్డది. ఆ వ్యవహారంలో ప్రవేశించి లక్షలు సంపాదించవచ్చు ననుకున్నాడు. అతనికి స్పష్టమైన గట్టినమ్మకము కలిగింది. ఎంతో సంతోషపడ్డాడు. ఆ నూతన పరిశ్రామికుడు బనాతుగుడ్డలను విరివిగా ఎక్కువ అందంగా తయారుచేసే రహస్యం కనిపెట్టాడు. దానివల్ల అతడు మంచి సరుకు తయారుచేయడమే కాకుండా కొద్దిపాటి ధరల కమ్ముతాడు. కొద్ది పెట్టుబడితో ఎంతో లాభం వచ్చేటట్టుంది. కాత్యాయినితో సంగతి అంతా చెప్పాడు. ఆమె హృదయపూర్వకంగా ప్రోత్సహించింది.

ఆమరునాడు సీతారామారావు మళ్లీ శేషాద్రి అయ్యరింటికి వెళ్ళాడు. అయ్యరాతణ్ణి మర్యాద చేశాడు.

" అయ్యా! ఈ వ్యవహారములో చాలా మంది షాహుకార్లు మూలధన మివ్వడానికి కనిపెట్టుక కూర్చున్నారు. కాబట్టి మీసంగతి త్వరగా తేల్చండి" అని అయ్యరన్నాడు.

" కాని, మీ కక్షిదారుడు ఆనూతన పరిశ్రామికునియొక్క గౌరవార్హతకు మీరు ఉత్తరవాదు లవుతారా? " అని రామారావు ప్రశ్నించాడు.

" అదేమిటి అలా అడుగుతారు? నేను ముప్పైయేండ్ల పైనుంచి యీ న్యాయవాద వృత్తిలో ఉన్నాను. కాని, ఎన్నడూ అన్యాయానికీ మోసానికీ సంబంధించిన వ్యవహారాలకు చోటివ్వలేదు. నాకక్షిదారుడి పేరు — మాణిక్యం అరుణాచలం చెట్టియార్. అతడు గౌరవార్హుడు న్యాయాన్యాయ విచక్షణ కలవాడు. మీరు వెళ్ళి ఆయనతో స్వయంగా మాట్లాడండి" అంటూ చెట్టియార్ పైవిలాసాన్ని వ్రాసి యిచ్చాడు శేషాద్రి అయ్యరు. రామారావాయనదగ్గర సెలవు తీసుకొని అరుణాచలం యింటికి వెళ్ళాడు. అతడు నలభై యేండ్లవాడు. విలువగల దుస్తులను ధరించాడు. రామారావును అతివినయంగా ప్రాణస్నేహితుడల్లె మర్యాదచేశాడు. అతడు చేసిన మర్యాదవల్ల రామారావుకు అంతమంచి వాడులేడని తోచింది. తరువాత ముఖ్య విషయాన్నిగురించి మాట్లాడారు. దాని వివరమంతా కాగితంమీద తేనెలొలికే భాషతో అరుణాచలం చూపించేటప్పటికి అమాయకుడు రామారావు పుబ్బిపోయినాడు. ఏమీ ప్రశ్న వేయకుండానే అతను చెప్పినదానికంతా ఒప్పుకొన్నాడు. వ్యవహార విషయ ప్రయత్నాలు అవ్యాహతంగా జరిగిపోయాయి. అరుణాచలం రామారావుల స్నేహం బాగా వృద్ధి

పొందింది. పదిహేను రోజులలో వారిద్దరి భాగ విషయమైన దస్తావేజు శేషాద్రిఅయ్యరు ఎదుట వ్రాయడమైంది. తక్షణమే రామారావు ఆరు వేల రూపాయలు బ్యాంకిలో వారిద్దరిపేర జాయింటు కంపెనీకిగాను జమకట్టించాడు. ఆతరువాత అరుణాచలంశెట్టి మంచివ్యాపారస్థలం కనుక బెజవాడలో ఒకపెద్ద కాంపౌండు గల మేడ అద్దెకుతీసికొని యంత్రాన్ని స్థాపించ డానికి వెళ్లిపోయినాడు. వరుస వందు ... నిలువచేయడానికి గాను ఒకయిల్లు తీసుకొని రామారావు చెన్నపట్టణంలోనే ఉండిపోయి నాడు. కొన్ని నెలలవరకు ఉభయపక్షాలవారికి తృప్తికరంగానే ఉన్నది. అరుణాచలం బెజవాడ నుంచి ఉత్తరాలు రాస్తుండేవాడు. చివరకు యంత్రము పని మొదలుపెట్టడానికి తయారుగా ఉన్నదని రాశాడు. ఏలాగో యింకా ఎక్కువ సొమ్ము కావలసినట్టు కనపడ్డది. రామారావు శేషాద్రి అయ్యరుతో మాట్లాడి యింకా నాలుగువేల రూపాయలు వాటి వినియోగం అరుణాచలం యిచ్ఛమీద వదిలేసి జమకట్టాడు. ఈ రెండో మొత్తం జమకట్టినప్పటినుంచి ఒక్క అక్షరమైనా రాలేదు. రామారావు బ్యాంకికి వెళ్ళి కనుక్కొన్నాడు. సంగతంతా మొదట్నుంచీ సరిగాలేదు. తాను మొదటకట్టిన మొత్తాన్ని చెక్కులమూలకంగా అప్పుడప్పుడు అరుణాచలం తీసుకొన్నాడు. రెండవపర్యాయము డబ్బుకట్టిన నాలుగోరోజునే మొత్తమంతా ఒకేపర్యాయము తీసుకొని అదృశ్యుడైనాడు. ఇంకా విచారణచేయగా శేషాద్రి అయ్యరే సొమ్ముకోసము చెక్కులు బ్యాంకిలో యిచ్చినట్టు తేలింది. ఒక్కక్షణమైనా ఆలస్యం చేయకుండా అరుణాచలాన్ని చూదామని బెజవాడకు ప్రయాణమైపోయాడు. అక్కడ అతడను కున్నంత పనీ జరిగింది. అరుణాచలం అనేవాడి వల్ల యేవిధంగానూ అద్దెకు తీసుకొనబడలేదు. వారిద్దరిపేరుతో యేయంత్రాగారమూ స్థాపించ బడలేదు. కాని — అరుణాచలం ఒకమేడలో హాయిగా కొన్నినెలలు కాలక్షేపణచేసి నెలా పదిహేను రోజులకిందట వెళ్ళిపోయినాడనీ ఎక్కడఉన్నదీ తెలియదనీ, కొందరివల్ల తెలిసింది. నీమతగురు మోసగాడు తన్ను ముంచివేశాడని అతనికింత సందేహం లేకపోయింది. దీనికి సూత్రధారుడు శేషాద్రిఅయ్యరేనని గట్టినమ్మకం కలిగింది. మళ్ళీ చెన్నపట్టణం వచ్చేశాడు. అక్కడ అడుగు పెట్టడముతోటే శేషాద్రి అయ్యరింటికి వెళ్ళాడు. అయ్యరు రామారావు మనసులోవున్న ఆందోళన గ్రహించనివాడివలె యెప్పటిరీతిన కుర్చీమీద కూర్చోమన్నాడు.

"మీ స్నేహితుడు అరుణాచలం శెట్టియార్ అతిదుర్మార్గుడు. మోసగాడు" అని పెద్దగా అరచాడు రామారావు.

"అటువంటి భాష మాకార్యాలయములో సహించడానికి తగనిది" అని మొగము ముడుచుకొని నిమ్మళంగా జవాబుచెప్పాడు అయ్యరు.

"సహించనీ; సహించకపోనీ; యిటువంటి సందర్భంలో నేను తప్పకుండా యిటువంటి భాషనే ఉపయోగిస్తాను" అని రామారావు "అరుణాచలం చెట్టి నాకొక్కపర్యాయంగా పదివేల రూపాయలు గుండంవేశాడు. నీమూలకంగా - నీవుచెప్పిన ఆలోచనలమూలకంగా - నేనిట్లా పట్టపగలే - క్రూరంగా మోసగింపబడ్డాను - నీచంగా కొల్లగొట్టబడ్డాను" అన్నాడు.

నిష్కర్షంగా: నీ అరవులుచూస్తే ఏహ్యభావముతో అవతలికి తరిమివేయాలని బుద్ధిపుట్టున్నది. నాగౌరవము, ప్రతిష్ఠ యీనగరమంతా వ్యాపించింది. నిన్నగాక మొన్న వచ్చిన ఒక కొత్తవాడివల్ల నాగౌరవానికేమీ భంగం కలుగదు. మొట్టమొదట అరుణాచలంయొక్క విలాసాన్నివ్వమంటే యిచ్చాను. నీవ్యాపార విషయకమైన యేర్పాటులన్నీ అతనితోనే చేసుకొన్నావు. మీరు ఉభయులు నాదగ్గిరికి వచ్చి భాగవిషయకమైన దస్తావేజు వ్రాయమంటే వ్రాశాను. అంతకన్న నాదేముంది?" అని అయ్యారన్నాడు.

"కాని - నీవు నీస్నేహితుని విషయంలో యెంతో న్యాయమూర్తంటూ గొప్పగా చెప్పావు!" అని ప్రశ్నించాడు రామారావు.

"అవును. అతడు నాకు నీవడిగిన ఋణం వరకు యెలా కనపడ్డాడో అలా నీకు చెప్పాను కాని, అతడు చచ్చిపోయేవరకు యిలా వుంటాడని జ్యోతిషము చెప్పానా?" అని అయ్యారు అన్నాడు.

"ఛీ! హేయమైన కుక్కము సిగ్గులేని మొండివాడన" అతని కన్నులు యెఱ్ఱపడ్డాయి "నన్ను అన్యాయంగా మోసగించడానికి కుట్ర మీరుపన్ని నామీద తెచ్చారు కాని — మీ నిజము ——" అని రామారావింకేమో అనబోతుండగా అయ్యారడ్డువచ్చి "అరుణాచలం పారిపోవడంవల్ల నీకెంత నష్టమో నాకంత నష్టమే వున్నది తెలుసునా?" అని జయసూచకంగా నవ్వుతూ అన్నాడు.

కోపగద్గదిక స్వరంతో రామారావు "సేవకనేమా! నీవే వాణ్ణి చేతులోవుంచుకొని ఆటలాడుతున్నావు" అని అరచాడు.

"మీజాయింటు బాధ్యతనుగురించి యిలా అవుతుందని యిదివరకే అనుకొన్నాను." అని రామారావువంక క్రూరంగా చూస్తూ జవాబు చెప్పాడు అయ్యరు.

ఆమాటలువిని వులిక్కిపడి "ఏమిటీ? ఏమనుకొన్నావు?" అని ప్రశ్నించాడు రామారావు.

"ఏమనుకొన్నానా? నీభాగస్థుడైన అరుణాచలం నాదగ్గిర advance గా తీసుకొన్న ఎనిమిదివేల రూపాయల మొత్తమువరకు మీ acceptance లను నేను discount చేసుకొన్నాను. ఆ exchange bills ను వ్యాపారము మధ్యలో తోసివేశాను. వాటిని చెల్లించవలసిన సమయము రాగానే నేను తీసుకోలేనని చెప్పేస్తాను. అప్పుడు దస్తావేజు ప్రకారంగా యీ వ్యాపారంలో నీవు ఎనిమిదివేల రూపాయల మొత్తమును బ్యాంకిలో చెల్లించడానికి నీవు బాధ్యుడివవుతావు" అని అయ్యారన్నాడు.

ఆమాటలు వినంగానే రామారావు నోటవెంట మాటలేకుండా కుంగిపోయినాడు. వారు చేసిన కుట్ర అంతా భయంకర రూపము తాల్చింది. మళ్ళీ అయ్యరు "నీవు భాగస్థుడవైనందున ఆ భాగవిషయకమైన దస్తావేజులన్నీ క్రమమైన కట్టుబాటుతో వ్రాయబడినందున అరుణాచలానికి మీయిద్దరి పేరుతో బిల్లుల మీద సంతకం చేయడానికి అధికారముండడమే కాకుండా నీవుమాత్రం మీయిద్దరిలో నీకువున్న నీబాధ్యతను పోగొట్టుకొనడానికి పోట్లాడలేవు. ఎంత మాత్రము వీల్లేదు" అన్నాడు.

"అయ్యయ్యో! ఎంత మూర్ఖుడినైపోయినాను! ఎంత రాక్షసుడవైపోయినావు!! పట్టి ఛండాలుర వలలో నాగ్రహచారంవల్ల చిక్కుపడి అన్యాయంగా కొల్లగొట్టబడ్డాను"

అంటూ వుండగా రామారావు వంక తీవ్రంగా చూస్తూ అయ్యరు లేచి "సీతారామారావు! ఇదిగో నావిషయమై నీవు పిచ్చిగా వాగవద్దు. నా గౌరవం యీ ప్రాంతాల్లో బాగా ప్రతిష్ఠాపనయింది. నాప్రవర్తన మంచిదని అందరికి విదితమయింది నీవు బొబ్బలు పెట్టినంత మాత్రంచేత నాకేమీ లోటులేదు. నాకీ యీ కట్రలో చెప్పుకొనడానికి కోర్టులో బోలెడంత వున్నది నీతో సమానమయిన భాగస్థుడు నాదగ్గిర ఎనిమిదివేల రూపాయలు అడ్వాన్సుగా తీసుకొని పారిపోవడం చూస్తే అందరికి అనుమానం కలగుతుంది. నీచేతుల ముట్కి వస్తుంది కోర్టులోనుంచి బయటపడవు. అందుచేత నే చెప్పబోయే———" అని యేమో అనబోతుండగా రామారావుకు కోపంచేత ఒళ్ళు తెలియక "ఛీ! దౌర్భాగ్యపు కూతలు నీస్నేహితుడి పోకిరితనానికి—దొంగతనానికి—నన్ను చూచి చూడకుండా ఊరుకోమనడానికి నీకు నాలుక ఎలావచ్చింది. నీవే చెక్కులను బ్యాంకికి పంపి డబ్బు తెచ్చుకొని— "అంటూండగా—" అవును. ఎవ్వడు తెచ్చిన వవ్వాడే అరుణాచలానికి పంపించివేశాను" అని అయ్యరు బింకంగా తల తిప్పుతూ రామారావు ఒళ్ళు మండిపోయేటట్టు యిప్పటికి మన సమావేశ మాపివేశాము" అన్నాడు

"సరే! దయ అన్నమాట లేని పాపిష్టివి! గోముఖవ్యాఘ్రానివి!! Unscrupulous fellow Treacherous miscreant నీముఖం చూస్తే పాపం చుట్టుకొంటుంది." అని రామారావు వాకిట్లోకి వెళ్ళి గుమాస్తాలతో "మీ రీ భూలోకంలో నీచాతినీచుడు అతిదుర్మార్గుడైన వాణ్ణి చూడాలనుకొంటే మీ యజమాని ముఖం చూడండి" అని అరచి వెళ్ళిపోయినాడు. అతను క్రోధ దుఃఖాలకు జడిసి పోయినాడు.

కాని —యింటికిపోయి తన ప్రియభార్య బిడ్డల ముఖమెట్లా చూస్తాడు? నాశనము! సర్వనాశనము!! వారి చెవుల కీ మాట లెంత ఘోరంగా వుంటయి? ఈ ప్రపంచంలో గౌరవమూ దిక్కూలేక ఒంటిపక్షి అయిపోయిన వాడైతే ఒక్కడు కూర్చొని యీ మాటలు పారాయణము చేయవచ్చునుగాని — సలక్షణమైన సంసారం లక్ష్మి భగవంతునిగా నమ్ముకొన్న భార్య — చిలకల్లాంటి బిడ్డలు — గలవాడి కీ మాటలు — వారితో చెప్పేటప్పుడు వాడి హృదయంలో ఒకయినుపకొర్రు మ్రోగక కాల్చి తిప్పినట్టుండదా? కాత్యాయని యిదివరకే అరుణాచలం దగ్గరనుంచి వుత్తరాలు రాకపోవడంవల్ల రామారావు పడే ఆందోళన అంతా చూసి, యిది ఘోరంగా పరిణమిస్తుందని గ్రహించింది. బెజవాడ వెళ్ళినందుకు కారణము తెలుసుకొన్నది. కాని పర్యవసానము మాత్రం మెఱుగదు. ఈ దుఃఖవార్తను తెలుపవలసిన విధి రామారావుమీదనే వున్నది. ఇంటికి వెళ్ళగానే అతని మనోవ్యధ ముఖభావాలను బట్టి విదితమయింది. గాయపడిన అతని హృదయాన్ని కలతలేని శాంత ముఖముతో కప్పిపెట్టలేక పోయినాడు. కాత్యాయని కొంప మునిగిందనుకొన్నది. ఎన్నో ప్రశ్నలడిగింది. అతడు జవాబు చెప్పలేదు. ఆఖరికి "నన్ని విధంగా అనిశ్చయావస్థలో కష్టపెట్టకండి" అని కాళ్ళమీద పడి ప్రార్థించింది. అంతా చెప్పివేశాడు. అరుణాచలం పదివేల రూపాయలు దోచుకొన్నది—ఇంకా శేషాద్రి అయ్యరుకు ఎనిమిదివేల రూపాయలు బాకీ

యివ్వవలసినదీ అంతా చెప్పాడు. ఆరేమోనిగిరి వేలమూపాయలతో ఇదివరకు ప్యాంకిలో కట్టిన మొత్తాని కమ్మిన ఆ స్థితిలో మిగిలిన పెద వడ్లపూడిలో వున్న రెండెకరాలు, అయిదెకరాల పొలమూ పోగా తాము తన సంసారము ఏమీ లేకుండా మిగిలిపోతారు. అటువంటి సమయమున భార్యయొక్క ప్రోత్సాహపుమాటలు అమృతసమములు కాబట్టి—

తే॥ గీ॥ అఖిల దుఃఖ రోగార్తుని కౌషధంబు
సురుచిరంబుగ భార్యయే చూవె యెంచు
నొవర భార్యాసమౌషధంబైన యున్నవాని
కెంత లావడలయ్యును నెమకి పడవు

శ్రీ మహా భారతము — నలచరిత్రము

కాత్యాయనియొక్క ఓదార్పుల వల్ల కొంత మనస్సులో శాంతి తెచ్చుకొని స్థితిగతుల విషయమయి ఆలోచన అడగడానికి తన న్యాయవాది దగ్గరకు వెళ్ళాడు.

రామారావు తనను వదలి వెళ్ళగానే కాత్యాయని ఏకాంతములో దీర్ఘంగా ఆలోచించింది. "నేను వెళ్ళి అయ్యగారు కాళ్ళ మీదపడి బిడ్డల యొక్క భావిదుస్థితినిగూర్చి యేడిస్తే ఆయన హృదయం కరగి దయతలుస్తాడేమో! ఆయన మంచివాడైతే నాభర్తే తొందరపడ్డారేమో!" అనే ఆలోచన ఆమెకు తోచింది. అందుకు గాను నిశ్చయపరుచుకొన్నది. తానొక్కతే పరాయి యింటికి పోవడానికి చాలాసేపు భయపడ్డది కాని తన పతి ప్రాణమానముల కొరకు ఆమె ప్రాణాలివ్వడానికైనా స్థిరపరచుకొన్నది. "నేనే నాభర్తను దేవునిలాగ పూజించి, భర్తయేతప్ప మిగిలింది లోకముకాదని యెంచే దాననయితే రక్షించడానికి దేవుడురాడా? పంచభూతాత్మికమైన ప్రకృతి తోడుపడదా" అని గుండె దిటవుపరచుకొన్నది. వెంటనే పిల్లలిద్దరిని పొరుగమ్మ కప్పగించి తాను శేషాద్రిఅయ్యరింటికి ప్రయాణమైంది.

అయ్యగారు ఒక్కడు కూర్చుని వున్నాడు. అందుచేత "ఎవరో వచ్చారని" చెప్పగానే "లోపలికి రమ్మనమ"ని ఉత్తరువిచ్చాడు. కాత్యాయని మరుక్షణంలో అయ్యరెదుట నిలువబడ్డది. ఆమెకు భయం వేసింది ఇంతవరకు పరాయి పెద్దమనుష్యుల ముఖం చూసి యెరుగదు. వెంటనే ధైర్యం తెచ్చుకొని "అయ్యా! నాభర్త విషయంలో చెప్పుకోవడానికి వచ్చాను. వారి స్థితి మీరు దయతలుస్తేనే తప్ప సర్వనాశనమై పోతుంది" అన్నది.

"నీభర్త రామారావు అన్నరానిమాట లని, నాగౌరవానికి భంగం కలిగేటట్టు నాగుమాస్తాల ముందరకూడా నన్నుపట్టుకొని తిట్టాడు" అని [illegible] తలఊపుతూఅన్నాడు.

ఆమె కళ్ళనీళ్ళు కపోలాలమీదుగా కారుతూండగా "నిజమే; కాని, అయ్యా! కష్టసుఖాలను అనుభవించడానికి ప్రాపంచక రంగంలోకి దిగబోతూన్నపుడు దురదృష్టదేవత గడపలోనే కరుణారహితంగా తన్నేటప్పటికి, వారికి కష్టముతోచి అన్నారేమో! మీరు మాయందు దయవుంచి, పోనీ మాకొరకు కాకపోయినా, చిన్నిబిడ్డల ముఖాలు చూచైనా క్షమించ కోర్తాను" అన్నది.

"ప్రభుత్వపువారి చట్టాలిటువంటి వాటికి చోటివ్వవు కాని, అయినా Law పుస్తకాలన్నీ తిరగేస్తాను. నాకేమీ అభ్యంతరంలేదు" అని అయ్యరన్నాడు. ఆమాటలువిని కాత్యాయని తానొక వల్లరాయితో మాట్లాడుతున్నానని,

బిడ్డలు గనిపెంచిన మానవ్యునితో కావని తెలుసుకొన్నది. చివరకు "పోనీ! మీకిష్టమైన యెనిమిదివేల రూపాయలకూ తొందరపడ్కుండా ఉంటారా?" అని అడిగింది.

శేషాద్రిఅయ్యరు దృక్కులు కన్నీళ్ళు కారుస్తూన్న యిందీవరాల్లాంటి నేత్రాలనుంచి ముఖమంతా వ్యాపించాయి. వాడిపోయిన రోజాపుష్పంలాగా ఆమెవదనం మనోహరంగా వున్నది. ముఖకమలంలోవున్న మకరందాన్ని ఆస్వాదించడానికి గాను వస్తూన్న జమలిముక్తాలి బాగులిలాగా ముందరికివడ్డాయి ఆమె శ్యామల లాలకాలు లావణ్యనిధివలె విశాలలలాటము. సంపెంగపూవులాగ నాసిక, కోమలబింబాధరం, ఇట్టి సౌందర్య సాక్షాత్కారం ఎన్నడూ అనుభూతం కాలేదు. అతని కటాక్షాలను క్రిందికి ప్రసరించాడు. ఆవక్షస్థల వైభవం వర్ణనాతీతం నిరుపమానం, అమ కేశ్వర ప్రస్తుతిపాత్రం, అయ్యరు చలించిపోయినాడు. సన్నని నడుము కుదురైన పిరుదులు, ఆసౌందర్య వైభవమంతా ముద్దులొలుకుతున్న పాదపల్లవాలతో అంతమైంది. ఆపాద శిరఃపర్యంతము పరిశీలించాడు. లతానదృశ సువర్ణవిగ్రహం. రామారావు సౌందర్యాన్ని మనసుకు తెచ్చుకున్నాడు వారిద్దరిలో యెవరు యెక్కువ సుందరస్వరూపులో నిర్ణయించుకోలేక వారి దాంపత్యానికి మెచ్చుకొన్నాడు. ఆశృంగారరూప సదంర్శనమువల్ల ప్రాదుర్భవించిన మోహాంబుధిలోపడి మునుగుతూ తేలుతూ కొట్టుకుపోతున్నాడు.

"నీభర్తమీద నీకెక్కువ ప్రేమసుమా!" అని కంఠస్వరంలో వెనుకటి బింకాన్ని విడిచి తియ్యగా అన్నాడు.

"ప్రేమయేకాదు. పుష్పాలుపెట్టి వారి పాదాలకు పూజ చేస్తాను." అన్నది కాత్యాయిని.

"అతని విషయంలో నీవేమిచెయ్యడానికైనా సిద్ధపడి వున్నావనుకొంటాను?" అన్నాడు యింకొంత దయగా అయ్యరు.

"అవును. నా అధీనంలో వున్న దేదైనా సరే! నాభర్త సంతోషానికి సౌఖ్యానికిగాను వినియోగిస్తాను." అని అమాయకురాలు కాత్యాయిని దృఢంగా జవాబుచెప్పింది.

"నీ అధీనంలో వున్న దేదైనాసరే! తప్పకుండా వినియోగిస్తావా?" అని అయ్యరు లేచి చిరునవ్వుతో దయారసం వొలుకుతూన్నట్టు "బాగా ఆలోచించుకో! ఏదైనాసరే నీ అధీనంలోది?" అన్నాడు.

కాత్యాయిని దృఢంగా తల వూపింది.

"అట్లా అయితే యీ షరతుమీద" అంటూ ఆమె చేతిని పట్టుకొన పోయినాడు. కాత్యాయినికి విపరీతమైన భావమొకటి మనోకాశాన మెఱసింది. ఒక పెద్దపులి పంజానుండి తప్పించుకొన్నట్టు చేతిని తప్పించుకొని, ఆమె భయంతో ఒక్క కేక వేసి, తనను బలవంతంగా ఆపడానికి అయ్యరు తలపెట్టక పూర్వమే గది విడిచి బాల కురంగములాగా చెంగున దాటిపోయింది.

కాత్యాయిని హృదయం హృదయంలో లేదు రోష కోపాలతో ఆమె మనసు తల్లడపడుతూండగా యింటికి చేరింది. పది నిముషాలకు రామారావు వచ్చాడు. ఆమె స్థితికి కారణమడిగాడు. కాత్యాయిని భర్త కౌగిటిలోచేరి, కన్నీళ్ళు కారుస్తూ జరిగిన సంగతంతా చెప్పింది. మనసులోవున్న దుఃఖాన్నంతా వెళ్ళబోసింది. తన ప్రియమైన భార్య తననింతవరకు పూజచేసిన

కాత్యసాధముడి చేతిలో అవమానం పొందిందని తెలియగానే మనసుకు నూతనగాయంవల్ల పిచ్చి యెత్తి అయ్యరు నప్పుడే చావమోది, కూనీచేసి రావలెనని యింట్లోనుంచి బయటికి కురుకపోయినాడు. కాని కాత్యాయిని అడ్డమువచ్చి రోజులు బాగుండనప్పుడు యెవరేమన్నా వూరుకోవాలెననీ, శతృవులైన వారితో పోట్లాటలోకి దిగి యింకా కొత్తకష్టాలకు పాల్పడవద్దని వెళ్ళనీకుండా కాళ్ళు పట్టుకొని ప్రార్థించింది. రామారావు మనసు తిరిగింది. కోపం వచ్చినప్పుడు ఆలోచనకలిగి ప్రవర్తిస్తానని వాగ్దత్తముచేశాడు. మనసు కొంత శాంతపడ్డతరువాత తన న్యాయవాదితో జరిగిన సంభాషణంతా చెప్పాడు.

ఆతడు రామారావుతో యిలా అన్నాడు.

“నీవు అరుణాచలంవల్ల, శేషాద్రి అయ్యరువల్ల దోచివేయబడ్డ మాటమాత్రం బాగా కనుపడుతున్నది. కాని యీవిషయంలో వారిద్దరి పన్నిన కుట్ర అని మాత్రం కోర్టువారి యెదుట రుజువుపర్చుకోలేవు. కాని నేను నిశ్చయంగా చెప్పే ఆలోచన యేమిటంటే అయ్యరు ఎనిమిది వేల రూపాయలనిమిత్తం బిల్లులను పంపినప్పుడు నీవు డబ్బు చెల్లించక తిరగకొట్టు. ఆడబ్బునీవు చెల్లించే విషయంలో అయ్యరు కోర్టుకెక్కినపుడు ఉన్న యదార్థమంతా మొఱపెట్టుకొని వీలైనట్లా అయ్యరుపని పట్టిద్దాము.”

రామారావాన్యాయవాది చెప్పినట్లా చేయడానికి ఒప్పుకొన్నాడు. ఆ వ్యవహారం ప్రస్తుతమలా వుండిపోయింది. కాని అతని ప్రవర్తనలో దారుణమైన పరిణామము సంభవించింది. అతనికి గలిగిన కష్టాన్ని తలపోసి దీర్ఘయాతనకు లోనైనాడు. అతనికి దారాపుత్రులవల్ల అనుభవించే సౌఖ్యం మాయమైపోయింది. అతనికి కోపం వృద్ధి అయింది. ఏమీలేని దానికికూడ కోపగించుకొనేవాడు. శుద్ధ వెఱ్ఱివాడైపోయినాడు. ఎప్పుడూ లేనిదంతా చూసి కాత్యాయిని రహస్యంగా యేడ్చేది. కాని అతని ముందర మాత్రం ధైర్యంగావుండి అతనికి శక్తికొలది ఉత్సాహముకల్పిస్తూయిదివరకుకన్న యెక్కుడు శ్రద్ధా భక్తులతో ఉపచారాలు చేసేది. అప్పుడు కాపురమున్న యిల్లు విడిచి యింకా తక్కువ అద్దెగల యింట్లో కాపురముండి ఖర్చు తగ్గించి జాగ్రత్తగా వాడడానికి యెన్నో విధాల బతిమాలింది. అవన్నీ వ్యర్థమైపోయినయి. మీదుమిక్కిలి కోపాన్ని గూడ ప్రజ్వలించినయి. అతడామె నంతటితో ఆప్రసక్తి మానివేయవలసినదిగా శాసించాడు. ఇలా వుండగా యాత్రలన్నీ సేవించి ఉన్నడబ్బంతా వినియోగించి, వీరికోసం వెతుక్కుంటూవచ్చింది కాత్యాయినితల్లి. రాగానే వీరి ప్రస్తుతపుస్థితంతా వినేటప్పటికి ముసలమ్మ గుండె పగిలింది. ఇక అన్నం నీళ్ళు ముట్టుకోకుండా యెప్పుడు యేడుస్తూ అయిదు రోజులు పండుకొని ఆరోజున చచ్చిపోయింది. ఈ దుఃఖావస్థలో కాత్యాయినికి తల్లి మరణం యెలావుందో నేను చెప్పలేను. రామారావు కూడా చాలావిచారించాడు. ఆమెకు దహన సంస్కారాలన్నీ గావించాడు. అంతా పూర్తయ్యేటప్పటికి, అయ్యరుకివ్వవలసిన ఎనిమిది వేలరూపాయలకు బిల్లులువచ్చినయి. తన న్యాయవాది సలహా ప్రకారం వాటి మొత్తం చెల్లించకుండా అగౌరవపరచాడు. దానికిగాను వెంటనే అతన్ని ఖయిదు చేశారు. కేసుయొక్క విచారణలో తనపక్షం సమర్థించుకోవాలని స్థిరపఱచుకొన్నాడు కాబట్టి తగాదాలో వున్న సొమ్మంతా కోర్టులో కట్టి విచారణ అయ్యేంతవరకు కాను

ఖైదులో వుండకుండా తప్పించుకొన్నాడు. కాని దొంగవలె ఆరోపించి నేరపైన కఠినంగా చూడబడ్డందుకు అతడు మహావమానమున తల యెత్త లేక పోయినాడు. అతనికి భార్యాబిడ్డలమీద వున్న మమకారము మొండిబడిపోయింది.

కాత్యాయిని ఆయిల్లు వదిలేసి యింకా తక్కువ అద్దెగల యింట్లో ప్రవేశించి ఖర్చు తగ్గిద్దామని మళ్ళీ భర్తను ప్రార్థించింది. కాని రామారావాలోచనకు ఒప్పుకోలేదు. అతడు తన వ్యాజ్యంలో తప్పకుండా గెలిచి, పోయిన డబ్బును సంపాదించాలిననీ పట్టుపట్టి కూర్చున్నాడు. తాను తప్పక గెలుస్తాననీ, న్యాయమే యెప్పటికైనా జయిస్తుందనీ యెంతో కాత్యాయినికి ధైర్యం పురిగొల్పాడు. అందుకని ఆమె నిర్భయంగా విచారణ రోజెదురుచూచింది. ఇరుపక్షాలవారు సలహాలు తీసుకొని తయారుగావున్నారు. శేషాద్రిఅయ్యరు చాలా యేండ్ల నుంచీ న్యాయవాదిగా పనిజేస్తున్నాడు. మంచి పేరుమాత్రం సంపాదించాడు. అందుచేత అక్కడవున్న స్నేహితులు లెక్కినవారు యెవరూను, పచ్చిదొంగ అరుణాచలానికి కుట్రలో తోడుపడ్డాడని యెవరూ నమ్మలేదు. అయ్యరు తనను అరుణాచలం యెనిమిదివేల రూపాయలకు మోసగించినందుకు, తాను (Joint responsibility) ద్వంద్వబాధ్యతక్రింద రామారావుమీద వ్యాజ్యము వేయడానికి అరుణాచల మతన్ని మోసగించినది నిజమేనా? అను విషయంలో అయ్యరు తన సాక్షులను రప్పించి సాక్ష్యము చెప్పించాడు. విచారణ అయింది. అయ్యరు పక్షమే తీర్పుచెప్పారు. ప్రపంచములోవున్న దుఃఖరోషాలకు స్థానమై రామారావింటికి వచ్చాడు. కాత్యాయిని తనపవిత్రహృదయంతో యెన్నోవిధాల ఓదార్చింది. అతని ఆవేదన మనోవ్యథ అతని ఆరోగ్యానికి శీఘ్రమే భంగం కలిగించినవి. అతడు మంచం పట్టాడు. తలపోటు జ్వరం బయలుదేరింది. గుండె చెదరిపోయిన కాత్యాయిని మంచి వైద్యసహాయం తీసుకొచ్చింది. అతనికి భయములేదని వైద్యుల నోటివెంబడి రావడానికి యేకువారాలు పట్టింది. ఈ మధ్యకాలంలో రామారావు భార్య, పిల్లల స్థితి తలపోసి యేడ్చేవాడు. వాళ్ళను రక్షించమని దేవుని ప్రార్థించేవాడు.

పాపం! కాత్యాయిని! నిర్భాగ్యురాలు! తన ప్రాణనాధుని జబ్బుస్థితిలో తెరచినకండ్లు మూసియెరుగదు. దిండుమీద తలబెట్టి పండుకొని యెరుగదు. ఉపవాసాలవల్ల విశ్రాంతి లేకపోవడంవల్ల, దుఃఖభారంవల్ల ఆమె కుంగిపోయింది. ఉన్న కొంచెముడబ్బు అయిపోవడంవల్ల ఆమెదిగులు అతిశయించింది. కాని రామారావుజబ్బు తిరుగుముఖం పట్టడంవల్ల ఆమె హృదయం తేలికపడ్డది. అతని ప్రవర్తన యెంతో నిమ్మళంగాను, దయగాను మారిపోయింది. తన చరిత్రఅంతా తలపోసి విరక్తుడై "కాత్యాయిని! మనకున్న ఆస్తికాస్తా ఊడ్చుకుపోయింది కాని, నేనింక యౌవనంలో ఉన్నాను. ఇంకా కొన్నాళ్ళకు సంపూర్ణస్వాస్థ్యము చిక్కుతుంది ఇక యేదైన రెక్కలకష్టంమీద డబ్బుసంపాదించి మిమ్ములను పోషిస్తాను. కష్టార్జితమైన సొమ్మువల్ల తిన్నతిండి యిదివరకు తిన్నదానికంటె యెక్కువ రుచికరంగా ఉంటుందేమో యెవరికి తెలుస్తుంది?" అన్నాడు. ఈమాటలు విని కాత్యాయిని భర్తను కౌగలించుకొని యేడ్చింది. తనభర్త తన్నోదార్చే అంతశక్తి గలవాడైనాడని సంతోషించి దేవుని కనేక

కృతజ్ఞతాపూర్వక నమస్కారా లాచరించింది.

అన్యోన్య గాఢానురాగము గల యీజంట ఒక సాయంకాలము మాట్లాడుతున్నారు. రామారావారోజునే యితరుల సహాయం లేకుండా యింట్లోనుంచి వరాండాలోకినడిచాడు. పిల్లబిడ్డకు ఆటలాడుకొంటున్నారు. అప్పుడు ముగ్గురు మోటమనుష్యులు మర్యాదన్నమాట లేకుండా లోపలికి తోసుకువచ్చారు. వాళ్ళు వచ్చినపని వెంటనేచెప్పారు రామారావు కోర్టులో చెల్లించిన ఎనిమిదివేల రూపాయల సొమ్ము బిల్లులమొత్తం మాత్రం సరిపోయింది. శేషాద్రిఅయ్యరు కయిన ఖర్చులనిమిత్తం మళ్ళీ రామారావు ఖయిదీ చేయబడ్డాడు. ఖర్చుల మొత్తం రెండువందల యాభైరూపాయలు ఆసంసారానికొక్క దమ్మిడీఆయినా లేదు. ఎటుజూచినా యేఆశలేదు. కాత్యాయిని ఒంటి మీది నగలన్నీ యిన్నాళ్లనుంచి యింటిఖర్చుకు రామారావు జబ్బులో వైద్యుడు మందులనిమిత్తం ఖర్చుపడిపోయినయి. ఇంటిలో ఉన్న సామానంతా అమ్మితే అంత మొత్తం వస్తుంది కాని, ఇంటివారికి వందరూపాయలవరకు అద్దె యివ్వవలసివుంది.

కాత్యాయిని ఆఅమీనాలను తనభర్తను అప్పుడు తీసుకొని వెళ్లవద్దనీ, యింకా కొన్ని రోజులు జబ్బు పూర్తిగా నయమయ్యేవరకు ఆపమనీ కళ్లనీళ్లతో ప్రార్థించింది కాళ్లమీద బడి బతిమాలింది. వారిహృదయాలు కరగలేదు "ఏమాత్రపుదినువు చూపించడానికి హుకుము లేద"ని స్పష్టంగా చెప్పేశారు. తన శక్తంతా ఉపయోగించి అరగంటసేపు ఆపేట్టుగా ఒడం బరచి తమ న్యాయవాది దగ్గిరకెళ్ళి మొర పెట్టు కొన్నది. కావలసిన సొమ్ము సహాయము కోరింది. ఆన్యాయవాది తెలివిగలవాడే గాని సంపాదన యేమీ లేదు, ఇంటి అద్దె రావడమే కష్టం, అటువంటివాడు సహాయము చేయ లేనని జాలిగుండెతో యేడుస్తూ చెప్పి, యాభై రూపాయలిచ్చాడు. ఆమాత్రపు సహాయానికి కాత్యాయిని మనసులో స్థైర్యం తెచ్చుకొన్నది. ఆదుఃఖాంధకారంలో ఆధైర్యమనే చిన్నదీపం కూడా ఆరిపోయింది, కొత్త కొత్త గందర గోళాలు మనస్సును వికావికలు చేసేస్తున్నవి. ఆమె యింటికి వచ్చేటప్పటికి తనభర్త అపాయ కరమైన దుఃఖంలో భయంకర తాపాన్ని అను భవిస్తున్నాడు. ఇవ్వవలసిన వంద రూపాయల అద్దెకూ యాభైరూపాయలిచ్చి వేసింది.

ఏమిటి గత్యంతరం? ఏమీలేదు, దిక్కులేనట్టి వారికి గలవాడొక్కడే దిక్కు, ఆమెకు కాళ్ళు గజగజ వణకిపోతున్నయి, తనకళ్ళముందర తన ప్రాణానికి ప్రాణం యమకింకరుల్లాంటివారిచేత బలవంతంగా లాక్కొని పోబడుతున్నాడు. తన బిడ్డలకోసం నాధుడికోసం, ఆమెధైర్యం వహించవలెననుకొన్నది, కష్టాలను యెదుర్కొనడానికి పూనుకొన్నది. అటువంటి సమయంలో మొగవాడు వయితేం ధైర్యం విడిచి కాయమనవలసి నప్పుడు ఆమె ఆదుఃఖావస్థలో ధైర్యం చిక్క పట్టింది. తన భర్తను ధైర్యవంతుణ్ణి చేసింది. నిర్మలాంతఃకరుణతో, అమృతసమమైన ప్రేమతో చెప్పిన ధైర్య వచనాలవల్ల రామారావు ఓర్పువహించాడు. తనప్రియభార్య నుదాహరణగా చూసుకొన్నాడు. ఈ మాత్రపు కష్టములోక తెక్కా అని గుండె దిటవు పట చుకొని మున్నాళ్ళ ముచ్చట బుద్బుదము మానవుడి జీవితమనుకొని విరక్తిచెంది వారి

వెంట ఖయిదీలను పెండ్లాము బిడ్డలసహితంగా ఉంచేవార్డర్ల గదుల్లోకి వెళ్ళిపోయినాడు.

కాత్యాయిని గంభీరహృదయ సముద్రంలో యేయే భయంకర తుపాను లెవరికెరుక? ఆమె యింటిలోవున్న సామానును యావత్తు అమ్మేసి యింటి అద్దె యింకా యితరములయిన చిల్లర బాకీలు తీర్చివేసింది. ఆమె అందరి దగ్గిరా సెలవు తీసుకొని చూసేవాళ్ళ గుండెలవిసి నీర వుతూండగా చిన్నకుమార్తెను యెత్తుకొని పెద్ద వాడు వెంటరాగా యే మాత్రము చలించక భర్తదగ్గరకి ప్రయాణమైంది. "అతిశుష్కమగు వస్తువుకైన రసమున్నది. అతినీచమగు వనికైన రసమున్నది. అగ్నిజ్వాలలకైన రసమున్నది. కాని అతిదుఃఖమునకు రసములేదు." ఒక చీకటి కొట్టులో రామారావొక చాపమీద పండుకొని వున్నాడు. పిల్లల నిద్దరిని భర్తకప్ప గించి తాను బజారుపోయి కావలసిన సామగ్రి తెచ్చుకొని వాటిని గదిలో అమర్చుకొన్నది. సామానంతా అమ్మగా వచ్చిన సొమ్ములో అప్పు లన్నీ తీర్చగా రూపాయిన్నర మిగిలింది. ఆ దిక్కుమాలిన సంసారానికి జీవనోపాధి నిమిత్తం యీ జగతీరంగంలో మిగిలింది ఆ రూపాయిన్నర మాత్రమే. అర్ధరూపాయి సామగ్రికొనడానికి వినియోగించి వాటి నింట్లో అమర్చుకొన్న తరువాత వాటివంక కాత్యాయిని దీర్ఘనిశ్వాస పూర్వకంగా చూసింది. అయ్యో! ఆ సంసారాని కెంత దురవస్థ సంప్రాప్తించింది. మహాభోగంలో తేలి ఆడిన కుటుంబం చివరకు ఖైదీలగదుల్లో దుర్భర యాతన ననుభవింపవలసి వచ్చింది. వెండి పళ్ళాలలో మృష్టాన్నం తిన్న సుకుమారమూర్తులు - నూకలగంజి కుండపెంకులలో వండికొని మూకుళ్ళతో తిని ముంత లతో తాగవలసివచ్చింది. వారేమేమి కష్టాలు పడ్డారో యెన్ని నీచావస్థలకు లోనైనారో వారికీ ఆ పరమాత్ముడికీ మాత్రమే యెరుక.

* * *

రోజులు బహునిష్ఠురంగా గడచినవి. అదృశ్య మెంత దుఃఖపూరితంగా వున్నది. చూసేవాళ్ళ కడుపులు చెరువులైపోతున్నాయి.

రామారావు బండబారిన హృదయంతో ఒక మూల కూర్చుని వున్నాడు. ఆ పిల్ల లిద్దరు అన్నంకోసం యేడుస్తున్నారు నగాల్లో బక్క బారిపోయిన వారి దేహాల్లో యేడ్వడానికి కూడా ఓపిక లేకుండా వున్నది. ఆ మహాతల్లి కాత్యాయిని కేవల మస్థిపంజరం. ఎంత చిక్కి శల్యమైనా పతివ్రతాతేజము మాత్రమా ముఖంలో తాండవిస్తూనేవున్నది. తన భర్తకు పిల్లలకు వున్నంతలో సమృద్ధిగా పెట్టి తాను తినక—రోజు కొక కమికెడన్నము ముంతెడు గంజితో కాలం గడుపుతూంది. సంస్కార మేమీ లేకపోడంవల్ల తుమ్మెద రెక్కల్లాంటి ఆమె తల వెంట్రుకలు యెఱ్ఱబడి బిరుసెక్కినవి. మాసినబట్టలో కట్టబడ్డ చంద్రకాంతమణిలాగా ఆమె దేహము మెరుస్తూంది. మెడలో మంగళసూత్రము తప్ప యితరమైన నగలేమీ ఆమె ఒంటిమీద లేవు. ఉత్తమకాంతాల లామ కుండ వలసిన పాతివ్రత్య లక్షణ భూషణ మామె కున్నపుడు భూషణాలు కాని, యితర భూషణాలు లేకుంటే మాత్రమేమి? నిరంతరం స్రవించే బాష్పధారలచేత ఆమసృణ గండ ఫలకాలమీద చారలేర్పడ్డాయి.

ఆమె పిల్లల జఠరాగ్ని చల్లార్చడానికి యేమైనా కుదువబెట్టి నాలుగు డబ్బులు తీసుకు వద్దామనీ పెట్టె వెతుకుతూన్నది

ఆ సంగతులను నేను వర్ణించలేను. వ్రాద్దామంటే కలం ముందుకు సాగడంలేదు.

కాని — వారి దుఃఖ చరిత్రలో భయంకర ఘట్ట మింకా ముందు వున్నది.

II

ఈ హృదయవిదారక దుఃఖగాథ – యీ మహాపతివ్రతచరిత్ర – నాకొక్కసారిగా తెలిసింది కాదు. దైవోపహతులైన వీరి హృదయాందోళనవల్ల అప్పుడప్పుడు వెలువరించిన స్వీయ చరిత్రలో కొన్ని తునకలు నా చెవినిబడ్డవి. వారిని దర్శనము చేసుకొని వారిదుఃఖావస్థలో ఐక్యమొందిన నా హృదయాన్ని వారి కర్పించి నా సహాయాన్ని అంగీకరించవలసిందని కాళ్ళ మీద పడ్డాను. అభిమానధనుడైన రామారావు మొదట సమ్మతించాడు కాదు. కాని — చివరకు కన్నెమ్మట నీళ్ళు చిప్పిలుచుండగా — హృదయం చెక్కుకుపోతూండగా "గుండు రావూ; భగవంతుడు మా కీ మహాసముద్రంలో నిన్నొకణ్ణి దిక్కుగా చూపించాడు. నీ ఋణం నేను తీర్చుకోలేను" అన్నాడు. నాకు ఏడుపు ఆగలేదు. చిన్నకుఱ్ఱాడిలాగ రోదించాను. నా హృదయం తేలికపడి ఒకవిధమైన నూతన ఆనందానికి స్థానమైంది. సంపూర్ణ కూడా సుఖమున్నదని అప్పుడే కాస్త తెలుసుకొన్నాను.

రామారావుకు బాగా స్వస్థత చేకూరింది. ఋణబాధ తీర్చుకుంటానుకొంటే సర్వనాశన మయిపోయి ప్రాణము లేక అంగలార్చుతున్న స్థితిలో దాన్ని యెలా తీర్చుకోగలడు? లేక ఆయ్యరు మనసు కరిగించ చూస్తారా. అది వట్టి భ్రాంతి. అది హృదయము కాదు, చింతమొద్దు. పాషాణహృదయుడయినా అయినట్లయితే యీ గుణదృష్టాంతముల దుఃఖపరంపరలకు కరిగి పోయేదే! — లేటవడ్డ ముఖాలు కలిగిన ముద్దు బిడ్డలను చూచుకొంటూ ఆయన కొంతవరకు ఏడుస్తూ వ్యథను అణచి వుండేవాడు. తాను కొట్లోనుంచి బయటికి వస్తే యెలాగయినా కష్టపడి పెండ్లాము బిడ్డలను పోషిస్తానని ఉత్సాహపూరితంగా అప్పుడప్పుడు అంటుండేవాడు. కాని —— రామారావును యేవిధంగానైనా యిప్పట్లో బయటికి రానుండా చేయాలని శేషాద్రి అయ్యంగారు విశ్వప్రయత్నం చేస్తున్నాడని రహస్యంగా తెలిసింది. బ్రహ్మరాక్షసివలె తన్ను పట్టి పేధిస్తున్న అయ్యరుమీద తీవ్రమైన కోపం వచ్చింది రామారావుకు. స్వస్థపడిన అతని హృదయానికి మళ్ళీ యిదొక క్రొత్త బల్లెపుపోటై తీవ్రంగా బాధించింది.

విచారణరోజు వచ్చింది. న్యాయవాదులను బాగా మేపి తీసుకొచ్చాడు అయ్యరు. విచారణ పూర్తిచేసి రామారావును వ్యతిరేకంగా వ్యాజ్యాన్ని ఋజువుచేసి సంవత్సరం ఖైదు విధించారు. అతని మనోవేదన భయంకరమై పొడకట్టింది. ఇంటికివచ్చి మంచాన్ని చేరి పండుకొన్నాడు. తీవ్రమైన జ్వరం తగిలింది. ఒళ్ళు తెలియకుండా జ్వరతీవ్రతవల్ల వాపోయి నాడు

కాత్యాయని! తలుచుకుంటే యిప్పటికింకా హృదయంలో వాతలు పెట్టినట్లుంది. భగవంతుడా! అంతటి సుకుమారశరీర – సుగుణరాశి పతిభక్తురాలు – ఆమెకా యిటువంటికష్టాలు!! తెల్లవారులూ భర్తకుపచారం చేస్తూ కంటిమీద కునుకు లేకుండా బాష్పబిందువులు కారుస్తూ కూర్చునేది. పడిన ప్రయాసకు ఫలితంగా

రామారావుకు జ్వరం పూర్తిగా తగ్గి స్పృహ రాగానే మృదుల వచనసరళితో ఆమెనోదార్చి ధైర్యం చెప్పాను. జ్వరం మళ్ళీ అంత హెచ్చుగా రాక పోయినా అతనుమాత్రం మానసముద్రింకిత విషాద సముద్రంలో మునిగిపోయినాడు. ఆ కేసు శాశ్వతంగా అవమానింపబడ్డాడనీ - తన జీవితానికో పెద్దకళంక మాపాదింపబడ్డదనీ- లోపల లోపల తలచుకొని కుమిలిపోతూ వుండేవాడు. నేనతన్ని నిమ్మళింపజేసి "ప్రతిసిన పనుము నీలో తుచ్ఛ వ్యక్తికి బలిఅయినావని సూచిస్తున్నది. కాని నీ గౌరవభంగం పోయిన తన యెక్కడా కనబడదు. నిజము పరమాత్మునికి తెలుసు. అందుచేత నీవిలా బాధపడకొద్దు" అని చెప్పాను. కాని దానిని తన మనసులోనుంచి పూర్తిగా తుడిచి వేయలేకపోయినాడు.

ఈ సమయములో నా రాబడికూడ చాల వరకు తగ్గిపోయింది. అందువల్ల ఆ హితభాగ్యులకు నాకోరిక ననుసరించి సహాయము చేయలేకపోయినాను. ఆ దంపతులకు నామీద ఆధారపడి వుండడము ఇష్టము లేకపోయింది. అందుకుగాను కాత్యాయని రాత్రింబగళ్ళు కష్టపడడానికి నిర్ణయించుకొన్నది. సమీపంలో వున్న పావుల్లోకిపోయి - కుట్టుపని - అల్లికపని - యేమైనా యింటికి తెచ్చుకొని చేస్తానన్నది. ఈమాటలు వినంగానే రామారావొక పెద్ద నిట్టూర్పువిడిచి కండ్లనీరు కారుస్తూ తలవంచుకొని "నేను బ్రతికుండగానే నాకుటుంబాని కిలాంటి అధోగతిపట్టింది! ఈ పాపిష్టికండ్లతో నాభార్యకూడ కష్టపడుతూంటే చూస్తూ ఊరుకోవలసిందేనా!" అన్నాడు. నా హృదయం వికారంతో అనిర్వచనీయమై పోయింది. కాత్యాయని భర్తకనేకవిధాల ధైర్యంచెప్పి తాను పేదరాలునని చెప్పుకోడానికి - ఏవిధమైన సిగ్గుగాని - నామోషీగాని లేదనీ, నిజమైన అవమానము - కళంకము - అన్యాయంలో అబద్ధంలో వుంటుందనీ గాఢంగా చెప్పింది. పాతివ్రత్యలక్షణంవల్ల ప్రకాశించే పవిత్రమైనట్టి కరుణముతో వేసుకొన్న ప్రియురాలి దీనాలాపముల కాతని మనస్సు సమాధానపడ్డది. తరువాత వారా గదివిడిచి సమీపంలో - మొలక - గోపాది మొదలగు శైదీల కుటుంబాలుండే గుడిసెల్లో ఒకదాన్ని ఆక్రమించుకొన్నారు. రోజురోజుకు వారిస్థితి బహు నీచమైపోయింది. కాదు, కాదు, నీచపరిస్థితులలోకి దిగింది. నీచత్వమే యెక్కడ వున్నది? బయటి ఆకారంలోనా? లేక హృదయంలోనా? ఎవరూ దిక్కులేక భిక్షాటనము చేసుకొంటూ గుడిసెలో వుండుకొని పరిశుద్ధ హృదయంతో భగవంతుని ధ్యానించుకొంటూ పరోపకారబుద్ధితో - సత్ప్రవర్తనతో కాలం గడిపే దరిద్రవ్యక్తిలోనా? లేక - డాబుసరిగా పైకి చక్కనివేషాలువేసి లోపల విషంపెట్టుకొని, తేనెలొలికేటట్లు పైకి మాట్లాడుతూ గోముఖ వ్యాఘ్రాలై అమాయకులను వశపరచుకొని "ఎవరికొంప తీతునా" అని అహోరాత్రాలు అష్టోత్తరజపం చేసే భాగ్యవంతునిలోనా?

కాత్యాయని ఉత్సాహపూరితంగా అన్నిటిని సమకూర్చుకొన్నది. ఆ గుడిసె నంతా బాగా శుభ్రంచేసి అలంకరించింది. ఆమెదృష్టి యెప్పుడూ భర్తమీదనే వుండేది. తరుచుగా ఆమె కనుగోళాల్లో ఒక్కొక్క బొట్టు బిందువు కూడుకుంటుండేది. నిరంతరం ఆమె యేదో ఒకపనిచేస్తూనే వుండేది. ఇటువంటి సమయంలో కూడా మాసిపోయిన చా[illegible] గాని లేక ఒనిగిపోయింది కాని పిల్లల ఒంటి

మీద వుండనిచ్చేదికాదు. ఆమె ఒక్క క్షణ మయినా వ్యర్థపుచ్చకుండా గృహకృత్యాలన్నీ నవరించికొని కుట్టుపనో అల్లికపనో చేసుకొంటుండేది. ఒక రాత్రి నాకు నిద్రపట్టక వేరే నా స్వంత పనిమీద వెళ్ళి వాళ్ళ గుడిసె పక్కగా రావడం తటస్థించింది. అప్పటికి దాదాపు ఒంటిగంట కావచ్చింది. ఒక చిన్న ఆముదపు దీపం వెలుగుతూంది. ఆశ్చర్యంతో లోపలికి చూసేటప్పటికి దాని ముందర కాత్యాయిని కూచొని ఉలెన్ అల్లుతూంది. నాకు గుండె బద్దలయిపోయింది. తన భర్తను పిల్లలను అన్ని విధాల సుఖపెట్టాలని ఆమె రాత్రిళ్ళు కూడా కష్టపడతూ తన ప్రాణాన్ని — యౌవనాన్ని — ఆరోగ్యాన్ని — వారి సౌఖ్యానికి ధారపోస్తున్నది. ఆదృశ్యం నా హృదయం యొక్క హృదయంలో శూలం లాగ పొడుచుకొన్నది. సాధ్వీమణులకు వారికీ లోకంలో యిలాంటి కష్టాలుంటాయి కాబోలు! నాకు వెళ్ళి పలుకరించాలని మనస్సు పుట్టలేదు. ఆరిన దీపములా యెందాకా వెలుగుతుందో దాని చూస్తూ దూరంగా నిలుచున్నాను. గంటలు ఒకటి వెంబడి వకటి దొర్లుకొని పోయినవి. ఆ దీప మారిపోయేటప్పటికి తెల్లవారు జాము నాలుగు గంటలయింది. ఆ మహా పతివ్రత పవిత్రనామాన్ని భక్తిపూర్వకంగా వుచ్చరించుకొని వక పెద్ద నిట్టూర్పు విడిచాను.

కాలక్రమేణ ఆమె చిక్కిపోతున్నది. ఆమె ఆరోగ్యం క్షీణించింది. ఉత్సాహం వెనక్కి తగ్గింది. అయినప్పటికీ ఆమె మునుపటిలాగ కులాసాగానే వున్నది. కాని అది సహజమైంది కాదు, బలవంతంగా తెచ్చిపెట్టుకొన్నది. పరిపూర్ణ పాతివ్రత్యం చిలికేటటువంటి భాగ్య - నిర్భాగ్యురాలై పోతూన్న తన హృదయాన్ని మరుగుపెట్టడానికి వేసుకొన్న ముసుగు —

శిక్ష విధింపబడ్డ సంవత్సరములో మూడు నెలలు గడచినవి. సరియైన - తిండీ - గాలీ - పరిశ్రమ - లేకపోవడంవలన పిల్లలు దిన దినాని కృశించి పోతున్నారు. భర్తయొక్క హీనస్థితి కాత్యాయిని కింకా దుఃఖాన్ని కలుగజేసింది. అక్కడ వున్న హీనకులజుల పిల్లలతో ఆమె తన కొడుకులను ఆడుకొనిచ్చేది కాదు. వారితో కలిసి ఆటలాడించడానికి ఆమెకు తీరిక లేదు. ఆమె మనస్సులో వున్న గందరగోళాన్ని నేను గ్రహించాను. ఆమె తన పిల్లలతో కొంత కాలం వినియోగించడం వల్ల ఆమె జీవనాధారంకొరకు చేస్తున్న అల్లికపనికి భంగం కలుగుతుంది. తద్వారా తన భర్తయొక్క బిడ్డలయొక్క సౌకర్యాలకు కొంత లోపం కలుగుతుంది. అలా అని కృశించిపోతూన్న బిడ్డలను చూస్తూ ఊరక కూర్చోలేదు. అందుకని - వారితో పొద్దుపుచ్చడానికి కొంత కాల మేర్పాటుచేసుకొని, ఆకాలాన్ని తన విశ్రాంతి కాలంలో తగ్గించుకొన్నది. దినమునకు మూడు గంటల విశ్రాంతితో యిరవైయొక్క గంటలు ఆమె పనిచేస్తునే వుండేది.

పిల్లలముఖాలు తేటపడి ఆరోగ్యవంతము లైనవి. కాని ఆమె ఆరోగ్యము నానాటికి క్షీణించిపోతూంది. ఆరు నెలలు గడిచిపోయినవి. కాత్యాయిని వెనకటి కాత్యాయిని కాదు. అప్పటి స్వరూపముయొక్క నీడ, ఎముకల ప్రోవు, అయినప్పటికి ఆమె ఉత్సాహము సేవా వాంఛ తరిగిపోలేదు. దరిద్రానికి తోడునీడైన

అనుభూతి పొందినగాని. వారి గుడిసెను కాని సమీపించడానికి వెళ్ళేది. పిల్లల ఒంటిమీద యెప్పుడు పరిశుభ్రమైన వస్త్రముండేవి. ఉన్నంతలో అందరిని కళకళలాడుతుండేది.

నా కొకరోజున పనిపడింది. ఢిల్లీకి వెళ్ళవలసి వచ్చింది. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని [illegible] ఢిల్లీ వెళ్ళి, రామారావు నా విషయంగా [illegible] అనుభవించేటట్టు చేయడం [illegible] తలచుకుంటూ [illegible] అతను చిన్న [illegible] కంఠస్వరంతో " [illegible] పోయింది. అధికార దర్పముతో అనుమాన దృష్టితో [illegible] నేను నాకని తీర్చుకొనవలసినంతను అతని [illegible] నవని పోతుంటాడు. ఇంకా ఆ సెలవులో విశేషాల అవుతుందని సంతోషిస్తున్నాడేమో! పొరపాటు పడుతున్నాడని చెబుతున్నాను —" అని ఆగిపోవలసినప్పుడే "కాదండీ! అతను కాదు మీరే పొరపాటు పడుతున్నారని నే చెబుతున్నాను. మీకు దయ లేకపోయినా కొడుకు వారికైనా దయ వుండకపోదు. మీ వృద్ధాప్యములో వారిచ్చే ఎక్కువ విలువ తరమైనది" అన్నాను. "అల్లా అయితే చూద్దాము" అని దృఢమైన వృద్ధ[illegible] స్ఫురించు కంఠస్వరంతో అన్నాడు.

నే నివతలికి వచ్చేశాను. మనసులో నాకు తీరని వ్యథ ఆరంభించింది. వెళ్ళినపని సానుకూలం కాకపోగా యింకా కొత్త కష్టపిశాచాలు రామారావు నావేశించనున్నాయని భయం వేయసాగింది. కాని – నేనయ్యారను జూడబోవదంకాని – అందువల్ల నాకు గోచరించిన అనపేక్షణీయములో విషయముల గురించిన భయాన్ని కాని – నేను కాత్యాయనికి సూచించలేదు. అమ్మాయియొక్క కృతారహితాత్మిక హృదయము నాకిప్పటికి కూడా మరపుకు రావడం లేదు.

కాలచక్రం నిరాఘాటంగా జరిగిపోతున్నది. కాత్యాయని ఆరోగ్యం అతి వేగంగా క్షీణించి పోతున్నది.

రామారావుయొక్క పదవులను ఎరుగ చూపించారు వచ్చింది. ఆశలు విహ్వలదయ మల్లాన [illegible] పోయింది. కాని – [illegible] రాక్షసి – అదృష్టం [illegible] కాపువేసి నిలుచుని ఉన్నాడు. ఆ దారిద్ర్య [illegible] పూర్ణంగా నాశనం చేయడానికిగాను వచ్చిన కట్టె [illegible] ప్రయోగించడానికి సమయం దొరికింది. వేయి [illegible] బాకీదారుడు సిద్ధంగా పైని [illegible] చేయడానికి కనిపెట్టుకుని కూర్చున్నాడు. ఈమొత్తము రామారావుయొక్క [illegible] పొరబాటున వదిలివేయబడ్డది. గిరులతో కూడుకొన్న నా హృదయము [illegible]. ఇంతలో కాత్యాయని నా రాక కొరకు ఎదురు చూస్తున్నట్టున్న, ఆమె చిత్త సంక్షోభ మవర్ణనీయముగా ఉన్నట్లున్నా నాకు [illegible] తెలిసింది. వెంటనే బయలుదేరి వారి గుడిసెలో అడుగు పెట్టాను. రామారావు చైతన్యశూన్యుడై ఒకమూల వంగుకొని ఉన్నాడు. దీర్ఘమైన నిట్టూర్పులు మాత్రమే అతడు ప్రాణసహితుడై వున్నాడని తెలియజేస్తున్నవి. కాత్యాయని అతని పదసమీపమున కూర్చొని అధైర్యపడవద్దని ప్రోత్సహిస్తున్నది. సంగతిసందర్భాలను అవగాహనం చేసుకొనే జ్ఞానం లేకపోయినప్పటికీ విషాదమును వ్యక్తీకరించు తల్లిదండ్రుల ముఖాలను చూసి ఆచిఋత

లిద్దరు జాలికరంగా యేడుస్తున్నారు. ఈ గండమును ధైర్యంతో ఓర్చుకోవలసిందని నాచేతనైనంతవరకు చెప్పి అతని ఆ అవస్థనుండి మేలుకొల్పాను. ఉత్సాహజనకమగు నామాటలు కాత్యాయిని ప్రియమాటలతో కూడి కొంతవరకు కార్యాన్ని సానుకూలపరచినయి. “నీవు Insolvent's Court కు అర్జీ పెట్టుకోవలసింది. అలా అయితే నీకింకా ఖయిదు వుండనేవుండదు. ఆరువారాల్లో నీవు విముక్తుడవవుతావు” అని అన్నాను.

“కాని- దానికి కావలసిన ధనసహాయము?” అని రామారావు నిరాశాసూచక కంఠస్వరంతో అన్నాడు.

“న్యాయాధికారియొద్ద ధర్మకార్యాల కుద్దేశింపబడిన కొంతధనమున్నది. నేనాయనదగ్గర కిప్పుడే వెళ్ళి మాట్లాడి వ్యాజ్యములో వచ్చిన వన్నుగడలను వివరించివస్తాను” అని అన్నాను.

అనిశ్చయావస్థకు సహనమును పొందు ఆవేదనతో కూరుకొనిపోయియున్న దాతని హృదయము అందుచేత తత్క్షణమే న్యాయాధికారి కడకు పొమ్మని బ్రతిమాలాడు.

పదినిమిషాలలో న్యాయాధికారి ముందర నిలువబడ్డాను. వచ్చిన పనిని తెలియజేస్తు రామారావుయొక్క దౌర్భాగ్య దుఃఖగాథను పూసగుచ్చినట్లు వినిపించాను. తత్సందర్భాన కాత్యాయిని అత్యుత్తమోత్తమశీల ప్రకటనను మాత్రము మఱువలేను. అతడు అత్యాదరణతో అతికుతూహలంతో విన్నాడు. నేను ముగించగానే “అయ్యా! నేను వెళ్ళి అయ్యరుతో స్వయంగా యీవిషయమై మాట్లాడుతాను. అతనిప్రవర్తన నాకీదినమున క్రొత్తగా గోచరించింది. అతను దయామాలి కాఠిన్యాన్ని వహించినవాడని నాకు బాగా తెలుసును. ఏలాగైనా నేనాతన్ని చూసి రామారావు చరిత్రను మొదటినుండి వివరించి, అతనిమీద దయకలిగేటట్లు ప్రయత్నిస్తాను. ఇంకా అతన్ని ఖైదులోనే ఉంచి శిక్షింపజేయాలనే పట్టు అయ్యరు విడవకపోతే నా స్వంతఖర్చులతో రామారావుకు అన్నివిధాల తోడుపడతాను. ఈలోపుగ యిది అతని కివ్వవలసినది” అని ఒక పదిరూపాయల నోటును తీసి నాకిచ్చాడు. అనేక వందనాలాచరించి అధికారివద్ద సెలవుతీసికొని ఆహ్లాదంతో సంతోషవార్తను ఆపుణ్యదంపతుల కెఱింగిద్దామని వెళ్ళుతున్నాను. జైలుముందరి వసారాలో నడయాడుతూ వస్తూన్నప్పుడు నాదృష్టి అప్పుడే వచ్చిన ఒక క్రొత్త ఖైదీమీద వ్రాలింది. కుతూహలుడనై రక్షకభటున్ని జేరి అతడి పేరడిగాను.

“మాణిక్యం అరుణాచలం

అని జవాబుచెప్పాడు.

రామారావు చెప్పిన వర్ణనలను జ్ఞప్తికిదెచ్చుకొని యించుక నేను పరికించి చూతునుగదా మన కథానాయకుని పాలిటి వేఱుపురుగు వీడేయని నిస్సంశయంగా తెలిసింది. కాని-ఎవరినైతే సొంతంగా పాడుచేశాడో ఆనిర్భాగ్యుడున్న తావుకే తానుకూడ ఒక ఖైదీగావచ్చియున్నందువల్ల - పీడింపబడిన హృదయమోద్రేకమువల్ల రామారావు పగతీర్చుకొంటాడేమో అని నేను భయపడ్డాను. ఆసంగతి అతనికెలాగైన తెలియకపోదని ఊహించి, అరుణాచలం ఖైదుపడ్డసంగతిని నేనే ముందుగా తెలియజేసి అతనిమీద తగుచర్య కోర్టుమూలమున జరిపించేటట్టు ధైర్యం చెప్పుదామని నిశ్చయించు

కొన్నాను. మొట్టమొదట నా సంతోషవార్తను కాత్యాయనికి తెలియపర్చాను. దానికామె ఆనందంతో ఉప్పొంగి పోయింది. అరుణాచలం విషయం తెలియజేసేటప్పటికి రామారావు ముఖంలో - ఒక నూతనపరిణామము - దాగుణా గ్రహ. దుఃఖావేశము - గోచరించింది దానికి మేమిరువురము చాల ఆతురపడి దానివిషయం లక్ష్యపెట్టవద్దని బ్రతిమాలుకొన్నాము. ఆతను మౌనధారియై అట్లాగే ఉండిపోయినాడు.

రెండు గంటలు జరిగేసరికి న్యాయాధికారి దగ్గరనుంచి నాకు కబురు వచ్చింది. తాను శేషాద్రి అయ్యారింటికి వెళ్ళినట్టును, ఆతడింటి లో లేనందువల్ల మళ్ళీ తాను సాయంకాలము వెళ్ళి అయ్యరును కలుసుకొని పర్యవసానమును వెంటనే యెంత పొద్దుపోయినా తెలియజేస్తానని ఆతను వర్తమానంచేశాడు. హృదయపూర్వకంగా యీ పుణ్యదంపతులకు సహాయం జేయడానికి న్యాయాధికారి పూనుకొన్నాడని నాకు సంతోషం కలిగింది. కాత్యాయని ముఖం కూడా వికసించింది.

ఆ రాత్రి తొమ్మిది గంటలవరకు వారితోనే న్యాయాధికారినుంచి వచ్చే కబురుకు ప్రతి నిమేషము యెదురుచూస్తూ వెళ్ళబుచ్చాను. కాత్యాయనికూడా ఆశాపూరిత దృక్కులతో కూర్చున్నది. ఇంతలో నా న్యాయవాది వ్యాజ్య సంబంధములైన కొన్ని కాగితాలు తెల్లవారే వరకు కావాలవని కోరినందున వాటి నిమిత్తమై నా గదికి వెళ్ళవలసి వచ్చింది. పదిహేను నిముషాలలో వస్తానని ఆమెకు ధైర్యం చెప్పి నేను వెళ్ళాను.

దుఃఖ గాథయొక్క భయంకర ఘట్టంలోకి దిగ బోతున్నాను.

నా గదికి వెళ్ళి అయిదు నిముషాలలో ఆ కాగితాలను వెదికి కవరులో పెట్టి వచ్చిన జవాను చేతికిచ్చి తెల్లవారేసరికి న్యాయవాది కివ్వాలెనని చెప్పబోతున్నాను. ఇంతలోనే తలుపులను తోసుకొంటూ కాత్యాయని వచ్చి నాగదిలో నిలువున కూలబడిపోయింది. ఆపాద శిరఃపర్యంతము ఆమె వణికిపోతూన్నది. ఆయాసము, భయము, శోకము ముప్పిరి గొన్నందువల్ల ఆమె నోటి వెంట మాటరాలేదు. నాగుండె చెదరిపోయింది. గడగడలాడిపోతూన్న చేతితో గ్లాసెత్తి కొంచెము నీళ్ళు నామె నోట్లో పోశాను. అవర్ణనీయావస్థలో ఆమె వుచ్చరించిన అవ్యక్తాస్ఫుట పదములవల్ల జరిగిన సంగతిని గ్రహించాను. నేను వారి గుడిసెను వదిలిన నిముషానికే రామారావు తాను కూర్చున్న చోటినుంచి లేచి మూలగా వున్న కొడవలిని తీసుకొని చొక్కాగాని పైన వేరే గుడ్డకాని లేకుండా కట్టుబట్టతో బైటకురికాడు కాత్యాయని ఆతణ్ణి పట్టుకోడానికి ప్రయత్నించింది కాని ఆతడామెకు సాధ్యుడు గాలేదు. చెదరిపోయిన మనఃప్రవృత్తులుగల యాతడేమి దారుణ క్రియలాచరిస్తాడో యన్న భయంతో — సహాయార్థియై — ఆమె నాదగ్గరకు వచ్చింది.

ఆమె రాకకు కారణమైన యీ మాటలు వెలువరిస్తుండగానే భయంకర హాహాకారములు సమీపంలో మిన్నుముట్టినవి. అప్పుడు మే మేమనుకొన్నామో యెట్లా ఆ ప్రదేశాన్ని వీడినామో నాకు తెలియదు. తరువాత నాకు జ్ఞాపకమున్న సంగతి గుమిగూడిన జనాన్ని తోసుకొని పోవుట మాత్రము స్వచ్ఛమై వెలుగుతూన్న జాబిల్లియొక్క జ్యోత్స్నలో

ప్రపూరఫేనాల్లో మెక్కి హృదయోత్పాతకర దృశ్యము! సెలయేటివలె వెచ్చని రక్తము డొక్కలోనుంచి జల జల ప్రవహిస్తుండగా, చేతనా విహీనుడై ఒకడు కిందపడి వున్నాడు. ఇంకొకడు నల్లగుడ్డ గట్టిగా పట్టుకొని వుండగా రౌద్రాకారము దాల్చి, కండ్లవెంబడి కోపాగ్ని విస్ఫులింగాలు రాలుస్తూ క్రిందివాని వంక చూస్తున్నాడు. మొదటివాడు అరుణాచలం, రెండవవాడు రామారావు, ఆక్రందనము చేస్తూ భర్తకాళ్ళమీద అడ్డది కాత్యాయిని.

ఇంతలో — న్యాయాధికారి వస్తున్నాడని కేకలు వినిపించినవి. మరుని మేషంలో అతడు ఇంకొక పెద్ద మనుష్యుడితో అక్కడ వారుదిగాడు. ఆ పెద్దమనిషి శేషాద్రి అయ్యారే యని వెంటనే నేను గురుతించాను. కాని— ఆ ముఖంలో వెనుక వుండే — ఆ కాంతిలో దర స్వభావము. ఆ కండ్లలో వుండే-గర్వాంధకార దర్పము — ఆ చూపుల్లో వుండే - కరుణావిహీన కౌటిల్యనైశిత్యము— మటుమాయమై పోయినవి. త్వరితగతుల పదాలతో అరుణాచలంయొక్క హత్యావిధానములో రామారావు హంతకుడని వాగ్దదికి చూపరులు తెలియజేయంగానే రంగం ఆశ్చర్యకరంగా మారిపోయింది. ఆ సంగతి అయ్యారు వినడంతోటే అమాంతంగా ఒక్కయుదుటున రామారావును — కాత్యాయిని అతని చూసి భయంతో వెనక్కు పడిపోగా — కౌగలించుకొని—పిచ్చివాడిలాగా గొంతెత్తి "అయ్యో—నా కొమారుడు;— నా బంగారు తండ్రి!! - చిన్నప్పుడు తప్పిపోయిన నా ముద్దులయ్య!!! అయ్యో— క్షమావణ — నేను క్షమార్హుడను కాను— నేనే వీని మసితికంతా కారణము — నాచేతులతో నా కొడుకును కోడలికి వినాశనము కలుగజేశాను. నా పాపానికి నిష్కృతిలేదు. నాకిదే మరణ యాతన — అని అనస్తు ఊహాతీతములైన భావనా పరంపరలో ప్రేరితములతో—డిల్లవడి — అణగారి — మూలాన్ని నరికిన కదళీతరువల్లె కిందపడ్డాడు.

కథావిధానానికి భంగం కలాపించకుండుటకు నాలుగుముక్కలిక్కడ వివరించడానికి కొన్ని క్షణము లిక్కడ ఆగుతున్నాను

ఆసాయంకాలము న్యాయాధికారి అయ్యారింటికి వెళ్ళి అతణ్ణి కలుసుకొని రామారావు విడుదల విషయమై ప్రార్థించాను. కాని ఆకల్మషహృదయుడు ముఖము చిట్లించి దయాతలచడానికి వీలులేనంతగా తనను రామారా వవమాన పరిచాడని చెప్పాడు. అప్పుడు న్యాయాధికారి రామారావు జీవితంలోని విషమసంఘటనలను - యాదంపతులను దౌర్భాగ్యగాథను వినిపించి ఆహృదయాన్ని ద్రవీభూతము చేయాలనే ఉద్దేశంతో కథఅంతా మొదట్నుంచీ అయ్యారుకు వినిపించాను. చనిపోయిన సదాశివయ్యకు చిన్నవాడై యున్న రామారావు సముద్రపుటొడ్డున దొరికినసంగతి వివరించగానే అయ్యారు సంపూర్ణంగా మారిపోయినాడు. అతనిముఖం తెల్లబడిపోయింది. వాడిరాలిన మొగ్గుటాకల్లె చలించిపోయినాడు. అయినా పరీక్షించిచూద్దామని ధైర్యం తెచ్చుకొని "అయ్యా నాకొమారుడీలాగే తప్పిపోయినాడు. వానికి కంఠం కిందుగా రొమ్ముమీద ఒకచక్కనిచార పుట్టుమచ్చగా వున్నది. తత్క్షణం వెళ్ళిచూద్దాము రండి. అలాంటిచార రామారావుకున్నట్లయితే- భగవంతుడా! శ్రీహరి!! - నాకొమారునికంతం

నా చేతులతో కోసినట్లే – అయ్యో! – పాపిని – మోసగాడను – తుచ్ఛుడను – రాక్షసిని – నాకు నరకంలోకూడ చోటులేదు–" అని న్యాయాధికారితో తనమోటారెక్కి యిక్కడకువచ్చి యీ భయంకర దృశ్యానికి కారకుడైన రామారావు రొమ్ముమీద దూరాన్నుంచే వెన్నెల కాంతిలో మెరుస్తూన్న ఆచాకును చూసి అయ్యారు అమాంతంగా అతని కౌగలించుకొని కిందపడి పోయినాడు.

పోలీసులంతా విషణ్ణులైపోయినారు. రామారావు శేషాద్రి అయ్యారు ఏకపుత్రుడు. బంట్రోతుయొక్క అశ్రద్ధవల్ల అతడు తప్పిపోయినాడు. ఆ సంగతి తెలిసిన చాకలిపేటలోని వైద్యుడు చచ్చిపోవడంవల్ల యీ రహస్యముయొక్క తెర విడవలేదు. అటువంటి సౌకుమార్య సౌందర్య స్వరూపాన్ని పాఱవైచుకొన్నందుకు అయ్యారు భార్య దిగులుతో చనిపోయింది. భార్యా పుత్రుల వియోగంవల్ల జనించిన దుర్భరశోకమువల్ల అయ్యారు గుండె పాషాణంకన్నా బలవత్తరమైపోయింది. కరుణ యనునది అతని మనసులో విలుప్తమైపోయింది. అందుకనే యీ కథాపరిస్థితుల్లో అతణ్ణి చింతమొద్దుతో పోల్చవలసి వచ్చింది.

అయ్యారు తన నెత్తిమీద కెన్ని కష్టాలు – ఎన్ని దుర్భరహృదయావేదనలు – తెచ్చిపెట్టుకొన్నాడు. తన కొడుకును సొంతంగా దోచుకొన్నాడు. అతన్ని హంతకునిగా చేశాడు. తన కోడలి మానభంగానికి ప్రయత్నించాడు. అబ్బా! — ఆ రంగం యిట్టిదని వ్రాయడానికలవి గాకుండా వున్నది. అరుణాచలం శవాకారంతో తాను పాడుచేసినవాని కాళ్ళకింద పడి వున్నాడు. ఆకవానికి పక్కగా తనకుటిల పన్నాగములకు ఉపయోగించుకొని — యీ భయంకర పరిస్థితులలోనికి దారి చూపించుకొన్న — అయ్యారు పడివున్నాడు. రామారావు విషయంతా గ్రహించని వాడివలె వున్నాడు. అతడు అయోమయావస్థలో పడిపోయినాడు. అరుణాచలం పేరు నా నోటిమీదుగా విన్నప్పటినుంచి పిచ్చివాడైపోయినాడు. కాత్యాయిని – అయ్యారు తన మామగారని తెలియగానే మూర్ఛపోయింది. పిచ్చివాడని — హంతకుడని — రామారావును తీసుకొనివెళ్ళి రాతికట్టడపు గదిలో బంధించారు. మూర్ఛ తెలిసిన తరువాత కాత్యాయినికి ధైర్యం చెప్పడంలో నా పంచప్రాణాలు కుంగిపోయినవి. స్పృహ తెలిసిన అయ్యారు — కాత్యాయిని కాళ్ళమీదపడి తన యింట్లోకి వచ్చి సర్వాధికారిణిగా వుండమని బ్రతిమాలాడు — యేడ్చాడు — క్షమించమని చెంపలు వాయించుకొన్నాడు. కాని — ఆమె రానని అతని ముఖం జూడకుండా వ్యతిరిక్తమైన జవాబును గొంతు చించుకొని — నిలువెల్ల వణికిపోతూ యేడుస్తూ చెప్పింది. ఆమె జవాబువల్ల తన విషయమై ఆమెకు యెంత ఏహ్యభావము — భయము — యేర్పడిందో అయ్యరు తెలుసుకొన్నాడు.

అమఱునాడు అయ్యారువద్దనుంచి న్యాయాధికారికి నేను వివరించేవిధంగా ఒక వుత్తరము వచ్చింది

"నేను దేశాన్ని వదిలి వెళ్ళిపోతున్నాను. నాపేరు విన్నంతనే గడగడలాడిపోయే అమాయక పుణ్యాత్ములకు సాతుచ్ఛమైన నామము యిక వినబడిపోదు. అతి నికృష్టములయిన కష్టములు పడ్డ నా కోడలిని గూర్చి ప్రస్తావిస్తు

న్నాను. ఆమె నిరాకరించక దోచుకున్న పదివేల రూపాయలలో నావంతు ఐయిదువేల రూపాయలు ఆమె పేర ధర్మకార్యాల నిమిత్తార్థము యిచ్చివేశాను. నేను సంపాదించిన లక్షా యెనభై వేల రూపాయలను నా కొడుకు కోడలికి అర్పిస్తున్నాను. తన్ను తానే ఏవగించుకుంటూ బ్రతుక వెరుస్తూన్న యీ పాపాత్ముని క్షమించవమని ఆమెను ప్రార్థిస్తున్నాను."

ఆరాత్రి రామారావుకు విపరీతమైన సన్నిపాతజ్వరము అంకురించింది. పగవాని ప్రాణహరణంతో శాంతిపొందిన ఆతని ఆత్మ ఆదేహము విడిచి అనంత ప్రకృతిలో కలిసిపోయింది. శబ్దార్థ న్యాయ ప్రకారము కాత్యాయుని ఆత్మ కూడా దాని ననుసరించింది. భక్తి పూర్వకంగా అపుణ్యదంపతులిద్దరికి దహన సంస్కారాలు జరిపినా యీ జన్మలో కొంచెము పుణ్యము సంపాదించుకొన్నాను.

అశిక్షిత కుసుమాలవంటి వాళ్ళ కుమారులు అమ్మాయి సంపాదించిన ఆస్తికి సర్వాధికారులైనారు. వీరికి "గార్డియను" గా వుండడానికి న్యాయాధికారి సమ్మతించాడు.

దుస్తర మనోవ్యథలతో దురంత దారిద్ర్యాంధకారంలో గాసిజెందిన అపుణ్యమూర్తులకు కొంతకాలమైనా సౌఖ్యపడే యోగం లేకపోయిందికదా అని జ్ఞాపకం వచ్చినపుడల్లా కడుపులో చుమ్మలు చుట్టినట్లవుతుంది.

జాలువారుతూన్న కన్నీటిని తుడుచుకొంటూ యీ దుఃఖగాథను ముగిస్తున్నాను.

కాలము @


అష్టావధాని పిడ్డాద సీతారామాంజనేయులుగారు.

ఓ యగాధ ప్రగాఢ కాలోదధీ!

తే—

రంగ సంఘమే సంవత్సరములు గాఁగ,
జనులు దుఃఖించి పిడుచు భాష్పముల క్షార-
గుణమె గాఢమౌ లవణ వారిధి గాఁక,
నంతులేని మహాప్రవాహాంబ! నీవు
పోటుపోటులలో మర్త్యభావమడఁగ
నధికముగ నాహరించి, మాంద్యమును గాంచి
తనివి గనక ఘోషింతు వెంతయును మించి,
మనుజహృదయ తీరములందు మలినమైన
శావక గతార్థములనెల్లఁ బ్రోవులిడుదు,
హ్రాదకుని క్షైద్యమును, ననిష్ట మిట్టి క్రియలు!
శాంతముగనున్నయెడ మోసగింతు వీవు;
ప్రబలసంక్షోభమున భయప్రదమవౌర!
యెవ్వఁడు నిన్నుపై బ్రయాణింప నెంచువాఁడు?
ఓ గభీర ప్రగాఢ కాలోగ్ర జలధి!

@ "Adaptation of Shelly's Time."



మేనకోడలు.

ఇంద్రగంటి నాగేశ్వరశర్మగారు.

ఏమీ తోచకపోవుటచే ఎండవేళనే మా అక్కగారింటికివచ్చి సరోజినీ! సరోజినీ!! తలుపు అని కేక వేసితిని. సరోజిని తలుపుతీసినది. నేనొచ్చి మొదటచే డ్రాయింగ్ రూము. అది దాటుగానే ఇందు వంటసామానులు మున్నగు పరికరములున్నవి. తరువాత సావడి, సావడికి చేరువనే పుష్పవనము. దాని చల్లనినీడ. కుసుమముల సౌరభము, దీనితో ఆ సావడి భూతల స్వర్గమును మించియున్నది. సావడిలో సుందరమైన మేజాబల్ల, దానిచుట్టూ కుర్చీలుగలవు. వెంటనే యొకదానిలో చతికిలబడి జేబులోని సిగరెట్టు తీసుకొనుచు, సిగరెట్టుపెట్టి కేసి దానిని వెలిగించినాను. గుప్పుగుప్పున వదలుచున్న పొగ పైకి మేఘములవలె లేచుచున్నది. ఇంకను రాదేమి చెప్పమాయని "సరోజినీ" యని కేకవేసితిని.

"ఆ. వస్తున్నాను కూర్చో కాస్త అగ్నిహోత్రం చేసికొనుచూ" అని వంటయింటిలోనుండి సమాధానము వినబడినది.

సరోజినికి పదునైదేండ్లున్నవి. చక్కగాపలచగా కళకళలాడుచుండును. మేనిరంగు అంత నలుపుగాదు. అంత తెలుపునుకాదు. అందమున నిజముగా సరోజముకనే పోలియున్నదే మా బావ దానిఅందమునకు సరిపోవునట్టే నామకరణము చేసినాడు. నేను అప్పుడె సౌందర్యవర్ణనము చేసిన మీరందరూ మేనకోడలిని స్తుతిస్తున్నానంటారు. ఇంతకీ అట్టె వర్ణించితేమా అమ్మాయికే కంటకం.

మా అక్కయ్యకి ముగ్గురుకూతుళ్ళలో నీమెకడగొట్టుది. వయసువచ్చినా చిన్నపిల్లయనే భావంతో అత్తవారింటికి పంపలేదు. శాస్త్రీయము అయినది. ఇప్పుడు బడిలోనికి మాత్రము పోవుటలేదు అందుచేత తీరికగా నామెవద్ద పని నవలగాని, చదువని భారతులుగాని, ఇదితర భాష పత్రికలుగాని లేవు. తరుచు నాకేదైన సందేహమువస్తే దానిని అడగడము మామూలు. ఒకవిధముగా ఆధునిక సారస్వతములో మనకేమి కావలసినా అదియొక Encyclopedia అని చెప్పవచ్చును. ఇక నొక్కమాట. ఆమె అతిమాటకారి. విచిత్రమైన ప్రశ్నలతో, ముద్దులొలుకు భావాలతో ఎంతమేధావియైనా యెదుటివానిని నిమిషములో పడగొట్టివేయుటలో అందెవేసిన చేయి. అందుకు తరుచు బహు జాగ్రత్తగా ఉంటాను, లేకపోతే మర్యాద దక్కదు.

సిగరెట్టు కాల్చుకొనుచూ శ్రమ నివారణ గావించుకొనుచు దగ్గరా నెప్పుడువచ్చి నిలుచున్నదో తెలియదు. "మామా యేమి చేసికొనిపోయినా సిగరెట్టు కాల్చడంలో సపన్న నేర్పరితనం గిరీశానికయినా లేదోయి" అంటూ చిన్న ఆక్షేపణ తొణకని చూపులతో ప్రయోగించింది.

"ఎక్కడో యిప్పుడువచ్చావు" అని సర్దుకొని "అమ్మ యేది?" అంటిని.

— లేదు.

— అన్నయ్యో?

— బడిలోకి పోయేడు,

— ఎవరూ లేరా యేమి?

— లేరు, నీవలెనే అందరూ నిర్వ్యాపారముగా కూర్చుంటారాయేమి, ఇలా సిగరెట్లు కాలుస్తూ?" అంటూ రెండవకుర్చీలో యెదురుగా చతికిలబడినది.

నేనూ బి యే ప్యాసయినాను సాటివాళ్ళతో సమానంగా మసలుచున్నాను. ఇలా అనిపించుకున్నందులకు అభిమానంలేదా అని అడుగుతారాయేమో? ఈ రోజులలో యిట్లనిపించుకొనేవారిలో నేనొకడను. ఇంతకూ నాకిది మొదటిమాటుకాదు. మాసరోజిని సంగతి తెలిసినవారెవరూ అట్లనుకోరని మనవిచేయుచున్నాను. కాన విసిగించుకోక

— నీకబుర్లకేక్కడికిలే. అయితే కాఫీ యేమైనా హాజరుగానున్నదా? వేడిదీ, ప్రశస్తమైనదనీ.

— అందుకేగాదు ఆలస్యమైనది. నీవు వస్తావని కలగన్నామా యేమిటి, స్టవ్ వెలిగించి నీళ్ళుపడేసి యిలావచ్చాను,

— సరే మంచిపనిచేశావు. ఈలోగా యేమిచేద్దాము పేపర్లలోని విషయాలేమైనా చెపుతావా? లేకపోతే మంచి కథ చెప్పినా సరే.

— దానికేమిగాని నీచేతిలోని కాగితాలకట్టయేమిటి?

— ఇవిరేపు మా యపూర్వ సారస్వతసమితి పక్షమున ప్రచురించబడబోవు మొదటి కుసుమము తిలోత్తమ కావ్యకుసుమావళి యని గ్రంథమాలను స్థాపించినారు. అందిది మొదటికుసుమము. దీనిగొడవ నీకెందుకులే. ఆడుదానవు, పైగా విషయపరిజ్ఞానం లేనిదాన—

— ఆ! ఆ! ఆగవోయి మహా అలవాటయింది యిప్పటివాళ్ళకు. వెనుకముందు లాలోచింపకుండా ప్ర

భంగించుటలో, కాస్తదిగ్గి రావడంతోటే అంతటి స్ఫూర్తి కరువైతే ఎలాగోయ్. పుస్తకం పేరు!

— మన్నీటి కాల్వలు.

— వేశ్యలలో అగ్రతాంబూలమందిన తిలోత్తమ నామమునమున్న ఈ గ్రంథమాలలో మంచి పుస్తకమును వెలువరించబోవుచున్నారోయి. ఆమెవలెనే యందమును గాబోలు ఈ కావ్యములన్నియును. భావకవిత్వం కాదు గదా? విషయము

— ఇందన్నియు నపూర్వములైన చిన్నకథలు.

— ఏమిటి? అన్నీ కొత్తకొత్త నామములు పెట్టుచున్నారు. కథలకు తగినదే కాబోలు పుస్తకముయొక్క పేరుకూడా, కవిత్వముకూడ అంతటిదే కావచ్చును, నాశక్తి కతీతమైన భావ మేమున్నదో బోధపడుటలేదు. మన్నీటి కాల్వలు అనే పదమునకు ఒకవేళ సమన్వయము చేసిన భూగోళశాస్త్రమున కావుండవచ్చు ననుకొందును అని సాక్షేపణగా పలికినది.

గ్రంథమాల కాపేరు పెట్టుటచే దానికి దేవత్వ మారోపించినావన్నమాట. ఇదే గ్రహింపలేని గ్రంథ నామములోని భావమును గ్రహింపగలవా? పోనీ ఆధునిక పద్ధతులు తెలిసినకదా భావగ్రాహమునకు సారస్వతమనే మన్నీటియొక్క కాల్వలు అనగా శాఖలు అనిన ఎంతనిందైన యర్థమో! యామెకు తెలియనే కాదు. అయినా విప్పి చెబుదామన్న ఆతురము. చదివితే గ్రంథము తెలుస్తుందని అప్పటికూరకొన్నాను.

కొంచెమాగి " ఇందలి శైలికూడ యపూర్వమే కాబోలును " అనెను.

— కావచ్చును నీకే తెలియవచ్చునేమో?

— నా గొడవ యెందులకు?

— అట్లుగాదు చెప్పుము. తప్పేమియున్నది.

— అయిన చెప్పుమందువా. గ్రంథశైలియు గాక గ్రామ్యముగాక యుండవలయుననుకొందును.

— అయిన నీకథలను చదివెదవన్నమాట. కథలలోని శైలి ప్రబంధశైలికిని వ్యావహారిక భాషకును నొకచక్కని సోపానమువలె నున్నది.

— బాగుగ చేయున్నది. దానికేమిగాని యేదైనొకటి చదివెదవ?

అంత నేను గ్రంథమును విప్పి చదువుటకు పుటలను దిరుగవేయ మొదలుపెట్టితిని. అసలే పెంకిపిల్ల జాగ్రత్తగా నుండదలచి మంచికథను జదువదలంచితిని. అంతటి లోనే " ఎందులకులే ఈరోజులలో కథలను చదువలేక వినుగుత్తిపోవుచున్నాము. అందులో ఈకవిత్వము మన్నీటితుల్యమైనదిగూడ కాబోలును. కథలోని ముఖ్యవిషయము చెప్పుము, చాలును. అంతటితోనే తృప్తిపొందుదును " అని సగర్వముగా అపూర్వ విమర్శకునివలె ఎత్తిపొడుపు మాటలతో పలికినది.

— నీయమోఘ విమర్శనాస్త్రముతో నాకథలమీదకు దండెత్తుతావు కాబోలు!

— ఆహా! తప్పకుండాను. నాయభిప్రాయాలను వెల్లడించుకొనుటలో నాకుగల ఆమాత్రము స్వాతంత్ర్యమును వినియోగింపలేని మూర్ఖురాలను గాను.

అంతట నేను కథను చెప్పుట కుపక్రమించినాను.

ఒక ఊరిలో పేదరాలి పెద్దమ్మ —

— అదిగో ఇది కృష్ణాపత్రికలోనిది.

— పూర్తిగా విను మణీ. ఆ పెద్దయింటికొక యువకుడు పోయినాడు శృంగారపురుషుడయి.

— ఏమి బాగా వుంది కథ ఎత్తుబాటులోనే యేహ్యాంగాను.

— ఎందుచేత?

— మాపలమ్మ ఇంటికి యువకుడు శృంగారంగా వెళ్ళడంలో సందర్భము వద్దాయేమి?

— లేకేమి? చివరవరకూ విను. అంత తొందరైతే యేలాగు. ఇదా నీవిమర్శనము. ఈపద్ధతి కట్టిపెట్టు, ఆయింట్లో చక్కటి చుక్కలాంటి అమ్మాయి ఆమె కూతురు, నీవంటి చతురత కలదివున్నది.

— ఆఁ.... తెలిసినది మిగిలినది నేనే చెబుతాను. ఇద్దరికీ వివాహము. ఏమి అర్ధ్వాన్నముగానో ఉన్నది ఇటువంటి విషయము ప్రతికథలోను ఉన్నదే. ఇందేమి పరిక్రొత్తదేమిటి?

— పోనీ మరోకథ.

ఒకచిన్న గ్రాడ్యేటు చదువుతూన్నంతసేపూ తానే డిప్యూటీకలెక్టరో అవుతాననే మహోగర్వంగా ఉండేవాడు. పట్టా రావడంతోనే బియేకుతగ్గ హోదా తీసిపోకుండా, అనుదినము నూతనోజ్జీవనము నవీనాచారము నవీనత పరిపూర్తిపొందుటకై కాఫీని వేళతప్పకుండా పరిగ్రహించుట కలవాటుపడినాడు. సమర్థుడయినావని తగినవేషంతో సహా ఎక్కడగడపా దిగగడపాను ఉద్యోగానికి. ఎక్కడా భిక్షము పెట్టలేదు. ఎందులకురా ఇన్ని వేలుపోసి సంపాదించుకొన్న పట్టా గుర్తొక్కడు కాఫీనీళ్లు విలువైనా చేసినకాదని పశ్చాత్తాపపడుతాడు....

— తరువాత.

— అదిగో కోపం వచ్చింది నీకు. ముక్కు మూరెడు చేస్తున్నావు కోపాన్ని విను

— వినూయేమిటి ఇటువంటిది నేను మొన్ననే చదివాను. కావలిస్తే చెప్తాను.

— వద్దులే మరొకటి

ఒకరాజు ఆయనకో భార్య వున్నది. ఆమెకో చిలుక. చిలుకతో స్నేహం. చిలుక యేమిచెపితే ఆమె అట్లా నడుచుకొంటుంది

— ఇది ప్రబంధ ధోరణి. అసలేపనికిరాదు.

— బాగుంది. చేయున్నది వుండమని. విషయములో నేమున్నది? కథను నడుపుటలో కవిసామర్థ్యము గ్రహించవలెనుగాని" అని కళ్లద్దములను తిరుగవేయుచు మరియొక కథలోని ముఖ్యాంశములను చెప్పవలెనని అనుకొనుచుండగా.

— చాలునులే నీవంత తీవ్రప్రయత్నమును చేయనక్కరలేదు. ఏ వరకట్నము మీదనో, ఏ విధవా వివాహముమీదనో అందుకొని వ్రాసినవి చదువలేక విసువెత్తిపోవుచున్నాము కదా ఈకథాకథనములవలన" అని కొంతసేపూరుకొని "అయితే మామయ్యా! దీనికి పీఠిక యేమైనా వ్రాసినావా లేదా ?"

— లేకేమి, మాసమితిపక్షమున నొకరు వ్రాసినారు

— పేరు.

— పేరు ప్రకటింప నిష్టము లేదాయనకు. ఇంతకూ పేరులో నేమున్నది గనుక.

— కొంచెము చదువు వినెదను

నేను చదువ మొదలిడితిని. దీనిలో యెన్నివంకలు బట్టునో కదా. యెరుగక దీని నీవ్రీపంకములోనికి దింపినావని నాలో నేనే యనుకొనుచు చదువ మొదలిడితిని.

ఈ నవీన స్వర్ణయుగంలో యెంతోమంది సారస్వతానికి, అనేకవిధాల చాకిరీచేస్తున్నారు కవీశ్వరులంతాను. వాళ్ళందరిలోనూ చేరుతాడు ఈ పుస్తకము రాసిన పెద్దమనిషి. ఇతగాని అభిప్రాయాలతో చాలామంది కలుసుకోపోవచ్చు. కాని ఇతని పుస్తకాలు లోకపరమ్ము చేయుటలో నిరాఘాటంగా పనిచేస్తవని నాసంపూర్ణ అభిప్రాయం......

— చాలు చాలు ఇక చదువనక్కరలేదు. ఏమిపీఠిక వ్రాసినారోయి. పీఠికలోకూడ ప్రతిఅక్షరంలోను వారి స్వర్ణయుగం వేయిముఖాల మెరుస్తోంది. అపూర్వ గ్రామ్యవాదులులాగున కనబడుచున్నారు. స్వర్ణయుగమేమిటి, చాకిరీయేమిటి కలుసుకోకపోవడమేమిటి ? వాడుకలో ఉండే పదాలు చాలినవి కావు కాబోలు వీరికి నిజముగా! నీపుస్తకానికి పీఠిక చాలదనోయి, లోకములో పేరు పోయుటకు. యెంత వ్యావహారిక భాషాభిమానులైన ఇంత కట్టుదప్పి భాషామర్యాదలను పాటింపకపోవుట నవీనత యనుకొన్నారు కాబోలు. చాలు చాలు యిక చదువనక్కరలేదు. నిజముగా పీఠిక మున్నీటికాహుతి కావలెనే యున్నదండీ.

— అపమర్యాద నాకేమియు తోచినది కాదు. లోని క్రోధమునంతయు నణచుకొని శాంతముగా గూరుచుంటిని కాని నాముఖము మాత్రము క్రోధావిలమైన మనస్సునకు ప్రతిబింబము కాకపోలేదు.

మరల మా మేనకోడలు ఇట్లు చెప్ప సాహసించినది.

"మామా మీ యపూర్వసమితియొక్క చాకిరీ బోధపడినది. కథలన్నియు నిట్లే నా వ్రాయుట. వ్రాసినదే వ్రాత; చదువరులను విసిగించుటకు. ఒకదానిలోను మన ఆచారములుగాని మర్యాదలుగాని మచ్చునకైనా గానరావు. మనవారి జాతీయత వ్యక్తిత్వము అసలే లేవు. కాళిదాసాది పూర్వకవులవలె ఉత్కృష్టభావములను పోషించుటచేత కాదుగదా ఇతరభాషలలో చూడు. వారు కథలు వ్రాసినారంటే ప్రతికథలోను తమదేశము యొక్క ప్రత్యేకత యెంత బాగుగా ప్రతిఫలింపచేస్తారో......కాని పీఠిక మాత్రం బాగున్నదోయి. నీకథలమాట కేమిగాని! అతని రచనను గురించి నవ్వువస్తున్నదిగదా సారస్వతసేవ యనవచ్చునుగాని చాకిరీ యేమిటోయి! పదముల ప్రయోగములో ఔచిత్యము పాటింపనిపంతముకట్టినాడాయేమి ?" అనుచు విరగబడి నవ్వసాగినది.

నాకీమారు కోపమాగినది గాదు. నేనూ ఒక బి.యే. ను. పేరు సంపాదించుకోవాలనే ప్రయత్నములోనున్నాను, పదునైదేండ్ల పడుచు ఒక గ్రాడ్యుయేటునా అవమానించుట. యెంత మేనమామనైనా నా రచనలు నచ్చకపోతే ముఖాముఖముగా సంధించవచ్చునే. ఇంతచేటా ఇందుకేనండి ఆడువారికి చదువు వుండరాదన్నారు పెద్దలంతాను. తానెంతటిది నాగ్రంథములను విమర్శించుటకు ఏమైనను చీవాట్లు నోటికిరాక వచ్చినవి. అంతటిలో నాతొందరను గ్రహించినదానివలె సరోజిని, "కాఫీ తీసికొనిరానీ. అది త్రాగి మరీ నామీద దండెత్తుదువుగాని" అంటూ పరిహాసకముగా నవ్వుచూ వెళ్ళిపోయినది. ఇంతకీ కొంటెపిల్ల కదా! అంత సిగరెట్టును వెలిగించినాను. పొగ మేఘములవలె పైకి లేచుచున్నది. నామనస్సులోని కోపము అప్పుడే కొంత ఈ మేఘాలతో పైకి లేచిపోవుచున్న

ట్టున్నది. లేకపోయిన మొదటితీవ్రత కొంత తగ్గుట నెం దులకు గ్రహింతును? నిజముగ నీకరిట్టింపటి ప్రోత్సాహము కలదే కాబోలు లేకపోతే దానికింతటి ప్రాధాన్యము దుకా? అని దానిని సృష్టికర్తయొక్క ప్రతిభానమును కొనియాడుటలో ప్రపంచమును మరచితిని.

కొంతసేపటికి కాఫీ మహావాసన ఘుమఘుమ కొట్టినది. [illegible] పైకెత్తుసరికి సరాఉనని [illegible] చేయుచు నిలబడినది [illegible] పాత్రిణముల గాఢాడుచున్న కాఫీ — [illegible] మునయొక్క మహావసన నానా సాగ్రము చేయుటకోదనే [illegible] జరిగిన [illegible], [illegible] సంబంధము — [illegible] ప్రోద్యోగము [illegible] యైపోయినది, [illegible] మాసోదరి కూడ వచ్చినది.

ఇట్లా [illegible] నుండి నేటివరకూ [illegible] అట్టి ఉద్దేశము [illegible] ఇదంతా మా మేనగోడలు [illegible]

పిలుపు

వేటుకూరి నరసయ్యగారు.

మధువమా ? మామాలి
సీతీకములఁ బండు
మధువమ్మోదను కొందువా ?
లేత తేటలవాగ
తేచి దిగుమతియైన
మెత్తంది నమ్మిత్తువా ? మధు.

మా పుష్పవాటికా
మంచి కమ్మదనమ్ము
మాఅచి నే నెటులొత్తునే
నన్నెయ్యఁ దిక్కెన్నఁ
గన్న మాతోటలో
పున్నమ్మనిత్తువా ? మావు.

అంచ బత్తెముఁ గట
మానుపు నీకెత్తిటఁ
గొంచుపోరా యూరికే
పసివాడు మాకైత
నవుఁ బద్దికళికాళ
మానపఁ జల్లార్చుయిడనా ?

మెత్తైన గాలిను
వ్యాల పాటల దిద్దు
మలతాః పానున్న లెక్కాడో
పరుగాచు హితమనంత
పాంత సిర్గగములు
పైదేల [illegible]ందో మావు.

పులకరిత్తిన [illegible]
పూగుంపుచేఁ గాడ
గించిగా నిట పరారి
వరకేళ పాసి నా
పై నీ గమ్యచేష
నేరపాల్చన తుమ్మెదా ? మధు.

నా ఊస్ల భూమిరో
నా తెంబ సిలువెల్ల
సిరైన సిన్నోల్లనే
వాసనగల తెన్ను
వాటిలో జబజావ
పసిఁగుంతునో పద్యమా ? మావు.

మధ్వాచార్యుల జీవిత చరిత్రము. శ్రీ చెరుకుపాడ వేంకటనర్సింహంగారు.

రెండవ ప్రకరణము.

దక్షిణ కనడా జిల్లాలోఁ జేరిన యుడిపి తాలూకా శ్రీమధ్వాచార్యుల జన్మభూమియగు టచే తత్ప్రదేశాంతర్భాగములను గూర్చి ముచ్చ టింపనగు. యెల్లపుణ్యతీర్థములకంటె మాధ్వుల కుడిపి యత్యంతపవిత్రమైనది. ఏతన్నా మోచ్చారణ మాత్రమున మాధ్వుఁడత్యుత్సా హభరిత స్వాంతుఁడగును.

మధ్వకాలమున నుడిపి చరిత్రాంశములఁ బ్రసిద్ధిఁ గాంచెనా యను విషయము దెలియుట కాధారములు గానఁ బడవు. శ్రీ రామాను జునిచే విశిష్టాద్వైత మతావలంబనునిగాఁ జేయఁ బడిన విష్ణువర్ధనుఁడను రాజు చాళుక్యుల యాధి కారమును నిర్మూలముజేసి కన్నడ రాజ్యము పాలించెను. క్రీ॥ శ॥ 1250 మొదలు 1336 వ సంవత్సర పర్యంతము కన్నడ దేశము మహి శూరవడియారుల యాధిపత్యమునుండి విడివ విజయనగర సంస్థానములో నంతర్గతమయ్యె. దక్షిణ కన్నడా జిల్లాలోని బేకల్ కేనరిగాడు పట్టణముల మధ్య ప్రవహించు చంద్రగిరి నది తుళువ రాజ్యమునకు దక్షిణపు టెల్ల. ఉత్తరమున హిమవత్పర్వతమున్నది దక్షిణమునఁ గన్యాకుమార్యగ్రము దాటిపోఁగూడదని బ్రాహ్మ ణులు పూర్వ మెట్లు గట్టుపడియుండిరో యటుల గేనరిగాడు పట్టణములోని నాయరు స్త్రీలిప్ప టికిని చంద్రగిరి నది దాటిపోఁగూడదని ప్రాచీన సంప్రదాయముచే గట్టుపడియున్నారు. ఈ ప్రదేశమునకు నెనిమిది మైళ్ళ దూరమున సముద్రము నంటి ధూమశకట విశ్రమస్థానము గలుగు కుంబ్లా యను నొక పురాతన పట్ట ణము గలదు. ఇప్పుడిత్యుది దీనస్థితిఁ గాంచి యున్నను పూర్వమిది కుంబ్లా రాజులకుఁ బ్రధాన పట్టణమయి మహోన్నత పదవి ననుభవించి యున్నది. ఆ రాజ సంతతి యిప్పటికిని నాం గ్లేయ ప్రభుత్వ దత్తమగు నుపకార వేతనముల నందుచుఁ గుంబ్లా రాజులని నామ మాత్ర బిరు దాంకితులయియున్నారు.

శ్రీమధ్వరాయుల చరణకమల సంచార ముచేఁ బవిత్రత గాంచిన యుడిపీ దేశము పూర్వ మీ కుంబ్లా రాజుల యధికారము క్రిందఁ బాలింప బడినటుల దెలియుచున్నది. ఆసమయమున జయసింహుఁడు రాజ్యపాలకుండయి యుండెను. ఇతఁడత్యధిక భక్తితో శ్రీ మధ్వరాయులకు శుశ్రూషల నొనర్చి యాచార్యానుగ్రహము నకు బాత్రుఁడయ్యెను. అకాలమునఁ జరిత్రాం శముల వన్నెకెక్కిన తెగలలో జైను లెక్కువ ప్రాముఖ్యత గాంచియుండిరి. వారి శిల్పనై పుణ్యము నిరుపమానమైది, వారిచే నిర్మింపఁ బడిన కట్టడములు గొప్ప గొప్ప స్తంభములు నిప్పటికి నయిలిము గానవగును. హిందూ దేశము చల్లని యాంగ్లేయ ప్రభువుల యధికారము క్రింద వచ్చినది మొదలు పురాతన కట్టడములును, ప్రాచీన శాసనములును, పూర్వుల బుద్ధికౌశల్య జ్ఞాపకార్థము సర్వవిధ ములఁ గాపాడఁ బడుచున్నవి.

పశ్చిమ సముద్రతీరమున వసించు బ్రాహ్మ ణులు కొంకణ సారస్వత తెగలవారు. శివళ్ళులు తుళువ భాషను వాడెదరు. ఈ తెగ బ్రాహ్మణ

వంశముననే శ్రీ మధ్వరాయుల జననము. శ్రీమన్మధ్వకరార్చిత శ్రీకృష్ణదేవళ నిర్మాణమునకు బూర్వ ముడుపీపట్టణమునఁ జంద్రమౌళీశ్వరానంతేశ్వరుల దేవళములు రెండు సుప్రసిద్ధములై యుండెను. అనంతేశ్వరులు రజత పీఠాధిష్ఠితుఁడై వెలయుటచే రజతపీఠపురమని నామము సిద్ధించెను. శివళ్ళి యను నామముచేగూడ వ్యవహరింపబడుచున్నది. కర్నాటక భాషను రజతమునకు బెళ్ళియందురు. శివబెళ్ళియను సమాసము శివళ్ళి యని గ్రామ్యోక్తిగా మారియుండవచ్చును. గ్రామ నామముచేత దత్ప్రదేశపు బ్రాహ్మణులు శివళ్ళులని వాడఁబడియెదరు. శివళ్ళులు భాగవత సంప్రదాయస్థులని నిర్దేశించుటకు దగిన గ్రంథ సామగ్రి మృగ్యంబు, పేరుంబట్టి శైవులనుటకు యుక్తియుక్తముగా గనుబడినను గొన్ని కారణములచే భాగవత సంప్రదాయములో జేరిన వారని నిశ్చయింప నగును. దక్షిణ కన్నడా జిల్లాలో భాగవత సంప్రదాయానుచరు లనేకు లిప్పటికిని నున్నారు. వీరికి శివకేశవులందు భేదబుద్ధి కలదు. వేషమునకు మాధ్వులవలె ద్వాదశోర్ధ్వపుండ్రముల ధరింతురు. కాని శ్రీముద్రల మాత్ర ముపయోగింపరు. మాధ్వులవలె నేకాదశీ మొదలగు నుపవాస వ్రతములందు వీరికి గట్టి పట్టుదల కలదు,

శ్రీ మధ్వకరార్చిత శ్రీకృష్ణదేవళమునందు మాత్రము లింగము గానబడదు కాని యన్యప్రాంతములందన్ని దేవళములలో లింగములే యర్చింపఁబడుచున్నవి. అనంతేశ్వరుడు లింగ రూపమునఁ బ్రతిష్ఠితుఁడైనను విష్ణుదేవుఁడనియు బరశురాముఁడే రజత పీఠాధిష్ఠితుఁడై వెలసెననియు సంప్రదాయ సిద్ధముగాఁ జెప్పబడుచున్నది. కొన్ని శివలింగములు కొన్ని విష్ణు లింగములు నున్నవని తద్దేశీయుల యభిప్రాయము. వైష్ణవ లింగములున్న దేవళములో విష్ణుసహస్ర నామములచేతను, శైవలింగములున్న దేవళములో శివసహస్ర నామముల చేతను బూజలు సల్పుచుందురు. పూజావిధానమంతయు నన్ని దేవళములందు నాగమోక్త ప్రకారమున గాక పంచరాత్రోక్త మార్గమున నడుపఁబడును. కొన్ని దేవళములలోని మూర్తులకు హరిహరుడనియు, శంకరనారాయణుఁడనియు, శివకేశవ దేవతాద్వయ సంసూచక నామము లిడఁబడును.

కర్నాటక చోళ రాజ్యములలో గొంతవఱకద్వైతమును ఖండించి వైష్ణవమతమును సంస్థాపించిన శ్రీరామానుజు లిప్పరకు రామక్షేత్రమున దమ మత మేకారణమున బ్రవర్తింపజేయకుండెనో సహేతుకముగా దెలియవడకున్నది. భాగవత మతమే యేకాలమున నేకారణమున బయలుపడెనో నిశ్చయించుటకు దగిన యుపకారకములు లేకున్నవి. ఆచార వ్యవహారములఁ బట్టి వీరు విష్ణుభక్తులని నిర్ణయింపబడుచున్నది. శ్రీవైష్ణవులవలె వీరు శివుఁడనిన ముక్కు మూసికొనరు. శివకేశవులకు భేదములేదని వీరి నమ్మకము. దీని వలన రామానుజ మత మిచట వ్యాపించియుండ లేదని యూహింపదగును.

శ్రీ మధ్వరాయుల తండ్రి సాధుపురుషుడు కాడు. పదిమందిలో బేరుపడినవాడే. ఇతని పేరు మధగేహభట్టు. వేదవేదాంగముల చక్కగ నభ్యసించి . భగవత్పూజాతత్పరుండై మెలంగుచుండెను. అక్కాలమున బ్రాహ్మణులు

సాధారణముగా శాంకర మతావలంబకులై యుండిరి. ఈశ్వరాజ్ఞ యేమియో కాని, ప్రస్థాన త్రయములకు (బ్రహ్మసూత్రములు, భగవద్గీతోపనిషత్తులు) శ్రీ శంకరులు కల్పించిన భాష్యములు ప్రమాణ విరుద్ధమనియు, తత్ప్రతిపాదిత జీవబ్రహ్మైక్యభావము, శశవిషాణము వంటిదనియు వైరాగ్యమునొంది తైలధారావచ్ఛిన్న భక్తిచే సదా సర్వోత్తముని పాదారవిందముల నాశ్రయించి వేదోదిత సత్కర్మాచరణమువలన మోక్షమబ్బుననియు సర్వం మిధ్య యను శూన్యవాదముచే దాము కడతేరలేమనియు, ననేక పండితులకు దోచియుండినను, వారిలో గొంద ఱామతముపై బూర్వపక్షములు జెప్పిన నిజ గౌరవమునకేమి న్యూనత యగునో యని భీతిచే నధికముగా శ్లాఘించుచు నితరుల కుపదేశించుచుండిరి. నిర్వ్యాజ భక్తి పరిపూర్ణుండగు నచ్యుతప్రేక్షాచార్యులు (వీరు తురీయాశ్రమమున పురుషోత్తమ తీర్థులని ప్రఖ్యాతిఁగాంచిరి) సిద్ధినొందు సమయమున నిజ శిష్యులఁ జేరఁబిలచి "ఏకోపాసనయందంత మనస్సునకీష్టననియు; గలనైనఁ బాసింప దలఁపఁగా రాదనియు, నుపదేశించిరి. ఈయుపదేశము క్రమక్రమముగాఁ గొందఱిచే వినంబడెను. కొందఱద్వైతముపైఁ బూర్వపక్షములు జెప్ప మొదలిడిరి. మఱికొందరు సంశయముచేఁ గుందుచుఁ దగిన తత్త్వోపదేష్ట ననుగ్రహింపుమని శ్రీహరిని ప్రార్థించిరి. ఇదియుంగాక శక్తిపూజలందేమి జ్యోతిష్టోమాది యాగకర్మలందేమి బలికై జేయఁబడు జీవహింస ఘోరకృత్యమని జైనులాక్షేపింపఁ బ్రారంభించిరి "అహింసాపరమోధర్మః" అనువాక్యము సర్వత్రోనుష్ఠేయమని పండితుల హృదయమునకుఁ దోచి యాగములందు గొందఱు ప్రకృత పశువును నుపయోగించుట వెనుకదీసిరి.

ఇట్టి పండితులలో నొకడగు మధ్య గేహు నింట శ్రీమధ్వరాయుల జననము. భట్టను సత్కులమునఁ బుట్టి తల్లిదండ్రుల యాజ్ఞానువర్తియై మెలగుచు సద్గురుసన్నిధానమున సచ్ఛాస్త్రశ్రవణము జేసెను. అక్కాలపు పండితులు ఛాత్రవర్గమునకుఁ బాఠములు జెప్పుచుండుటయే గాక నూరనుండు దేవళములలో దేవతా సన్నిధానమునఁ బండిత పామరజనరంజకముగా రామాయణమో, భారత భాగవతములో పురాణములు చెప్పుచుందురు. మధ్య గేహభట్టను చిన్ననాటినుంచి సర్వోత్తమునిపై నవ్యాజభక్తియుక్తుండై యుండెను. శివరూప్య పురమున భట్టరింట నూరకగూర్చుండక పురాణేతిహాసముల నెల్లరకును పన్యసించుచుఁ గాలముగడుపుచుండెను. ఈతనికిఁ దల్లిదండ్రులేమి పేరుఁ బెట్టిరో తెలియరాకున్నది. తుళువభాషను నడివింటెల్లయని వాడుకపేరుండెను. గీర్వాణభాషను మధ్య గేహభట్టని వ్యవహారము సిద్ధించెను.

కొన్నిస్థలములందేమి చరిత్రమోగాని పరమ శాంతునకుఁ గోపవతిని, సౌందర్యశాలికిఁ గురూపిని, సన్మార్గునకు గుణవతిని, బుద్ధిశాలికి, బెద్దమను, భార్యగా సమకూర్చుట తటస్థముగుచున్నది. దీనికిఁ గారణము ప్రారబ్ధముకంటె వేఱు కానఁబడదు. అతిబాల్యవివాహమువలన సిట్టి కీడు మూడుచున్నదని నవనాగరికులూహించెదరు. కొంతవరకిదియ్యది వాస్తవముగ దోచుచున్నది. ఈశ్వరానుగ్రహమున మధ్య గేహభట్టున కాతని సుగుణములకు విద్యకు బుద్ధికిఁ దగినట్టు సాధ్వీలలామ భార్యయై యొప్పె సత్కు-

లమునఁబుట్టి పావనునిఁ జెట్టఁబట్టితినని సంతసమొందుచున్న యీ పతివ్రత వేదవతియను నామ మొప్పెను. ఇంతటిభాగ్యమబ్బెనని భట్టు క్రిందు మీఁదెఱుంగక యిదియె స్వర్గమిదియె మోక్షమని మైమఱచి యుండలేదు ధర్మార్థ కామములయందు మోక్ష విషయిక సాధనమం దీమె భర్తకు సహధర్మచారిణియై మెలంగుట వలన భట్టరునకు వేదశాస్త్ర ప్రవచనములకు వివిధ సత్కర్మానుష్ఠానములకు, అతిథిపూజకు దేవతారాధనకు నావంతయు నిరోధము లేకుండెను. వైదికమార్గ తత్పరులైన విద్వాంసులలో గొందఱు దారిద్ర్యవ్యసనమునకు లోనయి దారపుత్రాది పోషణమునకై రాజాదుల నుపసర్పించి యెన్ని విధముల యాచించినను దుదకు గ్రుడ్డిగవ్వయైనను సంపాదింపలేక సమస్తబాధలుబడుదురు, అట్టి వారలకు జిత్తస్వాస్థ్యమేముండును. భట్టరు దారిద్ర్యవ్యసన పీడితుడు కాడు దురాశ నెఱుఁగఁడు. ఇతనికి సాధారణ భూస్వాస్థ్యముండెను. దానిచే జీవయాత్ర గడుపబడుచుండెను. వేదవతియు నున్నదానితో సంతృప్తిఁ బొందుచు పతిని సేవింపుచుఁ దోడు నీడయై వర్తింపుచుండెను. ఇన్ని సుగుణములుచే నొప్పుచుండినను నీదంపతులు సంతాన విషయ దుఃఖమునకులోనయిరి. వీరికిద్దరు పుత్రులుదయించిరి. కాని వారు మృతులైరి ఒక కూతురు మాత్రము నిలచియుండెను. పున్నామనరకసంతరణమునకుఁ బుత్రుఁడు లేని వంశము నిరర్థకమని భట్టరునకు మనంబున సంతాపము బుట్టెను. సంతానమునకై దశరథాది రాజులు, స్వర్గ్యాది మహర్షులు తపము లొనర్చి సంతానమందిన విధమున నుగ్రతపము చేసి దేవు ననుగ్రహమునకుఁ బాత్రుఁడయి సంతానము వడయుటకు భట్టరు మనమున నిశ్చయించి వేదవతితో నాలోచించెను. ఆమెయు నందులకు మిగుల సంతసించెను ఇక్కాలమునఁ గూడ నవనాగరికులగు మతులెంతచెప్పినను వినక సంతానములేని కాంతలు దేవతలకు దయ్యములకు మ్రొక్కి, బుట్టలు బూజింపుచు వేళ్ళను గట్టించుకొనుచు నశ్వత్థ వృక్షములఁబూజింపుచుఁ బడరాని పాట్లుబడి సంతానవతులై యుండుట జూచుచున్నాము. సర్వకామఫలప్రదుండగు దేవుడేగతియని నమ్మువారల కేకొఱంతయు నుండదుగదా!

పాజకక్షేత్రమున కనతిదూరమున నుడిపీ పట్టణములోని యనంతేశ్వరులనుగూర్చి ద్వాదశ వర్షముల పర్యంతమున శనాదివ్రతనిష్ఠనుండి భట్టరు ఘోరతపము గావించెను. భక్తవత్సలుఁడగు నప్పరమాత్మ భట్టరునకు సుపుత్రుండు పుట్టునని యానతిచ్చెను. శ్రీ యనంతేశ్వరుల యర్ధసాంవత్సరికోత్సవ సమయమున భగవదావేశవిశేషమువలన పారవశ్యగఁజెందియున్న మహాభక్తుఁ డొకఁడు దేవళద్వారోభాగమునుండు ధ్వజస్తంభముపై నెక్కి శీఘ్రకాలములో శ్రీ వాయుదేవుఁ డవతరించి భక్తజనుల నుద్ధరించునని శ్రీ యనంతేశ్వరు లానతిచ్చి''నని మేఘ గంభీరధ్వనులతో పలికెను. పండిత పామర జనులది చూచి యచ్చెరువొందిరి. అమృతము ద్రావినట్లు భక్తజనుల మానసముల సంతోషమతిశయిల్లె. శ్రీ యనంతేశ్వరుల మహిమా విశేషమున వాయుదేవుడు తన యింట నుదయించునని భట్టరునకు దోచెను. భావిఫలములు సజ్జనులకు దెలియుగదా?

దేవతల ప్రార్థనపై శ్రీ మహావిష్ణువు వాయు దేవునకు బుడమిపై బుట్టుట కానతిచ్చెనని మధ్వవిజయమునం దుదహరింపబడి యున్నది. భగవన్నియమితులగు తత్త్వాభిమానమున దేవతలందఱు భక్తజన మానసముల బ్రజ్వలించిన వేదనల నెఱింగి శ్రీహరిని బ్రార్థించి రనుట యసంభవముగాదు. దేవుడు మానవ రూపమున బ్రత్యక్షమై సకల చరాచరాత్మక ప్రపంచమునకు నుపకారముల జేయుచుండు ననువార్త్యోక్తి యసత్యముకాదు. సర్వోత్తముని ప్రేరేపణ వినా స్వల్పమైనను పని కూడదు. పరిశుద్ధాంతఃకరణము, నిర్వ్యాజ భక్తియు నమరినచో నీశ్వరుడు తోడునీడయి వర్తింపుచుండును. మనకై సత్యము సృజించి సర్వదా వేయికండ్ల చూచి పాలించు పరమాత్ముని చర్యలగోచరములు. కావున భగవదాజ్ఞగైకొని ప్రాణదేవుడు పుడమిపై నవతరించెననుటకు సంశయమేమున్నది. ఈశ్వర కృత్యములయొక్క కారణముల బరికింప మన తర్కము చాలదు.

రాజాధిరాజులును, ధనాఢ్యులును ననేకులుండ బాజకక్షేత్రమున శ్రీ వాయుదేవుడేల యవతరించెనో యను ప్రశ్నకు దగిన సమాధానము జ్ఞానవైరాగ్యోపేత పరిశుద్ధ మనస్కులకు దేటతెల్లముగా దెలియబడును — ఇతర దేశములలో నయితము మత సంస్కరణకై యవతరించిన మహనీయులు సామాన్యుల యిండ్లలో వెలసిరి. ఈశ్వరానుగ్రహమునకు బాత్రుడు కావలయునన్న జ్ఞానము, భక్తి, సత్యము, శౌచము, శాంతము మొదలుగాగల సుగుణసంపత్తులనేకము లుండవలయును. దేవునిచే నియమింపబడు దేవతలు పవిత్ర స్థానములను, వంశములను వెదకి తగు చోటుల నావిర్భవించెదరు. ఎవ్వాడు దేవుని బ్రేమించునో వానిని దేవుడు ప్రేమించును.

మధ్యగేహభట్టు మహాభక్తుడనియు, సకల సద్గుణమూర్తియనియు నిదివరకే చెప్పబడెను. ఇతనిం గేవల మత్రి మహర్షి యనియెదరు. భార్య వేదవతి యనసూయ యనదగ్గు. పాజక క్షేత్రము తపశ్చరణాది సత్కర్మాచరణమునకు దగిన ప్రదేశము. మధ్యగేహాద్యుత్తమ బ్రాహ్మణు లిచ్చట వాసము జేయుచుండును. జనసంబాధ రహితములగు ప్రదేశములనే మన పూర్వులు వాసముగా గైకొనిరి. ఇక్కాలమున గొందఱు సర్వసౌఖ్యావహములగు పల్లెటూళ్ళ వాసములకోసి ద్రవ్యార్జనకై పట్టణములం జేరి కర్మానుష్ఠానమునకు నదుపాయము గానక వాటిని మాలద్రోయుచున్నారు. కొందఱు మహనీయు లిప్పటికిని పట్టణస్పర్శ నెఱుంగక ప్రాచీన వాసస్థానముల నాశ్రయించి యథావిధిగ సత్కర్తలొనర్చుచు బ్రాహ్మణకులమునకు బేరుదెచ్చుచున్నారు.

పాజకక్షేత్రమునకుం జేరి విమానగిరియను పర్వతమున్నది. దీనిని జనకరామాశ్రమమని యందురు. గిరిపై దుర్గాలయము కలదు. దేవతల విమానము లిచ్చోట నుండుటవలన విమానగిరియను సార్థకనామ మొప్పియున్నది. ప్రతిసంవత్సర మిచ్చట జరుగుచున్న రథోత్సవమునుజూడ ననేకదేశములనుండి యాత్రికులు వచ్చుచుందురు. ఇప్పర్వతమునకుం బుట్టి పరశుగదాబాణ జ్ఞానతీర్థములనెడు నాలుగు పవిత్ర జలాశయములు గలవు. తీర్థోదక సాన్నిధ్య కారణమువలన బాజకక్షేత్రము బ్రాహ్మణులకు వాసయోగ్యస్థానమై యుండెనని యూ

హింపనగును. ఈ క్షేత్రమునఁ బూర్వాలయుఁ డను నొక బ్రాహ్మణుఁడు కలఁడు. ఇతఁడు పరోపకార పరాయణుఁడు. మధ్యగేహునకు ముఖ్యసఖుఁడై యుండెను.

తపః పరిసమాప్త్యనంతరమున మధ్యగేహుఁడు ప్రతిదినము నుడిపికిఁబోయి శ్రీయనంతేశ్వరుల నర్చించి మరల వచ్చుచుండెను. పరమ పతివ్రతయగు వేదవతియు ననన్యసామాన్య తేజమునఁ గాంతివట్టయి ప్రకాశించుచుండెను. గర్భము వ్యక్తమయినకొలఁది దంపతులు సంతోషపరితులయ్యెదుచుండెను. ఒకదినమునఁ బాజకక్షేత్రవాసు లెల్లరు గుమిగూడి యానందమున నుండ శ్రీవాయుదేవుఁడు వేదవతి గర్భము నిమిత్తముగాఁ జేసికొని భూమిపై వెలసె. మధ్యగేహుని గృహంబున మ్రోగిన మంగళధ్వనులు క్షేత్రవాసుల శ్రుతిపథంబులం బడి వారందఱు పరువెత్తి చూచి వేదవతికిఁ బుత్రుఁడు పుట్టెనని ముదమందిరి. తమ తమ సంతోషమును వెల్లడించుటకై క్షేత్రవాసు లనేక సత్క్రియలఁ జేసిరి. ఇట్టి యైకమత్యము పట్టణములలోఁ గనబడదుగాని, పల్లెలలోనున్నది. ఈ సమయమున మధ్యగేహుఁ డింటలేఁడు. అతఁ డుడిపినుండి మరలివచ్చుచుండ మంగళధ్వనులు శ్రవణపథంబునఁ జేరెను. శుభవార్త చేకూరెనని నాతఁడు తొందరగా నిలుసేరి పుత్రోదయవార్త విని సంతోషమంది శ్రీయనంతేశ్వరులకు వందన మొనరించెను. ఫలాపేక్షా సమయమునఁ బుట్టెడి భక్తిజ్ఞానములు ఫలోదయ సమయమునఁ గొందఱకుండవు. కాని మధ్యగేహుఁడు భగవద్భక్తిను మఱువలేదు. అతఁడెంత భక్తుఁడు గాకుండిన శ్రీవాయుదేవుఁడాతనికిఁ బుత్రుఁడై పుట్టును. బాలుని సౌందర్య తేజోవిశేషములం దిలకించి, యిట్టివానినిఁ బూర్వమెన్నఁడెఱుంగి యుండలేదనియు, నిట్టి మహానియుం గన్న తల్లిదండ్రుల భాగ్యమే భాగ్యమనియు, క్షేత్రవాసులు వేనోళ్ళ వర్ణింపసాగిరి. శ్రీ యనంతేశ్వర దేవళ పురోభాగమున శ్రుతిగతంబయిన వాక్యము లివ్వియు యథార్థములయ్యెనని జనులు పలుకసాగిరి. నిజసంతోషమును సూచింపుచు బంధుమిత్రులు కానుకలు దెచ్చియిచ్చి భక్తురున కర్పించిరి. పూర్వాలయుని ఆనందమునకు మేర లేదు. కొన్నపాడి కావు నొకదాని దెచ్చియిచ్చి దానిక్షీరములు బాలునకిచ్చుచుండుమని పూర్వాలయుఁడు మధ్యగేహుఁ బ్రార్థించెను. ఇట్టి యుదారబుద్ధి యాకాలపు యార్యులకే తగును.

పాజకక్షేత్రము శ్రీ మధ్వరాయుల జన్మభూమి యగుటచే మాధ్వుల కయ్యది గొప్ప పుణ్యక్షేత్రము. జన్మమధ్యమున నొకసారి యయిన నాక్షేత్రసందర్శనము సేయని మాధ్వుని జన్మమేల? శ్రీ మధ్వరాయులు పుట్టిన సూతికాగృహ మకాలమున సామాన్యస్థితిలో నుండినను, మధ్యకాలమునందు మాధ్వులలో ధనికుఁడొకఁడు యా ప్రదేశమును రాతితో గట్టించి భద్రపరచియున్నాఁడు. ఈ ప్రదేశమున కెట్టి మార్పులును గలుగకుండ నుడిపి పట్టణములోనుండు యష్టమఠాధిపతులలో గూనూరు మఠస్వామి లతిసమీపమున నుండి కట్టడములు గట్టించి తగిన పరిచారకుల నేర్పరచి యాక్షేత్రమును సర్వవిధములఁ గాపాడుచున్నారు. శ్రీ మధ్వరాయుల మాహాత్మ్య విశేషమున నిచ్చోట నెట్టిమహత్తు తాండవమాడుచున్నదో వివరింపజాలము. ఆప్రదేశమును దర్శించిన తోడనే నిశ్చలమగు భక్తి చిత్తమునఁ దగులక మానదు. ఈ ప్రదేశమున కతిసమీపమున

శ్రీ మధ్వరాయుల పాదవిన్యాసముల యానవాళ్ళున్నది. ఏకారణముననో నాప్రదేశ మంతగా సంరక్షింపఁబడుచుండుటలేదు. గుడిపైన బీద స్థితియున్నది. దీని నుచ్ఛస్థితికి దెచ్చుటకే ధనాఢ్యుడయిన మాధ్వునకు బుద్ధిపుట్టునో దెలియరాదు ధనికులకు ధర్మబుద్ధి కలిగనేని నిముష మాత్రమున నిట్టిపనులు చేకూరును. దరిద్రునకు ధర్మచింతన హెచ్చు. ధనాఢ్యుల సాయముచే నిట్టి యుపకృతిఁ జేయఁదలంచి దరిద్రుఁడొకవేళ యాచింపఁబోయినఁ గొన్నిస్థలముల నాశాభంగుఁడగును. మఱికొన్నిచోట్ల బరిహాసపాత్రుడగును. ఇట్టి కార్యమునకు ధనము వెచ్చించుట నిష్ప్రయోజనమని కొందరు తలంచెదరు. క్రైస్తవులలో ధనాఢ్యులనేకులు స్వమత వ్యాపకమునకై బహుప్రయాసకోర్చి కామార్జించిన ద్రవ్యముఁ గోట్లకొలఁది యైన దానమిచ్చెదరు. వారి యుదారబుద్ధి మెచ్చఁదగును. క్రీస్తుపుట్టిన జరూసలము గాపాడుట కెన్నిశ్రముల కోర్చిరో! ఎంతధనము వెచ్చించిరో! ఎన్నియుద్ధములఁ జేసిరో! చరిత్రముల వలన నీవిషయములు విదితములై యున్నను స్వానుష్ఠాన సమయమున స్మృతికి రాకున్నవి. భారతీయులుకూడ ధర్మకార్యములనిన వెనుదీయరు కాని కాలబలమునఁ గొందఱికవకాశములు జిక్కకున్నవి.

పాజకక్షేత్రమహాత్మ్యమును గూర్చి సంప్రదాయసిద్ధములగు గాథలు కొన్ని గలవు శ్రీమధ్వరాయుల జన్మస్థలమున కతిసమీపమున నొక పాఠశాల కలదు ఇందు శ్రీమధ్వరాయలు కొన్ని దినములు విద్య నభ్యసించిరి. అచ్చోట దండతీర్థమను నొక పవిత్ర జలాశయమును నిర్మించి గురునకు దక్షిణగా సమర్పించెను.

మధ్యగేహుఁడు నిత్యము విమానగిరిచుట్టు పంటుగదాబాణజ్ఞాన తీర్థములందు స్నానమాడి సంధ్యావందనాది సత్కర్మలఁజేసి వచ్చుచుండెను. ఒకద్వాదశీదినమున విమానగిరికిఁ బోవుట కవకాశము జిక్కకుండెను. మధ్య గేహుండు చింతించె. నిజమహాత్మ్యప్రభావమున శ్రీమధ్వరాయులు స్వనామాంకితముగా (వాసుదేవ తీర్థము) నొక పవిత్రజలాశయము గల్పించి యచట స్నానముచేసిన బరసుగామాది పఞ్చ తీర్థములందు స్నానమాడిన ఫలము లభించునని యానతిచ్చెను. భట్టరుకు సంశయము వీడకుండెను. అంతట శ్రీ మధ్వరాయలు లశ్వత్థవృక్షము నొక దాని చేతికి తెచ్చి తలక్రిందుగా బాతిపెట్టి వాసుదేవ తీర్థోదకముచే బోక్షించెను. ఎండిన వృక్షము చిగురుబెట్టి వర్ధిల్లెను. ఆవృక్షమిప్పటికిని యున్నది. యాత్రికు లిచ్చట స్నానమాడి వృక్షరాజమును దర్శించి పూజించెదరు.

శ్రీ మధ్వరాయుల యవతారవత్సరము వివాదగ్రస్తమయి యున్నది. క్రీ॥ శ॥ 1199 సంవత్సరమని దక్షిణ కన్నడా జిల్లా సారసంగ్రహము నందు వ్రాయఁబడి యున్నవి. ఇదియే సరియగు సంవత్సరమని పండిత కృష్ణస్వామి అయ్యరువారు నుడువుచున్నారు. క్రీ॥ శ॥ 1118 (శా॥ శ॥ 1048) విళంబి సంవత్సరమున శ్రీ మధ్వరాయులు తురీయాశ్రమము గైకొని 1198 (శా॥ శ॥ 1,20) పింగళ సంవత్సరమున శ్రీబదరికాశ్రమముఁ జేరరని యుత్తరాది మఠసంస్థాన గురుపరంపరలను సూచించు కాగితములవలన దెలియవచ్చుచున్నవి సంస్కృత విద్యావిశారదుండని బిరుదులందిన రామకృష్ణభండారు కవులును, నిలం కాలేజీ యుపాధ్యాయులగు సుబ్బారావుగారును దీనినే నమ్మెదరు.

మతము కాగితములందు శక ముదహరింపబడి యుండలేదు. ఈ మధ్య దొరికిన శిలాశాసనములవలన పై జెప్పబడిన సంవత్సరములన్నియు గల్పితములని స్పష్టపడుచున్నది. శ్రీ మధ్వ రాయులచే నాశ్రమమీయబడిన పద్మనాభ, నరహరి, మాధవాక్షోభ్యతీర్థులు వరుసగా బీఠము నెక్కి పరిపాలించిరి శ్రీ మధ్వ రాయుల యనంతరము పద్మనాభతీర్థు లేడేండ్లు నతని వెనుక నరహరి తీర్థులు తొమ్మిదేండ్లు తరువాత మాధవాక్షోభ్య తీర్థులొకరి వెనుక నొకరు చేరి పదునేడేండ్లధికారము జేసిరి. నరహరి తీర్థుల యధికార కాలమును బట్టి శ్రీ మధ్వరాయుల యవతారాదివత్సరములు సిద్ధాంతీకరించుటకు దగిన శిలాశాసనములున్న వని పండితపద్మనాభాచార్యులవారు నుడివెదరు, నరహరి తీర్థుల జన్మకర్మ వృత్తాంతము లతి విచిత్రములు. ఇతడు గంజాంజిల్లాలో శ్రీకాకుళ పట్టణ వాస్తవ్యుడు ఈత తండ్రులు కళింగ రాజునకు బ్రధానులుగా నుండిరి. లౌకిక వ్యాపార తంత్రుడై యుండినను వైదిక విద్యలందు నరహరితీర్థులసామాన్యప్రజ్ఞగాంచెను.

పూర్వాశ్రమమున నితని నామము రామ శాస్త్రి, ఇతడు తురీయాశ్రమ ప్రవిష్టుడయిన వెనుక కళింగదేశాధిపతి దివంగతుడయ్యెను. రాజపుత్రుని శైశవదశయందు బ్రతినిధిగా నుండి రాజ్యము పాలించి కళింగ నృపాలుని వంశంబున నుండిన మూలరామ విగ్రహము దెచ్చి తన కర్పింపుమని శ్రీ మధ్వరాయులు నరహరితీర్థుల కానతిచ్చెను. ఈ విగ్రహమును గూర్చిన గాథయంతయు శాసనములయందు మున విపులముగాఁ జెప్పఁబడి యున్నది.

నరహరితీర్థులు శా॥ శ॥ 1186 (క్రీ॥ శ॥ 1264) వత్సరము మొదలు 1215 (క్రీ॥ శ॥ 1293) వరకు రాజ్యము పాలించి దుష్టశబరులను రణమునఁ దునిమి యనేకదేశముల నిర్జించి సర్వజనోపయోగ కార్యము లనేకములు జేసి, యావెనుక నిప్పు డుత్తరాది మఠమున వెలసి యున్న మూలరామ విగ్రహములు దెచ్చి శ్రీమధ్వరాయుల కర్పించెను. ఏడేండ్లు మాత్రము మధ్వరాయులీ విగ్రహముల నర్చించి పిదప బదరికాశ్రమము గూర్చి చనిరి.

అక్షోభ్య తీర్థులకును, విద్యారణ్యులకును తత్త్వమసీతి శ్రుతియొక్క తదర్థము గూర్చి యత్యద్భుతవాదము ఘటించెనని వేదాంతదేశిక వైభవ ప్రభావమునందు గూడఁ జెప్పబడియున్నది వేదాంతదేశికులు మాధ్యస్థులుగా నెన్నుకొనఁబడిరి. శా॥ శ॥ 1268 (క్రీ॥ శ॥ 1338) వత్సరమున విద్యారణ్యులు శృంగేరీమఠమునకై దానపట్టా సంపాదించినటుల దృష్టాంతమున్నది. వేదాంతదేశికులు క్రీ॥ శ॥ 1268 వత్సరమున జనించి 108 సంవత్సరములు జీవించిరని తెలియ వచ్చుచున్నది. జయతీర్థులు (టీకాచార్యులు) కూడ విద్యారణ్యులతో వాదములు సలిపినటుల జయతీర్థవిజయమున వ్రాయబడినది

శ్రీ మధ్వరాయుల యవతారవత్సరము నిర్ణయించుటకు బండిత పద్మనాభాచార్యులవారు శిలాశాసనముల బరీక్షించియు నుడిపిలో మఠస్వాములతో, ననేకపండితులతో ముచ్చటించియు శా॥ శ॥ 1160 (క్రీ॥ శ॥ 1238) విళంబి సంవత్సరము శ్రీమధ్వరాయులు జననమై యుండ వచ్చుననియు లేదా యాశ్రమస్వీకారము జేసి యుండవచ్చుననియు శా॥ శ॥ 1239 (క్రీ॥ శ॥ 1317) పింగళ సంవత్సరము బదరికాశ్రమము జేరి యుందురనియు నిర్ధారణ జేసినారు,

తమాషాలు

విమానం.

ఒకడు:— విమానం యెక్కడాని కెంతోయీ?

మరోడు:— పది రూపాయలు.

ఒకడు:— చూడ్డానికి?

మరోడు:— నాలుగణాలు.

ఒకడు:— ముట్టుకోవడానికి?

మరోడు:— ఇంకానయం అందులోంచి పడడానికన్నావు కావు.

శిక్ష.

"ఏమండోయి బాగున్నారూ?"

"చిత్తం, చిత్తం, తమదయవల్ల. మనదేగ్రామం అండి"

"అప్పుడే మరచిపోయినారండీ నన్ను. త్యాగమూర్తులైన మీరు దేశసేవాపరాయణులై శ్రీకృష్ణ జన్మస్థానములో నున్న రోజులలో నేనూ—"

"కాదండి, నేను నోట్లకేసులో శిక్షపడ్డానండి."

బుద్ధి.

కుర్రాడు:— జుట్టు పొడుగ్గా వున్నవాళ్ళంతా బుద్ధిహీనులు.

పెద్దాడు:— ఎంచేత?

కుర్రాడు:— బట్టతలవాళ్ళంతా మేధాశక్తిగలవారవటంచేత.

పెద్దాడు:— ఆడాళ్ళో?

కుర్రాడు:— అందుకే—

మాస్టరు.

పిల్ల:- నేనాబళ్ళోకెళ్లను నాన్నా!

తండ్రి:- ఎంచేతనమ్మా?

పిల్ల:- మా మేష్టారికేం రాదునాన్నా!

తండ్రి:- నీకెల్లా తెలుసు?

పిల్ల:— ప్రొద్దున్న యేడు మూళ్ళు యెంతని నన్నడిగాడు.

వీధిబళ్ళో.

మాస్టరు:- రామయ్యా! జీవు లెన్నివిధములురా?

రామయ్య:- మేష్టారండీ, మరండీ, యెనభైనాలుగు లక్షలండి.

మాస్టరు:- కాదు, కుంచో. నువ్వుగా వెంకయ్యా,

రామయ్య:- నాది రైటండీ మేష్టారండీ, దాసరి వీరన్న నిన్న పాడుతూవుంటే విన్నానండి, "జీవులెనుబది నాల్గులక్షలు చావుపుట్టువు లిక్కడా" అన్నాడండి.

వెం:- కాదండీ మేష్టారండీ. నాకు తెలుసునండి. రెండు విధములండి.

మాస్టరు:- కూచో. అవేవిటా పుల్లయ్యా?

పుల్ల:- చేతనములు, అచేతనములు.

మాస్ట:- ఉదాహరణల నిమ్ము.

పుల్ల:— చేదా, చేట, చేబాడితా, చేత్రాడు ఇత్యాదులు చేతనములు; అరటి, అరుగు, అడుగు ఇత్యాదులచేతనములు.

ఫొటో.

"యేమండీ! నాభార్యముఖం పెద్దదిగా వేశారంటుం దేమిటండీ"

"అవునండి. ఆవిడ కోరిక మీ రెప్పుడైనా తీర్చక కోప్పడ్డప్పుడు నన్ను పిలవమనండి."

అర్థం.

టీచరు:— పక్షములెన్నిరా?

ఒక విద్యార్థి:— రెండండి.

టీచరు:— అవేవిరా?

మరోవిద్యార్థి:— శత్రుపక్షం, మిత్రపక్షం అండి."

టీచరు:— నువ్వురా, వెంకయ్యా.

వెంకయ్య:— మలపక్షంనూ యింకోటీనండీ.

టీచరు:— ఒరే మానయ్యా నువ్వురా?

మానయ్య:— శుక్లపక్షం, కృష్ణపక్షం అండి.

టీచరు:— కృష్ణపక్షపు దినములేవిరా?

మాణయ్య:— యాదవ ముసలానికి ముందురోజా లక్ష్మి నండి.

ద్వే షం.

ఉపాధ్యాయుడు:— దుర్యోధనుడుకి పాండవులమీద అంత ద్వేషం కలుగుటకుంగల కారణం చెప్పిరా ?
తెలివిగల విద్యార్థి:— గదాయుద్ధ నీతిదూరులై తనతొడలు విరుగకొడిచినారని.

కాం ప్లి మెం ట రీ.

స్నేహితుడు:- నీవు వ్రాసిన పుస్తకం కాంప్లిమెంటరీ కాపీలు ఒకటికాకుండా మూడు పంపావు. చాలా సంతోషించాను. నీకు నాయందుగల అభిమానమునకు
గ్రంధకర్త:- వెనుక నేను రెండురూపాయలు నీకు బాకీ వున్నాను. వాటిబదులు మరో రెండు కాపీలంపాను.

వీ ధు లు.

శిష్యుడు:- పండితవర్యా ! వీధిశబ్దానికర్థం యేమిటండీ?
గురువు:- పట్టణములోని కొంతభాగమున కాయా నిర్దేశిత స్థలములందలి స్థితిమంతుల పేరుపెట్టి వారి వీధి అని పిలుతురు.
శిష్యుడు:- ఐతే; ఈ "బీటలుపడ్డ నా హృదయ వీధి త్వదీయ" అంటాడీ హృదయ వీధి యెక్కడదండీ ?
ఇంకోశిష్యుడు:- మరోటుండి, మేష్టారూ ! "ఈవియోగ వీధిపతి ‍ ‍ ‍ స్త్రలైన" యీ వియోగవీధి యెక్కడి దండీ ?

కీ ర్తి కో సం.

"కొంతమంది పూనికే కీర్తికోసం దేవుళ్ళాడతార్రా, ఇక్కడూలిక దేవుళ్ళాట చూస్తే—

"కొయ్‌రా, నాయనా కొయ్. యాటిఫ్‌గా మాట్లాడతావేం ? నీవట్టుకు నువ్వు మొన్న అచ్చువేసిన నీపుస్తకం 250 కాంప్లిమెంటరీకాపీస్ యెందుకు పంచిపెట్టావు. మొన్న నువ్వు కంట్రాక్టుచేసిన డ్రామాకి Reserved two rows మేల్ సీట్సూ, ఫిమేల్ సీట్సూకూడా కాంప్లిమెంటరీ టిక్కెట్లవాళ్లేగా. ఇంకా మొన్న—

"అబ్బా. నామాట కాదురా—"

"అది కాదు. నీమాట ముందు చెప్పుదూ. పెద్ద As if గా మాట్లాడుతున్నావుగాని"

ఫ్రీ ల వ్.

"మొన్న నువ్వెందులోరా మెంబరుగా చేరావన్నావు"

"Newly found F. L. సొసైటీలో"

"Newly యేం ? ఫారన్ లిక్కర్సేనా కొంటారా, తాగుతారా"

"అదికాదురా ఫ్రీ లౌ సొసైటీలో"

"అంటే"

"వుచిత ప్రేమసంఘము"

"ఉచితంగా ప్రేమిస్తారా ?"

"దబ్బు వుండాలి."

మ ర ద లు.

భార్య:- చూశారా ! నాచెల్లెలుకూడా నాలాగే యెంత గడుసుదో ?

భర్త:- యెంచేత ?


భార్య:- అరకాసు వుంగరంలో అర్ధరూపాయి యిమిటేషన్‌రాయి వేయించి రెండు కాసుల వుంగరం పాడీ పదిహేనురూపాయలైందని చెబితే మీరు పొంగిపోయి మూడుకాసుల గడియారపు గొలుసు దాని మెళ్ళో వేసి పంపారు.

భర్త:- సరి సరి. మా మరదలు బేరంలో నాకు అయిదు రూపాయలు మిగిలాయని యింకా చెప్పుదా మను కొంటున్నా.

భార్య:- ఏలాగ ?

భర్త:- ఉంగరం తొమ్మిదిరూపాయల కమ్మేసి మూడు రూపాయలు పెట్టి గిల్టుగొలుసు కొని దాని మెళ్ళో వేసి మూడుకాసులన్నాను.

నియమములు.



ఆంధ్రభాషయందలి పదములు సంస్కృత సమములు, తదితరములు అని రెండువిధము లుగ విభజింపఁబడినవి. అందు సంస్కృత సమపదములకు పదాదియందు "*" నక్షత్రచి హ్నము లుంపఁబడినవి. అవి వర్ణక్రమాను సారముననే గ్రహింపఁబడినవి.

సంస్కృతసమేతరములలో ప్రాకృత సమ, వైకృత దేశ్యాన్యదేశ్యాదిభేదములు నిర్ణయించుటకుఁ గావలసిన సాధనసామగ్రి చాలదు. కావున నాప్రయత్నము మాని వా నికి రూపసామ్యము నర్థసామ్యమును గల సం స్కృతప్రాకృతద్రావిడ కర్ణాటకాది పదములు చూపి వానికి నిరుప్రక్కల "( )" కుండలా కారచిహ్నము లుంపఁబడినవి. ఆపదములు శబ్దోత్పత్తి నిర్ణయించువారలకుఁ గొంత యు పయోగపడవచ్చును. కొన్నియర్థములయందే సామ్య మున్నచోట్ల నాయర్థసంఖ్య గ్రహిం చినతరువాతనే ద్రావిడాదిపదములు వాని కుం డుగుర్తుతో గ్రహింపఁబడినవి. ఆవశ్యకమైన చోటుల ద్రావిడాదిపదముల యర్థములు కూ డ (=) సమానార్థకతను దెల్పు గుర్తుతో వ్రా యఁబడినవి.

సంస్కృతసమేతరములలో ప్రధానప దము గ్రహించి దానినుండి జనించినపదము లును సమానములును వర్ణక్రమానుసారమున దానిక్రిందనే గ్రహింపఁబడినవి. ప్రధానపద జన్యరూపము లని తెలుపుటకు ముద్రణమున పెద్దయక్షరములతో ప్రధానపదస్థానమునకు కొంచెము లోపుగా ముద్రింపఁబడినవి. అప దములలో ముఖ్యము లని తోఁచినవి వర్ణక్ర మానుసారముగ వాని కుచిత మగు స్థానము న మరలఁ జూపి యర్థవ్యుత్పత్త్యాదుల కయి ప్రధానపదము చూడ "చూ" అని వ్రాయఁ బడినది. భాషాభివృద్ధి యెట్లయినదో తెలిసి కొనుట కీపద్ధతి యను వగును. ప్రధానపద మునుండి పుట్టిన సామెతలు మున్నగునవికూ డ నాపదముక్రిందనే యీయఁబడినవి.

ప్రధానపదజన్యత్వము సందిగ్ధముగా నున్న న్వాడాపదమును స్వతంత్రపదముగానే గ్రహిం చి "?" సందేహద్యోతకచిహ్నముతోను, ప్ర కృతి యనిసూచించు "√ " గుర్తుతోను ప్రకృతియనుకొనిన పదమీయఁబడినది. చూ. అంచు².

ప్రధానపదములలో కొన్ని సిద్ధరూప మున సమానముగానున్నను ఉత్పత్తివ్యుత్పత్తు ల ననుసరించి భిన్నభిన్నపదములుగా గ్రహిం పఁబడినవి. రూపావతారార్థావతారములు తె లుపుట కావశ్యక మయినచోట వివరణము వ్రాయఁబడినది.

ప్రయోగము లుదాహరించునపుడు అర్థ విశేష రూపవిశేష ప్రయోగవిశేషములు స్పష్టముగాఁ దెలియుటకుఁ గావలసిన యుదాహరణము లీయఁబడినవి.

రూపాంతరములు "=" గుర్తుతో ప్రధాన పదములయొద్ద గ్రహింపఁబడినవి. ప్రధాన స్థలమున "=" గుర్తు చూపి యుదాహరణము మాత్ర మిచ్చియున్నచోట, అర్థవ్యుత్పత్త్యాదులు, సమాన మని చూపినపదమునొద్ద చూడఁదగును. ఆపదమున కనేకార్థములున్నప్పు డాయుదాహరణ మేయర్థమునకో ఆ యర్థము ఉదాహరణమునకు ముందువ్రాయఁబడును. ఉదాహరణములు లేకున్నను = గుర్తుతో సమాన మని చూపినపదమునకుఁ గలయర్థము లన్నియు ఆపదమునకుఁగూడ కల వని గ్రహించునది.

వ్యుత్పత్తులు వ్రాయునపుడు వ్యుత్పత్తికి నిరుపక్కల రెండు అడ్డగీతలు—— —— ఉంపఁబడును. సంకేతములపట్టిక ననుసరించి మిగిలినభాగము గ్రహించునది. మిగిలిన విషయమున ఇతరనిఘంటుపద్ధతియే యిందును గ్రహింపఁబడినది.



గ్రంథసంకేతాదిపట్టిక.

గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథస్వరూపము.
అచ్చ భారవి.	అచ్చతెనుఁగుభారవి.	శ్రీరామకవి.	తాళపత్రగ్రంథము.
అచ్చ. రా.	అచ్చతెనుఁగురామాయణము.	కూచిమంచి తిమ్మకవి.	వావిళ్ళప్రెస్సు. 1912 సం॥
అధ్యా.	అధ్యాత్మరామాయణము.	కోటమరాజు నాగయామాత్యుఁడు.	విద్యావివేకకళానిధిముద్రాక్షరశాల. 1891 సం॥
అ.మ.క.ద్వి.	అష్టమహిషీకల్యాణము. ద్విపద.	తిరువేంగళనాథుఁడు.	కాగితప్రతి.
ఆం. భా.	ఆంధ్రభాషార్ణవము.	కోటి వేంకనార్యుఁడు.	వావిళ్ళప్రెస్సు, 1912 సం॥
ఆము.	ఆముక్తమాల్యద.	శ్రీకృష్ణదేవరాయలు.	వావిళ్ళప్రెస్సు. 1914.
ఇందు.	ఇందుమతీపరిణయము.	శ్రీకుమారధూర్జటి.	చంద్రికాప్రెస్సు, గుంటూరు.
ఉ. రా.	ఉత్తరరామాయణము.	కంకంటి పాపరాజు.	వావిళ్ళప్రెస్సు, 1916.
ఉ. హరి.	ఉత్తరహరివంశము.	నాచన సోమనాథకవి.	వావిళ్ళప్రెస్సు, 1913.
ఉ. హరిశ్చం.	ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము.	తక్కెళ్లపాటి లింగనామాత్యుఁడు.	సరస్వతీనిలయముద్రాక్షరశాల. నెల్లూరు, 1891.
కకు.	కకుత్స్థవిజయము.	మల్లె అనంతభూపాలుఁడు	కాకినాడ బాలసరస్వతీప్రెస్సు, 1904.
కవిక.	కవికర్ణరసాయనము.	సంకుసాల నృసింహకవి.	వావిళ్ళప్రెస్సు, 1916.
కవిరాజ.	కవిరాజమనోరంజనము.	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	చింతామణిప్రెస్సు, రాజమండ్రి. 1913.
కవిస.	కవిసర్పగారుడము.	కాచన బసవన్న.	కాగితపు వ్రాఁతప్రతి.
కళా.	కళాపూర్ణోదయము.	పింగళి సూరనార్యుఁడు.	వావిళ్ళప్రెస్సు, 1917.
కాశీ.	కాశీఖండము.	శ్రీనాథుఁడు.	వావిళ్ళప్రెస్సు, 1916
కాళ. మా.	కాళహస్తిమాహాత్మ్యము.	ధూర్జటి.	మదరాసు వైజయంతీప్రెస్సు, 1914.
కాళ. శత.	కాళహస్తీశ్వరశతకము.	ధూర్జటికవి.	వావిళ్లప్రెస్సు, చెన్నపురి, 1914.
కుచేల.	కుచేలోపాఖ్యానము.	గట్టుప్రభువు.	వావిళ్ళప్రెస్సు, 1915.
కువల.	కువలయాశ్వచరిత్రము.	పశరము చిననారాయణకవి.	బాలసరస్వతీప్రెస్సు, కాకినాడ. 1904
కు. సం.	కుమారసంభవము.	నన్నెచోడుఁడు.	1వ సంపుటము పి. టి. లి. చెంగల్వ రాయనాయకర్ అర్ఫనేజి ప్రెస్సు. 1909. చెన్నపురి. 2వ సంపుటము. జ్యోతిష్మతీ ముద్రాక్షరశాల. 1914. చెన్నపురి.
కృ. శకుం.	కృష్ణకవి శకుంతలాపరిణయము,	కృష్ణకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1916.
కృష్ణాభ్యు.	కృష్ణాభ్యుదయము.	గోతేటి సూరన్న.	... ...
కేయూర.	కేయూరబాహుచరిత్రము.	మంచనకవి.	బాలసరస్వతీముద్రాక్షరశాల, మొదటికూర్పు, కాకినాడ. 19౦2.

గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథస్వరూపము.
ఘటి. మా.	ఘటికాచలమాహాత్మ్యము.	తెనాలి రామకృష్ణుఁడు.	కాగితపుఁవ్రాఁతప్రతి.
చంద్రాం.	చంద్రాంగదచరిత్రము.	పైడిమర్తి వేంకటపతి.	సరస్వతీప్రెస్సు, నెల్లూరు, 1897
చంపూ. రా.	చంపూరామాయణము.	ఋగ్వేదికవి వేంకటాచలపతి.	శ్రీనివాస వరదాచారి అండుకంపెనీ. చెన్నపురి. 1917.
చమ.	చమత్కారమంజరి.	సింహాద్రి వేంకటాచార్యులు.	భారతీప్రెస్సు, నరసరావుపేట, 1911.
చిత్రభా.	చిత్రభారతము.	చరిగొండ ధర్మన్న.	చింతామణీముద్రాక్షరశాల, చెన్నపురి, 1898.
చెన్న. పు.	చెన్నబసవపురాణము.	అత్తనూరి పాపకవి.	ఆదిసరస్వతీముద్రాక్షరశాల, చెన్నపురి, 1916.
జాహ్నవీ.	జాహ్నవీమాహాత్మ్యము.	ఏనుఁగు లక్ష్మణకవి.	విద్వజ్జనమనోరంజనీప్రెస్సు, పిఠాపురము, 1918.
జై. భా.	జైమినీభారతము.	పి. పినవీరభద్రుఁడు.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1911
ద. శాస.	దక్షిణహిందూశాసనము.	... ...	గవర్నమెంటుప్రెస్సు మదరాసు. 1923.
దశకు.	దశకుమారచరిత్రము.	కేతన.	చింతామణీప్రెస్సు, చెన్నపురి, 1901.
దశా.	దశావతారచరిత్రము.	ధరణి దేవుల నాగయామాత్యుఁడు.	శ్రీరాజరాజేశ్వరీప్రెస్సు, చెన్నపురి, చాకలపేఁట, 1908.
దేశ్య.	దేశ్యనామార్థకోశము.	... ...	... ...
ద్వాత్రిం.	ద్వాత్రింశత్సాలభంజికలకథలు.	కొండమీఁది గోపనకవి.	కాగితపుఁవ్రాఁతప్రతి.
ద్వి. నల.	నలచరిత్ర. (ద్విపద.)	చక్రపురి రాఘవాచార్యులు	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1916
ద్వి. భాగ.	భాగవతము. (ద్విపద.)	మడికి సింగన్న.	తాళపత్రప్రతి.
ద్వి. సారంగ.	సారంగధరచరిత్ర, (ద్విపద.)	చాణాల శంభుదాసుఁడు.	జ్యోతిష్మతీప్రెస్సు, చెన్నపురి, 1914
నరస.	నరసభూపాలీయము.	మూర్తికవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1913.
నా. పంచ.	పంచతంత్రము.	నారాయణకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1912
నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము.	తిక్కన సోమయాజి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1916.
నీలా.	నీలాసుందరీపరిణయము.	కూచిమంచి తిమ్మకవి.	ఆనందప్రెస్సు, చెన్నపురి, 1896.
నైష.	నైషధము.	శ్రీనాథకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1916.
పండితా.	పండితారాధ్యచరిత్ర.	పాలకురికి సోమనాథుఁడు.	శ్రీశివధర్మవర్ధనీ రామలింగేశ్వరప్రెస్సు, వరంగల్. సౌమ్య. సం. ఆషాఢ శు ౧౫ శనివారము.
పద్మ.	పద్మపురాణము.	మడికి సింగన.	వర్తమానతరంగిణీప్రెస్సు, చెన్నపురి, 1898. (2 వ కూర్పు.)
పరమ.	పరమయోగివిలాసము.	తిమ్మనృపాలుఁడు.	సుజనరంజనీప్రెస్సు, కాకినాడ. 1914.

గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథస్వరూపము.
పాండు.	పాండురంగమాహాత్మ్యము.	తెనాలి రామకృష్ణుఁడు.	పెం(ప్రెస్సు ఆఫ్ ఇండియా(ప్రెస్సు చెన్నపురి. 1913 (3 వ కూర్పు.)
పారి.	పారిజాతాపహరణము.	నంది తిమ్మనార్యుఁడు.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి. 1912
పి. శకుం.	పినవీరభద్రుని శకుంతలాపరిణయము.	పి. పినవీరభద్రుఁడు.	సరస్వతీ(ప్రెస్సు, కాకినాడ,1909.
ప్రబంధ.	ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.	గణపవరపు వేంకటకవి.	సరస్వతీ(ప్రెస్సు, నెల్లూరు. 1892
ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.	పింగళి సూరనార్యుఁడు.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి. 1914.
బస. పు.	బసవపురాణము.	పాలకురికి సోమనాథుఁడు.	దేశోపకారి(ప్రెస్సు, ఏలూరు. 1902.
బహు.	బహుళాశ్వచరిత్రము.	దామరల వేంగలనాయకుఁడు.	సరస్వతీ(ప్రెస్సు, కాకినాడ,1906
బ్రౌ.	బ్రౌణ్యనిఘంటువు.	బ్రౌను.	చెన్నపురి. 1903.
భర్తృ.	భర్తృహరి.	ఏనుఁగు లక్ష్మణకవి.	వావిళ్ల(ప్రెస్సు, చెన్నపురి. 1916.
భాగ.	భాగవతము.	పోతన.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి. 1915.
భార.	భారతము.	కవిత్రయము.	ఆనంద(ప్రెస్సు, చెన్నపురి. 1912.
భా. రా.	భాస్కరరామాయణము.	భాస్కరకవి.	వావిళ్ల(ప్రెస్సు, చెన్నపురి 1915
భాస్కర. శ.	భాస్కరశతకము.	మారద వెంకయ.	వావిళ్ల(ప్రెస్సు, చెన్నపురి. 1917.
భీమ.	భీమఖండము.	శ్రీనాథకవి.	ఆనంద(ప్రెస్సు, చెన్నపురి 1901.
భేష.	భేషజకల్పము.	బహుపాద వేంకటాచార్యులు.	వేణుగోపాల(ప్రెస్సు, విశాఖపట్టణము. 1881.
భోజరా.	భోజరాజీయము.	అనంతామాత్యుఁడు.	చింతామణి(ప్రెస్సు, రాజమండ్రి. 1911.
మనుచ.	మనుచరిత్ర.	అల్లసాని పెద్దన.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి.1915
మార్కం.	మార్కండేయపురాణము.	మారనకవి.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి 1918.
మైరా.	మైరావణచరిత్రము.	మాడయకవి.	విద్వజ్జనమనోరంజనీ(ప్రెస్సు, పిఠాపురము. 1914.
యయా.	యయాతిచరిత్రము.	పొన్నిగంటి తెలఁగనార్యుడు.	కాకినాడ. ప్రబంధకల్పవల్లి పత్రికనుండి పునర్ముద్రితము.
రం. రా.	రంగనాథరామాయణము.	రంగనాథుఁడు.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి 1917.
రంగా.	రంగారాయచరిత్రము.	దిట్టకవి నారాయణకవి.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి.1914.
రసిక.	రసికజనమనోభిరామము.	కూచిమంచి తిమ్మకవి.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి.1914.
రాఘవ.	రాఘవపాండవీయము.	పింగళి సూరనార్యుఁడు.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి.1910
రా. వి.	రాజవాహనవిజయము.	కాకమాని మూర్తికవి.	మంజువాణి(ప్రెస్సు, ఏలూరు.
రాజశే. చ.	రాజశేఖరచరిత్రము.	మాదయగారి మల్లన.	వావిళ్ళ(ప్రెస్సు, చెన్నపురి.1899.
రామా.	రామాభ్యుదయము.	అయ్యలరాజు రామభద్రకవి	వావిళ్ల(ప్రెస్సు, చెన్నపురి. 1911.

గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథస్వరూపము.
రుక్మాం.	రుక్మాంగదచరిత్ర.	ప్రౌఢకవి మల్లనార్యుఁడు.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి. 1914.
రుక్మి. ప.	రుక్మిణీపరిణయము.	కూచిమంచి తిమ్మకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి 1911.
వరాహ.	వరాహపురాణము.	నందిమల్లయ్య, ఘంట సింగన్న.	చింతామణిప్రెస్సు, చెన్నపురి. 1904.
వసు.	వసుచరిత్రము.	రామరాజభూషణుఁడు.	వావిళ్లప్రెస్సు, చెన్నపురి, 1915.
వా. రా.	వాసిష్ఠరామాయణము.	మడికి సింగన.	జ్యోతిష్మతీముద్రాక్షరశాల, మదరాసు, 1911.
విక్ర.	విక్రమార్కచరిత్రము.	జక్కన.	వావిళ్లప్రెస్సు, చెన్నపురి, 1913.
వి. నం.	విజయనందనవిలాసము.	మంగళగిరి ఆనందకవి.	శ్రీరామవిలాసప్రెస్సు, చిత్రాడ. 1919.
విజ. వి.	విజయవిలాసము.	చేమకూర వేంకటకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి. 1916.
విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.	కేతన.	వివేకవర్ధనీప్రెస్సు, రాజమండ్రి, 1895.
వి. పు.	విష్ణుపురాణము.	వెన్నెలకంటి సూరన.	సరస్వతీప్రెస్సు, చెన్నపురి, 1881
విప్ర.	విప్రనారాయణచరిత్ర.	చెదలవాడ మల్లయ.	ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక వారిచే ముద్రింపింపఁబడినది. చెన్నపురి, 1915.
వేంక. మా.	వేంకటాచలమాహాత్మ్యము.	తరికొండ వేంకమాంబ.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1914
వేం. పంచ.	పంచతంత్రము.	వేంకటనాథుఁడు.	సరస్వతీవిలాసప్రెస్సు, తాడిపర్తి బళ్లారిజిల్లా, 1888.
వేమన.	వేమనశతకము.	వేమనకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1910.
వైజ.	వైజయంతీవిలాసము.	సారంగు తమ్మయ.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1909.
శ. ర.	శబ్దరత్నాకరము.	బ. సీతారామాచార్యులు.	యస్. పి. సి. కె. ప్రెస్సు, చెన్నపురి, 1912.
శ. వి.	శశాంకవిజయము.	శేషము వేంకటపతి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1918.
శుకచ.	శుకచరిత్రము.	పరశురామపంతుల రామమూర్తికవి.	కాగితపువ్రాఁతప్రతి.
శుక.	శుకసప్తతి.	కదిరీపతి నాయకుఁడు.	సరస్వతీప్రెస్సు, కాకినాడ, 1909.
సమీర.	సమీరకుమారవిజయము.	పుష్పగిరి తిమ్మన.	సరస్వతీప్రెస్సు, చెన్నపురి, 1887
సారంగ.	సారంగధరచరిత్ర.	చేమకూర వేంకటకవి.	వావిళ్లప్రెస్సు, చెన్నపురి, 1914.
సీతారా.	సీతారామాంజనేయసంవాదము.	పరశురామపంతుల గురులింగమూర్తి.	వావిళ్లప్రెస్సు, చెన్నపురి, 1917.
సీతా. వి.	సీతావిజయము అనుశతకంఠరామాయణము.	మర్దనకవి.	ఎ. వెంకటరెడ్డిగారిచే ముద్రితము, విశాఖపట్టణము, 1899.
సు. శ.	సుమతిశతకము.	... ...	ఆనందబోధినీముద్రాక్షరశాల, చెన్నపురి, 1920.

గ్రంథసంకేతములు.	గ్రంథముల నామములు.	గ్రంథకర్తల నామములు.	గ్రంథస్వరూపము.
హంస.	హంసవింశతి.	అయ్యలరాజు నారాయణామాత్యుఁడు.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1919.
హర.	హరవిలాసము.	శ్రీనాథకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1916.
హరి.	హరివంశము.	ఎఱ్ఱాప్రెగడ.	స్టార్ ఆఫ్ ఇండియాప్రెస్సు, చెన్నపురి, 1901.
హరిశ్చం. ద్వి.	హరిశ్చంద్రచరిత్ర. (ద్విపద.)	గౌరనకవి.	జ్యోతిష్మతీప్రెస్సు, చెన్నపురి. 1912.
హరిశ్చం.	హరిశ్చంద్రోపాఖ్యానము.	శంకరకవి.	వావిళ్ళప్రెస్సు, చెన్నపురి, 1910.
...	...	...	...
మాలతీ.	మాలతీమాధవము. (సంస్కృతము)	భవభూతి.	నిర్ణయసాగరప్రెస్సు, బొంబాయి, 1905.
రఘు.	రఘువంశము. (,,)	కాళిదాసకవి.	ఆర్యభూషణప్రెస్సు, పునహా, 1897.

మఱికొన్ని పదములు యుదాహరణములకే గ్రంథసంకేతాదులు పైని చూపఁబడినవి.



సంకేతములు.



అ. క్రి.	అకర్మకక్రియ.
అనౌ.	అనౌపవిభక్తికము.
అవ్య.	అవ్యయము.
ఉదా.	ఉదాహరణము.
ఔ.	ఔపవిభక్తికము.
క.	కన్నడము.
కు.	కుయిభాష.
క్రి.	క్రియ.
చూ.	చూడుడు.
త.	తమిళము.
తు.	తులు.
ద్రు.	ద్రుతాంతము.
న.	నపుంసకలింగము.
పుం.	పుంలింగము.
ప్ర.	ప్రత్యయము.
ప్రా.	ప్రాకృతము.
బ.	బహువచనము.
మి.	మిశ్రము.
మొ.	మొదలగునవి.
వి.	విశేష్యము.
విణ.	విశేషణము.
శత్ర.	శత్రంతము. (సమాసపూర్వపదము గానే యుండును.)
శ. సం.	శకసంవత్సరములు.
స.	సర్వనామము.
సం.	సంస్కృతము.
స. క్రి.	సకర్మకక్రియ.
స్త్రీ.	స్త్రీలింగము.
హిం.	హిందూస్తాని.



శ్రీ

సూర్యరాయాంధ్రనిఘంటువు.

అ[1]. ౧. వర్ణసమామ్నాయమునందు మొదటివర్ణము.

౨. వ్యతిరేకార్థక ప్రత్యయము పరమగునపుడు ధాతువుల తుది ఉకారమున కాదేశముగా వచ్చు వర్ణము.

ఉదా:—చేయఁడు. చేయక, చేయమి.

౩. సంబంధార్థమున సమాసములందును, ప్రథమేతరవిభక్తిప్రత్యయములు పరమగునపుడును, బహువచనప్రత్యయములగు లు, రు, ఋ, వర్ణకములమీఁది ఉకారమున కాదేశముగా వచ్చునది.

ఉదా:—పెద్దలమాట, బాలురచేష్టలు, చూపఱదృష్టి, పెద్దలను, బాలురతో, చూపఱకు.

౪. నీవు, మీరు, నేను, మేము అను వాని విశేషణంబుల తుది ఉకారమునకు క్రమముగా వు, రు, ను, ము, వర్ణకంబులు పరమగునపుడు వచ్చెడి యాదేశము.

ఉదా:—నీవు ధన్యుఁడవు, మీరు ధన్యులరు, నేను ధన్యుఁడను, మేము ధన్యులము.

చ. భరతకులప్రసూతులరు... భార. ఆది. ౫-౨౧౦.

౫. ప్రశ్నించునపుడు తద్ధర్మార్థకమున ఉత్తమపురుషప్రత్యయములు పరమగునపుడు వచ్చు దుగాగమమునకు వికల్పముగా వచ్చునది.

ఉదా:—సీ. అట్లు పలాయితుండై చని యాజరాసంధుఁ డేమని చెప్పఁ జలము మిగుల...

హరి. ఉ. ౨. ౬౯.

ఉ. ...... ధర్మపరుం డగునట్టివాని కే, నొప్పమిచేసి తత్ఫలము నొందితి నిందకునైతి నేమనన్.

భా. రా. యు. ౯-౭౦.

చ. బలమిఁక నేమిసెప్ప......మనుచ. ౪-౧౯.

చ. నెలఁతుకరంభపొందువిడనేరక యెంతఘనప్రయత్నతన్, నెలకొని యే రమింప నదినీవయితేమనిచెప్ప...... కళా. ౪-౧౫.

గీ. ఇతఁడు పెక్కండ్రఁబట్టి యోయిందువదన, వైష్ణవసహస్రమునకు సద్భక్తి నారఁగింపుసేయుంచికాని భుజింపనొల్లఁ, డాత్మసతియును దానునేమనినుతింప. పరమ. ౪-౧౯౯.

ఇట్టి విపద్దశలో నేనేమిచేయను? దానికి మేమేమిచేయము?

౬. సంబోధనప్రథమావిభక్త్యేకవచనప్రత్యయమందలి ఉకారమున కాదేశముగావచ్చునది.

ఉదా:—ఓరాముఁడ! ఓగురువ!

అ[2]. ప్ర. ౧. విశేష్యరూపములు సిద్ధించుటకై కొన్నిధాతువులపైవచ్చు ప్రత్యయము.

ఉదా:—గీఱ, కాయ, తునియ.

అ[3]. ప్ర. ద్రు. ౧. లోపవిభక్తికముల తృతీయాసప్తమ్యర్థకప్రత్యయములకు ఆదేశముగావచ్చును.

కాలన్; ఊరన్; మింటన్; అఱుతన్.

౨. క్రియలపైవచ్చి ఉద్దేశాద్యర్థములను తెలుపును.

(క) ఉద్దేశార్థకము—

ఉదా:—గ్రంథము విన నిచటికి వచ్చితిమి.

(చ) భావార్థకము—

ఉదా:—ఆ. తమయతాల్చియుండఁజనదెల్లప్రొద్దుఁదే, జంబుతాల్చియుండఁ జనదుపతికి, సంతతమ్ము ముండు సంతతతేజుండు, నగుట దోషమందురనఘమతులు......భార. అర. ౧. ౨౧౮.

(ట) అనంతర్యార్థకము—

తరువాతను అనెడియర్థమును తెలుపును.

ఉదా:-సీ. ...అతఁడు మాణిభద్రునిధనదభృత్యు
నియతిఁదలంప సన్నిధిసేసె నయ్యక్షుఁడు...॥
భార. శాంతి. ౫-౩౪౭.

(త) హేత్వర్థకము—

ఉదా:-సీ. ...దుర్యోధనుండుదుష్కార్యమెత్తి,
ఆ. దుర్ణయమున శకునికర్ణదుశ్శాసనుల్, గఱపఁ
బాండవులకు నఱయచేయఁ, గడఁగె......
భార. ఆది. ౩-౧-౨.

అన్నము తిన నాఁకలితీఱును.

౩. తిట్టునపుడు క్రియలతుదిని చేర్పఁబడును.

ఉదా:-ఉ. పైకొనివచ్చెదేల నినుఁ బాముదినం
జలిగాలి! ప్రార్థనం, గైకొనవేలచంద్ర! నిను
గా మడువన్... కవిక. ౩. ౧-౨౭.

అ[4]. అవ్య. ౧. అవధారణార్థకము.

ఉదా:-సీ. కామించియున్నఁదత్కామరాగంబు
నయతిరేకమునఁజేసి యాత్మఁణంబ. గీ. తనకు
శుక్లపాతంబైన......భార. ఆది. ౫-౧౯౨.

సీ. చేనఁబండినవిత్తుచేనిక ఫలకాంక్షఁ బెక్కిఁగ్ర
మ్మఱ వెదవెట్టునట్లు. కు. సం. ౧. ౪౯.

౨. ఛ్వయముగా అనునర్థమును-అనఁగా పరాపే
క్ష లేమిని-తెలుపును.

ఉదా:-ఉ. ఇమ్ముగ సర్వధర్మములు నీవ యెఱుం
గుదు... కళా. ౪. ౧-౨౬.

౩. బొత్తిగ, ఎంతమాత్రము, అనెడియర్థమును
తెలుపును.

ఉదా:-చ. ......పెక్కుభం, గులఁ బురికొల్ప
నెవ్వరును గోల్తలసేయర యేమిసెప్పుదున్.
భార. ద్రోణ. ౨. ౫౯.

ఈయర్థమున క్రియల వ్యతిరేకార్థకరూపములకే
యనుప్రయుక్తమగును.

౪. క్రియలకు ప్రార్థనార్థకమందు వికల్పముగా
ననుప్రయుక్తమగును.

ఉదా:-క. కనుఁగొండ యితనిధైర్యము, పెనుఁ
గొండగు...... పాండు. ౧. ౫౭.

౫. సందేహమును తెలుపును.

ఉదా:-ఉ. అంతటమూర్ఛఁదేఱి పులియా యెలుఁ
గాయెనుపోతసింగమా, కాంతుము......
కళు. ౪. ౧౦౬.

౬. ప్రశ్నార్థకము; ఇది స్వరభేదముచేత ప్ర
శ్నించినవిషయముయొక్క వ్యతిరేకనిశ్చయమును
తెలుపును—కాక్వర్థకము.

ఉదా:—ఉ. ......పుష్పబా, ణాసను పుష్ప
బాణనివహమ్ములకుం గుఱియైతి నిట్టినా, యాస
నిరాకరింపఁదగవా మగవాఁడవుకావయర్జునా.
హర. ౭. ౧-౨౯.

౭. ఒకానొకప్పుడు వాక్యాలంకారముగా నుప
యోగింపఁబడును.

ఉదా:-చ. అది సభయే ప్రియంబెసఁగ నార్యులు
నిల్వరయేని యార్యులే, మదిఁ దలఁపంగ వార
లు సమంచితధర్మము పల్కరేని......
భార. ఉద్యో. ౨. ౭౦.

అ[5]. స. సమాసపూర్వపదముగానున్న తచ్ఛబ్దార్థక
మగు "అ" అనుదానికి కొన్నిచోట్లవచ్చెడియాదే
శము. ఉదా:-అక్కడ, అక్కన్య.

*అ[1]. వి. పుం. ౧. బ్రహ్మ. ౨. శివుఁడు. ౩ విష్ణువు
౪. వాయువు-తెనుఁగున వ్యస్తప్రయోగములేదు.

*అ[2]. అవ్య. సమాసమునవచ్చెడి నఞ్ఞుయొక్క లుప్త
శేషరూపము. ఇది అజాదిపదములు పరమగునపు
డు అన్ అగును. ఇది ఆఱర్థములందు వచ్చును.

౧. సాదృశ్యము, పోలిక.

అబ్రాహ్మణుఁడు=బ్రాహ్మణునివంటివాఁడు,
బ్రాహ్మణచిహ్నములు కొన్ని గలిగియు బ్రా
హ్మణుఁడు కానిద్విజుఁడు.

౨. అభావము, లేమి.

అజ్ఞానము=జ్ఞానములేమి.

౩. భేదము.

అపటము=పటముకంటె వేఱైనది.

౪. అల్పత్వము.

అనుదర=అల్పమైనయుదరముగలది.

౫. అప్రాశస్త్యము, తగినదికాకుండుట.

అకాలము=తగనికాలము. అకార్యము=కూడని పని.

౬. విరోధము.

అధర్మము=ధర్మమునకు విరుద్ధమైనది.

*అంకకరణము. వి. అ. న.—అంకముచేయుట–గురుతుపెట్టుట; అపరాధియని తెలియుటకు గురుతుగా వాఁతవేయుట.

అంకకాఁడు. మి. విశ. (క. అంకకార.) బ. అంకకారు, అంకకాండ్రు.

౧. మొనగాఁడు, ముఖ్యుఁడు; శూరుఁడు.

ఉదా:–ద్వి. ...పండితమల్లికార్జునప్రభువు, హరునిభక్తులయాజ్ఞ శిరమునఁదాల్చి, గరిడికెక్కిన యంకకాఁడునుబోలె, నెడవిడివడ్డమత్తేభంబువోలె. పండితా. వాద. ౧౭౬ పొ.

గీ. ఎలసి యేప్రొద్దుఁ గనువోందనీక మరుఁడు, కలహమునకంకకాఁడయి కాలుద్రవ్వఁ, ఖాండుబహుళక్షపాపరంపరలువెడల, కింటిలోనేదుముల్లయ్యె నిందుముఖికి. ఆము. ౫. ౮౪.

౨, చలపాది, మాత్సర్యశీలుఁడు.

ఉదా:–ఆ. ప్రతినవలదువైరిపట్టుననృపతికి, దండువెడలఁదీరకుండుఁదీరఁ,గాక యుండియుండికాలాంతరముననొఁ, గార్యకాఁడొ యంకకాఁడొ నృపుఁడు. ఆము. ౪. ౨౬౩.

౩. కళంకముకలవాఁడు.

ఉదా:–మ....ప్రాణంబుదా,యలు గాడ్పుల్ శశియంకకాఁడు పికమయ్యయ్యో గళగ్రాహియి, బ్బలవద్వేషులలోన నెట్లు విహరింపన్ వచ్చునాబోఁటికిన్. వి. నం. ౨. ౧౨౨.

చ. హిమకరుఁ డంకకాఁడు మధువెప్పుడు జాతివిరోధి... కవిక. ౩. ౯౦.

ఇట అంకకాఁడు అనఁగా ఒకపక్షమున కళంకము కలవాఁడనియు, ఒకపక్షమున చలపాది యనియు నర్థము.

*అంకకుఁడు.విశ. (అ. ఆ. అ) ౧. గురుతుపెట్టువాఁడు. ౨. లెక్కపెట్టువాఁడు.

అంకణము. వి. (సం. అంగణం, అంగనం, ప్రా,త. అంగణం, క. అంకణ.) ౧. ముంగిలి, చత్వరము. ౨. ఇంటిలో రెండుదూలములకుఁగాని, రెండు స్తంభములకుఁగాని నడిమిప్రదేశము.

ఉదా:–వ. అంతరాళికమును, అముందరను తొమ్మిదిఅంకణాల రంగమంటపమును, అముందరను భోగమంటపమైన మూండు అంకణాలభద్రమునుకట్టించి... ద. శాస. ౪. ౭౯౯.

ఇది నాలుగు అంకణములయిల్లు.

*అంకతంత్రము.వి. అ. న. అంకశాస్త్రము, గణితశాస్త్రము.

*అంకతలము.వి. అ. న. అంకప్రదేశము.

ఉదా:–మ. ననునీయంకతలంబునన్ నిదుర నూనంజేయవే వేఁడెదన్. విక్ర. ౩. ౯౪.

*అంకధారణ.వి. ఆ. స్త్రీ.—ము—అ. న. చిహ్నములఁదాల్చుట; తప్తముద్రమొదలగు వైష్ణవాదిచిహ్నములను దాల్చుట.

*అంకన.వి. ఆ. స్త్రీ.—ము.–అ.న. ౧. గురుతు, చిహ్నము. ౨. గురుతుపెట్టుట. ౩. స్తోత్రము.

ఉదా:–ద్వి. చిత్రంబుపెండియుఁ జెప్ప నేలనుచు, నఖిలభక్తానీకమంకనల్ సేయ, సుఖలీల మల్లికార్జునవిభుండంతఁ, బరితృప్తిగా గణపర్వంబుఁ జేసి. పండితా. మహి. ౨౯౪ పొ.

ద్వి. తవిలిజంగమజిహ్వ తప్పకయుండ, శివునంకనములు వ్రాసినపుస్తకంబు. పండితా. దీక్షా. ౬౬ పొ.

ఈయర్థము సంస్కృతగ్రంథములందుఁ గానరాదు. ఆంధ్రమున శైవకవిసంప్రదాయమునఁ గలదు—

చూ. అంకము. ౨౧. అర్థము.

విశ. (అ. ఈ. అ) ముద్రలువేయుటకు సాధనమైనది.

*అంకనీయము. విశ.=అంక్యము.

*అంకపాలి=అంకపాళి. వి. ఇ. ఈ. స్త్రీ. ౧-
ఒడిలోనుంచుకొని పాలించునది, దాది,ఉపమాత.
౨. ఆలింగనము, కౌఁగిలి.
ఉదా:-శ్లో. తావద్గాఢం వితరసకృదప్యఙ్కపాలీం
ప్రసీద. మాలతీ. ౮. ౨.
3. ఒడి; తొడ.
ఈ. స్త్రీ. వేదికయనుగంధద్రవ్యము.

* అంకపాళి=అంకపాలి. [కౌఁగిలి.]
ఉదా:-క. కురువీరవసింపఁగనీ, కురువీరదృఢాం
కపాళిఁ గోరినదానన్. విజయ. ౧. ౮౦.
గీ. ...మృగియైవహించునక్షిద్వయంబు, భానురం
బుగఁదనయంకపాళిలోన, మించుకొ్రిమ్మించు
నుపమించు మెలఁతయగుచు. మనుచ. ౬.౯౬.
[ఒడి; తొడ.]
ఉదా:-గీ. అంకపాళినటద్దుకూలాంచలములు...
మనుచ. ౧. ౧౨.

*అంకపూరణము.వి. అ. న.-౧. అంకమును పూరించుట. ౨. అంకెలను గుణించుట.

అంకపొంకములు=అంకాపొంకములు.

*అంకబంధము.వి. అ. పుం. ౧. అంకముయొక్క బంధము. ౨. వీరాసనము; రెడ్డిగము. 3. పురుషునిమొండెమువలె గుఱుతేర్పడునట్లుగా వ్రాఁత వేయుట.

*అంకము.వి. అ. పుం ౧. ఒడి; తొడ. ౨. చిహ్నము, గుఱుతు. 3.కళంకము, మచ్చ. ౪ అంకె. ౫. తొమ్మిదియనుసంఖ్య. ౬. నాటకమున నొక భాగము. ౭. దశరూపకములలోనొకటి. ౮. సమీపము, దగ్గఱ; పార్శ్వము. ౯. వంకరైనపనిముట్టు. ౧౦. యుద్ధము; చిత్రయుద్ధము, వినోదమునకై చేయుయుద్ధము. ౧౧. భూషణము. ౧౨. పోటు. ౧౩. (బీజగణిత) మానవిశేషము. ౧౪. రేఖ. ౧౫. వంపు. ౧౬. దేహము. ౧౭. పర్వతము. ౧౮. పాపము. ౧౯. తప్పు. ౨౦. తప్పులెంచుట; ఆక్షేపము.
ఉదా:-ఉ...సభాస్థలిఁ బ్రౌఢులట్లని,శ్శంకఁజరిం
చుచున్ సుకవిసంఘముపల్కులమెచ్చ కూరకే,
యంకము సేయవచ్చు...... మైరా. ౧. ౧3.
౨౧. స్తోత్రము. చూ. అంకన. 3.
ఉదా:-సీ. లీలనీశ్వరునంకమాలికల్ వాడుచో గీత
భేదంబులరీతులెటిఁగె. కు. సం. 3. ౨౮౧.
సీ. ...వీణాంకమాలికాగానరవము...
కు. సం. ౧౧. ౬౨౦.
ఈతుదిరెండర్థములు సంస్కృతగ్రంథములలోఁ గనఁబడవు. నన్నెచోడుని కవిత్వమునఁ గొన్నిచోట్ల సంస్కృతసమాసములనడుమ దేశ్యపదము కనఁబడుటయుఁ గలదు. చూ. అంకించు. ౬. ౯

*అంకముఖము.వి. అ. న. ౧. (నాటకాదులందు) రాఁబోవునంకములందలివిషయములను సంగ్రహముగా సూచించుభాగము; ఉత్తరాంకాంశములను సూచించు పూర్వాంకాంతభాగము(అనికొందఱు)

అంకమ్మ. వి. (త. అంగమ్మాళ్) ఒకానొకగ్రామదేవత.

అంకమ్మసివాలు. వి. బ. అంకమ్మదేవతపూనినవానిచేష్టలు.

*అంకలోపము.వి. అ. పుం. ౧. అంకముయొక్క లోపము. ౨. ఒకయంకెనుండి మఱియొకయంకెను తీసివేయుట, వ్యవకలనము.

అంకవన్నియ=అంకవన్నె, అంకెవన్నియ, అంకెవన్నె. వి. (క. అంగవడి, అంకోణి. త. అంగవడి, అంగవడి) రికాబు, గుఱ్ఱమునెక్కుటకు రెండుప్రక్కలనమర్చిన యినుపమెట్టు.
ఉదా:- సీ. అరుదార మగణాలయంకవన్నియల
రత్నవిచిత్రమగు ఖలీనంబుమెఱయ.
ఇందు. ౨. ౫౪.

అంకవన్నె=అంకవన్నియ.
సీ. ...హయముడిగ్గెఁ బ్రిద్యుమ్నుఁ డంకవన్నె,
యొకటిసాహిణి యావ్వలమూఁదిపట్ట.
ప్రభా. ౨. ౯౮.

*అంకవిద్య. వి. అ. స్త్రీ. గణితశాస్త్రము.

అంకాపొంకములు=అంకపొంకములు. వి. బ.

౧. కోపము.

ఉదా:-క. కింకరులచేతనంతన్, లంకకు వే గండె నందినన్ విని ... ంకాలు దరికొనంగ ని, రంకుశసాహస... దగుదశముఖుఁడున్. రామాభ్యు. ౭. ౪౯.

౨. విరోధము.

ఉదా:-సీ. బెడి... గారసీభత్సములకు నంకాపొంకవ... కవిస. ౧. (శ. ర.)

విణ. తీక్ష్ణము, ...

ఉదా:-బిడ్డకు జ్వరము అంకాపొంకాలుగా వచ్చినది. (శ. ర.)

అంకాలమ్మ=అంకమ్మ.

*అంకావతారము. వి. అ. పుం. నాటకమున విష్కంభాదులు లేకుండఁగ పూర్వాంకాంతమునందలి పాత్రములచే సూచితమైన యుత్తరాంకపాత్రప్రవేశము.

*అంకాస్యము=అంకముఖము.

*అంకి. విణ. (న్. ఈ. న్.) అంకముకలది.

—వి. న్. పుం. న. ఒడిలోఁ బెట్టుకొని వాయించు మృదంగాదివాద్యము.

అంకించు. అ. క్రి. ఒప్పు, ప్రకాశించు.

ఉదా:-(వెన్నెలవర్ణనము) వ. అఖిలభువనమాలిన్యంబులఁ దొలఁగించుచుఁ బంకజభవాండమండపము నంకుచేసినపొంకంబున నంకించుచు విజృంభించుసమయంబున... వసు. ౪. ౨౩.

స. క్రి. ౧. తాల్చు, పూను, వహించు; పట్టుకొను.

ఉదా:-ద్వి. జగములో ధర్మమే జయమనుమాట, తగుఁగదా యని కొంతధైర్య మంకించి. ద్వి. సారం ౧. ౪౭ పా. ౧౬. పం.

గీ. అమ్మగొడ వేల యూ గవయమ్ములకును, ఖడ్గ మంకింపఁగా నేల ఖడ్గములకు. చంద్రా. ౨. ౪౩.

గీ. అట్టు లెడ లేని కడిమిఁ గయ్యం బొనర్చి, జడబ్రతుకుగూఁడుపుట్టువుసామిమీఁదఁ, గినిసి కైదువు కేల నంకించి రక్క, సుండు గాఁన్ను నెక్కలుఁ జెండివైచె. అచ్చ. రా. ఆర. ౭౫.

శా. ... ...చెక్కు నొక్కి కడు బల్మిన్ గుబ్బపాలిండ్ల నం, కించుం గౌఁగిట శయ్యకుం బిగిచి చొక్కించుం గళావైఖరిన్. కృ. శకుం. ౩. ౪౭.

౨. భావించు.

ఉదా:-సీ. అంకించి తనలోన నఖిలప్రపంచంబు శ్రీవిష్ణుమయ మని చెలఁగువాని. భాగ. ౭. ౧౬౨.

౩. కలిగించు.

ఉదా:-సీ. అలనుహృద్గగనమధ్యవిలాసమును జూపి మోహ మంకింతురు మునులకైన. శుకచ. ౧. ౮౧.

౪. ఆడించు, త్రిప్పు.

ఉదా:-సీ. కురులు కన్నవమీఁద నెరసిన నెమ్మొగ మడ్డమంకించి చూ పలవరించి. నిర్వ. రామా. ౮. ౩౮.

సీ. కాలునిభాతిని వాలంబు లంకించి యూలంబునకు నసియాడువారు. సీతావి. ౨. ౩౯.

వ. వార లంబరంబున కుద్గమించి మించినపరాక్రమంబునం జక్రశరశూలముద్గరముసలాదిసాధనంబు లంకించుచు నవ్వీరునిం జుట్టుముట్టిన. జై. భార. ౨. ౩౧.

౫. స్తుతించు.

ఉదా:-ద్వి. శివభక్తితత్త్వగోష్ఠీప్రసంగమునఁ, బవిలి నూతనపురాతనభక్తమహిమ, లంకించుచును నిజాపాంగహస్తాశ్రు, కంకణంబులు రాలఁ గరుణ నన్ జూచి. పండితా. దీక్షా. ౩ పా.

క. ...దీనపరాధీన దేవదేవ మహేశా. ప. అని

మఱియును సముచితసంభాషణంబుల నంకిం
చుచున్న నప్పరమవైష్ణవీరత్నంబును.

భాగ. ౯. ౧౩౪. చూ. అంకము. ౨౧.

౬. అపహరించు.

ఉదా:-క. సంకెలలఁ బడ్డవారే, యంకింతురు నీ
దురాజ్య మర్థము ననువ్రల్.

కృష్ణా. ౨. ఆ. (౪. ౮.)

అంకిణి. వి. మల్లబంధవిశేషము.

ఉదా:-సీ. ముడిఁగి గడ్డముక్రింద ముష్టి యానించి
యం, కిణిగొట్టి నీపానఁ గినిసి నిలువ.

ప్రబంధ. ౧. ౮౯.

*అంకితము. విశే. (అ. ఆ. ఆ.)

౧ ఎంచఁబడినది. ౨. గుఱుతిడఁబడినది. ౩. రా
జాదులనామములతో చిహ్నితమైనది, కృతి యీ
యఁబడినది. (గ్రంథము.)

*అంకితవ్యము=అంక్యము.

*అంకిని. వి. ఈ. స్త్రీ.

౧. చిహ్నములసముదాయము.

౨. వాఁతలుమున్నగుగుఱుతులుగలస్త్రీ.

అంకియ=అంకె.

అంకియము=అంకెము.

అంకిలి[1]. వి. ౧. మర్మము, కీలు.

ఉదా:-ఉ. అంకి లెఱింగి యాసరసుఁ డంతవివా
హావిధిజ్ఞుఁడైన మా, నాంకుఁ డొనర్చినాఁ డిది
శుభైకమహూర్తము రమ్మటంచుఁ బ, ర్యంక
ముమీఁద నచ్చెలిఁ గరగ్రహణంబొనరించె...

విజ. వి. ౧. ౧౦౫.

ఆ. అంకి లెఱిఁగి మాటలాడ నేర్చినపుడు, పిన్న
పెద్దతనము లెన్న నేల, పిన్న చేతిదివ్వె పెద్దగా
వెలుఁగదా, విశ్వదాభిరామ...

వేమన. ౧. ౧౨౧.

౨. తాలుమూలమందలికీలు, దౌడకీలు.

ఉదా:-గీ. పిక్క యంకిలి చంకిలి ప్రక్క డొక్క,
మూఁపు పీఁపును గాళ్లేలు ముక్కుఁ జెక్కుఁ,
గన్ను సెన్నఁదనుండఁ జీకాకుపఱచె, సుడుసు
డులు గట్టి యగ్గుండ్లపోనవాన. రంగా. ౩. ౯౦.

—ఈమాట అప్పు డేల చెప్పవైతివి? నీ కంకిళ్లు
పడిపొయినవా. ఈయర్థమున ప్రాయికముగా
అంకిళ్లు అని బహువచనాంతముగానే ప్రయో
గము కలదు.

అంకిలి[2]. వి. ౧. నిరోధము; అడ్డగింత; అడ్డు.

ఉదా:-గీ. ...చరించె, మహీధరము సేయునంకిలి
మానుటయును, వనజవనబాంధవుని తేరివారువ
ములు. కాశీ. ౩. ౧౧.; జాహ్నవీ. ౨. ౧౩౭.

౨. క్షోభము, కలఁత.

ఉదా:-క. అనుచరులలోని భూసురు, లనునయవ
చనములఁ దేర్ప నతఁ డంకిలిదే, ఱినమతితో
నశ్రులు మతి, యును గ్రమ్మం గరతలమున నొ
త్తుచుఁ జూచున్. భార. మౌస. ౧. ౧౬౪.

చ. అరయఁగ నెల్లలోకములు నంకిలి నొందను
హార్ణవంబులో, నొరగి నిమగ్నమైన ధర నుగ్ర
తిఁ గొమ్మున నెత్తినట్టి యా, కిరిపతి...

భాగ. ౬. ౩౦౪.

౩. ఆపద.

ఉదా:-క. ఇంకనిజలములు గలిగిన, నింకొక్కయ
గాధసరసి నిడినంజాలున్, సంకోచింపక మము
నీ, యంకిలివాపుటకు నీవ యర్హుఁడ వెందున్.

నా. పంచ. ౧. ౨౨౨.

౪. భంగము; నాశము.

ఉదా:-సీ. వంకి లిబ్బిదొరలా వంకిలి నొందించి
కొంగవాలున గట్లగొంగ గెలిచె.

అచ్చ. రా. యు. ౪౭౪.

అంకిలిపడు. అ. క్రి. ౧. అఁగిపోవు; అడ్డిపోవు.

ఉదా:-క. సంకల్పభంగ మగు నని, శంకింపకు
మానవులవశమె దైవికమై, యంకిలిపడియెడు
పనులకు, సంకటపడు టదియు నొకవిచారం బె
చెప్పుమా. భోజరా. ౬. ౩౭౬.

౨. నాశమునొందు.

ఉదా:-చ. ...నాగ్రభుత్వపుం, బలుకులబిడ్డ సె క్కడని పంచితి వానపుఁ డేమి పన్నె నం, కిలిపడకున్నె యంశుమతికిం దను వేగతిఁ జ క్కఁజెప్పినన్. కను. ౪. ౧౭౧.

అంకిలిపాటు. వి. అడ్డపాటు; భంగము, నాశము.

ఉదా:-ఉ. ధర్మవు తప్పి తాపసమతంబున కం కిలిపా టొనర్పఁ గ్రో, ధోర్మిహతాత్ము లై త పసులు... హరి. పూ. ౧. ౭౧.

అంకిలిపెట్టు. స. క్రి.

౧. బంధించు; నిరోధించు, అడ్డగించు.

ఉదా:-ఉ. ...నిశాటు లాగ్రహము పుట్టఁగ రా వణుతోడఁ జెప్ప వాఁ, డాయతశక్తి నన్ను నిట నంకిలిపెట్టిన నప్డు రామభూ, నాయకునా జ్ఞ గైకొనిన నావని చెల్లక గాలివోవదే. భా. రా. సుం. ౭౧.

౨. బాధించు.

ఉదా:-ద్వి. కపటనాటకుఁ డైన కౌశికుఁడాత్మఁ, గృపమాలి మనల నంకిలిపెట్ట......
హరిశ్చ. ద్వి. పూ. ౧౯౫౦.

అంకు[1]. అ. క్రి. దొరకు, లభించు.

—వాని కది అంక లేదు.

వాఁ డంకినంతవఱకు తీసికొనిపోయెను.

అంకు[2]. వి. అంకిలి, దాడకీలు.
ఆం. భా. ౨. ౧౪౩.

*అంకుటము. వి. అ. పుం. తాళపుఁజెవి; కుంచెకోల.

అంకుము. వి. ఒకానొకచెట్టు. శ్రీ.

*అంకురకము. వి. అ. పుం.

పశుపక్ష్యాదులు నివసించుచోటు.

*అంకురము=అంకూరము. వి. అ. పు. న.

౧. మొలక, మోసు. ౨. ముకుళము, మొగ్గ. ౩. నీళ్లు. ౪. నెత్తురు. ౫. వెండ్రుక.

*అంకురార్పణము. వి. అ. న.

౧. మొలక లెత్తుటకై విత్తులు చల్లుట; శుభకార్య ములందు అంకురోత్పత్తికొఱకు పాలికలందు నవధాన్యములు చల్లుట.

౨. ప్రారంభము, మొదలు.

ఉదా:-క. ఇది వేళగాదు చోరఁబడి, వెదకఁగ నని యున్నయతనివెరవు త్రిలోకా, భ్యుద యాంకురార్పణం బీ, కదలిక యీడేర్తు నన్న గతి రవి గ్రుంకెన్. రామాభ్యు. ౭. ౧౦౭.

చ. ...చెల్వపుఁగ్రొవ్వు పెంపునన్, బొదలెడుసం భకున్ సవతిపోరు గణించుట కంకురార్పణం, బిది యిటు కొంతచేసితి......కళా. ౨. 3.

*అంకురించు=అంకూరించు. అ. క్రి.

మొలకెత్తు, మొలచు.

*అంకురితము. విశే. (అ. ఆ. అ.) మొలకెత్తినది.

*అంకురిలు=అంకురిల్లు. అ. క్రి.

అంకురించు, మొలకెత్తు.

ఉదా:-క అని తెలిపినమార్గంబుల, వనయము వి నయము మనమున నంకురిలంగన్, విని పార్వతి. శేషజ. 3. ౨3.

అంకులు. వి. బ. ఆభరణవిశేషము.

ఉదా:-ద్వి. ఆలోన గోపిక లందఱు గూడి,యా లోలరుచిఁ గ్రాలుహంసయానముల, నంకులు గాజులు నద్దముంగరలు, ...తోరంబులాది, యగు సొమ్ము లిడి... ద్వి. భాగ. ౧౫.౻పా.

*అంకుశగ్రహుఁడు. విశే. (అ. ఆ. అ.)

అంకుశము పట్టుకొనువాఁడు.

—వి. అ. పుం. మావటివాఁడు.

*అంకుశదుర్ధరము. విశే. (అ. ఆ. అ.)

అంకుశమునకు లొంగనిది. (ఏనుఁగు.)

*అంకుశము. వి. అ. పుం. న.

౧. ఏనుఁగుకుంభస్థలమును పొడిచెడియాయుధము.

౨.-అంకుశమువలె నివారించునది-ప్రతిబంధము.

ఉదా:-నిరంకుశుఁడు.

*అంకుశముద్ర. వి. ఆ. స్త్రీ. వ్రేళ్లతో అంకుశా కారముగా పట్టునొకముద్ర.

*అంకుశి. విణ. (న్. ఈ. న్.) అంకుశము కలవాఁడు.

*అంకుశితము. విణ. (అ. ఆ. అ.) అంకుశప్రయోగము కలది. (ఏనుఁగు.)

అంకుసము. వి. (సం. అంకుశం, క. అంకుస.) అంకుశము.

*అంకూరము=అంకురము.

*అంకూరించు=అంకురించు.

ఉదా:- (చక్రవాకయుగము.) సీ. మొగడలబిగి వీడుతొగలనంకూరించు క్రొత్తనెత్తావి మూర్కొ నుచు నులుకు. కవిక. ౪. ౭౧.

అంకె. వి. (సం. అంకః, క. తు. అంకె.)

౧. సంఖ్యను తెలుపు రేఖ.

ఉదా:-౧. ౨. ౩. ఇత్యాది.

౨. సామీప్యము, చేరిక; వశము.

ఉదా:-ఉ. అంగన నమ్మరాదు తనయంకెకు రాని మహాబలాఢ్యు వే, భంగుల మాయలొడ్డి చెఱు పం దలపెట్టు... భాస్క. శత. ౨.

అంకెగొను. స. క్రి. ఆక్రమించు, క్రమ్ము.

ఉదా:-(మదపుటేనుఁగువర్ణనము.) గీ. ......మ బ్బు,లదరి ఘూత్కృతి రవిమధ్యమంకెగొనఁగఁ, జిక్కువడక చరించునంటొక్కకరటి. రా. వి. ౩. ౪౯.

అంకెన. వి. ఒకానొకఫలవృక్షము. శ్లో

ఉదా:-సీ. వెలఁగపండులు పుల్లవెలఁగపండులు మోవిపండ్లు నంకెనపండ్లు బలుసుపండ్లు. కాశీ. మా. ౩. ౬౯.

అంకెము. వి. ౧. రికాబు, గుఱ్ఱము నెక్కుటకు రెం డుప్రక్కలను అమర్చిన యినుపమెట్టు.

ఉదా:-ఆ. బ్రహ్మగుఱ్ఱ మాయె భవుఁడు పల్లం బాయె, నాదిశేషు చెన్న నంకె మాయె, నందు మీఁదివాఁడు ఆఁడుదో మగవాఁడొ, విశ్వదాభి రామ,.....వేమన. ౨. ౨౬౭.

౨. ఎద్దు‡ మొదలగువానిపై వేయుబరువులోసగము.

—రెండంకెములు ఒకగోనె.

గోనె కంకెములు తఱిఁగినవి=సగము తఱిఁగినవి.

౩. అంకెముధాన్యముపట్టెడిసంచి.

అంకెవన్నియ=అంకవన్నియ.

ఉదా:-సీ. గోమేధికంబులఁ గొమరొందుకల్లంబు వజ్రాలమేలంకెవన్నియలును. ఉ. రా. ౭. ౩౯౭.

ఈపదమునకు సజాతీయములగు ద్రావిడకర్ణాట కపదములంబట్టి ‘ అంక ’ అనుటయే యుక్తము నఁదగినను కొన్నిప్రతులలో ‘ ఎ ’ కారసహిత ముగా నుండుటచేతను, దీనికి ‘ అంకెము ’ అను పర్యాయపద ముండుటచేతను, రెండురూపము లును గ్రహింపఁబడినవి.

అంకెవన్నె=అంకవన్నియ.

ఉదా:-(అశ్వవర్ణనము.) మ. ఇలఁ బాదద్వయి రాయ నక్కొఱఁగు నెందేఁ బాఱు పోనంకెవ, న్నెలు రెండైలఘు మంచికీర్తి యిడు మున్నె యొక్కచో...... ఆము. ౨. ౨౯.

*అంకోటము=అంకోలము.

*అంకోలము. వి. అ. పుం ఊడుగు. శ్లో

*అంకోలసారము. వి. అ. పుం.

ఊడుగుచెట్టునుండి తీయు నొకవిధమైన విషము *

*అంక్యము. విణ. (అ. ఆ. అ.)

౧. ఎంచఁదగినది. ౨. గుఱుతిడఁదగినది. ౩. వాఁ తవేయఁదగినది.

—వి. అ. పుం. కరోత్సంగమునవెట్టి నుండెడి యొకా నొకమృదంగము.

అంగ. క్రి. (√అగలు? క. అగల, అంగల=విడివడి యుండుట) పూర్తిగా సాఁచియుంచిన రెండడుగులకును నడిమిప్రదేశము ; దానిపరిమాణము.
ఉదా:-లయగ్రాహి. ...మహీవలయముం గడఁకమీఱు నొకయంగ గొను వేగ మెనయం గలిగి శేవన్. కువల. ౨. ౧౬.
—నాలు గంగలు వేసి దొంగను వాఁడు పట్టుకొనెను.

*అంగకము. వి. అ. న.
౧. అవయవము. ౨. దేహము.

*అంగకర్మము. వి. న్. న. ౧. అంగమునకు పరిమళద్రవ్యము లలఁదుట, నలుఁగు పెట్టుట.
౨. ప్రధానకర్మమున కవయవ మగుక్రియ.

*అంగగ్రహము. వి. అ. పుం. మూర్ఛాదులందు శరీరమునఁ గలుగుకంపము.

*అంగజ. వి. ఆ. స్త్రీ. కూఁతురు.

*అంగజము. విణ. (అ. ఆ. అ.)
౧. శరీరమందుఁ బుట్టినది.
౨. శరీరమువలనఁ బుట్టినది.
—వి. అ. న. ౧. నెత్తురు. ౨. వెంట్రుక.
—పుం. ౧. మదము. ౨. రోగము.

*అంగజుఁడు. వి. అ పుం. ౧. కొడుకు.
౨. మన్మథుఁడు.
విణ. చూ. అంగజము.

అంగజాలలు. వి. బ. (సం. అంగ+జాలం=శరీర కవచము.) —అంగరక్షకులు.—
౧. రాజభటులు.
ఉదా:-గీ. ... నన్నుఁ బోఁడొకని చనంగ నంగజాలల ననుపు ధరాధినాథ. పి.శకుం. ౨.౧౦.
౨. సౌవిదల్లులు, అంతఃపురపుఁగావలివారు.
ఉదా:-వ. అనిర్ఘోషంబు విని గుండియ లవిసి వెండుకడి యంగజాలలు గాలుకాలం బెనఁచికొని చాఁపకట్టువడం గూలిన. కాశీ. ౬. ౨౨౭.
సీ. అవనీతలేశుఁ డల్లవనీతలమునకు మొన్న వేఁటాడంగఁ జన్నపిదప, నంగజాలలు గాదనం గఁ జాలఁ జలమ్మ్రు మీఱ మొక్కలమున మీర లలుక. సారంగ. ౨. ౨౭౦.
—దీని కేకవచనప్రయోగము కనఁబడలేదు.

*అంగజ్వరము. వి. అ. పుం. రాజయక్ష్మము, క్షయరోగము.

అంగడి. వి. (సం. అంగణం, క. తు. అంగడి, త. అంగాడి.) ౧. ఆపణము, దుకాణము.
ఉదా:-చ. కొనుఁడు పరార్థ్యరత్నములు గోరిన వానిన యిత్తు మన్నెఱం, గునఁ బచరింతు రంగడులఁ గోమటు లప్పురిసిద్ధరత్నముల్.
భార. ఆది. ౮. ౨౩.
౨. అంగడివీథి ; వీథి
ఉదా:-సీ. మలయజమృగమదావిలసలిలంబుల నిమ్మగా నార్ద్రీకృతమ్ములయిన,
గీ. యంగళులనొప్పెఁ గర్పూరరంగవల్లులు.
భార. ఆది. ౬. ౧౮౮.
౩. అగసాలెమున్నగువారు పనిచేయుచోటు.
ఉదా:-మ. ప్రతిసూర్యుండనుకమ్మటంబు మధువద్బాణాసమన్నాయురో, హితము న్పైరిటి యూఁదుఁగ్రోవిచపలోపేతాంతరాంభోదసం, తతి యన్మచ్చుల సంచికావిరను నిద్దాటంకముం గన్పడన్, జతసాన్నారిబెడంగునన్గనరె వర్షావేళ విన్నంగడిన్. చంద్రా. ౪. ౧౭.
౪. కొలువుకూటము, న్యాయసభ.
ఉదా:-క. పవనజుఁగదయునునీగాం, డివమును నెట వోయె నంగడికిఁ బాంచాలిం, దివిచికొనివచ్చునెడఁ బలి, భవమెఱుఁగవె బీరమేల పలుకుదు తోడ్తోన్. భార. ఉద్యో. ౪. ౧౯౯.
ఉ. అంగవిహీనునైన వికలాంగునినైనఁ బ్రసిద్ధరోగదు, ష్టాంగునినైనఁ జూచి చెడనాడుట యొప్పనివానిఁజూచి సామ్యాంగుఁ డితండు హీనికెన యున్న్యలు శేరని గేలిగొంట త, ప్పంగడి మూఁడురూకలును నడ్డుగ దంఢుగు వానిపైఁ బడున్. విజ్ఞా. ప్రా. ౪౨.

అంగడివాఁడు, అంగడివీథి, కల్లంగడి. ఇత్యాది.

అంగడిలో నన్నియు నున్నవి, అల్లునికోట కని యున్నది.

అంగడిలోని బెల్లపుముక్క ఆలయములోని దేవునికి నైవేద్యము.

అంగడికెక్కు. అ. క్రి. వీథికెక్కు, బయలుపడు, ప్రకటమగు.

ఉదా:-ఉ. మారునిచేతిఘాత నభిమానమువోక సఖీజనంబుచే, నాఁడిగప్పిన న్వలపు లంగడికెక్కక కోరినప్పుడే, కూరిమి వల్లభుంగలసి కోర్కి ఫలించి సుఖించు కన్నియల్, భారపుని ష్ఠఁబూని తోలుబాముల నోముల నేమినోఁచిరో. కవిక. 3. ౯౨.

అంగడివెట్టు. స. క్రి. వీథిఁబెట్టు, బయలుపఱచు.

ఉదా:-చ. తలఁపున నెంత మోహపరితాపము గల్గిన దాఁచుకొందురో, యలయికలేక యాకరణి నంగడివెట్టుదురో. కువల. 3. ౮3.

*అంగణము=అంగనము.

ప్రదేశము అనుటకు.

ఉదా:-వ. ...అప్పురబహిరంగణంబున.

భార. ఆది. ౫. ౨౦౬.

అంగద. వి. (త. అంగదం=ఏనుఁగుయొక్క అపారము. తు. అంగ్=అత్యాశ.)

౧. తినవలెననెడియాశ; ఆఁకలి.

ఉదా:-చ అఱుగునె యుక్కుగుండు కడు నంగద మ్రింగిన నూఁచిచూచినన్, విఱుగునె మేరుభూధరము. భా. రా. అర. ౨. ౧౨౧.

ఉ. అంగదనంకవర్తి హరిణాభ్యవహారవిలోలబుద్ధియై, మ్రింగువిధుంతుదుండనెడు మేటిభుజంగమమీశశాంకు. నైష. ౯. ౧౭3.

~~౨.~~ ఉత్సాహము, కుతూహలము.

ఉదా:. క. గదగొని పోరికిమదినం, గదగొని చనుదెంచువానిఁగని ధనపతిబి, ట్టదరిపడ నేసె దానవుఁ,డుదరిపడన్ ధాత్రిదనుజు లుల్లలనుడుకన్.

కు. సం. ౧౨. ౯౦౬.

ఉ. అంగదఁ దత్స్వయంపరమహామహవైభవకేళిహారికిం, గ్రంగనఘుంటపైఁ గొడుపుల్రవాలుటయెన్నఁడో నాఁటనుండియున్, సంగరముం గరంబుగ మనంబున భావనసేయరైరి యా, మంగళకార్యనిష్ఠులయి మధ్యములోకమున న్మహీపతుల్. నైష. 3. ౨౯

3. కోపము.

ఉదా:-చ. ...ఇటు లద్భుతసంగరమైనచోట న, య్యనిమిషనాథుఁ బట్టుకొని యంగద వృత్రుఁడుమ్రింగె... భార. ఉద్యో. ౧. ౧౨3.

శ్లో. తతోజగ్రాహ దేవేంద్రం వృత్రోవీరశ్శతక్రతుమ్, అపావృత్యాక్షిపద్వక్త్రే శక్రం కోపసమన్వితః. అని మూలము.

౮. దుఃఖము, మనోవ్యథ.

ఉదా:-ఉ. చెంగినతాల్మికల్మి రఘుసింహము డెందమునందుఁగుంది పే, రంగదఁ బర్ణశాల కలయంగను ముంగిటఁ జెంగటన్గనున్.

రామా. ౫. ౨౨౮.

క. కావున నోడయని కంగద, గావింపక తలఁచుకొన్న కర్జంబెల్లన్, ఠీవిం గొనసాగింపుము.

అచ్చ. రా. అయో. ౫౫

౫. ఉపద్రవము, విపత్తు.

ఉదా:-(ఆఁబోతులవలనియుపద్రవమును ప్రజలు రాజుతోఁ జెప్పుకొనుట.)

క. ఓరాయఁడ యీయంగద, కోఁగవలేకిటకు వచ్చె నూళ్లన్నియు మే, మూరక దబ్బఱలాడఁగ, నేరము నూఱార్లకయిన నీయానసుమీ.

నీలా. ౨. ౫౯.

*అంగద. వి. ఆ. స్త్రీ. ౧. దక్షిణదిక్కునందలి యాఁడేనుఁగు, ౨. —పరులకు శరీరమునిచ్చునది.— కులట, వ్యభిచారిణి.

అంగదట్టము. వి. వి. (క. అంగదట్ట.)

—శరీరముకప్పు ముదుగుబట్ట—పావడ, గాగర,

ఉదా:-సీ. తతనితంబాభోగ ధవళాంశుకములోని
యంగదట్టపుఁ గావిరంగువలన. మనుచ. ౨.౨౭.

*అంగదనిర్యూహము. వి. అ. పుం. భుజకీర్తి యందుచూడాకారముగనుండుముందుభాగము.

*అంగదము. వి. అ. న. కేయూరము, భుజకీర్తి.

*అంగదుఁడు. వి. అ. పుం. ౧. వాలికొడుకు. ౨. లక్ష్మణునికొడుకు. ౩. ధృతరాష్ట్రునికొడుకులలో నొకఁడు.

*అంగద్వీపము. వి. అ. పుం. ఉపద్వీపము లాఱింటిలో నొకటి.

*అంగన. వి. ఆ. స్త్రీ. ౧. అందకత్తె. ౨. ఆఁడుది ౩. కన్యారాశి. ౪. ఉత్తరదిక్కునందలియాఁడేనుఁగు.

*అంగనము. వి. అ. న. ౧. ముంగిలి, ఇంటిముందుచోటు; చోటు, ప్రదేశము. ౨. వాహనము ౩. పోవుట, నడచుట.

*అంగనాప్రియము. విణ. (అ. ఆ. అ.) స్త్రీలకిష్టమైనది.

—వి. అ. పుం. ౧. అశోకము. ౨. వామనమనెడి దక్షిణదిగ్గజము.

*అంగన్యాసము. వి. అ. పుం. విహితమగుమంత్రభాగములను హృదయాదిస్థానములయందుంచునట్లు సూచించుటకై యాయాస్థానములు స్పృశించుట.

*అంగపాలిక. వి. ఆ. స్త్రీ ఆలింగనము.

*అంగపాళి. వి. ఇ. ఈ. స్త్రీ. కౌఁగిలి.

*అంగప్రత్యంగము. వి. అ. న. సర్వావయవసమూహము.

*అంగప్రాయశ్చిత్తము. వి. అ. న. ౧. ఆశౌచనివృత్త్యర్థమైన కర్మము. ౨. పంచసూనాజన్యపాపక్షయకరమగు దానరూపప్రాయశ్చిత్తము.

అంగబిల్లి=అంగబిళ్లి. మి. వి. ఆఁడుపిల్లలమొలనుకట్టెడిబిల్ల. (శ. ర.)

*అంగభంగము. వి. అ. పుం. ౧. పక్షవాతరోగము, తిమ్మిరివాయువు. ౨. ఒడలువిఱుచుకొనుట. ౩. శరీరనాశము.

*అంగభువు. విణ. (ఉ. ఊ. ఉ.) శరీరమునుండికాని మనస్సునుండికాని పుట్టునది.

—వి. ఉ. పుం. ౧. కొడుకు. ౨. మన్మథుఁడు.

అంగమచ్చము. మి. వి. - ఒడలిగుఱుతు.- అడియాలము, ఆనవాలు, జాడ.

ఉదా:-శా. ఔనా పోయెదవా ననుంగలఁచి యేలా యింక నీతోడ నెం, తేసేమింపఁగనాడఁ జిక్కె నిదిగో నీయంగమచ్చంబు నా,చే నీలో నని రాజురావలెఁగదా చెక్కింతు నీకీలుకీల్ గానీ యిందులకేమి తాళుమని కేలన్ బొమ్మ తాటించుచున్. సారంగ. ౨. ౧౩౭.

క. చనుచో వెదకుచు మార్గం, బున దైత్యుని యంగమచ్చములుగన్గొనియుం, దన పువ్వుబోఁడిజాడలు, గని వింటిమి పులుఁగుచెప్పఁగా నొకచోటన్. రామా. ౫. ౨౬౬.

*అంగమర్దకుఁడు=అంగమర్దుఁడు.

*అంగమర్దనము. వి. అ. న. =అంగమర్దము.

*అంగమర్దము. వి. అ. పుం. ఒడలుపట్టుట.

*అంగమర్ది. విణ. (న. ఈ. న.)=అంగమర్దుఁడు.

*అంగమర్దుఁడు. విణ. (అ. ఆ. అ.) ఒడలుపట్టువాఁడు.

*అంగమర్షము. వి. అ. పుం. వాయువునొప్పులు, కీళ్లనొప్పులు.

అంగము. వి. (క. అంగ.) విధము, రీతి.

ఉదా:-ఉ. అంగము జాళువాపసిఁడి యంగము క్రొన్నెలవంక నెన్నొసల్. విజయ. ౧. ౪౦.

*అంగము. వి. అ. న. ౧. దేహము. ౨. అవయవము; భాగము. ఉదా:-చతురంగములు మొ. ; సహకారి, గ్రంథాదికము. ఉదా:-వేదాంగములు.

3. ఉపాయము. ౪. అప్రధానవిషయము. ౫. (వ్యాక) పదముల ప్రకృతిభాగము. ౬. అఱువెదు సంఖ్య. ౭. (నాటక) ముఖము మొదలగు పంచ సంధులయొక్క అంతర్భాగము. ౮. (జ్యోతి) లగ్నము. ౯. మనస్సు.

—పుం. దేశవిశేషము. ఇది సంస్కృతమున బహువచనాంతముగానే యుండును.

*అంగరంగభోగములు. వి. అ. పుం. బ. అంగమునకును (దేవతయొక్కవిగ్రహమునకును) రంగమునకును (ఆలయమునకును) చేయుభోగములు.

ఉదా:–సీ. విశ్వోత్తరుండన్న వేమభూపాలుండు దనుకులస్వామిని కమృతకిరణ, రేఖావతంసకు శ్రీమూలగూరమ్మ కఖిలజగన్మాత కంగరంగ. గీ. భోగసంసిద్ధికిని ధారవోసియిచ్చె, గ్రామములు మూఁడు శ్రీకోటభూమియందు.

అమీన్‌బాదాశాసనము. శ. సం. ౧౨౯౮.

*అంగరంగవైభవములు. వి. వ. బ. అంగరంగభోగములు.

అంగరకా. వి. (సం. అంగరక్షా. హిం. అంగరఖా) —అంగములను రక్షించునది—చొక్కా, అంగీ.

*అంగరక్తము. వి. అ. పుం. వ. గుడారోచన.

*అంగరక్ష. వి. ఆ. స్త్రీ. ౧. శరీరరక్షణము.

ఇది శరీరరక్షకుఁడు అనునర్థమున ప్రాచీనశాసనములయందుఁ గానఁబడుచున్నది.

శ. సం. ౧౨౦౦. స్వస్తిశ్రీమన్మహామండలేశ్వర కాకతియ్యరుద్రదేవమహారాజుల అంగ్గరక్షబొల్లాయినికిం బుణ్యముగాను అప్పారాయండు కొండముట్రను ఇచ్చినవరిచేను. గుంటూరుజిల్లా ఈపూరుశాసనము.

౨. శిశువుల శరీరరక్షణార్థముచేయుక్రియ; అందులకై కట్టినతేకు.

*అంగరక్షకుఁడు. విశే. (అ. అ. అ.) ప్రభువుదేహమును గాపాడుటకై యతనితోడ నుండువాఁడు (బంటు.)

*అంగరక్షిణి. వి. ఈ. స్త్రీ. ఉక్కుజీరా, ఇనుపకవచము.

*అంగరక్షుఁడు. విశే. (అ. ఆ. అ.) రాజాదుల శరీరాదులను రక్షించువాఁడు; కావలివాఁడు.

అంగరపూవియ. వి. (సం. అంగారపోళికా.) నిప్పులపైఁగాల్చిన యొకవిధమగు పిండివంట.

ఉదా:–వ. ...దోసియలు సేవియలు నంగరపూవియలు సారిసత్తెలు జొత్తరలు చక్కిలంబులు. కాశీ. ౬. ౧౮౪.

*అంగరాగము. వి. అ. పుం. ౧. మేనికిఁబూయు చందనాదిద్రవ్యము, కలపము. ౨. చందనాదులు మేనికిఁబూయుట. 3. అవయవముల రొబుపు. ౪. శరీరముయొక్కరొబుపు.

*అంగరుహము. విశే. (అ. ఆ. అ.) శరీరమున మొలచునది.

వి. అ. న. ౧. రోమము, వెండ్రుక. ౨. పక్షులయీఁక.

అంగరేకు. మి. వి. (హిం. అంగరేఖు. క. అంగరేకు. తు. అంగరేకే.) అంగీ, చొక్కా.

అంగరోల్లె. వి. ఒకవిధమగు పిండివంట.

ఉదా:–వ. గారెలు బూరెలు మోరుండలంగరోల్లెలు ... గూళ్ళపిడలాదిగాఁగల భక్ష్యంబులు. హంస. ౧. ౧౦౫.

అంగలార్చు. అ. క్రి. (క. అంగలార్చు, అంగలాచు. త. అంగలాయ్.) భయాదులచేత ఆర్చు; దుఃఖించు.

ఉదా:–చ. ...అ, కెళవులనాడువాలభుజగిం గని గొంద్రని యంగలార్చుచున్. ఆము. 3. ౧౯.

ఉ. ...నీవుగల్గనే, నల్లపిభుండు రాఁడని మహాపరితాపమునొంది యోలచిం, తిల్లఁగ వెన్నఁబెట్టుకొని నేతికి నేటికి నంగలార్పఁగన్. సారంగ. ౨. ౬౦.

గీ. అలికేనంగలార్చుచు నన్యసతులఁ, జూచి గ్రుక్కిళ్లుమ్రింగుచు సుఖములేని, కతన యాత్రఁజరించెడికతయొకాని, మనను సంభోగవాంఛల మరగితిరుగు. హంస. ౪. ౨౨.

అంగలార్పు. వి. (క. అంగలాపు. త. అంగలాయ్పు.) అంగలార్చుట.

ఉదా:-సీ. ఆలానముల వారణావలిఁగాననిహస్తిపకుల యంగలార్పుకతన. రంగా. 3. ౨3౬.

*అంగలేపము. వి. అ. పుం. ౧. మేనికి చందనాదిద్రవ్యములను పూయుట. ౨. మేనికిఁబూయు చందనాదిద్రవ్యము.

*అంగవము. వి. అ. న. —ఎండుటచే లోపలికి ముడుఁచుకొనినది— ఎండినపండు.

*అంగవస్త్రము. వి. అ. న. కొల్లాయగుడ్డ, చిన్నబట్ట. ఈయర్థము తెనుఁగుననే కలదు.

అంగవించు. అ. క్రి. (క. అంగవిసు=౧. చేరు. ౨. సంబంధము కలుగఁజేసికొను.)
౧. కదియు, సమీపించు.

ఉదా:-అ. మదముగదురఁజేసి మది మోహమెక్కించి, చూపుఁ దీఁగెలందుఁ జుట్టుకొల్పి, యొట్టిమునులనైన నెట్టనఁ జెడఁజూతు, రంగవించిరేని యబ్జముఖులు.

ఆ. బుద్ధిమంతులైనపురుషుల కంగనా, జనులఁ జేరి యునికి చనదుగాన, నీసరోజవదనలిట్లు నన్ గదియక, యుండ నింటి కరుగు టొప్పుననుచు. పద్మ. 3. ౧౨౯.

౨. ఉంకించు, యత్నించు.

ఉదా:-సీ. నింగి నేలయు దాటింప నంగవించు, పగిది నేతెంచెఁ గ్రోధంబు గగనవీథి. నైష. 2. ౪౬.

3. తెగించు, సాహసించు.

ఉదా:-ఉ. మోవఁ దరంబుగాని ధనముం బెనుమోపుగ వాఁ డమర్చియే, గ్రోవయుఁగాని పేరడవిఁ దూటి హుటాహుటి నొక్కరుండు లోఁ, జావున కంగవించి వెలుచన్ జనుచుండఁగనొక్కనాఁటి సం, ధ్యావసరంబునం దొకపురాంతిక ఘోరవనాంతరస్థలిన్. పాండు. 3. ౫౧.

—స. క్రి. మించు, జయించు.

ఉదా:-సీ. ఈక్షణజితపద్మ నితని నేత్రమమున విమతపద్మము లంగవింపఁజాలు. నైష. ౫. ౧౪౫.

అంగలించు అని కొన్నిచోట్ల ముద్రితమై యున్నది. దానికాధారము కనఁబడలేదు.

*అంగవికలుఁడు. విశే. (అ. అ. అ.) ౧. అవయవములుపోయినవాఁడు. ౨. సొమ్మసిల్లినవాఁడు.

*అంగవికృతి. వి. ఇ. స్త్రీ. ౧. అంగవికారము. ౨. అపస్మారరోగము.

*అంగవిక్షేపము. వి. అ. పుం. ౧. నృత్యభేదము. ౨. అభినయము.

*అంగవిద్య. వి. ఆ. స్త్రీ. ౧. జ్ఞానసాధనమగు వ్యాకరణాదిశాస్త్రము. ౨. అవయవచేష్టలచేత సూచితములగు శుభాశుభములను తెలిపెడి విద్య.

*అంగవిధి. వి. ఇ. పుం. ప్రధానవిధిచేత విహితమైనకర్మమునకు అంగకర్మమును తెలుపువిధి, అప్రధానవిధి.

*అంగవైకృతము. వి. అ. న. ౧. హృదయభావమును దెలుపునట్టి ముఖాద్యవయవచేష్ట. ౨. అంగవికారము.

*అంగవైగుణ్యము. వి. అ. న. ప్రధానకర్మముయొక్క అంగముల నాచరించుటలోఁ గలుగు లోపము.

*అంగసంగము. వి. అ. పుం. శరీరములకలయిక; సంభోగము.

*అంగసంస్కరణము. వి. అ. న. =అంగసంస్కారము.

*అంగసంస్కర్త. విశే. (ఋ. ఈ. ఋ.) =అంగసంస్కారుఁడు.

*అంగసంస్కారకుఁడు=అంగసంస్కారుఁడు.

*అంగసంస్కారము. వి. అ. పుం. ౧. దేహపరిశుద్ధికై చేయు స్నానము. ౨. నలుగు పెట్టుట; చందనాదులుపూయుట.

*అంగసంస్కారుఁడు. విశే. (అ. ఆ. అ.) అంగసంస్కారము చేయువాఁడు; దేహమును అలంకరించువాఁడు.

*అంగసంస్కృతి. వి. ఇ. స్త్రీ. =అంగసంస్కారము.

*అంగసంస్క్రియ. వి. ఆ స్త్రీ. =అంగసంస్కారము.

*అంగసంహతి. వి. ఇ. స్త్రీ. ౧. అవయవములొండొంటికి పొందికగా నమరి గట్టియైయున్న మేనికూర్పు. ౨. అవయవసముదాయము.

*అంగహారము =అంగవిక్షేపము.

*అంగహారి. విశే. (న్. ఈ. న్.) అభినయించువాఁడు, నటుఁడు.

—వి. ఇ. పుం. ౧. అభినయము. ౨. నృత్తరంగము.

*అంగహీనుఁడు. విశే. (అ. ఆ. అ.) ౧. అంగవికలుఁడు, అవయవలోపముకలవాఁడు. ౨. ఉండవలసినప్రమాణమునకుఁ దక్కువగానుండు హస్తపాదాద్యవయవములుగలవాఁడు.

—వి. అ. పుం. అనంగుఁడు, మన్మథుఁడు.

*అంగాంగిభావము. వి. అ. పుం. అంగమునకును అంగికిని గలసంబంధము, గౌణముఖ్యభావము; ఉపకార్యోపకారకభావము.

*అంగారకమణి. వి. ఇ. పుం. —అంగారకగ్రహమునకు ప్రియమగుమణి— పగడము.

*అంగారకము. వి. అ. పుం. న. ౧. ఇంగలము, బొగ్గు. ౨. మంగళవారము. 3 భృంగరాజము, గుంటగలగర. ౪. గోరంట.

—న. ౧. అగ్నికణము, మిడుఁగురు. ౨. ఒక దినుసుమందునూనె.

*అంగారకారి. విశే. (న్. ఈ. న్.) బొగ్గులను చేయువాఁడు.

—వి. ఇ. పుం. (జ్యోతి) అంగారకునకు శత్రువగుబుధుఁడు.

*అంగారకితము. విశే. (అ. ఆ. అ.) బొగ్గుగా చేయఁబడినది.

*అంగారకుఁడు. వి. అ. పుం. ౧. కుజగ్రహము. ౨. వాయుపురాణమందుఁ జెప్పఁబడిన యేకాదశరుద్రులలో నొకఁడు.

*అంగారకుష్ఠకము. వి. అ. పుం. హింతావలియనెడి యోషధి.

అంగారదొల్లె. మి. వి. =అంగరొల్లె. (గ్రా)

*అంగారధాని. వి. ఈ. స్త్రీ. —బొగ్గులకు స్థానమైనది— కుంపటి.

*అంగారధానిక. వి. ఆ స్త్రీ. =అంగారధాని.

*అంగారపర్ణుఁడు. వి. అ. పుం. చిత్రరథుఁడను గంధర్వుఁడు.

*అంగారపాత్రి. వి. ఈ. స్త్రీ. కుంపటి.

*అంగారపుష్పము. వి. అ. పుం. —నిప్పువలె ఎఱ్ఱగానుండుపువ్వులుగలది— ఇంగుది, గార.

*అంగారమంజరి. వి. ఈ. స్త్రీ. ఎఱ్ఱకానుగు.

*అంగారమంజి=అంగారమంజరి.

*అంగారము. వి. అ. పుం. ౧. నిప్పాఱినబొగ్గు. ౨. కాలుచున్నబొగ్గు. 3. హింతావలియను నోషధి.

*అంగారవల్లరి. వి. ఈ. స్త్రీ నిప్పువలె ఎఱ్ఱగానుండు పూవుగుత్తులుగల కానుగు.

*అంగారవల్లి. వి. ఈ. స్త్రీ. —నిప్పువలె ఎఱ్ఱగా

సుండుపండ్లుగలది— ౧. ఎఱ్ఱగురివెంద. శ్రీ
౨. బారంగి. శ్రీ

*అంగారవేణువు. వి. ఉ. పుం. నిప్పురంగుగల యొకజాతివెదురు. శ్రీ

*అంగారశకటి. వి. ఈ స్త్రీ కుంపటి.

*అంగారావక్షేపణము. వి. అ. న. బొగ్గులను త్రోసివేయుట కుపయోగించు సాధనము.

*అంగారి. వి. ఇ. స్త్రీ. కుంపటి.

*అంగారిక. వి. ఆ. స్త్రీ. ౧ కుంపటి. ౨. చెఱుకుగడ. ౩. మోదుగు మొగ్గ.

*అంగారిణి. వి. ఈ. స్త్రీ. ౧. కుంపటి. ౨. సూర్యుఁ డప్పుడేవిడిచినప్రదేశము.

*అంగారిత. వి. ఆ. స్త్రీ. ౧. కుంపటి. ౨. మొగ్గ.

*అంగారితము =అంగారకితము.

—వి. అ. పుం. న. మోదుగుమొగ్గ.

*అంగారీయము. విశే. (అ. ఆ. అ) బొగ్గులుచేయుట కుపయోగపడునది. (కట్టె. మొ.)

*అంగారుఁడు. వి. అ. పుం. ౧. అంగారకగ్రహము. ౨ మాంధాతతోఁ బోరిన యొకరాజు.

*అంగార్య. వి. ఆ. స్త్రీ. బొగ్గులకుప్ప.

అంగి=అంగీ. వి. (సం. అంగికా. క. త. అంగి.) మోఁకాళ్లదాఁక వ్రేలాడుచొక్కా.

ఉదా:-సీ. తన యుదగ్రసమగ్రతర విగ్రహమునకు నింగి దట్టపునీలియంగిగాఁగ. సమీర. ౧.౭౮.

*అంగి. విశే. (న్. ఈ. న్.) ౧. అవయవములుగలది. ౨. దేహముగలది. ౩. ముఖ్యమైనది, ప్రధానమైనది.

*అంగిక. వి. ఆ. స్త్రీ. అంగీ, చొక్కా; అవిక.

*అంగిరసుఁడు =అంగిరుఁడు. వి. స్. పుం. బ్రహ్మమానసపుత్త్రులలోనొకఁడు.

అంగిలి. వి. జా. (క. అంగుళ.) అంతర్గళము, లోఁగుత్తుక. కొండనాలుకయుండుచోటు.

ఉదా:-సీ. తనవక్త్రబిలముసొచ్చిన మహాతిమితిమింగిల తల్లిలంబు లంగిటనువెడల. దశా. ౧. ౧౯౬.

క. అపిసినిసక్కచాపము, కోపంగిట నిఱికి నరముఁగొఱికినరభసం, బేపార మిడిసి మర్మనిరూపణమొనరింప నక్కఁ రోఁజుచుఁగూలెన్. వేం. పంచ. ౨. ౯౯.

అంగిటిగుంట. వి. గళగర్తము, వాదిక, కుత్తుకమొదటనుండుగుంట.

ఉదా:-క. తొంటి నడగుంటువడినం, బంటుతనము గుంటుపడక పరుషధ్వనితో, మింటికి నిమ్మగ నంగిటిగుంటదనుక నోరుబెఱచికొనియున్మఖుఁడై. రామా. ౬. ౧౫౫.

అంగిటిముల్లు. వి. (క. అంగుళిముళ్, అంగుళియముళ్.) ౧. ఉపజిహ్వక, కొండనాలుక.

ఉదా:-ద్వి. చెన్నుగాఁబనుపార్చి చేయుమజ్జనము, కన్నులుఁజెవులును గాడంగనూఁదు, నంగిటిముల్లొత్తు నందంద వ్రేల. బస. పు. ౫౨ పొ. ౯ పం.

౨. ఉపజిహ్వకారోగము, గళాంకురము, కొండనాలుకయందుఁబుట్టురోగము.

ఉదా:-ద్వి. పొంగెడుకడుపు ముప్పునను బొప్పునికి, నంగిటిముల్లయ్యెనని నరులనఁగ, నడలుచుఁ గడు శోకజలధిఁ దేలుచును. బస. పు. ౫౩ పొ. ౨౮ పం.

అంగీ=అంగి.

ఉదా:-సీ. తొడిగినకెంపుచప్పనపదరు నంగీజోడు జీరాడు నడికట్టుచెఱఁగుకొనలు. హంస. ౨.౭౯.

సీ. తనుకాంతిగనిపింపఁ దనరునంగీజోడు వలిపెంపుసాలువ వల్లెవాటు. శుక. ౨. ౮౨౬.

*అంగీకరణము. వి. అ. న. =అంగీకారము.

*అంగీకరణీయము=అంగీకార్యము.

*అంగీకరించు. అ. క్రి. స. క్రి. ఒప్పుకొను, సమ్మతించు.

—స. క్రి. స్వీకరించు.

ఉదా:-వ. ధర్మపత్నిగ నన్నంగీకరించె.
మార్కం. ౧. ౪౫.

*అంగీకర్త. విణ. (ఋ. ఈ. ఋ.) అంగీకరించువాఁడు.

*అంగీకర్తవ్యము=అంగీకార్యము.

*అంగీకారకుఁడు. విణ. (అ. ఆ. అ.) అంగీకరించువాఁడు.

*అంగీకారము. వి. అ. పుం. ౧ సమ్మతి, ఒప్పుకొనుట. ౨. స్వీకారము, పుచ్చుకొనుట.

*అంగీకార్యము. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁదగినది.

*అంగీకుర్వత్. శత్రు. విణ. (త్) అంగీకరించుచున్నది.

*అంగీకుర్వాణము. విణ. (అ. ఆ. అ.) అంగీకరించుచున్నది.

*అంగీకృతము. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడినది.

*అంగీకృతి. వి. ఇ. స్త్రీ. =అంగీకారము.

*అంగీక్రియమాణము. విణ. (అ. ఆ. అ.) అంగీకరింపఁబడుచున్నది.

*అంగీయము. విణ. (అ. ఆ. అ.) ౧. దేహసంబంధమైనది. ౨. అంగదేశసంబంధమైనది.

అంగు. వి. (క. అంగ.) ౧. అంగము, విధము, రీతి.

ఉదా:-ఉ. అంగజుఁ గ్రుంగఁజేయు నెఱయందపు చందపు రాచమిన్ననె, బ్భంగిఁ గనుంగొనం బోసఁగెఁ బాయక మాయెకిమానితోడ నే, యంగున మాటలాడితి ధరాధిపుఁడేమనిపల్కెఁ దెల్పు చంద్రా. ౬. ౯౩.

౨. అందము.

ఉదా:-క. రంగగుతోడవులఁ బూఁతల, నంగుగఁ గైసేసి యందు నాడెడుతమిచేఁ, బొంగారెడువేడుకతో, సింగారపుఁదోఁటకరిగెఁ జెలువలుఁ దానున్. యయాతి. 3. ౧౨.

అంగుటము=ఉంగుటము. వి. (సం. అంగుష్ఠః ప్రా. అంగుట్ఠో, క. అంగుట, ఉంగుట.) బొటనవ్రేలు.

ఉదా:-చ. ...వారిధుల్ పుడిసిలింతునె మందరమంగుటంబునన్, జెఱుముదునే......
భా. రా. అర. ౨. ౧౦౪.; కకు. ౧.౧౬౨.

అంగుడుదుడిపి=అంగుడుదుడుపు. విణ. కొండెముఁ జెప్పువాఁడు, చాడీగొట్టు.

అంగుడుదుడుపు =అంగుడుదుడిపి.

*అంగురి=అంగుళి.

*అంగులము=అంగుళము.

*అంగులి=అంగుళి.

*అంగులీయకము=అంగుళీయకము.

*అంగులీయము=అంగుళీయము.

*అంగుళము. =అంగులము. వి. అ. పుం. ౧. వ్రేలు. ౨. బొటనవ్రేలు. 3. ఎనిమిది యవబీజముల ప్రమాణము, అంగుళప్రమాణము.

*అంగుళి. =అంగులి. వి. ఇ. ఈ. స్త్రీ. ౧. వ్రేలు ౨. తొండముచివర. 3. అంగుళప్రమాణము. ౪. గజకర్ణిక. ?

*అంగుళితోరణము. వి. అ. న. చందనాదులచేత నొసట నర్ధచంద్రాకారముగాఁ బెట్టినతిలకము.

*అంగుళిత్రము. వి. అ. న. అంగుళికవచము, అత్తెము, గోధ, వింటినారిదెబ్బ మున్నగునవి తగులకుండ ఉడుముతోలుతోఁ గుట్టి వ్రేళ్లకుఁ దొడిగికొను కవచము.

*అంగుళిత్రాణము=అంగుళిత్రము.

*అంగుళిముద్ర. వి. ఆ. స్త్రీ. ముద్దుటుంగరము.

*అంగుళిముద్రిక= అంగుళిముద్ర.

*అంగుళిమోటనము. వి. అ. న. చిటిక.

*అంగుళిషంగ. వి. ఆ స్త్రీ. వ్రేలి కంటుకొను జావ.

*అంగుళిసంజ్ఞ. వి. ఆ. స్త్రీ. వ్రేళ్లతోఁ జేయు సైగ.

*అంగుళిసందేశము. వి. అ. పుం. వ్రేళ్లతో సైగచేయుట; సంజ్ఞగా చిటికలు వేయుట.

*అంగుళిస్ఫోటనము. వి. అ. న. చిటిక.

*అంగులీయకము=అంగులీయము.

*అంగులీయము. వి. అ. న. ఊర్మిక, ఉంగరము.

*అంగుష్ఠమాత్రము. విణ. (అ ఆ. అ.) బొటనవ్రేలెంతడు కొలతగలది.

*అంగుష్ఠము. వి. అ. పుం. ౧. బొటనవ్రేలు. ౨. బొటనవ్రేలెంతడు పరిమాణము.

*అంగుష్ఠ్యము. వి. అ. పుం. బొటనవ్రేలిగోరు.

*అంగూషము. వి. అ. పుం. ౧. ముంగి. ౨. బాణము.

*అంగ్యము=అంగీయము.

*అంఘ్రి. వి. ఇ. పుం. ౧. అడుగు. ౨. పద్యపాదము. ౩. వేరు.

*అంఘ్రిపము. వి. అ. పుం. పాదపము, చెట్టు.

*అంఘ్రిపర్ణి. వి. ఈ. స్త్రీ. కోలపొన్న. ?

*అంఘ్రివల్లి=అంఘ్రిపర్ణి.

*అంఘ్రిస్కంధము. వి. అ. పుం. చీలమండ.

*అంచత్. విణ. త్. శత్రంతము. ౧. పూజించుచున్నది. ౨. పోవుచున్నది. ౩. ఒప్పుచున్నది, ప్రకాశించుచున్నది.

ఉదా:–శా. ... మకరదీవ్యత్కుండలాంచన్ముఖా. ఆము. ౧. ౭౬.

ఇట్లే. ప్రాంచత్, సమంచత్ మొదలగునవి.

*అంచలము. వి. అ. పుం. న. ౧. కొన, చివర.

ఉదా:–దృగంచలము ౨. చేలాంచలము, బట్టకొంగు.

అంచించు. అ. క్రి. అంచనచేయు, ఊహించు; సరిచూచు.

ఉదా:–సీ. కంకణంబులు మ్రోయఁగా దుగ చేత్రి చౌపంచంచుఁ బందెముల్ వైచువారు, వాసిఁ బందెము వైచి యేసారె యనిసారె నంచించి తగ సారె లాడువారు.

చమత్కా. ౧. ౧౦౨.

*అంచితము. విణ. (అ. ఆ. అ.) ౧. వంకరయైనది.

ఉదా:–అంచితమూర్ధజములు=నెతికురులు, వంకరవంకరగా నున్నకురులు.

౨. వంపఁబడినది.

ఉదా:–అంచితసవ్యజానుః. రఘు. ౧౮. ౫౧.

౩ గతించినది, పోయినది. ౪. పూజింపఁబడినది. ౫. సుందరము, ఒప్పిదమయినది.

ఉదా:–ఉభావలంచక్రతు రంచితాభ్యాం, తపోవనావృత్తిపథంగతాభ్యాం. రఘు. ౨. ౧౮.

అంచియ=అంచె.

అంచె. వి. (క. అంచె. తు. అంచ, అంచి=అచ్చోటు. త. అంజల్.)

౧. అచ్చోటు, అక్కడ.

ఈయర్థమున బహువచనాంతామ్రేడితరూపముతోనే కనఁబడుచున్నది.

ఉదా:–వ. ఇట్లాఖేటఖేలనంబున వివిధమృగవిహగవధం బాచరించి యంచెలంచెలన్ బంచతాపతితచమర సృమరకిరిహరిణ రురుమహిషవృషదంశ గోధికాశశ పిశితఖండంబు లొండొండ యుద్వేత్తుగా నాకుఁబొత్తరలన్ గట్టియు.

మనుచ. ౪. ౬౦.

అంచెలంచెలన్=అచ్చటచ్చట.

౨. దూరప్రయాణముచేయు జనులును బండ్లును మార్గమం దక్కడక్కడ నిలిచెడుఘట్టము; అట్టిఘట్టములకు నడుమనుండు దూరము.

ఉదా:- వాఁడంచెగుజ్జములమీఁద వెళ్లినాఁడు= కొంతదూర మొకగుజ్జముమీఁదను మఱికొంత దూరము వేఱొకగుజ్జముమీఁదను వెళ్లినాఁడు. జాబు లంచెలమీఁద వచ్చినవి=కొంతదూరమొకనిచేతను మఱికొంతదూరము మఱియొకనిచేతను తీసికొనిరాఁబడినవి.

3. వరుస, బారు, గుంపు.

ఉదా:- సీ. అనిలంబు లేడును నంచెలంచెలు గట్టి యాకాశవీథి నందంద నడవ. కాశీ. ౧.౧౩౨.

ఉ. అంచెలుగట్టి కాలితొడుస్సై చనసీవుగదమ్మ ప్రోదిరా, యరచలు... మనుచ. ౫. ౬౧.

అంచ[1]. వి. (సం.హంసః, త. అంజం, తు. అంస.) హంస.

అంచగరులపాన్పు. వి. హంసతూలికాతల్పము.

అంచగుఱ్ఱపుజోదు. వి. హంసవాహనుఁడు, బ్రహ్మ.

అంచతత్తడిచెలియ. వి. హంసవాహనునిభార్య, సరస్వతి.

అంచపదము. వి. ౧. హంసపాదము. ౨. పంక్తిలో లోపించినయక్షరములు వేఱొకచో వ్రాసినపుడు అట్లు వ్రాయుటను సూచించుటకై యుంచిన హంసపాదాకారమగు గుఱుతు.

ఉదా:-క. వెలఁదికటిపేరనిలనొక, పులినము దిగఁబడియె సింధుపులినపుఁబంక్తిన్, నలువయది పడఁగఁగాఁడే, తెలియుటకందంచపదము దిరముగనిలిపెన్. ఆము. ౫. ౭౯.

ఇదియే ౧. ౨. అర్థముల కుదాహరణము.

అంచయాన. మి. వి. హంసయాన, హంసనడకవంటి నడకగలస్త్రీ; స్త్రీ.

అంచరౌతు=అంచరవుతు. వి. హంస నెక్కువాఁడు, బ్రహ్మ.

అంచలేమ. వి. హంసాంగన. మనుచ.౬.౬౫.

అంచ.[2] వి. (క. అంచె, తు. అంచి=ఆప్రక్క.) పార్శ్వము, ప్రక్క; సమీపము.

ఉదా: సీ. అంచ నేతెంచు రాయంచ జాడనడల్చు, కవుకుటంచెల వళావళులగోడ. ఇందు. 3. ౯౭.

గీ. అల్లనల్లన సతి నడయాడెనేని, కలికిపలుకులవాల్గంటి పలికెనేని, యంచలంచలవచ్చు రాయంచకదుపు, కూడ నేతెంచుఁ గీరంపుఁ గొదమపదుపు. రాజశే. చ. ౨. ౧౩౭.

అంచన. వి. ఊహ; ఉజ్జాయింపు, పరిమితిని ఊహించుట.

ఉదా:-ఉ. ఇంతబెడంగు లోకమున నెవ్వరికున్నది యంబ తా నిజా, త్యంతిక నైపుణీమహిమ నంచనవ్రాసెనొయే మొకాక. ప్రభా.౧.౧౪౨.

(జూదమున.) గీ. సారియొక్కట్టె సావధానముగనెత్తు, లంచనలు చూడఁగను దత్తరించువారు. చమ. ౧. ౧౦౨.

అంచనచూచు, అంచనచేయు, అంచనవేయు, అంచనకట్టు.

ఆచేను అయిదుగరిసెలధాన్యము మగునని యంచనకట్టినారు.

అంచనదారుఁడు. వి. అంచనవేయువాఁడు, పరిమితి నూహించువాఁడు.

అంచపదము. చూ. అంచ[1].

అంచయాన. చూ. అంచ[1].

అంచరౌతు. చూ. అంచ[1].

అంచలము=అచ్చలము. వి. చలము.

ఉదా:-ద్వి. పంచె దామెత్తుకపక్షులు దివికి, నంచలంబున నేగి యందుండిపలికె. ద్వి. నలచ. ౧౦౦౪.

ప్రయోగాంతరము కనఁబడలేదు.

అంచు[1]. చూ. అరుగు. క్రి.

అంచు[2]. స. క్రి. √అంచు? అణఁగఁజేయు, త్రొక్కు, బాధించు.

ఉదా:-చ. కనుకనిఁదోలి దానిదెస గన్నులఁజూచినవాని నేదియు నా, మనమిఁడించుఁ గోయిలలు మట్టునలులొ నవయించుఁ దెమ్మెరల్,

గనుకని నిన్ను నిప్పుడిది గన్నులఁజూచినదాని నేసెనా, మనసిజుఁ డంచెఁగోయిలలు మట్టె నలుల్ నవయించెఁ దెమ్మెరల్.

కు. సం. ౭. ౧౫౩.

ఈయర్థమున ప్రయోగాంతరము కనఁబడలేదు.

అంచు³. వి. (సం. అంచలః, క. అంచు.) ౧. అగ్రము, కొన, తుద.

ఉదా:-మ. యవసంబంచులనాడఁగాసెగసె వాత్యాళిన్ రజశ్చక్రముల్. ఆము. ౨. ౪౯.

బిందెయంచు, గిన్నెయంచు, కత్తియంచు. ఇత్యాది.

అంచుకమ్మలు. వి. బ. చెవులకుపెట్టుకొనెడి యొకవిధమగు నగ.

ఉదా:-సీ. లక్కాకులివియేల చొక్కంపుటంచు కమ్మలు ధరించుమటంచు నలుకగాఁచు.

శుక. ౨. ౪౫౬.

అంచుముట్టు. అ.క్రి. తుదముట్టు,సమాప్తమగు.

ఉదా:-సీ. ...తమియంచుముట్టునంతసె బలారి,

గీ. వచ్చునఁట విందునకు నిందువనితనడుగ.

వసు. ౪. ౧౨౪.

౨. బట్టకమ్మి.

ఉదా:-సీ. రాయంచయంచుఁజీరకు జోక యగు గాక పచ్చియేనికతోలు పచ్చడంబు.

హర. ౪. ౨౯.

అంచులవాఁడు. వి. చిత్తరువువ్రాయువాఁడు.

ఉదా:-గీ. చెలఁగునంచులవాఁడనఁ జిత్రకారి.

ఆం. భా. ౨. ౨౦౨.

౩. అరము, బండికంటియాకు.

ఉదా:-వ. పంద్రెండంచులు నాఁబగమ్మలును మూఁడుదొలఁలుం గలిగి సంవత్సరాత్మకంబయి యేకచక్రంబైన సూర్యునిరథము...

భాగ. ౫. ౨. ౭౧.

యస్యైకంచక్రం ద్వాదశారం షణ్ణేమి త్రిణాభి. అని మూలము.

౪. తీరము, గట్టు.

ఉదా:-వ. ...సుధాకరుండు చెంగలువకేదారంబులకుఁ దీర్చిన తేటపన్నీటికాలువల జాలువలె ధళధళని వెలివెలుంగు చలువల జలజలనఁ దొఱఁగు సలిలములు దొట్టినీరు చిచ్చుగొని యంచుల సంచరించు రాయంచబోదలకు...

చంద్రా. ౫. ౬౩.

౫. విధము.

ఉదా:-క.అంచుపురత్తునికథవిని, పించినమునితోడ జననభీరువులకు నే, యంచున నిహపరములు సి, ద్ధించునను చు నడుగ నయ్యధిష్ఠిరుతోడన్.

జై. భా. ౩. ౨౬.

ఈయర్థమున ప్రయోగాంతరముకనఁబడలేదు.

అంచుకమ్మలు. చూ. అంచు³. ౧ వ అర్థము.

అంచుకయుంచుక. అవ్య. కొంచెము, ఇంచుక.

ఉదా:-ఉ. ఆడదుగాని మాటలొక యంచుకయుంచుక వీనులొగ్గి నా, యాడినమాటలెల్ల విను... పి. శకుం. ౨. ౧౫౯.

ప్రయోగాంతరము కనఁబడలేదు.

అంచుముట్టు. చూ. అంచు³. ౧ వ అర్థము.

అంచులవాఁడు. చూ. అంచు³. ౨ వ అర్థము.

*అంజన. వి. ఆ. స్త్రీ. ౧. ఉత్తరదిక్కునందలి యాఁడేనుఁగు. ౨. హనుమంతునితల్లి. ౩. వ్యంజనయను శబ్దవృత్తి.

అంజనకాఁడు. మి. వి. (త. అంజనక్కారన్.) అంజనమువేసి చోరనిక్షేపాదులఁ గనిపట్టువాఁడు.

*అంజనకి. వి.ఈ.స్త్రీ. ఒకానొకమందుమూలిక.శ్రీ

*అంజనకేశి. వి. ఈ. స్త్రీ. ౧. నఖమనెడు గంధద్రవ్యము. ౨. పులిగోరు. శ్రీ

ఇది పూయఁగా చెంద్రుకలకు మిక్కిలి నలుపు కలుగును.

*అంజనగిరి. వి. ఇ. పుం. ఒకానొకపర్వతము.

*అంజననామిక. వి. ఆ. స్త్రీ. కనుఱెప్పమీఁది కాయ.

*అంజనము. వి. అ. పుం. ౧. ఒకజాతిబల్లి. ౨. తిందుకము, తుమికి.శ్లో ౩. ఒకానొకపర్వతము. ౪. పశ్చిమదిగ్గజము.
న. ౧. పూయుట, చమురుట. ౨. మైపూఁత. ౩. ప్రకటించుట, విశదపఱచుట. ౪.కాటుక. ౫. మాలిన్యము. ౬. రసాంజనము. ౭. సౌవీరము. ౮. వ్రాఁతకుపయోగించుసిరా. ౯. రాత్రి. ౧౦. (అలం) వ్యంజనయనుశబ్దవృత్తి. (ఇది వాచ్యలక్ష్యార్థములకంటె అన్యమగు వ్యంగ్యార్థమును బోధించును.)

*అంజనశలాక. వి. ఆ. స్త్రీ. కంటికి కాటుకపెట్టుకొనుకడ్డి.

*అంజనాద్రి=అంజనగిరి.

*అంజనాధిక. వి. ఆ. స్త్రీ–కాటుకకంటె ఎక్కువ నలుపైనది—ఒకజాతిబల్లి.

*అంజనావతి. వి. ఈ. స్త్రీ. ౧. ఈశానదిక్కునందలి యాఁడేనుఁగు. ౨. కాలాంజనము. శ్లో

*అంజని. వి. ఈ. స్త్రీ. ౧. అంజన చందన కుంకుమాదులచే నలంకరించుకొను స్త్రీ. ౨. కటుకరోహిణి. శ్లో ౩. కాలాంజనము. శ్లో

*అంజనిక. వి. ఆ. స్త్రీ. ౧. ఒకజాతిబల్లి. ౨. చుంచు. ౩. సుప్రతీకమను దిగ్గజముయొక్క భార్య, అంజనావతి.

*అంజలి. వి. ఇ. పుం. ౧. చేమోడుపు, దోసిలి. ౨. కుడపమను పరిమాణము. ౩. అభినయహస్తవిశేషము, బొటనవ్రేలువంచి చూపుడువ్రేలి మొదటఁ గూర్చి తక్కినవ్రేళ్లు చాఁచి రెండు చేతులను గూర్చిపట్టినహస్తము. (ద్విగుసమాసమున. ద్వి. త్రి. శబ్దముల కుత్తరపద మగు అంజలిశబ్దము అకారాంతముకూడ నగును.)
ఉదా:–ద్వ్యంజలము, ద్వ్యంజలి.

*అంజలిక. వి.ఆ. స్త్రీ. చిట్టెలుక.

*అంజలికారిక. వి. ఆ. స్త్రీ. ౧. చేమోడ్పుకలిగి యున్నబొమ్మ. ౨. లజ్జాలువు, సోఁకుడుముడుఁగు. శ్లో

*అంజలిపుటము. వి. అ. పుం. న. దొప్పవలె చేతులుపట్టిన దోసిలి.

*అంజసము. విశే. (అ. ఆ. అ.) వక్రముకానిది, సరళము, ఋజువైనది.

*అంజస్సు. వి. స్. న. ౧. వేగము. ౨. బలిమి. ౩. ఆర్జవము, సగిలెను.

అంజి. వి. బాలిక[illegible]శేషము.
ఉదా:–క. పరి[illegible]ంజి సొగటా, లరుదగు జూదంబు [illegible]గండ్లున్, దిరమగు నోమన గుంటలు, [illegible] మెయి నాడుచున్న సతులం గనిరొ[illegible] భోజరా. ౫. ౭౬.

*అంజి. వి. ఈ. స్త్రీ. ౧. మంగళము. ౨. తిరుగలి, రుబ్బు[illegible]లు మొదలగు పేషణయంత్రము.

అంజిక. చూ. [illegible]

*అంజిష్ఠుఁడు. వి. అ. పుం. సూర్యుఁడు.

*అంజిష్ణుఁడు. వి. ఉ. పుం. సూర్యుఁడు.

*అంజిష్ణువు=అంజిష్ణుఁడు.

*అంజీరము. వి. అ. పుం. న. ౧. అంజూరము.శ్లో ౨. అంజూరపుపండు.
ఇది పారసీకభాషాపదము కావచ్చును.

అంజ=అజ్జ. వి. ౧. అడుగు, పాదము.
ఉదా:–దండ...గుజ్జురూపుని మూఁడంజల నుర్వి జగంబు లాక్రమించి బ్బ్రహ్మాండం బొప్ప నాఁకట్టి... నీలా. ౨. ౪౧.
౨. అడుగువేయునంతటిదూరము.
ఉదా:–సీ. అట రెండుమూఁ డంజ లరుగునప్పుడు కాల్నఁ బంకజాక్షికిఁ దొట్రుపాటు గదిరె. మనుచ. ౩. ౯౧.
౩. సమీపము.
ఉదా:– గీ. కెలన దా పంజ దగ్గఱ క్రేవ పొంత,

యంచయొద్దన నికటాఖ్య యగు మహేశ.
అం భా. ౩. ౨౦౧.

అంజగొను. స. క్రి. ఆకర్షించు.
ఉదా:-ఆ. కన్నియల మొగంబు గిన్నియలను గల్లు, లంజెకాండ్ర డెంద మంజగొనియె.
అచ్చ. భారవి. ౩ ౪౫ పా.

అంజలిగుంజలి. అవ్య. క్షోభపడునట్లు, చీకాకు పడునట్లు; బాధకలుగునట్లు.
ఉదా:-ద్వి. ...ండంబుచేపట్టి త్రోచిరాఁదిగిచి, యంజలిగుంజలియల్లార్చి పేర్చి, భంజించుచును.
బస. పు. ౬౪ పా. ౧౦ పం.

అంజు. అ. క్రి. (క.త. అంజు.) భయపడు, జంకు, వెనుదీయు.
ఉదా:-ద్వి. పట్టినఁ దలదెగఁగొట్టుదునింక, నంజుదు కే శరణాగతు వజ్ర, పంజగంబిదియె మా భక్తులబిరుదు. బస. పు. ౧౧౯ పా. ౬ పం.
ద్వి. లంజె యెవ్వనియాలు లలన యీమేర, కంజనేటికినీకు...
రం. రా. ఉత్త. ౭౧ పా. ౧౭ పం.
క. అంజకబాలకుఁడనియును, గొంజక దయమాలి రాజకుంజర యంతన్, గుంజరమును డీకొలిపెను, గుంజరపాలకుఁడు గోపకుంజరుమీఁదన్. భాగ. పూ. ౧౦. ౧౩౧౭; హరిశ్చ. ౨. ౭౯.

అంజిక. వి. (క. తు. అంజికె. త. అంజిక్కై, కు. అస్కి, అజి.) భయము.
ఉదా:-ద్వి. ...ఇన తనూజునిమంత్రి నే వాయునుతుఁడ, నాంజనేయుఁడ భిక్షుకాకృతినిటకు, నంజిక మీచంద మరయవచ్చితిని.
రం. రా. కిష్కిం. ౨౦౦ పా. ౧౩ పం.
(ఇట 'అంజక' అని పాఠాంతరము కలదు.)

అంట[1]. చూ. అను.

అంట[2]. చూ. అంటు. క్రి.

అంట[3]=అఁట.
ఉదా:-గీ. దాతవఁట నీవు మేము సంధాతలమఁట, గారవపుఁబెండ్లికూఁతురు గౌరియంట, శంభుఁడఁట పెండ్లికొడుకు. హర. ౪. ౬౫.
ఉ. భానుకులప్రసూతులు కృపాపరులంట యావద్యహీనసం...న్, బూనని పుణ్యులంట గుణభూష... ట యథాపరాధ దం, డానుపమానశౌ...లంట మునిప్రియులంట నేఁడయో కా... ...సుతుఁ బొకారిచి యున్నియామిథ్య... ... రామా. ౨. ౧౨.

అంటగట్టు. చూ. అంటు. క్రి.

అంటనివేఁడ్కు. చూ. అంటు. క్రి.

అంటరానివేల్పు. చూ. అంటు. క్రి.

అంటసిలు=అంటసిల్లు. చూ. అంటు. క్రి.

అంటి=అనఁటి. వి. అరఁటి, కదళి.
రుక్మాం. ౧. ౬; ఆం. భా. ౨. ౧౭.

అంటించు. చూ. అంటు. క్రి.

అంటింత. చూ. అంటు.

అంటిస. చూ. అంటు.

అంటు. స క్రి. (క. తు. అంటు.) ౧. స్పృశించు, తాఁకు, ముట్టుకొను.
ఉదా:-ఉ. ఏనొక పాపభావమున నెద్దఁ దలంపక యుండునట్లుగా, నానతవైరి నీయడుగు లంటఁగనోపుదు. భార. ఆర. ౨. ౨౧౪.
ఉ. అంటినఁ గందు మేనుఁ బసనారెడుజవ్వనమున్. హరి. ఉ. ౭. ౭౧.
క. ఏకాంతనైనఁ బురుషుం, డేకాంతమునందుఁ జేరనేనియు సతినిన్, లోకాపవాదమంటదె, చీకాకుగ ధైర్య మెడలఁజేయఁడె మరుఁడున్. సారంగ. ౨. ౨౬.
౨. తగులుకొను.
ఉదా:-వ. పూర్వజన్మంబునం జేసి పుణ్యపాపఫలంబులు వెంబడి నీజీవుల నంటియుండి సుఖదుఃఖంబు లనుభవింపఁజేయు...కుచేల. ౧. ౧౭.

౩. (యుద్ధమున) కవియు, తాఁకు.
ఉదా:-చ. అడఁగినచంద్రునిప్వు నికటార్జునముం దెగటార్చి పేర్చి కా, ఱడఁ బడహించుమాద్రి-లపుఁ డంటినసేనలఁ జెక్కు-భంగులన్, బొడ వడఁగించి మండి బలుమూఁకల జెంపరలాడు చుండె. జై. భా. ౬. ౧౭౭.
౪. రతియందుకూడు.
ఉదా:-మ. తనునంటన్ సతులొంటఁ గోరు మునిబృందంబున్. ఆము. ౫. ౫౨.
ఉ. ...న, న్నంటఁగఁ జెల్లునే జనకు నంటినపిమ్మట నంటివైన నీ, యంటున నంటుగామి నెటులంటును గెంటక మేనఁ బ్రాణముల్. సారంగ. ౨. ౯౪.
౫. ఆశ్రయించు.
ఉదా:-సీ. అవివేకియగు రాజు నంటినప్రజలందు నెట్టివారును మతిహీనులగుదురు. నా. పంచ. ౧. ౧౩౯.
౬. అవలంబించు.
ఉదా:-సీ. ఎంతకాలము గిరుల్ సంతతాభ్యున్నతి నలహంసపద్ధతి నంటియుండు. వసు. ౧.౮౫.
యోగిమార్గ మవలంబించు అని ఒకయర్థము.
౭. పట్టుకొను.
ఉదా:-ఉ. ... మృణా, ళాంకురశంకనం బెడు గజాస్యునిఁగొల్తు. మను చ. ౧. ౪.
చ. వెంటుకె యంటి పద్మముఖి వేణికరంబున నంటి నిల్పి నీ, కంటికి నింపుగానెవరు సైకొన కేగెదు చాకచేసి. దశా. ౭. ౧౭౯.
౮. వెంబడించు, అనుసరించు.
ఉదా:-గీ. ...శిష్యు, లంటి చనుదేర నచ్చోటి కరుగుదెంచి. కువల. ౨. ౭౬.
ఉ. ...ప్రమథావలి యుబ్బుచు వెంటనంటఁగా, గిబ్బవయాళి తేజి దుమికించుచు వచ్చె మహేశుఁడత్తఱిన్. దశా. ౨. ౬౯.
ఈయర్థమం దీధాతువు ప్రాయికముగా "వెంటన్" అనుదానితోఁ గూడియేయుండును.

౯. పొందు, చెందు.
ఉదా:-క.అంటినమాత్రన హరిచే, ఘంటాకర్ణుండు మెఱసె గంధర్వపదం,బంటినగతి సిద్ధపదం, బంటినగతి దివ్యతేజ మంటినకతనన్.
ఉ. హరి. ౨. ౧౫౩.
౧౦. (నూనె మొదలగునవి.) రాచు.
ఉదా:-సీ. కమనీయగతిఁ దిలోత్తమ సేర్చుఁగాక నూనియ యంట నెవ్వాగునేర్తురు. వసు. ౫. ౭౪.
ఉ. కూలికి నూనెలంటి కలగూరలమ్మె పొలమెల్లఁజుట్టి. శుక. ౨. ౩౬౩. చూ. తలయంటు
—అ. క్రి. ౧. ప్రాప్తించు, అబ్బు
ఉదా:-గీ. ...అతనికంటు, దయ్యె వేదాదివిద్యల యం దొకటియుఁ, బగముయత్నంబుతో నెన్ని పాట్లుపడిన. కళా. ౬. ౭౯.
ఈక్రిందిపద్యమం దీపద మీయర్థమందు సకర్మకముగాఁ గనఁబడుచున్నది గాని అకర్మకప్రయోగమే ప్రాయికము.
రగడ. తదనంగతంత్రావతారికల కారికల, చదువం బెంఁ గేలి వనశారికలఁ గీరికల. రాఘవ. ౨. ౬.
౨. అత్తు, కూడు, కలియు.
ఉదా:-సీ.తతిగె నెవ్వఁడు ఖడ్గధారాంచలంబున నగ్ని నాలుకలేదు నంటఁబట్టె. కాశీ. ౩.౩౯.
సీ. కొంగవాల్ నఖుకు లంగుళులఁ బట్టుక జబ్బలంటఁ గుట్టిడ నెజ్జు నరయుబారు. ఆము. ౬. ౮౫.
౩. లగ్నమగు, తగులుకొను.
ఉదా:-సీ. అళికభాగంబున నంటినకురులతోఁ గరఁగిన యంగరాగములతోడ. విక్ర. ౫. ౬౧.
౪. నాటుకొను.
ఉదా:-ఉ. ఆరమణీలలామ మదినంటిన కోపభరంబు నిల్పఁగా, నేరక. పారి. ౧. ౧౩౪.
చ. వనజదళాయతాక్షి మగవాఁడు పరాంగన పొందుఁ గోరువాఁ, డని వినవేమొ యట్టిచవు

లంటినచో మఱి చొకనేయఁడే, నిను...
శుక. ౧. ౬౩౫.

౫. అంటుకొనియుండు, నిలుచు.

ఉదా:-ఉ. ...న, న్నంటఁగఁజెల్లునే జనకునంటి
నపిమ్మట నంటివైన నీ, యంటున నంటు గామి
నెటు లంటును గెంటక మేనఁబ్రాణముల్.
సారంగ. ౨. ౯౪.

౬. కలుగు, పుట్టు.

ఉదా:-చ. ...సుజాత్మజ స్వనున్నృపాలుఁడు
...యువని వర ప్రసాదమున
నంటు... తికం, బవిభయమంచు.
వసు ౪. ౪.

గీ. ఎలమి మలిచి... చెట్టుల కెత్తియెత్తి, యల
సి ముఁగిసముూనితో నానియుండఁ, గుండనిం
డారఁగా ముంచి కూడుదినఁగ, నింటికేగను
జడలికలంటె పెనఁగ. హంస. ౧. ౧౨౨.

—దీనితుమున్న న్తాంతమునకు ఇతరధాతువులనుప్ర
యుక్తమగునపుడు "మొదలంటు, నిండన్, గ
ట్టిగా, బిగ్గరగా" మొదలగు నర్థములు ఊహిం
చునది.

ఉదా:-సీ. పాదహత్తుకొని సముస్మదవృత్తిఁ జను
హత్తికొమ్ములంటఁ బెకల్చి కొట్టెనొకఁడు.
శుక. ౧. ౧౨౪.

గీ. చటులతూర్యవ్రజము నంటఁజఱచె
వసు. ౫. ౬౯.

కాలంటన్ద్రొక్కి. వరాహ. ౧౧. ౧౧౧.
కాలిబలముకొలఁదిని త్రొక్కి అని యర్థము.

ఉ. మంటయుఁబోని శాత్రవసమాజము నించు
కయేని శంకలే, కంటఁగఁడాఁకి వెండి తెగ
టార్చె మహాద్భుతశక్తిశాలి.
భార. విరా. ౩. ౨౨౧.

వ. మెక్కుంద్రతోడం బెనంగు పుత్త్రునిం గ
...సుంగొని యద్దునుం డంటనార్చి యడరి యంబ
ఱ కన్నిరూపులై నొప్పించి.
భార. భీష్మ. ౨. ౧౧౨

వాఁడు చేను అంటఁగోసినాఁడు. వానిని
తేలు అంటఁగుట్టినది. ఆచేను అంటలేదు=
మొలవలేదు. అంటరానివాఁడు=అస్పృశ్యుఁ
డు. మొదలంటఁ గోసినాఁడు. చెట్టు చివరం
ట పూసినది. అపుస్తకము కడంటఁ జదివినాఁ
డు. కుజ్జువానితో కడకంటఁ బోయిరమ్ము. ప్రా
ణములు కడంటినవి. అతఁడు అంటకుండ ము
ట్టకుండ నున్నాఁడు.

అంట. వి. ౧. అడ, ముద్ద. ౨. కుట్టుడాకు,
ఆకులతోఁ గుట్టిన భోజనపాత్ర.

అంటలుగట్టు. అ. క్రి. ౧. అడలుగావిర్పడు.

ఉదా:-సీ. కలయంగ నంటలుగట్టి మూఁపున
వ్రేలునిడుద పెన్నెఱులు కెంజడలుగాఁగ.
అచ్చ. రా. సుం. ౨౧.

౨. గుంపుగాకూడు.

ఉదా:-ఉ అంటలుగట్టి చేలకును నాంద్రును బి
డ్డలుఁ గూరఁగోయఁబోఁ, గంటకముల్ పదా
గ్రములఁ గాఁడఁగదూసిన నొప్పిఁగూయిడన్,
ఆము. ౩. ౩౩.

అంటఁగట్టు. స. క్రి. ౧. గట్టిగాఁగట్టు, కద
లనట్లు కట్టు.

ఉదా:-క. ఆపవనజు నతిఘనలతి, కాపాశావలు
ల నంటఁగట్టించి మహా, కోపమున గంగమడు
వ్వనఁ, ద్రోపించి సుయోధనుండు దురితకరుం
డై. భార. ఆది. ౫. ౧౨౧.

౨. చేర్చు, కూర్చు.

ఉదా:-వడ్డీమూలధనములో నంటఁగట్టి మొత్తమ
నకుఁ బత్రము వ్రాయించిరి.
దీనితో అంటఁగట్టినపద్దులు.

౩. బలవంతముగాఁ గూర్చు, మోసమునఁ
గూర్చు.

ఉదా:-ఆచిన్నపిల్లకు ముసలివానినంటఁగట్టినారు.
ఆవెఱ్ఱిపిల్లను వాని కంటఁగట్టినారు. చెల్లెని నా
కెము నా కంటఁగట్టినాఁడు. వారు పండని
పొలము నా కంటఁగట్టినారు.

౪. అణఁచు.

ఉదా:- సీ. వరుణుని శౌర్యంబు వఱితిపాలుగఁజేసి యనిలుని యుద్ధతి నంటఁగట్టి.

భా. రా. యు. ౧౩౯౧.

అంటరానివేల్పు. వి. అగ్ని.

అచ్చ. రా. సుం. ౧౬౯.

ఇట్లే 'అంటరానిజేజే, అంటరానిచేవర, అంటరానివేల్పు.

అంటసిలు=అంటసిల్లు. అ. క్రి. అంటుకొను; తాఁకు; కలిసికొను.

ఉదా:- క. నేలకు నల్లెఁడుపొడువునఁ, గ్రాలుచు మును మెఱయుగురుని రథచక్రముల, క్కాలంబున సమరజయ, శ్రీలోపము దెలియ నంటసిలఁ బడియె నృపా. భార. ద్రోణ. ౫. ౩౧౭.

తస్యపూర్వం గథః పృథ్వ్యా శ్చతురంగులము చ్ఛ్రితః, బభూ వైవంచ తే నోక్తే తస్యవాహా స్స్వపృశన్ మహీమ్. అని మూలము.

వ. ...అరదంబుల నరదంబులతో నంటసిల నడుచుచుఁ దురగంబులఁ దురగంబులతోఁ దుత్తుమురుగా దాఁటుచు...ఉ. హరి. ౪. ౨౬౭.

శా. లీలంగాలును గేలు నంటసిల బల్మింబట్టి పీడించి ముం, గాలంగ్రుమ్ముచు గాఢముష్టిఁ బొడువన్. పద్మ. ౯. ౩౨౪.

అంటసిల్లు=అంటసిలు.

అంటించు. స. క్రి. అంటఁజేయు, తగిలించు.

ఉదా:- మ. అనినం గాలిన కూలము ల్చెవులలో నంటించినట్లైన. సారంగ. ౨. ౯౯.

వాఁడు కొంపయంటించినాఁడు = ఇంటికి నిప్పుపెట్టినాఁడు. వాఁడు పోవుచుపోవుచు అంటించిపోయినాఁడు = విరోధము కలిగించిపోయినాఁడు. ఆసమయములో వాఁడు తగినమాట అంటించినాఁడు. జాబు అంటించి పంపుము, వానిని మాకు అంటించివెళ్లినాఁడు.

అంటింత=అంట్రింత.

ఉదా:- ఆపిల్ల యెదుఁగుఁబొదుఁగులేక అంటుకట్టిం... కాయలాగున ఆలాగుననే యున్నది.

అంటిస. వి. ౧. బట్టలకంటుకొను అంట్రింతగడ్డి.

౨. సంబంధము.

ఉదా:- వానికిని దానికిని కొంచెము అంటిస యున్నట్లున్నది.

అంటు. వి. ౧. స్పర్శము, తాఁకు.

ఉదా:- గీ జంటముక్కాలి కెక్కుడాలంటుచేత, మలినమానలినములుండు బలుకొలఁకులు

ప్రబంధ. ౧. ౧౫౫.

౨. కూడిక.

ఉదా:- సీ. గమనించుతఱి మందగమనశృంగారాప్తి నంటువాయక వెంటవెంటనెయిదు.

శుక. ౧. ౩౦౭.

౩. సంబంధము, స్నేహము.

ఉదా:- వ. ...చాటూక్తివాచాటలగు జరఠవనితలు తమకు మ్రొక్కిం దారు మ్రొక్కి కొక్కించుక యోరమోమిడి వారి యిరుపక్కియల నొదిఁగి తొంటియంటుఁ దలంచి తలవాంచిన.

ఆము. ౪. ౩౫.

౪. అతుకు.

ఉదా:- సీ. ఇది శిలావృత్తాంత మింద్రనందననీవు తెటుకునఁ జని కరతలమునందు, నంటుము విడివడు నశ్వమేధహయంబు సతియును శాపమోక్షంబు గాంచు, ననిన నమ్మునికి సాష్టాంగంబుగా మ్రొక్కి యమరేంద్రనందనుఁ డట్లచేయ, శిలతోడ నంటువాసె హయంబు.

జై. భార. ౪. ౧౦౩.

౫. తలవెంట్రుకలు మొదలగువాని చిక్కు.

ఉదా:- క. రమణునికడ కనుపమనో, రమకున్ మజ్జనముదీర్చి రవరవకచపిం, ఛమునకుఁ గాలాగరుధూ, పముపెట్టి జవాదినంటువాపిరి పుణతన్.

మనుచ. ౬. ౪.

౬. తాఁకరానిదానిని తాఁకుటవలనఁ గలిగిన యపరిశుద్ధత, మైల.

ఉదా:-ఉ. అంటితి వేమొ పుష్పవతియా లతకూన నశైన నంటున, న్నంటకు ముగ్గుదాఁకనని య వ్వలికేఁగిన. ఉ. రా. ౬. ౫౭.

అంటుపడు. అ. క్రి. అపరిశుద్ధమగు.

ఉదా:-వ. వాఁడు వినక యాయువతిం బట్టుకొని యెనంత నదిచూచి నీవు నన్నంటినకతన నం టుపడితివి. సచేలస్నానంబొనర్చి యింటికరు గుము. వేంక. మా. ౪. ౨౨.

గిన్నెకు అంటు వదలలేదు.

అంట్లు=వండుటచేత అపరిశుద్ధమైనపాత్రలు.

ఇంకను అంట్లు తోమలేదు.

౨. ఆర్తవము, ముట్టు.

ఉదా:-ఆమెకు అంట్లుడిగినవి.

౩. ఒకచెట్టుకొమ్మను వంచి భూమిలో పాఁతుటవలనఁ బుట్టినమొక్క; ఒకచిన్నమొక్కను పెద్దచెట్టురివటను అంటఁగట్టఁగాఁ బయలు దేఱినమొక్క.

ఉదా:-మ. అలమాకందము కుండ్లదింపఁదగు నియ్యంట్లొక్కచో వేయఁగా, వలె సంపంగికిఁ ద్రవ్వటంబిడవలెన్. శ్రీప. ౨. ౬౫.

చేమంతియంటు, మామిడిఅంటు, దబ్బఅంటు.

౪. బ. తమ్మంట్లు.

అంటుజోడు. వి. తమ్మంట్లజత.

అంటుపోఁగులు=చెవికిపెట్టుకొను ఒకవిధమగు పోఁగులు.

—విశే. ౧. అంటుకలది.

ఉదా:-అంటుబట్ట, అంటుగిన్నె, అంటుచేయి.

౨. అంటుకొనునది.

ఉదా:-అంటురోగము, అంటుజేసు.

అంటుకత్తె, యఁ=అంటుకత్తె. వి. ప్రియురాలు, విటకత్తె.

అంటుకాఁడు. వి. ప్రియుఁడు, విటుఁడు.

ఉదా:-క. వలపుగల యంటుకానికిఁ, బిలుపే దేవేంద్రపదవి ప్రియురాలు దనుక్, బిలిచెననువార్త విన్నను, నిలిచినచో నిలువఁజేర్చునే నిమ్ము సంబున్. వైజ. ౪. ౩౪.

అంటుకొను. స. క్రి. =అంటు. స్వార్థమందుకొను.

౧. తాఁకు అనుటకు.

ఉదా:-గీ. అడుగులో పలఁ దాటిపఁ బడిమినట్టు, అదుముదు నెగాని పాతాళమంటికొనఁగ. కాశీ. ౧. ౧౧౪.

౨. ఆశ్రయించు అనుటకు.

ఉదా:-ఉ ...వృ, శ్రాంతక! దానవేశ్వరుఁడు దారతపస్స్థితినున్నదేహమా, ద్యంతము మట్టికల్ మెసవె నస్థుల నంటుకజీవముంటమా, కింతయుఁ దోఁపదన్న దివిజేశ్వరుఁ డెంతయు సంతసంబునన్. దశా. ౪. ౩౫.

—అ. క్రి. ౧. లగ్నమగు అనుటకు.

ఉదా:-ఉ. ...భక్తియున్ భయము గౌరవమున్ వినయంబు నాత్మలో, నంటుకొనంగ. పార. ౨. ౭౯.

ఇల్లంటుకొన్నది=ఇంటికి నిప్పు అంటుకొన్నది.

పొయ్యి అంటుకొలేదు. పుడుకలంటుకొలేదు.

బట్ట అంటుకొన్నది.

౨. అతుకుకొను అనుటకు.

ఉదా:-గీ. ఒకటిదెగఁగోసి వెండియు నొకటిగోయ, మునుపుగోసినయదియంటుకొనుచునుండు. శ్రీక్ర. ౨. ౪౬.

అంటుకొలుపు. స. క్రి. అంటుకొనఁజేయు, కూర్చు.

ఉదా:-సీ. కొడిసెపూసల నంటుకొలిపిన మొలత్రాడు తలదుడ్డుచీరణంబులపొదియును. వేం. పంచ. ౧. ౫౧౦.

అంటుమెడ. వి. ఇఱుకుమెడ, పొట్టిమెడ.

అంటుఱాయి. వి. అయస్కాంతము, సూదంటుఱాయి.

ఉదా:-ద్వి. ఇనుమంటుఱాతికి నెగసినభంగి, నస

యంబు నామది హరిఁగూర్చికదలు.

కో. భాగ. ౭ ఆ. (శ. ర.)

అఱ్ఱటింతి=అంటింత. వి. తృణవిశేషము; బట్టలకు అంటుకొను ఒకవిధమగుగడ్డి.

ఉదా:—గీ. తొప్పరంట్రింత సాలువయుప్పుగడ్డి, ...తుంగ, మొదలుగాఁ బూరిరవలింపఁ జొదలువెడలు, ప్రబంధ. ౧. ౨౦౧.

అంటుప్పు=అట్టుప్పు. ఆం. భా. ౨. ౨౪౯.

అండ. వి. (క. అండు. తు. అండ్.=పిఱుఁదు, త. అండై) ౧. వెనుక

ఉదా:—సీ. అడవిద్రిమ్మరి పోఁడ తడవేల కిష్కింధ కరిగి మీయన్నతో దుర మొనర్పు,చుండుము మేము నీ యుండనే పఱతెంచి యక్కాళిఁ బోనీక యుక్కడంచి, నినుదొరఁజేయుదుమని.

అచ్చ. రా. కిష్కిం. ౩౯.

౨. పార్శ్వము, ప్రక్క; సమీపము.

ఉదా:—క. ఫాలన్యస్తాంజలియై, యాలోన విభీషణుండు నండకు రాఁగా, నాలోకించి రఘూద్వహుఁ, డేలా యీతలఁపు రాక్షసేశ్వర నీకున్. ఉ. రా. ౫. ౨౫౬.

ఉ అండజయాన కూర్మికిభు నండన యొక్కతివాసిమీఁదఁ గూ, ర్చుండి విపంచి మీటుకొనుచుండెడు. శుక. ౧. ౨౦౩.

౩. ఆశ్రయము, ఆధారము, ప్రాపు.

ఉదా:—చ. ... రణావని సైంధవుఁజంపునాఁడు నా, కనురవిరోధి భద్రగతి నండయి వచ్చినఁగాదె భూవరా. భాగ. ౧. ౩౬౫.

౪. మట్టిముద్ద, పెల్ల.

ఉదా:—వర్షములకు గోడనాని అండలూడిపడిపోవుచున్నవి.

అండగొట్టు. అ. క్రి. (వెనుదీయు) తడయు, ఆలస్యముచేయు.

ఉదా:—ప. అమ్మహాత్మమీఁదిచాయంజనవెఱచి యండగొట్టుచు నిలుచుటయు. పరమ. ౧. ౧౭౫.

అండగొను. స. క్రి. (త. అండైకొళ్)

౧. అండచేసికొను, ఆశ్రయించు.

ఉదా:—చ. తనతలఁ బెట్లు భీష్మభుజదర్పము లోకముకంటె నెక్కుడీ, తని నొకభంగి నండగొని తప్పదు చావునకంచునున్నవాఁ, డని...

భార. ఉద్యో. ౪. ౨౦౫.

—అ. క్రి. వెనుదీయు.

ఉదా:—గీ. ఇస్సిరో! దురాచారుని హీనసత్త్వు, వచను నిన్నెమిచెప్ప నాకుచితవృత్తి, నిచ్చరాజ్యము క్రమ్మఱఁ బుచ్చుకొనఁగఁ, దలఁచి నీవండగొనియెదు నిలిచి యిచట.

మార్కం. ౧. ౧౫౨.

క. వెండియు మిడుఁగుఱు లుమియుచు, మండెడువాల్తూపుగముల మానిసి పోఁడున్, దండిపాలదిండిరాయఁడు, నండగొనక పోరుచుండి రక్కజ మొదవన్. అచ్చ. రా. యుద్ధ. ౩౫౨.

*అండకటాహము. వి. అ. పుం. న. బ్రహ్మాండగోళము.

*అండకము. వి. అ. పుం. న. ౧. ముష్కము, వృషణము. ౨. చిన్నగ్రుడ్డు.

*అండకోటరపుష్పి. వి. ఈ. స్త్రీ. అజాంత్రి, నీలబుష్పమొక్క. ?

*అండకోశము. వి. అ. పుం. ముష్కము, వృషణము

అండగొట్టు. చూ. అండ.

అండగొను. చూ. అండ.

*అండజ. వి. ఆ. స్త్రీ. కస్తూరి.

*అండజము. విశ. (అ. ఆ. అ.) గ్రుడ్డువలనఁ బుట్టినది.

వి. అ. పుం. ౧. పక్షి. ౨. చేఁప. ౩. పాము, ౪. బల్లి.

*అండప్రసువు. విశే. (ఊ ఊ.ఉ.) ౧.అండజము, గ్రుడ్డునుండి పుట్టునది. ౨. గ్రుడ్లను పెట్టునది.

*అండము. వి. అ. పుం. న. ౧. వృషణము. ౨. గ్రుడ్డు. ౩. కస్తూరిపుట్టుతిత్తి. ౪. వీర్యము, శుక్లము.

అండా. వి. (క. హండా. త. అండా.) పెద్దగుండిగ, గాబు; కటాహము, గంగాళము.

*అండాకర్షణము. వి. అ. న. అండములు తీసివేయుట.

*అండాలువు. వి.ఉ.పుం. పిల్లలతోఁగూడినపాఁప.

అండి=అండీ. వి. (క. అండె, హండె.)గుండిగవంటి లోహపాత్రవిశేషము.

అండియ=అండె. వి. (క. తు. అండె.) చిమ్మనగ్రోవి, నీళ్లు మున్నగునవి చిమ్మెడుగొట్టము.

అండియము=అండెము. వి. (క. అండిగె.) అంకెము, గోనె. ఆం. భా. ౨. ౨౬౬.

అండీ=అండి.

*అండీరుఁడు. వి. అ. పుం. పూర్ణముగా ఎదిగినమనుష్యుఁడు; బలవంతుఁడు; సమర్థుఁడు.

అండె=అండియ.

ఉదా:-గీ. కువలయంబున బుట్టుటకొమ్మ నాఁగ, నండె యనఁగ వసంతంబులాడునట్టి, కొమ్మన దుఁ జేస్లు. దేశ్యనామార్థకోశము. (శ. ర.)

అండెము=అండియము.

అంత. స. (సం.తావత్. ప్రా.తెత్తులు. క. అనితు, అనిత్తు. త. అన్నైత్తు.)

వ్యా, అనా. దీనిపూర్వభాగమగు 'అ' కారము సర్వనామమగు 'అ' యొక్క హ్రస్వరూపము. ఉత్తరభాగమగు 'ంత' (న్త) పరిమాణవాచకమగు నొకానొకశబ్దముయొక్క లుప్తశేషము. ఈలాగుననే 'ఇంత, ఎంత' పదముల స్వరూపములని యూహింపఁదగినది. 'అంత' తొలుత పరిమాణవాచకమయియుండి పిదప దేశవాచకమును, కాలవాచకమును గూడ నయినది. వృత్తియందు తచ్ఛబ్దార్థము వదిచి కేవలపరిమాణాదివాచకమయినది. కొన్నిచోట్ల కేవలతచ్ఛబ్దార్థకమే యయినది. క్రమముగా భిన్నార్థములు తెలుపునదియైనది.

౧. ఆపరిమాణముకలది, ఆపాటిది, ఆకొలఁదిది. వృత్తియందు పరిమాణార్థముమాత్రము నిలుచును. పరిమాణము పూర్వము నిర్దేశింపఁబడినప్పుడు నిర్దిష్టపరిమాణమును తెలుపును. అట్టినిర్దేశములేనిచోట మనస్సులో ఉద్దేశింపఁబడినట్టి పరిమాణమును తెలుపును. ఈయర్థములందు లువర్ణకాంతరూపములును వాని యామ్రేడితరూపములనుగూడఁ గలవు.

ఉదా:-క.నీవెఱుఁగకుండ గర్వము,తో విజయుం డానుభద్రఁ దోడ్కొని బలిమిం, బోవఁగ నంత సమర్థుఁడె. భార. ఆది. ౮. ౨౦౭.
ఉ. ... నన్నుఁ దనయంతటి మానిసిఁ జేసియుండ నే, నేతగవుఁది యాకురుకులేశ్వరుఁ డాయుదు ముట్టవచ్చినన్.
భార. ఉద్యో. ౪. ౩౯.
గీ. అట్టివారిని నాతమ్ములంతవారిఁ, గాఁగఁ జూటింతు నెంతయుగౌరవమున.
భార. భీష్మ. ౧. ౧౬౩.
క. సంతోషామృతసుఖిత, స్వాంతుండగునేని నట్టివాఁడు గృహంబుం, గాంతారదేశమును నొ, క్కంతగ నిశ్చింతవృత్తి నక్షోభుఁడగున్.
భార. శాంతి. ౫. ౩౩౭.
క. విను పృథివియును సరస్వతి, యును గోవును దానవిధికి నొక్కంతలుగా, వినియుండుదు... భార. అను. ౨. ౪౧౧.
సీ. ఇట్లు వక్కాడునంత హృదయసాహసమున దాక్షిణ్యము లవంబుఁ దనకు లేమి.
రాఘవ. ౩. ౨౩.
క. రాయైనఁగొంతమేలే న్నా, రాయణ మీ

మనసుకంటె రహింగ్ నెపుడున్, మీయంతఁ
దడచెదరె యని, యాయంగన యతనిపాదమ్ముల
నపట్టెన్. కళా. ౮. ౧౧౯.

శా. ఇంతింతై వటుఁడింతయై మఱియుఁదా
నింతై నభోవీథిపై, నంతై తోయదమండలాగ్ర
మున కల్లంతై ప్రభారాశిపై, నంతై చంద్రుని
కంతయై ధ్రువునిపైనంతై మహర్వాటిపై, నం
తై సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంత
సంవర్ధియై. భాగ. ౮. ౬౨౨.

సీ. ...విధిమోహమునసైన విరసభావ, మావ
హిల్లినఁ బుట్టె నంతలు పనులు....
భార. ఆశ్ర. ౧. ౩౮.

ఉ. ...అ, ట్లంతలు రాజులెల్ల సమయంగని
ద్రోణుని పాటు గాంచి యా, వంతయు నా
త్మలోనఁ దెలియండు సుయోధనుఁడెంతమూ
ఢుఁడో. భార. శల్య. ౧. ౩౯౨.

గీ. ధార్తరాష్ట్రులున్మత్తులు దగినపలుకు, తెలవి
ని సంధిసేయుట కిచ్చగింతు, రెదిరిఁ దమ్మును
నెఱిఁగిరయేని వార, లంతలంతలు సేయుదుర
య్య నాఁడు. భార. ఉద్యో. ౮. ౭౩.

గోరంత, కాసంత, కొండంత. అతఁడు గో
రంతలు కొండంతలుచేసి చెప్పినాఁడు. తనం
తటివాఁడు తాను, నాయంతటివాఁడను నేను.
మీరంతగాఁజెప్పినప్పుడు నేను వినకతప్పదు.
ఇంతలోఁబుట్టి అంతలో మాయమైనది.
(శీఘ్రముగాఁ బోయినది అనుట.)
అంతమీఁదట=తదనంతరము. దశా. ౧. ౧౦౮.
అంతమంది=అందఱు.
అంతమాత్రము.
నేను పెండ్లివారింటికి వెళ్లినాను, అంతేకాని
భోజనము చేయలేదు. (వెళ్లుటమాత్రమేకాని
అనియర్థము.)
అంతకుఁదగినబొంత.
వారిపని అంతటితో సరి.

వాఁడు నన్నంతగా పీడింపలేదు.
(ఎక్కువగా అనిభావము.)
ఆదేశములో పనసపండ్లంతగాలేవు (ఎక్కువ
గాలేవు.)

౨. రెట్టి, మడుఁగు.
ఉదా:-వ. ...జంబూద్వీపవిష్కంభంబుకొలఁది
రెయినుబదివేలునాలునూఱుయోజనంబులు. దీని
రెండంతలు దొడంగి లవణేక్షురససురాఘృత
దధిక్షీరశుద్ధజలమయంబులయిన మహార్ణవంబుల
విష్కంభంబులు. భాగ. షష్ఠ. ౧. ౨౭.

౩. సర్వము, ఎల్ల.
ఈయర్థమందిది ప్రాయికముగా సముచ్చయా
ర్థకముతోఁ గూడియుండును.
ఉదా:-క. అంత నియచ్చగుఁడభిమత, మంతయు
సమకూరుటయును. మనుచ. ౩. ౧౭౮.
చ. ...చక్రఘోషమున నించుకయించుకగాని
యంత యే, ర్పడ వినరైతి నివనుచుఁబల్కిన
చందముఁదోఁచె మానినీ. నైషధ. ౨. ౯౬.
అంతకును నీవే యున్నావు. అంతటికిని దై
వమే యున్నాఁడు.

౪. స్వయముగా, ఇతరప్రేరణముగాని ఇతర
సాహాయ్యముగాని లేక.
ఉదా:-గీ. గళితశృంఖలలయ్యె నకాలనిద్ర, గనుఁ
గవలఁ గ్రాలఁ దమ యంతఁ గదలవయ్యె, దా
రుణాధోరణప్రయత్నమునఁగాని, నముచిమథ
నుని వీట కుంజాలఘటలు. పారి. ౮. ౬౭.
ఈవ్యవహారము మీయంతట మీరు తెచ్చిపె
ట్టికొనినారు. ఇది నాయంతట నేనే వ్రాసి
నాను.

౫. తచ్ఛబ్దార్థకము, 'అది' అనునర్థము తెలు
పును. ఈయర్థమున ప్రథమేతరవిభక్తులయందే
ప్రయోగములు కనఁబడుచున్నవి.
ఉదా:-క. ...వివేకశూన్యుల, కడ నుండెడునం
తకంటెఁ గష్టము గలదే.
భార. ఆది. ౩. ౧౮౯.

ఆ. జలము పృథివికంటె జలముకంటెను దేజ,
మంతకంటె వాయువు...
భార. శాం. ౮. ౧౯౩.

క. ...ఇంక నుద్ధురుండగు మద్రేశు, శుం గూ
ల్చు మంతతోడఁ దె, గుం గురుపతిపని జ
యంబు గొనుము కడంకన్.
భార. శల్య. ౧. ౯౮.

౬. (క. అందు, అత్తి. త. అన్‌ఱు=అప్పుడు.) అప్పుడు, ఆసమయము.
వృత్తియందు తచ్ఛబ్దార్థముపోయి కేవలకాల వాచకము అగును.

ఉదా:–చ. నా, యెఱిఁగినయంతనుండి నతి నిట్టి
లతాలలితాంగిఁ జూచి యే, నెఱుఁగ.
భార. ఆది. ౭. ౭౩.

క. కారవులు సేయు నవమతి, కారణముగఁ
గోపమెత్తుఁ గర్ణుని వదనాం, భోరుహముం గ
నుఁగొని శమ, మారున్ నావశముగాక యం
తన బుద్ధిన్. భార. శాంతి. ౧. ౧౩.

గీ. దవులజల్లనిదూఱ నంతకుమునుపటి, జల్లునీ
రానివచ్చు. ఆము. ౮. ౧౩౦.

మ. ...అంతలోనతఁడున్డోఁచిన...
ఆము. ౫. ౧౨౭.

క. తనకిమ్మగునంతకు దు, ర్జనుఁడిష్టుఁడపోశె
నుండి సర్పముపోలెం, దనకిమ్మగుడును గఱ
చును... భార. ఆది. ౬. ౧౧౨.

గీ. నీకు నాలావు తోడ్పాటు లేకయుండ, వ
లయు నీతెగునంతకుఁ గలనినిలువ, నాయుధం
బులు విడిచితిని. భార. ఉద్యో. ౨. ౭౮౯.

సీ. అరదంబు చక్రంబు ధరఁజాలఁగ్రుంగిన నె
త్తెద నంతకు నేయకుండు, ము...
భార. కర్ణ. ౩. ౩౫౧.

క. సుఖమున్నంతన్=సుఖముతోనుండఁగా.
భార. ఆది. ౮. ౨౭౯.

వ. ...విషవైద్యులనొద్దఁబెట్టికొని పరీక్షితుం
డుండునంత నటఁ దక్షకుండు విప్రవచనప్రచో
దితుండయి పరీక్షితునొద్దకు నెవ్విధంబునఁబోవ
నగునోయని చింతించుచుండె.
భార. ఆది. ౨. ౧౭౩.

ఈయన్వయము సంస్కృతమున "సతిసప్తమి" అన్వయమువంటిది.

అవ్య. క్రి. ౧. అనంతరము.

ఉదా:–గీ. వానిపై దితిసుతునకు, వేడ్కఁబుట్టం
గఁజెప్పి యవ్వీడు చొరఁగ, మదలగొను మా
తఁడై వచ్చు మదనుఁడంత. ప్రభా. ౨. ౨౭.

సీ. తొలుదొల్త నయ్యేకతురగంబు మండలగ
తిచారి యగుచు నిక్కంబు తోఁచె, నావెనుక
ను సరూపాశ్వాలి చెదరక చక్రాకృతిని బర్వ
నరణి తోఁచె, నంతట ననతిస్ఫుటావయవంబు
గా నెనసి యేకాంగవేష్టనత తోఁచె.
ప్రభా. ౨. ౩౩.

౨. వెంటనే. ఈయర్థమున హేత్వర్థము గూడ సూచింపఁబడును.

ఉదా:– ఉ. ...తపము సేయఁగవచ్చితిఁ బుత్త్రి
జన్మమై, నంతన యేను మీదయఁ గృతార్థతఁ
బొందుదు నన్మహీశ్వరా.
భాగ. సభా. ౧. ౧౮౦.

చ. ...నడుమనదు..., అడుగిడుచోటఁగాన్డె
మలినంతన కానుక బిడ్డ మయ్యెడున్.
కు. సం. ౮. ౧౬.

చ. ...దీని ఘనవాలము సోఁకినయంతఁదున్క
లై, చను గిరులైన... దశా. ౧. ౧౯౭.

శా. గంగాస్నానపవిత్రుతా జనములం గన్నం
త నే మేలగున్. జాహ్నవీ. ౧. ౩౯.

౩. అక్కడ, అచ్చట. ఈయర్థమందు ఇది 'ఇంతన్, అంతన్' అనువానిలో దేనితో నైనఁ గూడియేయుండును.

ఉదా:–క. నెఱసి తమ మెల్లయెడఁగ్రి, క్కిఱిసిన
మతి పాసి నిలిచి రింతనునంతన్.
భార. విరా. ౩. ౧౯౫.

గీ. ఏను బ్రహ్మయుహరియును నింతనంత, నుం
డువారము కార్యప్రయోగరక్ష. హర. ౬. ౪౦.

మ. కరిదంతంబులు మాఁపులందు మెఱయన్
ఘర్మాంబువుల్ మోములన్, నెరయన్ గోప
కు లంతనంత మలయన్ నిత్యాహవస్థేములా,
హరిరాముల్ పనుదెంచి కాంచిరి...
భాగ. ౧౦ పూ. ౧౩౨౧.

అంతంత. ద్రు. ౧. అక్కడక్కడ

ఉదా:-ఆ. వచ్చి కొలువుసొచ్చి నెచ్చెలిపిండు
నం, తంత నిలువఁబనిచి.
భార. విరా. ౧. ౨౪౬.

౨. కాలక్రమమున.

ఉదా:-గీ. ఇంతియును నంత నంతంత నెదిగి పొ
దలు, నిబ్బరపుగబ్బిగుబ్బలయుబ్బ కతన.
వసు. ౨. ౭౫.

అంతంతకు. ద్రు. అంతకంతకు, క్రమక్రమముగా.

ఉదా:-గీ. అలుక యంతంతకెక్కఁగ హలధరుం
డు, విమతుఁ బొరిగొందు నింకొక్కవ్రేటు వ్రే
సి, యని తలంచుచు... హరి. ఉ. ౨.౬౨.

అంతకంతకు. ద్రు. క్రమక్రమముగా.

ఉదా:-ఆ. అడవిసొచ్చి యంతకంతకు నవులకు,
నతికుతూహలమున నరిగియరిగి, చూచుచుండు
నట్లు నూవె సంసారకా, ననమునందుఁ దిరుగు
జనుల నడపు. భార. శాంతి. ౪. ౨౭౯.
నదులుపుట్టినచోట సన్నముగానున్నను అంత
కంతకు వెడల్పగును.

అంతదనుక=అంతదాఁక, అందనుక, అందాఁక.
ద్రు. (అంత+దనుక=అది తా ఉనట్లు.)అంతవ
ఱకు, అంతపర్యంతము. ఇది దేశవాచకము
ను, కాలవాచకమునుగూడ నగును.

అంతదాఁక=అంతదనుక.

ఉదా:-గీ. అమరతటినీతనూజుపై యలుకఁజేసి,
యనికిఁజొరవటె యక్లైన నతఁడు నచ్చు, నం
తదాఁక. భార. భీష్మ. ౧. ౧౬౩.

అంతవట్టు. (అంత+పట్టు.)

౧. అపరిమాణముకలది, అకొలఁదిది.

ఉదా:-సీ. ...కురురాజుఁజెలువన తిరిగితి నిఖిల
రాజులఁదడనీకములను. ఆ. నామమాడఁచి తె
ల్లభూములుఁబాడయ్యె, నంతవట్టు ఫలము నను
భవింపు, మేపడంగ నిన్ను శాపానలజ్వాల,
దగ్ధమూర్తిఁజేయుదాన వినుము.
భార. స్త్రీ. ౨. ౧౯౮.

౨. అంతయు, ఎల్ల. (ఈయర్థమున సముచ్చ
యసహితమగును.)

ఉదా:-గీ. నేలనాలుగుచెఱఁగులనృపులు నీకు, న
ధికనమ్ములై తమసొమ్ము, లంతవట్టు, నిచ్చి బ్ర
తికిరి. హరి. పూ. ౮. ౧౯౭.

అంతవట్టువారు. స. (అంతవట్టు+వారు) ఎ
ల్లరు, అందఱు.

ఉదా:-ఆ. మీరు నాహితంబు గోరుదురేని శి,
ఖండిమున్నగాఁగఁ గడఁగి యంత, వట్టువారు
నొక్కపెట్టకాఁబైఁబడి, రేయుఁడింకఁ దడ
వు సేయవలదు. భార భీష్మ. ౩. ౩౬౭.

అంతియ. స. అంతమాత్రమే, అపాటిదే.

ఉదా:-వ. ఇట్లు పదునొకండువేలయోజనంబులత
నర్పను నంతియపొడవునుంగల మంథరనగంబు.
భార. ఆది. ౨. ౧౧.

చ. అనుపమదివ్యమూర్తి యను నంతియకాదు
భవాప్తమూర్తులం, దును వరమూర్తిదాన.
కు. సం. ౧. ౬.

ఉ. అక్కటా! పుత్త్రి నిన్నుఁగనినంతియపుణ్యా
మ కాని... భార. ద్రోణ. ౨. ౩౩౨.

అందనుక=అంతదనుక.

ఉదా:-మ. ...నీమనోవల్లభున్, గని పెండ్లాడు
దుగాని యందనుకఁజిక్కంబట్టుమీ ధైర్య
మున్. చంద్రా. ౫. ౩౭.

అందాఁక=అంతదనుక.

ఉదా:-మ. త్రిదివంబెంతటిదాఁక నేలునెలమిన్,

దేవేంద్రుఁ డందాఁక న, ప్మదమెుప్పారఁ ద
దీయమిత్రపదవిన్ ధన్యుండనై యుండు.
హరి. ఉ. ౫. ౨౮౭.

సీ. అహిలోకతల మంటునందాఁక యూరక
పడిన యట్లొ మేను ప్రభువతంస.
మనుచ. ౫. ౨౪.

*అంతఃకరణము. వి. అ.న. లోపలియింద్రియము, మనస్సు. (ఇది మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము అని నాలుగువిధములు కలదని వేదాంతులు. బుద్ధి, అహంకారము, మనస్సు అను మూఁడువిధములు కలదని సాంఖ్యులు.)

*అంతఃకుటిలము. విశే. (అ. ఆ. అ.) లోపలఁ గుటిలత్వముగలది.

—వి. అ. పుం. శంఖము.

*అంతఃకృమి. విశే. (ఇ) లోపలఁ బురుగులుకలది.

—వి. ఇ. పుం. ౧. మేడిపండు. ౨. కడుపులో క్రిములుపుట్టురోగము.

*అంతఃకోశము. వి. అ. న. ఉగ్రాణము, కొట్టు యొక్క లోపలిభాగము.

*అంతఃక్రిమి=అంతఃకృమి.

*అంతఃపటము. వి. అ.పుం న. ౧. లోపలిబట్ట. ౨. (వివాహమున) వధూవరులనడుమఁగాని (ఉపనయనకాలమున) గురుశిష్యులనడుమఁగాని యుక్తసమయమువఱకుఁ బట్టెడు తెర.

*అంతఃపదవి. వి. ఈ. స్త్రీ. ౧. లోపలిమార్గము. ౨. (యోగ) సుషుమ్నామధ్యమార్గము.

*అంతఃపశువు. వి. ఉ. పుం. (పశువులు గ్రామములోనుండుకాలము) సూర్యాస్తమయము మొదలు సూర్యోదయమువఱకు నుండుకాలము.

*అంతఃపాతి. విశే. (న్. ఈ. న్) ౧. నడుమఁబడినది. ౨. లోపలఁజేరినది.

*అంతఃపురము. వి. అ. న. ౧. రాణివాసపుస్త్రీలుండెడుచోటు, అంతిపురము. ౨. అందుఁగల స్త్రీజనము.

× × × × ×

× × × × ×

× × ×

అది, ఇది, ఏది,

అందు[1]. అవ్య. ద్రు. మొదట ఇది కళాగానుండి ఆచోటు అను నర్థమిచ్చియుండును. పిదప దానికి సప్తమ్యర్థక ద్వితీయావిభక్తిప్రత్యయమగు "ను" చేర్పఁగా "అందును" అయి "ఆచోటను" అనునర్థమిచ్చి క్రమముగా అధికరణప్రత్యయవిశిష్టతచ్ఛబ్దార్థకమయి "దానిలో, వానిలో, వారిలో, దానియందు" మొ॥ అర్థములు తెలిపి, తర్వాత కేవల సప్తమీవిభక్తిప్రత్యయముగా మాఱియుండును. ఈయర్థములందే భట్టారకుని ప్రయోగములు కానవచ్చుచున్నవి. తర్వాతికవులప్రయోగములలో కళయై కొన్ని ఇతరవిభక్తులతోఁ గలిసి కేవల తచ్ఛబ్దార్థకముగాఁ గనఁబడుచున్నది.

౧. ఆచోటను, అక్కడను.

ఉదా:-ఆ. ఇట్టి దైవ మనకు నిందుండఁగా నేల, యరిగి ముంద రున్నయంద యుండి.
భార. ఆది. ౬. ౧౫౩.

క. అనఘులు పరహితచరితులు, జనసంభావ్యులను బుణ్యచరితులు నగు నం,దనులను బడయుఁ

దు రెవ్వరు, దనరఁగ వా రిందు నందు ధన్యు
లు గారే. మార్క. ౫. ౨౬౯.
(అందు=ఆలోకమున.)
ఉ. జనపదంబులు పుణ్యనదీనదంబులుం, జూ
చితి నందునందుఁ గలచోద్యములంగనుఁగొంటి.
మనుచ. ౧. ౭౦.
౨. వానిలో, వారిలో, వారియందు, దాని
యందు, వానియందు.
ఉదా:-గీ. అంగములలోన మే లుత్తమాంగ మం
దు, నుత్తమంబులు గన్నులు.
భార. ఆది. ౯. ౧౧.
సీ. ... ఇరువురయందు భోగేచ్ఛ సలిపి. గీ.
యందపత్యంబు వడయుదు నని తలంచి.
భార. సభా. ౧. ౧౩౫.
(అందు=ఆయిరువురయందు)
వ. స్త్రీలను గోబ్రాహ్మణులం గూడువెట్టు
వారిని విశ్వసించినవారిని వధియించుట మహా
పాతకం బని పెద్దలు సెప్పుదు రట్టియందు గో
విందుండు స్త్రీవధయును గోవధయును జేసె.
భార. సభా. ౨. ౪౨.
(అట్టియందు=అట్టివానిలో)
క. విను సుమతి విషయములనం, దునికి గలిగె
నేనిఁ బొందఁ డుదకంబులఁ బొం, దనిబిసరు
హపత్రముచా, డ్పున నది విజ్ఞానఫలము భూప
వరేణ్యా. భార. శాంతి. ౯. ౯౨౭.
(అందు=వానియందు)
సీ. ...అతనిపుత్రు. గీ. లలఘుభుజులు వత్సుఁ
డు భార్గవాహ్వయుండు. నందు వత్సుఁడు పి
తృభక్తి నతిశయిల్లె. హరి. పూ. ౩. ౧౧౮.
(అందు=వారిలో)
—ఇది కొన్నిచోట్ల క్రియాజన్యవిశేషణపూర్వక
ముగా నుండును.
ఉదా:-క. దొరకొననివానిఁ గోరక, దొరకొని
నందును మమత్వతుష్టహృదయతం, బొరయక
విగతస్పృహులగు, పురుషులు శుచు లెల్ల తీర్థ
ములు వారలకున్. భార. అను. ౪. ౭౪౪.
(దొరకొనినందు=లభించినదానియందు)
క. వినఁజూడంబడునందె, ల్లను సమతం బర
ఖుఁ గనుచు. భార. శాంతి ౬. ౨౧౯.
(చూడంబడునందు=చూడఁబడుదానియందు)
౩. అధికరణార్థక సప్తమీవిభక్తిప్రత్యయము.
అధికరణము మూఁడువిధములు. ౧. అభివ్యా
పకము=అంతటను నిండియుండుటను తెలుపు
నది. ౨. వైషయికము=గురించి అనుఅర్థము
ను తెలుపునది. ౩. ఔపశ్లేషికము=ఒద్ద, ద
గ్గఱ మొ. అర్థమును తెలుపునది.
అభివ్యాపకము. ఉదా:-బ్రహ్మము ప్రపంచ
మందు నిండియున్నది. తిలలయందుఁ దైలము
కలదు.
వైషయికము. ఉదా:-సుఖ మందిచ్ఛగలదు.
ఆ. అధికదుష్టచిత్తుఁడై యర్థతృష్ణతో, మి
త్రబంధుసుతకళత్రమాతృ, సహజపితృధనము
లు చౌర్యంబుఁగావించు, నతనియందు విష్ణుఁ
డలిగియుండు. వి. పు. ౪. ౧౨౯.
ఉ. నారకయాతనాంబుధికి నావ నిబద్ధకవాట
గోపుర, ద్వారమునందుఁ గుంచిక భవక్షితిజం
బునకున్ ఫలంబు...పుత్రునిం బడయఁగోరుట
యొప్పదె యెట్టివారికిన్. కళా. ౧. ౪౨.
ఔపశ్లేషికము. ఉదా:-క. ...ఇట్టిసభన్,
మానవలోకేశ్వరులం, దెవ్వఁడుఁ జూచి విని
యు నెఱుఁగ ధరిత్రిన్. భార.సభా. ౧. ౯౮.
(మానవలోకేశ్వరులందు=భూపతులలో)
చ. కొనకొని మర్త్యలోకమునకుం జని సన్మని
నాథ యిందు నా, యునికియు రాజసూయ
మఖ మున్నతిఁజేసిన ధన్యు లింద్రునం, దునికి
యు... భార. సభా. ౧. ౧౮.
సీ. కడఁగి యత్యుత్తమక్షత్రియచరితంబునందు
వర్తిల్లదు నంటె!...భార. సభా. ౧. ౧౧౮.
గీ. ...తదుత్సవమున,కిందు మీయందుఁ గల
వస్తు వెద్దియైన, నమ్మహీనాథుసామ్రాజ్యమతి
శయిల్ల. భార. సభా. ౧. ౨౩౮.

అందునన్ అను రూపమునకు.

ఉదా:-చ. ంలనరులార! రంగపతిధామమునందు నఁ బ్రైఁడెనిన్నె ప్రము, చ్చిలినదురాత్మ లీదురిత చిత్తులు నంబులు. వి.ప్ర. ౫. ౨౮.

౮. తచ్ఛబ్దార్థకము,

అది, అది, వాఁడు, వారు, ఆమె మొ... తెలుపును. ఈయర్థమున ఇది సర్వనామమువలె విభక్తిప్రత్యయములను చెందుటయు, ఇతరపదములతో సమసించుటయుఁ గూడఁ గలదు.

ఉదా:-క. అని భీష్ముఁడు చెండియు ని, ట్లను చాపన్నిసవుఁతను ధరాధిప యోగ్యు, త్వనిరూఢు లెల్లకర్మం, బున కారనుఁ డందులోన ముఖ్యుం డరయన్. భార. అను. ౨. ౨౫౫

సీ. శిలలేవఁ గల వొక్కబిల మందులో రెండు సాధనతాప్రశాసనము లుండు.

దశకు. ౩. ౨౩.

ఉ. స్కందపురాణసంహితకు ఖండము లేఁబదియందులోన నా, నందపనానుభావకథనంబున శ్రోతకు వక్తకున్ శుభా, నందపరంపరావహము... కాశీ. ౧. ౧.

క. అందునఁ గవలి హయంబులఁ, గ్రందుగఁ దటిమియులను... రామా. ౭. ౨౧౮.

సీ. వేశ్యయొక్కందుకై విటమోహమున నూఱుబాగాలు వైచుకప్రంపుబరణి.

బహుళా. ౫. ౧౨౯.

సీ. అందుకచ్చేరువూన......చంద్రా. ౩.౬.

గీ. జలధిమథియింపుఁ డందునఁగలుగు నమృతము... దశా. ౨. ౧౫.

గీ. వసుధ వాసంతవేళ యెవ్వారికైన, నంగజోద్రేక మొనరించు నందుమీఁదఁ, గొమరు ప్రాయంబుచెలువును గూర్మి గలుగు, జితికి రతివాంఛ యురుదె తద్విలసనమున. దశా. ౩.౧౬.

క. ...అందుకతమున. జై. భా. ౧. ౧౧౧.

అందంద. అవ్య. (అందు + అందు + అ) తుది అకారము అవధారణార్థకము.

౧. అచ్చటచ్చట నే, అక్కడక్కడనే.

ఉదా:-సీ. అనిలంబు లేదును నంచెలంచెలుగట్టి యాకాశవీథి నందంద నడువ. కాశీ.౧.౧౩౧.

వ. గిరులక్రింద నందంద క్రందుకొనుకూర్మంబులు క్రుంగ. దశా. ౧. ౨౬౧.

౨. అప్పటికప్పుడే, అసమయంబుననే.

ఉదా:-గీ. ఈఁగవాలిన నందంద యెలుఁగు లోనఁగు, నట్టిసకినలమంచంబు లాదిగాఁగ.

మనుచ. ౬. ౩.

౩. మఱిమఱి, తఱుచుగా, మాటిమాటికి.

ఉదా:-మాలి. అని విభుఁ డెద నుంచున్ హారమందంద గాంచున్. వసు. ౮. ౧౧౯.

౪. మిగుల, మిక్కిలి.

ఉదా:-వ. ... పేరాఁకలిపేర్చుకార్చిచ్చునుంబోలెఁ బెచ్చువెరిగి యందంద కనుపుమండింప. కాశీ. ౪. ౧౧౧.

అందలి. చూ. అందుల. విభక్తిప్రత్యయమును, అవ్యయమును అగు "అందున్" అనుదానికి ఉత్తరపదముతో సమసించునపుడు వచ్చెడి రూపము. ఇది విశేషణము గానన్వయించును. అందున్నది అనియర్థము.

ఉదా:-అందలివారు, లోకమందలివారు, నాయందలికరుణ.

అందుల=అందు, ౧. అచోటు ఆయర్థమునందు ప్రాయికముగా "కు" వర్ణకముతోఁ గూడియుండును.

ఉదా:-క. అరుగు మంబురు, పౌనన యొందుండి వచ్చి తందులకు పడిన్. భార. అది ౪.౭౬.

చ. ఇత్తెఱంగు నె, ప్పిన నిను ధర్మనందనుఁడు ప్రీతిగ నందుల కన్పిపుచ్చు. భార.అశ్వ ౩.౪.

౨. అది, అవి మొ.

ఉదా:-వ. చదువదొరకొనినసరునకుఁ గాలంబు నాలంబు విఘ్నంబు లఖిలోద్యమఘ్నంబు లందులకు సామగ్రి గిటకిటన. ఆము. ౧ ౭౯.

—విణ. అందున్నది, అందుఁగలది.

ఉదా:-చ గురుకుచయుగ్మముల్ గదలఁ గ్రొమ్ముడులంచులపుష్పముల్ పయిం దొరఁగ.

భార. ఆది. ౭. ౧౭౫.

వ. వెల్లయందులపన్నసయన్నిపట్లవిలిచి,

ద. శాస. ౧౨౭౧.

వ. అందులలాభస(గా)లు పాళ్లవెరవున నడుపుకొనువారు. ద. శాస. ౯౭౦.

వ. బదరికాశ్రమమందుల అగస్త్యేశ్వరదేవరకు.

శ. సం. ౧౨౯౯.

నిజాముఇలాకా వాడపల్లిలో అగస్త్యేశ్వరస్వామి యాలయములోని పెద్ద జాతిస్తంభముమీఁదిశాసనము. ఇటీవలికవులును లాక్షణికులును ఈయర్థమందు 'అందలి'' అనురూపము గ్రహించినారు. భారతముద్రితగ్రంథములలో కొన్నిటియందును అందలియనియే కనఁబడుచున్నది. కాని పూర్వశాసనములందు ''అందుల'' అనురూపముమాత్రము కాన్పించుటచే భట్టారకునికాలమం దారూపమే యున్నట్లు తోఁచుచున్నది.

అఁదు[2]. స. క్రి (క. అందు) ౧. పొందు.

ఉదా:-ఆ. ...మృగాకులో గ్రవనంబుల, కరుగనేల యిడుము లందనేల. భార. ఆర. ౨. ౭౧.

సీ. వేర్వేఱచేసినపీరులొక్క, మొగమయితోఁకీన పెగడందకుండునే మనసేన.

భార. ఉద్యో. ౪. ౨౫౭.

గీ. ...అతనితోడ, వియ్యమందఁగఁదగుఁ జుమ్మ వేయునేల. నీలా. ౨. ౯.

౨. అందుకొను, చేరు.

ఉదా:-గీ. డెందమును వాక్కు నెవ్వనినందలేవు, కాంతురెవ్వానిదహరపుష్కరమునందు.

కాశీ. ౨. ౪.

౩. వహించు, తాల్చు.

ఉదా:-ఆ.ఇంక నేమియైన నెఱుఁగంగవలయు నం, దేహపదము నీవు దెలిపెదనుచు, నమ్మియున్న వారమమ్మ యీవెడమాయ, లందనేల యనిరికొందఱంత. కళా. ౬. ౧౭౩.

౪. అంటు, తాఁకు.

ఉదా:-ఉ. ...అర్వఁగనొత్తిలి నవ్వనాకసంబందినయట్టి మ్రోఁతవిని యక్కడపోవఁగ నుల్కిరప్డు. భాగ. షష్ఠి. ౧. ౫.

౫. గ్రహించు, పుచ్చుకొను, పట్టుకొను.

ఉదా:-గీ. గ్రాసమాచ్ఛాదనంబు దక్కింగనెవ్వఁడర్థినెయ్యదియిచ్చిననందకేక, వారభోజియగుచు నమస్కారసఖ్య, నుతినిరాకృతిసహితుఁడై యతివెలుంగు. భార. అశ్వ. ౨. ౧౭౨.

గీ. అందునదిభూతిఁ దొలుత నీయుగ్రభార్యయందుకొనువాఁడవీవు ననంతరమున, నాలుమగఁడును నొకతుత్తుకైనఁగాక, యిట్టిసంగ్మంబు మిన్నక యేలకలుగు. హరి. ౨. ౬౦.

మ. ...కర్ణనుతునాస్యంబున్ విలోకించి ని, ల్చిన నవ్వీరుఁడుఁ దొంటితావునకు వచ్చెన్ వచ్చి విల్లందినన్. జై. భా. ౨. ౯౦.

—అ. క్రి. లభ్యమగు, దొరకు; చిక్కు.

ఉదా:-చ. అవునవు నందినన్ సిగయు నందకయుండినఁ గాళ్లఁబట్టుకొం, దువు హరిణాంకవేలకొలఁదుల్ గద నీనడకల్ దలంపఁగన్.

విజ. ౩. ౫౧.

ఉ. అందనిమ్రానిపండునకు నఱ్ఱులుసాతురె.

భా. రా. సుం. ౧౯౨.

కవిరాజ. పలుకులకందక భావమునంటక భాసిలు బ్రహ్మముదానగుచున్. సీతారా.౩.౧౫౦.

గీ. వేదసారంబు సత్యంబు విబుఁడు సత్య,సారమూర్తి దమము దమసారమనఘు, లార మోక్షమీపరిపాటిగారవమున, నాదరించుజనంబుల కందుముక్తి. భార. శాంతి. ౫. ౫౪౯.

నాకు ఏఱుఅందలేదు=నాకంటె ఎక్కువలోఁతుగా నున్నది. జుట్టు ముడికిఅందలేదు=చాలలేదు, సరిపోలేదు; ఉత్తరము నేఁడే అందినది=చేరినది. అందనిపొందనిమాటలు=సందర్భములేనిమాటలు.

అందించు. స. క్రి. ప్రే. ౧. పొందించు, అందునట్లు చేయు, లభింపఁజేయు,

ఉదా:-క్రిందనున్న కఱ్ఱ పైకి అందింపుము.

శా. ...వా, క్ష్మామోదంబున వెల్లిగొల్పి ప్రమదంబందించె నయ్యెందఱన్.
హరి. ఉ. ౮. ౧౫౬.

సీ. సౌశీల్యమునకును సౌశీల్యకలనంబు నందించు నాభిజాత్యస్థితియును. హరి.ఉ. 3.౧౬౬.

గీ. అందు వాపి తటాకకుల్యాదులందుఁ, దీర్థమాడవివేకి బుద్ధిందలంపఁ, బంచతీర్థములందించుఁ బంచజనుల, కాత్మసలిలావగాహపుణ్యాతిశయము. భీమ. 3. ౧౭౦.

క. ...అఘసం, హారమగు వాక్ప్రతిభ నాకు నందింపఁగదే. వి. పు. ౨. 23.

అందిచ్చు=అందియిచ్చు. స. క్రి. (అందు+ఇచ్చు) ౧. చూ. ఇంచు, అందించు, పొందించు, చేర్చు; ఇచ్చు.

ఉదా:-క. నమ్ముతు కైదువు మోపగు, జమ్మివెసం బ్రాఁకి విడిచి చాపము నాకం, దిమ్మనుడుఁజేయునదిలే, కమ్మగ్గుం దమ్మి పూజ మలసత నెక్కన్. భార. విరా. ౮. ౧౧౨.

క. ఆలోకించి మురాంతకుఁ, డాలోననె శరపరంపరాంభోనిధిక, ల్లోలములఁ దేల్చి వానిం, గాలునికందిచ్చె రౌద్రఘనవాయుగతిన్.
ఉ. హరి. ౧. ౧౮3.

ద్వి. తొంబదియేఁడులు తొడిఁదొడిఁజనియె, సాంబుఁడు నాయిష్టమందియ్యఁడింక.
పండితా. వాద. ౨౦౧.

శా. పిశాచి నీదుకఱకుట్లందీనదస్తాలకాం, తారాంతర్నృకపాలకుందవిగళత్సైరేయము ంగ్రోలెదన్. ఆము. ౬. ౨౫.

అందియిచ్చు=అందిచ్చు.

ఉదా:-గీ. ప్రీతిఁ బేర్వేరఁ బిలిచి చేసేతసోమ, మమ్మహాయోగియందియా నెమ్మిఁ బాన, మాచరించి. భార. అశ్వ ౧. ౧౦3.

ఉ. గోపికలంది యీఁ బసిఁడికోరను వారనుగంధిశీధువి, చ్ఛాపరిపూర్తి గాఁగొని.
హరి. ఉ. ౨. ౯౧.

క. అందు ననుదినము సంయమి, నందను లేతెంచి వేఁడినం దరువులమీఁ, దం బిరుగుచునుండి సమి, త్సందోహములందియిచ్చు శాఖామృగముల్. వరాహ. ౮. ౯౧.

పైయుదాహరణములయందు, అంది=అందుకొని, యిచ్చు అనుటలో అన్వయసౌష్ఠవము లేదు. అందునట్లు ఇచ్చు అనుటయే సమంజసము.

అందిక. వి. ౧. చేరిక.

ఉదా:-సీ. నీలంపుటిరుసుటందికవమర్పఁదలిర్చు కెంపురాములుపుఁడెక్కెంబుతోడ.
కృ. శకుం. ౧. ౫౯.

౨. అవలంబనము, ఊఁత.

ఉదా:-ఉ. పూవులతావులందనరి పొందిక కందికలియ్యశయ్యలం, దీపలసావలంబెనఁగి యింపు రహింప సతుల్ పతుల్ ధృతిన్, భావజకేళిఁ దేలు నెడఁ బమ్మినచెమ్మటలారఁ దోరమై, వీవఁ దొడంగె నంగముల వేసవఁ దేసవఁగమ్మ తెమ్మెరల్. కృ. శకుం. 3. ౫౫.

—విశే. చేరికగానున్నది, చేరువనున్నది.

ఉదా:-చ. ...అందఱును గ్రద్దన జాహ్నవిదాఁటి నిల్చిరొ, య్యన మిథిలాపురంబునకు నందికయౌ మునిపల్లె నానిశిన్. అధ్యా. బాల. ౧౯ పొ.

అందుకొను. స. క్రి. ౧. ప్రతిగ్రహించు, పుచ్చుకొను.

ఉదా:-సీ. పచ్చిట్టితోలు బట్టెమచ్చాలమెట్లందు, కొనఁ దాన యాశెల్లగుత్తవట్టు.
ఆము. ౬. ౬౯.

క. ...మొదలగు కా, నుకలందుకొనన్ సుయోధనుని నియమించెన్. భాగ. ౧౦. ఉ. ౭౭౦.

శా. అట్లైకా కని భూతినందుకొని శైవాచారసంపన్నుఁడు. హర. ౨.౯.

ఆమె వాయన మందుకొన్నది.

౨. పట్టుకొను.

ఉదా:-వ. విచిత్రవేగంబునఁగలభాషిణి కొప్పుఁబట్టి పట్టెంబు జళిపించి వ్రేయ నెత్తుటయు, నెత్తినచెయి తత్క్షణంబ యందుకొని మృగేంద్రవాహన. కళా. ౩. ౧౨౦.

గీ. కలపమలఁది మితాహారకలనఁ జేలి, వీడియం బందుకొని యొక్కయాడిగంపు,బుడుత తనవెంటనడువ నప్పువ్వుఁబోఁడి. శుక.౧.౬౯.

౩. స్పృశించు, అంటు.

ఉదా:-క. ఉదితజ్యాఘోషంబులు, చదలందుకొనంగ. జై. భా. ౬. ౧౭౨.

౪. కలియు, కూడు.

ఉదా:చ. చెపుమముద్దియ యేగతినట్లు రంభరూపును ధరియింప నేర్చితివి పొందుగ నెమ్మియి నందుకొంటివా, యనఘుని నట్లు గూడఁగఁ జిరాభిమతంబిది నీకు నావుడున్. కళా. ౪.౩.

౫. (ఒకఁడు కొంతచేసివిడిచినపని) కొనసాఁగింపఁబూను, కైకొను.

ఉదా:-శా.ఇటులు నిటలఘటిత కుటిలభ్రుకుటియైన, మొగముతోడ వీరమూర్తియున్న, తంత్రికవ్యామపుడు తానందికొని నుకు, మారుఁడట్టహాసఘోరభంగి. కకు. ౨. ౧౪౫.

ఆయనపాట యయినది. ఈయన యందుకొన్నాఁడు. దానిజగడమయినది. ఇంక ఇది అందుకొన్నది. నాపరు గందుకో చూతము. నీవు ముందువెళ్లుము. ఒకనిమిషములో నేనందుకొందును. తంత్రిశక్తియుడుగునప్పటికి కొడు కందుకొన్నాఁడు. కృష్ణదేవరాయలు మనుచరిత్ర కృతి నందుకొనెను.

అందుకోలు=అందికోలు. వి. అందుకొనుట.

—విశే. అందుకొనునంతచేరికలో నున్నది, సమీపము.

ఉదా:-(వటవర్ణనము) సీ. ఏవనస్పతికొమ్మలెక్కియాడంగ దిగంతబాలికలకు నందుకోలు. ద్వాత్రిం. ౯.౫౩.

అందుపాటు. వి. సమీపము, చేరిక. విశే. సమీపమైనన్నది.

ఉదా:-ద్వి. ...అప్పుఁడిమ్మృగము, మనకులోఁబడునట్టిమతముఁ జింతించి, క్రిందటఁ గాలిగాఁగేడించిరథము, నందుపాటుగఁ దోలుమనుచుఁ దోలించి. హరిశ్చం. ద్వి. పూ. ౬౬౬.

అందుబడి. వి. అందిక, చేరిక, సమీపము.

—విశే. అందుట కనుకూలముగానున్నది, సమీపమందున్నది, సులభము.

ఉదా:-గీ. అవని నాబాలగోపాల మగుసమస్తజీవులకునందుబడియైన దేవభూజ, మయ్యానేతైవ మట్టిమహానుభావు, నాది నరసింహదేవుని నాశ్రయించి. భోజరా. ౧. ౭౯

పొలము వ్యవసాయమునకు అందుబడిగాలేదు=సమీపముగాలేదు.

× × × × × ×

× × × × × ×

× × × × × ×

అగు=అవు, దే. అ. క్రి. (క. ఆగు, అగు. త. ఆ, ఆగు. తు, కు. ఆ.) ౧. కలుగు.

(క) సంభవించు.

ఉదా:-ఉ. ...తపమునేయఁగ వచ్చితిఁ బుత్రజన్మమై, నంతనయేను మీదయఁ గృతార్థతఁ బొందుదు సన్మునీశ్వరా.
భార. సభా. ౧. ౧౮౦.

ఆ. మనకుఁ బాండురాజతనయావగ్రమునకుఁ, గయ్య మయ్యెఁ బెద్దకాలమేని, యెదురుచూచుచుండ నొదవె నివ్విధ మిందుఁ, బూని చేయవలయు దాని వినుము. భార.భీష్మ. ౧. ౭౫.

(చ) పుట్టు.

ఉదా:-సీ. వెలకుఁ జూపపు పొన్నఁ బరియంతగో ప్యమా యది యరంటులలోన నయ్యెఁజుమ్మ.
కవిరాజ. ౧. ౯౧.

గీ. వినఁగ వేడుకయయ్యె నవిస్తరముగ.
పారి. ౧. ౩౬.

(ట) ప్రాప్తించు, ప్రాప్తమగు.

ఉదా:-క.కర మిష్టము నేసితి మా, కరిసూదన దీన నీకు నగు సత్ఫలముల్. భార.ఆది.౧.౧౧౯.

ఆ. విను మసత్యలోభమున సిరి యగునె యాఁ, కొని మసిండి దినినఁ గ్రొవ్వు లావుఁ, గలుగునయ్య. భార. ఉద్యో. 3. 333.

ఉ. భానురలీల నయ్యె నిలపై మధుమాసము.
కవిక. ౪. ౨.

గీ. ...అహోశయాను, నర్చనము సేయుటకు వేళ యయ్యె ననుచు, నతిరయంబున సహ్యాకన్యకకు నరిగె. విప్ర. ౫. ౨.

౨. ప్రవర్తిల్లు, జరుగు.

ఉదా:-సీ. ...స, న్మనికృప జనకునింటను వివాహ, మగుటకు మున్ను... రాఘవ. ౨. ౩౨.

3. గతించు, కడచు.

ఉదా:- శా. ... మన్మథవిహారక్లేశవిభ్రాంతిచేఁ, బ్రాయం బారెను... కాశీ. ౪. ౧౪.

మ. కను దెఱనందు చంటికి మొగంబటు చేర్పఁడు నేడ్వఁ జెప్పుడున్, దినములు చాల నయ్యెపు. పరమ. ౨. ౧౨౩.

౪. సిద్ధించు.

ఉదా:-ఉ. నీ వొనరింపఁ బూనినపనిం గమలోదరకీడు పుట్టునే, కా వనినట్లయుండి యవుఁ గార్యములు. భార. ఉద్యో. 3. 23.

సీ. పడుచుచూడలచేతఁ బని యౌనె వీ రేల యనసూయఁ దోతేరఁ బనుపరమ్మ.
కువల ౨. ౭౬.

౫. తగు, యుక్తమగు, అర్హమగు.

ఉదా:-ఉ. కా దన కిట్టిపాటియుపకారముఁ దక్షునఁ జేకవిప్రసం, బోధనఁ జేసిచేసె.
భార. ఆది. ౧. ౧౭౪.

గీ. దమము సంశ్రయమును వేదతత్పరతయుఁ, గలుగఁజూచి యెఱింగింపు కాని వాని, కీకు మీవిద్య పాత్రదానైకనిరత.
భార. శాంతి. ౬. ౬౫.

క. ..., కలదొకయితిహాస మిపుడు గైకొని నీకున్, దెలియఁగఁ జెప్పెద దానన, యలవడు నీయడుగుప్రశ్నకగు నుత్తరమున్.
భాగ. ౧౦. ఉ. ౧౨౩౬.

౬. సమర్థమగు, చాలియుండు.

ఉదా:-క. అగు నిదివోలును నాకుం, దగవట్టిదకర్ణునకు రథంబు గడప నీ, వగు దని కోరినకౌరవజగతీశ్వరు ప్రార్థనంబు సలుపఁగవలయున్.
భార. ఉద్యో. ౧. ౧౧౧.

క. భూనాయక దుందుభియను, వానికళేబరము నెత్తి వాలియొకండో, నేనొకఁడ నగుదుఁ దక్కినవానికి నాడొక్క నెత్తవచ్చునెజగతిన్.
భా. రా. కిష్కిం. ౯౪.

౭. ధాతువులతోమున్నర్థకరూపముల కనుప్రయుక్తమై విధ్యర్థమును అనఁగా 'వలయు' అనునర్థమును దెలుపును.

ఉదా:-క. తాన సుతుఁడగుట దెలియం, గానగు.
భార. శాంతి. ౫. ౧౦౫.

క. ఆవిప్రులప్రడుధర్మజు, దీవించి వివాదమొక
టి తీర్పనగుననన్, మీవాదము తీర్చెదరు స,
ఖావరు లీయరుణివ్రులహబక వాల్మ్యలనన్.

జై. భా. ౮. ౨౦౬.

౮. పరిణమించు, మాఱు.

ఉదా:-క. కనుఁ గన్నై వినుఁజెః యై, కొనుఁజవి
జిహ్వాయయి మూరుకొను నాసికయై, తనువై
స్పర్శముగైకొను, ననవద్యా బుద్ధి యాత్మయంద
నిలుచుచున్. భార. శాంతి. ౫. ౧౬౯.

క. ...తా, నెత్తిచ్చికరఁగిపోసిన, నిత్తడిబం
గారవానె యిలలోసుమతీ. సుమతీ.శ. ౧౪.

౯. శక్యమగు, అలవియగు.

ఉదా:-క. ... అ, ద్దెవిపవిత్రపతివ్రత, గావున
నశుచులకుఁ గానఁగా దనవద్యా.

భార. ఆది. ౧. ౯౬.

ఉ. ...నీవునా, పొంతకువచ్చితింక నెటువో
వగు నం చోకదొడ్డనారసం, బెంతయు బెట్టి
దంపువడినేయుడు. భార. ద్రో. ౨. ౯౯.

చ. చెలఁగెడురోగమౌషధముచే విషముందగు
మంత్రయుక్తిని, మ్ములఁ దగఁ జక్కఁజేయనగు
మూర్ఖుని మూర్ఖత మాన్పవచ్చునే.

భర్తృహరి. మూర్ఖ. ౬.

౧౦. అనుకూలమగు.

ఉదా:-క. పరిచారకులైయుండుదు, రరివర్గవ్యతి
కరమున కగుదురు వీరిన్, సరిఁ దనకొడుకులు
మెలఁగిన, తెరువున మెలఁగింపవలదె ధృతరా
ష్ట్రునకున్. భార. ఉద్యో. ౧. ౩౫౯.

క. బలమును బుద్ధియుఁ జేవయు, నలఘుమతీ
యుల్లసిల్లు నగుకాలమునం, బొలియుం గాల
విపర్యాయ, కలనంబున బుధులకుబ్బుఁ గలఁక
యుఁ గలవే. భార. సౌ. ౧. ౨౨౧.

చ. ఎడరునవైన చుట్టమున కెవ్వరుసాటి జగ
త్త్రయంబునన్. కవిక. ౪. ౩౭.

౧౧. ఏకమగు, కలియు.

ఉదా:-మ. ...విజయుండు సేనునయి సంగ్రా
మంబులో నేకకా, లమునం దాధృతరాష్ట్రీ
జాధముల నెల్లం జంపి. భార. అర. ౧.౩౯౪.

తరువోజ. భువనంబులన్నియుఁబుట్టించి ...
ఈశానుఁడేఁ దనయింటికిఁజన్న, నవమాన్యుఁ
జేసె నాయల్లురు నేనునై తన్నుఁజేయుదునాగ
మబాహ్యు... కు. సం. ౨. ౧౪౧.

ఉ. ఏనిటులంటినా వలవదింకను నీవునురాజుఁ
దమ్ములుం, గా ను చితంబునూచి.

భార. ఉద్యో ౩. ౧౦౫.

౧౨. యథార్థమగు, నిజమగు.

ఉదా:-వ. కృష్ణసారథికంబగు జిష్ణురథం బప్రతి
హతమనోరథంబగుట యెఱుఁగవలవదె యనూ
టయు నమ్మహీపతి యతని కిట్లనియె.

క. అదియగునైనను నను(బెం, పొదవఁగఁ గా
చికొని యుచట నుండుటకంటెన్.

భార. ద్రో. ౩. ౨౯౬.

౧౩ సిద్ధమగు.

ఉదా:-(వర్షాకాలవర్ణనము.) సీ. ...మగువ! నేఁ
డేనాళ్లనుండియుఁ గుడువఁగూ డొదవదనికి.
గీ. వేఁడియగుదాఁక నోరువ...

పాండు. ౪. ౧౫౩.

సీ. ...కల్గదు గూడుదానఁ గలిగె, నేని కూర
గుటమందు. ఆము. ౪. ౧౨౭.

౧౪. తోఁచు, మనస్సునకు స్ఫురించు.

ఉదా:-ఉ.కన్నులనీరునించుఁ బులకంబులుదాల్చు
వహించుఁగంపమున్, విన్నదనంబునొందుఁ గ
డు విస్వరతంబలవించు ఘర్మబిం,దూన్నతిఁజెం
దు జిచ్చవడి యుండును మూర్ఛిలు నంత నింతి
వై, కొన్నటులైన లేచు వగఁగుందుచు భూపతి
సాత్వికాప్తిచే. కవిరాజ. ౫. ౨౬౬.

౧౫. కలదియగు, కలిగియుండు.

ఉదా:-క. తనమనమున సంభ్రమమును, ... శం
భుం, గని సతినివ్వెఱఁగై ని,ల్చెను వడఁకుచు.

కు. సం. ౭. ౮౯౬.

క. క్షమియింపు మనుడు నతఁ డుర్వశమెు

దినఁ గర్ణుఁడుం బ్రశాంతుండై వి, క్రమకేళిస
లుపఁ బ్రతిసైన్యముదెస మొగమయ్యెఁ బటు
గుణధ్వని సెలఁగన్. భార. ద్రో. ౫. ౧౧౨.
మ. ఖుసిమీఆన్ సురధాణి నిండుకొలువై...
పార. ౧. ౨౨.
గీ. ఆలు మగఁడును నొకకుత్తుకైనఁగాక, యిట్టి
ధర్మంబు మిన్నక యెట్టుకలుగు. హర. ౨.౬౪,
౧౬. అధీనమగు, పాలగు, ఈయర్థమం దిది
షష్ఠీవిభక్తితోనే యన్వయించును.
ఉదా:—ఉ. ధర్మపరుండగునట్టివానికే, నొప్పమినే
సి తత్ఫలము నొందితి నిందకునైతి నే మనన్.
భా. రా. యు. ౯౭౦.
సీ. ధనవారములు చోరతతులపాలయ్యెను సొ
మ్ములు కొదువను సొగిసిచనియె, గాదెలధాన్య
మెల్లలకయ్యె గుత్తకై యొనసినగ్రామంబు లె
ల్లనెండె. శుక. ౨. ౩౬౦.
౧౭, సంబంధించు.
ఉదా:—క. దేహము తాఁ గానని నిజ, మూహిం
పఁగ నేర్చునట్టి యుత్తమునకుఁ ద, ద్దేహమున
కయిన బాంధవ, దేహంబులు మిథ్యలనుచుఁ దె
లియంబడవే. కవిరాజ. ౧. ౧౫౨.
ఉ. బింబఫలోష్ఠి కన్నులను బేడిసమీలిరుదిక్కు
లన్ సమా, నంబుగఁ బర్వుచున్న శ్రుతినామ
సరోయుగశోభ లిట్టున, ట్టుంబిరువీఁకు సేయఁ
గఁ గడున్ దమిసెందుకుఁగాక రెంటిమ, ధ్యం
బునఁ బాసెడిం బరువులారయఁ జాపల మట్టి
దేకదా. ప్రభా. ౨. ౭౧.
అయినవానికి ఆకులలోను కానివానికి కంచము
లోను పెట్టినట్లు.
౧౮. ఉండు.
ఉదా:—ఉ. ...ఒడ్డు గలంగఁగఁజేసి భీష్ముఁడే,
దిక్కునఁ దానయై దిశలు దీటుకొనన్ శరకో
టి నింప. భార. భీష్మ. ౨. ౩౦.
శా. ఏచాయంజూచినఁ దానయై మెలఁగు
చున్... పారి. ౧. ౪౦.

(భారతార్థమున) చ....ఆభవు వరధర్మమూర్తిగు
ట భావములోనిడి మాకు శంక, లెయ్యవి యని
యుబ్బుటొప్పదు... రాఘవ. ౨.౧౪.
౧౯. ఇది సకర్మకధాతువుల తుమున్నర్థాంత
మున కనుప్రయుక్తమై కర్మార్థమును దెలుపును.
ఉదా:—ఆ. ...నాఁటగోలెను, సర్వతీర్థమనఁగ
నయ్యె నదియు. భార. ఆర. ౩. ౧౩౨.
మ. విననయ్యెం గృకవాకుకూజితము లుద్వే
లంబులై... పారి. ౨. ౬౫. (వినఁబడియె.)
౨౦. వ్యతిరేక తద్ధర్మార్థకరూపములపై అర్థ
విశేషము లేకయే అనుప్రయుక్తమగును. దీనికి
ప్రాయికముగా భూతకాలముననే ప్రయోగ
ములు కలవు. కాని కొన్నిచోట్ల తద్ధర్మార్థక
ప్రయోగములుకూడఁ గనఁబడుచున్నవి.
(క) భూతకాలమునకు.
ఉదా:—గీ. ...విప్రులవలనఁ బుట్టి, రైరె సత్కృతి
యప్రభువు లవనిఁగావ. భార. ఆది. ౬.౫౯.
సీ. ...తడయకేల, బోధింపవైతని భూసురప్ర
వరుండు. భార ఆది. ౨. ౧౫౭.
గీ. అకట గురుదక్షిణ యొసంగ నయితివంచు.
ఆము. ౩. ౫౩.
(చ) తద్ధర్మార్థమునకు.
ఉదా:—చ. ..ఆనవిని ధర్మరాజసుతుఁ డాతని కిట్ల
ను నాదుతమ్ములం, గనుఁగొనుమంతకున్ సుఖ
ముగాఁ గొననయ్యెద నిత్తెఱంగు.
భార. మహా. ౧. ౭౦.
చ. అకట యదేమియో యెఱుఁగనయ్యెదఁ
దొయ్యలి దక్షిణాంసచూ, చుకనయనప్రకంప
గుణసూచన లేమియు వల్లగావు. పారి. ౧.౭౩.
౨౧. సమాప్తమగు, ముగియు, పూర్ణమగు.
ఉదా:—గ్రంథరచనము అయినది. భోజనము
అయినది. పురాణముచెప్పుట అయినది.
౨౨. వ్యయమగు.
ఉదా:—పెండ్లికి నాలుగు వేలయినవి.
౨౩. వివాహపర్యాయముల కనుప్రయుక్తమై

"చేసికొను" అనునర్థ మిచ్చును.

ఉదా:-ఉ. ...ఇది నాకుఁ దొల్లి వరియింపంబడిన భార్య. పదంపడి భృగుండు పెండ్లియయ్యె.
భార. ఆది. ౧. ౧౩౦. వరాహ. ౪. ౬౨.

ఇట్లే వివాహమగు, పరిణయమగు, కల్యాణ మగు మొ.

ఈయర్థమందే వ్యస్తముగా ప్రయోగ మొకటి కనఁబడుచున్నది.

ఉదా:-ఏమను దాల్చిన మాల్యమిచ్చి నప్పిన్నది రంగమం దయిన పెండిలి సెప్పుము.
ఆము. ౧. ౧౪.

౨౪. విశేషణమునకు అనుప్రయుక్తమయి విశేషణవిశేష్యముల సామానాధికరణ్యమును అనఁగా అభేదమును తెలుపును. అప్పుడు క్రియాజన్యవిశేషణముగానే యుండును.

ఉదా:-క. దురమునఁ గుపితుఁడగు నిన్నెదుర్కొన నా కొ,క్కరునకు శక్యమె.
భార. ద్రో. ౩. ౨౩.

—విశేష్యము తర్వాతవచ్చిన విధేయవిశేషణముల కనుప్రయుక్తమగునపుడు క్రియగానే యుండును.

ఉదా:-గీ. చెఱకువిూపునైచి శ్రీమహాదేవుండు, చాయఁ జూచునంత మాయమయ్యె.
హర. ౧. ౨౨. వరాహ. ౩. ౧౨౧.

—విశే. సంఖ్యావాచకములపై పూరణార్థమున వచ్చు "అవ" ఆగమమునకు పూర్వరూపము. దీనికి "అవు" అనురూపమును గలదు. ప్రాచీనశాసనములందు "అవ"కు మాఱుగా ఈ రూపములే కనఁబడుచున్నవి. దీనికి కవిత్రయ ప్రయోగములును కొన్నిప్రతులయందుఁ గలవు. తర్వాతికవుల గ్రంథములలో "అవ"అనియే కలదు. (చూ. అవ.)

ఉదా:-శ్రీమన్మహామండలేశ్వర కొండపడ్మటి బుద్ధరాజు శకవర్షంబులు ౧౦౭౦ అగు నేంటివిషు సంక్రాంతి నిమిత్తమున. ద. శాస. ౪. ౬౭౨.

శకవర్షంబులు ౧౦౭౭ గు నేణ్టి రాజరాజసంవత్సరంబులు ౨౦గు శ్రాహి మిథునమాససుద్ధ ౧౫ సోమగ్రహణనిమిత్తమున శ్రీ భీమేశ్వర మహాదేవరకు శ్రీమన్మహామండలేశ్వర కొండ పడమటి బుద్ధరాజులు పెట్టిన కర్పూరవర్తి యఖణ్డదీప ౧ కి... ద శాస. ౪. ౧౦౯౦.

స్వస్తిశకవర్షంబులు ౧౦౭౭ నేణ్టి...ముప్పినాయకుణ్డు భీమేశ్వరమహాదేవరకు బో(లున లువు)రుం బూణ్టగా నాలవు నడపు ముత్సకా బ్రహ్మనివసమునం బెట్టిన అఖణ్డవర్తి దీపమునకుం బెట్టిన కులోత్తుంగగద్యలు ౧౦.
ద శాస. ౪. ౧౦౯౧.

గీ. వీఁడు పుట్టిన పదియగునాఁడు పెలుచఁ, బడిరె నా చేతనుండి. భార.ఆది.౬.౨౭౧.

సీ. ఇది పదుమూఁడగు నేఁడు మా కజ్ఞాతవాసంబు సలుపంగవలయు నిందు.
భార. విరా. ౧. ౪౨.

క. అధర్మమునందు నాలుగగు నంశము ని, ర్బాధముగఁ బొందు. హరి.ఉ. ౫.౯౨.

—అవ్య. అంగీకారమును తెలుపును.

ఉదా:-చ. అగునగు మేలుమేలు మనుజాధిపుఁ డున్ మహీయేలు మాటలన్, మగఁటిమి యిమ్మెయిన్ నెఱపినం జెడు.
భార. ద్రో. ౯. ౯౯.

అగుదెంచు=అగు.

గతించు, కడచు. అనుటకు.

ఉదా:--మధ్యా. ఏ నేఁడు లగుదెంచె నర్జునుం డేగి యింత సేతెంచు. భార. ఆర. ౪. ౩.

కలదియగు అనుటకు.

ఉదా:-ఉ. అంత సరోరుహాప్తుఁడుదయం బగుదెంచె... నిర్వ. ౬. ౭౭.

అగుర=అగురా, అవుర, అవురా, ఔర, ఔరా, (అగును+ర) అవ్య. ౧. ప్రశంసను తెలుపును.

ఉదా:-గీ. కటకపురిఁ గాల్చె గజరాజు కలఁగి

పఱవఁ, దోఁకచిచ్చన నార సీ ముఠవగాహ, ఖే
లదుగ్రప్రతాపాగ్ని కృష్ణరాయ.
ఆము. ౧. ౩౬.

(ఆమ్రేడితమందు ‘అగురగుర’ మొ.)

ఉదా:-క. అగురగుర ఘుఖరముఖుఁడై, జగమువి
నం దనబలంబు ధాటె సముద్రుం, డు...
రామాభ్యు. ౭. ౩౯.

౨. ఆశ్చర్యమును తెలుపును.

ఉదా:-గీ. గౌరియందుఁ గుమారునిఁ గనియె సో
ముఁ,డౌర యచ్చెరువని జను లనఁగ.
దశా. ౧. ౨౫.

అయి=ఐ. అవ్య. ౧. అగుధాతువుయొక్క భూతార్థకాసమాపకక్రియారూపము, క్త్వార్థకము.

ఉదా:-జలము నిర్మలమయి యున్నది.

౨. చతుర్థీవిభక్త్యర్థకములగు ‘కి, కు’లు చివరఁగల పదములకు అనుప్రయుక్తమగును.

ఉదా:-గీ. ...నేను వారలందఱును మఱచు,నట్లు
నేయుదు నరునకునై కుమార.
భార. ద్రో. ౫. ౨౯౦.

(నరునకునై=నరునినిమిత్తము.)

ఆ. ధాత నిన్ను నేమిధర్మంబు నడపుట, కై
సృజించె దాని నాచరించి, యుండు.
భార. శాంతి. ౧. ౨౦౯.

క. వలువకుఁ గూటికినై నీ,చుల వేఁడంబోఁడ.
పాండు. ౩. ౨౧.

౩. స్వయముగా, తనంతట తానుగా... అర్థము తెలుపును.

ఉదా:-క. ఏమైనై మేల్కనునంతకు, భూనాయక
వర్య! నన్ను బోధింపకుఁడీ.
భార. అను. ౨. ౩౦౧.

అయిన=ఐన. విశే. అగుధాతువుయొక్క భూతార్థకవిశేషణము.

—అయినయింటివాఁడు = పెద్దవంశములోని వాఁడు.

—అవ్య. ద్రు. అగుధాతువుయొక్క చేదర్థకరూపము.

౧. అయినయెడల.

౨. వికల్పముగాని పక్షాంతరముగాని తెలుపును. కాని, ఏని.

ఉదా:-క. మానవనాయక! యగ్రజుఁ,డైనను నను
జన్మిఁడేని యన్యాయంబుం, బూని సహోదరు
లకుఁ గీ,డైన నతఁడు దండ్యుఁ డండు రవనీప
తికిన్. భార.అను. ౪.౧౩౬. (ఇటవికల్పము)

గీ. అన్నమున దుగ్ధమునఁ బండ్లనైన,మూలఁ,గో
టినైనను దనుపారు నీటనైన, నిత్యమునుజేయు
వది పితృకృత్యమోపి. భార. అను. ౩.౩౩.

(ఇట పూర్వప్రాధాన్యముకల వికల్పము.)

(గృధ్రజంబుకోపాఖ్యానమందలిది.)

క. దయమాలిపోవ నేటికిఁ, బ్రయత్నమునఁ
బొదువ దైవబలమున నీశుం, బ్రియ మెసఁగఁ
బ్రదుకు బ్రదుకం, డయినను మఱిపోవరాదె
యని చెప్పుటయున్. భార.శాంతి. ౩. ౩౭౩.

(ఇట పక్షాంతరము.)

౩. పూర్వోత్తరవాక్యములకుఁ గలవిరుద్ధభావమును దెలుపును.

ఉదా:-వ. ...ఉపరిచరుండను రాజర్షి యీసత్య
వతి నొరుల కీవలవదు. శంతనునక యిచ్చునది
యనుటంజేసి తొల్లి యసితుండయిన దేవలుం
డు కన్యార్థియయి వచ్చి ప్రత్యాఖ్యాతుం
డయ్యె నిట్టిసంబంధ మెవ్వరికిఁ బడయనగు.

క. వినుమైనను సాపత్న్యం, బనుదోషము కల
దు... భార. ఆది. ౪. ౧౭౪.

చ. ఎఱుఁగుదు నైన వాని సమయించుటకున్
సమయంబుగాదు. దశా. ౪. ౧౨౫.

౪. ఆధిక్యమును, ఉత్కర్షమును తెలుపును.

ఉదా:-క. ఉక్కతి నురపతికైనను, ద్రొక్క
ము. భార. ఉద్యో. ౩. ౩౬౦.

గీ. పలుకుఁబూఁబోఁడికైనను నలవిగాదు.
నైష. ౨. ౯.

౫. అపకర్షమును, హైన్యమును తెలుపును.

ఉదా:-శా. ... భూమిపై, బేరైనం గలదే...
భాగ. ౮. ౯౬౦.

౬. నిర్ధారణము లేమిని తెలుపును.
(కిమర్థకములగు ఏ, ఎవఁడు, ఎవతె మొదలగువానితో సంబంధించియుండును.)

ఉదా:-క. తాన సుతుఁడగుట తెలియం, గానగు మను లాత్మవీర్యకలనం బెచ్చో, నైనంజేయఁగ మునిభా,వానూనత బుక్కుళ్ళుంగుఁ డాదిగఁ గనుటన్. భార. శాంతి. ౫. ౯౦౯.

అయిపోవు=ఐపోవు. అ. క్రి.=అగు. (చూ. పోవు.) ౧. విశేషణవిశేష్యములయొక్క యభేదసంబంధమును తెలుపుటకు.

ఉదా:-చ అడలున రాజధర్మములయందు జనించె ననూయ నీకు ని,ప్పుడు మను నిస్పృహుండ వయిపోవఁగఁ గన్నఁ గులంబువారు ని,ప్పుడ మి నృపాలురున్ బ్రదికిపోదురు నెమ్మది నట్టులైన వే, ముడుగుదు మస్త్రజీవనసముద్ధతిఁజొత్తుము భైక్షవృత్తికిన్. భార. శాంతి. ౧.౬౨.

౨. సమాప్తమగు అనుటకు.

ఉదా:-బియ్యము అయిపోయినవి. పనులు అయిపోయినవి.

అయ్యు=అయియు, ఐయు. అవ్య. ద్రు. ౧. అయినప్పటికి.

ఉదా:-క. అనఘా! యీయజ్ఞమువిధి, సనాథ బుత్విక్ప్రయోగసంపూర్ణంబ,య్యును గడచన నేరదు నడు, మనయుడుగును భూసురోత్తమ నిమిత్తమునన్. భార. ఆది. ౨. ౨౧౭.
క. ...మృతసంజీవని లేమిఁజేసి యమసా,దనమున కరుగుదురు వీర్యదర్పితులయ్యున్.
భార. ఆది. ౩. ౧౦౪.

౨. అయి. (ఈయర్థమున సముచ్చయము నిరర్థకము.)

ఉదా:-క. మనపక్షంబున వా ర,ద్దనుజులచే నిహతులయ్యుఁ దగ మృతసంజీవని లేమిఁజేసి యమసా,దనమున కరుగుదురు.
భార. ఆది. ౩. ౧౦౪.
సీ. చక్రధరుండయ్యు జలరుహనాభుండు గాండీవధరుఁడయ్యుఁ బాండవుండు, నుండి రవ్వనమున నుభయపార్శ్వంబుల...
భార. ఆది. ౮. ౨౬౧.

౩. సైతము, ఏని.

ఉదా:-క. పోరనుమృతసంజీవని,కారణముననిహతులయ్యుఁ గా రసురవరుల్. భార. ఆది. ౩. ౧౦౩.
(నిహతులయ్యున్=నిహతులు సైతము.)

అయ్యెఁ=అయె. ద్రు అగుధాతువుయొక్క భూతకాలిక ప్రథమ పురుషైకవచనము.

అయ్యెడు. ద్రు. అగుధాతువుయొక్క ఆశీరాద్యర్థకరూపము.
విశే. ఎడు ప్రత్యయముతోఁ గూడిన తద్ధర్మార్థక విశేషణరూపము.

అవు= ఔ, అగు. అవ్య. ౧. సరే, వెనుకటి విషయమున కంగీకారమును సూచించి ప్రకరణాంతరమునఁ బ్రవేశపెట్టునపు డుపయోగింపఁబడును.

ఉదా:-మ. అవు బావా యమృతంబు ముందు మన దైత్యశ్రేణికిం బంతునో, దివిజుల్ గుయ్యిడకుండ ముందొసఁగి. దశా. ౨. ౩౫౪.

౨. సత్యమే, అట్లే.

ఉదా:-ఉ. పూర్వపుఁ దప్పుఁజేసి వెలిఁబొందుచునున్న యనంగుఁ డెంతయున్, నిర్వృతిఁ జెందెనోఁ దనదు నీతి ఫలించి తపంబు పండినన్. హర. ౪. ౪౪.
చ. అవునవు నందినన్ సిగయు నందకయుండినఁ గాళ్లు పట్టుకొందువు హరిణాంక...
విజ.వి. ౩. ౯౧.

౩. ప్రశంసను తెలుపును.

ఉదా:-చ. ... భట్టహర్షుని కవితానుగుంభములు సోమరిపోతులు గొంద అయ్యా లౌ,నని కొనియాడ నేరరది యట్టిద... నైష. ౧. ౧౭.

౪. సంబోధనవాచకములగు ఓయి, అమ్మ, అయ్య మొదలగువానికి పూర్వము ప్రయుక్తమగును.

ఉదా:-ఔనోయి, ఔనమ్మ, ఔనయ్య, ఇత్యాది.

అవుఁగదే=ఔఁగదే, అగుఁగదే. అవ్య. (ఔను+కదే.) ఔర, ప్రశంసావాచకము.

ఉదా:-సీ. ఔఁగదే లావణ్య మౌఁగదే మాధుర్య మౌఁగదే సతి నవయౌవనంబు. భాగ.౧౦.౩౦౫

ఔనౌఁగదే=ఔఁగదే.

ఉదా:-మ. అమరేంద్రాదులు మౌళికంపములతో నౌనౌఁగదే బాపురే, కమలాక్షా శరణంచు. భాగ. ౧౦. ౨౦౩.

అవుఁగా=ఔఁగా. అవ్య. ౧ అవియుక్తమే.

ఉదా:-శా. హేమాభాంగనిభాధరారుణిమ వక్త్రేందుప్రభాశ్రీలఁ ద, ద్భామారత్నము వొందదయ్యె మను దత్తద్వర్ణయుక్తాళ్యలన్, శ్యామాత్వంబలిగర్వఘూర్ణవహకచచ్ఛాయాచ్ఛటం గాంచె నౌఁ,గా మున్నుర్వి శిరఃప్రధానమను వాక్యం బెమ్మెయిం దప్పునే. ఆము. ౫. ౧౦.

౨ వెనుకటివిషయమం దనాదరను సూచించి ప్రకరణాంతరమునఁ బ్రవేశ పెట్టునపు డుపయుక్తము, సరేకాని.

ఉదా:-మ. అవుఁగా మీరిట మున్ను గన్గొనని చాయల్ లేవుగా నాఁటనుండి విశేషంబులు గొన్ని మిమ్ము నడుగన్ వేడ్కయ్యెడున్ నాకు విజ. వి. ౨. ౧౬౨.

౩. ప్రశంసాద్యోతకము.

ఉదా:-చ.అని తెలుపన్ మహీశుఁ డవుఁగాయని మెచ్చి. కువల. ౨. ౬౯.

అవుఁగాక=అవునుగాక.

అవుఁగాకను=ఔఁగాకను. స. క్రి. అంగీకరించు, ఒప్పుకొను.

ఉదా:-క. అనవుడు నందలు నౌఁగాకని సంతసమంద నధిపుఁ డభిషేకించెన్ జనులెల్ల సంప్రమోదం, బునఁబొందఁగ నవ్వు డతి విభూతిం బ్రభులన్. భార. ఉద్యో. ౪. ౧౪౦.

అవుఁగాదను= ఔఁగాదను, అగుఁగాదను. (అవును+కాదు+అను.) ౧. ఇది యుక్తము ఇది అయుక్తము అని యాలోచించు.

ఉదా:-చ. కరుణ యొకింతలేక యవుఁగాదనునట్టి తలంపులేక భూ,సురుఁడను శంకలేక యిటు నూతుని నేఁ దెగఁజూతునే సురా,పరిణత దుర్మదాంధ్యమునఁ బాపముఁజేసితి... మార్క. ౧. ౧౩౭

౨. ఆలోచించు.

ఉదా:-ఉ. మీరు విజయాశ నునుం గొనియాటఁ జేసి యౌఁ,గాదన కియ్యకొంటిఁ దగఁ గౌరవనాథునికోర్కి తీర్పఁగాన్. భార. ద్రో. ౧. ౨౩.

ఉ. యాదవసింహ నాతలఁపు నప్పుడు వారలపాటొకింత యౌఁ, గాదనుదాఁక లేదు గలఁకంబడఁజొచ్చె... ప్రభా. ౧. ౧౩.

౩. మంచిచెడ్డలెంచు, విమర్శించు.

ఉదా:-క. అన్న వటుమీఁదరాజవు, నిన్నౌఁగాదనుట నాదు నేరమియైనం, గన్నదియనకున్నను విన, కున్నను గపటమది మనకు నొండొరులరయెడన్. రాఘవ. ౪. ౧౦౩.

చ. సువిభవభూతిఁ బేర్చు హరి సొంపవుఁగాదను శ్రీమదాత్మవై,భవము. రాఘవ.౩.౧౭. (ఇట నుపమావాచకము.)

అవుఁగాములు=ఔఁగాములు. వి. బ. (అగుటయుఁ గాకపోవుటయును.) ౧. సత్యాసత్యములు.

ఉదా:-క. అన నయ్యంగన నాకేమన నోరున్న యది మీర లనినంతయుఁ జెల్లున మీకౌఁగాములు దెల్ప నుపాయంబొకటి గానఁబడునం దాఁకన్. కళా. ౩. ౧౭౦.

౨. సుఖదుఃఖములు.

ఉదా:-క. అనయమునగు వలువకైన నవుఁగాము
లొగిన్. యయా. ౩. ౮౩.

వ. ఇరువదినలుఁగుర నిలిపి యాయాందఱ యాఁ
గాములు విచారించుచుం దమవారై యుండు
నట్లుగా యతిముఖ్యుల నిద్దఱఁ బట్టంబుగట్టి.
పరమ. ౫. ౩౪౧.

౩. యుక్తాయుక్తములు, మంచిచెడ్డలు.

ఉదా:-వ. నే నతని యతిదైన్యాతిభారంబు భా
వించి కారుణ్యపరవశత్వంబు వొందినదాననై
తక్కిన యాఁగాములు లెక్కసేయక...
ప్రభా. ౪. ౨.

అవునఁటే= ఔనఁటే. అవ్య (అవును+అఁట
+ఎ)=ఔనే.

ఉదా:-సీ.ఔనఁటే నైవేద్య మాయెనా యనవా
యె నవక పదార్థమ్ము లనుచునేర్పు.
దశా. ౬. ౩౩.

అవునె= ఔనె, అవునే, ఔనే. అవ్య. నీచ మి
త్ర స్త్రీ సంబోధనంబున నుపయుక్తము.

ఉదా:-గీ. అనిన విని సోమయాజి కోపాగ్రహ
మునఁ దత్తరించుచు వడి సోమిదమ్మఁబలికె,నా
నె సత్పుత్త్రజనయిత్రి యానె.సాధ్వి, యానె
సూనృతభాషిణి యానెదేవి. కాశీ. ౪.౧౦౬.

అవులెమ్మ= ఔలెమ్మ, అగులెమ్మ, అవులే.
బ. అవులెండు. ౧. సరేలే.

ఉదా:-మ. ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో
నేమంచు నూహించునో, మది సాత్రాజితి
దాని కే నిపుడు ప్రేమం బంపినన్ దీని నెల్లి
దముంజేసిన జాడనోఁచునొకో యౌ లెమ్మిం
దు నే నుక్కఁ జె, ల్లఱువో యోరికిఁ బంపఁగా
ననుచు లీలన్ రుక్మిణీకాంతకున్.
పారి. ౧. ౫౪.

౨. ఇది వ్యతిరేకలక్షణచే ఆక్షేపమును తె
లుపును.

ఉదా:-శా. నాకీ జీవిత మిచ్చినాఁడ వవులే న
న్నందఱున్ నవ్వఁగా... దశా. ౫. ౬.

క. ఔలెండ యేటిమాటలు, మేలే యిది బ్ర
తికినట్టి మీఁదటఁగద... శుక. ౨. ౧౯౦.

అయె=అయ్యె.

ఉదా:-శా. ... మన్మథవిహార క్లేశవిభ్రాంతిచేఁ,
బాయెం బాయెను బట్టకట్టెఁదల...
కాళ. శత. ౧౪.

ఆయెలె(లే)=అయినదిలే. అనాదరమును తె
లుపును.

ఉదా:-చ. అలరెఁ బ్రియాళువోర్తు ప్రియమాట
వసంతముబాడ నప్పు డవ్వేలఁది సపత్నభక్తికి
ని వేల్పులు మెత్తురు గాన రాగమన్, ఛలము
నఁ దన్నుఁ బాడఁగ వసంతుఁడు దా దయచే
సెఁగాక యా, యెలె నిజశక్తి నా యనుచు నీ
పసకుం గొదవెట్టె నీనువన్. ఆము. ౫. ౧౩౩.

ఉ. నీచెలువంబు నీసొగసు నీసరసోక్తులు నీ
విలాసముల్, నీచతురత్వ మింతయిన నిర్జరభర్త
కు నేది యాయెలే, చూచితి మెందులేదు.
దశా. ౪. ౧౨౦.

కే=కా.

ఉదా:-చ. గ్రహములు నిర్జరీసురతకాలవిసూత్రిత
హారరత్నసం,గ్రహములు మేఘవీథియనుకౌతుక
మందిరచత్వరంబునన్, బహుకరమార్జనావిధి
ప్రభాతముఖంబునఁ బాయఁ దట్టె ని,ష్ఠహహా!
భుజిష్యవోనియతి యంతక యారసి చూడ
వచ్చినన్. సైప. ౮. ౧౦.
(అంతక=అంతేకదా.)

—ప్రయోగాంతరము మృగ్యము.

కే. దు=కా. దు.

ఉదా:-క. ...తరుణీఝిల్లోలా, క్షమములందు బాష్ప
సలిలోద్గమముగఁ దల వాంచియుండెఁ గడుఁ
గోపమునన్. భార. అర. ౩. ౨౬౪.

గీ. ఎఱచి యాహారముగ మను నెఱుకులయిన.
భార. ఆది. ౫. ౫౩.

గీ. ఉత్తరము పడమర దలయుఁగళయింపఁ, దగదు శీర్ణతల్పంబు నిద్రయును గీడు.
భార. అను. ౪. ౧౦౫.

క. అనిమునిపల్కిన నంత్యజుఁడను మాంసము విడువనోప కనుటగఁదలఁపం, జనునె భవదీయ తేజోధనహానికిఁ గరుణపుట్టదా యెవ్వనికిన్. భార. శాంతి. ౩. ౨౬౭.

కద=కదా.

కదా=కాదా, కాద, కాదె, కాదే, కాదో, కాదో, కద, కదె, కదే, కాదన్న, కాదమ్మ, కాదయ్య, కదన్న, కదమ్మ, కదయ్య, కదవె, కదవే, కదరె, కదరే, కదవన్న, కదవమ్మ, కదవయ్య, కదరన్న, కదరమ్మ, కదరయ్య ఇత్యాది. అవ్య. ఇవి సందర్భానుసారముగా ప్రసిద్ధ విషయమును, నిశ్చయమును, సంతాపమును, ప్రార్థనమును, ప్రశ్నార్థమును సూచించును. కొన్నిచోట్ల ఊఁతపదముగా నుపయుక్తము.

—కాదు+ఆ=కాదా. దీనిలో 'దా' లోపించి 'కా' అనురూపము అయ్యెను. దీనికి 'క' అని హ్రస్వసహితరూపము నొకచోఁ గలదు. "కాదా" అనుదానిలో "కా"పై దీర్ఘము హ్రస్వముగా మాఱి "కదా" అయ్యెను. "కదా" అనుదానిలో తుదిదీర్ఘము హ్రస్వమయి "కద" అని సిద్ధించెను. "కద" పై "వు, రు," వర్ణకంబు లవును. వానికి "ఎ, ఏ, అన్న, అమ్మ, అయ్య" మొదలగువానిలో నొకటి నిత్యముగా అనుప్రయుక్తమగును. "కాదె, కాదే, కాదయ్య, కాదమ్మ" మొదలగువానినుండి "కదె, కదే, కదయ్య, కదమ్మ" మొదలగునవి సిద్ధించినవి.

—నిశ్చయమును తెలుపుటకు.

ఉదా:-మ. ...కవీంద్రశ్రేణి కావ్యాళిఁజెప్ప వృథా మత్సరమూని దుష్కవులుఁ జెప్పంజూతు రశ్లీలకదా, శివుడుం దాండవమాడ నాడవె పిశాచీభూతబేతాళముల్. విక్ర. ౧. ౧౫.

క. ...నేఁడుగదా మ, న్మందిరము పవిత్రమయ్యె మాన్యుఁడవైతిన్. మనుచ. ౧. ౬౧.

—ప్రశ్నార్థమునకు.

ఉదా:-(కృష్ణునిగూర్చి.)ఉ. ...సారంగములార మీకతని రాఁడుగదా కృప నున్నఁజూపరే. భాగ. ౧౦. పూ. ౧౦౧౧.

—ఊఁతపదమునకు.

ఉదా:-గీ. వేషభీషణదానవవితతిలోనఁ, దల్లడంబునఁ బెదవులు తడుపుచున్న, సాధ్వి రఘువీర గేహినిఁ జక్కఁజూచి, యవునో కాదొకదా యని యనిలసుతుఁడు. రామాభ్యు. ౬. ౧౩౦.

కదరయ్య. అవ్య. ప్రార్థనార్థకములపైని అనుప్రయుక్తమగును.

ఉదా:-గీ. ...మాపద్మగంధి తోడ్తెచ్చి నన్నుఁ, గూర్పఁగదరయ్య మిము వేఁడుకొనెదఁగాక. సారంగ. ౨. ౧౨౦.

కదరె=కదరే.

ఉదా:-గీ. ప్రాణసఖులార నేనెంత పాపజాతి, రాతిగుండియదాననో రాతిరెల్లఁ, గడిఁది వలవంత నెకల యగ్గలపుటార్తి, నెంతఁబడలెనో కదరె యయ్యొమ్మకాఁడు. రసిక. ౪. ౧౭౭.

కదరే.

ఉదా:-శా. ...ఈ,వ్యాజసప్రాంతుఁడు రుక్మి యూబ్బఁగదరే యత్యంతసంతుష్టుఁడై... రుక్మిణీ. ౨. 23.

కదవే. అవ్య=కదా.

ఉదా:-శా. ...తెల్పఁగదవే యేతత్పురావృత్తమున్. దశా. ౧. ౨౨౭.

కదే. అవ్య=కదా.

ఉదా:-క. లీలమెయిం జాణూరుని, గోలెమ్మొత్తంబు విఱిచి ఘోరధ్వని జం,ఘాలుండై పంపెఁగదే, త్రైలోక్యమునకు మనోజ్ఞతర శుభవార్తన్. హరి. ఉ. ౪. ౨౪౨.

కా. అవ్య=కదా.
ఉదా:-ఉ. ... నేఁడుగా, దైవముగల్గె...
అము. 3. ౫౬.
కా=క. ధ్రు. అవ్య. అగుధాతువుయొక్క తుమున్నర్థకరూపము. (సంధివశమున "గా" అగును.)
౧. అగుటకు, అగునట్లు మొదలగునర్థములఁ దెలుపును.
౨. అర్థవిశేషము లేకయే తుమున్నర్థకాంతములపై అనుప్రయుక్తమగును.
ఉదా:-ఉ. భూమికిఁగాఁగఁ బ్రాణములపోక దలంపక... భార. భీష్మ. ౧. ౧౯.
చూడఁగా, రాఁగా, తగఁగ.
3. హేతువునుదెలుపు 'కి, కు'లమీఁద అనుప్రయుక్తమగును.
ఉదా:-క. అచపలాక్షికిఁగా మన, కీచకులందఱను రాత్రి గీటడఁచె రహస్యోచితవిధమున గంధర్వాచరణము పేర భీముఁ డతిభీమముగాన్. భార. విరా. ౫ 33౧.
గీ. బాడబము హాలహలము నీతోడఁగూడఁ, జడసెనో చంద్ర యెన్నఁడు నడలలేదు, కడలి వానికిఁగా నిన్నుఁ గన్నకతన, జడధియయ్యెను భంగముల్ చాలఁగాంచి. ఇందు.౪.౪౨.
౪. అయి, ప్రయోజనము తెలుపు "కి, కు"ల మీఁద అనుప్రయుక్తమగును.
ఉదా:-వ. ఇది యేమిసాహసంబునేసితి రొడ్లకొడుకులకుంగాఁ దమకొడుకుల విడుచు దుర్బుద్ధులునుం గలరె. భార. ఆది. ౬. ౨౭౭.
సీ. ...వర మెద్దియైన,నడుగుము నీకుఁగా నని సేయుటొక్కటి, దక్కంగ...
భార. భీష్మ. ౧. ౧౫౭.
౫. అనుసరించి, పట్టి, అనువర్తమిచ్చును.
ఉదా:-చ. ధనపతి మిత్రుఁడట్లు ప్రమదాప్రమదార్థముగా నుపన్యసించిన వచనామృతంబు శ్రుతిసీమలఁగా దిగి బోధభూజసేచన మొనరించుటన్. పాండు. ౨. ౧౭౧.
గీ. ...ఒకనాఁడు కాకమొకటి, ప్రొద్దుగ్రుంకిన నచటుగాఁ బోయిపోయి...
కేయూర. 3. 3౫.
పాఁడాదారిగా వెళ్లెను.
౬. 'అని' అను నవ్యయమువలె పూర్వోక్తవిషయమును సూచించును.
ఇది యీయర్థమున ఏవార్థకమగు అకారమునకు తరువాత నే కనఁబడుచున్నది.
ఉదా:-వ. ఇట్లభిమన్యుండు మడిసెన కాఁదలంచి దుర్యోధనుండు సంతోషింప...
భార. ద్రో. ౨. ౭౯.
(మడిసెనకా=మడిసెనే అని.)
౭. విధేయవిశేషణములపైని, క్రియావిశేషణములపైని, అవ్యయములపైని అనుప్రయుక్తమై క్రియతో అన్వయించును. ఇట 'అగునట్లు' అనువర్తమిచ్చును.
ఉదా:-ఉ. ...ఎవ్వనిం, బ్రాకటతత్త్వధర్మవిదు బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ, జేకొనువారము... భార. ఆది. ౭. ౧౯౫.
శా. ...కృష్ణద్వైపాయను నీవెఱుంగుము విభున్ నారాయణుంగా.
భార. శాంతి. ౬. ౪౭౬.
ఆమె మెల్లఁగానడచును.
వృథగా. మొ.
కాఁగాని. విణ.(కాన్ + కాని.)కానిది,తగనిది.
ఉదా:-సీ. గారాపుఁగూఁతుపైఁగాఁగానిపనిఁబూను వనజసంభవుని నెమ్మనము వెలితి.
నైష. ౭. ౧౯౧.
సీ. కాఁగానిచెలులడగ్గఱి చరింపకుమమ్మ యుత్తమస్త్రీలపొం దుడుగకమ్మ.
వేం. పంచ. ౪. 3౯౦.
కాఁజేయు. స. క్రి. ౧. అగునట్లుచేయు, కావించు, కలుగఁజేయు.
ఉదా:-ద్వి. ఎక్కితలంచిన నేరూపమైనఁ, గ్రక్కు

న నప్పుడ కాఁజేయు, గిరులు.

బస. పురా. ౭౩ పొ. ౧౧౫౦

౨. సమాప్తముచేయు, నశింపఁజేయు.

ఉదా:—వాఁడు పిత్రార్జితమంతయు కాఁజేసినాఁడు.

౩. అపహరించు, దొంగిలించు.

ఉదా:—నాసొమ్ము వాఁడు కాఁజేసినాఁడు.

కాఁబట్టి. అవ్య. (కాన్ + పట్టి) కారణమును తెలుపును. ఉదా:—కనుక, కావున.

కాశీ. ౧. ౭౬.

కాఁబోలు. ద్రు. అవ్య. (కాన్ + పోలు) ఔనేమో, ఊహను దెల్పును.

ఉదా:—(వెన్నెలవర్ణనము.) సీ. గంగాప్రవాహం బుగాఁబోలునని పక్షిస్థాదు లనుష్ఠానమాచరింప.

విక్ర. ౬. ౬౯.

సీ. ఈనాతికానుతో నెనగాకకాఁబోలు సింగముల్ గుహలలోఁ జిక్కువెల్ల.

ఉ. రా. ౨. ౭౬౭.

కాఁగఁబోలు అనియుఁ గలదు.

ఉదా:—గీ. కయ్యమిచ్చువాఁడునువీఁడె కాఁగఁబోలు. హరి. ఉ. ౭. ౧౦౭.

కాక. అవ్య. (అగుధాతువుయొక్క వ్యతిరేకక్త్వార్థకము.) ౧. కలుగక, సంభవింపక, చాలక మొదలగునర్థము లిచ్చును.

౨. వికల్పమును పక్షాంతరమును తెలుపును.

ఉదా:—క. దాకొని ఖడ్గాఖడ్గినో, కాక కచాకచినో బాణకాళలమునవో, నీకెద్దియిష్టము...

రామాభ్యు. ౫ ౧౪౯.

౩. =కాని. (3 వఅర్థము.)

ఉదా:—మ. ... పురావిహితకర్మంబెట్టిదో కాక లక్షణకాలుష్యము రాజయక్ష్మమను జక్కం బెట్టలేఁడయ్యెడున్. నైష. ౮. ౧౦౫.

౪. కాని, అంతమాత్రమే అను భావము తెలుపును.

ఉదా:—సీ. కమలింపఁ గాక యంగజవిరోధి శిరోధిఁ దలకెక్కఁ జాలెనే హాలహలంబు, క్రాఁచఁ గాక పయోధికాండప్రకాండంబుఁ జెకిఁజొంగించెనే బాడబంబు. వసు. ౪. ౭౯.

౫. వినార్థకము, తక్క.

ఉదా:—క. నిర్బంధము దుర్మానము, దుర్బుద్ధికిఁగాక తగునె దుర్యోధన...భార. ఉద్యో. ౩. ౩౨౩.

ఉ. ...వినతాంగి నేనెకా, కెవ్వరు నీకుఁ బ్రాణపదమేటికి దాఁచెదవే తలోదరీ.

విజ. వి. ౩. ౩౧

౬. ఆశీర్వాదమును తెలుపును.

ఉదా:—క. ...ఓ, కుటిలాలక నీకు మగఁడు కోరిన కోర్కుల్, ఘటియించుఁగాక తా నెం, తటి కార్యంబైన డించి నాదీవనలన్. పారి. ౨. ౭౬.

౭. శాపార్థమును తెలుపును.

ఉదా:—వాఁడు చచ్చుఁగాక.

౮. ప్రతిజ్ఞాప్రార్థన నిశ్చయాదులను తెలుపును.

ఉదా:—గీ. ...ఆతండుమూల మీహానికెల్లఁ, గాన నాతని సాధింతుఁగాక యేను.

భార. ఉద్యో. ౪. ౨౫౪.

క. ... సంధ్యాసమయం, బింతట నేఁటికినని సాలింతముగాకింకఁ బోర లెస్సెన్నియున్నే. భీష్మ. ౨. ౩౮౦.

౯. కామచారానుజ్ఞ. యదృచ్ఛాప్రవర్తనమున కనుజ్ఞను తెలుపును.

ఉదా:—గీ. ప్రౌఢిపరికింప సంస్కృతభాషయంద్రదు, పలుకు నుడికారమున నాంధ్రభాషయందు, రెవ్వరేమన్న నంద్రుగాకేలకొఱఁత, నాకవిత్వంబు నిజము కర్ణాటభాష. భీమ. ౧. ౧౫.

కాత=కావుత. —ఆశీరర్థమునకు.

ఉదా:—గీ. ...కలిమిచెలువ, మెచ్చి నిచ్చలు మా కోర్కు లిచ్చుఁగాత. ఉ. రా. ౧. ౨.

(కాక అనుటకుమాఱుగాఁ గూడ నొకచోఁ గలదు.)

ఉదా:—ఉ. జాతి దొలంగుఁగాత గుణశక్తి రసాతల సీమకుం జనుం, గాత కులంబు ఖాదియగుఁ

గాత నగంబుననుండి శీలముం, బాతముఁ జెం
దుఁగాత బహుభంగుల విత్తమె మాకుమేలువి,
ఖ్యాతగుణంబులెల్లఁ దృణకల్పము లొక్క ధనం
బులేవడిన్. భర్తృ. ౧. ౩౨.

కాదు. అగుధాతువుయొక్క వ్యతిరేకార్థకరూపము. కొన్ని యర్థము లీక్రిందఁజూపఁబడినవి. మిగిలినవి "అగు" ధాతువునుబట్టి యూహించునది. ఇట్లే 'కాఁడు' మొ.

-తగదు, కూడదు. అనుటకు.

ఉదా:-ఉ. ...భీ, ష్మాదులసన్నిధానమున నమ్మె
యిఁ బల్కిన పల్కు దప్పఁగాఁ, గాదన ధ
ర్మనందనుఁడు గ్రమ్మతిచెన్ యదువీరకోట
ముల్. భార. అర. ౩. ౧౨౦.

గీ. ఘనుఁడు మనకాశ్రయంబయిమనిచెమత్స్య
దేశపతిగాఁడె సేనాపతిత్వమునకు.
భార. ఉద్యో ౪. ౯౭.

శా. గంగానందనుపోటుమెచ్చక గురుంగాదం
చు శాధాతనూ,జుం గీడాడుచు...
భార. శల్య. ౧. ౭౭.

కాదుఁగూడదు=ఎంతమాత్రముకాదు అనునర్థము తెలుపును.

ఉదా:-చ. విరటుఁడు నూచుచుండ నిను వేవుర
ముందట నట్లుద్రోవనొ,క్కరుఁడును గాదుఁ
గూడదనఁగల్గెనె పోటరులైనభర్త లే,వురు గల
రంటి... భార. విరా. ౨. ౨౫౭.

క. కాదుంగూడదటన్నను, వాదునకున్వీడుము
నన్ను వారి... పరమ. ౫. ౬౬.

కాన=కావున.

ఉదా:-గీ. ఖిలముగాకుండునది ధాత్రిఁ గృతియ
కానఁ, గృతిరచింపుము. మనుచ. ౧. ౧౪.

చ. వలవఁగఁజేసె భూసతిని వశ్యవిధిజ్ఞుఁడు
గాన నేర్పునన్. పారి. పీఠిక. ౨౨.

కాని. (అగుధాతువుయొక్క వ్యతిరేకార్థకవిశేషణరూపము.) సంభవింపని, తగని మొదలగు అర్థములను తెలుపును. ఉదా:-కానిపని, కానికల, కానికులము, కానిమాట, కానిత్రోవ, కానితలఁపు, కానివావి.

కానిబ్రదుకు=తగనిబ్రదుకు; కష్టజీవనము.
భీమ. ౨. ౧౫౭.

కానిపోని=లేనిపోని, అసత్యమైన.
శుక. ౪. ౫౪.

కానివాఁడు. ౧. పనికిమాలినవాఁడు.
భార. ద్రో. ౫. ౧౦౫.

౨. అనిష్టుఁడు. ౩. అనర్హుఁడు.

కాని=కానీ. బెదరించుటను తెలుపుటకు.

ఉదా:-ద్వి. అనందుకులకాంత యరుదెంచికాంచి
కానికానీ పోదుగాని లెమ్మనుచు, యొఱపైన
తనకేల నొకకోలఁబూని, తఱుమ బిత్తరము
తత్తరము రెట్టింప. అ. మ. క. ౧. అ.
౩౯. పా. ౧౭ పం.

కాని. వికల్పార్థకమునకు.

కాని. అవ్య. ౧. తక్క అను అర్థము తెలుపును. దీనకితర్వాతవచ్చుక్రియ వ్యతిరేకార్థమున నుండును.

ఉదా:-గీ. ...అన్నరవరుండు, దనకు నిన్నుఁ
కాని లేవనియె హరులు.
భార. ఉద్యో. ౩. ౩౧౪.

చ. ...చక్రఘోషమున నించుక యించుకగాని
యంత యేర్పడ వినఁనైతి. నైష. ౨. ౫౭.

౨. కొన్నిచోట్ల అర్థవిశేషములేకయే ఊఁతపదముగా నుండును.

ఉదా:-క. ...ర, మ్మాచూతముగాని నీగమన
వేగంబున్. భార. విరా. ౨. ౭౯.

వ. ...నన్నునిచివత్తువుగాని రమ్మని కరంబు
సాఁచి చెయివట్టి... భార. ఉద్యో. ౪. ౧౯.

ఉ. ఆనలినాక్షి నవ్వటయు నంతట నామహిమంబు దూలెనో, కాని వసుంధరాధిప పకావకలై చెడిపోయె బ్రహ్మవి, జ్ఞానము...
వరాహ. ౧, ౯౫.

గీ. వ్రాఁతఫలమేమియో కాని వనజగంధి.
హంస. ౩. ౧౯౦.

౩. పూర్వోత్తరములగు పదార్థములకుఁగాని వాక్యార్థములకుఁగాని గలభేదమును సూచించును.

ఉదా:-చ. ప్రియములువల్కి నిన్ననుసరింపఁగఁ బార్థుఁడుగాఁడు నమ్ము దు, ర్జయభుజశక్తినిగ్రహితశత్రుఁడు భీముఁడుగాని.
భార. ద్రో. ౪. ౧౪౭.

౪. తక్క అనునర్థమును తెలుపును.

ఉదా:-ఉ. ...కో, పానలమెండియున్న నిబిడాటవిపైఁ బ్రసరించు తీవ్రదా, వానలుఁబోలి శాత్రవచయంబువయిం గవియించి నిల్చినం,గాని
భార. ఉద్యో. ౨. ౧౩౭

౫. అంతమాత్రమే అను భావమును తెలుపును.

ఉదా:-గీ. జలదకాళిమఁ బాపంగఁజాలెఁగాని, సహజకాళిమఁ బాపంగఁజాలదయ్యె.
నైష. ౭. ౧౧౭.

కానీ. అవ్య. (కాన్ + ఈ.) కానిమ్ము.

—ఇది ప్రార్థనార్థకమధ్యమపురుషైకవచనరూపమైనను క్రమముగా అవ్యయముగా మారినది. దీనికి 'కాని' అను హ్రస్వాంతరూపముగూడఁ గలదు. ౧. అంగీకారమును తెలుపును. ఈయర్థమున కొన్నిచోట్ల ప్రార్థనార్థకముగాను గ్రహింపవచ్చును.

ఉదా:-క. ఏకాంతంబునఁ గదిసిన, యాకాంతుం డలవసిష్ఠుఁడైనంగానీ, యాకాంత సీతగానీ, వే కరఁగడె యగ్గిపొంత వెన్నయుఁబోలెన్.
విక్ర. ౩. ౬౧.

౨. వికల్పమును తెలుపును.

ఉదా:-మ. అకటా యేమనిదూఱుదాన మిము నాథా వేగుజామయ్యెఁ బొం,దికగాఁ బాదములొత్త రమ్మనుటగానీ యొంటియే మోకదా, నికటక్షోణికి నేఁగుదమ్మనుటగానీ కొంతిసెయ్యంపుఁబూ,నికతోఁ గన్నులువిచ్చి చూచుటయొ కానీ లేద యొక్కింతయున్.
కళా. ౪. ౧౧౨.

౩. బెదరించునపు డుపయుక్తము.

ఉదా:-శా. ...ఆ, హా వేదంబులు యాగభాగముల మర్త్యశ్రేణికే కాని మా, కేవంకం బనిలేకయుండునటుగా నేర్పాటు గావించెఁగా, నీ వేగంబ హరించి తచ్ఛ్రుతుల భగ్నీభూతముల్ సేసెదన్.
దశా. ౧. ౨౪౩.

శా. కానీరా యిటువంటినీతము లనేకంబుల్ని నుంబోలి విన్నానేనున్. శశాంక. ౩. ౬౯.
కళా. ౩. ౧౯౬.

కానోపు=కాఁబోలు. కను. ౧. ౧౪౩.

కామి. వి. అగు ధా. వ్యతిరేకభావార్థకము. కాకపోవుట.

ఉదా:-ఉ. చీటికిమాటి కేకపథసీమ మెలంగఁగఁ బాటుగామి శ్యం,గాటకవీథికేగ...
నైష. ౩. ౯౩.

కావచ్చు. అ. క్రి. ౧. అగుటకు సిద్ధమగు.

ఉదా:-క. ఈవంశము విచ్ఛేదము,గావచ్చినఁగులము నిలుపఁగా... భార. ఆది. ౫. ౭.

వ. ...అతండ యిటమీఁద యాదవగిరి వేంకటంబు పాషండసంకులంబుగావచ్చిన......భక్తిబోధించి... ఆము. ౬. ౬౬.

సూర్యోదయము కావచ్చినది.

౨. కానోపును.

ఉదా:-అదొంగ వీఁడే కావచ్చును.

ఈపాటి కాపని పూర్తి కావచ్చును. (చూ. వచ్చు.)

కావలయు. అ. క్రి. (కాన్ + వలయు)

౧. అగుట యావశ్యకమగు.

ఉదా:-సీ. అయ్యాగపశువు నన్యం బేదియును గాదు నరుఁడుకావలయు... హర. ౨. ౫౩.

౨=వలయు. (ఇట "కాన్" అనుదానికి విశేషార్థము లేదు.)

'ఇష్టమగు' అనుటకు.

ఉదా:-క. ...కావలసినవరమిచ్చెద. విప్ర. ౫. ౭౨.

—అపేక్ష్యమగు అనుటకు.

ఉదా:-గీ. ...కాపుకావలయు నెఱల. ఇందు. ౨. ౫.

— ఊహను తెలుపుటకు.
ఉదా:-వ. కచుండు...అసురులచేత నిహతుండయ్యెం గావలయు. భార. ఆది. 3. ౧౧౫.
3. అగు, సంబంధముకలిగియుండు.
ఉదా:-సీ.జనకుండు సుతుఁడును జన్మంబునేసిన వనిత వారేమికావలయు నీకు.
ఉ. రా. ౪. ౨౧౬.
(ఏమికావలయున్=ఎట్టిబంధువులుఅగుదురు.)
౪. శాపమును తెలుపును.
ఉదా:-క. మాతాపితృవర్జితుఁడను, నీతనికేనెట్లు బిడ్డనిచ్చితి నకటా, నాతప్పగాక యిది దా, నీతనితప్పెట్లు నాకు నిటుగావలయున్.
కాశీ. 2. ౪౯.
కావలెను= కావలయును. (చూ. వలయు.)
కావించు. స. క్రి. ౧. కాఁజేయు, అగునట్లు చేయు. ౨. కలిగించు.
ఉదా:-క. దేవికయనుతీర్థంబున, దేవసమూహంబు తోడఁ ద్రిణయనుఁడుండున్,సేవితమై జనులకు నది, గావించు ననూనధర్మకామార్థంబుల్.
భార. అర. ౨. ౨౫3.
3. చేయు, సిద్ధముచేయు, చలుపు.
ఉదా:-క. దురితముకావించి తొలఁగుదునె పరమునకున్. అము. 3. ౪౯.
గీ. ఓగిరంబులుగావించు నొప్పుగాఁగ.
కాశీ. 3. ౭౧౨.
గీ. చంద్రగుప్తుండు గావించె సరసగోష్ఠి, పట్టి ప్రూఁకులఁజిగుళులు వుట్టునట్లు.
విక్ర. ౧. ౧౧౨.
౪. సృజించు; నిర్మించు; రచించు.
ఉదా:-సీ. ప్రళయకాలంబున జలముల విష్ణుండు యోగనిద్రారతినొంది మేలు,కాంచి లోకంబులు గావింపఁదలఁప నహంకారమెసఁగె.
భార. శాంతి. ౬. ౪౭౯.
సీ. పెల్చనల్లిండ్లునిల్పెదనన్న నదలించుఁ జెలువుగావింపనెంచినను గసరు. విప్ర. 3. ౧౫.

క. నీవిప్పుడాంధ్రభాషం, గావించుచునున్న చంపుకావ్యమ్మగునీ, శ్రీవిష్ణుపురాణము నా, కీవలయు మదీయకీర్తి యిలలో నెగడన్.
వి. పు. ౧. ౨౫.
౫. నెఱవేర్చు, సఫలముచేయు.
ఉదా:--మ. ...ఇవ్వనమునన్మోదంబుతో నిర్జరీ, జనముల్గొల్వఁగఁ గ్రీడసల్పి భవదిష్టంబేనుగావింతు.... పారి. ౪. ౧౨.
౬. ఆరోపించు.
ఉదా:-గీ. మిత్రభేదంబునేయ నమిత్రుఁడెవ్వఁ, డట్లు సౌమిత్రికిని గోపమడర నన్ను, నహితుఁగాఁ జెప్పెనాఁడో నాయందు దోష, మొండు గావించి యాతండు మండువాఁడో.
భా. రా. కిష్కి౦. ౪౫3.
2. సంపాదించు.
ఉదా:-క. నావుడు నీకొఱకై నేఁ, గావించినధనము తిరుగఁ గైకొనఁదగునే, దేవబ్రాహ్మణవిత్తము, భూవరులకు నపహరింపఁ బొసఁగునె విప్రా. ఇందు. ౧. ౧౯3.
కావుట=కావుడు,అగుట. వి.భావార్థకరూపము.
ఉదా:-చ. ...ఇది సిద్ధముగావుటెఱింగి భక్తినెప్పుడు ధరణీసురోత్తములఁ బూజలఁదన్పుదు నల్లనోడుదున్. భార. ఆది. ౧. ౧3౭.
క. జీవుఁడు మత్స్యమవేతుఁడు, గావుటెఱుఁగ వలయు దృఢముగా...భార.శాంతి.౬.3౭౫.
కావుడు=కావుట. (ప్రాచీ)
ఉదా:-చ. పరమశరీరమాదిరుచి...ఈ, శ్వరుఁ గనుఁగంటఁ జూచిరఁట వా రమ్మహాత్ములు గావుడొప్పదే. కు. సం. 2. ౭౯౪.
కావుత=కాత. ద్రు. అగుధాతువుయొక్క ఆశీరర్థకప్రత్యయాంతరూపము.
ఇది ప్రాయికముగా ఆశీరర్థమున తద్ధర్మార్థకక్రియలపై అనుప్రయుక్తమగును.
ఉదా:-పరమేశ్వరుఁడు మిమ్ముఁబ్రోచుఁగావుత.
దీనికి స్వతంత్రప్రయోగముకూడఁ గలదు.

ఉదా:- ఉ. ...శాంబరీ, భిల్లుఁడు కృష్ణరాయల
కభీష్టశుభప్రతిపాది గావుతన్.
మనుచ. ౧. ౨.

కావున=కాన. ద్రు. అవ్య. హేతువును దెలుపును

ఉదా:- క. ...దేవా దేవర సమస్తతీర్థాటనమును,
గావింపుదురిలపైనటు, గావున విభజించియాడు
గఁ గౌతుకమయ్యెన్. మనుచ. ౧. ౬౭.
(అటుగావున=అది, అట్లగుటవలన.)

× × × ×

× × × ×

ఆను. స. క్రి. (క. ఆను. త. అణై.) ౧. అంటు,
తాఁకు.

ఉదా:- సీ. పడఁదకొప్పుడఁకులానెడివీనుఁగవ గ్రమ్మి
ముత్తెలచౌకట్లు మురువుమించ. ఇందు. ౧. ౨౦.
సీ. తెలిదమ్మికంటివాతెఱయానముందెంత పె
నువంతఁగుందెనో పిల్లఁగ్రోవి. నీలా. ౧. ౧౦౯.

౨. గ్రహించు, పట్టుకొను.

ఉదా:- క. ...కైకొనుఁ, దని ఫణములానంగి పు
చ్ఛమూనె సురలతోన్. దశా. ౨. ౧౯-౨.

౩. పొందు.

ఉదా:- క. నూనుఁడనిచాలనెంజిలి, యానెదుగా
తల్లి దోస మనకిటు బలిమిన్, బోనీక పట్టిపెనఁ
గిన, వానిన్ మఱి యేమిసేయవలయును జెపు
మా. సారంగ. ౩. ౫౯.

౪. వహించు, మోయు.

ఉదా:- గీ. ఇటులఁ బెకలించి కరములకెత్తి మి
గుల, సంభ్రమమున సురాసురుల్ శైలమాని,
పట్టఁజాలక.... దశా. ౨. ౧౭౨.
సీ. చలమువచ్చినఁజొత్తు జలరాశిలోనైన నగ
ముపైఁబడినను నానుకొందు.
ఉ. హరిశ్చం. ౨. ౭౧.

౫. ఆశ్రయముగాచేసికొను, ఆశ్రయించు.

ఉదా:- మ. పనజంబానెడితేఁటి యన్యకుసుమా
వాసం బపేక్షించునే. భాగ. ౯. ౫౨౯.
చ. తొలుదొలుతన్విలోలగతిఁ దొంగలిఱెప్ప
లనాని కర్ణకుం, డలరుచి ధాళధళ్యములడాపు
న నల్లనఁ బొంచిమించుదై. వసు. ౩. ౪౯.

౬. ఆక్రమించు, క్రమ్ము.

ఉదా:- సీ. ప్రతిసాగరంబులై భద్రేభకర్ణప్రవన్న
దాంబువులు భువనములాన. దశా. ౨. ౫౬.
చ. వనితకుచాద్రులంబొడమి వాటుపుఁబొక్కిలి
నిండియుబ్బి జాఁగ్గాని కటిచక్రమాని మెఱుఁ
గుం దొడలై విరవాసివచ్చు నూ, తనకిరణామృ
తౌఘముల దండహాలాంకపదోత్థితంబులై, మను
నుడివోని గర్భకలమంబులుగావె లతాంగిజం
ఘికల్. వసు. ౨. ౭౪.

౭. అదుము.

ఉదా:- క. నాన యిటులేమిటికి నలి, నానన కె
మ్మోవి పంట నానఁగనిడి న, న్నానవిల్తుని
చెయువుల, నానందింపఁగనొసర్చి యలరింపఁ
గదే. రసిక. ౫. ౧౬౯.

౮. నిగ్రహించు, అణఁచు.

ఉదా:- ఉ. ఆనగరాజభేదియును నానఁగరాని
మనోరథంబుతో, మానిని నాత్మనిల్పి ధృతిమా
ని నిరంతరబాష్పవారిగన్నోనలనాని మానికపుఁ
గోనలలో నెలమావికానలలో, నాననవిల్తుఁడేఁచ

నళినానన యేగినజాడ నేగుచున్.వసు.౩.౭౯.
నళ. భూప. ౨. ౪౭. చిత్ర. భా. ౫. ౧౯.
రాఘవ. ౩.౭౨.

౯. అడ్డగించు.

ఉదా:-(అర్జునుఁడు సుభద్రను దీసికొనిపోవుచు నెదిరించినవీరులతోననినమాట.) క.అనుటయు నేమి కనినం, గనకుండిననానఁ బూనఁగలరా మీరల్,మనవలసిన నీమాటలఁ బనిలేదు చనుం డటంచుఁ బైఁబడిరాఁగన్.విజ.వి. ౩. ౧౪౯.
సీ.చిల్కపల్కులు గాడి జీవంబు లెడలుచో నంగుళంబుల వీనులానియాని. కవిక. ౩.౯౨.

౧౦. సహించు, ఓర్చు.

ఉదా:-ఉ. నూనశరాస నీశరముసొచ్చిన ధాతకు నీమహోభరం,బానక రాప్యభూధరగుహాగృహ మీఁగినశూలికిన్. వసు. ౩. ౧౭౫.
ఉ. ...ఆతనిసంగరంబులో, నానిజయించితే. దశా. ౪. ౫౬.

౧౧. ఆస్వాదించు; అనుభవించు.

ఉదా:-చ. జడధి మథింపఁ జిక్కి సుధసౌరభమూనుటఁ జావుదక్కి. మనుచ. ౫. ౫౨.
సీ. ... విరిబోఁడిచీనిచక్కెరమోవిరుచులాన వలవదే నాలుకగలుగుఫలము. దశా. ౨.౩౦౭.

౧౨. త్రాఁగు.

ఉదా:-ఉ. అక్కట యేను వేడ్కపడి యానెడు నాసవ మర్థిఁజేరఁగా.భార. విరా. ౨. ౯౮.
చ. ...అక్షరుకథలాను కర్ణములు కర్ణములై విలసిల్లుఁబోభుపిన్. భాగ.౧౦. ఉ. ౯౬౩.
(ఇట ఆను అనఁగాఁ జెవులతో గ్రహించు, విను అని తాత్పర్యము.)
ఉ. అంకముఁజేరి శైలతనయాస్తనదుగ్ధములాను వేళ. మనుచ. ౧. ౪.

౧౩. తిను, భక్షించు.

ఉదా:-ఉ. ఆవనసీమ నొక్కతఱు వంబరచుంబిత శాఖియై ముదం,బావహిలంగఁజేయఁ గని యాగమనశ్రమమున్ క్షుధార్తియుం, బోవఘటింపఁబూనియును భూజముపై వసియించి నాకగం, గావనజాతజాతబిసఖండములానుచునుంటి నయ్యెడన్. హంస ౪. ౧౯.
వంచచా. వలాసి డాసి రాజుఁజూచి వల్కె నోరి నోరికీ, పాలానఁ బెన్పొలాన లేకపోవ నీవు దోఁచితో. మనుచ. ౪. ౯౧.

—అ. క్రి. ౧. మోచు, అంటినిలుచు.

ఉదా:-వానికి చూపు బాగుగా ఆనదు. వాఁడు గోడకు ఆని కూర్చున్నాఁడు. ఆబల్లకోళ్లు భూమిమీఁద సరిగా ఆనలేదు. వాని కొకచోటను కాలు ఆనదు.

౨. గోచరమగు.

ఉదా:-చిన్నఅక్షరములు నాకు బాగుగా ఆనుట లేదు.

ఆనిక. వి. (క. ఆనికె.) ౧. ఆధారము, ప్రాపు ఊఁత.

ఉదా:-చ. ...నునుగబ్బిగుబ్బకవఁబుట్టెడు రాయిడికావలగ్నమున్, జడియఁగనీక యానికయొసంగిన నీలశలాకపోలికన్, బడఁతుకరోమరాజి కనుపండువునిచ్చు జనంబుచూడ్కికిన్. చంపూరా. ౩. ౬౬.,

ఆనుకట్టు. వి. ఊఁతకట్టు. చెన్నబ. ౨.౫౦౯.

ఆనుమబిల్ల. వి. ఒఱగుదిండు, గభోళి.

× × × ×

× × × ×

ఇడు. స.క్రి. ౧. పెట్టు. ఈయర్థమునుండి సందర్భానుసారముగా ననేకార్థములు కలిగినవి.

(క) ఉంచు.

ఉదా:-చ. ...దీని కిం దొడం,బడమని దుర్జనత్వమునఁ బల్కెడువీరులమస్తకంబుపై, నిడియెదనంచుఁ దాఁ జరణమెత్తె సభన్ సహదేవుఁ డట్టిచో. భార. సభా. ౨. ౩౦

గీ. వరుణరాజున కిడినచామరమువోలె. నైష. ౧. ౯౭.

క. ...తలు, పిఱియఁగనిడుఁగాక. నైష. ౪. ౨౩.

గీ. ...ప్రోవులిడు. నైష. ౨. ౧౧౬

సీ. చేర్చుక్క-గా నిడ్డ చిన్నిజాబిల్లిచే. మనుచ. ౧. ౫.

క. ...పరమేశ్వరు, మనమున నిడి. భార. శాన్తి. ౧. ౧౨౩.

(చ) దాఁపఁబెట్టు, తిరిగిపుచ్చుకొనుటకై ధనాదిక మితరులయొద్దనుంచు, న్యాసముచేయు.

ఉదా:-చ. జలరుహమిత్రుఁడాత్మరుచిసంపదఁ జీఁకటిబందికానికిం, గలఁగుచు వీనిలోన నిడి కైకొనె నమ్మికకాపులంచుఁ జు,క్కలదొరయొంత డాడీ విని గ్రక్కునఁదానును గాంతివీనిలో,పల నెలకొల్పెనాఁ బలుకఁబాటె నిశాంతనిశాంతదీపికల్. పారి. ౨. ౫౯; ఆము. ౫. ౧౦౫.

(ట) అలఁదు, పట్టించు, రాచు.

ఉదా:-సీ. వెలివాడఁ బనిక్రొత్తమలకడాల్గొని నూనె యిడి తంగెడాకు గట్టెడు తహతహ. ఆము. ౬. ౭౧.

సీ. అటకలి యిడొ లెస్స యటకలికి యొకర్తు జలజగంధియొకర్తు జలకమార్చె. సారంగ. ౨. ౧౯౨.

గీ. మడుఁగుగట్టి కాటుకయిడి తొడిపిపూసి. హర. ౨. ౧౦౭.

(త) (విత్తు, సస్యము మొ...) చల్లు, ఊడ్చు, నాటు, పాతు.

ఉదా:-క. ...ఆత్మవిద్యావినయద్విషులగువారల బ్రతుకులు, విషమంబులు చవుట నిడినవిత్తులు దలఁపన్. వా. రా. ౧. ౯౧.

మ. అలుకన్ ఘోటకధట్టికాఖురపుటీహల్యంగురాసానిపు, చ్చలువోదున్ని చలచ్చమూగజమదాసారప్లుతిం గీర్తిపు, ష్కలసస్యంబిడి. ఆము. ౧. ౪౨.

ఉ. పొండుగఁ బశ్చిమాబ్ధితటభూస్థలి నంశుమదంశుమత్ఫలా, కందము వాసరాంతహాలిక ప్రవరుండిడ. పారి. ౨. ౪౧.

(ప) ఉపయోగించు.

ఉదా:-క. వీనులకు సుధారసముల, సోనలువర్షించుమృదులనుస్వరఫణితిం, డానిట్టటుగ్రుక్కక పని, లేనిపునఃపదము లిడక లీలదలిర్పన్. ప్రభా. ౪. ౬౦.

సీ. మలయజం బేవీటఁ దొలుచెక్కడులిచి మేడలకిడ్డ మిగులుభూములకుడిగ్గు. ఆము. ౨. ౩.

౨. (క) ఒసఁగు, ఇచ్చు,

ఉదా:-క. పేరు వలలుండుగాఁదుం, జీరయునిడి సాకతంబుసేసినఁ జాలున్. భార. విరా. ౧. ౨౧౯.

సీ. కాంతాజనంబులు కమిలియార నిడుదురే పురములోఁ దత్కాలపుణ్యభిక్షు. భీమ. ౩. ౭.

సీ. తండ్రికి నిడ్డ పత్రములు దొంగిలిపోయిపోయినంతకు నిచ్చి పొరయువిత్తము. పాండురం. ౩. ౧౬.

(చ) అర్పించు, సమర్పించు.

ఉదా:-గీ. ...ఈయమ్మచెప్పినట్ల, శక్తి కిడియెడు ననుట నిస్సంశయంబు. కళా. ౩. ౯౧.

వ. కటిఘటితార్ద్రవసనఖండంబులతోఁ బొర్లుదండంబు లిడువారలకు. శుక. ౨. ౧౦.

౩. ధరించు.

ఉదా:- గీ. రథముమీఁదికిఁ జనుదెంచి పృథులసైన్య, హర్షభాషణధ్వనులుఁ దూర్యస్వనములు, వెగసి దిక్కుట్ట మైమరువ్వ లిడి తలిర్చు, నెల

మీఁ గోదండతూణీరములు ధరించె.

భార. భీష్మ. ౧. ౧౬౯.

క. ...సత్రాజి, త్తనయ మునుంగిడి.

పారి. ౧. ౧౦౭.

వ. నీవు భూభువనంబు భరియింపనిడాఁడు భుజంగమశేఖరుండు మృణాలపేశలం బగుఫణామండలంబుననిడి భరింపసమర్థుండగునే.

హర. ౪. ౬౨.

౪. పుట్టించు, కలిగించు; కల్పించు.

ఉదా:- గీ. అధరసుధఁ బ్రాణిజతఁ బ్రాణియగుచు మాక్తి, కాండమాలిక నిడెను నాసాగ్రమాక్తి, కంబ యనఁ జాలు నన లిచ్చె గతజరత్సు, మంపువావిలి మొగమూర్పు నింపనోర్తు.

అము. ౫. ౧౩౪.

గీ. సకలదిశలకు శాఖోపశాఖ లిడుచుఁ, బొదలి ఫలియించు దొండయుఁబోలి. ప్రభా. ౧. ౧౬.

సీ. కయ్యంబు లిడనెందుగతిగల్గునో యని వెదకుచునే తెంచువిధమొ యనియు. కళా. ౨. ౬.

ఉ. పాటలగంధి వేదననెపం బిడి యేడ్చె.

మనుచ. ౨. ౭౦.

౫. ఆరోపించు, మోఁపు.

ఉదా:- చ. ...తమచేయుతప్పులెల్లను మగవారిపై నిడి చలంబున బొంకొనరింతు రెందుజవ్వనుల మనోగతుల్ దెలియువా రిల నెంతటివారు గావలెన్.

సారంగ. ౨. ౨౪౩.

౬. నిర్మించు,

ఉదా:- క. తనరె బలిభుక్తులు ... కొనుకసవు లఁ జైత్యతరుల గూండ్లిడుభ్రమలన్.

అము. ౪. ౧౩౨.

గీ. పుష్టి లిసుమంత లిడనిడఁ బొదలు లెత్తెఁగి.

విక్ర. ౨. ౭౦.

౭. ఏర్పఱచు, నిర్ణయించు.

ఉదా:- సీ. బహివర్హద్వ్యాజున కల్పపుఁబొత్తం బిడి పసిఁడికై తా వానిబంతిఁగుడిచి.

అము. ౬. ౬౯.

సీ. ఇడ్డవడ్డికినోర్చి. పాండురంగ. ౩. ౧౬.

గీ. కొలఁదియిడరాని. పారి. ౧. ౭౮.

ప్రభా. ౨. ౬౫.

౮. విడుచు.

ఉదా:- ఉ. దానవగుండె ఘుబ్బుమన దానెరియన్ విడిచెం ద్వఢంగసంగానుభవేచ్ఛ యిట్లిడిన యట్టిది యాదిగ నాదుచిత్తమో, మానితశీల.

కళా. ౪. ౭౦.

సీ. చక్రస్తనప్రకాశమునకు ఫేనంపుఁగొంగిడి ...స్రవంతులుబ్బువెనచె. అము. ౪. ౧౮౩.

ఇసుమాను. వి. ఇచ్చుచెట్టు, కల్పవృక్షము.

ఉదా:-(ఇది విష్ణువర్ణనము.) సీ. నీటుగాఁగరము మానికపుమాటునమాటు మచ్చవాఁ డిడుమాని రచ్చవాఁడు... చంద్రాంగ. ౧. ౭౦.

× × × × × ×

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల, పిఠాపురము, 1927.